UNIVERSAL
LIBRARY
OU_204172
UNIVERSAL
LIBRARY

OUP—552—7-7-66—10,000

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T88.1 Accession No. T149

Author [illegible]

Title [illegible]

This book should be returned on or before the date last marked below.

THE

COMPLETE WORKS

OF

Chilakamarti Lakshmi Narasimham.

Vol. I. NOVELS.

PRINTED AT SCAPE & CO.,

COCANADA,

1913.

C. L. Narasimham.

బ్రహ్మశ్రీ

చిలకమర్తి లక్ష్మీనరసింహకృత గ్రంథములు.

శ్రీ ఒకటవ సంపుటము.

చిత్ర, నవల, కావ్యములు.

కాకినాడ:
స్కూలు అండు కో., ముద్రాక్షరశాల.

1913.

విషయసూచిక.

రామచంద్రవిజయము ...	...	...	1—135
హేమలత ...	...	...	137—267
అహల్యాబాయి ...	...	...	269—420
సౌందర్యతిలక మొదటిభాగము ...	...	421—556
షిటో రెండవభాగము ...	...	557—696

రామచంద్ర విజయము.

తామచంద్రవిజయము.

మొదటి ప్రకరణము.

శ్రీమంతంబై సమస్తసంపదలకు నిలయమైన యీభరతఖండము నందలి దేశములందు ఫలవంతంబై, యతి పుణ్యతనంబై, యసేక పానవరాజవంశసమేతమై యీంధ్రదేశము దనరుచుండును. ఆదేశమునం దు సమస్తజనసేవితంబై, బహుపుణ్యక్షేత్రశోభితమై గోదావరీనది ప్ర వహించుచుండును. ఈగోదావరీనది ప్రవహించుచున్న మండలముల యందన్నిటిలో జన్మమెత్తినందులకు ఫలము మునులకు సల్పురికుఁ బూ డ సహజముగ నందవలయునని యెంచియో యన్నట్లు గెలలభారము చేత భూమికిఁ దగులునట్లు వంగి యతిమనోహరమైన ఫలములచేత నాఁ కొన్న యాపన్నజనంబుల కెల్ల నవ్యవధానముగ నాకలిదీర్చుచు, భృం గావలిరమైన పుష్పములచేత నేత్రములకుపూర్వమొనర్చుచు, సమస్తపుష్ప జాతములనుండి పీల్చెంచు వాయుపులచేత ఘ్రాణేంద్రియమునకుఁ దృప్తిఁ గావించుచు, దూరపర్యాణములచేత నలసిసొలసి నచ్చు పాంథజనం బులకు జల్లనినీడనిచ్చుచు, సర్వావయవములకును నేకకాలముననే మహా నందము గల్గించుచు, ధరణీరమణికిఁ జేసిన యపూర్వాలంకారములో వెలయు తీయమామిళ్లు, పనసలు, అనంటులు, కొబ్బరులు, పో మొనలగు ఫలవృక్షములకుఁ గన్నతల్లియై కోనసీమ భాసిల్లుచుండు ఆకోనసీమయందెల్ల సౌందర్యసీమయు సుఖములకు దావురంబును ధాన్యాగారమగదా! ఆగ్రామము మొదటఁ జిన్నదైనను పుణ్యపు ఫలు తమకీర్తిఁ యాచండకార్యముగ భూమండలమున వెల్లు బ్రాహ్మణోత్తములకు సుక్షేత్రములయిన భూములనిచ్చి వా

నివాసార్థమై కట్టించిన యగ్రహారములచేతఁ బుట్టపర్తిక్కలనున్న గ్రామములకంటె పెద్దదై, లెక్కలులమిక్కిలి నివసించుటచేత నొకపట్టణము వలెనుండును. కోనసీమయం దంతటను, ముఖ్యముగా నాగాగ్రామమునం దును, భూలోకకల్పవృక్షములని ప్రసిద్ధికెక్కిన సార్థకనామమును ధరించిన కొబ్బరితోటలనేకములు గలవు. ఎంత ధన్యమైన జన్మమోగాని కొబ్బరిచెట్టును జక్కఁగాఁబరీక్షించినయెడల వేరు మొదలు మొవ్వునఱకును జనుల కుపయోగించునుగాని యొకతృణమాత్రమైనను వ్యర్థముగాఁ బోదు. మహాత్ముల జన్మము పరోపకారార్థమేగదా? అట్టి కొబ్బరితోటయందు తోటకూర యిల్లుండును. అందాతోటయజమాని నివసించును. వేఱే కొబ్బరితోటల మాహాత్మ్యము వర్ణింపనేల? పదివరహాలు గలవానికంటె పదికొబ్బరిచెట్లుగలవాఁడు ధన్యుఁడను మాట సత్యమేయగు. అమలాపురమునఁ దుత్తరమునందొక చెఱువును దక్షిణమునందొక చెఱువును గలవు. మొదటిచెఱువునకు చుట్టును రెండుపర్శకల నూరండును. చెఱువు ప్రారోదిగుటకు రెండుపర్శకల మెట్లు గలవు. రాజవీధి నుక్కలే పెద్దదిగున్నది. వీధికిరెండుపర్శకలను గుమ్మములుండఁ గొబ్బరిచెట్లుండును. ఆగ్రామమునకు పశ్చిమంటకుఁ బంచిమంచివారి యగ్రహారమున్నది. ఆగ్రామమునకుఁజేరియే యొకమావిడితోట కలదు. వీఱుగఁగాసిన యీమామిడిచెట్లకాయ లెవ్వానైన దొంగిలించుకొనిపోదురేమో యను భయముచేత చెట్లకు నిలువెత్తున పెంచి వేసి, పండుటకుఁ బ్రారంభమైన కాయలు దొరబారఁగనె బుట్టలుగట్టి మొదలగు పక్షులు కొఱికివేయకుండఁ జేతిలో నొకయుంపు పుచ్చుకొని మధ్యమధ్య పచ్చని మామిడాకులసందునఁ గూర్చుండు తెలియకుండ మోసముజేయుచున్న చిలుకలవెపున వేయుచు నొకకాపువాఁడు కాపుకాచుచుండెను. అవల కొనేక మార్గస్థుల దృష్టిదోషమునఁ దోటకు భంగమేనియుఁ గలు

గాఁపుదలిగాఁ గాఁపువాఁడు తన శిల్పశాస్త్రచమత్కారము నంతను విని యోగించి చేసిన వికృతాకారములగల యొక దృష్టిబొమ్మగలదు. అది వేసవికాలమగుటచే నతిమనోహరమైన యావసంతఋతువునందు శృంగారలక్ష్మికిఁ బుట్టినింటిలెనున్న యాతోఁటలోనికి నచ్చి విశ్రమించకుండ మార్గస్థులను బెదరించుచుండును. కలిసిమెలిసి దట్టముగా గుమిగూడుకొన్న వారిని సహస్రకిరణములవాఁడైన భేదింపఁజాలఁడనియొకమత్స్యప్రయోగములను జనుల కుపదేశించుచున్నయోయన గుజ్జుమామిడిగున్నల యాకులు దట్టమై సూర్యకిరణదుర్గమంబుగా నుండెను. ప్రభాకరుఁడు తన సహస్రకిరణములను జగమునందు వ్యాపింపఁజేయుచు సర్వభూతభయంకరుఁడై భూమండలమెల్ల దహించుచుండెను. మృగవారంబులు మృగతృష్ణల జలాశయంబులుగ భావించి దాహనివారణార్థము పరుగులెత్తుచుండెను. చల్లని పందిళ్ళవలెనున్న క్రొమ్మావిగున్నలును మామిడిగున్నల వేరిలాముచున్న యఱుగు జొంపముల మెక్కిమెక్కికూయుగంపగోయిలలును, కోయిలకూఁతల నాలకించుచు మార్గాయాసనివారణమొనర్చుకొనుచున్న పాంథజనసమూహంబులును వేసవికాలలక్షణంబులవలెనేయుచుండెను. భూమిమీఁదరాలి యెండిన యాకులన్నియు గలగల ధ్వనిఁజేయుచు గాలికిఁ గదలుచుండెను. అగ్నివర్షము గురిసినఁ చాడ్పున గాడ్పులు వెచ్చగ వీచుచుండెను. అట్టిసమయమున ప్రభవసంవత్సరవైశాఖశుద్ధ చతుర్థినాఁ డొకమార్గస్థుఁడు మార్గాయాసనివారణార్థమొక మామిడిచెట్టునీడకునచ్చి మూటను గ్రిందవైచి దానిమీఁదనిడిచెయ్యణచుకొని భుజముమీఁదియంగవస్త్రముతో మొగమునస్నానముజేసినట్లు పట్టిన చెమటను దుడుచుకొనుచు తలకుఁజుట్టిన సెనగపువ్వంచు జరీయుత్తరీయము చెంగుతో విసరుకొనుచు నేదియో దీర్ఘాలోచనఁజేయుచుఁ గూర్చుండెను. పచ్చని నిమ్మపండువంటి దేహచ్ఛాయము, గుండ్రనివెడగును, సాగనైన కాటుకకన్నులును, సౌష్ఠవమైన

యవయవములును గలిగి, సహజమైన లావణ్యముగల యాతనిశరీరము నకు ధాగికడ్డీలమీఁదనమర్చిన బంగారుమురుగులును, పుష్యరాగములు వేసి తాపిన తమ్మంట్లును నొక వింతయందమును గలిగించుచుండెను. అప్పుడప్పుడే నూతనముగా నంకురించుచున్న నూనూగు మీసములు చెప్పనక్కఱలేకయే యతఁడు పదునెనిమిదినత్సరముల ప్రాయముగల బాలుఁడనితెలియఁజేయును. అకుమారుఁడుతనలోఁదానేదో వితర్కించు కొనుచుండఁగా నప్పుడొక ముప్పదియయిదువత్సరముల చామనచాయ గల బక్కపలచని పొడుగు బ్రాహ్మణుఁడు డామార్గమునఁ బోవుచు దూర మున నతనిఁజూచి, కొంచెము నిదానించి, యెవరాయని యాలోచించి, కొత్తమొగమని తెలిసికొని, కిట్టుకిట్టుమని చెప్పలజోడు ధ్వనులఁజేయ, నీబాలకుఁడున్నచెపునకువచ్చి యెదుట నిలునఁబడి యిట్లుపలుకరించెను.

బ్రా—అబ్బాయీ! మనదేయూరు?

బాలు—మాది తాటిపాక కాఁపురము.

బ్రాహ్మ—మీరెవ్వరు? మీయింటిపేరేమి? [రాజువారు.

బాలు—మేమాటువేల నియోగులము. మాయింటిపేరుమాచి

బ్రాహ్మ—నీపేరెవరు? నీతల్లిదండ్రులు బాగున్నారా?

బాలు—నాపేరు రామచందుఁడందురు. నాకుతల్లిదండ్రికూడ లేరు. తండ్రిగారు చనిపోయి నాలుగుసంవత్సరములయినది. తల్లిగారు పోయి యీవేళ కీరువదిదినము లైనది.

బ్రాహ్మ—పాపము! చిన్నతనమునందేతల్లిదండ్రులు లోకాంతర గతులయినారా? పూర్వజన్మకృతము. అయితే మీతండ్రిగారి నామధేయము.

బాలు—మాతండ్రిగారు శ్రీరాములుగారు.

బ్రాహ్మ—ఓహోహో! శ్రీరాములుగారి కుమారుఁడవటయ్యా? సరే. అయితే మీరన్నదమ్ము లెందఱు?

బాలు—అన్నదమ్ములును లేరు. అక్కచెల్లెండ్రును లేరు. నేనొక్కడనే. మాబాబయ్యగారిని మీరేమైన నెఱుగుదురా యేమి?

బ్రాహ్మ—ఎఱుగుదురాయని యడుగుచున్నావా సరి సరి. మాకూచిమంచివారికి మీరు మిక్కిలి యత్యావశ్యకమైన బంధుకోటి లోవారే. బాంధవ్యమటుండగా మాతాతగారికిని శ్రీరాములుగారి తండ్రిగారికిని స్నేహమని మాతండ్రిగారు చెప్పుచుండగా నేనానేక పర్యాయములు విన్నాను. మాముత్తాతగారి తమ్ముని కిచ్చినది మీ యూరిలోనున్న సత్యరాజువారి యాడుపడుచే.

బాలు—మాగ్రామములో సత్యరాజువారు లేరే!

బ్రాహ్మ—నీకేమి తెలియును? నిన్నటిగాక మొన్న కిన్ను డెబ్బిది వాడవు. నిక్కచ్చి నేనుపుట్టి మూడువారములు గాలేదు. ఇంతగాలివాన యెన్నడు నెఱుగనన్నదట. సత్యరాజువారిప్పుడు గన్నవరములో నున్నారు. మీగ్రామములో లేరు.

బాలు—నామధేయము?

బ్రాహ్మ—నావేరు శోభనాచలము. మాసంగతినీవు కుఱ్ఱవాడనగుటచే నెఱుగవుగాని మీపెద్దలందఱు నెఱుగుదురు. పెద్దాపుర మునందు మహారాజుగారియొద్ద మంత్రిత్వముగానున్న యనపపిండివారు మాకు దగ్గఱబంధువులు. రాజమహేంద్రినరములో మాడభూషివారు మా మాతామహులు. మాతండ్రిగారికి మాడభూషివారు పిల్లనిచ్చిన పుడు వెయ్యినూటపదార్లు కట్నమిచ్చినారు.

అని శోభనాచలము చెప్పగానే రామచందుడుగొప్పవారితో మాటలాడుట తటస్థమైనదని సగౌరవముగా మాటలాడదలంచి "తమ దర్శన మెన్నడును జేయలేదు" అనెను.

శోభ—అవును. దూరమునందున్నపు డెవరికివాలే. నియోగములో బీరకాయపీచు సంబంధము. కడిపినంగాని యెవరికిదెలియుట

కుఱ్ఱవాఁడవయినను బుద్ధిమంతుఁడవు. అయితే నీవీగ్రామమెందుకునచ్చి నావు? ఇక్కడ బంధువులెవరు?

రామ—నాకందఱు బంధువులే. నేనీగ్రామమున కుపాధ్యాయుల విశ్వనాథశాస్త్రులవారు వచ్చియున్నారని విని యాయనదగ్గఱ చదువు కొనవలెనని వచ్చినాను. లక్ష్మీసహస్రము చదువుకొనవలెనని యున్నది. ఆయన చక్కఁగా పాఠములు జెప్పగలరా?

శోభ—లక్ష్మీసహస్రమా? ఆలక్ష్మీసహస్రములు విశ్వనాథ శాస్త్రులవారికి రావు. ఆయనకు కావ్యపరిశ్రమమేగాని వైదికమునందుఁ బ్రవేశము లేదు. లక్ష్మీసహస్రనామములు, విష్ణుసహస్రనామములు, మాగాగ్రామపురోహితుఁడైన సోమానధానులకు వచ్చును.

రామ—ఆపుస్తకము కూడ నొకకావ్యమే. సహస్రనామము లుగావు.

శోభ—ఏమో! చిన్నపుడు కావ్యపంచకమువఱకు చదువు కొన్నాను. వ్యవహారములోఁ బ్రవేశించినతరువాత తిరిగి యావిషయమై పనిచేయలేదు. అందుచేత జ్ఞాపకము లేదు. ఆయనపాఠములు చక్కఁగాఁ జెప్పగలరుగాని నీవు బసయెక్కడచేయవలెనని యాలోచించినావు?

రామ—వంటపూటియింటనుండి చదువుకొనవలెనని యున్నది.

శోభ—ఏమీ సముపాయముగా నుండదు. అందులో మాగ్రా మములో నున్న పూటకూళ్ళముండ దిక్కుమాలినముండ. డబ్బు చేతి లోవేసికొని కమురుగాల్చును. ఉన్న యిల్లదియొకటే. అబ్బాయి! నీవుమాకు గావలసినవాఁడవు రెండుమూఁడుదినములు మాయింటనుండి తరువాత పూటకూళ్ళయింటఁ బ్రవేశించు. గ్రామములోనికి వెళ్ళుదము రా పొద్దుపోయినది.

రామ—మీయింట నెందుకు? నంటపూటియింట నే నీదినమే ప్రవేశించి చదువుకొనవలెనని యున్నది.

శోభ—నీకు మొగమాట ముండవనిలేదు. మాయిల్లు నీకత్యావశ్యకమైన చోటుగాని మఱొకటికాదు. మనమందఱము నొకకంచములో భోజనము చేయుటలసినవాళ్ళము లే. మాటపుచ్చుకోకు.

బంధుప్రులు బలవంతము చేయుచున్నపుడు వారియింటికిఁ బోకుండుట బాగుండదని యాలోచించినను రామచంద్రుఁడు పరగృహనివాసము చేయరాదనియు మిక్కిలి యనిష్టముతోనే లేచి శోభనాచలముతోఁగూడ పోవుచు మార్గమధ్యమున తా నీగ్రామము వచ్చిన వెంటనే గొప్పవాఁడన్నేహము దొరకెడదనియుఁదనకది శుభసూచకమనియు సంతోషించుచుండెను. శుష్కప్రియములయందుఁ దనకుఁగల యావత్తు సామర్థ్యము నుపయోగపఱచి, తన జన్మమధ్యమం దెప్పుడు లక్ష్మీసహస్రము మఱుకావ్యము వేయించి విసికిపోయినను, పంచకావ్యముల నిటుకు జదువ్రుకొనకున్నను, తానుగూడ చదువ్రుకొన్నవాఁడేయని రామచంద్రుని మనస్సునకు తోఁచుటట్లు పలికెను. రామచంద్రునకుఁ దల్లిదండ్రులు లేరని విన్నప్పటినుండియు సీతనికి వంటపూటింటికి ధనమెట్లు వచ్చునని పెద్దసందేహము శోభనాచలమునుఁబట్టి బాధించుటచేత శంకానివృత్తిఁ జేసికొనఁ దలంచి మెల్లగా నిట్లు ముచ్చటించెను.

శోభ—అబ్బాయి! వంటపూటినుండుకు నెలకు నాలుగురూపాయిలు దర్శించవలెనే. పాపము నీకుతల్లిదండ్రులుకూడలేరు. ఏలాగున చదువ్రుకొందువో యని నాకు సందేహముగానున్నది.

రామ—అయ్యా! చేతులనున్న ముఱుగు లేబదిరూపాయిలు విలువగలిగి యున్నవి. తమ్ముండ్లు పాతికరూపాయిలు. ఆరెండునువిక్రయించినయెడల నొకసంవత్సరమువఱకు చదువచ్చును. "సందోరాజాభవిష్యతి" తరువాత దైవమున్నాఁడు నేనున్నాను. అప్పనపద్యోగస్థులపిల్లలకు పాఠములు చెప్పి యేనూఱ్రూపాయిలసొమ్ము సంపాదించగలవని నాకు ధైర్యమున్నది.

శోభ—సరే. చక్కని యాలోచన చేసినావు. చదువుకావలసిన వాఁడు సామ్మేపావనముగాఁ జూచుకొనఁడు. చదువుసంధాస క్తిగలవానిని నిన్నొక్కనినే చూచినాను. కాని యిగ్గాశ్రమునందు కోమట్లుచెడ్డ వాళ్ళు. మోసముజేసి వరహావస్తువుదమ్మిడీకి కొనఁగలసామర్థ్యము వారి దగ్గఱనున్నది. పెద్దకోమట్లతో నాకుపెక్కు-వ్యసహారము లున్నవి. నేను వారిని మనయింటికిఁ బిలిపించి చక్కఁగా బేరముజేసి నష్టము లేకుండ నీ సామ్మి నీకువచ్చునట్లమ్మఁగలను. నీవుతొంగరపడి సొంతముగా వ్యవ హరింపఁబోకు. ఇక్కడ తలలుదీసే తలలు బెట్టువారి లున్నారు.

అనిచెప్పఁగానే రామచంద్రునకు శోభనాచలముమీఁది మును పటికంపె నెక్కు-ని నమ్మకముగుమరఁగా నాతనిసహాయముచేఁ జెప్పి ము నాగాశ్రమమునందుండి సుఖముగాఁజమపుర్రొనఁదలంచెను. ఇట్లువారిద్దరు మాటలాడుచు గాశ్రమముసోనికి వచ్చిరి. గాశ్రమమునకు వచ్చి రాజ వీథిలో కొంతవఱకు పోయి కుడిచేతిమీఁదుగా నున్న సందులో రెండు గుమ్మములుదాటి మూఁడవగుమ్మముదగ్గఱకుపోయి కొంచెముమెనుకగా నచ్చుచున్న రామచంద్రుఁడు నచ్చినఱకునిలుచుండి ,,ఇదేమనలోగిలి" అని చిన్నపీఠియపగులును కొబ్బరియాకులదడియును గలచెలికాని పెంకుటింటిలోనికిఁ దీసికొనిపోయి చావడిమీఁది నున్న తాటిచాపల చాపమీఁదఁ గూర్చుండుమనిచెప్పి తాను లోపలికిఁబోయి ,,అమ్మా" యని పిలిచి మెల్లగా నామెతో నిట్లని చెప్పెను.

శోభ—అమ్మా! నీవేమియు విసుగుకొనవద్దు. ఈవేళ మన యింటికిబంధువుఁడొకఁడు వచ్చియున్నాఁడు. త్వరగా వంటకావలెను.

తల్లి—నీవేదో తెచ్చిపెట్టి నన్ను చంపుచుంటవని నేనీదివఱకే యనుకొనుచున్నాను. నీకుప్రతిదినము నెవఁడోయొకబంధువునచ్చుచు నేయుండును. నీయుద్యోగమునకు నీసంపాదనకు తోము చుట్టాలుగూడ దాపురము చేయవలెనఁటరా? నాయనా!

శోభ—అబ్బా! యూరకుండవమ్మా. అనతల పెద్దమనుష్యుడు కూర్చున్నాడు పెద్దలేదు పిన్నలేదు. నీగోలయెప్పుడు నీలాగేయున్నది.

తల్లి—ఏమి యూరకుండను? ఎన్నాళ్ళు? ఒకనాడా యొకకథ. ఎల్లకాలము నాకథ యిలాగే యున్నది. కాటికి కాళ్ళుజాపుకొన్న ముండను. చాకిరీచేయలేక నానాహింసలు బడుచు నేలాగైన గంజికాచి పోయుదమని యనుకుంటే నీవు వేళ్ళుకొని తినుచున్నావు. ఎముకలు చిట్లకట్టి పోవుచున్నవి. రామ రామ! దిక్కుమాలిన దేవుడు నాకు చావు పుట్టడు. అఱువదియేండ్లు వచ్చినందుకు సుఖములేదు, నల్లకాసులేదు. తల్లికిపుట్టిన బుద్ధిమొకలు చచ్చినట్లుకొక్కటి మచ్చుగదా? ఇప్పుడెవ్వరు పెట్టనలెను. నీకేమి? మాట చెప్పగలవు.

అని తన్ను తానుదిట్టుకొనుచు, శోభనాచలముపగిట్టును, మరల బియ్యము కడిగి పొయ్యినిండ బొగ్గులుపుట్ట ప్రయత్నము చేయుచుండెను. శోభనాచలమును తనతల్లియన్న మాటలను రామచంద్రుడు విన్నాడేమో యని భయముతో నీవలకు వచ్చెను. చావడిముందున్న కొబ్బరి చాపల పందిరివలన జల్లగానుండుటచేతను, పందిరి కావలివాకిట నున్న కొబ్బరిచెట్లమీదనుండి వచ్చెడి గాలిచేతను, మార్గాయాసనివారణము కాగా నేదో చెమోచరు జేయుచు రామచంద్రుడు వీరికిజరిగిన కలహమును బూర్తిగ వినలేనుకాని కేకలుమాత్రము వినెను. శోభనాచలము రాగానే వారిద్దరిట్లు మాటాడిరి.

రామ—అయ్యా! లోపల నెవరు కేకలు వేయుచున్నారు?

శోభ—ఏమిటో మాయమ్మ నల్లమందు పిచ్చచేత నామీద నెప్పుడైన కేకలు వేయుచుండును. అంతేకాని నీనామాటేదియులేదే.

రామ—ఏదో వంటసంగతి యనుకొన్నానులెండి. అందుచేత నడిగినాను.

శోభ—అబిడపెద్దది. పుట్టిబుద్ధియెఱిగిన తరువాత నత్తెసరయిన

బెట్టి యెఱుగదు. మాయాండవాళ్లు వుట్టినింటికి వెళ్ళినారు. వంట బ్రాహ్మణుడు డిదివఱకుండి వెళ్ళిపోయినాడు. తిరిగి యెవ్వరి నైన నేర్పు వుపవలెనని కొన్నాను. ఎవరును కుదరరు. వాళ్ళకు బాగుగ నన్నము గలిగియున్నది.

రామ—అవును వంటబ్రాహ్మణులు దొరకుట కష్టమే.

ఇట్లు వారిద్దఱు కొంతసేపు మాటాడుచుండిరి. తరువాత వంట యయినదని తల్లి కేకవేయఁగా నిద్దఱును లేచి చెఱువునకు వెళ్ళి స్నానము జేసి యిట్లాగోష్ఠిని కూటాడుచు భోజనమునకేగిరి.

రండవ పరిచ్ఛేదము.

భోజనములు కాఁగానే చేతులు గడుగుకొని చావిడిమీఁద నా రిద్దఱు కూర్చున్నపుడు శోభనాచలము తాంబూలముమాట ప్రస్తావించి రాఁగా తమలపాకులును వక్కలును వేసి పోవుటకేతను గొప్పవాఁడయిటఁ దమలపాకులుండవో యని యడిగి యవి తెమ్మనుటఁ బీసుమీఁద కాయిత్త కుఁనవాఁడనియు నాముదంబుగా నాగోచించినేమో యని భయమును సందేహమును బొంది శోభనాచలము తాను నిరంతరము తాంబూలము వేసికొనునట్టి మహాఁడంబుడే యని బంధువులకు ధ్వనిముఖంగా దెలియఁ జేయుటకై యిట్లని చెప్పెను. "తమలపాకు లయిపోయినవి. చాకలి వాఁడు వారముదినములకొఁదఁట సెలవుపుచ్చుకొని నెల్లూరికిఁబోవుట చేత సంతకుఁబోయి యాకులను దెమ్మువారు లేకపోయిరి. అదికాకమాయింటిది గ్రామమున నుండక పోవుటవలన తమలపాకుల మీఁద శ్రద్ధకూడ తప్పినది. అవియున్నప్పుడాకులు చెక్కలు మాయింటినిండదొరుకుచుండును. ఈవయోస్తమయములు వచ్చినవా రందఱు నమలుచుండెడివారు."

అనిచెప్పగా రామచంద్రుడు తమలపాకు లలహాటులేదని చెప్పి విశ్వనాథశాస్త్రులవారిదర్శనము త్వరితముగా జేయవలయునని యుత్సాహముతో శాస్త్రులవారి యింటికిఁ దోనవఁజూపుమనియు, పూటకూళ్ళయిల్లుగాఁ బ్రయాణము కేపిక్కఁ బున్నదనియు, తెలిసినట్టి పున్నవస్తువుల నమ్మివేయుటకు కోమటిని బిలిపించు మనియు రామచంద్రుఁడు శోభనాచలమును తోడ్కొనిపోయెను. శోభనాచలమునకు వస్తువుల నమ్మివేయుటయందు రామచంద్రునికంటె నెక్కువయుత్సాహము గలిగియున్నది. కనుక శాస్త్రుల వారింటికి మఱునాఁడు నెళ్ళినచ్చునని యుఁ, బూటకూటియిల్లు సాయంకాలము జూపుమనియుఁ జెప్పి కోమటినిమాత్రి మప్పుడే పిలిపించుటకు నిశ్చయించి యవనిచేతి నయినను వస్తుల కిఁకిరిన్నమునకు నర్థమానము బంపవలె ననుకొనుచుండఁగా నిరువదియేండ్లు వయస్సుగల యొక కమ్మవారి చిన్నవాఁడు వచ్చెను. ఆతఁడు శోభనాచలమునకు గుండెకాయ. ఇతని పేరు వెంకటస్వామి. మాగ్దూమసమయమునకు సీలోఁగా రామచంద్రునకుఁ గొంచెమునిదిపట్టెను. అతఁడు నిద్రించుచుండఁగా వెంకటస్వామిని వీధిలోనికిఁ దీసికొనిపోయి యతనిమీఁదఁ గూర్చుండఁబెట్టుకొని శోభనాచల మతనితో నేదో గుసగుసలాడి పంపెను. యజమానుని కార్యనిర్వాహమునందు హనుమంతునితో సాటియని చెప్పఁదగినయాకుఱ్ఱవాఁడు వేగముగఁ బోయి కోమటితోఁగూడ నక్కడనున్నట్లు మరలివచ్చెను.

కనకరత్నమెప్పుడు వచ్చునాయని యెదురుచూచుచున్న శోభనాచల మతఁడు రాఁగానే తటుక్కునలేచి వీధిగుమ్మము వద్దకెదురుపోయి కమ్మకుఱ్ఱవాని దగ్గఱనుండి కోమటిని చెయ్యిపట్టుకొని దూరముగాఁ దీసికొనిపోయి చెప్పవలసిన సంగతులన్నియుఁ జెప్పి యాతని వెంటఁబెట్టుకొని రామచంద్రుని యొద్దకువచ్చి యాతని నిదిలేపెను. లేచి తన యెదుట నల్లని లావుశరీరమును, భూలోకమున నవతరించిన పరిత్యక్త వీఫ్నిశ్వరుఁడేమో యను భ్రాంతి కలుగఁజేయు పెద్దపొట్టయు, నుషా-

పట్టునామములును జేతులను ముసుగులును నెడమచంకక్రింద వస్తువులున్న చారల సంచియు, కుడిచేతిలోఁ జిన్నతాళిసును గల కోమటిని జూచి రామచందుఁడు కూర్చుండుమని చెప్పను. అప్పుడు వారందఱుపకారముగా మాటాడిరి.

శోభ—కనకరత్నము! ఈపిల్లనాఁడు ముసుగులను వికియించవలెనని నాతోఁజెప్పినాను. నీవు నాకు నమ్మకముగలవాఁడవౌటచేతను, మాకు మీకు చాలవ్యవహారము లుండుటచేతను నేనుసీకు వర్తమానము నంపినాను. ఒకడబ్బుపో మొక్కుకున కమ్మనలెనుగాని తక్కున కమ్మనద్దు. మాకితఁడు కానలసినవాఁడు బంధువులతో పని సొమ్ముగ్గేమెన వచ్చినపట్టుమున నాకు మాటపక్కను. ఇది నిత్యవహారముగాఁ బూమకోవలెను. వేఱే నేఁజెప్పనక్కఱలేదు.

కన—సరిసరి, మీరునాతో సెలవియ్యనలెనా ? ఇంతికాలము నుండి మీకునేను వస్తువులు నమ్మకముగా నిచ్చుచున్నాను. ఎన్నఁడయిన దమ్మిడిదగ్గఱనైన తేడావచ్చినదా? మనుష్యునకు మాట నమ్మకముండవలెఁగాని ధనమా పావనము? భోగముదిగఁజించఁగలదు. తమవంటివారి దగ్గఱ మర్యాద కావలెనుగాని రొక్కడబ్బులయితే నేమి? అటయితేనేమి. ఏవీ? ముసుగులు తీయుండి.

అని కనకరత్నము జెప్పఁగానే శోభనాచలము రామచందుని దగ్గఱగా జరిగివచ్చి అబ్బాయీ ! ముసుగులు దీయునా యని యడుగ నతఁడు తీయుమని తలయూఁచి యూరకుండెను. చేతిని ముసుగులు చిన్న తనములో చక్కఁగా నెక్కించుటచేత చేతులతో బాగినపుడు ముసుగులు రాలేదు. తరువాత తాళిబొట్లు సేసి వారు లాగుచుండఁగా, తల్లి దండ్రులు చిన్ననాఁడు తన కావస్తువు చేయించి పెట్టిన నాటికి నిప్పటికి తన యవస్థలో నెంతతారతమ్యము గల్గినదో తలంచుకొని, ముసుగుల నమ్ముకొనుటచేతఁ గాని తనకుభోజనంబు జరుగకున్నదని కొంచెము విచా

రించి రామచంద్రుడు దుఃఖమును పైకి కానీకుండ దిగమింగి భేరమును
చూచుచుండెను. కనకరత్నమును మురుగులు దీసినతెరువాత కొన్ని రాళ్లు
తాసులో వేసి మురుగులు తూచిచూచెను. సోగచప్పుండెరు. అప్పుడు
వారిట్లు మాట్లాడిరి.

రామ—ఏమోయి ! అలా గనుచున్నావు ? ఎన్ని తులముల
యెత్తున్నవి.

కన—ఏమని మనవిచేయనండి? పాతికెగుల్లలు. చూడగానే
నేనేమాత్రమో యుహించుకొన్నాను. అబ్బే ! మాయనుకున్నండి. ఏ
కంసాలి చేసినాడండి? లాభముబొగుగా గొట్టినాను. ఇవి రెండతులము
లున్నవి. తులము పదునెన్మిది రూపాయలధర.

రామ—నూనాన్నగారు నమ్మకమునకంసాలిచేత చేయించి
నారు. అదికాక యిది మేలిమి బంగారము. తులము పాతికిరూపాయల
ధర. గీటురాయి యేదీ?

కన—పిచ్చమాట. ఎంతనమ్మక మున్నను కంసాలి తిన్నగా
జేయునా? అదికాక యిదివరహావన్నెకానిమేలిమికాదు. కావలసినయెడల
నింక యెవరికయినా జూపించుకొనుము. నేను గీటురాయి మఱచి
పోయినాను.

శోభ—గీటురాయి యెందుకయ్యా? అతడు నాణెముకట్టునట్లు
మాగ్రామమునం దెవ్వరును గట్టలేరు. ఒకవేళ పొరపాటు వచ్చిన
నతడు పాడిపోవునా? నివువారిపోదువా? వచ్చినమట్టుకు సొమ్ముపుచ్చుకో
నిలకడమీఁదను జూచుకొనవచ్చును. పుష్యరాగములకుండ వికృతిం
చవలెనని యున్నదా?

రామ—అవి యిపుడు వికృతించను. ఈరూపాయ లయివ
తరువాతగాని చూడను. అయితే కనకరత్నము ! నీవిపుడు రొక్కము
నీయఁగలవా?

కన—తక్షణము పుచ్చుకొండి. ముప్పదిహైదుసహాయులు నా దగ్గఱ నున్నవి. తక్కినసహాయులు జేఁపుదయమునఁ బంపించెదను." అనిలెక్క చెట్టి సొమ్మిచ్చెను. రామచంద్రుఁడు సొమ్ము పుచ్చుకొని బొడ్డుకొండుఁగట్టుకొనెను. అంతట కొమరయ్య నింటికి వెళ్లిపోయెను.

అపుడు రామచంద్రుఁడును శోభనాచలమును లోకాభిరామాయణమును జెప్పుకొనుచుండఁగా పాతికసంవత్సరముల వయస్సుగలయొక పుఱ్ఱివాఁడు, రెండుభుజములమీఁద కాయలు స్పష్టముగఁ గనుపడుచుండ, జుట్టును జుల్పములను నున్నగ దువ్వి, చేతిలో నొకవేపబెత్తము బట్టుకొని, తలకు నుత్తరీయము కుచ్చెనుచ్చెట్లు చుట్టి, నోట నొక చుట్టను బెట్టుకొని కాల్చి గుప్పగుప్పన పొగలువదలి చిన్న మేఘములను గల్పించుచు, చేతిలో నుప్పడాకులును చెక్కలును బట్టుకొని, నాగరికతయంతయు తనమొగమునఁనే తాండవమాడునట్లు లోపలికి వచ్చెను. లోపలికి వచ్చిన యీమనుష్యుని జూడఁగనే శోభనాచలమున కొకవిధమయినతొందరకలిగెను. వచ్చినక్రొత్తమనుష్యుఁడుతనచంక క్రిందగుడ్డలోఁ జుట్టఁబఱి యున్న చీట్లపేకను దీసి చూపఁబోవుట వేయఁగనే, శోభనాచలమునకు తొందరయెక్కువై, మొగము వెలవెలఁబాఱి, రామచంద్రుఁడు తనతోఁ బ్రసంగవశమునఁ జెప్పుచున్న మాటలు వినఁబడకుండెను. ఆతఁడు వచ్చి కూర్చుండి చుట్టకాల్చుకొనుచు, తమలపాకులతొడిమలఁ దీయుచు శోభనాచలమునకు లేశమయిన నిష్టములేకపోయినను నాతఁడు చేసిన కనుసంజ్ఞనేనఁ జూడక మాటలాడ నారంభించెను. ఈతనిపేరు నరసయ్య.

నర—ఏరీ! శోభనాచలము! మనవాండ్రివ్వరు రాలేదా? నీవుకూడ మొద్దులాగున కూరుచుంటివేమి? దొడ్డిలో చింతచెట్టుక్రింద చాపలు వేయించినావా? నీపద్ధతిజూడఁగానీవేళ యిక్కడనే యాముటకుని శ్చయించినట్లున్నది. ఏమి బెల్లముగొట్టినతాయిలాగునమాటాడవేమిరా?

అని కొత్తమనుష్యుడిట్లు మాటలాడు చుండఁగా పంగనామములు బెట్టుకొని యింకొక బ్రాహ్మణుఁడు వచ్చి కూరుచుండెను. శోభనాచల మాతని జూడఁగనే "దయచేయుండి. వెంకటరత్నముగారు" అని పలుకరింపఁగా వెంకటరత్నము మిక్కిలి తెలివిగలవాఁడును, పరిపంచ స్వనహోరములయం దాసక్తిలేనివాఁడును, గావున కమమర్యాదగా నూరు చుండెనుగాని తమలపాకులు వేసికొనుము మొదటవచ్చిన బ్రాహ్మణుఁడు వెంకటరత్నమును జూచి యిట్లు పలుకరించెను.

నర—ఏమిరో! వెంకటరత్నము! నీవుకూడ యింతి యాలస్యము చేసినావేమి?

వెంక—ఈవేళ భోజనము పొద్దుపోయినది. నై శాఖపూజ చేసినాము.

నర—ఇది నైలక్ష్మీపూజగదా! నై శాఖపూజ యేమిటికి?

వెంక—ఏడ్చినావులే. నీవూరుకో. నీకేమియుఁ దెలియదు.

నర—మీయింట నై శాఖపూజ జరిగిన శరభరాజుగారు నాకు నక్షత్రమాసము బంపుమా మీయింట నేను రెండుకావిళ్లి మంచినీళ్ళను మాత్రిముగోపి వెళ్లిపోయినాను.

వీ రీప్రకారముగా మాటలాడుకొనుచుండఁగా మఱికి నలుగురు మనుష్యులు తలుపులు దలుపుఁ దోసికొని వచ్చిరి. అందులో నొకఁడు శోభనాచలమును జూచి "ఒరే! పిల్లి కుదిరినదఁట. నీమావధానులు చూచినచ్చినాఁడు" అని చెప్పెను. అప్పుడు వెంకటరత్నము మొగము చిట్లించుకొని యూ యాగంతుమనుష్యులనైపు దిరిగి పండ్లుకొఱికి మాటాడ నెద్దని సంజ్ఞచేసి "మన మందఱము దొడ్డిలోనికిఁ బోదమురండి" యని వారిందఱిని వెంటఁబెట్టుకొని యదివఱకే చింతకిందకమ్మకుట్టి వాఁడు పఱిచిన చాపల మీఁదఁ గూరుచుండి చీట్లపేక నాడనిశ్చయించిరి. శోభనాచల మాదినమున రామచంద్రుఁడు వచ్చుటచేత నాటకు బొత్త

కూరుచుండెను. మెడలో పిడికెము యజ్ఞోపవీతము లుండుటచేత శోభనాచలమునకు వివాహమైనదని నమ్మియున్న రామచంద్రునకు నొకడు వచ్చి పిల్లకుదిరినదని చెప్పగానే భనాచలము చెప్పినమాటలయందును, వానిపెండ్లివిషయమందును, కొంచెము సందేహము గలుగుటయేకాక యతనియింటికి వచ్చి సంధానించినవారి మాటలను బట్టి వీరందఱు నంటబొగిహ్మాఖులు నిష్ఠబొగిహ్మాఖులు మఱి యిరువురైన నీమలనికూడ నాలోచనజేసి భనాచలము నడిగి చూడనలెనని బుద్ధిపుట్టెను. వారిట్లు మాట్లాడిరి.

రామ—ఏమండీ! ఆమొనట వచ్చినబొగిహ్మాఖుడెనకు?

శోభ—(వినివినుపించుకొనునట్లు మనస్సులో నేదో మూలో చించు చుండెను.)

రామ—ఏమండీ! ఆమనుష్యుడెనరండీ?

శోభ—ఈగొగిమముసంమ నిష్ఠబొగిహ్మాణుడు. (అని మెల్లగాడెప్పెను.)

రామ—అతడు పదుపు మర్యాద లెఱుగికుండ మాటలాడినాడేమి?

శోభ—ఏమిటో చిన్నతనమునందు మేమిద్దఱము నొకబడిలోనే చదువుకొన్నాము. అప్పటి చదువుచేత నిప్పటికిని నన్నాలాగున నాతడు పిల్చుచుండును స్నేహితులయెడ నాకంతి పట్టింపు లేదు.

రామ—పిల్లకుదిరినదని యొకమనుష్యుడన్నాడు. ఆపెండ్లి యెవరికి?

శోభ—నాకు వివాహమనుకొన్నావా యేమి? మాపినతండ్రికుమారునికి వివాహము కాలేదు. అతనివిషయమైపిల్లను వెదుకబంపినాను.

రామ—ఇప్పుడు వారందఱు దొడ్డిలో నేమి చేయుచున్నారు

శోభ—చీట్లపేక నాడుచున్నారు. నీవుగూడ నాడఁగలవా?

రామ—నాకు చేతఁగాదు. నేనాడఁ దలంచుకొనను లేదు.

శోభ—ఆడిన తప్పులేదు, చేతఁగాకున్న నేర్చుకొనవచ్చును. పబ్బు పట్టియాడరు. ఒకవేళ సంభోషమునిమిత్తమాడినను తిరిగి యెవరి డబ్బు వారికే యిచ్చివేయుదురు.

రామ—అటువంటి యాటను నేను నేర్చుకొనను.

అని యిద్దఱు పరిసంగము చేయునపుడు లోపల చీట్లపేక నాడు చుఁ గొంచెముధనము ఋణము కావలసి యొకస్నేహితుఁడు శోభనాచలమును నవలకుఁ బిలిచి పరిస్తుతమాడుకొనుట కభ్యంతరము గల్గిన దనియు, తానింటిదిగ్గఱ నుండి తెచ్చిన యిరువదియైదురూపాయలు నోడిపోవుటచేత పదిరూపాయ లప్పు కావలెననియుఁ జెప్పఁగా శోభనాచలము రామచంద్రునియొద్ద కాతనిఁ దీసికొనివచ్చి యాతఁడు మహాధనికుఁడనియు, సంవత్సరమున కతనికి వేయిరూపాయలు భూములమీఁద వచ్చుననియుఁ జెప్పి తన నమ్మకముమీఁద పదిరూపాయలు ఋణమిప్పించెను. అప్పుఁ దీసికొనుచున్న యామనుష్యుఁడు ధనవంతుఁడు గాకపోయెను, జూదరియు, నిర్భాగ్యుఁడు నైనను, శోభనాచలమున కలనియందుఁ గల యభిమాన మతని విషయమై యంత చక్కఁగాఁ జెప్పనట్లు చేసెను. శోభనాచలము మాటలునమ్మి రామచంద్రుఁడు తాను దిగుచున్న మహాపత్తుద్రిక్కు నెఱుఁగకయే కొంగునఁగట్టినఁ సొమ్ములపిల్లి బిళ్ళకుములలాగున పదిరూకలు లెక్కపెట్టి చేతిలోఁ బెట్టెను. రూపాయకు దినమున కొకయణా వడ్డీ యిచ్చెదనని చెప్పి యతఁడు సొమ్ము నబ్బట్టుకొని పోయెను. మఱికొంతసేపటి కామనుష్యుఁడే తిరిగి మఱి యైదు మహారూపాయల నిమ్మని యడిగి పట్టుకొనిపోయెను. ఇప్పటికి రామచంద్రునియొద్ద నిరువది రూపాయలుమాత్రముండును. శోభనాచలముతో రి పెరటిలో జరుగుచున్న మహాద్యూతము నందు మొహరీలు, పరక

లు, రూపాయలు, అణాలు, డబ్బులు కూడ పండెములుగాఁ బెట్టి, వారి పుత్రాదిక లన్నవస్త్రములులేక మలమల మాడుచు నిత్యశివగాతుర్యులు ను నేకాదశరులును సలుపుచున్నను దానిని లక్ష్యపెట్టక, యహోరాత్రములు వేదాంతులవలె బంగారమును చిల్లిపెంకులుగాఁ జూచుచు వినోదసముద్రమునందు మునిఁగి తేలుచున్న యనేకనలచక్రవర్తులును ధర్మరాజులును నాచింతచెట్టుక్రిందఁ గొలువుఁ దీర్చియుండిరి.

వారంద ఆదినమ ట్లవిచ్ఛిన్నముగా జూదమాడుచున్న సమయమునందు వాకిటఁగూరుచున్న రామచంద్ర శోభనాచలముల కొక విధమైన యల్లరి వినఁబడెను. అది వినఁబడినతోడనే శోభనాచలమునకు మనసు తాళకపోయినందున వెంటనే యరుగుమీఁదనుండి చివాలున లేచి కుజీకి చోపలి కతఁడు పరుగెత్తుకొనిపోవుచుండఁగా సీతని కెదురుగా పయిమీఁద బట్టలేక జుట్టుముడి విడిపోయి, వెక్కి వెక్కి యేడ్చుచు, కుచ్చెళ్ళకొంగుతోఁ గన్నీళ్ళు దుమ్ముకొనుచు, నొకపిల్లవాఁడు వచ్చెను. అతనిఁజూచి రామచంద్రుఁడుకూడ లేచి పిల్లవాని యెదుటకుఁ బోయెను. అప్పు డాపిల్లవాఁడిట్లు చెప్ప నారంభించెను.

"అయ్యా! ఈసంగతి మీరు వినండి. నేను పెద్దకో నుండి మాయింటికిఁ బోవుచుండఁగా నీకమ్మకుట్టువాఁడు నన్ను లోకఁ దీసికొని పోయెను. వెంకటరత్నముగాను నన్నుఁగూడ చీట్లాడుమని బలవంతపెట్టిరి. ఒకటి రెండు పండెముల యందు నన్ను గెలిపించి తరువాత నాచేతి నున్న బంగారపు ముద్దుబుంగరమును బండెము పెట్టించిరి. పైమీఁదనున్న జరీయుత్తరీయమును గూడ లాగుకొని నేనిమ్మనిగట్టిగా నడిగి నప్పుడు నన్ను వీరందఱుఁ దిట్టి కొట్టినారు. ఇవిగో చరుపులు చూడండి. దెబ్బ లేలాగున నట్లలు కట్టియున్నవో. నేనిప్పుడు శరభరాజాస్థానమొద్దకుఁబోయి యీసంగతిఁ జెప్పెదను." అని చెప్పుచున్న కుఱ్ఱవానిమొఱ కతఁడునిచ్చి నరసయ్య మహాకోపములో నిట్లనియెను.

నర—కాలుకూతలు కుయ్యకు. చెప్పడెబ్బలు తినగలవు. శరభ రాజుగారితోఁ జెప్పి తలఁగొట్టి మొలవేయించఁ గలవా యేమి? నీది కున్నచోట చెప్పుకో. (అనిశోభనాచలమువంకఁ జూచి) ఈతఁ డుంగ నిమును బెట్టుకొనికాలేదు. ఉన్నరీయము నేను పుచ్చుకొన్నమాట సత్యమే. నాదగ్గఱ రెండురూపాయ లప్పుదీసికొని నాలుగు నెలలయినది. ఇంకను నీయలేదు. అందుచేత బట్టలాగుకొన్నాను. ఇతఁడు రాను లేదు. అడను లేదు. అంతయు నబద్ధమే.

ఇట్లన్నిడ్డాఁ చెప్పఁగనే విని శోభనాచలము తన స్నేహితుల శక్తియు సాహసమును నెఱిఁగినవాఁడు గావున తప్పక వారాయుంగరము నపహరించి యుండునని నిశ్చయించి శరభరాజుగా రీసంగతి విన్నపఁ బెట్టునఁ నాకు మాట నచ్చునని యేలాగైన నతని సామ్మతనికిప్పించ నలెనని నిశ్చయించుకొని బలవంతముగా రానిచోపమును దెచ్చుకొని యీపని కారముగాఁ జెప్పెను.

శోభ—పుణ్యమునకుఁ బోఁగా పాప మెమ్మడైనదఁట. స్నేహితులుగదా యని యాముకొనుటకు స్థలమిచ్చినందుకు డెబ్బలాటలును, తుదకు నిష్ఫలములునా? నాయనా నీసామ్ము నాయింటఁబోయినందులకు నేనాదండుగ నిచ్చుకొందును. తెచ్చుకొన్నందుకు చచ్చినట్లనుభవింప నలెను. నాసామ్మెందఱు తినుచుండుటలేదు? అందులో నీవొకఁడవు. ఇంత మాత్రమునకో నేను చెడిపోను. (అని రామచందుని వంక తిరిగి) అబ్బాయి! నీదగ్గఱనున్న యిరువదిరూపాయలు నాకుబదులియ్యఁగలవా సాయంకాలము తిరిగి నీ కిచ్చివేయుదును.

రామ—చిత్తము. పుచ్చుకొనుఁడు. అని చెప్పి యాసామ్ము నంతను నిచ్చెను. ముప్పదియైనురూపాయలు బదులిచ్చినచో యిచ్చివేయుటచేత రామచందునకు భారమంతయుఁ దగ్గి దేహము చులుకనయయ్యెను. ఆరూపాయలు పుచ్చుకొని యాపిల్లవాఁ డత్తఁగారింటి

గూడ మరల నరసయ్యయొద్దనుండి తీసికొని యింటికిఁబోయెను. అప్పుడు సాయంకాల మగుటచే రామచంద్రుఁడు సంధ్యానందనమును జేసికొనుటకు చెఱువునకుఁ బోఁగా వెంకటరత్నమును, శోభనాచలమును వానిని వెంబడించిరి. వెంకటరత్నము చెఱువుగట్టున నున్న యొకయింటఁ బ్రవేశించెను. శోభనాచలము మాత్రము చుట్టఁగాల్చుకొనుచు గట్టు మీఁదఁ గూరుచుండి రామచంద్రుని సాంధ్యకృత్యము లయినతరువాత నతనితోఁ గలిసి ప్రదోషకాలమున శివాలయమున కరిగి యాలయము చుట్టును మూఁడుపర్యాయములు చేసి నందీశ్వరుని చెవుల సందులనుండి ముందుగా నీశ్వర దర్శనముచేసి, గర్భగుడిఁ బ్రవేశించి తన కందకుండ నున్న గంట నెగిరికొట్టి శివునిదర్శించి "వందేశంభుముమాపతిం" అను శ్లోకమును బఠించి పూజారి యిచ్చిన రుద్రపాదముల నందుకొని మాహేశ్వరపతి నంది తల నుంచి విభూతి మొగమునఁదాల్చి, కనుబొమ్మల సందున నమ్మవారి కుంకుమను బొట్టుపెట్టుకొని యీశ్వరపాదమును దినఁగూడదు గనుక కొబ్బరి ముక్కల నక్కడనుంచి, కొంతసేపచటఁ గూరుచుండి యింటికి శోభనాచలముతోఁ గలిసి వచ్చుచప్పటికి భోజన ప్రవేశ యయ్యెను.

తన యదృష్టముపుచ్చి రామచంద్రుఁడు వచ్చుటచేతఁ దన కుమారుని వలన తగిలెడిదెబ్బలు తప్పినందులకు సంతోషించుచు, నల్ల మందు లేకపోవుట చేత కాళ్ళు లాగుచున్నందున వంటమాత్రము చేసి కొని శోభనాచలముతోల్లి పరుండెను. శోభనాచలమువచ్చి తానే యన్నము నడ్డించి రామచంద్రునితోఁ గలిసి సుఖముగా భోజనము జేసెను. భోజనమగువఱకు వెంకటస్వామి వచ్చి సిద్ధముగా నున్నందున శోభనాచలము వానినక్కడనే పండుకొనుమని సహాయార్థ ముంచుకొ నెను. రాత్రి జామయిన తరువాత రామచంద్రునికి నిద్రపట్టెను. కొంతసేపటి కందఱు బునకొట్టి నిద్రపోవుచుండిరి కాని వెంకటస్వామి

మాత్రమే కారణమునను నిద్రింపబడ్డదయ్యెను. తరువాత రెండుజాములవేళ నేలగొట్టినట్లు చప్పుడయ్యెను. భీదో స్వప్నమునుచ్చి మెలకువనగలిన రామచంద్రుడాచప్పుడువిని 'యెవరువారు' అని కేకవేసెను. ఆకేకనేయుగనే యాచప్పుడాగిపోయి మరల సర్వత్రనిండి నిడియలయ్యెను. అప్పటికి రామచంద్రుడు గాఢముగ నిద్రించుచుండెను. అప్పుడొకడొంగ చప్పుడుగాకుండ మెల్లమెల్లగా నడుగులు వెట్టుచు రామచంద్రుని నియొద్దకువచ్చి, తలనై పునుగూర్చుండి తమ్ములంట్లు దీసికొని దురాశచేత, శోభనాచల మిదివఱకే రూపాయలన్నియు కైవసముచేసినాడన్న మాట నెఱుగక, తలకింది మూటలో నేమో యున్నదనుకొని మెల్లగ మూటలాగెను. మూటలాగగనే తల భూమిమీదగబడి టక్కున తగులుట వలన మెలకువ నచ్చి రామచంద్రుడు తలయెత్తిచూచి 'దొంగ దొంగ' యని కేకవేసెను. వెంటనే దొంగ మూటనుభార్యనైచి యేమూలలోనో పారిపోయెను. రెండుమూడు పిలుపులు పిలిచినతరువాత శోభనాచలములేచి దొంగలు పడినంతల కాశ్చర్యపడి దీపము వెలిగించి కళ్లు పుచ్చుకొని యిల్లు నాల్గుమూలలు వెదకెను గాని వాని కెక్కడను దొంగ కనబడడయ్యెను.

కమ్మకుల్లవాడు మాత్రము బిగ్గకేకలు వినబడక కాబోలు, చెమట పోయుచున్నను ముసుగు వెట్టికొని పండుకొనెను. రామచంద్రుడొక్కడు పండుకొనుటకు భయముగలుగుట చేత, కాదలచిన పని కొంచెమైనది గనుక శోభనాచలము రామచంద్రునిమీద నతిదయగలిగి దగ్గఱగా బండుకొనెను. రూపాయలు శోభనాచలము దగ్గఱనుండుటచేతను, తమ్ములంట్లు దొంగలెత్తుకొనిపోవుటచేతను, రామచంద్రునకు భయపడవలసిన యావశ్యక మంతయుఁబోయి సుఖముగా నిద్రపట్టెను. కాని మధ్యమధ్య స్వప్నములు, పలువరింతలు, నాతనినిద్రకు నంతరాయములు గల్పించుచుండెను. మురుగుల నమ్ముకొనుట చేత వచ్చినసామ్మంతా కొంతకాల

క్షేపము చేయనచ్చునను ధైర్యమున తమ్మంట్లుపోయిన విచారమంతగా రామచంద్రున కగుపడలేదు. వయస్సునందు బాలుఁడయ్యు, తెలివితేటలు దశరథుఁడయిన యూహమ్మగుష్ణవాఁడే రామచంద్రుని తమ్మంట్ల బాధ పఱిచించు సాహసమికి మూర్ఖుఁడని చెప్పనక్కఱలేకయే మీరు తెలిసికొనవచ్చును. జూడరియు, నంచితగుణమును, దోషహీనయు నగు సీతో భనాచలము, రామచంద్రుని తండ్రియగు శ్రీరాములుగారి నెఱుఁగక పోయినను నెఱిఁగినట్లుచెప్పి నిరక్షరకుక్షియయ్యు కావ్యపంచకము వఱకుఁ జదువుకొన్నట్లు చెప్పి పరమసేచుఁడయ్యు గొప్పవారికి బంధువుఁడని చెప్పి బ్రహ్మచారి యయ్యు గృహస్థుఁడనిచెప్పి, మోసముచేసి, రామచంద్రుని తన యింటికి రప్పించుకొని చేయఁదలంచిన పనినంతయుఁ జేసి సఫలమనో రథుఁడై యారాత్రికమ్మటానిచేత దొంగతనము చేయించి, తమ్మంట్లు తానే యపహరించి మిగిలిన రాత్రియంతయు సుఖముగా నిద్రించెను. ఎట్టుల కనకరత్నమును శోభనాచలమున కేవిషయమునను దీసిపోనివాఁడొకనుక నేఁబదిరూపాయల విలువగల మురుగులను ముప్పదిరూపాయలకే తీసికొని యందులో నొకరూపాయ నరువ్రయ్యట్టి తనచేత నయి నంతవఱకుఁ దారును రామచంద్రుని వంచించెను. లందఱు నుదయము నందు లేచి కాల్యకృత్యముల నిర్వర్తించుకొనిరి.

మూఁడవ పరిచ్ఛేదము.

ప్రాతఃకాలమందు కాల్యకృత్యములు నిర్వర్తించుకొని విశ్వనాథ శాస్త్రులవారి దర్శనము చేయుటకుఁ బోవలయు నని రామచంద్రుఁడు శోభనాచలమును గూడి రమ్మనియఁగ నతఁడు వచ్చుటకు వీలు లేదనియు, శాస్త్రులవారు మిక్కిలి మంచివారనియు, స్వయముగానే వెళ్ళి వచ్చుననియుఁ జెప్పి వారి యింటికి మార్గమును జూపుటకు మాత్రము

వెంకటస్వామిని జత యిచ్చెను. అతఁడును రామచందుని వెంటఁబెట్టుకొని శాస్త్రులవారి యిల్లు చూపిపోయెను. విశ్వనాథశాస్త్రులుగారి యిల్లు రాజవీథిలోనున్నది. విశాలముగా నున్న వెంకటవీథియరుగుల మీఁద తాటియాకుల చాపలువేయఁబడి యున్నవి. ఆచాపల మీఁద విశ్వనాథశాస్త్రులవారి విద్యార్థులందఱుఁ గూరుచుండి యుండిరి. అందులో కొందఱు తామిదివఱకుఁ జదువుకొన్న పాఠములఁ బింతనఁ జేసికొనుచుండిరి. కొందఱు ముందు చెప్పుకొనవలసిన పాఠములను జూచుకొనుచుండిరి. కొందఱాతను, గంటమును, బుచ్చుకొని కొన్నిపుస్తకములఁ జూచి పఠితులవారియొద్ద నుండిరి. ఉదయముననే స్నానముజేసి, విభూతి పుండ్రాక్షముల్లఁ బెట్టుకొని, మొగిలితొట్టు సువాసనముఁ దష్టావధానము జేసిపుచ్చు మహారాజుగారిచ్చిన పట్టుశేలువ మీఁదఁ గప్పుకొని, బరువైన బంగరు కుండలములు చెవులను క్రిందకు దిగలాగుచుండ విశ్వనాథశాస్త్రులవారు గోడకుఁ జేరిగిలఁబడి కొంచెము తలవంచి కన్నులకు నులోచనములు పెట్టుకొని ప్రాతదగుటచేత నక్షరము లగుపడకున్నందున శిష్యుఁడొకఁడు మధ్యమధ్య పఠిత్రులకు కాకిపసరు రాయుచుండఁ దాటియాకుల పుస్తకమొకటి చదువుచుండెను. శాస్త్రులవారి కిప్పటికి రిమారిమి యేఁబది సంవత్సరము లున్నందున తలకొంచెము వరసి యుండెను. మనలితనమైనను సుందరముగా, దార్ఢ్యముగానున్నయీ యన శరీరమును జూచినవారందఱు పదుమతనమం దాయన స్వస్థేంద్రియ పైర్యు యుండునని యనుకొనక మానరు. రామచందుఁడు డక్కుడక్కుఁ బోగానే శిష్యులందఱు నిటు నెగాదిగఁజూచి తమలోఁదాము ముసిముసినవ్వులు నవ్వుకొనుచుండిరి. రామచందుఁడు వచ్చి శాస్త్రులవారికి నమస్కరించుచేయ నాయన యాతని దీవించి కూరుచుండుమని చెప్పెను. కూరుచున్నతరువాత రామచందుని సంగతులన్నియు నడిగి యాతఁడు తన దగ్గఱ చదువుకొనుటకు వచ్చినాఁడని తెలిసికొని శాస్త్రులవారు పంతో

షించిరి. అంతట నొక శిష్యుఁడు రామచంద్రునితో ముచ్చటింపఁ దలఁచి యిట్లు సంభాషించెను.

శిష్యు—అయ్యా ! తమ రెంతవఱకుఁ జదువుకొన్నారు?

రామ—కావ్యనాటకము లిఱువురకుఁ జదువుకొన్నాను.

శిష్యు—ఎంతకాలమయినది కావ్యము లారంభించి?

రామ—మూఁడుసంవత్సరములైనది, ఇంకి నేమాత్రమో కొన్ని నెలలుతెలుసుకొ-వే.

శిష్యు—ఏమి బడాయి లయ్యా ! ఎన్నఁడు కావ్యముల ముఖ మెఱుఁగనివారి దగ్గఱ చెప్పినట్లు చెప్పుమన్నావు. నీవెంత తెలివిగలవాఁడి వైన నేఁడాది కొకకావ్యమునంటు నిక్కువఁ జదువఁగలవంటయ్యా? నీవే చదువుకొన్నావా? ఇం కవరు చదువుకోలేదా మేము నీవ లె తెలివిగల వారము కాక పోయినను కొంచెము చదువుకున్నవారమే

రామ—నేనబద్ధములు చెప్పనెన్నఁ డనియీ మీ యభిప్రాయము? మూఁడు సంవత్సరములలో కావ్యములు చదువుకొనుట యొక వింతటండీ? నేనిలాగున జదివినాను.

శిష్యు—మీరు గాదుగదా బ్రహ్మర్షులైనను నట్లే యేఁడాది కొక్కటి చదువునప్పటికి చచ్చిచెడి చేయంగల విఘ్నములగును. మాట లనఁడే మాగ్రామమునందు బ్రాహ్మణుఁ డొకఁడు నవద్వీపము వెళ్ళి యిరువదినాలుగు సంవత్సరములు వ్యాకరణశాస్త్రము చదివినాఁడు. ఇంకను గర్ణము తెరువలే. నీవాకాశము మీఁదికుండి యూడి పడినావా యేమిటి? అయితే దినమున కెన్ని శ్లోకములు చదివెదువాఁడవు.

రామ—పది, ఎనిమిది యీ-కారముగాఁ జదివెదువాఁడను.

శిష్యు—(గుండె చేతితో బాదుకొని) అబ్బా ! లోకములో లే వింత. నీతెలివిమీఁద దాఁటి కొమ్ములు దిరిగినవారైనను రెండు మూఁడు శ్లోకముల కంటె నెక్కువఁ జదువలేదు, (అని శాస్త్రులవారి

నంకఁ జూచి) ఏమండీ! శాస్త్రులవారు! ఇతని మాటలఁ బ్రత్యక్షంచినారా

విశ్వ—ఆశ్చర్యమేమున్నది? కుశాగ్రబుద్ధులున్న పిల్లలను చదువఁగలరు. ఇట్లు వారు సంభాషించు సప్పటికి జాములో ద్దెక్కఁగా నొందఱు శిష్యులు మాధుకరమునకును నొందఱు వారముల కును నొందఱు పూటకూళ్ళ కుండ్లకును బోయిరి. రామచంద్రుఁడు శాస్త్రులవారిదగ్గఱ సెలవుపుచ్చుకొని శోభనాచలమును దీసికొనిపోఁట కుఁ బ్రత్యేకింటికిఁబోయెను. ఆపూటకు భోజనింటియరుగుమీఁద భోజనార్థ మనిచ్చిన కొందఱుబ్రాహ్మణులును, బ్రాహ్మలును గూరుచుండిరి. లోపల నడినడుమ నున్న దండమునకు బట్టుబట్టలు నరుసగాఁ జుట్టఁబడి యుం డెను. ఉదయాస్తమయములు తడికొట్లలోఁ బనుష్యులు తిరుగుచుం డుటచేత నిల్లంతయు నేమఁగలిసికొంచెము చారుగా నుండెను. చేతులను పోవీలును, ముడుగును, బంగారు తీఁగెలువేసిన రాగిపట్టెలును మడిలో పలకసరులు, పల్లకీ, నానును గలిగి చలువచేసిన జరీపంచె శరీర మంతయుఁ గనుపడునట్లు గట్టి, బట్ట సిగముడివేసి, యింటఁ గొందఱికిని వాకిటఁ గొందఱికిని నష్టిందిమ్ము, ప్రాజనముచేసినవారిచ్చుచున్న డబ్బుల నెడమచేతఁ బుచ్చుకొనుచు, మిక్కిలి పనితొందరచే నూపిరి యాడక తిరుగుచున్న యొక తిలవెంపుకిల విసనుజూచి, శోభనాచలము "రా జమ్మా! బాగున్నావా? ముసలాయన యేమైనా దార్ఢ్యముగాఁ దిరుగు చున్నాఁడా?" యని పలుకరించెను.

రాజ—తమదయవల్ల బాగున్నాము. మానాన్న మునుపటి వలెనే తిరుగుచున్నాఁడుగాని వగ్గుమాత్రము వదలలేదండి. ఏమియో వేళ మామీఁద కటాక్షము వచ్చినది.

శోభ—మతేమిలేదు. తాటిపాకనుండి మన మాచిరాజువారి చిన్నవాఁడువచ్చినాఁడు. అతనికిమీయింట నుండవలెననియున్నది. అతని నిక్కడ నెప్పగించుటకువచ్చినాను. పిల్లవాఁడు మిక్కిలి బుద్ధిమంతుఁడు.

ఈకాలపుపిల్లలవలె సల్లర చిల్లరవాడు గాడు. నీవందఱి నొకయెత్తు నీపిల్లవాని నొకయెత్తుగాను జూడవలెను. ఇతఁడొకరిజోలికి పొంటికిఁ బోవువాడు గాడు. తన చదువేమో, తానేమో.

రాజ—దాని కభ్యంతర మేమి? తమరింతదూరము శ్రమపడి రానలెనా? ఆపిల్లవాడికి మఱొక లోఁటు రాకుండ జాగ్రత్తపెట్టు భారము నాది.

శోభ—మీపాయి లతని నడుగువారు. నెలకాగానే నేనిచ్చి వేయుదును. ఇంక వంట యెంత మాత్రశ్రమగా నగును నాలుగు గడియలకు రానచ్చునా?

రాజ—అక్కఱలేదు. రెండు గడియలలోగా రావచ్చును, స్నానము చేసిరా నాయనా

అమ్మము శోభనాచలమును, రామచంద్రుఁడును వెళ్ళిపోయిరి. రాజమ్మది భూర్వము పలినెల నివాసస్థలము. ఆమెపెనిమిటి వివాహమైన రెండుమూడుసములకే కాలధర్మమును నొందుటచేతను పుట్టినింటివారి సంసారము చితికిపోవుట చేతను రాజమ్మ తల్లిని, తండ్రిని, తమ్ముఁడిని దీసికొని యమలాపురము వచ్చి యచట పూటకూళ్ళిల్లు పెట్టుము నాహోరాత్రములు, వేసెడువిస్తరి వేయుచుఁ, దీసెడివిస్తరి దీయుచు, నంటలు చేయించుచు, వచ్చినవారికి వడ్డించుచు కాశీలోనున్న యన్న పూర్ణాసత్రము నందువలె నిరంతరాన్నదానము జేయుచు నమలాపురమునందేకాక కోనసీమయం దంతటను మహాప్రసిద్ధి కెక్కి విస్తారము ధనము నార్జించెను. పూటకూళ్ళిల్లు పెట్టుట కారంభించి మూఁడుసంవత్సరములైనను పండ్రెండువందలరూపాయిలు నార్జించెను. ఆమె మొదట నాఁడాఁడు వచ్చినపుడు వంటకు పాత్రసామాగ్రియైన లేనియిల్లు గంగాళములు మొదలయినవానితో నిండియుండఁగా మొదట కేవలము

రాగిపట్టెలయిన లేని రాజమ్మశరీరము బంగారపు నగలతో నిండియుం
మట యొక యాశ్చర్యముగాదు.

పాపము! దైవ మోన్వీఁజాలక యామెకు వైధవ్యమును దెచ్చి
పెట్టి మనసునచ్చినన్ని నగలు పెట్టుకొనుట కభ్యంతరము గల్పించినాఁడు
గాని లేనిపక్షమున పుణ్యస్త్రీలు పెట్టుకొను నగ లన్నియుఁ బెట్టుకొనుట
కామె దగ్గఱ సామర్థ్యమున్నది. ధనము సంచ్చినకొలది సుకుమారత
కూడ హెచ్చినందున రాజమ్మ నంటఁజేయుట కష్టమనితోఁచి యొక
నంటబ్రాహ్మణుని పెట్టను. మొదట సచ్చినపుడు రాజమ్మతండ్రి పెనకట్ల
సమ్ములచేతను, తల్లి నిశ్చింబిందెలు మోయుటచేతను, తమ్ముఁడు చలిపం
దిలో దాహమునకు సిచ్చిచ్చుటచేతను, తాను పూఁటకూఁ డ్లు పెట్టుట
చేతను సంపాదించిన దివ్యముతో రాజమ్మ యిపుడు వడ్డీవ్యాపారము
చేయుచుండెను. మొదట నందఱినిఁ బ్రతిమాలి కాలక్షేపము చేయుచుఁ
గొంతధనము చేతఁజిక్కఁగనే గిర్వించి మనుష్యులను రాజమ్మనిరాకరింపఁ
బ్రారంభించెను. ఇంటికి రాజమ్మ పెద్దాఁపపడు చగుటచేత తలిదండ్రు
లును తమ్ముఁడును నామె యసుగు దాఁటక నామెపేరు జెప్పిన గడగడ
వణఁకుచుందురు. తన యొడల నాలుగయిదువందల రూపాయిల నగలఁ
బెట్టుకొని, తమ్మున కైదువంద లిచ్చిపెండ్లిఁ జేసి తా మున్న యింటివా
రికి నూరురూపాయ లింటిమీఁద బదులిచ్చి తరువాత నింకొకమాత్రేబది
రూపాయిలు వారిచేతిలోఁబెట్టి యాయిల్లుకొనెను. రాజమ్మ సంగతి
నటుండనిచ్చి యింక కథారంభము జేయుదము. తరువాత రామచం
ద్రుఁడు స్నానముజేసి మడిఁ గట్టుకొనఁగా భోజనము లారంభ మా
యెను. ఆసమయమునందు రాజమ్మ వడ్డనఁ జేయుచు, రామచంద్రుని
వృత్తాంతమును దెలిసికొని యతఁడు నియోగియని చెప్పినతరువాత నిట్లు
మాటాడ నారంభించెను.

రాజ—మొగమోటపడకు నాయనా! నియోగపు బిడ్డవు. కొంచెము పరువుప్రతిష్ఠలకు దేవులాడువారు మన నియోగులే. మేముగూడ నియోగులమే యని చెప్పటకు సీవంటివాడిదగ్గఱ సిగ్గుగానుండును. సగము చచ్చిసుమండీ యీపనిఁ జేయుచున్నది.

రామ—అవును. కాలము తప్పినచ్చునపు డేమి చేయఁగలము?

రాజ—నీవు చెప్పిన నమ్మిదుమో లేదోకాని మాసంసారస్థితి, యేబదియాఱులపాడి. కానలసినంత ధాన్యపుపంట. ఏవస్తువునకైన నొకరియింటికి వెళ్ళనక్కఱలేకుండ కాలిమీఁద కాలువేసికొని కూర్చున్నవాళ్ళము. ఇవతలచెం బవతలఁ బెట్టి యెఱుఁగనుసుమీ. ఆలాటి దానిని, మాయశక్తియెక్కడనుండి నచ్చినదో బిండెలకుబిండెలు దింపుచున్నాను. నేటికాలమున కింతకర్మమును దెచ్చిపెట్టినావా డైవమా యని పొట్టకోసర మీపనిఁ జేయుచు తగుదునమ్మా యని తిరుగుచున్నాను. ఎంత సుకుమారముగఁ బెరిగినానో యంతకష్టము వచ్చినది.

రామ—నియోగు లిటువంటిపనిఁ జేయనలసిన పడుమునకష్టముగానేయుండును.

రాజ—కూచిమంచివారు, మాచిరాజువారు, మంత్రిప్రగడవారు మాకు బంధువులే. వారెవ్వరైన కంటఁబడినప్పుడు ప్రాణము చచ్చినట్టుగానుండును. ఇప్పుడయిన నొకడబ్బుసామ్మ మిగిలించుకొనవలెనని లేదు. వాళ్ళడబ్బు వాళ్ళికుఁ బెట్టి యేలాగునైన మాటదక్కించుకోవలెనని యుద్దేశమే.

ఇట్లువారు మాట్లాడుకొనునప్పటికి భోజనమునకు మఱికొందఱు వచ్చి చిరకాలము కొందఱఁ జూడనివిధమునబట్టలఁ గట్టుకొని యన్నముఁ దినుచుండిరి.

ఒకమనుష్యుఁడు—రాజమ్మగారూ! కొంతయన్నము చల్లగాను, కొంతయన్నము వెచ్చగాను నున్నదేమండీ! పొడియన్న మేమయినఁ గలిసినదాయేమి?

రాజ—ఊరుకోవయ్యా! ఎవరియినను మీమాటకు నవ్వుదురు. అన్నము చల్లారినదేమో.

రెండవ—పప్పులో గంజివాసన వేయుచున్నట్లు గనఁబడు చున్నదేమి?

రాజ—మీకుకొంచెము కొంపపట్టిందేమో. పప్పులో గంజి వాసన యేమిటండీ.

మూఁడవ—ఏమిటండీ! అవతల రాజులకన్నఁచఁగా మిగిలిన యన్నము మాకువడ్డించినా రేమండి అంత బొత్తుగా మాలకూడా! కొంచెము కుడి యెడమ వడ్డటండీ!

రాజ—చాలు లేవయ్యా! నేర్చుకొనిపోయినావు. నీమాటలు నీవు సరే. నీవేయాచారవంతుఁడవా? ఇనతలినాళ్ళే యంత మాలకూడు తినువాళ్ళా! నేనింటనుండి పళ్ళెము దెచ్చి వడ్డన చేయుచున్నందుకా యీలాటిమాటలు.

నాల్గవ—అన్నట్లు, జ్ఞాపకమునచ్చినది. రాజమ్మగారూ! మీము అఁదిభార్య పరిసవమైనదఁట. పురుషు వెళ్ళలేదుగదా! మీరు మడిగట్టు కొన్నా రేమి?

రాజ—అయ్యో! మాకు వారికి తరములు తప్పిపోయినవండీ!

నాల్గవ—మఱుఁదికి మీకు తరములేలాగునవిడిపోవునండీ! జ్ఞాతులు గనుకనా,

రాజ—పురుషిదినములు వెళ్ళిపోయినవి.

నాల్గవ—ఛీ! వేళకుతొమ్మిది. శుద్ధ స్నానముగాలేదు. రామ రామ. పురుటికూమతినినందుకు కేపందఱము స్నానము చేయవలెను.

మీరెప్పుడు సీలాగే. వెనుక చద్దియన్నము బెట్టుమన్నపుడు మైలబట్ట తోనే పెట్టినారు. ఈయాచార మెక్కడను జూడలేదు.

మొదట—పచ్చకిలో మెతుకులు కనబడుచున్నవేమండీ?

రెండవ—ఇందాక నెవరో దగఁబెట్టిన పచ్చడి వేరేతీసి దాఁచుచుండఁగా నేనుచూచినాను. అదిపొర బాటుచేత నీకుఁ బడినదేమో.

మొదట—నారాయణ! నారాయణ! ఎంగిలికూడ నెక్కడ తీసఁగలమమ్మా. ఛీ! నాకీయన్నము వద్దు. (అని యసూయాపోషనముపట్టి లేచిపోయినాఁడు.)

రాజు—(కోపమునచ్చి) వెళ్ళినయ్యా! గడియగడియకు బెదిరించి యెంతకాల ముండఁగలవు. వాసము! పొరుగూరి నుండి వచ్చినారు. తల్లిదండ్రి లెనరు దగ్గఱలేరు గదా యని సమస్తసదుపాయములు చేసి సొంతయింటికంటె నెక్కువ మాదరణ చేయుచున్నందుకా మీరీలాగున చెవులుపట్టుకొని యూడించుట? పైపైనున్నది మనమాటలు పడునని మీరనుకొనుచున్నారు గాఁబోలు. నేనాలాగున మాటలు పడుదాననుకాను. మీరిష్టమయిన నుండుడి, కష్టమయినపట్టున వెళ్ళండి. నావంటివారు లక్షమంది మీకున్నారు. మీవంటివారు లక్షమంది మాకున్నారు. మాతెక్కలు చల్లఁగా నున్నంతసేపు భయములేదు. ఇప్పటికయిన లెక్కఁజూచి యిచ్చి మళ్ళ వెళ్ళండి. అందాక పట్టుపంచె పట్టుకొని వెళ్ళవద్దు.

నాల్గవ—సరే! ఉండుకొండి పట్టుపంచె. నాకు భయములేదు.

రాజు—అవతలివీధి నున్నముండ డబ్బులు పుచ్చుకొని కనుపుఁగాల్చెడిది. అదే మంచిది. పరమార్థ మాలోచించెను మావంటి పరువుగలవాండ్రికు కాలముగాదు. వాండ్రి దగ్గఱ నోనే యెత్తరు. ఆ మాయముండ కేలాగున డబ్బు దక్కునో తెలియదమ్మా?

అని యనఁగానే పట్టుసంచవదలి యతఁడుపోయెను. రామచం
ద్రుఁడును భోజనానంతరము పాఠశాలకుఁ బోయెను. శిష్టాచారసంపత్తి
గల సాంప్రదాయమునందుఁబుట్టిన రామచంద్రుఁడు పూఁటకూటియింట
బొట్టుఁ బెట్టుకొనక, కాస్సే గడుగుకొనక మడిబట్టలఁ గట్టుకొనక
భోజనము చేయువారిలను జూచి పట్టణవాసమువలయందుఁ గల వైచి
త్ర్యములకు నాశ్చర్యము నొందెను. అంతతో నతని యాశ్చర్యము
సమాప్తము నొందక రాజమ్మ చ్యాలు, భోజనమునకు వచ్చినవారి సం
భాషణలు విన్నపిదప నధికమాయెను. రామచంద్రుఁడాదినము మొదలు
విశ్వనాథశాస్త్రులవారి యింటనే పండుకొనుచు నచటి సహాధ్యాయు
లతోఁ సుఖముగాఁ గాలముగడుపుచుండెను. పరిత్రిదినము మధ్యాహ్న
ము భోజన మైనతరువాత శాస్త్రులవారు గేదెకు గడ్డినిమిత్తము పొల
మునకుఁ బోయినప్పుడు గురుశుశ్రూషయం దొకరికంటె నొకరు మించ
వలెనని పనిఁ జేయుచున్న శిష్యులతోఁ గలిసి, శాస్త్రులవారికి తనచేత
పని జేయించుట కిష్టము లేకున్నను, తాముగూడ శక్తిలోపము లేక
శుశ్రూషఁ జేయుచుండెను. విశ్వనాథశాస్త్రులవారికి రామచంద్రుని
మీఁదఁ గల మంచి యభిప్రాయ మంతికంతకు హెచ్చెను. జనమనో
హరమయిన యాకారమును, నాకారమునకుఁ దగిన బుద్ధిసంపదయు, బు
ద్ధిసంపద కనుగుణ మయిన విద్యాసక్తియు, విద్యాసక్తి కలఁకారము
పెట్టుచున్న వినయసంపత్తియు, సర్వునునియందు దోణాచార్యునకు
వలెనే రామచంద్రునియందు విశ్వనాథశాస్త్రులవారికి మంచిప్రేమను
గలిగించెను. శాస్త్రులవారి యింటి యెదుటనే గ్రామమునందెల్ల తగు
పెద్దమనుష్యులును సంపన్నగృహస్థులు నయిన మంతిప్రగడ శరభరాజు
గారి యిల్లు గలదు. ఆయన కుమారుఁడు రామచంద్రుని యీడుగల
వాఁడు. శాస్త్రులవారి దగ్గఱ చదువుకొనుచు రామచంద్రుని సత్ప్రవ
ర్తనమునకును, బుద్ధికిని సంతోషించి యతనితో స్నేహముఁజేసి యతఁడు

డొక్కడనుండిన తానక్కడ నుండుచు, సీతని కేలోపము తటస్థమయినను సహాయముజేయుటకు తాను సిద్ధముగా నుండి యతని నతిగౌరవము తోడ జూచుచుండెను. వారిద్దఱును కృష్ణార్జునుల వలె నతిశయస్నేహముచేత బ్రసిద్ధికెక్కిరి. సహజముగా మంచిశౌరీరములగల రామచంద్రునకు రాగజ్ఞానము నన్నెతేగా పుష్టికము నతిశౌన్యముగాఁ జనువఁగలుగుటచేత శరభరాజుగా రప్పుడప్పు డితనినిఁ బిలిపించి పుష్టికముఁ జదివించుచుండును. పుష్పసౌభాగ్యమునలెనే వ్యాపించిన రామచంద్రుని కీర్తివలన నతనియందు మించియభిప్రాయముగల శరభరాజుగారి మనస్సునకు, విశ్వనాథశాస్త్రులవారును, కుమారుఁడును జేయు న్యాయమైన స్తుతులు చక్కఁగా నాటి పిల్లవాయిం బోక విధమైన యసురాగమును గలిగించెను. ఇది యిట్లుండఁగా రామచంద్రుఁడు పూటకూటి యింటఁ బ్రవేశించి రంజుమాసము లయినది. ఒకనాఁ డాయము రాజమ్మ లెక్కకు లోఁబడఁబెట్టఁగా శోభనాచలము రెండురూపాయల నిచ్చెను. కాని తిరువాతి నొక పమ్మిడి నయిన నియ్యలేదు. తిరువాత రామచంద్రుఁడు తన సహోద్యోగునియిచ్చిన రెండురూపాయలు బదులుచేసి రాజమ్మ కిచ్చెను. ఇట్లు రాజమ్మ కొకమాసపు సొమ్ము మాత్రము ముట్టినది గాని రెండవమాసపు సొమ్ము ముట్టలేదని నామె రామచంద్రుని నిలువ నీయక బొక్కపెట్ట నారంభించెను. శోభనాచలమే సొమ్ము నిత్తునని మొదట నొప్పుకొని, తిరువాత నీయవలసిన యవసరము లేదనియు, రామచంద్రునే యడుగు మనియు, రాజమ్మకు రహస్యముగా నత్తఱమానము నంపెను. శోభనాచలము తన స్నేహితునకు పదునైదు రూపాయలు బదులిప్పించి, తానిరువది రూపాయలు బదులు పుచ్చుకొని స్నేహితునిచేత సొమ్మిప్పించకు లేదు తానీయను లేదు. ధనము పుచ్చుకొన్నపుమన్న చొరవయు, ధైర్యమును మరల సొమ్ము నిమ్మనపు డాతనియందుఁ గనఁబడవయ్యెను. తన స్నేహితుఁ డీయవలసిన

బుణమునకుఁ దా నుత్తరవాదిని గానని యు, తనసొమ్మే [illegible]గల
ననియుఁజెప్పి, శోభనాచలము, రామచంద్రుఁడు తనయింటికి లేమన్న
పొడిమ న్నగునట్లు తిరిగినను నొక డబ్బయిన నీయక వచ్చినపుఁజల్ల
సాయంకాలము రమ్మని యొకమాఱును, నుదయమున రమ్మని యొక
మాఱును సామ్మందలేదని యింకొకమాఱును మనసులో నేవిూయుక్తుకొన
వద్దని యొకమాఱును తనకు చాలమొగమోటముగా నున్నదని మఱొక
మాఱును చెప్పినమాటఁ జెప్పక వానిని దిప్పచుండెను. రామచంద్రుఁ
డేవేళప్పుడు సామ్మిచ్చెనో కాని శోభనాచలమునకు సామ్మొన్నఁడు నందనే
లేదు. అవసర మెక్కువై తనయింటి కతఁడు వచ్చినకొలఁది శోభనా
చలమునకు సామ్మాయవలె ననుఁ నభిప్రాయము తగ్గి పలుమాఱతఁడు
వచ్చిసంజలకు విసుగు హెచ్చెను. రామచంద్రుఁడు డింటికి వెళ్ళినపుడు
శోభనాచల మగుపడక, యింటనుండక, నొకవేళ నింటనుండిన లేడని
పించుచు, వీధిలో నెమ్మరై నప్పుడు పక్కసందుఁగోనికైనను, దగ్గఱ
యింటికైనను, బోవుచు, నట్లు జేయవీలుగానపుడు ముసుఁగు వేసికొని
స్నేహితులమధ్య దాగుచు మొగమున కేదయిన నడ్డముపెట్టుకొనుచు,
కాలము గడుపుచు వచ్చెను. అతిస్వల్పకాలసంపాదిత మైన వాని
స్నేహము, కృత్రిమకృత్రిమముగా, మొగమోటమై, లజ్జయై, ముఖస్పర్శయై,
నిష్ఠురమై యాగ్రహమై తుదకు రానురాను కలహముగాఁ బరిణమించెను. తుదకు రాజమ్మయొక్క బాధ పడఁజాలక యొకనాఁ డుదయాస్త
మయములు వాకిటఁగూర్చుండి వెంకటరత్నముతోఁ గూడ వచ్చు
చున్న శోభనాచలమును బట్టుకొని రామచంద్రుఁడు విధిలేక యీప్రకా
రముగా మాటాడ నారంభించెను.

రామ—అయ్యా! శోభనాచలముగారు! ఎంతకాలము తమి
యింటిచుట్టు నేను తిరిగినను నామీఁద ననుగ్రహ మింకను రాలేదు
గదా? రాజమ్మగారు వస్తువు నిలువనిచ్చుట లేదు. జేపోమాపో యింట్లు

నుండి వీన్నామె వెడలఁగొట్టును. నామనవి చిత్తగించి లెక్క దయ చేయుదురా. తమరుచితముగనిచ్చినట్లు సంతోషించెదను. పుచ్చుకొన్న సొమ్ముగాని మఱొకటి కాదుగదా.

శోభ—(ఆగ్రహముతో, కన్ను లెఱ్ఱజేసి) నీకేమయిన కొంచెము బుద్ధి యున్నదా లేదా? పెద్దపిన్న లున్నారను సందేహ మేమియు నక్క—ఱలేదా? అందఱు వీవలె తుచ్ఛులే యనుకొన్నావా? నీవు బ్రతికిన బ్రతుకు కొద్ది నీపరువుకొద్ది యడిగినావు. నీసంపద్దాయ మెట్టువంటిదో నీసంగతి నేనాదినముననే గ్రహించినాను.

రామ—అయ్యా! తమకంతకోప మెందుకు? నేనేమన్నాను! నావల్ల తప్పున్న క్షమింపుఁడు.

శోభ—మేము నిన్ను క్షమించదగ్గవారమా! నీవే నన్ను క్షమించవలెను. చచ్చి చెడి యేలాగో రెండుగుల్లలు తెగనమ్ముకొని నీవుకాఁగా సొమ్ము సంపాదించినావు. నీదగ్గఱ బదులుపుచ్చుకొనుట నాదే బుద్ధితక్కువ. నీవీస్వల్పమునకు మొగము చింపుకొనుచున్నావు గానియీలాటివి లక్షలు సంపాదించినాము. లక్షలు వ్యయము చేసినాము. నావంటివాని కిది యొకలెక్క కాదు.

రామ—అందుచేతనే త్వరగా దయచేయించండి, నేరమంతయు నాదే.

శోభ—ఇయ్యక మానుదుమా యేమిటి? ఇచ్చినదాఁక చచ్చినట్లుండు. అప్పదుసుకురాదు. నీసొమ్మెంతచేయును? నీవెంతచేయుదువు? నీనైజము కనఁబఱుచుకొన్నావు. నీసొమ్ము వారమునాటికి గిరగిరఁద్రిప్పి పాఱవేసెదను. నీకంటె నిర్భాగ్యుఁడుగాని నీసొమ్ము నపహరించఁడు. నీకు గతిలేదు గాని మాకు లేకపోలేదు. ఉపకారమునకుఁ బోఁగా నపకారమెదురయినదఁట! వచ్చిననాఁడు మాయింట నుంచుకొని బంధువుఁడుగదా యని సమస్తవిధముల నాదరించినందుకా యీమాటలు

సాటి నియోగపువాఁడవని నీకింత నిర్వాహము చేయవలెనని యనుకొ
న్నాను. అయ్యా! వెంకటరత్నముగారు! ఆరాత్రి దొంగలుపడినప్పుడు
తాము కుట్టువాఁడు భయపడుననిదగ్గఱగా మీఁద చెయ్యివేసికొని పండు
కొన్నాను. ఆవిశ్వాసమయిన లేదు. ఈకాలములో నెవరికి నుప
కారము జేయఁగూడదండి, నాయనా! తెప్పు నిసామ్మ నీకుఁ బంపెదను.
ఇప్పటికి వెళ్ళు.

వెంక—ఇంత మంచివారు, మీతోనే పడినదికాదు. ఇంక నీ
గ్రామమునందెవరితో సరిపడును? బాగానే సార్లాపడఁగలఁడు. సరసము
గానే యున్నది.

రామ—మీచిత్తము. ఇఁక నేనడుగను. ఆమాట మీరే ద
క్కించుకోవలెను.

శోభ—అమలాపురము సిల్లోడలఁబట్టినవి. పెంకెతనము ముదిరి
నది. మాట దక్కించుకోవలెనుగాదూ? ఇది జ్ఞాపక ముంచుకో.

రామ—మీరాచందార్కము నాకుజ్ఞాపక ముండునట్లు చక్క
నిపనిఁ జేసినారు.

అనిమెల్లఁగా ననుకొని మాటలతోఁ దెమల్చి తన్ను శిక్షింపక
నయఁదలఁచి పోనిచ్చినందులకు మనసులో సంతోషించుచు దేవున కనేక
వందనములఁ జేయుచు పూఁటకూటిదానికేమి ప్రత్యుత్తరము చెప్ప
దునాయని యాలోచించుకొనుచు రామచంద్రుఁడు వచ్చెను. రాఁగానే
రాజమ్మ వానిని జూచి యిట్లనియె.

రాజ—లెక్క తెచ్చినావయ్యా?

రామ—శోభనాచలముగారు—

రాజ—(మాటకడ్డమువచ్చి) శోభనాచలములేదు గీభనాచలము
లేదు. నాయింటఁ దిన్నవాఁడవు నీవా శోభనాచలమా? నాకతనితో
నేమి? ఒడ లెఱుఁగవు. ఎవరియబ్బసొమ్మని తిన్నావు. డబ్బులుమ్మ కో

కుండ నీకు మూడుపూటలు వండి కుంభముతోమట కెవరు నీకిచ్చి యున్నారు. పోపో. నాయింటనుండి లేచిపో. చెంబు, పట్టుపంచె, నేనియ్యను నమునము.

అంతకతనముగా రాజమ్మ మాటలాడినపు డీక నచట నుండ రాదని చివాలున లేచి రామచంద్రుడు వెళ్ళుచుండెను. అంతట నాతని మార్గమధ్యమందు వెనుక తనకు రెండురూపాయల నప్పిచ్చిన సహాధ్యాయుడు దగుపడి రామచంద్రుని నిలువఁబెట్టి తనసొమ్ము తన కిమ్మని యడిగెను. వారిట్లు మాటాడిరి.

సహా—ఏమోయి! అప్పు పుచ్చుకొని తిరిగి యిచ్చినావు కావు? ఒకనాఁడా, రెన్నాళ్ళా? అంత గతిలేనివాఁడ వెందుకుపుచ్చుకొన్నావు. పోనీ యెగవేము. దీనితో నీవు పెద్దకాఁపురముచేయవు నేను చెడిపోను. మర్యాదగాను. నేనేలాటియవసరములో నీకిచ్చినానో నీవు నాకాలాగు రెండవకంటివాఁ డెఱుఁగకుండ నీయవద్దా? జేపు నివీయకపోతివా నీకు నాకు బాగుగాజరుగదు. అని చెప్పి వెళ్ళిపోయెను.

అతని యదృష్ట మేమో కాని రామచంద్రునకు బాసు లిచ్చిన వారును నతనియొద్దబదులు పుచ్చుకొన్నవారును గూడ నతనిని నిందించుచుండిరి. శోభనాచలము సొమ్మిచ్చుననునాశ వానికి లవమును లేదు. గ్రామమందు తన్నెవరు నెఱుఁగరు. రాజమ్మ లేవఁగొట్టినది. మద్దుల కనకరత్న మియ్యవలసిన యారూపాయ కూడ తానీయనక్కఱలేదని చెప్పెను. అందంచేత మహావిచారముగలిగి నిర్విణ్ణుఁడై సాయంకాలము మఱుకు భోజనము లేనందున కమపులో మలమల మాడుచుండఁగాఁ బ్రదోషకాలమున నెవ్వటియట్లాలయమునకుఁ బోయి దేవదర్శనముఁ జేసి లేచివాత మంటపము మీఁద నుత్తరీయమునుఁ బఱచుకొని గుర్లనీళ్ళు గ్రక్కుకొనుచు, తల్లిదండ్రులు చనిపోవుటయు, పినతండ్రి యన్యాయము సొత్తపహరించుటయు, దారిద్ర్యనష్టమును, పరిస్థలమున తిట్లును,

తలఁచితలఁచివిచారించుచు వెల్లకిలఁబండుకొనెను. రామచంద్రుని సంగతి యంతయు నెవరివలననో విని శరభరాజుగారి కుమారుఁడు గోపాలుఁడు గ్రామమంతయు వెదకి దేవాలయమునకు వచ్చి మంటపముమీఁద నున్న రామచంద్రుని గనుఁగొని, మొగమోటముచేత నతఁడేమియుఁ జెప్పకున్నను, భోజనము చేయనట్లు గ్రహించి "రామచంద్రుఁడా! మాబాబయ్యగారు నిన్నొక్కసారి రమ్మన్నారు" అనిచెప్పి తీసికొని వెళ్లెను.

నాల్గవ పరిచ్ఛేదము.

అమలాపురమునందు గల యిండ్లన్నిటిలో మంత్రిప్రగడ శరభరాజుగారి యిల్లేపెద్దది. రెండు వీథియరుగులకు గచ్చు చేయఁబడియున్నది. ఇటికలతోఁ గట్టిన స్తంభములు రెండరుగుల మీఁదను గలవు. రాత్రిమెట్లతో నిండిన గుమ్మముదాఁటి లోపలికి పోఁగా నెడమచేతి వైపున పెద్దకచేరిచావడి యమరువేసిన జారునట్లునున్ననయి తెల్లనిపాల గచ్చుతోఁ నిండియుండును. చావడికి రెండుపక్కల రెండుగదులుండును. అందులో నొకగదిలో శరభరాజుగారి జ్యేష్ఠకుమారుఁడైన రాజగోపాలము చదువుకొనుచుండును. చావడికెదురుగా నున్న వాకిట వేసవికాలము గనుక నొక కొబ్బరియాకుల పందిరి కలదు. చావడిమీఁద కూర్చుండుటకు వెసరుపేళ్ళచాపయు దానిమీఁద తివాసులును గలవు. గోడదగ్గఱ మూఁడుమూళ్ళపొడుగుఁ నొకపెద్దదిండు, జేరగిలఁబడుటకు వేయఁబడియున్నది. ఇనుపజాలకట్టలుగల యొకగవాక్షము దిండుపై నుండుటయేకాక చావడిలోనుండి దొడ్డిలోనికిఁ బోవుటకు కిటికీకి రెండు పక్కల రెండుగుమ్ములును, వానికెక్కతలుపులునుగలవు. వీథిగుమ్ముమునకు నెదురుగా లోగిటియొక్క లోపలిభాగమున్నది. అందు తూర్పుగా

యును, దాని కిరుపక్కలను రెండుగదులును, వానికిఁ జేరి పడమటి యిల్లునునున్నవి. దొడ్డిలో నొకయుప్పునీళ్ళనుయ్యి తవ్వఁబడియున్నది. నూతికిఁ గొంచెము పక్కగా తులసికోట వేయఁబడి యున్నది. ఇంటికి దక్షిణభాగ మందు సకుటుంబులసాల యొకటికలదు. ఈయింటి యందు శరభరాజుగారు తండ్రితాతలనాఁటి నుండియు కాఁపుర మున్నవారు. శరభరాజుగారి కిప్పటికి నలువది సంవత్సరము లుండును. మొలకు బంగారపు గొవతాళ్ళును, చేతుల నగిషీ చెక్కిన గుల్ల మురుగులును వేళ్ళకు బటువులును, శరభరాజుగా రెప్పుడును ధరించుచుండురు. ఆయన పచ్చనైన కొంచెము స్థూలశరీరము, బట్టతల యుఁ గలిగియుండురు. శరభరాజుగారికి తొలిచూలు మగపిల్లవాఁడు పుట్టుటచేత సంతోషించి రాజగోపాలమని తమతండ్రిగారిపేరు పెట్టు కొనిరి. రాజగోపాలము తరువాత తొమ్మిదిసంవత్సరములవఱకు శరభ రాజుగారికి బిడ్డలు లేరుగాని పిమ్మట నొకకుమార్తె గలుగ నేడవపుటి నాఁటికి నాలుగుమాసముల కిందట చనిపోయిన శరభరాజుగారి చెల్లెలు స్వప్నములోఁ గృష్ణవేణమ్మకు కనఁబడి పేరు పెట్టుమనినందున, సీకొమా ర్తెకు పార్వతియను పేరుపెట్టిరి. ఆమె వెనుక మరల నొకకుమారుఁడు గలిగెను. అతనిపేరు నరసింహము. కృష్ణవేణమ్మ శరభరాజుగారి భార్య. శరీరమున ధరించిన యాభరణంబుల కాంతిని వెలవెలఁ బాఱఁజేయు చాయయు, నాకర్ణాంతములైన నేత్రములును, దానిమ్మగింజలవంటి పండ్లును, సన్నని నడుమును గలిగి కృష్ణవేణమ్మ, లావణ్యమందేకాక సత్ప్రవర్తనమందును స్త్రీలలో శిరోభూషణమై మగనిమాట జవ దాటక సకార్యములయం దాయనకుఁ దగినపోత్సాహము నిచ్చుచు సకుటుంబదాంపత్యమునకు నిదర్శనము వీరేయని జనులుస్తోత్రము చేయు నట్లు మహాకీర్తిని గాంచెను. శరభరాజుగారికి సంవత్సరమునకు గొబ్బి తోటల్నుండిను, భూములనుండిను, మూఁడువేలరూపాయలు వచ్చు

ను. గ్రామమునం దాయన తగుపెద్దమనుష్యు లగుటచే వివాదలు గల వ్వారందఱు శరభరాజుగారి యెదుటకు వచ్చి తగవులు పరిష్కరించు కొందురు. వెంకటరత్నము శరభరాజుగారి కొకవేలువిడిచిన పినతండ్రి కొమకు. బాంధవ్యమునందేకాక గుణములయందుఁగూడ వెంకటరత్నము శరభరాజుగారికి దూరమేకనుక నతనితనయింటనుంచుకొనుటకు నిష్టము లేకపోయినను తల్లిపోద్బలముచేత నతఁ డింటనుండుట కాయన సమ్మతించెను. చిన్నతనమునందే తలిదండ్రు లార్జించిన కొక్కమంతయు విచ్చలవిడిగా వ్యయముచేసి యన్నవస్త్రములకు లోపమురాఁగానే వెంకటరత్నము వీరియింటఁబ్రవేశించెను. వివాహము కాకపోయినను, నతనికి సంసారికంబె నెక్కువ తాపత్రయములు గల్గియుండెను. ధనము వచ్చుబడి లేకపోయినను, ద్రవ్యముతో నావశ్యక మెక్కువగ నుండెనుట్ట రామచంద్రుఁడమలాపురము వచ్చిన నాఁటిరాత్రి వెంకటరత్నము చెఱువుగట్టునఁబ్రవేశించిన యిల్లువాని భోగస్త్రీయైన చంద్రిముఖి యిట్లనియె. లావణ్యమునం దామెకుఁ జందునితో సమానమైనకాంతి లేకమును లేదు సరికదా చందునివలె గుండ్రని ముఖముగల్గి చంద్రిముఖనామము సార్థకముజేసికొనునేమో యనుకొన్నను మొగము కొంచెమించుమించుగా మూరెడుపొడుగుండును. కొమార్తెకు సార్థకనామము లేకపోయినను తన చిన్నతనమునుండియు నింటికివచ్చిన యనేకసరుల ప్రాణముల హరించి హరించి యప్పటికి జవసత్వము లుడిగియున్నదాని తల్లికి నరహారి యనునామము సార్థకమై యుండెను. చంద్రిముఖికి చిన్ని దవడ లుండుటచేత తమలపాకు లావశ్యక మెక్కువగ నుండెను. అట్లు రామచంద్రుఁడు రాజగోపాలముతో రాఁగానే శరభరాజుగా రతనిని తమయింట నుండుమని బలవంతపెట్టిరి. నియోగపు కుటుంబమునందుఁ బుట్టిన రామచంద్రునికు పరగృహనివాసము చేయుట యభిమానమని తోఁచినను కాలము తప్పివచ్చినందున శరభరాజుగారి యింట నుండి

రాజగోపాలముతో గలిసి, చదువుకొనుచుండెను. వచ్చినప్పటినుండియు రామచంద్రనకును వెంకటరత్నమునకును గొంచము సరిపడకుండెను. శోభనాచలమునకు స్నేహితుఁడగుటచేత వెంకటరత్నమునకు రామచంద్రునిమీఁద కొంచెము కోపముండుట సహజమే. అది యటుండఁగా వెంకటరత్నము నిలువుబొట్టువాఁడగుటచేత రామచంద్రుఁడు బొట్టు పెట్టుకొననందుకు నాతనిమీఁద కోపము వచ్చెను. తరువాత కొన్ని దినములకు శరభరాజుగారు రొకనాఁడు రామచంద్రునితో నేదో రహస్యమును జెప్పిరి. ఆరహస్యము తనకుఁ జెప్పమని వెంకటరత్నము రామచంద్రునెంత బలవంతపెట్టినను, నతఁడు చెప్పనందున వానిపై కోపము ద్విగుణమయ్యెను. అందుచేత వెంకటరత్నము రామచంద్రుఁడొంటరిగా తనకంటఁబడినప్పుడెల్ల పొట్టకుఁటికిఁ జేరినవాఁడనియు, సర్వజ్ఞత్వము గొండనియు, నీక యిటువంటి యెత్తిపొడుపుమాటల ననుటయే కాక రామచంద్రుని గుఱించి తానెవరితోఁ బ్రసంగించినను తనశక్తి వంచన లేకుండ నతఁడు మంచివాఁడు కాఁడని వారి మనస్సులయందు నాటునట్లుగాఁ జెప్పుచు వచ్చెను. శరభరాజుగారును, కృష్ణవేణమ్మయు రామచంద్రుని తనకుమారునితో సమానముగాఁ జూచుకొనుచున్నను వెంకటరత్నము తనయెడల చూపుచున్న యసహ్యతనలన రామచంద్రునకు మనస్సుమితము లేకపోయెను గాని సద్గుణసంపన్నుఁడగుటచే రామచంద్రుఁడు శరభరాజుగారితో నైననను, లేక తనఫ్రాణసమానముగాఁ జూచుకొనుచున్న రాజగోపాలముతో నైననను, నీసంగతిఁ జెప్పఁడయ్యె. రామచంద్రునకు తనయిల్లు వెడలినతర్వాత పూర్వము తనకిష్టములేని వస్తువు లెల్ల నిప్పు డిష్టమయ్యెను. అతఁడమలాపురమున జూచుకొనుచున్న కొలంది విశ్వనాథశాస్త్రులవారికి వాత్సల్యమును, సహాధ్యాయులకు గౌరవమును, శరభరాజుగారికి ప్రేమయు, రాజగోపాలమునకు మైత్రియు, గ్రామస్థులకు మంచియభిప్రాయమును గలుగఁ

బ్రొచ్చెను గాని వెంకటరత్నమునకు మాత్రము పేరిమాదులు చచ్చి యసహ్యత పొచ్చనారంభించెను. ఇప్పటికి రామచంద్రుఁడు శరభరాజు గారియింటికి వచ్చి పదిమాసము లయ్యెను. అమలాపురమునందు గొబ్బరివేళ్ళనీళ్లు పడక దేహమునందు రామచంద్రునకుఁ గొంచె మప్ప డప్పు డజీర్ణముగాను ననారోగ్యముగా నుండుచు వచ్చెను. ఆసంవత్సర మునందు జ్యేష్ఠమాసమున నతనికి తీవ్రమైన జ్వరమువచ్చినది. జ్వరము తగులఁగానే శరభరాజుగారు తమదగ్గఱనున్న శీతాంశురసము మాత్రల నిచ్చిరి. విశ్వనాథశాస్త్రులవారు కొంచెము జలముమాత్రము మంత్రించి తాఁగుమని యిచ్చిరి. అంతటిలోనే యొక్కఁడనుండియో రెండుపొట్ల ములఁ దెచ్చి రాజగోపాలము తేనెతోఁగలిపి దగ్గఱనుండి మ్రింగించెను. కాని వెంటనే గుణము కనఁబడనందున సాయంకాల మతఁడు కషా యము నిప్పించెను. శరభరాజుగారి తల్లి యొకపూఁట కంటిలో విరు ముల కలికము వేసెను. ఎన్నిచేసినను రోగ మెక్కువేకాని తక్కువ కానందున శరభరాజుగారు తమయింటికై ద్యుఁడు గ్రామమందు లేఁడని తెలిసికొని, పూర్వమున వృత్తియేదియు దొరకక వైద్య మారంభించి యనేకజనుల కకాలమరణపూర్వకముగ స్వర్గలోకసుఖముఁ గలుగఁజేసి ప్రాణము విసిగి వైద్యము చాలించి సంచి మూలఁ బడవైచిన యొక ముసలివైద్యుని బిలిపించి కుఱ్ఱవానిని జూపి చేయి చూశుమని చెప్పిరి. అంతట వైద్యుఁ డిట్లు పలికెను.

వైద్యుఁ—చేయి చూడనక్కఱలేదు. లంకణములఁ గట్టుఁడి. ఎన్ని లంకణములు కట్టిన నంత మంచిది.

రామ—అయ్యా! చిన్నతనమున నుండియు నాకు లంకణములు పడవు. అన్నము తినవలయును.

వైద్యుఁ—ఎందుకు పడవు? కర్మనిరోగములు తియ్యనిమందులు

సరిపడఁగలవా ? ఉండలేకపోతే జాడ్యములొంగునా ? కన్నులుమూసి కొని పరుండు.

శర—అయ్యా! ఎన్ని లంకణములు పడవచ్చును.

వైద్య—ఇది పురాణజ్వరము. శరీరమున జీర్ణించెను. పది లంకణములమీఁదిమాట.

రామ—అయ్యయ్యో ! నేనుండలేనండి. శరభరాజుగారు ! నా తత్వమున కది సరిపడదు.

శర—పథ్యము త్వరగానే పెట్టింతునులే నాయనా. (అని వైద్యునితో) అయ్యా! ఏమిమందు వేయఁదలఁచుకొన్నారు ? ఆనందభైరవి వేయవచ్చునా?

వైద్య—ఆనందభైరవి యేమిపని చేయఁగలదు ? ఇది భడవా జ్వరము. రాకడ వేఱుగానున్నది.

శర—ఏదోయొకటి వేయించండి.

అని చెప్పగానే వైద్యుఁ డొకమాత్రనిచ్చి వెళ్ళిపోయెను. జ్వరముకొద్దిదైనను నది యెక్కువజ్వరమనిచెప్పియెక్కువఔషధము గ్రహించవలెనని దురుద్దేశము గలిగి రోగమెక్కువ వగుటకు వైద్యుఁడు మందిచ్చెను. తరువాత తాను లొంగఁదీయవలె ననుకొన్నను, రోగము త్వరగా లొంగలేదు. ఉన్నమునిశ్శేషముగా తగ్గినను లంకణము లింకను గట్టించి వైద్యుఁడు పథ్యము పెట్టించుట మానిపించెను. అమహానీరసముచేత నొకనాఁ డర్ధరాత్రి రామచంద్రునకు నిస్త్రాణ వచ్చి మాటరాక కాలుసేతులు చల్లఁబడెను. ఆసంగతి నెఱుఁగక యీగుణములు మతిలోకవిత్వముగా భావించి వెంకటరత్నము శరభరాజుగారి చెవిలో మెల్లగా "రామచంద్రునిపని బాత్తుగా నపస్మారముగానున్నది. మనకు దక్కఁడని తోచుచున్నది" యని చెప్పెను. ఆమాట వినఁగానే శరభరాజుగారు రదిరిపడి లేచిరి. ఇంట నందఱు తొట్రుపాటుతో లేచిరి.

వెంకటరత్నము చాకలివానిచేత వీధిలోగోడదగ్గఱ రెండువెదుళ్ళపాతించి రెండు వెదుళ్ళడ్డముచేయించి నాలుగుచాపలడ్డము గట్టించెను. శరభరాజు గారి తల్లిచప్పచప్పన రెండుచేదల నీళ్ళు మోఁదఁ బోసికొని తడిగుడ్డతో నటకమోఁది కెక్కి యూరుగాయకుండల దింపుచుండెను. శరభరాజుగారు వైద్యునికొఱకు వర్తమానము నంపిరి; కాని జరుగుచున్న సంగతి యంతయు వినివైద్యుఁడు తన యౌషధపరిభావము తానెఱుఁగును గనుక మరణమే కాని మఱొకటి జరుగదని నిశ్చయించుకొని రాక, తుదకు వర్తమానము లెక్కువకాఁగా శరభరాజుగారికిఁ గోపమువచ్చు నని యచటికివచ్చి చూచి "చేతిలో చాల జబ్బుగానున్నది. ఇది విషమజాతి. నెగ్గదని నేను మొదటనే యనుకొన్నాను. మందు లియ్యఁ గలము గాని యాయుర్దాయము పోయఁగలమా" యనిచెప్పి యొక్కచోట గుమిగూఁడికొనియున్న రాజగోపాల శరభరాజ వెంకటరత్నము గారుల దగ్గఱ కూర్చుండెను. అప్పుడు శరభరాజుగారి తల్లి యున్న పూర్ణమ్మ వచ్చి యిట్లుపలికెను.

అన్న—ఏలాగున్నదిరా? నాయనా!

వెంక—ఏమిచెప్పను ఘడియలమీఁద నున్నది. ఇప్పుడో యిఁకనో.

అన్న—ఆ మంచము తీసి వీధిలోఁ బారవేయండిరా? ఇంకా యింట్లోయెందుకు?

శర—తొందర యేమిటమ్మా? ఇంక కొంచెమునేపుండు.

అన్న—కొంచెమునేపేమిటి? ప్రాణము గుటగుటలాడుచున్నది.

శర—నాకా పిల్లవానిఁజూడఁ గడుపులో జాలిగానున్నది. అవలఁ బెట్టించలేను.

అన్న—సామానంతా తగులఁబడిపోతుంది. ఎక్కడో దిక్కుమాలిన ముండాకొడుకు కోసరము నిష్ప్రయోజనమువంటి యిల్లు పాడువడ

వెయ్యడాని కాలోచిస్తావేమి చెప్పినమాట వినరు. ఏగంగలో దిగేదమ్మా మాయసంతవచ్చింది. ఈనిర్భాగ్యపు చచ్చినాడు మాయింటి కోసరమే దావరించినాడు. [లెందుకు?

రాజు—తిట్టకమ్మా. ఏమియు లేదు, ముందుగా చావుమాట అన్న—చావక యిటువెధవ బ్రతుకుతాడు? మీరుకూడా వాడితో కట్టగట్టుకొని గంగలో దిగండి. ఒక్కయేసు వేడిచి నోరు మూసికొని యవురకొంటాము.

వెంక—అన్నయ్యా! వాడతిపాది నఱుతర్రి మాట. ఇల్లారు మాసములం వదలిపెట్టవలెను. పశువులసాలలో నైనఁ బెట్టించండి. పోవునప్పు డొక్కడయిన నొక్కటే.

వైద్య—అయుదాయ మున్నపఱుమున చంపినను చావఁడు. మనుక నాకొక పర్యాయ మిలాగే ప్రాణముమీదికి వచ్చినపుడు మీవారందఱు నన్నుక్రిందఁబడవేసికొని కూర్చున్నారు. అంతటనాప్రాణము పోయినది. నలుగురు యమదూతలు నల్లలాగులు తొడుగుకొని రొకళ్ళతో వచ్చి నన్ను దీసికొని మాలకాకివలె నల్లని దేహము గలిగి యొక సింహాసనముమీఁదఁ గూర్చున్న యొకరాజున కెదుట నిలువఁ బెట్టిరి. అతఁడు యమధర్మరాజు. నరకములోఁబడి యేడ్చువారి కేకలను విన్నాను. అప్పుడు యముఁడు నన్నుఁజూచి దూతలతో "ఓరీ మూర్ఖులారా! మీరొకనిఁ దీసికొనిరమ్మని పంపినవీనివి దీసికొనివచ్చినారేమి" యని చెప్పినన్ను క్రిందికిఁ బడఁదోసెను. అప్పుడు మావాండ్రు నా శరీరమును దీసికొని వెళ్ళుటకు సిద్ధముగా నుండఁగా నేబ్రతికినాను. ఏమో రాజులాగున నీతఁడును బ్రతికిన బ్రతుకవచ్చును.

రాజు—ఏమివింతలండీ! ఎవరయిన నమ్మువద్దా?

వెంక—ఆశ్చర్య మేమున్నది? ఈపిల్లవాఁడు బ్రతుకఁడండి. రాత్రినాకలలో యమదూతలు నట్టిలాగులు తొడుగుకొని దుష్టక్రరలతో

వచ్చి గుమ్మములో నిలుచుండి యెవరినో రమ్మని పిలుచుచున్నారు. దూతదర్శనమైన నింక బ్రతుకుట యబద్ధము. నేనసేకపర్యాయములు చూచినాను.

అని చెప్పినంతలోన విశ్వనాథశాస్త్రులవారి కలవలపాటంతయు విని లేచి రామచంద్రునకు తటస్థమయిన యాపదకు విచారించి శరభరాజుగారితో నిట్లనిచెప్పెను.

విశ్వ—అయ్యా! రామచంద్రుడు మిక్కిలి బుద్ధిమంతుడు. అతని కీలాగునకాలము తప్పివచ్చినది. ఇన్నాళ్ళనుండియు మీరే తండ్రివలె సంరక్షణ జేయుచున్నారు. అతడు పిల్లవాడయిననుయోగ్యుడు. అవతల పెట్టించుట భావ్యముగాదు.

వెంక—ఏమిటయ్యా! అంత జాలిగానున్న పట్టుమన మీయిండ్ల బెట్టుకొండి. శ్రీరంగనీతు లెన్నియైనను జెప్పవచ్చును. మీయిల్లు కాకపోయినసరి.

అని పలుకుచున్న సమయమునందు శరభరాజుగారితల్లి వచ్చి వెంకటరత్నమును బిలిచి యుతడును తానును, తోడువట్టి రామచంద్రుని మంచముఁ బశువులపాకలోఁ బెట్టిరి. మిక్కిలి పరిశుద్ధమయిన వాయువు గల శుభ్రమయిన చోట నుండవలసినరోగిని దీసికొనిపోయి, చుట్టును రొచ్చును దోమలు మొదలగుకీటకముల ధ్వనులును, కపువులోప్రేగులు తెగునట్లు వమనము కలుగఁజేయు పేడకంపుగల యాపాకలోఁ బెట్టుచుండఁగా శరభరాజుగారు చూచియు స్త్రీలమాట కడ్డమెచెప్పలేక, స్నేహితునికొఱకు విచారించుచున్న రాజగోపాలము నూరడించుచు విశ్వనాథశాస్త్రులవారితో మాటలాడుచుండిరి. తరువాత కృష్ణవేణమ్మ రామచంద్రునియొద్దకుఁబోయి యాతనిస్థితినిజూచివిచారిష్టిచి యాతనినంగతిని బట్టి యవి నిస్తారణలక్షణములుగాని మరణచిహ్నములుగావని గ్రహించి, కొంచెము చిట్లుమనుసీళ్ళు పోసినచో నదికుదురుపడుకొని తనయుళ్ళి

వృత్తాంతమును శరభరాజుగారితో జెప్పెను. ఆయన దాని కిష్టపడఁగా తరువాత చిట్టుముడినీళ్లుగిడ్డెను రామచందుఁడు కామె లోపలపోసెను. అవిత్రాగిన నాలుగుగడియలకు రామచంద్రుఁడు కొంచెము తెల్విఁదెచ్చు కొని యొత్తుగిలి పండుకొనెను. తక్కినరాత్రియంతయు రామచందుఁడు యొద్ద రాజగోపాలము పరుండవలెననుకొని యది తండ్రితోఁ జెప్పుచుండఁగా విని మునలమ్మ యిట్లనిచెప్పెను.

అన్న—ఓరీ! తుఱ్ఱువాఁడా! నీవక్కడ పడుకోకు. ఆనకజడను కొన్నపక్షమున దేవుళ్ళాడలేము. నీవు సావిట్లోపరుండు.

రాజ—అక్కడ పరున్నమాత్రమునఁనే జడిసికొందునాఁ? అంత భయము లేదు.

అన్న—చెప్పినమాట వినవేమిరా? వాఁడెవరు? నీవెవరవు? నియమ్మవంకచుట్టమా? అబ్బవంకచుట్టమా. [క్రొనియెదను.

రాజ—నీవు వెయ్యిచెప్పినా నేను వినను. నేనిక్కడనే పడు

అని రాజగోపాలము చెప్పినమాటలకు మనసులోనణుగుకొనుచు నామెవెళ్లెను. ఆమిగిలిన రాత్రియంతయు వెంకటరత్నమును రాజగోపాలమును రామచందుఁనియొద్ద పశువులపాకలోఁబరుండిరి; కాని దుర్వాసనచేత కొంతసేపటికి రాజగోపాల మావలకు వెళ్ళెను. అదివఱకు రామచందుఁడు జబ్బుపడకమునుపు రాజగోపాలముయొక్క యుంగరమును తనవేలను బెట్టుకొనెను. అది తీయకముందే రోగపీడితుఁడగుటచే నా యుంగర మతనిచేతనే యుండెను. రామచందుఁడు కొంచెము కనుమూసి నీరసముచేఁ బరున్నపుడు పంగనామములఁ బెట్టుకొన్న యొక బ్రాహ్మణుఁడాయుంగరమును మెలమెల్లగా లాగుచుండెను. రామచంద్రుఁ డటులికిపడిలేచి నీరసముచేత మాటలు తిన్నగారానందున నక్షరములు స్పష్టముగాఁ దెలియకున్నను, హీనస్వరముతో నొకకేకవేసెను. పంచ ప్రాణములను స్వీకరించుటకు నిమ్మదనె పెట్టుకొనియున్న గోపాలమామాటలు

విని పరుగెత్తుకొనివచ్చి యేమని రామచంద్రనడుగగా నతఁడో గోపాలమయొక్క చెవిలోఁ జెప్పెను. ఆమాటనాలకించి గోపాలము మహాకోపముతో "ఏమయ్యా! వెంకటరత్నము! అతనిచేతియుంగరము నీవెందుకు లాగినావు?" అనియడిగెను. వెంకటరత్నము మిక్కిలి కోపముతో నిట్లని చెప్పెను.

వెంక—ఏమిటయ్యా! జబ్బుచేత సంధించి చావునకు సిద్ధముగానున్నవానిమాటలునమ్మి నన్నిలాగున ననఁదగినమాట యనరానిమాట తెలియకుండ నిందించెదవా? అతఁడు చెప్పను నీవు నమ్మనూనా? బాగున్నది యెంతమాట!

రాజ—పంగనామములు పెట్టుకొన్న మనుష్యుఁడు లాగినాడఁటఁ. నీవుగాక యింకెవరు.

వెంక—ఆ! ఈమాట బాగున్నది. కనులుమూసికొని మత్తుగా నతఁడు పరున్నపుడేమో యతనికి వెంకటేశ్వరులు వచ్చి వాత్యఁడై యుంగరములాగినట్లు భ్రమకలిగినది. వెంకటేశ్వరులు నిలువుబొట్టుదై వమే కదా. ఈతని కేదో మొక్కున్నది, త్వరగా నాయుంగరము మీఁదుకట్టు. ఇది వెంకటాచలపతి మాహాత్మ్యమే?

రాజగోపాల మామాటల నమ్మి, వెంకటరత్నమునందు నిందారోపణ చేసినందులకు మెచ్చుకొనుచు, రాత్రి యంతయుఁ గడపెనుగాని, యాపని చేసినవాఁడు మన వెంకటరత్నమే తప్ప మఱొకరు కారు. గోపాల ముంగరమును మీఁదుకట్టి జోత్స్నలు వచ్చినపుడెల్ల రామచంద్రుని నటనత్రిమును జెప్పి యతని కాదినముల యందు మరణ మున్న దేమో యని యడుగుచు, నిది నీచ మిది ఘనమని యెంచక సమస్త విధములైన యుపచారములఁగూడఁ జేయించుండెను. అహాహా! స్నేహ మెట్టిదో యోచింపుఁడు. ఇది జరిగిన నాలుగుదినములకు రామచంద్రుని పినతండ్రి జగన్నాథ మమలాపురమున కేదో పనినిమిత్తమై వచ్చి వెంకట

దశ్నముతో మాటలాడుచు, తనయన్నకుమారుఁడు శరభరాజుగారి యింట నున్నాఁడనియు, ప్రాణముమీఁదికి వచ్చిన దనియు విని యిట్లనియెను. "వెంకటరత్నముగారూ? వాఁడుమాయన్నకొమరుఁడని చెప్పకొనుటకు సిగ్గుగానున్నది. నియోగులయింటఁ బుట్టి సాటివారి యింట పుట్టకూటికుండి మాకవమానము జెచ్చినాఁడు. వీఁడు పుట్టకపోయినను బ్రతికి పోదుము." అనిచెప్పి వెళ్ళిపోవుచుండఁగా వెంకటరత్న మతఁడుకూడ రామచందుని పరివర్తనాదులలోఁదనయభిప్రాయముతో నేకీభవించినందులకు సంతసించుచు "మీపిల్లవానికి జబ్బుగా నున్నది. చూచిపోండి" యని చెప్పెను. జగన్నాథముగా రామాటవిని "వాని కేమి భయములేదు. వాఁడు మనవంటివారి నెందఱినో కడతేర్చికాని పోఁడు." అనిచెప్పి పశువులసాలలోకిఁబోయి రామచందుని యెదుట నిలిచెను. అతనిని జూడఁగానే రామచందుఁడు కన్నులనుండి గిట్టిన నీళ్ళు తిరుగ మాటరాక, పిక్కమీఁద పినతండిని గూర్చుండు మని పండ్లఁజేసి యతఁడు కూర్చున్న పిమ్మట నాతని మెడమీఁద చేతులు వేసికొని కౌగిలించుకొని యిట్లనియెను.

రామ—బాబూ ! వచ్చినావా ? నిన్ను చూడఁగనే మాబాబయ్యను మాయమ్మను జూచినట్లు పంచప్రాణములు లేచి వచ్చినవి. నాకు రోగము కుదిరినదాఁక నాలుగుదినములు నీవిక్కడనుండు. నిన్ను చూడఁగనే నారోగము సగము కుదిరినది." అని చెప్పిన రామచందుని మాట లతని రాతిగుండెను భేదింపలేకున్నను సమీపమున నన్ను వారందఱికి జాలిని బుట్టించెను. అంతట జగన్నాథమిట్లు చెప్పెను.

జగ—"నాకుమటుకు తీరుబడిలేదు. ఇంకొకమాఱు వచ్చి చూసిపోదును. నీకు వారే తల్లి, తండ్రి నేను పోవుచున్నాను" అని చెప్పి వెళ్ళిపోయెను. రోగము కొంచెము తిరుగుముగమునకు రాఁగానే శరభరాజుగారు రామచందుని మంచమును లోపలఁ బెట్టించిరి. రాము

చందురినకు కరిమకరిమముగా నన్నియు హితమై, నల్లరక్తముపట్టి బలముచేర నారంభించెను. అతఁడు పూర్ణదార్ఢ్యవంతుఁడగునప్పటికి రెండుమాసము లయ్యెను. ఆరోగ్యస్నానము జేసిన తరువాత రామచందురిఁడు యథాపరిచారముగాఁ బాఠశాలకుఁ బోయి చదువుకొనఁ నారంభించెను. ఇప్పటికి లక్ష్మీసహస్రమును, నైషధమును ముగించి యలంకారశాస్త్రముఁ జదువఁ దలంచి కువలయానంద మారంభించెను. కావ్యముల యందేకాక వేదమునందుగూడ పరిశ్రమఁ జేయఁ దలంచి విశ్వనాథశాస్త్రులవారు చతుర్వేదవేత్తలుగనుక రామచందురిఁడాయన దగ్గఱ నమకచమకము లారంభించెను. ఈసంగతి వెంకటరత్నమునకుఁ దెలిసి యొకనాఁడు పరిసంగవశమున నతఁడిపరిహారముగా మాటలాడ నారంభించెను. [చున్నావా యేమి?

వెంక—ఏమోయి! నీవు కూడ నమక చమకములు చెప్పుకొను రామ—ఆ. మొన్న విదియనాఁ డారంభము జేసినాను.

వెంక—సరిసరి! బాగుగాఁ జేసినావు. కొంచెము పెద్దవాండవి మున్నాముగదా! మాతో నాలోచనఁ జేయఁ గూడదా? మన కేమిటి వేద మేమిటి? అదిబ్రాహ్మణులపఁజెల్లినది. మన నియోగులకుఁదగదు.

రామ—నియోగులుమాత్రము బ్రాహ్మణులుగారా? మనము వేదములు చదువుకొనఁ గూడదని యెక్కడ నున్నది? అందఱము బ్రాహ్మణులమే.

వెంక—నీకు తెలియను దెలియదు. ఒకరు చెప్పిన వినను వినవు. పాత్రిలుపట్టి సంభావనకువెళ్ళువాను బ్రాహ్మణులు. మనముకర్ణాలము. బ్రాహ్మణుల మగుదుమా? కుట్రవాఁడవు. నీవిట్టివట్టి తెలివితక్కువ మాట లాడఁబోకు. మనవాండ్రివిన్న తప్ప పట్టుకొందురు.

రామ—నియోగులకు వైదికులకు వేదోక్తకర్మ సమానమే ఆచారభేదములేకాని శాస్త్రభేద మున్నది.

వెంక—మీసములఁ బెంచుకొని లౌక్యవ్యవహారములుచేయుచు వ్రాఁతకోఁతలు చేతనైనవారునియోగులు. మనకేమి మహారాజులము మనయింట్లలో పురోహితులుగా నుండి బ్రాహ్మణ స్నానము జేసి బిళ్ళ గోచులను బెట్టుకొనవలసిన వాండ్రిను నిత్యకర్మలు చేయవలసిన వాండ్రిను బ్రాహ్మణులు. వారి సుంతిముఖము మనము నేర్చుకొనఁ గూడదు. ఇంతేకాక నియోగులకు స్వరము రాదు. అపస్వరము నెత్తి నడచును.

రామ—వైదికులనియూ బ్రాహ్మణుల కర్థము. నేనమును బదుపుకొన్న మాత్రిముచేత మన నియోగమునకు భంగములేదు. మీసము లెవ్వరును బెంచఁ గూడదు. మనము పెంచనచ్చునని ధర్మశాస్త్రములో లేదు.

వెంక—నీదిగ్గఱ నేనీసుంగతిఁ జెప్పిన పిమ్మట నీవు నమ్మవు. నీకు మనవాళ్ళ సంప్రదాయములు తెలియవు. మఱియెవరినైన నడుగు. లెద్దినపుమంత్రిము చదువుకోవలె నని దిక్కుమాలినబుద్ధి పుట్టిన దేమి? ఇంక దేనికార్చిన మంత్రిములుకూడ నేర్చుకో. మనచేతికిందబ్రతుకు నైదికులకును, మనకును, సాపత్న్యమా? నీయిష్టము వింటి వినుఁ లేక పోయిన మాను. నీకిష్టమనుకొంటికే చెప్పినాను.

అని బ్రాహ్మణులకర్థము వేదాదివిద్యాభ్యాసము జేయువారినియు, నియోగులను బ్రాహ్మణులనఁగూడ దనియు, మూర్ఖమైన యభిప్రాయముతో నున్న వెంకటరత్నముయొక్క మనమునకు వాదమూలమున యదార్థమెఱిఁగి దలుపవలె నని రామచంద్రుఁడు ప్రయత్నము చేసినాఁడుగాని, బుద్ధిహీనులలో చక్రనీతిజ్ఞయగు వెంకటరత్నము ముందు ని నితని వాదము పనికిరాఁదనుకొన్నాడు. ఇప్పటికిని మనోనియోగులు [illegible] ఎవ్వరైన బ్రాహ్మణులన్నవ్యక్తము, కరణము లనినందులకు [illegible] రా

నిందాస్పదమనియెంచి, వానితోఁ గయ్యమునకు దిగొందురు. అంతేకాక యాచారసంపత్తి లేని నియోగులవిషయమైన మాటలాడుచు, నైదికులు ''వారికేమి నియోగపరిభవులు? ఈమంత్రిములు వారికెందుకు'' అని చెప్పుచుందురు. సాహిత్యమునకుఁ దోడు సంగీతమును, దానికిఁ దోడు వేదమును నాతఁడు నేర్చుకొనుచుండెను. ఇట్లుండఁ గొన్నాళ్ళకు శరభరాజుగారి కొండవకుమారుఁడగు నరసింహమునకు సకలశాస్త్రాధ్యనముఁజేసి చదువవేసిరి. ఆదినమున గ్రామమునం దందఱిని భోజనమునకుఁబిలిచిరి. ఆదినమున వెంకటరత్నముగారిసొంతమేళమే యక్కడ గానవినోదమును జరిగించినది కనుక నాయనయానందము మితిము నెఱుఁగదు. అష్టశాస్త్రసమైన నెనుక నాగ్రామమందున్న పెనుగుబడి కతనినింపి యలవాటయినదాఁక పిల్లవానిఁ జూడుమని రామచంద్రుని వెళ్ళిమని శరభరాజుగారు పంపుచువచ్చిరి. ఆగ్రామమునం దిదితప్ప వేరుపాఠశాలలు లేవు. రమారమి డెబ్బదిసంవత్సరములు వయసుగల యూబడిపంతులు పూర్వము పెద్దాపురము సత్రమునందు పడ్డులు వాకిటకుఁ గుదిరి, యక్కడ నొంగలెక్కలు వ్రాసినందులకుఁ దమ్ముఁబడి, పిమ్మట ముశక్కేర గ్రామమునందొకరియింట దేవతార్చన బ్రాహ్మణముగాఁ బ్రవేశించి, యక్కడ నొక ముండనుంచుకొన్నందులకై వారు పొమ్మనఁగా పిమ్మట పలివెలగ్రామము వెళ్ళియక్కడ పరులకుపకారము జేయుటకు వైద్యమునారంభించెను. అయ్యూరిపరిజలట్టి మహానుభావుండు వైద్యము చేయుచుండఁగా నది వినియోగపఱచుకొనఁజాలక యెవరు నతనియొద్ద మందుఁబుచ్చుకొననందున వారందఱిమీఁద కోపమువచ్చి చెప్పకుండ నాగ్రామమువదలి యమలాపురమువచ్చి వృత్తులన్నిటిలో సౌఖ్యకర మయినది యుపాధ్యాయత్వమేయని బాలురను బాగుచేయుట కతఁడు బడియొక్కటిఁ బెట్టెను. అమలాపురమం దాబడి కరణముగారి వీధియరుగుల మీఁద నుంచఁబడెను. బడి స్థాపింపఁబడి నపుడందుఁ జేరిన

వారి మతసంవత్సరమునకుఁ గూడ నాపుస్తకమే చదువుచుండిరి. చదివిపుజెప్పెడు దినములు తక్కువయుఁ జెలమ్రొదినము లెక్కువయుగ నుండెను. పిల్లలాటవిడుపుడబ్బు లెన్నిపర్యాయములు జెత్తురో యన్ని సేలవలుండును గనుక, సెలవుల నిర్ణయము డబ్బులనుబట్టిగాని పండు గులనుబట్టిగాదు. రామచందుఁడొకనాఁడు నరసింహమును దీసికొని బడికిఁబోయెను. ఆపాఠశాల యమలోకమును, చదువవచ్చిన బాలురు వరక మనుభవింపవచ్చిన పాపకర్మములును పంతులొక యమధర్మరాజును గానుండెను. రామచందుఁడు నరసింహమును దీసికొనివెళ్ళి కూర్చుండఁ గానే కొందఱు బాలురు వీఁపులమీఁద చదరలువేసికొని, కజ్జపలకలను, బొన్నకలములను, తాటియాకుపుస్తకములను, గింటములను బట్టుకొని కొందఱు గోణములను గట్టుకొనియు, కొందఱుగాగులఁదొమ్ముకొనియు, కొందఱు మీఁద రుమాళ్లువేసికొనియు బడికివచ్చి చదరులుకిందఁ బఱచు కొని కూర్చుండిరి. ఏడెనిమిది చింతబరికెలను రెండుపిక్కలఁ బెట్టు కొని యొకనున్నని బొబ్బిలిపామునుకాయ నెడమచేత నుంచుకొని, వార్థికదశచేత రక్తమాంసహీనమగు తనశరీర మెముకలపోగునలె చూచిన వారికి భయము గలుగఁజేయుచుండ కేకనేడై నవిన్నపు డులికిపడి లేచుచు పంతులొక స్తంభమునకుఁ జేరగిలఁబడి యొక చిరుగుగోనెగుడ్డమీఁద కూర్చుండి, కునికిపాట్లఁబడుచుండెను. కొందఱునేలమీఁదత్రవ్విన గుంట ఓనమాలను దిద్దుచుండిరి. పంతులు బాలరామాయణమం దొకశ్లోక మును జెప్పఁగా నది బాలురకు నోటఁబట్టనందున మహాకోపమువచ్చి భూతమ్ము శ్లోకములోనున్న యక్షరమున కొకదెబ్బవొప్పున కొట్టి పిల్లల వీఁపులమీఁద చింతాకంత యెడమైనను లేకుండ దెబ్బలతోనింపి, దాని తోతృప్తిఁబొందక కోరదటని గోడకుర్చీలు వేయించి, మతికోరదట్టకూట మినుపు డబ్బులు తేనందునకు మొట్టికాయలతోను, చెంపకాయలతోను తొడపాశములతో బొడవాల్చి చేతనైనంత శిక్షచేసి, చరమ్యనువిచ్చిపట్టిన

తరువాత నెండలో నిలువఁబెట్టి, కొంతసేపు కొండఱేని నూఱుగుంజలు దీయించి విసిగి యూరకుండెను. ఇంతలో నొక పెద్దధ్వని వారందఱకు వినఁబడెను. అప్పుడు నలుగురుపిల్ల లొకపిల్లవానిని కాళ్ళిడ్డఱఱును చేతులిడ్డఱును బట్టి తీసికొని వచ్చుచుండిరి. ఆభాలుఁడు కాళ్ళతోఁదన్నుచు, చేతులకందినవాని రక్కుచు, నోటికి దొరికినవానిని గఱచుచు, మధ్యమధ్య "అమ్మో! నాయనో! చచ్చినానురో నన్నుఁడా" యని యెలుఁగెత్తి యేడ్చుచు దండములు పెట్టుచు వారించినవారి కందఱికిను మహావిస్మయమును గలిగించుచుండెను. అతఁడు బడికిఁగాసందున పంతులవారు పంపినపిల్లలతనిని మోసికొనివచ్చుచుండిరి. గ్రామదేవతగుడిదీసికొనిపోఁబడు మేకపిల్లనలెనే యాభాలుఁడు యమకింకరులనంటి యానలుగురు పిల్లలచేత పంతులవారియెదుట నిలువఁబెట్టఁబడగా నతఁడు కోదండము దీయించుమని యాజ్ఞాపించెను. నెంటనే యానలువ్వురును నిదివఱకేయొక దూలమునకు వేయఁబడిన జనపనారత్రాడుదగ్గఱ కతనిని దీసికొనిపోయి, నరహత్యఁ జేసినవారిని నురిస్తంభము నెక్కించునట్లు త్రాడును బట్టుకొనునట్లుఁజేసి, కిందగంటములఁబాతిపెట్టి తాటియాకుల మంటవేసి కాళ్ళు కిందఁ బెట్టకుండఁజేసిరి. ఆలోపుగా పంతులవారు బెత్తమును పుచ్చుకొని చేయవలసిన పనినంతను జేసి, నరసింహావతారమువలె శాంతినొందక బడిలోనున్న బాలురనందఱిని, పక్షపాతములేకుండ చావఁగొట్టిను. అందులోనొకపిల్లవాఁడు "అయ్యా! నేనల్లరి జేయకుండఁ గూర్చున్నాను. నన్నెందుకుఁ గొట్టినారండి" యని యమాయకంగా పంతులు "వెధవా! ఆసక నీవుకూతల్ల మల్లరిచేయనోళ్ళ అప్పుడు నీకోసర మింకొకపర్యాయము పని చెరుపుకొని యెనరురాగలరు? అందుకని పనిలోపని యిప్పుడే కొట్టినాను" అని మఱలఁగొట్టెను. ఈచిత్రవధ జరుగుటచే బాలురంద ఱొకమారింటిమీఁదపెంకు లెగిరిపోవునట్లు గొల్లునగోలెత్తిరి. వైద్యుల దొంగతనము మొదలయిన పెద్దకృత్యములను జేయు మహాదొ

హులను గూడ చెరసాలకంపక యూబడికిఁబంపిన, నేరములనువారెన్నఁ
మును జేయరు. ఈబడికివచ్చిన తరువాత నేపిల్లవాఁడును పుస్తకము
పట్టి యెఱుఁగఁడు గనుక పంతులవారి కావిధమైన పంచెలచాపెన్నఁడును
జన్మమధ్యమున దొరకనేలేదు. ఈవిధముగానున్న యాపాఠశాలనై ఖరి
యంతయుఁజూచి రామచంద్రుఁడాశ్చర్యము నొందెను. నరసింహమును
నోటివెంట మాటలేక నిశ్చేష్టుఁడయ్యెను. కోదండ మొక్కనయాపిల్లవాఁ
మును, కొంతసేపటికి దేహము తెలియుటకు క్రిందఁబడఁగా చున్నన పంతులు
చల్లనినీరుదెచ్చి మొగమునఁగొట్టి, చెవులుమూసి, మంచిమ్మిను దానా
మిచ్చి చావఁగొట్టి చెవులుమూసెనను నాచెంతను సాహసకముఁజేసెను. తలి
దండ్రుల కీసంగతి తెలియనీయవద్దని పంతులవారు రహస్యాజ్ఞయుం
మాని బాలుని బ్రతిమలాడనారంభించిరి. అపిల్లవానిని శిక్షించుటకు
టి కోపముకంటె పదిరెట్లెక్కువగా నున్న యాముసలిబ్రాహ్మణుని
తొందర మాచితీరవలెను. చెప్పనలవిగాదు. పంతులుగారికి పొగాకును,
పంట్లును, మజ్జిగదాహమును వేచిపెట్టు బాలుండందుఁ దెబ్బలుతక్కువ
దినుచు నాయన దయకు పాత్రులగుచుండిరి. రామచంద్రుఁడు డింటికి
వెళ్ళినతరువాత మన నరసింహము నీపాఠశాలకంపుటనెలన నుపయో
గము లేదని చెప్పినగాని శేషభరాజుగారామాటను వినిపించుకొనలేదు.
ఈదారుణమైన శిక్షలఁ జూచి నరసింహము బడికి వెళ్ళనలసి వచ్చిన
కినుపుకొప్పి వచ్చినదని చెప్పి బడిమానుము, నాలాగునఁజేయుటకువీలు లే
నపుడు చద్దియన్నముతిని బడికిపోదు ననిచెప్పి యెక్కడికోపోయి, యీ
సంగతి తెలిసిన పిమ్మట తమవారు కోపించుదురని యింటికిరాక, యన్న
వస్త్రములులేక యెండలపాలై తిరుగుచు, తల్లిదండ్రులు వెదకునపు
డొడ్డిలోనో తోటలోనోకినఁబడుచు, తనపాణమునకుఁగూడ భయ
ముగల్గునేమో యని తలిదండ్రులకుఁ దోచునట్లు నడచుచుండెను. ఒకా
నొక దినమున రామచంద్రుఁడు పంతులవారిచేనిట్లు ప్రశంసించెను.

రామ—అయ్యో! పంతులుగారూ! మీరీలాగున కొట్టిన పట్టు మున పిల్లలురారండి. పిల్లలుమీఁద నింతకంకు కొంచెము దయగా నుండవలెను.

పంతు—నాకుఁ బిల్లలమీఁద నింకాదయగా నెవ్వరుండఁగల రయ్యా ? నేనెప్పుడైన కొంచెము బెత్తెముతో బెదిరించి యొకముక్క చపుతానుగాని గట్టిగాకొట్టను. అయినను ‘‘దండం దశగుణం భవేత్’’ అని శాస్త్రమున్నది. ఎంతకోపిష్టివే యంతెమించిది. దెబ్బ దేవేందర్లోకము.

రామ—అంతచేయకొట్టఁగూడదు. చక్కగాబోధించి పాఠము లు చెప్పనలయును.

పంతు—ఏమిబోధించ నండి? చస్తాబండముండాకొడుకులు. ఎన్నిపర్యాయములు చెప్పినా ముక్కరాదు. మాచిన్నతనములో మేము చదువుకొన్న సంగతులు మాకష్టాలు విన్నపడుమున మీకేమందురో. పంతులవేము చెప్పిన గడిగడవణకి లోపలిపారిపోయేవారము. నేనుకొట్టే దెబ్బలకాక దెబ్బలా?

రామ—మానససింహ మేమయిని చదువుచున్నాఁడా?

పంతు—నసిసింహానికేమి? మహారాజు. అతనికి చదువెందుకు పిల్లవాఁడు మిక్కిలి బుద్ధిమంతుఁడు. అటవిడెపుడబ్బు లెప్పటి వప్పడిచ్చి వేయును. ఎన్నఁడు నాలస్యముచేయఁడు.

రామ—అతనికి నాలుగుసెలల క్రిందట నక్షరాభ్యాసమయినది కదా? ఇప్పటికి ఓనమాలయినా రాలేదేమి?

పంతు—తొందరేమిటి చదువు రాకపోతే మిగిలిపోయిన దేమిటో? అన్న మునకు లోపమా? నస్త్రమునకు లోపమా? ఎవ్వఁడోకుఁడు గుడ్డలేని ఎర్రాగ్యునక గాని హ్లాయిగా జరుగువానికి చదువెందుకు?

రామ——చదు వందఱికిని గావలయును. విద్యలేనివాఁ డెంత ద్రవ్యవంతుఁడైనను గౌరవింపఁబడఁడు. విద్యవంటి దొకటి లేదు.

విద్యావిహీనులగు మూర్ఖులు విద్యాభ్యాసమువలని మహోపయోగము లెఱుఁగక భాగ్యవంతులు చదువుకొన నక్కఱలేదనియు, నుద్యోగములఁ జేయఁదలఁచినవారే చదువుకొనవలె ననియుఁ జెప్పుచుందురు! ఆబడికిఁ బోవుటనెలన నరసింహమున కభివృద్ధికిఁబడి నందున రామచంద్రుఁడు వింటియెక్కిడి మూఁడు తగుశిక్షలో పాఠములను జెప్పుచుండెను.

—————

ద్వితీయపరిచ్ఛేదము.

ఉపకారముగ రామచంద్రుఁడు శరభరాజుగారి జ్యేష్ఠకుమారునకు సహాధ్యాయుఁడై రెండవకుమారునకు గురుఁడై యందఱికిను తలలో నాలుకవలె మెలఁగుచుండెను. శరభరాజుగారి కుమార్తెయగు పార్వతి వీపునకి తొమ్మిది సంవత్సరములు దాటి పదియవ యేఁడు ప్రవేశించెను. వివాహము చేయవలయు నని శరభరాజుగారు సంబంధముల నిమిత్తము వెదకుచుండిరి కాని తగిన సంబంధము దొరకకయ్యెను. అడినవారికి వచ్చిన సంబంధములలో పిల్లవానికి భూస్వాస్థ్యము ద్రవ్య సౌఖ్యమును గలిగియున్నయెడల విద్యాసంపదము లేదు. విద్యగలవాఁడికి ద్రవ్యము లేదు. శరభరాజుగారి తల్లికి విద్య లేకపోయినను ద్రవ్యవంతుఁడగు కీయనలెనని యున్నది. కృష్ణవేణమ్మకు విద్యాధనసంపత్తులు రెండును గలవాఁడే కావలెనని యున్నది. శరభరాజుగారి యాలోచనయు రాజగోపాలముయొక్క యాలోచనయు సవిధముగా లేదు. ద్రవ్య మెంతేఁ గావలసియున్నను విద్యయు సౌందర్యమును గలవాని కీయవలెనని

వారి కభిపాయమున్నట్లు వారప్పుడప్పుడు మాటలాడుచున్న మాట లనుబట్టి కృష్ణవేణమ్మ తెలిసికొనెను. రాజగోపాలము పార్వతి కంటి న్న చదువుచెప్పుచుండుటచేత నానాటికి బాలిక చదువను వాయను నేర్చి శుశ్రూషచందునినలె స్వల్పకాలముచున్నందున విద్యావిహారదుఃఖవానికిచ్చి పెండ్లిచేయుట యావశ్యక మయ్యెను. ఇట్లుండ రామచంద్రుడు వొకనాడు రాజగోపాలముతోడ గూడ సాయంకాలమున దేవాలయమునుండి యింటికివచ్చుచుండగా నొకబ్రాహ్మణుడుకనబడి రామచంద్రునిజూచి "నాయనా రామచంద్రుడవు సివేనా?" యని యడిగెను.

రామ—అవును నేనే. ఎవండి! మీరేయూరు?

బ్రాహ్మ—మాది రాజగోలు. మీరింకా యిక్కడనే యున్నారా?

రామ—(భయముతో) ఇలాగినుమన్నా రేమి? రాజగోలులో మామామయ్య పిల్లలు బాగున్నారా?

బ్రాహ్మ—నాకా సీకు తెలియదుగా? మీ మేనమామగారు మొన్న రాత్రి పిల్లవాండ్రుమాను ఏడిపోకాంతిపరిగితు లయినారు. ఆ దుఃఖము పట్టజాలక మీమేనత్తగూడ నూతిలో దిగినదికాని వెంటనే దగ్గిజనున్నవారు దిగి యామెను దీసినారు. ఆకస్మిక మరణమగుట చేత నెక్కడ నేమేమి యాస్థియున్నదో చెప్పలేదు. మరిడిజాడ్యము వచ్చి పోయెను.

రాజ—అయ్యో! మేనమామగారే; మొన్న మధ్యాహ్నము రాజగోలునుండి వచ్చినరాజు మీమామను జూచి వచ్చినానని చెప్పలేదటోయి రామచంద్రుడా!

బ్రాహ్మ—రాత్రి వాముకఱచి చచ్చిపోయినాడు. అప్పట్టు మఱచిపోయినాను మరిడిజాడ్యము వచ్చినదండో.

రామచంద్రుఁడీ మాటలు వినఁగానే నేలచదికిలఁబడి మాటరాక చెప్పరాని దుఃఖముతో మాపోవుచుండెను.

రాజ—మీరా వేమంటిరి? మీకాఁపురము రాజగోలేనా?

బ్రాహ్మ—నాకేము కర్రా గావయ్యా. ఇందులోమీకునుమాన మెందుకు? మాది రాజగోలే కాఁపురము. నేను దివాన్జీమన దాకా నగ్గలనుండి వచ్చినాను. నేమ ముక్తేశ్వరి మీనాక్షమ్మకు వెళ్ళినలెను. అని చెప్పి వెంటనే వెళ్ళిపోయెను.

నడిమంటక్కిన సత్వము లేకయున్న రామచంద్రుని వెయిపట్టుకొని మధ్యమధ్య నూరిడించుచు రాజగోపాల మింటికిఁ దీసికొనిపోయి తలి దండ్రుల కావార్తఁ నెఱిఁగించెను. వారందఱుఁగూడి రామచంద్రుని స్థితికి విచారించిరి. రామచంద్రుఁడు చానడి మీఁద బోరిగిలఁ బండుకొని కంటికి నీరుకు నేకధారగా నేఁచుచు మధ్యమధ్య మేనమామగుణములను రాజగోపాలమునకును శరభరాజుగారికి నిప్రకారముగాఁ జెప్పుచువచ్చెను. అయ్యా! నాచిన్న తెనమునందే నూతెండ్రిచనిపోయెను. అయన పోయిన తరువాత మాపనతెండ్రి నాయావదాస్తి తన స్వాధీనము జేసికొని యింటికి రాకుమువేసి మాతల్లిని నన్ను లేవఁగొట్టను. అప్పటినుండియు మామేనమామ తనకుమారునివలెనే నన్నాదరించుచు మాతల్లిని నన్ను రక్షించెను. అయన నెనడిగిన డెల్లనిచ్చి మాతండ్రి పోయినలోపము లేకుండఁ జేసెను. మాతల్లి యింతలో చనిపోయినది. మంచివాఁడగుటచే మామామకు ఋణముకూడ వచ్చినందున నాయనను భారము కలుగఁజేయఁగూడదని నేనిం వచ్చినాను. నాకర్మ మెప్పుడు నీలాగుననే యున్నది. తల్లిని దండ్రిని చిన్నతెనమునందే పగమింగి నందుకు నాకేమము కోరు బంధుప్రేమ మామేనమామ యొక్కఁడే యనుకొన్నాను. అనాకి నాకఁగూడ ఋణము నేటితోఁదీరిపోయినది. అనిచెప్పియేడ్చుచుండఁగా శరభరాజుగారు రామచంద్రునితోఁ, నాయనా!

నీవిప్పుడు రాజ్యాలు వెళ్ళనలెనా? ఆలాగైన పక్షమున నేపుదయమున మనుష్యుని సహాయమిచ్చి పంపుతాను వెళ్ళనచ్చును." అని చెప్పగానే రామచంద్రుడు వెట్టిలో కిష్టపడెను. ఇంతలో వెంకటరత్నము వచ్చి సంగతి యంతయు విని మైలవాడవు చానడిగో గూరుచున్నా వేమని యతనిని మాకలుచేసి యావలగ గూర్చుండ బెట్టెను. అప్పుడు శరభ రాజుగారితల్లి వచ్చి మైలవాత్ర వినగానే స్నానముజేయవలెను గనుక రెండుబిందెల చల్లనినీళ్ళు తెచ్చి దుఃఖభారముచేత శరీరమొయ్యగక యున్న రామచంద్రునిమీద బోసిస్నానము చేయించెను. భోజనము చేయుమని యింటనున్న వారిందరు బలవంతపెట్టినందున పతీశోకనుక వాకిట విస్తర వేయించుకొని కూర్చొని మెంగిలిపడి యతడు లేచిపోయెను.

పెళ్ళవారినదాని కంటిమీద నెక్కమాఅయిన కునుకు లేక విలపించుచు రామచంద్రుడు కోడికూయ్యగానే రాజగోపాలమును లేపి తనకు మనుష్యుడక్కఅలేదనియు తాను మార్గమంతయు నెయ్యగుదు ననియు జెప్పి యతనియొద్ద కొంచెము లెక్కపుచ్చుకొని దొడ్డవరముపో మధ్యాహ్న మక్కడి భోజనము చేసి కొంచెము చల్లబడిన తరువాత గోదావరినిదాటుటకు వెళ్లెను. అప్పుడు గోదావరి జ్యేష్ఠమాసమగుటచే విస్తారభాగ మెండిపోయి తాను ధవిళేశ్వరము దగ్గఅ నీపకారముగనే పాయ లయితినని తెలియగ జేయుటలో యనునట్లు చిన్న చిన్న చీలిక లయ్యెను. కాలము మాఱిపోయి నప్పుడు గొప్పవారికైన తిప్పలు గలుగుట సత్యమని తెలుపుటకుగా బోలు నమమ నిసుకతిప్పలుగలవు. ఈపాయ లన్నిటి యందును చివరపాయ మిక్కిలి వెడల్పుగలదై యున్నదికాని తక్కినవన్నియు పేరునకు మాత్రము నీరుగల్గి మనుష్యులు చులకనగా నడచి పోవుటకు పాటిచేవులు పడియుండెను. మెత్తని మనస్సు గలవారి నేమన్నను నీపకారముగనే నాటునని తెలియ

కేయుటకోయనుచు ట్లమగులు వేయఁగానే దించుకొనిపోవుచున్న యిసుక తిప్పల నుండి మాటలు తలమీఁదఁ బెట్టుకొని పాటి కేవుల దాఁటి చివర పాయ దాఁటవలెను కేవుపడివ నెక్కుట కనేకమార్గస్థులు పోవుచుండిరి. వారితోఁ గూడ రామచంద్రుఁడు పోవుచు పూర్వకాలమునందు వఱదలు వచ్చి యిద్దరద్దరులకు నీరు దాసినపుడు తేరినుగాడ్పై నడవాలని శాలకులు గూడ నేఁడు సునాయాసముగ దాఁటుచున్న యీ మహానదియొక్క ఈమ్మస్థితినిజూచి తనతండ్రిగారు సజ్జనులగుపుడు తన్నతిగౌరవముతో నాదరించినవారును, తనతో మాటలాడుట కనర్హుఁడని వారును నేఁడు తన్నవమాన పఱచుచున్నందున తన దీనావస్థాపకము నచ్చి కొంచెము విచారించి యూరకుండెను. ఆ నచ్చిన జనులలో ముక్తేశ్వరగ్రామ వాస్తవ్యుఁడగు నొక బ్రాహ్మణుఁడు ఏనుఁడెను. ఆతఁడు లక్ష్మాధికారియని చుట్టుపక్కల నున్న యాజను లందఱు చెప్పిరి కాని యతఁడు కట్టుకొన్న జేవరాపంచెను, మీఁదనున్న మాసిన చిరుగుల యుత్తరీయము చేతిలో నున్న పెద్దమాటనుజూచి రామచంద్రుఁడు, భిక్షాధికారిగ నుండఁదగిన యీమహాలోభియొక్క సంపదల కాశ్చర్యపడెను. మాటఁ దెచ్చిపెట్టుటయొక్క చాకలివానినైన నతఁడు దప్పుకొన లేదు. వారిందఱు నీళ్ళు దిగ్గునుండఁగా నింతలో పడవ యద్దరినుండి రాఁగా పడవవాఁడిగది వఱికచ్చట గుట్టవేయఁబడి యున్న చింతపండు కట్టలమీఁదను పడవ పడి చెక్కవఱుకును మునుఁగునట్లువేసిరి. పడినెఱుఁగుట కాఁగానే తెఱచాపఁ దోనిక్కి పడవవాఁడు దానిని నమపఁ జూచెను. పడవ నడచినకొలఁది దానితోఁ గదలి నడిచి నచ్చుచున్న ట్లున్న గట్టుమీఁది వృక్షములను లంకలోమేసి గోదావరి యందు నీరు దాగుచున్న చెట్టుపుట్టలను లంకల యందు కాపులు పెట్టిన పుచ్చ, దోస, గుమ్మడి మొదలగు పచ్చి పాదులును, ((అత్యుచ్ఛయఃపతనహేతుః" అనునీతిని తెలియఁజేయుటలో యువ మొదట నుత్తుంగముగా లేచి తుదకు పడిపోవుచున్న కెరటములును

నదిమీఁదనుండి వచ్చుచున్న మలయ మారుతమును రామచంద్రుని దుఃఖమును గొంత పోఁగొట్టును. తెప్పతాత్కాలిక స్నానికము తెలియకుండ నున్న యాముగ్గురు పడవవాండ్రిలో నొకఁడు కూర్చుండి తనుకుపాట్లు పడుచు మక్కానిఁ బట్టుచుండెను. తెక్కిన యిట్లనుచు పడవలో మర్యాద గలస్త్రీలు కూర్చున్నను, సందేహము లేక నోట నుచ్చరింపరాని బండి బూతులు గల కీర్తనలను బాడుచుండిరి. కొంతదూరము పడవ నడచునఁ గానే సరంగు డబ్బులను ఫుచ్చుకొనుటకువచ్చెను. పాప మొకకాఁపుదాని దగ్గఱ మొదట నాలుడబ్బులను ఫుచ్చుకొనుటకు నొప్పుకొని సగము నదిని దాటిన తరువాత నాలుడబ్బులను బుచ్చుకొందు ననియు, నట్లయ్యని యెడల మధ్య నొక ద్వీపమీఁద దిగు మనియు, నతఁడు బొత్తి పట్ట నారంభించెను. ఆతని దగ్గఱ నమ్మ ఫుచ్చుకొని సరంగు రెండవవాని దగ్గఱకుఁ బోయి యడిగెను. ఆతఁడు, "నేను గేవుదగ్గఱ పడవ యజమానుని కిచ్చినాను. అతఁడు నీతో చెప్పలేదా" ? అని యసహ్యముగానే సరంగుతో "నాలుగణాలే పనికాదు. డబ్బు లియ్యఁ గలిగిన నియ్యి లేనిచో దిగిపో" అని చెప్పి మొదట పడవ యజమానుఁడు డబ్బులు ఫుచ్చుకొన్న సంగతి తా నెఱిఁగియు తిరిగి నమ్మఫుచ్చుకొనెను. ఇట్లు పడిచక్కి నజుకుని పూట మైన పడవ ప్రవాహము చేతి సుడిగాలికి నశ మయ్యెను. రామచంద్రుఁడు తనకు దాహమగుటచే ము క్కేశ్వరి గాఁ మునివాసుని నిగ్గఱి నున్న బావి బొకమా ఱడిగెను. అతఁడు మహోపమూతో "మాలవాఁడవు. నీకు బాహ్మణులము చెంబోగాను నియ్యఁగలము." అని చెప్పెను. తరువాత నెండ బాధచే రామచంద్రుఁడు నా బాహ్మణుని యొద్ద నూర్చుండుటకు నానా నతఁడు కోపముతో "ముట్టు గొంటూవు కిచ్చి కనుపడవూ యెవరినుకున్నావు" అని దూషించి వానిని లేనఁ గొట్టెను. అప్పుడు సుడిగాలితో గాలిదుమారము వచ్చి భూమ్యా కాశమధ్య

మంతయు నొకయిసుక తెప్పలో నింపి పడవ కషాయమును కలుగఁజేయు నట్లు చేసెను అసమయ మిట్లుండెను.

మ. నటదుత్తుంగతరంగ సంఘమలరఁ బాతోగ్రమై; రంగము
ద్భట గోదానది గాఁగ; భూగగనమధ్యవ్యాప్త మహావిభం
బట నేపథ్యము గాఁగ; నొదవిగిన దృశ్యప్రక్రియం మాఁకిఁదెమ్మ
ట్టుజంఝానిలసూత్రితోద్ధారుఁడు మహాపాండిత్య మేపారఁగన్

కెరటములు మహోత్తుంగముగ లేచి పడినను పగులునట్లు కొట్టు చుండెను. దోనె యిటునటు నెగురుచుఁ గొంచెము కొంచెము నీరు పోసికొన నారంభించెను. పడవలో స్త్రీలు, బాలురు, వృద్ధులు, నల్లకల్లోలముగా ధ్వనిఁ జేయుచు సంగమును జేరుచూప దింపుమని ప్రార్థించిరి కాని యాఁడు భయము లేనియు త్వరిగాదింపుమ నియు జెప్పను. ఒక పుణ్యాయము నదికి నంగినంగి నమస్కారము చేయుచున్న దో యనునట్లు దోనె మిక్కిలి యొరుగుగఁగా నందఱును పెక్కపెట్లున గోల పెట్టి యేడ్చిరి. పడవమునుఁగి మానవని యందఱకును తోఁచెను. ఆ సమయమందు తల్లులను గాఁగిలించుకొనియేడ్చు బిడ్డలును, బిడ్డలనుజూచి యేడ్చు తల్లులును, పడవవాండ్రిను గట్టిగాఁ బట్టి కొట్టఁబోవువారును, నారాయణ నారాయణ యని ధ్యానము చేయువారును, గంగాస్తవము పఠించువారును, కొబ్బరికాయలు, పసుపు, కుంకుమ, చీరెలు, గంగకు సమర్పించువారును దేనెతలకు మొక్కు వారును చేయుధ్వనులు ప్రతిధ్వనిం లిచ్చుచుండెను. అసమయమందు ముక్తేశ్వరిభాగ్యహీనుఁడు రామచందుని యొడ్డుకు నెచ్చియతని క్షేమము కొంచె మీఁతఁ దెచ్చునేమోయని యడిగెను. రామచందుఁడు దూరకుండెనుగాని యతని శాంతిమును మనస్థితిమునుజూచి యీతఁడెచ్చునని యూహించి యాబ్రాహ్మణుఁడు రామచందునిగడ్డమును కాళ్లును, చేతులును, బట్టుకొని తనప్రాణము నెట్లయిన రక్షింపుమనిబ్రతిమలాడ నారంభించెను. ఇప్పటికి దోనె దాదాపు

గా నొక్కని కేబదిగజములదూరమలో నుండెను. పడవ మునుగుటకు సిద్ధముగా నుండినపుడు రామచంద్రుడు జండెము మీదికిదూకి నది నకు బట్ట గట్టిగానగట్టి ముందుగా నదిలోనికి మునికి పడవలోనున్న యిద్దఱుపిల్లలను తనమీదినెక్కించుకొని యీరాతి యొడ్డుదాపెను. అది చూచియందఱును ,,మమ్మురక్షింపుము మముద్ధరింపు" మని వేడుకొనిరి. ఈలోపుగానొకపెద్దగాలివానగా వీసినతోడనే పడవ మునిగిపోయెను. త్వర గాదింపుమనుని వారానతిచ్చిన సరంగు తనమాటలదిప్పుకొనక వారిని త్వరగా గంగలోదింపెను. ముక్తేశ్వరిబ్రాహ్మణుడు దండెము లుగులు ములిగి నాలుగుగ్రుక్కలు నీళ్ళుత్రాగి మూడవసారమూఁతేలినతోడనే, పిల్లల నుడింపి తిరిగి యెవరికైన సహాయముచేయుటకు పడవదగ్గఱకు నిచ్చుచున్న రామచంద్రుని గొంతు గట్టిగాఁబట్టుకొనెను. రామచంద్రుఁడు వదలుమని ప్రార్థించెనుగాని వదలుమనుమాటలంది మత్తెంతగట్టిగా బ్రాహ్మణుడు పట్టుకొన నారంభించెను. రామచంద్రుడును బ్రాహ్మణుడును గొంత చిచ్చిపోవ్రక్కట్ల సమయము వచ్చినట్లు కనఁబడుచుగాని రామచంద్రుఁడు మహాయశాలి గనుక బ్రాహ్మణుఁడెంతపోరు వదలనప్పుడు వానిని గట్టిగా గిఱఁచెను. అంతనే బ్రాహ్మణుఁడు పట్టువదిలెను. రామచంద్రుడు భూతదయాపరుఁడు కాఁబట్టి యీబ్రాహ్మణుఁడు యందు మహాదయ గలిగి నెనుకకు వచ్చి రెండుమూఁడుతెన్నులలో బయటికిఁదెచ్చి బండపైకి బంపెను. పిమ్మట రామచంద్రుడు బ్రాహ్మణుని గట్టుకు కొట్టుకొనిపోయి పిదప దాగుటచే నెత్తుగా నుబ్బియున్న పొట్టనిండ నదిలోనుండి బాగా నీటిని వెలికుదీసి వానిని బ్రతికించెను. ఇంతలోనొకపడవవచ్చి యాజనులను రక్షించుటకుఁ బ్రయత్నముచేసెనుగాని సగముకంటె నెక్కువజను లాదుర్ఘటనమునందు మృతి నొందిరి. రామచంద్రుడు సహాయమియ్యనియెడల ముక్తేశ్వరి బ్రాహ్మణుడు పడవనెక్కువప్పటికి స్వగతించుట బ్రాతకాపై యుండును. అంతట బ్రాహ్మణుడు రామచంద్రునితో ,,అయ్యా! మీఋణము

నేనెన్నటికైనను దీర్చలేను. నాయానదాస్తిని నీకిచ్చినను మీఋణము తీరదు. మీరు తగినబహుమాన మేదైన నియ్యవలెనని యున్నది. మీరు నాతోగూడ ముక్తేశ్వరము రయచేయవలెను. నాప్రార్థన మంగీకరింపవలసినది." అనిచెప్పగా రామచంద్రుడు "సరిసరి; ఈమాత్రపు బనికి బహుమాన మీయవలెనా? నాచేతి నైన సహాయమును నేను చేసినాను. మీ రేమియు నియ్యనక్కఱలేదు. దయమాత్రి ముంచండి! తమరు పెద్దలు" అని పరిత్యజ్యమాన మెప్పు వాక్కల్పితమైనను పుచ్చు కొనకయే రామచంద్రుడు గాజగోలునకుఁ బోయెను. ఆబ్రాహ్మణుడు గూడ శివకోమలాగ్రిమమును చేరెను. రామచంద్రుడు గాజగోలు వెళ్లి నప్పటికి సాయంకాలమైనందున మేనమామగుమారుడు పిఠాపురము మీఁదఁ గూర్చుండెను. అవిల్లనానని జూడఁగానే రామచంద్రుడు "నాయనా! యెంతకిష్టమునచ్చిన" దని యతనిని కౌగలించుకొని యేడువ నారంభించెను. ఈతఁడు పెండ్లికిఁబోవునన్నఁడో లేదో యెఱుఁగకుండ కుట్టువాఁడు కూడ పెద్దపుట్టున నేడువనారంభించెను. ఇద్దఱును లోపలికిఁ బోగానే వారిని జూచి మహోవిపత్తు తటస్థమైనదని తలంచుకొని మేనత్తగూడ నేడువ నారంభించెను. చుట్టుపక్కల నున్న మనుష్యులందఱును జేరి "యేమి యేమి?" యని యడిగిరికానివారు ప్రత్యుత్థానమును జెప్పకయే వెక్కి వెక్కి యొకరి సంగతి నొకరెఱుఁగకుండ వారందఱును దుఃఖపడుచుండిరి. ఆవినోద మును జూడవచ్చినవారును, కిట్టమేమోకలిగినదని యూరడింప వచ్చిన వారును సంగతిని దలిసికొనలేరైరి వారును గుమిగూడి యింటిచుట్టు ను జేరికాని యొకరికిని దుఃఖకారణమేమో తెలియవయ్యెను. అప్పుడు రామచంద్రునివలెనే యున్న యొకనలువదియేండ్లబ్రాహ్మణుడు గుంపు గూడినజనుల సందడిని జేతులతోఁ దోసికొని యతిత్వరితముగా వచ్చి గుండెబాదుకొనుచు "ఏమి? నాయనా! ఏమి? నాయనా" యని రోజుచు లోనికి వెళ్ళెను. అతనిని జూచి రామచంద్రుడు మిక్కిలి యాశ్చర్యపడి

నోటివెంట మాటరాక నిశ్చేష్టుడై తెలివితెచ్చుకొని లేచి యావచ్చిన మనుష్యుని గౌగిలించుకొని ''మామయ్యా! నీవు బ్రతికియున్నావా ఎవరోదుర్మార్గులు నీవు చచ్చిపోయినావని చెప్పినారు. అందుకు నేని క్కడికి వచ్చినాను'' అని చెప్పిన యాపిరీత వృత్తాంతమునంతను మేన మామ విని యెవరో విద్రోహు లాపనిజేసినారని నిశ్చయించి యింట నందఱిని సూచకుండఁజెప్పి తరువాత రామచంద్రుఁడును తానును కష్ట సుఖములఁ జెప్పుకొనుచుండిరి. మేనల్లుఁడు మేనమామతో తాను రాజ మార్గులు బయలుదేరి వెళ్ళినది మొదలుకొని యీనాఁటివఱకు జరిగినయావ న్వృత్తాంతమును పూసగ్రుచ్చినట్లు చెప్పఁగా మేనమామయు, శోధ నాచలము మొదలైనవారి చేతిలోనున్నపు డాశ్చర్యమును, కష్టములు విన్నప్పుడు విచారమును, కష్టనివారణమగునప్పుడు సంతోషమును, కన బఱచుచు, శరభరాజుగారి యుదారగుణముల స్తోత్రముచేయుచు, రామ చంద్రునితో మాటాడుచుండెను. అతఁడిక్కడ నొకవారము దినము లుండెను. ఆలోపుగా నాగారిమనివాసుఁడగు మంత్రిప్రగడ వెంకట రత్నమునకు తమపిల్లనియ్యనలేదని యాతని గుణములనుగూర్చి రామ చంద్రునకుఁగా నతఁడు వెంకటరత్నముయొక్క దుర్గుణములనుగుఱించి తనకు తెలిసినంతమట్టుకు నిజముచెప్పుచుగాని కల్లలాడి యిల్లునిల్లుపు మనుశాస్త్రము నతఁడనుసరించలేదు. వారముదినములక్కడ నిలిచిన తరువాత మేనమామవద్దని సెలవుపుచ్చుకొని ప్రయాణమై సుఖముగా రామచంద్రుఁడనులాపురము జేరి యక్కడి వారందఱితో నీఘోర మయిన వృత్తాంతమును జెప్పి వారిందఱికి నాశ్చర్యమగ్నులఁ జేసెను. రాజ ధానిలో రామచంద్రుఁడు వెంకటరత్నముయొక్క వివాహమునుగుఱించి మాటలాడినమాట లతనికి నేలాగునానో తెలిసినందున రామచంద్రుఁ డు తనకుఁజేసిన మహోపకారమునకు మిక్కిలి కోపించి యతఁడొకనాఁడు రామచంద్రునితో నిట్లు మాటాడ నారంభించెను.

వెంక—ఏమోయి! రాజకీయాలు విశేషములు. మీమామగారు బాగున్నారా?

రామ—ఆఁ బాగున్నారు. విశేషము లేమియు లేవు.

వెంక—రాజకీయాలలో నాకు వివాహవిషయమై సహాయము నీవు చక్కఁగాఁ జేసినావు.

రామ—నేను చేసిన దేమున్నది. వారునన్ను నచ్చి యడిగినారు.

వెంక—అడిగితే నన్ను గుఱించి నీనేమిచెప్పినావు? నీకునామీఁద నున్న కసియంతఁ దీర్చుకొన్నావు కాఁబోలును!

రామ—నాకు మీమీఁద కసియేమున్నది. నా పెద్దలను మీరు చంపినారా మీపెద్దలను నేనుచంపినానా? నాకు మీమీఁద కోపమును టుకు నేనెంతవాఁడను?

వెంక—ఎంతవాఁడవు కాకేమి? ఎంతవాఁడవు కాకుండ మా యమలాపురము నచ్చినావు? నిన్ను పొట్టనఁబెట్టుకొనఁ మాయింటియొద్దనున్నను నీకున్న గీర్వాణ మెంచరికని లేను. నీకు కన్నులు నెత్తి కెచ్చినవి. నీముందఱ మేమెంతవాళ్ళము? పిటలమీఁద పెండ్లిచెడఁగొట్టి యేమిబాముకొన్నావు? నీకు సిగ్గుబిడియములు లేవేమి!

రామ—అయ్యా! తమకంత కోపమెందుకు? నాకు తోఁచిన యభిప్రాయమును నేను ధైర్యముతోనుజూచి నిశ్చయముగాఁ జెప్పినాను.

వెంక—నీకు నాసంగతి యేమి తెలుసును? నేను ముండనుము కుంటే నీకేమి? నాయంతవాఁడను నేను నీయంతవాఁడవు నీవు. ఒకరిదగ్గఱ నాపించాము నీవెందుకెత్తినలెమ్మి? నీవు మంచివాఁడవా యేమిటి? గుర మెందగింజ క్రింద బిందెలు పెఱుఁగదటఁ. నీయిష్టమునచ్చినట్లు ప్రేలుటకు నేనెవరినొన్నావు? పెండ్లిపచ్చిగప్పము వేయియబద్ధములాడియైన నొక కొంప నిలుప నెట్టనలేఁ దన్న మాటయయినను నీవు విన లేదు. నీచదు మెందుకు తగుఁగాఁ బెట్టినా ఒకరు వచ్చగామన్న పట్టమున నీవింతయోర్వ

లేదేమి? ఆహాహా! యెంతబుద్ధిమంతుడవయ్యా! సత్యములో రాళ్ళు వేయునట్టి మచ్చలాగున నున్నది.

రామ—నేను మీయందుఁగల మొగమోటముచేత నబద్ధము చెప్పిన పక్షమున నాప్రాణమున కుసూరుమని యాపిల్ల యేడ్చును. నూ తెక్కి బ్రతుకనలసిన బ్రతుకు.

వెంక—సత్యవాదివి నీవు బయలుదేరినావు. భూలోక వాదిశ్చం దుఁడవు. తిన్నయింటివాసములు లెక్క పెట్టుటలో దెలివిగలవాఁడవు. తల్లిపాలుతాగి కొమ్ముగుద్దినాఁడన్న సామ్యము నీదగ్గఱనె నిజమైనది. ఇందుకే నియోగవువానిని జేరఁదీయఁగూడదని శాస్త్రము చెప్పినవాఁడు వెఱ్ఱివాఁడా?

అని యిట్లు వెంకటరత్నము తామగూడ శరభరాజుగారియింట పొట్టకూటికిఁ జేరినవాఁడే యనుమాట మఱచిపోయి రామచందుఁడు తనయింటనేయుండినట్లును, వానిని తానేసంరక్షించుచున్నట్లును తలఁచి తలవాఁచిపోవునట్లు వానిని జివాట్లు పెట్టి మాటలతో తనవాదమును ముగింపక చేతులుకూడ కలుపుటకు సిద్ధముగానుండెను. కాని రామచం దుని యదృష్టము బాగుండి యింతలో లోపలినుండి వచ్చి శరభరాజు గారు వెంకటరత్నమును రామచందుని కూకలువేసి వాని వివాదనివా రింపఁజేసిరి. రామచందుని సత్యవాద మతనిని మహాపదలపాలుజేసెను. ఒకనాఁడు వెంకటరత్నము మనస్సులో నేదో తలంచుకొని రెండుపోక్క చాపి యిందులో నొకవేలుపట్టుకొమ్మని నరసింహమునడిగెను. అతఁడు రెంటిలో పామువేలు పట్టుకొనఁగా నది యతనిమనస్సులోనున్న యభిప్రాయమునకు సరిపడనందునను, నశుభసూచకముగా నున్నందు ననను వెంకటరత్నము, కోపమువచ్చి "శకునపక్షిపెళవా! ఎప్పుడు నింతే; చవటచేతులపెద్దమ్మ" యనిటంగూన నొక మొట్టికాయ మొట్టెను. దాని తో కుట్టివాడు కెవ్వున గుక్కతిరుగకుండ నేడ్వఁగా లోపలినుండి

కృష్ణవేణమ్మగారువచ్చి యెవరుకొట్టినారని యమగఁగా రామచందుఁడు సంగతియంతయుఁ జెప్పెను. కృష్ణవేణమ్మ వెంకటరత్నమునుగొంచెము చీవాట్లు పెట్టెను. ఇట్లొకదానికంటె నొకటి బలమైన కారణములచే వెంకటరత్నమునకును రామచందుఁడునకును మనస్పర్ధ హెచ్చగుటచేత వెంకటరత్నము తనకసిదీర్చుకొనుటకు రామచందుఁడు చదువుకొను చున్నప్పు డతని కేదైన పనిఁ జెప్పి యతఁడు చేయుటకు వీలులేదనఁగానే థూవాతఁ శరభరాజుగారితోను వారితల్లితోనుజెప్పి ‘‘తిండికిసిద్ధముగా నుండును గాని పనివల్లగాదు. మాయింటనున్నవారికి మాకంటె నెక్కువ రాజసము’’ అని చెప్పుచు తనచేతనైన యిబ్బందులు పెట్టుచుండెను. దేవుఁడు వరమిచ్చినను పూజారివరమియ్యఁడన్నట్లు శరభరాజుగారికిదయ యున్నను వెంకటరత్నమునకు కటాక్షములేకుండుటయొక పెద్ద చిక్కుగానే యుండెను. ఒకనాఁడురాత్రి భోజనములయినతరువాత శరభరాజు గారు లోపల చావడిలోఁ బచారుచేయుచుండఁగా రామచందుఁడు దీపములువెలుఁగున చదువుకొనుచుండెను. అప్పుడు వెంకటరత్నము రామ చంద్రుని మెల్లఁగాఁబిలిచి యిట్లనిచెప్పెను.

వెంక—అబ్బాయి! ఆమధ్య నిన్ను నేనన్నఘాటులుమనస్సులో నుంచుకోవద్దుమఱీ! నామనస్సులో కల్మషములేదు. అప్పటికప్పు డాక్షణమువచ్చినప్పు డిచ్చముండాకొమకునలె నాలుగు కేకలు వేయుడమే గాని దీర్ఘకోపముంచుకొనను. మనమందఱిము కూడ నెక్కడియింట నుండే వారము. ఈవేళ నాలుగనుకొన్నను రేపు తిరిగి కలిసేవాళ్ళము మన మేం పన్ను నీవన్నను నిన్ను నేనన్న నదిలెక్కలోనిదికాదు. నేను పయి కీలాగున కోపముతో కనఁబడుటేకాని నీవిషయమైన సంగతి నేదయిన శరభరాజుగారితోఁ బ్రస్తావించవలసినపుడు నేనెంతకట్టుదిట్టముగఁ జెప్పినను వారుతోడనే పరమాద్భుతముగఁ దెలుపుదును.

రామ——చిత్తము. మీదయ యున్నపట్టున నాకేకొఱతయు నుండదు. నేను మిమ్ము నందఱను నమ్ముకొన్నవాఁడనే కనుక నా భారమేమీది.

వెంక——ఒకపర్యాయము వీధిలోనికిరా (అనివీధిలోనికిఁ దీసికొని వెళ్ళి, సూర్యనారాయణగారూ! దయచేయండి.

అని యతఁడు పిలువగానే తెల్లని తలపాగాను బెట్టుకొని నిలువు టంగీ దొడుగుకొని మంచి జరీపంచెఁగట్టి, చేతిలోనొక వెండిపొన్ను వేసిన కఱ్ఱ పట్టుకొని యున్న యొక బ్రాహ్మణుఁడు వచ్చెను. అతనిని జూచి రామచంద్రుఁడు ''తివాసిపట్టుకొనిరానా?'' యని యడిగెనుగాని వెంకట రత్నమును బ్రాహ్మణుఁడును, నద్దనిచెప్పఁగా వారందఱు వీధియరుగు మీఁద మూలఁ గూర్చుండిరి.

వెంక——రామచంద్రుఁడూ! నీవొక్క సహాయము చేయవలయును. ఈయన దేశికావు సూర్యనారాయణగారు. వీరు దేశసంస్యలు, కోటిపల్లి కాఁపురము. తాతముత్తాతలనాటినుండియు శ్రీవిజయనగర మహారాజుగారిదగ్గఱ పెద్దయుద్యోగములను జేయుచున్నవారే. వారిది నూఱుపుట్లభూమి. వెనుకటి నందనసంవత్సరపు కిఱువులకు వీరు చేసిన యున్నదాన మింతింతయని చెప్పనలవికాదు. మూఁడొంద్ల జనులు కుటుంబములతో వచ్చి వారిగ్రామములోఁ గాఁపురమున్నారు. నీవు వినియుందువు జగత్ప్రసిద్ధులు.

రామ——నేనెన్నఁడు నెఱుఁగను. మహానుభావులుమీరు.

సూర్య——అవి యన్నియునెందుకు? ఆదినములువేరు. ఆకథలు వేఱు. చావలేకయీలాగునబ్రతుకుచున్నాము. ఈస్థితియీవేషమువేరు.

వెంక——అందుచేత నప్పులు విస్తారముకాఁగా భూములు తాకట్టు లోనున్నవి. ఇంటనున్న జవాహిరీనంతి విఱ్ఱియించి వీరు కాలక్షేపము చేయుచున్నారు. అయినే యానగలను కోటిపల్లిలోనమ్మటుపట్టనుమాత్రో

మన్మారు. పూవులమ్మినవోటనే కట్టెలమ్మనలసి వచ్చెను. ఆనగలను మాగారిమము తెచ్చి యమ్ముచుందురు.

రామ—నేనిప్పు డేసహాయము చేయవలెను? పాపమునాకు విచారముగానే యున్నది.

వెంక—మఱేమి గొప్పసహాయము లేదు. సీయందు కోమట్లకు మహాగౌరవముకలదు. నీనమ్మినపట్టున మోసము చేయరు. నీకు బంగారమునాణెము తెలుసును. ఈవస్తువులు నీవమ్మిపెట్టియతనిమర్యాదగా పాడవలెను.

రామ—ఈకూలిపుపని కింత మనవికావలెనా? నాచేత్తనైనదానిలో మీకుఁ దగినంత సహాయము చేయఁగలవాఁడను.

సూర్య—అయ్యా! యిది రెండవవానికితెలియనియ్యనట్లు. నాకు సిగ్గుగానున్నది. అంచ చేతనే యీవస్తువుల నంతదూరమునుండి యింత దూరము తెచ్చి యమ్మఁచున్నాను. అక్కడ ధరి రానిపోలేదు.

రామ—మీరు చెప్పిన తరువాత నెవరికైనఁ దెలియనిత్తునా నాకు బంగారమునాణెము చక్కఁగాఁ దెలియను.

వెంక—తెలిసినంతి మట్టుకు చాలు. రాజగోపాలమునకైనఁ దెలియనీయకు. ఇవిగో వస్తువులు. కంటె నూరురూపాయలుఖరీ. ఉంగర మేబదిరూపాయలు. ఈయన తిరిగి కేపురాతి మనదగ్గఱకు వచ్చి యీ సామ్ము పుచ్చుకొందురు. కేపు పగలు దీనిని వికియించుము.

రామ—ఆయన రాత్రి రావడ మెందుకు? పగలు రారాదూ?

వెంక—పగలు నచ్చినపట్టున శరభరాజుగారు బలవంతపెట్టి భోజనమునకు రమ్మనుమని నిష్ఠురము లాడఁగలరు. ఎందుకు? రాత్రియే మంచిది.

ఈసంభాషణ ముగిసిన తరువాత సూర్యనారాయణగారు వెళ్లిపోయెను. రామచంద్రుఁడు వస్తువులను రాత్రి జాగ్రత్తపెట్టి మరునాఁ

ముదయమున కోమట్లకుఁ జూపించి వారుచెప్పిన ధరపరికారముగా రెండు వస్తువులను నూటయేబదిరూపాయల కొకబ్రాహ్మణునకు విక్రయించి యాసొమ్ము మరునాఁడు రాత్రి సూర్యనారాయణ రాఁగా నతనిచేతి కిచ్చెను. ఆపని యైనతరువాత వెంకటరత్నము రామచందుర్ని బిలిచి ‘‘నాయనా! యింకొక్క పనియున్నది. గంటము నాకు నెక్కపర్యాయము పుచ్చుకొనుము. పెద్దాపురము నుండి జగన్నాధరాజుగారు వచ్చినారు. ఆయనతోఁగూడ మానేనల్లుఁడు వచ్చినాఁడు. అతని కక్కడి ముప్పది రూపాయలు పని. వాఁడొక్క మారు నాకు మోము జూపించి తిరిగి కనఁబడలేదు. ఒకయుత్తరము వ్రాసిపంపెదను. నీవు వ్రాసిపెట్టవలెను. అనఁగానే రామచందుర్ఁడు గంటమును తాటియాకును పుచ్చుకొని సిద్ధముగా నుండఁగా వెంకటరత్న మిట్లు వాక్యించెను. ‘‘నీవు నాకీవేళ కొక్కమూఁట మొగము జూపించి తిరిగి లోపలికి వెళ్ళినావు. సీతో మాట్లాడవలెనియున్నది. నీకు నీలెప్పుడో తెలియఁ జేసినపట్టున నేనుతప్పకవస్తాను. సీతోమాట్లాడికుండ నేనుండలేను.” అయుత్తరమువ్రాసి రామచందుర్ఁడు ‘‘వాలుచెయ్యండి వెంకట రత్నముగారు” అని యనుఁగఁగా ‘‘వాలెందుకు? ఈయుత్తరపు చీటి ముక్కకు వాలును పైపేరునుగూడ కావలెనా” అని చెప్పి చీటిని బుచ్చుకొనెను. ఇదిదైవ నాల్గుదినములకు నరసింహము పుట్టినదినము వచ్చెను. అతఁడు శోభకృత్సంవత్సరజ్యేష్ఠశుద్ధత్రయోదశినాఁడు జన్మించినందున నాదినము పల్లవాని సభ్యంగనము చేయించి గ్రామమున్న నలుగురు నియోగులను శరభరాజుగారు భోజనమునకుఁ బిలిచిరి. మధ్యాహ్నము నరసింహమునకు సంపెంగనూనెతోఁ గృష్ణవేణమ్మ తల దువ్వి బంగారపు కుప్పెలుగల నల్లపట్టుజడబొందితోఁ జడవేసి జడ మీఁద చిన్న చేమంతిపువ్వును, దానికి పైభాగమున నడినెత్తి మీఁద మొగలిరేకును నమర్చి, మొగమున చక్కని యుగరు చుక్కను బెట్టి

రావిరేకవేసి పచ్చని పట్టువొక్కా దొడిగి దానిమీద జంజెములవలె వరహాలపేరువేసి మెడలో హారాల వేసును, తుందిహారమును వేసి దానిమీద బంగారపు కడ్డికంటె పెట్టి కుడిచేతిమీద బంగారపు భుజ బొందుకట్టి రెండుదండలమీద వంకీలు పెట్టి, దెవులకు వజ్రపుతొడుగులు వేసి తమ్మంట్లనుంచి కుడిచేతియెదుటేర్పుకు బట్టువులుంది మనిషట్టు దగ్గఱనుంచిన బంగారపు కడ్డిమువ్వగుమలును, ముడిజొలుసులును, ధగధగ లాడుచుండ నెత్తిపట్టులాగుతొడిగి బంగారపుచిల్లలమొలతాడు లాగు మీదికిదీసి కాళ్ళకు నెండియండలును, కడియములును, కడియములును, వేలింది మెడకు నల్లచారలుగల యెఱ్ఱపట్టుపుమాలు ముడివేసి శృంగారించి కుమారుని బడికిఁ బంపును. పిల్లవాని మీద నైచిన వెండి బంగారము లతనికంటె బరువుగానున్నందున వస్తువులమోయలేకవగ ర్చుచు పుస్తకములుమోయ వీనందున చాకలివాడు వెనుక పుస్తకములఁ దెమ్మచుండును. తమలపాకులవంటి చెక్కిళ్ళును, తాంబూలము వేయ నక్కఱలేకయే దొండపండువలె నెఱ్ఱగానున్న క్రిందిపెదవియు, పూర్ణ చంద్రబింబమానమైన గుండ్రనిముఖమున కిందమునొసఁగ కాలియందియలు ఘల్లుఘల్లుమని మొఱయ దువ్వాళ్ళల కనులు కుట్టువట్లును, మిరోధుల కసూయకలుగువట్లును, బిడ్డలులేనిస్త్రీలు ముచ్చటపడువట్లును, ముద్దుల మూటగట్టుచు బాలుఁడు బడికిఁబోయెను. బడిలో నెన్నఁడును చదువ లేమికినుక పంతులవారు గాఢముగా గుట్టుపట్టి విచారపడుచున్నందున పిల్లలందఱును, ' దాహమున కినియు, నింక గొన్నినములకును నానా మఱుగులై పారిపోయిరి. నరసింహమునూడ నొకమూలకుఁబోగా నివో యొక బ్రాహ్మణుఁడు చేతిలో నొకపుటికె బెల్లపుగడ్డయు, నొకపంచదార చిలుకయు, నాలుగుచక్కిరికేళిపండ్లను బట్టుకొని నరసింహమును రమ్మను మని చేతితో సంజ్ఞచేసెను. ఎఱుకొఱకుఁబోయిన చేపవలెనే నరసింహము నూడ నాబ్రాహ్మణుని యొద్దకుఁబోయి యాటలమెట్టిన పంచఱూది

చిలుకను దినుచుండఁగా నాచారిహ్మాణుఁడతని నెత్తుకొని ముద్దాడి తన యింటికిఁ దీసికొనిపోయెను. పాపము ముదుచేత నదలలేకయేకాఁబోలును పిల్లవానిని బారిహ్మాణుఁడు నదలనేలేదు. అతనిభోఁగూడ వెళ్ళిన చాకలివాఁడు నరసింహము పుట్టినదినముగనుక శరభరాజుగారు బహు మతీయిచ్చిన నాలుగుడబ్బులతోఁ గల్లుసీళ్ళుతాఁగి బాలకుని సంగతి స్మరణకురాక యెక్కడనో దొబ్బులుండెను. పిల్లవాఁ డింతసేపటికిని యింటికిరాలేదని కృష్ణవేణమ్మ విచారించుచుండఁగా చాకలివాఁడక్కడికి వచ్చెను. నరసింహ మెక్కడనున్నవాఁడని చాకలివాని నామె యడుగఁగా వాఁడేదో కొంపమునిఁగినదనుకొని "నేనిందాక తీసికొనివచ్చి యింటివద్దనే దిగబెట్టినానండి" యని చెప్పెను. కానివాని మాటయందు నమ్మకముచాలక శరభరాజుగారితో నిసుగతి కృష్ణవేణమ్మ చెప్పెను. అనూట వినఁగానే యింటనుండఁగ కలనలపడ నారంభించిరి. నగలు శరీరమునుండ నుంచుటచేత నెవనో గొంతుఁబిసికి చంపి నగలను దీసికొని రని కృష్ణవేణమ్మ యేడ్చుచుండెను. శరభరాజుగారు కదలుటకుఁ గా ళ్ళాడక దిగులుమొగముతోనుండెను. శరభరాజుగారితల్లి కృష్ణవేణమ్మను నగలుపెట్టి పిల్లవానిని బడికిఁ బంపియుండుట దిట్టసాగెను. వెంకటరత్న మొకపల్లకిక్కును చాకలివాఁ డింకొకపల్లకిక్కును నిరుగుపారుగువారిం టిలు తెలియుపల్లకిక్కునుబోయి సంసులు, గొందులు, పాముదొడ్లు, వ్రాఁ తయింట్లు, బోడిగోడలు, తోఁటలు మొదలయిన రహస్యస్థలములన్నియు వెదకికాని యెందును బాలుఁడగుఁడలేదు. నగలు పోయినను సరే జీవముతో మన కుమారుఁడు కనఁబడినఁ జాలునని తల్లి యూరడించుటకు వచ్చిన స్త్రీలతోఁ జెప్పిచెప్పి విలపించుచుండెను. రాజగోపాలమును రామచంద్రుఁడును గూడ నమలాపురమంతయు వెదకికాని పిల్లవాఁడు కనఁబడలేదు. తుదకారాత్రి జామయినతర్వాత రామచంద్రుని కొక్క యిడిగవాఁడగుపడి నాలుగుగడియలప్రొద్దువేళ నాను తాటిచెట్టునెక్కి

కల్లుదీసికొనుచుండగా నొక నగలపిల్లవానిని, మఱియిద్దఱుమనుష్యులను తాటిపోటులోఁజూచినానని చెప్పిపోయెను. అతఁడు పోటులోపలికి రామచరణుఁడు పొక్కఁడనుబోలు నాలుగుమూలలు వెదకి తుదకొకమంచ్లకంచెదగ్గఱ నోటిలోగుడ్డలు క్రుక్కఁబడియున్నందున మాటరాక దిగంబరియైనిలిచిన యొకబాలకునిఁజూచి చీఁకటిచేత మొదట తాటిమోఁకయేమొ యనుకొని సందేహనివారణార్థము దగ్గఱకుఁబోయి చూచి పిల్లవాఁడె యని తెలిసికొని "నరసింహము" అని పిలిచెను. మాటలాడుటకు వీలులేక నతఁడు కన్నీళ్ళతో వ్రత్యుత్తరమిచ్చి యెత్తుకొమ్మని చేతులుసాచెను. రామచంద్రుఁడు నరసింహము నెత్తుకొని నోటిలో గుడ్డలు తీపివేసి నగలింతపని జేసినవిగదాయని పిల్లవానిస్థితిఁ గొంచెము కన్నీళ్లుదెచ్చుకొని దొరకినందున సంతోషించుచు నింటికిఁ దీసికొని పోయెను. పిల్లవాఁడు కొంతెఱుఁగుమునఁ నుండఁగానే యీసంగతి తెలిసి యింట సందళ్లువచ్చి పిల్లవానినెత్తుకొని ముద్దాడిరి. కృష్ణవేణమ్మయుఁ దొట్రిపాటుతోవచ్చి బాలునిఁజూచి దుఃఖము పొరిలిపొరిలి రాఁగా నెత్తుకొని కంటఁబడి సుఖముగానున్నందుకు మహా సంతోషముతో లోపలికిఁ దీసికొనిపోయి కొంచెమన్నము దిగఁదుడిచినైచి గుప్పెమిరప కాయలను లోపలనున్న వారిందఱు గొంతులు బ్రద్దలగునూగున దిగ్గునట్లు ప్రాయిలోఁబోని పిల్లవానిని జరిగినసంగతినంతయు మధ్యమధ్యి నేమ్చుచు వచ్చినస్త్రీలకు వానిని జూపుచుండెను. తిరువాతి మగవా రందఱు కాఁగడాపేయించుకొని యూతాటిత్తోటకుఁ బోయిరి కాని దొంగ వాఁడును బుద్ధిమంతుఁడుగనుకొ వారిబాలుచెన్నైన నెక్కనగనైన దిగ బెట్టకుండ నన్నిటిని దీసికొనిపోయెను గాని నరసింహము యొక్క చొక్కాను, లాగును, రుమాలును విడిచిపోయెను. ఆ తొందరిలో దొంగలు తమచేతి తొల్లరుమాలుకూడ విడిచిపోయిరి. అది రామచంద్రునికంటఁబడఁగా నది యెవరిదనిచూచి యెఱిఁగినవాఁ

జీవితోపేతమైన పేరుయొక్క పొడిచిత్రములు చా. జ. యని చదివి యాపే రెవరిదో యెఱుఁగక యందఱును త్వరితముగా నింటికి వచ్చిరి. ఆమఱునాఁడు నరకచతుర్దశియు దానితరువాతి దీపావళియున్నై యుండెను. నగలు దొరకక పిల్లవాఁడుమాత్రమే దొరకినందున శరభరాజుగారితల్లికి వివాహముగా నున్నందున సంవత్సరము పండుగ చెయ్యనవద్దని చెప్పినది కాని శరభరాజుగారును కృష్ణవేణమ్మయు పిల్లవాఁడు దొరకుటయేచాలు నని ముందటికంటె పండుగ ఘనముగాఁ జేసికొనుటకుఁ బూనిరి. వారందఱు తమకుమారుని వైదిక తీసికొనివచ్చి నందులకు రామచంద్రునకు వందనములు చేసి వేయువిధముల వానినిస్తోత్రము చేసి యతని ఋణము దీర్చుకొనలేమని చెప్పిరి. నరక చతుర్దశినాఁడు తెల్లవారుజామునకే లేచి యెంతమందికి తల లంటిన నంతపుణ్యము గనుక తన స్నేహితులను బంధువులను బిలిచి శరభరాజుగారు కొందఱికిని గోపాలము కొందఱికిని స్వయముగాఁ దలల నంటిరి. కొందఱికి మంగలవాళ్ళ చేత తల లంటింపించిరి. అభ్యంగన సమయమందు శరభరాజుగారికి పార్వతి మంగళహారతిఁ బట్టఁగా నాయన పాతికరూపాయలు పళ్ళెరములో వేసిరి. రామచంద్రుఁడును, రాజగోపాలమును బాణాసంచాగాల్చి దొడ్డివంతను వెలిగించిరి. అమరునాఁడు దీపావళి యమావాస్య యయ్యెను. అమావాస్య యింక నొకనెలకు వచ్చుననఁగా పని పాటలను మానుకొని గంధకమును సూక్ష్మకారమునుగొని బొగ్గుతెచ్చి పాళ్ళుచేసి టపాకాయలను తిక్కిన యిరుబాణసంచాయును గట్టువారును మందులను మండిగలలోఁ బోసి నూరువారును, మందు కుఱుచువారును, తాము గట్టిన వస్తువులు చక్కఁగాఁ గాలునో లేదో యని పట్టపగలు చీఁకటిగదిలోనికిఁ బోయి తిలుపులు మూసి యావస్తువుల నక్కడగాల్చి వాని సార మెఱుఁగువారును తప్పఁబాళ్లు పటుటచేసిన తుందులనుగుఱించి మగచువారును వెలకేసి యుండిరి. పట్టణమందు వర్తిగృహమున గంధకపుపావల గొట్టు

చుండెను. అమావాస్యనాఁ డుదయమునఁ గొంచెము మబ్బువేసినందున వర్తకు లందఱికి తమసొమ్ము సమ్మకొనుటకు వీలుండదని గుండెలలో తాయిపడిన ట్లుండుటయేగాక బాలుఁడందఱును సంతోషభంగమగునేమో యని మేఘునిఁదిట్టుచుండిరి. కాని కొంతసేపటికి వర్తకులపాలిటి యదృష్ట దేవతయో యనునట్లు ఫెళ్లుమని యెండకాఁగా వర్తకులు దుకాణము లను దెఱచి సరకు నమ్మ నారంభించిరి. భాగ్యవంతులు తమ బిడ్డలకు విస్తారధనము వ్యయపఱచి వస్తువులను గొనిపట్టుచుండుటఁ జూచి బీద బిడ్డలు తమ తలిదండ్రుల బాధపట్టఁగా వారు బిడ్డలకుఁ దగినయుత్సాహము తీర్పలేకపోయినందులకు విచారించుచు స్వల్పముగాఁగొనియిచ్చుచుండిరి. గొప్పయుద్యోగస్థుల యనుగ్రహము సంపాదింపవలెనని చిన్న యుద్యోగస్థులు తమపిల్లలకు లేకపోయినను బహుమతుల పేరుపెట్టి వారి యిండ్లకు పెద్దపెద్ద బాణసంచాబుట్టలను బంపుచుండిరి. అంతికంటె మహాభిమానముగల పౌరుషవంతులు తమరు సేవించుచున్న ప్రత్యక్ష దేవతలగు వేశ్యాకాంత లేమనుకొందురో యనియు మంచివస్తువులఁ బంపని యెడల మఱునాఁడు వారిమొగి మొట్లుచూతు మనియుఁ దలంచి పదిమందిలో నగుబాటు రాకుండ నెరువు నిలువఁ బెట్టుకొనుటకు ధనము లేకున్నను ఋణము జేసియో, యింటనున్న వస్తువులను దెగనమ్మియో బాణసంచకొని యొకి రిసికినికంటె నొకరిసికుఁ డెక్కువఁగా నుండవలె నని వర్తకులదగ్గఱ బదులు పుచ్చుకొని పెద్దపెద్దబుట్టలను వారియిండ్ల కంపిరి. తాఁటిచిదుగులను సంపాదించి కాల్చి భాముచేసి గుడ్డలువేసి తాఁటికమ్మచీరి యందులో నీగుడ్డి పెట్టి పొట్లములుగాఁ జుట్టి గట్టి పైని పేడపూసి బాలు రెండఁబెట్టుకొను చుండిరి. వృద్ధు లగువారు తాఁటి యాకుల యీనెలఁదీసి చిత్రముగా కత్తిరించి యడ్డముగా నొకయాకును నిలువుగా నొక యాకునువేసి గుమ్మిడిపండులఁగట్టి వేల్లాడఁదీయుచుండిరి. పురుషు లందఱు తమతమ గుమ్మముల ముందఱ నరటిచెట్లు తెగఁ

గొట్టించియు బొప్పాయిచెట్లు నతికించి పాతించి వానికి వెదురుకఱ్ఱలకు
లను దిగఁగొట్టించి వానిమీఁదఁ బరిమిదలను రాసిమట్టి గురుజులను
బెట్టించి యంతితోఁ దృప్తిఁబొందక రెండవవీథియరుగులకిరుగడలను
బాతించి వాని కఱ్ఱలుగ వెదురుకఱ్ఱలను నాల్గుగ్రే దంతెస్తులుగఁ గట్టించి
వానిమీఁదఁ గుమ్మడివాండ్రు దెచ్చియిచ్చిన క్రొత్తపరిమిదలను బెట్టించు
చుండిరి. అప్పుడు సాయంకాలముకాఁగా నారాతిరి పెట్టఁబడు దీపముల
కాంతి ముందు తనకాంతి వెలవెలఁబోవునను సిగ్గుచేతనో యన సూర్యుఁ
డపరసముద్రమునఁ బ్రవేశించెను. స్త్రీలందఱును మడిగట్టుకొని దీపములు
పెట్టిరి. ఆకాశమండలము నున్న నక్షత్రమువెల్ల భూమండలమునఁ బ్రతి
ఫలించుచున్నట్లుదీపములు కోట్లకొలఁది వీథుల కిరుప్రక్కలను వెలయుచుఁ
దమ మధ్యను సువర్ణభూషణాలతోనున్న స్త్రీల యనయనములకుఁ బూర్ణ
మైన లావణ్యము గిలిగించుచు పట్టపగటియందునలె సమస్తవస్తువులను
గాన్పించుచు రాగసు మిగిలియుండెను. మహాధాన్యశ్రేష్ఠి వర్తకులు
తమకొట్ల నలంకరించి పల్లెగములయందు వెండిబంగారు నాణెములనుంచి
ధనపూజఁ జేయుచుండ బ్రాహ్మణోత్తములు పూజఁజేయించి సంభా
వనల గ్రహించి బొజ్జల నాడించుకొనుచు నిండ్లకుఁ బోవుచుండిరి. ఈ
దీపకాసమూహమునకు వెఱచి యంధకారమంతయు వానివెనుక శరణా
స్థము దాఁగియున్న దన్నట్లు కనిపడ దీపములవెనుక నుండెను. ఎక్కడఁ
జూచిన దీపములవెలుతురు నెక్కడఁ జూచిన రంగురంగుల మహా
తాబులకాంతియు నెవ్వేటఁగాంచిన నానందమును నేచాయఁగనుగొన్న
మహోత్సవమును గ్రామమున నిండి యుండెను. బాలకులు కాల్చుట
కసమర్థులగునటచేసగ్గి బాణముల వెదురుకఱ్ఱలకుఁ గట్టించి కాల్పించు
తెమ్మెరలును, చమత్కారముగాఁగాల్చుచున్న బిడ్డలనుజూచి సంతోషించు
తల్లులును, వస్తువు లయిపోయిన వని రోదనము చేయు బాలకులును,
భార్యల యొద్దను, తమ రుంచిన వేశ్యాకాంతల యొద్దను తమచమత్కార

మంతయుఁ జూపఁదలఁచి చిత్రవిచిత్రముగా నగ్ని బాణములఁగాల్చి వారి మెప్పు నొందుచున్న మహారిసికులును, మార్గమునఁ బోవుచున్న జనుల కాళ్ళనమమ తూటాలును సిసింద్రీలనువేసి వారు తత్తరపడి పరుగెత్తు చుండఁ జూచి యానందించు కొంకువాఁడును, సంభావనలకుఁ బోయి వచ్చుచు దూరమం దెక్కడనో కాలుచున్న యగ్ని బాణములఁ జూచి, తమయొద్దకు వచ్చుచున్నవని పరుగెత్తుపిరికిబ్రాహ్మణులును. చిన్న బట్టలఁ గట్టుకొని దుప్పటులఁగప్పుకొని వినోదముఁ జూడవచ్చిన శృంగారి పురుషులును నడివీధులయందు ధూర్తులగ్ని బాణములఁ గాల్చుచుండఁ జేతఁ దమ గృహములు పరిశోధించి రామవీరితి యగునని భయపడి కేకలువేయు నాతఁజనంబును, జనుల కుపకారము చేయఁదలంచి చేతులయందు ననగితి మించుకొని శరీరములఁ గాల్చుకొనువారి కిచ్చునట్టి పుణ్యజనులును, గ్రామమం దంతటను, పిక్కటిల్లియుండిరి. ఊరున కుత్తరపుదిక్కునఁనున్న మందబయలులోనికిఁ బోయి, మహావీరులందఱు నొకరిదేహములనొకరు తగులఁబెట్టుకొనుటకు రెండుకట్టలయిరి. మెడనుగట్టుకొన్న సంచిలోనుండి తూటాలనుదీసి కట్టిపోవిను దెగఁద్రోసి, జానకిత్రాటనున్న నిప్పుతో నంటించి రెండుచేతులను రెంటి నుంచుకొని నోటనొకటి పెట్టుకొని చిత్ర విచిత్రముగాఁదిప్పుచుఁ గూర్చుండియు, నంగియు, చేతనైన కసరతులఁ జేయుచు వానిని గొందఱు కాల్చుచుండిరి. తోలుచేతులు దొడుగుకొని లాగులను గట్టుకొని, తలలకు టోపీలఁ దాల్చి, తమకెన్నఁడపకారము చేయక యాదినమునమాత్రి మెదుటికిఁబోనిచ్చిన జనులమీఁద వెలగ కాయలు, గారకాయలు, తూటాలును, విసరివారిదేహములనుగాల్చుచు, వారు తమమీఁదవైచిన వానిని మరల నంది పుచ్చుకొను యుపయోగించుచు, మధ్యమధ్య నంటుకొన్న నంచులను తెగఁగొట్టి పారవైచుచు, దేహములను గాల్చుకొన్న తమమిత్రుల నిండ్లకుఁ బంపుచుఁ దమదగ్గఱ మరుమువిసిన వెలుక స్నేహితులవద్ద పుచ్చుకొనుచు, చూచువారికిందనున్న

పొట్టిక్కలులతో నెదుటివారు పరిహాసించిన వాని నాఁపు చేసికొనుచుఁ, మీఁదికి బాణము వచ్చునపుఁ బరుగెత్తుచుఁ గోయటకు వ్యవస్థచాలక తూఁటాలను నోటిలోఁ గీఱుచు, చూచుటకువచ్చిన జనసమూహమును బరుగెత్తించుచుఁ గొండఱు వినోదసముద్రిమగ్నులఁగుఁ. ఆసమయమునం దాభూమికేనలమహోత్సాహోత్రిమయమై నిష్పలఁగ్రక్కు మనుష్యులతోఁ గూడి యాగ్నేయాది మహాస్త్రసమేతమగు రామరావణ మహాభారత యుద్ధభూములవలెఁ దేజోవంతమై యతిభయంకరమై ప్రజ్వరిల్లుచుండెను. అప్పుడు రామచంద్రుఁడును, వెంకటరత్నమును, రాజగోపాలమును, చూచుటకువచ్చి దూరముగా నిలుచుండిరిగాని యొకగారకాయ మహా వేగముతోఁ రాజగోపాలముమీఁదికివచ్చెను. అదిచూచి రామచంద్రుఁడు తనప్రాణమునకు వెఱవక నేహితునిమీఁదికి వచ్చుచున్న యాకాయ కెదురుగాఁ బోయి చేతికఱ్ఱతో దానిని గొట్టెను. అది వెంటనే పగుల రామచంద్రుఁడు శరీరమునిండ యగ్నిహోత్రిపునుద్దులు పడెను. వెంటనే బట్ట యంటుకొన్నందున రామచంద్రుఁడు పరుగెత్తఁగా గాలితగిలి మఱి కొంచె మంటుకొనెను. అప్పుడు రాజగోపాలమతనినాఁపి చేతితో నలిపి వైచెనుగాని శరీరమం దక్కడక్కడ కాలెను. వెంకటరత్నము మంచి యుద్దేశము చేతనే త్వరిగా బాధ నివారణ కావలెనని కొంచెము నీళ్లు మీఁదఁబోసెను. అంతట బాధిపోవుటకుబదులుగా గాలినచోట వెంటనే బొక్కలెక్కి బాధిద్విగుణ మయ్యెను గఱువాత వారిండఱు నింటికిఁ బోగా శరభరాజుగారు నవనీతమును దెప్పించి శరీరమంతటఁ గాలినచోట్ల పట్టించి వారి నాఘోరసమయమునందు నిర్భయముగా పీఢులయందుఁ ద్రిప్పిన పశుచితనపు గర్వమును నిందించుచుఁ దనకుమారుని రక్షించిన రామచంద్రుని ధైర్యసాహసాదుల కాశ్చర్యపడెను. రామచంద్రుని శరీరమున బాధ నెలనాఁటికిఁ గుదిరెను.

ఇది పూర్తి

ఆ ఉ వ ప రి క ర ణ ము.

పార్వతీ వివాహవిషయమై శరభరాజుగారు బెంగపెట్టుకొనిరి. పిల్లకు వాడాపు పదిసంవత్సరములు వచ్చినవి. తగిన సంబంధమొక్కడును దొరకక పోవుటయేగాక, యింట నొకరి యభిప్రాయముతో నొకరి యభిప్రాయ మేకీభవించుట లేదు. భాగ్యవంతులగు సిపాయిలందరు తమ కుమారులు, కుమార్తెలై, విద్యాపరిశ్రమలై యేవిషయము నందును పార్వతితో బోలకున్నను సంపన్నులకూ పాయలు, నెయ్యమ్మాట పదాస్లకట్టనువిచ్చినవారైనా, శరభరాజుగారు పిల్లను జేపికొనమని చెప్పుచుండిరి. సన్నింపరిదాయమునఁబుట్టి పరిస్థితిము కొంచెము పరిసపు స్థితిలోనున్న వికోగులు, శరభరాజుగారితో వియ్య మందవలెనుకొన్నను తమస్థితికిని వారిస్థితికిని గల తారతమ్యమును బట్టి తమకు వారు పిల్ల నియ్యరని యనుగుటకు సందేహించి యూరకుండిరి. శరభరాజుగారి తల్లి 'పిల్లకట్టుతప్పిపోవుచున్నది. మన మందఱము గింగాపరివేశము జేయ వలసివచ్చును. త్వరిగా ముడిపెట్టు' మని తొందరచేయుచుఁ, గట్న మొ తయిచ్చిననుసరి కొంచ మన్నవస్త్రములకు లోపములేనివారి కియ్యవలెనని చెప్పుచుండెను. రాజగోపాలము రామచంద్రునికి తెలియజెల్లి నిశ్చించివలెనని తల్లివాక్యములతో నప్పుడప్పు డామాట మాచాయగా జెప్పుచువచ్చెను. శరభరాజుగారు విశ్వనాథశాస్త్రులవారితో, కుమార్తె వివాహవిషయమై పరిసంగించినపుడు శాస్త్రులవారును, రామచంద్రుని గుణములన్నింటిని తమమనస్సులోనుంచుకొనియన్యాపదేశముగ "భాగ్యవంతులను బ్రతిమిలాడుటకంటె బీదవాని కిచ్చుట మంచిద" యని చెప్పుమనిచ్చిరి. శరభరాజుగారును పిల్లను, ధనమునుఁగూడ గ్రహించి తగినవిల్లి సకలహంగులఁ బెట్టుపుట్ట భాగ్యవంతులను రాయబారులతో

వేగుట కష్టమని యెంచి కుమారికా యొక్కతే గనుక, తమకు లోకువనైనవాని కెవ్వరికైన నిచ్చి పెండ్లిచేసి యల్లు నిల్లరిక ముంచఁ దలఁచుకొనుభాగ్యముకప్ప, తక్కినశుభలక్షణములన్నియు రామచంద్రునియం దుండుటచేత నతనికిఁ భార్యాతి నీయఁదలంచి యావార్త తల్లి కి ఱుంగఁజేయఁగా నామె పరితిదినముకు కలహమాడుచుఁ గొడుకును గోసి పెట్టుచు, రామచందుని దిట్టుచు, తన వార్ధక్యలక్షణములన్నియుఁ జూపుచుండెను. నెంకటరత్నము వివాహ మెట్లయిన కానీయకుండవలె ననిమనసులో సంకల్పించుకొని సహజముగ నీనియం దయిష్టముగల శరభరాజుగారితల్లిచెవిలో విషపుమాటలఁ జెప్పి యామె కసహ్యమొ క్కనచేయసాగెను. చుట్టుపక్కలనున్న యమ్మలక్కలందఱు, పార్వతి కనఁబడునపుడెల్ల ‘‘ఓహోహో! రామచంద్రునిగారిభార్యకాఁబోలు! మాచిరాజువారికోడలా?’’ యని పరిహాసముచేయ నారంభించిరి. వారలట్ల నుకొనుట మొదలదివఱకు రామచందునితో స్వేచ్ఛగా మాటాడుచున్న పార్వతి కిక్కడనుండియో మిక్కిలిసిగ్గునచ్చి మాటలాడుటమానెను. మాటలుపోగానే మూపుబుగూడ తప్పెను. తనస్నేహితులెవరైనఁ దన్నాలాగు నవ్వినప్పుడు వారితోఁ గలహమాడుచు, పెద్దలన్నపుడు సిగ్గుపడలవంచుకొనుచు, తల్లిదండ్రుల దగ్గఱనెవరైన హాస్యమాడినపుడు వారిచాటునకుఁబోవుచుఁ భార్యాతి లజ్జావిహ్వలఁ గనుపఱుచుచుండెను. అదిగాక తోడివలో రామచందునిఁజూచి తారసిలినపుడు తలుపుచాటునకై నను, గోడమూలకునైనను నొదుఁగుచువచ్చెను. రామచంద్రుఁడు తన స్నేహితులు తన్ను పార్వతిమగఁడనుటచేత కొంచెము సిగ్గుగల వస్తువైన భార్వతినుఁగవలసివచ్చినపుడు ముభావముగ నుండుచువచ్చెను. ఆమెయు గోడచాటుననుండి ముసిముసినవ్వులు నవ్వుచు ముభావముగనే ప్రత్యుత్తరము జెప్పుచువచ్చెను. అది యట్లుండ శరభరాజుగారికి నాఁడు మధ్యాహ్నము నిద్రలేచి గదిలోమంచముమీఁదఁగూర్చుండఁగా

కృష్ణవేణమ్మ తలుపునకుఁ జేరగిలఁబడి నిలుచుండెను. వెంకటరత్నము గూడ నక్కడ నొకబల్లమీఁదఁ గూర్చుండెను. వారిట్లుమాటాడిరి.

శర—ఏమిరా వెంకటరత్నము! జ్యేష్ఠసూసమునందు తప్పకుండా పార్వతికి వివాహము జేయవలెను. రామచంద్రున కియ్యఁడము నీ కిష్టమేనా?

వెంక—నాయిష్టము చెల్లఁగలదా! అదిగో మావదిని యున్నది గదా. ఆమె నడుగుండి.

కృష్ణ—నామాట పాటికిరాదు. మీయన్నగారు మీరు నాలోచించండి మీకిష్టమైన సంబంధమే నాకిష్టమైన సంబంధము.

శర—అయ్యో! మనమంతాకూడా కూడఁబలుకుకొనెనద్దురా. వాఁడు సద్గుణములు గలవాఁడు, బుద్ధిమంతుఁడులాగే కనుపడుతాఁడు.

వెంక—అగఁబడుటమాత్రమే. నామనమున కతని కిన్నడము మంచిదికాదని శోధమున్నది. ఏమిటండీ? కూడు గుడ్డలేక యిల్లు వాకిలి లేక పొట్టకూటికిఁ జేరిన నిర్భాగ్యునకు మాశిక్యమువంటి పిల్లను గట్టి పెడుతామంటారు? ఎనరైన నన్నారఁటయ్యా? యావజ్జీవ మాపిల్ల మన జీవమున కుసూరుమనిపోదూ?

శర—అదృష్టమున్నపట్టున వాఁడే బాగుపడుతాఁడు. లక్ష రూపాయల్ యాస్తియున్న వాఁడికిచ్చినా, యదృష్టముచాలకపోతే ముష్టి చెంబు చేతికి నస్తుంది. [నటయ్యా!

వెంక—అలాగని ముష్టిముండా కొమరునకుఁ గట్టిపెట్టవచ్చు

కృష్ణ—ఎలా గాలోచనచేసినా నచే పిల్లయరిపేదది. కష్టమున కోర్వలేము. పనిపాటులు చేయనక్కఱలేకుండాయుండే యిల్లుచూచి యివ్వండి.

ఇంతలో రాజప్రోష్టళ్ళనువచ్చి "బాబయ్యా! నాగరాజుమామ గారువచ్చినారు" అనిచెప్పెను. లోపలినే శరభరాజుగారు కృష్ణవేణమ్మను

లోపలికి వెళ్లుమని తానెదురుగాఁబోయి, మూలనున్న తివాసి వెం
కట్టరత్నముచేత చావడిలో వేయించి నాగరాజుగారినిజూచి "బావగా
రు! దయచేయండి" అని తివాసిమీఁదఁ గూర్చుండఁబెట్టెను. వారి కీ
కింది సంభాషణ జరిగెను. [నున్నారా

శర—బావగారు! అక్కయ్యా పిల్లలూ సంతోషముగా

నాగ—మీవదయవల్ల బాగానున్నారు. మీరు శరీరములో సుఖ
ముగా నున్నదా?

శర—సుఖముగానేయున్నది. మీరేపనిమీఁద దయచేసినారు?

నాగ—పనియేమున్నది. మీలోపల కార్యమీయేఁడు చేయ
వలెనుగదా. మీకు మాకు సూఁడుతరములనుండి సంబంధములువిడిపో
కుండా కలిసి వచ్చుచున్నవి. మాకంటె మీకత్యావశ్యాలు వేఱేలేవు.
మీయిష్టమువచ్చిన యంత వరదక్షిణ యిచ్చి మీపిల్లను మాపిల్లవాని
కివ్వండి.

వెంక—కైమ్ము. వీఁపిల్లవానిని నేను జూచినాను. మరపార్వతి
కంటె నాలుగేండ్లు పెద్దకాని పిల్లవాఁడు కొంచెము పొట్టికుట్టవాఁడు
తెలివిగలవాఁడు.

శర—ఏమిచదువుకొనుచున్నాఁడు. ఆంధ్రమా? సీర్వాణమా?

నాగ—చదువనకేమి నాలుగయిదేండ్లయినది రఘువంశమా
రంభించినాఁడు. కాని మధ్యమధ్య సభ్యంతరములునచ్చి మానుట చేత
విస్తారము జదువలేదు. అయినా వాని యీడుకుఁ దగినచదువున్నది.

శర—ఈయేఁడు వివాహముచేయుట తప్పదు. ఒకనెలలోపుగా
మీకు వర్తమానము నంపుతాను.

నాగ—మీయమ్మగారు లెక్కడ నున్నారు?

వెంక—"ఆమె పరున్నది. నేనువెళ్ళి లేపుతానుండండి" అని
వెళ్ళి వెంకటరత్నమున్నపూర్ణమ్మను లేపి నాగరాజుగారు వచ్చినార

చెప్పగానే యామె లేచి యొక గదిలోనికివెళ్ళి రెండురెక్కతలుపులలో నొకతలుపుదీసి రెండవతలుపుచాటునఁ గూర్చుండెను. అంతలో నాగ రాజువచ్చి గదియవతల గోడదగ్గఱఁ గూర్చుండెను. తోడనే యన్న పూర్ణమ్మ యెలుఁగెత్తి ‘‘అయ్యో! కూఁతురా! ఎంతపనిచేస్తివే యమ్మా నాకడుపులో చిచ్చు పెట్టిపోతివేయమ్మా” అని రోదన మారంభించెను.

నాగ—అత్తా! ఊరుకో. ఇది యొకనాఁటితో పోయేదికాదు. నీవున్నన్నాళ్ళు నీలాగున నుండేదే. పెద్దదానవై నందుకు వాళ్ళచేతి మీఁదుగా నీముప్పదాఁటలేదు.

అన్న నాగరాజుతండ్రి ! చెట్టంతబిడ్డను దిగమ్రింగి సిగ్గులేక తిరుగుచున్నాను.

నాగ—నీవు కడుపగలకు. ఆపిల్లలను బెట్టుకొని కాలక్షేపము చేయవలయునుగాని దుఃఖపడితే కార్యమే మున్నది? చచ్చినవాళ్లు లేచి రారుగదా?

అని నాగరాజుచెప్పగా విని దుఃఖమును జాలించి గద్గదస్వరముతో నన్నపూర్ణమ్మ—నాయనా! కుఱ్ఱవాఁడికిఁ బెండ్లయినదీ? నాకే సంగతీ తెలియడములేదు.

నాగ—కాలేదు. శరభరాజుగారితోఁ జెప్పి మీపార్వతిని మాపిల్లవానికి యిప్పించు. కలిసిన సంబంధము విడఁగొట్టఁగూడదు.

అన్న—శరభరాజూ పెళ్ళామూ యున్నారు. వాళ్ళయిష్టమేగాని నాపెత్తనమే మున్నది? సగముచచ్చి నేనున్నాను. మునుపటి యన్న పూర్ణమ్మను గాను. నామాట వింటారా నాయనా? లోపములేకుండా చెప్పుతాను.

నాగ—సరే యోగమున్నపట్టున కాకమానదు. నేను వెళ్ళుతాను. అనిచెప్పి శరభరాజుగారియొద్ద సెలవుపుచ్చుకొని వెళ్లిపోయెను. అన్నపూర్ణమ్మరోదించినకారణమిది. అప్పటికి రమారమి పదునొకండు

సంవత్సరములక్రిందట నన్నపూర్ణమ్మకూఁతురు పార్వతి చనిపోయినది. అప్పటినుండి నాగరాజెన్నఁడు నామెను జూచి పరామర్శ చేయలేదు. కూఁతురుపోయినతరువాత నాగరాజామెనుజూచుటకై ప్రథమముగావున తనకూఁతు రాదినమునసే చచ్చినట్లు రానిదుఃఖమును దెచ్చుకొని యొక విధముగా నన్నపూర్ణమ్మ సంపదాయమును నిలిపెను. తరువాత జాము పొద్దుండగాఁ జుట్టుపక్కలనున్న స్త్రీలందఱు శరభరాజుగారి యింటి కెప్పటిసలెనే వచ్చుచుండిరి. అన్నపూర్ణమ్మ తులసికోట దగ్గఱ తాటియాకులవత్తులపెట్టె ముందుంచుకొని వత్తులఁ జేసికొనుచుండెను. కృష్ణవేణమ్మ మొక్కలపీటమీఁదఁ గూర్చుండి నరసింహమునకు జడ వేయుచుండెను. అప్పుడు రంగమ్మనచ్చి యిట్లనెను.

రంగ—అన్నపూర్ణమ్మక్తా! నీమనుమరాలికిఁ బెండ్లివారు వచ్చి నారఁట. చెప్పనే చెప్పవయితివి?

అన్న—ఏమిగమనుదానవే యమ్మా? ఇంకా వచ్చికూర్చోనైనా లేము. ఇంతలోనే యెప్పుడు చెప్పను? [యేమిటి.

రంగ—అయినా మనుమరాలిపెండ్లిముందర నీకుకనఁబడతామా

అన్న—మఱే, పెండ్లియంతా నామొగము మీఁదనే నడుస్తుంది. మధ్యనాకుగర్వ మెందుకు? ఆవ్రా దూడా యుండఁగా గుంజార్చిన దఁట.

రంగ—ఆలాగినకక్తా. పెద్దదానవు. ఈచలవంతా నీది. నీతరు వాతనే యెవరైనా. అయితే యేమినగలు పెడుతా మన్నారు?

అన్న—నాకుతెలియదు. ఆసంబంధము వీరికి సరిపడదమ్మా. మాయింట నున్న రామచందుగిన కిస్తారఁట. ఈలాటిసంబంధము దొరకదని కోరితెచ్చినారు.

ఇంతలో మంగమ్మ వచ్చెను.

రంగ—మంగమ్మా! విన్నావఁటమ్మా, వీళ్ళ పార్వతిని రామచందుగిఁ డన్నపిల్లవాఁడి కిస్తారఁట.

మంగ—(బుగ్గను చేయి పెట్టుకొని) ఆయెట్టాపిల్లవానికా? ముష్టి సంబంధ మదేమిసంబంధమమ్మా. కొంచె మైనయింటివానికి పిల్లనిత్తు మవలెనుగాని వీని కేమిట్టి? పిల్లయేమిట్టి?

అప్పను పాపమ్మ వచ్చి కూర్చుండి యిట్లుమాటాడ నారంభించెను.

పాప—కృష్ణవేణమ్మా! నీకూఁతురిని రామచంద్రుని కివ్వడము నిజమేనా?

కృష్ణ—నాకేమి తెలుసునమ్మ! మాయత్తగారున్నారు. తల్లిదండ్రులకూ యోజించి యెవరి కిచ్చుకుంటారో. నా కెందుకమ్మా! నామాట వినేవా రెవరు!

అన్న—పైకి నాపెత్తనము. మగఁడూ, పెళ్ళాము, కూడఁబలుకుకొని చేస్తారమ్మా. నామాట లక్ష్యమెవరికి? నేనింత పిడచదానినే.

రంగ—నీకేమి యదృష్టవంతురాలవు. మనుమలు, మనుమరాండ్రు నీకేమమ్మా.

ఇంతలో శరభరాజుగారు వచ్చి 'అమ్మా' యని పిలువఁగానే తల్లి వెళ్లిపోయెను. అప్పను కుడిపైటను వేసికొని జానికమ్మ వచ్చికృష్ణవేణమ్మా! నీకూఁతురికి పెండ్లిచేస్తారిష. మీవారిబొట్టు కళ్ళుగుతుంది.

కృష్ణ—నాబ్రతుకేలా గున్నదో విహాహ మాలాగున్నది.

రంగ—ఓవిడా కృష్ణవేణమ్మ! మీయింటి కెవరమ్మా వచ్చినారు. అప్పు డేచ్చినవా రెవరు.

కృష్ణ—మాయింటికిబంధువులు వచ్చినారు. మాయత్తగారికూఁతురు పోయినతరువా తామెను పరామరిక చేయలేదు. అందుచేత నావిడ దుఃఖపడినది. జానకమ్మా యేవైనా పాటలు పాడుమా. నీకంఠము బాగా పన్నముగా నుంటుంది.

రంగ—లంకాయాగము పాడవో,

మంగ—గోవిందనామములు పాడవమ్మా. నీకు బాగావచ్చును.

పాప—సీతసమర్త పాడనమ్మా. కొంతసేపదిపాడి తరువాత దశునియజ్ఞము పాడవచ్చును.

జాన—మీరు పసుచువాళ్ళు పసుచుపాటలు పాడమంటారు. కృష్ణారామాయని రెండుముక్క లనుకోనివ్వరుగదా. తిరుగోపాయము చూచుకొనవద్దటమ్మా? గోవిందనామములు పాడుతాను. మొన్నపాడి వదలిపెట్టిన దగ్గిఱ నుంచి పాడుతాను.

"ఉడుగుడై శతుఘ్నుడు గోవిందారామ
కండ్లెట్టుజేస్తేను గోవిందా
కండ్లు తెఱవని పసిబాల గోవిందారామ
శుతకీర్తి కనుగులునేమో గోవిందా

అంతట పాటలు వినకుండానే పాపమ్మ యిట్లు మాటాడ నారంభించెను.

పాప—మంగమ్మా! నీకూతురికి నెలతప్పినదటట. నిజమేనటోయ్?

మంగ—అప్పుడే యేలాగు తెలిసినదమ్మా. ఎంతదాచవలె ననన్నా దాగదు. మాకర్మము. నీకు వీరమ్మ చెప్పినదాయేమి పెద్దదిగదా యని వీరమ్మతోడ జెప్పినాను.

రంగ—వింటే నేమమ్మ. ఇంతలో తప్పాది విని సంతోషించే వాళ్ళనుగాని విచారించము. పోసే నాకెందుకమ్మా? జానకమ్మా! పాట పాడవమ్మా. ఈగొడవ లెప్పుడూ యిలాగుండేవే.

పాప—నీకు మనుమరాలు పుట్టినపుడుమున నాకొకటిక్కిప్పించవమ్మా. కలిసినవాళ్ళము.

మంగ—నీకొమకు పాతికయేండ్లవాడు. ఏలాగున నివ్వగలమమ్మా?

పాప—అదొకపెద్దటమ్మా? నామగనికి నాకు ముప్పదియేండ్లు

హెచ్చుతగ్గు. నేనాఱునెలల పిల్లనై యుండఁగా మాతల్లినన్ను జేతిలోఁ బెట్టుకొని పెండ్లి చేసినది.

మంగ—మాపిల్లను మేమియ్యము. మీకున్న భాగ్యములకుఁ దోడు పిల్లకూడానా?

పాప—(కోపముతో) నీపిల్లయెంత నీవెంత. ముష్టిపిల్ల యెవరికి కావలెను. నీభాగ్యము నీది నాభాగ్యము నాది. నాకొమకు పెండ్లిగాక పోతే బ్రహ్మచారి యయి యుంటాఁడు.

మంగ—బ్రహ్మచారికాకపోతే సన్యాసి మిప్పించుకో నాకేమి?

పాప—అట్టిమాటలు రానీకు. కావలిస్తే నీకొమకుకు సన్యాసి మిప్పించుకో (కృష్ణవేణమ్మవైపు దిరిగి) చూచినారమ్మా. నే నన్నమాటలలో తప్పేమున్నది. లోపముంటే నానోటిలో గడ్డిపెట్టండి.

మంగ—కృష్ణవేణమ్మగారు! దీనికి వచ్చినయేం మ్లైనరికి వచ్చిన వమ్మా? ఆవిడన్న మాటలు విన్నారా?

కృష్ణ—అలులేదు చూలులేదు. కొమకు పేరుసోమలింగమన్నట్లు మొదలు పిల్లపుట్టనైనా లేదు. దెబ్బలాట లెందుకూ ఊరుకోండమ్మా. అవతలచావిడిలో మావారున్నారు. ఆనక నాగొంతుకు పిసికి చంపుతారు.

రంగ—నేవెళ్ళిపోతానమ్మ సాయంకాలమైనది. సందెగుమ్మము లూమ్చుకోవలెను.

ఇట్లు మూర్ఖురాండ్రిగు స్త్రీలు వృథాపరిసంగములతోడను, వ్యర్థకలహములతోడను, నసంబద్ధపరిలాపములతోడను కాలము గడపు యుండ్లకుఁబోయిరి. అన్నపూర్ణమ్మకు రామచంద్రవిజయందు కోపము నిష్కారణముగానే వచ్చినది. రామచంద్రవిజయం దేమియు లోపము లేకున్నను, వెంకటరత్నముతోడి సహవాసముచేతనలనికిఁ గొన్నికొత్తి కష్టములుగూడ వచ్చెను. ఒకనాఁడు జాముపొద్దెక్కినతరువాత, శరభ

గాజుగారుచావడిలోఁ గూర్చున్నప్పుడు బ్రాహ్మణుఁ డొకఁడువిరిగిన కంచెను జేతఁబట్టుకొని, తాయి నూడఁదీసిన యొకయుంగరమును బుచ్చుకొని యతిత్వరితముగా వచ్చి శరభరాజుగారి యెదుట నిలిచి యీపకారముఁగాఁ జెప్పనారంభించెను.

బ్రాహ్మ—అయ్యా! శరభరాజుగారు! చూచినారా, మీయింట నున్నపిల్లవాఁడు చేసినపని.

శర—ఎవరు? మారామచందుర్రెడ్డా ఏమిపనిఁ జేసినాఁడు?

బ్రాహ్మ—రెండునెలలకిందట నాకొక కంచెను, తాయిచెక్కిన యుంగరమును దెచ్చి యమ్మినాఁడు. ఆపిల్లవాఁడు మీయింటిదగ్గఅనున్న వాఁడేకదాయని నేను సందేహింపక యావస్తువులను కొన్నాను. అది కరిగించగా యిత్తడివస్తువై పోయినది. ఇత్తడికంచు నాకమ్మినాఁడు. ఇదివజ్రమని యుంగరములో తాయిచూపించినాఁడు. ఇదేదోగాజురాయి. నాకొంప తెర్విన్నాఁడు. వ్యాయనారము చేసిచేసి యాచించిన సొమ్ముపెట్టి యీనగలు కొనుక్కొన్నాను.

ఈమాటలు వినఁగానే శరభరాజుగారాశ్చర్యపడి, రాజగోపాలమును బిలిచి యతని కేమయిన నీసంగతి తెలియునేమోయని యడిగెను. కాని యతఁడును మహాశ్చర్యమగ్నుఁడై తానెఱుఁగనని చెప్పఁగా రామచందుర్రిని బిలువుమని యాతనికి శరభరాజుగా రాజ్ఞనిచ్చిరి. రామచందుర్రిఁడును స్వచ్ఛమైన మనస్సుతోను, భయముతోఁ వెలవెలబాఱు మొగముతోను వచ్చి శరభరాజుగారియెదుటఁ గూర్చుండెను. అతనిఁ జూడఁగానే బ్రాహ్మణుఁడు గుండెబాదుకొని "ఎంతవాఁడవురా నాయనా! నాకొంపతెర్విన్నావురా" యని యఱచెను. శరభరాజుగా [illegible] జేతఁబట్టుకొని యతనిమీఁదవచ్చిన [illegible] మాటలాడ నారంభించెను.

శర—రామచందుర్రిఁడూ! ఈవిషయములో [illegible]

వస్తువులను నీవీబ్రాహ్మణున కమ్మినావా లేదా?

రామ—ఈవస్తువులను నేనీబ్రాహ్మణునకు విక్రయించినాను.

బ్రాహ్మ—చిత్తగించండి. నే నబద్ధమాడలేదు. అయ్యో! అయ్యో! చంపినావురా.

రామ—వెంకటరత్నముగారిని బిలిపించండి. రాజగోపాలము! వెంకటరత్నముగారిని దీసికొనిరావయ్యా.

అనిరామచంద్రుడు చెప్పగా రాజగోపాలము వెంకటరత్నమును దీసికొనివచ్చెను.

రామ—అయ్యా! నేను దీనిరహస్యమంతయు మీకుం దెలియఁ జెప్పెదను వినండి. రెండునెలలకిందట నొకనాటిరాత్రి నేను దీపమునెలుఁగునఁగూర్చుండి చదువుకొనుచుండఁగా, వెంకటరత్నముగారు నన్ను బిలిచి సూర్యనారాయణగారి చేతిలోనుండి యీనవస్తువులను బుచ్చుకొని నన్ను మ్మిపెట్టుమన్నారు—

వెంక—ఛీ! నోరుముయ్యి. నామీఁద—

శర—(నూటకిష్టమునిచ్చి) అతఁడు చెప్పదలఁచుకొన్నదంతా చెప్పనియ్యి. అసూర్యనారాయణ యెవరు. అతని దేగ్రామము? వాఁ యింటిపేరెవరు?

రామ—అయననియిటిపేరు నేనెఱుఁగను. అయన కోటపల్లి వాఁడుపురస్తుఁడనియు, మిక్కిలిగొప్పవానియు నాతో వెంకటరత్నము చెప్పె నాచేత నీవస్తువుల నమ్మించిరి.

శర—వెంకటరత్నము! నీవేమెఱుఁగుదువు?

వెంక—అన్నయ్యా! వస్తువులను కొన్నవాఁడు దగ్గఱనున్నాఁడు గదా! నే నమ్మినానో బేముచేసినానో అందులో నాకార్య మున్న దేమో కనుక్కోండి. నేనిందులో నాపరిమాణముగా నేపాపము నెఱుఁగను. అసూర్యనారాయణ యెవరో యిప్పుడు వింటిని.

రామ—నాపరిమాణముగా నేనింతకంటె నేమియు నెఱుగను. ఆవస్తువులు నావికావు. నన్నుమించి త్తమువచ్చినట్లు శిక్షచేయవచ్చును. కాని న్యాయము కనగొనండి.

బాహ్మ—అయ్యో! ఈపనియంత రామచందుడనిదేకాని మఱి యొకరిదికాదు. వెంకటరత్నముగారు దీనిలో నేమియు నెఱుగరు.

రాజ—బాబయ్యా! ఈవిషయము పూర్తిగా విచారించినగాని యేపని చేయవద్దు.

శర—విచారించుట కేమున్నది. నస్తువులు నమ్మినవాడు రామచందుడే. ఇటునంటి దొంగపిల్లవానిని మనయింటఁ బెట్టుకొనుట మాకు ముచ్చే.

వెంక—మహారాజులారా! మీరింతయన్నను బట్టబయలు సంరక్షణ చేయుచున్నందుకుఁ దినియుండలేక దొంగపనిఁ జేయ మొదలు పెట్టినాఁడు. తినఁగాతినఁగా గారెలు చేదైనవఁట. ఓరీ రామచందుఁడ! నీకింత డబ్బు కావలసినపుడు మన వారి నడిగితే వాఁడెయిత్తురుగదా. దొంగఱడ్డి తిని మాఁమీఁదఁగూడ నేరము పెట్టనలెనని యనుకొన్నావు. నేను లేదిన వేళ మంచిదే.

బాహ్మ—ఓరీ దిక్కుమాలిన ముండాకొడుకా! నాకు నీవు డబ్బెక్కడనుండి తెచ్చియిన్నాఁగలవు? శరభరాజుగారు! మీ రింటిలోనుండి యీవిశ్వాస్యుని లేనఁగొట్టివేసెదరు సరే నాడబ్బునూట యేమిటికి? నే నిఁక నీళ్ళు వదులుకోవలసినదేనా?

శర—నేనేమిచేయను.

బాహ్మ—అయ్యో! అయ్యో! నూటయేబదిరూపాయలు పిండాకుము మీఁదఁ బెట్టినాను. నీజీవమున కపాయమ యేమ్చుచున్నాఁ(అని యేడ్వఁబోయెను.)

ఇంతలో నొకదాసి చేతితోఁ బటిఁ బట్టుకొనివచ్చి

చందుర్రమగా రెక్కడ నున్నారండి" యనియడిగెను.

శర—ఎందుకు? ఆచేతిలోని చీటి యేమిటి?

దాసి—మాయమ్మగారు ఉత్తరమిచ్చినారు. ఆయనకేగాని నే నివ్వను.

శర—మీయమ్మగారెవరు? నీవెవరిదాసివి?

దాసి—చంద్రముఖమ్మగారిచ్చినారు. ఆయన యెక్కడండీ.

శర—ఆచీటి యీలాగియ్యి (అని లాగికొని చదువుచున్నాడు) "పాపిశేశ్వరా! మీరు వ్రాసినయుత్తర మందినది. ఈవేళ సాయంకాలము మీరును రాజగోపాలముగారును రావచ్చును. వెంకటరత్నము గారియింటివద్దనుండరు." అనిచదివి యిదేమిటి? బోగముదానికుత్తరములువ్రాసి తెప్పించుకొనుటగూడ సాగించినావు. విధవా! రాజగోపాలము! అతడు, నీవు, చేసినపాపమింకనా? ఓరి దౌర్భాగ్యుడా! అవిధవనుగూడి చెడిపోయినావా?

రామ—అయ్యా! నేనెన్నడు దానికుత్తరమువ్రాయలేదు. ఇది యంతయు వెంకటరత్నముగారి మాయోపాయము. నేనేమియు నెఱుగను.

శర—వెంకటరత్నము! ఇతడువ్రాసిన యుత్తరముతోగూడ చంద్రముఖిని తీసికొనిరా.

తోడనే వెంకటరత్నము రామచంద్రునికి జరిగిన మహాపరాభవమునకు సంతోషించుచుఁ దన పితృశాలిని బిలుచుకొనివచ్చి వారియెదుట నిలువఁబెట్టెను.

శర—ఏమే చంద్రముఖీ! నీకితఁడుత్తరమును వ్రాసినాఁడా?

చంద్ర—(తలవంచి) వ్రాసినారండి. ఇదిగో నాయుత్తరము.

శర—(తీసి, పుచ్చుకొని యిట్లు చదివెను,)

"నీవు వాకిటివేళ నెక్కమాటు మొగముజూపించి తిరిగి లోపలకు

వెళ్ళినావు సీతో మాట్లాడనలెనని యున్నది. నీకు వీలెప్పుడో తెలియఁ జేసినపఁడున నేను తప్పక వస్తాను. నీతో మాట్లాడకుండ నేనుండ లేను." ఈ వెనుకటి యుత్తరమును చదువఁగానే శరభరాజుగారు రామచంద్రునితో నిట్లనెను.

శర—రామచంద్రుఁడూ! నీవాఁతఁ యవునా కాదా ?

రామ—వాఁతనాదేకాని, వెంకటరత్నముగారు తన మేనల్లునకు నాచేఁ వ్రాయించినారు. పై పేరును, క్రిందవాఁలు నక్క-అ లేదన్నారు.

చంద్ర—ఈయుత్తరము నాకీదాసి పట్టుకొనివచ్చినదండి.

శర—ఏమే! దాసీదానా, నీకీయుత్తరి మెవరిచ్చినారు ?

దాసీ—ఆ బాపనయ్య నాచేతికిచ్చి మాయమ్మగారి కిమ్మన్నాడండి.

శర—ఏగుణములున్నను కొంగతనము, లంజతనము, లేకపోతే భరింపవచ్చును. కాని యవియున్న వానిని భరింపలేము. రామచంద్రుఁడూ! యీదినము మొదలు సీవు మాయింట నుండవద్దు. నీదారినీవు చూచుకో.

ఆమాట వినఁగానే రామచంద్రుఁడు తనమీఁద పిడుగుపడినట్లు దేహమెల్ల ఝల్లుమన దుఃఖము పట్టఁజాలక పీఠిలోనికి లేచిపోయెను. ఇంతలో విశ్వనాథశాస్త్రులవా రీసంగతి యంతయు వినవచ్చి కోపావేశముతో నోటమాటరాకయున్న శరభరాజుగారిని జూచి మాటలాడుట కదినమయముగాదని కొంచెముసే పూరుకుండెను.

శర—ఎంతపనిచేసినాడండి? ఏమో మంచివాఁడనుకొన్నాను.

వెంక—నేను మొదటినుండి యాలాగేయనుకొన్నాను. వానివాని ముచ్చుగుణములు, నంగినంగిమాటలు, దొంగచూపులు, నక్క వినయములుచూచి వీఁ డుత్తకుంటరియని నేనిదివఱకే యనుకొన్నాను. ఇదారే పారబాటుపడినారు.

విశ్వ—ఇంతపనిచేసేవాఁడుకాఁడు. చిన్నతనముచే బాలబుద్ధి వచ్చును.

వెంక—చిన్నతనమూ వాఁ డెక్కడి చిన్నవాఁడు. టంకంధరణా మేశ్వున్నవి. సిద్ధాన్నము బోర్లిదోపికొన్నాఁడు. మీఁదుమిక్కిలి రాజగోపాలమునుగూడ చెఱుపుచున్నాఁడు. ఇంటతిని యింటివాసములు లెక్కపెట్టినాఁడు. ఎంతభాగుచేయఁ దలఁపుకొన్నాము. వానికియోగము లేదు.

శేష—మా భార్యతిగొంతుకగోసినానుగాను నయమే. నామెత్తి దనము లోకువగట్టి యిష్టమువచ్చినయాట లాడినాఁడు. దొంగతనము దాఁగదండి. చితికిము.

వెంక—ఎప్పటికయినా పాపము బ్రతికలనక మానదు.

భాగీహ్మ—అయ్యా! ఏ శెలవిప్పుచ్చుకొని వెళ్ళినా శేషభాగాణ్ణగారు నాకర్మమింతే. ఈయింటాళ్ళకును నాకొఱకు దాపరించినాఁడు (అని వెళ్లెను.)

అందఱును వెంకజాము లయిన నంతర భోజనములకు లేచిరి. వెంకటరత్నము మాయోపాయమునందఁ దనకుఁ గల పర్జన్యజూపించి, యిత్తడినస్తుపైని, గాఁబూఁదయి వేసిన యుంగరమును రామచంద్రుని చేతి నమ్మించి రామచంద్రుఁ డాదివసమున వ్రాసిన యుత్తరమును దాఁచి తుద వ్రాసిన చంద్రికముఖ కవిత్వము వ్రాసినాఁడని చెప్పి విషన్నముఖిని తెచ్చివ్వి యింటలోఁ గూర్చుండవానిని బడ్డెచి కృతకృత్యుఁడై, సకలమనోరథుఁడై సుఖముగా నుండెను. రాజగోపాలముమాత్రము కంటిని రామచంద్రుఁడు కమ్ములచేతిని, నీటిలో నున్న వ్రాఁతయతినిఁడే యగుటచేతిని, రామచంద్రుని మీఁద కొంచె మనుమానపడుచు నతఁడట్టివాఁడు కాఁడని దృఢపఱచుకొనుచు, తండ్రిగారు తగిన విచారణ చేయుక తొందరపడినారని నొచ్చుకొనుచు, స్నేహితుని కొఱకు విచారించుచు, తనమీఁదఁ గూడ నింద వచ్చినందుకు సిగ్గుపడుచు, తండ్రి

గారు భోజనానంతరమున నిద్రించునపుడు విశ్వనాథశాస్త్రులవారి పీఠి యరుగుమీదఁ గూర్చున్న రామచంద్రునియొద్దకు మెల్లమెల్లఁగాఁబోయి యతనిగొడ్డఁ గూరుచుండెను. రామచంద్రుఁడును సిగ్గుచే వంచినతల యెత్తక చేతులనుండి బొమ్మలురాల గోడిపిఁ జేరిగిలఁబడి యుండెను రాజగోపాలముకూడ మిక్కిలి విచారించుచు తుదకు తానే ముందుగాఁ బలుకరించెను.

రాజ—రామచంద్రుఁడా! ఎందుకువిచారించెదవు; కాలనశకు గాని నీలోపములేదు. ఇందులో జరిగినసంగతి వివరముగాఁ జెప్పుము నాకుఁ దెలియఁజెప్పు. స్నేహితులవద్ద రహస్యసంగతులుండవు సుమా!

రామ—రాజగోపాలమా! ఏమనుకొని నామీఁద ననుమాన మున్నదిగదా. ఈవిషయమునం దేదోమను నాయందులేదు. అని రాము చంద్రుఁడు యీవిధమున్న శాంతమును రాజగోపాలమునకుఁ దెలియఁజెప్పెను. అది వీని రాజగోపాల మిట్లనియెను. [చింపలేదు.

రాజ—మీ రొబయ్య తొందరపడినారు. చక్కఁగా నాలో

రామ—నన్ను నీ రీతినుండి హెచ్చరించుటలో నా కన్న మిత్రులకు లోపము వచ్చునని విచారములేదు. లోకములో నా మీఁద వచ్చిన అపవాదము యీవంశోద్ధారకత్వమును బోదుగదా యనియు, నన్ను నిటులు దుర్మార్గుఁడఁగా మనుకొందురనియు నాకువిచారముగా నున్నది. దాదాపుగా రెండుసంవత్సరములు రాయించుటనున్నను, శరీభ రాజు గారు నాగుణ మంతమాత్రమును తెలిసికొనకపోయిరి. పయిగా నిన్నుగూడ పాపుచేయుచున్నాపని యన్నారు. ఈవిషయమయి నే నేమియు నెఱుఁగను. వెంకటరత్నముచేయుచున్నమాయ నెఱుఁగక యందు లోఁబడిపోయినాను. ఏమొగముఁ బెట్టుకొని యీగ్రామమం దుందును; స్నేవ్వరు గుమ్మములోనికి రానియ్యరు. నాకన్నగతి యింతమట్టుకు

వచ్చినది. ఈయవమానమును నే భరింపఁజాలను. ఈగ్రామమునుండి యిఁకనేఁగి నెల్లిపోయెదను. అని కిన్నిచ్చి దమ్మికొని నాకు తెమ్మని నలుగున్నిచిన్ను పిడిచి యేఁబంగుం బోఁగలను? వేఁటికి నే సమంబాప్తుము నకు దొంగ సయినాను. నాకు శిక్షలు భోజనము పోవలసిన. నేను జేసిన తెప్పలన్నియు మీమించి నాకుఁదాఁడి గొఁ మీముఁడు.

రా—(కిన్నిచ్చి తో) రామదాత్రుఁడ ! నీవు నన్నేఁబాసిన నిదులఁ జూలకున్నాఁడ నేను నిన్నాఁబాసి నిదులఁ గొన్నాను. మఁడు నీవు ప్రీతి స్థనమింతప్రేమాస్పదముగా నెఱిఁగియుండిలకు నామఱుమనకుఁ బోమిఁజేఁడు. నీసద్గుణములు, నీప్రేమోక్తి నెమమొఱునఁగలనాఁ నేను నిన్ను మీమించుటకు నీవు నాకొఱ్ఱలు నేయఁగాఁనిమును లేయలేదు. నీజము నీఁబాసిమాఁడ దలీయును. మాఁబాబయ్యకుఁ దిన్న నీమాఁ గ్రామమున నింకెవ్వరికిని నిమమానము లేదు. నీవిదనము విశ్వనాథశాస్త్రులవారింటఁ భోజనము దయ్యు. నాతోఁ బొమ్మకుఁ నీనఁగ్రామము వదలఁబోకు. నాయంకాలము నీకు నీనఁగంగితియు పతిఁ మాటము నంపఁదును. మా బాబయ్య వచ్చేవఁకు యిమునఁడు. నీమనెళ్ళినలను. (అనివెళ్ళెను.)

శోభనాచలము, వంకటపత్తిము, వారిస్నేహితులు రామచంద్రునకు జరిగిన మహానమానమును జూలఁమమిండఁగా తామిచ్చిన చారిముగానుమలయేఁగాక తిన కితఁడిదవఱకుఁ జేసినయు కాములకు వాని నొకిమాఁ కొఁబ్వలసని నిశ్చయించిరి గావిశిభరాఁగారియింట నున్నంతికాలము వాఁక పిలుచునకాము. నేఁడు రామచంద్రుఁడు శిరిభరాఁగారియింటనుండి వచ్చుఁబోవులచేతి వారి స్నేహితు మయ్యెను.

రామచంద్రుఁడిని పంగితి యుంతయు విని కొందఱుపచ్చి మాఁతని జూచి పరామర్శ్ చేసిరి. కొందఱుతని స్థితిఁ పరిహరించిరి. విశ్వనాథశాస్త్రులవారు రామచంద్రుని గొంచము బ్రతిమాలి భోజనలీకఁ దీసికొనిపోయి యున్నము పట్టించిరి. శిరిభరాజగారియింట రామచంద్రుఁడు మున్నప్పు

డతనియొద్దకువచ్చి యిచ్చకము లాడువా రండటను దనకుఁ బ్రాణస్నే హితు లనిన వారందటను లేశమును వానికి సహాయము చేయరైరి. రామచంద్రుఁడు సద్గుణుఁడనియు సత్ప్రవర్తనగలవాఁడనియు స్తోత్రము చేసిన వారిప్పు డితఁడు మహా మహాత్ముఁడని నిందించిరి. అప్పుడు నాయంకాలముకాఁగా దేవనిర్మితముఁజేసి రామచంద్రుఁడు శాస్త్రుల నారి వీధియరుగుచిన్నాదిఁ గూర్చుండఁగా నతని సహాధ్యాయుఁడొకఁడు వచ్చి రామచంద్రునిఁగాంచి నిట్లు మాట్లాడెను.

సహా—రామచంద్రుఁడవా! నీకు తట్టస్థ మయిన మహాపదను గుఱించి నాకు విచారముగానున్నది. నీవిలాపురములోనే యుందువా? ఎక్కడికి నియమను బోకలఁచుకొంటివా?

రామ—నేఁబ్రాతఁ ముక్తేశ్వరము వెళ్ళిపోదాను. ఈయనవలన నాకును నేను భరింపలేను.

సహా—నిజమే. నామాటవిని నాలుగు గడియలు ప్రాతయిన తిరునాళ బయలుదేరి ముక్తేశ్వరము వెళ్ళు. ఇంక నవీగ్రామమునం దుండఁ బాడదు. నీకు నేనొకయుపాయము జెప్పఁ దలఁచుకొన్నాను. నీ క్షేమమునుగోరి కే. నియిష్టమైన పక్షమును వినుము.

రామ—అయ్యో! వీనికేమి యీసమయమునందు నామేలు గోరువారు రాజగోపాలము పిల్లగాకి యుండకపోదురా?

సహా—నాతోరాఁగూడదా. అని చెప్పి యతఁడు రామచంద్రుని జెఱుపుగట్టునకుఁ దీసికొనిపోయి కూర్చుండఁబెట్టుకొందఁ గూర్చుండెను. సంది చీఁకటిగనుక మొగమున మసిఁబూసికొని యిచ్చిన మనుష్యులు కొందలు పుచ్చుకొని తప్పతాగినకరంపి ముండగా వాఁ డాకను బలియఁజేయ వచ్చి గట్టుకొందఁ గూర్చున్న సహాధ్యాయుని బట్టుకొని తలమీఁద దయదాక్షిణ్యములు లేక కొట్టుచుండిరి. అప్పుడు సహాధ్యాయుఁడు "నేనుఁగో, నేనుఁగో, కొట్టకుండిరిగో" యని కేకలు వేయుచున్నను స్మార

కము తెలియదుగనుక వారి కామాటలు తెలియక తమపని మాన రయిరి. అట్లు వారు తమపనిం గడతేర్చిపోయిన నెనుక రామచంద్రుఁడు తనకు సహాయము చేయనచ్చిన వాని కింత మహోపద్రవ మలిగినదని విచారించుచు సతనితిల పగిలి రక్తమునచ్చుచున్నందున దానిమీఁద తడి గుడ్డవేయుటకు గుడ్డతడపటకయి చెఱువుగట్టునకు వచ్చెను. నీళ్ళలో దిగి గుడ్డనదిపి నుదుట గట్టుక్కు మండెంగా నిక చాకలివాఁడు పరుగెత్తు కొనివచ్చి రామచంద్రుని జూచి యిట్లనియెను.

చాకలి—అయ్యా! రాజగోపాలము గారు తమ క్షేమమును యిమ్మనుట నిమ్మని చెప్పినారు. (అని రహస్యముగాఁ జెప్పి వెళ్ళిపోయెను.)

రాజగోపాల మిచ్చిన యుక్తిమును జెఱువుగట్టున నెవరో దృష్టిదీయుటకుఁ బెట్టిన గుడి మూకుడులో నున్న దీపముముందఱ చదువు కొనుచు భాషించుచున్న సహాధ్యాయుని మొగముఁజూడక తిరిగి యక్కడకు రాక వెళ్ళిపోయెను.

ఎనిమిదవ పరిచ్ఛేదము.

శోభనాచలమును, నెంకటరత్నమును, వారి మిత్రమండలమును, రామచంద్రునిమీఁద కసిదీరికి, యతఁడు రాత్రి ముక్తేశ్వరము వెళ్ళునని నిశ్చయించి, వారుగూడ వెంబడింపనలెనని నిశ్చయించిరి. రామచంద్రుఁడు రాత్రి విశ్వనాథశాస్త్రులవారి యింటికి భోజనమునకుఁగాని, పరుండుటకుఁగాని రాలేదు. శాస్త్రులవారి శిష్యులు గాఁబట్టి మునుపు దంతటను వెదకి కాని రామచంద్రునిమాత్రము వారి కగపడ లేదు. శాస్త్రుల వారు రామచంద్రుఁడు ఇంటిలోనో దిగి వచ్చినాఁడని యోచించిరి. రామచంద్రుని బట్టుకొనుట కష్టము మనుష్యులను నెంటఁబెట్టుకొని శోభనా

చల మారాతిని జామయిన తరువాత బయలుదేరెను. ఎంతదూరము వెళ్ళినను రామచంద్రుడు వారి కగపడలేదుగాని నీరకబిలో వచ్చుచున్న వారి కొకవిధమైన యాపద తటస్థమైనది. ఒక పుంతమార్గమునుండి కొంతదూరము పోయినతరువాత మార్గము కిరువక్కలను కిక్కిఱిసి, యొకదానియగ్గిము నొకటి స్పృశించి భూతంబివలె నల్లుకొనియున్న దట్టమైన చెట్లక్రిందినుండి మారు నడచుచుండగా దైవవశమున శోభనాచలమునకుఁ బోము కఱచెను. కఱచినతోడనే యతఁడు, తనతోఁగూడ వచ్చుచున్న వారి కాసంగతిఁ దెలియఁజెప్పి, యొకయసుగైనను బెట్టఁ జాలక, యొకచెట్టుక్రింద పయినిద్రఁబట్టరు బఱచుకొని పరుండెను. అక్కడ నౌషధము లేవియు లేవు. అతని చెలికాండ్రిద్దఱును శోభనాచలమునకయి విచారించుచు మార్గమున నెన్నడైన నత్తునేమొ వారి సహాయము బుచ్చుకొందుమని రెండుమైళులఁ జూచుచుండిరి. అప్పుడిఱు నది సంవత్సరముల వయస్సుగల యొకమైష్ణవుఁ డామార్గమునఁ బోవుచు, మాటిమాటికి వెనుకకుఁ దిరిగి చూచుచు, చీమ చిటుక్కుమన్న నక్కడ కొంతసేపు నిలిచి యాధ్వనికారణమును దెలిసికొనుచు ధ్వనియైనపుడెల్ల నులికిపడుచు, సన్నమైన పట్టునామములఁ బెట్టుకొని, శరీరమున ద్వాదశోర్ధ్వపుండ్రములు లేకయే, దక్షిణదేశపుపట్టపంచె నొకటిఁ గట్టుకొని రెండవపంచెను తలచుట్టుకొని ముసుఁగునచ్చునట్లు శరీరమునిండఁ గప్పుకొని యామార్గమునఁ బోవుచుండెను. అతనిఁజూడఁగనే శోభనాచలము యొక్క స్నేహితులిద్దఱును, సంతోషించి యతని సమీపమునకుఁ బోఁగా మైష్ణవుఁడు భయముతో వడవడ వణఁకఁ జొచ్చెను. అంతట వారిట్లు మాటలాడ నారంభించిరి.

ఒకఁడు—అయ్యా! మేము దొంగలము గాము. మీరు భయపడ వలసిలేదు. మేము మిక్కిలి యవసరమైన పనిమీఁద ముక్తేశ్వరమునుండి యమలాపురమునకుఁ బోవుచున్నాము. దైవవశముచేత మీ

యజమానుని బురుగు ముట్టుకొన్నది. తమకేమైన మంత్రము వచ్చిన పక్షమున నాయనను బ్రతికింప వేఁడెదము.

వైష్ణ—అయ్యయ్యో! నాకు మంత్రి మేదియు రాదు. నా దగ్గఱ మం దున్నది. ఆమనుష్యుని నన్నుఁ జూడనివ్వండి. ఆమందు నూరిపోస్తాను.

రెండ—తమసే రెవరండీ యాచార్యులుగారు.

వైష్ణ—రామానుజాచార్యులు. నన్ను మీ రేమైనా యెఱుఁగుదురా?

రెండ—ఎఱుఁగను. కానియొగముచూచినట్లున్నది. అమలాపుర మెప్పుడైనా వచ్చినారా?

వైష్ణ—అమలాపురములో నన్ను మీరు చూడలేదు. మాది శాటిపాకకాఁపురము నీవు నన్నెఱుఁగవు, మాది యమలాపురముగాదు.

ఒకఁడు—అయ్యా! ఈలాగు దయచెయ్యండి. ఇదుగో పాము కఱచినమనుష్యుఁ డిక్కడ పడున్నాఁడు. బొటనవేలిమీఁద కఱచినది. దేహమంతా చెమటలు పట్టినవి. కాలు వాఁచినది. నోటనుండి నురుగులు గ్రక్కుచున్నాఁడు.

వైష్ణ—స్మారకము తెలియునట్లున్నది. (అని దగ్గఱకుఁ బోయి చూచెను.)

సర్పదష్టుఁడైన శోభనాచలమును జూడఁగనె వైష్ణవునకు మొగమున వికాసము తప్పిపోయెను. శోభనాచలమునకు స్మారకము తెలియకపోవుట వైష్ణవున కావహించెను. ఆసేవకు లిద్దఱును శోభనాచలమున కెట్లున్నదనియు, మందువేయుమనియు వారనుచున్నమాట లతనికి వినఁబడవయ్యెను; కాని కొంతసే పాలోచించి ధైర్యము దెచ్చుకొని, మాటనున్నపుపై నొకదానిని రాతిమీఁద నరగఁదీసి మందుపోసి, మొదటిమోతాదు కొంచెము పనిఁజేయువఱకును వైష్ణవుఁడక్కడినుండి, తా

నతిత్వరితముగా ముక్తేశ్వరము పోనలయునని వారితోఁజెప్పి మఱి రెండు మోతాదుల యౌషధము వారికిచ్చి, రెండుగడియల కొకమారు మందిమ్మనిచెప్పి తాను వెళ్ళిపోయెను. అతఁడు పోకముందే శోభనాచలము నకుఁ గొంచెము నెమ్మదిగా నుండెను. పొరబాటుచేత నావైష్ణవుఁడచటఁ దన తాటియాకులపుస్తక మొకదానిని విడిచిపోయెను. కొంతసేపటికి శోభనాచలమునకు చలివేసినందున, స్నేహితులిద్దఱును తాటియాకులను బోగుచేసి చలిమంటవేయుచు, దాని నెలుతురున నావుస్తకమును జూచి యందులో దోపఁబడిన యొక తాటియాకుల నీటినిఁదీసి యందులో నొకఁడిట్లు చదువనారంభించెను.

"ఓరామచందుర్రెడూ! నీవీరాతి యమలాస్తుమాశ నున్నపుడు మన బ్రతుకలేవు. నీవొక సహాధ్యాయునితోఁ బరుగుచున్నావట. వాఁడు నీస్నేహితుఁడుకాఁడు. శోభనాచలము మొదలగువారు నిన్నుఁ గొట్టనలెనని యోచించి నిన్ను చెఱువుగట్టునకుఁ దీసికొని రమ్మని వానిని బంపినారు. నీవీరాతి యకాయకీని ముక్తేశ్వరము నెళ్ళనలసినది. నేను బంపిన మాటలో తిరుమూణ్ణాము, తిరుమణి, దక్షిణదేశపుబట్టలు లేలు పాములవలని భయముగాకుండఁ గొన్ని మందులు నున్నవి. వైష్ణవ వేషమును వేసికొన్నపుడున వారు నిన్నాపనవాలు పట్టలేరు. నిన్ను నేను త్వరలోనే కూడఁగలను." అని యామనుష్యుఁడు చదువఁగానె రెండవ వాఁడు నాలుక కఱచుకొని, చేయిజాఁచుకొని విచారసూచకముగా నిట్లు మాట్లాడెను.

రెండ—అయ్యయ్యో! తెలివితక్కువ నిర్భాగ్యులము. ఇప్పుడు మనకు మందిచ్చిన యీవైష్ణవకుఱ్ఱవాఁడే రామచందుర్రెడు. మనమెంత యదృష్టహీనులము! ఆకుఱ్ఱవాఁడు మంచి యదృష్టవంతుఁడు. వాఁడు చెఱువుగట్టునఁ గూర్చున్నప్పుడు మనము పంపిన మనుష్యులు తారుగి రామచందుర్రెడనుకొని మన మనుష్యునే కొట్టినారు. వాఁడు చెప్పినది

నిజమే. వీరు ముక్తేశ్వరమే వెళ్లుచున్నారు. వీనిని దిగి తలుకుకొని వెళ్లుదమా?

ఒక—వద్దు. వద్దు. ఈవల శోభనాచలముయొక్క స్థితి బాగుండలేదు. అవైష్ణవులు తప్పకుండా రామచంద్రుడే. ఆహాహా! ఎంత మంచివాడో మామ! శోభనాచల మతనికి పరమశత్రువైనను వాని కెంతి మంచి మందులిచ్చి వానిప్రాణములనిలిపినాడో చూడు. అతడూరికున్నపట్టున శోభనాచలము చచ్చును.

రెండ—వాడు పనికి విరోధి. చావనలెనని మందులిచ్చినాడే మో. అమందువేయవద్దు. అనక ప్రాణభీతి రాగలదు. వాడు దొంగ ముండాకొడుకు.

ఒక—వాడు రాజగోపాలము కొన్నిమందులు పంపినట్లు తాను జాబులో వ్రాసినాడు. అవి మంచిమందులు. అవే రామచంద్రుడు మనకిచ్చినాడు. ఆతడు మహానుభావుడు. అతనిక మనము నమస్కరించవలెను.

రెండ—శోభనాచలమా! ఇప్పుడేమిచేయుచున్నావు?

శోభ—మాయింటికిం దీసికొనిపోయి మాయమ్మను జూపించండి. నేనుబ్రతికెదను.

అంతట వారిద్దరును శోభనాచలము నెట్లయినం దీసికొనిపోవలెనని యాలోచించుచుండగా నొకబండి యామార్గమునం బోవుచుండెను. ఆబండివాని కర్థిహాయినిత్తుమని చెప్పి శోభనాచలము నాబండిమీఁద వేసి తీసికొనిపోయిరి.

అట్లుశోభనాచలము మొదలగువారిచేతఁ జెలియఁబడికుండ దాఁటి రామచంద్రుఁడు ముక్తేశ్వరమునకుఁ బోవుచుండెను. ఆదినము కృష్ణపక్షనవమిగనుక పదునెనిమిదిగడియలరాత్రివేళకు, శత్రువులఁ దప్పించుకొని వచ్చినందులకు రామచంద్రుని కుదయించిన యల్పసంతోషమువలెనే

చందోదయమయ్యెను. కాని రామచందుని ముఖవికాసమువలెనేచందని కాంతియు, వికాసహీనముకాఁగా గుడ్డిదీపమెన్నెలవచ్చెను. గుడ్డిదీపములోమెల్ల యన్నట్లు లాస్వల్పకాంతికే రామచందుఁడు సంతోషించుచుండఁగా నప్పుడు తిరిభాగమందు చేటంగమబ్బు పట్టి, యాగుడ్డిదీపమెన్నెలను దిగమ్రింగుటయేకాక, యామబ్బు నృద్ధియై, మునుపటికంటెఁ బదిరెట్లెక్కువ చీఁకటిని దెచ్చెను. శోభనాచలామల యవనికాంతరాలవలెనే యంతకంత కాచీఁకటియెక్కువ కాఁగా, రామచందుఁడు గోదావరియొడ్డునకుఁ బోయి, చేపు ఒడివ వీలై నపుడినుండు దానిని యారాత్రి గోపిపల్లిపోవలెనని యోజనఁజేయుచు, దారితప్పి కొయ్యస్థలముగాఁగాక మఱియొకచోటఁ గూర్చుండెను. ఆకాశమునందలి నక్షత్రికగణంబు లన్నియుఁ, దమస్వల్పకాంతులను గూడ నిచ్చుటమాని రామచందుని స్నేహితువలెనే కర్రిమ కర్రిమముగాఁ గనఁబడుటమానెను. అంధకార మంతకంతకు మిక్కుటమై, శోభనానేకాక, యెదుటనున్న వస్తువునుగూడఁగనఁబడనిచ్చుటలేదు. నల్లని మబ్బులును, మబ్బులలోనుండి మధ్యమధ్య గుండ్రంబువిక్కలు చెయునట్లు బయలువెడలుమన్న యుష్ణములును, మొగమునెత్తకుండ వీచుచున్న ఝంఝామారుతములును, రామచందుని మనస్సును గలఁచనారంభించెను. తెన్నీఁ గప్పుచున్న యిసుకచేత నది యిసుకతిన్నె యనియు, మహావాయుప్రచోదిత గనల్పఁబమగున్న తెరంగముల ధ్వనిచేతఁ దన యెదుటనున్నది గోదావరియనియు, రామచందుఁడు తెలిసికొనెను. అతఁడక్కడఁ గూర్చుండి కొంచెము కాలుజాపఁగా కాలికేదో మెత్తమైత్తిగాఁ దగిలెను. అది యేదో పరీక్షింప మూచునప్పటి కది కనిక యయ్యెను. తన ముందున్న స్థల మతఁడు బాగు జేసికొనుచుండఁగా చేతికొక చిన్నయెముకముక్క గుచ్చికొనెను. అంతటితోఁ బోక కష్టముతో నతఁడు తడవి యవతలఁగొట్టఁగా నాడెబ్బ యొక్కటుండమూఁదఁ దగుల నది ఫడాలున పగిలెను. దానితోనాతని కాస్థలము శ్మశానమై యుండ

నని యనుమానము పోఁజెను. భయపడి పరధ్యానముగా యోజించు చున్న యూబాలునివెనుక చెవులు గింగురుమన మెకనక్క కూసెను. అది కూయఁగానే యతని యనుమానము నిజమయ్యెను. అది శ్మశాన మను నమ్మకముగలిగినతోడనే రామచంద్రునికి ముచ్చెమటలుపోసెను. గుండె ఝల్లుమనెను. ధైర్యముచెదరిపోయెను. లేచి పారిపోవుటకైనఁ గాళ్ళలో సత్తువలేక యుండెను. చేతులాడినయ్యెను. ఏపని జేయుటకును తోఁచవయ్యెను. అతఁడు భీరువులేదని విచారించుచుండెనుగాని, మధ్య మధ్యవచ్చిన మెఱుపులు మానిభయమును దగ్గించి, ధైర్యమును హెచ్చించుటకు మారుగా నార్ద్రభూములయందున్న సగిసగిమ, కాలిన కొఱివులను శవములను గాల్చిన స్థలములను, కిట్టుతాళ్ళను, కపాలములను రామచంద్రునికిగనుపించి భయమును వెయ్యిరెట్లధికముచేసెను. అయర్ధరాత్రిమునం దా భయంకరమైన శ్మశానమందు గాఢాంధకారమునం దొంటరిగాఁ గూర్చున్న యూకుమారునకు, భయంకరముగా జచ్చినవారిచరిత్రములును, ముసలమ్మలుచెప్పిన దయ్యములకథలును నప్పుడప్పుడు తానువిన్న దయ్యముల రూపములును, జ్ఞాపకమువచ్చి, భయోద్రేకముచేతఁ దన కక్కడనే మరణము కల్గునని రామచంద్రుఁడు నిశ్చయించుకొనెను. నలుమబ్బులనుండి మెఱుపులువచ్చి, క్రొత్త వస్తువులను జూపించిన స్వల్పావకాశముఁజెందిన యతని కప్పుడప్పుడు తెలివి వచ్చి కొత్తసంగతులు జ్ఞాపకమై భయమధికమగుచుండెను.

ఇంతలో రామచంద్రుని కన్నులనుండివచ్చిన నిద్రనలెనీయాకాశమునుండివచ్చి బెంబేలు పడి నారంభించెను. చీకటి లంతకంతకెక్కువై యాకాశము చిల్లిపడినట్లు కుంభవృష్టిగా నేనుఁగుతొండము లావు ధారలతో వర్షము కురిసెను. ఆవర్షమున భూమి నంతను దేజోవతిమయముగాఁజేసిన యొకమెఱుపు వచ్చి, రామచంద్రునికన్నుల మిఱు మిట్లుగొలిపెను. దానితోడనేదిక్కులు ప్రతిధ్వనులు నేయ బ్రహ్మాండము

బద్దలగునట్లు పెద్దపిడుగు పడెను. అప్పుడు రామచంద్రుఁడు తెలివిగా నుండులచేత ''అర్జునః ఫల్గుణః పార్థః కిరీటి శ్వేతవాహనః'' అనుశ్లోకమును బఠించి ఏమగు తనమీఁదకు రాకుండఁ జేసికొనెనుగాని, యీ మెఱుపుచేతఁ గన్నులకుఁ జూచుశక్తియుఁ జెవులకు వినునట్టి శక్తియుఁ దప్పి, నాల్గుదిక్కులు వఱుకును దిరిగి రాలేదు. కీడుఁబోమేలన్నట్లు పరికాశమాన మైన యీమెఱుపు నలన, నొకి దిబ్బమీఁద వేయఁబడిన యొక తాటియాకులపాక వాని కగుపడఁగా, నర్థములోఁ గూర్చుండుట కష్టమని, గుడ్డలన్నియుఁ దడిసినందుఁ గిజగిజ చలిచేత నణఁకుచుఁ బ్రాణములన్నిటికిఁ గొంచును నెక్కునఁ బిడిగనుకి నాబాధపడఁజాలక యీపాక మఱుఁగున తలదాచుకోవలెనని నిశ్చయించి లేచి మెల్లగాఁబోయెను. అక్కడనయినను వానికి మనస్థిమితము కలుగనందున పెద్దబానలవంటి కుపులును, చిన్నబొగ్గులును, వంకరకొమ్మలును గల ప్రదేశములును, కామి నీలును, బ్రహ్మరాక్షసులును, కిన్నులకుఁగట్టినట్టు లాతనికి మానసప్రతీని గనఁబడఁజొచ్చెను.

అప్పుడాకి నల్లనిబ్రాహ్మణుఁ డఁగవస్త్రమును గట్టుకొని యొక యంగవస్త్రమును మోఁదవేసికొని ''నారాయణ నారాయణ'' యనుచు పాకనైపునకు వచ్చుచుండెను. వానినిజూచి రామచంద్రుఁడు చేతిలో కొఱవిలేనందున కొఱవిదయ్యముగాడని నిశ్చయించి, యీబ్రాహ్మణుఁడు తిన్నఁగా నడచుచున్నను తనభయముచేత నతఁడువంకరగా నడచుచున్నట్లు కనఁబడినందున నేదో దయ్యమనుకొని తరువాత మనుష్యుఁడని యెఱిఁగి, శోభనాచలమో, వానిమిత్రులో తిన్ను జంపులకు వచ్చుచున్నారని భయపడుచు, నిశ్చేష్టుఁడై యుండెను. ఆబ్రాహ్మణుఁడు పాకలోనికి వచ్చి దుఃఖముతో ''ఎంతపని జరిగినది. దైవమా!'' అని విలపించుట చేతఁ దన శత్రుఁడుగాఁడని రామచంద్రుఁడు హీనస్వరముతో ట్లు పలుకరించెను.

రామ—అయ్యా! మీరెవరు బ్రాహ్మణులేనా?

బ్రాహ్మ—బ్రాహ్మణులమే. నీకెవరవు ఇక్కడెందుకున్నావు?

రామ—నేనా శ్వేలనియోగుల చిన్నవాడను. అమలాపురము నుండి వచ్చుచున్నాను.

బ్రాహ్మ—అయ్యా! మేమునైదికులము. నేను మిక్కిలి బీదవాడను. నాభార్యయీవేళకు తొమ్మిదిదినములక్రిందట ప్రసవమైనది. మగపిల్లవాడుకలిగినాడు. లేక లేకకలిగిన యీమగపిల్లవాడిదినమున సందుకొట్టి చనిపోయినాడు. నాభార్యకు ప్రాణముమీదికి వచ్చినది. చచ్చినపిల్లవానిని దీసికొనిపోవుటకియినను, మాజాతివారును, మాబంధువులును, రాలేదు. కడుపుదుఃఖముతో నేనేయీపసికూనను పాతిపెట్టవలసివచ్చెను. (అని యేడ్చుచుండెను.)

రామ—అయ్యా! దుఃఖపడకండి. మీరుపెద్దలు. అన్నియుఁ దెలిసినవారు. నావలెనే మీరును మనుష్యులేవంతులు.

బ్రాహ్మ—నాయనా! నీకేమి కష్టములు కలిగినవి? ఇక్కడి కెందుకువచ్చినావు?

అని బ్రాహ్మణుఁడు పెద్దగాఁ రామచంద్రుఁడు తనవృత్తాంత మంతయుఁ జెప్పి తనమీఁదకి వచ్చిన యీయాపదనందయు, శరభరాజుగారు తిన్న పేవగొట్టుటయు, శోభనాచలాదుల నైనమును దెలియఁజేయ బ్రాహ్మణుఁడు డాక్టర్వాండి యితనికొఱకు విచారింప నారంభించెను. తరువాత వారిట్లు మాట్లాడిరి.

బ్రాహ్మ—పూర్వజన్మకృత మెవరు తప్పింపఁగలరు? నీవు మా యింటికివచ్చి రేపుమాయింటనుండి వెళ్ళుము. నీకు పాడిగుడ్డల నిచ్చి యీపూటకు కొంచెము చలిమంటవేస్తాను రా.

రామ—అయ్యా! నాకొఱకు నాకతుల్యులు వచ్చుచుందురు. ముందు మీరునడవండి మీ వెనుకనే నేనువచ్చెదను. ఎవరియిం[illegible]చ్చి

జాడ లడిగిన పక్షమున వెనుకనున్నానని చెప్పనవద్దు. నాకేదోసంజ్ఞ చేయండి. "రామానుజాచార్యులు" అని నన్నుపిలిచిన నేనుపారిపోగలను.

బ్రాహ్మ—నాప్రాణము నీప్రాణమున కడ్డముపేసి రక్షించెదను.

ఇట్లిద్దఱును బోవుచు గోదావరి గట్టుమీఁది కెక్కునప్పటికిజాము ప్రొద్దుమాత్రమేయున్నది. అప్పుడు తాటియాకులఁగొనుగువేసికొని యొకపురుషుఁడు వెండిమురుగులు పెట్టుకొనియున్న చాకలివానిని వెంటఁ బెట్టుకొని వచ్చుచు తనయెదుట వచ్చుచున్న బ్రాహ్మణునిజూడక చీఁ చేత నామసలిబ్రాహ్మణుఁడు కెదురుగాఁ బోయినందున గొనుగుఁ గుర్తించలేనేను. బ్రాహ్మణుఁడును జెబ్బతగిలినందున 'అబ్బా యెవరు రానీవ్రి చంపివేసినావు. కన్నులు కనఁబడవా?' అని యఱచెను. రాము చుట్టుఁ బడివిని యెవరో వచ్చినారని దిగఁబడి రాడయ్యెను.

పురు—అయ్యా! చూడలేదు. క్షమించవలెను.

బ్రాహ్మ—నీదేయూరు? ఏవెనరవు.

పురు—మాదమలాపురము. మీకొఱకు దోసుకుపోయినవాఁ డగుపడినాఁడా?

బ్రాహ్మ—నేనెఱుఁగను. మీపిల్లవాఁడెవరో వీవెవరో నాకుఁ దెలియదు. చేతిలోకఱ్ఱలూ మీరూ యెవరికొంపతెగ్గొట్టుకు వచ్చినారు. బుఱ్ఱలుపగులఁ గొట్టుటకు వచ్చినారా? దెక్కుమాలాన్నిర్లారా?

పురు—అయ్యా! తిట్టకండి. మేమెవరిని గొట్టుటకు రాలేదు. వేరేపనియుండి వచ్చినాము. మీ రాపిల్లవానిఁ జూచినపక్షమునఁ జెప్పండి.

బ్రాహ్మ—నేను జెప్పను. ఇప్పుడు మాగ్రామమునందు మా తెల్లిదగ్గఱనున్న వాళ్ళను కేకవేసి వీరుతగిలినట్లు బుద్ధిఁ జెప్పిస్తాను.

చాక—(కోపముతో) నోరుముయ్యి బాపనయ్యా! తొగసీలుగు రావేమి?

పురు—ఓరీ! ఆయనజోలికిఁ బోకురా. మనకు కావలసిన మను ష్యుఁడు దొరకలేదు. మధ్య నామనలి బ్రాహ్మణునిజోలికి వెళ్ళఁడ మెందుకు?

బ్రాహ్మ—అయ్యో ! దుర్మార్గుఁడా! నీకుఁకావలసిన వాఁడు దొరుకలేదూ? దొరికితే చంపివేస్తావా? నీకింత పొమ్మొక్కాలమేమిరా? అని మాటాడుచున్న బ్రాహ్మణునిదాఁటి యాఁకొత్తపురుషులిద్దఱును ముందు కుఁ బోవుచుండఁగాఁ జూచి బ్రాహ్మణుఁడు " ఆలాగువెళ్ళఁడమెం దుకు? అక్కఁడవాఁడు లేఁడు. ఆలావెళ్ళినద్దు. నష్టంబే మానవేమయ్యా" అని చెప్పెను. అతనియాటంకముఁజూచి యాపురుషులు రామచందు్రఁడక్క డున్నాఁడని నిశ్చయించి యటుపోవుచుండఁగా రామచందు్రఁడు వారిబారిఁబడకుండ గబగబ పరుగెత్తసాగెను. ఈపురుషుని వెంటఁదరు ముచు నెట్లయిన వానిని రామచందు్రనిగా నిశ్చయించి పట్టఁదలఁచిరి. కొంతిదూరముపరుగెత్తియాకొత్తవారిలోనొకఁడు "రామచందు్రఁడా! నేను రాజగోపాలమును పరుగెత్తకు. నీవీలాగునరా. భయములేదు." అని పురుషుఁడు చెప్పఁగా రామచందు్రఁడు ధైర్యముఁదెచ్చుకొని తన శత్రువులు రాజగోపాలముగొక్క పేరుఁ బెట్టుకొనినా రనుకొని రాక మరల నాతని కేకను విని దగ్గఱకు వచ్చి రాజగోపాలమునుజూచినంతో షించి యిట్లుపలికెను.

రామ—రాజగోపాలమూ ! నీ వెందు కీరాత్రివేళ వచ్చి నావు? నాకు సహాయము చేసినందులకు మీబోబయ్యగారు నిన్ను కూడ లేవఁగొట్టినారా యేమి?

రాజ—లేదు. చాకలివానిచేత మూట నీకుఁ బంపినపుము నీకు లెక్క యేమైనఁబంపడము మఱచిపోయినాను. పెట్టెలోనుంచి నాలుగురూ పాయిలు తీసి యివతలఁబెట్టి చాకలివానిచేతి కిచ్చుట మఱచినాను. ఇది నీ నాలుగురూపాయలు పుచ్చుకో. నీవు సురక్షితముగా వచ్చినావాఁ

రామ—ఏమిసుకృతము? చావుతప్పి కన్ను లొట్టపోయినట్లున్నది. నేను నీయుత్తరమును జూడఁగానే కొంతసేపు చెఱువు గట్టుమీఁద నాగి కపటియయిన యాసహాధ్యాయుని జోలికిఁబోక మఱినాలుగు జాములకు బయలుదేరినాను. అప్పటికి శోభనాచలము ముందుగానే బయలుదేరి పోయినలో—

రాజ—(మాటకష్టమునచ్చి) ఆసోది చెప్పకు నాకు పొద్దుపోతుంది. మాయింటనందఱు నిద్రిపోవుటఁగనిపెట్టి నేనిప్పుడు బయలుదేరినాను. నాపరుపుమీఁద నేను పరుస్నట్లుగానె యొకదిండుపెట్టి మీఁద బట్టకప్పి యింటిదొడ్డి తలుపుఁ దీసియించి వచ్చినాను. మాబాబయ్య లేవకమునుపే నే వెళ్ళినలెమ్ము.

రామ—అయ్యో! నాకొఱకు నీవిట్లు శ్రమపడనలసినచ్చి నదికదా?

అని రామచందుఁడు పోకముందే రాజగోపాలమును చాకలి వానిను బయలుదేరిరి. రామచందుఁడు రాజగోపాలముయొక్క సద్గుణములను స్తోత్రముచేసి బ్రాహ్మణునింటికిఁ బోయి పొడిబట్టలు కట్టుకొని సుఖముగా నిద్రించెను. మఱునాఁడు రామచందుఁడు మదయమున గోదావరిలోస్నానముచేసి ముక్తేశ్వరస్వామి వారిదర్శనము జేసి యాదిన మాబ్రాహ్మణునింట వంకొని భోజనము జేసి, కోటిపల్లి పోవుటకు సిద్ధముగానుండఁగా, బ్రాహ్మణునిభార్యకు బాలింతరోగము వచ్చి మరణమునకు సిద్ధముగా నుండెను. వరహా యిచ్చినఁగాని వైద్యుఁడామెకొక్క మాత్రనైన వేయకుండుటఁ జూచి, నవనీతమువంటిహృదయముగల రామచందుఁడు తనికిఁబించి తనకు రాజ గోపాల మిచ్చిన నాలుగువరహాయలును వైద్యున కిచ్చి యాబ్రాహ్మణునిభార్యకు మందు వేయించెను. రామచందుని చేతిధనముపదలఁగానే బ్రాహ్మణుని భార్యకు రోగముగూడ వదలెను. బ్రాహ్మణుఁడు

రామచంద్రుని సాహాయ్యమున తనయాపదయను నది దాఁటెనుగాని, రామచంద్రునకుగోదావరినది దాటుట కెట్లని యేగానియైన లేదు. ధనములేక యోజించుచున్న రామచంద్రునకొక మంచియాలోచన దోచెను. పూర్వమొకనాఁడు తాను రాజకీయులు వెళ్ళుచుండఁగా పడన మునిఁగిపోయినపుడు ముక్తేశ్వరి బ్రాహ్మణుని తాను రక్షించెను. అతఁడ నేక బహుమానములు తన కిచ్చి డిత్తు ననియును, ముక్తేశ్వరి మొక్క పర్యాయము రమ్మని తిన్న బ్రతిమాలినసంగతియు, రామచంద్రునకు జ్ఞాపకము వచ్చి యాబ్రాహ్మణుపేరు లింగరాజని తెలిసికొని, యట్టి స్నేహితుఁడుండఁగాఁ దన కీక భయ మక్కఱలేదనుకొని లింగరాజు దగ్గఱకుఁ బోయెను. లింగరాజు రామచంద్రునిఁ జూచి యప్పటికి రమారమి యెనిమిది మాసము లయినందున, వెంటనే యతనిని యానవాలు పట్టఁజాలకపోయెను, లింగరాజతనిఁ బలుకరింపఁ డయ్యెను. అవసరము రామచంద్రునిదే కనుక తుద కిత్తఁడు మానము విడిచి మాట్లాడెను.

రామ—లింగరాజుగారూ! నన్నొక్కఁడ్నెనఁ జూచినట్లు జ్ఞాపకమున్నదా?

లింగ—మొగముఁ జూచినట్లు జ్ఞాపకమున్నది కాని యెవరో చెప్పఁజాలను. మీరేయూరు

రామ—మాదమలాపురము కాపురము. నాఁడు పడవ మునిఁగిపోయినపుడు—

లింగ—(మాటకడ్డమువచ్చి) ఓహోహో! నీవటయ్యా? నాఁడు పడవ మునిఁగిపోయినపుడు నీవుకూడ పడవలో నున్నావుకావూ. నాకా సంగతి జ్ఞాపకమా. అది యేమాత్రపు గొప్పసంగతి. నూరువ్యవహారములలో మాకది జ్ఞాపకము రాదు. అయితే నివిప్పు డిఁగ్రామ మెందుకు వచ్చినావు.

రామ—నిన్న నొకబ్రాహ్మణునియింట వంటఁ జేసికొని భోజనము జేసినాను. మీరవశ్యము చేయవలెనని వచ్చినాను. మీరొక సహాయము చేయవలయును.

లింగ—ఏమిపనిమీఁద వచ్చినావు. అది యేదో చెప్పు. నా సాధ్యమయినపక్షమునఁ జూచెదను.

రామ—నేను కార్యాంతరమున కోటిపల్లి వెళ్లుచున్నాను. నాకు మీరు నాలుగురూపాయిలు బదు లిప్పించవలయును. నాలుగు మాసములలోఁ దిరిగి యిచ్చివేయఁగలను.

లింగ—అయ్యో! ఇప్పుడేమీరురాకముందు నూఱురూపాయిలుండఁగా నొక పెద్దమనుష్యున కిచ్చినాను. ఒకపుడియ కీఁదవచ్చిన పక్షమున కావలసినన్ని రూపాయిల నిత్తును. నాలుగు కాకపోతే మఱి నాల్గు పుచ్చుకొనవచ్చును. మీ రెక్కడికిపోతారు. నే నెక్కడికిపోతాను. అయ్యయ్యో! రాకిరాకి మీరు వచ్చి యడగఁడము వాదగ్గఱి సమయము నకు లేకపోవడము సిగ్గుగనున్నది.

రామ—సరిసరి. మీకు సిగ్గందుకు. అదినా యదృష్టము. మీ రేమిచేయఁగలరు పోసి! చేపినయిన పద్దెనవంకు యీగ్రామములో నుంటాను.

లింగ—ఉండు. ఏమయిన లెక్క దొరకిన పక్షమునఁ జూచి యిస్తాను.

ఈపరికారముగా లింగరాజుదగ్గఱ నాలుగువేలరూపాయిలున్నను దనకు మహోపకారము జేసిన రామచంద్రునకు నాలుగురూపాయిలు బదులిచ్చుటకుఁగూడ నతనిమనసు సమ్మతింపదయ్యెను. ధనమీయకున్నను మర్యాదార్థమురామచంద్రుని భోజనమున కుంచుమనియైనఁ జెప్పఁడయ్యెను. ఆమరునాఁడు శరభరాజుగారియింటనుండి రామచంద్రుఁడు వచ్చుటకుఁ గారణ మేమని లింగరాజుఁగఁగా రామచంద్రుఁడు సత్య

కాలపు మనిషిగనుక యున్నదున్నట్లు మాయమర్మములు లేకుండఁ జెప్పెను. మూఁడవనాఁడు రామచంద్రుఁడే వేదోయొకటి నిశ్చయముగాఁ దెలిసికొని లింగరాజువద్ద సెలవుపుచ్చుకొనిపోనలెనని యింటికివచ్చి నప్పటికి లింగరాజుకా సంచిమూపాయిల ముందు వేసికొని సేవకునుండి భూమి తాకట్టుపెట్టుటకు వచ్చిన యొక యరవ బ్రాహ్మణునితోఁ వడ్డీని గుఱించి ముచ్చటించుచుండెను. రామనంత్రమునిజూడఁగానే యతఁడాభవ ముజూచుటచేత నసుగునేమోయని భయపడి మహాకోపమువచ్చి దగ్గఱనున్నకుమారునిజూచి ‘విభవా! తలుపువేయుమని యెన్ని మాఱులు చెప్పినను వేయవుగదా” అని వాని కొకచఱపుచఱచి కోపల సణుగుకొను చుండెను. అప్పుడు రామచంద్రుఁడు వానిని బలుకరింపఁగా వారిట్లు మాటాడిరి.

రామ—అయ్యా లింగరాజుగారు! తమకనేక ధన్యవాదములు చెప్పుకొనుచున్నాను. నేను నాలుగునెలలనుండి తమకొఱకు నిరీక్షించియున్నాను. ఏడైన దయచేయించిన పక్షమున సెలవుపుచ్చుకొని వెళ్ళిపోయెదను.

లింగ—(అసూయతో) నానిమిత్తమె మెనరు నిన్ను నిరీక్షించుచున్నారు. నీవనిమిత్తమే వేఁచుండి నాకొఱకు నున్నాననియెదవేమి? నీకు రూపాయి లెవరు పోసుపోసుకొని కూర్చున్నారు? ఈరూపాయి లెవరిచ్చినను నీకిచ్చెదను? ఊళ్ళోవాళ్ళు నమ్మిచ్చినపుడున వాళ్ళొరుకుంటారా?

రామ—తమదిగ్గఱ లేకపోయినపక్షమున మరొకరి, డనైన బదులు పంపించండి. మీరు పంపియెడల నా కెవరుబడితే వాఁ డిస్తాను. రెండు నెలలలోఁ దీర్చఁగలను.

లింగ—నా కెవరిస్తారు? నీవేలాఁటివాఁడివో నేను నాలాఁటివాఁడినే యేలినాటిశనిలాగున పట్టుకొని వదలకుండి నున్నావేమి? దీనికి వేళాపాళా లేదూ? నీయవసరమే నీదా

రామ—ఆదినము పడవమునిఁగినపుడు మిమ్మునే బ్రతికించఁగా

నాకు బహుమానము చేయుదుమని ముక్తేశ్వరము రమ్మనుమన్నాడు గదా? నాలుగుహుపాయలు బసులైన నివ్వలేరింకి?

లింగ—ఏవు నన్ను బ్రతికించినావా? శరీరమంతా కాట్లకుక్క నలె తెగఁగఱచి పడిలిపెట్టినావు. అపుంట్లు నాలుగుమానములవఱకు మాననేలేదు. ఒకనినొకఁడు బ్రతికించఁగలఁడా చంపఁగలఁడా? ప్రభావ మునగ్రిహమున్నదికనుక నేను బ్రతికినాను. నీకు బహుమానమియ్యుడము నాకు విషగాదు. దయాపూర్ణహృదీము. ఇచ్చియిన్నాను లేకపోతే లేదు.

రామ—అసంగతి నిదనఱకే చెప్పినపడికమున నేను నెచ్చిపోదునే. ఇన్నిదినములు నన్ను తోపుమాపని తిప్పుటయెందుకు?

లింగ—నోటికిసుద్ది బద్దము లేదయి? నేను నిన్నుండమన్నానా నమ్మండిదని మొఱపెట్టెప్పినాను. అమాంతపుపుకో దొంగవస్తువులమ్మి మాయమాయఁ బోదుచియ్యనిలెనని వచ్చినావా? నిన్ను గుమ్మముతోనికి రానియ్యఁగూడదు. ఇంతింత బుస్తులుసికుంపుటచేతనే ధర్మరాజువంటి శరభరాజుగారు నిన్ను లేవఁగొట్టినారు. నీకొక దిమ్మడినైన నివ్వను. నాయింటికి ఏవు రావలసినపనిలేదు. నడువుము.

అని లింగరాజుగారు చెప్పఁగానే గింపంతి యాశఁబెట్టుకొన్న రామచంద్రునకుఁ గోపవిచారములొక్క సమయముఁదే పుట్టెను; కాని కోపమును గనఁబఱచుటకిది సమయముగాదు కనుక తన స్వాధీనములో నున్న విచారమును మఱి యొకమాఱుదెమ్మిచ్చుకొనెను. లింగరాజువంటి పనమవిశ్వాసఘాతకుఁడొక్క డైన నుండునా? పడవమునుఁగుటకు సిద్ధముగా నున్నప్పుడు తాను రామచంద్రునెన్నివిధములఁ గాపాడుకపుఱులుపట్టుకొని వేఁకొనెనో నేఁడన్నిదినముల దయదాక్షిణ్యములొలికి కనరికొల్పెను. అతని కేర్పరిచిమిగ మనసుతాఁకెనో తెలియదు. రామచందుఁడు తన కనుఁడఁగానే యతనిని జ్ఞాపకముదెమ్మిచ్చుకొనియు, లింగరా జెఱుఁగని నివాళలెను జ్ఞాపకములేనివానివలెను నటింప నారంభించెను. తన పాణి

పరిహరించిన రామచంద్రునకు తానుబహుమానము లిత్తుననియుఁ దన యానదాస్తి నిచ్చినను ఋణముతీరదనియుఁ జెప్పి వానిని ముక్తేశ్వరము రమ్మనిచెప్పిన లింగరాజు వాలుగుహాపాయి లతినికి బదులైన నివ్వలేక యతిదీనముగ నున్న యాపిల్లవాని సనవానిమాటలని దరికిఁ జేరికుండఁ గొట్టను. లోకములో నిట్టి లింగరాజు లనేకులున్నారు. ఆశ్చర్యమేల?

ఇట్లు నిర్విణ్ణమనస్కుఁడై యాశాభంగముచేత నాకస్మికదుఃఖము గలిగి పడినదాఁటుట కొకడిప్పట్లపాలెకు గోదావరిదిగ్గుఁగుమన్నండి రామచంద్రుఁడిట్లు విచారించెను.

"హా! దైవమా! మాచిరాజు శ్రీరాములుగాఁ గల్పించుసంబుల్ల యాగల్భశ్రీమంతుఁడై నన్ను నాకు నేర్పుడవదాఁటుట కొకకానియైన లేకుండఁజేసితివి. నేనెక్కడ పాపముఁబట్టిరి నక్కడ నిష్ఫామధామమగుచున్నది. నాకుమరిణమైన నేల కిలుగఁజేయవుగా? ఎన్నిదినము లన్నవస్త్రములులేకుండ బాధపడఁగిలను? మూతండ్రిగారు పోయినదమొదలుగొని యీనానాటివఱకుఁ గష్టమే కాని సుఖమెఱుఁగను. నావంటిదిక్కుమాలిన వాఁడుప్రపంచమునందన్నిచోటులేరు. కడుపులోనున్న దుఃఖమునంతను జెప్పుకొందమన్న నిరుపాధ్యస్నేహుల బంధువుల లన్నమాట లేరుగదా! ఈశ్వరా! ఇప్పటికైన నీకు నాయందు కికిరీరి లేదుగాఁబోలును." అని కన్నీళ్ళు కాలువలుగట్ట నేడ్చుచుఁ గుడి కంతిపాపఁబ్రతికుఁ బ్రతికుటకంటెఁ బ్రాణత్యాగము చేసికొనుట మంచిదని తెగికిట్టను లంతముఁజేసికొనఁ దలఁచి, దుఃఖావేశముచేతఁ గిల్లిఁ బాఱి చల్లనియానదీగర్భమునందుఁ బ్రవేశించి తీర్చుకొనఁనిశ్చయించెను. అప్పుడు పరిదోషకాలమగుటచేత ముక్తేశ్వరనివాసులు వారి యింటికిఁ బోయి, యీశ్వరదర్శనముచేసి కడపటిసారి యాదేవునకు మనుసులోనే మొక్కి తెనకునచ్చినస్తవములన్నియుఁ బలుఁకుచు దేవునకెదురుగాఁనుండి "తాను నివేదించువాఁడే

కనుక తన దీనావస్థను చెలుపుకొనుచు సీకోందిపద్యములతో నీశ్వరుని స్తుతించెను.

చ. కడపితి నింతకాలమును ♦ గష్టచయంబులు నొందుమంటి నీ
పుడమిని మాతృగర్భమున ♦ బుట్టినదాది సుఖింపలేదు నీ
యడుగుల నాశ్రయించి యిఁక ♦ నైన సుఖింపఁగఁ గోరుమంటినా
యెడఁ గరుణించి వేగముగ ♦ నీయవె మోక్షసుఖంబు లీశ్వరా.

చ. జనకుఁడు దీరె నాకు సతి ♦ శ్రేశవమందె గతించె నిల్లయా
మనమున నన్నుఁగూర్చి యణు♦మాత్రమునొక్క సువారులేరు నే
ననయము చేయు జాపుగొని ♦ యన్యులపంచల నుండఁజాల నో
యనఘ! కడాఁకు ముంచి వడి♦నంతముఁ జేయవె కష్టజాలమున్.

ఉ. వె. అమిగరానివాఁ ♦ డడిగితి కర్వ్యంబు
చేయరానిపనులఁ ♦ జేసినాఁడ
నన్నవస్త్రములకు ♦ ననఘ! నన్ను క్షమించి
ము ♦ క్తునీయవయ్య ♦ భక్తనాథ.

ఈశ్వరా ! నేనిదివఱకు కనేకపాపములను జేసినాను. నన్నీగతి కంపినను భారము నీదే. ఈదిక్కుమాలిన పాణిసంరక్షణార్థమై కనేకులకు బాధ నిచ్చినాను. నేఁటితోనాకష్టములన్నియు గట్టుకట్టఁగలవు. కరుణించి నీసాన్నిధ్యమునుమాతెలిసి జేర్పుము. ఇదిగో నాచివరనమస్కార మందుకో" అని చేతులుజోడించిమొక్కి మరల " నాకష్టములన్నియు సత్పాత్రదానమువల్ల గలిగినను నాకెన్నిజన్మముల కైన సత్పాత్రదానమే దయచేయుము. నా కనేకోపకారములను జేసిన రాజగోపాలమును రక్షింపుము" అని గుడివదలి గౌతమీనదియొడ్డునకుఁ బోయి, బలనన్మరణము, పాపహేతువని యెఱిఁగియు దుఃఖములచేత నామాలు మఱచిపోయి వంశమునకుఁదానొక్కఁడేకనుక తలిదండ్రులకుఁ గడసారి తర్పణము వదలి బట్టలిగియఁ గట్టుకొని నడుమువ కుత్తరీయమును జుట్టి బండెడు

మెడకుఁజుట్టి నదికి నమస్కారము జేసి కరములోఁతు నీళ్ళవఱకును బోయెను. పోయి యక్కడ నిలుచుండి యెక్కడనో తాటిపాకలోఁబుట్టి యతిసుకుమారముగాఁ బెఱిగి రాజగోలు మేనమామయండను గొన్నాళ్ళుండి, యమలాపురమునఁ జదువుకొనుటకు వచ్చి యచటనిందపాలై ముక్తేశ్వరము వచ్చి గోదావరిలో బలవంతముగాఁ జచ్చుచున్న తెన్నుగుంచి విచారించి రాజగోపాలమును గలఁచుకొని యొకమాఱును మేనమామను దలఁచుకొని యొకమాఱు నేడ్చి మూర్ఛిల్లఁగాఁ యింతనిండుప్రాణము నిట్లు పోఁగొట్టుకొందునా యని భయపడి నాలుగడుగులు వెనుకకువచ్చి, చచ్చెడివానికి భయ మెందుకని మరల గోతునకుఁబోయి, యెవరును లేరుగదా యని నాలుగునమస్కారములఁ బొరిఁబొఱిఁగి, కన్నులు మూసికొని "హరహరదేవా" యని గుభాలున గోతుసేళ్ళలోఁ జేతులజోడించుకొని మునిఁగిపోయెను.

అతఁ డాక్షణమాఱు మునిఁగి మూఁతనిచ్చినవాఁడగునుక వెంటనే నీళ్లుత్రాగక తేలెను. అపు డాకసమనుష్యుఁడు తడిగోచితోఁ వచ్చి రామచంద్రుని జుట్టుపట్టుకొని మొలలోఁతునీళ్ళనుండును దీసికొనివచ్చి యక్కడ వానిని నిలువఁబెట్టి తానును నిలుచుండెను. అతనిని జూచి రామచంద్రుఁడు నిశ్చాంతపడి కొంతనేపటికి "నీవెవ్వఁడ"వని యడుగఁగా నామనుష్యుఁ డిట్లనుచెప్పెను. "అయ్యా ! నేనుపల్లెవాళ్ళి చిన్నవాఁడను. నేను, మావాళ్ళి కొండఱును భద్రాచలమునుండి కలప తెప్పలుకట్టి నీలపల్లి తీసికొనిపోవుచున్నాము. గడియయిర్దుమేఁ మాపిల్లవాఁడు దేవులో నీఁతలాడుచు చేతినున్న వెండియుంగరమును బాఁజవేసినాఁడు. రెండుగడియలుకిందట నేను నీళ్ళలో మునిఁగి యావస్తువునిమిత్తము మఱుఁడు మూర్ఛుండి వెదకుచున్నాను. ఇదిగో నవస్తువు దొరికినది. నేను నీటిలోనుండి బయటికివచ్చినప్పటికి మీరు లేలి మునుఁగుచున్నారు. తక్షణమే నేనువచ్చి జుట్టుపట్టుకొన్నాను. నావస్తువేకాకుండ బ్రాహ్మ

ఇని బ్రతికించిన పుణ్యముకూడ దక్కినది. బాబూ ! నేను సెలవుతీసి కొని వెళ్ళిపోదకు వెళ్ళితాను."

అని పల్లెవాడు చెప్పగా తాను బలవంతముగాదినట్లువానితో జెప్పక నివు మంచివాడవు. నాప్రాణ మిచ్చినమున రక్షించినావు. అని వానిని బంపి తానును మెల్ల మెల్లగా బట్టలూడవేసికొని బ్రాహ్మణుని యింటికి బోవుచు నిట్లాలోచించుకొనెను. "నేనుజచ్చిపోవుట దేవునకిష్ట ములేదు. నేనేదో గొప్పయదృష్టమునకే బ్రతికినాను. నేనిక చాలను. నామీఁద డ్రైవమునకు సంపూర్ణముగా ననుగ్రహముగలదు." అని వితర్కించుకొని, బ్రాహ్మణునియింటికిఁ బోయి భుజము వెళ్ళిపోయినది గనుక వానితోఁగలిసి భోజనముచేసి దేవుదానిబంటను సామ్ము లేదని యాత్రతితోఁ జెప్పి కొంచెముసామ్ము గలదేమో యని నిగ్గుపఱుచు నడిగెను. భూతోకముగం దనతరించిన కుచేలుఁడగు నాబ్రాహ్మణుఁడు గన్నదరిదుఁడే కగుటచేత సామ్ములేక బ్రాంతబిందె నొకటిమాటినద్ద తాకట్లుపెట్టి పదునాలుగణాలు తెచ్చి రామచందుఁడనకిచ్చి యిమింపుమని వేఁడుకొనెను. ఉదయమున లేచి రామచందుఁడు దేవదాటి కోటిపల్లి వెళ్ళెను. గోదావరిలోఁబడి తేలుటచేఁ దనకష్టమునుండి తానును దేలినట్లు రామచందునికిఁ దోఁచెను. కోటిపల్లివెళ్ళి రామచందుఁడు మహారాజుగారియొద్ద నేదైన నుద్యోగమును దెచ్చుకోనలెనని యోచించెను. కోటిపల్లి శ్రీమద్విజయనగరపుమహారాజుగారిది. మహారాజుగారు, రాజధానియగు విజయనగరము నందుండి యుద్యోగస్థుల మూలమున, కోటిపల్లి సంగతియంతయుఁ దెలిసికొనుచు నప్పుడప్పుడాగ్రామమువస్తూరు.

ఎనిమిదవ ప్రకరణము.

రామచంద్రుడు కోటిపల్లికెళ్ళినపూటట, గుణములయందు రాజమ్మకప్పగానుండడగని యొకపూటకు ఆటి పెద్దమ్మయింటభోజనము చేసెను. ఏంతైన నొకచిన్నయుద్యోగమును సంపాదించుకొనవలెనని యతనిని కిష్టము గల్గియున్నదికాని తనకుద్యోగమునిచ్చువారును నిప్పించువారును లేరు. కోటిపల్లి పరిగిశాఖ శ్రీవిజయనగరపు మహారాజుగా రధికారులుగనుక వారా పరిగిశాఖ వల్లూరి శంకరరావుగారిని ప్రధానోద్యోగస్థునిగా నేర్పరిచిరి. ఆయన సద్గుణసంపన్నుడగును, ధర్మకార్యనిరతుడును, బహుజనోపకారియు నైనిమిక్కిలి గీర్తిగాంచెను. విజయనగర రాజ్యవిస్తారకులు ప్రస్తుతపు విజయనగరపుకోట నిర్మించిన ధన్యులు నగు శ్రీవిజయరామగజపతిమహారాజుగా రాకాలమున దేశమును బరిపాలించుచుండిరి. శంకరరావుగారి యధికారమూర్ధంబ నున్నప్పుడు కోటిపల్లి పరిగిశా మిక్కిలి యభివృద్ధి నొందుచు వచ్చెను. రామచంద్రుడు శంకరరావుగారి దర్శనము చేయుంచుమని కచేరీలోనున్న యుద్యోగస్థులలోనొందఱి నాశ్రయించి ప్రతిదినమును వారివీధియరుగులమీది సర్వకాలములయందుగూర్చుండుచుండెనుగాని వారు మాటలతోనేకాని క్రియలతోనాతనిని సంతోషపెట్టలేరి. తుదకుధైర్యము విసిగి రామచంద్రుడు తానే స్వయముగా శంకరరావుగారినిం జూడవలయునని యాలోచించి గుమ్మముదగ్గఱకు వచ్చి లోపలికిం బోవుటకుం బ్రయత్నించెనుగాని గుమ్మముముందల వెండిబిళ్ళలనువేసికొని పులితోలు ధరించి పూర్ణాధికారమును దరుపుచున్న రాజభటులా నిరువేదపిల్ల వానిని లోనికిం బోనీయరైరి. రాజభటుడొకడు శంకరరావుగారు నిద్రించుచున్నారనియు, మఱియొకడు క్రొత్తమనుష్యుని రానిచ్చినపక్ష

మున పంతులవారు కోపింతురనియు, వేఱొకఁడు పంతులవారు వ్యవహారమును జూచుచున్నారనియుఁ జెప్పి యందఱు వాని సభ్యంతరపెట్టిరి. ఒకభటుఁడు రూపాయి తన కిచ్చినచో రామచంద్రుని లోపలికిఁ దీసికొని పోదుననియు, మఱొకఁడర్ధరూపాయి యిచ్చినఁ దీసికొనిపోదు ననియు వారందఱు బేరములనాడి నారంభించిరి. లంచముల నిచ్చి రామచంద్రుఁడు శంకరరావుగారి దర్శనము చేయుట కిష్టములేక గుమ్మముముందఱ నాల్గుదినములు పడియుండియు, తుది కతఁడు పంతులవారి దర్శనము దొరకనందున విచారాక్రాంతుఁడై యుండెను. పూటకూటియింటనుండు టచేత తాను దెచ్చిన పదునాల్గణాలును వ్యయమయ్యెను. రామచంద్రుఁడు కోటిపల్లి గ్రామమునప్రవేశించి యయిదవదినము సాయంకాలము నందు శంకరరావుగారు కుడిభుజముమీఁద నెక్కినిరుమాలు నెడమభుజము మీఁద నుప్పాడలో బుమాయించి నేయించి చలువచేసిన సన్ననిదరీయు స్తరీయమును నై చి చేతిలో వెండిపాన్నుగల యొకనున్నని సన్న వేవెత్తై మును బట్టుకొని, టక్కుటిక్కుమని తొమ్మిదుగొన్న ముచ్చెలు ఛ్వనిఁజేయ రాజభటుఁ డొకఁడు ముందుగా నడిచి యెదుట వచ్చుచున్న మార్గస్థుల నందఱి నెత్తిగించుచుండ, నెవరితోడనో మాటలాడుచు, గోదావరి యొడ్డునకు జల్లగాలి నిమిత్తము వచ్చిరి. సమయమును నిరీక్షించి రామచంద్రుఁడు పంతులుగారి యింటనే వచ్చి యా యువ తెనకై పు తిరిగి నపుడు నమస్కరించెను. శంకరరావుగారును తిరిగి నమస్కరించి రామచంద్రునివృత్తాంత మడుగ నతఁడా మూలాగ్రముగా తన చరిత్రమును వినిపించెను. దానిని శంకరరావుగా రొకచిత్రమైన కథవలె విని యాశ్చర్యపడి రూపురేఖావిలాసములను బట్టి యాతఁడొకగొప్పయింటి వాఁడనియు హృదయ మిచ్చి మాటాడుటచేత నతఁడు నిర్దోషియనియు, రూపులనుబట్టిచాకచక్యము గలవాఁడనియుఁ దెలిసికొని తమకచ్చేరియం దిరువది రూపాయిలనిచ్చి యుండఁగా వాని నలని కిచ్చిరి. ముత్యాల

కోవవలెనున్న యతనివాత్సల్యతయు, పనియందుగల శ్రద్ధయు, పైయధికారులయందుఁ గలిగిన విధేయతియును శంకరరావుగారికి రామచంద్రునియందు దయఁగలిగించెను. తనపని నతివేగముగా ముగించుకొని రామచంద్రుఁడు కచ్చేరీలోనున్న మందమతులయొక్కయు, సోమరిపోతులయొక్కయు, పనులు గూడ చేసిపెట్టనాగెను. శంకరరావుగారు తప్పకచ్చేరీలోనున్న యుద్యోగస్థులందఱను లంచగొండులయి ప్రజలను గ్రహములవలె పీకుకొని తినుటచేత రామచంద్రుని కార్యమయిష్టముగుటచే లంచముల గ్రహించువారిని మందలించుచు, బాధింపుచున్న బీదకాపలకు సహాయముచేయుచు, నాతఁడు జనసమ్మతిపాత్రమైన పురుషుఁడయ్యెను. శంకరిరావుగారికి తరువాతి యుద్యోగస్థుఁడు రామరాజు పద్మనాభముగారు. శంకరిరావుగారికి నెలకు రెండువందలయేఁబదిరూపాయిలజీతము. పద్మనాభముగారికి నెలకు నూటయేఁబది రూపాయిలజీతి మున్నను నతఁడు లంచగొండులకిల్ల నగ్రిగణ్యుఁడై, తనకుఁ గావలసి నన్ని లంచములను గ్రహించుచు, క్రిందియుద్యోగస్థుల కిప్పించుచు, భార్యమెడలో నగలుచిగిచేసి లక్ష్మీదేవి దులతూగుచున్నందున. రామచంద్రుఁడు లంచములపేరియిన వినఁబడినింకి వాఁడికందఱకుఁ బరిమశితుఁడైయుండెను. దేశమునన్నున్న కాపులందఱును, తమయింట్లు కార్యములఁ జేయించి యాచించు బ్రాహ్మణుల నెట్లో స్వల్పదానములచేతఁ దృప్తిపఱుచుచుండిరి కాని, తమయింట్లు కన్నఁబడునాకే మాత్రమూటికి పాదపూజలు జెయ్యని పత్రికల నంపుచుఁ దమ కుపవాసపత్రికము నేర్పుచుఁ గచ్చేరీలోనున్న యీబ్రాహ్మణోత్తముల నెండఁ గూర్చుండఁబెట్టి ప్రాణంచియు, వారియను గ్రహాపాత్రులుగాకయే యుండిరి. ఈకారణములచేత రామచంద్రుఁడు చిన్న యుద్యోగస్థుఁడయ్యు తనకంటె ననేక రెట్లెక్కువ జీతముకల గొప్పయుద్యోగస్థులకుఁగూడ పత్రికలో బల్లెత్తి, తనపేరు చెప్పిన మాత్రమున వారు భయపడునట్లు ప్రవర్తించుచుండెను. తెక్కువ

వాఁడైనను సన్మార్గుఁడు, గొప్పవాఁడైన దుష్టునకు భయహేతువేకదా. రామచంద్రుఁడు డాయుద్యోగములోఁ బ్రవేశించిన యారుమాసములకే శంకరరావుగారి రతనికి ముప్పదిరూపాయిలపని నిచ్చిరి. రామచంద్రుఁడు దెప్పమును దురదృష్టవంతుఁడై నిరుక నింతతో మహారాజుగారు శంకరరావుగారిని నాలుగునందలరూపాయిల జీతమునిమిత్తము విజయనగరమునకు రమ్మని యుత్తరువుఁజేసిరి. శంకరరావుగారు వెంటనే ప్రయాణమై శ్రీ మహారాజుగారితో రామచంద్రుని సర్వవిధనిర్వాహములఁగూర్చి విన్నవింతు మనియు, త్వరలో సతిని కళిన్యుద్ధికిఁ దెత్తుమనియు, వాగ్దానముచేసి వెళ్ళిరి. ప్రాణికులు వెళ్ళిపోవుచున్నందునను విరహులవారు తినకు శత్రుపులగుటను రామచంద్రునకు శంకరరావుగారి పోక విచారముగా నుండెను. లాచగొండుల కంకుశమునలెనున్న శంకరరావుగారు వెళ్లిపోయి నందులకు సంతోషించుచున్న చిన్నయుద్యోగస్తుల యదృష్టమునను రామచంద్రుని దురదృష్టమునను శంకరరావుగారి యుద్యోగము పద్మనాభముగారి కయ్యెను. పద్మనాభముగారు ప్రాంతాధికారమును వహించుగానే, రామచంద్రునియందు ద్రోహమును గూడ వహించి యతఁడు చక్కగా బనిఁజేయుచున్నను, సోమరియనియు, నవిధేయుఁడనియు, పెంకెవాఁడనియు, ప్రాసిసఁదిల్ల తప్పకయుఁ దిట్టుచు, మహారాజుగారి కీసంగతిఁ దెలియఁజేతుమని బెదరించుచు, జీతములో సగము గుంజుకొలక్రింద నే తగ్గించుమని నానాక్షోభలఁ బెట్టసాగెను. రామచంద్రుఁడును దైవమునిందఁ బారమువేసి ధైర్యమే జయించునని శాంతించి యూరికుండెను.

అక్కడ నమలాపురములో రామచంద్రుఁడు డెందులోనో దిగ్రహణ హత్యఁ జేసికొన్నాఁడని యందఱు ననుకొనిరి. కృష్ణవేణమ్మ తెనకునూరుని నిమిత్తమే విచారించినట్లు విచారించెను. శరభరాజుగారును దన మూలమున నిష్కారణముగ బ్రాహ్మణహత్య సంభవమయినదని విచా

రించి సోమావధానుల నడిగి కొన్నిజపములు చేయించి దోషశాంతివి
జేసికొనుచుండెను. రాజగోపాల మాసహస్య మెఱిఁగినవాఁడేకనుక
తానుగూడ విచారించినట్లు నటించెనేకాని నిజముగా దుఃఖంపనులేదు,
తల్లిదండ్రులకావతఁ మావము నెఱుఁగఁజేయును లేదు. వెంకటరత్నము
బ్రహ్మానందభరితుఁడయి తన కింద్రాధిపత్యము వచ్చినట్లుండెను. పార్వతికి
వేరుసంబంధములు వచ్చెను. పార్వతివివాహపుఁగూట జ్ఞాపకమైనపుడెల్ల
శరభరాజుగారు రామచంద్రుని మరణమునకుఁ దానె కారణుండని వి చా
రించుచుండెను. గ్రామములోనివా రందఱు శరభరాజుగారితో నప్పుడి
ప్పుడు రామచంద్రునివిషయమే మాటలాడుచు, నతఁడు మహా సద్గుణుఁ
డనియు, వాని నెట్లేఁగొట్టినందున వానికిఁ బాపముకలదనియును జెప్పుచు
వచ్చినందున శరభరాజుగారికి రామచంద్రుని వెడలఁగొట్టినందులకుఁ
గొంచెముపశ్చాత్తాపముకలుగుచుండెను గాని యాయన కనుమానము సం
పూర్ణముగా నివారణముకాలేదు. ఒకనాఁడు శరభరాజుగారును, చాకలి
వాఁడును గలిసి రాత్రి జామైనతరువాత దొడ్డిపెర మత్యావశ్యక మైన
పనిమీఁదఁ బోవుచుండఁ గోవెలలో నొకనూఁతిగిడముదూరమున
నొకవివాద వినఁబడెను. అరాత్రివేళ చీఁకటిలో కలహమాడు చున్నవా
రెవరో తెలిసికొనవలెనని శరభరాజుగారు కొంచె మాగిరి. వివాదపడు
చున్న యామనుష్యులిద్దఱును శరభరాజుగారినికాని చాకలివానినికాని
చూడక తమ కదివఱకు జరుగుచున్న కలహమును మాసరై రి. శరభ
రాజుగారు నెళ్ళి యక్కడ నిలుచున్న తరువాత నాపురుషులకట్లు వివా
దము జరిగెను.

ప్రథమపురుషుఁడు—అంతకోపము గలవాఁడవైన పక్షమున నా
భాగము నాకు బాకీయేయనాదా? ఎంతన్యాయమో యంతనాకు
నిచ్చివేయి.

రెండవపురుషుఁడు—నీ కివ్వనలసినదేమో నేఁడివఱకే యిచ్చినాను.

నాదగ్గఱనిప్పడేమియు లేదు. నే నిప్పుడు పెద్దలోకి వెళ్లుటలేదు నాకాలు తెగవాఁచినది. అడుగుతీసి యడుగుపెట్టలేక యిట్లులుసిగా యని నే నేఁచ్చుచున్నాను.

పథిక—అవసరములు తీరినవిదాఁకా ప్రగుదాఁకి వెన్న తగులఁబెట్టి నావు. కావలసినదంతి నీచేతఁ జిక్కినదికదా. ని న్నెన్నియాటలన్నాన నాడెదవు. నాజుట్టుపీచేతిలోనున్నదికనుక నీవీలాగునఁ జేసినావు.

రెండ—(కోపముతో) నీవు నాకుఁ జేసిన సహాయము లేమిటి? నేఁచేసిన దోహములేమిటి? ఆవేళ నన్నప్రభు లమ్మగారి నచ్చిన సొమ్ము లో పాతిక రూపాయలు పుచ్చుకొంటివి. అంతికంటె నిక్కువ్వన యోగ్యుఁడ నాఁగలదు.

పథిక—ఛీ. నోరుముయ్యి; అమ్మినవాఁడు కేఁబది, కొనేవాఁడి నాకేఁబది, యనికామామొగటనేర్పఱ్ఱుచుకొన్నాది. నిక్కి నపాపికి నాకియ్యనక్క—అటి లేదా? కష్టపడియమ్మి నానాబాధలు పడవాఁడిము మేమును పయినుండి కొఱ్ఱుపెత్తనముజేసి యెక్కువలాభమును గొల్లపోవాఁడవు నీవునా?

రెండ—నెగనిల్లుతానేమి. పొట్టకూటికిఁ జేసిన వెధవవు. నీ కిన్నేను. నీయబ్బతోఁ జెప్పుతో. మెత్తిమెత్తఁగా నూరుకున్నంచుకా వేషములు వేస్తావు. నీవేషములు నాదగ్గఱ తీసిపెట్టు.

పథిక—నీబెదరింపులు నాదగ్గఱ కావు. బ్రహ్మచారివిధవవు. నీవీలాగే నొంతుకుఁ గోస్తావని నే నప్పుడే యనుకొన్నాను. నిమాటలు నమ్మి నిష్కారణముగ నేను రామచందుగింతో విరోధముదెచ్చుకొని యేమియెఱుఁగని పిల్లవాని నానాశిరంపలుపెట్టినాను. తిమ్మన్నట్లు నీవే తీసికొన్నావు. నీవ్రాసేనూ పోగయి వానికొంపఁ దగిలినాము. ఇంత దిక్కుమాలిన బుద్ధులున్న వికనుకనే పాముకఱచినది.

రెండ—నీవుమాత్రి మెన్నిపాములుగఱచినకుండ దాటఁగలవు? ఇల్లలుకఁగానె పండుగ కాలేదు. నీవు నన్నాక్షేపించ నక్కఱలేదు.

నాకంటె నీవు రెండాకులెక్కువచదివినావు. మంత్రిప్రగడహరి వంశమునఁ జెడఁబుట్టినావు. నీమూలమున శరభరాజుగారు తలయెత్తుకొని తిరుగడము లేదు.

పృథ—నీయంతదుర్మార్గుఁడనుగానులే. ఇంట జూదమొకటిపెట్టి యందఱిని యింటికిఁ బిలిచి కొంపలు తీయడములేదు. కూచిమంచివారంతా యగ్నిహోత్రములు కట్టించి కీర్తిసంపాదించుచున్నారు. నీవు బ్రహ్మచారివై లోకము తగులఁబెట్టుచున్నావు. సిగ్గులేక నీవు మాటాడవలెనా?

రెండవ—బ్రహ్మచారినైనా నీవలె ముండనుంచుకొని దాని చేతికూడు తినుటలేదు. అబ్రాహ్మణముండాకొడుకా, నోరుముయ్యి, సిగ్గులేదేమి?

పృథ—నాముండజోలినీకెందుకు. దానిసంగతి నీవెత్తకు. ఏమయిన నన్నను. రామచంద్రుని యుసురుకొట్టి చచ్చిపోతావు.

రెండవ—నేను తిమ్మగుంట్లు తీసికొన్నాను. నీప్రొంగవస్తువు లమ్మించినావు.

పృథ—వానిమేనమామ చచ్చినాఁడని దొంగవర్తమానము చెప్పించిన మహానుభావుఁడవు నీవేకాదూ? నేనాలాటిపనులు చేయలేదు.

రెండవ—ఫీ, విధివవు. చెప్పఁడేసికొనిచెంపలుపగులఁగొట్టుతాను.

పృథ—కొట్టకపోతే నిన్ను బ్రాహ్మణుఁడవుగావు. ఏదీ కొట్టు.

రెండవ—పాముగుచినప్పటినుండి నాకాలువాఁచి కదలనీయడము లేదు. అందుచేఁ లేవలేనుగాని లేకపోతే నిన్నీవేళ చంపివేతును విధవా.

పృథ—అటుని నేనేచేస్తాను. చూము (అని కష్టముతోఁగొట్టును.)

రెండవ—ఆఁఆఁ—కొట్టుకొట్టు. (అనిచేతులడ్డము పెట్టుకొనును) నీకాలాగు దొబ్బిదోవవచ్చినది. నీసంకటము కుదుర్చుఁగలనులే.

ఇట్లాపురుషులిద్దఱు నొకరిరహస్యము లొకరుబయటఁబెట్టుకొను చు కలహమాడుచుండఁగా శరభరాజుగా రామాటలు విని యందులో నొకఁడు వెంకటరత్నమనియు, రెండవవాఁడు శోభనాచలమనియుఁ గంఠ ధ్వనినిబట్టి యానవాలుపట్టి చాకలివానితోఁగూడ వారియెదుటకుఁబోయి నిలిచిరి. ఎదుటనిలిచిన శరభరాజుగారిని జూచి వెంకటరత్నమును శోభనాచలమును భయవిస్మయములతోఁ గదలలేకపోయిరి. అప్పుడు శరభరాజుగారు వారితో నిట్లనుమాటాడిరి.

శర—ఏమిరా వెంకటరత్నము! ఈవివాదమేమిటి. నీకు శోభనాచల మెందుకు పాప్పయ్యనలేఁడు నీకును శోభనాచలమునకును గల వ్యవహారమేమిటి?

వెంక—(తలవంచి యూరికొన్నాఁడు.)

శర—ఏరి దుర్మార్గుఁడా! నీవేమో సమ్మకముగలవాఁడవనియు నాకుఁ బ్రతిష్ఠతెత్తువనియు నేనుకొన్నాను. సత్పురుషుఁడైన రామచంద్రునికూటిలో దుమ్ముబోసిన మహానుభావుఁడవు నీవేనా? మామంతిపగిడవారి వంశమునఁ దప్పఁబుట్టినావురా! నీమాటలనునమ్మి నిష్కారణముగా రామచంద్రుని నీవఁగొట్టినాను. అతనిమనస్సెంతొక్షోభపడినదో! మేనమామ చచ్చినాఁడని దొంగవర్తమానము పంపి వానిచేదొంగ వస్తుపుల నమ్మించి యాసొమ్ములిమ్మారు ఎంచుకొన్నారా? అవురా! ఎంత వాఁడవురా! చండాలుఁడా!

(శోభనాచలముతో) ఏమయ్యా, నీకు బుద్ధిలేదు. అభము శుభము నెఱుఁగనికుఱ్ఱవాని తమ్ముండ్ల నపహరించుటకు నీకు చేతులేలాగు నచ్చిన వయ్యా! పాముగఱచి బాధపడుచున్నావు. నీకిప్పటికైన సిగ్గురా లేదూ? మీరిద్దఱు మేకఁ, ఆలును గప్పుకొన్న పెద్దపులులుగదా!

శోభ—(శరభరాజుగారి కాళ్ళుపూఁదఁబడి) అయ్యా! రామచంద్రుని సమస్తవిధముల భంగపఱచినాను. ఈవెంకటరత్నమును నేనును

గలిసి చేయరాని పాపములన్నియుఁ జేసినాము. తమరు తీమించినట్లయిన నింకొక్కసంగతినికూడఁ జెప్పెదను. తమ పిల్లవాని వస్తువులు——

శర——(ఆశ్చర్యముతో మాట కడ్డమువచ్చి) అవిటీపి కుఱ్ఱవాని నోట గుడ్డలుకుక్కినవారమీరేనా అయ్యో! ఇంకమిమ్మబ్రతుకనీయఁ గూడదు. మీరు లోకములను మిఁగినేయుఁగలరు. ఎంతవాఁడయిన నవ్వదురుగామీరు. అన్నా వెంకటరత్నము! మాయింటనుండి మాకుఱ్ఱవానినే చంపఁదలఁచుకొన్నావా? ఫీ నాయెనుటనుండి లేచిపో. నీమొగమును జూడఁగూడదు.

వెంక——(ఏడ్చుచు) అదుగో నేనేమియెఱుఁగనండి. మీపాదములసాక్షి.

శోభ——అయ్యా! మీసగసింహాముయొక్కవస్తువులు నేనును మఱియొక్కఁడును కలిసితీసినాము. వెంకటరత్నమందులో నేమియు నెఱుఁగఁడు. నావంటి మహాపాతకుఁడొక్కఁడులేఁడు. నేఁడు రామచంద్రుని గొట్టుటకు వెళ్లుచుండఁగా ముక్తేశ్వరము తోఁటలో నన్ను పాముగఱచినది. నేఁడు రోగముచేఁ దీసికొనుచున్నాను. నాకు బుద్ధివచ్చినది. ఇంక నేబ్రతుకను నన్నుక్షమించండి నాకభయమిచ్చినచాఁక మీకాళ్లుపడలను.

శర——ఓరీ వెంకటరత్నము. మాయింటనుండి లేచిపో. రామచంద్రుఁడు చచ్చిపోయినాఁడుగదా. నీమూలమున నాకు బ్రాహ్మణహత్య కూడ వచ్చినది.

వెంక——అతఁడు కోటిపల్లిలో నున్నాఁడట. చచ్చిపోలేదు.

శర——ఇఁక నాతో మీరు మాటాడనక్కఱ్ఱ పొండి.

అని శరభరాజుగారుపర్యాణమును మాకుకొని గ్రామము నకుఁ దిరిగివచ్చి యింట నందఱితో నాసంగతిని జెప్పఁగా వాఁకందఱును నిజము నేఁటికిఁ దెలిసినదికదాయని సంతోషించిరి. రాజగోపాలము పరివ శత్వమును జెందెను. శరభరాజుగారు బ్రాహ్మణులను శోభపెట్టుట

సంపన్నగృహస్థులకు క్షేమముగాదని యోజించి శోభనాచలమును వెంకటరత్నమును ఓమించిరికాని తిన్నగా విచారింపకుండ రామచందుని క్షోభపెట్టినందున పరిపరివిధముల నెచ్చుకొనుచుఁ బశ్చాత్తాపమును జెందిరి. మఱునాఁడుదయమునలేచి సోమావధానులను బిలిపించి, పార్వతిని రామచందునికిచ్చి వివాహముచేతుననియు, ముహూర్తమును బెట్టుమనియుఁజెప్పి మంచిలగ్నమును బెట్టించి, రాజగోపాలము శెరభరాజుగారు సోమావధానులును గలిసి రామచందునితోఁ సిసంగతిఁ జెప్పుకొనుటకు మధ్యాహ్నము బయలుదేరి కోటిపల్లి వెళ్ళిరి.

శేంకరిరావుగారు విజయనగరమునకుఁ బోవుటవలన నేఁబదిరూపాయిలపని కిచ్చేరిలో నూరికయున్నందున నాపనిరామచంద్రునకు నియ్యఁగూడదని పద్మనాభముగారు వ్రాసినను, శేంకరిరావుగారే సాహాయ్యముచేత నది రామచందునికే యయ్యెను. ఆపని యీతనికైన నెలదినములకు కోటిపల్లి పరిగణాయందుఁ గొన్ని తొందరులుగలిగినందున తన్ని వారి శార్థము మహారాజుగారు శేంకరిరావుగారి నక్కడికంపిరి. ఆయనవచ్చిన తోడనే వ్యవహారములన్నియుఁ జక్కఁబెట్టెను. ఆయన నాల్లుమాసములక్కడనుండిరి. కిమ్మనిమనుముగా శేంకరిరావుగారికిని రామచంద్రునకును బరస్పరానురాగ మభివృద్ధిఁజెందెను. శెరభరాజుగారును రాజగోపాలమును సోమావధానులును, వచ్చి రామచందునియిల్లు తెలిసికొని, యతని మొట్టికిరాగా వారిని జూడఁగానే రామచందునికి నాశ్చర్యపడెను. తరువాత వారి నందఱను రామచందునిఁ మర్యాదచేసెను. ఒకరి యోగక్షేమముల నొకరడిగిన వెనుక వారిట్లు మాటాడిరి.

శర—రామచందునీఁడా! నీకు నేనుమహాపకారమును జేసినాను. నిట్లు వాళ్ళిమాయలోఁ బడినావో చేనును నల్లపడినాను. నన్ను నీవు ఓమించవలెను.

రామ—మీరంతిమాట సెలవియ్యవద్దు. మీరుపోరబడినారు.

మీ రదివఱకుఁ జేసిన యుపకారమును నేను మఱువను. ఇది యెట్లు మీచలవేకదా?

శర—నేను మాపార్వతిని సేకచ్చి వివాహముచేసెదను. వివాహ మీవేళకుసరిగా నెలయున్నది. ఉభయులకుఁ గావలసిన సామ్మంతయు నేనే వ్యయముచేసెదను. మీబంధుప్రజల నందఱి నిలోఁగాఁ బిలిచి మా బంధుప్రజలకు శుభలేఖలు వ్రాసిపంపెదను. అప్పటికి నీవు సెలవ్రబుచ్చు కొని రావలెను. పాలకీలూడ నక్కడనేయుద్యోగముంతును. మేమింక పర్యంతన్ముములు చెప్పికొందుము.

రామ—మాసిసతండ్రిని మామేనమామను బిలువనవలసినది. అంతకంటె నాకు బంధుప్రజలులేరు.

రాజ—రామచంద్రుఁడా! శోభనాచలమును వెంకటరత్నమును తమలోఁదాము కలహమాడి చెయికరిగిహాస్యముల నెకరు బయలుపెట్టు కొనిరి. అది మాబాబయ్యవిన్నాఁడు. నిజము నేటికిఁ దెలిసినది. వెంకట రత్నమును లెనఁగొట్టినారు.

రామ—ధైర్యమునగ్రిహమున్నది కినుక నిట్లయినది.

ఇట్లువివాహముసిశ్చయించి మీరాతిథి నారందఱు నక్కడుండిరి. రామచంద్రుఁడు శోభనరాజుగారిని శంకరరావుగారిసెద్దకుఁదీసికొని పోయి దర్శనముచేయించి యుచితకాలపు విశ్వాసఘాతుకులనలెగాక తాను ద్యోగముచేయుచున్నను ధైర్యము శోభనరాజుగారియింటఁ దానున్నట్లు చెప్పికొనుట కభిమానము లేక యీయాయనతనికుఁజేసిన మహోపకారముల నెల్ల నుగ్గడించి వారిభరాజుగారి గుణములను తిగుసట్లు శ్లాఘించెను. వా రందఱును మఱునాఁడు పర్యాణమైపోయిరి. రామచంద్రుఁడు వివాహ నిమిత్త మొకినూసము సెలవిమ్మనియడిగెను. పద్మనాభముగారు వీలు లేదని యుత్తరువుచేసిరి. ఈవార్తామాత్రము రామచంద్రుఁడు శంకరరావు గారితోఁ జెప్పఁగానాయన పద్మనాభముగారిని చీవాట్లుపెట్టి సెలవు

నిప్పించిరి. వివాహ మొకవారమున్నదనఁగా రామచంద్రుఁడు నొకనాఁడు నిధియరుగుమీఁదఁ గూర్చుండిగా నతని పినతండ్రి జగన్నాథమువచ్చి కూర్చుండి రామచంద్రునితోఁ నిట్లుచెప్పెను. ఁనాయనా విన్నావా జరిగిన సంగతి. శరభరాజుగారు నీకుఁ బెనకొమాఱ్తెఁ నిత్తునని ముహూర్తము పెట్టించి యిమ్ములఁ బంపఁగనిబిలిచి తిరిగి నాలుగుదినములక్రిందట, వేఱే క్రొత్తసంబంధముచిక్కియుండుకొన్నారఁట. మనసంబంధముకంటెఁ గొప్పది దొరకొన్నారు. వెయ్యిరూపాయిఁగాలు వరిపిఱ్ఱిణరూపా యిచ్చినారఁట. గొప్పవారుగనుక వెల్లిపది. మన ఖిలాఁటిపనిఁ జేసినపట్టమున నాళీవాఁడు తాటియాకులుగట్టఁబడు. వారి నెవరు నోరెత్తిమాట లనలేక పోయినారు. గొప్పవాఁడఁటకే వినాశకాలవిపరీతబుద్ధియుండును. చూము వారుచేసిన సగుబొంకుపని.

రామ—(విస్మయముతోఁ) శరభరాజుగారాలాటిపనిఁ జేయుదురా.

జగ—చేయకేమి. అయన పైకాలాఁ గిగుపమనేకాని లోపల విషము. నిప్పు నీమిఁడనఁట. ఆశరభరాజుగారికి నీకియ్యనలెనని యున్నది కాని నీచపుసంబంధమని బంధువు లందఱు నాక్షేపించినారఁట. అందు చేఁ నీకు నేనొకసంబంధముఁ గుదిర్చినాను. నీకిష్టమున్న పట్టమునఁ జేసి కోవచ్చును.

రామ—పినతండ్రి పెద్దవాఁడవు. నీకిష్టమైన సంబంధము తీసికొనిరా.

జగ—కపిలేశ్వరములో మనవాఁడొక్కఁడున్నాఁడు. వారు శరభరాజు గారికన్న గొప్పవాళ్లు. సంవత్సరమునకు నాలుగువేలరూపాయిలువరిక భూములమీఁద వచ్చును. పిల్ల మకరమువంటిది. పెమ్మరాజు ప్రసాదరాయుఁడుగారి కొమాఱ్తె. నీమంచియోగ్యతనుజూచి నీకు పిల్ల నివ్వ నలెనని వారికున్నది. ఆయన మిక్కిలిమంచివారు. ఆయన వారము దినములలో నిక్కడికి వచ్చి నిన్ను జూచి ముహూర్తము నిశ్చయించుకొందురు.

రామ—గొప్పవాడిని నమ్మఁగూడదు. చెప్పెడుమాట యొకటి చేసెడిదొకటి.

జగన్నాథ మీవంటి మానమంత్రియు రామచంద్రునితోఁ జెప్పి మనునాఁడు వెళ్ళిపోయెను. శరభరాజుగారు వేఱుసంబంధము కుదుర్చుకొనుటచేత రామచంద్రుఁడు మునుపటి మునుఁగాఁడ్డమునకు నమలాపురము వెళ్ళిలేదు. జగన్నాథముగారు నెల్లసు పదిదినములకు నొకనాఁటగాతిని పండ్రెండుమనుష్యులు నాలుగు నెక్కి యుండుకాఁగా వేయించుకొని మంచిబట్టలు ధరింపుకొని పెమ్మరాజు పెద్దసీతారాయుఁడుగారు వచ్చిరి. రామచంద్రుఁడాయన కనుగొనఁబోయి తోడికొనివచ్చి మర్యాదచేసెను. ఆయనతోఁగూడి యొకబ్రాహ్మణుఁడు పసుపు, కుంకుమ, పండ్లు చాకిలి వానిచేతఁ బెట్టించి యచటఁబెట్టెను.

ప్రసా—లాభ్యా ఱుగా! మీపినతండ్రిగారువచ్చి మీతో మాట లాడినారా?

రామ—సంగతులన్నియుఁ దలిసినవి. ఆయన వచ్చినారు.

ప్రసా—వివాహ మిప్పటి కారున్నెక్కి దినములున్నది. సిద్ధముగా నుండుము. మాపెద్ద చిన్నతనమందు డబ్బుపడినపుడు మేము వెంకటేశ్వరి నాస్నిధ్యమందు వివాహము చేయుదుమని మ్రొక్కుకొన్నాము. అందు చేతి వాడిపల్లిలో నీకార్యము చేయఁదలఁచు కొన్నాను. నిక్కి నాఁటి పెండ్లియని సందేహాంపకుమని చెప్పి బ్రాహ్మణుఁడిచ్చిన పసుపు కుంకుమ రామచంద్రునికిచ్చెను. బోయీలు సవారీదీసికొని వెళ్ళిపోయిరి. బ్రాహ్మణుఁడును వారితో వెళ్లెను. పెద్దసీతారాయుఁడు గారొక్కఁడు మరునాఁ డుండిరి. అదునుమున నాలుగుగడియల పొద్దెక్కిన తరువాత రామచంద్రుఁడును పెద్దసీతారాయుఁడుగారును మాటలాడుచుండఁగా రాజగోపాలముఁవచ్చి రామచంద్రునితో నిట్లనిపి కారము కితవుగా మాట్లాడెను.

రాజ—ఏమోయి రామచంద్రుఁడూ! పరువైన నియోగుల

యింటఁ బుట్టినావుగదా! నీపేఁ బాటిబుద్ధు లెక్క ఁ జేస్తానన్నావుగా నీకు మాసంబంధ మిష్టమున్న యెడల రానలెను. ఇష్టములేని పక్షమున రామని స్పష్టముగాఁ జెప్పవలెను. నీమాత్రపు పెండ్లికొమకు మాకుఁ దొరకపోఁడు. మొగటనస్తారని చెప్పి మురారి గ్రామఁ బెట్టించి రాక మోసము చేయఁదలఁచుకొన్నావాఁ నలుగురుబ ఘువులలోఁ గాసు భాగునచ్చి తలదెత్తుకొనలేక పోయినాము. ముహూర్తానకు మాదాటిన తిరునాళ నీవు రావని మీపినతండ్రిగారు చెప్పినారు. అనుమాటమొకటి మాతోఁ జెప్పక పోయినావా?

ఆమాటలు విని రామచంద్రుఁ డాశ్చర్యపడుచుండఁగా పరిసార రాయుఁడుగారు తొందరపడ నారంభించిరి. ఇంతలోఁ శంకరరావుగారు గుమ్మముముందటకి వచ్చి "కామయ్యా! ఇక్కఁ జేనా" యని యడిగెను.

కామ—"ఇక్కఁ జేనండీ. అటుతో దిక్కు చూచి ముండాకొమకు నాకొంపఁదీసినాఁడు." అనియఁ జెప్పెను.

శంక—కామయ్యా! తొందరపడకు. సరగతియంతయుఁ జెప్పు.

కామ—అయ్యా! అతఁడొచ్చిన వాఁడు నాకొమాఁ ద నెత్తుకొని పోయి యీరామచంద్రుని కిచ్చి దొంగతనముగా వాడిపల్లెలోఁ బెండ్లిచేయఁ దలఁచుకొన్నాఁడు. ఈమర్మారుఁడు దినముననొక్క వేషము వేసికొని లోకమును మోసముచేయుచుండెను.

శంక—ఆతని చెప్పులమన్న తిమ్మిరిగ్గు మాతమ్ముని చెప్పులనుండి డివని చూఁడుచున్నది.

రాజ—ఓయీ పరిసారరాయుఁడా! సరగతియంతయుఁ జెప్పు. నిన్ను తక్కువశిక్షతోఁ బోనిత్తుము. లేనిపక్షమున నీపాట్లు నీవనుభవింపఁ గలవు.

పరి—అయ్యా! నన్ను క్షమించనలెను. నేటికి నేను దొరికినాను. మాది నిడదవోలు కాపురము. నాపేరు చామర్తి జగన్నాథము.

రామ—అయ్యా ! ఇతని పేరుయొక్క పొడియక్షరములున్న రుమాలు మాకుదొరికినది. దానిమీద ' చా. జ' యని యున్నది.

శంక—అతని వృత్తాంతము నంతను జెప్పనింక.

పరీసా—నేను చిన్నతనమునందె పితార్జితమగుద్రవ్య మంత యు జూదమునందు వ్యయపెట్టి బోసినై యమలాపురము పరిత్యజించి కూచిమంచి శోభనాచలమునకు స్నేహితుడనై యనేక పాపములను జేసినాను. శోభనాచలముయొక్కయు, వెంకటగిర్నిముయొక్కయు బ్రోత్సాహముచేత కట్టారామయ్యయను నేనుపెట్టుకొని, యీరామచంద్రుని మేనమామయచ్చినాడని కొంగవగ్గమాసమును జిప్పినాను. దేశీరాజు సూర్యనారాయణ యను పుష్పిట్టుకొని యిత్తడికంచెయు, గాజురాయి వేసిన యిత్తడి యుంగరమును రామచంద్రుని కిచ్చి బంగారపు వస్తుప్రులని యమ్మించినాను. శరభరాజుగారి కొడనకుమారుని నగలన్నియు నేను శోభనాచలమును దీసికొని పిల్లవానినోట గుడ్డలుకుక్కినాము. తరువాత నాకుమువారికిని వివాదమువచ్చినది. ఇప్పుడు రామచంద్రునితండ్రి జగన్నాధము నాయొద్దకువచ్చి రామచంద్రునకు శరభరాజుగారి సంబంధము వచ్చుట కోర్వరాజాలక యూపెండ్లి చెడగొట్టి బీదపిల్లను జేయుమని నన్ను వేడుకొన్నాడు. కాబట్టి నేనీవిధముగా నీబ్రాహ్మణునికొమార్తెను దొంగిలించుకొని రామచంద్రునకుం బెండ్లిచేయదలచుకొన్నాను. నేటికి మీచేత బిక్కినాను.

శంక—నిన్నువదలరాదు. ఏమోయి వీరాస్వామి ! ఈతనిని బట్టుకొని సంకెళ్లివేయండి.

అని సంకెళ్ళువేయించి చామర్తి జనార్దనమును విజయనగరమంపించెను. అక్కడి మహారాజుగారు రితనికి నాలుగుసంవత్సరములు చెరసాలలో నుంచమనట్లు శిక్షవిధించిరి.

అందఱు నాదినమున నిండ్లకుంబోయిరి. తుదువాడు శంకర

.ల

గారువచ్చి రామచంద్రునితో నిట్లనిరి. "అబ్బాయీ; నీకు నాకూమార్తె నిచ్చి వివాహముచేయవలెనని యున్నది. నీకుఁ జేసికొనుటకు నేమైన నభ్యంతరమున్నదా? మాపిల్లనుజేసికొన్నయెడల నీవుమిగుల నభివృద్ధి జెందఁగలవుసుమీ" యనిచెప్పగానే రామచంద్రుఁడు "మీరునన్ను క్షమించవలెను. నేనిదివఱకే శరభరాజుగారి కూమార్తెను జేసికొనుటకు నిశ్చయించుకొన్నాను. మధ్య నిజనాగ్దానమునిచ్చి యంతరాయమును గల్పించినవాఁడనగాని యుఁగాపాటికి వివాహమయియుండును. కాని మన నియోగులలోనెల్ల మంత్రిచ్ఛిన్నడవాఁడు మీకు, నీ కొప్పవాఁడు. శరభరాజుగారికి సంతత్సరమునకు మూఁడునేల రూపాయలు వచ్చును. ఆయన జ్యేష్ఠకుమారుఁడు రాజగోపాలనిష్పత్తు మాయింటనున్నాఁడు. అతనికి మీకూమార్తెనిచ్చి వివాహముచేయనలసినది. అన్నివిధముల నాకంటె గొప్పసంబంధము" అనిచెప్పగా శంకరరావుగారు "నివువారిపిల్లనుజేసికోవలసినది. మాట తప్పఁగూడదు నీపెండ్లియైనతరువాతి చూచుకొందము. నివు వెళ్లుము" అని చెప్పిరి. రామచంద్రుఁడు శరభరాజుగారి సంబంధముకంటె శంకరరావుగారి సంబంధమెక్కువదనియు, దానివలన తన కనేకలాభము లున్ననియు నెఱిఁగి మాట ముందుగానిచ్చి నందునను, చిన్నతనమునందు శరభరాజుగారియింటనున్న విశ్వాసముచేతను, శంకరరావుగారి సంబంధమును నిరాకరించి శరభరాజుగారి కూమార్తెనే చేపికొనుటకు నిశ్చయించి యమలాపురమునకు రాజగోపాలముతోఁ గూడ బోయెను. తోవనులో వారిట్లు మాట్లాడిరి.

రామ—నేను పెండ్లికిరానని మీతోఁ నెనరుచెప్పినాఁడు. ముపలా తమునాఁడు మీరేమనుకొన్నారు?

రాజ—ముహూర్తిమునాఁడు నివింకనువత్తువని కనిపెట్టుకొని కూర్చున్నాము. ఎంతసేపటికిని నివు రాకపోఁగా నెలవ్రద్దారిక లేదనుకొన్నాము. ఆమఱునాఁడు మీపినతండ్రివచ్చి "మావాఁడు మీపంబంధము

ను జేసికొనఁడఁట. ఆయన కింతకంటె నెక్కువవారెవరోవచ్చినారఁ. మీ యిష్టమువచ్చినట్లుమీరు చేసికొనండి" యని చెప్పెను.

ఆమాటలువిని రామచంద్రుఁ డాశ్చర్యపడి తనపినతండ్రియొక్క యోర్వలేమిసిగ్గుఁ దుదుఁ, దనతో నతఁడుచెప్పినమాటలును, బ్రసాదరా యుఁడుగారి సంబంధములును జెప్పి రాజగోపాలమును గొనుపుబ్రభ్రలను నట్లు నవ్వించుచు నమఁగాపురముచేరి శరభరాజుగారు మొదలగువారికిఁ గూడ నివృత్తాంతమును దెలియఁ జేసెను.

శరభరాజుగారు రెండవసారికే వివాహప్రయత్నములు జేసినందున వైశాఖశుద్ధనవమినాఁడు రామచంద్రునిఁ బాపట్లకిఁ బెండ్లియాడెను. రామచంద్రుని మేనమామయు నాతనికుటుంబమును దప్ప మఱి యేబం ధువులును బెండ్లికొనకున్నపుడు రాలేదు. పెండ్లివారికి విశ్వనాథశాస్త్రుల వారియింట విడిదినేర్పఱిచిరి. ఉభయులకును గావలసిన దినవ్యమంతయు నాశరభరాజుగారే స్వయముచేసి పెండ్లి సమస్తవైభవములతోడను జేసిరి. భోగ్యమైన తూర్యతాళములతోడను, ముత్తయిదువుల పాట లతోడను, పచ్చనిపందిరితోడను, విప్రశీర్వాదధ్వనులతోడను వివాహము మనోహరముగానుండెను. శరభరాజుగారు తమకు వసంబంధ మును దెచ్చుకొన్నవారి వారి బంధువులెవ్వరును రాలేదు. అమఁగాపుర మునందే విద్యార్థిగానుండి యచ్చటనే యపనిందపాలయి, మగల నాగ్రహ మునుండే కమనుర్వాదగా వివాహమాడుచున్న రామచందుని నుంచి, యందఱును సంతోషించిరి. అయిదుదినములును వివాహమైన తరువాత పదునాఱుదినములపండుగ యగునెఱుకను నమఁగాపురమునందే యుండి పిమ్మట బాపట్లకు వెళ్ళిరి. వివాహమైన రెండుమాసములలోనే శంకరరావుగారు తమకుమార్తెను శరభరాజుగారి జ్యేష్ఠకుమారుఁడగు రాజగోపాలమున కిచ్చి పెండ్లిఁజేసిరి. ఇట్లు శరభరాజుగారును శంకర రావుగారును వియ్యంకులగుటచేత రామచందునియందు శంకరరావు

గారు మునుపటికంటె నెక్కువదయగా నుండిరి. తరువాత రాజగోపాల మునకు శంకరరావుగారు విజయనగరమునం దుద్యోగము నిప్పించి యతనినచ్చటకే దీసికొనిపోయిరి. వివాహమైన యెనిమిదిమాసములకే పార్వతి వ్యక్తిరాలయినందున మఱినాలుగుమాసములకు శరభరాజుగారు పార్వతికి దగినసారెబట్టి కాంపురమునకు బంపిరి. పార్వతియు రామచంద్రుని కోటనల్లిలో కాపురము చేయుచుండిరి.



హేమలత.

హేమలత.

మొదటి ప్రకరణము.



ఒకానొక పూర్వస్మయసమయమున శరీరమునందంత భస్మము పూసికొని కాషాయాంబరంబులు గట్టుకొనిన యొకమూర్ఖుడు యమునానదితీరపునకు వచ్చుచుండెను. అతడేగ్రామమునుండి వచ్చుచుండెనో యేగ్రామమునకు బోవుచుండెనో యెట్టిగమనవారెవ్వరును లేరు. మార్గమధ్యమున నొకరిద్ద ఱాతనిని బలుకరించిరి. కాని వారి కతడొట్టి పరిత్యక్తస్థిరమును నీయలేదు. అది వేసవికాల మగుటచేతను, సకల జంతుభయంకరముగా నామధ్యాహ్నమున గామ్యసీమటచేతను, నామనుష్యుడు మార్గాయాసమునలసి డిస్సయుండెను. అతని యాయా సమునుబట్టి దూరపథ్రయాణము నతడు చేసెనని నిశ్చయముగా జెప్ప వచ్చును. అతడు కుమారిమి నలునదిసంనిధ్రదముల నయస్సు గలిగియు న్నను, నంతనయస్సుగలవానివలె గన్పడడు. ఆమనుష్యుడు పోడుగరి కాడు కాని కేవలము పొట్టియని చెప్పటకుపలులేదు. శరీరము చామ నచాయ గలదియైయుండును. ఆయనయుజ్జమవా రిందఱు నతడు సుం దరపురుషుడని యనకమానరు. లావుగానున్న శరీరమునం దాపాద మస్తకమును భస్మ మలఁదఁబడియుండుటచేతను మెడలో యజ్ఞోపవీత ము వస్త్రముచాటునుండి కనఁబడ కుండుటచేతను, నతఁడు జాతివిహీన మనుష్యుఁడో తెలిసికొనుట దుర్లభముకాని యాతఁడు మత్తిరిహిందూస్థాన వాస్తవ్యుఁడనియు నందు బ్రాహ్మణక్షత్రియ వైశ్యజాతులలో నొకజాతి

వాడనియుమాత్ర మూహింపవచ్చును. తీవ్రమైన సూర్యతాపములవల
బయలువెడలిన చెమ్మటచేత శరీరమునం దలఁదుకొన్న భస్మ మక్క
డక్కడ కరఁగిపోయి యతనిసహజకోమలమైన శరీరమును జూపుచుండె
ను. గడ్డమును జడలును నతఁడు యోగియని చెప్పుచున్నవికాని చక్క
గా నవి పెరుఁగకుండుటచేత నూతనముగా నాశ్రమస్వీకారము నొనర్చి
నట్లు చూపరు గ్రహింతురు. భగ్గుభగ్గుమని కాలుగాలుచుండినన్ను నెం
డవేడిమిచే శిరస్సు మాడుచుండినను, నతఁడు పాదరక్షలుకాని గొడుగు
కాని ధరింపకయే దినమంతయుఁ బ్రయాణము జేసెను. బైరాగులదగ్గఱ
నుండు కఱపాల, యతనిదగ్గఱ నుండెనుగాని యోగిజనుల కత్యంతప్రి
యములగు గంజాయియుఁ జిలుమును నందులేవు. యమునానదీతీరమున
నున్న మథురాపుర సమీపమున కతఁడు నాలుగుగడియల పొద్దువేళ
వచ్చినను నేమికారణముననో పట్టణమునఁ బ్రవేశింపక కోసికుదూరమున
నున్న మామిడితోఁటలో దాఁగియుండి సూర్యాస్తమయమయినతోడనే
యాస్థలమునువిడిచి, చీఁకటి కాల మగుటచేత నొరులకంటఁబడకుండ
యమునాతీరమునకుఁ బోవుచుండెను. నదీతీరమునఁజేరినతోడనే చంకను
న్న కఱపాల యొకమూలఁబడినైచి కాలుసేతులుఁ జన్నీటఁ గడిగి మొగి
ముపై నానిర్మలోదకములఁ జల్లుకొని నాలుగుపుడిసిళ్ళ నీళ్ళుత్రాగి య
చ్చట నిసుకతిన్నెపై నించుక శయనించెను. అప్పుడు యమునాజలబిం
దువులతోఁగూడ మలయమారుతమరుదెంచి యాశ్రమితుఁడువచ్చి
మీఁదఁజేయివైచి తట్టునట్లు కడుమార్దవాయాసము నొందియున్న యాతని
శరీరమును స్పృశించి యాయాసము నపనయించెను. ఆతఁడును సకల
జనములకుఁ గామైన యీశ్వరదత్త సౌఖ్యముచేత పరవశత్వమునొంది, కనులు
మూసికొని హాయిహాయియని కొన్ని నిమిషములవఱకును దనకష్టముల
నెల్ల మఱచిపోయెను. ఆసమయమునం దాకాశమున ననంతకోటినక్షత్ర
ములు మినుకుమినుకు మని జ్యోతులవలెఁ బ్రకాశించుచుండెను. అది

నిర్జనస్థల మగుటచే నిలకోఁడి, చిమ్మట, మొదలగుజంతువుల రొదతప్ప మఱియొకధ్వని యేమియు లేదు. నిశ్శబ్దముగనున్నట్టి యాస్థలమునందు శయనించినతోడనే యతనికిఁ దనపూర్వవృత్తాంతము జ్ఞప్తికివచ్చి వానిని విచారమునందు ముంచెను. వెంటనే యతఁడు 'హా దైవమా! ఎంతకష్టము గలుగఁజేసితివి. ఆహా! ఏమి తురకలదౌర్జన్యము. ఈమహమ్మదీయ పరిభుత్వ మెన్నఁడైన నశించునా!' యని తనలోఁ దా ననుకొనుచు నశేషముగాక నిచ్చిన బాష్పజలముల దుడుచుకొని యాకాశమువంకఁ జూచునప్పటికి చిన్నమబ్బుకనఁబడెను. అది క్రమక్రమముగా గొప్పదై యాకసమునంతను నాక్రమించుకొనుటచేతను, దానితో గాలిదుమారు నెచ్చటచేతను నగ్గలమువచ్చునని యోచించి యిసుకతిన్నెమీఁద బవ్వళించిన యీయోగి యెవఁడు పిలచఁదగుకొందునాయని చింతింపనారంభించెను. కొంచెమాలోచించునప్పటికి తాను పగలుదాఁగుకొన్న మామిడితోఁపుకును నదికిని మధ్యనున్న పాడుదేవాలయ మతనికి జ్ఞప్తికిరాఁగా నటకుఁ బోవఁబ్రయాణమయ్యెను. ఆదేవాలయమునకును నదీతీరమునకును గొన్నిగజములదూరముమాత్రమే యుండుటచేత నీమనుష్యుఁడు త్వరితముగా నడిచి గుడికైపునకువెళ్లెను కాని యంతకుముందే చినుకులారంభమై యెండచేఁగాఁగియున్న యోగిశరీరమును బడఁకునట్లుచేసి యాతినినవ్రయులఁ దడిపెను. ఱట్టతడుపు జల్లువాన కురియునప్పటికి మన బాటసారి దేవాలయపు ముంగలిభాగమునకు నడిచెను.

ఆదేవాలయము మనమువ్రాయుచున్న యీకాలమునాఁటికి శిథిలావస్థనొందినను బూర్వికాలమునందుఁ గొన్నిదినము లున్నతదశ యందుండెను. క్రీస్తుశకము ౧౦౧౬ వ సంవత్సరమునందు గుజనీమహమ్మదు హిందూదేశముపై దండెత్తి జగత్ప్రసిద్ధి పుణ్యక్షేత్రమగు మధురానగరమున నీదేవాలయమును దోఁచుకొని స్వామివిగ్రహమును స్వహస్తములతోఁ బెకలించి దేవాలయములనెల్ల భూమితో మట్టుపుఁ

చేసెను. ఈదేవాలయ మూరుబయట నుండుటచేత మ్లేచ్ఛప్రభువు స్వయముగా నాశనము జేయలేదుగాని తిద్దుటులు విగ్రహనాశన మొనర్చియందు సైన్య మప్పీటనున్నంతకాలమును దాము వశించిరి. అనాఁటనుండియు నాకోవెల శిలావిగ్రహశూన్యమైయ్యు నప్పుడప్పు డర్ధరాత్రి ములయందు మనుష్యవిగ్రహములతోఁ గూడియుండుటఁగలదు. దూరదేశస్థితయాత్రికులను జేయుమన్న బాటసారులను, దరిద్రనంతులను వణిజులను దోఁచుకొని స్త్రీలను బెఱబట్టి స్వచ్ఛందవిహారముసేయు దుర్గ్రహపరులగు చోరులకును దురాచారులకును నాదేవళము శరణ్యం బైయుండెను. అందుచేత గ్రీష్మము పెట్టినతరువాత మధురాపురివాస్తవ్యులెవ్వరు నాదేవాలయప్రాంతములకరుగరు. అరిగిన నపాయములేకారు. ఒకనాఁడు శవదహనమైన గుర్తులు కనఁబడుటవలసను నింకొకనాఁడు మనుష్యులు ధరించు కొన్నినస్త్రములును జలమును గన్పట్టవలసను జనులా ప్రాంతమునకు బొత్తుగా వెచ్చటమానిరి. ఈప్రదేశమునకు నలుదిసలను పట్టణమునన్న వ్యక్తులు పెట్టనికోటవలె నుండుటంబట్టి చోరులకు సదుపాయ మెక్కువగనుండెను. ఆయాలయము నందుఁ బూర్వము ప్రాచ్యమైన మురళీనాదమొసఁగుచుఁ గాళీమహిమ గలపై నాట్యములపు శ్రీకృష్ణుని విగ్రహముండెనని పట్టణమునఁగల వృద్ధులప్పుడప్పు శాస్త్రములను బ్రమాణమనఁ డెనుకొనుచుందురు. తురుష్కులుచేసిన నాశనమునకుఁదోడు కాలముఁగూడ దేవాలయ ప్రాకారమును నాశనదేనతి పాలుచేసెను. పునము వర్ణించెడు కాలమునాఁటికి ముఖ్యాలయమొకటి తక్కఁ మఱియేదియులేదు. ఆయాలయము సహజముగా నంధకారబంధురమైయుండెను. నాటిరేయి మేఘములచే గుడియుండుఁ జీకటి యదిరౌల్లధకముగి నుండెను. మన తెరువరి తడిసిన వస్త్రముల నారఁగట్టి కిటీపాలయందున్న పొడిబట్టనుదీసి కప్పుకొని మహాగుహవలె భయంకరముగానున్న యాదేవళముఁ బ్రవేశింప జంకుచుఁ

జలిబాధ కోర్వఁజాలక లోనఁ జొరఁబడి తప్పటమగు లిమచుఁ గొంత దూరముపోయి పూర్వము విగ్రహముంమనట్టి యున్నతస్థలమునఁ గూర్చుండెను. అతఁడక్కడఁ గూర్చుండి తన పూర్వాశ్రమ సంబంధమగు దుఃఖాలోచన సముద్రమున మగ్నుఁడై పరవశత్వముఁ బొందియుండ నా నిర్జన ప్రదేశమున నతనిఁ మనుష్యుల యలికిడి వినఁబడి యాతనిఁ జింతాసమాధినుండి మేలుకొలిపెను. నిర్మానుష్య ప్రదేశమున నరుల యలుకు డగుట కతఁడాశ్చర్యపడి యది నిజమా యబద్ధమా యని వితర్కించుచుండఁగా నిద్దఱు మనుష్యులు చీఁకటియందుఁ దళతళమెఱయు చున్న ఖడ్గములు హస్తములఁదరియించి గుమ్మముముందరనిలవఁబడిరి. అప్పటికి నర్ధరాత్రమైపోయియుండును వారిదేహములంతగాఁ దడిసి యుండలేదు. చేతులనున్న ఖడ్గములను గోడకుఁజేర్చివైచి గుమ్మము ముందఱ నిలిచి దేహములను దుమ్ముకొనుచు వారొకరితో నొకరు మాటలాడక యెవరి నిమిత్తమో నిరీక్షించుచుండిరి. ఇట్లుకొంతసేపుచూచి వారిరువురు లోనఁ బ్రవేశించిరి. అందొకఁడు మహారాష్ట్రుఁడు రెండవవాఁడు తురుష్కుఁడు. తురుష్కుఁడు గ్లీస్టకాయముతోను గూలములనలెనున్న భుజద్వయము తోను గుండెలను దాఁకుచున్న నల్లని గడ్డముతోడిని జూచువారికంద అసును భయమును గల్గించుచుండెను. భయంకరమైన యాతని ముఖాన లోకనఁజేసినవా రందఱును దయయనున దతనియందు లేదని నిశ్చయము గఁ జెప్పఁగలరు. మహారాష్ట్రుఁడు కొంచెము గొప్పకుటుంబమునం దుద్భవించినను గాలవశమున ధనాదులు గోలుపోయి దురాచారులస్నేహముఁజేసి దౌర్జన్యములం దారితేఱెను గాని ముఖవిలాసముఁజూడఁ గొంచెము జాలిగలవాఁడని తోఁచును. అయినను దొంగతనము మనుష్యవధ మొదలగు దుష్కార్యముల నాచరించునెడ జంకును సందేహమును నిరు బ్బడపరకును లేవు. అదివఱకు గోడలకుఁ జాఱిగాఁ జేసిన ఖడ్గముల నొరలలోనుం చి వారు దేవశర్మ మునుముందరఁ గూర్చుండి యేదో యోజింపుచుండిరి.

అందు మహామ్మదీయుఁడు మహారాష్ట్రునిఁ జూచి యిట్లనియె.

"నందా! బొలాజి యింకనురాకుండుటకు నేమి కారణము? అతనినూర్గమునం దెవరైనఁ బట్టుకొనియుందురా?

నందు—గులామ్లీ! నీకింత వెఱ్ఱిదెందుకు? మనబొలాజీ యిదివఱ కెన్నఁడైనా నొకరిచేతఁ జిక్కినా? అతఁడు దేవాంతకుఁడని యెఱుఁగవా?

గులా—అవును? నేనెఱుఁగుదును. అందుచేతనే మనకేవఱ కెన్నఁడును డక్కివ్వర్తనలని భయములేదు. మనరహస్యము బయలు పడలేదు?

నందు—మనచేత సీకార్యములఁ జేయించుచున్న రిహిమాఁఖాసలాయుద్దీను చక్కివ్వర్తనగ నొప్పయుద్యోగమునం దుండఁగా మనకు నెవరిభయమును లేదు. అతఁడు సుఖవంతుఁడగుఁగాక!

గులా—మొన్నటిరాత్రి స్త్రీలను దోఁచుకొన్నపుడు దొరికిన నగలలో నెన్నవంతు మనము తీసికొనునట్లు పరిభవుగా నేర్పఱిచినారు?

నందు—ఎంతియిచ్చిన నంతే మనమును బుచ్చుకొందము.

గులా—అదిసగ. కాని యీదినమున మనుష్యులను నఱికినట్లు నివిదివఱకెప్పుడు నఱకియుండలేదు. ఒక్కడెబ్బకు రెండుతునకలుగదా! వహావ్వా? శెహాబాస్. అటువంటి యేటు మరిదొరకదు.

నందు—అదియొకలెక్కా? నెలదినములకిందటఁ బ్రయాగలో యాత్రార్థిమరుగుఁదెంచిన యోఘులను దోఁచుకొన్నపుడు దయాదాక్షిణ్యములులేక స్త్రీలను శిశువులను గూడ నఱికివేసినాను. నాఁడు నీవు చూడలేదా?

అని వీరిరువురు సంభాషించుకొనుచుండఁ బోతవిగ్రహమువలెనాలయమధ్యమున సుఖాసీనుఁడైయున్న మనబొటసారి భయముచే గడగడవడఁకుచు నేమియుఁ జేయలేకయుండెను. వారిసంభాషణమునుబట్టి. ని మనుష్యహంతకులని యతఁడు తెలిసికొనెను. వారిదివఱ కితనినిజూపక

తమరహస్యములు బయలుపఱచుకొనుచుండిరి. అప్పుడు నందుఁడు కొంచెము గంజాయిపీల్చనలెనని కోరి సంచిలోనున్న చెకుముఁకాతిని యినుపముక్కను దీసి వానిరాపిడిచే నగ్నిని సృజించి చిలుములో గంజాయియాకును బొగాకును నించి యంపు నిప్పంటించి తాను నాలుగు గుక్కలను తాగి గులామున కందిచ్చెను. ఈనిప్పవెలుతురున గులాము మనుష్యుడాలయమున నున్నట్లు జాడకట్టి తనయనుమానమును నందుని చెవిలోనై చెను. సహజలక్షణమైన కార్యమునకు గంజాయి మత్తుతోడ్పడ, వెంటనే నందుఁడు తాగిచుబాముపలె లేచి మనబాటనారి యున్నపైపున కరుగుచుండఁగా గులా మాతని వెంబడించెను. అదివఱకే భయకంపితుఁడైన మనతెరువరి యీదురాత్ములు తనపైపు వచ్చుచుండుటఁజూచి కెవ్వున నఱచి స్మృతియెఱుఁగక తనయున్నస్థలమునుండి కిందఁబడెను. అతనిఁజూచి నందుఁడును గులామును నాశ్చర్యపడి యెందోరులతో నిట్లు సంభాషించిరి.

నందు—అరే! అన్నయ్యా! ఎవఁడురావీఁడు?

గులా—ఏవఁడో మనమాటలువిని మనగుట్టు బైటఁబెట్టఁదలంచినదొంగ.

నందు—ఈచండాలు నిష్ప్రజేమి చేయుదము? ఏదీ కత్తి యీలాగునతే

గులా—కత్తితోఁ గొట్టవద్దు. ఈలాగునఁ జేయుదము. (అని చెవిలో రహస్యముగాఁజెప్పెను.)

అట్లిరువురుఁ గూడఁబలుకుకొని నిస్పృహాహృదయుఁడైయున్న యాదీనునినోట గుడ్డలఁగుక్కి శిరస్సుకొఱకును బాదములనొకరును బట్టుకొని మోపికొనిపోయి యతఁడు గిజగిజ తన్నుకొనుచున్నను వదలక నదీతీరముఁజేరి లోతునీటందిగి "చావుముండకొడక" యని వాని నందుఁ

బాఖ్యాలై చిరి. తరువాత వారిరువురు నాలయమునకువచ్చి యాతని కష్ట పాలను వెదకి యందుండి కొన్ననస్తువులను సంగ్రహించి తమప్రియ మిత్రుడైన బాలాజీ రాఁడని నిశ్చయించుకొని యథేచ్ఛం జనిరి.

రెండవ పరిచ్ఛేదము.

ఆగ్రామమునకు రమారమి పదునైదుక్రోసులదూరమున, 'పాలి' యను చిన్నగ్రామము కలదు. తత్పరిసరమునన్న మండలమునకు దానిని ముఖ్యపట్టణముగ నెన్నుకొని యందొక ప్రతినిధి నేర్పఱచి యాత నికి సర్వస్వతంత్రాధికారమిచ్చి చక్కని ధైర్యము గలాయుద్దీను పరిపాలన మొనర్చుచుండెను. పాలిసర్కారున కీసమయంబున రహీమాను ఖాను ఖిల్లాదారుగ నుండెను. అతఁడు మొదట పూనీక దేశమునుండి వచ్చిన బానిసవాఁడయ్యుఁ దనస్తోత్రపాత్రనైపుణ్యమునలో దురాచార సంపత్తిచేతనో యాలాయుద్దీను చక్కనిధైర్యకాస్థైర్యములోనివాఁడై నా నాటికి నున్నతపదవుల నొందుచుఁ దుదకు నీయధికారమునొందెను. ఈతఁ డినూతనపదవినొంది యిప్పటికి మూఁడుసంవత్సరములైనది. అధి కారపాత్రుఁడైనదిమొద లాతఁడు గర్వోన్మత్తుఁడై రాజకీయోద్యోగస్థు లనందఱ నగౌరవంబుతోఁ జూచుచు నిజాధికారమునకు లోఁబడిన ప్రజ లనఁకేక కష్టములపాలుచేసి జనవిరోధియై యుండుటయేకాక యతఁపుర స్త్రీలను జెఱపట్టుటయు మరాచానులచే దొంగతనములఁ జేయించుట యు లోనగు దుష్కార్య వ్యాపారుఁడై యహోరాత్రములు మద్యపాన మత్తుఁడై స్త్రీజన మధ్యంబునఁ గాలము బుచ్చుచుండెను. అది చిన్న గ్రామ మగుటచే నచ్చటనున్న యుద్యోగస్థులలోనెల్ల ఖానుగారే మహోన్నతపదవినున్న కారణమున జనసామాన్య మాతని నవాబని చెప్పుకొనుచు నతని కటాక్షపాత్ర లగుటకు యత్నించుచుందురు.

వెయ్యేల, చండతరమైన ఖానుయొక్క పరిపాలనచేఁ బ్రజలు మలమల మాడుచు నన్నవస్త్రములకు దూరులై యాతని మరణమెదురుచూచు చు సాధ్యమగునేని తామె యాతనిఁ దుదముట్టింపఁ దలంచుచుండిరి. ఈతఁ డన్యమతస్థులగు హిందువుల కెల్లఁ గ సదాచారపరాయణు లగు మహమ్మదీయులకు ననిష్టుఁడుగ నుండెను.

కీ॥ శ॥ ౧౩౦౧ వ సం॥రమున వేసవికాలమున నొకనాఁటిమధ్యాహ్న ము పదుగురుమనుష్య లశ్వారోహణ మొనర్చి పాలిగామనుమీఁదము నకు వచ్చుచుండిరి. అందు ధనశాతురంగమునెక్కి మన్మథునివలె లావణ్య నిధియైన యొకరాజపుత్రికుమారుఁడు సేనానాయకుఁడై తోడివారలను దనమృదుమధుర వాక్యములచే హెచ్చరించుచు నొడతాపమునకు నున్న రనుచు నచ్చుచుండెను. మదనసింగు రమారమి యిరువదియైదు సంవత్స రముల వయస్సుగలిగి మూర్తీభవించిన పూర్ణయౌవనమువలె సర్వాంగ సౌష్ఠవముతోడను నిరంతర మందహాసవిలసితమైన మొగముతోడను, విశాలవక్షస్థలముతోడను జూచువాండ్లకు మెచ్చునట్లుండెను. అతని ధనశాశ్వమువీఁద పారసీకదేశపుఁ జిను చేయఁబడియుండెను. చలువ చేసిన తెల్లనిపరాయి దొడుగుకొని విశాలమైన జర్కీ కొలుతోఁ గలతల మని సూర్యకాంతిచే మెఱయు తలపాగనుష్ఠించి, నిగనిగకాంతులను గ్రక్కుచున్న నల్లమొహమ లంగరకదొడిగి, నడుమును పటకాతో బిగిం చి, పైనున్న కాశ్మీరశాలువ నెండకడ్డముగ మీఁదవైచుకొని గుఱ్ఱమును మాటిమాటికిఁ జబుకుతో బెదరించుచుఁ బ్రయాణముసేయుచుండెన. క్షత్రియకులశిరోభూషణుండును, దన యేలికయుఁ జిత్తూరురాజ్యసంరక్ష కుఁడనునగు భీమసింగునకు మదనసింగు బాలుఁడయ్యు నాంతరంగికుఁ డగుటచేత స్వామికార్య నిర్వహణమునకై యప్పు డాగ్రానగరమునఁ గారణాంతరమున వసించుచున్న చక్రవర్తియొద్దకుఁబోయి తనప్రభువు పంపిన సందేశమును దృష్టికరముగా నిర్వర్తించి చక్రవర్తిదయసంపాదించి

తిరిగి చిత్తూరున కతఁడుపోవుచుండెను. అలాయుద్దీ నతనితోఁగూడ నాజరుజంగను నతనినిచ్చి పాలిగ్రామమునకు మదనసింగునకు సహాయ మొనర్పవలసినదని పంపెను. నాజరుజంగు హిందూస్థానివాసులగు మహమ్మదీయులలోఁ బ్రఖ్యాతిగన్న వంశసంభూతుఁడై గుణములచేఁ దనవంశమునకుఁ గీర్తిఁ దెచ్చుచుండెను. చక్రవర్తి కాతనియందు గొంత నమ్మకముగలదు. మదనసింగును నాజరుజంగును సహజసద్గుణసంపన్నులు కనుక నాగాగ్నిగరమునం దున్నప్పు డిరువురకు స్నేహమయ్యెను. అట్లి ద్దఱును బయలుదేఱి పాలిగ్రామమునకు నచ్చుచుండఁగా మార్గమధ్య మున బండిపోటుదొంగల సంఘమొకటి వారిపైఁ బడ శౌర్యశాలియగు మదనసింగు నాజరుసహాయమున దొంగలనందఱఁ జావఁదోలి యందనే కులవధించెను. స్వభావసిద్ధముగ నతఁడు మోటుసోరనయుఁ దెగువయుఁ గల శరీరలక్ష్యములేనిసాహసుఁ డగుటచే సంపూర్ణజయము నొందినను మెడమీఁద చిటికెనవ్రేలు పొడవుగల గాయము నొందవలసివచ్చెను. ఎండవేడిమిచేతను, గాయపుమంటచేతను తాళఁజాలక రెండు మూఁడు పర్యాయము లతఁడు మూర్ఛిల్ల సిద్ధముగనుండి నెంటనే వెలివిఁడెచ్చు కొని కష్టముమీఁదఁ బ్రయాణ మొనర్చుచుండెను. ఏకధారగ నీవిం చుచుఁ బూపరకుఁ గనులు మిరుమిట్లుగొలుపుచక్తముచే నతనియంగరకా లన్నియుఁ దడిసి శరీరమున కంటుకొనిపోయి మిగులబాధాకరముగనుండె ను. మదనసింగుతోఁ జిత్తూరునుండినెచ్చిన సేనకు లేవురును భయకంపి తులై నోటమాటలేక హృదయస్థితవిచారమును నేత్రబాష్పములవలనఁ దెలియఁజేయుచుండిరి. స్వల్పకాల పరిచయుఁడైనను నాజరుజంగు తనమి త్రునియవస్థకు మిగులఁ గుందుచు నతనికి ధైర్యముఁ గలిగించుటకు బహువిధప్రయత్నంబులు సలిపెనుగాని యవియెల్ల వ్యర్థములయ్యెను. కొంతసేపు నిశ్శబ్దముగ నయ్యశ్వికులు నడచిరికాని తుదకు నాజరుజం గసహితశ్రీకుమారునిఁ బలుకరించి "నాలుగుగడియ లోపిక గలిగి

యుండుము. గ్రామసమీపమునకు వచ్చినారము. అచెట్లచాటున నున్నదే పాలిగ్రామము" అని హెచ్చరించి కొంచెము మంచితీర్థ మతనికిఁ ద్రా నిపించెను. సీతాగ్రిగి సేదదేఱి రసపుత్రీడు ధైర్యమునుబూని గుఱ్ఱ ముపఁ గూర్చుండగా మరల నాజరుజంగిట్లనియె. "ఈగ్రామమున మాబంధుప్రీడును జక్రవర్తికిఁ బరమాప్తుఁడునునై న రహీమానుఖానున్న వాఁడు. మనకు సమస్తోపచారములు సతీడుచేయును" ఈమాటలతిరు వాతి నిశ్శబ్దముగా వారిందఱునడచుచునప్పటికి గ్రామము వారియెదుట ననతిదూరమునఁ గనఁబడెను. ఈయిరువ్వేకులు గ్రామసమీపమున కరు గుట, ఖానుయొక్క సేవకులు కోటబురుజులమీఁదనుండి దూరముననే చూచి రహీమానుఖానున కెఱిగింప సతీడును సముచితవస్త్రములు ధరించి వారినెదుర్కొని సగౌరవముగ నాదరించి మదనసింగుయొక్క దుర్వృత్తమునుజూచి గాయమునుమాన్పి మంగలివానిక్రి వర్తమానము నం పెనుగాని యతీడుపొలేనందున నొంచెమువిచారించి ఖాను నాజరుజం గుతో నిట్లనియె. "తమ్ముడా! మంగలివాఁడు లేడని మనము విచా రింపనక్కఱలేదు. అపలమరుమున నొకవృద్ధుండగు బావాజీకలఁడు. అతఁ డింపుర్తైనను గాయములను గిపునిగిసుగి బాగుచేయును. ఈతని నటకుఁ దీసికొనిపోండు" అనిచెప్పి తనసేవకులలో నొకనిని మఠమును జూపుమని పంపెను. మదనసింగును మెల్లమెల్లగా మఠమునకుఁ దీసి కొనిపోవువఱకు రాత్రి నాలుగు గడియల కాలమైనది. బావాజీయును నాయంకాలానుష్ఠానములను దీర్చుకొని భోజనముచేసి పండుకొనుటకు సిద్ధముగనుండెను. ఖానుచేనంపఁబడిన పరివారము ద్వారమువననుండి ఖానుయొక్క సేవకుఁడు "బావాజీ మహారాజ్" అని కేకలువేసి తెలుపు పట్టెను. బావాజీ యీతని కంఠధ్వని నానావాలుపట్టి తనకడ కతఁడెవ రినో గాయముపడినవానిని దోడుకొని వచ్చెననియెఱిఁగి తనపక్కను బవ్వళించిన మనుమరాలిని మెల్లగఁ జేతితోఁదట్టి "హేమలత! హేము

లత! తలుపుదీయవమ్మ' యని పిలిచెను. సాధుశీలయు నవనీతహృద
యయు నగు హేమలత తనపితామహుడు పిలిచినంతటనే లేచి తన్నతడు
పిలిచినకారణ మరసి నిదాభారముచే గనులు నులుముకొనుచు నతిదీర్ఘ
మగు వేశాభరమువిడి పిక్కలపైఁ బడి మెలమెల్లగఁదలుపుదీసెను.
అపుడు రాజసేవకులనలగ వేయుఁబడిన కాగడాల నెలుతురున హేమలతి
ముఖము సంపూర్ణశరత్కాలచంద్రిమండలమువలె ముద్దులమూటఁ
గట్టుచుండుటచే నొకనిమిషమునఱుకును వారందఱు నిశ్చేష్టులై యదన
సింగుచేయక్క యనిష్ఠనుమఱచి యనిమిషత్వమునొంది యామెను జూచు
చుండిరి. వారియాశ్చర్య మొక కొంతతగ్గునఱు కామె తాతదగ్గఱకుఁ
బోయెను. అంతట సేనకులు నృద్ధునితోఁ దమరాకకుఁ గారణ మెఱిఁగించి
[redacted]ంగకయున్న రాజపుత్రిని జూపిరి. వృద్ధుఁడును వానికి
బిక్కగదిలో నొకమంచము నేయించి పూర్ణాంధుఁడు గనుక గాయ
మును దనహస్తముతోఁ దడవి ''యిది చిట్టమైనగాయమే. అయినను
రామదేవుని దయచే నాకది సాధ్యమగునని తోఁచుచున్నది. మీరం
దఱు నావలకుఁబొండు. ఒకరుమాత్రి మిచట నుండుఁ''డని చెప్పి వారినం
దఱి నవల కంపకముండే యంధుఁడయ్యు నేత్రిము లున్నవానికంటె
నేర్పుగ గాయమునుగట్టి దానిపై నొక పట్టికట్టెను. అంత వార్ధక
మున నతనికిఁ గలయోపికకును నపారపరిజ్ఞకును సందఱు నాశ్చర్యపడి
కన్నులున్నపుడంటె నేర్పరియైయుండునో'' యని యోజించు నారంభిం
చిరి. తరువాతవారిపరివారమున నొక్కనిదక్క తక్కినవారలనందఱి
నావలకంపి వృద్ధుఁడు మనుమరాలినిజూచి,''అమ్మాయి ప్రొద్దుపోయినది
పండుకొను'' మని చెప్పెను. కాని యెందుచేతనో హేమలతకు నిదరి
రాకుండుటచే చాదా! ఈయనయనష్ఠను నేను కొంతవఱకుఁ గనిపెట్టి
యుండెదను. పెద్దవాఁడవు నీవు నిదరిపొమ్మ నే నిదివఱకు నిదరిపో
యినా' నని వ్యత్యుత్తరమిచ్చి తా నామంచమువద్దఁ గూర్చుండి మదన

సింగు లక్షణములఁ జూచుచుండెను. యోగియు మదనసింగుయొక్క యనుచరునివలన నతఁ డుత్తమరసపుత్రివంశస్థుఁ డని యెఱిఁగి గాయము తగిలిన కారణ మడిగి తెలిసికొని పిమ్మట నిద్రిపోయెను. రవిపుత్రిం చును సుఖముగఁ గొంతవఱకు నిద్రించెను. హేమలత యతనిమంచము దగ్గఱఁగూర్చుండి తెప్పవాల్పక చూచుచుండెను. హేమలత యసమా నరూపలావణ్యములయఁ దాకాలపు స్త్రీలలోనెల్ల శిరోరత్నమై యుం డెనని చెప్పుటకుసందియములేదు. నిరంతరము నామెను బొయికుంచు సద్గుణములుతక్క తదితరభూషణము లామెకడలేవు. ఆకర్ణాంతవిశాలనే త్రములును, దొండపండువలె సహజారుణ్యముగల మోవియు వంకరతి రిగి విండ్లనలెనున్న కనుబొమలును, నిరంతరమందహాసమును, నామెము ఖారవిందలావణ్యమును బరిపూర్ణత కొందించెను. ఆమె పితామహుఁ డాగ్రామము వచ్చినప్పుడు బాలికగ నుండుటచే శుక్లపక్షచంద్రిమండల మువలె దినదినప్రవర్ధమానమగు, నామె రూపమును జూచి తత్క్షరవాసు లామెయెడ ననురాగసమేతులయిరి. ఆమె రాజవీథిని బోవుచుఁ తోఁటి పాఠశాలయామెను గన్గొనని బాటసారులును దుకాణంముసఁ బుష్పహార ములు వేయని పూలవర్తకులును, నామెకొఱకు జక్కఁబెట్టని కోమ టులును లేరు. కాని యాజగన్మోహనాకారము పరిజనకనేకులకు విచా రకారణమయి యుండెను. ఇంత సౌందర్యవిలాసవతియగు కన్య యేమ హారాజు గర్భమునన్నైన నుదయింపక నిరుపేదయయిన జాత్యంధుని మనుమరాలయి పుట్టి సామాన్యస్త్రీవలె పాటుపడవలసివచ్చెనుగదా యని జనులందఱు విచారి మొందుచుందురు. కొందఱురాకులకు వన్నె దెచ్చు నామె పరిశస్తహస్త ములతో బావిసిరి తోడునపు డామెవేళ్లు కంది నొప్పులెత్తుటఁజూచిన స్త్రీలందఱు నొకమారు కంట తడిపెట్టుకొని యామె నేపనిని జేయనీయక తామె యామెకయి సకలకార్యములఁ జేయుచుందురు. ఈమెసంపాద్యప్ర యోవనమైనదిమొద లామెతాత

యామెను వీధిలోని కరుగవలదనియు, దురాత్ములదృష్టిని బడవలదనియుఁ బలుమారులు చెప్పుచుండుటఁబట్టి మునుపటివలె నిలువెడలక గృహమునయేయుండుట కారంభించెను. అంధుఁడయిన పితామహుని పరిచర్యయం దతిశ్రద్ధగలిగి యతిని కామె సమస్తోపచారములు విసుగక చేయుచుండును. అందుచేతనే నిదాఘభంగ మగునేని తాతి కనారోగ్యమగునని యతిని నిద్రింపుచ్చి యీమ యోగమందమునప్పుఁ జూర్చుండెను. అప్పుడు రంజుమూములరాతిరైనది. మదనసింగును గాఢనిద్రాసక్తుఁడై నమయమ ,,నోరీ, దురాత్ములారా రండిరండి మీ ప్రాణము లపహరింపక మానననుఁడి" యని రౌద్రనారులు పలవరించెను. ఇంకపర్యాయము లేచి దాహముతాళఁగి యుల్లిపిలి పంపుకొన్నప్పుడు మనుష్యవితారముధరించిన సౌందర్యదేవతవలె కిట్టదుట నిలిచి తనకు దాహ మొసంగిన కాంతారత్నమును గన్నెత్తిచూచి మిక్కిలి సిద్ధిపోయెను. హేమలత యీతని ముఖావలోకనముఁ జేయుచు సుందరమందహాస మొలని ముఖారవిందమున నంకురించునప్పుడు తాను గ్రహించువ్వి నవ్వదిు, వానిశరీరమునఁ జెమ్మటపట్టుచున్నదుఁ దనశరీరమునఁ జెమట పట్టువఱకును పిసనికఱ్ఱతో వీసరుచు గాయమునఁలను రాచకొమరుఁడు బొధింపుచునెడి దానెంతియు విచారపడుచు నతఁడు జ్వరపీడితుఁడై యుండునేని; తాతినులేచి యీమధురమొసఁగుచు నతనితో సమస్తబాధలఁ దాను బడుచు సకలోపచారములఁ జేయుచుండెను. మదనసింగుయొక్క మనోహరాకారమును జూచుటాదిగ హేమలత కదవఱుకొన్నఁడును జనియింపనిదియు నిద్రింపని నిమీపపరానిదియు నగునొకానొక మనోవికారముదయించెను. దానితో బాలికకు రాచకొమరునియందు ననురాగము పుట్టెను. హృదయము గాఢముగ ప్రీతియపుత్రినియందుఁ దవులొత్తుని మొల్చుకొంద మని యయ్యబల పరితపించిన మరలకయుండెను. అందుచేత రాచకొమరుఁ డెచ్చిపరిచయుఁ డయినను ,,గుణసముద్రుఁడై కిమునుండియుఁ దొగునీతని కంతిబాల్యమునం

దింతకష్టమేల సంపాదింపఁజేసితివి దైవమా ! ఈగతము నిరపాయుండ
యిబ్రతికియెన్నఁడయిన బట్టగట్టునా" యనిదైవము నానేకవిధంబుల వేఁ
డుకొనుచు నిష్టదేవతా ప్రార్థనమొనర్చుచు నామె చింతింపుచుండెను.
అప్పుడరనూరమి యొకజాముగాకముందటనే కోడికూఁతవలన యోగి
నేలుకొని మనుమరాలిని బిలిచి 'అమ్మా నీవు రాత్రియంతయు మేలు
కొన్నావు. ఇఁక నేను కనిపెట్టుకొనియుండెదను. నీవు నిద్రింపుమ్ము' అని
చెప్పి రోగిమంచమునొద్దకుఁ బోయి యాతనినాడి చూచి జ్వర మతిశీ
ఘ్రముగా నుండుటచే మఱియొక కొత్తమందు వేసి మనుమరాలిని ని
ద్రింపుచ్చి తాఁకొంతదడవు గూర్చుండెను.

అప్పుడు తనకు జరిగిన మహోపకారము జ్ఞప్తికిరాఁగా 'ఆహాహా !
అలాయుద్దీను చకితియొక్క కార్యము నన్నెంతవఱకుఁ దెచ్చినది.
భగవంతుఁడు దుర్మార్గులకుఁ దోడ్పడుట కలియుగధర్మముకదా హా!
జాలాలుద్దీనుచకితీ ! ఎందున్నావు. అట్టి ధర్మశీలుఁడగు పితతండ్రి
నిఁ జంపి సింహాసనమెక్కిన యలాయుద్దీనునకు నామీఁద దయ యెట్లుం
డును ! ఇంతకు దైవానుగ్రహమేమో' యని యాత్మవిచార మొందునప్పు
డికి రోగి దాహ మడుగుటనలన రోగి తనతలంపు మాని దాహమున
కిచ్చి శరీరముపైఁ జేయివైచి జ్వరము తగ్గినదని యెఱిఁగి సంతోషించి
రాచకుమారుఁడు జీవించునని నిశ్చయించుకొనెను. మఱువాత కొంతసే
పటికి కాకులుకూయ నుదయపర్వతి శిఖరి మలంకరించుచు సకలజన
మిత్రుండగు సూర్యుఁ డుదయించి తన యరుణకాంతి దిగంతముల
యందుఁబర్వ బంగరుపూఁతవలె నలరు లేత నీరెండ సమస్తపదార్థము
లపై వ్యాపింపఁ జేసి వాని కపూర్వాలంకార మొసఁగెను. తనయాప్త
మిత్రుని యవస్థ యెఱుఁగఁగోరి సూర్యోదయ పూర్వ
మునే లేచి రహీమానుఖానుచకితముఖులను లేపి తనవెంటఁబెట్టు
కొనివచ్చిన నాజరుజంగు తనమిత్రస్థితి యపాయమును దాఁటిపడని

సంతోషించెను. ఖానీ రహీమానుఖాను రోగి యోగక్షేమములరయక యవల పక్క గదిలో తలుపుచాటున నిలువఁబడియున్న హేమలత యొక్క యరుణపదపల్లవములఁ జూచి యాశ్చర్యపడి యాపక్కనే తనచిత్తమును నిలిపి నాజరుజంగు మదనసింగులు తనతోఁ జెప్పుచున్న మాటల కసంబద్ధప్రత్యుత్తరంబుల నిచ్చుచు "నేను విన్నదానికిని నేఁ జూచినదానికిని సరిపోయినది. నందఁడు సమయమునకురాలేక పోయెను గద. అయిననేమి?" యని, మనశ్శాంతి కలుగఁబో వారితో "నాకీదినము న తల దిమ్ముగానున్నది. మీ రనుకొనుమాటలు నాకు వినఁబడుచుం దుటలేదు." అని చెప్పెను. మదనసింగును నాజరుజంగును ఖానుసాహే బయొక్క ముఖలక్షణములు మారుటయు నతఁ డసంబద్ధసంభాషణుం డగుటయు గ్రహించి కారణ మూహింపఁజాలక యూరకుండిరి. త రువాత నందఁడును కోటకుఁ జనిరి.

మూఁడవ ప్రకరణము.

మదనసింగునకు గాయము తగిలిన మఱునాఁడు రహీమానుఖాను తనయంతఃపురమన నొకగదిలో నీర్ష్యావిచారమున బాధపడుచుఁ గూర్చుండెను. అపుడు వానియెదుట కిర్వురు సేవకులు వచ్చి భయవినయములతో వఁగివంగి సలాములుచేసి కట్టెదుట నిలువంబడిరి. అది సంధ్యాసమయముగనుక కార్యాంతరమాలోచించుచున్న ఖాను వారిని గుర్తింపక "ఎవరువారు?" అనిబిగ్గఱగ నఱచిచూచి ఓహో! నందఁడా! రెండవవాఁడెవఁడు? ఓరీగులామల్లీ! మీరు సుఖముగా వచ్చినారా? యని పలుకరించెను. అంతట నాసేవకద్వయము "ఏలినవారి కటాక్షమువలన మే మీ గడియవఱకు సుఖముగానున్నాము స్వామీ" యని కంట నీరుపెట్టుకొనఁజొచ్చిరి. ఖానుసాహే బదిరిపడి జరిగిన

యావద్వృత్తాంతమెఱిఁగింపుమన వారిలోనందుఁజిట్టిబ్రెప్పసాగెను. ''మహాపరిభూ! ముందుగ నిన్నటివృత్తాంతమెఱిఁగించెదను. నిన్ననుదయమె వరో పదుగురుమనుష్యులాగాగనఁబడుచుండి యెటకోపోవుచు మాకగపడిరి. భాగ్యవంతులగు భాటసారుల విషయమనరని యేలినవారిచ్చిన హుకుముపరికారము వారు దగ్నివంతులనలె నుంటచే మే మిరువురి యెదుగురము వారిపైఁబడితిమి. పిదపవాత నేమి మనవిచేయుదును మహాపరిభూ! అంచొక సుందరుఁడగు రాజపుత్రుఁడు మాపైఁబడి మాలో తన్నిఁమే పంచెగింపుచుర స్వగతమునకరంపెను. మిగిలినవా రాఱ్వురు గాయములఁ జెంది మరణమునకు సిద్ధముగ నున్నారు. కాని యారాజపుత్రునకు గాయము దిట్టముగఁ దగిలినది స్వామీ" యని చెప్పి కన్నీరు కాల్వలుగట్ట నేర్చుచు గద్గదస్వరముతో మనభాలాశ్వకూడ మృతినొందెను. మహాపరిభూ! యని రోదన మారంభించెను. ఊన్న త్తాంతము సవిస్తరముగ నాలకించినంతోడనే నాహేబునకు మహాకోపమును భయమును నాశ్చర్యమును నేకకాలమున జనియింపఁ గడియదాఁక మాటాడలేక కొయ్యనలె నుండెను. తుదకు ధైర్యముఁ దెచ్చుకొని ''యహారా యెంతపనిఁ జేసితిరి. కొంప మునిఁగినది. పాడుముండ కొమకులు మీరొక కార్యము చక్కఁదిద్దుఁగలరాని అయ్యయ్యో! వారు చక్రవర్తికడకు రాయబారమునిచ్చిన రాజపుత్రునికుమారుఁడు మొదలగువారు. ఈగామమున వారిప్పు డున్నారు. వారిలో మన నాజరుజంగుకుండ నున్నవాఁడు. నావిషయమై యతఁడొకింతగును. చక్రవర్తితో సంభాషింపకమానఁడు. హా ఖుదాలాల్లీ! హా మహమ్మద్! ఈగండము గడిచినయెడల నూఱుగురు శత్రులకు నన్నము బెట్టించెదను" అని ధైర్యము నదలి పిఱికిస్వభావము గలవాఁడగుటచే నేవకుల నిందింపఁ దొడఁగెను. అప్పుడు గులామల్లీ గడగడపడఁకుచుఁ దనయేలిక పాదములపైఁబడి మేమది యెఱుఁగక గోతిలోఁబడినాము. మహాపరిభూ మీ

గులాపువాండ్రిను రక్షింపవలయునని స్వామిని బార్థించెను. తరువాత ధైర్యముదెచ్చుకొని భానుతదనంతరవృత్తాంతము నెఱింగింపుడని వారల నుగ్గ నందుఁను నోట మాటాడక నొకసంచిని దెచ్చి యందుండి యొక కాగితములకట్టను బైటకుదీసి ,,మహాప్రభూ ! ఇది యమునాతీరమున దేవాలయమునద్ద మాకొక యోగిదగ్గఱ లభించినది వానిని గడతేర్చి యిది తెచ్చినాము. ఏలినవారు చిత్తగింపనలెను" అని చేతి కందిచ్చెను. అతఁడాకాగితముల నందుకొని చేసముఁ దెప్పించి వానిని జక్కఁగఁ జదివి పరీక్షించిచపు డందుమిగుల రహస్యమగు కాగిత మొకటి కనఁబడుటచే విచారసమేతమగు భానుమొగము మందహాసముతో వికసించెను. నూతనముగ సంభవించిన యీకాగిత ములయందు తాను జక్రనిర్దయ సంపాదించుకొనుట కాధారములు కలిగినవి. అందుచే నానందపారవశ్యమున నెనుకటి చింతమఱచి గులామును భోజనమునకుఁ బొమ్మని పంపి, నందుని దూరముగఁ దీసికొని పోయి యిట్లు జెప్పఁదొడఁగెను. నందా నీవు మిగుల విశ్వాసము కల వాఁడవు. నీతో నాకు రహస్యకార్య మొకటి కలదు. ఆకార్యము జేసినయెడ నీచేతినిండ నరహాలు పోసెదను. ఈగ్రామమున నంధుఁడగు యోగినిద్దరున్న యాసుందరాంగిని నాకడకు నీవు మాయోపాయమునను సమ్మతిను తీసికొనిరానలయును. దానిని వివాహమాడకున్న నేను జీవింపఁజాలను. నీనిమిత్తమయి నే నెదురుచూచుచుంటిని. అని చెప్పినతోడనే నందుఁ డులికిపడి శరీరము జల్లుమన ,,స్వామీ! ఆమె సద్గుణవంతురాలు. మునలివాఁడను మిగుల మంచివాఁడు. జనుల కంద ఱకు నతనియందు భక్తికలదు. అదినాకు సాధ్యమగునా?" యని నందుఁడు తనయసమర్థత నెఱిఁగింపఁ గోపోద్దీపితుఁడై ప్రక్కనున్న ఖడ్గమును జేబూని విశ్వాసఘాతకుఁడా ! నాసొమ్ముదిని నాకార్యమును జేయలే వా? ఇది చేయవేని నీప్రాణములు దక్కవుసుమీ యని బెదిరింప మందుఁ

డగు నందుఁడు మ్లేచ్ఛనిపదములపైఁబడి దేవా ఆగ్రహింపకుఁడు. నాప్రాణములనైన ధారపోసి యీకార్యము సాధించెదను. గోవింద శాస్త్రియింట దాపియగు రాధనలన నీకార్యమగును. నేనెలలోపున సమకూర్తును. అని వాగ్దానము చేసినతరువాత తురుష్కుఁడు నందు నివిషుని నత్రఁడు మృత్యుని ముఖమునుండి విడలినట్లు సంతోషించుచు స్వామికార్యసాధనమం దుపాయములఁ బన్నఁదొడఁగెను. ఇదియిట్లుండ మదనసింగునకు గాయము నెమ్మదిగా నున్నదని హేమలత యిష్టదేవత లకెల్ల ముమ్మరులఁగట్టుచు సంతోషించుచుండ నాజరుజంగు నమితానం ద భరితుఁడయి భగవంతునకు నమస్కరించెను. మదనసింగునకు నా నాఁటి కాహ్వానము లిలుగ నారంభించెను. రక్షకీయమయినది గనుక సతినికి సిరిసిముదక్క తక్కినరోగమేదియుఁ గానరాదయ్యెను. ముసలి వాని నేర్పుచే నరములకు బలము కలుగుచుండెను. తన ప్రియమిత్రుఁ డారోగ్యవంతుఁడైన మొనర్చినఁటకు నాజరుజం గాగ్రామముఁబాసి పోఁదలఁ చుకొనందున దానిచట నుండునంతకాలమును ఖానుగారియింట బసచేసి ప్రతిదినమును ఖానుయొక్క దుర్గుణములను, మర్కటచేష్టలను స్వానుభవమువలన గ్రహించుచుండెను. అందుచే సద్గుణసంపన్నుఁడైన నందున, నస్యమతస్థుఁడయినను సింగునం దనురాగంబును స్వమత స్థుఁడు నాప్తబంధుఁడునైనను దుర్గుణుఁడయిన ఖానునెడ నసూయయు నాజరుజంగునకు గలుగనారంభించెను. హేమలతచేయు వివిధోప చారములును నామె కృపాతిశయమును సద్గుణమైన భవమును మదనసిం గు హృదయమున నామెయెడ గాఢానురాగమును గల్గించెను. మధ్యాహ్నకాలమున సింగునకు నిద్రరాకుండఁగా చిన్ననాట తాతదగ్గఱ నేర్చుకొన్న హిందీభాషలోని భక్తరసప్రధానములగు నీతికీర్తనల హేమలత శాస్త్రీయేతరకంఠముతో నప్పుడప్పుడు పాడుచుండును. ఒకప్పుడు తాఁ బెంచుచున్న చిలుకకు 'రామరామ' యని మాటల నేర్పుచు

వినువారి చెవులకు విందు సేయుచుండును. ఈకన్య తనయొడనకును స్థితికినిదగిన విద్యలను దనపితామహునిదగ్గఱ నేర్చియుండుటచే సన్యులెవరులేని సమయములయందు తాతకు వినిపించువంకబెట్టి తేనెతేటలొలుకుమాటలతో గ్రంథస్థకథను జదివి సంగతికి హృదయానందమును గలిగించును. అదిగాక వార్ధక్యప్రాప్తుడగు వృద్ధుడును వినోదకరములగు కథలను మ్లేచ్ఛరాజన్యవృత్తాంతములను దనచిన్ననాటిశయ్యోద్ధములను గొంచెము తమాషాగముతో నణీయించి చెప్పుచుండును. ఆ గ్రామవాసులందఱును రహీమాన్‌మియాను చేష్టలను హాస్యకరసపరిసంగములుగ మార్చి వానికి జెప్పి నవ్వించుచుందురు. అందుచే నిరంతరానంద మగ్నుడయి సింగు త్వరలో నారోగ్యవ్యాప్తుడయ్యెను. సింగు సద్గుణవంతుడనియు సద్వర్తనసంభూతుడనియు నెఱిగి వృద్ధదొరగారి తనదీన పరిస్థితిమును వాచకోమరసకుఁ దెలియపఱుపఁగోరి యీపాతనితోఁగూడి నొకటిరెండుసారులు తనయిచ్ఛ దెలిపెను. రసికుండును దన నుత్సాహంచెనుగాని దొరగారి యే కారణమునఁనో నన్నపేరు. చిత్తూరు నుండి బయలుదేరి చిరకాల మిగుట ఏ భీమసింగు మహారాజు తనకియు దొరుకుచూ చుచుండునని పరియూహ్యమై పోవుటకు సిద్ధముగనుండియు దొరగారి బలవంతపెట్టుటచే మఱికొందఱి వారి మఱి నుండనమ్మతించి యొకనాఁడు రహీమాన్‌మియాగారి దర్శనముఁజేసి యీవిశ్వేశ్వరుఁడు గోటయుఁ జూడివలెనని పోయి యనేకరాజకార్యముల ముచ్చటించుచుఁ బ్రసంగవశమున మదనసింగు భానుతో నిట్లనియె—

నువు—మితుర్రెడా! నపు కోపగింపకుండనేని నీకొక సలహా చెప్పదను.

రహీ—ముంచిసంగితికి కోపమెందుకు ! అవశ్యముగాఁ జెప్పవలసినదే.

మద—ఈగ్రామమున మీకేకొఱత చక్కగాలేదు. మీరు సజ్జల నవమానము చేయుదురనియు బాధించుచుందురనియు నందిఱుఁ జెప్పుకొనుచుండ వినుటకునాకుఁ గష్టముగి నున్నది. అదిగాక మొగలాయీలవి మీనవలన జరుగుచుండునని జనులు దుర్భిక్షాయముఁ బడియున్నారు. అట్టి దుర్భిక్షాయమును మీసహాయనిర్వ్యాజము వలన మీరు పోగొట్టుకొనవలెను. మీవద్దనున్న తొమ్మిదివేలసైనికులను ద్వారి తముగఁ బంపివేయుట మంచిది.

అని యివ్విధమున మహాగోపదేశమును జేయుచున్న రాజకులభూషణునిపయి మహామ్మదీయుఁడు తాఁగించుపామువలెఁ జేతనున్న ఖడ్గముతో నాతని నొకదెబ్బవేయఁబూనుచుండగాని నాజరుజం గాతనిఁ బట్టుకొని యాదౌష్ట్యము నివారించెను. వెంటనే సింగమువలెఁ సింగమును లేచి యాయుధపాణియై నిలుచున ఖానును వెనుకకుఁ దీసెను. అనంతరమామం దిరము విడిచి మదనసింగు నాజరుజంగుతోఁ గలిసి మంత్రము కరుదెంచెను. తనదురాచారమును జక్కనివర్తింపకనిర్వేదించి తన కషాయమును గ లుగఁజేయుదురని నాజరుజంగుమదనసింగుల్ఖానునాహేతువున కేవలకే యాగ్రహమును, వినుమాత్రము మనవయించివి. గోరుచుట్టుపై రో కటిపోటనునట్లు వేఁటికథ దాని నత్యున్నతస్థితికిఁ దెచ్చినది. రాజనంద నుని సంబంధమున సజాతీయుఁడైన నాజరుజంగుపై నతనికి మహాగ్ర హము కలుగి, నేయుపాయములను బన్నియైనను నే నెరములను జక్ర వర్తితోఁ జెప్పియైనను తాను నిర్దోషియనుపించుకొని, వారిపరాధులని దండింపఁజేయవలెనని మహామ్మదీయుఁడు యోచింపుచుండెను. శత్రు రాజ్యమున నుండుట ప్రాణాపాయకారణమని మదనసింగు పర్యాణ మగుచుండెనుగాని యతనిపర్యాణము హేమలతకుదుఃఖకారణముగ నుండెను. పై వాదము తటస్థమైనమరునాఁడు తెల్లవారునపుడు పర్యా ణము నిశ్చయింపఁబడెను. అరాతి హేమలత యన్నము ముట్టుకొన

లేదు. ఎట్లయినను రాకొమరుడు పోకతీరదని తలంచి వృద్ధయోగి రహస్యముగ నొకగదిలో కాతనిం దీసికొనిపోయి రహస్యమును బయలుపరుపకుండ సనేకపరిమాణములు జేయించి యొట్టుబెట్టించి తన పూర్వాశ్రమ వివరవృత్తాంతము సవిస్తరంగుం జెప్పనారంభించెను. "నాయనా! నీవు నాకుమారుని వంటివాడవు నిన్ను నూడ నాబంధువులందరు వచ్చినట్లున్నది. నాదీనమైన చరితము వినుము దెలియజేయుమనియు నీవలన నా కుపకారము కలుగునని యు నా యంతరాత్మ నన్ను బోధించుచున్నది. అంద అనుకొనినట్లు నేనుబ్రాహ్మణుని కాను నేను స్థమరాజపుత్రి వంశస్థుడను మాకాపురము జయపురము. కాలవశమున నే స్వదేశము ను బాసి డిల్లీచక్రవర్తియొద్ద పౌజుదారుగ నుంటిని. నేనును నా కు నూరుడగు జనార్థనసంగుము కల్గినవంశస్థుడగు జలాలుద్దీనువద్ద సేనానాయకులుగా నుండి యతని యన్నకుమారుడైను బిస్తుతచక్రవర్తియగు నలాయుద్దీనుతో గూడి దక్షిణహిందూస్థానమున్పై దండెత్తి నారము. అచట మహారాష్ట్రరాజ్యమును జయించిన పిమ్మట నేను చాల సహాయ్యమును జేసినాడను. జలాలుద్దీనుని కు నాయందు పుత్రివాత్సల్యముండెను. దక్షిణహిందూదేశమునుండి వచ్చిన తరువాత నలాయుద్దీనుకు బిసతండ్రిని గపటముగ వధించి తాం జక్రవర్తియగుటకు దురుద్దేశము కలిగెను. ఈకాలమున నే నాతని కాంతరంగికుడ నగుటం జేసి నాతో నాతడాలోనించారాగాం నే నట్టి దుష్కార్యమున కీయకొనక నిరుత్సాహము గల్గించి రాజభక్తివలన యువరాజును గొంచెము నిందించినాడను. అలాయుద్దీను మహాగ్రహముతో మిఱుమిట్లుపోవు యీరాతిరి—హా ఏమనిచెప్పుదును—నా రెండుకన్నులును దనఖడ్గముతోడబొడిచినైచి నాకుశాశ్వతమైనయంధత్వమును దెచ్చిపెట్టెను. తరువాత నన్నుజంపుమని సుబేదారులలో నొకనికతడు తరువిచ్చి నాపితయపుత్రి కు నారాతి చంపించెను. నాపూర్వస్నేహితులందఱు నన్నుజంపకుండ

మాయోపాయములచే రక్షించి నన్నీ గ్రామమునకుఁ బల్లకిలోఁబంపిరి. ఈపిల్ల యప్పటి కేడుసంవత్సరములు పసికూన. నిష్ప్రయోజనమైన యీజీవనముకంటె మరణమే యుత్తమమని తలంచియు నీపసికూన నిరాధారయైనందున జెట్టంతకోడుకును జంపుకొనియు మొండినై యిట్లు జీవించినాఁడను. ఆమకునాఁ డలాయుధీను తనపినతండ్రిని జంపించి మాకొన్ని దినములకు మహావైభవముతోఁ దాను జక్రవర్తియయ్యెను. ఈతఁడు నీతియుఁ బాపభీతియు లేనివాఁడు. ఒకటితలఁచి యొకటి పలుకును కుమారా! నాదశయిట్లులున్నది. నెబ్బదియేండ్లవాఁడను. నాకుమరణము సమీపించుచున్నది. ఈబాల సంపాల్యయైనన. నే మృతి నొందిన దీనినెవ్వరైనఁ బలాత్కారముగ నవమానింతురు. నాకుఁగల బెంగయిదియే. నాకీపు డెట్లులేనఁ బ్రాణోత్కారణగతిమాత్రమే లేని యున్నది. భీమసింగు మహారాజుతో నాగీనదశ దెలిపి నాపైనానుగ్రము గలిగించిన నీకు మిగుల పుణ్యముండును. నాపేరు నారాయణసింగు. అహా హా నారాయణసింగుదశ యెంతవఱకునచ్చినది. ఇరుపార్శ్వముల నెచ్చటఁ దిక్కులేక యనాథుఁడనై యున్నానుగదా నాయనా! అనుచు సహాజధైర్యమును విడుచుచుఁ గొలకులనుండి వేడికన్నీ లాలికి తన జెల్లగడ్డము దడియ వేడ్వనాగను. వజ్రిసమానహృదయముఁ గలనికరమును గ్రమ్మరించు నారాయణసింగు దీనచరిత్రమును విని మరసింగు ఋతిరియ కాలిన్యమును విడిచి యొక్కనిమిషము విచారించి పిమ్మట " తాతా నీవు విచారింపకుము కష్టములు దైవికములు. మీవిషయమయి భీమసింగు మహారాజుతో నేను జక్కగాఁజెప్పి మీపై వారి కనుగ్రహము గలుగునట్లు చేసెదను. మీకష్టము లిట్లొక్కనివని నమ్ముఁడు, మీమను మరాలికిఁ దగిన యుత్తమవంశాతుని వెదికి పెండ్లిచేయించెదను. నామాటనమ్మియుండుఁడు. కొద్దిదినములలో మీకు నేను వర్తమానమంపెదను. అప్పుడు మీరురండు. దేవుదయమున నేను నిశ్చయముగఁ

బ్రియాణమైచిత్తూరుపోయెదను" అనిచెప్పియూరాతి సుఖముగా నిద్రిం చెను. మఱునాఁడు రహీమానుఖానుకొద్ది సెలవుదీసికొని నాజరుజంగు ను నాగాసగరమునకుఁ బ్రియాణమయ్యెను.

మఱునాఁడు వేకువజాముస రాజపుత్రిమహమ్మదీయు లొంటరు లనలన సెలవ్రుగైకొనిపోవుటపుఁ మదనసింగు నాజరుజంగును రహస్యస్థలమునకుఁ గొనిపోయి గాఢాలింగన మొగర్చి "మిత్రుఁడా! మనమిరువుర మన్నదమ్ములనలెనుండెమి మన మన్యజాతులవాఁడమైనను మనకు భేదములేదు. ఇఁక ముందుండదు. నాకీనిజమునకుఁ జేసినదిగాక యింకొక మహోపకారమును జేయవలయును. ఈమ్లేచ్ఛుఁడును గొలికియు నిరాధారులయి యున్నవారు. వారికి రహీమానుఖానులన భయము గలదు. అతనినలన సహాయము గలుగకుండ నీవు జాగ్రత్తపెట్టనలెను. ఈయూర నెనరిక్కినను వారి నప్పగింపుము" అని నాజరుజంగును నక్లే చేయుమని యాప్రాఁటకుఁ బ్రియాణముమానెను. మదనసింగం తట నాజరునిజూచి "మనమింక మరల నెన్నఁడు కలియుదుమోగాని మామహారాజును మీచక్రినతిక్రియు సంధిచేసికొందురేని మనము రాకపోకలు కలిగి మన స్నేహబీజముయొక్క ఫలముల నందనచ్చును. కాదేని పరిభయయుద్ధదంగమున మనము కలిసికొందుము. సాధ్యమైనపుడు నీ క్షేమము నాకంపుచుండుము, నేఁ బోయివచ్చెదను సలాము" అని తనపరివారముతోఁడ బయలుదేఱి మూటిమాటికి హేమలతను దలఁచుకొని తిరిగిచూచి విచారించుచువెడలిపోయెను. అనాఁటి ముచ్చ్యాస్నాము నాజరుజంగు తనతండ్రికిఁ బరిచర్యయుండగు నబ్దుల్ ఖరీముమహాలవీ యను నాతనిం బిలిచి నారాయణసింగు కొప్పగించి వారికిపాయము కలుగునపుడుసహాయమొనఁగుమని చెప్పి వానిచేనట్లుచేయుటకు వాగ్దానములగ్రహించి యూరాతి బయలుదేఱివెళ్లెను. మహాలవి యూగ్రామమునందు జనమితుఁడును, భగవత్సేవాపరాయణుఁడునయి యుండుటచే

ప్రజల కతనియందు గౌరవము కలదు. నారాయణసింగును వైద్యమూల మున సకలజనోపకారి యగుటచేతఁ బ్రజలెల్ల నతనికాపులైరి. ఈపరిచ యమువలన మహాలవియు నారాయణసింగును మిత్రులై తమతమ మత ములఁగూర్చి వాదములు సలుపుచు సుఖముగఁ గాలమును బుచ్చు చుండిరి.

నాల్గవ ప్రకరణము.

మదనసింగు పాలిగ్రామమును విడిచిపోయినతరువాత హేమలత కొన్నిదినములనుండు మునుపటినలె నన్నపానాదులపై నిష్టము నిలుపక బెంగఁగొని చిక్కియుండెను. కాని ప్రాతబడినవెనుక యధాస్థితి కామె మరలవచ్చి సుఖముగానుండినను రాజకుమారుని యందమును, మృదు మధురభాషణంబులును మఱవక యెల్లప్పుడుతలంచుకొనుచునుండెను. నారాయణసింగు, మదనసింగు తననిమిత్తమెన్నఁడు వర్తమానమంపు నో యెన్నఁడుతామ తురుష్క రాజ్యపు సరిహద్దులఁ బాసి చిత్తూరురా జ్యమున సుఖముగనుందుమోయని యెదురుచూచుచు నామార్గమునఁ బోవు బాటసారులనెల్లఁ బరీక్షించి యనుగుచు దినమొక యేఁడుగఁ గడుపుచుండెను. మహాలవికిని, నారాయణసింగునకును స్నేహము నానాటి కధికమైనందునఁ బ్రజలు వారిమైత్రికి మిగుల నానందించుచుండిరి. నా రాయణసింగునకును మనుమరాలికిని రహీమానుఖానుయొక్క దౌర్జన్య ములం జూచినకొలఁది భయమధిక మగుచుండెను. ఖానుసాహేబునకు హేమలతయం దనురాగము క్రమక్రమముగ నభివృద్ధిసెంద రాజకన్య మ్లేచ్ఛనాయకుని హృదయమునం దెల్లప్పుడు నుండసాగెను. బలాత్కా రముగ నామెనుబట్టితెప్పించి తనయంతఃపురమున బంధించి సఫలమనో రథుఁ డగుట ఖానునకు సులభమేగాని యందున నేమికీడు మూడునో

యను భీతియు వారికాప్తుడైన మూలవి కాగ్రహము వచ్చునను భయమును వానిని బాధించు చుండెను. మూలవి సంపదలులేక సామాన్యస్థితిలో నున్నను, వాని విద్యాసంపదనుబట్టియు, సత్ప్రవర్తనమును బట్టియు, జనుల కాతనియెడ భయగౌరవములు గలిగియుండినవి. ధనము స్వీకరింపక దీనుల కుచితముగ నౌషధములిచ్చుటఁ బట్టియు, నయో వృద్ధుఁ డగుటఁబట్టియు నారాయణసింగునందు జనులకు మిగుల గౌరవ ముగలదు. వారిరువుర కపకార మొనర్చినవారు ప్రజల కందఱకును విరోధులై యుందురు.

స్వామికార్యమునం దపరిమత్తుడై నందుఁడు శక్తివంచన లేక పాటుపడుచు నేవిధంబునైన హేమలతను దనయజమానునకు సమ కూర్చవలెనని సకల ప్రయత్నములఁ జేయుచు ముందుగ రాధతో స్నేహముచేసెను. ఈరాధ కీపుడు రమారమి పదునారు సంవత్సరము లుండును. దానితల్లి భర్తను విసర్జించి లేచివచ్చి వ్యభిచారవృత్తిన లన జీవించి రాధ కెనిమిదిసంవత్సరముల వయస్సున్నప్పుడు మృతినొందెను. అప్పటినుండియు రాధ బ్రాహ్మణులయిండ్లఁ బ్రొచిపనిఁజేసి బ్రతుకుచుండెను. అదియిప్పుడు గోవిందశాస్త్రియను బ్రాహ్మణునియింట నుండెను. ఆమె యుక్తవయస్కురాలైన మెనుక శాస్త్రి వివాహముచే యఁదలఁచెనుగాని రాధ తనతల్లివృత్తియందే ప్రవేశింప నిచ్చగలదగు టచే శాస్త్రియుఁ దనయుద్యమమును మానుకొనెను. రాధ మిగుల సౌందర్యముగల శూద్రాంగన యగుటచే స్వల్పకాలమున నామెగా మమునన్నున్న పడుచువాండ్ర కందఱకుఁ బ్రాణమిత్రురాలయి యటుచే తి నిమ్మపండువలె నుండుటయెగాక యొకపర్యాయము ఖానుగారి హృదయమునుగూడ నాకర్షించెను. ధనమును నధికారమునుగల ఖాను మొత్తి యామెకిష్టమెగాని తన కన్నవత్రుముల నిచ్చుచున్న హిందువుల కాగ్రహమువచ్చునని యామె మెనుకతీయుచుండెను. సందుఁడు

దాసీపుత్రుఁడగునుక రాధతో సులభముగ స్నేహముచేసి తనస్వామి మనోరథమును దెలియపఱచి కార్యసాఫల్యముఁ జేయుమని ప్రార్థించెను. నందునిమాటఁ దీసివేయలేక రాధ యందున కియ్యకొని భావాజీ మకముస కనుదిసముసుబోయి హేమలతతో నేదోవంకఁబెట్టి మాట లాడుచు నామె పరిచయమును సంపాదించెను. పరిచయమయినది మొదలు హేమలత కామె పనిపాటలు చేయుచు వినోదకథలను జెప్పి యామెను సవ్వించుచు నుండెనుగాని దుస్సహావాసమొనర్చుట కిష్ట ములేక రాధతోఁ దిన్నఁగా మన హేమలత మాటలాడదయ్యెను. ఈ ప్రకారము మదనసింగు పాలిగ్రామమున నున్న కాలముననే రాధ రెండుసారులు హేమలతకొఱకు వచ్చి సింగును జూచి మోహించి యా తనితో మాటలాడఁ బ్రయత్నించినదయ్యు నతఁడు ప్రత్యుత్తర మొ సఁగకుండుటచే మరలవలసినదయ్యెను. రాధకు మదనసింగునందుఁగల మోహ మతిశయింప దాసగనున్న తనయంతరమును రాజపుత్రుఁడగు నతనియంతరమును నాలోచింపక నెట్లయిన నతనిని దనవలలో వేసి కొనవలయునని యామె యత్నింపుచుండెను. హేమలతకు సింగునం దనురాగము గలదని యెఱిఁగి యామెయం దసూయ మనస్సున నిల్పి కహిమానుఖానున కీమెను సమకూర్చునెడలఁ దనకు సవతిగా నీమె యుండదనినమ్మి మదనసింగును దాను స్వాధీనపఱచుకొనవచ్చునని ని శ్చయించెను. అందుచే "నేకకార్యాద్వ్యర్థకరీ" యని యామె ఖాను న కుపకార మొనర్చినట్లును దనమనోరథము నీడేర్చుకొన్నట్లును గూడ నగునని రాధ హేమలతమనస్సు విఱుచుటకయి ప్రయత్నించి యప్పు డప్పుడు ఖానుయొక్క గుణరూపముల నామెకడ వర్ణించుచుండెను. ఒకనాఁడు ఖానుయొక్క రూపాతిశయమును రాధ వర్ణింపఁగా శరీరము వఱకి హేమలత భయమంది యీతని ప్రసంగమును దనవద్ద నెన్నఁడు ను దేవద్దని యామెను కఠినముగా మందలించెను. అప్పటినుండియు

నీదురాత్మరాలు భానుపరిసంగములను మానుకొని నందునితో "నీక హేమలతపై భానుస కాశయుండఁ దగదు. ఆమె కీతనియం దిష్టము లేదు. మదనసింగుస కామె పాణిముల్చ్చను. అని చెప్పఁగా భాను తో నందుఁడావార్త విన్నవించునపుడు వానికిగల్గిన దుఃఖము వర్ణింప నలవిగాదయ్యెనని యిట నేను వాయనక్కఱలేదు. కామోద్రేకమును విచారమును మ్రుగ్గడిగొన మహమ్మదీయుఁడు హేమలతి నెట్లయిసఁ జేకొని తీరవలయుని కృతనిశ్చయుఁడై నారాయణసింగునకును మూల నికిని మిత్రిభేదము గల్పింపఁ బ్రయత్నించెను గాని యందుఁ గృతా ర్థుఁడు గానేరకపోయెను. అందుచేతి నందుఁడును, భానును, వాని యితరసేవకులును దగిన సహాయమును వెదకికుచుండిరి.

ఇది యిట్లుండఁగ భానునకు హేమలతియందు దృఢమోహము సగుచొచ్చినది జనులు చెప్పకొనులవలన కిర్వాకరీ ని నారాయణ సింగును మూలవిభు, హేమలతియు వివాహసమయమునఁ నెట్టియపా యము మూడునోయని భయపడుచుండిరి. విదేశీయులయిన వారిని రి క్షించుట తనకు విధియని మూలవి వారి కపాయమురాకుండ నేమి చేయుదునా యని చింతింపుచుండెను. నవాబుసింగునడ్డమొడి యిప్పటి కీనాళ్ళుగడచి మాసములు గడచినను నతఁడు మాన మేరెయు రానందు న నతఁడు తిమవిషయమయి మఱచినాఁడని వారాలోచించి నిరాశపడి గతిశోచకు యుండిరి. తుదకు వారిండఁటను నాలోచించి వృద్ధుఁడును మనుమరాలును నక్కడనుకు నాలుగడ కోసులదూరమునన్న యలీ ఘనుపురమునకుఁ బోవలెనని నిశ్చయించిరి. అందుచేత మూలవి వారి ని బ్రయాణము చేసి యాయూరఁ బనుకు గలయిర్వురు ముఖ్యమిత్రు లకు నుత్తరములువ్రాసియిచ్చి సాధ్యమైనంతశ్వీఘ్రఁ బ్రయాణమై పో వలసినదని చెప్పి వారితోఁ బోవుట కిర్వురు సేవకులనేర్పఱచెను. ఆ

మధ్య హేమలతకు జ్వరముపచ్చుటచేఁ బ్రయాణ మాగిపోయెను. మా లవి నారాయణసింగుతో స్నేహముచేయుట తన కనిష్టముగ నున్నందు న, ఖాను వానితో స్నేహము చాలింపవలసినదని యాయనకు వర్తమానంపెను. మా లవి దానిని లక్ష్యపెట్టనందున కోప మతిశయిం ప వారి గర్విభంజన మొనర్చుటకుఁ గృతనిశ్చయుఁడై సమయమున కెదురుచూచుచు నాహేబు దినములఁ గడపుచుండెను. ఈనడుమ హేమలత జ్వరముపలన మిగుల బాధనొందుచున్నందున, అది యే యౌషధముచేతను లొంగకున్నందున వృద్ధుఁడు కొంపిత్తియోచనమీఁ ది, నాగార్జిమమునకు వచ్చియున్న గోసాయిని బిలిపించి యాతనితోఁ దనమనుమరాలి వృత్తాంతముఁ జెప్పెను. గోసాయినిజూచి హేమలత నమస్కరించి యెదుట నిలువ నతఁడామె నాశీర్వదించి యామెమొగ ముపంక తెఱిపాఱఁజూచి ముసలివాని శరీరము నామూలాగ్రముగఁ బ రీక్షించి మిగుల , నానందమునొంది తన యూహనందసూచకముగఁ గొన్ని మాటల నెనుటకు యత్నించియు, బలవంతముగఁ దనసంతోషము నాఁపుకొని "ఆహా మీ రిరువురును జీవించియున్నారా ? ఎన్నిదినము లకు మీఁ గనఁడినారు ! భగవదనుగ్రహము మనపైఁ బూర్ణముగఁ గలదు" అని తనలో ననుకొని హేమలత నాడిపరీక్షించి కొంచెము దృష్టిదోషము తగిలినదని రక్షరేకు నొకదానినిచ్చి కంఠమున గట్టు కొమ్మని చెప్పి, యామెచేయి ముద్దుపెట్టుకొని తరువాత వృద్ధునియొ ద్దకుఁబోయి యనేకవ్యసనహరములు ముచ్చటించుచు నడుమ నిట్లనియె. "అయ్యా ! తమసంగతినంతను నే నెఱుఁగుదును. మీరు బ్రతికి యున్నారని నే నిదివఱ కెఱుఁగను. నేఁడు సుదినము" అని గోసాయి వలుకఁగా, వృద్ధుఁడు భయపడి నాయనా నీవెవరు ? నాసంగతి బయలఁ బెట్టకుము. అని బ్రతిమాలుకొనెను. గోసాయియు వృద్ధుని హస్తము నుబట్టుకొని నేనెవ్వరయిన మీ కెందుకు ? నాసంగతి ముందుముం

దెబ్బగాఁగలరు. నాప్రాణముమీఁద మీకుసమ్మకము గలదేని మీరహస్యమును నేను బయలు సఱుపనని ప్రమాణము చేయుచున్నాను. భయపడకుఁడు. నేనింక నిట నుండఁజాలదు" అని చెప్పి వారవలన సెలవు గైకొని గోసాయి యరిగెను. ఆదినము గోసాయి గోవిందశాస్త్రియింట విందారగించి యూగ్రామమున నే యుండెను.

ఆనాఁటిసాయంకాలమున పాలికోటలో నొకవిధమయిన కలవరము పుట్టెను. అక్కడినుండి కన్నులారా యది చూచినవారికెగాని యన్యులకు దెలియదు. గీపములు పెట్టిన తోడనే రహమానుఖాను సాధారణముగ యుద్ధరంగమునకుఁబోవు సమయములయందు దాను ధరించు వస్త్రములను, గవచమును, ఖడ్గమునుధరించుకొని తనయధికారముక్రిందనున్న రాజభటులందిఱు సట్లు కలహసమయానుకూలమగు వేషములు ధరింపవలెనని యాజ్ఞాపించెను. అట్లు సర్వసన్నద్ధులు జరిగించి రాజభటసమేతుఁడయి ముష్కరిఁడగు నాతుఱుష్కుఁడు రెండు జాములవాతికిరాగా వెనుక గ్రామమంతయు నిశ్శబ్దముగ నున్నపుడు, వృద్ధుఁడు నివాసముచేయుచున్న మఠమును బుట్టవేసి లోపలివారిని బిలుప్రమని సేవకులలో నొకని నాజ్ఞాపించెను. అతఁడును బావాజీయని పిలువ కోగపీఠితు లెవరో యీపనిలోనుండి వచ్చినారని, విసుగుకొనక తలుపుతీసి తెలుపుదీసెను. వెంటనే నిర్దయాత్ముఁడగు కతఖుతురక డెబ్బదిసంవత్సరముల సాధ్యముగలిగి యశక్తుఁడయి నిరాధారుఁడయి గుర్తింపఁదగినమునఁ గదలలేక యతిదీనుఁడయి కాలముఁబుచ్చుచున్న నారాయణపంగు చేయిపట్టుకొని కఠినస్వరముతో, "నీదాక్షిణ్యము కుటిలమును విని నిన్ను తక్షణమే పట్టుకొని చెఱసాలయందుంచవలసినదని, చక్రవర్తిగారు మాకు త్వరపు నంపినారు. అందుచేత నిదిగో నిన్నిప్పుడు పట్టుకొన్నాను" అనిచెప్పి, "తెక్కలు, వీటీచికట్టుఁడు బాగ్గిత" యని సేవకులతో నుసిపెను. కణకాలములు [illegible] నున్నయా

పలుకులు విని నిశ్చేష్టుఁడయి వృద్ధుఁడు నిలువఁబడి, "అమ్మా హేమలతా!" యని యొక కేకవేసి 'అయ్యయ్యో! నే నేమిచేసినాను. నావలన నేమియపరాధము వచ్చినది. చక్రవర్తి యుత్తరువు నే నెన్నఁడు నతిక్రమింపలేదు. నన్నుఁ బట్టుకొనుట యన్యాయము నన్ను విడువుఁడు' అని. దీనస్వరముతో మనవిచేసికొనుచున్న వృద్ధునిమాటలను వెవినిడక రాజభటులు గట్టిగ బిగియఁదీసి తెక్కలు నొప్పిపెట్టునట్లు వెనుకకు విరిచికట్టిరి. నారాయణసింగు దీనాలాపముల నాలకించి రాజభటులుగూడ దయగలవారయిరి. కాని మూర్తీభవించిన పాపదేవతయగు రహీమానుఖాను వానివిలాపమును జూచి, 'ఓరీ! బద్మాషీ! లుచ్చా! ముసలిదొంగ! నోరుమూసికొనుము; లేకున్న కొరడాదెబ్బలు తినెదవు. ఏమియు నెఱుఁగనివానివలె నఱచెదవేమి. నీవు రాజపుత్రులను గలిసి చక్రవర్తిమీఁదఁ గుట్రలుచేయుచున్నావు. మీయింట బసచేసిన మదనసింగుతో నీవు మాటాడిన రహస్యముల నే నెఱుఁగుదును. నాజరుజంగుఁ నీకుట్రలనెల్లఁ జక్రవర్తితోఁ జెప్పినాఁడు. అందుచేత నాతఁడు నిన్ను కారాగృహమున కంపుమని యాజ్ఞయొసఁగెను. నీపాపము నీవే యనుభవింపు" మని నిష్ఠురముగఁ బలుకఁ దనపై వచ్చిన యపవాదమునకును, దురవస్థకును మిగులఁ గుందుచు వృద్ధుఁడుండ నీకోలాహల మంతయు విని హేమలత దిగ్గునలేచి బంధింపఁబడియున్న పితామహుని గాలయమునివలె నెదుట నిల్చియున్న రహీమానుఖానుని, యమదూతలరీతిఁ దనపితామహుని బట్టుకొనియున్న రాజభటులను, జూచి వెఱఁగుపడి శరవేగముతో నత నికడకుఁబోయి 'దాదా! దాదా' యని కెవ్వున నఱచి, వానిని గౌఁగిలించుకొని రోదనము చేయసాగెను. రాజసేవకులకు వెఱచియో యనునట్లు, సహజగాంభీర్యమును ధైర్యమును నారాయణసింగును విడిచిపోవ, మనుష్యస్వభావమును బట్టి పొరలిపొరలి వచ్చుదుఃఖము నాపలేక యుతఁడు మనుమరాలిని గౌఁగిలించుకొని స్త్రీవలె 'అమ్మా! నేను చెఱసాలకుఁ

బోవుచున్నాను' అని పెద్దపెట్టున నేడ్చెను. ఇట్లు వాపోవు వారిని రువురను జూచి దయావిహీనుఁడగు రహీమానుఖాను విచారమును లేశ మునొందక, హేమలత సౌందర్యాదులను గని యూహించుచు వారిని విడదీయ భటుల కాజ్ఞ యొసఁగి ముసలివానిని లాగ నారంభించెను. ఈ నడుమ గాఢముగ నున్న వారందఱు నీకలకలధ్వనులవలనను, మిన్ను ముట్టుచున్న వారి రోదనధ్వనులవలనను మేలుకొని, మఠమునఁ జుట్టుకొ ని యీవిచిత్రమును జూచుచుండిరి. దుఃఖభారమున నిలువలేక తాతి మెడకు దనబాహులతికలను బెనవేసి గాఢాలింగనము చేసికొని విల పించుచున్న హేమలతను విడఁదీయుట దుర్ఘటమని తలఁచి తురుష్కు లు ముసలివానిని లాగుచుండ నందొకఁడు కొరడాతో బాలిక చేతుల మీఁద రెండుదెబ్బలు కొట్టెను. ఆమెస్పించే బాలిక కాఁగిలింత వదలెను. వెంటనే రాజభటులు నారాయణసింగును గెంటుకొనిపోవుటఁజూచి 'అయ్యో! అయ్యో! దాదా! దాదా! నే నెట్లు బ్రతుకఁగలను. న న్నెవరి కప్పగించిపోవుచున్నావు! నా కెవరుదిక్కు! నన్నుఁ దీసికొనిపోవే మి? నే చచ్చిపోవుదును నే నుండలేను. అయ్యో! మాటాడవేమి! దా దా' యని సకలజనుల హృదయములును నీళ్లై పోవున ట్లఱచి మొదలున ఱికిన వృక్షమువలె నేలఁబడి మూర్ఛిల్లెను. ఆమె మూర్ఛిల్లినవెనుక నా రాయణసింగును రాజభటులు తీసికొని పోవుటకు వలనుపడెను.

అంతట రహీమానుఖాను సేనకులలోఁ గొందఱి కాతని నప్ప గించి 'ఓరీ ముసలివానిని దీసికొనిపోయి కోటలోఁ జెఱలో నుంచుఁడు నాకింకను బనియున్నది. నేనిప్పుడే వచ్చెదను' అని వారలఁ బంపి హే మలతయింటికి నిర్భరసేనకులఁ గావలియుంచి తా నావలివీధికి నొంచె ము సాగిపోయెను. అచట నారాతి గుమిగూడిన గాఢతమస్తులలో హే మలతానారాయణసింగుల దురవస్థఁదలఁచి కంటఁ దడిపెట్టనివారును మ హామ్మదీయుని నిందింపనివారును లేరు కాని యాత్మభయపీడితులయి

యున్న రాజభటులకు వెఱచి యెవరును సాహసించి యాదురాత్ముల దౌర్జన్యమును మాన్పరయిరి. గాఢమూర్ఛనొంది హేమలత, శరీరము నెఱుగక రెండుమూడుసారులు 'దాదా! దాదా! తెల్లవారినది లెమ్ము' అని యు 'మదనసింగు! మదనసింగు!' అనియుఁ బలవరించి మరల మూర్ఛిల్లెను. గ్రామస్థులు కావలియున్న రాజభటులకు వెఱచి యామెకు సహాయ మొసఁగకయె కిమ్మకిమ్మనక నొక్కరొక్కరుగఁబోవ నారంభింపఁగొంతసేపటికి నెవ్వరును లేకపోయిరి. ముష్కరుతురుష్కుఁడు సపరివారముగఁ బట్టణములో మహమ్మదీయులు నివాసముచేయు భాగమునకుఁ బోయి యబ్దుల్ఖనీము మహాలపిగ్భ్రహమును ముట్టడించి, సుఖముగ నిద్రించుచున్న మాలవిని బిక్కమీఁదనే పట్టుకొని బంధించెను. ఆతని దారపుత్రులు కర్తవ్యము నెఱుఁగక గొల్లున నేడ్వనారంభించిరి. ఆవీధివారందఱునచ్చి ఖానును కారణ మడిగిరి. కాని మొనటనాతఁడు నిరుత్తరుఁడయి తుదకిట్లనియె. 'ఈతఁడు మహమ్మదీయుఁడై యుండియు హిందువులతో స్నేహము చేయుచున్నాఁడు కాఫరులతో నాలోచనలుగల మహాపాపాత్ముఁడు సత్యమతస్థుఁడగునా! అదిగాక రాజపుత్రులఁ గలిసి చిక్రీనతిఁ పైఁ గుట్రీలు పన్నుచున్నాఁడు. మతవిరోధియు రాజద్రోహియు నగు నీ దురాత్మునిఁ బట్టి బంధింపవలసినదని చక్రీవర్తి వద్దనుండి నాకు హుకుము నచ్చినది. అందుచేతఁ బట్టుకున్నాను' అని చెక్కలు వెనుకకు విఱిచియఁగట్టించి మాలవిని జెఱ కంపెను. కావలియు నిర్వ్యాపీడితుఁడగుటచే రహీమాఖానుఁ డొక్కరాత్రి తరోధుల నిర్వురను బట్టుకొన్నందున కానందించుచు సఫలమయి వారినిర్వురఁ జెఱియొకగదిలో నుంచి తలుపులు మూయించెను. తరువాతి గడియరాత్రియుండ నతఁడొంటియలుదేఱి మఠమునకువచ్చెను. అప్పుడు తానచట కావలియుంచిన పిల్లిఱ్ఱును గాఢముగ నిద్రించుచుండిరి. హేమలత పరిభ్రమము

ళ్ళూర్చిల్లినవోట లేనందున రహీమానుఖాను గదిలోనికేఁబోయి చూ
చెను. అందుననామె గన్నడసందున నిల్లునాలుగుపక్కలను దొల్లును
ఖానుగారు స్వయముగ వెదకికొనిరిగాని హేమలత యగపడలేదు. ఆ
శోభంగమును ముఖమును బొగిలింప నాహే బొడ లెఱుఁగకి నిదిం
సేనకులను దిన్ని నిదర్శింప హేమలతి యేదిరా! యని యముగవారును
దిగులుపడి మాటలాడక చూడినారింభించిరి. వారిసెంటఁ బెట్టుకొని ఖా
ను గోటకుఁ బోయి తెలమందిరమున శయనించి గాఢనిద్రమున బ్రాహ్మ
ణ ఋతీయ వైశ్య హూజ్రీ వినేచరములకి పరితిగృహమును, మూల
మూడిగగూడెములను మహమ్మదీయులయిండ్లను, నూతులు, గోతులు,
చెఱువులు, మొదలగువానిని వెదకింపెను; కాని హేమలత యెందునుగా
నఁబడదయ్యెను. తుదకు నిరాశపడి కోప మోర్లుచుదీరకి కావలియుండి వ
రాకుసి హేమలతను దాఁచిపెనిచ్చిన సనికులఁ బిలిచి యం దత్యంతో
ద్రకారి యగు వానిని జిమురించి మీదకుండెను రెండవానికి మరణదండన
విధించెను. వాఁడు చిగురాలము దారులు కొట్టిరాళ్ళ, మాన్లస్తులఁ జం
పెదంపె వోమ్మగొ గానున కొప్పఁ జెప్పి గులామల్లిక నేఁడు మరణము తప్పి
దయ్యెను. వానిని స్థలమునుకుఁ గొల్లఁబి కిత్తా గానుఁ [illegible] స్తకి
చెను. అంతికును మనశ్శాంతిలేక పిచ్చివానివల నటునిటుఁ దిరుగుచు
నాకనాఁ సనరించుకొనుమఁ గుళ్ళాయి నేల్లఁ బాఱవేయుచు, సేవ
కట్టుమఁజెజునాలకడకుఁ బోయి నారాయణసింగును మనుమరా
ఁ యముగుచు, వానిని సంహరించెదనని బెదరించుచు నన్ను
క సకిలానిస్థలఁ బొందుమ ఖాను విలపించుచుండెను. ఇది
రాఫి మఱునాఁటి యుదయమున లేచి హేమలత గృహము
చ్చి మతిమంతియు వెలవెలఁబాఱి చిన్నఁబోవుటయు బాలిక
నామచిలుక దగులుపడి యుండుటయు నామె యూహించు నస్తు
న్నియు నెక్కడినెక్కడి నుండుటయు మునలివాని మందులసంచియు

వాని నెన్నఁడును బొందుటకు చేతికి వ్రాయు సమయము రాని కతనఁ చిత్తమయ్యు నామె స్త్రీజనస్వాభావిక మగువిచారమును బొందక తప్పదయ్యెను. తరువాత రాధ గృహమునంతను వెదకి హేమలత మేడ మ్మీదిపాలఁ బడియుండునని, తన మనోరథ నిర్వాహమునని సంతోషించి హేమలత వస్తువుల నన్నిటిని వెదక నారంభించెను. తనదగ్గరనున్న మూ ఱుతాళములతో బోషాణముదీసి యందున్న సందువాపెట్టెమాత్ర మే అచి హేమలత యాభరణములను దొంగిలించి యందున్న రెండుకాని తములను దీసి చదువుకొన్న దగుటచే వానిని మెల్లఁగఁ జదువుకొని, న గలకంటె వానికయి సంతోషించుచు నెవరునుఁజూడకుండ నివి కెలోఁ బెట్టుకొనిపోయెను. అట్లు మదోన్మత్తుఁడై చిత్తనైకల్యము గలిగి పరిత పించు రహీమానుభావునకు నలాయుద్దీనుజగత్సితిఁ గెల్వనుండి పరమానాయొకటి నచ్చెను. చిన్నారుదండయాత్రనుమాన్చి ఖిల్లాదారుల తో నెల్ల యోజింపనలసియున్నని భానుని జగత్సితిఁ రిమ్మనెను. నిరంకుశమగు చక్రవర్తిఁ యు త్తరువు నతిక్రమింపఁజాలక యొకవారములో ఖిల్లీక్షిఁబోవుచు, సింగును మాలవిని విమనులగని తనక్రింది యధికారితోఁ జెప్పి చనెను. గాత్రిమస్తులందఱును హేమలత బలవంతముగ మృతినొం దెనని నిశ్చయించిరి.

అయిగన పరిచ్ఛేదము.

మహమ్మదీయులు భరతఖండమును బరిపాలించినంత కాలమును ఖిల్లీనగరము రాజధానియై యుండెను. ఈ ఖిల్లీచక్రవర్తులె రాజాజులవ లనఁ గప్పముల గ్రహించి మూర్ధాభిషిక్తులను బొదాకాతీతులఁ జేసిరి. ఈ ఖిల్లీచక్రవర్తులె యాసేతుహిమాచలము భరతఖండము నేక యత్రిముగఁ బాలించిరి. గుజనీమహమ్మదు పండ్రెండుసారులు హిందూపుర

దేశముపై దండెత్తి దేశములనెల్ల కొల్లగొని లక్ష్మిని దనవెంటఁగొని దారిద్ర్యదేవత నిటనిలిపి చన్నయసంతరము మహమ్మదుగోరీయను నతఁడు ఢిల్లీమహారాజుగ నుండిన పృథివీమహారాజును ధనేశ్వరయుద్ధమున వధించి దేశమునాక్రమించెను. తన్మరణానంతరము బానిసరాజులు 1206 మొదలు 1290 వఱకు నుత్తరహిందూస్థానమును బాలించిరి. వారుబలహీనులయినవెనుక వృద్ధుఁడయ్యు జలాలుద్దీను భుజబలముచే బానిసలను గెల్చి సింహాసన మెక్కి కిల్జీనంశస్థాపకుఁడయ్యెను. జలాలుద్దీనుచక్రవర్తి 1290 మొదలు 1295 వ సంవత్సరమువఱకుమాత్రమె పరిపాలించెను. రాజ్యకాలము స్వల్పమయినను మహమ్మదీయు లదివఱకు నెన్నఁడెఱుఁగని దక్షిణహిందూదేశముపై పరిభవదండయాత్రి 1294 వ సంవత్సరమున జరిగెను. అదిజలాలుద్దీనునకు నన్నకొమారుఁడును, కపటోపాయధురీణుఁడును, రాజనీతివిశారదుఁడు నగు నలాయుద్దీను సేనానాయకుఁడై నడిపి మహారాష్ట్రిదేశము నాక్రమించెను. ఆకాలమున మహారాష్ట్రిదేశమునకు దేవగిరినగరము రాజధానియై యుండెను. అలాయుద్దీను మహారాష్ట్రిదేశాధీశ్వరుఁడగు రామదేవమహారాజును గెల్చి యాతఁడు ఢిల్లీకి సామంతరాజుగ నుండునట్లును గప్పముగట్టునట్లును నొడంబఱిచి బహునగరములను గొల్లఁగొన్న దోపుద్రవ్యముతోడను, ధాన్యకలతోడను, బినతండ్రి నెదుర్కొనుట కరిగెను. అరిగినతోడనె యతఁడు పినతండ్రిని జంపించి తాను జక్రవర్తిత్వకాంక్షతో యపారసేనాసమేతుఁడయి యుండుటచే దనమనోరథమును సులభముగ నెఱవేర్చుకొని మహోన్నైభవముతో 1295 వ సంవత్సరమున సింహాసనమెక్కి 1316 వ సంవత్సరమువఱకును రాజ్యము చేసెను. ఈతఁడు లోకవ్యవహారములయం దారితేఱిన దిట్టరియెగాని కుటిలుఁడు, కార్యసాధన మొనర్పఁగల బాహాబలియెగాని నీతిలేనివాఁడు. ఈతఁడు దక్షిణహిందూస్థానమును దాపాపు స్వాధీనముచేసికొనినను, రాజపుత్రస్థానమును జయింపలేదు. అతఁడు

సింహాసనమెక్కినాటికి దక్షిణమున మహారాష్ట్రము దక్క తక్కిన దేశము లెవ్వియు వాని పాలనమునకు లోబడియుండలేదు. దేవగిరి మహారాష్ట్రసామంతుడగు రామదేవుడు పాలించుచుండెను. ఓరుగల్లు రాజధానిగ త్రిలింగదేశము కాకతీయవంశజులు పాలించుచుండిరి. ద్వారసముద్రమునుండి మైసూరురాజ్యము పాలించుచుండిరి. కర్ణాటకమును స్వదేశరాజులు పాలించుచుండిరి. రాజస్థానమును దక్షిణరాజ్యములను స్వాధీనపఱచుకొనవలయునని యలాయుద్దీను చిఱుకాలమునుండి కోరుచుండి, దక్షిణహిందూదేశముపై మాలికాఫరను సేనానాయకుని గొప్పసైన్యముతో నంపగా నతడును తనప్రభువువలె నీతినంపత్తి లేనివాడగుటచే మాయచేతనో బలముచేతనో స్వదేశప్రభువుల నడఁచి రామేశ్వరమువఱకుగల దేశమును జయించి యనేక పురాతనరాజకుటుంబముల నిర్మూలనమొనర్చెను. ఈతఁడు దక్షిణదేశమందుండఁ జక్రవర్తి రాజస్థానదండయాత్రనుగూర్చి యోజించుచుండెను. ఢిల్లీనగరమునందున్న సైన్యమును జాలకాలమునుండి యుద్ధమునకు సిద్ధమగునట్లు చేయుచు నితరమండలములయం దుండు సైన్యంబులఁగూడ బిలిపించి సన్నాహ మొనర్చుచో సైనికులకెల్లఁ గానలసిన భోజనసామగ్రిలను, అశ్వములను, గజములను, బళువులను సిద్ధపఱుచుమఁ జక్రవర్తిరాయత్నము చేయుచుండెను. ఒకనాటిసాయంకాలము సంధ్యారాగము దగ్గఱి యమయి ఢిల్లీనగరముపైఁ గట్టఁబడిన యెత్తైనివితానమువలె నెలయుచుండెను. సంధ్యారాగము కృష్ణమున నవశ్యమయి వెన్నెల వ్యాప్తమయ్యెను. నల్లనియమునానదిజలమునందు ఢిల్లీనగరము మేడలతోడను మిద్దెలతోడను మహాగోపురములతోడను నీటఁగట్టఁబడిన పట్టణమువలెఁ బ్రతిబింబితమై కనుపట్టుచుండెను. సాయంకాలపు నమాజునకుఁ భక్తులఁ బిల్చువారికేకలతో మసీదులుప్రతిధ్వనుల నిచ్చుచుండెను. మసీదుల యగ్రభాగములును, హిందూదేవాలయశిఖరములును మహోన్నతగోపుర

ములును వెన్నెలలో ధగధగలాడుచు నగరముయొక్క యున్నతస్థితిని చాటు పొడవుచేఁ దెలియఁజేయుచుండెను. నగరమధ్యముననున్న కోటలో సరోవరమధ్యమున విలసిల్లు తెల్లదామరపలె జక్రవర్తి వసియించు నేడం తస్తులమేఁడ కొత్తకాంతులతో నావెన్నెలయందుఁ గనుపట్టుచుండెను.

ఆనాఁటిరాత్రి నాలుగుగడియ లయినతరువాత చక్రవర్తి రహస్యములు మాటలాడుకొనుగదిలో మెత్తనిపరుపులు వేయఁబడిన యొకకుర్చీమీఁదఁ గూర్చుండి హుక్కా త్రాగుచునుండ సతివినయముతో నంతఃపురసేవకుఁడగు నొక నల్లని దీర్ఘకాయముగల తురక గదిఁ బ్రవేశించి చక్రవర్తి పాదములదగ్గిఱ సాష్టాంగపడి భయవినయములతో, "మహాప్రభూ! ఏలినవారి గులాపువాని దొక మనవి యున్న" దని మెల్లఁగఁ బలికెను. ఆమాటవిని యదివఱ కేదో యోజించుచున్న చక్రవర్తి మహాకోపముతో బానిస నొకతన్ను తన్ని, "ఏమిరా! లుచ్చా! నీవెందు కఱచెదవురా" యని భయంకరముగఁ గేక వేసెను. బానిసయు వడఁకుచు, "స్వామీ! పాలిఖిల్లాదారు రహీమానుఖాను వచ్చి యున్నాఁడు, సెలవు దయచేసినపక్షమునఁ బసుపాదములసన్నిధికిఁ దోడుకొనివచ్చెద" నని పలుకుటయుఁ జక్రవర్తి తనయంగీకారసూచకముగఁ దలయూఁచిన, సేవకుఁడు ఖానుగారిని వెంటఁబెట్టుకొని వచ్చి గదిలోనికంపి తానాపనల నిలుచుండెను. ఖానుసాహేబు పాలిగారిమమున నసించునప్పుగర్వమును విడలి, చక్రవర్తి సముఖమ్మున నేలఁబడి తత్పాదములనంటి సలాము నొనర్చెను. చక్రవర్తియు వానిని జూడఁగానే వానిదురాచారములఁగూర్చి నాజరుజంగు విన్నవించినయంశములు జ్ఞప్తికిరాఁగా మండిపడి, "ఓరీ! రాజద్రోహీ! మాదేశమున గల ద్రవ్యవంతులను సామంతులను దోపించుటకా నీకధికారమిచ్చిన దిరా ఛీ! నీమొగము చూడరాదు. నివు నాయెదుటనుండిపో" యని తనపాదములపైఁబడియున్న యాతనిఁద్రోచివైచి రెండుతన్నులఁదన్నెను.

స్త్రీవలె రోదనముఁ జేయుచు, "ప్రేమహమ్మదీయమతసంరక్షకా! పీసకలలోకచక్రవర్తీ! నేను మీబానిసను. నేనేపాప మెఱుఁగను. నిహేతుకముగ నామీఁద నోర్వలేక తుచ్ఛులెనరో నేరములఁ జెప్పినా" రని విలపించుచున్న యా నిర్భాగ్యునిజూచి చక్రవర్తి యించుక కరుణించి, "నీనిర్దోషత్వమును నీవెట్లు స్థాపింపఁగలవు? అట్లు చేసికొనినపిమ్మటనే నీపాణములు దక్కఁగలవు. రేపు సాయంకాలమునెఱుకు నీకు గనువిచ్చినాను. రేపురాత్రి పరీక్ష. ఆసమయమునకు నీవు సంసిద్ధుఁడవై యుండవలె" నని పలికి యాప్రాఁటకు పిమించెను. ఈవాక్యములతో మనశ్శాంతికలిగి రహీమానుఖాను సంతోషించి, "మహాప్రభూ! ఏలినవారు ధర్మమూర్తులు. రేపునాయంకాలము నేను నిర్దోషినని స్థాపించుకొనఁగలను. అంతేకాక రాజపుతస్థాన దండయాత్రనుగూర్చి యత్యంతరహస్యమయిన కాగితములుకూడ నాకు లభించినవి. అవి యన్నియు నేను మీకు నిచ్చెదను. అప్పుడు నాసత్ప్రవర్తనమును మీరెఱుఁగఁగలరు. ఇంక నేను సెలవుగైకొని పోయివచ్చెద" నని ఖాను చెప్పిన సలాయుచే నాశ్చర్యమును సంతోషమును గదురఁ జల్లనికటాక్షవీక్షణములు వానిపైఁ బఱపుచు, "నీకు లభించిన కాగితముల నీరాత్రి చెచ్చి మాకుఁ జూపనెలయును. ఆకాగితములఁ జూచినదాఁక మాకుఁదోఁచదు. నీవతివేగ మేగి వానినిఁ దీసికొనిరి' మ్మని చక్రవర్తి పలుక మందహాసముతో ఖాను సెలవుగైకొని బయలుఁబోయెను.

ఆఱవ ప్రకరణము.

పృథ్వీచంహానుఁ డిప్పటికి నిల్చియున్న పురాతనపు కట్టడములలో నెల్ల మిగుల నున్నతమయి సర్వజనస్తవనీయమయి యున్నది ఢిల్లీ నగరమునకు నైదుక్రోసులదూరమునఁనున్న కుతుబుమీనారను గోపుర

మని చెప్పవచ్చును. ఇది కుతుబుద్దీనను మహమ్మదీయబుషిపేరఁ గట్టఁబడినది. ఇది కిట్టుట కారంభించిన యిఱువదియైదు సంవత్సరములకు ముగింపఁబడినది. ఇప్పటి కది నిర్మింపఁబడి యాఱువందలయేఁబది సంవత్సరములు గడచినను, నేటికిని జూపరుకుఁ గనులపండువు సేయుచు నాశన దేవత పాలఁబడక మహమ్మదీయుల శిల్పిశాస్త్రమునై పుణ్యమును బ్రకటించుచున్నది. అది యిన్నూటలక్షలువది రెండమగులయెత్తుఁ గలిగి, గర్భమందు వంకరిగఁ బాముమలికలవలెఁ దిరిగియున్న మున్నూటతొంబది తొమ్మిది మెట్లతో నెలయుచుండును. పూర్వకాలమున ఢిల్లీరాజ్యమును బరిపాలించిన మహమ్మదీయచక్రవర్తులగోరీలు దీనిచుట్టు నున్నవి. నేఁడు దీనిసమీపమున నొక చిన్నగ్రామము బయలుదేరినది. మనము వర్ణించుచున్న కాలము నాటికఁగూడ తత్సమీపమునఁ గొన్ని సమాధులుండుటచే జనులు రాత్రిసమయందుఁ బయటికి నాపక్కకుఁ బోవుచుండుటలేదు. ఈగోపురముపైకిఁ బోవువారు శ్రమకలుగకుండ విశ్రాంతిఁ గైకొనుటకు నడుమనడుమ నంతస్తులు మందిరములు కట్టఁబడియున్నవి. వీనినెల్లఁ గడచి చివరయంతస్తుపై కెక్కి చూచువారినేత్రములకు గ్రిందనుండుమనుష్యులు పిల్లలవలెఁ గన్పడుదురు. దీనియందు నాధారణముగా పరదేశగతులగు ఫకీరులు వసించుచుందురు. అనాఁడు సూర్యాస్తమయమైన వెనుక నిద్దఱుశిష్యులు వెంటరా నొకఫకీరు మెల్లమెల్లగ గోపురపు మెట్లన్నుండి క్రిందికి దిగెను. మెట్ల నన్నిటిని దిగి క్రిందికివచ్చి తనశిష్యులతోఁ గొన్నిరహస్యములను జెప్పి చెఱియొక వైపునకుఁ బంపి వారు బయలుదేరిన నాలుగుగడియల కతఁడు తత్ప్రదేశమును బాసి పురమువంకఁ బోవుచుండెను. ఆతఁడు షష్టివయఃపూర్ణుఁడగు వృద్ధుఁడు నఱుపిన గడ్డము తెలియఁజేయుచుండెను. 'కాని శరీరదార్ఢ్యముఁజూచువా రంత వయస్సుండునని నమ్మరు. తనశరీరమునఁ బ్రాఁతియంగరక్షాధిపంచి తలగుడ్డను బొట్టుపోని పూసలశావళమును

దిగ్విజయుడు నతఁడు పురముఁ బ్రవేశించి వీథులవెంబడిఁ దిరుగుచుండెను. రహీమానుఖానును చక్రవర్తిసవ్వడి సెలవుఁగైకొని రాజమందిరమును బాసి వీథులోనికి నచ్చువఱకు ఫకీరును దనచేతికారు చప్పుడు చేయుచు వినోదమును గల్గించు పాటఁ బాడుచు నాస్థలమునకు వచ్చెను. చక్రవర్తి తనవిషయమున నేమిచేయునో తన కాకతిములను దనవృత్తాంతమును నమ్మునో నమ్మక ప్రాణములఁ దీయించునో యని భయపడుచుండిమనముతో వచ్చుచున్న ఖానును, ఫకీరును జూచి వారు భూతభవిష్యద్వర్తమానముల నెఱిఁగినవారిగిటఁ దానును వినియుంటఁ దన భవిష్యదవస్థ నీఫకీరు నడిగి తెలిసికొనవలయునని తలంచి యాతని సమీపమునకుఁ బోయి వినయముతోఁ, "అస్సలామాలేకుం" అని సలాముచేసెను. ఫకీరును "వలేకుంస్సలాం" అని యెదుట నిలిచెను. అంతట వారిట్లు మాటాడిరి.

ఖాను—మీరసి కులంవారు ఫకీరులా? ముదార్యా ఫకీరులా?

ఫకీ—నేను కులందరిఫకీరునె. అయ్యా! నాసంగతి నీకెందుకు?

ఖాను—అయ్యా! తమరు మహాత్ములు. సైగంబరులవంటి వారు. నాకు నీడ సహాయాపది తొలఁగినది. అది యెట్లగునో మీరు తెలుపనలెను.

ఫకీ—(మాటువిని కోపించి) ఓహో! మహామ్మదు! మహాలాహ్లీ! నామీఁద దయగలిగి యుండుఁడు. అయ్యా! నాకుఁ దెలిసినంతవఱకు నీయవస్థను దెలిపెదను. అది నిజమగునేని నీవు నూరుగురు ఫకీరులకు నన్నము పెట్టగలవా?

ఖాను—సందేహమేమి? మీసెలవుప్రకారము చేసెదను.

ఫకీ—అయ్యా! నీపేరు రహీమానుఖాను కాదా?

ఖాను—(ఆశ్చర్యముతో) చిత్తము. చిత్తము.

ఫక—నీపైని దుర్మార్గులు చక్రవర్తితో నేరములఁ జెప్పి రికాని మహామ్మదువారి దయనలన నీదగ్గఅనున్న కాగితములనుబట్టి నీమాటగో పైనుండును. నీశత్రువులు శిక్షింతురు.

మహామ్మదు వాక్యముల నాలకించినతోడనే ఫకీరు ఆశ్చర్యమున్నుగొని ‘మీరు సర్వజ్ఞులని నేను పాపాత్ముడను. నాపాపముల క్షమించుటకున్ను నాకు శుభములు గల్గునట్లును నన్ను మీ సాక్షాత్కరించి దేవతలఁ బాధింపవలెను.” అని వేఁడుకొనెను. అంతట ఫకీరు సంతోషముతో ‘నీపై నల్లాకు దయగలదు. మహామ్మదీయుఁడవగుట నీ పాపములు క్షమింపఁబడినవి. కాఫరులందఱు నిచేత హతులగుదురు. నీకు శుభమగు గాక్ష్మ’ అని తాను వాగిపోయెను. ఫకీరును మహానందముతోఁ దనబం కరిగెను. అప్పుడు చక్రవర్తి ఫకీరుతో ‘కెదురుచూచుచు, నిశ్శేతు కమైన యాలస్యమునకు వానిని నింద మము చేయుమాపమునన్నున్న బొనిస లన్ను మండిపడుచుఁ, గొంతసేపటికి ముఖ్యమంత్రియైన జహాందరులోడి నతిమాసము సలహాము. అతఁడును వచ్చి చక్రవర్తికి సలాముచేసి చేతులు జోడించుకొని యెదుట నిలువఁగ చక్రవర్తి ‘కూర్చుండుమని కను సన్నఁ జేయఁ గొంతసేపు మౌనముగ నుండెను. అంతటఁ చక్రవర్తి వారునుంగాని ‘రిహామానుఖానును గొన్ని రహస్యములను కాగితములఁ దెచ్చినాఁడఁట. వానిని మనము పరీక్షింపవలెను. అని చెప్పగా నా విజ యు ఖానునిమిత్తి యెదురుచూచుచుండెను. అంతలో రిహామానుఖానును కాగితములకట్ట చేతఁబట్టుకొని మెల్లమెల్లఁగా మేడమెట్లనెక్కి మూఁడ నయంతస్తు మీఁదనవచ్చి చక్రవర్తియు నెదురును నున్న మందిరముఁ బ్రవేశించి, వినయపూర్వకమందిసనముల సల్పి యెదుట నిలిచెను. చక్రవ ర్తి వాని సుచితాసనమున గూర్చుండ నియమించి యతనిచేతనున్న కాగితములకట్ట నందుకొని విప్పి చూడ నందు నాలుగైదు కాగితము లుండెను. ఆకాగితములు మహారాష్ట్రభాషలో నుండుటవలన్ సాభాష

యం దెవరికిని దెలియకుండుటను వా రందఱు దొరికించి రాజభక్తి గలిగి మాయోపాయములయం దాకశేషిన నసంతిభట్టను మహారాష్ట్ర బ్రాహ్మణునకు వర్తమానము నంపిరి. అతడును నర్థరాత్రివచ్చిన వర్తమాననునకు భయపడుచుఁ, జపలచిత్తుఁడైన పాదుషానలన నేమి కీడు మూఁడునోయని యూగండము గడిచినయెడల భవానికిఁ గుంకుమపూజ జేసెద' నని మొక్కుకొని యచ్చటికి వచ్చెను. అతని నుచిత గౌరవముతోఁ గూర్చుండ నియమించి చక్రవర్తి యాకాగితములు నిచ్చి చదువుకొనెను. అతఁడును నామూలాగ్రముగ వానినెల్లఁ దనతోఁ జదువుకొని యైదు కాగితములలో నాలుగు బంధువు లొకరకొకరు వ్రాసికొన్న యుత్తరములనియు నైదవదిమాత్రము ముఖ్యమైనదనియుఁ జెప్పి దాని నిట్లుచదువ నారంభించెను.

"శ్రీ సూర్యకులప్రదీపకులగు భీమసింగు మహారాజువారికి దేవగిరిరాజు రామదేవు నమస్కారములఁజేసి వ్రాయునన్న దేమనిన:—ఈ మధ్య మీకును గ్రూరుఁడైన యలాయుద్దీను చక్రవర్తికిని మనస్పర్ధగ నున్నట్లును, జిత్తూరురాజ్యముపై నతఁడు దండెత్త నూహించుచున్నట్లును మేము వినుచున్నాము. అది నిజమగు నేని మిగుల విచారము నొందుచున్నాము. ఈనఱుకు దక్షిణహిందూస్థానమునకు వచ్చి మమ్మాక్రమించుట మీరు వినియుందురు. సమానాపదలోనున్న మన మిరుప్రభుత్వములును ఘాతియకులజులము నేకదేశీయులము నగుటచే నన్యమతస్థుఁడు దురాచారుఁడునగు చక్రవర్తిపైఁ గలిసి యుద్ధముచేసినపక్షమున గెలువ నశక్యము. పౌరుషధనులును నభిమానసముద్భవులునగు మీకు మేము దోడ్పడినయెడ దైవానుగ్రహమువలన డిల్లీనుండిమ్లేచ్ఛులను బాఱఁదోలనచ్చును. మ్లేచ్ఛుఁడగు చక్రవర్తి దురాచారుఁడగుటచే స్వబలమునఁ దనకు లతనికినిష్టులుగ నున్నారని విని సంతోషించుచున్నాము. మీదేశముమీఁద దండయాత్ర ముందుగ జరుగునేని మాబలమును

మీకు సాహాయ్యముగనంపెదను. అదియుంతట జరుగదేనిమాకుమీరు సహాయముచేయుఁడు. నీతివిశారదుఁడగు నీయోగి మేన కుత్తరపత్యుత్తరములఁదెచ్చి యిచ్చుచుండును. దీనికి వెంటనే యుత్తరమునంపఁగోరుచున్నాము. త్వరిపడవలయును. రామదేవువాలు."

అని మహారాష్ట్రిభాష నున్న యుత్తరమును పారసీకభాషలోని కిమార్చి చక్రవర్తికి విన్నవించి వసంత భట్టూరకుండెను. చక్రవర్తి కాగ్రహమును నాశ్చర్యమును నేకకాలమున జనించెను. ఉత్తర హిందూస్థానమం దున్న గొప్పరాజ్యమగ్గు చిత్తూరును గణీణమున గొప్పరాజ్యమగు దేవగిరియును గలిసిన జక్రవర్తి వాగల గెలుచుట యసాధ్యము. అందుచేఁ జక్రవర్తి భయపడి కర్తవ్య మూహింపుచు 'నీ కాగితము లెట్లులభించినవి' అని ఖానును నడిగెను. ఖాను నేనో యబద్ధములఁ జెప్పుట కాలోచించుచుండెను. 'ఈయుత్తరమునుబట్టి చూడ నీవఱు కు రాజపుత్రులు మహారాష్ట్రుల కేమియు వ్రాసినట్లు కన్పడదు. మహారాష్ట్రులు ముందుగ రసఫుత్రులకు వ్రాసిన కాగితములు మనకు దొరికినవి. కాఁబట్టి భీమసిం గీవార్త యెఱుఁగఁడు' అని వజీరు పలుకఁ దద్వచనములయందుఁ జక్రవర్తి విశ్వాసముంచి యూనని తలయూఁచి 'నీకెవరివద్ద నివి లభించినవి?' అని ఖానును మరల నడిగెను. అంతట ఖానులేచి చక్రవర్తి కభిముఖుఁడై నిల్చి చేతులుజోడించి 'ఓ మహాప్రభూ! మదనసింగుపై మీకుఁ గల గొప్పయభిప్రాయమును జెఱుపుట నాకిష్టములేదు. అయినను మీయాజ్ఞ శిరసావహించి రాజ్యముకొఱకును మీకొఱకును బొంకుపనట్టినాఁడ నగుటచే జెప్పక తప్పదు' అనెను. విని యాశ్చర్యమునొంది 'మదనసింగు సమాచారమెందుకు? అతని కీవృత్తాంతము తెలియునా యేమి? వేగముగఁ జెప్పు' మని చక్రవర్తి త్వరపెట్ట ఖాను నిట్లనియె. 'ఈ కాగితములు నాకుమదనసింగునొద్దనే లభించినవి. అతనిదగ్గఱ నీకాగితము లున్నవని విని నానేవకులనంపి బల

వంశముగ వీనిని జెప్పించితిని. నేనీపని కేవల రాజభక్తితో నెరవేర్చినను, దారులుగొట్టించి దోపుడు చేసితినని యేలినవారితో దుర్మార్గులు చెప్ప విశ్వసించి నాపయినలుక నహించినట్లున్నది. అమదనసింగునకును యో గికిని బరమమైత్రి కలదు. అయ్యో యెవరో నిలుకడమీఁదఁ దెలియ వలయును.' అనవుఁడు చక్రవర్తి యాగ్రహము పట్టఁజాలక 'తక్షణమే యాదుర్మార్గునిఁ బట్టి యేల చెఱలో వేయలేదు? నీవు సమయోచితబు ద్ధిలేని గాడిదవు' అని తిట్టుచుండఁగా రహీమా నిట్లు చెప్పుచుండెను. 'మదనసింగును నఱికవలెనని యేను రోషముతో ఖడ్గము నెత్తి యా పాపాత్మునిపయిఁ బడితిగాని నాజరుజంగు నన్నుఁ బట్టుకొని యాపెను.' అనవుఁడు మండిపడి వీకమునుండిలేచి చక్రవర్తి 'నాజరుజం గడ్డమనచ్చె నుగా? అతఁడును వానిలోఁగలసెనా?' యని యడిగెను. అందుకు భానుఁ మెల్లన నిట్లనియె. 'దేవరవారు నన్ను పిమించినపిమ్మట నాసంగతిమ నవిచేసికొందును. మదనసింగునకు నాజరుజం గాశ్రయమిత్రుఁడు. అతఁ డికుట్రలోఁజేరకున్నయెడ, విదేశీయులును వివతస్థులు నగువారి కిన్నేహ మెట్లు కుదురును? దానికి నిదర్శనముగ నిప్పుడు చదివినయుత్తరములో మనబలములోఁ గొందఱు రాజపుత్రులత్రోను మహారాష్ట్రులత్రోను జేరు దురని యుండలేదా? నాజరుజంగు మొదలగువా రుండుటచేతనె యా యుత్తరముననట్లున్నది. అని చక్రవర్తికి సలాముజేసిభానుకూర్చుండెను. తరువాత చక్రవర్తి వజీరును వసంతభట్టునుజూచి 'నాజరుజంగువిషయ మున మీయభిప్రాయ మేమి?' అని పలుక, వజీ రిట్లనియెను. 'ఆవిషయ మున నాతఁ డెట్లు చెప్పకొనునో విని కర్తవ్యమూహించుట శ్రేయ ము' అనుచుండగా ఫాదుసా 'దీని కతనివలన వినుట యెందుకు? లిఖిత నిదర్శన ముండఁగా నిం దబద్ధ మేమున్నది' అనెను. తాను త్రవ్వినగోతి లో మదనసింగును నాజరుజంగును దప్పక పడుదురని పూర్ణవిశ్వాస ముతో రహీమానుభానానంద మొందుచుండెను. చక్రవర్తి రాజపుత్రుల

పయి దండెత్తుట కర్తవ్యమగునా కాదాయని తనలోఁ దానాలోచిం చుకొనుచు 'రాజపుత్రుల దేశముపయి దాడిపెట్టుదమావద్దా? మదన సింగుతో దండయాత్రి లేదని చెప్పినాము. ఈవిషయమున మీరభి ప్రాయమేమి?' అని యడిగిన రహీమాను ఖానిట్లనియె, 'మహాప్రభూ! రాజస్థాన దండయాత్ర మీరు మాననలదు. రాజపుత్రులు పైగాఁ భీర్య మేశాని నిజముగ పితికివారు. చిత్తూరు జయింపకున్నచెడల మహమ్మ దీయులు రసపుత్రులను జయింపఁజాలరని ప్రజలకు మనపై గౌరవము తగ్గును.' అని చెప్పగానే చక్రవర్తి యు నదిసరేయని 'ఱేపురాత్రిదర్బా రగును. అప్పుడు దండయాత్రాసంగతి నెల్లరకుఁ దెలియఁజేయుదము. ఈ రాత్రి ప్రొద్దుపోయినది. మీరు రహస్యమును బయలుపఱుపకుండు.' అ ని చక్రవర్తి లేవఁగా రహీమాను ఖానుపుమరల 'మదనసింగుతో దే వరవారు యుద్ధమునకు రామని చెప్పుట మిగుల లాభము. మనము దం డెత్తిరామని వా రనుకొనుచుండ నాకస్మికముగ వారిపైఁ బడి యోడిం పవచ్చు'ననెను. ఖాదుషా పకిపకనవ్వి శహబాస్ మంచియోజన చేసి నావు. నీవంటి బుద్ధిమంతుఁడు మారాజ్యములో నింకొకఁడులేఁడు. అని నజీరును పిలుకోలిపి రహీమానుఖానును వసంతభట్టును దీ సికొనిపోయి నేఱువేళుగ నిదఱికిని జెఱచెయొకరహస్యమును జెప్పిపుచ్చెను. ఖాను తెనబసకుఁ బోవుచుండ మార్గమున గులందరుషకీరు ఖురుల ను గపడి యతనిని బలుకరించి 'నీపని నేఁ జెప్పినట్లయినదిగదా?' యఁ యడుగఁగా నైనదని చెప్పి ఖాను షకీరుకోరికమీఁదఁ నతని కారాతి జరిగిన విశేషములన్నియు విన్నవించెను. మఱునాఁటి యుదయమున జక్రవర్తి రహీమానుఖానును దనసన్నిధికి రావించి దండయాత్రినుగూ ర్చి ముచ్చటించుచుండఁగా మఱింత పోత్సాహము కలిగింపఁదలఁచి ఖాను 'దేవరవారికి నేనొక బ్రియము విన్నవించెద. చిత్తూరుసామ్రాజ్యపం రక్షకుఁడగు భీమసింగు మహారాజ్ఞిభార్య పద్మినియనునొక జగన్మోహ

నాకారము గలదు. అమెనుబోలు సుందరులు పంచమున లేరు. మహాచక్రవర్తులైన తమ కాసుందరి తిగినది. ఈదండయాత్రివలన రాజస్థానము భోగభాగ్యములకొరకై పద్మినియు మీకు లభించును. అని విన్నవించుతోడనే యమితానందభరితుడై చక్రవర్తి వడ్డిప్రయాణపరిమళ మగ మనకు బహిరుమానము నొసంగి, నాయంకాలపు దర్బారునకు మరలుమ్మని మంత్రిని నంపివేసెను.

వీడుకపరిక్రమము.

అనాటిరాత్రి కొలువుకూటములు దర్బారుజరిగెను. నానాభాగములనుండి పల్లకీదారులు, జబర్దస్తులు, పొగడ్తదారులు వచ్చి చక్రవర్తికిం గమతెమ యిష్టకాలగౌరవంబుల కుచితమగురీతి నుదరుల నర్పించి యహమహమర్యాదల నొందిరి. చక్రవర్తివలన నానేకవిశుద్ధము లగు గ్రామము లిచ్చి సగరవాసులగు మహమ్మదీయప్రభువులుగూడ వచ్చి దర్బారు నలంకరించిరి. అందఱితోడ నాజరుజంగునుచ్చి యుచితాసనము నం దుండబెట్టెను. కథ పూర్ణమైన పిమ్మట చక్రవర్తి రాజపుత్రిష్ఠాపండితులతోడ నిట్లనియె. "ఈ యభిప్రాయమును బూర్ణముగ నెఱవేఱించి సైన్యములను, సేనానాయకులను యుద్ధసన్నద్ధులై యుండవల" యునని యాజ్ఞ యొసగెను. అదవఱకే కెప్పుడును దర్బారులయందు నాజరుజంగు నతిగౌరవముతోడ జూచి యాతని యాలోచన నడిగి చక్రవర్తి యాదిన మాతనివంక జూడక, "దిర్బారుముగిసెనవేళ కోపముతో, మనలో నానేకులు రాజద్రోహులున్నారు. మాసామ్మ దినుచు మాశత్రుపక్షమునం జేరి చూపాణములం దీయంగోరుచున్నవారీసభలో నానేకులు గల" రని పలుక సభాస్థలమెల్ల నిశ్శబ్దమయ్యెను. అవటుతోడిసామంతులుసహి నెఱమొగమువంక నొకరుచూడ

నారంభించిరి. అప్పుడు జరుగుచున్న కలవలపాటు గనలోకించి చక్రవర్తి సభ నుద్దేశించి "మీరందఱు నిట్లనుమూగ మొందవలదు. మాకిట్టి యనూనమునకు నెడ మొసగిన వాఁడు మా కత్యంతాప్తుఁడని మే మిదివఱ కెంచుకొనియుంటిమిచ్చిన నాజరుజంగు. అతఁడు రాజపుత్రులలోఁ జేరి మన పై గుట్రలఁ జేయుచున్నాఁడంట. అతనికుటుంబమునకు మేము గలిగిన మహోపకారమునకు మాకితఁడు చేసిన ప్రత్యుపకార మిద" యని యెలుఁగెత్తి చక్రవర్తి పలుక, నాజరుజంగు గుండెలు రుళ్లుమని నియెను. రహీమానుబేగు ముఖము మంచిహొసముతోఁ గూడుకొని యుండెను. మహమ్మదీయ నామంత్రుల హృదయము లాశ్చర్యవిషాద భరితము లయ్యెను. పడుగువలెఁ దనపైఁబడిన యపనింద భరింపలేక నాజరుజంగు ధైర్యమునుదెచ్చుకొని చక్రవర్తి కభిముఖుఁడై "మహా ప్రభూ! నాచేసిన యపరాధ మేదయు నేనెఱిఁగినంతవఱకు లేదు. నాయపరాధమును నా కెఱిఁగించి యది యిందు బుజువుచేసి యీసభ మధ్యమున నన్ను శిక్షించుట యుచితముగాని నిష్కారణముగ మూలములవంటి మాటలతో నన్ను బాధఁబెట్టుట తగదు. నేనునారాజు నకును నా దేశమునకును వ్యతిరిక్తముగ నెన్నఁడు బ్రవర్తింపలేదు." అని సభ్యులకెల్ల జాలి జనియింపఁ బలికిన నాజరుజంగు వచనంబులు చక్రవర్తి లక్ష్యపెట్టక మహోగ్రముతో "నీవింక మాటలాడవద్దు. నీవు చేసిన యపరాధము నకు నీయుద్యోగము మూడదీసినారము. నీవు నేనకథమతిగ నుండఁదగదు. నీతండ్రితాతలయాదరి గౌరవమునుబట్టి నిన్ను మేమింతటితో విడిచినాము. పొమ్ము" అని తక్షణము సభనుండి సాగదోలను. నాజరుజంగు పరుపుగల యుత్తరహిందూస్థాన ముహమ్మదీయ కుటుంబములోనివాఁడు. అతనితండ్రి బానిసవంశమునాటనుండి యుఁ జక్రవర్తుల కొలువునుండి యావంశనాశనావంతరమున జలాలుద్దీనువద్ద సేనానాయకుఁడుగ నుండెను. ఈకాలమున వృద్ధుఁడై

పనిచేయఁజాలక తనకుమారుని రాజసేవయందు నియోగించి తానింటి వద్ద సుఖముగఁ గాలక్షేపముఁ జేయుచుండెను. చక్రవర్తికి నాజరుజం గుసై సీవఱకును నమ్మకమును దయయు నుండెనుగాని రహిమానుఖా నుని దుర్బోధవలన నిప్పు డలుకపుట్టెను. అట్లు పరాభవము నొంది నాజరుజంగు తనగృహమున కరిగి జరిగిన వృత్తాంతమును జనకున కెఱిగింప నతఁడా వార్తవిని యద్భుతపడి రాజభక్తికిఁ బుట్టినిల్లని పరిజల చే స్తోత్రిముసందిన తనకుటుంబమున కది గొఱవహానతియని చింతా క్రాంతుఁడయ్యెను. ఇచటఁ జక్రవర్తి దర్బారునందున్నవారిని జూచి "యీకొలువులోని సరదారు లెవ్వరును లోలోపల కుబ్బిలు సలుపక నాకు పరితిపక్షులుగా నుండువారు నిరాటంకముగఁ నాకొలువు విడిచి పోవచ్చు" నని సెలవిచ్చెను. ఆమాట లాలకించి సభాసదు లెవ్వరు ను లేవ్వరైరి గాని యొక పురుషుఁడుమాత్రిము లేచెను. మాయల మారియగు వసంతిబట్టను మహారాష్ట్రుఁడు తనయూహాసముముండి లేచి నిర్భయంబుగఁ గంఠమెత్తి యేలికతో నిట్లనియెను. "ఓమహాప్రిభూ! ఈనఱకుఁ జాలకాలమునుండి తమవద్ద సేవఁజేసినవాఁడను. నేనింక తమవద్ద నుండఁజాలను. ప్రిభువువారి క్రూరస్వభావముఁజూడ నాకిందుం డుట కష్టముగ నున్నది. నాకు సెల వొసంగుఁడు" అని మహారాష్ట్రుఁ డాడినతోడనే పండ్లు పటపటఁగొఱుకుచు "దురాత్మా! మాకొలువు నీకు భారముగ నుండినం బోదగునుగాని యిట్టికొఱుకురాతిలఁ గూయ నేల? మాపరితిపక్షులు నిర్భయముగఁ గొలువువిడిచి పోవచ్చునని మే మభయహస్త మిచ్చి యుంటచేనే నిట్టికొఱు లజుచియును బ్రిణముల తోఁ బోఁగలిగితివి పొమ్ము" అని చక్రవర్తి "ఈతఁడు మాకిది వఱకుఁ జేసిన సేనఁబట్టి వధియింపక విడిచినామము. వెంటనే యీరాష్ట్రిం దీసికొనిపోయి కారాగృహమున బంధింపుఁడు." అని భటుల నాజ్ఞాపింప వానట్లు చేసిరి. ఇట్లు రాజశాసనదండమాత్రిను బ్రికటించి చక్రవర్తి

దర్బారుఁ జాలించెను. అందఱును దమతమనిలయముల కరిగిరి. నాజరు జంగుతండ్రి మహావిచారమున మునిఁగి, తనకుమారుని వెంటఁబెట్టుకొని యూరాతి చక్రవర్తిఁ దర్శనముచేసి యుచితసత్కారముకొంది వేఁడుకోఁగాఁ జక్రవర్తిఁ దండయాత్రలోఁ దనసైన్యముతోఁ గూడ నాజరుజంగు వచ్చుటకు మాత్రము సెలవొసంగెను. అంతటితోఁ దృప్తినొంది నాజరుజంగుఁ దండ్రియు నింటికిం జనిరి. మఱునాఁడు సూర్యోదయకాలమున శ్లీస గిరిమునందు వసంతిభట్టు చెఱలోనుండి పాఱిపోయెనని రొమికి వాముక పడెను. అట్టిమహాద్భుతి మిదివఱకు నెన్నఁడుఁ గని విని యెఱుఁగమని జనులు పరిపరివిధములఁ జెప్పుకొనసాగిరి. కాలాగ్నిహోత్రకాంతి భయమునఁ జేసి వసంతిభట్టు వచ్చి నాదుపాపాదములపైఁబడి యేడ్చుచు నావాతిఁ దలిపి తొమియింప నేమకొనెను. చక్రవర్తియు నాశ్చర్యముకొంది యాతని కభయ మిచ్చి, వసంతిభట్టును బట్టితెచ్చినవారికి నూఱుపరహాలు బహుమానముగ నిచ్చెదమని పట్టణమునఁ జాటఁబంచి, యాతనిని వెదికిపట్టుకై యనేకులను బంపెను.

అక్కడ నట్లు నారాయణసింగు చెఱలో నుంచఁబడినరాత్రి వణీఁపు సలవిగొని మహామంత్రము నంది చెల్లవారుచాక నిదురలేక తనకు సంభవించిన మహాపదకంటె మనుమరాలి సంగతి యేమయ్యెనాయని యెక్కువ సంతాపముకొంది నారంభించెను. మఱునాఁటిదయము హేమలత యెచ్చటఁ గనఁబడలేదని తెలిసినప్పు డామె మృతి నొందియుండునని నిశ్చయించుకొని యతఁడు కంటికి నేలకు నేకధారగ నేడ్చుచు నడుమనడుమ మూర్ఛిల్లి యామూర్ఛలో ‘హేమలతా? ముదుసలంచి తో మ్మని క్షలవరించుచు, గలతనిదరి కలిగినప్పు మనుమరాలిపై నుస్సన్నిముల‌గనుచు, లేచి విలపించుచు, మెలఁతువగ నుండునప్పు డు ‘అమ్మా, హేమలతా చిన్నతనమునుండియుఁ దల్లి దండ్రులులేని పసిపిల్లను నిన్ను బెంచి నేఁడు నేలపాలు చేసినాను. అమ్మా

నీ వేనూతిలోపడి చచ్చినావు. నాకడుపుబ్బిపోదట్లపెట్టుకొని నీ నీక నెన్నఁడును నిద్రపోవుగదా. కథలను జెప్పుమని నన్నీక రాత్రి బలవంత పెట్టువారెవరు? అయ్యయ్యో! ఆనాఁటిరాత్రియే మనకుఁ గడసారి కాఁబోలును. అని పరిపరివిధముల హేమలత చేసిన చేష్టలలను, ఆమె ముద్దుమాటలను, తియ్యని పాటలను, ధ్వలఁచితలఁచి మిల పించుచుండెను. ఆమఱునాఁటిమధ్యాహ్న మతనికి గోవిందశాస్త్రి భోజనమును దెచ్చిపెట్టెను. ఈపరిచారకుఁడు వారము గతించుపర్యంతికి భూను ఢిల్లీకిఁ బోనలసివచ్చెను. భూమిస్థానమునఁ దంతికంటె కరోర్కోటకుండొకఁడు నియమింపఁబడెను. అతఁడు భూమి చేతికిందినున్న చిన్న యుద్యోగస్థుఁడేయైనను, సధికారమైనతోడనె గర్వముగలవాఁడై జనసామాన్యముతో మాటలాడుట తొఁగొనమునకుఁ దగనివియుఁ దనతోసమానులు లేరనియు దుర్లభపాత్రయము నొంది తనకంటె వెనుకటి భూనే గుణవంతుండని జనులనుకొనునట్లు ప్రవర్తించుచుండెను. అతఁడా యుద్యోగమునకు వచ్చిననాల్గుదినములకుఁ జెఱసాలపరీక్ష చేసి నారాయణసింగును మూలవిని జూచి 'నారాయణసింగు బ్రాహ్మణులు తెచ్చియిచ్చిన భోజనమును దినఁగూడదు. ఇచ్చట మహమ్మదీయులు వండినయన్నమును దినవలయును' అని యాజ్ఞ నెసంగెను. ఈయుత్తరువునలన మహమ్మదీయుఁడగు తనకు బాధ లేకపోయినను పరమత సహనముఁ గలవాఁడగుటచే మూలవి నారాయణసింగుస్థితికి మిగుల దుఃఖం పనారంభించెను. మఱునాఁడు మధ్యాహ్నము తురక లిద్ద ఱున్నమువండి చిప్పలోవైచి తెచ్చి నారాయణసింగును భుజింపమనిరిగాని యాతఁడు తినక నుపవాసములు చేయుచుండగా, నతనికిఁ బ్రాణాపాయము వచ్చి నయెడలఁ జక్రవర్తిచేఁ దనకు మాటవచ్చునని భయపడి యీకొత్త యధికారి యాతని కెప్పటియట్ల బ్రాహ్మణు లన్నము పెట్టవచ్చునని యుత్తరువు చేసెను. వారాపరికారముగాఁ జేయుచుండిరి. ఈసాహెబు

మతవిషయమైన పట్టుదలగలవాఁడని మహమ్మదీయు లెఱిఁగి మూలవిని కారాగృహమునుండి విడువుమని సాహేబును బలవంతపెట్టసాగిరి. వారి ప్రోత్సాహమునకును స్తోత్రములకును సాహేబుమిగుల నుప్పొంగియొక నాఁడు చక్రవర్తిసన్నిధికుండి తనకు త్వరువ వచ్చెనని మూలవిని విడుదల చేసెను. తోడివాని విడిచి తన్ను బాధించుట నారాయణసింగునకుఁ గష్టముగ నుండుటకు మూలువ మూలవి స్వేచ్ఛగా నున్న పక్షమునఁ దనవిషయమై పనిచేసి తనకు బంధవిమోచనఁ గల్గించునని సింగు సంతోషించుచుండెను. మూలవియును విడువఁబడినతోడనే తనముసలి తల్లిదండ్రులకి సాయము చేయుదునని వాగ్దానము చేసి తద్విషయమయి ప్రయత్నము చేయుచుండెను.

ఎనిమిదవ పరిచ్ఛేదము.

ఉత్తరహిందూస్థానమందలి ఓతిరాయకుటుంబములలో రాజస్థాన ములోని మీవారు రాజ్యమునేలు కుటుంబమే మొక్కటోనిపరాశక్తిమ ములతోడను సత్కీర్తితోడను నగ్రగణ్యమై యొప్పును. మహమ్మదుఘోరీ హిందూదేశముపై దండెత్తివచ్చి యూకాలమున నుత్తరహిందూస్థాన మునందుండెడి రాజుల నెల్ల స్వదేశముల నుండి పారఁదోలెను. అప్పుడు రాజ్యభ్రష్టులయిన రాజకులశిఖామణు లందఱును తద్దేశమునస్వతంత్రరాజ్యముల నేర్పఱుచుకొని వసించుటఁ జేసి యాదేశమునకు రాజస్థాన మను పేరుగలిగెను. ఆరాజస్థానమునం దనేక రాజపుత్రకుటుంబములున్నను వారిలోఁ జిత్తూరుకుటుంబము నేటికిని గౌరవమునందుఁ దొల్లిటి స్థితికిఁ దీసిపోకయున్నది. మీవారురాజ్యమునకుఁ జిత్తూరు రాజధానియై యుండెను. ఆకాలమునందు రాజస్థానమునఁ జిత్తూరునకు సమానమయిన పట్టణ మేవిషయమునను లేదు. చిత్తూరు రాజవంశము శ్రీరాముని

ద్వితీయపుత్రుఁడగు కుశమహారాజసంతతి యని చెప్పదురు. అందుచేత సూర్యవంశజు లనియు రాజకులప్రదీపకు లనియు వారిని రాజులండఱు గణింతురు. పరాక్రమమునందును సత్కులప్రసూనతయందును సద్గుణైశ్వర్యమునందును రాజస్థానములందలి తక్కిన రాజులు చిత్తూరు రాజులకుఁ దీసిపోవుటంజేసి వారందఱుఁ జాలకాలమునుండి చిత్తూరుకుటుంబగౌరవము నెఱింగి యారాజులను సమకు సార్వభౌములుగ నేర్పఱుచుకొని వారియాజ్ఞలకు బద్ధులై యుండెడివారు. శత్రురాజులు, రాజస్థానములలోఁ దండెత్తినపుడు చిత్తూరురాజునకుఁ దక్కిన వారందఱు నొకకట్టుగ నచ్చి సాహాయ్యముఁ జేయుచుండుటయుఁ గలదు. మనము వర్ణించుకాలమున చిత్తూరునకు మహారాజు లక్ష్మణసింగను నొకబాలుఁడు. చిన్నతనమునందె యాతనితండ్రి పరలోకగతుఁడగుటచే నాతని పినతండ్రియు శూరశిఖామణియు సింహపరాక్రముఁడనఁగ భీమసింగుమహారాజు లక్ష్మణసింగునకు సంరక్షకుఁడయి రాజ్యపరిపాలన మొనర్చుచుండెను. అతఁడు యుద్ధమునందెంత శౌర్యవంతుఁడో రాజకార్యములయందంత నిపుణుఁడు. అతనికి రణరంగమున నెంత సాహసమో న్యాయపరిపాలనమునం దంత శాంతత యుండెను. లక్ష్మణసింగప్పటికిఁ బదునాలుగేండ్లప్రాయముఁగల కుమారుఁడైనను శౌర్యసద్గుణములచే మిగుల వృద్ధుఁడై యుండెను. రాజస్థానముపై ఢిల్లీచక్రవర్తియగు నలాయుద్దీను దండెత్తునని భీమసింగు విని చక్రవర్తి సమ్ముఖమునకు మదనసింగును రాయబారిగ నంపెను. చిత్తూరుసేనానాయకుఁడగు ప్రతాపసింగునకు మదనసింగన్నకుమారుఁడు. అతఁడు బాలుఁడయ్యు దృఢరాజభక్తి యుక్తుఁడు విమలగుణసంపన్నుఁడు నగుటచే మహారాజున కాంతరంగికుఁడై రాజకీయవ్యవహారములయందుఁ గొంతభారము వహించి పాటుపడుచుండెను. అందుచేత నాతఁడు చక్రవర్తికడకు నంపఁబడి పాలిగాము విజయునంతవఱకును జరిగినవృత్తాంతమును మీరందఱికిఁ దెలుఁగుదురు.

చిత్తూరునుండి రాయబారిగ నేగిన మదనసింగు దర్బారునందుఁ గ
డుచమత్కారముగ సంతరించుటచేఁ జక్రవర్తియాతని నెక్కుడుగౌరవ
ముతో నాదరించెను. కాని కార్యములయందాతనితోఁ గపటము విడిచి
మాటలాడలేదు. చిత్తూరుపై దండయాత్రి జరుపుటకుఁ దనకిష్టములేద
నియు, నెట్టికారణమునుగూడ లేదనియు రాజపుత్రులతో నత్యంతమై
త్రి నుండుటఁ దనమనోరథ మనియుఁ జక్రవర్తి యాతనితోఁ బలికి య
తనిని సబహుమానముగ దేశమున కంపెను. మదనసింగు చిత్తూరునకు
వచ్చిననాఁడె తనసందేశార్థమును భీమసింగుమహారాజునకు నిశ్శేషముగఁ
దెల్పెను. అంతట మహారాజును దక్కినయుద్యోగస్థులును సంతోషము
నఁ బొంగి మదనసింగునుస్తోత్రిముఁజేసిరి. మదనసింగింటికిఁబిచ్చిసతోడనే
తనపినతల్లి యగు సువర్ణబొయికి నమస్కరించి యామె యాశీర్వచన
ముల నంది యనేకాంశములఁగూర్చి యామెతో ముచ్చటించెను. మా
టలాడునపుడు పరధ్యానముచేతఁ దడబడుచుండుటయు నారాత్రి నిద్ర
లేక నటునిటు విహరించుటయు సువర్ణబొయి చూచి యతఁడు మో
హపరవశుఁడై యుండెనని కనిపెట్టెను. మఱునాఁ డుదయమున మదన
సింగుతోఁ గూడఁ బ్రయాణముఁజేసిన కృష్ణసింగను సేనకునిఁ దత్కార
ణమునుగనాతఁడు, హేమలతసమాచారమును, నామెయం దాతనిచిత్తము
దగులుటయు సమగ్రముగ విన్నవించెను. సువర్ణబొయి యుత్తమకుల
స్తురా లగుటచే హేమలతవంటి బీదకన్యను దనకుమారునకు భార్యగా
గ్రహించుట కిష్టపడక తనభర్తయగు ప్రతాపసింగున కావార్త నెఱిఁ
గించి యతిడును, దనతో నేకీభవించునట్లుజేసెను. మదనసింగు రెండు
సంవత్సరముల పర్యంతము గలవాఁ డైనపుడు తండ్రిమాధవసింగు మ
హాయుద్ధమున మృతుఁడయ్యెను. మృతినొందిన భర్తకళేబరముతో నా
తనిభార్యయు మదనసింగు తల్లియునగు మోహిని యప్పటివాసుక పరి
వారము సహగమనముఁజేసెను. సువర్ణబొయికి బిడ్డలు లేదుగనుక

బావకుమారుఁడగు మదనసింగును బెంచుకొని యామెకడుగారాముఁ జూచుకొనుచుండెను. ప్రతాపసింగు మాళవసింగునకుఁ దమ్ముఁడగుటచేనాత నిసేనానాయకత్వమితని కిచ్చి చిత్తూరుపరిభువు లీతని గౌరవించిరి. ఆనాఁటనుండియు సువర్ణాను దనతల్లిగను బ్రతాపసింగును దండ్రిగను నెంచుకొని మదనసింగు తల్లిదండ్రుల మించి సుగుణసంపత్తిఁ గలవాఁడయి తండ్రికని, గుటుంబమునకును గీర్తిఁ దెచ్చుచుండెను. మదనసింగు చిత్తూరుఁ బ్రవేశించి హేమలతానారాయణసింగులను మువ్వకయొక దినమున మహారాజాంటిగ నున్నపుడు పాలిగారిమమున సకలకష్టములతోఁ గాలము బుచ్చుచున్న నృద్ధుని వాని మనుమరాలిని రాజస్థానమునకుఁ బిలిపింపవలయునని చెప్పి యనేకవిధములఁ బ్రార్థించెను. దయాళుండగు భీమసింగు వారల దైన్యమును విని విచారించి చక్రవర్తికిని దమకును జరుగుచున్న సందేశములుముగిసినతరువాతఁ గొన్ని నాళ్ళకు వారిని రావింపనుగుఁదని చెప్పి మదనసింగును సంతోషపెట్టను. మదనసింగునకు హేమలతియందనురాగము నానాఁటికి దృఢమగుచుండ నామె యెంతదూరమున నున్నను సింగుహృదయమామెసమీపమునఁ నెయుండెను. ఇట్లు మదనసింగు మదినాగ్నిచే వేగుచు నాగతానాగతవేదియని ప్రసిద్ధి కెక్కిన చిదానందయోగి దివ్యనయనుఁ జేయఁగోరి యొకనాఁడతఁడున్న రామదేవునిమఠమున కరిగి, యోగిని దర్శించి నమస్కారముఁ జేసి యతఁడు గనుసన్నఁజేయ నొకదోటఁ గూర్చుండి యితఁడింత నిండుజవ్వనమందే యోగాశ్రమస్వీకార మేలచేసెనోయని యోచించుచుండెను. చిదానందయోగి నాథపంథ్యావతారమని జనులుచెప్పకొనుట కలదు. మదనసింగు ముఖవిలాసము జూచి యాతఁ డేదోపనిమీఁద వచ్చినాడని తెలిసికొని యోగి 'బాబా ! ఏమి నీ వింటివచ్చినావు?' అని యడిగెను.

మదనసింగు ! మీదివ్యనయనముకే వచ్చినాను.

చిదా—నీ వేదో యడుగవలెనని వచ్చినట్లున్నావు. అడుగవచ్చును.

మద—అయ్యా! దూరదేశమున నాకాప్తులున్నారు. వారు సుఖులై యున్నారా

చిదా—వారు తురకలా! హిందువులా! ఏజాతివారు!

మద—హిందువులు. మారాజపుత్రులు.

ఇట్లు మదనసింగు చెప్పినతోడనే కొంచె మాలోచించి చిదానందయోగిపైకి జూచి స్ఫటికాక్షసూత్రిమును దిప్పి సంచిలోనుండి యొక తాటియాకుల గ్రంథమును దీసి యొక చిన్న పుల్లతో మూడు మారు లాపుస్తకముపయిఁ గొట్టి గ్రంథమును విప్పి యేదియోఁ జూచి యోగి యిట్లనియె. ‘బాబా నీవడిగినపశ్నకు రామదేవు ననుగ్రహము చే నాకుఁ బూర్తిగఁ దెలిసినది. నీవడిగినవారిలో ముసలివాఁడొకఁడున్నాఁడు. ఏదునాలేండ్లకిన్నయొక తెయుఁ గలదు. వారిద్దరు నీపదలో నున్నారు. ఆమె యతనివద్దలేదు. పరదేశమందున్నది. వారికింతలోఁ గష్టము తొలఁగునట్లుతోఁచదు. అని చెప్పి మదనసింగునకు ముఖవికాసము తెగ్గెను. తరువాత యోగివద్ద సెలవ్యగైకొని యాతఁడింటికరిగి యాపెన మన్నమును ముట్టక విచారగ్రస్థుఁడై యుండెను. రాత్రిజామైనతరువాత మదనసింగు మంచముపై శయనించియుండఁ గృష్ణసింగు వచ్చి యాతనితో ‘అయ్యా! మహారాజుగారు తమ్మొకనాఁ రమ్మని పత్రమానము పంపినారు. వీధిలో వారిసేవకుఁ డున్నాఁడు’ అని నమ్రతతో విన్నవించుటయు వెంటనే మదనసింగుతల్లిదండ్రుల కావాతఁడెప్పి రాజసమ్ముఖమున కరుగుటకుఁ దగు వస్త్రాలంకారములు ధరించి యశ్వారోహణముఁ జేసి తిన్నఁగఁ గోటకుఁ జని, రాజపుత్రిభటులు కావలియున్న యనేకద్వారములు గడచి మోతీమహల్ బ్రవేశించి సుస్థిముదిగి మహారాజు పర్యంకీయమున్ గదిలోనికిఁబోయి

తన యేలికయెదుట నిలుచుండెను. భీమసింగతనిని జూచి ' కుమారా! ఇచ్చటఁ గూర్చుండుము' అని చెప్పి పీఠమును జూపెను. అగదిలోనొక యున్నతాసనమున భీమసింగు గూర్చుండి యుండగా లక్ష్మణసింగును బ్రిక్కను గూర్చుండి వినతండైనిపుఁ జూచుచుండెను. వారికెట్టెదుట నెత్తినివస్త్రముఁ గట్టుకొని నిలువఁబడియున్న యొక పురుషుఁ జూచి 'కుమారా! ఈతఁడొక విచిత్రవృత్తాంతమును జెప్పఁచున్నాఁడు. నీవు నునానిని విని కార్యాంశము నాలోచింపుము. అని మహారాజు మగనసింగుతోఁ జెప్పి యెదుటనున్న పురుషునివంకఁ జూడఁగతఁడు 'మహారాజా! నేను మహారాష్ట్ర దేశస్థుఁడను. బ్రాహ్మణుఁడను. నాపేరు వసంతభట్టు. నే నీవఱకును ఢిల్లీచక్రవర్తియగు నలాయుద్దీను కొలువులోనుంటిని. కాని యతని దౌష్ట్యమును దురాచారమునుజూచి సహింపలేక యాతనికొలువు విడిచివచ్చినాను. గోవులనుబంధు పచ్చితుక కలవగ్గఱ నింతకాలము కొలువుసలిపిన పాపము నాకాశీవిశ్వేశ్వరుఁడు క్షమించునుగాక! స్వదేశీయులును వేదశాస్త్ర సంరక్షకులుబగు మీకొలువునీకసేయవలయునని మీపాదములచెంతఁ జేరినాడను' అని విన్నవించిన యాకథవిని మదనసింగు మహారాజున కభిముఖుఁడై 'స్వామీ! ఈతనిచరిత్రము నాకు సందేహాస్పదముగ నున్నది. దేవరవారును యోజింపవలె" ననెను. ఆమాటలువిని భీమసింగుతో "దేవా! ఈబాలుని మాటలు నమ్మి నాపైననుమానపడఁబోకుఁడు. నేను చేయఁబోయెడి యుపకారము ముందుముందు నాకార్యములవలననే మీకుఁ బోధపడును. అలాయుద్దీనుయొక్క గుట్టుమట్టు నాదగ్గఱ నున్నందున నేను మీరనాయాసముగఁ జక్రవర్తినిగెలుచునట్లు చేయగలను" అనిమహారాష్ట్రుఁడు పలుక భీమసింగు సత్కీలుఁడగుటచే ననుమానపడక వానికి నెలకు పదివరహాలు జీతమేర్పరచి యుద్యోగ మిచ్చెను. మహారాష్ట్రుని చమత్కార సంభాషణమున బాలుఁడైన లక్ష్మణసింగు వానియెడ

నను రాగము గలిగియుండెను. మదనసింగుస కేలనో గాని వసంతభట్టు మాపులును, రూపును జూచిన వెనుక నాతనియందనిష్టము గలిగెను. కాని తనయేలిక వానినాదరించుటచే దానును గౌరవముతో నాతనిఁ జూచుచుండెను. అందఱును సంభాషణ చాలించినతరువాత లక్ష్మణసింగు మహారాష్ట్రనిజూచి "అలాయుద్దీను మాదేశముపై దండెత్తునా" యని యడిగెను. వసంతభట్టు కొంచెము యోజించి "స్వామీ తమ దేశముపైఁజకర్నతీ దండువెడలఁడు. అతనికి రాజపుత్రులు పేరువిన్నఁ గడుభయము" అనిపలికిన వసంతభట్టు మాటలను మహారాజును లక్ష్మణసింగు విశ్వసించిరి. మదనసింగు వారివలె దృఢవిశ్వాస ముంచలేదు కాని కేవలము నమ్మకపోలేదు. ఆసంభాషణము ముగిసినసమ్మట భీమసింగు, మదనసింగు పరిముఖులకు సెలవు నొసంగెను. ఆనాఁడుమొదలు కుమారుఁడయిన లక్ష్మణసింగుమహారాజునకు వసంతభట్టు ప్రాణమిత్రుఁడయ్యెను. భీమసింగునకు నతఁ డాంతరంగికుఁడై యుండి సర్వకాలములందు నాలోచనముఁ జెప్పుచుఁ బ్రభుసమ్మానముచే జనులకును గౌరవాస్పదుఁడై యుండెను. అదియట్లుండ మదనసింగు త్రికాలవేదియగు చిదానందయోగి మఠమున కనేకపర్యాయము లరిగి తాంతవిషయములను రాజకీయవ్యవహారములను ముచ్చటించుచు నుండుటచే యోగికిని మదనసింగునకును స్నేహమయ్యెను. అందుచేత మహారాజునకుఁగూడ యోగిని రెండుసారు లాతఁడు చూపి వారి కాతనియందు గౌరవము కుదురునట్లు చేసెను. యోగి రాజపుత్రులయం దత్యంతాభిమానమును మహమ్మదీయులయం దసూయయు మెండుగఁ జూపుచు, మదనసింగునకును రాణాకును ఢిల్లీవిషయవర్తమానముల నెట్లో తెప్పించి యనుదినమును దెలియఁజేయుచు నచ్చెను. అందుచేత యోగితోఁ బలుమారు రాజు లర్ధరాత్రములు రహస్యములు మాటాడుచువచ్చిరి. ఇట్లునాలుగుమాసములు గడిచెను.

తొమ్మిదవ పరిచ్ఛేదము.

ఒక నాఁటిరాత్రి దీపములుపెట్టిన నాలుగుగడియలకు మదనసింగును బ్రతాపసింగును సూర్చుండి రాజకీయ వ్యవహారముల ముచ్చటించుకొనుచుండిరి. అసమయమున వేరిలాఘవుఁడన్న జడలతోడను, శరీరమునిండ నలఁదుకొన్న భస్మముతోడను తెల్లమచ్చలుగల కృష్ణాజినముతోడను మెల్లమెల్లఁగాఁ జిదానందయోగి వచ్చి వారి కిట్టిదుర నిలిచెను. అతఁడుతటాలుమఁగా రాత్రిలయందు ప్రతాపసింగు గృహమునకు వచ్చుటకలదు. కాఁబట్టి యాతఁడుదెంచిన కార్యము నెఱిఁగి ప్రతాపసింగు నెంటనే గోసికొఁజనెను. మదనసింగు లేచి 'నమోనారాయణ! బావా!' యని నమస్కరించి యాతనిఁజోహార్కాని గిదిలోనికిఁ బోయి వచ్చినకార్య మేమని యడుగ, యోగి యిట్లనియె. "బావా! నీవురాజభక్తిగల రిసపుత్రులలో నగ్రగణ్యుఁడవు. రాజనిమిత్తము ప్రాణములనైన ధారపోయఁగల సాహసికుఁడవు గనుకె నేను నీనిమిత్తము వచ్చితిని. ఈరాత్రి చిత్తూరునగరమునందు నేను ముందుగా మీతోఁజెప్పదగని ఘోరకృత్యములు జరుగఁదలఁచి యున్నవి. మనమిరాత్రి యేమూతిమశోద్ధి చేసినను మన మాజన్మాంతము విచారింపవలసి నచ్చును. తెల్లవారినదాక నీవు నాతో నుండుము" అని యోగివలుక మదనసింగుశరీరము వడఁక నారంభించెను. యోగి యాతనిపైఁ జేయివైచి 'నాయనా! భయపడకుఁ. నే నుండఁగనీనగరమున కాపద కలుగదు. నీవువచ్చునపుఁడు యుద్ధములయందు సిహస్తమలంకరించు ఖడ్గమును దీసికొనిరమ్ము. నీవు నిరాడపుత్రవేషమును మార్చి బ్రాహ్మణవేషమును ధరించి జామునరాత్రి యైనతరువాత యోగాసందిమఠము దగ్గఱ నన్నుఁ గలిసికొనుము. 'జయోస్తిరినాగరశేయన' యనినీవు పలికిన వెంటనే నేను నిన్నానవాలు పట్టెదను. నేను మతోకరితో మాటలాడు

చుండిన యెడ నీవు నాకడకు రావద్దు. ఈరాత్రి నీరాజ్యమును నీదేశమును నీవు కాపాడుకొందు' అని యోగి చెప్పి వెడలిపోయెను. ఆతని సాగినంపి రెండునిమేషములు మదనసింగు వానిమాటలనారాంశి మేమెయుండునా యని యోజించెనుకాని తెలియరాలేదు. అతడు లోనికంజని ప్రతాపసింగును జూచి యోగికిని దనకును జరిగినసంభాషణమును సవిస్తరముగా దెలియుజేయ నాతడు విస్మయము నొంది కుమారునితో 'నాయనా! నీ వాలస్యమును జేయక త్వరిగ నడువుము. యోగిమాటలయం దిశ్వాసమువిన్నారిముగి నున్నదని నేనూహించెదను. అతడు మనరాజ్యమునై మిగుల భక్తిగలవాడగుటచే కారణాంతరమున యోగిగాను స్నేహ్టు లగపడుచుగాని నిజముగా యోగికాడని నాయభిప్రాయము. త్వరిగా నీవు బ్రాహ్మణవేషము వేసికొనుము. అని యాతని కుత్సాహజనకములగు మాటలఁ జెప్పెను. మదనసింగు తెఱఁగమె లోనికిఁబోయి తన రాజచిహ్నములన్నిఁ దీసివైచి మొగముండ బూదిఁ బులుముకొని చిన్న యంగవస్త్రమును గట్టికొని చేతితో నొకచెంబును భుజముపై నొకదర్భాసనమును బట్టుకొని తండ్రియెదుటకి వచ్చి నమస్కరించెను. అంతలు ప్రతాపసింగు కుమారునిఁ జూచి 'నాయనా! నిజముగ బ్రాహ్మణునివలె నున్నావు' అని లోపల కత్తియమ్మ్చఁబడిన చేతికజ్జు నతనికిచ్చెను. అది గైకొని మదనసింగు పోఁబోవుచుండఁగా నర్ధరాత్రి ముందు దుర్జనసంచారములగు వీధుల కొంటరిగఁ దనకుమారుఁడరుగుట కష్టములేక ప్రతాపసింగు తత్సహాయముగ నిద్రించుచున్న కృష్ణసింగునుఁలిపి, నిద్రిపత్తినకుఁ గింజాయిమత్తు తోడుగఁ దూలుచున్నవానిని వెంట నంపెను. అప్పుడు వారిరువురును గృహమునిడిచి పోవునపుడు ప్రతాపసింగు 'నాయనా! కడుజాగ్రత్త. శత్రువు లనేకు లుండుదురు, సాహసాయమేదైన నుండునేని కృష్ణసింగును నావద్దకుఁ బంపిన నేను వెంటనే లెగుబలముతో సాహాయ్యార్థము వచ్చెదను.' అని చెప్పి వారిని

నంచెను. వారరిగిన వెనుక ప్రతాపసింగు తనశరీర మింటనున్నను మన స్సు కుమారునిమీదికే పోగా, నానాటి సంగతులెల్ల మదిలోనూహిం చుకొనుచు, జక్తూరు రాజ్యక్షేమమునుగూర్చి భయపడుచు, పురము నఁ గుట్రిలు జరుగుచున్నవని విచారించుచు నడుమునుమ 'ఓభగవం తుఁడా! అతిపురాతనమైన చిత్తూరురాజ్యమున కాపది రాకుండఁ జేయుము. ఆవశ్యకమ్మ యో నాప్రాణమునైన నిచ్చెదను. నాకుట్రువాని ని సుఖముగ నింటికిఁ దెమ్ము' అని ప్రార్థించుచు; నిదిరాక పలుమా ఱు వీధితలుపులు దెఱచిచూచుచు, నారాత్రి కలవలపడుచుండెను. అ ట్లు మదనసింగును గృష్ణసింగును బయలుదేఱి పదినిమిషములలో రాజవీ ధికిఁజనిరి. గంజాయిమత్తు పూర్ణముగఁ గృష్ణసింగును విడువనందున నడచుచునే యతఁడు కునికిపాట్లు పడుచు యజమానుఁడు వచ్చి వీపు మీఁదఁ దట్టగా మేలుకొని వడివడిఁ బరుగెత్తుచు సతినివెంట నచ్చు చుండెను. వారు రాజవీధిమధ్యమునకు వచ్చునప్పటికి జాముసరిరాత్రి యయ్యెను. అది వెన్నెలగలదినముగానందున నంధకారము నగరమునం తి నావరించెనుగాని గగనమండలమునందు నజ్రములనలెఁ దళతళ మె ఱయుచున్న నక్షత్రికోట్లు కొంచెము వెలుతురు నిచ్చుచుండెను. ఏట్ట ణమెల్ల మాటుమఱుగుటచే మనుష్యసంచారి మంతగా లేకపోయినను చలువవస్త్రములఁ గట్టుకొని యత్తరుమొదలగు సుగంధద్రవ్యములును గమ్మపూఁదావులును దమ రాకను దెలియఁజేయఁ దాంబూలము నమ లుచు వేశ్యాంగనాగృహముల నలంకరింపఁబోవు రశికశిఖామణులు మాత్రిము కొంద ఱందందు వారి కగుపడుచువచ్చిరి. అక్కడక్కడ రెండుమూఁడు మిఠాయి దుకాణములును నొకటిరెండు తమలపాకుల దుకాణములును దక్క టెక్కిన బజారెల్ల మూయఁబడియుండెను. మె ల్లమెల్లగఁ నడచి రాజవీధిని దాఁటి పక్కసందులలోనుండి కొంతదూ రముపోయి, మదనసింగు తనకు దోఁగిచెప్పిన గుర్తులనుబట్టి యావీధి

నున్న చిన్నమఠమునుజేరి, కృష్ణసింగును వీధిలోనుండ నియమించి తాను లోనికిఁబోయెను. అతఁడు మఠముఁ బ్రవేశించునప్పటికి చిదానందయోగి యెవరితోనో రహస్యములు మాటలాడుచుండుటఁ బట్టి మదనసింగు వెంటనే యోగిదిగ్గఱ కరుగక యొక యరుగుమీఁదఁ గూర్చుండి వారి సంభాషణము వినుచుండెను.

చిదా—ఏమిరా! దామోదరా! ఫిల్లీవార్త లేమి!

దామో—స్వామీ! చిక్కివతిఁ దండయాత్రిమాట నిజము. పరియాణసన్నాహము జరుగుచున్నది. మురళీధరదాసు మఠములో మన వాండ్రింకను నిప్పటివఱకు మాసముల సన్నుఁదు తెలిసికొనుచున్నారు.

చిదా—అట్లయిన నివ్వుపో. (అని వానినంపి) ఓరీ సదానీవా! ఇటురా.

సదా—మహాప్రభూ! ఆపిల్ల మీరు చెప్పినచోట సుఖముగ నున్నది. నేనుచూచి మాటలాడి వచ్చినాను. మనుసలివాఁ డందే యున్నాఁడు.

చిదా—గంజాయిదుకాణమునకు వెళ్ళినావా! అందలి విశేషములేమి!

సదా—ఆసంగతి చెప్పమఱచినాను. రాముఁడు గంజాయిమత్తుచే రహస్యము వెడలఁగక్రక్కినాఁడు. ఈదినమున జరుగఁదలఁచినది యు మఱము విన్నదియు నిజమే.

చిదా—నీ వింకసొమ్ము. ఓరీ గంగా! రారా., నీవార్త లేమి!

గంగా—మహారాష్ట్రరాజులు మాలికాఫరుచే నోడింపఁబడిరి. ఈదేశమునుగూర్చి మనమింకఁ యాశపడఁగూడదని మనభావాజీలు చెప్పినారు. గోకులపురమున గోసాయీ లిచ్చినయుత్తరము లివిగో! (అని యుత్తరము లిచ్చెను.)

ఆయుత్తరములు గ్రహించి చిదానందయోగి వానినందుఁ గంసి తనయెదుట గుండమున వెలుఁగుచున్న యగ్నిహోత్రిపుకాంతి నా లేఖలఁ జదువుకొని యేదోయోజించు చుండెను. అప్పుడు 'మదనసింగు ఁజయ్ క్షీరసాగరశయన' యని యుచ్చరించు. చిదానందయోగి త్వరితగతి లేచి మదనసింగును వెంటఁబెట్టుకొని లోపలికినచ్చి తలుపుగడియవేసెను. కృష్ణసింగు వీధిలో మఱ్ఱిచెట్టుక్రింద పై బట్టఁ బఱచుకొని నిద్రింప నారంభించెను. చిదానందయోగి వేషభాషాదులఁజూచి మదనసిం గా శ్చర్యమునొంది కొంతసేపటికి ఁస్వామీ మన మేమి చేయవలయును. దాదాపుగ రెండుజాములరాత్రియైనది' యనెను. యోగి తద్వచనము లాలకించి కొంచెము యోచించి మదనసింగును దగ్గఱఁగ రమ్మని యిట్లనియె, ఁబాబా! నీ వాయుధముతో సిద్ధమై వచ్చినావా! ఏదీ కత్తియెక్కడ' అనమదనసింగు ఁనేనెవరినైన వధింపవలెనా యేమి! ఎవరిని. ఈ వేషమున నున్న మిమ్మెవ్వరో నాకెఱిఁగింపుఁడు. ఈవిషయమున నన్ను సంతుష్టునిఁగఁ జేసిరేని మీసేవ్యమకు బద్ధుఁడను' అని రాకొమరుఁడు పలుక యోగి వానికుడిచేయి పట్టుకొని ఁకుమారా! నావృత్తాంతమును బూర్ణముగ నీ కెఱిఁగింపరాదు. అయినను నీసందేహనివారణార్థము నే నొకసంగతిఁ జెప్పెదను. చిత్తూరురాజ్య సంరక్షణమునకై నేను నా శక్తిని ధారపోయుచున్నాను. దేశమునొక్క నానాభాగములకు మాఱు వేషములతో మనుష్యులనంపి యీయావృత్తాంతము లెఱుఁగుచున్నాను. నేనుగూడ శౌర్యవంతమైన వంశస్థుఁడనేకాని కారణాంతరమున నీ యాశ్రమంబును స్వీకరించితిని. నేను చెప్పనట్లు నీ వీరాత్రినడచుకొని న, నాపాణమునైనఁ గోల్పడి నీ కాపదరాకుండఁ జేసెదను' అని చెప్ప మదనసిం గాశ్చర్యపడి ఁమీరు రసపుత్రులా! అట్లయిన నేను తమ యాజ్ఞపరికార మీరాత్రి నిస్సందేహముగ నొనర్చెదను' అనెను. ఈవ ఱకే రాత్రి పొద్దుపోయినది. ఇఁక మనపనిమీఁద మనమరుగుదము.

రమ్మ' అనియోగిలేచెను. మదనసింగుడు లేచి యాతనిని వెంబడింప ని ర్భరుడు నడువ సాగంభించిరి. అప్పుడు సరిగ రెండుజాములరాత్రి యగుటచే నమ్మహానగరవాస్తవ్యులందఱు నిర్భయముగ నిదపోవుచుండిరి. వీధులన్నియు నిర్మానుష్యములై యుండెను. ఉత్తమకులస్థులెన్నఁడుఁ బ్రవేశింపఁగూడని పేటలును సందులును గొందులును వారు తిరుగుచుండిరి. అప్పుడు మదనసింగు 'అహాహా! ఈవీధులయం దర్ధరాత్రిములు నరహత్యలు జరిగినను దిక్కులేదుగదా. ఒంటరిగ నీసందుల నరుగువాఁడు నిరపాయముగఁ జనఁడు' అని తనలో ననుకొనుచు గమ్యస్థాన మెదుకు చూచుచుఁ బిదానందయోగితోఁ గూడ నరుగుచుండెను.

పదవ ప్రకరణము.

ఆ మాఱుమూలసందులలో నొకయింట శిథిలమునొంది చూచువారలకుఁ జాలిగలిగించు నొకపురాతనమందిరముండెను. అది పూర్వము సంపన్నులగు నున్నతనంశజులు గాఁపురముంచు గృహమేకాని తద్వంశజులు కుమార్తెల వివాహములకయి చేసినబుణమ్ములఁ దీర్పలేక సర్వస్వముఁ గోలుపోయి యిల్లువిడిచి దేశాంతరముల కరిగిరి. అప్పటినుండియు నది పాడయి యుండెను. మదనసింగుడు బిదానందయోగియు నాటిరాత్రి యామార్గమునఁ బోవుచు దానికిఁ గొంచెముదూరమున నాలుగుపాడుగోడలను జూచిరి. ఆగోడలమధ్య నొకచిన్న పెంకుటిల్లుండెను గాని వీధిలోనుండి నడచిపోవువారి కందుగృహ మున్నట్లు కనఁబడదు. ఆయింటికి ద్వార మేవైపున నున్నదో యెన్నరు నెఱుఁగరుగాని గోడ కడుగున నున్న పెద్దతూము మనుష్యుఁడు దూరిపోవునంతటి విశాలముగ నుండుటఁబట్టి గృహమున కరుగువా రందులోనుండి దూరి లోనికరుగుదురు. దీనింబట్టి యీగృహము మతాచారులకు శరణ్యంబై

యుండునని చెప్పనక్కఱలేకయే మన మూహింపవచ్చును. ఈగృహ స మీపమునకుఁ బోయినతోడనే చిదానందయోగి 'మనకుఁ గావలసినది యీయిల్లే. ఇక్కడ నిలుపుము.' అని సింగునాపెను. చిదానందయోగి తూములోనుంచి లోని కరిగి, తన కాపద సంభవించునెడ మదనసింగు ను లోనికి రమ్మని యాహ్వానిని తూమునగ్గఱి వీధిలో నిలిపెను. అతఁడు లోపలి కరుగునప్పటి కాయింట నిరువురు పురుషులు మాటలాడుచుం డిరి. అందొకఁడు దృఢశరీరముగల దక్షిణహిందూస్థానవాస్తవ్యుఁడు. రెండవవాఁ డతిసుకుమారుఁడైన బాలుఁడు. వారిసంభాషణల నాలకిం పఁ దలఁచి యోగి తనకడనున్న కంబళమును గప్పుకొని యూపంచను గూర్చుండి యుశ్వాసనిశ్వాసములను వదలక కదలక మెదలక యుండెను. అప్పుడందున్న వారిట్లు ముచ్చటించిరి.

బాలు—ఏమయ్యా ! రెండుజాము లయినది. వా రింకను రాలేదేమి?

బాగిహ్మ—మహారాజా ! చిత్తము. వారు తప్పక వచ్చెదరు. మదనసింగు మనలనందఱ నీరాత్రి నిర్మూలించుటకుఁ బ్రతిజ్ఞఁ జేకొన్న వాఁడు. మీరాజవంశమునకు మదనసింగు మిగుల క్షేమముఁ జేయు నట్లగుపడునుగాని వాఁడు చక్రవర్తితో మిగుల స్నేహముఁగలిగి యున్నాఁడు. మిమ్ముఁ జంపి మీశిరస్సును చక్రవర్తికిఁ గానుకగా నంపెద ననిఁ బాద్గానముచేసినాఁడు. అందుచేతనే దుర్మార్గుఁడైన మ్లేచ్ఛునివల న నతఁ డట్టిగౌరవము నొందెను. వారు నీసమయమునకు వచ్చుచుం దురు. వారు పట్టణమునఁ జేయు కుట్రలనెల్ల మీకు నివేదించుటకేసుఁ డీ మిమ్ము నీమాఱుమూలకుఁ దొడ్కొనివచ్చి నాఁడను. మీకు భయ ము రవ్వంతయు లేదు నాచేత కత్తియున్న దిదిగో—

బాలు—భయము నాకుఁగాదు. నాజాతిలో నెవ్వరికిని లేదు. నాచేత కత్తియుండఁగా నాకు భయమేల? మదనసింగు మాకింత

దోహమునలఁచునని మేమెన్నఁడెఱుఁగము. వారినీదినమునఁ బట్టుకొని భీమసింగుమహారాజున కప్పగించవలెను.

బ్రాహ్మ—మహారాజా! దేవరవారికి నేనుపదేశించినదానికంటె మీరెక్కువ విషయముల నీరాతి చూడఁగలరు. వారు కుట్రలఁ జేయునపుడు సాధారణముగ నీగృహమునకు వత్తురు. నేఁ డెందుచేతనో యిటకు రాలేదు. వాహారిబైట తోఁటలోనేఁడు కుట్రలు చేయుచుండి యుందురు.

బాలు—మనమక్కడకు త్వరితముగ నరుగుదము. రమ్ము నెల్లవారకముం దెట్లయిన నాదురాత్ములఁ బట్టుకొందము.

బ్రాహ్మ—నానిమిత్తి మొక సేవకుఁడు రావలెను. వాఁడు నచ్చినతోడనే మనమాస్థలమున కరుగుదము. నే నావలకుఁ బోయి చూచి వచ్చెదను.

అని బాలు నాచీఁకటిలో నిలిచి బ్రాహ్మణుఁ డీవలకు నచ్చుటకు యత్నించుచుండెను. ఆమాటల నాలకించి చిదానందయోగి తూముల నుండి సత్వరముగా బైటకుఁజని మదనసింగును వెంటఁబెట్టుకొని 'అబ్బాబ్బియీ! ఇటురా లోపలినుండి బ్రాహ్మణుఁడీవలకు వచ్చుచున్నాఁడు. వానికి మన మగపడకుండ నాగోడచాటున నుందము. వాఁడొక సేవకునితో మాటలాడునఁట. అమాటలఁగూడ విందమని యాతనిఁ దీసికొనిపోయెను—లోపలినుండి బ్రాహ్మణుఁడు బైటకు వచ్చునప్పటికి వాని కిరువదిగజములదూరమున సేనకుఁడైన యానందదాసు వచ్చెను. అతఁడు తనదగ్గఱకు నచ్చినతోడనే బ్రాహ్మణుఁడు 'ఆనందా! విశేషము లేమి? బండిసిద్ధము చేసినావా?' యని యడిగెను. అంతట నానందుఁడానందము నొంది 'చిత్తము సర్వము సిద్ధమైనది. మనశంకరుఁడును బండివాఁడునుగూడ నాయుధపాణులై సిద్ధముగ నున్నారు. మీరు కుట్రవానిఁ దీసికొనివచ్చుటయే యాలస్య మ'ని చెప్పెను. ఆమాటలు విని

బ్రాహ్మణుఁ డమితానందము నొంది యానందదాసును సంకేతస్థలమున కంపి మరల రహస్యగృహమును బ్రవేశించెను. పొంచుండియున్న చి దానందయోగియు మదనసింగును వారిసంభాషణల నాలించి తామును వారి ననుసరించిపోవుటకు నిశ్చయించిరి. ఆసమయమున యోగి రాజ పుత్రుని విలోకించి ‘‘కుమారా! ఈ బ్రాహ్మణుఁడు మనకుఁ బరమశత్రు వు. వానినుకొన్న కుట్రవాఁడు మనకుఁ బరమాప్తుఁడు. మనప్రాణముల విడిచియైన బాలునిరక్షించి యీబ్రాహ్మణుని నెట్లయిన మట్టు పెట్టవ లెను. నేను ‘జయకాళి’ యనునవ్వి డిబ్రాహ్మణుని సీఖడ్గముతో సం హరింపుము. దీని రహస్యము తెల్లవారకముందే నీవెఱుఁగఁగలవు” అని చెప్పి రసపుత్రునకుఁ బ్రోత్సాహమొసఁగెను. బ్రాహ్మణుఁడు లోనికరి గి యాబాలుని వెంటఁబెట్టుకొనివచ్చి తామువాటి యూరిబైటనున్న మామిడితోఁటనై పునకుఁ బ్రభూతమయ్యెను. తమజాడ వారు లక్ష్యింప కుండ యోగియు సింగును వారి ననుసరించుచుండిరి. ఘట్టు కొంతదూర ము చనినపిదప గమ్యస్థానమగు మామిడితోఁటకిట్టిదుటఁ గన్పించెను. అంధకారదేవతకు నిలయమైన యాతోఁట ముందుగా బ్రాహ్మణుఁడును బాలుఁడును బ్రవేశించిరి. మనయోగియు శిష్యుఁడును వారివెనుకనే చ నుచుండిరి. ఆతోఁటనడుమ నొకచోట బాలుని గూర్చుండ నియమిం చి బ్రాహ్మణుఁడు ముందుకునచ్చి రహస్యముగ తనసేవకులనుజూచి ‘ఓ రీశంకరా! ఓరీయానందా! తుపాకులు కత్తులు సిద్ధముగనున్నావా? తు పాకులలో మందుకూరి మీమీపగియన్నముల నుండుఁడు’ అని హెచ్చ రించెను. అనవుఁడు బద్ధాజంలులై సేవకులు ‘‘మహాప్రభూ? సర్వము సిద్ధమైనది. ఢిల్లీనుండి పాంశురంగనాథుఁడు సన్యాసివేషముతోఁ గొన్ని యుత్తరములను మీకుఁ దెచ్చి చౌద్ధమఠమునందు బసఁజేసి యున్నాఁడు’ అని విన్నవించిరి. ఆపలుకులు యోగి విని సంతోషించెను. బ్రాహ్మ ణుఁ డాసేవకులవచనములువిని ‘‘మనకార్యసాఫల్య మీదినమున నైనది.

ఇంక నుత్తరములతోఁ బ్రయోజనములేదు. తేపు చిత్తూరిసంగతు లను విని యతఁడే మనకడకు వచ్చును. మన మాతనిదగ్గఱి కరుగనక్క ఱలేదు. బండికి గుఱ్ఱములఁ బన్నుఁడు' అని యాజ్ఞాపించెను. నిశాసం చార మెన్నఁ డెఱుఁగని యాబాలుఁడు బ్రాహ్మణుని విపరీతచేష్టలను ర హస్యాలోచనములనుజూచి సందేహింపనారంభించి యాయర్ధరాత్రము న నానిజనపదేశమున నాగాఢాంధకారమునం దాబ్రాహ్మణుఁడు స హచరసమేతుఁడై యుండుటచేఁ దన కెట్టియపాయమునైనఁ జేయఁగల డని భయపడసాగెను. ఒక విదేశీయునిమాటలు నమ్మి యంతఃపురము ఱఁబాసి తా నట్టియకాలమున మాఱుమూలకు వచ్చినందులకు నతఁడు చింతింపఁజొచ్చెను. కాని బాలుఁడైనను ధైర్యసంపన్నుఁ డగుటచే మ నస్థైర్యమును విడువక కాఁదలఁచిన కార్యమున కెదురుచూచుచుండె ను. అంతట బ్రాహ్మణుఁడు బాలకుని సమీపించి 'స్వామీ వా రు తోఁటలోనికి వచ్చినారు. మేను వారలఁ బట్టుకొనియెదము. దురాత్ములవలన నపాయము కలుగకుండ మీ రీబండిలోఁ గూ ర్చుండుఁడు. అని తెచ్చుకటమును జూప భయసందేహములు ద్విగు ణములై మనస్సును గలఁప బాలకుఁ డాశకట మధిరోహించెను. బ్రా హ్మణుఁడు వెమ్మట నానందదాయుని శంకరుని దూరముగాఁబిలిచి 'బండి వడిగాఁ దోలుఁడు. ఆతెలిసికోరిసుల కొకచోట నంచెబండ్లు కలవుగనుక మన మతివేగముగఁ బోఁగలము. ఈతఁడు పెంకెతన మధికముగాఁజేసి నప్పుడు తుపాకులతోఁ బేల్చివేయవచ్చును గాన ముందుగా నట్టిపని జేయక సాధ్యమైనంతవఱకుఁ బ్రాణములతో నీతని ష్టిల్లీకిఁ దీసికొనిపో వుఁడు' అని యాదురాత్ముల కుత్సాహ మొసఁగితానును శకటములో నెక్కెను. ఆసమయమునఁ దనయేలిక యవస్థ యపాయముగ నుంటఁ జూచి గాంభీర్యమును విడిచి తొట్రుపాటుతోఁ జిదానందయోగి మదన సింగునుజూచి 'బాబా! కత్తి; కత్తి. నవమున్మధసమానుఁడగు నా

బాలుఁడు మనస్వామియు రసపుత్రికులతిలకమునగు శ్రీకుమార లక్ష్మణ సింగుమహారాజుగారు. దుర్మార్గుఁడగు నాబ్రాహ్మణుఁ డాతని నపాయసముద్రమున ముంపఁదలఁచినాఁడు. కనుక జాగ్రత్తగనుండుము' అని రహస్యముగఁ జెప్పెను. అర్ధరాత్రమునఁ దనయేలిక నిజాంతఃపురములఁ బాసి పయోముఖవిషకుంభమును బోలుకొకదురాత్ముని విశ్వసించివచ్చినందుల కాత్మగతిమున నొచ్చుకొనుచు నతని కపాయ మగునేమోయని ముందుకు దుముకఁజూచుచు దైవమును దూఱుచు మదనసింగు పరిపరివిధముల విచారింప నారంభించెను. చిదానందయోగిమాత్రము బండిపై దృష్టినిలిపి తెప్పవాల్పక చూచుచుండెను. తనతోఁగూడ బ్రాహ్మణుఁడును శకట మారోహించినందున బాలుఁడు వానిఁజూచి నిశ్శంకముగ నిట్లనియె. 'నన్నీతోఁటకుఁ దెచ్చుటలో నీయభిప్రాయ మేమి? నీవేమైనను దోహము చేయఁదలఁచినావా?' అని యడుగఁగానే బాలుని కంఠముపైఁ జేయివైచి నొక్కిపట్టి 'నిన్ను నేను ఖైదీగ ఢిల్లీనగరమునకుఁ గొనిపోవుచున్నాను. అలాయుద్దీను నిన్నుఁ దెమ్మని మాకాజ్ఞ నిచ్చినాఁడు. నేఁడు నీవు నాచేతఁ జిక్కినావు. నీవింకనేమిచేయఁగలవు? రాజపుత్రిడవగుదువేని ధైర్యముఁజూపి తప్పించుకొమ్ము. పాఱిపోవ యత్నించితివా నాచేతఁ జచ్చితివని నమ్ముము' అని క్రూరుఁడగు వసంతభట్టు రెండవచేయి తనవాడికత్తివంకఁ జరపెను. ఆ యాపదఁ జూచి వెఱవక రాకొమరుఁడు తన మొలనున్న ఖడ్గము నూడఁబెఱికి హస్తమున ధరించునంతలో, మదనసింగు స్వామిప్రాణరక్షణమున కరుదెంచి 'నిలునిలు దురాత్మా! యని తోఁట ప్రతిధ్వనులెనఁగ నఱచి బండివీఁద కుఱికి మూయఁబడియున్న బండితలుపును ఫడాలునదస్సి విరుగఁగొట్టి లోనఁబ్రవేశించెను. వసంతభట్టు బ్రాహ్మణవేషధారియగు మదనసింగును గుర్తింపలేక భయకంపితుఁడై యుండ, మదనసింగు తోపోద్దీపితుఁడై యామహారాష్ట్రాధముని బండిలోనుండి

యూడ్చి నేలఁబడవేసెను. ఆనందదాసును శంకరుఁడును ఖడ్గపాణియై యున్న యోగినిఁగూడఁ జూచి బెదరి ధైర్యమునఁదనకుఁ దీసిపోవని బండివానితోఁగలిసి వెనుకకుఁ దిరిగిచూడక పరుగిడిరి. మదనసింగు మొదలబ్రాహ్మణునిబ్రాహ్మణము గాపాడఁదలంచెనుగాని దురాత్ముఁడైన వసంతభట్టు ఖడ్గముదనపై విసరినందునను, యోగి 'జయకాళీ' యని కేకవేసినందునను మదనసిం గాఁడెబ్బ తప్పించుకొని తనఖడ్గముతోఁ బ్రాహ్మణాధముని నొక్కయేటున సంహరించెను. తరువాత నర్ధరాత్రిము నీచులను విశ్వసించి రాఁగూడని స్థలమునకు వచ్చినందుకు లక్ష్మణసింగును యోగియు మదనసింగును మృదువుగా మందలించి యూరాతిని యాతని నింటికిఁ జనవలదని మఱిమునకు వెంటఁబెట్టుకొనిపోయి యతని కిసకలోపచారములఁ జేసిరి. తనప్రాణము రక్షించిన యబ్రాహ్మణుఁ డెవ్వఁడో లక్ష్మణసింగు తెలియఁ గోరెనుగాని వారుభయులు తే పుదర్చారున మావిషయమై మీరెఱుఁగఁగలరు గాన మమ్మేమియు నేఁడుఁగనలదని ప్రత్యుత్తరమొసఁగి లక్ష్మణసింగు తనకృతజ్ఞతాసూచకముగ రత్నపుపెఁడిగల తనకత్తిని మదనసింగునకు బహుమానముగ నొసఁగి యూరాతి యటఁబవ్వళించెను. చిదానందయోగి మదనసింగును వెంటఁబెట్టుకొని యనశిష్టముగు కార్యమును సమాప్తము నొందఁజేయుటకు మరలఁ బ్రయాణమై పోవుచు లక్ష్మణసింగుతోఁ 'మీరు తెల్లవారినతరువాత మానిమిత్తము వేచియుండక మీగృహమున కరుగవచ్చును. మాసేవకు లీలోపల మీకుఁ గావలసిన యుపచారములు చేయుదురు.' అని చెలువుఁదీసికొని సాగిపోయెను.

అట్లు లక్ష్మణసింగును మఠమునందు విడిచి మదనసింగును జిదా సందయోగియు నవశిష్టకార్యములను సంపాదించుటకుఁ దమపరియాణమును మరల నారంభించిరి. ఈపర్యాయము చిత్తూరునగరమునకు పశ్చిమభాగమునకుఁ బోవలసియుండెను. వారు పరియాణమై పోవునప్పటికి రమారమి జాముప్పర ప్రొద్దుండెను. అప్పటికి వీధులు నిర్మనుష్యముగ నుండుటచే వారిరువురును మునుపటికంటె వడిగనడచి పెక్కుసందులఁ గడచి కొంతసేపటికి విశాలమైన బౌద్ధమఠసమీపమునకు వచ్చిరి. రాజస్థానమునం దాకాలమున బౌద్ధమతవ్యాప్తి లేదుగాని తన్మతము భరతఖండమున కెల్లఁ బ్రధానమతమై యుండు నప్పుడు చిత్తూరునం దీమఠము నిర్మింపఁబడినది. మనముప్రాయుకాలమున నందు బౌద్ధులు నివాసము చేయుట లేకున్నను దాని పురాతననామమునఁ జేయది పిలువఁబడుచు వచ్చెను. అందు సన్యాసులును యోగులును పరియాణవశమున నెకటి రెండుదినము లుండి పోవుచుందురు. మనకపట బ్రాహ్మణుఁడును యోగియు మఠద్వారమునకుఁ జని తోపలఁ బ్రవేశింపఁబోయిరిగాని యొక సేవకుఁడు వారిని గదిమి నిలిపెను. అంతసేపు గంతట నిలువక సేవకుని నొకచేతితోఁదోసి యోగితోఁగూడ గుమ్మ ముఁదాటఁగా నాసేవకుఁడు వారి కడ్డముపోయి వారితో నిట్లు పూటాడెను.

సేవ—మీరు వెనరు? ఈమఠమునందు మీ కేమిపని యున్నది?

మద—ఇక్కడ మాస్నేహితుఁడున్నాఁడు. ఆయన నిమిత్తమై వచ్చినాము.

సేవ—మిమ్మెవరు పంపినారు? ఎవరినిమిత్తము వచ్చినారు?

మద—నీ వెక్కడివాఁడవా? విదేశీయుఁడవా? ముందామాట చెప్పు.

సేవ—మా దీగ్రామముకాదు. నేను జ్ఞానానందులవారి శిష్యుఁడను.

మద—జ్ఞానానందులవారి దర్శనముకే మేమును వచ్చినారము.

సేవ—అట్లయిన నర్ధరాత్రమం దేల రావలెను? తెల్లవారఁ గలదు రండు.

చిదా—ఈరాత్రి రమ్మని స్వామి మాకుత్తరవు చేసినాఁడు. నీవీ యసంబద్ధప్రశ్నలతోఁ గాలముపుచ్చక మారాక వారి కెఱిఁగింపుము.

సేవ—అట్లయిన లోపల నున్నారేమో చూచివచ్చెదను. ఆయన యిట్టిసమయములయందు స్మశానములో జపముఁ జేసికొనుచుండురుగాని యింటిదగ్గఱ నుండరు. ఉన్నట్లయిన మీపేరు చెప్పెదను. మీరెవరు?

చిదా—మమ్ము వసంతభట్టు పంపినాఁడు. అతిరహస్యములున్నవి.

సేవకుఁ డీమాటల నాలకించి లోపలి కరిగి మఠమునకు వెనుక ప్రక్క గోడలో సొరంగమువలె నున్న నేలకొట్టులోఁ గూర్చుండియున్న జ్ఞానానందస్వాములవారిం జూచి యీమష్యులజాడలఁ దెలుప స్వామి కొంచె మాలోచించి యాకొత్తవారల విషయమై సమస్తముఁ దెలియఁగోరి తాను మఠమందున్న యొకగదిలోఁ బ్రవేశించి తలుపు మూసికొని వీరి నిరువురను తద్వారముదగ్గఱకు రమ్మని వర్తమానము నంపెను. వారట్లు వచ్చి గదిగుమ్ముదగ్గఱ నిలువ జ్ఞానానందులవారు మదనసింగుచిదానందులతో నిట్లు మాట్లాడిరి:—

జ్ఞానా—అయ్యా! మీ రెవరు? నాతో మీ కేమిపని యున్నది?

మద—అయ్యా ! తమరు మావిషయమై యనుమానపడవద్దు. మేమన్యులముగాము. తలుపుతీసి మాతో మాటాడుడు.

జ్ఞానా—అట్లయిన నేను మిమ్ము నమ్ముట కొకయూనవాలు

చిదా—మీపేరు పాండురంగనాథుడు కాదా ? [చెప్పుడు.

జ్ఞానా—(ఆశ్చర్యముతో) అవునవును.

అని తక్షణమే తలుపుదీసి వెలువడెను. అతని వసుపుపచ్చని దీర్ఘకాయముఁ గన్గొనినతోడనే యోగియు సింగును వానిని గపటసన్యాసిగ నెఱిఁగిరి. అంతట వారందఱు నిట్లు సంభాషించిరి.

జ్ఞానా—అయ్యా! మీచరిత్రములను గొంతచెప్పి మావసంత భట్టు వృత్తాంతమును దెల్పుఁడు.

చిదా—అయ్యా! వసంతభట్టినగరమునకు వచ్చినదాదిగ మే మిరువుర మాతని యనుచరులమై యుంటిమి. అతఁడు మాకు నెఱిఁగిం పకుండ నీవఱు కేకార్యమును జేయలేదు. ఈరాతిని లక్ష్మణసింగును జె ఱఁబెట్టినాము. అందుకే తమదర్శనమునకు ననన్నాత్రఁడు వడిగ నంపెను.

ఆపలుకులు చాలించి జ్ఞానానందస్వామి యాత్రిమతో ‘పట్టుకు న్నారా ? పట్టుకున్నారా ? ఆహాహా! భేరా! వసంతా! పరిజ్ఞయనఁగా నీదే పరిజ్ఞరా. చక్రవర్తిబలన మనకగుగౌరవమును నేను వర్ణింపఁ జాలను.’ అని యపరియత్న జనితమగు నానందమును బట్టఁజాలక తత్ప్రా చక్రములగు మాటలాడి ‘అతఁడెక్కడనున్నాఁడు? నన్నేమి చేయుమ న్నాఁడు.” అని యడిగెను. మిమ్మిాక్షణమే వెంటఁబెట్టుకొనిరమ్మని మాకు సెలవిచ్చినారు. జోడుగుఱ్ఱముల బండిపై భాలుని నెక్కించి బంధించి నాము. మీరు వచ్చిన వెంటనే పరియాణమైపోవచ్చును. చక్రవర్తి వసంతున కిమ్మని తమచేతికిచ్చిన యుత్తరములఁగూడఁ దేవలయునని మీతో మనవిచేయు మనెను’ అని చిదానందయోగి చెప్పెను. ఆమాటలు విని పాండురంగనాథుఁ డాశ్చర్యమొందిన వాఁడు వసంతుని

యాంతరంగికులని నమ్మెను. మదనసింగును జిదానందయోగిడు జ్ఞానానందులవారిని ద్వారపెట్టి 'మననిమిత్తము వారుమామిడితోటలోఁ గనిపెట్టుకొని యుందురు. ఇంక భ్రాంతో లేదు. తమరాలస్యముచేసిన తెల్లవారునప్పటికి పదిక్రోసులదూరమయినసాగిపోలేము' అని హెచ్చరింప జ్ఞానానందులవారు తనపాకశాలమందిరమున కరిగి చెంబులోఁబెట్టి భూమిలోఁ బూడ్చినయుత్తరముల గ్రహించి మన శూరశిఖామణులిరువురుఁ దనవారని భ్రమపడి ప్రయాణమయ్యెను. అట్లు బౌద్ధమఠమునుబాసి వారు మువ్వురును గలిసి తూర్పుదిక్కున కభిముఖులై నడువసాగిరి. జ్ఞానానందులవారు చిత్తూరునగరముయొక్క మాఱుమూలసందుల నెఱుఁగరుగాన చిదానందయోగియాతనిని మార్గముఁదప్పించి క్రొత్తసందులనుండి తీసికొనిపోవుచున్నను నాతఁడదిగ్రహింపలేకపోయెను. కొంతదూరము వచ్చినతరువాత వారికిఁ క్రిందిసంభాషణము జరిగెను.

జ్ఞానా—నా రీపాటికి మునుపటిచోటనుండి వెడలిపోరుగదా?

చిదా—మనము వెళ్ళినదాఁక వారక్కడనుండి యడుగైనను గదలరు. త్వరగారండు.

జ్ఞాన—మన మంచఱుము మిగుల నదృష్టవంతులము. మనకుఁజక్రవర్తివద్దనుండి మంచిబహుమానములు దొరకఁగలవు. మనమొక్కపనిచేయవలయును. అది మీరు రతిరహస్యముగ నుంచవలయును. ఈబాలుఁడు మనవాఁడేకదా?

చిదా—ఈకుఱ్ఱవాఁడు మనవాఁడే మీరు సందేహింపక స్వేచ్ఛగా మాటలాడవచ్చును.

జ్ఞానా—ఁసరే సరే. దగ్గఱగారమ్ము నాయనా (అని తోరణములోనిలిచి మెల్లగా) ఈచిత్తూరునగరమునకు సంరక్షకుఁడై రాజున కాప్తరంగికుఁడగు మదనసింగనునొక రసపుత్రవీరుఁడు కలఁడఁట. అతఁడు మహాపరాక్రమవంతుఁడఁట. అతఁడుండఁగ మన కీచిత్తూరురాజ్యములోఁ

బడబాగ్నికి మనమెట్లయిన నతని నీరాతిని పట్టుకొని వధింపవలయును. ఈవేళనతఁడుచిక్కకున్న పక్షమున మనమీపురమున నాల్గుదినములైన నిలిచి యాతనినంతము నొందింపవలయును. ఈకార్యమఁ జేయకున్న మనకుమాటదక్కదు. నీయభిప్రాయమేమిఁ' అని బ్రాహ్మణవేషధారి యగుమదనసింగునడిగెను. మదనసింగామాటలు విని జ్ఞానానందులవారికిఁ దనపైనిగల మహాకోపమున కాశ్చర్యమొంది చేతికట్టతో నమర్చుబడిన కత్తిపిడిపైఁజేయినయిచి యుత్తరువు నిమిత్తము చిదానందయోగి మొగమునైపుఁ జూచుచుండెను. చిదానందయోగి కొన్ని సంజ్ఞలచే మదనసింగు ప్రయత్నమును మాన్పి యింకను వానిదగ్గఱనుండి కొన్నిమాటలు వినఁగోరి స్వాములవారికిట్లు ప్రత్యుత్తర మిచ్చెను.

చిదా—"నాకును జిరకాలమునుండి మదనసింగును గడతేర్పవలెననియున్నది. ఆతఁడసహాయశూరుఁడు. వానిసంగతి మన యీకుట్ర వాఁడు చక్కఁగా నెఱుఁగును" అని మదనసింగును జూపెను. వెంటనే మదనసింగిట్లు వారితోఁ జెప్పసాగెను.—

"అయ్యా! మదనసింగునకును నాకును నేనే యతఁడన్నంత యైక్యము గలదు; కాని యాతఁడు రాజులపక్షమువాఁడు నేను జక్రవర్తిపక్షమువాఁడను. అయినను బ్రభుభక్తిచేత మేమాతనిఁ గడతేర్చుట కీవఱకే కుట్ర నొకటి పన్నియున్నాము. అతనిందోడ్కొనివచ్చుటకు నొక మనుష్యునంపితిని. ఈపాటికివారు వచ్చియేయుందురు. కనుక మన మాసంకేతస్థలమునకు శీఘ్రముగఁ బోవుదము" అనెను. అంతటస్వాములవారానందపరవశులై "నేనే యీకార్యమును జేసెదను. ఈచేతులతో రాజపుత్రీకుని ప్రాణములఁ దీసి చక్రవర్తివద్ద పారితోషికమును గైకొనవలెను." అని యుత్సాహవాక్యములు బలుకఁజొచ్చెను. తరువాత వారు పథమునను వసంతభట్టు లక్ష్మణసింగుతో రహస్యాలోచనలు సలిపిన మఱుగోడలమధ్యనున్నకుటీరమువద్దకు స్వాములవారి

పోయి యదియే మదనసింగువచ్చెను గృహామని చెప్పి యుండాతూము లోనుండి వారు లోని కరిగి పిమ్మట నతనింగూడఁ దీసికొనిపోయిరి. ఆ గృహమున కరిగి స్వాములవారు చీఁకటిలోఁ గూర్చుండి తనకఱ్ఱపాలయం దున్న యుత్తరముల వెదకికొనుచు "అయ్యా మననిమిత్తము వారు తోఁటలోఁగాచుకొని యుందురేమో. మనమరుగవద్దా" యని యడిగిరి.

"మనము మదనసింగును జంపుట యావశ్యకముగాని తోఁటకరు గుట ముఖ్యముగాదు. మనము రామని వా రీవఱకే నిశ్చయించుకొని లక్ష్మణసింగుతోఁ బైనమైపోయియుందురు. లక్ష్మణసింగు వారిచేతఁబడ మదనసింగు మనచేతఁబడును. అందుచేత మన మిష్టములను బొయవద్దు. మీ మిరుపురము వీధిలోని కరిగి వారు వచ్చుచున్నా రేమో చూచి వచ్చెదము" అని చిదానందయోగి చెప్పి స్వాములవారి నొడంబఱచి మదన సింగునుగూడి వీధివైపుచని వారిట్లు మాటాడిరి.

చిదా—అబ్బాయి! ఈతని నిచట నేమిచేయుదము? చంపివేయు టుచితమగునా?

మద—నిరాయుధుఁడై యసహాయుఁడైనపురుషునిఁ జంపుట మనశౌర్యమునకుఁదగిన కార్యముగాదు. కాఁబట్టి నే నీక్షణమున మా పినతండ్రివద్ద కరిగి యీతనిదోడ్కొనివచ్చి వీనింబట్టుకొని తేవుదయుము న రాణాకు నప్పగింపఁ బ్రయత్నించెదను.

చిదా—ఈయుపాయము చక్కఁగానున్నది. నీవు మీపినతండ్రి కడ కరుగుము నీవు వచ్చినదాఁక నే నిచట నుండెదను.

అనిపలికి యోగి మదనసింగు నంపి స్వాములవారితోఁటిపోకుం డఁ దానచ్చటఁ గావలియుండి పరికింపుచుండెను. మదనసింగును వడిగ నింటికిఁజని తనరాక నిరీక్షించుచున్న పినతం డ్రికడ కరిగి సపరివారముగ [illegible] పెంటఁబెట్టుకొని యారాత్రి జరిగిన వృత్తాంతముల యథాస్థముగ [illegible] తెప్పుచు స్వల్ప[illegible]

కుటీరమువద్దకు వచ్చెను. ఈనడుమఁ జిదానందయోగి లోపలి కరుగ ‘వారువచ్చుచున్నారా?’ యని స్వాములవారు రమ్మగ యోగి ‘వారినిమిత్తము మనబ్రాహ్మణకుఱ్ఱవాని నంపినాఁడను. ఇప్పటికి వారును వచ్చుచుందురుగాని మీక్రొత్త మొగమును జూచినతోడనే పాతిపోవ్రదురేమో యని భయమగుచున్నది.’ అని పలికెను. ఎట్లయిన కార్యము విఘ్నముగాకుండ సఫలము చేయుట స్వాములవారి యభిప్రాయమగుటచే ‘అయ్యా! నేను ముసుఁగువెట్టుకొనియిక్కడఁ గూర్చుండెదను వారు రాగానే నాకాలుగోకుఁడు. అప్పుడు నేను లేచి వానినివధించెదను’ అని స్వాములవారు శరీరమునిండ ముసుఁగువేసికొని యొకమూలఁ గూర్చుండిరి. చిదానందయోగి వెంటనేవాని కపాలయందలి కాగితములకట్టను సంగ్రహించి స్వామితోఁ గొన్నియంశముల ముచ్చటించుచుండఁ బ్రతాపసింగును మదనసింగునునాకస్మికముగ లోనికివచ్చిరి. వెంటనే స్వాములవారు లేచి “వీఁడేనామదనసింగు? కత్తి కత్తి” యని కలవలపముచుండ మదనసింగుముందటికి వచ్చి ‘ఓరీ పాపాత్ముఁడా! నీకుఁ గత్తి యెందుకురా? నీబ్రతుకునకుఁదోము నీవు మదనసింగును జంపఁగలవా? అట్లయిన రారమ్ము. నేనే మదనసింగును. ఇదిగోకత్తి’ అని కత్తి నందించుచుండఁ బ్రతాపసింగు నాజ్ఞ చే నతని పరివారము స్వాములవారిపైఁబడి పెడరెక్కలుకట్టి బలవంతముగఁబట్టి బంధించిరి. తరువాత ప్రతాపసింగు స్వాములవారిని దనయింటికిఁ దీసికొనిపోయి తెల్లవారువఱకు వానినొకగదిలో నుంచెను. చిదానందయోగి తాను స్వాములవారి కపాలనుండి సంగ్రహించిన కాగితములకట్ట మదనసింగునకిచ్చి దర్బారునం దాకాగితముల రాణాకు సమర్పింపవలయునని చెప్పి తాను మఠమునకుఁ బోయెను.

పండ్రెండవ పరికరణము.

ఆమఱునాఁడుదయమున మహారాణావారి దర్బారు నియమింపఁ బడెను. సభామంటపమునకు రాజబంధువులును, రసపుత్రశూరులును సామంతులును వేఱువేఱుగఁ దమతమ బిరుదచిహ్నములతోడను, సేవకసమూహములతోడను, సమస్తభూషణముల ధరించి వచ్చి తమగౌరవమునకుం దగుస్థానములయందుఁ గూర్చుండిరి. అప్పుడు మదగజేంద్రమునుండి మెల్లగఁదిగి కనకదండముల ధరించి కైవారముసేయు వేత్రహస్తులిరుగడలఁ గొలువ సేవకులు మార్గమును బ్రదర్శించుచుండ శ్రీలక్ష్మణసింగుమహారాణావారును భీమసింగుమహారాజులవారును గొలువుకూటమును జేరిరి. సభామందిరము, రెండువేలమంది మనుష్యులేకకాలమునఁ గూర్చుండునంతటి వైశాల్యముగలిగి సాలగ్రామశిలానిర్మితములై స్నిగ్ధములయిన గోడలతోడను, పైనున్న బల్లకూర్పు మీఁదఁ జేయఁబడిన విన్నాణపు లక్కపనులతోడను, నేలఁబరుపఁబడిన నానావర్ణముల రత్నకంబళములతోడను మహాలక్ష్మీవిలాసభాసురమై యలరుచుండెను. అట్టి కొలువుకూటమును జేరి తన్మధ్యంబున స్ఫటికశిలానిర్మిత మగు వేదికపై ధగధగ మెఱయుచున్న బంగరుకోళ్ళదంతపుసింహాసనముపై మహారాణాలక్ష్మణసింగు సుఖాసీనుఁడయ్యెను. ఆమనకు దక్షిణభాగమున రసపుత్రకులపదీపకుఁడగు భీమసింగును, భీమసింగున కావల సింగపుఁగొదమలవంటి యాతని పండ్రెండుగురు కుమారులును వారి కావల వారి మేనమామయు రాజపుత్రసేనాధిపతియు భీమసింగునకు ముద్దులమఱఁదియు నగు గోరాసింగును, వానిముందఱ బాలుఁడయ్యుఁ బరాక్రమవృద్ధుఁడని పేరుఁగాంచిన గోరాసింగు పుత్రుఁడగు బేడల్‌యును గూర్చుండిరి. మహారాణా కెడమపక్కను సామంతరాజులును వారి కావల మంత్రి దండనాయక పరిముఖనియోగులును,

వారివెనుక విదేశాగతులగు రాయబారులును గూర్చుండిరి. కాని ప్రతాపసింగుమదనసింగు లేమికారణమునకో రానందున సభ్యులందఱు దత్కారణము నూహించుచుండిరి. లక్ష్మణసింగు, మదనసింగుప్రతాపసింగులు రాకుండుటకుఁ గారణమును దెలియఁగోరి సభ నుద్దేశించి యిట్లనిరి. "ఓసభాసదులారా! అలాయుద్దీను మన దేశముపై దండెత్తుటనుగూర్చిన యదార్థస్థితి మీ రెఱుఁగుదురేమో తెలియఁగోరి మిమ్ములు రప్పించుటకయి దర్బారుఁ బిలిచినాఁడను. కాని నిన్నటిరాత్రి తద్విషయమై పరిపూర్ణముగ మేము తెలిసికొంటిమి. ఆయంశముల నిచటనుపన్యసించుట ముఖ్యమైనను మదనసింగుప్రతాపసింగులు రానందున సందేహింపవలసి వచ్చెను. వారురాకుండుటకుఁ గారణమెవరయిన నెఱుఁగుదురో?" అనవుఁడు స్వామిపలుకులకు దొర లెల్లఁ దెల్లఁబోయి తత్కారణము నెఱుఁగక యొండొరుల మొగములఁ జూచుకొనుచు రాత్రి జరిగిన యంశముల నాలకించుటకు నాత్రముతోఁ గూర్చుండిరి. ఆసభలో ననేకులు వసంతభట్టు రానందునకుఁ గుసగుసలాడుచుండ నాసమయము న నొకసేవకుఁడు వచ్చి ప్రతాపసింగు మదనసింగు వచ్చుచున్నట్లు రాణాతోఁజెప్ప సభ్యులందఱు వారిరాక కెదురుచూచుచుండిరి. అప్పుడొక పచ్చని దృఢశరీరముగల మనుష్యుని వెంటఁబెట్టుకొని యాయుధపాణులై వా రిరువురును వచ్చి రాణాకు నమస్కరించి యామనుష్యుని రాజునెదుటనిలువఁబెట్టిరి. ఆమనుష్యునకు రెండుతెక్కలును వెనుకకు విఱిచి కట్టఁబడియుండెను. తలయెత్తక నేలచూపులఁ జూచుచు సన్యాసివేషముతో నిలువఁబడియుండిన వానిని జూచి సభ్యులు మహాశ్చర్యమేదియో వినకపోమని యాత్రముతో నిశ్శబ్దముగ నుండిరి. అంతటఁ బ్రతాపసింగు తనస్థానమునఁ గూర్చున్నతోడనే మదనసింగు తనయేలిక కభిముఖుఁడై చేతులజోడించి యిట్లు చెప్పసాగెను. "ఓమహాప్రభూ! ఈనిలువఁబడినవాఁడు మహారాష్ట్రబ్రాహ్మణుఁడు. ఇతఁడలా

యుద్ధమున కాంతరంగికుఁడై, మనవద్ద మాయోపాయముచేత జీవించు చున్న యీవసంతభట్టునకుఁ జక్రవర్తివద్దనుండి యుత్తరప్రత్యుత్తరము లఁ దెచ్చుచుఁ దన్నెవరు బట్టుకొనకుండ సన్యాసివేషముతో నున్నాఁడు. ఈతనివృత్తి యిదియైనట్లును వసంతభట్టు దురాత్ముఁడైనట్లును వీనిదగ్గఱ నాకు దొరకిన యీయుత్తరములే సాక్ష్యము నిచ్చుచున్నవి. వీని నిజమైన పేరు పాండురంగనాథుఁడైనను జ్ఞానానందస్వామియనుపేర వర్తించుచున్నాఁడు" అని తనచేతనున్న యుత్తరముల లక్ష్మణసింగున కందిచ్చెను. వసంతభట్టు దురాత్ముఁడని వినుటకు నచేకు లాశ్చర్యపడిరి. పారసీకభాషలోనున్న యీయుత్తరములను లక్ష్మణసింగు గోరాసింగున కిచ్చి చదువుమన నతఁడా కాగితములెల్లఁ బరీక్షించి యందు ముఖ్యమగు నొకదాని నీకిందిప్రకారము చదువనారంభించెను. "శ్రీషిల్లీచక్రవర్తియగు నలాయుద్దీను వసంతభట్టునకు వ్రాయునదేమనిన—మిత్రుఁడా! నీతోనేను గపటకలహమును గల్పించుకొనుటయు నిజముగ నాగ్రహము వచ్చినవానివలె నేను సభయందు నటించుటయు నారాత్రినిన్ను నేను రహస్యముగఁ జెఱసుండి విడిపించుటయుఁ జిత్తూరునగరమునకు నిన్ను నేను తద్రహస్యముల నెఱుఁగుట కంపుటయు నీవఱ కెవ్వరు నెఱుఁగరు. నీవు లక్ష్మణసింగును జెఱఁబెట్టుటకు విశేషముగ శ్రమపడుచున్నావని విని సంతోషించుచున్నాను. ఎట్లయిన లక్ష్మణసింగునుబట్టి తప్పక తీసికొనిరావలయును. అప్పుడు రాజపుత్రులు తమప్రభువు ప్రాణములను రక్షించుకొనుటకు మన మెట్లుచెప్పిన నట్లు విందురు. దండయాత్రమాట నిశ్చయమే యైనను, నేను దండెత్తనని వారితో దృఢముగఁ జెప్పుచు వా రేమఱిల్లియుండునట్లు చేయుము. మహాత్ముఁడు అలాయుద్దీను" అని యీయుత్తరమును గోరాసింగు చదివినతోడనే రాజపుత్రులనేకు లాశ్చర్యకోపవశుల్గులైరి. అంతట భీమసింగు పాండురంగనాథునిఁ జూచి "ఈనీచకి నీ వేమి చెప్పెదవు? నిజము చెప్పుము" అని

యడుగఁ బ్రాహ్మణరంగనాథుఁడు ''నేను మీకుబదులుచెప్పను. మీరాయిష్టమువచ్చినట్లు చేయుఁడు" అని యుత్తర మిచ్చెను. అంతట లక్ష్మణసింగు సభ్యుల నుద్దేశించి ''వసంతభట్టు మనతావున గడుటక్కరియై పరివర్తించుటచే నతఁడు దుర్మార్గుఁడని యెవ్వరు నెఱుఁగరు. నాపైఁగొందఱు కుట్రలఁ జేయుచున్నారనియు వారలను నాకప్పగింతుననియుఁ జెప్పి నమ్మించి నన్ను నిన్నరాత్రి వాఁడొంటిగఁ దోటకుఁ దీసికొనిపోయి బండిలో నెక్కించి నన్ను ఖైదీగా ఢిల్లీకిఁ బట్టుకొనిపోవఁ బ్రయత్నించెను. నేను తప్పించుకొనఁ బ్రయత్నింప నాపాణములఁగూడ నపహరింపఁజూచెను. నాభాగ్యవశమున మన చిదానందయోగియు మఱొకఁడును వచ్చి యూగోముఖవ్యాఘ్రమునుజంపి నాపాణసంరక్షణ మాచరించిరి. యోగితోవచ్చి నాపాణములునిలిపిన మహాపురుషుఁడెవ్వఁడో?" యని పలుక మదనసింగు రాజపుత్రమధ్యమునుండి సింహమువలెలేచివచ్చి ''దేవా బ్రాహ్మణవేషముతో మిమ్ము రక్షించినవాఁడను నేనే. మీరు నాకు బహుమానముగ నెసంగిన ఖడ్గరత్న మిదిగో" అని సభాసదు లాశ్చర్యపడునట్లు కంఠమెత్తిపలికెను. భీమసిం గామాటలు విని తనపీఠమునుండి లేచి యానంద మాపఁజాలక కుమారపాణరక్షణ మాచరించినందులకు మదనసింగును గౌఁగిలించుకొని యనేకవిధముల స్తోత్రముచేసెను. తనపాణములఁ గాచినమహాత్ముఁడు మదనసింగని తెలియలక్ష్మణసింగు దనకంఠమున వేలాడుచున్న ముత్యముల హారమునుదీసి మెడనువేసి యాతని నాలింగనము చేసికొనెను. భీమసింగు నాజ్ఞచే బ్రాహ్మణరంగవిభుఁ డప్పుడే కారాగృహమున కంపఁబడెను. అంతలవారు దర్బారును ముగింపఁ దలఁచుచుండగా నటకు వేగిరపాటుతోఁ జిదానందయోగి వచ్చి కొలువులోనున్న సమస్త రాజపుత్రవీరులను దాటి రాణాకు నెమకుగఁ జనెను. అతనిని జూచి రాణాయును భీమసింగును లేచి వఱుస్కరించి తమకృతజ్ఞతను దెలుపుచూట లేవో యుపఁబోవు చుండఁగా

వారిని వారించి చిదానందయోగి "ఓమహారాణా! ఓభీమసింగమహారాజా! దురాత్ముఁడైన వసంతభట్టుపల్లుకుల నమ్మి మీరు యుద్ధసన్నాహములు మానుకొనియున్నారు. అలాయుద్దీను దండయాత్రి వెడలి మనకు నిరువదికోసుల దూరమునకు వచ్చియున్నాఁడు రెండుమూఁడుదినములలో మనపై నాకస్మికముగఁ బడుచున్నాఁడుగాన నీక మీనిదలనుండి మేలుకొనుఁడు" అని యెలుఁగెత్తి పలికెను. భీమసింగు సాధారణముగ నట్టి యవసరములందుఁ దన్నెడఁ బొయకుండు మనోధైర్యమును జిక్కఁబట్టి యిట్లనియెను. "చిదానందులవారిమాట నిక్కము వారు సత్యమును దెలిసికొనిసఁగాని మనకట్లు చెప్పరు. అయినను మీరు భయపడక యిప్పటినుండి తగు పర్యత్నములఁ జేయుఁడు." అనిన వెనుక యోగి "రపుతుర్రాలారా! సూర్యచందర్వంశజులగు మీరు మీపర్రితాపములఁ జూపునవసరము వచ్చినది. మీ దేశమునందును మీరాజునందును మీకుఁ బూర్ణాభిమాన మున్నఁ బ్రాణముల కాశింపకఁ బోరాడుఁడు. కులదేశాభిమానము మాని దేవాలయముల నాశనముఁజేసి బ్రాహ్మణులను జంపి గోవ్రులను వధించు మహమ్మదీయులకు మీరు చిత్తూరుకోట నప్పగించుదలచినపక్షమున నూరకుండుఁడు." అని ప్రోత్సాహవాక్యములు పలికెను. రసపుతుర్రలేక వాక్యముగ "మారాజునిమిత్తము దేశమునిమిత్తము మాప్రాణములను ధారవోసెదము. ఇదె యుద్ధసన్నద్ధుల మయ్యెదము." అని యఱచిరి. లక్ష్మణసింగును భీమసింగును వారినభినందించి వీ డ్కొలిపి యంతఃపురములకుఁ బోయిరి.

పదుమూఁడవ పరిచ్ఛేదము.

"హేమలతా! హేమలతా ఇటురమ్ము" అని లోపలినుండి యొకయెలుఁగు వినఁబడినతోడనె హేమలత వీధిగుమ్మ

ముసుంజి లోనికిఁబరుగెత్తి శివప్రసాదువద్దకుఁ బోయి ,,అయ్యా! ఎందు కుఁ బిల్చినారు" అని యడిగెను. శివప్రసాదామెకు నాచి అమ్మాయీ! చక్రవర్తి చిత్తూరుపై దండువెడలుటకు సైన్యముల నానాభాగము లనుండి పిలిపించుచున్నాఁడు. అందుచేత మనయూరిమీఁదుగ దుర్గాగు లగు రాజసైనికులు పోవుచున్నారు. నీవు వారికంటఁబడకుము. ఆయ న నాకు నిన్నప్పగించినందుకు మరలనిన్ను నేనాయన కప్పగించి మాట దక్కించుకొనవలెను. నీవు వీధిలోని కరుగకుము. అని హితోపదేశము చేసెను. హేమలత యీమాటల గమనించి ,, వీధిలో నొకముష్టివాఁ డు చిత్రీముగఁ బాడుచున్నాఁడు, అది వినుటకయి వెళ్ళినాను. ఇదె వాఁడు మనయింటికే వచ్చుచున్నాఁడు" అని హేమలత పరిత్యుత్తరమి చ్చెను. హేమలత పాలిగాఁబడిన రహీమానుఖాను ధాటికోడి మూ ర్ఛిల్లియుండ, నామెకు జ్వరము తగిలినపుడు మందునొసంగి రక్షణకుఁగ ట్టిన గోసాయి యీమెను మెల్లమెల్లఁగా నావలకుఁ దీసికొనిపోయి యొక బండిపై నెక్కించి తిన్నగా కుల్వానగరమునకుఁ గొనిపోయెను. అచ్చో టఁ దనకు బాల్యమిత్రుఁడయిన శివప్రసాదునకు నామెనప్పగించి య త్యంతజాగ్రత్తగ నుండుమనియుఁ, దాను వచ్చినపుడుగాని మదనసింగు వచ్చినపుడుగాని యీమె నంపవలయు ననియుఁ జెప్పి యాతఁడు చనె ను. శివప్రసాదు పండితసంప్రదాయమునఁ జేరిన బ్రాహ్మణుఁడు. అ గ్నిహోత్రికుఁడు. అందుచే ద్రవ్యవంతుఁడును మాట చెల్లుబడిఁ గలవాఁడు నై ధర్మకార్యములఁ జేయుటయందు తనధనమును గొంతవ్యయపఱచు చు సత్కీర్తిధనుఁడైనందున హేమలత వారియింట నిరపాయముగనుం డెనుగాని పితృసమానుఁడయినందున తాత కారాగృహవాసి యగుటకును దనకుఁ దల్లిదండ్రులుగాని సోదరులుగాని మరి యేయితరదిక్కుగాని లేనం దుకును మనస్సున నెల్లప్పుడు నామె చింతనొందుచుఁ జిక్కి శల్యమై యుండెను, ఆమెనూరార్చుటకు శివప్రసాదు కుమారికయగు చంద్రావతి

యనేకప్రయత్నములఁ జేయుచువచ్చెను గాని యవియెల్ల వ్యర్థములయ్యెను. చందార్వతిభర్త యప్పటికి రెండుసంవత్సరముల కిందట దేశాంతర మరిగి తిరిగి రానందున వ్యక్తురాలయిన యామె మిగుల దుఃఖభారముచేత నలిగియుండి తనతో సమానదుఃఖురాలగు హేమలత నూరార్చుచు నామెచేఁ దానాశ్వాసింపఁబడుచుఁ బొద్దులుపుచ్చుచుండెను. కాలము సకలదుఃఖభారముల నుపశమింపఁజేసెను. కాబట్టి క్రమక్రమముగ హేమలత చందార్వతి మధురభాషణములచేఁ గొంతయూరటఁ గల్గియుండెను. ఇట్లు కొన్ని మాసములు గడచెను. ఆనాటియుదయమున శార్వ్యతరమయిన హిందీపాటలఁ బాడుచు ముష్టివాఁడు పరిసాదుగారియింటికి రాఁగా హేమలత గానకళాపరివేశము గలదగుటచే నాపాటలవిని ముష్టివానికిఁ బెట్ట దోసెడు బియ్యము దెచ్చెను. హేమలతను బిచ్చగాఁ డెందుచేతనో యాపాదమస్తకమును తెప్పవాల్పక చూడఁజొచ్చెను. బిచ్చగాని వికృతిదృష్టికి జడిసి బియ్యము త్వరితముగఁ బెట్టి పాకలోనికిఁజని చందార్వతి కామాటఁ జెప్పెను. విని చందార్వతి వచ్చునప్పటికి బిచ్చగాఁడు మరలిపోయెను.

ఇదిజరిగిన కొన్నిదినముల కొకనాఁడు హేమలత దీపములుపెట్టి నతరువాత మదనసింగునుగూర్చి తలంచుకొని తత్సంయోగము లభించుట దుర్లభమని విచారముసొందుచుండఁగా శివపరిసాదొక సేవకుని వెంటఁ బెట్టుకొని లోపలికి వచ్చెను. అతఁడు హేమలతను జందార్వతిని దనవద్ద నుంచుకొని వానివృత్తాంతమును జెప్పమనఁగా ,,అయ్యా! తమయింట హేమలత యున్నదని తెలిసి శ్రీమదనసింగుగారామెను వెంటఁ బెట్టుకొని రమ్మని నన్నుఁ బంపినారు వివాహప్రయత్నము సర్వము జరిగి సిద్ధముగి నున్నది. చిత్తూరురాజు భీమసింగుగారీమెను దోడితెమ్మని పల్లకియుఁ బదిండుగురుబోయలను నిరువురబంటౌత్తులమ్మనావెంట నంపినారు. చక్రవర్తికిని రాజపుత్రులకును మహాయుద్ధము సంప్రాప్త

మగునుగనుక సాధ్యమైనంత శీఘ్రముగ రప్పింపుమని వారు సెలవిచ్చి నారు. మీఁద మీచిత్తము" అని చెప్పి సేవకుఁడూరకుండెను. ఈమాటలు హేమలత హృదయారవిందమును వికసింపఁజేసెను. చందావతి హేమలతావియోగము గలుగునని విచారభరమును దాల్చెను. నీయిష్టమేమని శివప్రసాదు హేమలత నడిగెనుగాని యామె యుత్తర మీయదయ్యెను. శివప్రసాదనంతరమునఁ దనభార్యకావృత్తాంతమును జెప్పి నామెయభిప్రాయము నీయఁజాలక తడఁబడఁ జొచ్చెను. రాత్రిజామగునప్పటికి బోయలు పల్లకి నెత్తుకొనివచ్చి గుమ్మము వాఁకిందట నిల్చిరి. శివప్రసాదు వారికందఱకు నన్నము బెట్టించి పండుకొను సదుపాయము చేసెను. చందావతి హేమలత మనస్సులోఁ జిత్తూరుపోవుట కిష్టములేనట్లు మాటలవల్ల సూచకముగా నెఱిఁగి తలిదండ్రుల కెఱిఁగింప వారును హేమలతనివాహము నాపుట మేలు కాదనియు మొదట నామె నప్పగించిన యోగికూడ మదనసింగువద్ద కంపుట కిష్టపడెననియు, నాలోచించి యామెను జిత్తూరునంపుటకు నిశ్చయించుకొనిరి. మఱునాఁడు మధ్యాహ్నము ప్రయాణము నిర్ణయింపఁబడెను. శివప్రసాదును, భార్యయు, నామెను దమపుత్రికవలెఁ జూచుకొనుచున్నందున చీరలు రవికెలు మొదలగువాని నిచ్చిరి. హేమలత వారిని విడలలేక కన్నీటితోఁ బల్లకినెక్కెను. శివప్రసాదామె కొంటిగా విదేశీయులతోఁ బంపుట యుచితముకాదని మిగులగృతజ్ఞుఁడును, శూరుఁడు నగు లాహిరి యను నొక శూద్రుని బల్లకివెంట సహాయముగ నంపెను. మతియును ఢిల్లీనగరమునీఁదుగఁ దీసికొనిపోవలదనియుఁ జిత్తూరునగరమునకు తిన్నగఁ గొనిపోవలసినదనియు, బ్రాహ్మణుఁడు చెప్పి సాగిపొమ్మని బోయల కాజ్ఞాపించెను. లాహిరియును నిరుప్రు సేవకులును వెంటరా నందఱిదగ్గఱి వేఱువేఱి సెలవుంగైకొని హేమలత జాముపొద్దువేళ కుల్వాపురమును బాసి మదనసింగునుగలిసి సుఖంచుననేఁతోఁ బ్రయాణముఁ జేయు

చుండెను. లాహోరి స్వామిభక్తిగలవాడు సాహసుండెయగునుగానీ, యెంత చేసిపెట్టిన వది సులభముగనమ్మి మోసపోయెడు మూఢుడు. అందుచేతనే శివప్రసాదునితో బలుమాఱు జాగ్రత్తగానుండుమని చెప్పెను. లాహోరియు సాధ్యమైనంతవఱకు కపటమత్తుడై పల్లకివెంట నడచుచుండెను. ఇట్లు కొంతదూరము ప్రయాణము చేసినతరువాత వారు ఫజీబాదుకడకు సాయంకాలమునకు వచ్చిరి. ప్రయాణమువలన డస్సియున్న బోయలు కొంచెము కల్లునీరు త్రాగుటకు గ్రామమున నొక చెట్టుకింద పల్లకిని దింపిరి. కూడనున్న సేవకులిద్దఱు గంజాయిదమ్ము పీల్చుటజూచి లాహోరి మనస్సు పట్టజాలక తానును రెండుగుక్కలు పీల్చెను. తదనంతరము బోయలు వచ్చి మరలఁ బ్రయాణము నారంభించిరి. ఫజీబాదుదగ్గఱనే చిత్తూరున కరుగుటకు వేఱుబాటను గ్రహింపవలయును. అయిననను బోయలును సేవకులును మార్గము నుపదేశింపక ఢిల్లీవై పుఁ బోవుచుండిరి. లాహోరి యిదివఱకు మార్గమును మార్పుడని వారినడుగఁదలఁచియు మత్తుచే నమయమున కూరకుండి వారితోఁగలిసి చిత్రములైన పాటలఁబాడుచు నడచుచుండెను. మధ్యాహ్నమత్తులగుటచే బోయలు వడివడిగ నడవసాగిరి. రాత్రి జాముప్రొద్దు పోవునప్పటికి వారందఱు ఢిల్లీనగరముఁ బ్రవేశించిరి. నగర ముఖద్వారమున దాఁటి వారు నాలుగడుగులు సాగిపోవునప్పటికి దీపపుఁ గీసెడను గంబళమును గప్పుకొని కూరుచున్న యొక మనుష్యుఁడు బోయలంజూచి, "ఓరీ! యిటురియిటు" అని మార్గమును జూపెను. అది యానవాలుగ బోయలు రాజవీధిని విడిచి సందుగొందులవెంట నడువ సాగుటఁ జూచి లాహోరి గంజాయిమత్తు పూర్ణముగ దిగినందున వడివడి పల్లకినునిలిచి "చిత్తూరువచ్చినాములే అమ్మా" యని హేమలతకు లేపెను. మదనసింగు దర్శనమును లభించునని యూటలూరుచుఁ నతదూర మరిగిన యీ బాలిక యీమాటవిని ప్రాణము లేచిరాఁగా వెలువులఁ

దీసి వీథులఁ జూచుచుండెను. తరువాత కొన్నివీథులఁ గడచి బో
యి లొకసందులో నున్నతప్రాకారములు గల యొకగృహముదగ్గఱకుఁ
బోయి కంబళమును గప్పుకొన్న మనుష్యుఁడు నిలువఁబడినచెప్పఁ దా
చటనిల్చి పల్లకిదింపిరి. ఇప్పటికిలాహిరికి దాదాపుగఁ దెలివివచ్చెను. పల్ల
కి దింపినతోడనే కంబళముగప్పుకొన్న సేవకుఁడు వచ్చి పల్లకితెలుపులఁ
దెఱచి 'అమ్మా స్త్రీలుకనిపెట్టుకొనియున్నారు. లేచిరమ్ము' అని పలికె
ను. లోపలస్త్రీ లొకదాసినయిన నేల యంపి తన్ను గారవింపఁజెరని
హేమలత మోజించుచు మెల్లగఁ బల్లకివిడిచి లాహిరినిమెంటఁబెట్టుకొని
తప్పటడుగు లిడుచు లోనికిఁ జనెను. ఆయింట హేమలత ప్రవేశించు
నప్పటికి నందు దీపమైనను లేదయ్యెను. ఈమాయ యేమని మనహే
మలత మోజించుచుండ నొకసేవకుఁ డరుదెంచి 'లోపల స్త్రీలున్నారు.
వారికి ఘోషాకలదు. మీలాహిరిని లోనికిఁ దీసికొని రాకుము' అని చె
ప్పెను. అంతట నామెచేయునదిలేక లాహిరిని జాగ్రత్తగ నుండుమని
మెల్లగాఁ జని యొకగదిఁ బ్రవేశించెను. ఆగదిలో నొక చిన్నదీపము
మాత్రము గూటిలోనుండుటఁబట్టి నిలిచియున్నమనుష్యుల మొగమును
జూడఁజొచ్చెను. ఆగదిఁబ్రవేశించి రెండడుగులుదూర మరిగి హేమలత
కిట్లెచుట నతిదీర్ఘకాయమును భయంకరమగు గడ్డమును దాల్చి ప్ర
ళ్యఘ్ని యమునివలెనున్న రహీమానుఖాను విగ్రహముఁ జూచెను. చూ
చి యాకస్మికభయముచే శరీరము గజగజ వడఁక నోట మాటరాక చే
ష్టలుడక్కి యెట్టకేలకు లాహిరీ ! లాహిరీయని భయాతిశయముచే నేల
మూర్ఛిల్లెను. నేలఁబడుచున్న యామెను దనచేతులతో నిలిపి "ప్రా
జ్ఞేశ్వరీ భయపడకు. నేనుండఁగ నీ కేమిభయములే" దని రహీమాను
ఖా సామె సాపఁబోయెను. కాని చుఃఖావేశముచే శరీరి మెఱుఁగని
యామెను మోహావేశముచే శరీర మెఱుఁగని ఖాను పట్టుకొనలేకపోయె
ను. హేమలతపై ధ్యానము నిల్పిరహీమాన్ లాహిరి 'లాహిరి' యనుచు

తనచెవినిబడిన తోడనే బాలిక కషాయమేదో తటస్థమయినదని లేచి గడియవేయబడియున్న తలుపుఁదన్ని చేతులతో గుంజెనుగాని యెవ్వరును దీయువారు లేరైరి, వెంటనే నిలువెడలి వీధిలోనికివచ్చి యెలుఁగెత్తి "అయ్యో! అయ్యో! రక్షింపుఁడు. రక్షింపుఁడు" అని కేకలువేయనారంభించెను. అప్పుడు రాత్రి జామున్నర ప్రొద్దుపోయినందున జనులందఱు నిద్రాసక్తులై యుండిరి. ఈ కేకలచే వారు మేలుకొని మహోపాయమేదో వాటిల్లినదని యాపీఢమనుష్యులెల్ల వడివడి నాయుధముల ధరించి లాహిరి యున్నవై పునకువచ్చిరి. లాహిరి వారిని జూచి "అయ్యో యీయింటనొక స్త్రీని జెఱబెట్టుచున్నారు. తలుపులు మూయఁబడియున్నవి. మీ రామెప్రాణముల రక్షింపవలెను" అని చెప్పువారందఱుఁ గోపోద్దీపితులై గడ్డపారలతోఁ దలుపులు బద్దలుగఁగొట్టి లోనఁబ్రవేశించిరి. అప్పటికి రహీమానుఖానును, గంబళీఁ గప్పుకొని మాగఁ ప్రదగ్ధకుఁడైన మదుఁడును బొతపోయిరి. బంగారు బొమ్మవలె హేమలత నేలఁబడి మూర్ఛపడి తెలివిదెచ్చుకొని కనులమూసికొని భయముతో "అయ్యోదైవమా" అని యేడ్చుచుండెను. వా రామెను లేవదీసి యాదుర్మార్గు లందులేరని చూచెకు ధైర్యము చెప్పిరి. ఆవచ్చినవారిలోఁ జక్రవర్తివద్ద నొక గొప్పయుద్యోగమున నున్న చందసేనుఁడును బంగాళాశ్రీయుఁ డొకడుండెను. ఆయన యేఁబదియేండ్లవయస్సు గలవాఁడగుటను సకలకష్టసుఖములు నాటినవాఁడగుటను, బాలికపై జాలిఁగలిగి తనయింటికి రమ్మనిలాహిరి సమేతముగ నామెను గొనిపోయెను. అందఱును రహీమానుఖానును నిందించుచు నిండ్లకుఁజనిరి. ఆయింటిద్దొడ్డిలోఁ జెట్లక్రింద దాగుకొనియున్న రహీమానుఖానును నందుఁడును మనుష్యుల సందడి తగ్గినతోడనె మరలగృహముఁబ్రవేశించిరి. అంతట రహీమానుఖాను విచారగ్రస్తుఁడై రెండుసారులు తనకు భంగపాటు గలుగుటకుఁ గారణమైన నందునితో "నందా పాపము నీవు బిచ్చగానివేషము వేసికొని

గ్రామములెల్లఁ దిరిగి హేమలతయున్న చోటికిఁ వచ్చి నాకుపకార ముఁ జేసినావు. మనము మదనసింగు పేరుపెట్టి యీమెను రప్పించినా ముగాని నామనోరథము సఫలము కాలేదు. నీశ్రమకైనను ఫలము మెచ్చలేదుగదా" యని నిట్టూర్పువిడుచుచు నాయిలువిడిచి నందుని తోఁగూడఁ బోయెను.

అట్లు చందశేనుఁ డామెను గృహమునకుఁ గొనిపోయి భోజన ముఁ బెట్టించి తరువాత నిట్లనియెను. "అమ్మా నీవును క్షత్రియకన్య వని చెప్పుచున్నావు. నీవు మాయింట నుండవచ్చును. కాని యింక నా లుగునెనములకు మాచక్రవర్తి చిత్తూరుపై దండయాత్ర కరుగుచు న్నాఁడు. నేను నాకుటుంబము కోఁ గరుగుచున్నాను. నీవు వచ్చినయెడల వెంటఁ దీసికొనిపోవుదును. రానియెడల నిన్నెవరి కప్పగించి పోవఁజాలఁ తోఁచకున్నది." అనిచెప్ప నామె యాతనితోఁ జిత్తూరుబోయెద ననెను. లాహరి హేమలతతోఁగూడ చందశేనునియింట మూఁడుదినము లుండి కుల్వానగరమునకుఁ బోయి యీవార్త శివపశాదున కెఱిఁగించెను.

పదునాలుగవ పరిచ్ఛేదము.

చక్రవర్తి మహాసేనాసన్నాహమును జేసికొని రాజస్థానముపై దండు విడియుటకు వెడలెను. ఆమహాసైన్యమందు హిందుపులు, పిండా రీలు, జాటులు, బౌద్ధులు, జయనులు, మొదలగు స్వదేశీయులును, అర బ్బులు, పారశీకులు, తురుష్కులు, నాఫ్గనులు, అబ్సీనియనులు, ఖార్తారీలు, మొగలాయీలు మొదలగు ననేకమహమ్మదీయులును జేరి యుండుటచేత నాశిబిరము కదలివచ్చుచున్న మహానగరమువలె నుండెను. కర్మనిశీయుఁ దగుపరీక్షయు లేనందున సైనికు లెందఱో శిబి

రానుచరులెందఱో కొల్లకము తమంతట వచ్చి చేరినవా రెందఱో యెవ్వరు నెఱుఁగరు. ముందు రణదుందుభులు దిగంతములు ప్రతిధ్వనులు లెసఁగ మోగియఁ గళతళ మెఱయుఖడ్గములఁను హస్తములఁదాల్చి యమ్ములభూదుల మూపులనిడి జయైకదీక్షతోఁ గొల్చులములు మొదటనమచుచుండెను. అవ్వెనుక పాశీక తురంగముల నెక్కి చేతులతో బల్లెములఁగొనినెక్కి మ్మడి నాశ్వికులు వెడలుచుండిరి. వారివెనుక మదగజేంద్రములపై బంగరుకంబళములతోడను వెండికప్పలతోడను గాలు నంబారీలో నెక్కి పచ్చపట్టుపరుపులపైఁ గూర్చుండి సేనకులు వింజామర లిడ సకలసేనాసముదాయమకుఁడై శ్రీఘ్రిల్లీశ్వరుండగు నలాయుద్దీను చకితవతీ వచ్చుచుండెను. చకితవతీకటకులంకులను దృఢీకృతమృత్యుదేవతలగు మహమ్మదీయసామంతులంగరక్షకులై నడచుచుండిరి. వారివెనుక శిబిరానుచరులును వారివెనుక నేనుఁగుల నెక్కియు బల్లకులలోఁ గూర్చుండియు శ్రీచకితవతీ యొక్కయు హిందూమ్లేచ్ఛ ప్రభువుల యొక్కయు సైనికులయొక్కయు నంతఃపుర స్త్రీజనంబులును నరుగుచుండిరి. ఇందే చందసేనుని కుటుంబమును వచ్చుచుండుటఁ జేసి మన హేమలతయు నొకపల్లకియందుఁ గూర్చుండి ప్రయాణముఁ జేయుచుండెను. చందసేనునిభార్య హేమలతను దనసోదరివలె గాపాడుచుండెను. సైనికుల కోలాహలధ్వనులును హయహేషలును, గజబృంహితములును, బల్లకుల యోంకారనాదములును, బిహ్మండమును బ్రద్దలుచేయసాగెను. ఈసైన్యము చిత్తూరునకుఁ బదునేను క్రోసుల దూరమునకు వచ్చినప్పుడు చకితవతీసైన్యము నిశ్శబ్దముగా నమువలయు ననియు, శత్రువ్యూహములు తమరాకను గుర్తింపరాదనియు, రణదుందుభులు మోయింపఁబడ దనియు, నానతిచ్చెను.

నిరంతర మప్రమత్తుఁడై తిరుగు చిదానందయోగిదేశంపఁబడిన [illegible]

రాణాకు దర్శించునందు దెలియఁజేయుట మనమీవఱకే చదివినార
ము. ఆరాత్రి చక్రవర్తి సైన్యముయొక్క రాకను దానిస్థితిని దెలిసి
కొమ్మని భీమసింగు, మదనసింగును గోరాసింగునుబంప వారు చూచి
వచ్చి యావార్త రాణాకునుభీమసింగునకును విన్నవించిరి. అంతటరాజ
పుత్రులు చిత్తూరుసంరక్షణమునకు సమస్త పర్యత్నములఁ జేయసాగి
రి. రాజపుత్రసైన్యమునకు తూరాగేసరులగు గోరాసింగును బ్రతా
పసింగును సేనాధిపతులుగ నియమింపఁబడిరి. మదనసింగు శ్రీభీమసింగు
గారికిని శ్రీరాణాకును సంగరక్షకుఁడుగ నియమింపఁబడెను. మూర్ఖ
మంత్రమగు ప్రతాపమునలె ప్రతాపసింగు సైన్యమునెల్లఁ జక్కఁజేయ
నారంభించెను.

ఆమహమ్మదీయ సైన్యమట్లు ప్రయాణముచేసి మెల్లమెల్లఁగఁ
జిత్తూరునగరమునకువచ్చి కోటయెదుటవిడిసెను. సైన్యమును గనుగొని
భీమసింగు రసవుత్రులనెల్ల సిద్ధముచేసి కోటసంరక్షణమున కాజ్ఞనొసఁగె
ను. అలాయుద్దీనుచక్రవర్తియుఁ గోటముట్టడికారంభించి తన కాప్తుఁడు
ను రాజకీయ వ్యవహారములయం దాలోచన చెప్పవాఁడునగు రహీమా
నుఖానునకు సేనాధిపత్యము నొసఁగెను. రహీమానుఖాను కత్తిబట్టనేర
ని పిరికివాండ్రలోఁ జేర్పఁబడదగినవాఁడయ్యు, గౌరవార్థమీమహో
ద్యోగము సంగీకరించెను. కోటగోడ యిరువదిరెండడుగుల యెత్తుగలిగి
యైదడుగుల వెడల్పుగలిగియుండెను. కోటచుట్టునగాధమైన కందకముం
డెను. ఆకందకముమీఁదనుండి లాగివేయఁబడుటకు వీలుగానున్న యొక
వంతెనయుండెను. ముట్టడి యారంభమైనతోడనే మహమ్మదీయులు ఫిరం
గులుబ్రాకుచేసి కోటగోడను నిర్మూలింపఁ బ్రయత్నించిరిగాని యదిదుర్ల
భమయ్యెను. పలుమాఱు పటాలములవెనుక పటాలములువచ్చి యగడ్త
మట్టితోఁబూడ్చి కోటగోడలపై గవిసెనుగాని రసపుత్రులబాణాసారము
నహతములయ్యెను. తరువాత మ్లేచ్ఛులు లగ్గల కెగసి కోటఁబట్ట

సాహసించిరికాని పైనుండి రాజపుత్రులు నిప్పులును మసలిన చమురును, శిలలను వారిపై వేయుటచే జచ్చిరి. మహమ్మదీయు లెన్నిభంగులఁ బ్రయత్నించినను, గోట స్వాధీనము గాకుండుటఁజూచి చక్రవర్తి స్వసైన్య నాశనమునకు విచారింపఁదొడగెను. ముట్టడి ఫలములేక యనేకమాసము లుండుటఁజేసి యుభయసైన్యములును విసిగి యెట్లయిన ముట్టడి నివారణమైన బాగుండునని తలఁచుచుండెను. అలాయుద్దీను సంధిఁజేసికొనుటకు సిద్ధముగ నుండెనుగాని రసపుత్రులు ముందుగ సంధికి రారైరి. ముందుగ సంధియగుటఁ దనకవమానకరమని చక్రవర్తి యెనుదీయుచుండెను. భీమసింగుమహారాజు భార్యయగు శ్రీపద్మినిని జక్రవర్తికి సమర్పించిన పక్షమున నాతఁడు చిత్తూరుముట్టడిమాని స్వదేశమున కరుగుటకు సమ్మతించునని చక్రవర్తి రహీమానుఖానుచే సందేశము నంపుటచే నభిమానధనులగు రాజపుత్రులు తమకోపాగ్ని ప్రజ్వరిల్ల శాత్రవారణ్యమును దహింప కృత ప్రతిజ్ఞులరైరి. రాయబారినివధించుట పాపమని భీమసింగుచెప్పి వారింప కున్న నాదినమున ఖానుశిరస్సు వేయిప్రక్కలైయుండును. రాజపుత్రు లెల్ల రోషమున జేవురించిన మొగములతో భయంకరాకారులై పగదీర్చుకొనవలెనన్న యుత్సాహముతో సింహనాదములఁజేసిరి. రహీమానుఖాను శత్రుమండలమధ్యమున గజగజ వడఁకుచుఁ బ్రాణములు నఱచేతఁ బట్టుకొనియుండెను. తరువాత వారు ఖానునంపి కవచశిరస్త్రాణములు ధరించి యుద్ధసన్నద్ధులైరి. ఈవార్తఁ నలాయుద్దీను విని మరల ముట్టడి నారంభించెను. ఉభయసైనికులు నొండొరులపై దారుణాగ్ని వర్షములఁ గురియించుచుండిరి. చిత్తూరుఁ బ్రవేశించిన కొన్నిదినముల కు హేమలత చంద్రసేనునితోఁ దనకు మదనసింగుపైఁగల యనురాగ మును మదనసింగునకుఁ దనపైఁగల యనురాగమును దెలిపి నాజరుజం గునకుఁ దనరాక నెఱిఁగింపుమని ప్రార్థించెను. అతఁడు హేమలత శిబిర మున నుండుట నాజరుజంగున కెఱిఁగింప వారిరువురు నెట్టయిన నామెను

మదనసింగువద్ద కంపుట కుపాయముల వెదకుచుండిరి. అట్టి యుద్ధ సమయమున నామె నవలి కంపుట తమకు హానికరమనియెంచి వా రప్పటి కూరకుండిరి.

ఆరాయభారము జరిగిన నాలుగుదినములకు ముట్టడి యతితీవ్రముగ నుండగ సాయంకాలమునందు బ్రతాపసింగు గృహమునొద్ద కొకబండివచ్చి నిలిచెను. ఆబండిలో నొకముసలిదియుఁ బదునాఱేండ్ల ప్రాయముగల యొక కన్నియయుఁ గూర్చుండిరి. బండి వారిగుమ్మమువద్ద నిల్చినతోడనే ముసలిది బండిదిగి ''మదనసింగుగా రున్నారా'' యని వాకిటఁ గూరుచున్న కృష్ణసింగు నడిగెను. మదనసిం గంతకుముందె రెండుగడియలక్రిందట నింటికి వచ్చియుండుటచేఁ గృష్ణసిం గామాట విని తలయూఁచి లోపలికరిగి తనయజమానుని వెంటఁబెట్టుకొని వచ్చెను. బండివై పునచ్చుచున్న మదనసింగునుజూచి ముసలిది యెదురుగాఁబోయి ''అయ్యా! మీదర్శనమునిమిత్తము మీపిల్లయురాలగు హేమలత వచ్చినది. అదిగో'' అని మేలిముసుఁగుమఱుగుననుండి సిగ్గుచే బండి చాటుననున్న యాసుందరిని జూపెను. ఆమాటలు విన మదనసింగున కుఁ బంచప్రాణములును లేచిరా సంతోషమును నివారించుకొని లోపలికి రండని యిరువురను బిలిచెను. అంతట నాబాలికనుమాత్రము మదనసింగు వెంటఁబెట్టుకొని తనగదిలోనికిఁ దీసికొనిపోయి కూర్చుండనియమించి, యెట్లు పాలిగామమునుండి యీమె వచ్చెనో యావృత్తాంతము నెఱుఁగఁ జేయుమని యడుగ ''అయ్యా నేను మిగుల శ్రమఁ జెంది మీనిమిత్తము వచ్చినాను. మాతాతగారు మృతినొందినారు. నేను దిక్కులేక యున్నాను. నాసంరక్షణభారము మీదేయని యిటు వచ్చితిని.'' అనిచెప్పి కంట నీరుపెట్టుకొనసాగెను. మదనసిం గామెయెడ దయాదృష్టియి సుందరీ నీకు భయములేదు. మాపినతండ్రితోడను బినతల్లితోడను జెప్పి నిన్నెట్లయిన నేను తప్పక వివాహముఁ జేసెదను.

నీవు మాయింట నుండుము' అని చెప్పనప్పటికి బ్రితాపసింగు వారు న్నగదిఁ బ్రవేశించెను. పినతండ్రినిజూచి మదనసింగు సంభ్రమముతోఁ దెల్లఁబోయి చూడసాగెను. బ్రితాపసింగు కొత్తవిగ్రహములఁ జూచి "నాయనా వీరెవరు? అని యడిగెను. మదనసింగు లజ్జావనతముఖుఁడై యూరకుండ ముసలిది 'అయ్యా! మీకుమారుని హృదయము నాకర్షించిన హేమలత యీమెయే' యని యుత్తరమిచ్చెను. బ్రితాపసింగున కట్టివివాహము నిష్టమైనను కుమారుని కాగ్రహము కలుగునని వారిని లోనికిఁదీసికొనిరా నాజ్ఞాపించెను. అంతలో ముసలిదియు నావలకరిగినందున నభ్యాలికమోహాతిశయముచే శరీరము నెఱుఁగక మదనసింగు సమీపమునకుఁ బోయి నేను నీదాననే నీవు నన్ను వివాహమాడునట్లు నాకు వాగ్దానము చేయుము. అని మదనసింగును గాఢాలింగనము చేసికొని వదలకుండెను. భయముతో మదనసింగాకొఁగిలింతను వదలించుకొని 'సుందరీ! నీవు రాచకన్నియవు. పెండ్లిగాకముందు నన్ను గొఁగిలించుకొనుట తప్పసుమీ! యని నివారించి యుత్తమక్షత్రియకన్యయగు హేమలత కన్యాజనస్వభావమగులజ్జను బరిత్యజించి యట్లుచేయుట కాశ్చర్యపడుచు గదివెలుపలికి వచ్చెను. అంతలో భర్తచేఁపఁబడిన సువర్ణభాయి తత్ప్రదేశమునకరిగి కుమారుని జూచి నవ్వుచుఁ దనకుఁ గోడలు కాఁదలఁచిన యాబాలికను సగౌరవముగ గృహమునకు వెంటఁ బెట్టుకొనిపోయెను. ముసలిదియుఁ దనకు బంధువు లున్నారని చెప్పి వెడలిపోయెను.

పదునేనవ పరికరణము.

ఆ మరునాఁడు పద్మినిన్నైనఁ, బద్మిని ప్రతిబింబమునైన నొక పర్యాయము రాజపుత్రులు తన్నుఁ జూడనిచ్చినయెడ ముట్టడి మాని

పోవుటకుఁ జక్రవర్తి సమ్మతించి వర్తమానము నంపెను. అందువిషయమై దర్బారుజరుగ, నందుఁజేరిన సామంతులలోఁ గొందఱదియు నవమానకరమని వాదించిరి. మఱికొంద ఱద్దములోఁ బడ్డసీదేవినీడను జూపుట యవమానకరము కాదని యభిప్రాయపడిరి. స్వకులలక్ష్మియునకును, దేశనాశనమునకును, భీమసింగువెఱచి తనభార్యయొక్క నీడను జక్రవర్తికిఁ జూపుటకు నియ్యకొనెను. కాని చక్రవర్తియొకఁడె రావలయునని పట్టుఁబెట్టెను. రాజపుత్రులు నిరాయుధుఁడుగను నిస్సహాయుఁడుగను నున్నవానిని వధింపరన్న దృఢవిశ్వాసముతోఁ జక్రవర్తి కామాంధకారముచేఁ గనులుగానక రహిమానుఖాను మొక్కనివెంటఁబెట్టుకొని కోటఁజొచ్చెను. చక్రవర్తికిఁ దగినగౌరవముల నొనర్చి భీమసింగు తనభార్యనీడ నొకయద్దములోఁ బ్రతిబింబిత మగునట్లు చేసి యాతనికిఁ జూపెను. నీడలో జగన్మోహనాకారము: దాల్చియున్న యాతనిలోకసుందరి యగుపద్మిని నిజముగ నెట్లుండునో యని యద్భుతపడి సంతుష్టాంతరంగుఁడై పెమ్మటఁ గోటఁ వెడలిపోవుటకుఁ జక్రవర్తి సిద్ధమైయుండెను. ఆసమయమునఁ జక్రవర్తియు భీమసింగును నిట్లు మాటాడిరి.

చక్ర—నేను మీరుచేసిన మర్యాదలకుఁ జాల సంతోషించినాఁడను. ఈవఱకు నేను మిమ్ముఁజేసిన యవమానములకు నాకు విచారముగనున్నది. ఇఁకముందు మీరును మేమును స్నేహితులమై యుండవచ్చును.

భీమ—మీచిత్తమువచ్చినట్లు చేయవచ్చును. మానహానికంటెఁ బ్రాణహానిమేలు. మే మెవరికైన వెఱచువారము కాము.

చక్ర—అపుడు నేను మీసంగతినెఱుఁగక దుర్మార్గుల యోజన మువలన మీదేశముపై దండెత్తినాఁడను. క్షమింపవలెను.

భీమ—క్షమియించుటయేల ? పొరబాటునకు నెవ్వరేమి చేయఁగలరు ?

ఇట్లు చక్రవర్తియు భీమసింగును, మాటాడుచుండ నొంటిగ దొరికిన మహమ్మదీయవిభుని వధింపవలెనని కోరిక యేరికి జనింపదయ్యె. అంతటఁ జక్రవర్తి తనశిబిరమునకు మరలఁ బ్రయాణమగుటచే భీమసింగు జక్రవర్తిని సాగనంపుటకుఁ దనకోటవిడిచి కొంతదూర మొంటరిగ సాగిపోయెను. అప్రస్తుతములగు కొన్నిమాటలఁ జెప్పుచుఁ జక్రవర్తి భీమసింగును దనసేనానివేశముదాఁక గొనిపోయెను. అప్పు డాకస్మికముగ నదివఱకుఁ జక్రవర్తిచే నియమితులై పొంచుండియుండిన కఱుకుతురక సైనికులు భీమసింగు మహారాజుపై నొక్కపెట్టునఁ బడిరి. మనోధైర్యమున హిమాద్రియగు భీమసింగు ఘోరమైన యీమోసమునకు నాశ్చర్యపడి తనకత్తితో ననేకభటుల నాపెను. కానిసైన్యములపారముగనుమఱుటఁబట్టియు రసపుత్రులు దూరముగా నుండుటఁబట్టియు భీమసింగు విజయమొందఁజాలక యలసియుండ రహీమానుఖానువచ్చి యాతనిపైఁ జేయి వైచి "నిన్ను ఖైదీగఁ బట్టుకొన్నాము. రారమ్ము" అని లాగెను. అప్పుడు మహమ్మదీయపరిభవులు వచ్చి రాజపుత్రసింహమును జెఱఁబెట్టిరి. పద్మినిని సమర్పించినంగాని బంధవిమోచనముఁ జేయుటలేదని చక్రవర్తి స్పష్టముగనుడివెను. భీమసింగు మ్లేచ్ఛులచేఁ జిక్కినవార్త చిత్తూరుకోటలోఁ దెలిసినపుడు కోటలోనున్నవారి దుఃఖమింతింత యనిచెప్పనలవికాదు. దుర్నిరీక్ష్య పరితాపుండగు భీమసింగను సూర్యుఁడు శాతివ్రతసైన్య మను పశ్చిమాంబుధి నడఁగిపోవుటచే నపుడప్పద్మినీముఖారవిందంబు వికాసహీనత నొందెను. నగరమున నాబాలగోపాలముగ జనులు, భోజనంబులుమాసి దుఃఖావేశముచే మాటలాడఁజాలరైరి. కట్టివాటువేసిన నొకరిమొగమును నెత్తురుచుక్కలేకుండెను. కోటయు మేడలు నుద్యానవనములు మందిరములు వెలవెలఁబారుచుఁ జిన్నవోయెను. సైనికులెల్ల నుస్సురస్సురనుచు దిగులునొంది యుండిరి. మదవసింగు తనబోటిసాహసికులు కొందఱతోఁ జక్రవర్తి సైన్యముపైఁ

జోవఁదలఁచెనుగాని యూపడుచుఁదనపు బ్రియత్నమును గోరాసింగు మాన్పెను. అనంతరము రాజపుత్రవీరులు నిజమందిరములకరిగి యూరాత్రి కర్తవ్యము నూహింపుచుండిరి. పరితాపసింగును మదనసింగును విచారముతో నింటికిఁ జనిరి. మదనసింగు తనప్రియురాలిసేమముఁ గనుఁగొనినతరువాత నొకకుర్చీమీఁదఁ గూర్చుండినపుడు మెల్లగసువర్ణభాయి వానికడకువచ్చి కూర్చుండి యిట్లని చెప్పనారంభించెను. 'నాయనా! నాదొక్క చిన్నమాట కలదు. నీకీబాలికపై నెట్లు ప్రేమ కుదిరెనో నేనెఱుఁగను గాని యిది దౌర్భాగ్యురాలనే తోఁచుచున్నది. మేలిముసుఁగుఁ దీసిచూడ నది నాకంతయందముగఁ గనఁబడలేదు. అందమట్లుండ దీనిదగ్గఱ దొంగితనముకూడ నున్నది. ఈదినమున నావజ్రపుటుంగరము పోయినది. అది తీసినట్లు దాసీజనులు చెప్పినారు. అది నీప్రియురాలగ్గఱ చే వాఁ రేమియు ననఁజాల కూరకుండిరి. అని తల్లి వచించినమాటలతూలములవమువునఁ దనచెవులఁబడ్డ మదనసింగు దుఃఖమునకు మితము లేకపోయెను. కాని తల్లి యబద్ధమెన్నఁడుఁ దనతోఁ బలుకదని తానెఱిఁగి యది సేనకులు చేసినమాయ యని నమ్మి తల్లితో 'అమ్మా! హేమలతపయి నీకు నిష్కారణముగ దురభిప్రాయము కలిగినది. ఆమె సద్గుణపుంజము సుమీ నీకు నిలకడమీఁద నిజము దెలియును. నీమాటలచేనన్ను బాధింపకుము' అని పలికెను. 'ఎట్లయిననీవు దీనిని వివాహమాడవలనుగాదుసుమీ' యని సువర్ణభాయి లోపలికరిగెను. మదనసింగు సందేహాస్పదహృదయముతోఁ దనప్రియురాలున్న గదిలోనికిఁబోయెను. అచట మంచముపైఁ బవ్వళించియున్న యూబాలిక మేలిముసుఁగు వెంటనే మొగమున వేసికొని రోదన మొనర్చుచు మదనసింగు పాదములపైఁబడి యిట్లు చెప్పసాగెను. "ప్రాణేశ్వరా! మీతల్లిగారున్ను సేవకులును నన్నవమానించుచున్నారు. నే నెండైనను బడి మృతినొందుటకు సిద్ధముగనున్నాను. మీదర్శనము జేసిపోవలెనని జీవించితిఁగాని యిది

వటుకే నేను వ్యభిచారిణినొందవలసినది. నామీఁద మీరింత నిర్దయఁబూనుట ధర్మముగాదు. మీకాంత మీకుఁ జేతిలోఁజేయ్యివైచి నన్నప్పగించి నాఁడుగదా' యని విలపించుచున్న ప్రియురాలి మాటలకు హృదయము ముకరఁగి మదనసింగు నిరుత్తరుఁడయ్యెను. ఆమె యంతటితో నిలువక మూఁడుత్తరములఁదీసి నావిషయమై మాలవి నాజరుజంగు ప్రముఖులకు వ్రాసిన యుత్తరములఁ జూపుఁడు. అందు నాసత్ప్రవర్తనమును గూర్చి యాతఁడు మెట్లుశ్లాఘించినాఁడో మీ రెఱుఁగుదురు' అని యుత్తరములఁ జేతికిచ్చెను. మదనసింగు వానిం జదువుకొనిన తరువాత సారాతి తన ప్రియురాలివిషయమగు విచారమును భీకుసింగునుగూర్చినచిరతయుఁ దన్ను బాధింపఁ జిదానందయోగితోఁ దనకాలమును గడుపుటయుచితమని యెంచి యాతనిసమీపమున కరిగెను. విచారమును సూచించుచున్న యాతనిమొగమును జూచి యోగి కారణమును సూలసారులు తరచితరచి యడిగ తుదకు మదనసింగు తనప్రియురాలివిషయమయిన చర్యనెఱిఁగించెను. హేమలత మదనసింగునియింట వసియించుచున్నదని యోగి విని యామెపయి నపనింద వచ్చినందులకుఁ జింతించి మదనసింగుతోఁ 'ఆమె నచ్చినదా? తల్లిదండ్రులులేని యాపిల్లపై నెట్టినింపవచ్చెను? ఆమెను నేనుజూచి మాటలాడవలెనని యున్నది. నీకేమయిన నభ్యంతరము కలదా?' అని పలికెను. తన కట్టి యభ్యంతరము లేదని మదనసింగుత్తరముజెప్ప యోగి తక్షణమే వారియింటి కారాతి పైనమయ్యెను. మదనసింగు యోగితో గృహమును బ్రవేశించి బాలికయున్న గదిఁజేరి యామెనుజూపెను. ఆమెతోఁ గొన్ని రహస్యములు మాటలాడవలసియున్నవని యోగి చెప్ప మదనసింగు వెలపలి కరిగెను. తరువాత యోగి బాలిక కడకరిగి 'అమ్మా! జ్వరము నింపాదిగానున్నదా? యని యడిగెను. దానికామె యుత్తరమునీయక యోగిపై నూరక చూచుచుండ నతఁడును నీ వెందుండి

యిక్కడకు వచ్చినావు? కుశలమే యనియడుగగ నామెమాటలాడదయ్యె. యోగి యామెహస్తమును బట్టుకొని 'నీవునాపుత్రికవు. సిగ్గుపడకుము' అని ప్రియములాడ నామెసిగ్గువదలి మాటలాడుటకు సమ్మతించెను. వారిట్లు మాటాడిరి.

చిదా—నీవు నేటిదాక నెందున్నావు? ఎవరినంజతృణముగ నున్నావు?

బాలి—నేనా యలీషురులో రాజులయింట నుంటిని.

చిదా—నిన్ను పాలినుండి యెవరు తీసికొనివచ్చినారు?

బాలి—ఆగడబిడనుండి నేనే వచ్చినాను. నన్నెవరు దేలేదు.

ఈపలుకులువిని చిదానందయోగి యమితమానపడి యామె మేని మునుఁగుఁ దీసి మొగమువైపుఁ బాఱఁజూచి మరల మునుఁగిడి యామెపై కు వచ్చి మదనసింగుతో 'నీమొకు నీసమముఁ గలిగిన కష్టములనేమి చాంచల్యము సంప్రాప్త మైనది. నాకడకరపుము. నేనుమందులిచ్చి రెండుదినములలో జాడ్యము కుదురునట్లు చేసెదను' అని లోనికరిగి కాలికతో 'అమ్మా! నీకు మదనసింగు తప్పక భర్తకాఁగలఁడు నీకు శరీరమున కొంచెము రుగ్మతకలదు. నామందమున నిన్ను రెండుదినము లుంచుకొని మందిచ్చిపంపెదను రా!' యనిచెప్పి మదనసింగు సమ్మతించిరాఁగ నామెను గొనిపోయెను. మదనసింగును జింతాకాంతుఁడై యారాత్రి యంకొని నిద్రారాక కలవలపడుచుండెను. యోగిసుధమునకు బాలికను గొనిపోయి యామెను నిద్రపుచ్చి తనప్రియశిష్యుఁడైన సదాశివునిఁ బిల్చి యాచిన్నదాని విషయమున నాతనితో నేమోచెప్పి యాదాత్రికాను సుఖముగ నిద్రించెను.

పదునాఱవ పరికరణము.

ఇట్లనునాఁడుదయమున నిదరిమేలుకొనకముందే సేవకులరుఁదెంచి మహారాణావారు రమ్మని వర్తమానమంపిరని చెప్ప మదనసింగు వస్త్రాలంకారములఁ దాల్చి తనయశ్వముపై నెక్కి మఱమునం దున్న తన పిరియురాలి యోగక్షేమము నరసికొనుటకు యోగికడకు వచ్చెను. యోగి మదనసింగును రహస్యముగ నొకగదిలోనికిఁ గొనిపోయి యాత నితో 'బాబా! యీపడుచు సోమలతకాదు పాలిగామిమునను నుండెడి రాధయను దాసిసుమీ. దీనివిషయమై దయఁదలఁపక నేను దగినట్లు శిక్షించెదను. నీదారిని నీవరిగి పనిఁ జూచుకొనుము' అని చెప్పెను. ఆప లుకులు విని మదనసిం గత్యంతాశ్చర్యమునొంది తన్నట్లు మోసపుచ్చిన కాళ శిక్షోర్వ్వరాలని యెప్పుకొనెను. కానిస్త్రీయగుటచే క్షమించి పాపిణహానిలేకుండఁ జేయుమని యోగిని బ్రార్థించి తాను కోట కరిగెను. అప్పటికిఁ బ్రతాపసింగు గోరాసింగు మొదలగు ప్రధానయోధులు వచ్చి దర్బారునఁ గూర్చుండిరి. మదనసింగును దన కుచితమగునాసనమునఁ గూర్చుండి భీమసింగును మ్లేచ్ఛులబారినుండి తప్పించుటకుఁ దగునుపాయ మాలోచిరచుచుండెను.

అప్పుడు గోరాసింగు లక్ష్మణసింగును సభ్యులను జూచి యిట్లనియె. మనమీసమయమునఁ జక్రవర్తియొద్దకు మదనసింగును రాయబారిగ నంపుదము. అంతటిన్యాయముతోఁ బ్రవర్తించిన మాయెడ మిరితయన్యాయముతోఁ బ్రవర్తించుట సత్పురుషోచితము కాదని చక్రవర్తికి నతఁడు దెలిపి యతనిలోపము నతని కెఱిఁగించినను నతఁడు మనమాట కియ్యకొనఁడేని తగుచర్య జరుపుదము. అని గోరాసింగు నుడువ నందఱుదియుక్తమని మదనసింగును సందేశార్థ మరుగు మనిరి. మదనసింగు స్వామికార్యార్థ మెంతటి సాహసకార్యమునైన నాచరింప

నుద్యుక్తుఁ డగుటచే నీకార్యమునకు సమ్మతించెను. అతఁడు మురల నింటికిరాక సువర్ణభోయికడ సెలవుఁగై కొనక కొలువుననున్న పినతండ్రికి నమస్కరించి యాతనిచే నాశీర్వచనములఁ బడసి రాణావద్ద సెలవుఁగైకొని చక్రవర్తిసమ్ముఖమునకుఁ గతిపయసేవకులతోఁ బోయెను.

ఇటఁ జిదానందయోగి యరుణోదయమున లేచి స్నానసంధ్యాదికములఁ దీర్చుకొని సదాశివునిచే రప్పింపఁబడిన మంగలివాని నొకచోటఁ గూర్చుండుమని గాడిద నొకచెట్టునకుఁ గట్టించి రాధను దనకడకుఁ బిలిపించి యాగ్రహముతో 'ఓసీ మూర్ఖురాలా! నీసంగతి నే నెఱుఁగుదును: నీవు పాలిగ్రామములోనుండు రాధవు. చిత్తూరు నీ వెట్లువచ్చితివి? అని యడిగెను. అది భయసంభ్రమములచే నోడలెఱుంగక కొంతసేపుండి తెలిసి యింక బొంకిన కార్యములేదని యిట్లనెను. 'స్వామీ! మదనసింగు పాలిగ్రామమునకు వచ్చినపు డాయనమీఁద నాకు నెట్టిమోహ ముదయింప నాఁపుకొనలేక హేమలత ఖానుపాలయినదని యెంచి నేనామెవేషము వేసికొనివచ్చి నాకర్మవశమునఁ బట్టుపడితిని. నాకుఁ బ్రాణదానముఁ జేయవలెను. నేను మీబిడ్డను' అని యోగిపాదములపైఁబడి హృదయము కరఁగునట్లు రోదన మారంభించెను. యోగి జాలిఁగొని ప్రాణదానముఁ జేయుటకు ఘాగ్దానముఁజేసి దానిని దొడ్డిలోనికిఁ దీసికొనిపోయి తానొక చేయియు సదాశివుఁ డొకచేయియుఁ బట్టుకొని యూవనపరిపూర్ణశరీరాలగు నామెను వికృతాంగిగ నొనర్పఁదలఁచి క్షౌరముఁజేయుమని మంగలివాని కాజ్ఞయొసఁగ వాఁడు తుమ్మెదరెక్కలవలె నల్లనివై నిడుదలగు రాధశిరోజముల భారముఁబాపి విధవవలెఁ జేసెను. వికృతాంగి యగునామెను యోగితన్మణమె గాడిదపైఁ గూర్చుండ నియమించి చిత్తూరునగరమున వీధులవెంటఁ ద్రిప్పించెను. గ్రామనివాసులెల్ల మందలుమందలుగ నామెనుజూడవచ్చి కడుపులు పగులునట్లు నవ్వసాగిరి. ఇట్లు సంభవించిన పరాభవము భరింపలేక

రాధ యాపూఁట నగరమువిడిచి గాఁవమాంతరముఁ బోయెను. అక్కడ మదనసింగు చక్రవర్తి శిబిరమునకుఁ జని తనరాక నతని కెఱిఁగించెను. మదనసింగువంటి శూరసిఖామణిని శత్రుమండలమున లేకుండఁ జేయుటకుఁ జిరకాలము నుండి ప్రయత్నించుచున్న చక్రవర్తి యాతనిరాక విని రహిమానుఖానుకు వర్తమానము నంపెను. రహిమానుఖాను మదనసింగుపైఁగల యసూయచే నాతని రాయబారము వినకక్కఱ లేదనియు వెంటనే యాతనిఁ జెఱఁబెట్టఁదగు ననియుఁ జక్రవర్తికి నాలోచనఁ జెప్పెను. చక్రవర్తి తత్ప్రకారముగ మదనసింగును గారాగృహమునఁ బెట్టించి రహిమానుఖానును నచటఁ గావలియుండ నాజ్ఞాపించెను. మదనసింగు ననుచరులలోనొకఁడు సత్వరముగఁ బఱతెంచి యతని యవస్థను బ్రితాపసింగునకు విన్నవించెను. భీమసింగు చెఱలోఁబడిన నాఁడెట్లు చిత్తూరున దుఃఖముదయించెనో యట్లే నేఁడును మదనసింగువిషయమై దుఃఖముదయించెను. ప్రితాపసింగు విచారమునకు నలవిలేదు. సువర్ణభాయి కీసంగతి తెలిపినపుడు గాలితాకున నేలపైఁ బడుతీఁగవలె నామె మూర్ఛబోయి, తెలిసినతరువాత నన్నపానములు ముట్టక దుఃఖపారవశ్యము నొందియుండెను. ఆదివస మట్లు మహమ్మదీయ శిబిరమున మహానందముతోడను రాజపుత్రశిబిరమున దుఃఖముతోడను గడచినవెనుక మఱునాఁడుదయమునఁ జక్రవర్తి మదనసింగును జెఱఁ బెట్టినగుడారమునకుఁ జని యొకపీఠముపై నాసీనుఁడై యతనిని దనయెదుటకుఁ దీసికొనిరమ్మని యాజ్ఞాపించెను. భటులట్లతనిఁ దోడితేర మదనసింగు తురుష్కుని కట్టెదుట నిర్భయముగ నిలిచియుండెను. ఆతని ధైర్యసంపదకుఁ దనలోఁ జక్రవర్తి యచ్చెరువడి వానితోఁ నిస్సందేహముగా నిట్లని చెప్పఁదొడంగెను. ఓయీ కాఫరు! రాజపుత్రా! నీవు మాచేఁ బడినావు. నీకు ప్రాణములఁ దక్కించుకొనవలెనని యున్నపక్షమున నాకార్యముఁ జక్కఁజేయుము. పద్మినిని మాకు పపు

కూర్చునట్లు మీభీమసింగునకు సలహాచెప్పి కార్యసాఫల్యముఁ గావిం పుము. అట్లయిన నీప్రాణసంరక్షణ మొనర్చుటయెకాక భీమసింగుమ విడుచుటయు నీకనేకబిరుదులను బహుమానములను నొసఁగుటయుఁ గూడ నగును. లేకున్న నీకు మరణదండన విధించెదను. నీసుందరకా యమును నీపరాక్రమమును జూడ నాకు జాలియగుచున్నది. నీవుమర ణమును గోరెదవా నీప్రాణములను రక్షించుకొనఁగోరెదవా?' అని చక్రవర్తిపలుక మదనసింగు మహాకోపోద్దీపితుఁడయి నేత్రద్వయము చింతనిప్పలనలె జేవ్రుంప మొగ మెఱ్ఱఁబారఁ బరవశుఁడై తాను మ్లే చ్ఛసార్వభౌముని స్వాధీనముసం దుండుటయుఁ దనకు మరణము సంప్రా ప్తమగుటయు మఱచి నిశ్చయముగ నిట్లు పలికెను. "ఛీ! నీదురాలా పముల నింకఁగట్టిపెట్టుము. నీవు పౌరుషవంతుఁడవనియు, మానాభిమా నములు గలవాఁడవనియు నేననుకొంటినిగాని యింత నీచుఁడవని నేనె న్నఁ డెఱుఁగను. నీకు భీమసింగు మహారాజుభార్యయగు మహాపతి వ్రత పద్మిని కావలయుఁగా? మే మత్తముఁక్షత్రియవంశసంభూతులము గాని కజుకుతురకలము గాము. మాకు మానాభిమానములే తల్లిదం డ్రులు. ప్రాణములఁ దీసివేయుదునని నీవు బెదరించుమాత్రమున తు చ్ఛప్రాణములకు జడిసి నీచకర్మము నొనర్చువా రనుకొంటివి కాఁబో లును. ఈ తుచ్ఛకర్మములనొనర్చి జీవించుటకంటె మాకు శూరజన సులభమగు మరణమే మేలు. పరాక్రమవంతుఁడవేని యీచుర్కాషలు డిగి కత్తిఁగట్టి మాతో మగహాడవై పోరుము." అని యనేకభంగుల నిందించుచున్న మదనసింగుమాటలు కాశ్చర్యపడి చక్రవర్తి మేరమీ ఱినకోపముతో 'నీదుర్మార్గుని జంపివేయుఁడు. వీనినాలుకను గోసి యెట్టగాఁగాలిన యినుపకట్టలను వీనికన్నులలోఁజొప్పించి పిమ్మటఁ ద లఁ దెగవేయుఁడు' అని రహిమానుఖానున కానతిచ్చి తక్షణమె యా గుహాగారమునుండి వెలుపలికిఁ జని భీమసింగును జెఱపెట్టిన గుహాగారమున

కరిగెను. కామపీడచే జక్కివతికి యుక్తాయుక్త వివేకజ్ఞానము నశించి నందున నతఁడు భీమసింగుసమ్ముఖమున కరిగి తనహృదయపద్మమును బాయకుండిన పద్మిని సంయోగమును దనకుఁ గూర్పవలసినదని యాత సి వేఁడుకొనెను. కీచకునిమాటల కలిగిన భీమసేనునివలెఁ జక్కివతి మాటల కలిగి భీమసింగు రౌద్రరసమొల్క నిట్లనెను. 'అపకీర్తితోఁ జిరకాలము జీవించుటకంటెఁ గీర్తితో మరణముఁనొందుట యుత్తమము. రాజపుత్రిరక్తము నరములయందుఁ బ్రవహించునంతకాలమును, కంఠమునఁ బ్రాణము లుండునంతకాలమును భీమసింగు మరణమునకు వెఱచి నైచ్యమున కొడంబడునని స్వప్నమున నయిన నమ్మకుము. నాకు మరణము మాటవంటిది కాని భయకారణముకాదు. నాకు మరణము సంభవించిననుసరె రసపుత్రివంశములు నిర్మూలమైననుసరె నే నట్టికార్య మొనర్పను' అని పరిష్కృతర మియ్యఁగా 'నామ్లేచ్ఛచక్రివర్తి భీమసింగు మదనసింగుల నిరువురఁ జంపివేయవలెనని' సంకల్పించుకొనెను. అందుచేత మదనసింగును దక్షిణమే యంత మొందింపవలదనియు మఱునాఁడు భీమసింగుతోఁ గూడఁ దుదముట్టింపవచ్చుననియు రహీమానుఖానుతోఁ జెప్పెను. కాని మరల నారాత్రి కొందఱియాలో చనముచొప్పున భీమసింగును వధింపుట మానుకొనియెను. ఇప్పటికైనను బద్మినిపైఁ దన కాస నశింపనందున భీమసింగుఁ జంపిన వ్యవహారము మొదలే మోసమగుననియు నతఁడు నేమముగనుండిన రసపుత్రులు పద్మినిఁ దనవద్ద కేనాటికైన నంపి యతినిప్రాణముల రక్షించుకొందురనియు నమ్మి భీమసింగునకు మరణదండన మాన్పెను. మదనసింగు చావు వాయిదాఁ బడినది. రహీమానుఖానా కార్యనిర్వాహమునకు నియమింపఁబడినందున నతనియానందము వర్ణనాతీతమైయుండెను. ఆమధ్యాహ్నమే యిరుపక్షజ్వలను గొలిమిలోఁ బెట్టి మెల్లగఁ గాల్పించుచుండెను. అసాయంకాలమునందు రహీమాను

ఖానువద్దకు నందుఁజనచ్చి 'స్వామీ హేమలత చందసేనుని గుడారము లోనేయున్నది. ఆరాత్రి చందసేనుఁ డామెను గొనిపోయెనని విన్నాను. మీఁద మీచిత్తము' అని విన్నవింప నాడఁబోయినతీర్థ మెదురయినట్లు తనహృదయమును బీడించు కన్య తనశిబిరమున నుండుటకు సంతోషించి రాత్రి రెండుగడియ లైనతరువాతఁ దనయశ్వము నెక్కి ఖాను చందసేనునిగుడారమున కరిగి యాతనిఁ బిలిచి తనకు నెట్లయిన హేమలతను సమర్పింపుమని యాతనిఁ బ్రతిమాలుకొనెను. ఆతని మాఁత్యమునకును దుర్వృత్తనమునకును జందసేనుఁ డచ్చెరువడి యాతనితో 'మేము రాజులము మీరు తురకలు మాకన్యనెట్లు మీకియ్యఁగలమని యడిగినావు? చాలుచాలు నీచరితలు గట్టిపెట్టుము. లేకున్న చక్రవర్తితో నిది చెప్పెదను.' అని మందలించెను. రహీమాను ఖాఁ నింటికరిగి భగ్నప్రయత్నుఁడగుటకుఁ జింతిలుచుండెను. చందసేనుఁడు వెంటనే చక్రవర్తిసన్నిధి కరుగుదెంచి వినయపూర్వకంబుగ జరిగిన వృత్తాంతమంతయు నెఱిఁగించెను. రహీమానుఖానుయొక్క దౌర్జన్యమునకుఁ జక్రవర్తి మండిపడి చందసేనుని బంపి ఖానును బిలిపించి కఠినముగ నాతని మందలించెను. అంతటఁ దనమీఁద నేరము వచ్చించుకొనుటకు ఖాఁ నుపాయమును వెదకి తుదకొక పన్నుగడ నూహించి యేలికతో నిట్లువిన్నవించెను. 'మహాప్రభూ! అతనివద్దనున్న బాలిక నిజముగ నప్సరసపద్మినివలె నుండును. పద్మినికామె బంధువని విని యామె నెట్లయినఁ దమకు సమర్పింపవలెనని చందసేనుని నేనడిగితిఁగాని యాకన్య నానిమిత్తముకాదు' అని విన్నవించిరఖాను మాటలచే మదనవికార ముదయింప ఖానుపై దయఁజూపి యంపి తక్షణమే చందసేనుని రప్పించి హేమలతను దనశిబిరమునకుఁ దీసికొనిరావలయునని యానతిచ్చెను. ఆమాటలువిని చందసేనుఁడు నిర్విణ్ణుఁడై యది రహీమానుఖాను మాయఁగాఁ దెలిసికొని చక్రవర్తి సమ్ముఖమ్మున మారు

మాటాడలేక సరేయని పెడలెను. మార్గమునఁబోవుచు దానింతకాల ము దిక్కులేని రాచకన్నియ మర్యాదఁ గాపాడి తుదకు నిర్దయాత్ముఁడయిన మహమ్మదీయచక్రవర్తి కప్పగింపవలసి వచ్చెనని విచారము నొంద గుడారమునకువచ్చి యతఁడావార్త దనయింతికిని హేమలతకును దెలియఁజేసెను. హేమలత యవ్వచనము లాలకించి సకలదీనులకును న్యాయమొసఁగి స్త్రీలఁ జొంపెట్టుదురాత్ముల శిక్షింపవలసిన చక్రవర్తియే స్త్రీలఁ జెఱుపఁదలంచినపుడు తనమర్యాద నిల్చుట దుర్ఘటమని నిశ్చయముగ నమ్ముకొని దైవముపై భారమువైచి యెంతెంతవారి నాశ్రయించిన నెన్నిదినములకును దనకష్టముల కంతము సంభవింపదయ్యెనని యూహాతీతమెల్ల విచారించుచుండెను.

పదునేడవ పరిచ్ఛేదము.

హా దైవమా నన్నింత దిక్కులేనిదానిగ నేలఁ జేసితివి. నవితల్లిమగువట్టియు గౌరవము గలిగినట్టియు, రాజపుత్రవంశమునఁ బుట్టితుదకు నిర్భాగ్యురాలనయి శివపరిసాదుపంచను గొన్ని నాళ్ళును, జంద్రసేనునియింటఁ గొన్ని నాళ్ళును వసియించి మహమ్మదీయుల భారీబడుచున్నాను. నాకేల మరణముఁగలుగఁ జేయవు? హా తాతా ఎందున్నావు? అయ్యో తల్లీ! నాబాల్యమునందె నీవు మృతినొందుట చేతగద నాకిట్టి యవస్థ సంభవించినది. కడుపులోనున్న దుఃఖము నెల్లఁ దెలుపుకొందమన్న నిరుపార్శ్వముల బంధువులైన లేరు. నేనేమి చేయుదును. మరణమే నాకు శరణమగుఁగాక! బలవంతముగఁ జక్రవర్తిచే నవమానింపఁ బడుటకంటె మర్యాదగ మృతినొందుట మేలుగద" అని తనలోఁ దానను కొనుచున్న హేమలతవద్దకుఁ జంద్రసేనుఁడు వచ్చి యామె గౌరవముఁగాపాడలేకుండి నందులకు విచారించుచు "అమ్మా! యీదినమున

నిన్ను దప్పక తీసికొనిరావలసినదని చక్రవర్తి మరల నాకు వర్తమానము నంపినాఁడు. ఈమాట నీతోఁ జెప్పఁజాలక నేను సందేహించుచున్నాను. ఏమి చేయుటకును దోఁచదు. అయినను నాప్రాణముల నీని మిత్తము పోగొట్టుకొందును. నామరణాంతమునఁగాని నీకుఁ బరాభవము సంభవింపదు. భయపడకుము.' అని పలుక హేమలత యామాట లువిని ''నానిమిత్తము మీరు మృతినొందవలదు. నాకవమానము పుట్టిల్లిన పట్టణమున నాచేతనున్న వజ్రమును మ్రింగుకొని తార్గుటకు సిద్ధముగనున్నాను. నావజ్రంపుటుంగరమె నాయవమానమును బాపనోపును. ఆచెలులో నీనిమిత్తము మృతినొందియున్న మాతాతను సత్వరమె నేను గలిసికొందును." అని యాత్మహత్యకు సిద్ధముగనున్న సుందరాంగికిఁ బ్రత్యుత్తర మీయఁజాలక ''మరల నొకపర్యాయము నీవిషయమై ప్రయత్నించెద" నని చంద్రసేనుఁడు కన్నీళ్ళతో నెడలిపోయెను. హేమలత పతిక్షణమును దనకొఱకుఁ బల్లకి వచ్చునని యెంచుచు మృత్యుదేవత రాక కెదురుచూచుచుండెను.

ఆదిన ముదయమైనది మొదలు రహీమాఖాను మదనసింగును దుదముట్టించు మహోత్సవము గలుగునని మహానందముతో నుండెను. హేమలత తన సంయోగమునకు సమ్మతింపనందున నామెపైఁ గసిఁ దీర్చుకొనఁదలంచి చక్రవర్తి కామె నెఱింగించెను. ఆకారణముచే నతఁడు రెండురెట్లు సంతోషముగ నుండెననుటకు సందేహము లేదు. జాముపొద్దెక్కిన తరువాత మదనసింగును బూర్వోక్తప్రకారముగ వధింపవలసినదని చక్రవర్తివద్దనుండి ఖానున కుత్తరువు వచ్చెను. వెంటనే ఖాను మిగుల నెఱ్ఱఁగఁగాలిన యినుపకట్టలను బట్టించుకొని యిరువురు సేవకులతో మదనసింగు వసించు గుడారమునకుఁ బోయి మదనసింగునుఁజూచి మరణమునకు సిద్ధముగ నుండుమని చెప్ప ఖానుతో నతఁడు దనకు మృత్యువు తృణప్రాయమనియుఁ దాను సిద్ధముగ నుండెననియు

ధైర్యగాంభీర్యములతోఁ బలికెను. అంతట ఖాను కోపమునఁ బండ్లు పటపటఁగొఱుకుచు నినుపకట్లులను మదనసింగుకన్నులపైఁ బెట్టి కాల్పుఁడని సేవకుల కానతిచ్చెను. సేవకులును నరహత్యలయందాతీతేఱిన వారగుటచే యజమానునియాజ్ఞ తక్షణమే శిరసావహించి కాలినయిను పకట్లలనెల్లిపట్టుకొని మదనసింగు సమీపమునకరిగిరి. వెంటనేనందుఁడు సింగును వెనుకకుఁ బడవోయిఁ దక్షణమే యిరువురు సేవకులు మదనసింగు రెండుచేతుల నొకశాంతిటవిరిచికట్టి పాదముల బొటనవ్రేళ్ళనుగూడ బంధించిరి. అప్పుడు మదనసింగుఁ నుఁస్సున నీశ్వరధ్యానమొనర్చుచుండెను. ''ఇపుడైనఁజక్రవర్తిఁ మాటవిందునేని నిన్నురక్షించెదను. అట్లు చేసెదవా?'' యని రహీమానుఖాఁ నడుగ నిర్భయముగ నతఁడు ''నేనట్లుచేయను. నీయిష్టము వచ్చినట్లు చేయుము.'' అని యుత్తర మిచ్చెను. అపుడు వారినుపకట్లులను గనులదగ్గఱకుఁ దెచ్చునప్పటికి వెనుక నుండి యొకసేవకుఁ డఱచుచు వచ్చి ''నిలువుఁడు, నిలువుఁడు చంపవ'' ద్దని కేకవేసెను. ఆమాటలువిని రహీమానుఖాను తిరిగిచూచి యామనుష్యుఁ డెవ్వఁడని యరయుచుండ నతఁడు సాహేబుతో వధనాపవలసినదనియుఁ జక్రవర్తిఁ ఖానును రమ్మనెననియుఁ జెప్పెను. ఆఘోరకృత్యము నాపి ఖాను మదనసింగు బంధములను విప్పించి చక్రవర్తిఁగుడార మున కరిగెను. చక్రవర్తిఁయెదుట రనపుత్రీఁడాకఁడు కూర్చుండెను. ఖానును జూచినతోడనే చక్రవర్తిఁ రనపుత్రీనివంకఁ దిరిగి రాయబార మును విశదీకరింపుమని కోరెను. రాయబారములు నఱపుటయందు మిగుల నేర్పుగల దుర్గసింగు చక్రవర్తిఁతో నిట్లనియెను. ''అయ్యా! మహారాణయును శ్రీపద్మినీదేవియు విన్నవింపుమన్న సంగతులను నేను మీతో మనవిచేయుచున్నాను. భీమసింగుగారిని మదనసింగునుమీరు చెఱనుండివిడిపింతురేని పద్మినీదేవి మీభార్యయైయుండుట కొప్పుకొన్నది. భర్తపాణిరక్షణమునకుఁ దనకాయమునైన సమర్పింపఁదలఁచి పద్మిని

మీసాంగత్యమునకు సమ్మతించినది.' అనిదుర్గసింగు విన్నవింపఁజక్రవర్తి యమితానందపరవశుఁడై యటుచి పీఠమునుండి లేచి రహీమూను ఖానుని గౌఁగిలించుకొని దుర్గసింగును మెచ్చుకొనెను. అంతట దుర్గసింగు మరల "ఆపద్మినీసింహోఁగూడ మానగిరిముసందుఁగల గొప్పస్త్రీలందఱు నిటకువచ్చి సాగనంపెదరు. వా రేపువందలకంటె నెక్కువగనున్నారు. అందఱుఁ బల్లకులలో నెక్కివత్తురు. వారు భూపాస్త్రీలు కాఁబట్టి వారికి ప్రత్యేకముగ నొక గుడారమునిచ్చి మహమ్మదీయుల దృష్టిబడకుండ మీరు జాగ్రత్తపెట్టవలెను." అనవుఁడు చక్రవర్తి "సందేహమెందుకు? మిగుల జాగ్రత్తపెట్టెదను. త్వరగారమ్మను త్వరగారమ్మను. పో. పో" యని కేకలు వేయసాగెను. ఇట్లు చెప్పి దుర్గసింగు చక్రవర్తిని వీడుకొనిపోవునపుడు చక్రవర్తి రసపుత్రునకుఁ బంకరమువనున్న రత్నముల హారమును బహుమానముగ నొసఁగెను. ఆరాజపుత్రుఁడరిగినది మొదలు చక్రవర్తికిఁ బద్మినిపై ధ్యానమెక్కు వగుటచే నతఁడు తీవ్రముగ మదనాస్త్రి పాలయ్యెను. ఒకమాఱు సంతోషముచే వెల్లివిరివానివలె నటుచుచు, నొకపర్యాయము సేవకులకు బహుమానము లిచ్చుచు, నొకమాఱు తోఁచక గుట్టుపై నవారుఁజేయుచు మదనావస్థనొందుచుండెను. పద్మినీప్రముఖులగు రాజపుత్రసుందరు లబలలగుటచే నాయుధపాణులగు భటులను జూచి భయపడుదురని చక్రవర్తి నిరాయుధులై యుండు నట్లు సైనికుల కానతిచ్చెను. వారును నాయుధములను వదలి భంగు నిషాచేయ హాయిగనిద్రపోవుచుండిరి. మదనపీడితుఁడగు నతనికి నెంతసే పటికిఁ బ్రొద్దుపోనందునఁ దనఖాజీని రహీమానుఖానును రప్పించి వారితోఁ గొంతసేపు దనకు రాఁబోవు నూతనభార్యనుగూర్చి పరిపరివిధములు ముచ్చటించుచుండెను. అట్లు కొంతసేపు ముచ్చటించి తనపెండ్లి నిశ్చయమని యెంచి తాను శతయనించు మందిరమును జక్కఁగ నలంకరింప నాజ్ఞాపించి యమూల్యవస్త్రాభరణములను ధరించెను. దుర్గసింగు

డెచ్చినరాయబారమును వినుచుండుటచేఁ జక్రవర్తి హేమలతమాట మఱచి మధ్యాహ్నము చందసేనులకు వర్తమానము నంపఁడయ్యెను. సాయంకాలమునఁ జందసేనుఁడే ప్రభుదర్శనమునకు వచ్చి పద్మినిరాక ను జక్రవర్తిముఖమున విని యిదియె హేమలత నపాయమునుండి ర క్షించుట కద నని యెంచి చక్రవర్తితో నిట్లనియె. "మహాప్రభూ! హేమలతను దీసికొనివత్తునా? వద్దా? ఆమె మీయొద్ద నుండినయెడలఁ మీ కొక కష్టము సంభవించును హేమలతయుఁ బద్మినియు సవతులై యుండుటకు మహారాజపత్నియగు పద్మిని యొల్లదు. ఆమె యిందు కా గ్రహముఁ దెచ్చుకొని మరలిపోవునేమోయని నాకు భయమగుచున్నది." అని చందసేనుఁడనఁ జక్రవర్తి హేమలత తన కావశ్యకములే దని వాకొన్నెను. వ్యాఘ్రిముఖమునుండి బయలువెడలిన కురంగమ ట్లు చందసేనుఁడు సంతోషించుచుఁ బ్రభువునొద్ద సెలవు గైకొనిపో యి యావార్త హేమలతకును దన భార్యకును దెలిపి వారితోఁగూడ నానంద మొందుచుండెను. సాయంకాలమగుట తోడనేచక్రవర్తి మధురాహారములు భుజించి యభ్యంగన మొనర్చి పద్మినిరాకను నిరీ క్షించుచుండెను. వచ్చెను స్త్రీజనంబునకెల్ల నొక పెద్దగుదారము వేయ బడియుండుటచే వారు ఘోషాతో లోపలి కరుగుటకు వీలేర్పడెను. ఈమహోట్టహాసమునువిని పద్మినిసాహసమునకును రాజపుత్రిలయవి నీతికిని రాజస్థానముయొక్క దురవస్థకును మదనసింగు భీమసింగులమ్రుత పడుచుండిరి. పతివ్రతయగుపద్మిని మ్లేచ్ఛరాజసంభోగమున కియ్యకొను టకుఁ గారణ ముండకపోదని చందసేనాదులును, నాజరుజంగును నా లోచించిరి. నాజరుజంగుపైఁ జక్రవర్తికి రహిమానుభానుచెప్పెను మాటలవలనఁ గోపము నానాటి కధికమగుటచేఁ గనబడినచోట మాటలాడుటయును నతఁడు మానెను. నాజరుజంగు మహావిచారము తోఁ దనరాజభక్తిని జూపుసమయ మెపుడు వచ్చునాయని దేవుఁడు

ప్రార్థించుచుండెను. ఆసాయంకాలమున సూర్యాస్తమయ మైనతరు వాతఁ జిత్తూరుకోటలోనుండి యొక్కనరుసగఁ దురుష్క శిబిరమునకు నే నువందల పల్లకులు రాసాగెను. పల్లకికి నల్వురు బోయలుండిరి. కో టమొదలు శత్రువ్రుల స్కంధావారముదాఁక నేకపంక్తిగ నున్న పల్లకు లను మోయుబోయల యోంకార నాదములవలన మహమ్మదీయుల కర్ణఫుటములు పగులుచుండెను. శిబిరమున నొకకోట నాలుగుపల్ల క్కలను దెరలఁగట్టించి చకితా స్త్రీలపల్లకులను నాస్థలమునకుఁ దీసి కొని పొండని బోయల కాజ్ఞాపించెను. లోపల కదిగిన మనుష్యులు తురకల కగపడకుండఁ దమఘోషా నిలుపుకొనిరి. శత్రుసైన్యము ప ల్లకులవంకఁ జూచుచు నశ్రద్ధతో నిరాయుధులై యుండిరి. ఆపల్లకు లలో బంగరపుఁ బనిచేసిన పల్లకియందుఁ బద్మిని కూర్చుండెనని చకి తాతో బోయలు చెప్పిరి.

పదునెనిమిదవ పరికరణము.

పల్లకులెల్ల నియమితప్రదేశమున కదిగిన తరువాత వానితోఁ గూడ వచ్చిన దుర్గసింగు చకితాయొద్దకుఁ జని యిట్లనియె. "అ య్యా! పద్మినీదేవి యింక మీపట్టపుదేవి యగును. కాఁబట్టి శాశ్విత వియోగము సంభవించుచుండుటచే దనభర్తతో నొకమాఱు కడసారి మాటలాడఁగోరుచున్నది. అందుచే నొకగడియ సెలవుదయచేయింప వలెను" అని పలుకుటయుఁ జకితా సరేయని సెలవొసఁగెను. పిమ్మ ట పద్మినిపల్లకి భీమసింగు గుడారమునకుఁ గొనిపోఁబడ వా రిరువురు నొకగడియవఱకును మాట్లాడుచుండిరి. కామాతురుఁడైన యలాయు ద్దీను నిమిషమైనను వియోగమున కోర్వఁడు పద్మినితో సత్వరముగా సంభాషింపఁదలఁచియు, భీమసింగును విడువక ఢిల్లీనగరమునకుఁ బండె

గాఁ గొనిపోవఁ దలఁచియు, రహీమానుఖానును బిలిచి యాదంపతుల
ను బట్టుకొమ్మని యానతిచ్చెను. రహీమానుఖాను నిజసైన్యముతో
నచటి కరుగుసరప్పటికి రాజపుత్రస్త్రీలుండు మందిరమునుండి యొకపల్లకి
వారి కెదురుగ వచ్చెను. పల్లకివెంట నాయుధపాణులగు రసపుత్రు లనే
కులుండి యందున్నవారిని రక్షించుచుండిరి. ఎదురుగ వచ్చినవారి పో
యూణమును నివారించుటకు న్లేచ్ఛభటులు ప్రయత్నించిరి. కాని రస
పుత్రులు నిలువనందుచే వారలకరుపుగతనుకు సంకులయుద్ధము జరుగసా
గెను. అంతలో భీమసింగు పారిపోవుచున్నాఁడని మహాధ్వని యొకటి
శిబిరమున వ్యాపింప రహీమానుఖాను మోస మేమో సంభవించినదని
తెలిసికొని ప్రాణభయముగు సని యెంచి వడినడిఁ జకర్వర్తివద్దకుఁ
బరుగెత్తి విచారముతో "స్వామీ! మోసము మోసము జరిగి
నది." అని యఱచెను. అలాయుద్దీ నులికిపడి లేచి యది యెట్టిదని
యడుగ ఖాను తొందరితో నిట్లు చెప్పెను. "మహాప్రభూ! పల్లకు
లలోఁ గూర్చుండి వచ్చినవారు స్త్రీలుకారు. ఒక్కొక్క పల్లకియం
దొకరసపుత్రయోధుఁడు కూర్చుండెను. పల్లకులమోయువారందఱు రస
పుత్రశిపాయిలెగాని బోయలు కారు. వారు బోయలవేషములఁ దా
ల్చి పల్లకులలో నాయుధములఁ దెచ్చుకొన్నారు మనసైనికు లశ్రద్ధగ
నున్నందున మన మోడినమున నోడిపోదుము. భీమసింగు పల్లకిలోఁగూ
ర్చుండి కోటకుఁ బొతిపోవుచున్నాఁడు. నేనాతని నాపఁజాలనైతిని" అని
ఖాను విన్నవించుచుండఁ జకర్వర్తి నిశ్చేష్టితుఁడై కొంతసేపటి కొడ
లెక్కఁగి రాజపుత్రులు తెచ్చిన మహావిపత్సమువచ్చినఁబడి తానును
దన సైనికులును మృతినొందవలసి వచ్చెనని చింతించి ధైర్యమును దె
చ్చుకొని "ఆహూలాఅల్లీ! హా మహమ్మద్! హా హాస్సేన్! హుస్సే
న్! ఆరే నాజరజంగు! అరే అరే అల్లా, అల్లా, అల్లా, అయ్యో!
పరుగెత్తి భీమసింగును దఱిమి పట్టుకొనిరండు. అయ్యో పద్మినీ పద్మినీ

పట్టుకొండు. సిపాయిలులేచి యుద్ధసన్నద్ధులు గండు. ఓయీ! యిబ్రహీం, ఓయీ! జహందరు, లెండి లెండి, అకే జోహారుల్లా త్వరపడు. అని యజ్ఞవఁతొచ్చెను. ఈలోన మునుపటి స్థలమున దాఁగి యున్న రాజపుత్రశూరులు భటసమేతముగ నాలుగువేల తొమ్మిదివందలమందియు నొక్కసారిగ హుమ్మనివచ్చి యశ్రద్ధగనున్న ప్లేచ్ఛసైన్యమును దాఁకిరి. అతిశ్వేతముగ లేచి మహమ్మదీయ సైనికులు తమ తమయాయుధములు ధరించి రసపుత్రుల నెదుర్కొన నుభయసైన్యములకును ఘోరయుద్ధము జరిగెను. ఈయాకస్మిక మహాయుద్ధములో మహమ్మదీయులు స్వసైన్య పరసైన్యభేద మెఱుఁగఁజాలక తమవారిని సహితము మాఁచీఁకటిలో పొడుచుకొనసాగిరి. ఈలోన సురక్షితముగ నగరముఁజేరి భీమసింగు మూలబలము నెల్లఁ దీసికొని దక్షిణభాగమున మహమ్మదీయ సైన్యమును దాఁకెను. బలవడిన యీ సైన్యమునకు ప్లేచ్ఛులకును జరిగిన మహాయుద్ధము నిర్ణయాదుస్సాధ్యమై యుండెను. తమప్రాణములకు హాని తటస్థించునని శిబిరమునందున్న స్త్రీలా కిందనశ్వనిఁ జేయ యుద్ధమునాని కొందఱుసైనికులు దారపుత్రాదుల సంరక్షణకై వెనుకకుఁ బరుగులిడుచుండిరి. కొబ్బరిపుచ్చెలవలె దెబ్బదెబ్బకు నెరిపడుచున్న మనుష్యుల పుట్టాలును స్రవించురక్తముతో నేల గుభాలునఁ బడు మొండెములును దళితమై మెఱయు యోధుల యాయుధఁబులును దక్కమరియేమియు సచ్చట గనఁబడుటలేదు. రసపుత్రులును మహమ్మదీయులును హతులయిన తమబంధుమిత్ర కళేబరములమీఁదనుండి నిర్దాక్షిణ్యులై నడచిపోవుచు యుద్ధము నొనర్చుచుండిరి. పడినవారితోడను పడెడువారితోడను, గాయములచే బాధపడి యేడ్చువారితోడను, దేహమును విడుచునెడ నీశ్వర స్మరణము జేయువారితోడను. వెన్నిచ్చి పరుగెత్తువారితోడను, యుద్ధభూమి నిండియుండెను. ఈమధ్య మహాశూరుఁడగు ప్రతాపసింగు భీమసింగును

విడిచి చక్రవర్తిని జెఱబెట్ట నుద్యమించి నాలుగువందల సైనికు లను దోడుకొని యలాయుద్దీను గుడారముపై నరిగెను. చక్రవర్తి మీఁదికి రాజపుత్రులరుగుటఁ జూచి స్వామీ ప్రాణరక్షణ మవశ్య ము కర్తవ్యమని మహమ్మదీయులెల్ల వడి వడిఁ బ్రతాపసింగు నాఁపుట కు వ్యాకులములవలె రోషావేశపరవశులై చని ప్రతాపసింగును దాఁకి రి. ప్రతాపసింగు మధ్యాహ్న సూర్యునివలె దుర్నిరీక్ష్యప్రతాపుఁడై మహమ్మదీయ భటులకు భీతి గొలుపుచుండెను. మహమ్మదీయులు రస పుత్రులమీఁదికి వచ్చుటయుఁ జచ్చుటయు నేకకాలమున సంభవించె ను. ఎందఱుతురకలను రసపుత్రులు చంపినను తురకలసేన యధికమగు టచే మరల యథాప్రకారముగ సైనికులు ముందుకుఁ జనుచుండిరి. తుదకుఁ జీమలపుట్టవలె మోటతురకలు చుట్టుముట్టుటచే స్వల్పసంఖ్యగల రాజపుత్రులు క్రమక్రమమున క్షీణించిరి. ఏమిచిత్రమోగాని రా జపుత్ర సైనికులలో నొక్కఁడైనను రణరంగము విడిచి పరుగెత్తఁడ ట్రయ్య. కంఠమునఁ బ్రాణమున్నంతవఱకును రసపుత్రులు ఖడ్గమును వి డువక యుద్ధము జేసిరిగాని శత్రువుని చేతికిఁ గత్తి నీయరైరి. ఇట్లు సైన్యము పలుచబడినందుఁ బ్రతాపసింగు ఖడ్గమును జాలును బూని యకాలమృత్యుదేవతవలె తురకలపైఁబడి యనేకులను దెగనఱుక నాత నిఁ డాటికివెఱచి ముందఱివారు చెల్లాచెదరై పరుగులిడిరి. తరువాత నలువది యోధులతో రణరంగమున నిలిచియున్న ప్రతాపసింగుపై వె నుకనున్న తురకలు గవిసిరి. ప్రతాపసింగు దేహమంతయు గాయము లతో నిండి చిమ్మన గొట్టములనుండివచ్చు వసంతమట్లు గాయముల నుండి రక్తమునించి చుట్టుపక్కలనున్న వారిపైఁ బడుచుండెను. రక్తస్రుతియుచే బలక్షయమగుటయు, సింగు నమమనడుమ సొమ్మసిలు చు దెబ్బ దెబ్బకు నొక్కొక్క తురకను గూల్చుచుండెను. ఆవేళఁ బ్రతా పసింగుచే నిహతులయినవారె డాడాపుగ నూరుమంది యుండిరి. బల

హీనుఁడై యున్న ప్రతాపసింగుమీఁదికి రహీమానుఖాను వడివడి వచ్చి తాఁక, సింగు గుఱ్ఱముమీఁదనున్న ఖానును దిగలాగి తనఖడ్గ మాతని పై నెత్తెను. అప్పుడు మ్లేచ్ఛసేనాధిపతియగు రహీమానుఖాను ప్రతాపసింగు పాదములపైఁ బడి "నేను నీబిడ్డవంటివాఁడను నన్ను జంపినను మీయింటి కుక్కను జంపఁ జూచినను నొకటే. బాబూ! నాకుఁ బ్రాణదానముఁ జేయుము. నాతల్లికి నే నొక్కండనే కుమారుఁడను నాకు బిడ్డలుపుట్టిన మీపేరు పెట్టెదను నన్ను వదలిపెట్టు మహాప్రభూ! నన్ను వదలిపెట్టినయెడల మాచకోవర్తియున్న రహస్యస్థలమును మీకుఁ జూపెదను. అతనిని మీరుచంపి మీకసిఁ దీర్చుకొనవచ్చును, గాని నావంటి దిక్కుమాలిన వానినిఁ జంపిన నేమిప్రయోజనము" అని వీరపురుషలక్షణముల విడిచి పరిపరిభంగుల వేఁడుకొన జాలిగుండెగల ప్రతాపసింగు వానిని విడిచిపుచ్చెను. రహీమాను గండము నుండి బయలువడి మఱియితరయోధుఁడు కనఁబడకుండఁ గొంతసేపు చచ్చిన యొకయేనుఁగు చాటున దాఁగుకొని యక్కడనుండి లేచి రాజపుతుల లెక్కవచ్చిన పల్లకులలో నొక దానియందు, రహస్యముగఁ దలఁదాఁచుకొనెను. అదివఱకు చెఱలోనుండిన మదనసింగు మహమ్మదీయుల కలవలము చూచి చకోవర్తి తన్ను విడిపింపఁడని యెఱిఁగి యాతని చే మోసపోకముందే మేలుకొని తనగుడారమునుండి వెడలివచ్చి రసపుతవీరులను గలిసికొనెను. భీమసింగు వానినిఁ గనుఁగొని కొంతసైన్యమాతనికిచ్చి ప్రతాపసింగునకు సహాయమొనర్పుమని యంప నాతఁడును సత్వరముగఁ జకోవర్తి గుడారమువంక వచ్చి ప్రాణావశిష్టుఁడై యప్పటికిని దనప్రాణరక్షణ మొనర్చుకొనుచున్న పినతండ్రిని జూచెను. మదనసింగు పినతండ్రియవస్థను గనుఁగొని యతని శరీరమును బరీక్షించునప్పటికిఁ బ్రతాపుని దేహమున ముప్పదిరెండు పెద్దగాయములును నెనిమిది చిన్నగాయములు నుండెను. మదనసింగుపినతండ్రితో, "అయ్యా!

మీరుమనశిబిరమున కరుగుఁడు మీరింక యుద్ధ మొనర్పలేరు. వర్ణవై
ద్యులచే గాయములకుఁ గట్టుకట్టింపుఁము" అని చెప్పపరితాపుఁము ''నాయ
నా! రణమునుండి యింటికి మరణభయమున నీవఱకు నే నరుగలేదు. నే
నింకఁ బోఁజాలను. రక్తవర్షముచేఁ దడిసిన యీమంటిపరుప్పుపైఁ బండు
కొనియెద. నీవుచక్రవర్తిమీఁద కరిగి వానిని బట్టుము. లేకున్న వధిం
పుము. నానిమిత్తమై విచారింపకుము" అని పలుక మదనసింగు విచార
ముతోఁ బినతండ్రిప్రాణముల కాశ వదలుకొని చక్రవర్తిమీఁది కరి
గెను. చక్రవర్తి యంగరక్షక సైన్యములతోనొక చిన్నగుడారమునుం
డి సైన్యము పలాయన మగుటకును, రాజపుత్రులుచేసిన యుక్తిని వి
చారించుచుఁ బ్రాణసంరక్షణ మొనర్చుకొనుచుండెను. మదనసింగును
జూచి యంగరక్షకులు నిశ్చేష్టితులుగా నతఁడు శత్రుమధ్యమునను జొకి
యాకస్మికముగ సింగఁపుఁగొదమవలెఁ జక్రవర్తియెదుట నిలిచి యా
యుధ మెత్తులోనఁ జక్రవర్తి సమీపమున నున్న నాజరుజంగు వారి
రువురకును నడుమవచ్చినిలిచి ఖడ్గమును ద్రిప్పుచు నాతనిఁ దాకెను. నా
జరుజంగు సమయమునకు రాకుండినఁ జక్రవర్తి యాదినమునఁ బరలో
కవాసియై యుండును. చక్రవర్తి మదనసింగునుజూచి నిర్విణ్ణుఁడై చేష్ట
లుడక్కి కదలి పాటిపోఁజాలఁ డయ్యెను. అప్పుడు నాజరుజంగు మదన
సింగుతో నిట్లనియె. ''మిత్రుఁడా! నాఁటికి నేఁడు నీదర్శనమైనదని నే
నూరుకొనను నాప్రాణము లుండి సంతవఱకును నీవు చక్రవర్తివై పరు
గఁజాలవు. అక్కడనే నిలుపుము. ఒక్కడుగు దాఁటివచ్చితివా నీప్రాణ
ములు నీకుఁ దక్కవు. మాస్వామి ప్రాణరక్షణముకంటె నారక్షణ మెక్కు
వకాదు" అని శౌర్యరస మొల్కు రాజభక్తిపరిపూరములగు మాటల
తో మదనసింగును నిలుప నతఁ డాశ్చర్యపడి ''చక్రవర్తి యదృష్టవం
తుఁ డగుటచే నీవాతనికి నేఁ డడ్డమువచ్చినావు. నీతో యుద్ధముచేసి గె
లిచి చక్రవర్తిని బరిమార్చెదను" అని పలికి యాతనితో యుద్ధ

మారంభించెను. అట్లిరువురును కొంతసేపుయుద్ధమును సలిపి యెవ్వరును గెలువనందున విసుగుచుండిరి. అంతలో యుద్ధ మాపివేయుమని భీమసిం గు త్తరువుఁజేయ మదనసింగు మరలెను. ఆదినమున రాజపుత్రవీరులనేకు లు మృతినొందిరను తుదకు మహమ్మదీయులు చెల్లాచెదరై నానాము ఖములకుఁ బొతిపోయిరి. ఈనడుమ మున చిదానందయోగి కాగడాలను వేయించుకొనివచ్చి నూరుగురుభటులతో రంగస్థలముఁ జొచ్చి తురకల గడ్డములను దివిటీలతోఁ గాల్చుచు వారివస్త్రములను శరీరములను ద హన మొనర్చుచుఁ జిత్రచిత్రముగ వారినిఁ జంప నారంభించెను. మహ మ్మదీయు లప్పటికి నిశ్శేషముగ నోడింపఁబడిరి. సరదారులు చచ్చిన గుఱ్ఱము లొకవైపరుగ నేనుఁగులు మఱియొకవంకకుఁ జనసాగెను. స్త్రీ లార్తనాదములతో నటునిటుఁ బరువులిడ మ్లేచ్ఛసైన్యమున గలవల మును బాధయు నధికమయ్యెను. ఎచటఁ జూచినఁ బీనుఁగులు, నెచటఁ గనుఁగొన్న రక్తప్రవాహములు, నెందు నడిచిన నెముకలు, నేమివిన్న నార్తధ్వనులు, నయ్యెను. అట్లున్న రంగస్థలమున మృత్యుదేవత విచ్చ లవిడిగ సంచరించుచున్నట్లు మహాభయంకరమై యుండెను. రాత్రి రెం డుజాములకు సైనికులు శిబిరమును విడిచి పాఱిరి. రసపుత్రులు తెల్లవా రువఱకు నుండిరి.

పందొమ్మిదవ పరికరణము.

ఇట్లు సమస్తసైన్యమును శత్రువులచే వధింపఁబడుటయుఁ దన కపారకష్టము సంభవించుటయుఁ బద్మినీదేవి చేకూరకుండుటయుఁ జూచి చకితచిత్తయై రణరంగముఁవిడిచి సత్వరముగ భద్రగజముపై నెక్కి తన కాపత్కాలమున సహాయ మొనర్చిన రాజరుజంగును వేనోళ్ళ నుతియించు చు నాతనిఁగూడ నేనుఁగుపై నెక్కించుకొని దీనుఁడయి ఢిల్లీనగరమునకుఁ

బ్రియూ శమయ్యెను. శిబిరము ననుసరించివచ్చిన స్త్రీజన మెల్ల నాకర్ణించినధ్వనులతోఁ బరుగెత్త నారంభించినపుడు వారివారి భర్తలు వారికి సహాయముగఁ బోయి వారికపాయము వాటిల్ల కుండఁగఁజేసిరి. చంద్రసేనుఁడు యుద్ధము జరుగుచున్నంతవఱకును రంగస్థలమును బాసి చనక చక్రినతిశైన్యములు పఱచిన వెనుక జయాశీర్వాడి శిబిరమునకుఁ జని భార్యను గనుఁగొని హేమలతతోఁగూడఁ బ్రియూణమై వెడలుమని యానతిచ్చెను. హేమలత వారిగుఱారమున లేదని భార్య యెఱిఁగింపఁ గొంతసేపు చంద్రసేనుఁడు బాలికకొఱకు వెదకి యూచెను గనలేక తుదకు విసిగి హేమలతను మహామ్మదీయులో, శత్రుప్రభో యెనరో తీసికొనిపోయియుందురని నిశ్చయించి కొంచెము విచారించి తనరాజు వెంటఁ దా నరిగెను. మదనసింగు పినతండ్రి యవస్థయెట్లున్నదో యని త్వరితగతి నావంకకు నచ్చెనుగాని యూనఁపమనే భీమసింగు పరితాపసింగునిమిత్తము మనుష్యుల నంపి వెతుకి యూతనిఁ దోడ్కొనిరమ్మని వారి కానతిచ్చినందున గాయమునిండ గాయములతో నున్న యమ్మహాశూరశిఖామణిని వారు భీమసింగుగారిదగ్గఱకుఁ దీసికొనివచ్చిరి. భీమసింగును వారిస్థితినిబట్టి యతఁడు జీవించుట దుర్ఘటమని యెంచినను బ్రాణము లున్నంతనఱకు మనుష్యపర్యత్నముల మానుటయనుచితమగుటచే వ్రణనైద్యుని కాతని నప్పగించి, తిమమందిరమునకుఁ గొనిపోవ నియమించెను. పినతండ్రి భీమసింగువద్ద సురక్షితుఁడై యున్న వార్త మదనసింగు విని గాయములు తగిలి ప్రాణములతో యుద్ధభూమిని బడియున్న తనయాప్తులగు రసపుత్రుల కౌషధ మిప్పించి బ్రతికింపఁదలఁచెను. రాజపుత్రులతో యుద్ధభూమిని సంచరించుచుండెను. రహీమానుఖాను ప్రాణభీతిచే ఖడ్గమును వీడి యంతఃపురస్త్రీవలె నొకపల్లకిలో యుద్ధముముగియువఱకుఁ గూర్చుండి తనసైన్యమును శత్రుసైన్యమును యుద్ధభూమిని విడిచినతరువాతఁ బల్లకితలుపులు

తెఱచి బైటకువచ్చి మెల్లఁగా నడచుచుండెను. అతఁడట్లు పోవుచుండ నతని యదృష్టహీనతచే మార్గమున మదనసిం గెదురుపడెను. అతనిఁ జూ డినతోడనే ఖానుసాహేబుగారు మీఁదిపాణములు మీఁదనెపోవ జీవ చ్ఛవమువలె నిలువఁబడి తనకు మరణమతనిచేఁ దప్పదని శూరుని చా వుఁజచ్చుట కిష్టముగలుగ ఖడ్గమును జేతఁబట్టుకొని మదనసింగుపైఁబడ నరిగెను. మదనసింగితని యేటుఁ దప్పించుకొని మ్లేచ్ఛసేనానాయకుఁ డు క్కుదక్కి నేల వాలునట్లొక దెబ్బకొట్టెను. బొటసారులను దోపించిన పాతకమును స్త్రీలను జెఱఁబెట్టిన దోషమును నిరపరాధులపైఁ జకోవ తిఁకాగ్రహముఁ గలిగించికార్యమును వాని కాసమయమున జ్ఞప్తికి రా నతఁడు మనఃక్లేశము నొంది తుదకు మహాత్ముఁడువారిని సర్వేశ్వరుఁ డైన యల్లాను దలఁచుకొని మక్కాపైపు మొగముఁదిప్పి పాణము విడిచెను. తనమిత్రులకు మందుమాకు లిప్పించి తగినవారి నుపచారము నకు నియమించి మదనసింగు పొద్దుఁజూచి రెండుజాములైనదని తెలి సికొని గృహాభిముఖుఁడై యరుగుచుండ నతనివెనుక నొక మనుష్యవి గ్రహము వచ్చి వీపుపైఁ జేయివైచి యాకస్మికముగ నతనిని నాఁపెను. మదనసిం గులుకిపడి తిరిగిచూచి తనయెదుటఁ బదునాఱువత్సరముల పాయముగల యొక బాలకునిఁ జూచి యాశ్చర్యపడి నీ వెవ్వఁడ వని యడిగెను. "నాపేరుకుమారసింగు; నేనురాజపుత్రుఁడను" అని యాతఁ డుత్తరమిచ్చెను. అంతట వారిట్లు మాటాడిరి.

మది—నీ వీరాతిని యెందుండి యిటువచ్చుచున్నావు? నీచరిత్ర మును గొంతచెప్పుము.

కుమా—అయ్యా! నే నీవఱకు చకోవతిఁకొలువున నుంటిని. పాలిగాఁడమున నున్న నారాయణసింగు మాతాత, హేమలత నాచె ల్లెలు; మేము చాలకాలముకిందట వియోగము నొందినాము. మాతం డ్రి నాదిన్నతనమునందె మృతినొందెను.

మద—అహాహా! నీమాట లాశ్చర్యమును గల్గించుచున్నవి. హేమలతకు నన్నయుండుట నేనిప్పుడు విన్నాను. ఆహా! నీమొగ మచ్చ ముగ నామె మొగముపలెనే యున్నది. హేమలత యిప్పు డెందున్నది? ఆమెనుజూచి చాలకాలమైనది. మీతాతయేమయ్యెను.

కుమా—మా హేమలతా? ఆమెయుసీశిబిరముతో వచ్చినది కాని యీయల్లరిలో నెటకో పోయియుండును. ఆమెదొరకుట దుర్లభ మని నాకుఁ దోఁచుచున్నది.

మద—అయ్యో! నా కాసంగతి తెలియదయ్యెను. నేనేమి చేయుదును? నా కామె దొరకుట్లు? దైవము నాయెడ నిర్దయుఁడై యున్నాఁడు.

కుమా—నీ కామెయం దంతప్రేమ యేల? నివామెను వివాహ మాడెదవా యేమి? నీకామెపై ననురాగమున్నట్లు లామెకు నీపై నుండునా?

మద—నీవాలాగున నడుగకొనఁబోకుము. ఆమెకు నాయం దనురాగ మున్నది. ఆమె యెందున్నదో నే నెఱుఁగఁగోరుచున్నాను. దయ చేసి నీవు చెప్పుము. ఆమె నిజముగ నీశిబిరముతో వచ్చినదా? అట్లయిన నామెకోఱకు నెదకుదము. నాతోరమ్ము.

అని మదనసింగాత్రముతో నతఁడు గుమారుసింగు మందహాస ముతో ,,నీవు తొందరపడకుము. తెల్లవారినదాఁక నోపికపట్టుము" అని చెప్పి పాలిగ్రామమున రహీమానుఖాను హేమలతవిషయమున జరిగించి న దౌర్జన్యమును, నారాయణసింగును జెఱసాల కంపుటయు, హేమలత గోసాయిదయవలన కుల్వానగరమున శివప్రసాదుఁ బంట నుండుటయు, మాయోపాయమున నామెను రహీమానుఖాను ఢిల్లీకిఁ దీసికొనిపోయి బలాత్కరింపఁ జూచుటయు జంద్రసేనుని దయవలన బాధావి ముక్తినొంది యామె చక్రవర్తిశిబిరముతో వచ్చుటయు నాదిగాఁ

గల పూర్వవృత్తాంతము నెఱిఁగించెను. రహిమాను చేసినదా
క్షిణ్యమును విని సింగు మిగుల విచారమునొంది "హేమలతపై
జాలియు నమురాగము నెక్కువకాఁగా నామెను జూపుమని కు
మారసింగును వేగిరపెట్టెను. కాని యతఁ డేమియుఁ జెప్పక "ననన్ను
నీ వేవిషయముగను బ్రశ్నలువేసి బాధఁబెట్టకుము. లేఁగానాసంగతిఁ జె
ప్పి మాచెల్లెలిసంగతిఁగూడ బయలుపఱచెదను" అని పలుక మదనసిం
గూరకుండెను. అతని మనసున నాందోళన మధికమయ్యెను. వారి
రువ్వురును గొంతసేపునడచి నగరమును సమీపించునప్పటికి వారికిఁజిరా
నందయోగి కనఁబడెను. యోగినిజూచి కుమారసింగు వినయముతో
నమస్కరించి చేతులు జోడించి నిలువ యోగి వాని నాశీర్వదించి
యానవాలుపట్టి తనబసకు రమ్మని బలవంతము జేసెను. కుమారసిం
గు మదనసింగునెద్ద సెలవ్రుగైకొని యారాత్రి యోగితోనరిగెను. మద
నసింగుమాత్రము కుమారసింగు మాటలయం దర్థమునరయుచు నాతని
ముఖవిలాసమునం దొకయాకర్షణ ముండుటచే ధ్యానమావైపునుంది
యింటి కరిగెను. కుమారసింగారాత్రి చిదానందయోగి మఠమున భు
జియించి సుఖముగా నిద్రించెను. మదనసిం గింటి కరుగునప్పటికి గృ
హిణి రోదనము జేయుచుఁ బ్రతాపసింగు గాయములచే మరణావశిష్టుఁ
డై రాజమందిరమున నుండెననియు, సువర్ణభాయియు నట కరిగెనని
యుఁ జెప్పి యాతని నటకుఁ బొమ్మనెను. ఆమాటలు విని మదనసింగు
దుఃఖభారముచే నమునఁజాలక కన్నీళ్ళు విడుచుచు మెల్లమెల్లగా రాజా
ంతఃపురముఁబ్రవేశించెను. భీమసింగు, మహారాణాలక్ష్మణసింగు, గో
రాసింగు మొదలగువారందఱు మదనసింగున కెదురుగ వచ్చి శత్రుజ
యమున కాతని బహూకరించి పినతండ్రియొద్దకుఁ దోడ్కొనిపోయిరి.
జయసంతోషమును బితృమరణ దుఃఖమును నేక కాలమున సింగుహృ
దయమున జనియింపఁ గొంతసేపు లోపల తలిగి గాయములచే బాధపడుచు

ధైర్యమును విడువని పినతండ్రినిం జూచి దుఃఖమును బట్టఁజాలక యాతనిపైఁ బడి యేడ్వ నారంభించెను. సువర్ణభాయి కుమారుని గాఁగిలించుకొని ''నాయనగారు పోవ్రచున్నారు తండ్రీ'' యని రోదన మారంభించెను. అంతట మదనసింగు పరితాపసింగు మొగముమీఁద మొగముబెట్టుకొని ''కక్కా నేను తల్లిదండ్రుల నెఱుఁగను. నీవే నన్ను గారాముతోఁ దండ్రిలేని లోపము కనఁబడకుండఁ బెంచినావు. అయ్యో! నన్ను విడిచి పోవెదవా? నా కెవరుదిక్కు? నేనింక నెట్లు జీవింతును?'' అని వాపోవఁ దొడగెను. శౌర్యరాశియగు పరితాపసింగు వానిని వారించి ''నాయనా! నీవు రాజపుత్రుండ వగుదువా కావా! మరణ మెన్నఁడయినఁ దప్పదుగద. నేను వీరపురుషోచితమగు మరణము నొందుచున్నాను. దేశస్వాతంత్ర్యమునకుఁ బోరాడి మృతినొందుచున్న నన్ను గూర్చి సంతోషించుటకు మాఱు దుఃఖించెదవేల? నీవు రాజభక్తిఁగలిగి జాగ్రత్తగ నుండుము'' అని యూరార్చి భీమసింగును మహారాణాలక్ష్మణసింగును బిలిచి మదనసింగునుఁజూపి ''అయ్యా! నాకును మాయన్నయగు మాధవసింగునకును నితఁడే కుమారుఁడు. ఈతని మీకుమారునిగ నెంచుకొని లోపము తోఁచియించి రక్షించుకొనుఁడు.'' అని చేతిలోఁ జేయివైచి యప్పగించెను. ఇంతలోఁ బరితాపసింగున కాయాసముగాఁగా నందఱును ''రామ రామ, రామ' యనుచు హరినామస్మరణ మొనర్చిరి. అప్పుడు భగవద్ధ్యానముతోఁ బరితాపసింగు లోకాంతరమున కరిగెను. తరువాతి సమితగౌరవముతో నూరేగించి ప్రతాపునకు భీమసింగు దహనసంస్కారములు చేయించెను. మదనసింగు పితృతండ్రి కుత్తరక్రియలు చేసి పితృఋణమును దీర్చుకొని పితృవియోగమునకు హేమలతావియోగము తోడ్పడఁ జింతిల్లుచుండ సువర్ణభాయి యెఱిఁగి కుమారునిఁజూచి ''నాయనా నీవింక వివాహమాడి యిల్లు నిలువఁబెట్టుకొమ్ము. నీమనోన్మాయకురాలగు హేమలత

యున్నచో నామెను జేకొనుము" అని పలుక నామాట లమృత సేవన మట్లు మదనసింగున కపారసౌఖ్యమును గలిగించెను. కాని హేమలత యెందును గానరానందమున నతఁడు దీర్ఘవిచారమగ్నుఁడయి యూనా మదయమునఁ జిదానందయోగి మఠమున కరిగెను. కుమారసిం గాతో లినాఁడే మఠమునుబాసి చనినట్లు చిదానందయోగి యెఱిఁగింప మదన సింగు హేమలతజాడలు తెలియనందులకు విచారించుచు నింటికి వచ్చు చుండెను. అపుడు రాజవీథిలో నొక పల్లకి యాతనికంటఁబడెను. ఆపల్లకివెంట వచ్చుచున్న యే బదినశ్చరముల ప్రాయముగల యొకతు రక మదనసింగును గురుతుపట్టి "మదనసింగుగారూ! నిలువుండీ" యని పిలువ నతఁడును నిలిచి చూచి యామనుష్యుని నానావాలుపట్టి పే రు స్మరణకు రానందున జ్ఞప్తికిఁ దెచ్చుకొనుచుండెను. అంతటనాతురక సింగుతో "అయ్యా! మీరు నన్ను గుర్తింపఁజాలరు. నాది పాలిగ్రామ ము; నాపే రబ్దుల్ ఖరీము మూలవి. పల్లకిలో నున్నయతఁడు ముసలి నారాయణసింగు. ఇతని మీరాదరింపుడు" అన సంతోషముతోఁ బ ల్లకి నింటికిఁ దోడ్కొనిపోయి నారాయణసింగును సగౌరవముగ నాదరిం చి హేమలతకై యాతఁడు వెదుకుట విని చిత్తూరునం దామె లేదని చెప్పి "మీరు పాలిగ్రామమునుండి యిటకెట్లువచ్చిరో మాకుఁ దెలి యఁజేయుఁడి" యని మదనసిం గడిగెను. రహీమానుఖాను ద్రాక్షణ్య మును దాను జెఱసాలయం దుండుటయు, రహీమానుకు బదులుగ వచ్చి నవాఁడు తన్ను హింసించుటయు, వేటకు బోయినప్పు డొక వ్యాఘ్రము వానిపైఁబడి వధించుటయు గ్రామస్థులు తన్ను విడిపించి హేమలతను వెదకించి యెందును గానకుండుటయుఁ, జెప్పి "ఆమె చిత్తూరునం దు న్న దేమో యని మూలవిని సహాయముగఁ దీసికొని నే నిటకు వచ్చి నాఁడను ఈతని దయవలననే, నే నాపదనుండి బయలఁ బడితిని. ఆ న్న మతిస్థుఁడై ననుఁ నీతఁడు నా కొనర్చిన యుపకారమునకు నే నీతని

ఋణము నెన్నిజన్మముల కయినను దీర్పఁజాలను. మా హేమలత యెంతు
ను లేదని మీ రనుచున్నారుగద. అయ్యో ! నే నేమి చేయుదును ?
ఆమె యిక్కడ నుండునని గంపంతయాసతో వచ్చినాఁడను. ఇంక నే
మృతినొందుట మేలుకాని జీవించుట మేలుగాదు. ఈ మాలవి నన్నున
మ్ముకొని చక్రవర్తి రాజ్యమును బాసి చిత్తూరునఁ గాఁపురముండ నిశ్చ
యించుకొని వచ్చినాఁడు. నే నొకవేళ మృతినొందినను నీ వీమాలవిసా
హేబున కుపకారముఁజేసి యిక్కడ నుండునట్లు చేయుము" అని చెప్ప
నారాయణసింగుపలుకుల విని మదనసిం గబ్దుల్ ఖరీమున కభయ మిచ్చి
హేమలతను వెదకించుచుండెను.

ఇరువదవ ప్రకరణము.

ఆమఱునాఁడు మధ్యాహ్నము దర్బారుపుజరుగునని భీమసింగు ప్రకటించెను. రాజపుత్రులెల్ల నియమితకాలమునకు సభామంటపమున కరిగి యుచితాసనములఁ గూర్చుండిరి. భీమసింగునకు మహారాణాయును పచ్చి కొలువుదీర్చి యుద్ధమునందు ధీరస్వర్గమునకుఁ జన్న శూరశిఖామ ణులనుగూర్చి విచారము తెలిపి శరీరముల క్షాశింపక యుద్ధమొనర్చిన వి క్రమశాలుర కనేకబహుమానములను బిరుదులును నిచ్చి, వారిని మిగు ల గౌరవించిరి. అందు ముఖ్యముగ మదనసింగు సాహసస్థైర్యములకు రాణా మెచ్చుకొని శౌర్యనిధియగు ప్రతాపసింగు సేనానాయకత్వమున కు నాతనినియోగించిరి. రాజపుత్ర సేనానాయకత్వము నందుటకు మ దనసింగు మహానందము నొందినను, నాఁడు చిత్తూరు సభామంటపమున నఁ బినతండ్రి లేకుండుటయు, సభయెల్లఁ జిన్నఁబోవుటయు, నాతని యుద్యోగమును దాను స్వీకరించుటయు నాతనికిఁ గొంతదుఃఖము గల్గిం చెను. ఆయుత్సవము దాదాపుగా ముగియునప్పటికి సలాబుద్దియొండ్ల

వయస్సుగల యొకచామనచాయమనుష్యుఁడుత్తమరసపుత్రులు ధరించు కొను వస్త్రాలంకారములతో సభ కరుగుదెంచి రాణాయెదుట నిలిచెను. అతఁడారీతిగ మున్నెన్నఁడొకొలువునకు రానందున నాతని నెవ్వరు నానవాలుపట్టి తగుగౌరవము నొనర్పకి విస్మయ మొందుచుండ భీమసింగాతని నుచితాసనమునఁ గూర్చుండఁ బనిచెను. మదనసింగు మొదల గువారీతని మొగము మున్ను చూచినట్లున్నదని తమలోఁదాము గుస గుసలాడ నారంభించిరి. అప్పు డానూతనపురుషుఁడు లేచి సభాసదులను దనవృత్తాంతమును విన నవధరింపుఁడని వేఁడుకొని యిట్లు పలికెను. "ఓ రాజపుత్రులారా! నాచరిత్ర మతిదీనమైనది. నే నొక పరువుగల రాజపుత్రవంశమునం దుదయించితిని. నాబాల్యముననే నాతల్లి మృతి నొందుటచే నేను బ్రియాగలో నామేనమామలవద్ద బెరిగితిని. మా కాఁపురము రాజస్థానమునన్న జయపురమైనను నేను ఢిల్లీచక్రవర్తుల పాలనమఁకింద నున్న దేశములోనుండుటచే జలాలుద్దీనుచక్రవర్తివద్దనే నాధిపత్యమును గ్రహించి, యిరునదియేండ్లుదాఁటకముందే నేనాచక్రవర్తి యనుగ్రహమునకుఁ బాత్రుఁడనై గొప్పవాఁడనైతిని. జయపురమునందు నాతండ్రి నాతల్లి పోయినతరువాత మరల వివాహమాడి ద్వితీయభార్యయు బిడ్డలును మృతినొందుటచే వైరాగ్యముఁ గలవాఁడై ప్రయాగకువచ్చి మామేనమామల ప్రోత్సాహముచేఁ జక్రవర్తివద్ద సైన్యాధిపత్యమునుసంపాదించెను. అలాయుద్దీను దక్షిణదేశమునుండి వచ్చి జలాలుద్దీనును జంపించి తానె చక్రవర్తికాఁదలంచి యాకార్యమున్న ద్రోడ్పడుమని నన్నును నాతండ్రిని నమగ మేము నిరాకరించితిమి. అందు చే మాపై నాగ్రహముగల్గి మాతండ్రికన్నులను దనచేతికత్తితోఁ బొడిచివై చి నన్ను వధించుటకు యత్నింపఁగా నే నామహోపదవ దప్పించుకొని పాఱిపోతిని. నాభార్యయు సంతకముందే రెండుసంవత్సరములక్రిందఁ బరలోకగతురాలయినందున నప్పటికి నేడెనిమిదేండ్లవయసుగల నాచిన్న

కుమారికను శిబిరమున విడిచి నే దేశాంతరములకు మాఱువేషముతో నరుగఁబూనితిని. తురకలవలన నా కింతదోహము జరుగుటచే నెట్లయిన నల్లాయుద్దీనుపై హిందూరాజులఁ బ్రేరేపించి దండెత్తించి కసిదీర్చుకొనఁదలఁచి నేను దక్షిణ హిందూదేశమునకుఁ బోయి మహారాష్ట్రరాజు రామదేవుని మిత్రోఁ గలియున ట్లొడఁబఱచి వారినద్దనుండి మీకుత్తరములనుగూడఁ దెచ్చితినికాని మధురానగరమున నే నొక పాడుదేవాలయమున యోగివేషముతో నుండ రహీమానుఖాను సేవకులు నన్ను యమునానదిలోఁ బడఁద్రోసి యాకాగితముల నపహరించిరి. ఈత వచ్చినవాఁడ నగుటచే దైవానుగ్రహమున నే నాజలగండమునుండి బైటఁబడి, గోసాయివేషముతోఁ బాలిగ్రామమున కరిగి యచ్చట నాతండ్రియగు నారాయణసింగును నాముద్దుకూఁతురగు హేమలత యు బ్రతికియుండుటకు సంతసించి, రహీమానుఖాను హేమలతను జెఱఁబెట్ట నుంకించుచుండ నామెను రక్షించి కులాల్వానగరమునకుఁ దోడ్కొనిపోయి నాస్నేహితుఁడగు శివప్రసాదునింట నుంచితిని. తరువాత రాజస్థానమునకుఁ జక్రవర్తి దండెత్తు ననువార్త విని ఢిల్లీనగరమున జరుగుచర్యలను గ్రహించి రాజపుత్రులకెఱిఁగింపఁగోరి, కులంద రు ఫకీరుగా రహీమానుఖానువద్దనుండి రహస్యములుబైటఁదీసితిని. అంతటనుండియు నేనీనగరమునఁ జిదానందయోగివేషముతో నుండి రాజపుత్రులసేమమునకు నాతపస్సునెల్ల ధారపోసితిని. ఆరాత్రి మహారాణా లక్ష్మణసింగుగారిని మదనసింగు సాహాయ్యమువలన రక్షించి, వసంతభట్టును జ్ఞానానందస్వాములవారివేషమువేసికొని యుత్తరములఁ దెచ్చిన పాంసురంగనాథునిఁ బట్టుకొని వసంతభట్టును జంపించి పాంసురంగనాథుని మీ కప్పగించితిని. నే ననేకసేవకుల నుంచుకొని, వారిని నానాభాగముల కంపి వసంతభట్టాదుల రహస్యముల నెఱిఁగి నేఁడు తురకలనోడించి సఫలమనోరథుఁడనైతిని. నావేరు జనార్దనసింగు. హేమ

లత నాకూఁతురు; అంధుఁడగు నారాయణసింగు నాతండ్రి. హేమలత నావద్దకు వచ్చినదికాని నాతండ్రి జాడలు దెలియలేదు. ఎఱిఁగినవా రున్నయెడల నా కాతనిజాడ నెఱిఁగించి నన్ను ధన్యునిజేయుఁడు. నాకొ మార్తెను మదనసింగునకిచ్చి వివాహము చేసెదను." ఇట్లు జనార్దన సింగు తనపూర్వవృత్తాంతమును సభ్యులకుఁ దెలియఁజేయ వా రాశ్చర్య పడి యందఱు నాతనివంక దృష్టినిలిపి చూచుచుండ హేమలత చిత్తూరునగరమున నున్న దనియు నామెను దన కిచ్చి వివాహము చేయుట నిశ్చయ మనియు జనార్దనసింగు పలుకుటచే, మొదట మదనసింగు మిగుల నుప్పొంగుచు, నారాయణసింగు తనగృహమున నున్నట్లాతని తోఁ జెప్పి తెసతోఁ రమ్మని పిలిచెను. పాలిగారిమునసనుండి రాజస్థావ మున కాయంధుఁడు వచ్చుట కాశ్చర్యము నొంది జనార్దనసింగు చిరకాలముకిందటఁ జూచిన తనతండ్రిని దర్శింపఁగోరి రాణావద్దను సభ్యులవద్దను సెలవు గైకొని తనమఠమునకుఁ జని యొకపల్లకిలో హేమలతను గూర్చుండఁబెట్టి వెంటఁ బెట్టుకొని మదనసింగుతో నరిగెను. కాలమునుండి పరస్పరవియోగముగల యీ బంధువుల విచిత్రసమ్మేళనమును నేత్రోత్సవముగఁ జూడఁగోరి, భీమసింగును సభ్యులును మహారాణాతో బయలుదేఱి మదనసింగు గృహమునకుఁ జనిరి. మదనసింగు తనయదృష్టవశమునఁ దనగృహమునలంకరించిన మహారాణా పరిభృతులను యథాశక్తిని గౌరవించి యర్హాసనముల నిడ వారందఱుఁ గూర్చుండిరి. మనుమరాలు గనఁబడనందులకు దుఃఖించుచున్న నారాయణసింగు వద్దకుఁజని, మదనసింగు "తాతా! మీ హేమలత వచ్చినదిసుమీ" యనివలికెను. తోడనే నారాయణసింగదరిపడి "నాయనా! ఏదీ మా హేమలత? ఏదీ! నాయనా! నిజమేనా, చెప్పు చెప్పు" మని వేగిరపడుచుండ నంతలో హేమలత మేఘముల చాటు మెఱుపువలె వచ్చి 'దాదా! దాదా!' అని పిలుచుచు నానందాతిశయమున నన్నపురుషులుండి

రనుమాట మఱచి, యానందబాష్పములతో ముసలివాని యొడిలోఁ గూర్చుండి యాతనికంఠమును గట్టిగఁ గౌగిలించుకొని విలపింపసాగెను. నారాయణసింగు మనుమరాలిపైఁ జేయివైచి కనులనుండి బాష్పము లామెశిరముపైఁబడ ''అమ్మా నాటికి నిన్ను నేఁడు చూచితిని. నిన్నుజూచి యానందించుటకు సీతండ్రి లేఁడుగదా తల్లీ" యని పరిపరిభంగులఁ దనసంతాపసంతోషములను మాటలచేతను చేష్టలుచేతను దెలుపుచుండెను. అప్పుడు మదనసింగు వృద్ధునితో ''తాతా! నాకుమారుఁడు వచ్చినాఁడు చూచెదవా?" యనిపలుక నారాయణసింగు తనపుత్రుఁడానుటకు యలాయుద్దీను చిక్కినతిఁ చేఁ జంపబడినట్లు దృఢమగు నమ్మకము గలవాఁడగుటచే నామాట నమ్మక ''నాయనా! మీరు నన్నేల పరిహసించెదరు? నాకొడు కెక్కడి? నా కగపడుటయెక్కడ, జలాలుద్దీను చచ్చుటకుముం దాచాతిని నాకును నాకుమారునకును ఋణముతీఱినది. అటువంటి పుత్రోత్పత్తము నానంటి పాపకర్మున కేల దక్కు నోయనా జనార్దననసింగూ! ఇఁక నాకగపడవుగదు" అని విలపించుచున్న నారాయణసింగు మాటల కడ్డమునచ్చి జనార్దనసింగు ''దాదా! నామాటల నానవాలు పట్టుచూలవా? నేను జనార్దనసింగును. ఆరాత్రి నే నల్లాయుద్దీనుచేతఁ బడకుండ డై వానుగ్రహమునఁ బ్రతికి శిబిరమును విడిచియింతకాలమును మారువేషములతో బహుదేశములఁ దిరిగి సమస్తయాత్రిలు సేవించి తుదకుఁ బొలిగ్రామమునకు వచ్చి మీరు బ్రతికియుండుట నెఱిఁగి మనశ్శాంతిఁ గలిగియుండి నేఁడు గలిసికొన్నాను." అని జనార్దనసింగు తనపూర్వాశ్రమవృత్తాంతమును నెఱిఁగింప నారాయణసింగు వానికంఠస్వరమునుబట్టి తనకుమారుఁడని తెలిసికొని యక్కునఁ జేర్చి, యనిర్వాచ్యానందము నొంది ''నాయనా! చక్కిరితిఁ నాకన్నులను బొడిచివేయకముందు నిన్నుఁ గన్నులారఁ జూచినాఁడను నేఁడు నిన్నుఁ జూచి సంతోషింప నాకుఁ గనులులేవు. అయినను నీవును హేమలతయు

నాకు సౌఖ్యమన్నులయి యున్నారు. మీరు బొరకుకై నాకు గను లు లభించుట" అనిపలికి సంతోషముచ వెళ్ళినాని తె నుండెను. జనా ర్ద నసింగు హేమలతను తిరిపరిసారము గృహమునకు గొనిపోవునాఁడు గాని, యీ రెండు దినములలోఁ బరలోకమున్న పుడుగాని, తా నామెకుఁ గంటికిరుగుటఁ జెప్పరాదనుచఁ దనకు జ్వరము తగిలినప్పుడు రక్తలేఖగట్టి న గోనాయిమె తరతండ్రియని హేమలత పరిచయపర్యాయమున విని విస్మయమొందెను. తా నామెను విడిచిపోవునాఁటికి నెనిమిదిసంవత్సర ములు కాలికగడుచుఁ జేసి సంపూర్ణయౌవనయయి యుండుటచే జనా ర్ద నసింగు చాలకాలమున కనుఁడిన కూఁగురు ముద్దుపెట్టుకొని యొడి లోఁ గూర్చుండఁబెట్టుకొనెను తరువాత సువర్ణభాయి హేమలతను జూడఁగోరినఁగాని జనార్ద నసింగు నామెను లోనికంపెను. సువర్ణయు హేమలత సౌందర్యాదులను, మొగమున దనపుత్రికళను, సత్కులజాత చిహ్నములను, వినయసంపత్తిని గాంచి యిమామె యెట్లయినఁ దనకుమా రున కిల్లాలయినఁ జాలునని కోరుచుండెను. అప్పుడు మదనసింగు జనా ర్ద నసింగునుఁజూచి "అన్నగారా! హేమలతకు సంబంధాలుగాఁ జైనకుమా రుని గెలుచుటనున్నదనిఁ అతఁడు వాదించుచున్నాఁడు మీరుకూడ నచ్చెఁగద" అని యనుఁగ "నాయనా! అటులనైనఁగే యీ హేమలత యయ్యెను. యుద్ధమునందు జరిగినకలకలములలో హేమలత దుష్టులపాలఁబడకుండ పు రుషవేషమునుధరించికొని యాఁకేరుఁ బెట్టుకొన్నది.' అని జనార్ద నసిం గు స్తరము చెప్పెను. హేమలతయొక్క సమయోచితబుద్ధికిని యుక్తికిని మదనసిం గాశ్చర్యపడుచుండ నపుడు భీమసింగు లక్ష్మణసింగులయె దుట, జనార్ద నసింగు హేమలతను మదనసింగున కిచ్చి వివాహము చేయునని చెప్పి, తనతండ్రికిని నావివాహమిష్టమగుటచే దద్విషయప్ర యత్నముల నెనర్పుఁడని భీమసింగుకోడను దక్కినరనపుత్రులతోడను జెప్పెను. పరితాపసింగు మృతినొందుటచే బెద్దలెవ్వరునులేరని మదన

సంగుపక్షమున భీమసింగు సర్వప్రయత్నములను జేయించి సందిర్లువే
యించెను. నారాయణసింగును జనార్దనసింగును హేమలత వివాహ
మగువరకును దమమందిరమునకు రండని భీమసింగు పిలుచుకొని
పోయెను. సంపూర్ణశరత్కాల చంద్రమండలము సహసింహ హే
మలతముఖము నవలోకించి ముద్దుపెట్టుకొని మెఱుపుతీగబోలు నా
మెదేహమును బిగ్గఁ గౌగిలించు కొనుమిన మెన్నఁడు వచ్చునాయని
పుదనసింగు నిమిషమొక గడియవలె గడపుచుండెను. శూన్యాంధ మ
నస్కులనివలె నల్లపట్టుపుచ్చులబోలు మీసములతోడను నిశోత్పలము
లవంటి నేత్రములతోడను సంపూర్ణచంద్రబింబమువంటి ముఖముతోడను
దనహృదయమును బాయకున్న మదనసింగును దలంచుకొని హేమలత
యు వానిఁగలిసికొను సుదినమెపుడుచూచుచుండెను. అంతట నొక సు
దినమున సుముహూర్త మేర్పఱచి జనార్దనసింగు హేమలతామదనసిం
గులకు సకలరాజపుత్రముఖ్యులనన్నిని మహావిభవముతో భేమ్యసం
గాది మంగళధ్వనులతో వినాహముగావించెను. పద్మసీదేవి హేమలత
యొక్క వినయాదిసుగుణములకు మెచ్చినదో, పుత్రసమానుఁడైన మద
నసింగుపైఁ గల ప్రేమనెంచియో, యామెకు సమస్తాభరణములను బెట్టి
తనయింటఁ బెండ్లికుమార్తెనుజేసెను. చూచినవారిదీవు నదియనుకూల
దాంపత్యమని పొగడ హేమలత మదనసింగును వివాహమాడెను, వి
వాహమహోత్సవ మైదునాళ్లును మహోత్సాహముతో నడచెను. అతఁ
డేకపత్నీవ్రతస్థుఁడై విద్యావంతురాలయిన యామెసాంగత్యముచే నపా
ర సౌఖ్యము నొందుచు నారాయణసింగుతోడను మామగారితోడను
సుఖముగాఁ గాలక్షేపము చేయుచుండెను. వివాహమైన నెలదినముల
కబ్దుల్ ఖరీము మాలవిని మదనసింగు భీమసింగునకుఁ జూపి యాతఁడు
మ్లేచ్ఛరాజ్యమునుబాసి చిత్తూరురాజ్యమున నుండుటకనుజ్ఞ వేఁడుచుం
డుటఁ దెలియఁజేయ భీమసింగందులకు సంతోషించి యాతనికినెలకుఁ

బదునై నువరాలవేతనము గల యుద్యోగమునిచ్చి యాతనికిష్టుంబమును గూడ రప్పించెను. ఆనాఁటనుండియు మాలవి చిత్తూరువాస్తవ్యుఁడై మహారాణాకొలువులో నుండెను.

తరువాత హేమలత సుఖముఁగనున్న వార్తను శివప్రసాదునకుఁ జందశేనునకును దెలియఁజేయుటకు మదనసింగు వారికడకు మనుష్యుల సంపెను. తనకుఁ గలుసహాయమొసర్చిన చందావతి కృతజ్ఞతవాసి యామనుష్యులచేతికిచ్చెను. హేమలతామదనసింగుల యనురాగఫలమై, వివాహమైన రెండుసంవత్సరములనాఁటికి వారికొక కుమారుఁడుదయించెను. అతనికి మదనసింగు మాధవసింగని తనతండ్రిపేరుపెట్టెను. తరువాత వారికనేకులు కుమారులు కుమార్తెలు జనించిరి. మదనసింగు రాజభక్తియుక్తుఁడై తనతండ్రికంటెను బెనతండ్రికంటెను బరాక్రమమునఁ బేరుగాంచి శత్రువులకుఁ బిక్కలో బల్లెమై రాణాకు గుండెకాయయై పుత్రపౌత్రాభివృద్ధిగలిగి వర్ధిల్లుచుండెను.



*

అహల్యాబాయి

అహల్యాబాయి.

మొదటి ప్రకరణము.

మహారాష్ట్రదేశమునకుఁ గస్తూరితిలకమునలె నలరు శ్రీ పుణ్య నగరము భయంకరశాసనుండగు శ్రీ పీష్వామాధవరాయని పాలన మునం దుండుటచేఁ జోరకిరాతభీతిలేక తన్నగరవాసులందఱు హాయిగా గుండియలపైఁ జేతులునై చుకొని నిద్రించుచుండిరి.

ఆహాహా! రాత్రి సకలజంతుసంతతికి నపారనిద్రాసుఖము నొసంగు మహోపకారియయ్యు, మదనవేదితులకును, విచారవినమ్రులకును, పాపకర్మఠులకును, గంటికిఁ గూర్కి రానీయక నాలుగుజాములకాలమును నపకారియై యుండునుగదా! అయినను స్వారహస్యములను దనకడుపున నిడుకొని కన్నతల్లివలెఁ గాపాడునట్టిది రాత్రియే గనుక దురాచారులకుంగాక మానవులకఁగూడ నది యుపకారియగు. ఆనాఁటిరాత్రి నగరమంతయుఁ గాలపురుషుఁడు వేసిన సమ్మోహనాస్త్రము చేత బద్ధమై పరవశత్వంబు నొందెనేమో యను నట్లు ప్రాణంబులఁ బరమేశ్వరునకును నర్థంబుల రాజసేవకులకును సంరక్షణార్థ మొప్పగించి నిద్రించుచుండెను. వేయిగన్నులతో సర్వేశ్వరుండు రక్షింపఁ దమపనియేమున్నదనియో, నియమితకార్యంబుల మఱచియో, యవిలంఘనీయ మగు నిద్రాదేవి కెదురాడనేరకయో, రాజభటులుఁగూడ నెక్కడివా రక్కడ నిద్రించుచుండిరి. తమపనియుం దత్యంతశ్రద్ధాళువులు కొందఱువీరులు గస్తీదిరుగుచు నవమనవమ సిద్రివచ్చునపుడు స్తంభమునకో గోడకో చేరఁబడి కునికిపాట్లుపడుచు నట్టిటుఁ బనిచేయుచుం

డిరి. నగరమునందలి దీపములన్నియు నొకటితరువాతనొకటి క్రమము
న నారిపోయెను. ఆరాత్రి యొకబాలిక దీపములు పెట్టినదిమొదలు
పలుమాఱు తమపెరటితలుపుఁ దెఱచుచు మూయుచు మాటిమాటికిఁ
దనముద్దుమొగమ్ము బాటసారుల కగపడునట్లు తొంగితొంగి చూచు
చుండెను. జాములరాత్రియైనతరువాత నొకమాఱట్లుచూచి వీధిలోనికి
రావలెనని గుమ్మములోనఁగూడి నిద్దఱుబాటసారు లాదారినేగుచుండిరి.
అందుచే నామె చెంగున లోనికింజని తలుపుమూసెను. మఱి రెండుసా
రులట్లు గృహము వెడలిపోవఁ బ్రియమ్మిగుచుండ నొకమాఱు తల్లి
మేల్కాని యీమెస్థితినిగూర్చి పరీక్షించి రమ్మనెను బంధుగానఁజేసెను.
రెండవమాఱు తెరచిన్నతమ్ముఁడు నిద్రలో దుస్స్వప్నముం గను యే
డ్చుటచే నాతని నూరడింపవలసి వచ్చెను: రెండుజాములరాత్రి యైన
వెనుక ద్వారము వెడలి యీసుందరి వచ్చినప్పటికిఁ దన కెదురుగ నరఁ
గుపై నిద్రించు రాజభటుఁడు ''పోకుపోకు జాగ్రత్త'' యని పలువురిం
చెను. రహస్యకృత్యములఁ జేయువారు పరిపంచమునందలి యన్నియం
శములు దమవిషయమే యనుకొందురుగాన సీమె యీమాటలకు వె
ఱచి యిలు వెడల సాహసింపకయ్యెను. ఇంతకిఁ కన్య చేయియంతయు
నిమురలేకయే నిష్కాలంకముగ శ్రమపడి యింకఁ దనకుఁ దగుసమయ
ము లభింపదనుకొనుచుండ జాములోడి 'కుక్కరో' యనికూసి యీమెకు
మఱింత విచారమును గలిగించెను. అయినను నామె తన ప్రయత్నము
ను మాఁనక కడపటిసారి తలుపు దెరచిచూడ వీధి నిర్మానుష్యమై యుం
డెను. ఇంట నందఱుఁ దల్లడిల్లుచు నీమున వీచు మందమారుతములు
తమ్ము సోకుటచే గాఢనిద్రిం దేలుచుండిరి. అది తగిన యదనని మది
నెఱిఁగి యీసుందరి మార్గ మెఱుఁగుటఁ దన రెండుకన్నులందక్క తక్కి
న శరీరాంగము ల న్నెల్లఁ గప్ప మేలిముసుంగు ధరించుకొని గృహావరణ
ము వాటి యీవలఁబడి తనకోరిక కేగ్గొదాటుచుండినట్లె తనగమనం

బును నతివేగమై యుండుటట్లు నడిచి తాను నిర్ణయించుకొనిన స్థాన మునకుం జనుచుండెను. అపుడు చీఁకటి పూర్ణముగఁగ్రమ్మి గగనాకాశమ ను పాలవెల్లిని విలాసార్థము గట్టిన పాదనఖబుడ్డివలె, దోఁచిన వేగముఁ జుక్క మిరుకుమిరుకు మని వెలుతురు నిచ్చుటచేతను భూతభవ్య మగు మేలిముసుఁగు తనయొంట నుండుటచేతను నామె కితరులు, నితరుల కామెయు నగపడకుండిరి. ఇట్లు కొంతదూర మాయింతి నడచినపిదప నెవ్వరో మనుష్యు లాతోఁవను వచ్చుచుండుటచేఁ గొంతతడ వొక యసుఁగుపైఁగూరుచుండి మరలఁ దన ప్రయాణముసాగింపఁ గొంతనడచి నాలుగుసంధుల మొగసగ్గఱి తన గమ్యస్థానమునకు దారియెఱుఁగక ని లుచుండెను. అపుడు తనముం దిరువదిదైదు సంవత్సరముల యీడుగల మనుష్యుఁడునడచి పోవుటఁ జూచి యెంటరిగ దీర్ఘాలోచన మొనర్చుచు శీఘ్రమున వెల్లపాగయు, వెల్లదేహమునఁ దెల్లయంగరకాయు ధరించి మెల్లగాఁబోవు కొక లేఁబ్రాయపువానిఁ గనుఁగొని చకచక వాని వైపునకు నడచి చల్లగ వానినీపునఁ జేయివేసెను. అదివఱకు నిశ్శ్వాస ప్రశ్వాసము వీథినిఁ బోవు నీపురుషుఁ డీచల్లని హస్తస్పర్శనుచే నులికిపడి తిరిగిచూచి యెదుట మబ్బుమఱుంగున మసలు మెఱుంగుతెఱఁగున ము సుంగుమఱుఁగున మెలంగు నంగనంజూచి యాశ్చర్యపడి యామెతోఁ మెల్లగ, "నీ వెవ్వరిదానవు! నాతోఁ నేమిపనియున్నది?" అని యడిగెను. ఆమెయు మృదూక్తులతోఁ, "నాపే రెందుకుఁ? భవానీదేవి యాలయమున కు దారినీ వెఱిఁగినచోఁ జెప్పుము, నేనటకుఁ బోవలయు" నని ప్రత్యుత్తర మొసంగ నాతఁడు, "నీ యెదుట నాచెట్లచాటున నొక మేడయున్నది. ఆమేడ కావలిదే భవానీదేవాలయము" అని చెప్పి, యట్టిసమయం బునఁ జీఁకటియని శంకింపక, దురాచారులకు మెఱవక, కావలివాండ్రి కు జంకక యతిసాహసముతోఁ నొంటరిగఁ బయనము చేయుచున్న యామె తెగువకు మెచ్చుకొనుచు నామెపైఁ గన్నులు నిగిడ్చి నిలువఁ

బడెను. అమాటలు వినఁబడినతోడనే యన్నెలంత యూదేవిశిరమువంక కరుగుచుండెను. అసుందరి యాలయమునం దెన్నరినిమిత్త మేపనికయి చనుచున్నదో తెలియఁగోరి మనతెరువరి యామె వెనువెంటఁ దగిలి యామెచేఁ గనుగొనఁబడకుండ నతుచుచుండెను. ఆమె యాలయమును జేరి మూసియున్న కవాటములు గుభాలునఁదోసి లోనికిఁ జని దేవియున్న గుడితలుపులయొద్దకుం బోయి నిలిచెను. గర్భగుడితలుపులు మూయఁబడినందున నామె ముహూర్తమాత్రమును యోజించి గుడియెదుట నేలసాష్టాంగనమస్కార మొనర్చి తనమొగ మాగుడిగడపపై మోపి కొంచెముసేపు వెక్కివెక్కి యేడువసాగెను. ఈనడుమ వెంటవచ్చిన యబ్బాలుఁడు బాలికస్థితికిఁ దొంటికంటె నక్కజపడుచు తెప్పవాల్పక యామెను జూచుచు నొకమూల నామెచే లక్షీతుంబుగానట్లు గూచుండెను. ఊరడించువారు లేనఁదున దుఃఖము వెంటనే యుపశమిల్లెను. బాలిక తేలికయగు హృదయముతో నచ్చటినుండి యిట్లనెను. ''అమ్మా భవానీ! జగన్మాతా! తండ్రిలేనిబిడ్డను నన్నిటుచేయుట నీకు ధర్మమూ? ఇపుడు నామనస్సున కిష్టములేని యీకార్యముఁ జేయుటకంటె నన్నుఁ జంపివేయరాదా? ఈకార్యమునుండి తొలంగుమని మాయమ్మకునేల తోఁచునట్లుచేయవు? తల్లీ!నామనోరథము నెరవేఱదేని నాకు విషమే గతి. అమాట నీకే దక్కఁగలదు. నాసాహసము నీ వెఱుఁగనిది కాదుగదా!" యని పరిపరివిధముల నమ్మహాదేవిని బ్రార్థించి తెల్లవాఱుచుండుటచేఁ దన్నివ్వరైనఁ గన్గొందురేమో యని మరల గృహమునకుఁ దనవారు మేల్కనకమున్నరుగఁదలఁచి లేచెను. లేచుచుండఁగా, ''నీమనోరథము నెరవేఱును భయపడకుము" అని యొక యమానుషవచన మామె చెవులకు వినవచ్చినట్లయ్యెను. అందుచే సఫలీకృతమనోరథ నయ్యెదనని యామె సంపూర్ణోత్సాహము గలిగి గుడివెడలి పదిబారలు వచ్చునప్పటికి నానల నాలయమున నక్కిన యక్కుమారుఁడు సుందరిం గలిసికొని

వచ్చుట కారంభించెను. తనరహస్యముల నాతఁ డాలకించెనేమో యని యామె దిగులుగొని యాతని నసూయతోఁ జూచుచుండ నానయసు కాఁడు పరవశుఁడై యామెహస్తము బట్టుకొని, "సౌందర్యమంతయు సంపూర్ణముగ నీసొమ్మయినది. ఇఁక నేమివరములకై దేవినిఁ బ్రార్థించుచున్నావు, నావంటివానిపై దయయుంచు" మని యామెచేయి ముద్దుఁబెట్టుకొన యత్నించుచుండ నామె సహజముగ బలముఁ గలదగుటచే స్త్రీసామాన్యమగు నధైర్యమునువిడిచి చేయివిడలించుకొని కనులెఱ్ఱఁజేసి కోపముతో నాతనిఁ గసరఁబోయెను. కాని యాతఁ డామెను మరలఁ బట్టుకొని, "నాతోరా, నీవెక్కడి కరుగఁగలవు. రా!" అని లాగదొడఁగెను. పడుచుఁ గన్నియ యగు తాను నిశాసమయమున నెంటరిగా నచ్చినందుకు విచారించి, విచారించినఁ గార్యములేదని యురక్షిత రక్షణీయమగు నాభవానీమాతం దలంచి హా! జగన్మాతా! యని గద్గదస్వరముతో నఱచెను. ఆయఱపు గుఱియయగుపై నిదిరించుచు నప్పుడె మెలఁకువ గాంచిన యొకసన్యాసి విని "దురాత్మా! యెనఁడవురా నీవు" అని దగ్గఱకు వచ్చెను. వెంటనే యద్దురాత్ముఁడు పెక్కబలముఁ జూపి యదృశ్యుఁడయ్యెను. సన్యాసి యామెనూరార్చి యిట్లనఁటరిగా రాఁగూడదని చెప్పి యింటిదనుక సాయముఁ జనియెను. ఆమె గుట్టుచేరి తనవారెఱుఁగకుండ మెల్లన మంచముపైఁ బవ్వళించెను.

రెండవ ప్రకరణము.

హిందూస్థానరాజ్యమునకు రాజధానీయగు నిందూస్థానగరము నకు నేఁగోసులదూరము, యమునాతీరమున యమునపట్టణము కలదు. నిత్యకళ్యాణప్రదమగు పచ్చనియడవినడుమ నాపురి ముంగిటచే నుద్యానవనమందలి మేడలాగు ముద్దులు మూటగట్టుచు నుండుటయేగాక ఇళ్ళ

ధగ్గిస్తులకు నిరామయత నొసంగు నారోగ్యస్థానమై యలరుచుండును. దానికి మూఁడుకోసులదూరమున వింధ్యపర్వతసంబంధము లగుకొండ లచే నావరింపఁబడి యొకమూఁలెము కోటనడుమనున్న పల్లెవలె సురక్షిత మై యుండెను. ఆపల్లె కులవృత్తివలన జీవించు గొల్లలకు నివాసస్థానమై వారికిఁ గామితసౌఖ్యప్రదాయిని యయి యుండెను. ఆగొల్లలచే భగ వదవతారమని పూజింపఁబడుచు మాహూనగరవాసులచే నాగతానాగత వేదియగు మహర్షి యని యెన్నఁబడు నొకవృద్ధుఁడుండెను. ముసుత లుపడిన మొగమును, నాకులన్నియుఁబండి రాలినవెనుక మోడగు చెట్టు వలె నున్ననయి వెండ్రికలులేకయున్న శిరస్సును నాతఁడు కాలము దీ ఱినవాఁడని వేనోళ్ళఁజాటుచున్న ను నాతని యద్భుతదార్ఢ్యమును దంత పటిమయుఁ జెవుడురామియుఁ గపనవేగమును నతఁ డంత యీమనుగల వాఁడా యని సందియము గొలుపును. కొంచెము రేచీకటి తప్ప నేత్ర రోగముగూడ, పగటివేళల, నెద్దియులేదు. కనులయెదుట బంధుగణ మెల్ల నశించుటయుఁ దనకుఁ జిరాయువు కలుగుటయుఁ జూచి యావృద్ధుఁడు తన ముప్పెట్లుగడచినని చింతించుటప్పడప్పడుకలదుగాని మూఢభక్తగల గొల్లలు మహానుభావుఁడని వాని కళ్ళలోపచారములు చేయుచుందురు. దిక్కులేనివారికి దేవుఁ డేదిక్కనైనఁ జూపునుగదా! గొల్ల లంబఱు మహర్షులు వసియింపఁదగు పర్ణశాలవలె నొక కుటీరమును నిర్మించి యం దాతని నుంచిరి! శతవత్సరపూర్ణుఁడయినను మనోబలము చెడని వాఁడగుటచే రాజకార్యములయందుఁగూడ నతనియాలోచనమమోఘ ము. పూర్వకాలపుసంగతుల నెఱుఁగఁగోరినవారును, కొత్తపనులఁ ద లపెట్టి యవి నెరవేఱునో లేదో యనుసందేహము గలవారును నీవృద్ధు నడిగి వానియిచ్చాప్రకారము వర్తింతురు. ఒకనాఁడు సాయంకాల మున గడియరాత్రియైనతరువాత నొకపడుచువాఁడు సత్యఋషియని ప్రసిద్ధికెక్కిన వృద్ధునియొద్దకుఁ బాదచారియై వచ్చుచుండెను. వంపులు

తిరిగి తుమ్మెదరెక్కలతో నెక్కసక్కెముసేయు. మీసములసొరును వెడదనుమరు సోయగమును, చెవులస్పృశించు కొనలుగల కనులతీరును చక్కనివారిలోఁ జక్కనిపాఁడని యతనికి బిరుదునామము గలుగుటకుఁ గారణములయ్యెను. యౌవన మంగసౌష్టవమును బరిపూర్ణముసేయ విద్య గుణసౌష్టవమును బూర్ణముజేసెను. చిన్ననాఁటనుండియు సాముకసరతులు చేయుటచే దండలు తిరిగినభుజములును, విశాలవక్షమును, మూర్తిని సోత్సాహోత్సాహములుగఁ జేసినట్లులె విద్యవలనఁగలిగిన శాంతము, సువర్తనముఁ గీర్తిని సుజనస్తోత్రపాత్రముఁగజేసెను. బలమునకుఁ గార్యములయందలి చలము వానికివన్నెఁజెచ్చెను. చుట్టుపరీగల యెఱ్ఱతల పాగయు, పచ్చపట్టంగరకాయు, తెల్లని మఖపుదోవతియు, వల్లెవాటుగనిడ్డ యుత్తరీయమును వానియలంకారమును సమాప్తముచేసెను. ఆవన్నెకాఁడు సత్యబుషికుటీరమును బ్రాపించి తలుపుఁదోసి పరిత్యుత్సాహము రానందున నచట నిలువఁబడియుండెను. వృద్ధుఁడు లోన నెనరితోడనో గుసగుసలాడుచున్నట్లు శబ్దము వినవచ్చెను. ఆమాటలు వినఁబడకమున్నే శ్యామసుందరదత్తు మఱల తలుపుఁ దోయుటచే బుషి తననిమిత్తమెనుకో వచ్చినారని లోపలనున్న మనుష్యుని వెలుపలిపొమ్మని యానతిచ్చి తలుపుఁదీసెను. అంతట వృద్ధుఁడు శ్యామసుందరుని రమ్మని పిలువ నాతఁడు కుటీరముఁ బ్రవేశించుచున్న యతిదీర్ఘకాయుని, మహాసత్వుని దేవతాసదృశమూర్తిని వెంటనే లోనికింజనఁడయ్యెను. ఆపురుషుఁ డెవ్వండయియుండునని యోఁచించి శ్యామసుందరుఁడు లోనికింజని లెక్కకుమించినచిరుగుళ్లతో నేలవేయఁబడియున్న పాత్రకంబళముపై వృద్ధుఁ డొసంగిన యాతిథ్యమునకు సంతసించి కూర్చుండినతరువాత వారొకరితో నొకరిట్లుమాట్లాడిరి.

బుషి—నాయనా నీ వెవ్వరిచే నంపఁబడి నానిమిత్తము వచ్చినావు? నీ పేరు శ్యామసుందరదత్తు కాదా?

శ్యామ—ఔను. రాఘోబాకాంతరావుగారు మీదర్శనముచేసి యీ యన మొన్న మనవిచేసిన యంశమును గూర్చి మీరాలోచించిరేమో యని తెలిసికొనిరమ్మనిరి.

ఖుషీ—(తలయూచి) ఆ, నే నావిషయమై యోచించినాను. తుద నెగ్గుట కష్టసాధ్యము.

శ్యామ—కష్టముకాకునేమి? వారిధనము దినుచు మేము వారి పక్షమునఁ గష్టపడుచుము. శ్రీమకేమిము సంశయింపము.

ఖుషీ—మీరెంతకృతజ్ఞతతోఁ బనిచేసినను నామె స్త్రీకదా, పురుషులపైఁగల వహాయించి తుదనెగ్గుట యసాధ్యము. నే నిట్లు లెన్ని చూచినాను? ఆమె జస్వంతరావు చెప్పినట్లు వినుట మంచిది.

అని, యూతఁడు తనయభిప్రాయ మెఱిఁగింప దత్తుఁకు ముఖవి కాసము రవ్వింతమంద మగుటఁ గనిపెట్టి ఖుషీ యూతనికి ధైర్యము కలుగునట్లు మరల "అయినను మైవము మన పక్షమున నున్నాము. హోల్కారువంశమును మొదటినుండియు నెఱిఁగిన నేను మనరాణి గెలుచునట్లు నాయూహింపుచు మొనఁగెద" నని హెచ్చరించెను.

శ్యామ—అయ్యా! మీరు రాజశేఖరిపూర్వుల నెఱుఁగుదురా? మీవయసెంత?

ఖుషీ—నావయసెంతయున్నదో నే నెఱుఁగను. సంగతులను బట్టి తెలిసికొనుము.

శ్యామ—మీరు శివాజీమహారాజు నెఱుఁగుదురా?

ఖుషీ—నసలె నాకర్మముకాల, నేను శివాజి నెఱుఁగకపోవలెనా? అతఁడు మృతినొందునప్పటికి నేను పండెండ్లవాఁడను.

శ్యామ—శంభాజీ, సాహుమహారాజులను జక్కఁగా నెఱుఁగుదురని నే దలంచుచున్నాను.

ఋషి—బాగున్నది. సాహసు మొన్నటివాఁడు కాఁడటయా? నాకనులముందరఁబుట్టి, నాకనులముందట మృతినొందినవాఁడు.

శ్యామ—బొంగజీబుని మీరు స్వయముగా నెన్నఁడైనఁ జూచినారా?

ఋషి—అలంఘుసునుజూచినారాయని యనుకుచున్నావా? అలంఘుసేనలతో యుద్ధము చేసినవా రెవరు? నేనుకానా?

శ్యామ—పీష్వా బాలాజీ విశ్వనాథులఁగూర్చి మిమ్ముఁగ నక్క-అయే లేదు వారందఱు మీకు లెక్క-లేదు.

ఋషి—నిన్నటివాండ్రి సంగతి నన్నడిగెదవేమి? పూర్వాంశముల నేమఱుచ నడుగవలసినయెడల నడుగుము.

శ్యామ—మలహారురావు హోల్కా-రుగాం బాల్యము మీరు చక్క ఁగ నెఱుఁగుదురు కాఁబోలు.

ఋషి—మలహారురావుగాదు. ఆయనతండ్రియు నేనును మిగుల స్నేహితులము.

శ్యామ—అట్లయిన నూఱుసంవత్సరముల యీమధ్య మీ రెఱుఁగని యంశములు లేవు. మీకు జాంబవంతునికన్న నేమాత్రమో కొంచెము పెద్దగా గనుపించుచున్నారు.

ఋషి—ఎన్నియెఱిఁగిననేమి? ఎంతవయస్సున్న నేమి. ఈమెకు సహాయమొనర్పఁగలిగితినేని నాజన్మము ధన్యతఁగాంచును. కృతజ్ఞలామె చుట్టును లేకుండుట యీమె నిరపాయమయినస్థితిలో లేదు.

శ్యామ—(తొందరతో) ఎవరు కృతజ్ఞులుగారు?

ఋషి—ఎవరునుగారు. రాఘోజీ, దౌలతరావు, గోపాజీ దక్క- తక్కి-నవా రెవ్వరును కృతజ్ఞులుగారు. రాధాకాంతరావుగూడ మంచివాఁడని చెప్పవచ్చును.

రాధాకాంతరావువిషయములో ఋషి పలికిన సందిగ్ధవచనములు శ్యామసుందరుని మనుసునకుఁ గొంత వ్యాకులపాటుఁ గలిగింప నది వఱకు తాను కన్నులారఁ జూచుచుండినదానికి నేఁడు చెప్పులారవిన్న దానికిఁగల న్యత్యాసమునకుఁ గారణమూహించుచుండెను. మార్పునొంది నవానిమఖునై ఖరి నవలోకించి ఋషి యేమో మరలఁ బలుకఁబోయి న్నించుచు తనపెదవులఁ గిడపుచుండ నంతలో కుటీరపువాకిట "అయ్యో! అయ్యో! నిష్కారణ మిద్దఱును జచ్చిపోవుచున్నారు. రక్షింపుఁడు రక్షింపుఁడు. కటకటా! ఆఁడుదిగూడ దారుణమగు వధపాలగుచున్నది, రండి రండి" అని యెవఁడో యంగలార్చుచుఁ బరుగెత్తసాగెను. కరుణార్ద్రహృదయుఁడగు శ్యామసుందరుఁడు యోగితో సంభాషణము మాని యోగియింట గోడనైనున్న చిలుకకొయ్యకుఁ దగల్పఁబడినవిల్లును నమ్ములంగొని మొలలోనున్న చిన్నకైజారు నూడఁబెట్టుకొని యాస్థలమువంకఁజనెను. ఋషి యార్తనాదము సేయు నాపురుషుఁ బిలిచి యాపదనొందినవా రెవ్వరినియడిగెనుగాని వాఁడు వెఱఁజెప్పకయే దత్తును వెంబడించిపోయెను. అపుడు ఋషి తనలో "ఈచిన్నముసినో శేషో యాత్రఁడు వచ్చునని తెలిసినది. ఈయదృష్టహీనుఁడు వాఁడై యుండఁడుగద" యని వితర్కించుకొని యెద్దియుందోపమి యిటునటుఁ దిరుగులాడుచు నెందుచేతినో యాస్థానమునకుమాత్రి మరుగక తామరాకులోని నీరుతీరున తటతటఁ బరితపించుచుండెను.

మూఁడవ పరికరణము.

రాజాజీఁబల్కారున కప్పటికి నేఁబదిసంవత్సరములకంటె నొకటిరెం డెక్కువయుండెనేకాని తక్కువలేవు. చిన్నతనమందు మలహారురావు హోలాల్కారునకుఁ దమలపాకుమట్టలు, దుస్తులు నందించు

నీచసేనకకోటిలోనివాఁడై యాపరిభవ ననుగ్రివామునకుఁ బాత్రుఁడై
సైన్యమున నొకసరదా రయ్యెను. తెలివితేటలుగల మహారా స్ర
డగుటచే నతిత్వరితముగ రాజ్యమునన్న ముఖ్యోద్యోగస్థులలో
నొకఁడై మలహారురాపు చంపోపుపప్పటికిఁ బ్రధానవర్గములో నొక్కఁ
డయ్యెను. ఈతఁడు సత్కులీనుఁడును, సదాచారుఁడును, గాకుండినను
మిగుల పరిజ్ఞగలవాఁడు. అందు యుక్తులకుఁ బెట్టినది పేరు. మోసము
న నితనిఁ జెప్పి మఱియొకరిని జెప్పనలయును. అతఁడు సౌందర్యములేని
నల్లని మోటుమనుష్యుఁడని చెప్పుటకంటె వానియాకారము వర్ణింప
నక్కఱలేదు. పరిభమకళతోను వియోగ మొందుటచే మరల వివాహ
మాడఁ బ్రియత్నించి తనపినతల్లిమనుఁడగు హరిహరపాండ్యాజీ సహా
యమున సౌందర్యరాసియగు నొక కన్యం జేకొని మఱికొన్ని రాజకా
ర్యవిషయములగు నుత్తరములు సంగ్రహించుకొని యిందూరునగరము
నకు వచ్చుచుండెను. ఆరాత్రి యెట్లయిన మహాపురమునఁ జేరవలయు
నని నిశ్చయించి పొద్దుపోయినసెనుకఁ గూఁడఁ బయన మొనర్చుఁ
దాము వచ్చినప్పటికి వటకమలఁజేయించి సిద్ధముగ నుంచుమని దుండి
రావు నంపెను. పల్లకీయందుఁ బదునెనిమిదివత్సరములవయస్సుగల సుం
దరియొక్క గూర్చుండి తలుపు లించుక తెఱచి చుట్టునున్న కొండలను,
మహావృక్షములను, నిష్కలుషమైన యాకాశమును జూచుచుండెను.
ఓంకారినాదములతో బోయలు పల్లకీమోయుచుఁ దనవెంట రాఁగా
రాణోజీపల్కారు గడియగడియకు సకిలించుచు నలసి మోయలేక ఁ
న్నుమోయుచున్న గుఱ్ఱమునెక్కి యిరుపక్కల నిరువు రాయుధపాణ
లగుభటులుగొల్వ బడలికతోఁ బయన మొనర్చుచుండెను. మాగ
శ్రీమచేఁ జెన్నుచెదరి వినిసియున్న యాసుందరి పల్లకీకి సరిగా మధ్యవ
ధ్య నొకమాఱు తనగుఱ్ఱమును డడిపించుచు "కమలా నీవు మిగు
శ్రీమపడినట్లున్నావు. వచ్చినంతదూరము రాసక్కఅలేదు. కావలసి

యెడల నాదగ్గఅనున్న రొక్కెలు నాల్గుతినుము" అని యూరార్థమూటలు పలుకుచు వడిగ నడుగులు వేయుమని బోయలనుహెచ్చరించుచు భాణోజీ రెండుగడియలరాత్రికి ఋషి వసియించు పర్ణశాలకు సమీపముగ వచ్చెను. అది కృష్ణపక్షమున కారంభ మగుటచే నాపాడ్యమి నాఁడు చంద్రోదయము రెండుగడియల కగుచుండెను. తూర్పునఁ దెల్ల దువ్వలువఁ బఱచినట్లు రేఖలు గానఁబడెను.

అట్లు పయనముచేయు నామనుష్యులయెడుట చెవులు బద్దలగునట్లు మోరయెత్తి ఘుశిల్లు ఘుశిల్లుమని అంకెవేయుచు నొకనృషభము కాలిడెక్కతో నేలద్రవ్వి దుమ్ము రేఁపుచు భయంకరాకారముతో దారి కడ్డముగనిలిచియుండెను. మార్గమునుండి యూయెద్దు మొద్దువలెఁదొలఁగ నందునఁ దాముపోవుటకు నెద్దును బెదరింపుమని రాణోజీ తనసేవకులలో నొకనినాజ్ఞాపించెను. మందబుద్ధియు మోటచొరవయుఁగల నాసేవకుఁడు ద్విపాదపశువుగనుక నాపశువును బెదరఁగొట్టుట కుపాయమేదియులేక తనపైనున్న యెఱ్ఱగుడ్డవిప్పి హూత్తుహూత్తని యాగుడ్డ దానిపై వేయఁ బోయెను. అపశు వదివఱకొక కారుదున్న భ్రాంతితోఁ బోరాడి దానిచే గాయములు తగుల నొచ్చి కడుఁగోపముతో నుండెను. అంతలో గుఱ్ఱ మొకసారి సకిలించెను. బోయలోంకార మెక్కువచేసిరి. ఎఱ్ఱగుడ్డఁ జూపుటచే బెదరి, బోయల యోంకారముచేఁ గలవలపడి గుఱ్ఱపుసకిలింపుల సహింపనోపక నాలపోతు మార్గస్థుల గుండెలు వణిక్కలగునట్లు అంకెవేసి రభసంబున వారిపైఁబడెను. దీనికంతకుఁగారణుఁడైన మూర్ఖసేవకుఁడు దానిబారినుండి తప్పించుకొని యావలఁబడెను. ఆమనుష్యుని వెనుకనే వచ్చుచున్న రాణోజీపై నాజంతుపుమికి మునుముందు నడువలేక సగముచచ్చినయశ్వముపైఁబడి దానినినేలఁగూలఁద్రోయ వాహనముతోఁ గూడనాతఁడును నేలఁ గూలెను. కూలినతోడనె యాతఁడు లేవఁబ్రయత్నించుచుండునంతలో గుఱ్ఱముమీఁద నుండి యాతనిమీఁదికి డుమి

యప్పాపపుఁబత్తుపు దేహమెఱుఁగక సూదిమొనలె వాడిగనున్న కొమ్మ్ల
తో నాతనిగుండెలమీఁదను జొక్కలోను, నెమరకణతిమీఁదను గుమ్మి
తనయిచ్చనచ్చినట్లు గాయములుచేసి వెడలుకొని నెత్తురుతోఁ దనకొమ్మ్ల
ల నలంకరించుకొనెను. సేవకు లిరుప్రక్కలను భయకంపితులై యాయుధ
ములు తమంతటఁదామె వారిచేతులనుండి నేలజాఱి వెనుకదిరిగిచూడక
పరువెత్తిరి. బోయలు మోముపల్లకి నచ్చటవిడిచి చెల్లాచెదరై నలుదె
సలకుఁ బలాయితులైరి. ఒకనిమిషమున నచ్చలఁ గ్రిందఁబడిన నాయ
కుఁడును, పల్లకిలోనున్న సుందరియుఁదక్క నెవ్వరులేరైరి. పారిపోయి
న సేవకులలో నొకఁడు తనస్వామిపై జాలిగలిగి ఋష్యమూకపర్వతము దగ్గఱకు
వచ్చి యాఘోరవార్త నచటివారికిఁ దెలుపుటయు శ్యామసుందరదత్తు
సహాయార్థము బయలుదేఱుటయు మీరందఱు నెఱుఁగుదురుగదా.

శ్యామసుందరుఁడు కడునేగమున నడచి వచ్చెను. ఈలోన నా
స్త్రీ, పడియున్న రాఘోజీని, తన యసహాయస్థితినిఁజూచి కదలి మెదలిపోవు
టకు నంగములాడక కొయ్యయయ్యెను. బోయలు పల్లకిదింపుటయు
రాఘోజీపై నెక్కుపమటయు నామె యెఱుఁగుగాని తనునాత నేమిజరి
గెనో యెఱుఁగదు. పంకుకొన్న దేహము పంకుకొన్నట్లె యుండెను. చూ
చెమకన్నులు చూచినట్లుండెను. ఇట్లామె మహాభీతితోనుండ నామెయొద్దు
కోపాగ్ని చల్లారకపోవుటచే గాఁబోలు చెంగున నాపల్లకిమీఁదఁబడి కొ
మ్ములతో గుచ్చిగుచ్చినుని యాపల్లకిం బొమ్మచుచు తనమహాబల
ముచే దానినడ్డముగాఁబడఁదోసి దానిపై నెక్కి తన్ని పగులఁగొట్టుచుం
డెను. ఆనారీమణి స్మారక మెఱుఁగక మొదటమూఁతి మొకకేక వేసి
మూర్ఛిల్లి యందుఁ బడియుండెను. దత్తు తత్ప్రపంచమును ననతిదూరమున
నామె కేక విని యతిత్వరితమున నచ్చి మహోధైర్యమును జిక్కఁబట్టి వి
ల్లుపయోగింప నెంచి యా దసమూసపర్వజగల మహాగాసుల్లో

వరుసగా రెండు బాణముల దాని మొగమున నాటనేసెను. వెంటనే యది రోసమునే పైఁబడనుంకింప నతఁడు మఱి రెండుబాణములను రెండుకన్నులమీఁద గీలింప నది 'యంబా' యని నేలఁబడెను. వెంటనే యూసేనకుఁడు వచ్చి తనకత్తితో దానినినఱికి తనయసహాయకూరుతఁజూపెను. అపుడు దత్తు పల్లకి యథాపరికారముగఁ బెట్టించి తలుపులఁదెఱచి యందు మాటలాడనేరని పోతపసిడిబొమ్మయై, నిలుకడఁగన్న మెఱుపుదీగయై మన్మధరాజ్యలక్ష్మియై, పడుచువాండ్ర బాధించు హృదయశల్యమై నిశ్చేష్టురాలగు నయ్యతివం జూచి యూమెను లెమ్మని పిలువ నామె పలుకదయ్యె. ఆమెను లేవఁగీయుటకుఁ దనకు సహాయము చేయుమని సేనకు నముగ 'నిదిపోయెనుదానిని లేపెదరేమి? ఆమెరు బండుకొననిమ్ము నీ వెటులా' యని వాఁడు మందలించెను. కొంచెము చల్లని నీరు తెమ్మని సేనకు నంపి తానె యమ్మగువను సందిటఁబట్టి కూరుచుండఁబెట్టి పడకుండ నామెను దానుఁగూడఁ బట్టుకొని యుండెను. ఆమె జీవచ్ఛవమై మాటయుకదలికయు లేక యెటులుంచిన నట్లులుండెను. మేనెల్లఁజిఱుచెమ్మటలు గ్రిమ్మి కణములుగాఁబరిణమించి మొగమున ముత్యాలువెట్టినట్లు వింతవిన్నాణము నొసంగెను. విలానార్థ మామెకొప్పున గుచ్చిన మల్లెపుష్పములు నలుఁదెసలుజాఱి యామెనలె పసివాడియుండెను. వటుప్రేలయి పెద్దవగు పిఱుఁదుల స్పృశియించి నిడుదవెండ్రికలు మొగమ్మునంతయు గ్రిమ్మునట్లు చీకాకుపఱుచే నామెవదనము భూచ్ఛాయతోఁగూడుగ్రిహణకాలచందమ్రినిలె నుండెను. చెమటలచేఁ గరఁగి మొగమంతయు వ్యాపించిన కుంకుమబొట్టుముఖారవిందమున కొక్కయాశ్చర్యమునుదెచ్చి సంధ్యారాగములోనున్న చందమ్రిమండలము లాగు మొగమునకు వన్నెవెట్టెను. బెదరిన లేడికన్నులవలె చలించునేత్రములును, భయమున వడఁకు గాత్రమును, నందకత్తియల గరువ మడం

[illegible] మోవియు నొయందమున

వింత యందమునేయ నొడలెఱుఁగని స్థితియందుండియు నామె మోహా
నీదేవివలె నుండెను. సుందరాంగ లెట్టియవస్థలోనున్నను స్తోత్రిపాత్రిలె
కద ! శ్యామసుందరదత్తు కమలాబాయి మొగమువంక కోరికలూర కన్ను
ల కొవ్వుదీఱ నూహా లెంతదూరమో పార పలుమారు తెప్పవాల్పక
చూచి యామెకు సముచితోపచారములఁ జేసెను. ఇంతలో సేవకుఁడు
నీరుదెచ్చుటయుఁ జల్లని యూజల మామె మొగమునఁ గొట్ట నామె కొం
త సేపటికి కొంచెము నీరుదాఁవి మఱల సామ్మసిలి తిరిగి కొంత యుద
కము గోలి కనుదెచ్చెను. కనుదెచ్చి యాసుందరి భువనసుందర విగ్రి
హుఁడగు శ్యామసుందరుఁ గనుఁగొని సిగ్గుఁ దలవంచి పరిపురుషుని
యెదుటఁ గూర్చుండుట కిష్టములేక మెల్లగా లేచి యావలకుఁ జరిగి క్రిం
దఁబడిన యుత్తరీయము మేనిమునుఁగు రా వేసికొని యాతఁ డెవఁడా య
ని యాలోచించుచు పరిభవెట్లుండెనని సేవకుఁడిగెను. ఈవడుమ శ్యామ
సుందరుఁడు రాఘోజీయొద్దకుఁబోయి శరీరమునిండ గాయములఁ జూచి
యాతఁడు జీవించుట యసాధ్యమని యెంచియుఁ దగుచికిత్స చేయఁదలఁ
చి మెల్లఁగ దానును సేవకుఁడును వాని నెత్తి పల్లకిలోఁబరుండఁబెట్టిరి.
అప్పుడు రాఘోజీ 'నాభార్య నాభార్య' యని మెల్లగా నన ''నీభార్యను
రక్షితముగ నున్నది. భయములే'' దని దత్తు పరిత్యుత్తరమొసంగి రెం
డుగుర్రములు మసిచేసి యా గాయములకుఁ గట్లుకట్టెను. ఆరెండుమాటలు
గాక యెన్నిసారులు పిలిచినను రాఘోజీ పలుకక తనలోఁ దాను
పలుమాఱు పలువరింపఁదొడంగె. సేవకునివలనఁ దనపరిభ విం
కను సురక్షితుఁడని యెఱిఁగి కమలాబాయి ''ఇంకను జీవించియు
న్నాఁడా, దైవమునకు .నాపై నింత కోపముండ నాకుసుగతి యె
ట్లగును. ఎట్లు నాకు బూర్ణముగ నుపకారము చేయలేదు. నన్నుఁ జం
పనను మేలుగా నుఁడును.'' అని తనలోవిచారించెను. ఇంతలో బోయ
లు తిరిగివచ్చుటచే రాఘోజీ పల్లకిలో మోయించి గూడెమునుండి

బండితెప్పించి కొమారుని గుండెఁగూర్చుండఁబెట్టి వారినందఱిని మహానగరమునకు శ్యామసుందరదత్తు తీసికొనిపోయెను.

నాల్గవ ప్రకరణము.

మహారాష్ట్రమున ముకుళీధరదాసను నొక మనుష్యుఁడు సుందరియు గుణవతియునగు నానందబాయియను భార్యతోఁ గాఁపురము సేయుచుండెను. అతఁడు పిల్లలుగలవాఁడును బీదవాఁడు నైనను గొంచెము వ్యవసాయమేర్పఱచుకొనుటచే హజారురూపాయల్లను మూఁడువాఁడి నక్షత్రకుని యొద్ద లెక్కలువ్రాయుచు స్వల్పజీతమును గ్రహించుచు మిగుల గౌరవముకలిగి కాలక్షేపముసేయుచుండెను. ఆనందబాయి యిప్పటికి మూఁడు వత్సరములు వయస్సుగలదై మగనికంటె మూఁడు సంవత్సరములు చిన్నదై యుండెను. ముకుళీధరదాసు పొడుగుగా నుండునుగాని బక్కపలుచని పసిఁడివన్నెగల శరీరముతో నందగాఁడని పేరొందినవాఁడే. రమారమి జాములాత్రి యగునప్పటికి శరీరమెఱుఁగక పడియున్న రాణోజీని, దిక్కులేక భయవివశురాలై నకమలాబాయిని, వెంటఁబెట్టుకొని శ్యామసుందరదత్తు మహారాష్ట్రనగరము బ్రవేశించి ముకుళీధరదాసు గృహమునకు రమ్మని బోయల కానతిచ్చి తాను ముందుగా నాగృహముపైకి జనెను. భోజనముచేసి భాగవతము చదువుకొనుచున్న ముకుళీధరునియెదుట శ్యామసుందరుఁడు నిలువ నతఁడమితానందముకొంది భార్యను బిలిచి "మన దత్తుదెచ్చినాఁడు. మనదత్తు" అని యఱచెను. ఆనందబాయి చాలకాలము కీందటఁ జూచుటచే దత్తును జేరదమ్మని "ఏమి నాయనా యింతకాలము జాగుచేసినావు" అని తలపై జేయివేసి నిమిరెను. "అక్కయ్యా! నారాకకేమిగాని శ్రీరాణీ యహల్యాబాయిగారి కొలువులో గొప్ప యుద్యోగియగు రాణోజీ, చచ్చుటకు సిద్ధముగ

నున్నాఁడు. అతనితోఁ భార్యకూడ వచ్చినది. వారిపిషయమై మన మతి జాగ్రత్త పుచ్చుకొనవలెను" అని జరిగినవృత్తాంతము నంతయుఁ దన భానుకును సోదరిని దెలిపుపరచెను. అంతలో మనకపుల యెక్కిన బండియుఁ బల్లకీయు వచ్చినందున నిస్పృహుండగు రాణోజీని మెల్లమెల్లగఁ జేతులమీఁద వేసికొని లోపలికిఁ దెచ్చి యొక గదిలో నొకపరుపు మీఁద బండుకొనఁబెట్ట పాపము రాణోజీ మూలుగుటయె గాని బాధ యిదియని చెప్పనేరక పిలిచినఁ బలుకక పక్కపైఁ గొట్టుకొనసాగెను. వారారాతి యొక్క వర్ణనైద్యుని రప్పించి యాతనిఁ జూపగా నతఁడు పెదవి విఱిచి, "రోగి బ్రతుకుట దుర్లభ" మని చెప్పెను. ఆనంద బాయి కమలాబాయిని మిగుల గౌరవముఁగలోనికిఁదెచ్చి కొంచె మెంగిలిపరచి దుఃఖభారమున నాత్మహత్యఁ జేసికొనునేమోయని కమ మెలఁకు నంతోఁ గాపాడుచు నామె నొక నిమిషమును వదలక నమనమమ నామె యందమున కాశ్చర్యమునందుచు, "కాకి ముక్కునకు దొండపండుఁ గట్టినట్లు మదివాని కీచిన్నదానిని తల్లిదండ్రి లెట్లిచ్చిరోకదా? ఆము సలివానితోనైన నింత పసపు కుంకుము బెట్టుకొని పదికాలములపాటు కాపురము జేయనీయకి దైవమామెకు ఘోరమైన పరీక్షముఁ దెచ్చిపెట్టుగాఁబోలును. ఈరూప మడవిఁగాదిన వెన్నెలయఁగునా" యని విచారపడుచు నామెపైఁ జేయివైచి పంకుకొనెను. రాణోజీస్థితిఁజూచి మురళీధరదా సతనితమ్ముఁడగు దాఁతురావునకు నొక మనుష్యునిచే వర్తమానమంపెను. ముందు రాణోజీకి వంటచేయుటకుఁ బంపఁబడిన దుండిరావు గంజాయిదుకాణమున దిట్టముగ గంజాయిదాఁగి మెలఁకువలేక పడుకొనియుండ మార్గమున నెద్దును బెదరించిన లక్ష్మణుఁడు దుకాణమునకు గంజాయికిఁబోయి దుండిలేపి జరిగిన వృత్తాంతమును జెప్పి పంపెను. దుండిరావు వచ్చుటికి నచ్చి, తనయజమానునకు సహాయమొందియు నెవర్వఁజాలక యాతని నాధారముగఁ జేసికొని తాను బన్నిన

పన్నుగడలన్నియు వ్యర్థములయ్యెనని చింతించుచు నిద్రానాపలేక రెండు కునుకులు కునికెను. ఈసడుమ నానందబాయి కొంచెము కన్నుమూసి నందున పలువిధములగు తలఁపులు మనసునమల్లడిగొనుటచే తెప్పపాటు లేక నిట్టూర్పువిడుచుచు కమలలేచికూర్చుండి కన్నులనిండ ముక్తాఫల ములవలెఁ గ్రిందుకొనియున్న బొప్పములు మాటిమాటికిఁ దుడుచుకొ నుచు మిగుల దుఃఖించుచు, "అమ్మా నీవెంతకఠినురాలవు నీవునాకుఁ జేసి న యీదోహమునకు నేనీజన్మమున మఱలమీదగ్గఱకు రాను. అంత మీదుమిక్కిలివచ్చిన నిచ్చటనే శరీరసమాప్తముఁ జేసెదను. దైవమా! నాకేలమరణము కలుగఁ జేయువు? ఆయెద్దు నన్నేలఁ గుమ్మకపోవలె? ఈయనపని యెట్లయిననను నేను దురదృష్టవంతురాలనే" యని నగచుచుం డెను. అంతలో నానందబాయి మేలుకొని పక్కలోనామె లేకుండుట కుఁ గలవలపడి లేచి దూరమునఁగూర్చుండిన యాకన్నియంజూచి తన యజాగర్తవలన నపాయ మప్పటికి రానందుకు సంతోషించెనుగాని యప్పుడప్పుడె తొందరతోఁ దనకన్నీళ్ళగపడకుండఁ గమల తుడుచుకొనినను నామె దుఃఖించుచున్నట్లు లానంద తెలిసికొని మితిమీరిన జాలిచే నామె దగ్గఱగఁ జని స్త్రీయగుటచే స్వాభావిక లక్షణము పోకుండఁ దానుగూ డఁ గంటఁదడిఁ బెట్టుకొని, "అమ్మా! యేల వాపోవుదు? నీముఖ సౌం దర్యమును నీవిలాసమును జూడఁగా మఱియొక యుపద్రవము జరుగఁ గూడదని నాకుఁ దోఁచుచున్నది. అయిననుఁ విలపించినఁ గార్యమేమి? నీభర్తప్రాణములవిషయమైగాక మఱియేవిషయమైనను నాతమ్ముఁడు నీ కుఁ గావలసిన సాయము చేయును. అతఁడుమంచివాఁడు" అని ధైర్యము డించెను. కమల యప్పుడు తన మెనుకటి యవస్థయెల్ల మనసునఁ దట్టు టచే నొకమారామె యొడిలోఁ దలపెట్టుకొని గట్టిగ రోదనమొనర్చి, "అమ్మా! నీవు మాతల్లి వంటిదానవు. నీతమ్ముఁడు మిగుల మంచివాఁ డు. అన్నివిధముల నంతటివానిఁజూచి యెఱుఁగను. ప్రాణములు నిలిపిన

మహాత్ముఁడతఁడుకాదా? ఎన్నటికైన నాకతఁడే దిక్కని నేను నమ్మి కొనియుంటిని" అని పలికెను. ఇంతలో శ్యామసుందరదత్తులపుఁ దెఱచి గదిలోని కరుదెంచుటచే వారిసంభాషణము ముగిసెను. కమలయా తనిఁగూచి చటుక్కున లేచి గోడకుఁజేరి నిలిచి సిగ్గునఁ దలవంచి పదాంగుళములతో నేలవ్రాయుచుండెను. ఆమెనైపు చూడ్కినిగుఱించి దత్తు తన సోదరితో, "అక్కయ్యా! రాఘవోజీగారికి రవ్వంత నిలబాటు చేసినదని తోఁచుచున్నది. కుదురవచ్చునని నాకాశకలదు." అని తనరాకచే వారి సంభాషణ మాగినదనియుఁ గమల సిగ్గున నిలునవలసి వచ్చినదనియుఁ దానా గదివిడిచి వీథిలోనికిఁ జని యేమియుఁదోఁచక యిటునటు పచారుచేయుచుండెను.

అప్పటికి రెండుజాములురాత్రికంటె నధికముగఁ బొద్దుపోవుటచే వీథులలో నెవరును లేరైరి. పిండియారబోసినటుల వెన్నెల ధవళధవళితమై వ్యాపించియుండ నున్నతసౌధములయొక్కయుఁ దమయింటి కావల నున్న దేవాలయముయొక్కయు నీడలు వీథికోనికి వ్యాపించి యసమానమైన సౌందర్యము నొలికించుచుండెను. ఆ వెన్నెలకెరటములలో మునిఁగి యానందము నెందుచు శ్యామసుందరుఁ డాసాయంకాలము తన హృదయము నపహరించిన దొంగను బలుమాఱు దలఁచుకొని మనస్తాపము నొందసాగెను. "అహహా! ఏమి యాకమలసోయగము! ఆమెసౌశ్లక్యనామము నిజముగ లక్ష్మియె. వేయిజన్మములకైన నేసేమెను మఱువఁజాలను. ఈమె నాయది. ఎంతవెఱ్ఱివాఁడను పరిధవమైనయామెనునాసొత్తనుటకంటె వెఱ్ఱియేమున్నది? ఈరాఘోజీ చావక బ్రతుకునా? ఛీఛీ! మోహపాశమునఁ దగిలి పాపమునక పుట్టెడు దుఃఖములోనున్న యామె భర్త మరణమును గోరుచున్న నాహృదయము నజ్ఞిమాయేమి! అతండు జీవింపక పోయినమాత్రమున నాకామె లభించుటయెట్లు? ఆమె పతివ్రత గదా! అయినను సర్వేశ్వరుఁడఘటనఘటనసమర్థుఁడుగదా" అని మెల్ల

మెల్లన లోనికిం జనెను. అక్కడికిఁ బదునాల్గుమైళ్ళ దూరమునననున్న యిందూరు నగరమునకు మనుష్యుఁడుపోయి దౌలతరావును వెంటఁ బెట్టు కొని తెల్లవారునప్పటికి వచ్చెను. దౌలతరావు శవమునలె పడియున్న సోదరునిజూచి విలపించి యాతనిఁ బొరుగూరి నుండియఁజనదని కమలను సహోదరుని బ్రియాణముఁజేసి పల్లకిలో వానినుంచి, దుఃఖిరావును నే వకులు వెంటరాఁ బయలుదేరెను. కమల హృదయ మానందబాయి యొద్దనుండి బయలుదేర నెప్పటియట్ల చింతిల్లుచుండెను. శ్యామసుధరుఁడామెను సాగనంపుటకుఁ గడుమాఱుమరిగి, కమలావియోగమున విషణ్ణముఖుఁడై దౌలతరావును వీడ్కొని యింటికిఁ జనెను. కొంతదూర మిట్లు పయనము సాగినతరువాత రాఘోజీ మిగులనాయాసమొందఁ బల్లకిఁ జెట్టుకొంది దిగెఁ. దౌలతరావు గుండెలు బాదుకొని యేడ్వ నారంభించెను. కమల నిశ్చేష్టయయ్యెను. పల్లకిలోనున్న రాఘోజీ పల్లకిలోనే మృతినొందెను.

అయిదవ పరిచ్ఛేదము.

రాఘోజీ పల్కారునకు దౌలతరావు తమ్ముఁడు. వయసునసీతఁడు రాఘోజీకిఁదమ్ముఁడైనను గుణములయం దతనికి దౌలతరావన్నయసియు, రూపమున సచ్చముగ నన్న గారినోటఁబుండి యూడిపడినటులుండెననియుఁ జెప్పఁదగును. అభిమానముచేఁ బ్రాణభ్యాయుఁ బక్షపాతముచేత సవతి స్నేహితులును, సీలమేసుశ్యాముఁడని వర్ణింతురుగాని యతఁడు నిజముగ మాలకాకివలె కనున్నల్లనై యందమనుమాటయైన లేని వికారాకారుఁడు. దుబ్బలనలెఁ దెగఁబెరిగిన మీసములు నలుపునకు వాని మొగము యొక్క నలుపునగును, రవంతయు భేదముండదు. అతని చక్కఁదన మంతటితో సమాప్తము నొందక యెత్తుగఁబెరిగిన బొజ్జకపుతోడను,

శరీరముయొక్క విపరీతపులావృత్తోడను, గొంచెము దీర్ఘమగుముక్కుతో డను, జూచువారికి నవ్వుఁ బుట్టించుచుండును. అన్నకుఁ గుయుక్తులలో సహాయమై యిరువురను గొప్ప యుద్యోగములు సంపాదించి, హెూ ల్కారు సంస్థానమున మంచివారని పేరుసంపాదింపక పోయినను దేశము న దుర్మార్గమునకియినను బేరువహించిరి. అట్లుండియు నంతవఱకుఁ ద మయేలికవిషయ మేదోప్రాహమును దలఁచిఁబట్లులేదు.

ఇట్లు రాఁజీ తనపాలిటి మృత్యుదేవతయైనచ్చిన యెద్దుచే గా యములు దగిలినందునఁ బల్లకియందు మృతినొందు దొలతురావు శవము నందెయుంచి జాముపొద్దెక్కువఱకు కమలాబాయితో నిందూరునగర ముఁ బ్రవేశించెను. శవమును దనగృహముసకుఁ గొనిపోక శ్మశానము న కాదారినిదీసికొనిపోయి కమల నింటి కంపి తనభార్య కప్పగింపుమని దుండిరావునందు బంధుజనులను రుద్రభూమికి రమ్మని వర్తమానమంపి వారు వచ్చినతరువాత తనసోదరునకు యథావిధిగ నగ్నిసంస్కారము జేసెను. అక్కడకువచ్చిన కులస్థులందఱును, ''మనుష్యులు కాలముతెప్పి నతరువాత వివాహ మాడఁగూడదనియు ద్వైవవశమునకు నెన్నఁరేమిచే యఁగలరనియు సంత సుందరికి వివాహమైననెల కీవైధవ్యమునచ్చుట యన్యాయమనియు నామెకీ దురవస్థకే యీశ్వరుఁడీపెండ్లి సంకల్పిం చె" ననియు బహువిధముల జాలినొందిరి. దొలతరావు భార్యయగు దుర్గిబాయి పెద్దపెట్టున నేడ్చుచు వీధిగుమ్మమునఁదగ్గఱ కెదురుగవచ్చి తో డికోడలిని, గౌగిలించుకొని రోదసముచేసి, ''అమ్మా తోడికోడండ్రి మని పట్టుమని మనమిద్దఱమును నొకనెలయైనను గాపురము చేయమైతి మి. నీవెంతి దుర్దష్టవంతురాలవో యేభోగమనుభవింపకముండె, పస పుకుంకుమున్నైన మనసుదీరఁ బెట్టుకొనకముండె, యొకముచ్చటచ్చట దీరకమండె, పెండ్లియైన నెలకే యీలాగైతివిగదా! అమ్మా! మొదటి పర్యాయమే నిన్నివాఁతలోఁ జూడవలసివచ్చెఁగదా. తల్లీ నీవింకను

వచ్చినతరువాత నిద్దఱమును గాఁపురముఁ జేయవలె ననుకొన్నాముగాని యింతవఱకు వచ్చునని యెఱుఁగనుకల్లో" అని పరిపరిభంగుల నంగలార్చి కమలయుఁ గొంచెము సుఖింప నామె నూరార్చి తానూరకుండెను. కమల యెంతచేతనో ధైర్యముఁ జిక్కఁబట్టి యంతవిస్తారముగాఁ బొగలుట చూచి గుండె రాయిచేసికొనెను. అగ్నిసంస్కారములఁజేసి దాల తరాపు కర్మ నారంభించి రెండుదినములు గడచినవెనుక దుండిరావ్రను బిల్చి, కమలనుఁజూర్చి కొన్ని సంగతులఱుగఁదలఁచి యిట్లనియె.

దాల—ఓరీ! దుండీ! మాయింటి కెంత దుర్దశనచ్చినది. నాకు నాకుడిహస్తము పడిపోయినదిగదా, యింక నాబ్రతుకేల?

దుండి—అప్పుు ప్రవశముున చేయుచేయఁగలము? మీకేమి మూడేండ్లదామె మీ వదినగారిమాటఁ దలఁచి నాగుండెలు తాఁకుటలేదు.

దాల—ఆహాహా! ఏమి యీమెయందము! దైవము మిక్కిలి యయోగ్యపుబని చేసినాఁడు. ఇంతటి యందకత్తెను నేనెందును జూచియెఱుఁగను. ఇటువంటి కన్య యెంత యదృష్టవంతునకు భార్యయగును.

దుండి—(కొంచెమాలోచించి సందేహముతో) ఆమె యెక్కడికరుగఁగలదు. పాపము! ఇఁకనీవెదిక్కు నిన్నఁగనిపెట్టుకొని యుండునుగనుక నీవామె సుఖముఁ జూడుము.

దాల—మఱే. ఆమె నాదగ్గఱనుండునా? పుట్టినింటి కరుగునేమో. అయితే నీమెను మాయన్నగారు వివాహమాడినారా?

దుండి—వివాహమైనపుడు నేనక్కడలేనుగాని పెండ్లియైనదని మీయన్నగారు నాతోఁ జెప్పినాఁడు. తోడివలోఁ దప్పడిగినవారిందఱితోడ నీమె తనభార్యయనియే చెప్పెను. పెండ్లియగుటకు సందేహములేదు.

దౌలు—అయినదా? నేను కాలేదనుకొన్నాను. సరే. ఇక విచారమేలేదు.

దుండి—విచారమెందుకు? నాదగ్గఱదాచక నీమనసునన్నది చెప్పు. నీకేమైన నాశకలదా? మనకు లాభించునెడలఁ బెండ్లికాలేదని చెప్పదము.

దౌలు—మిత్రుఁడా! నీవు నాకేమయిన సహాయముఁజేసెదేని యీ కమలను మాయన్న పెండ్లియాడలేదని నేను వివాహ మాడవలయునని యున్నది. నీవు నన్ను మఱియొకలా గెంచవద్దు.

దుండి—నీకుఁ బ్రియముఁజేయుటకంటె నాకు గతవ్యమేమున్నది? ఆమెను భయమున భయమున లొంగఁదీసి నీకు వివాహముఁజేయింతు. ఈపదిదినములకర్మముగిసినదాక నోరెత్తబోకు.

అని వారు మాటలాడుకొనుచుండ దుర్గబాయి లోపలిగుండి నచ్చి కమలబాయిదురవస్థగాఁ గొంచెము విచారించి, యామెకెల్లికిఁ దమ్మునకును వర్తమానము నంపుచుని భర్తతోఁ జెప్పెను. సాధారణముగ నేమి కారణముచేతనోగాని దుండిరావునకు దుర్గయనినచో నెక్కడిలేని భయముగలదు. అందుచే నామెనచ్చిరాఁగొడనే లేచి యతఁడు మెల్లగా జారెను. తరువాత దౌలతరావు కమల పుట్టినింకి వర్తమానము నంపుటకు సమ్మతించి తనమనోరథమును భార్యకు నెఱిగింపఁగోరి యామె యొద్ద భయముగలవాఁడగుటచే రవంత సంశయించి యూరకుండెను. దుర్గబాయి సద్వంశమునఁ బుట్టి సద్గుణములుకల యొకసుందరి. సదాచారుఁడుకాని భర్త సద్గుణపుంజమగు భార్యకు జడియుట స్వభావమేయగుటచేత దౌలతరావున కామె పిఱికిమందయినను నీమూఢుఁడు చీవాట్లగు మెఱనక యప్పుడప్పుడు తనమనోరథములను నామెకుండెలిసి యామెచే మాదలింపఁబడు వాడుకగూడ గలదు. దౌలతరావు దుర్గను జూచి సంశయమెల్ల మీఱిచి యిట్లనియె.

దౌలు—పిల్లలులేనివాకి బ్రతుకున స్వార్థముగదా! మా యన్నకు బిడ్డలు లేకపోవుటచేత నేనే కర్మచేయవలసివచ్చినది. నాకును బిడ్డలులేరు. ఈపల్లాకువంశ మింతటితో నాశనమే కాంబోలును.

దుర్గ—(ఈమాటలువిని సిగ్గుతో దలవంచుకొని) "మీరెవరినైనా బెండ్లియాడుకొనుడు" డని పరిహాస్యోక్తమిచ్చెను.

దౌలు—పెండ్లికొనినవారికి ముప్పు గడచుట యరుదు. అంత కన్న తెగించి మఱియొకదానిని బెండ్లియాడుట యుత్తమము. నీకిష్టమయినచో నట్లు చేసెద. [వరకు?

దుర్గ—నాకిష్టమయినదికాని మీకిష్టమగునట్లు బిడ్డనిమ్మనా రె

దౌలు—నిచ్చెదవా వారెవరు? పిల్ల సిద్ధముగనె యున్నది. నీవయ

యుగడిక—నది—

ఈమాట లతని నోటినుండి రాగానే దుర్గ వెలవెలబోయి చూడసాగి, "ఎవరు పిల్లయెవరు?" అని యడిగెను. అప్పుడు దౌలతరావు లేచి భార్య చేతులుపట్టుకొని, "నేనొకమాట జెప్పెదను కోపపడక వినుము. కమలను నాకిచ్చి వివాహముజేయుము." అని యిక నేమో చెప్పబోవుచుండ దెబ్బతగిన్న పామువలె బుస్సునలేచి దుర్గ కోపావేశముచే బెదవులు తడబడ నిట్లనెను. "ఛీఛీ నీవంటి కఠినచిత్తుడు బాపకర్ముని నేనెందు గనలేదు. అన్నగారి చితి తిన్నగ జల్లారనైనలేదు. అప్పుడే పుట్టెడు దుఃఖముతోనున్న మాయన భార్య నోదార్చుటకు మారామెను బెండ్లియాడెదనని చెప్పుటకు నోరెట్లువచ్చెను. విధవయని సందేహము లేదు. అన్న పెండ్లాము తల్లివంటిదిగదా యని గౌరవములేదు. నీముఖము జూచినవారికి పంచమహాపాతకములు జుట్టుకొనును." అని యామె నిందసేయుచుండ దౌలతరావు మెల్లగ నామెతో "ఆమె నిజముగ విధవయైనచో నాది తప్పే మాయన్న యామెను బెండ్లియాడలేదట" యనెను.

దుర్గ—"ఈమాయమాట లెవరునీతోఁజెప్పినారురా దుండిరావా యేమిరా వానియమ్మకపుపు నూడ వానికి మరణమురాదు. ఆకాళికాదే వికి వానిమీఁద దయ. ఆదిక్కుమాలినవాఁడే నాకొంపఁ దీయుచున్నది. ఊరిలో సాటివారు విన్న నేమందురురా ఆమెకు బెండ్లిగాకున్న నైధవ్య మనుభవించుట యామెకు ముచ్చటా?"

అని పలుక దొలతరావు భార్యను గోపింపవలదని బ్రతిమాలి, "నీకు సవతివచ్చునను రోషముచే నిట్లనుదున్నావు. కోపపడక నాముద్దు చెల్లించు" మని వేఁడెను. దుర్గ యప్పలుకుల కలుకరెట్టింప, "నాతో మీరుమాటలాడనుద్దు నాపనిమీఁద నేనుబోయెదను" అని చేయి నదిలించుకొని లోనికిం బోయెను. తనకు సవతివచ్చునను నీర్ష్యచేతనో, విధవను సరించుటచేఁ గలుగు నపకీర్తిష్టను భరింపలేకయో, దుర్గ మిగులకోపమును విచారమునొంది తనభర్తకుం దనకుఁ జరిగిన ప్రసంగమంతయుఁ బూసగుచ్చినట్లు కమలకుం దెలిపి బాగ్రతగ నుండుమని చెప్పి యామెకు నేసహాయము గావలసినఁ, దానుచేసెదనని వాగ్దానముఁ జేసి యంతతోఁ దృప్తిగలుగఁబఁ దమయింటిపొరుగుననున్న రాధాకాంతరావు భార్యయగు రోహిణిబాయియొద్దకుఁ బోయి యీవార్త యామెకుఁ జెప్పి, రాధాకాంతునితోఁ జెప్పి సాయముజేయుమని కట్టుదిట్టముజేసివచ్చెను. దుర్గబాయి దొలతరావుయొక్క దురుద్దేశముల నెఱిఁగించిన వెనుక కమల మిగుల భయపడుచుఁ దోఁడేలు నోటనుండి విడిపింపఁబడి పులినోటఁ బడితినిగదాయని దుఃఖింప నారంభించెను. మఱునాఁడు రాధాకాంతరాయలు భార్యచే విని దీనురాలగు స్త్రీకి మానహాని రాకుండఁ గాపాడవలెనని నిశ్చయించి, "కమలతో మాటలాడిరి" మ్మని రోహిణినంపెను. రోహిణియు దుర్గయు నెన్నివిధములనో తరచితరచి యామెవివాహమునుగూర్చియు స్థితినిగూర్చియుఁ దెలియఁగోరి యనేక ప్రశ్నలనడిగిరిగాని యామె తిన్నగాఁబ్రత్యుత్తరమీయక, "నాకర్మము

నేననుభవింపక తప్పదు. జలమరణమెు, యగ్నిమరణమెు నామెుగ మనవాగ్రసియున్నది. నాకు మానహాని కలుగకుండ మీరుమాత్రము చూచుచుండుడు" అని యుత్తరమువ్రాసెప్పెను. ఆమాటలఁబట్టి యామెకు మృతుఁడైన భర్తపై గాఢానురాగము గలదనియు సంగుచే నామె ప్రాణత్యాగముఁ జేసికొనునని యు నిశ్చయించి రోహిణి మిగుల జాగరూకతతోనుండుమని దుర్గకు బోధచేసి మానహాని సంభవించునెడలఁ దనయింటి కామె నంపుమని నొక్కిపలుమారు చెప్పి యింటికరిగెను. ఆవేళ మధ్యాహ్నము రాధాకాంతరావు దౌలతరావ్రసకు నట్టిదుష్కార్యముఁ జేయవలదని హితోపదేశము చేసెను. అంతట మతనికి విషప్రయోగ మగుటచే కాలతరావు మంజిపడి వృద్ధుఁడగు రాధాకాంతుని నరాని మాటలనెను. రాధాకాంతుఁడు వానిమాటలకుఁ దలపంకించి యీవిషయమున నెంతపనియైనఁజేయ నిశ్చయించెను. దౌలతరావు మెుదప్పక వివాహమునకుఁ నిశ్చయించెను. కిఘుల మానహాని సంభవించునని మృతికొండ నిశ్చయించుకొనెను.

ఆచన పరికరణము.

మహారాష్ట్రప్రభువులలో హుల్కారు కుటుంబము మిగుల గౌరవముగలభాతిమైనది. ఈహుల్కారు వంశమును స్థాపనముఁజేసిన శూరుఁడు మలహారురావు హుల్కారు. ఈతఁడు క్రీ॥ శ॥ 1683 వ సన త్సరమున జనియించి, మొగటపీష్వాబాయొద్దసిపాయిగ బాహుబలాతిశయముచేత వాసికెక్కిన యోధవరుఁడై తన ప్రభువులకు ననుగ్రహపాత్రుఁడయ్యెను. అందుచేఁ బీష్వాయగు బాలాజీరావు వితనికి మాళవదేశమున జాగీరులిచ్చి తనకు లోఁబడియుండునట్లొక చిన్నరాజుగ నొనర్చెను. తరువాత మలహారురావు మఱికొంతరాజ్యము సంపాదించి మాళవ

దేశమునన్న యిందూరునగరమును రాజధానిగఁ జేసికొని పేరున్నకు మాత్రము పీష్వాకు లోఁబడినట్లుండి మాటచేఁత నప్పుడప్పుడఁగపు స్వల్ప బహుమానముల చేతను, డమ లొంగుబాటును దెలియఁజేయుచు, నిజముగ సర్వతంత్రస్వతంత్రుఁడై యథేచ్ఛగ రాజ్యముఁ జేయుచుండెను. కులమున నీచుఁడగు గొల్లవాఁడయ్యు బాహుబుద్ధిబలమున గొప్పవాఁడై మలహారురావు కొలఁదికాలమున నొకసామంత రాజగుటయె గాక యెల్లవిధముల నైశ్వర్యశాలియయ్యెను. కాని యాతని యుత్సాహనృషుకు మూలము పదలించినట్లు భగవంతుఁడాయన కు మారరత్నమగు ఖండేరావును స్వర్గలోకమున కెత్తుకొనిపోయెను. ఖండేరావు మృతినొందునప్పటికి, శతవృద్ధుఁడై కాటికిఁ గాళ్లుచాపుకొనియున్న తండ్రియు మాలిరానను నొక మగ శిశువును, గుణవతియు విద్యానిధియునగు సహల్యాబాయి యనుభార్యయు, గుణ ముక్తాభరణయగు ముక్తాబాయి యను కూఁతురునుండిరి. మలహారురావు మనుమని మనుమరాలినిఁ జూచుకొని పుత్రవిరహచింతజన్యనమున భర్తృహీనయయ్యుఁ బాతివ్రత్యమె పరిగ్రహముచేసికొని యెంగిటిపూట భుంచుచు, నేలఁ బంచుకొనుచుఁ బుణ్యకార్యములఁ జేయుటచేఁ గాలముఁ బుచ్చుచు వివేకురాలగు కోడలిం జూచుకొని మనుమ దిగమింగి యెట్టో రాజ్యభారముఁ గొంతకాలము మోసెను. తదనంతరమునఁ గొన్ని దినములకు మలహారురావు కాలధర్మమునొంద మనుమఁడగు మాలిరావుకు మంత్రులండఱుఁ బట్టముఁగట్టిరి. కాని యచిరకాలంబుననె వానికిఁ గాలమాసన్న మగుటచే సతఁడును ధండ్రితాతల డిర్మింపఁబోయి హోల్కారువంశము నంతటితో నస్తమించునట్లు మగపురుగు లేకుండఁజేసెను. భర్తయు, మామయుఁ గుచూరుఁగు నించుమించుగ నొక ఘారు కాలధర్మమునెందుటయు హోల్కారువంశము నశించుటయు నిందూరురాజ్యలక్ష్మి తనవలె ననాథయగుటయు, జనులు రాజహీనులై

యుటయుఁ జూచి యహల్య యబలయయ్యు దుఃఖసముద్రమున మునిఁగియు విధిలేక ప్రజారక్షణార్థమై రాజ్యముఁబూనెను. ఇది యామె మంత్రులలో ననేకుల కిష్టములేదు. ఇష్టములేకున్నను, దేశ మరాజకమై పరరాజులపాలగుటఁ గన్నులారఁ జూడలేక యహల్యాబాయి యంతటి సాహసముఁ బూననలసివచ్చెను.

రాఘోజీ పల్కారు మృతినొందిన నాల్గవనాఁడు మహేశ్వరమునుండి శ్యామసుందరదత్తు రాధాకాంతరావు గృహమునకునచ్చి బుషికిం దనకుఁజరిగిన ముచ్చటలను రాఘోజీ మరణవిధమును దన సహాయమును దెల్పెను. శ్యామసుందరదత్తుయొక్క తండ్రియగు పరమేశ్వరదత్తు రాధాకాంతరాయునకుఁ బ్రాణమిత్రుఁడై నందునఁ దనమిత్రుని కుమారుని భాగుచేయవలెనని రాధాకాంతుఁడు శ్యామసుందరునకు నప్పటికి స్వల్పకాలముకిందట నెలకు ముప్పదిరూకల జీతముగల యుద్యోగము నుఁ జెప్పించి, యతనికి నెవ్వరు బంధువు లచ్చటలేమి, తనయింటనె భోజనమిడుచు వానినభివృద్ధికిఁ దెచ్చుచుండెను. రాధాకాంతరావు, చనిపోయిన మలహారురావునకు గుండెకాయయసియు, బహిఃప్రాణమనియుఁ బ్రజలు చెప్పుకొనుటయెగాక వా రతనియందమితగౌరవముంచి యతని యాజ్ఞానువర్తులై యుండిరి. రాధాకాంతుఁడు డెబ్బదిసంవత్సరముల కన్న నెక్కువ వయసుకలవాఁడు. అయినను దేహపటుత్వము చెడక దార్ఢ్యముకలిగియుండెను. జీవించియున్నపుడు మలహారురావునకును, నతఁడును మాలిరావును మృతినొందిన నెనుక నహల్యాబాయికిని, రాధాకాంతుఁడు తనప్రాణములుగూడ ధారపోయునంతటి భక్తికలిగి నిష్కపటియై వర్తించెను. శ్యామసుందరదత్తు రాధాకాంతునిమెడలను నంత కృతజ్ఞతఁ జూపుచు రాణీయందు నట్టి భావముంచి పనిఁజేయసాగెను.

నచ్చినవాటిరాత్రి రాధాకాంతరావు శ్యామసుందరుని వెంటఁ బెట్టుకొని శ్రీయమాల్యాబాయి రాణీగారిని దర్శించుటకుఁబోయి వారికి టనిల్చి తమరాక నెఱుఁగఁజేయుమని లోనికిఁ బరిచారికనంపెను. లోప లకిరమ్మని రాణీగారి సెలవైనదని సేవకుఁడు వచ్చి తెలుప నంతఃపుర మున నొకగదిలోనికి వారిం గొనిపోయెను. ఆగదిలో ముత్యాల జాల రువలె నమమ వేయఁబడిన తెల్ల తెరచాపున నల్లనిబక్కపలుచని యంగ నయు నామెకుఁ గొంత వెనుకగఁ బసునాఁ వత్సరముల యీఁడుగల జన్వనియొక్క తెయుఁ గుర్చీలపైఁ గూర్చుండిరి. రాధాకాంతరావును శ్యామసుందరుఁడును తెరసమీపమునకుఁ జని యాసన్నల స్త్రీకి నమ స్కారము గావించి తమకై వేయఁబడిన పీఠములపై సుఖోపవిష్టులైరి. దత్తదివఁ కెన్నఁడు నమాల్యాబాయిని జూచియెఱుఁగఁడు. కాఁబట్టి, సౌందర్యవతిగాక నల్లని శరీరకాంతి గలిగి సామాన్యస్త్రీవలె సాధారణ వస్త్రములు గట్టుకొని యాభరణములనై నఁ దాల్పక కృశించియున్న యీ యంగనను దన యేలికయగు రాణిగఁ గొంతసేపటివఱకుఁ దలంపక రా ణి యెంతో వైభవముతో నుండుననియు నిఁకనుండఁడు నమ్మననియు నె గురుచూడసాగెను. అట్లు వీరిరువురు లోని కరిగి కూర్చుండినవెనుకఁ గొత్తవాఁడగుదత్తునిఁజూచి పడుచుకన్నెయగు ముక్తాబా యి దగ్గఱను న్న గదిలోనికిఁ జనెను. అప్పు డహల్యాబాయి తెరఁ దీయుచు దత్తును రాధాకాంతుని దేశిపారఁజూచి, "నీవుమాతో మాటలాడిన దీబాలునివి షయమేనా" యని యడిగెను.

రాధా—చిత్తము. ఈకుఱ్ఱవాఁడే. ఏలినవారు నాయం దెట్టిభా వముంచినారో యీబాలునియందుఁగూడ నట్టిభావ ముంచఁదగును.

అని రాధాకాంతరాయలు మెల్లగ నుమవుచుండ రాణీకనుల కొ లుకులనుండి వేడికన్నీళ్ళ బిందువులు జార నారంభించెను. అంత యాక స్మిక దుఃఖమునకుఁ గారణమేమని వీరాలోచించుచు గొంతసేపటి గద్గద

స్వరముతో రాధాకాంతరా విట్లనియె. ''అమ్మా యేమిది. ఇట్లు మీరుండుటకుఁ గారణమున్నను ధైర్యమూనక విధింపుఁడు"

అహల్యాబాయియు నామాటలువిని యూరటములేక, ''యీ బాలుని ముఖమెచ్చుముగ నాతనివలె నున్నది. హా! మాలిరావూ! నా యన్నా! నీమరణముచేతనేగదా నేనీ విశ్వాసహీనులగు మంత్రి పశువుల నాశనియించుట? హా! తండ్రీ! నన్నేకాకిఁ జేసిపోతివా?" యనియంతె నిచారించుచుండ లోపల గదిలోనుండి ముక్తాబాయి బేలదై గోదనముఁ జేయసాగెను. రాధాకాంతుఁడు వాఁ విలాపముచే హృదయము గరుగ రవంతవంతఁ దానుగూడ నొంది యనుచితమగు నాకార్యము మానుల పురుషల ఋణమని కన్నీరుఁ దుడుచుకొని, ''అమ్మా యేలినవారు విలపింప ధైర్యముఁ జెప్పువా రెవరు? మాలిరావు మీగర్భమునఁ జిచ్చుపెట్టిపోయెను. ఇది యూజన్మాంతము బోవ్రసాదియు మరపు నచ్చనిదియుఁగాదు. ధైర్యము దెచ్చుకొన్నను మీరే. దుఃఖించినను మీరే. ప్రజలు మీ బిడ్డలు. ఆకుమారుఁడు పోయిన మేమున్నవారము." అని యూరార్చి రాణి కొంత నేదిదేరను. తరువాత వారిట్లు మాటాడిరి.

అహల్య—నేను నీవు చెప్పినట్లు ప్రజలనె బిడ్డలుగ నమ్ముకొంటి నిగాని వారు నాయందు విశ్వాసములేక రాజ్యమునకు శత్రువులుగాఁ గొందఱున్నారు.

రాధా—అమ్మా! అంతటి పాపకర్మలు, నదృష్టహీనులెవ్వరు?

అహ—నేను నీయందును గంగాధర జస్వంతరావుసందును నా యాసలన్నియు నిల్పియుంటినికాని నాయాస—

రాధా—(తొందరతో) అమ్మా! నావిషయమై మీకు సందేహమేల? ఇదిగో మీపాదములుసాక్షి. నేను నాప్రాణమున్నకైనను లెక్కసేయను. నావిశ్వాసము మీకు విశదము.

అహ—నేను నీవిషయము చెప్పలేదు. గంగాధర జస్వంతరావు నుగూర్చి- నిన్న నతఁడు నాదగ్గఱకువచ్చి కుమారుని బెంచుకొమ్మని నాకనేకవిధములు నుపదేశమొనర్చి నేను రాజ్యము పరిపాలించుట పైడ ల కిష్టములేదని కఠినముగాఁ బలికెను. పురోహితుఁడును మంత్రియుఁ గదా నాకుపకారము సేయునని దలఁచితినిగాని యిట్లగునని యెన్నఁడెంచ లేదు. ఈమాటలు చెవిఁబడ ముక్తాబాయికి మనస్సు మనస్సులో లేక, "జస్వంతరావునకు మా యమ్మగారికని వివాదము లేకయుండవలెనని నాకోరిక. ప్రభువా! నీవు వీరికి సఖ్యముఁ గలుగఁజేయుము." అని త న మనస్సున ప్రార్థనజేసెను. రాధాకాంతరావు గంగాధరుని విషయమై మొదటనుండియు సందేహము నొందుచుండుటచే నటని యనుమానము రాణి తెలిపిన సంగతులచే ధృవపరుషఁబడెను. దత్తు రాశిమాటలకు న ర్థము స్పష్టముగా నెఱుఁగక, సశ్చర్యనిర్భరముకు నిధనలేఁ గనఁబడు చుండు జస్వంతరావు దుర్మార్గమునకు నొడఁబడునాయని విత్తర్కింప సాగెను. తరువాత నీక్రింది సంభాషణ జరిగెను.

అహల్య—ఇంకను విశేషములేమి? రాఁగోజీ, పాపము పోయి నాఁడఁట. దౌలతరావునకుఁ జాలకష్టము సంభవించినది.

రాధా—అతనికేగాదు. చచ్చెడివాఁడు చచ్చుచు నతఁడొక పి ల్లగొంతుకఁగోసినాఁడు. వివాహమాడి యిప్పటికి నెలకాలేదు. పాపమా భార్యకూడ నిక్కడికివచ్చినది. ఆమె యతి సౌందర్యవంతురాలు

దత్తు—అతిదుర్మార్గుఁడగు దౌలతరావు పాప మామెను బా ధించుచున్నాఁడఁట.

అహ—ఏమీ! నా పాలనారంభమందుఁ బతివ్రతలకు బాధక లుగునా? అట్లయిన నామిత్రుఁడు నతని కాగ్రహమువచ్చినను వద్దుగాక. దౌలతరావును నేను మందలించి యామెకష్టమును మాన్పెదను. ఆ కష్టమెట్టిదో నాకుఁ దెలియఁజేయుఁడు.

రాధా—వదినెగారిని తాను పెండ్లియాడుటట. ఇది మంచిది గాదని మాయింటివారు తెలుప నామెకు వివాహముకాలేదని చెప్పును. ఆమె వివాహమైనదని నై భవ్యమనుభవింప సిద్ధముగ నున్నది. అయిన ను దమరింక జోక్యము గలుగఁజేసికొనవద్దు. లత్తఁడు మిష్టుఁడు. అ త్తఁడు శత్రుగణములోఁ జేరిన మనకు నష్టములేదు.

అహా—అత్తఁడు శత్రుపక్షమునఁ జేరెననుసరే, నారాజ్యము పో యిననుసరే? ఇంతపాపకర్మని నేను జూచుచు నైరింపఁ జాలను సా ధుబోధ నివారింపకున్న నారాజ్యమెందుకు?

దత్తు—(వెనలో) ఆహాహా యేమి యీమె ధర్మగుణము! ధర్మ దేవతి యీమెగానవతరించియుండును. దేవ్రా మిమ్మె రక్షించుగాక.

రాధా—అమ్మా! అట్లయిన జస్వంతరావ్రు మొదలగువారిలో నెవ్వరుచేరినారు? ఏమి పరిత్రికియ మనము చేయవలయును?

అహా— జస్వంతరావ్రులో చాలతెలివి చేరును. ఇంక నెవరుచే రుదురో తెలియదు. మీరు నాయందు గాఢానురాగ లగుదురేని నే ను గెలువఁగిలను. నేను శౌర్యము పరిహారముగాఁ గల మహారాష్ట్రస్త్రీ నని సమ్ముఁడు.

రాధా—అమ్మా! మీపాదములు సాక్షులుగా శ్రీవిశ్వేశ్వరుఁ డుసాక్షిగ, నేను నా జన్మాంతరముదాక మీయెడ విశ్వాసము గల్గి యుండెద. అబ్బాయీ! దత్తూ నీవుగూడ బ్రతిజ్ఞ జేయుము.

దత్తు—అఖిలదేవతలు సాక్షులుగ నేను మీయాజ్ఞ నెఱవేర్తున ని, యట్లు ప్రమాణము చేయుచున్నాను.

ఇట్లు వారుపలుకి సహాల్య సంతోషించి వారినారాతిరికి పీఠ్కా ల్పిన్నదయ్యెను.

ప డ వ ప్ర క ర ణ ము.

గంగాధర జస్వంతరావు నలుబది యేండ్లలోపు వయస్సుగల వాఁడు. బుద్ధిబలముచేతను, బాహుబలముచేతను నతఁడు తలఁచిన కార్యములెల్ల నిర్వహింపఁగల సమర్థుఁడు. మలహారురావు హోల్కారుకాలమునఁనుండియు నతఁడు పురోహితుఁడును మంత్రియునై నైదికలౌకిక కార్యముల నమోఘముగ నిర్వర్తించుచు రాజమందిరమునకుఁ మూల స్థంభమైయుండి, యాతఁడు మృతినొందినతరువాత నధికారమునంతను దనచేత నుంచుకొనఁజాలని దురాశ జనియించినందున రాజ్యము నహల్యాబాయి వహించినఁ దనయాటలుసాగనని యామెను కుమారస్వీకారము జేసికొమ్మని బలవంత పెట్టసాగెను. కుమారుని బెంచుకొన్నయెడల నతఁడు యుక్తవయస్కుఁడగువఱకు రాజ్యము మంత్రులచేతులలోనుండుననియు, నందుచేఁ దురాశాపీడితులగువారిమూలమున దేశమునకుఁ గీడురాఁగలదనియు, విశేషించి తనకు ముద్దులుమూటగట్టు కొమారుఁడుండఁగా నామెకు రాజ్యమొసఁగక పరుని నెవనినో తెచ్చి వాని కీ రాజ్యమును గట్టఁబెట్టుట యనుచితమనియునెంచి యామె పెంచుకొనదయ్యెను. అందుచే గంగాధరుఁ డాగ్రహించి తనలో నింక గొందఱిని జేర్చుకొని రాణిపైఁ గుట్రనహించెను.

వెనుకటి ప్రకరణమునఁ జెప్పఁబడిన సంగతులుజరిగినమఱునాఁడు రాత్రి గంగాధరజస్వంతరావు భోజనముచేసి తన మిత్రుల నిమిత్త మెదురుచూచుచుండెను. అంతలో హరిహరపాండ్యాభియను బ్రాహ్మణుఁడు తన యెఱ్ఱని స్థూలదేహము దీపపుకెలుతురులోఁ బెద్దనీడను వ్యాపింపఁజేయవచ్చి, "అయ్యా! గోమోజీరావు దొలతుకారావు మొదలగువారు సిద్ధముగ నున్నారు. వారి నిక్కడికిఁ బిమ్మని నేను జెప్పనాఁడను. వారు త్వరలో రాఁగలరు. మీ భోజనమైనదా?" అని యడిగెను.

"ఆహా నేను సిద్ధముగనుంటిని. కాని రఘునాథరావు వేమనుచున్నాడు? నేను చెప్పినట్లు నీవు చెప్పినావా? అని పాండ్యాజీతో బ్రిత్యుత్తరమిచ్చి కొన్ని ప్రశ్నలువేసెను.

హరి—ఈకార్యము రఘునాథరావున కిష్టమే. నీచెప్పుకు రమ్మనిన నపుడె దండెత్తివచ్చి యహల్యాబాయిని సింహాసనమునుండి లాగును.

జస్వం—నిజముగా నాతెఁడట్లు వ్యాగ్దానముఁ జేసినాఁడా?

హరి—అతనికి నేను గుండెకాయను. నాతో నిజముచెలుకును గాని యబద్ధము పలుకఁడు. నీవు కొంతరాజ్యము వానికిచ్చుటకు సమ్మతింతువేని నిన్నే హోల్కారుగఁ జేయునట్లుగూడ నేను జక్కఁజేసినాను.

జస్వం—ఆహహా! నాకు నీకంటెఁ బరమబంధుఁడులేఁడు. నన్ను హోల్కారుగఁ జేసినపక్షమున నేనతనికి సగమురాజ్యము నిచ్చుట కాశ్చర్యమా కష్టమా? కాని నేను హోల్కారుమ గావలెనని పట్టింపు లేదు. ఈయూఁబుదాని పాలనలో నుండకపోయిన: జాలును. అహల్యనుజూడ నాయొడలు మండునుగాని ముక్తాబాయిని గనుగొన్న నాహృదయము జాలినొందును.

అని జస్వంతరావును హరిహరపాండ్యాజీయును ముచ్చటించు సమయమున నేనకిసమేతుఁడై గోమోజీరావు గుమ్మము దాటివచ్చెను. అంతట జస్వంతరావు మాటలాడనెలదని పరమనైదిసుఁడగు హరిహరునకుఁ గనుసన్నఁజేసి ముందుగా, "ఓహో బాత్వాలుగారు కాఁబోలును. మమ్ముఁ జెఱసాలలోనుంచుటకు వచ్చినారాయేమి! ఆయుఁ డెవ్వరు!" అని పరిహాసముగఁ బలికెను. గోమోజీరావు నవ్వుచు "మీరు రాణిపైఁ గుట్రలు గావింపుచుండ వానిసొమ్ము దనువానిఁ మేమూరకుందుమా! అయితే దొంగరావు రాలేదా! ఈతఁడు నాస్నేహితుఁడు. ఈతని కాపునుఁ బాసియుండితిమి. మనకార్యమున కనుకూలుఁడు.

ఇతనిచేతు సకారాం" అని చెప్పునంతలో ద్వాపర సమేతుఁడగు కలివలె దాలతరావు దుండిరావులోఁగూడ గృహము నలంకరించెను. జస్వంత రావు వారినికూడ సన్మానించి యంతఃపురమేడమీఁదికిఁ గొనిపోయెను. అందఱు నెమరి నొకరెత్తిగిన వారెగాని సకారాము నెవ్వరు నెఱుఁగరు. అతఁడునచ్చి గోమోజీకి కుడిపక్కను గూర్చుండెను. అతని యెగుట తమ రహస్యములను మాటలాడుకొన నందఱు సందేహించిరి. కాని గోమోజీరాయని పోత్సాహముచే నివాటితసంశయులై మూఁట గట్టుకొనివచ్చిన రహస్యములను విప్పిరి. అప్పుడు వారందఱు నీకిరిడివిధముగ మాటలాడిరి.

జస్వం—స్నేహితులారా, మన మిచ్చటఁజేరిన దెందునిమిత్తమో మీరెఱుఁగుదురు. మనస్వామియైన మలహారురావుగారు చనిపోవుటయు వారికి గుమారులును మనుమలును లేకపోవుటయు మన కింతటి విచారమును శ్రమను గలిగించినవి. అది యటుండ, వారసానవయ్యెనని విచారము గలిగి మన రాణిగారికిఁ బుత్రస్వీకారము జేయువలెనని నేను బ్రయత్నముఁ జేయుచుండ మనరాణి—రాణియనుటకనోరాడలేదు—యహల్యాబాయి మనపైనధికారముఁ జేయనలెనని పెంచుకొనినని స్పష్టముగఁ జెప్పినది. అదిగాక నన్నడ్డమైన మాటలాడినది.

గోమో—అహాహా! యెంత దుష్కార్యము, ఆఁడుది రాజ్యముచేయుట కూడనచ్చినది.

దాల—ఆమెకు మామగారిచాపు కుఱ్ఱగుంటచాపు పంపుగయైనది. ఎంతకఠినరాలుగాకున్న కుమారుఁడు కడతేఱి మూఁడునూసములు కాలేదు. ఇంతలోనే రాజ్యమేలఁదలంచునా!

జస్వం—కొంపకు చచ్చెనని విచారముగాని, ప్రజలు తన్నేమందురో యనులజ్జగాని యామెను బాధించుటలేదు. రాజ్యకాంక్ష దుఃఖమును లజ్జనుగూడ మఱపించునుగదా!

మండి—కర్తవ్యాంశమును వేగమె విచర్కించుట మంచిది.

జస్వం—ఇపుడు నేజెప్పదలచిన దేమన్న మనమందఱము పరువుగల మహారాష్ట్రులము. శివాజికాలమునుండియు మనవారు పాదములకంటె మాన మెక్కువగనెంచినమాట నేను నిర్ణింప నక్కఱలేదు. ఇంతంత బలవంతులమై యింతంత బుద్ధిమంతులమై కటకట! తుదకు పనికిమాలిన యీఁడుదానిచేతఁ బరిపాలింపఁ బడవలసినంతటిదుర్దృష్టవంతులమైతిమి. ఈయీఁడుదాని పరిభుత్వమున మనకున్న గౌరవము నిలుచునా! మీరీమెచే నేలఁబడుట కిచ్చగలవారా! మీకు మీ సములేదా! శూరులుకారా! మహారాష్ట్రులకుఁ బుట్టలేదా! మీరు మహారాష్ట్రులగుదురేని యీమెను రాజ్యవిహీనురాలుగఁ జేసి పరితి విషయమును నామె యత్నమునకు విఘ్నము గావింపుఁడు. ఇది మీకు సమ్మతమేనా!

దౌల—సమ్మతమాయని యనుకుంటున్నారా! ఈఁడుదాని పాలనలో నెండుమూఁడు నెలలున్నందుకే సిగ్గుపడి తలపొట్టలోఁ బెట్టుకొనుచున్నాను. నీవెట్లుచెప్పిన నట్లు చేసెదను. ఈమెపరియత్నము భంగముచేయుటకు దేశముననున్న భిల్లులను సహాయము జేసికొని మనము దేశము కొల్లగొందము. అప్పు డామె లొంగును.

జస్వం—ఆమెమీఁదఁ గోపముచే నిష్కారణముగ నిరపరాధులగు పరిజలను క్షోభపెట్టుట మంచిదికాదు. మనమెంత కొట్లుకొన్నను, దేశమున కరిష్టము రాఁగూడదు. పరిజలసుఖము చెడరాదు.

గోమో—నే నిదివఱకే దీనినిగూర్చి కొంచె మాలోచించినాను. ఉదయపురమహారాణావారికి వర్తమానమంపి మన దేశమ్ముపై దండెత్తుమని పోరిత్సాహపెట్టి యతనికిఁ దగుసహాయముఁ జేయుట యుక్తము. భేతాళసింగుతో నే నిదివఱ కామాట తలపెట్టినాను.

జస్వం—రాజపుత్రుని లసాధ్యులు. తీసికొని నచ్చటనె గాని మరల నదల్చుకొనుట మన తాతతరముగాదు. అందుచే వానిని బిలు వవలదు. ఒకరిని బిలుచుటయే యుక్తమైన శ్రీ రఘునాథరావ్ను ర మ్మందము.

దొల—కొంచెమని భాగున్నది. (అని దుండిరావు చెవిలో) ఈజస్వంతరావుమెల్లగ రఘునాథరావ్ను రప్పించి తన మనోనధసిద్ధికై బ్రియత్నించుచున్నాడు మనము భిల్లుల నదలం గూడదు.

దుండి—అయ్యా, యింకొకవిషయము. మన రహస్యముల నెఱుగుటకు రాధాకాంతుడును, వానిలో నున్న శ్యామసుందరుడత్తును, ధర్మతపస్సుధారపోయుమన్నారట. వారు మనలను ఒట్టుపెట్టుదురట, జాగ్రత్త.

దొల—చెప్పుట మరచితిని. ఆకుట్టివాడు, శ్యామసుందరుడు, హైగ నీలుగుచున్నవాడట. ఓయీ, గోవిందాజీ, యేదోవిధంబెట్టి వానిని గడతేర్చెడుపాయము జూడుము. నీవు కొత్వాలుప్రతిజ్ఞా చేయగలవ్.

గోవిం—వాడక్కడ నన్నుఁగూర్చి వేలుచున్నాడట. వాని విషయమై యేమనిచేయుమన్నను జేయుదును. ఇక మన మరుగుదము లెండు.

జస్వం—మీరు నాపలుకుల కియ్యకొనిరిగనుక నేనాయెతో బ్రత్యుపకృతి వహించెద. ఆమెదగ్గఱ నాకుద్యోగము వదలియు, గోవిందుని బెదుకుకొనకయున్న నామెకు మాకు సంబంధము లేదనియు నామెకు నేనుత్తరము వ్రాసెద.

గోవిం—నా మాట నీవంటి వ్రాయకుము. నే నీకొత్వాలు పనిలోనుండియే నీకు నీమస్తసహాయములు జేసెదను. ముందుగా ను ద్యోగము మానుటెందుకు?

జస్వం—ఇంతటి ధైర్యమేనా నీది? ఓయీ దౌలతరావూ, నీవు మీయన్న భార్యను వివాహమాడెదవని విన్నాను. ఆపని మాత్రము నవ్వు. అట్లయిన మరుక్షణమే ఒరిజలకు నమ్మకముండదు.

దౌల—దానికేమిలే యెట్లో సాయిందనచ్చును. అప్పుడే నైనదా, మనమందిఱు మిండ్లకుఁ బోదముగాక.

అని యంగడును లేచి యుచితపరికారమున సెలవు గైకొని పోయిరి. సకారాము దేవరిముఖము విగ్రహమునలె గూర్చుండెనేకాని యొక మాటయు మాఁగడలేదని జస్వంతరావు సందియమందియుఁ గారణ మడుగఁడయ్యెను. అంతలోను గృహమునకేఁగిరి. గోపాలరావు సకారాముని వెంటఁబెట్టుకొని కొంతదవ్వుగా యచ్చట నతని చెవిలో మెల్లగా "ఓయీ స్వలాభపరాయణులు మనతాత్కాలికగు సీనిని నమ్ముకొని నాయుద్యోగము మానుకొందునా? యెటులోయి యెటువచ్చునో దౌలతరావుజస్వంతరావులు తమ తమ మనోరథముల నెరవేర్చేదలఁచియీ యెత్తులెత్తిరి. అని నేనెఱుఁగనా? ఏమైనను రాణావారిని వచ్చి నింబళ్కరముని గైకొమ్మని చెప్పుము. ఇంక నీవరుగుము. అని నొక్కపలికి వానినంపి తాను స్వగృహముఁ గదిగెను.

ఎనిమిదవపరిచ్ఛేదము.

"నేను మీముఖ్యమంత్రులలోనివాఁడనని మీరెంచుకొనుట లేదు. అట్లు మీరెంచుకొనినపక్షమున నా యాలోచనమునకు మీకు చెవియొగ్గియుండుము. పుత్రీస్వీకారము చేసికొని నిర్మూలమయిన హోల్కారునంశమును నిలుపుటని హితోపదేశము కొనర్చితిని. కానీ నేనెగ్గుచేయలేదు. అయినను నామాటలు విషభోజనమువలె మీకు రుచింపవయ్యె. మతిలేని వృద్ధజంబుకమయొక్క మాటలను జితుకులమంట

వలె వేగిరపాటుగల పడుచువాని కార్యకలాపాలను, నమ్ముకొని వారు మి
మ్ములద్ధరింపఁగలరని చిరకాలమునుండి రాజ్యమునకు మీకు నమిత్రోప
కారమొనర్చిన మాసనీయులైనవారిని నిరాకరించితిరి. వారు మిమ్ము దో
హముచేసినపుడే మీరు పశ్చాత్తాపముకొంది మరల మమ్మాదరింపఁగల
రు. ఇంక నేను మీవాఁడనని నాయందాశయుంచుకొనవద్దు. నేను మీ
కును మీరాష్ట్రమునకును నిష్టుఁడనని మీరెంచినారుకాఁబట్టి నేనిక్కడ
యుందును. కుమారుని బెంచుకొనలేని మీయొద్ది నేనుద్యోగము చేయ
ను. ఇవి తీర్మానితార్థిగ నేను వ్రాసినమాటలు. ఇంకమీఁద తిరుగులేదు."
అని యున్న లేఖను జగుప్సగొనుచు మహారాణి యహల్యాబాయి తన
గదిలో నొక పీఠముపైఁ గూర్చుండి నదమునుచుమమ ముక్తాబాయి జాబు
నుగూర్చి యడుగు ప్రశ్నలకుఁ బరాకుగఁ బ్రత్యుత్తరమిచ్చుచుఁ గతిత
న్యము నూహించుచు రాధాకాంతుని నిమిత్తమెదురు చూచుచుండెను.
అంతలో రాధాకాంతుఁ డడుగిడెంచి యనుచితముగఁ దనరాకకు నమ
స్కరించి యుచితాసనమునఁ గూర్చుండెను. ముక్తాబాయి చిన్నతనము
ననుండి రాధాకాంతునియందుఁ బితృభావమునుంచి గౌవించుటచే నతని
యొద్ద ఘోషాప్రభృతి యక్కఱలేక యధేచ్ఛముగ మాటలాడును. మ
హారాణి యంత రాధాకాంతుని మొగమునైపుఁజూచి 'యీచపలత్వా
రమును సీనెఱుఁగవు కాఁబోలును. ఈ చీటి చదువుకొమ్ము" అని యాయు
త్తరము నతనిపైఁ జాచెను. అతఁడాయుత్తరము నాద్యంతాలాగిముగఁ
జదువుకొని విస్మయముతో నొకమాఱు గుండెకొట్టుకొని 'అమ్మా జ
స్వంతరావెంతవాఁడయ్యెను. ఇంతవాఁడగునని నేనెన్నఁడు నెఱుఁగను.
అమ్మా వ్యవహారము శక్తిమించి రాగమునఁ బడినది. మనము బాగ
త్తగ నుండవలె" నని చెప్పెను. అనవ్రుఁడు నాదేవి 'ఇటువంటి తుచ్ఛ
లు వేయి పన్నుగడలు పన్నినను నేను బెదరను. వారికి వినాశకాల
మాసన్నమగుటచే నిట్టిబుద్ధులు పుట్టినవి. వారు నాకు లోఁబడకున్నను

వారిప్రాణములు నాఖడ్గమునకు లోఁబడకమానవు. కాని మనకు నెవ్వరు కృతఘ్నులుగ నుండరో వారినందఱఁ బోనిమ్ము" అని ప్రత్యుత్తర మిచ్చెను. రాఘూకాంతరావాపులుకుల నాలకించి రాశి మనోధైర్యమున కుబ్బి "శివనానా మన కాప్తుఁడు. అతని నింబపుఁ ముదుంచుటలో మీరు మంచిపని చేసినారు. గోమోజీరావు కొత్తాలోచనకూడ మంచివాఁడనియె తోఁచుచున్నది. తుకాబాయిహోల్కారు కుక్కవంటి విశ్వాసము గలవాఁడు. కాని పిచ్చుఁడుగుంటచే నానికి గొప్పయుద్యోగమిమ్ముఁదగదు" అని యుగ్గడించుచుండ సతనిమాట కడ్డమువచ్చి రాశి "నంశము చేత నీచుఁడైనను గుణములచేతను రాజభక్తిచేతను మన తుకాజీయున్నాఁడు. అందుచే నానికి సైన్యాధిపత్య మొసఁగితిని. గోమోజీరావు సంగతి నిశ్చయముగఁ జెప్పఁజాలను. నీవాఁడుచున్నట్లు వాకబుచేయుచుండుము. కాని నీకింకొక నాకు నెక్కడెక్కడనివిచారము పుట్టినది. ముక్తాబాయి కలతఁబడియున్నది. ఆమెతెమ్మునినిమిత్తము బెగపెట్టుకొనినది. మనోవ్యాధికి మందులేదుగద! దీనికేమియుపాయము చేయునలెనో యెఱుఁగ" నని పలికెను. అప్పలుకులు విని రాఘూకాంతరావు, రాశితో నిట్లనియెను. "అమ్మ నిజముగ బెగపెట్టుకొన్నది. మనము తమ్ముని మీఁద కిరుగికొనఁజనఁదెరము నామె కుత్సాహజనకములగు పలుకులు చెప్పువారుండవలయు. అట్లు చేయుటకు మీకు తీరికలేదు. నాదగ్గఱ నొకదాసియున్నది. ఆమెబహుచమత్కారికిఫలనేర్చును. ఏపువ్వారైనకైన నామె మొగముచూడఁ సకలదుఃఖములు పోవును. ఆమెను నేనక్కడ కంపెదను. ముక్తాబాయి నామెగు జతఁజేయుఁడు. అంతట నామెదేహమునఁ గల రుగ్మతి నశించును. ఇఁక నే సెలవుగైకొని పోయివచ్చెదను. కానియముగ మంచినాఁడ దౌలతిరావు విషయమై యేమిచేసినారు. స్త్రీరాజ్యమేలుచుండ స్త్రీకి మాఁగొనము దక్కకున్నచో నింకఁ జెప్పనదియేమి? అన్నియు ముగిసినపెనుక మీరుకనుగొన్న నేమిలాభము?

ఆమె ప్రాణత్యాగము చేసికొనక మునుపే యీమె పాతివ్రత్యము చెడకమునుపే, మీరు సాయము చేయనలెను." అను రాధాకాంతుని కడిమోక్కులచే రాశికి రోసము జాలియుఁ గల్గినంతన నామె "మీయీ నేను జీవించియుండిన కమలాబాయికి మానభంగమగునా! దౌలతరావును నిలిపించియిపుడే మందలించెద. ఇదివఱకే రమ్మని వానికి వర్తమానము బంపితిని. ఎంతకష్టమున్నకైన నోర్చి యీమెయొక్కింతు నీవింక భయమ్ము దౌలతరావు నచ్చవేళయైనది" అని పలికెను. రాధాకాంతుఁడందుకు సంతసించి సెలవ్తగొని స్వగృహమున కరిగి కమలాబాయి స్థితిఁ గనుగొనుమనియు నామెతోఁ గొన్ని రహస్యములు జెప్పుమనియుఁ దనభార్యవద్దకు యీమెమిషయమ్మై పంపెను.

రాధాకాంతిరా వరిగిన యొక గడియలోపున దౌలతరావు తన యేలిక దర్శనమునకువచ్చి గుమ్మముఁదుడి తనరాక దెలియఁబఱచెను. లోపలికి రమ్మని సెలవియ్యఁగోడనే మొగమున లేని గాంభీర్యమును దెచ్చిపెట్టుకొని మొలలో నొకచేఁ బిపాయమీదఁబడ జరుగునేమోయని ప్రాణసంరక్షణార్థమ్మై తెచ్చిపెట్టుకొన్న కయిదూను గనఁబడకుండ జేబులోనికిదిగి రాశిసన్నలుచేసి నాట్యాంగనమన్కారి మొదల్చి నిలువబడెను. రాశి నాలుగు నిమిషములు వానివంకఁజూచి కూర్చుండుమనెను. తదనంతరం వారియుభయులకు నిక్కింది సంభాషణ జరిగెను.

అహా—పాపము మీరాయన్నగారు పోయినందుకు మాకు చాల విచారముగనున్నది, ఈవేళకు నాలుగురోజులకాదా మీకు చెడ్డకష్టము వచ్చినది.

దౌల—(తలవంచి) ఏమిచేయఁగలము. కాలనశ్యము.

అహా—ఆతనిభార్య యొక్కఁడనున్నది, కొత్తగాఁ బెండ్లియైన దఁట కాదా?

దౌల—ఇక్కఁడనేయున్నది. పెండ్లికాలేదని చెప్పుచున్నారు.

అహ—ఛీ ఏమిమాటలు, నాదగ్గఱకూడ నట్లెయనెదవేల? నీ వాసెను బలవంతముగ వివాహమాడయత్నించుచున్నావట, నారాజ్య ముఁబోనీవు దుర్మార్గము చేయకుము. ఇటువంటివానిని క్షమియింపను. అ న్నభార్యను బెండ్లియాడుటకు నీకు సిగ్గులేదా?

దౌల—అమ్మా! నే నాసెమిషయమై యట్టి దుష్కార్యము దల పెట్టలేదు. కిట్టనివారు చెప్పిన యబద్ధముల నమ్మి మీరు నన్ను శి క్షింపఁ దలంచుచున్నారు. నే నట్టిపనిఁచేయుదునా? అన్న భార్య తల్లి కాదా? పెండ్లికాలేదని నేను స్వీకరింపఁ దలఁచితిని. పెండ్లియైనమాట నిజమైన నాకాసెవద్దు.

అహ—సగే. జస్వంతరావు మాపై నలుకనహించినాడఁట. నీవును నందుఁజేరినవాఁడవేనా? ఇంక నీవంటి శూరులెందఱు—

దౌల—రామరామ! నే నేపాపమెఱుఁగను మీపాదములతోడు శ్రీవిశ్వేశ్వర స్వామివారితోడు. సెలనైన జస్వంతరావును బట్టియి చ్చెదను.

అహ—తన ప్రాణముల కాసపడవద్దని జస్వంతరావుతోఁ జెప్ప ము. మీరందఱు చచ్చినట్లు భావించుకొనుఁడు. ఇఁక నీవుపో.

అని యహల్యాబాయి దౌలతరావునంపెను. దౌలతరావు నో టికివచ్చినన్ని యనృతములాడి రాణి యాగృహమునకుఁ బాతుకీడు కా కుండ పులినోట బడి తప్పించుకొనిన మేకవలె సంతసించుచుఁ బోయెను. అట్లు దౌలతరావింటికి వచ్చునప్పటికి భార్య దుర్గబాయి గృహమునందు లేనందున నిదె సగదని కామబాధావినశుఁడై కమలాబాయియొక్క కమలములవంటి పాదములపైఁబడి తన్ను వివాహముచేసికొమ్మని యా మెను బహువిధములఁబ్రార్థించెను. కమల భయసంభ్రమములతో వ డఁకుచు నాతని దనపాదములతోఁదన్ని యాడరానిమాటలాడి యనేక విధముల నిందించి రోదనముచేసెను. మన్మథబాణముచే దేహము

చిల్లిపడ ములుకులవంటి యామెపలుకు లంతపనిఁ జేయువయ్యెను. సిగ్గత
ని నీవఱకే విమచుటచే సిగ్గు వాని కగుపడదయ్యెను. అందుచే నాతఁ
డు వడకుచున్న యావన్నెలాఁడిని గట్టిగఁ బట్టుకొని సందిటఁజేర్చి యూ
లిఁగనసౌఖ్యమునుకొఱకు యత్నించుచుండ నామె బెదరిన మార్జాలమువలె
నొడలెల్ల రక్కి యఱచునాఁగెను. ఆమె బరుకులు వాని యంగములనుం
డి రక్తము స్రవింపఁజేసి కుంకుము నలందుకొన్న పెండ్లికుమారుని విలా
సము నతని కొసఁగెను. అంతలో దుగ్గనచ్చి తలుపుఁగొట్టినందున కమల
యామెకు తలుపుఁదీసెను. దాలతరావుచేసిన చర్యలను దుర్గ కమల
ముఖమున విని యిట్టిమగనికి దాను భార్యగానుండుటకు సిగ్గుపడి కమల
నూరార్చి మగనిని తూలములవంటి మాటలతో నొప్పించెను. కాని న
ల్లరాయివలె నతఁడు నిరుత్తరుఁడై కమలను నశముచేసికొను నుపాయ
మును వెదకుచుండెను ఇట్లతఁ డాలోచనలు సలుపుచుండఁగానే సూ
ర్యుఁడు పశ్చిమశైలశిఖరము నలంకరించెను. రాత్రి యందఱు భోజనముచే
సి పండుకొన్నతరువాత నిదాసక్తులై రి. రెండుఘాములరాత్రి యైనత
రువాత దాలతరావు తాను నిద్రించుచున్న గదివిడిచి తళతళ మెఱయు
చున్న ఖడ్గమునుగేలఁబూని కమల శయనించుగదిఁ బ్రవేశించి, ''దురా
త్మురాలా, కమలా నీవు నాకు నక్కఱకురానిదానవు. నీవుండిననేమి
చచ్చిననేమి? నిన్నిపుడు చంపివేయుదును.'' అని ఖడ్గ మామెమెడమీఁ
దనుంచి యొకయేటున వేయఁ గత్తి నెత్తెను. అంతలో నామెముఖవికాస
చందికలు కోపావేశాంధకారమును బాపినందున, ''ఈమె నిపుడు చంప
ను ముందుముందీమెచెప్పక నావశముకాఁగలదు కాకపోయినచో నపుడే
తుదముట్టించెద'' నని తన దుష్ప్రయత్నము మాని మరల లోనికిం జని
నిద్రించెను. నాలుగుగడియలరాత్రియుండఁ గమల మొగమున మేలిము
సుఁగు దిగజారవేసికొని యెవరితోడము జెప్పక గృహమునుండి వెడలిపో
యెను. ఎక్కడికరిగినదో యెవ్వరు నెఱుఁగరు. ఉదయమున దుర్గయు

చాలతరావును గమలం గానక కలనలపడి గుండిరావును లక్ష్మణుని వె
దకుమనిపంపిరి. అందు దుండిరావెచ్చటనో గంజాయిదాగ్గిరి మత్తుగొని
పండుకొని నాయంకాలమునవచ్చి కమల కనబడలేదనిచెప్పెను. దీపము
లు పెట్టినతరువాత లక్ష్మణుడు వగ్గుకొనుచునచ్చి చాలతరావుతో
రహస్యముగ, "అమ్మా నల్లమందు చల్లగోరే లోనున్న నూతిలోబడి
కమల చచ్చినది. శవమొకగిడియక్రిందట తేలినది" అని భయపడుచు
జెప్పగాలకరావు తెలియుంచి, "నన్నే భయపెట్టుమేము నేను చేయనలసినపని
తానే చేసికొనినది. కాని దెబ్బలకిదలియుండక దహనముచేయుడు."
అని పలికి నాలుగురూపాయలిచ్చి వానిని దుండిరావునుండంపెను. వీరు
వుభయులొకటిరెండుగడియలలోనే నూతిదెసకుపోయి వొకమృగ్గుడుని నొక పు
రుషుడానిని నల్లని శవమునుజూచి మిగులించుదుండిరి. అందు
మృగ్గుడు, "అమ్మానిన్ను బలవంతమరణము పాలుచేయుటకే వానికిచ్చి
పెండ్లిచేసిపిని. కాకున్న వో సీమలాది కింత చేటుకాలమునాదు. అనివిల
పింప నందు పనుపువాడు వానినిమార్చి యిదియేమువాదగిన సమయ
ముగాదు. ఎవ్వరోవచ్చుచున్నారు పదపద యని వానిని గెంటుకొనిపో
యెను. తరువాత దుండిరావును లక్ష్మణుడును మెల్లగా శవమును బయ
టికిదీసి మోసికొనిపోయి దహనముచేసిరి.

తొమ్మిదవ పరిచ్ఛేదము.

ధరణీమనోహరు గాలపురుషుడు ఎట్టిన ధనశ్చత్రీమునలె చం
ద్రికడు గిగసభాగము నలంకరించి చెట్లకిం బర్వతములకు సమస్తపదా
ర్థములకు సిగ్ధేనుపూతపూసిన తెఱంగున తన వెన్నెల వ్యాపింపజేసివాని
కపూర్వభావమ్ము నొసంగెను. అవెన్నెలలోనే దన యజమానురాజ్ఞ
శిరసావహించి మండిరావు మహేశ్వరపురసమీపమునసున్న గూడెము

జేరి యందున్న ఋషి కుటీరమున బ్రవేశించెను. ఋషి వానిం జూచి యాలింగనముజేసికొని, "నాయనా! దుండీ! నీవు వచ్చితివా! మన రాజ్యపు మృతినొందినవారి సంగతులు దెలుపుటయే యేమి యని యడుగుటయు నుండిరాజు వారికి నుద్దేశమునుచెప్పుటకు యత్నించు నుండి వింతిలో దీపుక కాయుడను మహోన్మత్తుడగు నొక రక్షసుని మనుష్యుడు కుటీరమునకు వచ్చి వారి సంగతులు కాలకేయులుగానించెను. అప్పుడుషుని నిద్దేశము కాయముకింకరులు రాంచెము లల్లసై జుల్లువలె నతిదీ ఘకాయులయుండిరి. అతిభయంకరమున నున్నవారిన్న ముఖములను దమకాలపు మనుష్యులను చూచినంతనే నుండుకోపన్న నెమలి పింఛములను తుపాకులను ధరించి నవారిం గుర్తుపట్టిన ప్రకారమును చేసినన్న గుండ్రిగొట్టియు నతిపెద్ద స్వరమెత్తి రాక్షసుల నరించు నాటవికుడని తెలియుచేయుము. చింతినిప్పుల వానుండుము వాని కిన్నుగినవనుండి నెమలి పింఛపు రాతిగుండెల గుండెలా ప్రసక్తిగూడ భయంకరమై యుండెనని వేరొక చెప్పనదయేమి? అత్యంత బలులం బ్రిక్కేకించి తన మోటమహాదాస్థిపుమాటలతో నిట్లనియెను. "తాంతియా రాలేదా? ఈనుండిరాజు నచ్చి మీతో నేమి చెప్పినాడు మనమిత్రుడు చప్పినట్లు చేయనిచ్చినా?" అనియడు ఋషి, "ఏమీ లేదా! వచ్చికూర్చుండుము" అని నిమ్మళముగి, "విచారింపవలసిన యంశములు, కుండిరాజుచెప్పినమాటలు లేదు." అని యందేశ మెఱిగింపు మని దుండిరాజును హెచ్చరించెను. అనంతరము దుండిరాజు మెల్లమెల్లగా నిట్లు పలికెను. "ఏయీ లేండాకిల్లుడా! మన పుణ్యము పుచ్చినది. జస్వంతిరావు, దొలతిరావు, గోమోజీరావు మొదలగు పెద్దలు యు రాజుతోడ బగసాధింప గిత్తికట్టినారు. అందుచే నీవును నీభిల్లసైన్యముతో వారికి సహాయమగిచ్చి రాజీ నెదిర్చితివేని యుభయులకును లాభముండును. నీవు దోచుకొన్నసొమ్ము పోవేగొక్కమ్ము. అదిగాక మలహారురావు హోళ్కారు మరణము నొందునపుడు తన మనుమఁడు

చచ్చునేని కోడలు మరల నొకని దత్తు చేసికోవలయునని మరణశాస నము వ్రాసినాడు. వారి బందుగులకుట్టవాడె యున్నాడు. మన వా రాబాలుని హోల్కరుగజేసి కొద్దిదినములలోఁ బట్టాభిషేకముఁ జేతురు. క్రొత్తహోల్కరునకు మీరు సహాయముఁ జేయుఁడు.

ఋషి—ఆహోల్కరును నే నెఱుఁగుదును. ఆహాహా! మిక్కిలి బాగున్నది. గండా, నీకు సందేహమెందుకుఁ? అహల్యాబాయి సంహాసనమువీఁదనుండదు. రాఘూకాంతరావుతోఁ జెప్పినాను. శ్యామ సుందరిదొక్కి నాతోఁ మాటలాడినప్పుడు నేను వారిపక్షము పల్కితినిగాని నేను వారి సంహాసనము జూచువాఁడను. మల్హారురావు నాకపకార ముఁ జేసినాఁడు. ఆకని నేనిపుడు తీర్చుకొందును. దేశమును మంగలము లోఁ బెట్టి వేఁచివేయువలెను. నీ రెండువేలభిల్లసైన్యము తోఁ దోఁపుడు నెంటనే యారంభింపుము. నీకు నాదీనత నిచ్చెదను. పల్లిలకు నానయ స్సునుబట్టి నాపై మిగుల భక్తిగలదు. వారు నా మాయూసమువ్రేళ్ళు నఁబడి మునిఁగినవారలు. నీవు జంకకుము.

గండాభిల్లీపలుకుల నాలకించి యడవిజంతువునలె ఖణిల్లని యొకి వింతకేకఁ వేసి యిదిసుఁడి, యిదిసుఁడి, నాతమాషా చూడుము. ఈపని నెఱ నేరునేని నీరు దున్నపోతులను శ్రీ కాళికి బలియిచ్చెదను. దొరికిన యెడల మనుష్యుని బలియిచ్చెదను. దుండీ నేనిందులకు సమ్మతించితి నని మీదొలతురావుతోఁ జెప్పుము" అనెను.

దుండి—మల్హారురావు మనయీబుషికి నపకారముఁజేసెను అహల్య కమలాబాయిని వివాహమాడవద్దని దొలతరావును నిందిం యనరాని మాటలని పరిభవించినది. అదిగాక కమల నూతిలోఁబ మృతినొందినది. కాఁబట్టి దొలతరావు రాఘోసైన్యల కసిఁ దీర్చుకొనుట కుఁ మిమ్ము గలియుఁగోరినాఁడు. ఇది బుషికిని మీకును నిష్టమ

ప్రభువుతోఁజెప్పి కొత్తహోల్కారు పట్టాభిషేకప్రయత్నములు చేయుచుండెదము. నీవును దోఁపుడు నారంభింపుము.

అని చెప్పి బుుషికి నమస్కరించి గండాభిల్లుకొన్న సెలవుఁ గైకొనఁబోవుచుండ నొక మనుష్యుఁడు పదునేడుసంవత్సరముల బాలుని నొకని వెంటఁబెట్టుకొనివచ్చెను. ఈవచ్చినమనుష్యుఁడు సర్వలక్షణముల గండాభిల్లుకంటె నెక్కువ విలక్షణముగాను, నెక్కువ భయంకరముగాను నుండెను. కాని యతనికంటె నొక యగయడుగుపొట్టి. గండాభిల్లునికంటె పొట్టియగాక యతఁడు వానికంటెఁగూర్మిరుఁడు. వెంటనున్న బాలుఁడు గడగిడవడఁకుచు నెట్టివెట్టిచూపులు చూడసాగెను. అతఁడు సౌందర్యశాలి. తాంతియాభిల్లు బాలునితోఁ బుుషి కుటీరము వీడి గండాభిల్లుఁ జూచి, "ఓరీ నీనిమిత్తమ్మా మీసుందరుఁడగు పిల్లవానిఁ దెచ్చినాను. పుణ్యాహనుండి యీ కుఱ్ఱవాఁ డీందూరునగరమునకుఁ బయనమై పోవుచున్నాఁడు. ఈతని నీయిష్టమువచ్చినట్లు చేసికొమ్మ్మా" అని యబ్బాలుని చేయిపట్టి లాగి చూపెను. బుుషి వానిమొగమును గీపుపులెఁగునఁ బరీక్షించిచూచి, "ఈతఁడు కాళికి బలినిమిత్తము పయోగించును. తీసికొనివెళ్ళి బలియిమ్మ్మా" అని యుత్సాహముగిల్లునట్లు పల్కెను. పలుకు బయు నబ్బాలుని గుండె జల్లుమని యొడలెల్లఁ జెమటలు పట్టును. పట్టిన తోడనే, "అయ్యో" యని కేకవేసి గుభాలున మూర్ఛిల్లి నేలనాలినమో మనలేఁబడి స్మృతిదప్పియుండెను. తాంతియా వానిసిఁజూచి మహాకోపముతో "దొంగవేషము వేసెదవా? బద్మాష్" అనికొరడాతో చెళ్ళుచెళ్ళున వీఁపుపై రెండు చరపులఁదరిచెను. కాని భయావేశమె కవచముగాఁ గలయబ్బాలుఁడు దెబ్బలవలన మేలుకొనఁడయ్యెను. "ఇప్పుడే యీతని బలిపెట్టుదమురా" యని తాంతియాభిల్లు గండాభిల్లుని వెంటఁబెట్టుకొని యబ్బాలుని శవమువలె మోసికొనిపోయిరి. ఈబాలుని ప్రాణములనే ట్టిన రక్షింపనలయునని దుండిరావునకు సముద్దేశము గలిగినది. కాని

చచ్చునేని కోడలు మరల నొకని దత్తుఁజేసికోవలయునని మరణశాస నము వ్రాసినాఁడు. వాఁడు బందుగులకుఁబ్రువాఁడె యున్నాఁడు. మన వా రాబాటుని హోల్కారఁగఁజేసి కొద్దిదినములలోఁ బట్టాభిషేకముఁ జేతురు. క్రొత్తహోల్కారునకు మీరు సహాయముఁ జేయుఁడు.

ఋషి—అహోల్కారును నే నెఱుఁగుదును. ఆహాహా! మిక్కిలి భాగున్నది. ఇండా, నీకు సందేహమెందుకు? అహల్యాబాయి సిం హాసనమునిఁదనుండదు. రాఘూకాంతరావుతోఁ జెప్పినాను. శ్యామ సుందరదత్తు నాతోఁ మాటలాడినప్పుడు నేను వారిపక్షము పల్కితినిగాని నేను వారి సంపాదనము జూచువాఁడను. మల్హారురావు నాకపకార ముఁ జేసినాఁడు. ఆకని నేనిపుడు తీర్చుకొందును. దేశమును మంగలము లోఁ గట్టి వేఁచినవేయువలెను. నీ రెండువేలభిల్లసైన్యముతోఁ దోఁపుడు వెంటనే యీరంభింపుము. నీకు నాదీవన నిచ్చెదను. ప్రజలకు నానయ మ్మునుబట్టి నాపై మిగుల భక్తిలదు. వారు నా మాయూహమువ్రాసి ముని గిన వారలు. నీవు జంకకుము.

ఇండాభిల్లీపులుకుల నాలకించి యడవిజంతువునలె ఖణిల్లని యొక వింతకేక వేసి యిదిసరి, యిదిసరి, నాతమాష చూడుము. ఈపని నెఱ వేరునేని నూరు దున్నపోతులను శ్రీ కాళికి బలియిచ్చెదను. దొరికిన యెడల మనుష్యుని బలియిచ్చెదను. దుండీ నేనిందులకు సమ్మతించితి నని మీదొలతురావుతోఁ జెప్పుము" అనెను.

దుండి—మల్హారురావు మనయీఋషికి నపకారముఁజేసెను. అహల్య కమలాబాయిని వివాహమాడవద్దని దొలతరావును నిందించి యనరాని మాటలని పరిభవించినది. అదిగాక కమల నూతిలోఁబడి మృతినొందినది. కాఁబట్టి దొలతరావు రాఘోపైఁగల కసిఁ దీర్చుకొనుట కుఁ మిమ్ము గలియఁగోరినాఁడు. ఇది ఋషికిని మీకును నిష్టమని

ప్రభువుతోఁజెప్పి కొత్తిత్తహోల్కారు పట్టాభిషేకపర్యత్నములు చేయుచుండెదము. నీవును దోఁపుము నారంభింపుము.

అని చెప్పి ఋషికి నమస్కరించి గండాభిల్లుకొండ సెలవుఁగై కొనఁబోవుచుండ నొక మనుష్యుఁడు పదునేడుసంవత్సరముల బాలుని నొకని వెంటఁబెట్టుకొనివచ్చెను. ఈవచ్చినమనుష్యుఁడు సర్వలక్షణముల గండాభిల్లుకంటె నెక్కువ విలక్షణముగను, నెక్కువ భయంకరముగాను నుండెను. కాని యతనికంటె నొక యరయడుగుపొట్టి. గండాభిల్లునికంటె పొట్టియగాక యతఁడు వానికంటెఁగూరిరుఁడు. వెంటనున్న బాలుఁడు గడగడవడఁకుచు నెట్టినెట్టిచూపులు చూడసాగెను. అతఁడు సౌందర్యశాలి. తాంతియాభిల్లు బాలునితోఁ ఋషి కుటీరము లోఁ గండాభిల్లుని జూచి, "ఓరీ నీనిమిత్తమై మీసుందరుఁడగు పిల్లవానిఁ దెచ్చినాను. పుసహోనుండి యీ కుఱ్ఱవాఁ డిందూరునగరమునకుఁ బయనమై పోవుచున్నాఁడు. ఈతని నీయిష్టమువచ్చినట్లు చేసికొమ్ము" అని యబ్బాలుని చేయిపట్టి లాగి చూపెను. ఋషి వానిమొగమును గీపుపులెలుఁగునఁ బరీక్షించిచూచి, "ఈతఁడు కాళికి బలినిమిత్తము పయోగించును. తీసికొనివెళ్ళి బలియిమ్ము" అని యుత్సాహముగల్గునట్లు పల్కెను. పలుకుటయు నబ్బాలుని గుండె జల్లుమని యెడతెల్లఁ జెమటలుపట్టెను. పట్టినతోడనే, "అయ్యో" యని కేకవేసి గుభాలున మూర్ఛిల్లి నేలనాలినమోమునలెఁబడి స్మృతిదప్పియుండెను. తాంతియా వానిసిఁజూచి మహాకోపముతో "దొంగవేషము వేసెదవా? బద్మాష్" అనికొరడాతో చెళ్ళుచెళ్ళున వీఁపుపై రెండు చరపులఁజరిచెను. కాని భయావేశమె కవచముగాఁ గలయబ్బాలుఁడు దెబ్బలవలన మేలుకొనఁడయ్యెను. "ఇప్పుడే యీతని బలిపెట్టుదమురా" యని తాంతియాభిల్లు గండాభిల్లుని వెంటబెట్టుకొని యబ్బాలుని శవమువలె మోసికొనిపోయిరి. ఈబాలుని ప్రాణముల నెట్లయిన రక్షింపనలయునని దుండిరావునకు సముద్దేశముఁ గలిగినది. కాని

యూమాట వారితోఁ జెప్పినచో వారుతన్నే చంపుదురని భయపడి యూరకుండి మెల్లగా వచ్చి నాగియొద్దకుఁ జనెను.

ఇదిమొదలు కొన్నిగినములకే దేశమునం దక్కడక్కడ బందిపోటులు కన్నువుగొనఁగతెనములు దాడులు గొట్టుటయు నారంభమై దేశమంతయు వల్లకాడికిఁ బ్రాకుకొనాగెను. స్త్రీలను జెరపట్టుట దొంగతనము మాన్పి మానపాణములకును మర్యాదలకును భంగములేకుండఁ జేయు జనులందఱు రాణితోఁ మొఱ్ఱలుపెట్టుకొని యీరాజ్యమునుండి పారిపోవుదుమని చెప్పిరి. నిరంతరమును గార్యములు చక్కఁదీర్చుటతో యగుటచేతను, జనులు పూలులవలె నేఁడుబడుటచేతను అహల్యాబాయి ప్రజల ధైర్యమును ఒన్నిసైన్యములోనిహామును దన యుద్ధాయస్థితియు నరాజకమును జూచి విసిగి చేయునది లేక మంత్రితయయి రాజ్యభారమును విడిచి మంత్రులకు లోఁబడుట యుచితమని యోచించుటకుఁ గూడ సిద్ధమయ్యెను. అందుండి, రాఘోబాదాంతపు శ్యామసుందరునిఁ బిలిపించి యూమె వానితో నిట్లనియెను. "అయ్యా! ఇఁక నారాజ్యమెందుకు? నేను దీనినివదలి తాఁకనమాముఁడే పీష్వేకొన్నిలక్షలవార్షికధనముల నాశ్రయించుట మంచిదని తోఁచుచున్నది. ఎరమఅహల్యాబాయి నిష్కారణముగ నూతిలోనఁ చచ్చినది. ఆకేటిమను బట్టుకొని యూపాపాత్ముల శిక్షించువారు లేరా? మీరు మిక్కిలి దస్వాతిరావు నేరణాచే రఘునాథరావు మఱచి దండెత్తిపోయిరట! అది నిజమని నే మ్వా సభలోనున్నదాదాతోక్లా తెనతోఁ జెప్పవని మఱక్కిష్ణపంతు నిన్ననే పునహానుండి వచ్చి చెప్పినాఁడు. భిల్లులొకమూల ప్రజలను మాడ్చుచున్నారు. ప్రజలు నాజనమున కుసూరుమన్న తెరువాత నారాజ్యమెందుకు? పన్నులున్నచో కొన సుఖియించుటకా! నే నేమిచేయుదును" అని నిర్విణ్ణురాలై ఏలుకు మహారాణిని జూచి రాధాకాంతుఁడు, "అమ్మా! యీ దురాత్ములు లోఁబడకపోరు. పాపమెన్నఁడును నెగ్గదు.

నేను, శ్యామసుందరదత్తు, తుక్కాజీ, శివనానా జీవముతోనుండ నిందూరు రాజ్యలక్ష్మీ యాదురాత్ములచేఁ జిక్కదు. మీరు మాకు ధైర్యము చెప్పనలసినది. మీరిధైర్యపడకుందురేని మే మెంతెంతకార్యములనైన నాధింపనేర్తుము. విచారమువద్దు. అమ్మా యీ ముక్తాబాయికి శరీరమున సుఖముగనున్నదా? దానికి యెట్లున్నది' అని పలుకఁ బహాల్యాబాయి, ''నేను మిమ్మ్ల నమ్మియున్నాను. నీవును, శ్యామసుందరదత్తునుబోయి దొంగలఁ బట్టుకొనుఁడు. మతియొకవిచారము నాకులేదు. నీవు పంపిన దాసిమూలమున నాకూఁతురు బ్రతికినది. అది కుశలమత్కారి. ఏడ్చువారిని నవ్వించును. సీతాబాయి మొగముఁజూడ నన్నివిచారములు నశించును" అని చెప్పెను. శ్యామసుందరుఁ డంత, ''అమ్మా యిఁక నేనును రాధాకాంతరావు గారును సరిగి దొంగిలలో ముష్కులఁ బారి ణములతోఁ దెచ్చి మీ కప్పగించెదము. సెలవొసంగుఁడు పోయెదము. తుక్కాజీని సైన్యముతో సిద్ధముగ నుండుమని యానతిండు" అని రాధా కాంతరావును దత్తును రాణిని వీడ్కొనిపోయిరి.

పదియవ పరిచ్ఛేదము.

సూర్యరశ్మి యెట్టిదో యెన్నఁడు నెఱుఁగనట్టి చీమదూరని చిట్ట డవియనిచెప్పఁదగిన వింధ్యపర్వతపాంతి వనభూమియం దొకచోట, కొండగుట్టలచే నావరింపఁబడు నొక కోనలో నొకనాఁ డుదయమున నాకాశమును బీటలువారఁజేయుమహాకోలాహల ముదయించెను. అడ వి మృగములవలె ఫిరంగాది భయంకర ధ్వనులతోడను భిల్లులాదఱు మహావేశమునొంది భక్తపారవశ్యముచేత నెదుట వృక్షమునఁ గట్టబడిన బాలకునిపై దృష్టులు నిగుడ్చిరి. ఆబాలకుని శరీరమందంతట జేగురు గ్రందము పూయబడెను. మొగమున నెఱ్ఱని కుంకుమబొట్టు పెట్టియప్పు

డప్పుడె యంటఁబడిన తలనుండి నీటికణములు జార వికచారవిందములఁ
బోలు రెండుకన్నులనుండి బొమ్మజలము లొలుక నా బాలకుండు భిల్లు
లనలన శ్రీ కాళిక బలియూఁబఱుటకు సిద్ధముగ నుండెను అతని హృ
దయస్థాదు ఖమును వేఱికన్నీరు తెలుపుచుండెనేకాని మాటలూటలు
తెలుపుటలేదు. నెనుక శాంతియాభిల్లు తోఁబుట్టువొన్న సుందరా
కారుఁడగు బాలుఁడాదినమున గండాభిల్లుచే దమదేవతకు బలియూఁబ
డుచుండుటయే చూచి కోలాహలముచకుఁ గారణము. అంతశాంతి రస
మున నోలలాడుచు భిల్లులు భిల్లాంగనలుఁ బల్లినలె చెట్టుఁ కింటిపెట్టు
లని యనితదుఃఖసమున నీవత్స యమలోకపర్యాణమునకు మూట
గట్టుకొనెను అప్పుడు వారిలోకులపెద్ద తళతళ మెఱయు ఖడ్గముఁబూని
యెటుచుండ నచటకుటకు సులువుగ నుండుటోయని కత్తి మెఱపైనిడి భిల్లు
లు సింహనాదముసేయ భిల్లాంగనలు చప్పటులు చరుచ నొక్కవేగమున
వేసెను. ఆవేగమునో బాలుని శిరము తెగి నేలఁ బడవలసినదెకాని
చూచుట్టువారము మెఱ రెండవపై పునకుఁ దిగ్విప్పినందున నాయేటు వాని
కం దగులదయ్యె. అంత నాకుమారుఁడు స్మృతిఁదెచ్చుకొని చేతులుకో
డించి గండాభిల్లునిఁజూచి నమస్కరించి, " అయ్యా నన్నేల మీదేవ
తకు బలియిచ్చెదరు. మాతల్లికి నే నొక్కఁడనె కుమారుఁడను. ఈస
మమ మా చిన్నతమ్ముఁడు మనోచకమువచ్చి చచ్చినాఁడు. నేను
మాయక్కను జూచిపోవలయునని పునఃహానంఁ వచ్చుచున్నాను. నే
ను తండ్రిలేనిబిడ్డను. మిగుల బీదతనము ననుభవింపుచు దిక్కులేని
నాకుటుంబమును బోషించు నాటకఁ నొక్కడనైన పదిరూపాయల యు
ద్యోగము సంపాదింప వలెనని పుట్టుడాశతో మాబంధువుల నాశ్రయిం
పఁ నిట్టు లిందూరు నగరమునకుఁ బోవుచున్నాను. నేనేమో యుద్యోగ
ము సంపాదించి తమ్ముఁబోషించునంతటి పర్యోజకుఁడ నగుదునని గం
పంత కోర్కెతో నాతల్లి నాశయి యెదురు చూచుచుండును. నన్ను

విడచి యీపుణ్యము గట్టుకొమ్ము" అని ప్రార్థించెను. ఆప్రార్థనలు వి నఁ గొందఱు భిల్లులకును భిల్లాంగనలకును హృదయములఁ గరుణారస ముదయించెను. కాని తాంతియాభిల్లున కాగ్రహముగలుగుచు గురువు నుజూచి, ''ఈపాపాత్ముని వదలవద్దు వదలినచో దేవికాగ్రహముగల్గు ను. ఇదివఱకు మనమిన్నిపల్లెలుద్రోచిన మనము పట్టుపడకుండుట కీమె కారుణ్యమె కదా కారణము. కావున వేగమె తల తెగవేయుఁము" అని పలికెను. పలికినతోడనే మనుష్యాకారము నెత్తిన వ్యాఘ్రమునంటి యాగురువును మనుష్యప్రాణములఁ దీయుటలోఁ జిరానుభవముగల తన కుడిచేయి నెత్తి శిరము దేహమునుండి తెగవేయుటకుఁ గత్తి మెడ పైఁజేర్చి వాటముజూచి మఱల ఖడ్గము నెత్తెను. అందఱు, 'జయభగవతి' యని యఱచిరి. ఆభిల్లుఁడు కనులు మూసికొని రామరామయంచు మెడపైఁగత్తిపడిన దనుకొనెను. అంతలో మూగిన మనుష్య సంఘము నందు, 'వచ్చె నచ్చె, మరాటిదండు మరాటిదండు' అని మహాధ్వనులు వెడలెను. వెంటనే ప్రాణములకై పరితపించువారును, ప్రాణములకై వ రుగులెత్తువారును, విండ్లు గేలఁబూనువారును, చెండ్లనలె రాఁబట్టునా రునునై భిల్లభిల్లాంగనాబృందము చిందరవందరయయ్యెను. ఈనడుమ మ రాటిదండు వారిపైఁ బడి తత్సైన్యముఖమున నుత్తమ తురంగముపై నెక్కి భిల్లుల కనులకు రుద్రునివలెనున్న రాధాకాంతిరాయని, కుమార స్వామివలె వెనుకనున్న శ్యామసుందరదత్తుని గానఁబడిరి. గురువు ఖడ్గ మును జంకకిందఁ బెట్టుకొనిపారిపోవుటయుఁ గొందఱు భిల్లులు గురువు గారి మార్గము నవలంబించుటయు, పిఱిగిలిన యాటవికులు మరాటుల పైఁబడి యెదిర్చి కొంతసేపు దూరమునకుఁ శిలావర్షము గురిసియుఁ గొంతవడి యమ్ములవానలు వర్షించియు, గొంతసేపు ఖడ్గాఖడ్గినిబోరి యు, హోరాహోరిగా యుద్ధముచేసిరి. తుపాకులు, విచ్చుకత్తులు, మొ ద్దలగు నాకరిగపు పనిముట్లుగుటచే ఘటాటులు శత్రుసంహారమున

నెక్కువ సులువు గలవారై మోటకయ్యముసేయు భిల్లులఁదోలిరి. వీరశిఖామణియగు రాఘాకాంతునకు వీపుపై నొక కత్తిపెట్టుగాయము తగులుటయు, సీదుఃఖముపశమింప శ్యామసుందరదత్తుచే భిల్లనాయకుఁడగు గండాభిల్లు పట్టుబడుటయు నను రెండుకార్యము లీ యుద్ధఫలితములు. వృద్ధుఁడగు రాఘాకాంతునకుఁ దగిలిన గాయమపాయకరమైన దగుటచే నటఁ దగిన వైద్యము జరుగుమని దత్తాతనికొక బండి చేయించి తగు పరివారమునిచ్చి ముందుగా నిందూరునగరమున కంపి తాను వెనుకనుండి దొంగను దీసికొని వత్తునని చెప్పి యాతని నంపెను. యుద్ధము జరుగు చుండఁ గొందఱు భిల్లులు బలి యీఁబడుటకు నృపమునకుఁ గట్టఁబడ్డ బాలుని కట్టు తొట్రుపాటుతో విప్పి బరబర లాగుకొని పోయిరి. శ్యామసుందరదత్తు గండాభిల్లుని వెంటఁబెట్టుకొని నలుగురు సేవకులతో మెల్లమెల్లగఁ బయనము సేయుచుఁ గమమున్నెములును, బర్వాత పాళ్ళు తములును దాఁటి గొందినములకు మన ఋషియున్న కుటీరసమీపమునకునచ్చి సాయంకాలమైనందున నచ్చట విశ్రమింపఁ దలఁచెను. దత్తుతో నున్న నలువురు సేవకులలో నొకఁడు గండాభిల్లునకు పరిచితుఁ డుండుటచే వాఁడతనితో నపుడపుడు సగము వినఁబడి వినఁబడకుండునటు మాటలాడుచు జాలి గల్గునటు కన్నీరువిడుచుచుఁ దన్ను చెఱనుండి విడిపింపుమని బహువిధములఁ బ్రార్థించెను. కాని కత్తెర్రబోనునలె దత్తుఁదక్కిన భటులు నుండుటచేఁ బ్రత్యుత్తరమిచ్చుటకుఁగాని చెఱనుండి వానిని విడిపించుటకుఁగాని యూఁబంబొత్తునకు వీలులేదయ్యె. గండాభిల్లు తన మరణమింక నిశ్చయమనియు నేచెట్టునకో గట్టి తన్నహల్యాబాయి యురి దీయుననియుఁ గడువిచారగ్రస్తుఁడై చచ్చినపులివలె నుండి యేపనిచేయుటకు వీలులేకుండఁ జేతులువిరిచి కట్టఁబడినందున నపాయోజకుఁడై యుండెను. ఇందూరునగర మొకకోసుదగ్గఱకు వచ్చినకొలఁది తనమరణ మొకదినము సమీపమగుచున్నదని గండాభిల్లు రోదనముసేయుచుఁ

దాను చేసిన పాపములను, నరహత్యలను, రాజద్రోహములను దలంచి బెగపెట్టుకొని నిదానింపరిములఁ గైకొనఁడయ్యె. గండాభిల్లు చేఁజిక్కినవార్త విన్నవారందఱు సంతసించి పండుగలు చేసికొనుచుండిరి. ఈరొంగను శ్యామసుందరదత్తు బుద్ధిపూర్వకముగనుంచుచు కాలుసేతులు గట్టి నలుపురు సేవకులను జుట్టు కాపుపెట్టి, జామున కొక్కరిని మేల్కొనుమని యానతిచ్చి తాను వెలుపల మెకిసించమ్ముపై బండుకొనెను. అంతట బుషి యాతనితో, "నాయనా యీపాపాత్ముఁడు దొరికినందుకు దేశమంతయు సంతసించుచున్నారు. వీనిని నేఁగముగఁ గడదేర్పుము. ఈకార్యము చేసినందుకు నీకీర్తి శాశ్వతమైయుండును. ఈదురాత్ముఁడు ప్రజలనుబెట్టిన క్లేశ మింతింతకాదు. వారి యుసురు నేఁడు తగిలినది కాఁబోలును." అని ముచ్చటించెను. "ఇదియొ యాశీర్వచనము. మీరు హోల్కారువంశమునకు మేలుసేయఁదలఁప మేలెందుకు సేయరాదు. ఇది మీ చలనకాదా" యని దత్తోత్తరము చెప్పెను. అసమయమున నొక తురక వెదకుకొనుచునచ్చి "అయ్యా, యిచ్చట శ్యామసుందరదత్తుగారున్నారా" యని యఱచెను. దత్తు తత్తరపాటితో లేచి, "అబ్బుల్‌నబీ యేమి యిపుడు వచ్చినావు? తొందరలేనైన నున్నవా?" అని యడుగ, "నువ్వారాజా తొందరలులేవు. రాజశేఖరుఁడు మీకు పరువును జారీచేయించినారు. అది తెచ్చినాను." అని చెప్పి యుత్తరమును జేతికీయ నాజాబును దత్తు చదువుకొని, "పాప మింతత్వరిగా నది యగునని నేను తలఁపలేదు." అని యుత్తరమును మడమచుండెను. బుషి యది యేమని యడుగుచుండఁగనె దత్తు లోపలికిపోయి బుషిని రమ్మని పిలిచి గండాభిల్లును మేలుకొలిపి యిట్లనియెను. ఓయీ మహారాజశేఖరుగారి ట్లుత్తరము వ్రాసినారు, చదువుచున్నాను విను, "గండాభిల్లు నిటకుఁ దీసికొనిరానక్కఱలేదు భిల్లులు, బీడారులు, గాండ్లు మొదలగు వనవాసు లింతయుండిట్టి రాజద్రోహము సలుపకుండ బుద్ధిగలుగునట్లు వి-రి

నందుఁ జేర్చి వారికి భయముగలుగునట్లు చెట్టునకుఁగట్టి గండాభీల్లును తోఁపుదయమున నురిదీయువలెను." అనివాఁసినాను. కాఁబట్టి నీమరణము తోఁపుదయమున నని కపటముగాఁ జెప్పి తనకుఁగొంచెము కన్నీరు వచ్చుట చే నటనుండలేక వెలుపలికిఁ జని పంపువెన్నెలలోఁబన్నఁబించెను. గండాభీల్లు దత్తునచనములు విని పిడుగుపడినవాని చందంబున కట్టుబొమ్మయై యపుడే చచ్చినట్లుండెను. తరువాత ఋషి వానినిగొంత యోదార్చెను. అపుడు వెన్నెలలో నాటిరాత్రి దత్తునకు గండాభీల్లుయొక్క మరణవృత్తాంతమును దెలుపవలసి వచ్చినందుకు విచారమెగాక మఱియొక విచారముకూడ జృంభించెను. ఆనాటి పూర్ణచంద్రి సందర్శనముచే దత్తుయొక్క మోహపయోధియుబ్బి మలయమారుత ప్రేరితములగు మహామోహతరంగము లున్నతములగుటచే హర్షమిరవైను. కమలయొక్క పరిభవనిర్వాసమును వృషభసంహారమును మొదలగు నాటిపనులెల్లఁ గన్నులకుఁ గట్టిన ట్లెదుటఁ గనఁబడి దత్తుని కించుకసేపు గండాభీల్లుపై మఱపుగొల్పి రాజభక్తినిగూడ మఱపించెను. అందుచే చిత్తనైర్మల్యంబు చెడినందున నాతఁడు లేచి జాగ్రితగ నుండుమని సేనకులతోఁ జప్పి వానిని ఋషి కప్పగించి తనకుఁ గమలాదర్శనమైన స్థానమునకుఁ జనెను. అరిగి హా సుందరీ! హా కమలా! నీవెంత యల్పాయుష్మంతురాలవైతివే? వృషభము బారినుండి తప్పించుకొంటివి గనుక చిరకాల జీవినివగుదువనుకొంటినిగాని యింతలో నిట్టి బలవన్మరణము గలుగునని తలఁపనైతిని. నీవు స్వర్గమునకుఁబోవుచు నాహృదయము నపహరించుకొని పోయినావు నన్నుఁగూడ నీసాన్నిధ్యమున కేలగొనిపోరాదు? నిన్నుఁజూచిన కన్నులతో నింకొకకన్యను జూడఁజాలను. నిన్నుదలఁచిన మనసుతో నింకొకకన్యం దలఁపఁజాలను" అని విలపించి యూరటలేక, "ఇచ్చట నెకదా నీ నిమిత్తము కే నెద్దుతు వాడికోలలచేఁ గూలనేసితిని. ఇచ్చోటనెగద నిన్ను సందిటం గిదియఁబట్టి నాఘనసార నీమొగము తెప్ప

వాల్పక చూచుచు నిన్నాఁ గూర్చుండఁబెట్టినది. ఇందేగదా నీవు నన్ను వాలుచూపులఁజూచి నా కాసఁగొల్పినది" యని యూనాటిచర్యలెల్లఁ దలఁచి యాయాస్థానములకరిగి కూర్చుండుచు, లేచుచు, బవ్వళించుచు మన్మథబాణపరిహారములు కోర్వక విహరించుచుండెను.

పదకొండవ పరిచ్ఛేదము.

ఇట్లు శ్యామసుందరుడత్తు విచారించి వీచారించి భార్గవుచూచిన ప్పటికి రమారమి జామురాత్రియుండెను. అందుచేఁ జాల నాలశ్యమైనదని యెంతసేపు విచారించినను గతజలసేతుబంధనమేతాన మృతినొందిన కమల మళలరానియెత్తిగి యిచ్చి కుశీలాభిముఖుఁడై చనెను. చనుచు మార్గమధ్యమున, "ఱెల్లవారుచున్నది. గండాభిల్లుని నే నుదీయింపవలెను గాఁబోలు. ఈనెఱ కెన్నండు నిట్టిదారుణకార్యము నేనెఱుఁగియుండలేదు. ఈపని నాపాలఁబడినందుకు నాకు మిగుల కష్టముగనున్నది నేనెట్లుచేయుదును. అయినను రాజభక్తియుఁ బ్రాణక్షేమముఁ జూచి యిద్దురాత్ముని జంపవలె. రాజద్రోహులవు తప్పదుగదా" యని తన లోఁదాను వితర్కించుకొనుచు నే వృక్షమునకు తాఁకువేయించి యురిదీయింపఁ దగునని యోచింపుచు నిరుపక్కలనున్న మహావృక్షములఁ బరీక్షించుచు నడువసాగెను. ఇట్లు నడచి నడచి యొక కొంతసేపటికి ఋషి కుటీరసమీపమునకు నరుగుదెంచి యాగుమ్మముముందరఁ గన్నుచెదరునట్లు కుంకుము నీటివలెనున్న రక్తమునుజూచి యాశ్చర్యమునొంది నిర్భ్రాంతపడినిలుచుండెను. నిలిచి నలుదెసలుఁ బరికింపఁ దన సేవకులలో నొకనిశిర మొకవైపును మొండెమొక వైపును బడియుండుట తన కన్నుల కగుపడఁగా దత్తుచిత్తము తిత్తరమంద లోనికింజనియెను. చని నతోడనే వాని యాశ్చర్యమేమని చెప్పదును. కుటీరములోఁ దన ము

వ్వురు సేవకులుగాని గండాభిల్లులుగాని కనఁబడరైరి. కాలు సేతులు వెనుకకు విఱుగఁ గట్టఁబడుటచేఁ గదల మెదలనేరక నోట గుడ్డలు గ్రుక్కఁబడుటచే మాటలాడనేరక యొకమూలఁ బడియున్న ఋషినిమాత్ర మతఁడుచూచి మెల్లగా వానిని లేవనెత్తి యొకవోటఁ గూర్చుండఁబెట్టి కట్లువిప్పి నోటనున్న గుడ్డలనూడదీసి యాశ్చర్యముతోఁ గారణమడిగెను. ఋషి కొంతసేపటికి నీరసముతోఁ నిట్లుచెప్పెను. "నాయనా, నీవేలయడిగితివి? నీకొంప నాకొంపఁగూడ గీసితివి. నీవెట్టి పాపపుగడియల బయలుదేఱితివో నీవు కుటుంబము వెడలినతోడనే నలువురు భిల్లులు మాపైఁబడిరి. తరువాతి నేమిచెప్పుదును తండ్రీ, విశ్వాసముగల శరీరశిక్షణయుఁ నీ సేవకుఁడు, కానలికాఁచుచు వారి నెనుకొన్న వారొక్క ముహూర్తమున వానిని దునుకలుగా నెఱఁజేసిరి. తరువాత, నే నెదిరింపఁబోవ నన్నిట్లుచేసి చెఱలోనున్న గండాభిల్లును వదలించుకొని పారిపోయిరి. వారిరిగిన కొంతసేపటికి నీసువ్వీరు సేవకులు మెలఁకువఁ దెచ్చుకొని నాస్థితినిఁ జూడకయె దొంగ లేడని భయపడి యెక్కడికో పఱుగెత్తిరి. ఇంతకుమించ నే నేమియు నెఱుఁగను నాకుటీరమున నిట్టి పని జరిగినందున నన్నుఁగూర్చి పరిజలేమని చెప్పకొందురో యని నాకుఁ దలకొట్టినట్లున్నది. పాపము పుణ్యము పరమాత్ముఁడె యెఱుఁగును." అని ఋషి తనవాక్యము సమాప్తముఁజేయునప్పటికి, దత్తును విచారాశ్చర్య సముద్రిమగ్నుఁడై తనజీవనము సమాప్తమయ్యెనని యెంచుకొనెను. ఈసేవకులె వానిని విడిచిరో భిల్లులే వదలించుకొని పోయిరో యని సంశయమొందుచుఁ దన భవిష్యదభివృద్ధియను వృక్షమునకుఁ బీజగుపాటునలె దటస్థించిన యీకార్యమునకు వగచుచు నిశ్చేష్టుఁడై గోడకుఁ జేరఁబడి కూర్చుండి యిట్లు వితర్కించెను. "హా దైవమా! ఎంతపని జరిగించితివి! నాకా విప్రశాపము నాపాపముచేఁ గలిగినది కాఁబోలును! ఏల ఖడ్గమీని విడిచి యేమఱితిని. ఏమిగతి బెట్టుకొని

యింక నిందూరు పోపుసను. ఏమొగముబెట్టుకొని యహల్యాబాయి రాణిమొగము జూతును. నేనేమో సంస్థానమున నుండగల సమస్థుడనియు, గృతజ్ఞుడనియు, నన్నే కార్యమునందు రాణిము రాఘూకాంతరావును నియోగింప నేను గామాతురుడనై చేయులాల దొంగను వదలుకొంటిని. వాడు పారిపోయెనని నే నెంత చెప్పినను నామాటలీ కుటిలచిత్తములలో నమ్మువారెవ్వరు? జస్వంతరావుతోడ గలసి దొంగను నేను విడిచితినని జనులు నన్నాజన్మాంతము కలంకునిగ నెన్నుదురు. నేనిచ్చట మృతినొందక యిందూరుపురి కేల పోవలయును? అయినను రాణితో నాతప్పు విన్నవించి పశ్చిమతోపుమును జేయింపుమని యామె పాదములపైబడెదను. నాకంటె నాసీనకుడనే క్షిప్తోన్మాదుడగదా! రాణిసొమ్ము దిమిచుండుటచే గరపాణిమును రాణికిచ్చి రాజఋణమును నీర్చుకొనెను. ఇంతచనువు చనువుకొని యెక్కువ యధికారమునై యెదురూకలు జీతముగల బంటుగాతుపాటి రాజభక్తిని జూపజాలనైతిని. ఛీ! నాబ్రతుకేల! అని పరిపరివిధములగ జింతించుచుండంతలో సేనకులు మువ్వురు దీనముఖులై వచ్చి శ్యామసుందరదత్తముందట నిలిచిరి. దత్తు వారిని గనుగొని దిగ్గునలేచి, "దొంగయేమైనాడురా" యని యడిగెను. అందుగుటయు వారుకన్నీరు తమ నిర్దోషత్వమును దెలియజేయ దత్తుపాదములపైబడి, "స్వామీ మేము ముప్పురిము నిదించుచుండగమి మానిదగ్గర సీగొడవయెల్లఁ జరిగినది. మేము లేచునప్పటి కీయుసి బద్ధుడైయుండెను. మాపిశాచమితుడగు మీసేవకుడు నిష్కారణముగ మృతినొందెను. మేము మెలకువ వచ్చినతరువాత దొంగలు దొరుకుదురేమోయని తలుపుకొనిపోతిమి కాని మాశక్తి వ్యర్థమైనది. "అని రోదనముజేయుచు దత్త పాదములు విడువక యున్నవారికి హెచ్చరికపుట్టఁ బలికి యభయహస్తమునిచ్చి బుసిగొడ్డు సెలవు గైకొని ప్రయాణము సాగించెను. ప్రాణములకు మానములకుఁగూడ హాని

కరమగుపని తానే చేఁజేతఁ జేసికొంటిననియు రాఘాకాంతారావుసకుఁ గూడ తనమూలమున నపరిమిత సంఘటిల్లుననియు, రాణి యిట్టివిషయములను దన్ను జొమింపదనియు, నెఱింగి యారంభమున విచారభారము మెండగుటచే నాహారనిద్రలు మాని హెచ్చరికలేమిచే నడక చక చక సాగక మెల్లగ నిందూరిపురి కరుగుచుండెను. తోవలో సేవకుల లో నొకఁడు దత్తును గనుగొని, ''అయ్యా మనపాణముల గఱిఁచుకొనుట కుపాయమొకటి కలదు. దొంగ పారిపోయెనని చెప్పుటకు మాఱు దొంగనురిదీసితిమని మనము చెప్పిన-చో మనపాణములు దక్కును.

అన శ్యామసుందరుఁడు తన సుందరముఖమున మందహాస మలం కరింప ''ఓయి పిచ్చివాఁడ! అబద్ధమాడిన-చో దాగునా? భగవంతునియెదుట మనముదాఁచగలమా? అనృతము పై కెన్నఁడైన పొక్కకపోదు. ఆయాలోచనఁ గట్టిపెట్టి మనమందఱమునిజమొప్పుకొందము. పైనదేవుఁడున్నాఁడు" అని మందలించి యెడతెగని పయనముతో దత్తు మహారాగరమునఁ దనసోదరినైనఁ జూడక యా నాటిమధ్యాహ్నము రెండున్నర యామములకు నిందూరునగరముఁజేరి రాఘాకాంతుని యింటికిఁ జనక తనపరిమాదము నెవ్వరితోను జెప్పుకొనక మృత్యుదేవత కెదురు సన్నాహము సేయువాని తెఱంగున నతిధైర్యముతోఁ గోటకుంజని రాణికి దనరాక నెఱుకచేసెను. రాణియుత్తరవు పరికారము లోనికింజని శ్యామసుందరుఁడు నిలిచినతోడనే యామె యాతరిముతో, ''గండాభిల్లు నురిదీసినావు కాదా? చచ్చునప్పుడు వాఁడేమన్నాఁడు? భిల్లులకు బుద్ధిజెప్పితివా" యని యడిగెను. ఆమాటలకుఁబరిత్యుత్తర మంతటియూత్రముతో నీయక కొయ్యవలె నిలువనంబడియున్న దత్తుంజూచి యామె, ''ఏమిది పలుకవు? వాఁడేమయిపోఁడు చెప్పవేమి?" యని తొలుతకంటె నెక్కువ యాతరిముతోడను, నెక్కువ వేగముతోడను దత్తును బలుకరించెను. అంతట వారిట్లుమాటలాడిరి.

దత్తు—(చేతులుజోడించి) అమ్మా యేమని చెప్పదును! గం డాభిల్లా పారిపోయినాఁడు.

అహల్య—(చెవుల నీ పలుకులు పడునప్పు డామె చమురుచు క్కుతగిలిన తప్తలోహమువలె దుర్నిరీక్ష్యయై) నీవింక ప్రాణములతో నుండఁగనే?

దత్తు—నేనీవార్త నేలినవారికి విన్నవించుటకు జీవచ్ఛవమునై యున్నాను.

అహ—ఓరిమూర్ఖుఁడా, రాజద్రోహి! జస్వంతరావు పరిముఖులలోఁగూడి రాధాకాంతరావు కష్టపడి పట్టుకొన్న దొంగను లంచములు గ్రహించి వదిలిపెట్టి దొంగ పారిపోయెనని చెప్పుట కింకను బ్రతికియున్నావా? ఇంతదూరమురానేల. అచ్చట నెందుకు నీవు పొడుచుకొని చావనైతివి? నీప్రాణములు నీకు దక్కనిత్తుననుకొంటివాయేమి పశువా?

దత్తు—అమ్మా! అది నా రాజద్రోహమువలన నైనదిగాదు. పొరపాటు.

అహ—ఛీ! సిగ్గులేక వంకలుచెప్పకొనెదవేల? పొరబాటా? చేఁజిక్కిన యపరాధిని జేతులార విడచితివి పొరబాటంట్లగును? ఛీ నాయెదుటలే. నీమొగమును జూచి నేను భరింపఁజాలను; నీయాయువు నేటితో మట్టమయినది. నామంచితనము నాయావరణము నీకు విషమైనది. ఓరీ, ఎవరురా. వీనిచేతుల విఱిచికట్టి వీనిఁ బట్టుకొమ్ము. రాధాకాంతునిఁ బిలుచుకొనిరమ్ము.

ఇట్లు మెత్తని లేడిపిల్లపై నుంకించు నాడుసింగమువలె రూక్ష వచనముల శ్యామసుందరదత్తును నెప్పించి వాని నొక భటుని యధీన ముఁ జేసి రాధాకాంతాదులయొగమనమును నిరీక్షించుచుండెను. దస్తుతోఁ గూడనచ్చిన ముష్టిరి సైనికులలో నొకఁడు రాధాకాంతుని గ్లేసాముసకుంజని, జరిగిన వృత్తాంతమంతయు వాని కెఱిఁగించెను. దగ్గును దన కూమారునికంకెఁ జక్కని ప్రేమతోఁ బెంచుకొనుచున్న రాధాకాంతుఁ డాయాకస్మిక దుర్వార్తఁ జెవిసోకినట్లు దుబ్బలుఁడై తాను నాటిన మొక్క నిర్మూలమగు సమయము వచ్చినదని విచారింపఁ దొడఁగెను. ఇంతలో రాజసైనికులు వానిని బిలువనచ్చుటచే నాతఁడు పయనమై సపరివారాయపు బొఫాపూర్ణముఁ గుసురసంసను మెల్లమెల్లగఁ జేతికర్ర సాయమున నడిచుచు నంతిపురముఁ బ్రవేశించి సరకాసుసంహాసనాసీనుఁడగు సత్కీర్తిసమసులై నెఱపుఁ గొలుపు చూపుగల యహల్యను గని యుచితనమస్కారముల నొనర్చి యెదుట నిలిచెను. అంతట నహల్య సకిలదస్యనహారము జదఁగెను.

అహ—ఏమయ్యా నీవు మాకు మేకలమందలోఁ బెద్దపులినిఁ దెచ్చి పెట్టినావు సుగుణసుశీలల్లా నిశ్చేష్టు మనియెకామా. రాజధర్మమెఱిఁగి బెట్టనది పెరుగదా యితఁడు అగుణము లేమెనవి? దొంగిను జల్లగాఁ బంపినాఁడు.

రాధా—అమ్మా! జరిగినసంగతి యేమో మీరు విచారింప వలెను. అంతవఱకు నతని యుద్దేశమిదియని చెప్పఁదగదుకాదు—

అహ—నీ కింకఁ గపటాగ్ని నుతనియం దుపటుచేతనే యింత మునిగినది. తేనెపూసిన కత్తియగు నమూర్తునిచే నిష్కారణముగ మేము వంచింపఁబడితిమి. జస్వంతరాప్ర మొవలగువారు నన్నుఁజూచి యిపుడు నగిరా? మిమ్మునమ్మకొని నే నుభయత్ర వ్యర్థురాలనైతిని. ఇటువంటి పాపాత్ముని విశ్వసరాదు. ఓయీ శ్యామసుందరా! రాజద్రోహమునకు నీకు మరణదండన విధించినాను. అంటటఁగాని నాకోపాగ్ని చల్లారదు.

రాధా—(విచారముతో) అమ్మా! బాలునియందు దయఁజూపుటకు నాప్రార్థన.

అహా—ఏమిదయ? దేశమును ద్రోచుకొనుదురాత్ముని విడిచిన దురాత్ముని, రాజద్రోహము సల్పినయపకారిని, శత్రుప్రులలోదూరిన మన్నీతివరుని నేనెట్లు శిక్షచేయకుందును. నీమనలిమాటల నిక గట్టిపెట్టుము. ఇతని నొక్కనిఁజంపుట నాయధిపాత్యముకాదు. ఈకుటిలో నింక నెందఱుచేరిరో విచారణఁజేసి వారి కందఱకు సంహరణము గల్పించుట కర్హమ్యము. కాఁబట్టి విచారిణ సలుపుమని గోమోజీరావువద్దకు పీనినంపెదను. శ్యామసుందరా! నిసాహ్వయమును నీపుఁ దెచ్చుకొనుము. ఓగీభటులారా! వీనిని జెఱసాలలో నుంచుఁడు.

రాధా—అమ్మా! నేను మామానుండెడ నాకు వీనినప్పగింపుము.

అహా—మామాను గీమాను బరికరాదు. విచారణకావలయును. మీరంచఁబంపనింక నరుగుఁడు.

అని యామె లేచుటప్పుడందఱును జనిరి. శ్యామసుందరుఁడు నుడివినదంతయు విని నవుమును మనోధైర్యము విడువక నిశ్చలుఁడై యుండి రాధాకాంతుని వీపొక్కని భటులుగొనిపోవఁ జెఱసాలకుఁజనెను. రాధాకాంతుఁడు కన్నీళ్ళతో నాతని విడిచియింటికిఁ జనెను.

పండ్రెండవ ప్రకరణము.

గండాభీల్లు శత్రుప్రులచేఁ జిక్కి నాఁడనివిన్నది మొదలు విచారణసమయమున దమకుటిని భీల్లులుబయలు వెట్టుమనేమోయనియుఁ దమకాప్తుడగు గండాభీల్లు నిష్కారణముగ నురితీయఁబడుననియు బెంగఁగొని కాలుఁగాలిన పిల్లులవలె చాలతల్లడిల్లిరి. జస్వంతరావు గృహముచుట్టును గోమోజీరావు గృహముచుట్టును దిరుగసాగిరి.

అందుఁబిక్కివాఁపోఁ దగ్గేసరుండగు దుండిరావు తనపాఁకములు బిక్కు బిక్కు మనుచుండుటచే నగరమునకుండక దగ్గఱనున్న యొక గ్రామము సకుఁటుంబముగాఁ బాఱిపోయి బందుగులయింట దాఁగెను. శ్యామసుందరుని స్వాధీన మునకుండిన భిల్లుఁతెప్పించుకొనిపోయిన వార్త చెవులకుఁ జల్లగ వినఁబడుట మొదలు తనపాఁకమితుఁడు తప్పించుకొనినందులకును దమ రహస్యములు బయలుపడు నవస్థలు తప్పినందులకును రాణితలపులు భగ్నములైనందులకును దౌలతరావు మితములేని యానందము నొంది శ్యామసుఁదరదత్తునకు రాణి మరణదండన విధించెననియు గోమోజీరావుచేత నతఁడు విచారణఁజేయఁబడుననియుఁ దెలిసినపుడు కోర్కులెల్ల సిద్ధించినవనుకొని దుండిరావును బిలిపించెను. ఆపగలంతయు వగల బొగలుచు దత్తు చెఱసాలలోనుండి తనయ కాలమరణమునకును శాశ్వతాపకీర్తికి దనసోదరికిఁ దనపైఁగల యనురాగమునకును సర్వేశ్వరు మాయలకును సిక్కఁబడఁజొచ్చెను. దీపములు పెట్టినవెనుక రనంత కలఁతనిద్దురపట్టి యందు దన్నుఁదిస్థంభములపైఁ నెక్కించినట్లును దాను మృతినొందినట్లును దనసోదరినిచ్చి తనశవమునుపైఁబడి యేడ్చినట్లును దుస్వప్నముం గని మేలొక్కని నలుఁదెసలుచూచి మరునాఁడుదయమున జరుగఁబోవునది ముందుగా దృగ్గోచరమయినదని తెలిసికొని మనసులో హా దైవమా! నిన్న నీపాటికి గండాభిల్లునకు వాని మరణవార్తను నేను జెప్పుచుంటిని. నేఁడు నా మరణవార్తను దలఁచుకొనుచుంటి. ఏమి నీ వైచిత్ర్యము! ఈవ్యర్థావిచారముతోఁ గాలయాపనమేల? త్వరగా నాకు సర్వలోకసుఖమును గమలాదర్శనమును జేయింపుము. అని వేఁడుకొనుచు నొకమారు కన్నీరు పెట్టుకొనుచుఁ బరిశాపమొందసాగెను. "శ్యామసుందరునివంటి బుద్ధిశాలియు బలశాలియుఁ దమ పక్షమునకు వచ్చు నేని తమకక్ష నెగ్గునని యాతని నెట్లయినఁ దమ్ముపైపు దిర్పుకొనుటకు జస్వంతరావు పరిముఖులు పరియత్నములు చేయఁదలఁచి" కారాగృహాధికారి తమ

కుట్రలోని వాడె యగుట జాముదాతృడైన తరువాత జస్వంతరావు రహస్యముగఁ జెఱసాలయొద్దకరిగి జీవచ్ఛవమువలెఁ బంధింపఁబడియున్న దత్తునుఁ జూచి జాలినొంది మెల్లగవానినిఁ బిలిపెను. దత్తులేచి తనయెదుట జస్వంతరావునుజూచి యదికలయేమోయని కలవరపడి నిజమను తరువాత నెఱిఁగియశ్రీడక్కడకు వచ్చుట కాశ్చర్యపడెను. అంతట జస్వంతరావు వానిని బలుకరింప వారిట్లుమాట్లాడిరి.

జస్వంత—శ్యామసుందరా! రాజులను రాణులను నమ్మినవారి బ్రతుకులు తుదకెంతనాఁకు వచ్చునో నీవు స్వానుభవముచే నిప్పుడెఱిఁగితివా? చలచిత్తులగు ప్రభుపిశాచముల సేవించుటకంటె ముష్టియెత్తుకొని బ్రతుకుటమేలు. నిన్నుఁగూర్చి నాకు విచారమునగుచున్నది.

దత్తు—నాకర్మమునకు రాణియేమిచేయఁగలదు? నేనుజేసిన యపరాధమునకు నేను దగినశిక్ష ననుభవించుచున్నాను. ఆమెలోపము లేదు.

జస్వంత—నీపిచ్చి నీకింక వదలలేదు. నేను నిన్ను బ్రతికించు నుపాయమొకటిచెప్పెదను. నామాటవిని ప్రాణమును దక్కించుకొనుము. నిన్ను రక్షింపుకొత్వాలగు గోమోజీరావు విచారణచేయనుగదా? గోమోజీనాకు మిత్రుఁడు. నీవు రాణిపక్షము విడిచి మాపక్షము నవ్వుచు పరిమాణముచేసి తరువాత మాకక్షలోనుండి రాణిత్రోఁ బోరెదనని గోమోజిరావుత్రోఁ జెప్పి నిన్ను రక్షింపఁజేసెదను. అట్లు చేసెదవా?

ఈప్రశ్నమునకు దత్తుహృదయము సత్వరముగఁ జెప్పలేకపోయెను. మహాపాతక హేతువును దుర్లభాప్తి కారణము నైన రాజద్రోహమున కొడిగట్టి యాత్మరక్షణ మొనర్చుటుచితమో, తుచ్ఛ ప్రాణముల పై నాసఁగోసి న్యాయమగు దండనమొంది దేహముఁ జాలించుట యుచితమో వేగమెనిర్ణయింప నేరక తటపటాయించుచుఁ గొండొక సేపటికిట్లు చెప్పెను. అయ్యా నా ప్రాణము రాజభక్తి విషయమున భార

పోయుదునని పరితిష్టైకొన్నవాడను. రాజద్రోహము జేయుటకు నా
వాణిచ్చుకున్నది. మరణ మెన్నడైనను దప్పదుగదా. కుటిలాలో
చేసి రాణినిక్షోభ పెట్టి ప్రజలను నీవు కొలఁదికాలము సుఖపడుటకంటె
గౌరవముతో నీ తుచ్ఛప్రాణమును విడుచుట మంచిది. నన్ను బంధిం
చుటయు జంపుటయు ననుకర్తవ్యపరిధ్రులు వాణికెదక్కనలె.' అన జ
స్వాతంత్రాపు వాసిని మిగిలిపోయునంతటి యలుకతోఁ గన్నులెఱ్ఱజేసి
దారుణపుచూపు చూపవలసినయోగము నీ కుండఁగ నా మాటలువిని
భాగుపడుటకు నీకు మంచిబుద్ధి యెట్లుపుట్టును? నీకగ్నమంతే చావుము"
అని చినాలునలేచి చెఱసాలవిడిచి పోయెను. నాఁడలె శ్యామసుందరుఁడు
కాళి ముందటికిపచ్చిన యాకృష్ణ దేవతను దోచ్చినై చితిపని కొంచెము
పశ్చాత్తాపమునొంది మఱల తాను సలిపినదియె యుత్తమ కార్యమని
యూరటనొంది యెప్పుడు తెల్లవారును? ఎప్పుడేయెహికదుఃఖము సా
యునని సిద్ధముగ నుండెను. ఆరాత్రి శాలతరాపు గోమోజీరావును
జూడఁబోయి కొన్ని రాజకీయ న్యనహారముల ముచ్చటించి నడుమ ద
త్తువిషయమై పరిసంగముచాఁగా వాఁట్లుచూట్లాడిరి.

చాల—జస్వంతిరావుమాట మనము నమ్మఁజాలము. భిల్లులు
దేశముసైఁబడిదోఁచుకోనలనుగాదఁట! రాజపుత్రులు గండెత్తిరా నల
నుగాదఁట! నీతియునుండవలెనఁట! కపట సాధించవలెనఁట! అదియుండిన
నిదిరాదు. అంతి నీతిమంతుఁడయ్యెనేని కపటలోఁ దిగనేకూడదు. దిగిన
వెనుక నన్నిపనులు చేయవలెను.

గోమో—అతనిని మొదటినుండియు నేను నమ్మలేదు. అయితే
దత్తుగతి యీలాగున నచ్చినదేమి? అతనిని విచారణ చేయుమని రాణి
నాతోఁ జెప్పినది.

చాల—నేను పన్నిన పన్నుగడసఫలమైనది కాని నీదగ్గఱ విచా
కు వచ్చినప్పుడు మనమిదినఱ కనుకొనినట్లు నీవుదత్తునుఁ గడతేర్చ

వలయునుజుమీ ? అతఁడును రాధాకాంతుఁడును జచ్చినఁగాని మనము నెరవేరము. వారి కమలను నేను భార్యఁబెట్టుచున్నానియు నామెను నేను వివాహ మాడుదుననియు నాపై నేరములు రాణితోఁజెప్పి లోకము లో నారెండు సంగతులనుజూటి నాకపరిష్వ ఘటించినవారు. రాణిమీఁదకంటె వారిమీఁద నా కెక్కువకసికలదు. అందు శ్యామసుందరునిపై నాకుఁగల కోపమునకు మితములేదు. వాని నురిదీయించునట్లు సెలవీయవలెను.

గోమో—నేనిందు లేశమైన నన్యాయముఁ జేయను నేనుపిల్లలుగలవాడను, ముక్కునకు సూటిగఁబోయి న్యాయమే చేసెదను.

దాల—మనలోమనకె యిన్ని భేదములుండఁగ మనమెట్లు నెగ్గగలము?

గోమో—అన్యాయముగఁ జంపినచో నామీఁదఁ బ్రజలకుఁ గోపముండదా?

దాల—సరే నీయిష్టము వచ్చినట్లు చేయుము నేనరుగుచున్నాను.

అని దాలతరావు విసుకుతోఁ దన గృహము విడిచిపోయిన తరువాత గోమోజీరావు మొదట తోపల దాగియున్న యొక పురుషుని "భేతాళా యిఁకరావచ్చునురా" యని పిలిచి తన పక్కను గూర్చుండఁబెట్టుకొనెను. భేతాళసింగు హిందూస్థాన నివాసియగు రాజపుత్రుఁడు. ఇరుపకడ్డీలవంటి భుజములును గుండ్రనితలయుఁ బచ్చని మొగమునకు నీలికాంతుల నొసంగు కోరమీసములును వాని యాకారము భయంకరముగఁ జేసెను. అతఁడు గూర్చుండిన వెనుక హెచ్చట్లు మాట్లాడిరి.

గోమోజీ—సైన్యము లీపాటికి నింబపురము నచ్చియుండునా ?

భేతా—ఇంకను వచ్చియుండవు. ఈరహస్యము మారాణావారికి దేహమునసించుక భారముగనున్నది. అందుచే నాలశ్యమైనది.

గోమో—శివనాసా తప్పకపారిపోవును. అతనిదగ్గఱ విశ్వాస మెగాని బలములేదు. మీరు తుకాజీ హొల్కారునకు మాత్రమే జడియవలెను.

భేతా—అతఁడు నింబపురము మీఁదికి రాకుండ మీపుబాగ్ ఏర్పాటు పెట్టనలయును నిన్ననె నేఁడో రాణావారు నింబపురము వచ్చియుందురని తలంచుచున్నాను.

గోమో—నాకువేఱేపనియున్నది. నీ వింకపొమ్ము. మఱచిపోక నా సొమ్ము నాకప్పంచుమూ!

అన భేతాలసింగు వీగియుడగ్గుపై సదిరించు భైరవసింగును వెంటఁబెట్టుకొని తన దారినిపోయెను. అనంతరము గోమోజీరావు (తన లో) ‘‘నా కోరిక యెన్నఁడైన నెఱవేరి యీ రాజపుత్రులు నింబపుర ముఁ బట్టుకొని యహల్యాబాయిని బారిదోలి తామే దేశమంతయు నాకర్పించుదురని నాకు మంత్రిపదము నొసఁగుదురా? నేనంతటియదృష్ట వంతుఁడ నగుదునా’’ అని యోచించుచుండఁ దలుపు దోసికొని వామన భట్టువచ్చి యెదుట నిలిచెను. ఆలోచనలమాని కొత్తాలు వానిపై పుఁజూడ వాఁడిట్లనియె ‘‘అయ్యా అతఁడేమియు లంచమిచ్చువాఁ డట్టి స్థితిలో లేఁడు వానికి బంధువులులేరంట.

గోమో—ఇచ్చువారు లేకేమి? మహేశ్వరములో నతని భావ యున్నాఁడంట. అతఁడు వీనిని నదిలించుటకు నెంతధనమైన నాకు లంచమిచ్చును. దత్తు పాణిరక్షణ నసు రానాకాంతరావే లంచమిచ్చును. కాని నే నాతనిదగ్గఱనుండి లంచము గ్రహింపను. అతఁడు నమ్మదగినవాఁడు కాఁడు.

వామన—నేను సాధ్యమైనంత ప్రయత్నముసేసి మీకు రెండు వండలైన లంచము లెప్పుఁడెపని. మీరు లంచములేని పని చేయనని ప్రతిజ్ఞఁజేసికొన్నారుగదా?

గోమో—ఏమాత్రమైనను సరే కార్యముచెడకుండఁ దీసిపోసి రా. నీ వింకపో నేను నిద్రిపోవలయును.

అని వానినభిట్టనఁదీసి తెల్లవారుదాఁక నిదురలేక యిటునటు పొరలుచు నెట్లో యారాత్రి నాలుగుజాములు గడిపి యుదయమునఁ బొద్దలకడ మేల్కాని రాణీదర్శనార్థమరిగెను. గోమోజీని పరమవిశ్వాసముగల యుద్యోగస్థులలో నొకనిగ రాణి పరిగణించుటచే నాతనికిఁ దగునాసనమొసంగి కూర్చుండఁ బనిచి గౌరవించి పనియేమని యడిగెను. అంతట గోమోజీలేచి "అమ్మా! రాజ్య మల్లకల్లోలముగ నుండుటచే నాకు నిద్రిపట్టుటలేదు. జస్వంతరావు ప్రేరణచే రఘునాథరావు సైన్యమును నెంటఁ బెట్టుకొని మనపై నచ్చుచున్నాఁడఁట.

అహా—ఏమీ వచ్చుచున్నాఁడా! నీకెవరుచెప్పిరి? నిజమని తోఁచను.

గోమో—అయ్యయ్యో మీకు మాయమర్మ మెఱుఁగరు. శ్రీపేష్వామాధవరావుగారు పిన్నతండ్రిని దగుబలమిచ్చి పంపినారు. మీరుతత్క్షణమె తుకాజీ హొల్కార్‌ను వార్తపై కంపఁదగును.

అహా—తుకాజీనిగాదు. రాధాకాంతరావు నంపుదును. ఈ వేళ నీవునత్తుపై నచ్చిన యభియోగమును విచారించి న్యాయమైన తీర్పుఁజేయుము.

గోమో—రాధాకాంతుఁడు ముసలివాఁడు. ఆతఁడేయుద్యోగజాలఁడు. తుకాజీని బంపుట యుచితము. మీరిద మీచిత్తము.

అహా—ఎవరైననేమి? విశ్వాసముతోఁ బనిచేయువలెనుగాని నీవింకఁ బొమ్ము.

అన గోమోజీ తనయేలికవద్ద నుచిత పరికారముగ సెలవుగైకొని నిష్క్రమించెను. రాఁ రాధాకాంతుని బిలిపించి, తగుసైన్యముతోఁ దత్క్షణమె పూనానగరమునుండి వచ్చుచున్న రఘునాథరావున కెదు

రుగఁజని వానినోడించిచిరమ్మని యానతిచ్చెను. దత్తునకు మరణదండన తప్పించుటకుఁ బ్రయత్నించుచున్న రాధాకాంతరావు పారుగూరు పోవలసి వచ్చినందులకును దత్తునకు సహాయము చేయలేకపోయినందులకును జింతించి వెళ్ళుట కిష్టములేక తప్పక పురి వెడలెను.

పదుమూఁడవ ప్రకరణము.

రాత్రి భగ్నమునుచేసి సంగతుల ముచ్చటించి గోమోజీరావు తిన్నగా దనకచ్చేరికి నచ్చెను. కళాహీనమగు మొగముతోడను, దయాహీనమగు హృదయముతోడను, దన మొగమునలె వెలవెలబోవు తెల్లని వస్త్రములతోడను, టక్కుటక్కు మను ముచ్చెలచప్పుడులు నందిమాగధులై తనరాఁక దెలియఁజేయఁ జేత నొక కణుపులుగల పాలకఱ్ఱ విలాసార్థముగఁ బట్టుకొని కచ్చేరికి దయచేసిన కొత్వాలును జూచి బంధుత్వులు డింభములు పెట్టిరి. అతఁడు కచ్చేరిలో నడుమ వేయఁబడిన తనపీఠము నలంకరించినతోడనే నేరములు చేసినవారు క్రమక్రమమున వానియెదుటికిఁ దీసికొని పోఁబడిరి. తనకు సహాయము నొనర్పఁదగిన రాధాకాంతుఁడు తఱుణమె యూరికిఁ జనుటయు, శత్రుగణముతోఁ జేరి తనపైఁ గఱునహించిన గోమోజీ తన్ను విచారణసేయుటయు, స్వయముగ రాణికి దనపైఁగోప ముదయించుటయు నరిసి దత్తు తనకు మరణము తప్పదని ప్రాణరక్షణార్థము ప్రయత్నములఁగూడ మానెను. శ్యామసుందరుని, వాని గుణములును, నెఱిఁగిన వారగుటచే నతని విచారణఁ జూడవలయునని నగరవాసులలోఁ బెక్కండ్రు కచ్చేరికి వచ్చి యెడతెరిపినీయక గణగణ ధ్వనిఁజేయుచు నెక్కడఁ జూచిన తామే యై యుండిరి. రాధాకాంతుని భార్యయగు రోహిణీబాయి రాణిదర్శనము చేసి మెల్లగాఁ బ్రసంగవశమున దత్తుమాట నెత్తి యతని ప్రాణరక్షణఁ

జేయుట యుచితమని రాణితో మనవి యొనర్చినదయ్యు నామె కసరికొ
ట్టి యిట్టి యనావశ్యకవిషయములో జోక్యమ[illegible]ుగఁ జేసికొనవలదని
గట్టిగ మందలించినంచున రోహిణియేగాక యితరుల్లుగూడ నట్టి పరా
భవమె తమకుజరుగునని భయపడి రాణితో దత్తువిషయమై పరిసంగిం
చుట మానుకొనిరి. తనమాట వినలేదని జస్వంతరావు దత్తుపై నలుకఁ
బూని వానిపై సాక్ష్యముఁ గుదుర్చుచుండ దొలతరావు సహజముగ
నాతని నాశనము గోరుచుండ లంచము దనకునీయలేదని గోమోజీ
రా వలుకవహించి తన తొంటికోపము నిప్పుడు దీర్చుకొనఁ జూచుచుం
డెను. దత్తు తనకు లంచము నెసంగినదో గోమోజీరావు పరితికక్షలో
ని నాఁడని కోపమునదలి వానిని విడిచియె యుండును. గోమోజీకిధన
ము సధికారము, పరిధానముగాని తనకక్ష, నీతి, ధర్మము మొదలగు ప
ట్టింపులులేవు, అప్పటికింకను శ్యామసుందరుని బొవమఱఁదియగు మర
ఘీధరదాసును వీనిసోదరియగు నానంబయురాగైరి. ఇట్టి స్థితిలో స్వపక్ష
పరపక్ష సహాయశూన్యుఁడును, విచారవిమర్శకుఁడును, నిరంతర నిర్మల
చిత్తుఁడునగు శ్యామసుందరదత్తు కొత్వాల్లుగాని యెదుట నిలువఁబెట్టబ
డఁ జూడనచ్చిన జనులెల్ల వాని సౌకుమార్యమును దలఁచియు, గుణ
ములఁదలఁచియు దుఃఖితులై తేఱి యాతనిఁజూడజాలరైరి. దత్తుతోనుం
డిన ముప్పురు సేవకులు సాక్ష్యము నిమిత్తము కొత్వాల్లువలన రప్పింపఁ
బడి యెదుట నిలిచిరి. ఋషి కుటీరములోనుండి దొంగ పలాయన మొ
దటచే యాతనిసాక్ష్య మావశ్యకమని వానికై కిందటిరాత్రియె కొ
త్వాలు పల్లకి నంపినందున నాతఁడును బయలుదేఱెను. కాని యప్ప
టికిఁ గచ్చేరికి రాలేదు. అట్టహాసము విస్తారముగ జరిగెను. కాని విచా
రణ ముహూర్తకాలములో మూఁడు ముక్కలతో ముగిసెను. అపుడు
విచారణ మారంభముకాఁగా, కొత్వాలు దత్తును గనుఁగొని "నేరము
ను జేసితివా" యని యడిగెను. "నేను బుద్ధిపూర్వకముగ నేరమును

జేయలేదు" అని ప్రశ్నోత్తరమునుజెప్పి యదురుబెదురులేక యొఱదీసిన కత్తినలె నిలువఁబడెను. తరువాత సాక్షీవిచారణ మారంభించి కొత్వాలు ముప్పురుసేవకులలో నొకని నీవిషయముఁ గూర్చియడుగ వాఁడిట్లనియె. "నేనెఱిగినవఱకు నిజము మఁవిచేసెదను. ఋషికుటీరములో మేమందఱముండఁగ, దత్తుగారు గండాభిల్లుని దనవెంటఁదీసికొని యొక్కడికో పోయిరి. అర్ధరాత్రి ఖయిదీని దానెంటఁగ వెంటఁబెట్టుకొని పోవలసినయు నది పరిహాస కారణమనియు, మేమువలదని వారించినను మామాటలువినక యతఁడట్లు దొంగతో నెటపోయెఁగెను. మేమును వెనువెంట రహస్యముగ నరిగి వారి సంభాషణఁ గొంతవింటిమి. మాకు వారిమాటలు స్పష్టముగా వినఁబడలేదు. "కాని నాలుగుపందల గూపాయలు కావలెను. లేనియెడల నేనిన్ను విడువను" అనుమాటలు మాచెవులఁబడినవి. తరువాతఁ గొంతసేపటికి దొంగ పారిపోయినాఁడని యాతఁడే మాతోఁ జెప్పెను. ఇంతకుమించ మే మేమియు నెఱుఁగము శ్యామసుందరుఁ డానుపువుల నాలకించి వింతకథలు సృష్టించిన బంటౌతుయొక్క దోహసాహసముల కచ్చెరువుపడి "ఇది కేవల మబద్ధము. దౌలతురావు మొనలగువారి కుట్ర" అను దత్తుపలుకుల కాగ్రహించి "ఛీ నోరుమూయుము. నిన్నెనరడిగినారు! ఇతరులజోక్యము నీ కెందు" కని గోమోఁజీరావు వానిని మందలించి రెండవసాక్షిని విచారణసేయ, వాఁడును మొదటివాఁ డప్పగించిన పాఠమునే యప్పగించి దత్తునకు మఱియు నక్కజముఁ గల్గించెను. మూఁడవవాఁడు కొంచెము మేనకుఁదుగావున సాక్ష్యమిచ్చినపుడు తడఁబడి యొకమాటఁ గొకమాట జెప్పి తనసాక్ష్యి మిరువురకుఁగూడ నిరర్థకము సేయుటయేగాక నడుమ నొకసారి "యిట్లు నిన్నెనరు చెప్పమన్నా" రనిదత్తు బుకాయించియడుగ "దౌలతురావు చెప్పమన్నాఁడండి" అని లేదండి నేనే చెప్పినానండి యనినడుమ నారంభించెను. కచ్చేరీలో వేసుక చూడవచ్చి కూర్చున్న

దొలతరావు మొగము చిన్నబోయెను. చూడనచ్చిన వారందఱు మి క్కిలి యన్యాయ మన్యాయమని యఱచి చప్పటలు గొట్టిరి. గోమో టిరావు మిగులఁ గోపముతో ఛీ మూఢుఁడా నీ దొంగసాక్ష్యము నే ను నమ్మను. నీతోడి వారిద్దఱు నిజముఁ బలుక నీవు దత్తునద్ద లంచము పుచ్చుకొని యబద్ధ మాడెదవా. చూడు సిన్నేమిచేసెదనో చూడుమని యాసెంగిలి బంకొత్తుకకుఁ జాలుసంత పిఱికిమందుఁ బెట్టను. దాని తో వాఁడు తిరుగ తెలివిఁ దెచ్చుకొని చెప్పవలసినట్లు చెప్పను. ఇంత లోఁ బల్లకిలోఁ గూర్చుండి ఋషి యరుగుదెంచుటయు సభ్యులును కొత్వాలునుగూడ నాతని సన్మారముచేయుటకు లేచి నిలిచి నమస్కా రముఁ జేసిరి. ఋషి నారాయణ, నారాయణ యనుచు నందఱుఁగూర్చుం డ నియమించి యున్న తాసనమునఁ గొత్వాలుకు సరాసరిగఁ దానును సుఖాసీనుఁడయ్యెను. అనంతరము వినయవిధేయతాపూర్వకముగ ఋషి ని గన్గొని కొత్వాలు మీ కేవిషయమునఁ దెలిసినంతఁ జెప్పనలయు" నని నాపాశ్చాత్యయన ఋషి యిట్లనియెను. నన్ను మీరు ప్రశ్నవేయ నలదు. భగవంతునిమోమునఁ జూచి నిష్పక్షపాతముగ నేను జెప్పెదను. శ్యామసుందరిచత్తు నాకుటీరమున కిప్పుడిప్పుడు వచ్చుట గలదు. నాతో రహస్యమున నొన్నిఁకొన్నియోచనలు సేయఁ బ్రియమ్మించెను. దొంగ పాఁపోవుటలో దత్తు పొరఁబాటుపడెనో బుద్ధిపూర్వకముగఁ జేసెనో చెప్పఁజాలను. రాజభక్తి యతనికి విస్రాంముగ నున్నదని నమ్మఁజాల ను. పొరబాటుచేతనో బుద్ధిపూర్వకముగనో రాజద్రోహము జరిగి నదిగనుక శిక్షకుఁ దగినవాఁడేయని నాకుఁ దోఁచుచున్నది. ఇతఁడ సత్పురుషుఁడని నాయభిప్రాయము. అని ఋషి పలుక "ఛీ! ఈ ఋషిగూడ నబద్ధమాడుచున్నాఁడు. ఏమిది యని దత్తు బిగ్గఱగ నఱచె ను. "అయ్యయ్యో! ప్రైవస్వహపుఁడగు ఋషి యబద్ధమాడుచున్నాఁ డని యనుటకు నీ నాల్క యెట్లాడెను? మూఢుఁడా నోరు మూసికొ

ను" మని గోమోజీరావు దత్తును గద్దిమి యూయభిమోగము నిట్లు స మాప్తము జేసెను. "ఓయీ శ్యామసుందరదత్తూ ! నీ యందమును నీవ యసుమజూడ నాకు మనసు గరఁగుచున్నది. కాని నీ చేష్టలు, నీస్థితికిని వయస్సునకును దగినవికావు. చిన్నతనమునందే యింతటికుట్రలు చేసినవాఁడవు నీవు పెద్దవాఁడవగుమనేని లోకములు ముంచివేసె దవు. అంతటి ధర్మస్వరూపురాలిని మోసముచేయుటకు నీమనసెట్లు లొప్పినది? ఋషిమాటలఁబట్టి చూచిన నేనకుల సాక్ష్యముఁబట్టి చూచిన నీ వపరాధినని నాకుఁ దోఁచుచున్నది. నీకిప్పుడు శిక్ష విధింపవలయును.' అనుసప్పటికి దత్తు వానిమాటల కడ్డమువచ్చి "అయ్యా ! మీరునాకు విధించెడు శిక్ష మరణముకంటె నెక్కువగ నుండదు. నే నందుకు సిద్ధముగనుంటిని గనుక నే నత్రిగారి విజ యందుఁ ముందుఁ జెప్పుచున్నాను. దొంగయు మనుష్యునివంటివాఁడే. నీవును, జస్వంతరావుతోడను దౌలతరావుతోడను జేరి పెక్కుకుట్రలుసేయుచు నే మియు నెఱుఁగనివానివలె వేదాంతములు పలుకుచున్నావు. నీ కుట్రలు నే నెఱుఁగుదును. నన్నుఁ గోసినను రాజద్రోహము నాదగ్గరలేదు. నేను ఘనమైనచాపు చచ్చుచున్నాను. నీవు నీచమైన బ్రతుకు బ్రతు కుచున్నావు. ఎప్పటికయినను నీసంగతి వెలుతురులోనికి రాకమానదు. డంబము చిరకాలముండఁగ" దని దత్తు జనులు విస్మయమును జాలియు నొందునట్లును గోమోజీరావు నిశ్చేష్టుఁడగునట్లును నిమ్ముమఁగఁబలుకుటయు సభయెల్ల నిశ్శబ్దమయ్యెను. ఋషి వచనంబుల నమ్మి కొందఱు శ్యామసుందరుఁడు దోషియని వాదింప వానిమాటలు విని కొందఱు దత్తు నిర్దోషియనియు మరణమున కనర్హుఁడనియు నెంచి కొత్తాలు తీర్పు నియ్యకముందే దత్తాతని కూర్చివచనములచే నొప్పించుటచే నతఁడేమి విపరీతపు తీర్పు నిచ్చునో యనియెంచింప దొడగిరి. అంతలో నొక సేవకుఁడు త్వరితముగవచ్చి కచ్చేరిలోనున్న జనుల నుత్తరించుకొని

కొత్వాలు సమీపమునకుఁ బోయి నిలిచి వానిచేతి కాగితము లేఖ నిచ్చెను. ఆమాత్యుఁడు మెల్లగాఁ జదువుకొని గోమోజీరావు చిఱు నవ్వుతో సభ్యులను జూచి "చూచితిరా వింత! శ్యామసుందరదత్తుపైఁగల పేమముచే రాధాకాంతరావు నాకువ్రాసిన లేఖ యెట్లున్నదో చూడుఁడు" డని "నీవును నేనును స్నేహితులమగుట నేఁడు సాక్షికము కావలయును. కావలసిన వాఁడవు. గొప్పయుద్యోగములు నున్నందులకు నా కీమేలుఁజేయుము. శ్యామసుందరుని నేను వృద్ధిలోనికిఁ దెచ్చుచున్నాను. వాఁడునాకుఁ బుత్రసమీయుఁడు. వానిమీఁద నచ్చిన యీ నేరమును నీవు తప్పించి శిక్ష లేకుండ వాఁడు తప్పించుకొనునట్లు చేసి ప్రాణములు కాపాడుము. నీమేలు మఱవను. నన్ను రాజీగారు దూఁదేశము పంపినారు గనుక పరిమాణములో నుండుటచే నేను సీతో స్వయముగ మాటలాడఁ జాల నైతిని. నీకుఁ గావలసినదో గొంతలంచముఁగూడ నేనుజాగత్రత్త పెట్టఁగలను. ఎల్లప్పుఁడు గుర్తువానినివిడువను. రాధాకాంతరావు" అనుమొక చీటీఁ జదివి వినిపింప సభ్యులు రాధాకాంతుని తెలివితక్కువను న్యాయవిరుద్ధబుద్ధిని మోసోళ్ళ నిందించిరి. అట్టి నీతిబాహ్యముగు ననాలోచనపూర్వకకార్యము రాధాకాంతునివంటి లోకజ్ఞుఁడు చేయుట యను చితమనియు నందును శతుర్విధపేర నట్టి రహస్యములగు జాబులువ్రాయుట బుద్ధిహీనతయనియు, రాధాకాంతుని కీర్తికిభంగము గలిగినదనియు, దత్తు విచారింపఁ దొడఁగెను. లేఖను జదివి గోమోజీరావు బిట్టలుకతోఁ బండ్లు గీటుచు గుర్రెక్కుఁజేసి నాకు లంచము నిచ్చుటకు రాధాకాంతరావు ప్రయత్నముచేయుట చూచినారా! బుట్టపోయినను నేను లంచము దీసికొందునా? నన్నింత యవమానము నతఁడు చేసినందుకు నేను రాశిలోఁ జెప్పి దీనికిఁదగినంత చర్య జరుపక మానను. అనుచిత మయిన యీ లేఖను వ్రాసి రాధాకాంతుఁడు దన నీచబుద్ధిని గనఁబఱచుకొన్నాఁడు కాని నేను రాశివిషయమై యన్యాయముచేయుదునా?

ముక్కకు సూటిగఁ బోయెదను. నాసంగతి యెవ్వరెఱుంగరు. అని పలి
కి తన్నణమే తీర్పుఁజెప్ప నుద్యుక్తుఁ డయ్యెను. చూడవచ్చినవారందఱు
చెవులు దోరఁబెట్టుకొని తీర్పువిన సిద్ధముగ నుండ శ్యామసుందరుఁడు ని
శ్చలహృదయముతోఁ దన గతిని జెప్పులార వినుటకు వేగిరపడుచుండె
ను. అప్పుడు కొత్వాలిట్లు దీర్పువినిపించెను. ''ఓయీ! శ్యామసుంద
రా! నీవు చేసిన రాజద్రోహమునకు నీకు నేను మరణదండన విధించి
నాఁడను. కాపుసాయంకాలము నీ కురిశిష్యుఁడగు" అని బంట్రౌతులను
జూచి వీనిని జెఱసాలకుఁ గొనిపొండని యానతిచ్చి వెంటనే సభాస్థాన
మునువిడిచి యాతఁడు రాణిచేఁ దనతీర్పు నామోదింపఁబడఁ జేసికొనుట
కంతిపురికిఁ జనెను. తీర్పువిని జనులు రామరామ! హరిహరీ! ఎం
తకష్ట మెంతకష్టము! అయ్యో! అనుచు విలపించి యొక్కొక్కరుగ
గోమోజీని నిందించుచు నిండ్లకుఁజనిరి. అనవసరమగు మనోవ్యథను దొ
లఁగించి కమలను సందర్శించు సుఖమును ద్వరితముగఁ జేకురఁజేసిపంపుల
కుఁ గొత్వాలునకు మ్రొక్కుచు శ్యామసుందరుఁడు మొక్కవోని మనో
ధైర్యముతోడను గలవలపాటులేని చూపులతోడను రాజభటులచేఁ జె
ఱసాలకుఁ గొనిపోఁ బడుచుండెను. అంతలో మహూపురినుండి దత్తుమొ
క్క సోదరియగు నానందబాయియు నామెమగఁడు మురళీధరదాసును
వచ్చి వాని దురవస్థ విని విలపించుచుండ, నందు నానంద, కడసారి త
నముద్దులతమ్ముని జూడఁగోరుటచే మురళీధరుఁడు శ్రోత్రియులో దత్తున
కెదురుపడి యాతనిఁజూచి మనస్సుచెడి వగచి సోదరి కొకసారి వానిఁజూ
పుమని బంట్రౌతును వేఁడుకొనెను. తన సోదరినట్టి సమయమునఁజూచు
ట కిష్టములేక దత్తువలదని రాజభటులతో వాదించినను దయాళు రగు
వారు వాని మాటఁదోచి తిన్నగా వాని నానందకడకుఁ గొనిపోయిరి.
లావణ్యవర్షము గురియు తమ్ముని మొగము విన్నఁబోవుటయు దీర్ఘబా
హువులు వెనుకకు విఱుగఁగట్టబడుటయుఁ జక్కని తలవెండ్రికలు చీకాకు

పఱుటయు విచ్చుకత్తులతో రాజభటులు వాని వెంబడించుటయుఁ గనుంగొని యానంద డెందంబునగుల దుఃఖమ్ముపట్టలేక యోతమ్ముఁడా యని కేకవేసి మూర్ఛిల్లెను. తనతో సమానదుఃఖితుఁడైన మురళీధరుని చేఁ జేయబడిన శైత్యోపచారములచే నామె తెలివినొంది హా తమ్ముఁడా? యెంత కష్టమురా? నాయనా? నేనెట్లు బ్రతుకుదునురా? తండ్రి? నీకుఁ బెండ్లివారు వచ్చినారు వారితో నేమని చెప్పనురా నాయనా? నావారలచెట్టూ! నిన్నుఁజూచుకొని నాముద్దులు ముచ్చటలు చెల్లునని ముచ్చటపడుచున్నానురా తండ్రి! యీపాపిష్టి యుద్యోగము నీచాపునకు వచ్చినదటరా! యింతమందియుండ దేవునికంటికి నీవే కనఁబడితివటరా! అని పరిపరివిధములు గుండెలుబాదుకొని తలగొడుపువేసి కొట్టుకొని యెక్కడనైన మృష్టియెత్తుకొని బ్రతుకకుండ సికీకర్మ మెందునవచ్చెనోయి మీబావను వేళాకోళముఁజేసెదు వారెవ్వరు బాబు! నాతో మాటలాడవేమిరా! నామీఁద కోపమాయని గడ్డముపట్టుకొని బ్రతిమాలుచు ముద్దుఁబెట్టుకొనుచు నేడ్వసాగెను. "అక్క యయ్యా! నాఋణము తీరిపోయినది. దుఃఖించిన కార్యములేదు. నేను నీవాఁడనుగాను. బావా! ఆమెనూరడింపు. నాకు సెలవిమ్ము. పోయెద" ననిపలికి దుఃఖముగక తానుగూడ సోదరియొడిలోఁ బంపుకొని దత్తు పెద్దపెట్టున నెకమాఱు రోదనము సల్పెను. ఆదుఃఖముఁ జూడలేక బంధుబ్రాతులుగూడ నేడ్చిరి. తుదకు రాజభటులు దత్తును దీసికొనిపోవుటకుఁ బ్రయత్నముచేయ, నానంద దుఃఖావేశముచే నొడలెఱుంగక "ఓరీ మర్కాగుఁలారా! నాతమ్మునిఁ దీసికొనిపోవుటకు మీరెవ్వరురా? మిమ్మును జంపివేసెదను. నాయెదుటినుండి పొండి" యని వితీచికట్టఁబడిన దత్తుయొక్క చేతులను విప్పసాగెను. మురళీధరదాసును రాజభటులును వారించి యామెనొక మూలగదిలోనికి సాయముబట్టి యీడ్చుకొని తీసికొనిపోయి యందుఁబడవేసిరి. తరువాత నానంద మూర్ఛిల్లినందున నదియె దానిపోవుటకుఁ

డగు సమయమని దత్తు బావా నామీఁద దయయుంచి నేనిదివఱకుఁ జేసిన తప్పులు క్షమియింపుము. నాయాస్తి నామేనల్లునికి వాఁడి నన్ను భక్షకముంచుకొనును. మాయక్కను దయతోఁ జూచుచుండును. అని బంధుత్వములతో గుమ్మము దాటివెడలెను. ముఁదీఫడుఁ జెనువెంట జని, నాయనా నిన్ను క్షమియించుటకు నీస్వల్ప జీవితకాలమున నీచిగ్గఱఁ గలిగిన తప్పులేవి? నాకుఁడిభుజము పడిపోవుచున్నది. మేరుపర్వతమువలె నీవున్నావుగదా యని నిన్ను నేను సమ్మకొన్నాను. నీవు నన్నే కాకనిజేసి నీతోఁబోవను బోవుచున్నావుగదా? నాయనా నీయంచము నేలపాలు గావలసినదినముపచ్చినది. అని విలపించెను. అంతలో భటులు వేగిరపడి గోమాజీరాజునకు దత్తక్కడపడిపచ్చుటఁ దెలిసినఁ దమకు మాటపడ్డ సని యాదత్తును జెఱసాలకుఁగొనిపోయిరి. అదినమునకే భోజనములు లేక యీనందామురీఫరులు మహాపూరి కడగిరి. రాణీ దత్తునకు గోమోణివిధించిన శిక్షనంగీకరించెను.

పదునాల్గవ పరిచ్ఛేదము.

ఓసీ! సీతా నీవు చెప్పెడు కథలు మిగులఁ జమత్కృతితోఁ నిండియుండును. ఇంత చిన్నతనములో నింతింత చిత్రములఁ జెన్నఁదము నేర్చుకొంటివిగా బుద్ధిపర్యాయము కడుపు చెక్కలగునట్లు నవ్వించఁగలవు. మరి యొకపర్యాయము భోరున నేడిపించఁగలవు. హాస్యశృంగారకరుణారసములు నీనమ్మలేయని తోఁచుచున్నది. నీవు వివాహమఁ జేసికొని నీయత్తవారింటి కరుగుదువేని నే నెట్లుండఁగలను? అని ముక్తాబాయి తనకెదురుగఁ గూర్చుండియున్న సీతాభాయినిఁగూర్చి పలికెను. రాధాకాంతిరావు ప్రసంచినది మొదలు దాసియగు సీతాభాయి రాణియెడలఁ దత్కుమారికయెడల సత్యంతవిధేయతతో నడుచుకొనుచు సమయో

చితముగ వారిచిత్తరంజనకరములగు వినోదకథలనుఁ జెప్పి వారిచే శ్లాఘింపఁబడుచు వచ్చెను. మొదట నామె ముక్తాబాయి నిమిత్తమేర్పఱచుఁ బడినను దనవాక్చమత్కారముచేతను, వాక్చమత్కారమునుమించు ముఖసౌందర్యముచేతి ముఖసౌందర్యమునతిశయించు వినయాదిసద్గుణసంపదచేతను రాణి హృదయమునుఁగూడ నాకర్షించినందున రాణిగూడ నామె చెప్పకథలను వినుచుఁ దన విచారములఁ బాపుకొనుచుండెను. సీత దాసియనియు ముక్త యజమానురాలనియుఁ బేరేకాని వారిరువురు నన్యోన్యానురాగమఁగలవారై నెచ్చెలులై యొకరినొకరు విడిచి యొకరు నిమిషమయిన తాళఁజాలక ప్రాణస్నేహము పుచ్చుచుండిరి. సీతకుఁ బెట్టకుండ ముక్త యే పదార్థమును భక్షింపదు. రాత్రులు దనతల్లి చూడకుండ ముక్త సీతను దనమంచమునకడ బండుకొనఁ బెట్టుకొనుటయు యీవిధానాతిశయమునల్ల నుదయించు కోర్కుల నామెకుఁ దెల్పుటయుఁగూడ కలదు. దాసి నంతరయతోడను సమాన గౌరవముతోడను నాదరించిన స్వపరగౌరవ తారతమ్యమెఱిఁగిన తల్లి యేమనునో యను భయమున ముక్త తల్లియెదుట నితరులయెదుట సీతను దాసిగాఁజూచి యాంతర్యమునఁ జెలినలెఁ జూడసాగెను. అహల్యాబాయియు సీతను సామాన్యముగ దాసియెడఁజూపుగౌరవముకంటె నెక్కువ గౌరవమును జూపుచుఁ బోగ మును నూల్కొల్పుచు నామెకుఁ గొఱతరానీక బహువిధముల నరయుచుఁ జిన్నచిన్న యంశములలో నామెయోచనముఁగూడఁ గైకొనుచు నామె బుద్ధి మెచ్చుకొనుచుండెను. ముక్తాబాయి పైనుదహరింపఁబడిన పలుకులఁ బలుకుటయు సీత నవ్వుచు దీనికంతకు మీ దయయే కారణము. నేను మిమ్ము విసుతునని భయపడకుఁడు. బ్రహ్మచర్యము తోనే కాలముఁ గడతేర్పనలెనని యూహించుచుంటినిగాని వివాహపర్యత్న మించుక తలఁపునకేదు. మీపు వివాహానంతరము నన్ను విసుతు రేమోయని భయపడుచున్నాను సుఁడి యని పలికెను. అపుడుపలువిన

ముక్తకు శరీరమంతట గగుర్పాటుపయించెను. తలవంచికొని సీతను జూచి "నీకు బొత్తుగా భయములేదు. అప్ప డప్ప డిట్టినూటలు నా కుగ్రాసమువేసి నాకుగలవలపాటుఁ గలుగఁ జేయుచుందువు. నీవావిషయమై యెత్తఁబోకు. అని మందలించి జస్గంతరావును నేను గలిసికొను భాగ్యమే నాకఁగల్గునేని మాయమ్మకు వానికి నిట్టికలఁతలు కలుగవు. జ్ఞానమూ మాకు సంయోగము గలుగఁజేయవుకదా? అని చింతించుచు సీతతో నీక్రింది సంభాషణము జరిపెను.

సీత—అమ్మా గంగాధరజస్వంతరావ్రగాపు మీకుఁదప్పక లభింపఁగలదు! చింతనలదు.

ముక్త—కోరికలతో నాకుఁ బనిలేదు. అది వ్యర్థమనోరథమని నేనెఱుఁగుదును. విరోధముచే మాయమ్మ నన్ను మఱియొకరిని వరియింపుమని నాకాజ్ఞాపించును. ఇష్టములగలవానిని విడిచి వేఱొకరినిం జేసికొనుటకంటె మరణముమేలు.

సీత—నిజమే. అందుచేతనే కమలాబాయి, పాపము దొలతరావును వరించుటకంటె మరణ మచిరమని యట్లుచేసినది. మీయమ్మగారిపాలనములో నిదియొక్కటియే ఘోరమైన కార్యము జరిగినది.

ముక్త—అవును. ఆమె కడుసందగత్తెయఁట! నిష్కారణముగఁ జచ్చినది. సరే చచ్చిన వారి జోలి మనకెందుకు? నాకాసంగతులు చెప్పకుము రాత్రి పీడకలలువచ్చును. నీవేదైన నొక వినోదకథఁ జెప్పుము. నీవు కథలను జెప్పి నాకాలోగ్యముగలుగఁజేసినందుకు ముందు ముందు నీకు నేనొకయుపకారముఁ జేసెదను. ఇదినావాగ్దానముగ నీవు గ్రహింపుము. నీయందు నాకట్టిదయగలదు.

సీత—(సంతోషముతో) అమ్మా యిది నాకొక్కవరము. సమయమైనప్పుకు తప్పక యియ్యవలయును సుఁడీ. ఈవేళ మీకు వింత

మైనకథ చెప్పెనకు. అమ్మగారుగూడ వచ్చి యాలకింపనలసినట్టి కథ. వారు వత్తురేమో మీరు గనుగొందురా?

ముక్త—అమ్మగారు కథల నాలకించుటకు మనస్థిమితముగల వారుగ లేరు. రఘునాథరావు దేశముపై వచ్చుచున్నాడని తెలిసి వానిమీదికి రాధాకాంతునిబంపినది. ఇంకను రాధాకాంతుని వద్దనుండి యుత్తరములురాలేదు. అతడుగూడ శత్రుల గలిసినాడని యీవేళ గుమారు బయలుదేరినది రాజపుత్రులు నింబపురముమీదికివచ్చుచున్నారనియు సైన్యముల నంపుమనియు శివనానా జాబులు వ్రాసినాడు. లేఖను జూడగనే మాయమ్మగారికి గుండెలో తాయిపడినది అదిగాక కొత్తహోల్కారొకడు మాబ్జాతి బయలుదేరినాడట. వానికి నేడో రేపో పట్టాభిషేకమగునట. ఇవియన్నియు నీవేళ యుసయముగ జెలి పినవి. ఆమె కేమియుం దోచుటలేదు. ఇంతియేగాక గండాభిల్లను దొంగను విడిచినందుకు నొకని కేదియమున నురిశిక్ష విధించినది. ఆమె యాపనిం జేయించుచున్నది. అందుచే గథ వినదు.

సీత—అమ్మా యాయదృష్టహీనుం డెవడు? వాడు శిక్షింపం బడనలసినదే.

ముక్త—నీ వెఱుగవా? రాధాకాంతు నింటనుండెడు పసుచు వాడు భ్రాతనుసుందరదత్తు.

ఆమె వచనములు చెవులంబడినతోడనే సీత భీతకురంగమువలె బెదరుజూపులు గలిగి నాలుక కొణుకుపోయినదానివలె తడబాటు మాటలతో 'హారి హారీ! ఆపిల్లవాడే' అని కూర్చుండలేక స్తంభమునకుం జేరబడెను. ఆమె యవస్థం గని ముక్త భయపడి, "ఏమిది? నీవు దత్తు నే మెఱుగుదువు? నీకెంతవిచారమేల" అనెను.

సీత—అమ్మా, పాపమాదత్తును, నేనును, చిన్నతనమునందు మిగుల స్నేహితులము డైవవశమున నిట విడిపోయినతరువాత నేను

మీయింట దాసినై తిని. అతఁడు దుర్యోగియయ్యెను, చిన్నప్పటిస్నేహ ముచే మిగుల జాలిగలదు.

ముక్త—మనమేము చేయఁగలము? రాజద్రోహముచేసిన దు రాత్ముఁడు శిక్షాపాత్రుఁడని నీవిప్పుడేకదా పలికినావు. నీమాట నీవు నిలుపుకొనుము.

సీత—దాసినగు నేను నామాట నిలుపుకొనఁజాలదు. రాజపు త్రికలగుమీరు మీమాట నిలుపుకొనుఁడు. నాకుఁ గావలసిన సహా యముఁ జేసెదనని మీ రిప్పుడే వాగ్దానముఁ జేసినారుకదా? ఇప్పుడా మాట నిలుపుకొని మీయమ్మగారితోఁ జెప్పి నానిమిత్త మీనష్ట ప్రా ణములు రక్షింపుమురా? ఆమేలు నాకుఁ జేయుఁడు.

ముక్త—ఇది యసాధ్యము. రాజకార్యములలో మాయమ్మ నామాట వినదు. నే నీపనిఁజేయఁజాలను,

అని ముక్త సందేహావిముక్తయై పలుక సీత కనుదమ్ముల మందు బిందుపులచందమున బాష్పకణములు దిగిజార దుఃఖావేశముచే ధైర్య ముజార భోరున రోదనము సేయఁదొడంగెను. అందుచే ముక్తజాలిగొ ని యెట్లు ననఁదన యూహచ్చక్తి వినియోగపరచి తల్లి మనస్సు దిగ్భ్రమ ను నని బయలుదేరి విచారగ్రస్తయున్న కాంతామతల్లియగు తల్లిం గ నుంగొని యొకవోట మెల్లగఁగూర్చుండి కొంతసేపటి కామెతో, 'అ మ్మా రాజపుత్రులు నింబపురము నాక్రమించినారా' యని పలికెను.

అహ—ఆక్రమింపలేదు, ఱేపో యెట్లుండియో యూపని జరు గును.

ముక్త—అమ్మా యీదినము నాచొకనునవియున్నది. నీవు శ్యామసుందరదత్తును—

అహ—తెలిసినది. చాలుచాలు. నీమనవిని గట్టిపెట్టుము. ఆ విషయమై చెప్పకు.

ముక్త—అమ్మా! అట్లనవద్దు. వానిని బ్రతికింపుమని సీతనన్ను వేఁడుకొన్నది. నాముద్దు చెల్లించుము.

అహ—నీకు భయభక్తులులేవు. రాజకార్యవిషయములలో నీకు జోక్యమెందుకు? ముక్కుపచ్చలాఱని పసిదానవు. నీవునాకు రాజకార్యములలో నాలోచనఁ జెప్పనచ్చితివా? దోహళులనునే నురిదీయింపక సీసిపారసు విని రక్షించినదో రాజ్యమునకు నైపరీత్యము తప్పకనచ్చును. నీవెన్నఁడు నీకమీఁద నిటువంటి స్వతంత్రములు గైకొని నాకు నేవిషయమున నుపదేశము జేయకుము.

ముక్త—అమ్మా నేనుపదేశము జేయలేదు. నేను ప్రార్థించుచున్నాను.

అహ—ఆదాసి వేఁడుకొనుటయు నీవు వేఁడుకొనుటయునా? ఏమీ కొంచెముదయతో నాదరించుచున్నామని దానికిమొడలు దెలియుటలేదా? దాసియగు తనయంతరమును రాజినగు నాయంతరము నెఱుంగక సీత సిపారసులుచేయు సాహసించినదా? జాగ్రత్తయని చెప్పు. ఆలస్యమైనకొలఁది నెఱదతో సిపారసులు చేయుచుండుము. కనుక నీపూఁటనే వానినురిదీయించెదను. నీత్రోవను నీవుపోయి చదువుకొనుము. నేఁబట్లన్నా నవిచారమొందకుము.

అన ముక్తాబాయి యుడుకుబోతుతనమును దుఃఖమును డెంద మునసందడింపఁ జిన్నఁబోయి తల్లినద్దనుండిపోయి గంపంత యాసతోఁ దనకై యెమరుచూచు సీతతో నిరాశగొలుపు నీపలుకులఁ దెలుప నామె విన్నబోయి విచారభారముచే నన్నము నీళ్ళు ముట్టక కోజు చుండెను.

పదునేనవ ప్రకరణము.

ఉదయగిరి శిఖరంబున రతనంపు బంతిచాయలఁ బ్రభాకరబింబం బు నేత్రానందకరమై పొడజూపి యజ్ఞానమఁబాపు సద్గురూపదేశ వా క్యములనలె నంధకారమును బాపు తనకిరణ సహస్రములచే జగమున కమితోపకారము నొనర్చెను. వ్యాఘ్రసింహాది క్రూరమృగములు చీఁకటి గుహలలో డాగి తమవేట కనుగూలముగఁ బగ లేటికరుదెంచెనని వి చారింపఁజొచ్చెను. అసమయమున మహాపుర సమీపారణ్యమున నొక యున్నత పర్వతశిఖరముపై వేనవేలుజనులుచేరి మహాకోలాహలధ్వను లఁజేయుచుండిరి. ఏమఁగుదంతములు నడవిపందికొమ్ములు నెమలి పింఛ ములు పలువిధములగు పూసలపేరులు మొదలగు నానాగరికతసూచించు నలంకారములఁగైకొని భిల్లులు నాగరికతసూపించు వేషములతోఁ గొం దఱుపురవాసులును మధ్యస్థితిలోనుండిన కొందఱు కాఁపులును వచ్చి త త్పర్వతమున నాతురతతో నొక మహాకార్యమున కెదురుచూచుచు డి రి. పర్వతముపైఁ జల్లదనమును నెదఁజల్లు విశాలమగు పందిర్లు వేయఁబ డియుండెను. పందిళ్ళకు నలుదెసలను మంగళకరముగఁగట్టఁబడిన పచ్చని మామిడాకులతోరణములును నడుమ తోరణములతోదండలుగాఁగట్టఁబ డిన వనపుష్పములును స్తంభములకు జతగనాటఁబడిన కదళీకాతరువులు ను తత్ప్రదేశమునకు శృంగారలక్ష్మిని రాజ్యలక్ష్మిని నాహ్వానము సేయు చుండెను. ఈకోలాహలముతో జనులు మహోత్సాహభరిత మనస్కు లై యుండఁ గొందఱు పెత్తనమునహించి సందడి సేయనలదని జనుల నాజ్ఞాపించుచు హస్తములయందుఁ దమకు నెవ్వరునీయని యధికారము నుదెల్పు కఱ్ఱలఁదాల్చి యటునిటుఁ దిరుగసాగిరి. అంతలో "నిశ్శబ్దముగ నుండుడు వచ్చుచున్నారు. వచ్చుచున్నారు జాగ్రత్త" యను పలుకులు వినఁబడ. బ్రజలందఱు వచ్చుచున్న యాపురుషునిపైఁ గన్నులనిగుడ్చి

చూడసాగిరి. అప్పుడు ముందుకు వెనుకను నిరుగెలంకులను హస్తము ల దండములఁ బూని వేత్రహస్తులు స్తుతిపాఠములుసేయ ధనము చెరఁ బెట్టుటచేఁ బల్లెలనుండివచ్చిన లోభిబ్రాహ్మణులు స్వస్తిచెప్ప దుర్గంధ భూయిష్టమగు నొక యడవియేనుఁగుపయి సమస్తబడిసప్రాతయంబారీ లో బాలీసునకు జేరబఱి యొకసుందరపురుషు డిరునదియూఁబు సన త్సరిమాల వయస్సుగలవాఁడు కూర్చుండి యెడనెడఁదనరాకకై పరిజలు గావించిన యలంకారములు మెచ్చుకొనుచు వచ్చెను. అంబారీలో నాత ని కెదురుగ నొకనల్లనిస్థూలకాయుఁడు కొన్ని రాజకీయ స్వసహరిముల నాతనితో ముచ్చటింప నీబాలుఁడు తలయూచుచుఁ గేల నప్పుడే తు ప్పుపోఁదోమిన ఖడ్గము తళతళమెఱయఁ, దనభవిష్యద్వృత్తాంతమును గూర్చి యువివేకులూరుచునుండ నింతలో మానటివాఁడు గజముఁ బం పుళిమధ్యమున నిలిపెను. వెంటనే దొలతరాపు మెల్లగా నంబాడిగి యాఁబాలునింగూడ విసయముతోడను భయముతోడను నొకరన్నకంబ మునైదింపెను. దింపునప్పటికి భిల్లులు ఘింకారనాదములఁజేసిరి. పల్లె లనుండినచ్చిన కాఁపులు భయమ్ముచే నెట్టిగలిరి. కొంచెము మనకొత్త హోల్కొండగారు పీఁచమని యీ బాలునిజూపఁ దొడఁగిరి. గండాభిల్లు శాంతియాభిల్లు వెనువెంటనడువఁ, జోపుదారులు మనుష్యులనెత్తిగించి మాగిఁముఁజూప, దొలతరా యొకహస్తమును హరిహరపాండ్యాజీ యొ కహస్తమునుబట్టి తన్ననడిపింప నీబాలుఁడువచ్చి సభాంతరమునవేయఁబ డిన యొక వేదికపైనున్న చిన్నకుర్చీపైఁ గూరుచుండెను. దాని పక్కనే సింహాసనమని యొకపెద్ద పీఠముచేయఁబడియుండెను. అం దతఁడు సుఖాసీనుఁడయిన తరువాత సభ్యులందఱు సమ తమ యు క్తాసనములపైఁ గూరుచుండ నంతట దొలతరాపుపలికి సభలోనున్న ధ్వనినివారించి యిట్లనుచెప్పెను. "ఓహోపరిజనులారా! మిమ్ములని క్కడికి నేనురావించిన కార్యము మీరెఱుంగుదురు. ఈదినము సుదిన

ములలో సుదినము. ఈయన మనయేలికయగు హోల్కారుగారు. త న మనుమడుగతించిన పఱిమున నీయననే పెంచుకొమ్మని మలహారురా వు హోల్కారుగారు మరణశాసనము వ్రాసిరి. ఈయన యున్నత మైన హోల్కారు కుటుంబమున నుదయించినవారు. ఆ మహదాని యధమ పరి పాలనములోనుండుట కిష్టము, పరుపుగల మగవారి కుండఁగూడదు. మీరీమహారాజుగారి పాదములు నమ్ముకొనియుండుఁము. ఈయన ధర్మ ప్రభువులు. వెనుకటి హోల్కారుగారికి నన్ని హితజ్ఞాతులు. ఈయనను పెంచుకొమ్మని జన్మాంతరా వెన్ని చెప్పినను రాణివినదయ్యెను. మీకిం దుపకు నిష్టమయిన వో నీయనకుఁబట్టముఁగట్టెదరు. ఇది మీకుసమ్మత మేనా:" అని దౌ ర్జన్యసంపన్నులు భిల్లులు కాఁపులు మొదలగువాం రందఱు నైక్యకంఠ్యముగ మాకు సమ్మతిమే మాకుసమ్మతిమే యని యఱచి చప్పటలఁ గొట్టనారంభించిరి. నింగిముట్టుగట్టి చప్పటలతోఁ బ్రా తఃసాంతమునున్న మృగసమూహములు బెదరిపాఱుచుండ దౌలతరా వు శ్రీమదాశ్రితరాజ శ్రీమంతపంతు శ్రీయిందూరుపదపాదుపా శ్రీమహాదేవ రఘునాథ గోవిందశాస్త్రుల హోల్కారుగారు దయచేసి సింహాసనమెక్కుఁడని యూరకే సింహాసన మెక్కించి యొక జరీకుళాయి ని దెచ్చి పట్టుతమిదియే నవరత్నకిరీటమని వాని శిరమునఁబెట్టిరి. త రువాత హరిహర పాండ్యాజలేచి ,,ఓజనులారా! ఇఁకమీఁద మనయేలి క హొల్కారుగారు. అహల్యాబాయికి మీరుదమ్మిడియైుఁ గప్పము గట్టనక్కఱ్ఱ లేదు. కట్టినచో మాల మహరాజుగారి కీయవలసియుండు ను గనుక మీరు రెండునట్టములుగల్లి చెడిపోదురు. ఇఁటినుండి రా జ్యమునఁనున్న గ్రామములకన్నింటికి నీ విధముగానే మేముత్తరములు తాఖీదులు వ్రాయుచున్నాము. అహల్యాబాయి రాణిమనియెంచిన వారికి మానపాత్రములు దక్కవు. ఇదివఱకున్న యుద్యోగస్థులఁదీసివేసి కొత్తవారి నేర్పరుతుము. మీరందఱు మహారాజుగారికి లోఁబడినట్లు

మీభక్తిఁదెలుపుము" అని సింహనాదముతో నఱచెను. అంతట గం డాభిల్లు తాంతియాభిల్లు మఱికొందఱు కాఁపులు కరణాలు చేరి రాజసిం హాసనమునకు సాష్టాంగనమస్కారమొనర్చి తమకర్తులపిడులు రాజున కందిచ్చి యందుమూలముగఁ దమరాతనికి లోఁబడుటఁదెలిపి 'స్వామీ మేము మీపన్నులను మీకిచ్చెదము. అహల్యను రాణిగానెంచుము. మేము మీ కొఱకు హోల్కారు రాజ్యముకొఱకుఁ బ్రాణములుధారఁ బోయుదుము. దేశములందోచుకొని యీమెఁగోఁ గట్టిగట్టి యుద్ధముఁ జేసెదము' అని ప్రగల్భములఁ జేసిరి. అంతట శౌర్యాజీ హోల్కా రుమహారాజుగారు సింహాసనము విడిచి లేచి యిట్లనిరి. 'కాఁపులారా! మీకందఱకు సమస్తసుఖములుఁ గలుగునట్లు మేను పరిపాలించెదము. అహల్యాబాయి కాలమున మీకుఁగల కష్టములన్నియు నశించెను. ఖ ర్చులకు సొమ్ము గావలయును గనుక మీరు పన్నులు త్వరిగా దౌలత్ రావునకు హరిహరపురమునకుఁ బెల్లింపుఁ' డని దౌలత్‌రావును జూచి 'నిన్ను మాసైన్యమునకు సేనాధిపతిగా నేర్పఱచినాము. హరిహరిను జస్వంత రావును మంత్రులుగా నియోగించితిమి గండాభిల్లు మన్నెసుల్తాను బి రుదముతో సీతాఁడవుల నేలవలసినది. మఱియు సహల్యకుఁ జాబు వ్రా యుము. ఇందూరుసగరిము, కోట, సైన్యము, రాజ్యము, ఖజానా, మాదత్తజనకులగు మలహారురావువారి యాభరణములు, మా కామె వారముదినములలోపుఁ నొప్పగింపవలసినదనియు నట్లు సమర్పింపదేని యుద్ధము సిద్ధమనియు గలహా మొనర్చినదేని ప్రాణములతో విముచుట లేదనియు జీవితాశ గలిగినపక్షమున మాసొత్తు మాకిచ్చి మారాజ్యము నుండి యెచ్చటికైనఁ బారిపోవలసినదనియు, నామెకు వ్రాయవలసినది. రీవాసర్కారువారికిని గ్వాలియరు పరిభువులగు సింధియామహారాజుగా రికిని మాకు సహాయముఁజేయ్మని యుత్తరములు వ్రాయుఁడు. ఇది మీప ని" యని ముచ్చటించెను. అంతలో గండాభిల్లు పదునేండ్ల వయస్సుగల

రెయొక సుందరుడగుబాలుని దెచ్చి మహారాజునకు మ్రొక్కించి " దేవా ! మాతాంతిమూళ్లు వీని మార్గమధ్యమునుండి తీసిగొనిచ్చినాడు. మాదేవతకు వీనిని బలిచెట్లు చలంచితిమి. కాని రెండు మూడాటంకములు వచ్చుటచే వాని యదృష్టమున బలి మానితిమి. వీడు చచ్చువాడితే నేచ్చినవాడట. వీనిని దమయొద్ద నుంచుకొని మావిమియములను పనులు జేయించుకొనుడు" అని భూతినిని సమర్పింప మహారాజు బాలుని సౌందర్యమునకు మెచ్చుకొని వానిం దాముంచుకొనుట కంగీకరింప, నిదివఱకు రెండునాళులు మృత్యుదేవత నోటనుండి బయటబడినందులకు సంతసించు నాబాలుడు హొల్కార్-రుసిన్ధ కరిగెను. తరువాత మహారాజు తన నిమ్నోన్నతనేయబడిన గుఱ్ఱపులలోనికి బాలుని తెప్పించుకొని వందిమాగధనుతులతోడ జనియెను. కాంపులు పెనుతెమ గార్మిమము ల కడిగి భిన్నాకారయుక్తముల ధరించి మూపందిళ్లలోనే బంధుకోని యక్క-డికే తమ భోజనముల జెప్పందమని భుజియించిరి. హోల్కార్-రుగారు పట్టాభిషిక్తులయిన వాళ్ళ గార్మిమములలో జెలియుటతోడనే సైన్యమంతయు నొందనాగెను. పెండ్లిండ్లులేని భూటక బ్రహ్మచారులు బిడ్డలులేని గొప్పసోతులు కాంపులుగాల్చుటలో నాటి వేత్తిని పొగిడిరి, దారులంగొట్టు పచ్చిదొంగలు, బండిపోయుడేయు దోరిపుడుగాండ్రు నసలీలగ నరహత్యలుగావించు హంతకులు, రాజుల త్యమునులేని గడ్డకొమ్ములు, మొండిబంట్లు, రాజుపైనాగ్రహముగల దురాత్ములు వెయ్యేల దుర్నీతిపరులందఱు హోల్కారాజు సైన్య మనుచేరి యిపుడు దేశమునుగొల్లగొందుమో యెపుడు స్త్రీలఁ జెరబట్టుదుమోయని కోరుచుండిరి. అహల్యాపాలనమున నిష్టములేని వారికిఁ గూడ సైన్యమును జూడ నొనవిధమైన భయముదయింప సకలదోషములు మూలీభవించి కొలువ సభకాముసేయు కిలిపురుషునివలె

శాయాజీని వారించదొడగిరి. ఇదియైన మనునాఁటిదయిన హరిహరుఁడును దొలతరావు నొకటిగఁ గూర్చుండి యిట్లనుచుండిరి.

దొల—ఓయీ హరిహరా! జస్వంతరా వీవట్లాభిప్రేకమున కేమన్నాడు? నీవతనినవలి యిక్కడికి వచ్చినావేమి?

హరి—జస్వంతరావునకు మన యూహాకార్యమిష్టము. అందుచేత నతఁడీవిషయమై మనతో మాటలాడునఁట. కాఁబట్టి యీవేళరాత్రి మన మిందూరునగరమునకుఁ బోవలయును. ఇష్టమున్నను జస్వంతరావు నాశ్రయించి నేనుండినదో నాకు నొకగవ్వయైన దొరకదు. అతఁడు దేశముదోచుకొనుటకు నొప్పుకొనఁడు. నీదియువల్ల నేను నాగ్రుడబ్బులసొమ్మ నార్జింపవలెనియున్నది.

దొల—నిజమే. అతఁడొదుల్లోను జేఁడు. చినరకు రాశినకతమి మనమేభాగుపడుటకు. చూడు నాకు ధనమార్జింపనలెనని లేదు. కమలాబాయి విషయములోనాకు, రాణికిఁ గష్టమొచ్చినందున నన్నామె యాశించినమాటలకుఁ గసిదీర్చుకొనుటయే నాముఖ్యోద్దేశము. పిల్లలుగల వాడవు కావలసినధనము నీవుదోచుకొని స్వీకరింపుము. మీవంటిబొరి హ్మణులకిచ్చినపుణ్యము.

హరి—నీవునాకు జేసినయుపకారమునకుఁ బ్రతిగా సంతసించితిని. భూదుర్గములలో నిన్నుమించినవాఁ డెవ్వఁడు లేఁడు. నన్నే కాని యాచచ్చు ముండకొడుకును హోల్కొండకుఁగిఁజేసినావేమి! అటుక వీఁడు మనకెట్టిని బేడిరాయునేమో.

దొల—పర్యంతమునీనిని హోల్కొండకుఁగిఁజేసితినికాని రాజ్యము స్వాధీనమయినతరువాత నీయధిపత్యమును మన్నించువిధంగును సాగనంపి నేనీ రాజ్యముఁ గైకొందును. అంతవఱకు నామకా, వానినేర్పరిచితిని. ఇది రహస్యము జాగ్రత్త.

అనివారు సంభాషించునంతలో నొక క్రొత్తపురుషుఁడటకు నచ్చుటచే వారు తమమాటలు సమాప్తముకావించి మహారాజుగాయున్న గుడారమునకు పరిగిరి.

పదునాఱవ పరికరణము.

"అమ్మయ్యా! నాపాణము లిప్పటికిఁ జల్లబడినవే సీత. నేనదృష్టవంతురాలను సుమీ" యని ముక్తాబాయి పలుకుటయు, సీతయాతని ముఖో, 'అమ్మా యేమి జరిగినది యెందుచేత మీరదృష్టవంతులు, చెప్పవచ్చునేని నాకాసంగతిఁజెప్పుడు,' అని ముక్తనువేగిరపెట్టుటచే నామె యిట్లనిజెప్పఁ దొడఁగెను. ఒసీ సీత నీవింకను నెఱుఁగనే యెఱుఁగవా నిన్నరాతి మాయమ్మ సర్వజనశ్లాఘ్యమయినయొక కార్యమొనర్చెను. శ్రీగంగాధరజస్వంతరావ్రగారు, దౌలతరావు, హరిహరపాండ్యాజీ మొదలగువారు దాదాపుగ నూర్వురుగూడి యొకమందిరమున మాయమ్మపైఁ గుట్రీలుచున్నుచుండిరి. ఆసాయంకాలమునసే మాయమ్మగారికి వార్రీలు లేని యొకయుత్తరమునచ్చెను. ఆజాబులో వీరందఱుఁ గుట్రీపన్నుదురనియు జస్వంతరావుగారి వసంతగృహములోఁ గలిసికొందురనియు వారిం బట్టుకొనుటకదియె యదనునియు నున్నది. ఆజాబుచదువుకొని వీరావేశమునొంది యమ్ములు విండ్లు ఖడ్గములు మొదలగు నాయుధములతో మనగజేంద్రమునెక్కి నయనకల్హారముల యారణ్యమును జూచి పౌరులు భయకంపితులై పార వీరపురుషోచిత వాక్యములు దురాత్ముల గుండియలుజల్లుమనఁజేయ బయలుదేరెను. బయలుదేరి యాక స్మికముగఁ దనపైఁ గుట్రీలఁబన్నుచున్న నరాధములతోటఁ జేరి కవాటములు బలిమిం భేదించి యా వసంతగృహమున వసంతజయంతకాంతుఁడగు జస్వంతుని, వానిచెలిమికాండ్రీను గొందఱను జూచి వారిలోఁ

బెక్కండ్రిఁ బట్టుకొని బంధించెను. కాని దొలతరావు మొదలగు వారు గోడలుదాటి పలాయితులైరి. అంతట వారందఱు దమకుఁ బ్రాణదాన మొసంగుమని రాణిని బ్రార్థింపఁ గాంతామతల్లియగు నాతల్లి కరుణార్ద్రకృపాధానురాలయి యందఱ క్షమించి యభయహస్తంబిడెను. దొలతరావుమొదలగువారు నుండమతులై పారిపోయిరికాని లేకున్న మాయమ్మ వారిఁగూడ క్షమియించియుండును. వారు మృత్యుదేవతకు బంధువులగుటచే పారిపోయిరి. నాకోరికదీర మాయమ్మయు జస్వంతరావుగారును సఖ్యత వహించినారు. అదియే నాకు శుభసూచకము" అ ద్భుతరస ముదయింపఁజాలు నాపలుకులనాలకించి సీత తన చెలి మనోరథము సగము నెరవేఱెనదను నానందమును, దనమనోరథము పూర్ణముగ భిన్నమైనదను విచారమును డెందమున మల్లడిఁగొన నిట్లనియె. "అమ్మా! మన మిరువుర మొకశరీరముగ నుండునంతటి నైయ్యముగల వారము. కాఁబట్టి శరీరము సగభాగము సంతోషమను చిరువులతోనుండ రెండవయర్ధము విచారమను పఱ్ఱివాతముచే స్పర్శజ్ఞానములేక యున్నది. ఇదినీకు సమ్మతమేనా? నిరపరాధియగు శ్యామసుందరుని నాని మిత్తము బ్రతికింపుము" అని నల్లగలువలకేలనుండి వెడలు మకరంద బిందువుల వలె కాటుకకన్నులనుండి జారిన నల్లనిబాష్పములు ముక్త హృదయముఁ గరఁగింప, సీత విలపించిన ముక్త తనచేతనైనంత ప్రియత్నముఁ జేయఁదలంచి "ఓసీ యీదినమున మాయమ్మగారు నింబపుర మున కరిగెదరు. రాజపుత్రులువచ్చి నింబపురమును బట్టుకొని దుర్గాధ్యక్షుఁడగు శివనానాను బారఁదోలిరి. అతఁడిపెనిమిట మాయమ్మనద్దకు వచ్చినాఁడు. అందుచే తేపు మనమందఱమ్ము సైన్యసమేతముగ నింబపురములోని కరుగవలయును. అచ్చటికరుగుటకుమం దెత్తును గూర్చిచెప్పెద నీవు విచారింపక ప్రయాణమునకు సిద్ధమైయుండుము" అని పలికి తనశత్రుల్లియొద్దకుఁ జనియెను. అదివఱకహల్య శివనానా, తుకాజీ

హోల్కారు, కొత్తగాలోఁబడిన జస్వంతరావు, మొదలగువారు పరివే ష్టింప రాజకార్యాలోచనము సేయుచుండుటచే ముక్త తత్సమయమున నరుగుట యనుచితమని పక్కగదిలోఁ గూర్చుండి వారి విసింభసం భాషణముల నాలకింపుచుండెను. అంతట సహల్యాబాయి యించుక విచారగ్రస్తయై శివనానాను జూచి యిట్లనియె. "ఓయీ రాజపుత్రులు నింబపుఁమువై నెంతటిసైన్యముతో వచ్చినారు? మనసైన్యంబు సందెంతమనము దీసికొనిపోవలయును?" అన శివనానా ఁపదివేలుండును నే నేఁ దలంచినాను. రాజపుత్రులు శౌర్యవంతులు. హారినిం గెలుచు టయసాధ్యము, కాఁబట్టి మనసైన్యముగూఁడ నంతయుండవలెను. తుకా జీహోల్కారును నన్నును ముందుగనంపుడు మీరు తక్కినసైన్యము తో రావచ్చును." అని రాణికుత్తరమొసంగెను. రాణి యూఫలుకులు మెచ్చుకొని యున్నవారిలో నీవును దుకాజియఁగాక విశ్వాసనీయులెవ్వరు న్నారు? రాధాకాంతరావును నేనిదివఁబాదాక సమ్మాయుంటిని. శ్యామ సుందరదత్తు నురిదీయించుచున్నానను కోపముతో నతఁడు రఘునాథరా వులోఁ జేరినాఁడఁట. అతఁడు నాశత్రువులలోఁ జేరునని నేనెన్నఁడుఁ ద లఁపనైతి' నని విచారింపఁదొడఁగ నప్పుడు తుకాజీ మెల్లగా సమ్మా రాధాకాంతుఁడట్టిహాఁడని నేను సమ్మను. అతని నియమములకు శత్రు వులలోఁ జేరుట విరుద్ధకార్యము. ఇది యబద్ధమేమోయని తలంచెదను. అని మనవియొనర్చెను. అమనవి ననుగ్రహముతో వెవియొగ్గి విని రా ణి తనచందువా పెట్టెలోనుండి యొకజాబుదీసి "నామాటలు మిమ్మున మ్మింపలేకుండిసను సీచిన్ని చీటియైన మమ్ము నమ్మింపకపో దు చదువు కొనుఁడీ" యని యాచీటి తుకాజీపైఁబడవేయ నాతఁడు దానిట్లు చదువ సాగెను. "శ్రీరఘునాథరావు రాధాకాంతరాయున కాశీర్వచనపురస్స రముగ వ్రాయునది యేమనిన, నీవు నాకు మిత్రుఁడవని నేను మిగుల న మ్మియున్నాను. నన్ను మొదట మీదేశముపై దమ్మని జస్వంతరావు

పిలిచినాఁడు. అతఁడు చలచిత్తుఁడని వినుటచే నాతనిమాటలునమ్మి నేను రానైతిని. నీవు నాతోఁ జేరి యహల్యాబాయితో యుద్ధముఁ జేయుటకు సమ్మతించితివి గనుక నేను తేపువచ్చి నిన్నుఁ గలియుచున్నాను. నీవు పుత్రీభావముతోఁ బెంపుకొనుచున్న శ్యామసుందరుని మీరాణి యన్యాయముగఁ జంపింపఁ దలఁచుటచే నీకాగ్రహము కలుగుట దోషముకాదు. నీవుచేసినది రాజద్రోహముగాదు కాని యిందూరు రాజ్యమునొక్క గుట్టునుట్టులన్నియుఁ దెల్పుదునని నీవు వాగ్దానముఁ జేసితివి కనుక యీవాగ్దానము నిలుపుకొంటివేని మాపేష్వానద్దనీకుఁ దగినయుద్యోగ మిప్పింతును. రఘునాథరావు." అయుత్తరము చదువుకొన్న తుకాజియు, విన్న శివనానాజస్వంతరావులును, నాశ్చర్యముచేఁ గొయ్యలయి మాటలాడనేరకుండిరి. రాణి మారి యాశ్చర్యముఁజూచి "యాశ్చర్యమెందుకు? ఇట్టివారు మన రాష్ట్రీయులలో ననేకులున్నారు. గంగాధర జస్వంతరావూ! నీవు పాతిన కలహాంకురము మహావృక్షమై పెరిగియున్నదిగదా నీవులొంగినను నీచే ప్రేరితులగువారు లొంగఁబడలేదు. దీనికంతకు నీవేకారకుఁడవుగదాయన తలవంచుకొని జస్వంతరావు తనయేలికతో "అమ్మా యీద్రోహమునకు మార్గప్రదర్శకుఁడను నేనే. నాపొరబాటు క్షమించి నన్నెప్పటియట్ల మన్నింతురని ప్రార్థించుచున్నాను. నేను చేసినపాపమునకు నాపశ్చాత్తాపమే నన్ను దహించుచున్నది. మీరు వేఱు శిక్షింపనక్కఱలేదు. ఇంక మీయాజ్ఞ నతిక్రమింపనని ప్రమాణము చేయుచున్నాను" అని పరిపరివిధముల నామెను వేఁడుకొనెను. రాణియు వానిమాటలకు సంతసించి కారుణ్యమొలికించు కటాక్షములు బరిపి వానితోనిట్లనియె, "ఓయీ మనరాష్ట్రమున భిల్లులబాధ యెక్కువగానున్నది. అదిగాక రెండుదినముల క్రిందట శాయాజీహోల్కరను పేరుతో నొకకొత్త రాజు బయలుదేరి పట్టాభిషేకము చేసికొన్నాడఁట. వాఁడెవ్వఁడో యీయహల్యాధేయుఁడు మాకుసన్నిహితజ్ఞుఁడనని చెప్పు

కొని పజలను మోసముజేయుచున్నాఁడు. శాయాజీయను నొకజ్ఞాతి మాకుండెను. కాని యతఁడు మృతినొందెనని యెశ్వరోచెప్పినారు. ఆ మాట యబద్ధమో యీమాటయబద్ధమో తెలియదు. భిల్లులు వాని లోఁ జేరినారు. దేశమునకు నిదివఱకే సేమములేదు. ఇంకముందు బొత్తుగ సేమముండదు. అందుచేత నేశూరుఁడైన భిల్లులనందఱు శిక్షించి వారినాయకులగు గండాభిల్లు మొదలగువారలఁ బట్టుకొని నాకొప్పగించి దేశమున దోపిడిమాన్పఁ గలిగెనేని వానికి నా కొమార్తె యగు ముక్తాబాయినిచ్చెదను. ఆకార్యమును జేయఁగలవాఁడు పళ్ళెరములోని యీతాంబూలమును గ్రహింపవచ్చు" నని బంగారుపళ్ళెరమునఁ గర్పూరతాంబూలమిడెను. అందఱు నొకరిమొగము నొకరు చూచుచు సందేహింపుచుండ జస్వంతరావు సంతోష భరితాంతరంగుఁడై లేచి యేలికతో నిట్లనియెను. 'అమ్మా నేనీకార్యమును బూనెదను. భిల్లుల లోఁబఱచుకొనక జస్వంతరా వేలినవారిమొగముఁ జూడఁడు. రాకాచంద్రనదనయగు ముక్తాబాయిని విజయలక్ష్మితోపాటు పాణిగ్రహణము చేయుటయో, యోడిపోయి మృతినొంది వీరస్వర్గమున రంభాపాణిగ్రహణము చేయుటయో, నాకు సీశ్వరుఁడు విధించినాఁడు. ఈతాంబూలము నేనందుకొనుచున్నాఁడను.' అని తుకాజీ శివనానాలు విస్మయమునొందఁ దాంబూలము నందుకొని గంగాధరుఁడు పలికిని లువ యహల్య యాతనింగని, గంగాధరా! నీ వంతటికార్యమునకుం దగుదువు. చిరకాలము కీర్తిందట నంకురించిన యనురాగ ఫల మచిరకాలమున నిచ్చుఁగాక. నేను నింబపురముపైఁ జనియెద. నేను మరల వచ్చునఱకు గండాభిల్లు గండడంచి నీవు భిల్లులగండఁడవై యుండవలెను. నీవిఁక పొమ్ము. తుకాజీ! నీవు మనసైన్యములలో నొకవంతు నుంచి తక్కిన వాహినులఁగొని శివనానాసమేతుఁడవై రాజపుత్రులమీఁదికిం జని రాణాకు బుద్ధిఁ జెప్పుము. తక్కిన

సైన్యముతో రెండుదినములలో నేను వత్తునని యానతిచ్చెను. వెంటనే రాణికి జోహారొనర్చి సెలవుగైకొనివారిగిరి. అపుడు ముక్తాబాయి మాలిన్య మెఱలిన ముక్తాఫలమునలె ముక్తవిచారయై ముక్తినొందిన్ దానివలె ముక్తభయమై యీవన పరిపూర్ణమునొందిన తనయంగముల సౌష్ఠవము వసంతకాలమున గెంజిగురాకులనెప్ప మల్లికాలతచందములు విడంబింప నెన్నడుము జవజవలాడ మందగమనముతోడ జిరునగవుతో నలంకరింపఁబడిన నెమ్మొగముతో వికచారవిందయుగము బోలు కన్నుగవతోడ దల్లికడకువచ్చెను. తల్లిచేసిన శపథమును బురుషతల్లజుఁడగు గంగాధరుఁడు చేసిన శపథమును ముక్తను సంతోషసముద్రమున నోలలాడించు రెండు తెప్పలయ్యెను. వచ్చిన కూఁతుంజూచి తల్లి "తల్లీ! నీనగుమొగము కొత్తవిలాసము నొందియున్నది. జరిగినసంగతుల వింటివాయేమి" యని తనకూఁతు హృదయమూవఱకే జస్వంతునినఁక మరలినదని యెఱుఁగుటచే నవ్వుచుఁ బలికెను. ముక్త లజ్జచే శిరమించుక వంచి నేలఁజూచుచు "తల్లీ! నామనవినాలకించి మనసీత హృదయము చల్లఁబడునట్లు దురద్భుతవంతుఁడగు శ్యామసుందరుని విడుపుము. ఇది చేయవేని సీత దుఃఖించును. సీతదుఃఖించిన నేను దుఃఖింపక మానను. నేను దుఃఖించిన నీకు దుఃఖము రాకమానదు. కాఁబట్టి నన్ను దయఁజూడు తల్లీ" యని బ్రతిమాలెను. ఆదీనాలాపములు విని తనకూఁతునకు సీతపైఁగల ప్రేమాతిశయమును జేయఁదలఁచిన కార్యమునఁ గల పూనికయు నెఱిఁగినదగుటచే రాణి కూఁతుంగనుఁగొని "నీవింత మోఖ్ఖపుపట్టు పట్టినావు. నీనిమిత్తముననే నతనిప్రాణముల నిచ్చితిని. కాని యాతని నారాజ్యమున నుండనీయను. అఁడచ నాదేశమువిడిచి పోవునట్లుత్తరవు జేసెదను. నీవును సీతయు నింక నింబపుర పర్యాణమునకు సిద్ధముగనుండుఁడు" అని పలికి కూఁతునొడఁబఱచిపంపెను. అమధ్యాహ్నమే శ్యామసుందరుఁడు

చెఱలోనుండి విడిపింపఁబడి రాష్ట్రీమునుండి తఱుమఁబడెను. తుకాజీయు శివనానాయు నరిగిన రెండుదినములకు రాణి విజయభేరీకాహళధ్వానములు శత్రువులహృదయములు వణిక్కలుసేయ మహిషాసుర నిర్మూలనకేళికరుగు దుర్గామహాశక్తివలెఁ జతురంగబలముతో నింబపురముపైఁ జనియెను.

పదునేడవ ప్రకరణము.

తుకాజీహోల్కారును శివనానాయును సైన్యమును దీసికొని నింబపురమునకుంజని రాజపుత్రులచే నాక్రమింపఁబడిన నింబపురకోటను ముట్టడింపసాగిరి. రాజపుత్రసేనకు నుదయపురరాణా నాయకుఁడై కోటలోనుండి మహారాష్ట్రసేనల నెడతెరపి లేకుండునట్లు తుపాకులబారులచే నొప్పించుచుండెను. రాణాకు రెండుకన్నులవలె గపటోపాయవేదులగు భేతాళసింగు, భైరవసింగు లిరువురు రాజపుత్రులు సమస్తసహాయములఁ జేయుచు నింబాపురవార్తను సహల్య పర్యాణవార్తలను విన్నవించుచుండిరి. రాజపుత్రులు నింబపురము నాక్రమించుటకు ముఖ్యకారకుఁడు గోమోజీరావే గనుక నతఁ డెప్పటివర్తమానమప్పుడు గూఢసంచారులగు చారులముఖమున భేతాళసింగునకు నెఱుఁగఁజేయుచుండ నతఁడు రాణాకునెఱుఁగఁజేయుచుండెను. గోమోజీరావు హోల్కారురాజ్యముయొక్క గుట్టుమట్టులెఱింగించిన పిమ్మట వేయివరహాలతని కిచ్చెదనట్లు భేతాళసింగు వాగ్దానము చేసినందున నింబపురముపై రసపుత్రులను రెమ్మనియు వచటి దుర్గాధిపతియగు శివనానా పరాక్రమహీనుఁడనియుఁ జెప్పి గోమోజీ రాజపుత్రులను రావించెను. రసపుత్రుల మనోరథము తీరినను గోమోజీయొక్క మనోరథముతీరదయ్యెను. భేతాళసింగు వాగ్దత్తముచేసిన ద్రవ్యమతనికిఁ బంపుటఁగాని

యతేఁగు వ్రాసినజాబులకుఁ బ్రత్యుత్తరమొసఁగుటఁగాని సలుపఁడయ్యె
ను.అందుచే గోమోజీ తన కిష్టుఁడైన వామనభట్టుచేతికిఁ గొన్ని యుత్త
రములు వ్రాసియిచ్చి యవి భేకాగసింగునకిమ్మనిచెప్పి వానిని నింబపుర
మునకంపెను. అతఁడటుండ జస్వంతరావు రాణీపక్షమునకు దిరిగిపోవుట
యు గోమోజీరావు స్వలాభపరాయణుఁడై ప్రత్యక్షకక్షకు దిగకుండు
టయుఁజూచి దౌలతరావు భిల్లులను శాయాజీహోల్కారును నమ్మియుం
డుట కేవలము మంచిదికాదని రసపుత్రులతోఁ గలిసి కొంతపనిఁజేయు
ట యుచితమని నింబపురసైన్యమునకుఁ దానుఁగూడ మహారాష్ట్రసైన్యము
కంటె ముందుగఁ జని రాణానుదర్శించి యాతనిచే గౌరవింపఁబడి య
చ్చటనుండెను. తుకాజీ బయలు వెడలిన రెండుదినములకు శ్రీరాణి
యహల్యాబాయి కొంతసేనతో నింబపురముపైఁ జనుచు మార్గమున
నచ్చటచ్చట నిలుచుచు నాయాగ్రామముల పరిజలంబిలిపించి భయప
డివలదనియు భిల్లులను జస్వంతరావు సంహరించి దేశమున కుపకారము
సేయుననియు దురాత్ములు చెప్పు తేనెతేటలవంటి మాటలకునోడి చెడి
పోవలదనియు నుపదేశించుచుఁ బయనమునుసేయుచుండెను. చెఱియొక ప
ల్లకీలోఁ గూరుచుండి ముక్తాబాయియు సీతయు రాణివెంట వచ్చునెడ
గ్రామముల ననాగరికులఁ గనుంగొనునపుడు వారొంటి నాశ్చర్యమును
వనములఁ బ్రయాణముసేయునపుడు నెమలి లేడి మొదలగు ముద్దుల
మూటఁగట్టు జంతువులఁజూచి పొందినయానందమును గుట్టలను మ
హోన్నత పర్వతములను గొండకనములను సెలయేళ్ళను వీక్షించి
యనుభవించిన సౌఖ్యమును, వర్ణింప నలవిగాదయ్యెను. అదివఱకె
న్నఁడు నంతఃపురము వీడినవారు గాకుండుటంబట్టియు నిట్టివినోద
ములకుఁ గొత్తవారగుటఁ బట్టియు, యీవనవాసక్లేశనముచే
ముందువెనుక నెఱుఁగని వారగుటఁ బట్టియు బయనమే సుఖతరమని
యెంచి సంతోషముగఁ దలుపులం దెఱచి చూచుట కారంభించిరి

సైన్యము విస్తారభాగము తుకాజీతో సంపఁబడుటచే నహల్యా కొలఁదిమూఁకలతో బయలుదేరి మదగజాధిరోహణము చేసి తాను సేనాగ్రిభాగమునకుండి శత్రుప్రవేశ పయిఁబడిన స్త్రీల కషాయముగలుగకుండునట్లు ముక్తను సీతను వెనుకరాఁబనిచెను. ఇం దూరువనలిన మూఁడవవాఁడు సాయంకాల మీచిన్న సేన యొకయడవిలో మువ్వురు మనుష్యులొకమాఱు వరుసగా నడచి పోవుటకుఁదగిన వెడల్పులేని యొక యిఱుకుతోవఁబట్టి పోవుచుండెను. రాణియధిరోహించిన యేనుఁగు సుఖముగానడచుట కామార్గముచాలనందున నాజంతువును మిక్కిలికష్టముతోఁ బయనముసేయఁ దొడఁగెను. వెనుకవారు ముందుకఁగాఁ ముందువారు వెనుకకుఁగాని వచ్చుటకువీలులేదు. అందుచేత, మనుష్యులందఱుఁ జీమలబారువలె నొకరివెనుక నొండు నడచియక్కడికి సమీపగ్రామమునకు సాధ్యమయినంత వేగముతోఁ బోవఁజూచిరి. గాటముగచీఁకటి నభమంతయు వ్యాపించి యప్పుడప్పుడే పట్టిన నల్లమబ్బుల సాయమునొంది యామార్గస్థులకు దారి తెన్నుఁగానరీయకుండెను, ఉఱుములు మెఱుపులు నట్టహాసముచేసినందున జన్వనులిద్దఱు పర్యాణము గొంచెము కష్టనుని యోచించిరి. అంతలో నొండొరుల ధ్వనులువిన రాకుండ జంఘాపరాక్రమము వీవఁదొడఁగెను. ఆసమయమున నేమూలనుండియో కొండయేఁపిగ్రీవాహాసమువలెఁ బెద్దరావములతో నలుదెసలను న్నకొండలు చుఱచుఱదిగి యుగ్రధనుఃపాణులును వికటాకృతులు నగుభిల్లులమూకలువచ్చి యొక్కపెట్టున నేనయొక్క వెనుకచక్కఁబాకెను. తాకుటయు బాలికలిరువురు నాక్రందధ్వనిఁ జేసి అమ్మా! దొంగలు దొంగలని యఱచిరికాని వారిరోదన మరణ్యరోదనమై యామహావాయువుచే దిగమ్రింగఁబడి యహల్యచెవుల కెక్కదయ్యెను. భిల్లులయఱపులు మోటసకలింపులు కొంచెము రాణిచెవికిఁ బొడఁగట్టెనుగాని యామె తనసేనల వారుదాఁకినితెలియలేకపోయెను. అంతలు సామ్రగిమోయుకూలివాఁడు

నిర్విణ్ణహృదయులై భుజములపైఁ బరువులదింపి శత్రులకుఁ జేతులు జోడించి దండములఁబెట్టి తమ ప్రాణములఁ గాపాడుకొనిరి. ఎదిరించువారెవ్వరునులేనందున గండాభిల్లు తక్కినభిల్లులసైన్యమున బియ్యము మొదలగు పదార్థములఁ దమసేవకుల చేతికిచ్చి బాలికలున్న రెండుపల్లకులదగ్గఱకువచ్చి తలుపులఁ దెఱచెను. అతనిభయంకరాకారముఁ జూచి ముక్తాబాప్పయుక్తయయ్యెను, సీతభీతయయ్యెను. అనంతరము భిల్లులతోఁ గొల్లసలుపవచ్చినహరిహరపాండ్యాజి యామిటారులపైఁ జేతులు నైచి యందు ముఖ్యముగ ముక్తయొంటనున్న యమూల్యరత్నములను జూచువాఁబంగారునగలను దనివి దీఱఁ దోచుకొనుచుండ నాలతకూన లిరువురు మూర్ఛిల్లి యెన్నఁడో చచ్చినట్లుండిరి. ఇట్లు దోఁపిడిచేఁ గోరికసఫలమైనఁదున హరిహరుఁడు సంతోషపారవశ్యముచేఁ బలుకఁజాలక మాటిమాటి కానగలమాటఁ జూచి మురియుచుండ "నీమెకా దామె ఆమె కాదీమె" యని భిల్లులలో నొకవిధముగ వాగ్వాదముదయించెను. ఒకపల్ల నోరెత్తి మాటలాడఁజాలని హరిహరుఁడు వేలితో నొకపల్లకిని జూపినందున వారు వాదముమాని యిదియె ముక్తాబాయియని యాపల్లకి నాభిల్లులు భుజములపైనిలుకొని యనాయాసముగఁ గొండలు సెలయేళ్ళు దాటి పఱువెత్తి యదృశ్యులయిరి. ఇంతలో నీవార్త కర్ణాకర్ణిని రాణీయాలకించి పుత్రికావియోగదుఃఖముచే వెడలుబాష్పములం దుడుచుకొనుచుఁ గతిపయసైనికులతో రంగస్థలమునకు నొక్కనిమిషమున వచ్చి వ్రాలెనుకాని దొంగలు స్థలమువిడిచి పోవ్రటయేగాక దృష్టిపథముందప్పిరి. అంతటనామె హా ముక్తా నన్నువిడిచి యడవులపాలైతివే యని విచారించుచు రెండవపల్లకివద్దకరిగి మూర్ఛిల్లియున్న కన్నెం జూచి సీతా సీత యిటురా నీచెలి భిల్లులపాలయింది యని లేపెను. ఆపలుకులామెను మూర్ఛనుండి మేలుకొలిపినందున బాలిక కన్నులమ్ము లవిచ్చి చూచి అమ్మా దొంగలు పోయినారా నాస్నేహితురాలిని గొని

పోయినారా అని యహల్యకంఠముచకు చేతులుపెనవేసి కౌగిలించు కొనెను. అహల్య యాశ్చర్య నిమగ్నయై యేమిది అమ్మా నీవు ము క్తాబాయివా. పాపము సీతనే దొంగలెత్తుకొని పోయినారా యని కూ తుగన్న మోదము సీతచన్న ఖేదము చిత్తమున మల్లడిగొన ముక్తాబా యిని లేవనెత్తి ముద్దుపెట్టుకొని సీతకై మిగుల విచారించి తనకాలె చె లినిమిత్తము మిక్కిలివ్యధనొందు చూతుసూత్రార్చుచు నామెను వేదఁ దేర్చి నెంటఁబెట్టుకొని తనగజముపై నెక్కించుకొని సైన్యమునఁ గలక లముడిపి తిరిగి పైనముసాగించెను. తోడినలోమక్త సీతనువలంచుకొని అమ్మా యిఁకనేను సీతనుజూడను గాఁబోలును. దానిమాటలేమమ్మా అదిపలుకుట యమృతవర్షము గురియుటకాదఁటమ్మా. అహాహా మ ఱువఁదలచినను దానిచర్యలు మఱపురావు తల్లీ. అది దాసియటమ్మా వరహాల కుప్పగాని హా సీత భిల్లులచేతఁ జిక్కినతరుణాత నీవు నాకుద క్కుట యెక్కడిది. వారేదేవతకో బలిపెట్టుదురుగదా యని విలపింప క న్నీరుదుడిచి తల్లి యామె నూరడించి సీతను వెదకించి తెప్పింతునని ఖలికి భిల్లులమీఁది కరుగుదెంచు సీతజాడలు దీయుమని జస్వంతరావునకు రా ణి జాబులనంపెను. అట్లు చని యాఁతాత్రి సమీపగామిచుచేఁ యం దుండి మఱునాఁడు మఱలబయలుదేరి పయినముసాగించి కొన్నిదినముల లో నింబపురసమీపమునకుఁ జనిరి. రాణిరాకమున్నె విని తుకాజీ శిం నానా మొదలగు సేనాధిపతులు భయసంభ్రమములతో నామె నెదురుకొ ని యామె యేనుంగుల కిఱుకెలంగులం దాసనడచి ప్రత్యేకమామెకై వే యఁబడిన గుడారములో నామెను బవ్వళింపఁ బెట్టి తద్దేహసంరక్షణార్థమై యే నూరుగుఱ్ఱాదులను గుడారముచుట్టుఁ గావలియుంచి రాణితో శివనానా యిట్లనియె. అమ్మా మేమువచ్చి నాలుగుదినములయినది. తుకాజీ యు నేనును నిముజాగ్రత్తగఁ గోటముట్టడించుచున్నాము. మీరుకూడ శ్రమపడనక్కఱలేదు యే కోటలోఁబడును. మీదేహసంరక్షణార్థము మే

ముంచిన యాసేవకులలో నేబదుగురు తురకలున్నారు. తురకలని వీరిని తిరస్కారభావముతో జూడవలదు. మనవిషయమున హిందువుల కంటెను గృతజ్ఞులుగ నున్నారు. అందీజమాఖాన్ సాహసవిక్రమార్కుడు. రాజపుత్రులువచ్చినప్పటి కీకూరిశిఖామణి యూరలేడు కాని యుండినచో నింబపురము మీరురావలసినయవసర ముండకపోవును. ఈతనిచేత మీరన్ని కార్యములు చేయించుకొనవచ్చును. అనిచెప్పి యొక్క సుందరుడగు తురుష్కవీరునింజూపి యొప్పగించెను. రాణి యాసలుకులకలరి జమానుఖాను మొదలగు మహమ్మదీయులయందు నమ్మకముంచి వారిచే సంరక్షింపబడుచు గాఢముగా ముట్టడిజరుపుచుని యానతిచ్చి యుద్ధములనారితేఱని స్త్రీయయ్యు భయమనక పగలనక రాత్రియనక గుఱ్ఱముపైనెక్కియు నేనుగుపైనెక్కియు స్వయముగా సేనలఁబురికొల్పుచుఁ బ్రాలుమాలిన స్వభటుల రక్షింపుచుఁ బరభటులను జొరఁజేయుచు నిరువురచే శ్లాఘింపఁబడఁజొచ్చెను. నింబపురాంతఃపుర కాంతల గర్భంబు లవియఁజేయు ఫిరంగిగుళ్ళు గభిల్లుగభిల్లుమని కోటగోడలు దూట్లుపడఁజేయుచుండెను. రాజపుత్రిమహారాష్ట్రసైన్యములు దూరములనుండి యొకరిపైనొక రగ్నివర్షములు కురియించుచుండిరి. ఇట్లు ముట్టడిజరుగుచుండ రాణివచ్చిన మఱునాఁటిరాత్రి గుడారములో రాణియు ముక్తయుఁ గూర్చుండి సీతనుగూర్చి ముచ్చటించుచుండఁ గావలిగాచు జమానుఖానుయొక్క కఠినమయిన కంఠధ్వని వారికి వినఁబడ రాణి యొకసేవకునిఁబిలిచి యదియేమని యడిగెను. ఆసేవకుఁడు నమస్కారముఁజేసి 'అమ్మా నలుబదియేండ్ల వయస్సుగల స్త్రీ తమదర్శనమునకు రాఁగోరుచున్నది. యుద్ధసమయములయందుఁ బరుల రానీయనని జమానుఖాను నామెను నిరోధించినాఁడు. అదియే నాగడబిడయని విన్నవించెను. రాణి యామాటలువిని నవ్వి స్త్రీలనురానిచ్చిననేమి నష్టముండును. ఆమెను రానిమ్ము. ఆమె యేమి చెప్పనోయని జమానుఖానునకు

వర్తమానమంప నతఁడామెను లోపలికివచ్చెను. పచ్చని దబ్బపండు వంటి దేహచ్ఛాయఁగలిగి పొట్టిగ లావుగ నున్న యాయంగన యెఱ్ఱని చీరఁగట్టుకొని మొగమున నెఱ్ఱనికుంకుమబొట్టుతోడను గుఱుచలగు వెండుక్కలతోడను బలుచని మొగముతోడనుఁ వచ్చి రాణియెదుటనిల్చి 'అమ్మా నామొఱనాలకింపుఁడు. నేను నింబపురవాసురాలను. నాకుమారుని శివనానా నిహేతుకముగఁ జెఱలోనుంచినాఁడు. అదిగాక యీ ముట్టడిలో నాపనిపట్టెదనని యిదివఱకుఁ బ్రతిజ్ఞఁజేసినాఁడు. అందుచే నే నసహాయురాలనగుట నబలనగుట మీనాద్దనుండఁగోరివచ్చితిని. నాకు మారుని చెరనుండి విడిపింపుఁడు'. అని రోదనముచేయసాగెను. శివనానా యీమెకుమారుని నిహేతుకముగఁ జెరలోఁబెట్టఁడని నిశ్చయముగ నెఱింగి యతని నీసమయమున నావిషయమైయడిగినచో నేమికార్యభంగము వాటిల్లునోయని శివనానానడుగుటకు నుద్యుక్తురాలుగాక భయపడిన యాయంగననుమాత్రము తనతోనుండుమని "అమ్మా నీకు మారునకుఁగాని నీకుఁగాని భయములేదు. ముట్టడియగువఱకు నీవు నాగుడారమున నుండుము. నేనుండ భయమేల" యని యీమెభయముడిపి రాణి యారాత్రి నిద్రించెను.

పదునెనిమిదవ ప్రకరణము.

మనుష్యరహితములు గాక యెండకునెండి వానకుఁదడిసిన యడవిచెట్లనున్న పరిమళముల గ్రహించి మందమలయానిలుఁడు తన గంధవహనామము సార్థకముగా నరుదెంచి యున్నతపర్వతముపై గుడారము నఁ గొలువుదీర్చిన భాయాజీహోల్కరుయొక్క శ్రమలన్నియుఁదొలంగఁ జేసెను. అతఁడొకకుర్చీమీఁద సుఖాసీనుఁడై యదివఱకుఁ బీల్చిన గంజాయిమత్తు తగ్గినందున మఱలఁగొంచెముగంజాయి తనదగ్గఱనిలువఁ

బడిన బాలకునడిగి నాలుగుగుర్రిక్కలు పీల్చి వహ్వావ్వా వహ్వాహ్వా నీళ్ళు మంచివాడవ్రరా కుట్రా నీవేరెవ్వరురా మఱచినాను ఘాజీకాద్దాఖ్ఖుని యాబాలునడిగెను. హోల్కారురాజనంశమున నుదయించినవాని కిట్టి తుచ్ఛమయిన యభ్యాసము లెట్లనడెరని మనస్సున నొచ్చుకొనుచు నాబాలుఁడు నావేరు బాజీరావుకాని ఘాజీకాదండి యని యుత్తరమిచ్చెను. శాయాజీ ప్రత్యుత్తరమిచ్చుటకుఁ బ్రయత్నించుచుండ నింత లో గండాభిల్లుహండ్యాజీలు గుడారపువాకిట నిల్చి హోల్కారువారి దర్శనముఁ జేయఁగోర నత్తఱి వారిరమ్మనియెను. వారు లోనికివచ్చు నప్పటికి శాయాజీ బాజీరావు నావలిక్కంపి వారిచ్చటికి వచ్చినకార్య మేమని యడుగ హరిహరుఁ డిట్లనియెను. మహారాజా! అహల్యాబా యికి ముక్తాబాయిపై పేమ మిక్కుటమని విని కూతుళ్ళు మనస్వాధీన ములో నుంచుకొన్నపక్షమున దల్లి మనము చెప్పినట్లులొప్పుకొని కు మారీతే పాణిగ్రహణార్థము మనకురాజ్యమును నదలివేయునని ముక్తా బాయిని దెచ్చినాము. ఈపర్యాయము తమరు తప్పక రాజ్యము గై కొనవచ్చును. కావలసినచో నీమెను వివాహమాడను వచ్చును." ఈప లుకులు శాయాజీ చెవులఁబడినతోడనే యేదీ నాపిర్యురాళ్ళీ యని దిగ్గునబీరమునుండిలేచి గుడారమువెలుపలికి వచ్చెను. గండాభిల్లింతలోఁ బల్లకిఁ దెమ్మని బోయల కానతిచ్చుటయు వారందున్న యందకస్తెను మ్రో సికొనివచ్చి హోల్కారు నెదుటనుంచి తల్లుపుల్లఁదెఱచిరి. తనకు మన్నె సుల్తానుబిరుదుకొసంగిన తనయేలికయెడ విశ్వాసమధికమగుటచే గండాభి ల్లు పల్లవాధరంగని ప్రభువువాఁ నీనిమిత్త మెమరుచుండ మొద్దులాగున్నఁ గదలిరావేమి యీపాటికిరా యనిమృదుతరమృణాలములనిరసించు నామ్రి బాహువల్లిఁ బట్టుకొనిలాగ మడకట్టువంటి భిల్లుని మోటుచేయి సోకుట చే నరముబెణికి కడుబాధ గలుగ, 'అమ్మా' యనిజాలిపుట్టనఱచి పృథ్వి మలాగు సీత వాఁడులాగినవైపునకుఁ జని నిశ్చేష్టురాలయి పల్లవఁజేర

బడెను. శాయాజీశరీరము పులకలెత్త కన్నెత్తి యాపుత్తడిబొమ్మంజూచి మేలిముసుఁగు దీయుమనియానతీయ గండాభిల్లుకన్నియండాసి వలదువల దనియామెచేతులతో నడ్డగించుకొనుచున్నను జేతులువిదలించి మేలిము సుంగుదీసెను. తీయుటయు మేసుముసుండి వెడలు మెఱుపులలె తెరచా టునుండి వచ్చు భామవేషమువలె భూమిని సందరింపవచ్చిన యచ్చరవ లె నపుడయించిన పూర్ణచంద్రబింబమువలె ముఖకళలు పర్వఁజేయు చు నాలతాంగినిలువు ముసలివాఁడగు హరిహరుఁడు, శృంగార రస మె ఱుఁగని మోటవాఁడగు భిల్లుండును మోహాతురులై యువ్విళ్ళులూర నా గరికుఁడును బఱచువాఁడనఁగు శాయాజీస్థితి వర్ణింప నేరితరము ! ఇట్లు మోహసముద్రమునఁ గొంతసేపు మునకలు వేసివేసి వారుమువ్వ రొక రినొకరు చూచుచు భయలజ్జలచే వారింపుఁడఁజాలక మొగ మావల్లై పున కాబాలిక తిప్పుకొన్నను వంగి యాముఖముఁ గనులారఁ గనుచు నుండ శాయాజీ వానలతో "హరహరా ! యీమె ముక్తకాదు. ముక్తను నే నెఱుఁగుదును. ఆమె యింత సౌందర్యవతికాదు. ఈమెపేరె ఱుఁగను. కాని యాకారము నాకుఁ గొత్తదికాదుసుమీ యని, సుందరీ ! నీవెవఁవే" యని యడిగెను. మహారాజుగారిప్రశ్న కామె యుత్త రము నొసంగుట కిష్టములేనిదయ్యెఁ దన్ను వారు ముక్తాబాయిగా భా వించుచుండిరి గనుక తనపేరు ముక్తాబాయి కాదని మనవియొనర్చినచో దన్ను వారు విడుతురను నాసచే నామె, "నేనుముక్తనుగాను నాపేరు సీత ముక్తాబాయికి నేను దాసిగనున్నాను. నన్ను దయచేసివిడువుఁడు స్వామీ ! మహారాజులు నున్నతగుణవంతులనఁగు తమకు దాసీసంగమ ముకూడదుగదా" యని ప్రార్థింప నాముద్దుమాటలాలకించి శాయా జీ, సుందరీ నేను నీకుజ్ఞాపకమున్నానా, నాఁడు పునహానగరములో గుడి లోనికి నీవు పోయి మరలివచ్చుచుండ నేను నిన్ను బాణిగ్రహణము చే యలేదా యని తన్నామెకు విన్నవించుకొనెను. అర్ధరాత్రివేళ నడివీధిలో

స్త్రీని జెరఁబట్టఁ దలఁచిన దోషకర్ముఁ డొంటరిగఁ జిక్కినదానిని విడువఁడనియుఁ దనపుణ్యమట్లున్నదనియు భగవంతునిపై భారముజాచి సీతమిన్నకుండ, వివాహప్రయత్నము చేయింపుమని హోల్కారుచెప్పెను. అపచ్చనిపందిర్నడుము నాపర్వతసిఖరమున పట్టాభిషేక మహోత్సవము వలెనే వివాహమహోత్సవమును జరుగుటమంచిదని గండాభిల్లు తగినము హూర్తముంచుమని హరిహరపాండ్యజోతోఁ జెప్పి కావలసిన మృగములనుఁ జంపితెమ్మని నలుదెసలకుఁ దన భిల్లులనంపెను. శాయాజీ హోల్కారున కీకన్యను వివాహము సేయుట యెందుచేతనో హరిహరునకిష్టము లేదయ్యెను. ఈవృద్ధబ్రాహ్మణునకుఁ గూడ నామెయం దాశ గల్గుటయె ప్రాయశః దీనికిఁ గారణమై యుండఁబోలు. అందుచే నాతఁడు శుభముహూర్తము నాలుగైదు దినములలోపున లేదని తెలియఁజెప్పి వారిందఱు సీత నొకగుడారమునకుంచి చుట్టు నలువురు భిల్లులను గావలియుంచిరి. మొదట సీత యక్కడికి వచ్చుటఁగోడనే శాయాజి బాజీరావును గుడారమునుండి యావలకుఁ దోలినందున నాతఁడు గుడారపు చాటున కరిగి యచ్చటఁ గూరుచుండి వచ్చినయాయంగన యెవ్వరో యనిమాత్రిము వేరేపింప గుడారపుగుడ్డఁగన్న చిన్నరంధ్రమునఁ దనకన్నులుంచి సీతను జూచెను. చూచినతోడనే యాతనిమనస్సునకేమి పుట్టినోగాని చొటచొటఁ గన్నీరు కాలువలై చెక్కులమీఁదుగ నేత్రద్వయమునుండి ప్రవహింప బాజీరావు హా దైవమా ! మాకిరువురకుఁ గూడఁగనియాపదఁ దెచ్చిపెట్టినావుగదా యని విలపించి తాను దుఃఖించిన జాడయేదికినైనఁ దెలిసిన వారు తన్ను గారణమడిగి తెలిసికొని బాధింతురని కన్నీరుసశ్వరమే తుడుచుకొని యెట్టులైన సీతనొకపర్యాయము కలిసికొని మాటలాడవలయునని ప్రయత్నించెను. కాని యాదినమున సమయము దొరకదయ్యె. అతఁడొకటి రెండుసారులు సీతయున్నగుడారము ముందకి కదిగినిలువ భిల్లులతనిఁ గదిమికొట్టిరి. అందుచే నేమియుం

దోచుక కాలుగాలిన పిల్లివలె నిటునటుఁదిరుగుచుఁ జెప్పిన మాట లుచక్కగ వినఁబడమి శాయాజీచే చీవాట్లు దినుచు మితిమీఱిన సంతా ప మొందసాగెను. అగుడారమునఁ బ్రవేశించుటాది సీత నెమ్మనమున నుమ్మలికము హెచ్చ "ఓ భవాసీమాత నాఁడు సన్యాసిరూపమున నీవే నాపరాభవము దప్పించితివి నేఁడుపంచాగ్ని మధ్యమందు నన్నుంచిన ట్లు కూర్చొనఁజ మధ్యమున నుంచితివి. నన్ను భంగపుచ్చుటకు యత్నిం చువారేకాని నివారించువారు లేరు. ఏమిపనిచేసినను సీదాసనే యని వే విధముల మ్రొక్కుచు హరిహరుఁడు తనకంపించిన భక్ష్యములుగాని మహారాజుగారు ప్రత్యేకముగఁ దననిమిత్తమెవండించి పంపించిన మాం సాదికములుగాని భక్షింపక యన్నముమ్రుట్టక నీరుగూడఁ ద్రాగక శు ష్కోపవాసముచేసి భిల్లుల చెఱనుండి తప్పించుకొని పోవువఱకు నుపవా సములు చేయునట్ల ప్రతిజ్ఞగావించెను.

శాయాజీ హోల్కారు సూర్యాస్తమయ మయినతరువాత మద నబాణాహతుఁడై పలుమాఱు సీత యున్న గుడారము యొద్ద కరిగి య టనుండుభిల్లులకుఁజక్క మటలుచు మఱల నటునైపరుగుచుఁ బ్రతిమాలి యో బలాత్కరించియో యామెను దనస్వాధీనముఁ జేసికొనఁ గోరు చుండెను. హరిహరపాండ్యాజీ వృద్ధుఁడయినను వాసికోరికి పశుచుతన మందుండుటచే నెట్లయిన నయముననో భయముననో బాలికను దాను స్వీకరింపఁగోరి నిద్దురలేక సమయమున కెదురు చూడసాగెను. బలవం తముగ గుడారముఁ జేరినపక్షమున హరిహరుఁ డేమనుకొనునోయని శాయాజీయు శాయాజీయేమిచేయునోయని హరిహరుఁడు నొకరికొకరు జంకి చతురంగమున నొకగుఱ్ఱమొకగుఱ్ఱముచేఁ గట్టఁబడిన వసువున్న నా మెదగ్గఱ కరుగరైరి. దైవయోగమున నావృద్ధుఁడు బాలుఁడు పరస్పర మత్సరబద్ధులై భిల్లులు నిద్రించుచున్నను గుడారమును గాచుచుండిరి. హరిహరుఁడు నిద్రలేక భవమువలె నేలమేలుకొనుచున్నాఁడో యని

మహారాజునిందింప నీకుట్టపీయుఁగేలదయ్యమువలెఁదిరుగుచున్నాఁడోయని హరిహరుఁడు వాని నిందింపఁదొడఁగెను. ఒకమారు కామాగ్నికిఁదోడు కోపాగ్నికూడఁజనింప శాయాజీ ఖడ్గముధరించి హరిహరుని జంపనుం కించి చప్పన తెలివిఁదెచ్చుకొని యది తనభవిష్యదభ్యుదయనృద్ధికి నాశనకారణమని యూహనిమాని తుదకుఁ బ్రాణములుపిసికి కామపారవశ్యమునుండి తొలఁగింపఁబడి నిదాఘపారవశ్యము నొందెను. అప్పుడు హరిహరుఁడు పాపాడఁ దెలిసి గుడారము జేరఁబోయి యమదూతలవలె భిల్లులు మేలుకొనుటచే వెనుకకుంజని రవంతసేపు కునికెను. ఆవగింజంత సమయమెట్లయినఁ జేకుఱునేని దానింబట్టి సీతాదర్శన మొనర్చి మాటలాడఁ దలఁచి చేయి కునుకులేక శ్రీరఘుపతిచున్న బాటిరాపు వీరిరువురు నిద్రాసక్తులుగాఁ జూచి భిల్లులంతకుముందే దేహములనుమఱచి గాఢసుషుప్తులగుట నెఱింగి యదినీకిట్టిరాత్రియగుట నెంచి మెల్లమెల్లగ సీతయున్న గుడారపుపక్కకు వచ్చి నిశ్శబ్దముగఁ గూరుచుండెను. కూరుచుండి భూమిని దాకు గుడారపు మూతికగుడ్డను దనచేతులలోఁ మీదికి నెత్తి యడ్డుగా దానికిఁబైఁ మూఁ లోపలఁ బ్రసరించి చప్పుడుగాకుండ జేకీ సీతకడ కరిగెను. విడిపట్టుకొన్నను బ్రాణత్యాగముగ నేమో యాలోచనసల్పుచుండిన సీతయొక్క మృదుదేహమ్ముపై బాటిరావు చేతులువైచి తట్ట నామె యులికిపడి శాయాజీయేమోయని వడఁకి ఛీఛీ దురాత్మా పోపో యని గద్గదస్వరముతోఁ బలుచెను. అపలుపుల కలుగక బాజీరావు నేను అక్కయ్యా నేను బాజీరావును. నీవు భయపడుమని మెల్లనఁ బెదిలోఁజెప్పెను. అమృతసేచనముఁ జేసిన చందమున నామాటలు తనచెవికిఁ బ్రసన్నతొసంగఁ జేతులతోఁ వానిదేహముఁదడవి పూర్వము దానెఱింగిన యానవాళ్ళనుబట్టి యతఁడు బాజీరావని గ్రహించి "నాయనా నాయనా నీవును నీమాయభిల్లులుచేతి నే చిక్కితివా" యని రవంతసేపు వగచి యూరకనగుఁ దీసికొననాతఁడు నామెయొడిలోఁ బండు

గొని ముహూర్తముదాక అక్కడ్యా నన్ను భిల్లులు రెండుసారులు వారిదేవతకు బలిఁబెట్టనెంచిరి. ఈపర్యాయము మనమిద్దరమూ గూడ నట్లేయగుదుమేమోయని యేడవసాగెను. సీత వానివిలాపమును వాఁడి యిది దుఃఖముసకుఁ దగినయవసరముకాదు. ఉపాయములచే మరమిచ్చటనుండి దాఁటవలయును. నీవు నేను చెప్పినట్లచేయుము. అని వానికిఁ గొన్నిరహస్యములుచెప్పి యిక్కడనీవున్న చో మనకు నిరుపయోగకు నాపదవాటిల్లును. సర్వథామే సాగిపొమ్ము. లేయని వానినంపెను. అతఁడును బూర్వసూచికారమున గుడారమునెత్తిగించుకొని యావల బడి తన యేలికహజారమున కరిగి తనస్థానమునఁ దా నెప్పటియట్ల శయనించెను. ఉదయమున హరిహరుఁడు హోల్కారుకన్న మున్నే లేచి కాల్యకృత్యములం దీర్చుకొని బాజీరావుని జేరఁబిలిచి నుట్టా సేవద్దకు నీవు సేవకుఁడవగుటచేఁ బలుమాఱు నీవు పోవుటకు నీ కుత్తరవు గల్గునట్ల చేసెదను. నీవామెతో నాపై పేరిమగల్గునట్లు నన్ను వివాహమాడినట్లు నొత్తిచెప్పి నాకీయుపకారముఁ జేతువేని చెబుమనుండి నిన్ను నదలించెదను. కానలయునేనీ సీకుధిసముఁగూడ సర్పించెద. అట్లచేయఁగలవా యని వినయమునఁ బలికెను. ముసలి వానికంత కోర్కెయున్నందుకు నగపును దిన్నట్టిదుష్కార్యమున కాతఁడు నియోగించినందు కలుకయు నతనిమనస్సున నుదయించు బాజీరావు వానినివారించుకొని కాలానుసారముగ నట్లేయనఁదలఁచి, అయ్యా నాకిదియిష్టమే. భాయాజీకూడ నామెనుగోరుచున్నాఁడు. వానిని గడతేర్చిన పిమ్మట మీకేమి దక్కునని యుత్తరమిచ్చి హరిహరుఁడు వెడలిపోయెనని యూరాతి చేతునని సంతోషముతో వాఁ డంపెను.

పందొమ్మిదవ ప్రకరణము.

అల్లు భిల్లులశిక్షించుటకుఁ బ్రతినఁబూని జస్వంతరావు రాశి డిగి కొంతసైన్యమును వెంట బెట్టుకొని భిల్లుల గూడెములపైఁబడి హరిలోఁ బలుపుఁబట్టుకొని కొందఱఁజెరలోనుంచుచు ముఖ్యులగునా కుల నృక్షములకుఁగట్టి యురి దీయించుచు నొకమాఱు వారుతిరుగఁబడునపుడు వారితో వెనుదియ్యక కయ్యములు సల్పుచు నొకమాఱుపజయము నొందుచు జయాపజయములవలన నుదయించు సంతోషవిచారములకుఁ దనమనసు పుట్టినిల్లగునటుల ముక్తాబాయిపై హృదయమునిల్పి విజయకాంక్షపై దృష్టినిల్పి విహరింపఁజొచ్చెను. ఒకమాలఁ గొందఱఁబట్టి బరిమార్చుచుండ రెండవమూల మఱికొందఱు భిల్లులు పల్లెలపైబడిదోచుకొని బీదకాపులగృహములఁ బరశురామప్రీతిఁ జేయసాగిరి. అహోరాత్రిములు నిద్రాహారములు లేక జస్వంతరావు ప్రాణములకు లక్ష్యపెట్టక యందఱి శిక్షింపుచున్నను భిల్లు లీసుకపాతరలవలె తగ్గరైరి. కాని యాతని యెడతెగని ప్రూనికవల్లనఁ గలిగిన కార్యమువల్లనుఁ భిల్లులకుఁ దమ వినాశకాలము దాపయినదనుమాట తెలియుటయేగాక జస్వంతరావుపేరును విన్నపుడు వారి కోకవిధమయిన యడలుకూడ గలిగెను. కాని యాటవికనాయకుఁడును మొన్నొకసారి చిక్కి శ్యామసుందరుని ప్రేమపాత్రుఁడైనవాఁడును శివాజీకిఁ గుడిచేయియయినవాఁడును, నగు గండభిల్లున్న స్థానమున జస్వంతరావెఱుఁగక వానిని బట్టుకొన్న తనజన్మము సార్థకమనియు నతఁడు చిక్కినతోడనే భిల్లులు కోరలుదీసినపాములవలె లొంగుదురనియు నందు శివాజీ యసహాయుఁడయి రాణికిఁ లోబడుననియుఁ దలఁచి గండాభిల్లు నిమిత్తము సమస్తప్రయత్నములను సల్పుచుండెను. భిల్లువంశమునకు జస్వంతరావుత్పాతహేతువయి పులులచందఁ

మునఁ దమవారి నతఁడు వేటాడుటవిని గండాభిల్లు సహింపనోపక శా
యాజీదగ్గఱ తాను గొలువుండి తాంతియాభిల్లు నిచ్చి తననేనలఁగూడ
దేశనాశనముఁ జేయుమని పంపెను. భిల్లులతోడనేగాక సకలపాపము
లు మూటఁగట్టి భవించినట్లు బహుదురాత్ములతో సీనేనగూడియుండినది.
గ్రామములపైబడినదాది తల్లులకుఁబోసిన పిల్లలతోడను మగలకుఁబోసిన
భార్యలతోడను దినుట కన్నములేని బీదలతోడను దేశ మెంతయోభప
డవలయునో యంతయోభ పడసాగెను. కాని లయకాలరుద్రుఁడయిన
జస్వంతరావును మృత్యువు మూటఁ గైకొన్న తెఱఁగున కృష్ణపంతను నొ
కయోధవరుఁడును గలిసి విధివిరామము లేక శతసహస్రములుగా వారి
ని యమాలయమున కంపుచుండిరి. హరిహరపాండ్యాజీ సీతకును శా
యాజీకిని వివాహము జరుగు ముహూర్తము నాలుగుదినములున్నదని
చెప్పినతోడనే గండాభిల్లు తాంతియాను వెంటఁబెట్టుకొని జస్వంతరావు
యొక్క ధాటిని చవిచూతమని తనకొండ విడిచి తక్కినభిల్లులకును రాణి
భటులకును గయ్యములుజరుగుస్థలమునకుంజనెను. ఆస్థలమునకరిగి మొ
గమునఁ గన్నులకుమ్మఁద చేయిఁబెట్టుకొని యతఁడు పాఱఁజూచునప్పటికి
నిఱువదిమంది గుఱ్ఱపురౌతులతోఁ బోవుచున్న యొక యోధుఁడు దూ
రమున కనఁబడ ''తాంత్యా అతఁడు జస్వంతరావని తోఁచుచున్నది.
మన మీసమయమున వానినెదుర్కొనఁజాలము. నీవుపోయి యీచుట్టు
పట్లనున్న మనవారినందఱ సిద్ధముగ నుండుడనిచెప్పుము" అని వాని
నంపి తానొక గుహలోడాఁగెను. తాంత్యాభిల్లు తన యజమానుని
సెలవుప్రకారముగ సమీపముననున్న పల్లెలకరిగి భిల్లులకు గండావచ్చిన
వార్త తెలియఁజేసి మరల నాగుహాద్వారమునకు పోవుచుండెను. ఇంతలో నిరు
వదిమందిగల యాసమూహము గుహాద్వారమునిలిచి పలుదెసలు పఱకింపుచు
నప్పటికి, వృక్షములచాటున నక్కియున్నయొక భిల్లుఁడు గనఁబడ ''అదె భి
ల్లుఁడు ! అదె భిల్లుఁడువచ్చె, నని యఱచిరి. తోడనే జస్వంతరావు

మార్గాయాసమున నదివఱకు మిగుల నసివాడిన కృష్ణపంతును గుహాముఖ
మున నొక చెట్టుకిందఁ నిల్పి తాను దక్కినభటులుంగలిసి యాభిల్లుని
డెస కరుగ నతఁడును లేఁతనలె వాటులువై చుచు ముండ్లపొదలను ధాతిగు
ట్టలను నవలీలగ దుముకుచు వీరికిఁజిక్కక పరుగెత్తసాగెను. ఇచ్చట కృ
ష్ణపంతొక్కఁడును వృక్షచ్ఛాయ విశ్రమించుటఁజూచి గండాభిల్లు మెల్ల
గ సీవలకువచ్చి ,,తమరెవరి నిమిత్తమిందున్నవారు స్వామీ" యని వా
నిఁబలుకరింప నాతఁడు భిల్లులనిమిత్తమై మేమువచ్చినాము. గండాభిల్లు
ను నీవెఱుఁగుదువా ? అతని నెప్పగించిన పక్షమున నీకపాయములేకుం
డఁజేసెదను" అని కృష్ణపంతు ప్రత్యుత్తరమిచ్చెను. అంతట గండాభిల్లు
,,స్వామీ! గండా యింతకుముందె యీపాంతములకు వచ్చినాము. ఒ
క నిమిషము కిందట మీరు వచ్చితిరేని నేనుజూపియుందును. అయి
నను వాఁడీగుహాలోనుండవచ్చును. నావెంటరండి" యని యాతని నాగు
హాపరివేశముచేయించి యందతని నొక తాళ్లిపై ఁగూర్చుండఁబెట్టి యెన
రియినవచ్చుచుండిరేమోయని మఱల నొకమాఱు గుహాద్వారమునకువ
చ్చి యెఱులువచ్చుటలేదని సంతసించి లోనికేఁగెను. ఇచట పరధ్యాసము
గనున్న కృష్ణపంతును బలిమిని నెనుకకుఁబడఁదోసి తనయొలలోనున్న
సూరకత్తితో నాతని మొక్కఁగోసి యొక చెవిలో నొకభాగము ఖడించి
,,ఓరీ దురాత్మ నేనేరా గండాభిల్లును నన్నుఁ బట్టుకొనువారు మీ
రా?" యని తక్షణ మాగుహానువిడిచి కొండమీఁదికెగఁబాఁకి తనయొం
ట వేలాఱు నిమిషములగొక్కొమ్మున విపరీతమయిన విధమునఁ జెలులు గ
ట్టుకొనుటకునటులొత్తెను. ఆకొమ్మునూదుట యానవాలుగఁగొని యా
పాంతవాసులగు భిల్లులు మఱలనొకకొమ్మనెత్తి పరితిధ్వనిచేసి పుట్ట
లోనుండి వెడలు చీమలవలె నొకవరుసను రెండుమూఁడునుండలమంది
గండాభిల్లున్నచెన నచ్చిరి. తాంటియాభిల్లు తమకాగఁగొల్పి చిక్కనందు
న జస్వంతరావు తనచిన్ననేనతోఁగూడ నెనుకకుఁదిరిగి గుహాముఖమున

బోసిముక్కును దెగిచెవియును గల్గి సరివించురక్తములో బాధగొను చున్న కృష్ణపంతునిజూచి వెళ్లిపోయి స్పష్టముగాదెలియని వానిముక్కు మాటలనల్ల గండాభీల్లుచేసిన పరాభవము నెత్తిగి కోల్కొండ్రపితొడై యుండ నింతలో గుమిగూడిన భీల్లులు కొండమీదనుండి వీరిమీద నమ్మలవర్షములు గురియింపనారంభించిరి. మూడునందలమందిలో నిరు వదిమంది కయ్యమునేయుట మృత్యువేహామునేయుటయే యని జస్వంతరావు స్పష్టముగనెత్తిగియుఁ దాను వెన్నిచ్చిపారినవో వారు తరిమికొట్టి మొనలే బ్రతుకనీయరని తుపాకులతోఁ గొంతయుద్ధముచేసెను. ఇట్లు జరిగినకయ్యమున మహారాష్ట్రులు తుపాకీదెబ్బలుతిని ముప్పదై దుగురు కంటె నెక్కువ సంఖ్యగల భీల్లులు నేలపాలయిరి. జస్వంతరాయని బలములో సగముకంటె నెక్కువహతులైరి. అంతట జస్వంతరావు రంగ మువిడిచి పోవఁజూచుచుండ దూరమున నాతనిసేనలో నొకభాగము వానిని వెదకికొనుచు వచ్చుచుండెను. అబలము దృగ్గోచరముకాఁగా భీల్లులు పిట్టలవలె తుళ్ళుచుఁ గొండమీఁదనుండి నానాముఖములఁబారి దృశ్యులైరి. ఇట్లు పూర్వము లక్ష్మణునిచే శూర్పణఖకు జరిగిన పరాభవమే గండాభీల్లుచే కృష్ణపంతునకు జరుగ నాతఁడు యుద్ధముమానిసిగ్గుచే దనవికలాంగిత తనకే యసహ్యకరముగదోప మెల్లగ నింటికిఁజనెను. గండాభీల్లు శాంతిశూనుగూడుకొని మఱునాఁడు సాయంకాలమునకు కొయాజీహోల్కారువారి సమ్ముఖమునకువచ్చి తనపూర్వోద్యోగముఁ గైకొనెను.

అట నింబపురమున దౌలతరావు రసపుత్రులతోఁ గలసి యహల్యాబాయి సైన్యమును నోడింపవలెనని యెంతప్రయత్నము సల్పుచున్నను మహారాష్ట్రులే యీమాట్టడిలోఁబయిచేయిగలవారుగనుండిరి. గోమోజీరావు రాజపుత్రులకుఁ గావలసిన పరిసహాయముఁ జేయుదునని వారిని బిలిపించి తనలంచము వారు సత్వరముగ నందఁజేయింప

ధైరని వారిపైనలుకఁ బూనినేకాని తాను వాగ్దానమొనర్చిన సాయము వారికిఁ దానొనర్పఁజాలనందుకుఁ జింతిల్లుచుండెను. కొత్వాలునద్దనుండి యేసహాయము లేకున్నను రసపుత్రసింహుఁడు నరయపురరాణా వారు భిల్లులను శాయాశక్తినైనఁ దమముందొడుగ రప్పింపుమని దౌలత రావును బలుమాఱుఁగుచు వచ్చినను శాయాజీకా నపజీయోజకుఁడని యు వానినిబిలిచిన మునుపున్న గోము చెడునని యు భిల్లులాటవికులగు టచే దేశమును గొల్లగొనుటకే యస్త్రములకాని నిల్చి కోటలుముట్టడించి కిమమయిన యుద్ధములుచేయుటకు తగరని యు నెఱిఁగి వారిని రప్పిం పఁదలఁపక, యట్లున్న చోఁదనకుఁ జేమయిలేదని యిదిగోనచ్చెదనిదిగోవచ్చె దనని తేపుమాపని కాలయాపన మొనర్చుచుండెను. రసపుత్రుల కాగ్ర హమువచ్చి తన్నెపుడుతుదముట్టింతురోయని భయముగలిగి వానాతఁడు వదలఁబోయుత్తరంబిచ్చెను. కాని వానతనినిదాఁటిపోనియక వేయికన్నులతోఁ గాచుచుండిరి. ఒకవేళ నేమాత్రమో సాయమునుచేసినైన సీబండెనుండి వ దలించుకొని పోవుదమన్న సీవల జసవంతరావు భిల్లులనిర్మూలమునకు నొడలుదాచుకొనక పనిచేయసాగుటచే దనకు వారికడనేమముండదను మాట నిశ్చయమని తెలిసికొని యక్కడికిఁ బోవుట యవివేకముగనెంచి యెట్లయినను రసపుత్రులతో నుండుటయుక్తమనుకొనెను. రసపుత్రప్ర భు వానినమాటతప్పని పురుషుఁడగుటచే గోమోజీరావునకుఁ దానువా గ్దానముచేసిన వేయివరాలును భేతాళసింగుచేతికిచ్చి యంపినను జిత్తుల మారితనమున నక్కను జంపిపుట్టినభేతాళుఁ డావిత్తముదానే యపహ రించి గోమోజీరాయనకిచ్చినట్లు రాణాకు విన్నవించెను. గోమోజీరా వునద్దనుండి భేతాళసింగువద్దకు రాయబారమంపఁబడిన వామనభట్టు నెం ల్లగాఁ గోటలోఁ బ్రవేశించి కొత్వాలుకీయవలసినసామ్ము నిమ్మనియు సొమ్మిచ్చినచెనుక నెంతయు సహాయముఁ జేయుననియు వానినడిగెను. భేతాళుఁ డాతనిపలుకులువిని "ఓయీ, వామనభట్టూ గోమోజీ

రావుసకు నేనుసాయ్యముచ్చుటకు వాఁడుచూకుచేసిన సాయమేమి. నేనెక్కదమ్మిడిదైన వానిఁయరు. నీకు నూరుహూకలిచ్చెదను. నీవుసాయ్యముఁ దీసికొని యీసంగతి రాణాకుఁదెలియసీయకుండు" మని వానినొడఁబఱచి వానికిముందే బదిహూకలిచ్చి తక్కినదితరువాత నెసంగెఁగలననిచెప్పి వానిని సన్మానింపఁజేసెను. తరువాతి దొలతరాపు రాణానుపశిఁంచి శాయాజీపుహోరాజు పుత్రుఁడగు మహల్యాబాయికి సందేశమంపుటకర్తవ్యమనియు రిసపుత్రులు శాయాజీతోఁ గలసిరని విన్నచో రాణి తిప్పకకోరిన పద్ధతులపరికారము నెడంబడిక గావించుకొనుననియు నట్లు వామనభట్టు రాయబారిగ నేగఁదగిన వాఁడనియు నచ్చుబలికి రాణాతోఁ జెప్పనలసినయంశములనెల్ల మనస్సునకు నాటఁబట్టి వామనభట్టును రాణాయనుమతిమీఁదఁ దగుపరివారముతోఁడను జొండలపాఁడను రాయబారమంపెను. వచ్చి యహల్యాబాయియనుయుక్తిని నామెహజారముఁ బ్రవేశించి వామనభట్టు పాణిములనుగ్గఁబట్టుకొని భయపడుఁ గూకుచుండ జూచి మానుభూనుమొదలగు తురకలు పదుగురు తుకాజిశివనానామొదలగు సేనాధిపతులు లాడిని లాఁబట్టించి యాసందేశమును నివేదించిరి. అంతట రాణిమొగముఁ జూచి వామనభట్టిట్లనియెను. "అమ్మా నెయ్యూజీహోల్కారుమహారాజుగారు నన్ను దమవద్దకింపనాపు. ఇందుమూరు రాజ్యమున మీకు లేశమైన భాగమీయమనియు సర్వస్వము తమపాలకజనకులగు మలహారురావుగారిదే యఁగుటఁ దమకే రావలయుననియు మనోన్మత్తిగ మీకుఁ గొన్ని జాఫీర్లిచ్చెదమనియు రాజ్యము వదలవలసిన దనియు వదలకున్న పక్షమునఁ దాము రిసపుత్రులతోఁ జేరుదుమనియుఁ దమతోఁ మహారాజుగారు మరవిచేయుమన్నారు. రాజపుత్రులకుఁగూడ నాలనవంతు రాజ్యమొసంగఁబలయునఁట. దీనికుత్తరముఁజెప్పి నన్ను సత్వరమంపనలయునని పాల్పించుచున్నాను." అనిచెప్ప నహల్య పక్కనవ్వి "మీమహారాజుగారెందున్నవారు వారు మాకగపడుచూ".

యన నాతఁడు చిత్తము వింధ్యపర్వతములలో నున్నారు. తల్లీ" యని ప్రత్యుత్తరమిచ్చెను. ఇచ్చునప్పటికి జమూనుఖాను వెనుకపాటునవచ్చి వామనభట్టుయొక్క భుజదండము గట్టిగఁబట్టుకొని రాశిళో, "అమ్మా వీఁడు కుట్రిలోఁజేసెనవాఁడు వీనిబట్టి చంఁపెదనో సద్భుతములుగొన్ని మనకుఁ దెలియఁగలవు సుఁడి" యని విన్నవించి వానిరొమ్ముచేతులకు నరదండలు బలిమిచే వేసె, "నీవు ఖయిదీవయినావురా" అని నిలువఁబెట్టెను. ఇంతలో సీకార్యముసహింపనోపక వానితోవచ్చినరాజపుత్రులు వరలలోనుండి తళతళమెఱయు కత్తులనూడఁబెఱికి మహారాష్ట్రులపైఁబడి నఱుకఁబోనఁ బ్రతివిధానము నొనర్పఁబోవు తుకాజీమొదలగువారి వారించి; జమూనుఖాను వారిపై సింగపుఁగొదమచాడ్పున దుమికి యాపదపురిలో సగమును తన్మణమే మృతిగొందించెను. తక్కినతురకలు రసఘ్నుల్లఁ బొరిఁగొనుటచే దక్కినయేప్రభుసపుత్రులు నంతమడిసిరి. వామనభట్టును జెఱఁబెట్టినవాతఁ డాలతరావునిని యుక్కుఁదక్కి శవమునలె కళకాంతులులేక దీర్ఘోచ్ఛ్వాసములచేఁ దన యటమటము బ్రకటితముకాఁగ నింకఁ దనమరణము నిశ్చయమని బెగఁగొనెను.

ఇరువదియవ పరికరణము

హనుమప్పనాండ్యుఁడు తన హృదయమునుఁ దెఱచి మనోరథమును దెలియఁబుచి బాజీరావు నాకార్యమునఁ బనిసేయుమని నియోగించిన తరువాత శాహూమహారాజు మేల్కొని బాజీరావును జేరఁబిలిచి యదినఁబకెక్కఁడు జూపనిదయ నాతనిపైఁజూపి మెల్లగా నాతనితో నిట్లనియెను. "ఓరీ కుట్రివాఁడా! నీవు నాకొకకార్యముఁ జేయనలయున్నఁ. నీతనునాకు వివాహముసేయుటకు గండాళీల్లు మొదలగువారున్నిశ్చయించినారుకాని యామెకిష్టములేనట్లు గనఁబడుచున్నది. నామీఁద గాఢాను

రాగ ముదయించునట్లు నీవామెతో బలుకవలయును. నీవామెయెడ్ల కుఁ బలుచూఱు పోగలుగునటుల నేనుత్తరవు జేసెదను. నావంటి మహారాజు చెట్టనట్టి సుఖంపఁ గలుగుట యామె కెన్నిజన్మములకై ననుదొరకునా. ఇప్పుడిపర్వతముమీఁద నొంటరిగ నేనుండుట నామెకలఁక్యము గనున్నది కాఁబోలును. జేపు రాజ్యము స్వాధీనమైనతరువాతఁ దాను రాణికావచ్చును. వెండిగొలుసులతూఁగుయ్యాలలోఁ దులలేని రత్న భూషణములు ధరించుయోగ్యత కామె నోచుకొన్నది. కనుక నీ తనవంటి దానిపై నావంటి మహారాజునకు ననురాగ ముదయించినది. నాకు శ్రీ కొల్లాపుర మహారాజుగారు సింధియా మహారాజుగారు పిల్లనిచ్చెదమని వర్తమానమంపించినారు. కాని నామనస్సీమెపైఁ దగిలియున్నది. ఈ మె నన్ను నిరాకరించినను బలిమిచేనైన నేనీమెపొందు నొందకమానను. కాఁబట్టి యీవివాహమునకు సమ్మతింపుమనియు ముందుగా నేనుదాని తోఁ గొన్నిరహస్యములు మాటలాడవలయును గనుక సమయమొసఁగ జేయుమనియు నామెతో నాపలుకులుగా మనవిజేసి యెడఁబాసి రమ్మ. ఇదియేకీకిం దెలియనీయవలదనుమీ" అని మహారాజునుమన బాజీరావు కొంచెము యోచించి, "మీసేనకుఁడపగు నేను మీకుబ్రియ ముజేయునా! ఆమెను హరిహరపాండ్యాజీకూడ మోహించియున్నాఁడు వానిని మీరు రహస్యమునఁ గడతేర్పఁజేని యీమె మిమ్ముదప్పక వరింపఁగలదుసుఁడీ' యని విన్నవించుకొన మహారాజుబ్బి యీవేళ సాయంకాలముననే హరిహరునకు స్వర్గసుఖమిప్పించెద చూఁడనాశక్తియని ప్రతినఁజేసి కుట్టివానిని లోనికిఁజననిమ్మని భిల్లులతోఁజెప్పి మదనాయత్త చిత్తుండై తహతహఁ బొందుచు హరిహరుని జంపుటకు గనలుచుండెను. జస్వంతరావ్రచేఁ దనబలము ముక్కముక్కలుగ ఖండింపఁబడుటకువగచి గండాభిల్లు ప్రభువును దమ ముందుపోకలఁగూర్చి కఠినము గ నడుగఁదలంచి వచ్చి గుడారమునొచ్చి. యిట్లనియె. "మహాప్రభూ!

ఏలినవారికిఁ బట్టాభిషేకమయినది మొదలు జస్వంతరావు మాచుట్టము లను మేఁకపోతుల నఱికినట్లు నఱుకుచున్నాఁడు. దౌలతరావు త్వరలో నత్తుసని చెప్పి యీనఱుకు రాఁడయ్యె. మేము దోఁచుకొనినచ్చిన ద్రవ్యమంతయు వ్యయముచేసి హాయిగాఁ బిండివంటలతో మీరు మున్నూరు భోజనములేయుచు మానిమిత్తము శ్రద్ధచేసినారుకారు. మీరు పరాక్రమవంతులనుకొని యింతమహాపదవి మీకిచ్చితిమిగాని మొకటనే యింతటి వానిగుటఁ దెలిసినచో బట్టముఁ గట్టింపకుందుము మాతో మీరు కలిసి యుద్ధమునకు వచ్చెదరా లేదా" యని నిష్ఠురోక్తులనాడి భిల్లుఁడు నిలువ శాయాజీ వానింగన్నెత్తి చూడలేక తలవంచి మెల్లగా నిట్లనియెను. "నేను మిమ్మునడిపించి మీకు సేనానాయకుఁడనై రాజ్యముఁగొనయత్నించుచుండఁగా ననిట్లాడఁదగునా? వివాహమైన తరువాత కత్తిగట్టి యుద్ధముచేయవలెననియున్నది. అదియటుండ హరిహరపాండ్యాజి మనపై రాశితో నేరములు చెప్పుచున్నాఁడఁట. ఇతఁడున్నపట్టమున మనము నెగ్గఁజాలము. నీపీరాతిని వీనిని గడతేర్తునేని పెండ్లియైన వెనుక మనమరి గుదుము" అనిచెప్ప భిల్లుఁడు గోపముతోఁ గన్నులెఱ్ఱఁజేసి "యుద్ధమైన తరువాత నీవు వివాహమాడనచ్చును. ముందుగావచ్చు. అదిగాక యీదినమున నారెండవకొడుకును నాకు జయముకలుగుటకై కాళికి బలియిచ్చుచున్నాను. బలియైనవెంటనే మనము వెళ్ళిరా జయముగల్గును. తేపుతప్పదు. హరిహరుఁడు మనపైఁ గుట్రలెన్నఁడు బన్నకుఁడు జేసెనకులే" యని గుడారమువెడలి యీవలకుంజనెను. అతఁడరిగినవెంటనే బొజీరావు మహారాజువద్దకువచ్చి నిలిచి సంతోషముతో, "స్వామీ మీరుచెప్పినట్లు సీతతోఁ జెప్పినాను. మీవంటి నవమన్మథుని మహారాజును జెట్టపట్టుటాయెకిష్టముగ నుండకపోవునా? అన్నిటికి నామె యొప్పుకొన్నది కాని మీరాగుడారమునకు రావలదనియుఁ దానే మగవేషము వేసికొని యీగుడారమునకు రాత్రి వత్తునని యుఁ జెప్పుచున్నది కాని మీరు నన్నీ

దినముగఁ జెఱవిడిపింపవలయును. లేకున్న నేనిదిచక్కఁజేయనుసుఁడీ" యని కర్ణానందకరముగఁ బలుక మహారాజుయొక్క శరీరపులకలెత్త మనో రథసిద్ధి నేఁటికిగదా చేకుఁగుటయని యానందమొందుచు నాతఁడు నిన్నీవే ళ సాయంకాలమునఁ జెప్పెదనే చెప్పివిడిపించి పంపెనను భయపడకు. నీమేలు నేను మఱువఁజాలను. మిత్రుఁడా యని గాఢాలింగనమొనర్చి యభ్యంజన ముచేసి నూతనవస్త్రాలంకృతుఁజే సూర్యాదెపుడిస్థమించునాయని పరి తాప మొందసాగెను. ఒకమాటు బాజీరావును బిలిచి సిగూటలు నాకు సమ్మతముగా లేవు. ఆమెచేవట్లు సమ్మతిమని పలికింపుము. అని వేఁడుకొను టచే గుడారము ప్రక్కకు మహారాజును గొనిపోయి, బాజీరావు, సీతా సివిందాకిఁ జెప్పవల్సిన చేయుమప్పుగా యని యానతిండి కేకవేయ నా మెయు నిశ్చయముగఁ జేసెది సందేహమేలయని మృదుమధుస్వరము లోఁ బ్రత్యుత్తరమొసంగను. అంతట గుండెనుసుకు తీరనందున శా యూజీ బాజీరావును బంపుచ్చియత్నముచేయుమ దాలతిరావునెడ్డకు నాతనినంపెదనని గండాభిల్లుతోఁ జెప్పి యొడఁబరిచి పల్లకినిభోయలను సిద్ధముగఁజేసెను. ఇంతలో సాయంకాలమైనంమన సీత బాజీరావుచెప్పిన చొప్పున కూటఁ దప్పుకుండ వర్తింపఁదలంచి, చక్కని పెల్లయిదారును నల్లదేయంగిరకాయు నల్లదేతెలపాగయును ధరించుకొని చేతఁగొక ఖడ్గముం బూని తన గుడారమునుండి సమయముఁ బ్రతీక్షింపఁదొడఁగెను. ఆరా త్రి సీతనిమిత్తము శాయూజీని సంహరింపఁదలఁచి హరిహరపాండ్యాజీ రెం డుజాముల రాత్రిమైనతరువాత గాఢనిద్రాసమయమున వానిఁ ద్రుంపఁద గునని ముందుగాఁదాను నిద్రింపమండెను. ఇంతలో గండాభిల్లు గడ్డి గొడ్డలి భుజముపై వేసికొని యెవరితోడఁ జెప్పక హరిహరుని గుడారము సాచ్చి నిద్రాసక్తుఁడై తలనిండనున్న కోర్కులచే గడియకొక స్వప్న ముగనుమన్నయాని ర్భాగ్యుఁడగని గొడ్డలినెత్తి సత్తువమీఱ నాతనికం ఠభాగమున నొక్కదెబ్బఁదీసెను. వెంటనే శిరమును మొండెమును వేఱుగఁ

దొలగింపఁబడ మొండెము కొట్టుకొనుటయు నెట్టనిరుధిరప్రవాహము గు
డారము నింపుటయు భిల్లుని సయనములకుఁ బగ్గమునేయ, నాతఁడు జు
ట్టుపట్టుకొని చచ్చిసవాని తలయెత్తి చిన్నగా శాయాజీయున్న గుడారము
నకుంజని వానింగని, ''చూడుము సీహరిహరుఁ డెట్లన్నాఁడో'' యని యా
రక్తశిక్తమగుబుట్ట వానిలోఁ బడ్డఁబెట్టును. అదిచిడి శాయాజీలేచి గిడ
గడవణకి భిల్లుఁడలుకవహించెనేని తనపని యట్లయగునుతలంపు మది
కిదట్ట మెల్లగా, ''నీవునాహాసుఁడవు మంచిపనిచేసినాపు నీవంటివాని నెం
దుఁజూడలేదు. మన్నెసుల్తాను బిరుదుకఁబె భిల్లీసుల్తాను బిరుదు నీకుఁద
గునుమీ'' యని వానిని స్తానమొనర్చి చల్లనిమాటలతో సాగనంపి తన
పనిమీఁదఁ దానుండెను.

హరిహరుఁడు ధనమును విడిచి, సీతనువిడిచి ప్రాణము లు విను
చుటయు, సీత తనపొత్తున కంగీకరించుటయు, శాయాజీ, బాజీరావును
ముందుగఁ బెరివిడిపించి పంపఁదలఁచి పల్లకిఁ దెప్పించి బోయలసిద్ధముఁ
జేసి సీతతో మటుల మాటలాడుచున్న బాజీరావును బిలిచి పల్లకి నె
క్కుమనెను. వెంటనే గుడారమునుండి యొక విగ్రహమువచ్చి యందుఁ
గూర్చుండఁ బోయలొక్కమహూర్తములో వానిని మోచుకొనిపోయి
రి. అట్లు బాజీరావును బంపి సీతనిమిత్త మెదురుచూచుచు శాయాజీ
మదనతాపము నొందుచు మాటిమాటికి నాపె వచ్చుచున్నదేమో యని
గుడారము వెడలివచ్చి చూచుచు మనస్తాపము నెందుచుండ నింతలోఁ
దన మనోరథసిద్ధి చేయఁదలఁచిన పారిజాతపుష్పమువలె సుందరవదనార
విందము చీఁకటిగుడారమున వెన్నెలఁగాయఁ గావలియున్న భిల్లులు
నిదిరించినవెనుక నా పురుషవిగ్రహము మహారాజయొక్క గుడారముఁ
బ్రవేశించెను. ప్రవేశించినతోడనే యెదురుగ నేగి శాయాజీ యాభు
వనమోహన విగ్రహమును జేయిపట్టుకొనిముద్దుపెట్టుకొని తన మంచము
నొద్దకుఁ దీసికొనివచ్చెను. ఆకపటపురుషుఁడును మెల్లగవచ్చి ప్రాణేశ్వరా!

ఎన్ను వివాహమాడుటకు నాకు సందేహములేదు. కాని మీరు యుద్ధములుచేయుట కిష్టములేదు. యుద్ధమున మరణమొందుదురేమో యని నాకు భయము గలదనుండి యని పలికెను. హోల్కా- రామేపలుకులకు సంతసించి నేను యుద్ధమున కెన్నడును బోనను. భిల్లులను మోసపుచ్చుటకు కయ్యము సేయుదుమని నేనందునేకాని యీమాటయ బద్ధము. నిన్నువిడిచి నేనెందరుగుదును? ఇన్నిదినములనుండి నీ జేయుపకారత్నములు సఫలములయినవి. ఏదీ యొకముద్దుపెట్టు పాపికి శ్వరీ యని ముద్దుపెట్టుకొని చెక్కిలి నొక్కుచుండ నీవేషధారి యీకా మాతురుని చెల్లుగ నొకచెంపకాయఁ గొట్టను. చుట్టుల ససాల మంటిన యీదెబ్బతో శాయాజీకిఁ గన్నులనుండి బాష్పములురా సదితొడచుకొని మెల్లన నిట్లనియె. ''సుందరీ అబ్బా! యిదోవిసరసమే గూబపగిలినది. మాటలతో సరసముకాని చేతులతో నేమిలే" యని మందలించి యీ సుందరిని గాఁగిలింపఁబోవ నాటక్కరి తనమొలలోనున్న బాకుదీసి శాయాజీని నేలఁబడఁదోచి కుడిపక్కఁ నొక్కిపోటుపొడిచి యాప్రాణమే యేకొంకఁ గనఁబడక యెటకో చనెను. శాయాజీ యాపోటుతో కెప్పున కేకనేయుటచే నార్తారవము నాలకించి గండాభిల్లు గండశిలొడ్డలి భుజము పై వేసికొనివచ్చి పడియున్న శాయాజీని జూచి యాశ్చర్యమొంది మెల్లగ వాని లేవనెత్తి కారణముగ నాతఁడు జరిగిన వృత్తాంతమును సవిస్తరముగ నిరసముతోఁ జెప్పెను. ఆమాటలు చెవులసోఁక గండాభిల్లు మహాగ్రహమునఁ గన్నులమలు ముసివడ కూకునిరీక్షణముల నాతనిఁజూచి, ''దురాత్మా నాతోఁజెప్పకి నీవిట్లుచేసితివి కనుక నీకింతేకావలయును. నీతెచంపుటకాదు నేను నిజముగఁ జంపివేసెదను చూడు నీవు నీచుఁడవు కాని రాజువుకావు" అని మాటలచే నెప్పించి చేతిగొడ్డలి నెత్తెను. అపరిమితబాధపడుచు శాయాజీ యెట్లోలేచి భిల్లుని రెండుపాదములం బట్టుకొని నాతండ్రి నన్ను రక్షింపుము. నన్ను నిష్కారముగ దొలతకావు

గంగలో దింపినాము. నాకేడ్డైన కట్టుకట్టి నాప్రాణములు దక్కించుము. అని జాలికలుగఁ బ్రార్థనలుచేసి యేడ్చుటకు మొదలుపెట్టఁగా, గండాభిల్లు గొడ్డలిదింపి సీకునేను గట్టుకట్టను చావునుని తిట్టి గుడారము విడిచిపోయి సీతకై వెదకి యామెను బాజీరావును గూడఁ గానక విసికి తనబస కరిగెను.

ఇరువదియొకటవ పరిచ్ఛేదము.

మరునాఁ హృదయమున మంగళతూర్యారావములు సెలంగ నహల్యాబాయి మేల్కొని కార్యముల నిర్వర్తించి మహోత్సాహపూరితమానసయై కోటమట్టడి జరుపుచుండ జమానుఖాఁ నామెకు సలాము చేసి రాధాకాంతరావు వచ్చియున్నాఁడనియు రాఁదగ్గినముం గోరుచున్నాఁడనియు విన్నవించెను. రాధాకాంతరావుపై సంపూర్ణముగ నలుక వహించిన దగుటచే రాణి జమానుఖానుతో, "నీయీ రాధాకాంతుని మొగము నేనింక చూడఁజాలను. అతని విశ్వాసమును గూర్చి మాకుఁగల పిచ్చినమ్మకము పోయినది. శ్యామసుందరదత్తును వదలిపెట్టుమని గోమోజీరావునకు జాబునాగ్రియుటయు రఘునాథరావుతోఁ దానుఁజేరి నాపై కక్షఁ బూనుటయు నాహృదయమున నాటినవి. అందుచే నాతఁడు నావద్దకు రావలసిన పనిలేదు. రఘునాథరావునస్థ కిట్లుగమన రాదా?" యని యుత్తరముం బెప్పను. చెప్పి ఖానుని వాని పనిమీఁది కంపెను. ఖాను వృద్ధుండగు రాధాకాంతరాయునిపైఁ దన యేలికకువచ్చిన నిష్ఠాతుకాగ్రహమునకు విచారించి తనశక్తిలో నాకార్యము లేకుండుటచే నప్పటి కూరకుండెను. రాధాకాంతిరా వీయలుకకుఁ గతమేమయియుండునాయని కొంత తడవు విచారించి జమానుఖానుని బిలిచి తానరిగిన దండయాత్రలో జరిగిన విశేషాంశములనెల్ల నాతనికి రహస్యముగఁ

జెప్పి రాజ్యాధికారమును సంపాదింపఁ బ్రయత్నలోపము లేకుండ నింబపు రమునందె నివసించెను. అప్పటికి నింబపురి మట్టడిలో రసపుత్రులకం టె మహారాష్ట్రులే జయము నొందువారివలె గన్పడుచుండిరి. రాజకం దుచే రాజపుత్రులను జయింపవచ్చునను ధైర్యముదయించెను. అమె కు ధైర్యమును శత్రుల కధైర్యము నొకమాఱే జనియించినందునఁ గడ పటివారు జయమున కుపాయములు వెదకఁటమాని సురక్షితముగ పారి పోవుట కుపాయము వెదుకనారంభించిరి. రాజపుత్రసేనకు దినుబడిసా మగ్రియైనందున వారాఁకలికి నోర్వఁజాలక చిక్కు లఁ బడుచుండిరి. కోట లోనికి నీటిచుక్క నైనఁ బోనీయుక యహల్యాబాయి నీటియూధారముల న్నెల్లఁ గప్పించెను. ఫిరంగుల మూలమునఁ గోట భేదింపఁబడి రంధ్రముల తో నిండియుండఁ జూచెను. అందుచేఁ దమకు జయమునొందు నాశ లే శమయినను లేదనియు నహల్యతమతో సంధిఁ జేసికొనదనియు నుదయ పుర రాజావారు నిశ్చయించి పారిపోవుటకు ముహూర్తము నిర్ణయిం చుకొనుటకు మొదలుపెట్టిరి. శత్రుసైన్యపుల బలమును గుట్టును దనకుఁ జిక్కినందున నహల్య వారిలక్ష్యములేక వారు లోఁబడినట్లే యెంచు కొని జస్వంతరావు గండాభిల్లును దక్క తక్కినభిల్లులనెల్ల దాదాఁపుగ సిద్ధములించినట్లు విని యొక్కపాయజీ హోల్కారుమిషయమై చక్కఁజే సికొనవలయునని నిశ్చయించి జమాయుఖానుపిలిచి పాయజీయొద్ద కు రాయబారము పైకొనిపొమ్మని యానతిచ్చి యొకమూల మీఁగు వలె నెదిగియున్న వామనభట్టుబోటినుండి మహారాజు వసించుకొండ నానవాలు చెప్పించి తగుపరివారముతోనంపెను. నింబపురినున కాకొం డ యొక వారము ప్రయాణములో నుండినందున జమాయుఖాను రేయింబ వళ్లు నడచి శత్రుమయునకు యెండయునకు కొండలెక్కి వాగులుదాటి యర ణ్యములం గడచి మూఁడుదినములకు పాయజీయున్న స్థానమునకువచ్చె ను. నాటిరాత్రి పాయజీ సుఖసమాధిఁబోయి కత్తిపోటుదిని గండాభిల్లు

వద్దనుండి సహాయము నందక కొంతసేపు బాధపడి తనప్రక్క గుడ్డలలో నొ
కదానిని గాల్చి మసిచేసి తనగాయముపయిఁ గట్టుకట్టుకొని మరియొక భిల్లు
సాయమున మఱికొంత యుపచారముచేయించుకొని గాయము గుమర్చు
కొని సత్తువ దెచ్చుకొని సమయము దొరుకునేని తనకు రాజ్యము గీజ్య
ము నలదని భిల్లుల బారినుండి పరతెంచి యేకాశిలోనైన మఱ్ఱియెత్తు
కొని బ్రతుకవచ్చునని యత్నము గావింపుచుండెను. పట్టాభిషేక మ
హోత్సవకాలమునఁ దన్ను సేవించిన భిల్లులొక్కరొక్కరుగ దేశముల
పైఁబడి జప్తంతరాయుని ఖడ్గనారాచ్చికి మిరుతలగుటచేతను గొందరా
తనిఘాటికి వెఱచి దూరదేశములకు బారిపోవుటచేతను మఱికొందఱు న
మృగములవలె గొండ గుహలలో దాఁగుటచేతను జమానుఖాను వచ్చు
నప్పటికి రెండువందలకంటె నెక్కువభిల్లు లాపర్వతమున లేరైరి. ఆరా
త్రి గాయమేతగులకయున్న బలవంతముగ గండాభిల్లు శాయాజీని త
నతోఁ గూడ యుద్ధమునకుఁ గొనిపోయి యుంచెను. రాజభటముఖ్యు
నము సేయు వారికిఁగూడ నమితమైభయమేకాని సాహసధైర్యములు
గలుగకుండెను. జమానుఖాను రాజి వద్దనుండి సందేశార్థములు దెలు
పవచ్చినాఁడని విని యీమె యొడంబడిక చేసికొనుననియుఁ దనకురాజ్య
ము పూర్ణముగ రాకపోయినను గొన్ని జాగీరులైన రాకపోవనియు శా
యాజీ యువ్విళ్ళూరుచుండ నతనికి రాజ్యముగల్గిన తమకు నిలువ నీడచే
కురునని భిల్లులానందమొంది ఖానుగారిని సగౌరవముగ నాదరించి సందే
శము జరుపుటకు వానినిశ్చయించిరి. శాయాజీయుఁ దనపట్టాభిషేకకా
లమునఁధరించు దుస్తులను నాభరణములను దొరుగుకొని తూరశిఖామణివ
లె మహారాజ తీవిళ్ళోఁ దన గుడారముఁ గూర్చుండ నింతలోఁ దన పరి
వారముతో జమానుఖాను ప్రవేశించి మహారాజునుజూచి ప్రణములొనగవు
కొని తలయూఁచి సమర్యాదగా నమస్కారముచేసి యర్ధాసనముపై నా
సీనుఁడయ్యెను. గండాభిల్లు గండర్గొడ్డలినిబూని తనమహారాజుయొక్క

వానుభాగమున నిల్చెను. అప్పుడు ఖాను హోల్కారుతో, "స్వామీ! మీతోనేను గొన్ని రహస్యములుచూటలాడవలయును. మీరిల్లుల నావల కంపివేయవలయును. మీ కొక సందేహములేకుండ నాతురక మహారాష్ట్రసేవకులఁగూడ నావల కంపెదను. మీరట్లుచేయుదురా" యని మనవి యొనర్చెను. అంతట భిల్లులు, మహారాష్ట్రయోధులు గుఱ్ఱారముబాసి దూరముగాఁజన, శాయాజీయు జమూన్‌ఖాను నిట్లు మాటాడిరి.

జమూ—దేవా! మీరు రాణీగారివిషయమున నేదో సమసాయము జేయనలయును. ఆమెకు ముద్దులుమూటగట్టు నొక కొమార్తె కలదుగదా.

శాయా—రాణికి నేను రెండుమూఁడు జాగీరులుచూతఁ మిచ్చెదను. నాకు రాజ్యమునంతయు నొప్పగించి యిందూరునగరమువిడిచి యామె యరుగవలసినది. ఇటు లొప్పుకొనకున్న నే నెడంబడికఁ జేసికొనను.

జమూ—పాపము దిక్కులేని యాఁడుదానిని మీరింత శ్రమపెట్టుట న్యాయముగాదు మఱి యేపరతులనయినఁ గూడ నేర్పఱుపుము.

శాయా—ముక్తాబాయిని నాకిచ్చి వివాహము జేసినయెడల నే నామెను రాజ్యము నందుంచి యన్నవస్త్రములిచ్చి కాపాడెదను.

జమూ—పోనీ రాజ్యమంతయు మీ కామె వదలివేసినదో మీ రామె కేమియిచ్చెదరు. మీరు తోడను మీభిల్లులతోడను నామె యుద్ధము చేయఁజాలదు.

శాయా—నెలకు నొక వేయిరూపాయిలు మనోవృత్తి నిచ్చెదను. అంతకంటెనెక్కువగా నేనేమియు సమసాయ మామె విషయమునఁ జేయఁజాలను.

జమూ—ఆమె మిమ్ముపెంచుకొన్నదో మీరు దత్తులగుట కంగీకరింతురా?

శాయా—ఏమో ఆలోచించి చెప్పవలెను. ఆమె నాకు దల్లి యగుట నాకు శ్రేయస్కురాదు.

జమానుఖా నెందుచేతనో కడుదీనముగా మాటలాడుటఁ జూచి శాయాజీహోల్కారు తనకు వారు జంకినారనుకొని గర్వించి యంతకంతకు నిర్లక్ష్యముగఁ బల్కనారంభించి యావల తన ప్రాబల్యమును దాను నుతియించుకొని జమానుఖానుతోఁ, "నీవూ నీవాడిన మాటలు మాకు మహానందమును గలిగించుచున్నవి. నీవు మాయెడ నింతభయభక్తులతోఁ బలుకఁబట్టి నిన్నిట్లు విడిచితిమికాని కొంచెము గౌరవ హీనముగాఁ బల్కితివేని నిన్నిక్కడ మట్టుపెట్టుదును నీ వదృష్టనం తుఁడవు చెడ్డటక్కరివి. ఎవరినద్ద నెట్లు మాటాడవలయునో పరిపూర్ణముగ నెఱుఁగుదువు సుమీ' యన ఖానుసకు నిలుపలేనంత యాగ్రహము పొడముటచే నాతఁడు దిగ్గునలేచి, "నేను మీపరాక్రమ మెఱుఁగుదును. మీరు చెప్పనలెనా" యని యాతని రెండు భుజములుపట్టి గట్టిగకొక్కఁ, చేతిలోనున్న ఖడ్గము నూడఁబెఱుకుకొనెను. తెల్లపోయి శాయాజీ నోరెత్తకయుండ ఖాను నిన్ను రాణి తీసికొనిరమ్మనినది రా" యని నేలకుందోఁచి రెండుచేతులు వెనుకకుఁగట్టి గుండెలపైఁ గత్తి మోపి, "దురాత్మా నీవు హోల్కారువా! నిన్నిపుడు నేను దునుమ ట్టించెద. నీకు దిక్కెవ్వఁడునా?" యని యొక్కయేటుక వానినేయఁబోయి యాతట నిలిచి రాణి కాతని జీవముతోడనుండఁగనర్పించుట యుచితంబని పల్లకీదెమ్మని తనభటుల కానతిచ్చెను. ఇంతలో నీసంరంభమును జూచి నూతిలోఁబడిన వానిలాగు శాయాజీ వేసిన కేకలు విని గండాభిల్లు తన మూఁకలం దోడుకొని తురకను నఱుకుటకువచ్చెను. భిల్లుల యట్టహాసమును స్త్రీరింప నోపక ఖానుయొక్క యంగరక్షక సేనలోనున్న ముప్పదుగురు మహారాష్ట్రులు నిరువదిమంది వచ్చి తురకలు నదివఱకే తుపాకులతో మందు దట్టించియుండున నొక్క పెట్టున

వచ్చి గుడారపుగుమ్మముకడనిలిచి భిల్లులను లోనికరుగ నియ్యరైరి. భిల్లసైన్యపరివాహము మహారాష్ట్రిబలమును గట్టచే నాపఁబడినందున హొయాజీ నిర్విణ్ణుఁడై హోరున నేడువఁబ్రారంభించి తన్ను వదలుమని భానుని సనేకభంగుల వేఁడుకొనెను. కాని భానుహృదయము రాజద్రోహులవిషయమున మాణిక్యమువంటిదగుటచే వాని దీనాలాపములు వాని డెందమును గిరఁగిఁబ నేరనియ్యెను. అప్పుడు కుపితులగు రెండు పండల భిల్లులకిని నేఁబదుగురు మహారాష్ట్రసైనికులకును ఘోర యుద్ధము జరిగెను. మనుష్యులు మనుష్యులను గొట్లాటయుండ ఘమ్మనమ్మున పేలు మహారాష్ట్రుల తుపాకులగుండ్లను రివ్వురివ్వున వచ్చు భిల్లుల యమ్ములును గొందరొంటరితో వియ్య మొందసాగెను. తుపాకినుండి వెడలిన పరితీసిపుగుండు నొక్క- సిండుపాణమును గొనుటచే జస్వంతరావుచే హతము గాఁ జేయఁబడిన భిల్ల పరివంచమున కది పరిణయకాలమయ్యెను. ఆడినము నూరుమంది భిల్లులు యుద్ధరంగమునకు బలియైరి. ఒక తుపాకిగుండు రెండుభిల్లులయొక్క- చెవికుదిగలి దూసికొని పోవుటచే నాతఁడు రణరంగమును విడిచి వెంటనే పాణనిర్ణాథమొక కొండగుహలోనికిఁబఱచెను. యుద్ధమానుఁడుగుగొత్తెదాఁటువలె భిల్లులం దలు నొకరివెంట నొకరఁడిగి యరనిముషములో రణభూమి నిర్మానుష్యముగాఁజేసి హొయాజీయొక్క- హృదయమునుగూడ ధైర్యసౌన్యమగు నట్లు చేసిరి. మహారాష్ట్రసైనికులు హతులయిన భిల్లులపైఁబడి వారికడనుండిన గొఱకొమ్ములును నేనుఁగు దంతములును మొదలగువానిని దోఁచుకొని యుద్ధాంతమందు జగగవలసిన పూర్వాచారమగు దోఁపు డున్నదనిపించిరి. తిరువాత నొక ప్రాంతపల్లకీలో హొయాజీని గూర్చుండఁబెట్టి జమానుఖా నాస్థలమును విడిచి పరియాణము సాగించెను. ఈ పరియాణములో హొయాజీ తనయుత్కృష్టదశనుండి తప్పించుకొనుటకు జేతన యిసంతి యత్నము సలిపి కృతకృత్యుఁడుగాక పాణములువారి

కప్పగించి యీశ్వరునివయి భారమును వేసెను. జమానుఖాను మూఁడు దినములకు నింబపురమునకుంజని తన పరిష్కారికమును దెలియఁజేయ నా మెవానిని బహువిధముల మెచ్చుకొని యొకరత్నఖచితుంగరమును బహుమానముగ నొసఁగి, తనయెదుటకు శొదూజీని రప్పించెను. నిర్జీవప్రతిమలాగున బద్ధుఁడై యున్నవానిని జూచి రాణీ, ''మూర్ఖాతి నిట్టియవస్థలో నుంచుట నాకిష్టములేదు. నాతోనిదినమూనుఁడు. నాకు మనోవృత్తి నియ్యఁజాలినవాఁడు. ఈతనిని గాఁదివింపక యనుమానింప నామనస్సు తాళ" దని పల్కి బంధవిమోచనము జేయించి యొకపీఠముపైఁ గూర్చుండఁబెట్టను. అపలుకుల కులికి శొయాజీ జమానుఖాను చేసిన యన్యాయమునుగూర్చి రాణితోమనస్తాపంబందలంచి రాణి తనపక్షమున నున్నదని నమ్మి యిట్లనియె. '' మనపెరుపురము సమానులమయి యేకకుటుంబములోఁ జేరినవారమయితిమి. అట్టి నన్ను నాగారవము నెంచకుండ సీతురిక చేతులు విరిచికట్టి యిట్లిట్టిపుఁ జెప్పుట మీరంగీకరించితిరా? ఈయోడు నన్ను మీపెద్దఅక్కఁ దెచ్చుటలో నీతని గొప్పలేదు. నేను రావలెననుకొనుచుండఁగఁ దానుమీచే సమ్మానింపఁబడుటకునన్నిట్లు పరాభవించినాడు తల్లీ" అని మనవిచెయఁగా రాణీ తలయూఁచి సరే యావిషయమయి నేను విచారణసల్పెదఁగాక నీవాగుడారమున నుండుము. అని యూరడిచ్చి విచ్చుకత్తులతోనుండు పచ్చితురకలఁ గావలియుంచి సురక్షితముగ నాతని నాగుడారమున నుంచెను.

ఇరువదిరెండవ పరికరణము.

శొయాజీహోల్కారును నామధేయము నెసఁగి యీకుట్టువానిని బయిఁకిఁదెచ్చుటలో దొలతరాపుయొక్క ముఖ్యోద్దేశ మొక్కటియు జరిగిన దొక్కటియు నయ్యెను. కొత్త హోల్కారునకుఁ బట్టాభిషేక మ

గుట బ్రిజలు వినినతోడనే యహల్యాబాయిని విడిచి తమనద్దకు వత్తు గనియు రాశికి గప్పము గట్టగనియు రాజ్యము విడిచి పోవుననియు నతడు గొంతెమ్మకోర్కలతో నీకార్యము గావించెను. తరువాత బ్రిజలు తనమొగముఁ జూడకపోవుటయుఁ గొందఱు దురాచారులుమాత్రిము తమ్ముఁజేరుటయుంజూచి దౌలతరావు బెంగఁగొని రసపుష్కిలతోఁజేరి వారి కేవిధమున నాయముఁ జేయఁబూలక పట్టినపట్టు వీడనలదని బ్రోత్సాహము జేయఁదొడఁగి మరల సైన్యాధిపత్యమొగముఁ జూడక భిల్లులఁ దలపట్టక యేయించెఁను రాజపుత్రిలే దిక్కని నానాని నమ్మియుండెను. తిమన్నా శిపయిఁ దిరుగుబాటుచేసిన కొంద అనామధేయుల మాటలునమ్మి రాశితాత్రిణదేశీయక యట్లు దేశముపై దండువిడియుటకును లంచమునిని గోమోజీరావు సహాయ మొసంగినందులకును దౌలతరావు మాటలుచప్పటయేగాని చ్యాలు జరుపలేదనులకును నిజయపుర రాజావారు మిగుల నొచ్చుకొనుచుఁ బశ్చాత్తాపముగొంది యీయుదుదానిని గెలువఁజేకనిచ్చినాఁడని రాజపుత్రికుటుంబములు తన్ను దప్పునని విచారింపసాగెను. అట్లు పశ్చాత్తప్తులగు మహారాజావారి పాదసన్నిధినిచ్చి నిల్చి భేతాళసింగు నమస్కరించి యిట్లనియెను—"దేవా! యీదౌలతరావు మనకుండియేమి? లేక యేమి? ఈతని నేలసాగనంపరాదు. అదియటుండ నేను దమకార్యమునకుఁ బ్రాణములనైన విడిచెద. నేను గోమోజీరావు మాటలునమ్మి మిమ్ము ప్రోత్సాహపట్టి యిటకుం దీసికొని వచ్చితి. అందుచేత నేనిరాత్రి యొక యద్భుతముఁజేసి తమకు జయము చేకురఁజేసెద. నాకనుజ్ఞమాత్రి మొసంగుము." అని రాజాచెవిలో నొకరహస్యముఁజెప్పి యాతనిసమ్మతిఁ బడసి తనపర్యంకమునఁ దానుండెను. అంతట నైరానలము చల్లారిన దనుచెప్పఁగింపనోయన నెండ చండతనూని, యగుపడదయ్యెను. దేశమంతయు వేపిమాడ్చిన శతృమండల మిదెగుర్కొనుచున్నదనియు దుఃఖ

జలధి మునుఁగుమన్నదనియుఁ జాటనా, భానుమండల మపరజలధి గ్రుంకె. శత్రువుల చండతేజం బడిగిననెనుక సన్మార్గవర్తులగు ధవళయశు లనేకులుందురని వెల్లడిసేయు తెఱఁగున నంబరమున నక్షత్రికోటు లుదయించె. అది కృష్ణపక్షమగుటచే వెన్నెలమూతికిను లేదయ్యె. అరాతి జామయిన తరువాతి ముక్తను నిద్దురఁబుచ్చి యహల్యాబాయి దగ్గఱ నున్న ధూస్త్రీనిజూచి యనునా! నీకంపవిచారమెందుకు? ఈయుద్ధము ముగిసినదికనుక శివనానానుబిలిచి నీకునూరుని వదలించుటకు నేమియభ్యంతరమున్నదో యడిగెదను. నీవిట్లు విచారింపకు. అహో కపుపుతీపును మించిన దేదియు లేదుగదా. ఇన్నిదినములుగడపితివి. ఈరాతిరి కూడఁ గడుపుము. నాకు నిద్రవచ్చుచున్నది నీవు మేలుకొనివా యని యుమగ, "నమ్మా నాకు నిద్రవచ్చునా? ఇన్నిదినములనుండి యన్న మెట్టిదో యెఱుఁగను తల్లీ నాకు పుత్తిభిక్ష పెట్టవేవి యింక మృతినొందుదుసుమీ యమ్మా" యని రాశిపాదములపైఁబడి కొంతసే పువిలపించి లేచి తనపక్కపైఁ గన్నులు మూసి పండుకొనెను. అహల్యాబాయి యుమ స్మృత్యనుసరకంటకమై హాయిగ గుండెపైఁ జేయివైచుకొని నిద్రించెను. దొలతరావారాతిరి నిద్రలేక తన యవస్థ దలంచుకొని యింక తనకిట్టిరూపము లేకని యేమియుందోచక యిటునటుఁ దిరుగుచుఁ గొంతసేపుకపోటఁగూర్చుండి యిట్లని విలపించెను. "ఆహా నేనేలరాజద్రోహము చేసితిని. చేసినవాఁడ నిందునెవేఁ నైతి. ఈరసపుత్రులు నన్ను నమ్ముటలేదు. ఏసహాయమును వారికి సలుపలేని నావటి యపరిమోజకునియందు నమ్మకము వారేల నిల్పుదురు? ఆకమలపై నాకావెట్టిమోహమేల యుదయింపవలయును. నాభార్య! హా దుర్గదుర్గా! నేను నీగొంతుకోసి నా గొంతు కోసికొంటిని. ఇంక నీసుందరవదన దర్శనము సీమధురాలాపములు నాలకించుట నాకులేదు. భిల్లులతోఁజేరి యచ్చటనుండక యేటికిచ్చటికి వచ్చితిని. వీరు

నన్ను గగలసీయరు. నాభార్యచేసిన హితోపదేశమును మంథోదరీ వాక్యమును నిరాకరించిన రావణునివలె నిరాకరించి యిట్టిముప్పు దెచ్చిపెట్టుకొంటిని. నేను జచ్చుచు నిరపరాధియగు శాయాజీ యనుపేరుగల యాకుష్ఠవానినిబ్రాహ్మణములఁదీసి వానిని గోతిలోఁ బడఁదొక్కి బిచ్చమెత్తుకొనుదైనఁ బ్రతుకకుండఁ జేసినాడను. ఇప్పుడొకవేళ రాశి పాదములపైఁబడి క్షమార్పణఁ జెప్పుకొన్నచో లాభముండునేమో? ఏమీ నావెట్టి? నానంటిదోషిని రాశి బ్రతుకనిచ్చునా? హా దుండి రావా! నాజీవనమున కుసూగుమనుచు నీవెందున్నావు? హాదైవమా! నేను పాపిగనుటచే నాకీమరణమునఁ గడుభయముదయించి యీమొండిబ్రతుకు బ్రతుకవలెనని యున్నదిగదా" ఇట్లు పశ్చాత్తాప మొందుచుండిన దౌలతరావునొద్దకు హఠాత్తుగావచ్చి, "సీతోఁగొంచెము పని యున్నది. రాణావారు సీతోఁ గొన్నిరహస్యములఁ జెప్పుమన్నారు. ఒక మాఱు కోట బురుజుమీఁదికిరా? అని భేతాళసింగు వానిం బిలిచెను. కోటబురుజుమీఁది కొంటరిగ నేగుట కిష్టములేకవాఁడయ్యు, నెట్టులైనఁ దప్పుకుదాయని సింగువెంట సియమితస్థానమునకు విధిలేక నడచి పోయి దౌలతరావు, ఎక్కలేకయెక్కల్లేక బురుజుపైనెక్కి కోటకిందికొకమారు తన దృష్టిఁ బరపెను. వెంటనే మహానరకమువలె నగాధమై యున్న కందకమును దిమ్మని డెసల నావరించిన యంధకారమును మహారాట్రసేనకు భీతిగలిగించినందున నాతఁడు గజగజ వణకఁజొచ్చెను. ఇంతలో భైరవసింగు వచ్చి వారిం గలిసికొని దౌలతరావును దాదాపు గఁ బ్రాణములు లేనివానిగ నొనర్చెను. వాని భయమును జూచి నవ్వి భేతాళసింగు, "నీకింత భయమేల? నేను నిన్ను సలహాయడుగుటకుఁ దీసికొనివచ్చితిఁగాని నీకు హాని చేయుటకుఁగాదు. అహల్యాబాయి సైన్యమునఁ గలకలము పుట్టినది. వారు పరుగెత్తుచున్నట్లున్నారు చూడు. నావేలిచాయపై నిదానించిచూడు" అని రెండవవేలితో

రాశిసైన్య ముప్పుచాయ నాతనికిఁ జూపెను. దొలతరాపు వెట్టివెట్టి చూపులఁ జూచుచు వానితో, ''వారు నాకగపడుచున్నారు. పారిపోవుచున్నది. నిజమే'' యని యుత్తరమిచ్చునంతలో భేతాళసింగు భైరవసింగును మెల్లన గోకెను. తోడనే భైరవసింహుఁడగు భైరవసింగు ఖడ్గమును దీసి యొక్కయేటుర సకలకలహకారిణుఁడగు దొలతరాపు శిరము దెగవేసెను. మాఱుమాటలేక మహారాష్ట్రుఁడు బురుజుపైఁబడ భేతాళసింగు నిర్భయుఁడై గుఱ్ఱాలుర నాతని నగ్నోత్తరీయమునకుఁ దోలి సగ్గు కందకములోనికిఁ దోలినంచి మెటనే యాతని స్థూలకాయము దడదడ దొర్లుచుండ భేతాళసింగు మహానందమొందుచు వానిమొండెమును గరులపండుగఁ జూచుచు భైరవసింగుతో, ''మిత్రుఁడా లంచముపామ్ము మనమే యపహరించితిమని యీమరాత్ముఁడు రాణాతోఁ జెప్పునని నాకనుమానము గల్గినది. అందుచేత నింతపని జేసినాఁడను. ఇఁక మనము సేయఁదల్పుంచిన రెండవకార్యమున కరుగుదముగమ్ము'' అని బురుజులుదిగి పాఁచద్వారముదాఁటి కోటవెలుపడిరి. అప్పుడు సరిగా రెండు జాములయ్యె. ఉభయసైన్యములయందుఁ గావలి గాచు భటులు దక్కఁ దక్కినవాండ్రందఱు నిదాసక్తులైరి. శత్రువులు పరాజితులై రేపోమాపో నింబపురమును విడిచిపోవుట కుద్యుక్తులై యున్నవారనివిని యహల్యబాయిసేన యంతయు నిదించుటయేగాక కావలిగాచు యోధులుగూడ నిదకుపోఁబడి నమనమడుమ యులికిపడి చేతులతోఁ దుపాకులంబట్టుకొనుచు నెడ లెఱుఁగకుండిరి. రాశి గుడారమునన్న యమునయును నాసుందరి కుమారవియోగముచేతనో మఱి యెందుచేతనో కునుకు లేక పలుమాఱు తనగదిలోనుండి రాణిగదిలోనికడకి యహల్యను ముక్తాబాయిని బరీక్షించి చూచుచు గుడ్డలపులం దెఱచి యావల కడకి యమునులచప్పుడగుచున్నదేమో యని యాలకింపుచు మనస్థిమితము లేక తిరుగసాగెను. ఒకప్రొద్దామె వీధి

లోపలికిరా జమానుఖా నామె యాత్రికును గని యేదియో నేడు జరు గనున్నదని నిశ్చయించి నిద్రనువిడిచిపెట్టి భద్రముగనుండి యామెల ఱుణముల మెలఁకువతోఁ బొడఁ గనుచుండెను. ఆమె నాలుగుసార్లు గు డారము యొక్క- నెనుక గుమ్మముదాఁటి యావలనిల్చి యేఁడిగానక గుడారమున కరిగి కొంతసే పచ్చటనిశ్శబ్దముగ నుండి యైదవసారి గుమ్మముఁ జేరునప్పటి కామె పాదముల కేదియో తగులుకొనెను. సర్పము కాలిని బట్టుకొన్నదేమోయని భయపడి తొందరతోఁ గాలువిదలింప మెత్తని యామె పాదములకు దృష్టమైన మనుష్యదేహము తగిలెను. అదియేమని యామె నగ్గిచూడ నొకమనుష్యుఁడు మెల్లగా, ''నేను, భయపడి కే కవేయకు యమునా! లోపలికిరా! యని పలుక నామె తొట్రుపాటు తో వచ్చినానా నచ్చినావా లోపలికిరా యని తాను మునుముందు గు డారమఁ బ్రవేశించెను. వెంటనే యామనుష్యుఁడును తనతోవచ్చిన తనమిత్రుని గూడి లెమ్మని యిరువురును యమునయున్నస్థలముఁ జే రిరి. ''యమునా! బోగముదాన నన్న నీవే బోగముదానవు. నిన్ను నే నుంచుకొన్నందుకు నాపొమ్మ నీవింతకాలము దిన్నందుకు నాకీరాశిగు డారముఁ బ్రవేశింప మీరుచేసితివి. నడచివచ్చినచో మనుష్యవిగ్రహము నానానాటు పట్టునుని నేనును వీఁడును నీలఁబంచుకొని దొడ్లదొడ్లఁ వచ్చి నాము. ఇరిక మేముకృతకృత్యులమైరి జాలుము. ఏనను డైనమేమి చే యుకోయని యమునయొక్క- నిద్దంపు చెక్కు టద్దముల ముద్దుపెట్టుకొని లోపలికిఁ దమ్మఁదీసికొని పొమ్మని యామెఁదుగ నామె మార్గప్రదర్శకు లాలగు వారి సహాల్యయున్నగుడారమునకుఁ దీసికొనిపోయెను. వీరిరువు రు యమునాసమేతముగ లోని కరుగునప్పఁడే మఱియొక పురుషుఁడు జో పెకుపాకులను మంచమూని సిద్ధముగనుంచుకొని యహల్య నిద్రించు గుడారమునకు నెనుక పక్కను గుమ్మముచాటుఁ బొంచియుండెను. కొత్తపురుషులలోఁ బ్రథముఁడు గుడారమునంతియుఁ బరికించి యొక

మెల్లని పాన్పుపై శరీరమును మఱచి జస్వంతరాయనిఁదలంచుకొని పలువరించు ముక్తాబాయి ముఖారవిందముఁగాంచి నేను దీని గోలికిఁబోనను. ఇది పసికూన యని యూహించుగడచి రాజకార్యాంశములఁ బలునరించుచు నొకచూపు బ్రహ్మచర్యవ్రతము జరుపుటఁ దెలియఁజేయ నొకచూపుపై మృదుభాషలఁ బ్రదలగడజేసికొని పవ్వళించిన రాణిఁ జూచి, "ఈమెయే మనరాణావారి హృదయశల్యమగు నహల్యా. ఈమెను గడతేర్చెద" నని వెండిదీపస్తంభముపై వెలుంగు దీపిక నుజ్వలనూది, వేసి యహల్యకు దగ్గఱగవచ్చి గుమ్మముగుండఁ గానలియుండుమని రెండవవాని కానతిచ్చి మొదట ఖడ్గ సాధనమున నామెను దునుముటకుఁదలఁచి కత్తియెత్తెను. కాని యొక్కపోటున కామె చావనిచ్చుఁ జావకపోవనిచ్చు చావకుండినదో నల్లరియగుసుమీ యని యమున యానుకూలముగఁ జెప్పిన యాలోచనమునఁ బట్టి యాతఁడు తుపాకినుఁ యోగింపఁదలఁచెను. ఆపురుషుడు తుపాకి బారుచేసికొని రాణిపొక్కసుడివై పున మోకాళ్లు నేలవాల్చి కూరుచుండ నాతనికి సరిగ నెదురుగ యమున, సమయముసకు రాణిరికవలకుండఁ బట్టుకొనఁదలఁచి రెండవవాని కను గూరుచుండెను. అంతట నాతఁడు తుపాకి రాణిగుండెపై గురిపెట్టి యింతికంటె నెమరు కణతనుగొట్టినదో మఱల మాటాడక పరలోకయాత్రకై కామె వేంచేయునని యూగుదిమార్చి కణతకుఁబెట్టి జాగర్త్త యని యమునతోఁ జెప్పెను. ఆనల రెండుతుపాకులఁగైకొన్న పురుషుఁడు కూడ రాణివైపే గురినిల్పి తెప్పవాల్పక చూడసాగెను. యమునయు మెల్లగి నహల్యాబాయిపైఁ జేతులువైచెను. వైచినతక్షణమే గభిల్లుమని తుపాకి నాదము వినఁబడెను. ఆధ్వనితో దద్దిల్లి మహారాష్ట్రసైన్యమంతయు నిదిరినుండి ప్రబోధింపఁబడి శివనానా తుకాడిహోల్కారమొదలగు సేనాపతులు సకలయోధులు కలవరపడి లేచి హాహాకారములతో రాణిమృతినొందినది రాణిమృతినొందినదియని యటునిటుచు

నామెగుడారమును జేరిరి. సైనికులుదము నాకర్షించుసభ్యనులతో నానా ముఖములనుడి రాణిగుడారమునై పరుగసాగిరి. శివనానా కన్నీళ్ళతో గావలివాండ్రిం దిట్టుచుం గొట్టుచు మాయజాగర్తచే నేడు రాణిచచ్చినదిరా దున్నపోతులారా వెధవలారా పశువ్రులారా మిమ్ము నందఱిం బెదను చూతుడీ. ఆయ్యో యని దుఃఖించుచులోనికరిగి దీపముం దెప్పించి యతిదీనముగం బడియున్న యొక యాఁడుశవమునుగాంచి 'మోక్షల్లీ!' యని యామెపైఁబడి యేడువనారంభించెను.

ఇరువదిమూఁడవ పరికరణము.

అహల్య మృతికొందినవార్త శ్రీనడారంపకరముగ విని శౌ యాశ్రీమాల్కారు తనకింక సింహాసనము దప్పక సీయఁబడునని యూహ జనింపఁ దన దురవస్థను మఱచి, "యామెను నేను దహనముసేయుట లెదు. సన్నిహితజ్ఞాతి నుండఁగ మఱియొకఁడు నల్లకాదు. నన్ను నడ లండి" యని భటులను వేగిరపెట్టెను. కాని వారుజాగరూకులయి హానినిగాని వామంభట్టుగాని విడువరైరి. శాంతమునకును నిదాన మగు నాలోచనముకును బ్రసిద్ధికెక్కిన తుకాజీహోల్కారు గుడా రముఁ బ్రవేశించి యేడ్చుచున్న శివనానాను గనుంగొని వారించి యాస్థలము: బరికించి తనగంభీరస్వరముతో నిట్లనియె. "రాణిగారు సు రక్షితలై యున్నారు గడబిడవద్దు భయములేదు. ఈయమున చచ్చిపడి యున్నది. ఆమెపక్కను రాజపుత్రుఁడొక్కఁడుకూడఁ బడి చచ్చి నాఁడు పాపియశ్వంతరావుభేతాళసింగయియుండు నూరకొనుండి" యని పలుకఁ బ్రజలు నిశ్శబ్దముగ నుండిరి. శివనానా యామాటల నాలకిం చి యాశ్చర్యముతో నా రెండుశవములను నిదానించి చూచి కలవల పాటుచే లేచి జడిసిన బాలహరిణమువలె నోటమాట లేక్కయున్న కూఁతు

నీఁపుపైఁ జేయినైచుకొని కూరుచున్న యహల్యనుగాంచి, అమ్మా మీరు బాగున్నారా యని పాదములపైఁబడి నమస్కరించెను. రాణి వానిపైఁ దనచల్లని యభయహస్తమువేసి, యీపాపిణదానమెవఁడు చేసినోకాని నేనీగడియవఱకు బాగున్నాను. తనకుమారుని నీవు చెఱసాలలోఁ బెట్టితివను నొక వంకబెట్టుకొని యీమనుమనాదురాత్ములు శత్రువులచే నంపఁబడినది కాఁబోలు. నేనది యెఱుఁగక దానిమాటలు నమ్మి లోన నుంచినందులకు నాపని పట్టినది. వీఁడేనా భేతాళసింగు? వీనినిగూర్చి పలుమాఱు విన్నదాననను. వానిచావుకే వాఁడిందు వచ్చెనని పలికి తామును ముక్తయు నందఱు కిరుపక్కలకు గుడారము ముందఱకువచ్చి నిలిచి వెలుతురువచ్చుటకు నెగ్గ్లు వేయించిరి. అప్పుడు రాణి సజీవురాలయియున్నదని తెలియుటచే శాయాజీకి నిలువునఁ బ్రాణము లుపోయెను. అప్పుడు తుకాబీహోల్కారు రాశిశో, "అమ్మా యీమహోపకారముఁ జేసినవాఁడు మనజమూనుభూపతియై యుండవలయును. ఏమీయాతఁడొక్కఁడనున్నాఁడు రాఁజేమిగా" యని నలుదెసలంజూచి యాతనింగానక యతఁడొకవేళ శత్రువులచేఁ జిక్కెనేమోయని భయపడసాగెను. అంతలో వారెదుటఁ జుట్టుజరీపట్టెలుగల యెఱ్ఱతలపాగఁ జుట్టుకొని పచ్చపట్టుషరాయి సన్నపట్టు నిలువుటంగీ దొడుగుకొని తనయాకారము నగ్గిపెలుతురులో నొక వింతకాంతి నొందిముద్దులు మూటఁగట్ట నొక కొత్తవిగ్రహము నిలిచెను. అంద రాశ్చర్యనిమగ్నమానసులై వానిమొగముఁజూచి, "ఏమిది శ్యామసుందరుడ తిట్లు వచ్చినాఁ డేమి నీవింతకాలము నెచటనున్నావోయి" యని యడిగిరి. అహల్య వానిని తప్పక చూచి నీవిక్కడనేయున్నావా యని వానిని బలుకరింప, "అమ్మా నిరపరాధియగు శ్యామసుందరుఁడే జమానుఖానుసుమీ" యని యేలికకు నమస్కరించెను. అనందబాష్పములతో వాని నెత్తి రాణి నాయనా నీమూలమున శాయాజీ మాచేతఁ బడినాఁడు

నీమూలముననే నేనును గూఁతుయును శ్రీశాశీఁగు పాలఁబడక బ్రతికి తిమి. నిరపరాధినగు నిన్ను నిహేఁతుకముగ నుద్వేయింప యత్నించి తినకు రాజ్యముండి తఱిమితిని. నాయపరాధము నీవుప్పై రింపఁ దగు సుమీ నాయనా" యని యూఁతని మందమందమృదూక్తులతో లాలించెను. శ్యామసుందరుఁ డాపలుకుల కలరి, "అమ్మా నేనెప్పుడు రాజభక్త్యందుఁ దీసిపోనని వాఁడనే నేనాదినమున నురిదీయఁబడుటకు సిద్ధముగనుండియు జస్వంతరావుగారి వసంతగృహమున వారందఱు చేరుదుననిమీరుత్తరమునంపితి. అందువల్లనేకదా మీరు వారలంబట్టుకొనఁ గలిగినారు" అనెను. ఆమాటలు విని యచ్చట నున్నవారందఱు నాశ్చర్యముపొంది దత్తుయొక్క రాజభక్తిని వేనోళ్ళఁ బొగడసాగిరి. ఇంతలో నీకోలాహలము నాలకించి రాధాకాంతరావు వినయపూర్ణములతోనేలికయెదుటఁబడఁగఁ దెంచి చేతులుజోడించి, "అమ్మా ఇదె రాధాకాంతుఁడు కనువిచ్చిచూచి రక్షింపుమీ" యని దేవి వానిమొగముజూచి నీరక్షణాధికారమును విడిచినావేనుని యడిగెను. తనపై రాజద్రోహమును హేయమైనదేరమును స్థాపింపఁబడినందుఁగొలఁకుల నుండి కన్నీరు గారఁ దన వృద్ధశరీరము వడఁక నతఁడిట్లనియెను. "తల్లీ గోమోజీరావునందు మీకు మిక్కిలి నమ్మకము కలదుగాని యాతఁడుద్రోహి. అతఁడు తమ పరితికక్షలోఁజేరి కృతఘ్నుఁడనగు నన్ను మీసన్నిధినుండి సాగనంపఁదలంచి రఘునాథరావు వచ్చుచున్నాఁడని మీతోఁజెప్పి నన్ను దూరదేశమున కంపెను. నే నెంతకాలము కనిపెట్టుకొని యున్నను రగోబాకాని యాతని బలముకాని నామీఁదికి రాదయ్యెను. తుదకాతఁడు దండెత్తిరా నిశ్చయింపఁగోలేదని నాకుఁ దెలిసినది" రాణి చెప్పుల కీమాటలు విని పించిపించకతోడనే విశేషాశ్చర్యమొంది రాధాకాంతునితో, "సరే నీవు దత్తు నన్యాయముగ వధలిపెట్టుమని గోమోజీరావునకు లేఖవ్రాసినావు. తదుపరి రఘునాథరాయుని

వద్దనుండి నీకు వచ్చిన జాబుఁగూఁడ మాకు దొరకినది. అందుకేమి యుత్తరముఁ జెప్పెదవు" అని ప్రశ్నవేసెను. ఆప్రశ్నవినీ యుత్తర మీయలేక యొకకొంతసేపు తత్తరపడి యెట్టకేలకు నాతఁడు, "నేను గోమోజీరావునకు జాబులువ్రాసినానా? రఘునాథరావునద్దమునఁడి నాకుఁగమ్మవచ్చినదా? అమ్మా మీ రెంతనఱకు మోసపోయినారు. నాపై నసూయ గలిగింపవలెనని గోమోజీరావు స్వయముగ వ్రాసి యో మఱియొకరిచేత వ్రాయించియో యీజాబులు మీకుఁ జూపినాఁడు. జాబుఁ జూడనిచ్చినవాఁడో వ్రాత యెవఁడో చెప్పెదను" అని విన్న వించెను. విన్నవింప రాణి యాహాస్యము వినవలెనను నాతనిముఖాన దసకు మున్నిచ్చిన గోమోజీరావు సంబంధములగు రెండులేఖలను రాధాకాంతునిచేతికిచ్చెను. ఆయుత్తరములఁ జదువుకొని రాధాకాంత రావు తన యేలికతోఁ దప్పి యీవ్రాత వామనభట్టుది. వానిచేత వ్రాయించి గోమోజీ మిమ్ము మోసపుచ్చినాఁడు. వామనభట్టునెల్ల కొన్ని రహస్యములు బయలుకునచ్చునని పలికెను. తమచేతఁ జిక్కి యున్న వామనభట్టును రప్పించి రాణి వెంటనే యీయుత్తరములఁజూపి యది యెవరివ్రాతయని యడుగ నతఁడు గద్గదస్వరుఁడై యీవ్రాత తనదని యొప్పుకొనెను. అంతట శ్యామసుందరదత్తు భట్టుదొడుగుకొన్న యంగరకా జేబులు వెదకి యందుండు మఱియొకజాబును దీసి రాణి కిచ్చెను. వింతతరువాతవింత బయలుదేరుటచే రాణి కోపము నాపుకొని నవ్వుచు నాయుత్తరమును పీక్రిందివిధమునఁ జదువసాగెను. "గో మోజీరావు భేతాళసింగునకు వ్రాయున దేమన, మీకు నింబపురికోట స్వాధీనమగునట్లు నేను సకలసహాయములును జేసియుండ నాకీయవలసిన సొమ్ము నివ్వుట మీ కింత కష్టముగ నున్నది. మీరు వచ్చునప్పటికి మహాధీరుఁడైన రాధాకాంతుని, మంచియుపాయముచే, దూరదేశమున కంపితిని. అవిశ్వాసమైన మీకు లేదు. ఈయుత్తరమిందిన దక్షిణము

నాగామ్మనాకంపుము" అని రాణి చదివిన యా లేఖను విని తుకాజీ శివనానాయొద్దలగువారు, దత్తు, రాధాకాంతుడు నోరెత్తలేక కొత్వాలుచేసిన దోహమునకు సిగ్గుపడి మిన్నకుండిరి. రాణి వారింజూచి నేనింతకాలమును గూర్చిభుజంగములమధ్యం గాపురముచేసితిని. ఇంతింత దుర్మార్గులుండ బోరేమని కళ్లు నేమముగల్గును. రాజపుత్రులు నింబపుత్రిపై వానిమాటలు నమ్మి వచ్చినారు. ఈభేతాళసింగు నాపాణములఁ దీయఁ దలఁచుటలోఁగూడ గోమాబీయొక్క యాలోచనయుండవచ్చునుమీ యనెను. అనపుడు వానుభట్టు మెల్లగ, "అమ్మా! గోమాబీరావుగారు సకారామును పేరుపెట్టి భేతాళసింగును వెంటఁ బెట్టుకొని గుట్టులన్నియుఁ జెప్పినారు. నేను కపటిదవాఁడనై తిమటకన్ను ములేక యీతఁడు చెప్పినవనిచేసి పొట్టబోసికొనుచుంటిని గాని నే నేలినవాఁడిమీఁదఁ గపటబాణమటకు వీలులోఁజేయలేను. తమ పాదరక్షలుమోయుటకైనఁ దగనిబీదబ్రాహ్మణుఁడను. నేను తమపైఁ గత్తిగట్టుట కెంతవాఁడను. నన్ను తుమియించుము తిల్లీ యని వేఁడుకొనెను. ఇది యుగువప్పటికి జాముకోడికూసెను. రాణి నిద్రాభారముచే నలసి యందఱకును సెలవిచ్చి ముక్తలోఁగూడఁ దాను నిద్రింపఁబరిగెను. చిరకాలమునకైన పరస్పరసమాగమునకు రాధాకాంతుఁడును శ్యామసుందరదత్తును నానందభరితాంతరంగులై నిద్రింపక తమకష్టములు జెప్పుకొని యామిగిళిరాత్రికాలముం గడపిరి. ఆరాత్రి భైరవసింగు తప్పించుకొనిపారిపోయి కోటఁజేరి భేతాళసింగుయొక్క దుర్మరణవార్త రాణావారికి విన్నవించెను. "రాణావా రావార్తవిని భేతాళసింగుతోఁ దనరహస్యము దుదముట్టినదని యెటింగి పాణములతో నింబపురము విడిచి యుదయపురము బ్రవేశించుట యుక్తమని యెంచి మఱునాఁడురాత్రి భేషజక్కాదిభృత్యులు గట్టిపెట్టించి కుక్కలు చుట్టించి చనిచప్పుడులేకుండ హత్యశేషమైనసేనతోఁ గోటవదలి పారిపోయెను. అర్ధరాత్రి శూన్యశిఖామణులగు

రాజపుత్రులుచేసిన తెగువ నుదయమున నహల్య విని సంతసించి రణ దుందుభినాదములు తనవిజయవార్తలఁజాట, నున్నతధ్వజములు దనయా న్నత్యముం దెలుప రత్నాకరము చందమున మహాఘోషసమేతమగు సే నలతో నుభయపార్శ్వముల ముఖ్యసేనాధిపతులు గొల్వఁగా, నహల్య నింబపురికోటఁ బ్రవేశించెను. అట మహాపురమున నానందబాయి యొకనాఁటిదయమున నింటఁ బ్రాచిపని జేసికొనుచుండగ మునుపొక సాఁటివలె గుమ్మములో నొకపల్లకి దిగెను. ఆసమయమునఁ బల్లకి నెక్కి వచ్చువారెవ్వరని సంశయముకలిగి యానంద పరుగెత్తుకొనివచ్చి చూచు నప్పటికి మెల్లగఁ బల్లకీదిగి యొకవిలాసవతి యానంద కెదురుగవచ్చి యా మెను గౌఁగిలించుకొనెను. ఆనంద యామెరాక కద్భుతమొంది "కమలా! నీవు బాగున్నావా? నిన్నుజూచి చాలకాలమయినది. నీవు మృతినొం దితివని లోకులు చెప్పుకొన్నారు. మాదత్తుని రాణి రాష్ట్రీమునుండి నెళ్ళఁగొట్టినది వాఁడేమైనాఁడో నే నెఱుఁగనమ్మా" యని కంటఁ దడిఁ బెట్టుకొనెను. శ్యామసుందరదత్తునకు భయములేదని కమల యామె నూరార్చి మాతమ్ముఁడు మార్గాయాసముచే డస్సినాడు, వానికిఁ గొం చెమన్నమును బెట్టఁగలవాయనుచు నమిగ నానంద యానందమున వాని కన్నముబెట్టెను. భాజీరావు భోజనము సేయుచుండగఁ గమలయు నా నందయు నిట్లు మాటాడిరి.

ఆనంద—నీతమ్ముఁడు నిన్నెచటఁ గలిసికొన్నాడు? నీవెందుండి వచ్చినావు?

కమల—నానిమిత్తము మాయమ్మ మాతమ్మునిటకుఁ బంప వాఁ డదృష్టహీనుఁడై భిల్లులచేతఁబడి రెండుసారులు చావుదప్పించుకొని యి ట్లట్లుండఁగ నేనురాణిపర్గణ సీతయనువేషముతో దాసిగనుండి వమోగమున భిల్లులచేతఁ బడితిని.

ఆనంద—అయ్యో ! అనుకొన్నాగ్గలచేతనుండి యెట్లు తప్పించుకొన్నావు.

కమల—అక్కడ శాయాజీహోల్కారును నానామభేయుడొక్కండు నన్ను బెండ్లియాడవలయునని యత్నింప మేము వానిని మోసముచేసి యిటుకు వచ్చినాము బాజీరావు నాతమ్ముడు గాడనుకొని యీదురాత్ముడు తనకొడుకు నన్నుఁగూర్చి వీనిద్వారా ప్రయత్నించి నన్ను దనకు సమకూర్చినపక్షమున మాతమ్ముని జెరవిడిపించునట్లు వాగ్దానము చేసెను. నేను మగవేషము వేసికొని రాత్రి శాయాజిని దర్శించునట్లు నిశ్చయించబడినందున నేను మగవానిలాగులాగు దొడుగుకొని యుంటిని. అప్పుడు మూర్ఖుడగు శాయాజీ ముందుగ నాతమ్ముని జెర విడిపింపఁదలంచి పల్లకిఁ బెట్టింపఁ నేనాపల్లకింగూరుచుంటిని. మగవేషముతోనుండు నాకు నాతమ్మునకును భేదమేర్పరచుట కష్టమైనందున మాతమ్ముఁడే పోవుచున్నాడనుకొని యీమందుఁడు నన్ను విడిచిపుచ్చెను. తరువాత మాతమ్ముఁడు వానియొద్దకరిగి వాని నొక్క పోటుపొడిచి యాస్థలమునఁ బాసి ముందు పయనమునేయు నన్నుఁ గలిసికొనెను. వింటివా మాయనిష్ఠ నాటి నీయుపాయ ప్రకారముగ నేటినాకు నేను వర్తించుటచే నాకు మానహాని వాటిల్లలేదు.

ఇట్లు వారు పరస్పరప్రేమచే గష్టసుఖములఁ జెప్పుకొనుచు నా దినమును గడిపిరి. కమల యచ్చటఁ గొన్ని దినములుండెను.

ఇరువదినాల్గవ ప్రకరణము.

వామనభట్టు రాణి శీబిమునఁ జిక్కినాడను వార్త వినినతోడనే గోమాజీరావు తనగుట్టిక దాగనేరదని తెలిసి దాపుపుత్రాదుల విడచి యుద్యోగము మానుకొని నాఁ దర్ధరాత్రియందు నిందూరునగరము

బాసి పలాయనుఁడయ్యెను. ఎక్కడికరిగినాఁడో వాని సేవకులుగాని దా రపుత్రాదులుగాని యెఱుఁగరు. గోమోజీ యధికారమయిన యాశయము స్వల్పమయిన ధైర్యముతోఁగల పిఱికి మహారాష్ట్రుఁడగుట నతఁడు తన చర్యల భరింపనేరక దేశముల పాలయ్యెను. జస్వంతరావు భిల్లులనం దఱి నాశనముచేసి కృతకృత్యుఁడయ్యె గండాభిల్లు కొంకమి నిండారు సంతోష మొందక కొండలు గుహలు నడవులు వాఁగులు సంచరింపసా గెను. దేశమును గొల్లఁగొన్న భిల్లులును భాయాజీతోఁ జేరిన భిల్ల లును దాదాపుగ హతులగుటచే నితరభిల్లులు భయకంపితులై దోపు డును తలంపువిడిచి వ్యవసాయములు చేసికొనుటయు బిచ్చమెత్తుకొను టయు నారంభించిరి. కొందఱు ధైర్యగతనములు మొదలగు వానినికూ ని మారువేషములతో జనులయొద్ద సేవకులుగాఁ బ్రవేశించి పొట్టఁబోసి కొనసాగిరి. అందుచే గండాభిల్లు చిక్కుట యసాధ్యమని జస్వంత రావు నిరాశనొంది తుదకల్లే రాణికి లేఖవ్రాయ వాని నప్పగించినం గాని ముక్తాబాయి నిచ్చటలేదని రాణి వానికుత్తరమంపెను. అదివఱ కుఁ బడినశ్రమ యంతయు వ్యర్థమైనదని గంగాధరుండు మఱలఁ బ్ర యత్నముచేయుచు గోసాయీలను బయిరాగులను రప్పించి యడవుల యందుఁ దిరుగునెడ వారికి గండాభిల్లుఁ డైందైనఁ గానఁబడునేమోయు ని యురయుచు నానాశ్రమలొందుచుండెను. అతఁడొకనాఁడు మహాసగ రమున కరుగ నచ్చటి జనులెల్ల నొకమహాత్ముఁడు గ్రామమునకు వచ్చి నాడనియు నాతఁడు గండాసంగతి నెఱిఁగింపనచ్చునని యుఁ దెలిపిరి. "ఇట్టి మహాత్ముల నెందఱినో నేనిదివఱకుఁ జూచినాఁడను. ఎవరును నా కువానిజాడఁ దెల్పనేరి." అని తిరస్కారభావముగఁ బల్కి తనబసకుం జనియెను. అయినను మనసు తాళక మధ్యాహ్న మొకసారి యా మహాత్ముఁడు జగదీశ్వరుని మఱమున కరిగి యాతని దర్శించెనుగాని యాతఁ డు మౌనముద్రాభరణ మొనర్చిన బయిరాగి యగుటచే నాతని నీఁడు

పలుకరింపకయే యింటికి వచ్చెను. రాత్రి జపము ముగిసిన తరువాత నాబయిరాగి వచ్చియు రాని హిందీకీర్తనలు పాడుచు శ్రీకృష్ణుని యమునావిహారములు రాధాసరసములు స్తవమొనర్చి యానందించుచుండ నచ్చటికి మజీయొకబయిరాగి వచ్చి తన సంచి నందుదింపుకొని మొదటివానినడిగి గంజాయి కొంచెము గ్రహించి పీల్చి మహారాష్ట్రభాష లో వల్లభాచార్య స్తవాదులగు పాటలు పాడసాగెను. ఇట్లిరువురు విసుగు వచ్చువఱకు భగవధ్యానముచేసి తమతమ కంబళములపై దాము పవ్వళించిన తఱి రెండవ బయిరాగి మొదటి వానిని బలుకరింప మొదలుపెట్ట నాతఁడు మౌనభంగమగునని కాఁబోలు పలుక నిష్టపడక పదిపర్యాయముల కొక్కయుత్తరముఁ జెప్పుచు నిద్రింపఁజొచ్చెను. రెండవ వాఁడు విధివిరామములేక పర్యాయములుగఁ జొచ్చుటచే నాతఁడు విసిగి లేచి కూరుచుండి నీవెన్నిపర్యాయములుగఁదలఁచితివో యన్ని యసుగుమని కోపముతోఁ బలికెను. అప్పుడు వారికిట్లు సంభాషణ జరిగెను.

రెండ—మీరు నామీఁద కోపపడవద్దు. గోసాయీలము మనలోమనము చేదోడువాదోడుగనుండకుండిన నన్యు లెవ్వగుందురు. నేను కొత్తగ నీయాశ్రమమును స్వీకరించితిని. మీరు మహాత్ములు నాకుపదేశమేదైనం జేయుఁడు.

మొద—నాకుమంత్రములురావు. రామారామా యనుమాట తప్ప నాకేమియురాదు.

రెండ—మీ రేయేతీర్థములు తిరిగినారు. మిమ్మొక్కఁడనో చూచినట్టున్నది.

మొద—నేను పర్యాగ, కాశి, గయ, వెళ్లినాను. నన్ను నీ వందుఁజూచితివా?

రెండ—అయ్యా యీదినములలో బైరాగులకు సన్యాసులకు ద్వేషనంచారము గట్టముగనున్నది.

మొద—అవును. ఈదేశమున మిక్కిలి కష్టము. జస్వంతరావు బయలుదేరి ప్రతిసన్యాసిని బిలిచి గండాభిల్లును నీవెఱుఁగుదువా యని యడుగుచుండును. అందుచే ననేకులు తమకుఁ దెలియకపోయిన ను వానినుండి తప్పించుకొనుటకు నేదియో యబద్ధము జెప్పుచుందురు.

రెండ—నన్నావిషయమై యాత్రఁడడిగినాడు. నేనేమియుఁ జెప్పలేదుకాని మీరు చాలదేశము తిరిగినారు. మీరెక్కడనైన గండాభిల్లును జూచియుందిరా. పాపము వానిజాడ కొంచెము నాకుఁ దెలుపఁగలరా.

మొద—నాకు గండాభిల్లు కనఁబడలేదు. అతని విషయమై వేఁకప్రియత్నించుటకంటె మహమ్మానగర సమీపమునఁగన్న బుషిని బట్టుకొన్నచో నన్నియుం దెలియును. ఆబుషియు గండాభిల్లుఁడును నొక్కటి. భిల్లుల కాలోచన మతఁడేచెప్పి వానినింతదూరముఁ దెచ్చినాడఁట.

రెండ—అవును. ఆబుషియే వారి పక్షము గాకున్నపక్షమున నిష్కారణముగ మొదట పట్టుబడిన గండాభిల్లు వాని కుటీరమునుండి యెట్లుపారిపోవును? ఆబుషిని బట్టుకొని యురిదీయింపఁ బ్రయత్నింతము. కాని గండా యెట్లుపారిపోయెనో చెప్పఁగలరా.

మొ—అయ్యా నాకెందుకు. గోడలకు జెవులుండును. ఈ సంగతులుపైని పొక్కినచో నేదియు నెఱుఁగని మనలఁబట్టి యహల్యాబాయియు జస్వంతరావుగారును బాధ పెట్టుదురు. మనమాసంగతులు చెప్పుకొనవద్దు. రాజుతో పని పాముతో చెలగాటము.

రెండ—ఆమాట నిజమేకాని యీ పంగతులు నే నెవరికిఁ జెప్పను. ఊరూరఁదిరుగు సన్యాసులము. మనకిట్టిదెందుకు? వినవలెనను కోర్కెచే నడిగితి. మీకిష్టమైనచో జస్వంతరావును నేనెఱుఁగుదునను నుక వానితోఁజెప్పి బుషిని శిక్షించునట్లు చేసెదను. ఇష్టములేనిచో నదియు మానెదను.

మొద—దుర్మార్గుడైన యాబుషీని శిక్షించుట నాకిష్టమే. మన రాజీవిషయమై మనము పనిచేసి దొంగల నప్పగింపక పోయిన యెడల మనబ్రతుకెందుకు. ఆమె సదాభృత్తులిచ్చి మనలను రక్షించుటు ధెయిమకు. ఆబుషిసంగతి పర్యాగలో నొకనాడు తులసీదాసు మకమ్ముతో నొకగోసాయి చెప్పగావిన్నాను. అది చెప్పెదను వినుడు వాడు బుషికాడు. మూడవపానిపట్టుయుద్ధమున వీడు మహారాష్ట్రులతోనుండి సగము యుద్ధమైన తరువాత తురకల పక్షమునకు దిరిగిపోయినాడు. తరువాత తురకలు గెల్చియు వీని నిరాకరించుటచే మనల పీష్వారాజ్యమునకు నరిగినచోట దనను చంపుదునని యీహోల్కారు రాజ్యమున నున్నాడు వీనిపేరు మురారిపంతు. మిక్కిలి వృద్ధుడనని చెప్పకొనునుగాని యంతవయస్సులేదు. తా నెఱుగుదుననన్నవిషయముల నెఱుగడు. వయస్సునుబట్టి వీనియంగారవముగల్గి మాటలనుబట్టి భక్తిగలిగి పర్వ లీతిఁ డాగతానాగతవర్తమానవేదియని యనుకొని వానితో నర్వకార్యములలో నాలోచనము సల్పుచు మోసపోవుచున్నారి. రాఘాకాంతరావు మొదలగు బుద్ధిమంతులుగూడ వీనిచే మోసపోయిరి. వాడు భిల్లులకు నాయకుడై, దేశము దోపించినాడు. కొమకులు లేరని దిక్కులేని వాడనని వాడు చెప్పకొనునే కాని కొంకణదేశములో వీని కందఱు నున్నారు. భిల్లులతో స్నేహముచేసి వారిచే నూళ్లుకోపించి యాసామ్మ బిడ్డలకంపును.

రెండ—ఆహాహా! యెట్టిచిత్రమునేడు విన్నామండి మీరు రాజీకి నాప్తులగదా కాని గిండాభిల్లెల్లు పారిపోయినాడో తెలియఁజెప్పినారుకారు.

మొద—ఆహా! అరే మఱచిపోయినాను. నాడు బుషికుటీర ముచేరి దత్తు దొంగనక్కడవిడిచి యెక్కడికో యరుగ బుషియొక గొల్ల సిచే దాపుననున్న భిల్లునకు వర్తమానమంపి మువ్వురనురప్పించి గంజా

భిల్లును దోడుకొని పొమ్మనెను. వాకు కావలిగాఁచుబంటొకఁతనుజంపి గండాను వదలించుకొని పోవుచుండ ఋషి తనమీఁద దయ్యపు కనుమాన ములేకుండఁ దన్నుగూడ కాలుసేతులు కట్టుమని కోరి తన యిష్టప్రకారమే బంధింపఁబడెను. అంతటియుక్తి చేయఁబట్టి వాని దొంగతనమును రాణియు దయ్యపు బట్టుకొనలేకపోయిరి.

ఈపలుకులు విని రెండవయోగి యెందుచేతనో మితములేని యానందమొందుచు "మీరు సాక్షాత్తువిశ్వేశ్వరులు, రాణి మీయొడల మిగుల కృతజ్ఞతగ నుండునుసుమీ" యని పలుక నాతఁడు "మీరు ఋషిని బట్టుకొనవచ్చును. కాని యీసంబంధమున నాసీరు చెప్పఁబోకుఁడి. నానిష్టలు తపములు చెఱుపుకొని నేను సాహ్యములకుఁదిరుగనేర" నని పలికి యప్పటికి రాత్రి యతిక్రమించుటచే గుఱ్ఱపట్టి గాఢముగానిద్రపోయెను. రెండవయోగి నిద్రానందమున రామస్మరణముఁ జేసికొనుచుమేలుకొనియుండి మొదటివాఁడు నిద్రించినపెనుక వానిదగ్గఱ కనరిగి మొగముపై మొగమునెట్టి చక్కగవానిఁ బరీక్షించి తలయూఁచి యనంతరమున దూరమునసున్న వానిసంచి దగ్గఱకుఁదీసి యది తన చంక స్థగిలించుకొని చప్పుడుగాకుండ మెల్ల మెల్లగఁ దలుపులుదీసికొని మఱుముదాఁటి చనెను. తరువాత నాతఁడు సంచిలోనున్న వస్తువులన్నిఁ బెలికిఁదీసి యందొక ముద్దుట్టుంగరమును మిగుల విలువగల రత్నమమర్పఁబడిన దానిని గని సంతసించి "యుంగరమా నీవు విడిగానుండి నాహృదయము దహించుచున్నావా? ఆమె యెందరిగినది" యని కన్నుల నద్దుకొని ముద్దుపెట్టుకొని దానిని మూటగట్టుకొని తనయిచ్ఛవచ్చిన త్రోవనరిగెను. ఇంతలో మొదటి బైరాగి మత్తుకొంత గాఢముగనిద్రించి "ఓ జన్నంతరావు రాకురాకు" మని పలవరించి మరల నిద్రించెను. అనంతరమున సరిగ నొక జామునకుఁ నిరువదుగురు దృఢదేహులగు భటులతో జన్నంతరావు జతుదేవమఠమునగ్గఱకు వచ్చి నిద్రించుచున్న యీబైరాగి

నిలేపి ''స్వామీ మిమ్ముదోచుకొని రమ్మని రాణిసెలవయినది మీరు భిల్లులసంగతియు ముఖ్యముగ గండాభిల్లుసంగతియు నెఱుగుదురని వారికిం దెలిసినది. అందుచే నీలాలకిలోనెక్కి మీరురాణిగారివద్దకు దయచేసి ఋషివిషయమై భిల్లులవిషయమై సాక్ష్యమియ్యనలయును. రండి" యని పలికెను. బైరాగి యీమాటల కాశ్చర్యముకొంది యాశ్చర్యమువదలి తన్నుభయము దృఢముగా నావేశించుటచే నివ్వెరపడి తడఁబాటుతో ''నేనెఱుఁగను నేను సాక్ష్యము నీయఁజాల; నాజపము విఘ్నమొందును. నన్నువిడువు" మని వేఁడుకొనెను. కాని జస్వంతరావు తాను పట్టిన పట్టువదలక ''మీమూలమున రాజ్యముసకు మహోపకారము జరుగును. దయచేయుఁడి" యని వానిని లాలకిలో నెక్కించి తిన్నగా నిందూరు నగరముసకుఁ గొనిపోయెను.

ఇరువదియైదవ పరికరణము.

అల్లు నింబపురపు కోట నాక్రమించుకొని రాణి గండాభిల్లు దొరకలేదనుచింతదక్క తక్కిన సమస్తశత్రుసంహారమును దనచే నయినదని శ్రీకాళికావిశ్వేశ్వరునకు నమస్కరించి పూర్వ మహారంగజీబుచే నాశన ముచేయఁబడిన యీదేవుని యాలయమును దాను గట్టింతునని మొక్కుకొని శాయాజీతోడను వామనభట్టుతోడను ముక్తతోడను బయలు దేరి మహాసంతోషముతో నింబపురముఁబాసి తుకాజీ, శివనానా, రాధాకాంతరావు, శ్యామసుందరదత్తు మొదలగు సేనానాయకులు పరివేష్టించి యుభయపార్శ్వములఁగొలువ నిందూరుపురికి వచ్చెను. రాణిచేసిన యాపరణముచే శాయాజీ ధైర్యముంబూని తనకామె కొన్నిజాగీరులనైన నిచ్చునను పేరాసగల్గి నడుమసడుమ నేమిచేయునోయని సందేహముతోఁ దానుచేసిన పొరబాటునకు వగచుచు రాణితో నరు

దించెను. రాణివచ్చునప్పటికి జస్వంతరావు యోగినొక మందిరమున నుంచి తానెన్నండును వానిఁబాయక సకలోపచారములు స్వయముగఁ జేయుచు నతిగౌరవమున నాదరించి నగరమంతటఁ బచ్చని పందిళ్ళు వేయించి తోరణములు కట్టించి యనంటిబోదెలు నాటించి కలయంపు లుజల్లించి ముగ్గులువెట్టించి శృంగారించి తననేనతో నామె నెమక్కొని యామెచే గానిపింపఁబడి యామెను నగరప్రవేశము చేయించి యామె సెలపుప్రకారముగ వామనభట్టును శాయాజీమహారాజును గారా గృహప్రవేశము చేయించెను. అప్పటికి తన కాశలుచచ్చినవనుకొని శాయాజీ తానును జచ్చినట్లే యెంచుకొని చెరసాలలోఁ గంటికి నేలకు నేకధారగా నాఁడుదానికంటె పసివానికంటె ననన్యాయముగ రోదనము సేయఁదొడఁగెను. సీత యొడిలోను దన కగపడనయ్యెనని ముక్త బెం గఁగొని నింబపురి కరిగిన దాది చిక్కి మఱల నలతగనున్నంతన రాణి సీతవిషయమై మరలఁ బ్రయత్నముసేయ నిశ్చయించి తన సరదారుల తో నామెను వెదకుమనెను. ఆరాత్రికి ముళ్ళీశ్వరదాసును నానందబా యియుఁ దనవెంటరా సోదరసమేతయయి సీత రాధాకాంతుని యింటికి వచ్చిచేరెను. రాధాకాంతరా వామె నాదరించి రోహిణీబాయికిం జూప నామెయు సగౌరముగ లోనికిదోడ్కొనిపోయి యామెకు నానం దపు భోజనమిడెను. మధ్యాహ్నమామెయు రోహిణియు నానందయు రాణిదర్శనమున కరుగ రాణియు ముక్తయు సీతరాకవిని దిగ్గునలేచి యెదురుగవచ్చిరి. అందు ముక్త వీధిగుమ్మమువఱకువచ్చి సీతంగని కౌగిలించుకొని "యేమే నీవింతకాలము నన్నువదలి యెట్లుంటివే? అయ్యో సాకు నిజముగ నోటికన్నముపోలేదేసీతా. ఈవేళ నేనెంత యదృష్టవం తురాలనో సుమీ రావే, మాయమ్మనీకై వేగరపడుచున్నది" యని వారలనందఱ నంతిపుకిఁ దోడ్కొనిపోవ రాణి వారిమువ్వుర నగౌరవ ముగఁ గూర్చుండఁబెట్టి సీతంగని "యింతకాలము నీవెట్లుంటివి. భిల్లులు

పాపము నిన్ను బ్రితుకనిచ్చినారా" యని యడిగి తామె భిల్లుల నలన జరిగిన బాధనెల్లఁ గడుచమత్కారముగఁ దెలుప వినియెను. తరు వాత నా స్త్రీసుండలమునకు నిట్టి సంభాషణజరిగెను.

అహల్య—చేయఁదలంచిన కార్యములన్నియు నైనవి. జస్వంతరావు లోఁబడి నాడు రాజపుత్రులలె రి. దౌలతరావు ఖారిచే నిహతుఁడయ్యె. గుర్మాల్గుఁడగు గోమోజీ పలాయనుఁడయ్యె. భిల్లులు నిర్మూలింపఁబడిరి. సీతదొరకొనఁది. హాయిూజీకూడ చేతఁజిక్కెను.

ముక్త—ఇన్నిటిలో సీతదొరుకుట ముఖ్యముగాదా, అమ్మా!

అహల్య—కాని గండాభిల్లు చిక్కలేదు. ఎప్పటికైన దొరకక పోఁడు. అన్నిటికంటె నా కెక్కునబాధ యొక్కటియున్నది. నేను కమలను రక్షింపలేనైతిని విచారము హృదయశల్యమైయున్నది.

రోహిణి—అమ్మా! ఆవిచారము తమకెందుకు? ఈసీతయే కమల. దౌలతరావుచే సీమె బాధింపఁబడునని మావారు సీతయను పేరు పెట్టి దానిగి మీకిప్పగించిరి.

అహల్య—అమెచావలేదా? ఈమెయే అమెయా? ఇదిమాయ గానున్నదే శవమునుగూడ దహనముచేసినారని చెప్పినారే.

రోహిణి—అమ్మా! ఆదినముననే మఱియొక స్త్రీ మఱఁదలు తో వివాహమాడి నల్లమందు చెట్లతోటలో నూతిలోఁబడి మృతినొం దినఁటట. ఆమెతండ్రి మొదలగువారామె బలవన్మరణముచే దమకు మాటవచ్చుననియుఁ దనయల్లునకు మాటనచ్చుననియు నోరెత్తక యూ రకొనుటచే నాశవము కమల శవమేయని పౌరులు భావించినారు. ఇట్లు మావారుచెప్పినారు.

అహల్య—అలాగునా. ఇదిమఱేయు వింతగనున్నది. పాపము విధవనయిననీమొగము నాకు చూచుటకు బదులు నేఁడేచూచినదా

మున్నగు చేయవలసివచ్చినదికదా. కమలా! నీవింతకాలము నాయొద్దనున్నను నేనెఱుగనైతిని.

ఆనంద—అమ్మా! నామనవిఁ జేయవలెను. ఈమె విధవకాదు. అవివాహితయగు కన్యక.

అహా—(కోపముతో) ఈయబద్ధములను గట్టిపెట్టి నిజము బల్కుఁడు.

రోహి—అమ్మా! ఆగ్రహింపక యావిషయమునై యామెయడుగుట మంచిది.

ముక్త—కమలా! సత్వరముగ నీచమనోహరాకారనవరత్నములతో మనోజ్ఞమగు నీచరిత్రమునుఁజెప్పి చాలకాలమునుంచి తుప్పుపట్టిన మాచెవులకు విందుచేయుము.

అహా—కమలా! నీచరిత్ర మామనోహరాగ్రహముగ నెఱింగింపు.

కమల—శల్లి నాచరిత్రము నాలకించి న్యాయమయినరీతి, నన్నాదరింపఁగోరెన. శ్రీమానవరాన్వయాగ్రణి పాలనమునందున్న పునఃపోనగరము. మాకాఁపురము. కులమున నున్నతుఁడై సంపదలలో నిరుపమేయయగు సిద్ధేశ్వరచంద్రుని కొమార్తెను. మాతండ్రిగారి మరణానంతరమున మాతల్లి ధనాశకులొంగి హరిహర పాండ్యాజీయను బ్రాహ్మణాధముని పెండ్లాడెన. నన్ను వృద్ధుఁడగురాజోపలాక్షునకీయఁదలంచిన నేనెన్నిసారులు వివాహమున కనిష్టత సూచించినను చూచారు నామాటలు సరకుఁగొనకపోవుటచే రెండుమూఁడుసారులు రాత్రివేళ నేకాంతరిగ భవాదృశ మాతయాలయమున కరిగి నాకా వివాహము దప్పింపుమని యామెను వేఁడుకొంటి. దేవి యప్పటికేమియు బ్రత్యుత్తరోపకారము నాపఁ జేయనందున మాతల్లి యాక్షణాభ్యముఁ జూచుకొని కొంత ద్రవ్యము పల్లాక్షునిద్వారనుఁడి గ్రహించి పెండ్లి నిశ్చయించి తాము పునఃపోలో వివాహముజరుప శక్తిగలదికానందున నిందూరు నగరమునకు నన్నుఁదీసికొనిపోయి

పెండ్లియాడుమని నన్నువానికప్పగించెను. అతఁడు నన్ను పెండ్లియాడవ లెనని బయలుదేఱుటయు మార్గమధ్యమున వృషభముచే మడియుట యు మీరెఱుఁగుదురు. తల్లిమాట కెదురుచెప్పఁదలఁచుకొనక యామె యాజ్ఞ నెరవేర్చు నాసౌఖ్యమునైన మానఁ దలఁచుకొంటిని గనుక నా మె యిష్టప్రకారము నేను పల్కారును బెండ్లియాడుటకు నిష్టములేక యిష్టపడి వాని వెంటవచ్చితిగాని వివాహమాడకముందె యాతఁడు మృతినొందినాఁడుగాన నేను కన్యను.

అహ—ఏమీ ! దైవయోగము. నీమాటలయందు నాకపరిమ్మకము గల్గుచున్నది. నిన్నాతఁడు పెండ్లియాడకపోయినపక్షమున నీనిట్లు నెవ్వరితోడను నేల చెప్పవైతివి. పోసి, వైధవ్యమేల యనుభవించితివి?

కమల—ఆమాటకుత్తర మానందబాయి చెప్పవలయును.

ఆనంద—అమ్మా ! అందుకుత్తరము నేను జెప్పెదను ఈమె ము గాయముతగిలినరాఘోబాయి మాయింటికివచ్చిననాటిరాత్రి తనయవస్థంతయు నాకుఁ జెప్పి యీమె తనబ్రతుకుతెరువుగూర్చి నన్నడుగ నేనిట్లు చెప్పితిని "రాఘోబా బ్రతికినచో సరే. నీవాతనిం బెండ్లియాడుట కర్తవ్యమే. అతఁడు పోయినచో నీవు దురాత్ముఁడైన దాలతరావు నింటనుండుపు గనుక వివాహముకాని కన్యకనని చెప్పనట్లు కన్యనన్నచో నీవంటిదాని నతఁడు పెండ్లియాడక పోవఁడు. ఇదివఱకు రాఘోబా యందఱితోడను తన భార్యనని చెప్పుచున్నాఁడు గనుక జనుల నాయభిప్రాయములొనే యుంచుటమంచిది. లోకులు నిన్ను విధవయనుకొందురు కాఁబట్టి దాలతరాయని దౌర్జన్యమును వారు వారించి నీపక్షమున నుందురు. కన్నెనని చెప్పినచో నిన్నితనికిఁ గట్టిపెట్టక మానరు. అందుచేతఁ గొంతకాలము దాలతరాయనియిల్లు విడుచువఱకు భర్తృహీనవలె నుండు" మని యుపాయముఁ జెప్పితిని. దానింబట్టియీమె వర్తించియుండును.

ఆనూటలువిని యహల్యయు ముక్తయుఁబొందిన యాశ్చర్యము వారిమనస్సులెఱుఁగవలయును. తత్కథాశ్రవణముఁ జేసిన వారెఱుఁగ వలయును. ఎట్టిసారములేని ప్రాడిమాటలనైన రసవంతముగఁ జెప్పు నేర్పుఁగల కమలాబాయి స్వారస్యములతోఁ గూడిన స్వచరిత్రము నద్భుతముగ విన్నవింపఁదగిన సాక్ష్యముచుటచే నహల్య నమ్మి యానిరుప మానలావణ్యరాశి విభవకానందుల కమితానంద మొంది "నీకు మాముక్తకు నింక వివాహములు చేయుట యావశ్యకమే నీమనో హరు నేనెఱుఁగుదుము. మిగులశ్రీమఁజెంది యేసుందారకారుని ప్రాణ ములు నీవు నాతోఁజెప్పి రక్షించితివో యాశ్యామసుందరుఁడని నేఁదలం చెద" నని యానందనిమగ్నురాలి "నీతమ్ముని కేమి నిచ్చి వివాహముసేయుట నీకిష్టమేనా? రోహిణీబాయీ నీవు కుమారునివలెఁ బెంచుకొనుచున్న మీనత్తగారికేమి యనురూపయగు నిల్లాలుకద" యని యనుగ వారిరువు రు దమకు సమ్మతమని నొక్కి చెప్పిరి. అంతట నప్పలుకులకు ముసిము సి నగపులు నగి కమల ముఖకమలము వికసింపఁ జెంగున నొక తెరచా టున కరిగి సిగ్గుపఁ దలవంచుకొని చిరకాలముక్రిందట నాటఁబడిన మ నోరథబీజము లంకురించి శరీరమంతంతట మొలకలెత్తినోయన పులకలు వొడిసూప మనోనేత్రముఁ దెఱచి భువనసుందరుఁడగు శ్రీశ్యామ సుందర సుందరముఖారవిందము నానందమున ధ్యానించిచూచుచు నానంద మహాంబుధి నోలలాడఁదొడఁగెను. అంతట వారికందఱకు సెలవిచ్చి ముక్తాబాయి కోరికపరికారము కమలను మందిరమున నుండఁ బంచి రాణి జస్వంతరావును బిలువనంప నతఁ డూరలేడ ని చెప్పిరి. మధ్యాహ్నము వైరాగిదగ్గఱ శ్యామసుందరుని గాఁపుంచి జ స్వంతరావు తురంగము నెక్కి తగుపరివారముతో బుషికుటీరమ్ము ప్రా పించెను. రాణి జామగువఱకు బుషిని వెంటఁబెట్టుకొనిరాకయే తానొ క్కఁడు వచ్చి రాణిదర్శనముఁజేసి భిల్లులవిషయమై యెఱిఁగిన వైరాగి

వచ్చియుండుటఁ దెలిసి విచారణసేయుమని యడుగ నుఱుంగానుదయము నఁ జేయవచ్చునని వారినంపి రాణి నిద్రించెను. భిల్లులబాధ యడఁగి రాజ్యమున సౌఖ్యోదయమైన యట్లు చీఁకటిబాధ యడఁగి సూర్యోదయము కాఁగానే రాణి కాల్యములు దీర్చి బైరాగిని వెంటఁబెట్టుకొనిర మ్మని జస్వంతరావ్రనకు వర్తమానమంపెను. బైరాగిని సగౌరవముగఁ దీసికొనివచ్చి రాణియెదుట నొకపీఠముపైఁ గూర్చుండఁబెట్టి జస్వంతరావిట్లనియెను. ఓయీ నీకీరతనపు ముద్దుటుంగర మెక్కఁడిది స్వామీ' అఁ డెల్లఁబోయి బైరాగి పరిత్యుత్తరమేమియీయవలయునని యోచించుకొనుచు దిక్కులు చూచుచుండ రాణి యాయుంగర మందుకొని చూచి "యిది మాముక్తాబాయిది. నాఁడు భిల్లులు దోఁచుకొన్నపుడు పోయినది. ఈబైరాగియు భిల్లులలోనివాఁడా యేమి" యని యడిగెను. ఆపలుకులు విని జస్వంతరావు "శాయాజీని రప్పించినచో దీని విషయమై తేలును. అట్లుచేయుఁడి" యన శ్రీకుమారమహారాజుగారిని రాణి చెఱుకుండి రావించెను. రాజభటులు శాయాజీని నిలువఁబెట్టిన తరువాత జస్వంతరావు వానినిజూచి బైరాగినిజూపి "ఈతఁడెవ్వరి"ని యడిగెను. శాయాజీకోపనధ్వనితో "నీతఁడు గండాభిల్లు గాఁడా" యనివలికెను. వెంటనే రాణి యాశ్చర్యమొంది యిట్లనియె. "అహల్యాబాయిక హృదయశల్యమును జస్వంతరావునకు జిరకాలపరియత్నఫలమును దేశసౌఖ్యమునకుఁ గాఱుచిచ్చునగు దురాత్ముఁడా యీబైరాగివేషము ధరించినవాఁడు. గండాభిల్లుసేరు విన్నవో నిందూరురాజ్యమున నున్న సుందరులకు గుండియ లవిసెనుగద! ఈతని మూలమున నేనును నా పరిజనులును నొక్కనాఁడైనను కమపాఁ బట్టెడన్నము దినియెఱుగము కన్నార నిద్రయెఱుగము. ఈతఁడు నాభాగ్యనశమునఁ జిక్కినాఁడు భిల్లులనందఱఁ గూల్చుట యొకయెత్తు వీనినిగూల్చుట యొకయెత్తు సుమీ నీఋణము నేను దీర్వఁజాల గంగాధరా" యని పలుకు

చుండ భటులు గండాభిల్లునకు సంకేతమొసంగిరి. అంతట బస్వంతరా
విట్లనియె ' అమ్మా ! నేనే స్వయముగ బైరాగివేషముదాల్చి జ
యదేవరమఠమున వీనిం గలిసికొని యనుమానమడి ముక్తాబాయియొ
క్క యుంగరము వీని సంచిలోఁ జూచి వీఁడే గండాయని పట్టుకొం
టిని ఋషి గూడ బట్టుకొనవలెనని నే నాకుటీరముఁజేరి వానిని బట్టు
కొంటినికాని వెంటనే వాఁడు విషముదిని యక్కడనే మృతిగొందినా
డు గండాభిల్లు ఋషికుటీరములోనుండి తలదాఁచుకొనఁ బరియత్నింప
నాఋషి తనకు మాటవచ్చునని యంగీకారము సమ్మతింపఁడయ్యెనంట.
అ దుచే గండాభిల్లుకోపించి బైరాగివేషముదాల్చిన నాతో ఋషిపై
నేమములు చెప్పెనాఁడు. అందుచే సీతఁడు చిక్కనాతఁడు చచ్చె. ఇక్కడి
కి శత్రుశేషముఁగూడ నిర్మూలమైపదగదా" అనలుళులువిని రాణి భిల్లు
నకు మరణదండన విధించెను. తరువాత శ్యామాప్రిని గని ,,నీవు మొద
ట మాజ్ఞాతియగు శ్యామాజీవేమో యనుకొంటిని. అతఁడు మృతిగొంది
నాఁడట. నీ నిజనామము సీయునికి సిద్ధమ్మము నాకుఁ దెలిసినవి.
నీకును మరణదండన విధించినానుపో", యని యాసతీయఁ దనసుందర
కాయము నేలఁగూల వాఁడు మూర్ఛిల్లి, అయ్యో బిచ్చమెత్తుకొనిబ్రతు
కుండ దొలతరావు నాకొంపఁ దీసినాఁడు. ఎనుబదియేండ్లదిమాయమ్మ
జీవించియున్నది. చచ్చి చచ్చి నేనొక్కఁడను బ్రతికినాను. తుమ్మిపు
తిల్లీ' యనిప్రార్థించియాతఁడేడ్చెను. కాని యీమె వానిమొఱపెడయ్యె.
నెమిలి యీకెలఁదగుల్చుకొని నెమిలినని చెప్పుకొనుమాలకాకివలె శ్యా
మాజీయను పేరుబెట్టుకొని రాణికి సన్నిహితజ్ఞాతినని స్వల్పకాలము మ
హారాజభోగమనుభవించి దొలతరావ్రచేతిలోని కీలుబొమ్మయై దేశమ్మో
భకుఁ గారణుఁడైన మహారాజుగారును మన్నెసుల్తానుగారు గండాభిల్లు
ను నేకకాలముననే యురి దీయఁబడుటకుఁ జెల్లుఁగట్టఁబడిరి. పాపము
దుండిరావున కెంతకష్టమువచ్చినది? దుండిరావును గండాభిల్లునునేక

కాలమునసే యురిదీయఁబడిరి. వామనభట్టును తమ్మియించిరాణివానిని రెండు సంవత్సరములు చెరసాలనుంచెను. వికలాంగుఁడైన కృష్ణపంతునకుఁబనిసేయనక్కఱలేకయే నెలకునేఁబదిరూకలు జీవితమేర్పఱచెను. కమలతమ్ముఁడగు బాజీరావునకు నెలకు ముప్పదిరూకలు జీవితమేర్పఱచి యొకయుద్యోగమొసఁగెను. తరువాత వెనుకటియుద్ధములలో విశ్వాసవంతులగు వారికి బహుమానములు బిరుదులు నెసంగుచు శ్యామసుందరునకు గొత్తాళ్వలుపని యొసంగెను. తరువాత వివాహములుసేయ నిశ్చయించి దత్తును గమలయు సమానశాఖలోఁ జేరిన శూద్రులేయని తెలిసి శుభముహూర్తమున వారిరువురకును ముక్తకును పరిశుద్ధసముద్రమును ధైర్యమును తెప్పచేసేఁదిన జస్వంతరావునకు వివాహముచేసెను. శ్యామసుందరుడత్తామస్మధసామాగ్నిజ్వలఱిళ్ళని నాఁటికినేఁడు కన్నులకఱవుదీఱ వీక్షించునపుడును(శరీరము శరీరిముఁగోఁదాకి నిలుచునపుడును) వానికంటెనామెయు సామెకంటె నతఁడును ననుభవించిన యానందమును మన్మధవ్యాపార పారీణులును నింపుజన్వనమునసుండి(పరిమళసంయోగము) గలవాసును నూహించుకొందురుగాక ! అట్లు వివాహితులై కమలాశ్యామసుందరులు మహానందముతో ఁజిరకాలము సకల సౌఖ్యములు ననుభవించిరి.



సౌందర్యతిలకం

సౌందర్యతిలక.

మొదటి పరిచ్ఛేదము.

"భగవంతుఁడగు నారాయణుఁడు మనుష్యరూపము ధరించి పరిత్యక్తముగ ద్వారకానగరముననుండి జగముల నేలుచుండఁగనే, నావంటి వృద్ధుల కింతపాటును మనుష్యుల కింతచేఁటును గల్గుచున్నదిగదా! ముందు రాఁగల యుగములయొక్క ధర్మములు మనుఁడఁగు నాకే కనులకుఁ గట్టిన క్లేమటఁ గనఁబడుచుండ వేదవ్యాసునంతటి మహాత్మునకుఁ గనఁబడకుండునా? నేఁ డుదయమునుండి నే నెవ్వరియింటికిఁ జనినను నాకు నొక కబళమన్న యియినను దొరకదయ్యె. ఇదియేమి యాఁకలియొకాని కడుపుబ్బరోనున్న పేగులను, మాఁసమునుగూడ హరించుచున్నది. ఈయుసలిపినముసకుఁ దోడ్తె నాయాఁకలి నన్ను బెట్టు తిప్పలు చెప్పకొండమన్న నాలకించువారెవ్వరు నీగిరివ్రజపురమునఁ గానరారు. అయ్యో! కొడుకా! నీవెంతచేసితివి! కొడుకులనందఱి దిగమ్రింగి సంపూర్ణాయుష్కుఁడవయిన యీయుప్రాఁతో నేనింక నెన్ని సంవత్సరములు జీవింతునోకద. దైవమా! కనులు గానక చెవులు వినరాక పీఁజలఁ బీకించుచు, దినమంతయుఁ బంచపంచకుఁ దిరిగి పట్టెడోగిరమున యినఁ దెచ్చుకొనఁజాలక హేయమయిన జీవనముఁ జేయుచున్న నాకు బూర్ణాయుష్కుఁడవుగాసంగి పరిజ్ఞానవంతులను, సకలైశ్వర్యసంపన్నులను, శ్రేయఃకాములను నేదిమో వంకఁ బెట్టి తెప్పచేయునంతలో నంతమొందించెదు నీకార్యమై పరిత్యములకెవరు గాణరు జెప్పుగదా! హరీ! నామొఱ్ఱ నీకింత నిండారు పేరిమేలా? నాకు నేనే భారముగనుండ

నీభూమికి నీనగరమునకు నిందలి ప్రజలకు భారమని తోఁచుట యొక యాశ్చర్యముకాదు. ఎంతలేసి సంకటములు నాకు సంభవించియు, మంచు విరియునట్లు చులకనగ నెగిరిపోవును. భగవంతుఁడా! నానిమిత్తము నీవెన్ని కొత్తకొత్తదుఃఖములు నిలువఁజేసియున్నావో యన్నియు నొక్కసారిగ నాపై దండెత్తి బడి నన్ను నీకడకుఁ గొనిపోవఁగటాక్షింపుము. అహాహా! ఇంతపాడవును నిడివియుఁ గలిగి సకలైశ్వర్యములతో విలసిల్లు నీనగరమేమి! కుబేరునైనఁ దిరస్కరించు నీవిశేషసంపదమేమి! కైలాసపర్వతమువలెఁ గొత్తగా నలఁదిన సున్నముతో నలరారు నీమేడలేమి! నాకుఁ గూతురొకటికుండుటయేమి. నేనెచ్చటికిఁబోయిన సచ్చట లేని పొమ్మనువారును, నీకొలఁది కెన్నిరాయఁబెట్టఁజేసి యుంచినానువారును, నీ యజమానుకు మనువారును జెయి యూరఁగొనలేదనువారును లోనికి రావలదనువారును గట్టిదీసికొని కొట్టనచ్చువారును దిట్టువారునేకాని యీమనుషులిదియ్యమునకుఁ బిడికెఁడు బియ్యమో పట్టుఁడన్నమో గుక్కెఁడుమీరో యీవరించి యెసఁగిసవారు లేరయిరి. నేయియుఁ బెసఁగుఁ గిమ్మని కుంచలు బిండివెంటలుఁ బొట్టలు విచ్చునట్లునుక్కి పొగిస్తుమాకి సాగటాలో, కొల్లజూదమో యాఁబదు నెకరని మిషిమంట్లాకు పందెమునకుఁ బయిపంద మిమిచు సన్నుజూచి జాలివపటుకు మాఱు వికివికినవ్వి, వీఁపుముచ్చు నీని కాఁకలి యెక్కడిది. వెడల నడుపుండని నీవకుల కానతిచ్చుపడుచువాండ్రి నాలుకలి నాలుకలో యిసుపతునకలో నే నెఱుంగను. మద్యపానమునకును గాంతాపిసన్నతికును బ్రణయదూత్యమునకును నీ ప్రభువు లోకనాఁడు వ్యయముఁజేయు ధనము నాకు రెండేండ్లు బ్రితుకఁడూలు నర్థముగదా. అహాహా! అప్పడప్పుడే వార్చిన వెచ్చవెచ్చని గంజిలో రవంత యుప్పుఁ గూడ వైచి పుల్లని యూరుగాయి నంజుకొనుచు నాకలిదీఱు నారిగిం

నేటికి మూఁడుదినములయినది. అయ్యో! ఆఁకలి, ఆఁకలి, దాహము.

ప్రభోరి పాపాత్ములారా! ప్రభోరి పాపులారా! నాకపుడు కాలు చున్నది. ఏపత్రములకుఁ జనినను బోతరించియున్న బ్రాహ్మణుల నా దరించువారెకాని నాదెసఁ జూచువారు లేరేమి? మీరందఱుఁ గటిక వాండ్రివలెఁ గనఁబడుచున్నారు. ఇండ్లదగ్గఱఁ గావలియుండు సేవకులు యజమానుల సెలవగుటతోడనే కనికరము దొలఁగి ఱాతిమెట్లమీఁద నుండి దొర్లునట్లు నన్ను మెడఁబట్టి గెంటుటకు సాహసించిరి. ఆసమ యమునఁ దగిలినదెబ్బలు నన్నింకను బాధించుచున్నవి. అయ్యో! అన్నమన్నము. నాతండ్రిలారా! ఇంక నిలువఁజాల" నని యజు మును నొకముసలివాఁడు వాడలంబడి తిరుగుచు గిరివ్రజపురిజనుల యా చించుచుండెను. అతఁడు శతవృద్ధుఁడట జీర్ణమయిన కాయము గల వాఁడు. శరీర మెంత జీర్ణమైయుండెనో యతఁడు దాల్చిన వలువ యు నంతియ జీర్ణమై పలుచిరుఁగులు గలదై కడు మాసి దగ్గఱనుండు వారుల కతనిపైఁగల సహజమగు నసూయను ద్విగుణము సేయుచుండె ను. వివర్ణమై మోమంతయుఁ బెక్కు ముడుతలతో నిండియుండెను. అనయనపటుత్వము తప్పియో, యెల్లప్ప డన్నమన్నమని యజుచు నుండుటనో వానినోరు నిరంతరముఁ దెఱచుకొని యుండుటయు రెండు పెలపులనుండియు లాలాజలము లూఁపిననాఁగఁ గ్రిందించుటయు కనుబొ మ్మలమీఁది వెండ్రికలు సయితము నరయుటయుఁ దమ పాటవము నఁ దెలిసెందుకుఁ గన్నులు విలసించుచున్నవో యనునట్లు వానినుండి దు ర్జలము దొరఁగుటయు, మొగమునకు విపరీతమైన భయంకరరూపము గల్గుటయు, నాయా కారున కాయా లక్షణము లనురూపములగునట్లు మునలికారునకుఁ దగునట్లు వచ్చి యాతని నాశ్రయించెను. పూరిం పఁబడిన గాలి యంతయుఁ బోయినపెనుక మెత్తనై యుఁగియుండు చర్మభస్త్రివలె వానిదేహము శల్యావశిష్టమై వేలామచు రక్త మాం సక్షయమును వెల్లడిసేయుచుండెను. బహుసంవత్సరముల భారము

వహించుటచేఁ గుర్రంగెనోయనునట్లు వానినడుము నేలఁ దాకునట్లు నం గియుండెను. కనులకుఁ జూపులేదు. చెవులకుఁ జక్కని వినికిలేదు. దం తములు మొదలంట నూడుటచే నాతని బోసినోటనుండి వెడలుమాట యొకపట్టున విస్పష్టము గఁ దెలియుచుండుటలేదు. దేహబలముతో నర్థ బలమును, నర్థబలముతో బంధుబలమును దానితో మనోబలమును జీయము నొందుటయు, విసుగు చిరాకు మొదలగు ముసలి చిన్నెలు వొడసూపుటయు, గిరిన్రాజ నివాసులు కాంచి యతని నాదరింపఁగైరి. పైనుదహరింపఁబడిన రెఁటిఁగుస నాదిసమున నీ ముసలివాఁడు వీథులం బడి యజుచుచుండ నత్యంతవినోదముగ నుండికాఁబోలును గొందఱు బాలు రా నిఱుపేదవెంబడిం బడి చేటినుండి యూతకోల దిగలాగు చుఁ దిరిపమెత్తుఁగొను పాత్రి నూడఁబెఱుకుచు తాల రువ్వును నింక బహువిధముల విసిగింపఁజొచ్చిరి. మితిమీఱి రవ్వలుచున్న ఋుదానలం బునకుఁ గుర్రధానలంబు తోడయినతఱి వానియవస్థ యెట్లుండునో నిర్ణం పనేరితరము? జరాభారమును సీదసత్వమును, బాధించు బాలకులను శిక్షలేనివారిగా నెనర్చినను దననోటిలో నేమో గొణుఁగుకొనుటయు నోపిక యున్నప్పుడు స్పష్టముగాఁ దిట్టుటయు మాత్రమతఁడు మానఁడ య్యెను. కందిరీఁగలపోటున కోర్వలేక యటు నిటు విదుర్చుకొను ముస లియాలబోతు బలె నతఁడు కొందఱు నన్వలఁ గసరికొట్టుచుండ నొకఁడు మెల్లమెల్లనచ్చి వాని చెవిలో ధామ్మని పెద్దపెట్టున గొంతుఁజేసెను. వృ ద్ధుఁ డదియేమోయని యడలి బెదరిబెదరి చుఁచుచునుండఁ జేతనున్న దండము లాగుకొని యొక పలుగాకి వాని నిరాధారుని జేయ వాఁడును వడవడ వడఁకుచు నేలంబడి బిక్కిరపుటన్నమున్న పాత్రిముఁ బగులఁగొట్టు కొనెను. అంతలో నొకరక్షముచప్పు డప్పుడు చెవిఁబడుటయు వారు పై రిగిన హారములోని ముత్యములవలె యథాయథలై నలుదెసలకుఁ బరు గెత్తిరి. వెంటనే సేవకు లిరువురు ముందు పరుగులిడుచువచ్చి బాట

నముచు జనుల నొత్తిగించుచు, "లెండు. తప్పుకొనుండు. ప్రధానమం
త్రియగు పుష్పకేతుని కొమరుఁడు వజ్రదంతుఁ డరదము నెక్కి పి్రయు
రాలిశోఁ గూడ మధుసాగరమను నుద్యానవనమున కరుగుచున్నాఁడు.
దారి యొసఁగుఁడీ" యని యఱచుచు జానిసయూఁతకోలకుఁ దడవువాని
ఛిన్నమగు భిక్షోపాత్రిమునకు వగదువానిఁ గుఱ్ఱలనునిందించువానిఁ
దనయనస్థకు రోదసము సేయువాని, ముసలివానిఁ దొలఁగుమని చెప్పిరి.
కాని వానిగొడవలో వాఁడుండి వీరిమాటఁ జెవి నిడఁడయ్యె. సేవకు
లాబలహీనుని బలిమిచే నీనలకు లాగఁ బ్రియుఁన్నింపుచుండ నింతలో
నరదము సమీపించెను. ఏమియుఁ జేయునది లేక భటులు తొలఁగిరి.
అధికారగర్వముచేఁ బ్రోత్సహించి రథముతోలు సూతుఁడు కనులఁ గానక
యో దమూరసము లేకనెగా, నిలుపక రథముఁ దోలెను. నిమిష నిమి
షము దొర్లుచు నిరుప్రక్కల దిరుగు నిలువనిచక్రములతోడను నానావ
ర్ణములఁ గనులు మిఱుమిట్లు గొలుపు కాంతులతోడను జంగుచంగున
నిరాఘాటముగఁ బఱగువారు ధవళాశ్వంబులతోడను, వెలయు నార
ద్రంబు ముసలియనఁదియెడిమకాలిపై నుండి పోయె. సూతుఁ డెట్టి
యపిశీతుఁడో కాని మునుముం దావృద్ధునిఁ దాఁ గనుంగొనకున్నను,
వానికాలిపై నరదము పోవుటఁ దెలిసినంతటనైనఁ దాను జాలివడఁడు.
రథము నిలుపఁడు. యజమానున కావార్తఁ బిన్నపింపఁడు. యజమా
నుఁడు స్వయముగా నేల వారింపఁడందుగో యీతఁడును మద్యపానమ
త్తుండై పి్రయురాలిపై నానుకొని పరిపంచ మెఱుఁగక సొరిలుచుండెను.
ఇట్లు నారథి కనుమాయునంతలో నెంతయు దవ్వునకు రథము తో్లు
కొనిపోవుటయు నీయనాథుఁడు కెవ్వున నఱచి నేల మూర్ఛిల్లెను. అతని
యొడలనున్న నాలుగు నెత్తురుచుక్కలు నాఁ డచ్చట నేలఁబడి రాజ
మార్గంబున నరుగు పౌరజనుఁ గనికరంబు గలిగించె. ఈవినోదంబు
సందర్శింప జనంబులు తండోపతండంబులుగ వచ్చి యాతనిచుట్టు

జేరి యీపాపి యింతకాల మేల జీవింపవలయుననియు, దైవము నిందార్హుఁడనియు సూతుఁడు శిక్షార్హుఁడనియు, నజ్ఞిదంతుఁడు కడుఁ బొగరుబోతనియు, నేలిక కిది యెఱిఁగించినఁ దప్పక యతఁడు రథికసారథుల దండించుననియుఁ బలుకుచుఁ గాలముబుచ్చునారాకాని కాఁగోచితమగు చికిత్సఁ జేయనెవ్వరు సాహసింపరైరి.

రెండవ పరిచ్ఛేదము.

"రోహణకా! ఎంతసేపు నీయంగడిమీఁదఁ గూర్చుండుదు? పొద్దు వాలినది. నేవచ్చి చాలతడవయినది. నాపియసఖుఁ డేమనియలుకఁ బూనునో? నాకన్న నేపునెరుక లాలస్యముగ వచ్చిన మువ్వుర నఁపితివి. బేరగాండ్రి నందఱ వెంటవెంటనే పంపి నాపట్లున నిట్లాలస్యముఁ జేసినచేమి? ఇప్పుడేకాదు. నీ మేలుచేతనోకాని నేనెప్పుడు నీయంగడికిఁ బోనుసుకు నచ్చినను జాలసేపు నన్నిందు నిలుపకయనుపవుగదా" అని చిఱునగవు మొగము నలంకరింపఁ దలవంచి పలుకు నాగనల్లిఁ గనుఁగొని, "బాలా నీకిడ నాకుఁగల చనువ్రుచే నిన్ను గొంతతడవాపి కొత్తిగాఁ జెచ్చిన బేరగాఁ డాశలియంగిళ్ళికుఁ బోనకుండ ముందు వారి నంపితిని. నిరంతరనుము మీ యంతిపురమునకే యున్న మాయంగిడి పానసంబగుట యెన్నఁడు? ఇంచుకసేపు మాయంగడిపైనుండి నీమ హాలుగంటిమాఁపులు మాపై, మాపూపులపై, మాయంగడిపైఁ బ్రసరింపఁజేయరాదా?" అని పూలవర్తకుఁడగు రోహణకుఁ డాపమచును హెచ్చరించుటయు నామె కినుకతో, "నీపలుకుల కేమి? దండలనిమ్ము. ఈయనేని వేళ్ళొక వర్తకునియొద్దఁ గొనఁబోయెదనుజుమా!" అని బెదరించిటకు రెండమగు లిడియె. రోహణకుఁ డామెచిత్త మెఱిఁగియు రా రమ్మని పిలిచి యిట్లనియె. "ఇవె జాజి

పూవుల దండలు. ఇట్టి పీ మగధలో నెందును దలకీందుగఁ దపముఁ జేసినను నీవు తేఁజాలవు. ఇవి కమ్మసంపఁగిపూలచెండ్లు. రసికురాలవగు నీకు నేను వీని యుపయోగమును జెప్పనక్కఱలేదు. పరిణయకల హాములుగల కొన్ని దంపతులొకరినొకరు మోదముకొను నాయుధము లుగా నుండుటల్లు వీఁడు జేయుండితిని. ఇట్టివి వేయివరా లిచ్చిన నీవు సంపాదింపనేవు. ఇవె మల్లెపూవులయంగీలు. ఇవి తెప్పక మీఁచెలివద్ద నుండఁదగినవి. నాజెముఁజూచి నెల యయ్యెను. మీరిమిత్తమే వీనిఁ జేయుంచితిని." అని సోత్కర్షముగఁ బల్కుచున్న యన్వేషిజుని గాంచి నాగవల్లి, "సిపాయ్మ్మ నీవుసాగకుండుటు సహజము. తరవస్తువులు నక్కఁగ జీవను నెంగిలి యెత్తకు నే నెన్నఁడు నెఱుఁగ. దానికేమి. ఒక బండియు, మొకచెంబును, నొకయంగీయు, నిమ్మ. వాని నింటికిఁ గొని పోయి యీ యమ్మకుఁ జూపి కావలయువాని వలయు వెల యిచ్చి తీసెద. అక్కఱలేనివాని మరలఁ గీసికొనసెలయఁజుమీ; అయినను వెల ముందుగా నిచ్చెద. ఇదిగో మూఁడురూడలు తీసికొమ్ము" అని వానిపై నాజెములనైచి యాసగులు చేతఁబట్టుకొని నిజగృహమునై పోవుచుండెను. అంతలో రోహాణకుని కెట్టియో మాట జ్ఞప్తికి రాన తఁడు, "నాగవల్లీ! నాగవల్లీ!" యని పిలువ నాబాలికయు విసుగుకొ నుచు వెనుకకువచ్చి, "మాటిమాటికి నిన్ను లాటంకములు కల్పించు చుండుట్ర. నాతో నిపుణోరాజకార్యము మించిపోవుచున్నది" అని యించుక యలిగి నిలుచుండ రోహాణకుఁడు మందహాసముతో, "సుంద రీ! పూలచెండ్లొక టీఁదలఁచి మఱొకటిచ్చితిని. ఇదె గుబుగుమఁతావు ల నెల్లడెసలకుఁ బుట్టఁజేయుచున్న యీ సంపఁగిచెండు చూము. దీని గర్భమున నొక దివ్యకుసుమం బమర్చఁబడియున్నది. దాని నొక సిద్ధుఁ డొసఁగును నందలి తావుల నాఘ్రాణించు స్త్రీ పురుషులకు మనోరథ ములు కరతలామలకములని యానతిచ్చెను. అంచుఁ బరిత్యేకముగ

మీ నిమిత్తమయి దీనిఁ గట్టించితిని." అని కాంచనకందుకమువలె కాంతుల వెదజల్లు నొక పూలచెండొసంగిన దానిఁ గైకొని మునుపటిదాని నా రోహణకునకుఁ గ్రిమ్మఱి నెసఁగి వెడలుచుండ బేరమునకు వచ్చి నిలునఁబడిన యొకవృద్ధాంగనయు నామెకన్న నించుక చిన్నయగు నొక పురుషుఁడును బ్రీసంగనశేముష నుజ్జయినిమాట యెత్తినఁ దనకానుపుప రుచించుటచే నాగివల్లి యించుక తాళి తానేమియు నెఱుఁగని దాని తెఱఁగున వారి పరస్పర సంభాషణముల నాలకింపఁ దొడఁగెను.

పురు—అవును. ఈరమణి నే నిచటఁ లేను. ఉజ్జయినికిఁ జని నాఁడను.

స్త్రీ—నృపుఁడయిన విక్రమసింహా మహారాజు కుశలముగనున్నాఁడా?

పురు—ఆఁ, పరలోకమున.

స్త్రీ—పాపము, అతఁడు లోకాంతరమునకరిగెనా! కుమారుని కుఁబట్టాభిషేకమహోత్సవమయినదాఁకా అందుల కాటంక మేమియుండును?

పు—అంతయు నాటంకమే! పితృవియోగముచే ఖిన్నుఁడయిన యాతని శోకమును వాని తల్లి పాండురాజమిరణానంతరమున మాద్రి యెట్లు చేసెనట్లు తనపతివ్రత్యమునఁ జూపి ద్విగుణముఁ గావించెను—తల్లిదండ్రులు లోకాలమునకే మృతినొందుటచేదుస్సహమైన దుఃఖవాధిఁ దాటలేక చిన్నరాజు రాజ్యసన్యాసముఁ గైకొని హిమాచలమున కరిగి తపమాచరింప నిశ్చయించుకొనెనని ప్రజలు చెప్పుకొనుచున్నారు.

స్త్రీ—అట్లయిన నింక నేల సన్యసింపలేదు?

పురు—ఈరమణి సింధురాజు తనదేశముపై దండు వెడలునని యుఁ గారవులు వానికి సహాయము వత్తురనియు విని తాఁ సమయ

మున సన్యసించివఁ గౌరవులకు వెఱచి యట్లు చేసెనని లోకు లపహసింప మోపుమని జంకి యీ దండయాత్రయేమోచూచినవెనుక తన సంకల్పము నెఱవేర్చఁ దలఁచుకొన్నవాఁడు.

స్త్రీ—ఇది మనయూరిలోఁ గొండఱు పరిజనులకు సంతాప హేతువే.

అని పూలచండలఁ దీసికొని యిరుపురు ముచ్చటించుకొనుచుఁ బోయిరి. నాగవల్లి వారిసంభాషణలో నెక్కొక్కఁ శబ్దము వినఁబడు చున్నకొలఁది నామె మొగముతేటలో నొక్కొక్కవన్నె తఱుగఁ జొచ్చెను.

ఆపలుకు లామెపాలికి మంత్రాక్షరములుకా నాయొయ్యారి మాంత్రికుని చేతినాడు పాముఁవలె కదలఁజాలక నిల్చి వారి పరిసంగము ముగియుననంతరమున వారిచేఁ జూడఁబడకుండ వెనువెంటఁ జనియీ యిరుపురయింట్లుఁజూచి గుఱుతెఱిఁగి మన్మథునిచేతి యమ్ములనలె నలరుచున్న యుఁబదండలతో సందిగ్ధమగు మనసుతో, విచారాతిశయముచే మందమైన నడకతో గృహమునైపు రాఁదొడఁగె. అట్లు కొంతతడవు తత్పరిసంగాయత్తమగు చిత్తముతో నడచి, యొకచోట రాజమార్గమున వలయాకారముగఁ బలుపురు పౌరులు మూఁగియుండి నాగుంపునడుమునున్న వింతఁ దానును నేతోత్సవముగ విలోకింపఁ దలఁచి దండలు నలుగకుండఁ జేయి పైకెత్తి యామనుజులనడుమకువచ్చి నిల్చెను. ఇట్లు నిల్చి కట్టెదుట బహుమేనితో నొక పీనుగుచాడ్పునఁ బడియున్న యీ వృద్ధునికాలినుండి తొలఁగు రక్తముఁజూచి, మేను గగుర్పొడుచు నటుచూడఁజాలక యించుక యీవలిపక్కకు మోము దిప్పి లోనుండి తనంతఁ బట్టరాని వేగముతో బయలువెడలు జాలికి వగపునకు లోనై యీమె యిట్లు విచారించెను. "కటకటా పట్టెడన్నము మడుగుకొని పొట్ట బోసిపోను నీముది చిచ్చగానికి దైవ మిం

యాపత్తుఁగూడఁ గల్పింపఁజనునా? ఇట్టి నికృష్ట కాపత్కాలమున నుపచరించిన నాపుట్టువు సార్థకమవునుగదా! కావున నాయోపినకొలఁది వీనికి సాయమాయఁ బూనుకొనియెదను" అని కుడిచేతి దండల నెడమచేతఁ బుచ్చుకొని యెల్లరు తెప్పవాల్పక చూచుచుండ నాజీవచ్ఛవమును సమీపించి నాసికాపుటములకడ వ్రేళ్ళులుంచి కొనయూపిరితో నాతఁ డుంకొలుతఁగి పరుగుపరుగునఁ బొరుగింటికిఁ జని గుర్రెక్కుడు గంజియుఁ గొంచెము శీతలోదకమును దెచ్చి సీటమొగముఁ దుడిచి బలిమిచే నోరు తెఱచునట్లు చేసి యందు గంజిఁ బోసి కడుపుపైఁ జేతితో నిమురసాగెను. వాఁ డందుఁగొంత చప్పరించి తాఁగివి మిగిలినదాని నుమిసి యించుకసేపదేరి యంధుఁడగుటఁ దనకుపచారిమొనర్చు బాలికను దన్ను ముట్టు సిలుగులఁబెట్టిన పలుగాకి పడుచులలో నొకరితగ భావించి, చేరుకొన్న సత్తువతో నల్లనల్లనఁ గట్టయెత్తి యోపికకొలఁది నాగవల్లిని దానితో మోఁదెను అప్పటికిఁ గొన్నిదినములకిందట నామె కౌముదీమహోత్సవమునకు మనసుపడి తొడిగించుకొనిన వింతగాజు లాదండపరిహారమునకుఁ బాడిగాఁ జిటికెలెను. తోడనే వేడుకఁజూడవచ్చిన జనులు ముక్కున వ్రేళ్ళునైచుకొని యక్కజపడి యుపకారమునకుఁ బోవ నపకార మెదురువచ్చెను మాట యసత్యముకాదు. ఇతఁడెన్ని కానిపనులు చేయుటచే నిట్టి దుర్దశ సంప్రాప్తమయ్యెనో. బాలా! యీ దోసకారికి నీవు పోసిన గంజి విషమై తలకెక్కినది. చచ్చినఁ జచ్చు. నీవీవలికి రమ్ము. వీనితోనేల" అని మందలించిరి. పాణితుల్యముగఁ జూచుకొనుచున్న తనదినుసుగాఁబలు పగిలెననియైనఁ గోపింపక చివురుటాకువంటిమేను గట్టితాకునఁ గందెననియైన వగవక వారిమాటలు సరకుసేయక వారితో, "మీపలుకులు చాలింపుఁడు. వీనికాలినుండి నేలఁగాఱు రక్తబిందువులతోడ నాకన్నులనుండి వేడికన్నీటిచుక్కలు గాఱుచున్నయవి. ఇఁకనేపటినుండి యీతీరుననిలఁబడఁ గా

నిపుడుచుండఁ జూచుచు నూరకుండుటకు మీమనసు లెట్లొప్పెను? మీఁదుమిక్కిలి సాయముచేయు నన్ను వెనుకకు దిగలాగెదరేల? మీ రెఱుఁగుదురేని వైద్యుని యిల్లు నాకుఁ జూపుఁడు. లేకున్న నరుగుఁడు" అని తన నెమ్మొగమునఁ గెంపుగదుర వారిఁగసర నందొకఁ డామెకు మెచ్చి, "అమ్మా! ఈమూఁడుకాళ్ళమునలి భూషించిననేమి దూషించిననేమి నీయుద్యమము సంస్తవనీయము. రాజుగారి యుద్యాననమగు పుష్పకరండము సమీపమున ధూపకుఁడను మంగలి వ్రణ వైద్యమునఁ బేరుమోసినవాఁ డొకఁడు గలఁడు. అతనికడకుఁ దీసికొనిపోమ్ము" అని పలికి తనదారిం జనియెను. నాగవల్లియు ముసలివాని పాలి తల్లియై యొకబండిఁ దెప్పించి, యిరువురు మనుజుల సాయమున నందెక్కించి, దాని ధూపకునిగృహమునకుఁ దోలించుకొనిపోయి, గాయ మాతైద్యునకుఁ జూప నతఁడు రెండుమూడ లిచ్చినఁగాని మందిడ ననియె. అనుచు నావఱకుఁ దనహస్తము నలంకరించుచున్న విరిసరములఁ దోవంబోవు నొక వన్నెకానికి మూఁడుమూడలకు విక్రయించి, వైద్యునకును, బండివానికిని నలయుపైక మొసంగి, ధూపకుని యింట నాగవల్లిని బుండు మానుపకుఁ నుంపఁదలఁచి, యాతని భోజనమునకు మఱికొనాలుగు మూడల నీయనొప్పుకొని యామొత్తము తనకడలేమి తనమనుమటుంగర మాతనివద్ద గుదువపెట్టెను. ధూపకుఁడు వ్రణపట్టిక వైచి మెనుఁగఁ దన్నక్కడకుఁ గొనితెచ్చినందులకు నోటికివచ్చినట్లు లెల్లఁ దిట్టుచున్న మతిమాలిన యాముసలి నందువిడిచి జాగరూకతతో చికిత్స జేయవలయునని ధూపకునితోఁ బలుమాఱు నొక్కిచెప్పి కన్నబిడ్డ నెఱఁబాయు తల్లివలెఁ దద్గృహ మామె నిగ్గమించి స్వస్థానముఁ జేరెను.

మూఁడవ ప్రకరణము.

జయసేనుఁడు విజయసేనునకుఁ గమఁ గూర్చెడు తనయుఁడు. విజయసేనుఁడు మగధరాజు సేనలలోఁ గొన్నిఁటి కధకారియై, రాజున కత్యంతము హితుఁడై ప్రసిద్ధి వడసిన కుతీయవంశ భూషణుఁడు. జయసేనుఁడు తల్లిదండ్రులకుఁ జిరకాలమున కుదయించిన నోములపంట యగుట నెంతయు గారాముఁగ బెరిగి చిన్ననాట హస్తిపురమున ద్రోణాచార్యునియొద్ద విలువిద్దె నేరిచి, వేదములు వేదాంగములు కాశికానగరమున భర్మశేశ్వరుండను నొక సన్యాసియొద్ద సభ్యసించి తండ్రి యనుమతిఁ బెండ్లియాడఁదలఁచి చక్కఁదనంబున రతీదేవియు గుణముల దీవియు నగు తారామతిని భాణిగ్రహణము చేసికొనెను. ఆదంపతుల మోహాలత పూచిన పూవుచందమున వారికి, నిరుపమానమయిన తెగువయు సోతుగమునుం గల రాజసేనుఁడనుకొమ కర్ణారుముద్దుగా నుదయించి, వృద్ధులగు నవ్వకుం దాతకుఁ బొద్దులుపుచ్చు ముద్దులబొమ్మ లైయె వర్ధిల్లుచుండెను. తండ్రి కొలుచుచున్న రాజు లక్ష్మీకటాక్ష సంపన్నుఁడయ్యు, గుణసంపన్నుఁడుకామి యెఱిఁగి జయసేనుఁ డాతని సేవింపఁదగదని యూరకుండెను. అయినను లావును వెరపును గల యీరాచపట్టి మగఁటిమి రాజెఱిఁగి యప్పటికిఁ గొన్నిదినములకిందట శ్రీకృష్ణునితో జరిగిన మహాయుద్ధమునఁ దనకుఁ దోడురమ్మని జయసేనుని బిలిచెను. మనసులోఁ దన కిట్టికార్మి మిట్టము గాకున్నను, దనతఁడి కాగ్రహముపుట్టునను భయముతో నా కయ్యమునకుం బోయి యూదవులెల్లఁ జెల్లాచెదరై పఱచునట్లు చేసి తన స్వామియగు జరాసంధునకు విజయముఁ గల్పించి వాసుదేవునిఁ బరాజయము నొందించెను. సకలసద్గుణరాశియని జయసేను నందఱుఁ బొగడుచుండినను, రాజున్ను

రాజుంబట్టి తండ్రియు, దండ్రింబట్టి తదనుచరులును, గొన్ని సమయ ములయందు, "మనజయసేనుఁడు సర్వవిధములు యోగ్యుఁడేకాని వానికి వాసుదేవుఁపై భక్తిమెండు. అతని హృదయమునుండి యావెట్టిత నమును బాఱదోలవలయుఁసుఁడీ" యని తలంచుచుందురు.

ఒకనాఁడు జయసేనుని కుమారుఁడు రాజసేనుఁడు, సంజవేళఁ గార్యాంతరముమీఁదఁ దన మిత్రునిఁ గనఁబోవుచున్న తండ్రితోఁ బో నఁ బయనమై, యాతఁడు రా వలదని కసరఁ జున్న మొగము చేసికొని బోరుపెట్టి వెక్కి-వెక్కి- యేడువసాగెను. తండ్రిపోయినదిక్కు మొగముఁ గ్రిప్పి బాలకుఁడు తన్నెంద ఱూఱడించినను నూఱడక చేతికిచ్చినబొ మ్మల దూరమ్మునఁ బాఱవైచి, యోదార్పనిచ్చిన తల్లిచంకను నిలున క, యెన్నరియొద్దకును బోనక మువ్వలుండెలరాపిడి నేలగయ్యెరయునట్లు కాలు నేలరాయుచుఁ గన్నుల నీరు నించుచు గుక్కి-వెట్టి యేడ్చు చుండెను. ఇంతలో నెటనుండియో వచ్చిన దాసి బాలుని డాసి, చను పునలనఁ దనవంకకుఁ జేతులుచాఁచు రాజసేను నెత్తుకొని, కన్నీరుదుడిచి, చెమటలార్చి, తల్లిదండ్రులపై యప్పసిపాపఁడు తెనతోఁ జెప్పు నేర ములు నాలకించి, తలనాకిటికిఁబోయి, సంజకెంజాయఁజూపి, మెల్లమెల్లఁ వ్యాపించువెన్నెలలఁజూపి, రాజవీధిసరుగు పోకలఁజూపి, తండ్రిమా ట ములపించి, వానినూరడించి, తనవద్దనున్న చిరుకిప్పలచెండును దం డయు నాకుకొమ్మని వానిముందు నైచి, కిందఁ గూరుచుండఁబెట్టె ను. అవి కంటఁబడినతోడనే విలక్షణమైన యొకవిధానందము బాలున హృదయింప వడివడి నారెంటిని జెక్కెయొకిచేతను బట్టుకొని తాళము వాయించుచుఁ, దనముందున్న దాసిపైఁ విసరి నవ్వుచు, గొంతసేపు నో టఁ బెట్టుకొని పంటఁ గొఱికి, యొక్కొక్క-పూవు నేలరాల్చుచు, రా లినవానివంక రెప్పవాల్పక చూచుచుఁ గిలకిలనవ్వుచు, నూడిన కుసు ములఁ బట్టి పరీక్షించుచు నత్యానందకరములగు శైశవక్రీడావినోద

ములఁ దేలి తేలి యొకనిముసముఁ గో నాదంకను జెంకును నూడఁబెట్టికి పూలకుప్పచేసెను. మఱికొంతసేపున కా రాజసేనుఁడు పూలకుప్పను విజృంభిమ్మి దానినడుమఁ గానఁబడు ముడిఁచిన కైల్లని మొగలిరేకు నొక దానిని కైటికిఁ దీసి యిదె బూచిబూచియనుచు బెదరించుచు దాసిపై నైచెను. దాసియు బాలుని చాపలమును రెట్టించు తలఁపున జడిసి నదియుఁ బోలె వెనుక వెనుకకు జరిగి భయము నటింపుచుండఁ గుబ్బఁ డును మరల మరల దానిపై రేకు వేయుఁదొడఁగెను.

రేకు కనులఁ బడినప్పుడెల్ల దాసియందలి మహిమమేమోకాని దాసికి దానిఁగైకొనవలయునను నాసక్తి యుదయింప నది మెల్లమెల్లగఁ బిల్లని బెల్లించి దానిని సంగ్రహించుకొని దీపికవద్దకుఁ జని యందులిం తములగు ముత్యములవంటి యక్షరములఁ జదువుకొనుచుండెను. అం తఃపురమునుండి తారామతి బాలకుని నూరడించినందులకు దాసిని మె చ్చుకొనుచువచ్చి, దాని సీపున్నఁ బంచుకొనియున్న చిన్నికొడుకు నెత్తు కొని ముద్దాడి దానిచేతి కేతకీదళమును బుచ్చుకొని చదివి యందలి యర్థముగోచరింపమి, "నీకిట్టి యుత్తరమెక్కడిది. నీకెవ్వరువ్రాసినా రే రాజలేఖా!" అని యనుగుచు నింతిక యలుకఁబూని చీటిముల గడముట్ట లోలోపలఁ జదువుచుండెను. అంతలో మిత్రదర్శనముఁ జేసి సఫలమనోరథుఁడై మంత్రిహాస మొనర్చు జయసేనుఁడు గుమ్మ ముదాఁటి లోపలఁ బ్రవేశించెను. దాసియుఁ దారామతియు దివ్వెనం కఁ దిరిగి రేకుఁ జదువుకొనుచుఁ బరాకునునుండి యాతనిం జూడరయిరి. అట్లు సందడిలోనున్న కులకాంతను దాసిని జమత్కారార్థము జడిపింప వలయునని రాచకొమరుఁడు, చిరునగవు నగుచు వెనుకనెవచ్చి రెండు చేతులతో భార్య కనులుమూసి చెప్పనలదని దాసికిఁ గనుసన్నసేయ నింతలోఁ జంకనున్న రాజసేనుఁడు చప్పటలు చఱచి యప్పప్పయని యఱచెను.

ఆమాటలు వినఁబడుటయు దాసి వెలవెలఁబోయెను. తారా మతి తెలతెలఁబోయెను. దాసి నెమ్మేను జెమర్పసాగెను. తారామతి తనులత గడగడ నడఁకఁదొడఁగెను. బాలుఁడు తనంతఁ దల్లిచంకనుండి దిగఁజారెను. తారామతి చేతనున్న కేతనీదగ్గ మప్పడుపుయత్నము గ నేలరాలెను. యజమానురాలు దాసినంకయు, దాసి యజమానురాలి వంకయుఁ జూడ నారంభించిరి. ఈవిలపితీనతలఁగని జయసేనుఁడు కారణ మారయఁజాలక, నివ్వెఱపడి యిరుపురి మొగంబుల నవలోకిం చుచుండెను. కార్యము తప్పినచ్చిరదని సమయోచితిమగు యోచన ముసేసి దాసి దీపపు గిన్నెడనిలిచి మొగలియాకును గాలితో నల్లన ల్లనఁ దనవైపు లాగుకొనుచుండ బాలుఁడదిచూచి "ఆ! అదినాది యదినాది" అని యుఱికి యూకేకుఁ గైకొనెను. తండ్రియుఁ గుమార కుని చేతినుండి చల్లగా దాని గ్రహించి చూచునప్పటి కందు ముత్తి యముల కోవవలె వాగ్రీత కనఁబడియె. అవాగ్రీతఁ దనలోఁ దానె చ నుపుకొనుచుండఁ దారామతి యక్కడ నిలువక బాలునైనఁ బిలువక శయనాగారమునకుఁ జనియెను. దాసి నిలిచినది నిలిచినట్లయుండి కా గల దైనకృత్యమున కెదురుచూచుచుండెను. అందు లిఖింపఁబడినమాట లలో నెక్కొక్కదానిం జదువునపు డాసూత్రశిఖామణి యలుకయొక్కొ క్కమెట్టుక్కి యుత్తరముచదువుట పూర్తియగువఱ కాకాశమంటెను.

అనంతరము జయసేనుఁడు లేచి, రాజలేఖ నుద్దేశించి, "ఏమే దీని వృత్తాంతమేమి? దీని లిఖించినవా రెవరు? పూలదండయను నమ్మ కముతో నింతకాలమును నాలోగిటదాగిచుపామును బాలువోసి పెం చుకొంటినిగదా! అని యించుకయోచించి తన్నుద్దేశించుకొని, "జయ సేనుఁడా! నీవు నిర్హేతుకముగా వంచింపఁబడితివో భ్రాంతిమంతుఁడ వై యపోహపఁచుంటివో యింకను నిర్ణయింపఁదగియున్నది సుమీ! కమ్మనీనములును, నీయనురాగములును శోధింప నిదేయుదను."

అని పలికి, తనకాళ్ళు చుట్టుకొని విడువకున్న కొమరుని విడ
ల్చి లోనికిం జనుమని యానతిచ్చి యొక పీఠమునఁ గూరుచుండి, తల
మీఁదికెత్తి చూచుచు నెడమమీసమ్ముపై నెడమచేయినై చి ద్రవ్వు
చు సంతరాయములేని యోచనము సలుపఁదొడఁగెను. దాసి కొం
డొకనేపటి కటుఁజూసి, రాజసేనునిఁ బంక సిడుకొని మండిపడుచు కరిగి
సంతాపగ్రస్తయగు తారామతీకి మగని పొగరుమాటలు సతఁ డున్నయు
నికియు విన్నవించుచుండ నాపడఁతి చెప్పరాని రోసము దన్నావేశింపఁ
బానుపుపైఁ బవ్వళించి కారణము లేక పతిమనసునకు సందియము గల్గి
నందులకుఁ దద్దురుఁ బొక్కుచు నెద్దియు నుపాయముగానక, వెక్కసపు
మించుండెను. ఈవల సీమగువ యవస్థయు నావల నాము మగని
యవస్థయుఁ, గని రాజసేను తనకతమున నింత పుట్టుగదాయని చింతిల
నారంభించెను. జయసేనుఁడు కేతకీదళ న్యాయాంతముగూర్చి దాసిని
జక్కఁగా నడిగికొయు, లోనికిఁజని తారామతితోఁ బ్రసంగింపకయు,
నామె పూర్వచారిత్రికము జ్ఞప్తికిఁ దెచ్చుకొనకయు, గాటమగు నను
మానము నెమ్మనమునఁ బూని పరితపింపఁజొచ్చెను. అదిసమయ నెద్ది
యో కార్యాలోచనము సేయఁబలసియుండుట, రాజు విజయసేనుఁడ ది
న కోటనుఁ బిలిపించుకొనియె. ఏడ్జనములు జయసేనుని యవస్థఁజూచి
దేవితోడను, దేవియవస్థఁజూచి జయసేనునితోడను దెప్పరాబోయి కళవ
ళపడుచొచ్చిరి. అనుదినమును సంజవేళ తల్లికిఁ బాదాభివందన మా
చరించు వాఁడుకయున్న నాఁడు దేనితాపూజయు మాతృదేనితాపూజ
యుఁ గూడ మఱచి జయసేనుఁడు, భోజనార్థము సేనకులు పిల్వఁగను
జనక యొక్కమొగి వితర్కసముద్రమున మునిఁగియుండె. తల్లియుఁ
గుమారునియొద్దికిఁ వచ్చి సంతాపకారణమడిగియుఁ దెలియఁజాలక భో
జనమునకు రమ్మని బ్రతిమాలి నిరుత్తరుఁ డయినకొమరుఁడెసఁ నిరాశఁజేసి
కొని లోనికిం జని మగని దాసిని వగఁగూర్చిన కోపలివలనఁ గారణమెఱఁ

కన్న నింకొగలేక యిాయాకస్మికమగు మార్పున కక్కజపడుచుండె
ను. సతీపతులు వేఱుకలనెల్లిలో ముంగినపుడు నిమిషములవలెజాము
లు పరుగులెత్తుచున్నట్లు చేసిన కాలము నేటినేయి నిముసములను జాము
లుగాఁ జట్టుపట్టి వారి నలయించెను. దురంతమయిన పరిభయకాల
పు రాత్రియో యిదియని జయసేనుఁడు సందేహమందుచుండ నంత
లోఁ గాముకులచెవ్వలకుఁ బిసుగుపాట్లై నాలవజామున కొక్కరొ కోక్కో
యని కుక్కుటములకూతవినవచ్చెను. అనంతరము రాజుగోటనైపు
నుండి వేకువ జరుగు తూర్యాది మంగళధ్వనులును, వందిమాగధవై
తాళికుల కైవారములును, దెల్లవాఱుటఁ దెలియఁజేసెను.

నాలుగవ పరికరణము.

మితిమీఱిన బిట్టలుకచేఁ గెంపుగదిసియున్న జయసేనుని ముఖ
మండలమువలె సూర్యమండలము పద్మరాగ మాణిక్యముల కాంతు
లు దిగంతముల వెదజల్లుచు, నుదయపర్వతముపైఁ దోఁచెను. దినాం
తమునఁ దాను విడిచిపోయిన పరిపంచమంతయుఁ బరికించుటకో యన
సూర్యుఁ డుదయశైలమున నించుక మీఁదికి లేచుచుండుట జనుల
కగపడఁగొచ్చెను. ఒకరాజు నేలుబడికో నెంతయు సంతసము నొందు
వాఁడు పరరాజు లాకస్మికమించుకతోఁ ధాటికోర్వఁజాలక సుక్కుదురను
నీతి లోకవిదితమగుచట్లు చెంగలువలు మూతి ముడుచుకొనుటయుఁ,
దమ్ము నేలిన స్వామి యేలుబడి వచ్చునప్పుడు ప్రజలు చెందు ప్రమో
దము వర్ణింప నలవికాదని చాటునట్లు తామరపూవులు విచ్చుట
యు మొదలగు చర్యలు జరుగనాగెను. పౌరులు తూరుపుదేశ లాకస
మునఁ బొడగట్టునప్పుడు లేచి సముచిత కర్మములు దీర్చుచుండ జయసే
నుఁడు చింతానిమగ్నుఁడగుటచేఁ బ్రభాతమగుటయుఁ దెలియక, కొంత

తడవు, గవాక్షములనుండి వేడి కిరణములు సూనులవలెఁ జుఱుకు జుఱుకున నాతని మేనుదాఁకుట తోడనే, లేచి, ప్రాభాతికకృత్యముల నిర్వర్తించుటకు లోనికిఁ జనియె. పోవుచు నిదాఘారమునను, మనోవికారమునను మొగలిరేకు కచ్చటవిడిచి, కొన్ని యడుగులు చనినపిదప జ్ఞప్తికివచ్చి మరల రానశక్తుఁడయ్యెను, నింతలో నేమగునని లోనికరిగె. పరిచారకులు యజమానసమేతముగ ,లోననున్న యాసమయమున జయసేనునిఁజూచి బయటనుండి యొక పురుషుఁడు ముప్పదియేండ్లప్రాయపువాఁడు కవాటముదాఁటి లోనఁ బ్రవేశించి జయసేనా జయసేనా యని రెండుమూఁడులు పిలిచి యాతఁడు పలుకకునికియు నెన్నడుత్తరమీయకునికియుఁ జూచి ముహూర్తకాలాంతరమ్మున మచ్చట నొకపీఠమునఁ గూరుచుండెఁ.

అతఁడు మిగుల సొగసగు మేనితోఁ మేని పొడవునకుఁ దగిన యంగపుష్టిలేక గడకఱ్ఱలాగున నుండును. మేనికాంతి పసిమికెక్కియు నేమికతమునఁనో యుండవలసిన నవకముతోఁ నుండనయ్యెఁ. మొగము, బాల్యమున మిక్కిలి చక్కనిదని పలువురు వర్ణించికాని యతఁడు బాల్యమును విడిచి యౌవనమునఁ బ్రవేశించుసరికిఁ మీసకట్టు రామిచే నేడిమూతి యతని లావణ్యమున నొకకళంకముఁ గల్పించెను. అంతలోఁ బోనక లోనికి దించుకొనిపోయిన చిన్నకన్నులు వానిసొగసున కంతకు భంగము వాటిలఁజేయుటచే నాతనిఁ జూచి గిట్టని కొంటెపిల్లవాండ్రు తిలాంబకుఁడని పరిహసించుచుందురు. ఇవితక్క తిక్కిన యంగసౌష్ఠవమునం దాతనికిఁ గొరంత గోరంతయు లేదు. నాఁడతఁడు తాల్చిన వలువలు విలువగలయవి. మెడలోని హారములును, ముంజేతుల కంకణములును, వేసిన వజ్రపు టుంగరములును, వాని సంపదను వెల్లడిజేయకపోవు. ముఖలావణ్య విహీనమయిన వానిరూపు చూచినవారికి

లేక కేవల నకుతశ్రీకాంతిగల యూతాశ్రమమ్ములు భూషణకాంతులచే నం తగాఁ బ్రకాశింపకుండెను. జరాసంధుని కీపురుషునిమీఁద వేయిమను మొండు. ఆకారణమున నీతఁడు సలుపు దుండగములఁ గెల్ల రాజునకు వె ఱచి పౌరులు సహించుచుందురు. చక్కఁదన మొటులున్నను గుణము ల నీతని కీడగుఁవా రాకాలమున నెకాకీకాలమునను లేరు. అంతిపురమున నుండు పరిచారికులఁ గూర్చియు, మంత్రి, సేనాధిపతి, గోనుగాఁగల యుద్యోగులఁ గూర్చియు, సత్కుటుంబములఁ జనియించి గౌరవమునఁ గాలక్షేపమునీయు పౌరులఁ గూర్చియు, నీతఁడు రాజసన్నిధిని యధే చ్ఛముగ నోటికివచ్చినట్లల్లఁ బలికి యేలికకు వారిపై నిగ్రహానుగ్రహా ములను బర్యాయమునఁ గలిగింపుచుండును. ఏకన్యఁ జెనువాఁ కయొకటి పగవారివలనఁ బుట్టి పొక్కఁబడ్డను, కిల్లఁ నిజమ్ము లరయక తా నది యెఱఁగినవాఁడపోలె రాజునకు విన్నవించి నమ్మించుచుండు ను. అతఁ డుపకారమునలుపునని ఆశతోఁ నొక్కఁ డిగూర్చియుఁ జెప్పి యెఱుఁగఁడుగాని, మాపెరకొంపలు వేనవేలు. అతని మాటలవలనఁ బ్రభుఁడు వీరిపై నాగ్రహము తెచ్చి యుద్యోగులు గోల్పోవుటఁబట్టి పుణ్యజను లు పాడి నాలుకఁ గ్రుక్కిరి యయ్యు, బ్రభుని కిష్టులయియుఁ బ్రవర్తిం చిరి. పరిపంచమున మాయలెఱుఁగు బయలువడఁటలనో యీతఁడు ముందు జనించెనో కాలనిర్ణయమునీయుటకుఁ దగిన యాధారములు గనఁబడవు. అయినను వీని కిచ్చితములకుఁ గపటోపాయములకు, మా యలకు మెచ్చి, జరాసంధుఁడు రత్నములకు స్థానమగు సంధిమునకు రత్నాకరశబ్దము నార్థికమగునట్లు, మాయలకుఁ బుట్టినిల్లగువానికి మా యాకరుఁడని పేరునెట్టుట యెప్పుదాయని యాముద్దుపేరిం బిలచుచుం డెను. శ్రీకృష్ణపక్షచరులందఱు వీఁడు రాఁబోనాంశమునఁ బుట్టెనుకొం దురు. గిరివ్రజపురమున నెవ్వఁడేమూల నేమహస్యపుఁబని యేము, నెవ్వఁడేయుత్తరముల నెవ్వరికి వాని, నెవ్వఁ డెవ్వరితో నెట్టిపలుకులు

పలుకు, నవిమెల్ల నాపూట నీతఁడు తెలిసికొని సత్వరమే విభునకు నివేదించుటచే నితఁడు రాజునకు మూఁడవకన్నుగానుండెను.

అతఁ డట్లానిశ్శ్వాసుప్య మైనచోట రెండుగడియలు జయసేనుని నిమిత్తము పరీక్షించి, కొంచెము యోచించి రెండుసారులు తొంగి చూచి యిటునటుఁ బరికించి, యెంతకు నాతఁడు రామికి విసిగి యటనుండి లేచిపోవ సమకట్టి యెట్టయెటనట, రాత్రిరియెల్ల జయసేనుని చేతనుంట, మెయికాఁకం గమలి, నలిగి, వాఁడియున్న మొగిలిరేకుంగని యెట్టి యందలి యుష్ణములఁ జదివి చప్పఁగాకుండ దానిఁ గత్తియొఱలోఁ బదిలపఱచి, నెక్కు-నిమేషమయిన నచ్చట నిలువక, వడివడిగ నడచుటలోఁ దనకుఁగల బలమంతయు వినియోగించి, తిరిగియైనఁజూడక, యిల్లుదాఁటును. ఇతఁ డిలుపాచ్చుటయు, నిలువెడలుటయు, నింటివా రెవ్వరెఱుఁగరు. అంతట నాతఁడు సనిన మఱచెయొక గడియకు జయసేనుఁడు పాత్రికాలోచితముల నిర్వర్తించుకొని యథాస్థానమునకు వచ్చి కూరుచుండి, తనకు సంతాపకారణ మగులేఖలోని కొన్ని మాటలుజ్జ్ఞప్తికిరా మఱల దానిఁ జదువ తెలఁపున కేకుస కీయుటఁ వెదకుకొనియెను. ఎంతవెదకిన నది దొరికకపోవ నంతస్వల్పకాలములో నది యేమయియుండునని తలపోతలకుఁ జొచ్చి, యిట్లనుకొనియెను. "నేసేస్థలము వాయునప్పటి కిక్కడ నెవ్వరులేరు. ఒకులు వచ్చినారనుటకు నీలులేము. వచ్చిరనుఁగొనము. వారు మాయుత్తరువులేక యిచ్చట వస్తువుల నేలఁ గొనిపోవుదురు? కైకొనువారు కలఁడన్నను వారికది యెట్టి పరీయోజనకారియగు? ఏమీ! యీయాశ్చర్యము. ఇది యుత్తరముకన్న నెక్కుడు వింతగానున్నది. తారామతియు, రాజలేఖయుఁ దమమీఁద నాకుఁగల యనుమానము మాన్పుకొనుటకు లేక రూపుమాపఁ దలఁచి యిట్లు సేయవలయు. వారికన్న సన్యుల కీ కేలకీ కళవళములో నక్కుఁబడియున్నట్లు నాయతికిఁ దోఁపదు. ఈగడియయిట కీయు

త్తరమునకుఁ దారామతికిని గల సంబంధ మస్తీనాస్తివిచికిత్సా హేతువై యుండెను గాని మొగలిచేకు మాయమగుటనలన నాయనుమానము దీఁపిపోయినది. ఈసాహసము తప్పక యీమెయిదే యైయుండనోపు. ఇట్టి నెఱజాణయగు దాసి యింటనుండి నామె కట్టిపనులు కరతలామలక ములగుట కేమియాశ్చర్యము? హా! తారామతి! ఎంతపనిచేసితివి? కలంక మెన్నఁడెఱుఁగని నీ పుట్టినయింటి గౌరవమును, నీకిన్నతండ్రి పరువునైనఁ దలపోయవయితివి. ఈవల నామాటకేమిగాని పాపులలోఁ బాపునుఁడగు మాతండ్రిని మానంగడముసైనఁ దలంపఁజాలితివి. అచ్చపుఁగొలనులకు రెంటికి మచ్చదెచ్చిన నీపు నామనస్సనియెము దూది బుంగకు నిప్పులుచున్న కొఱవివి సుమీ? నాఁటి నీ ముఖస్తోత్రములఁ దలఁచి నేఁటి యీ కేతకీదళసుందరి వాక్యములఁ దలఁపఁ నీకిఁక నింత సాహసము కలదేయని సందేహమొందవును. రాచపుట్టుపుట్టి యిట్టిచెట్టజేసిన పడఁతికి మగఁడనై యుసుఱులు నీలుపుకొనుటకన్న యీ వాడివాలున నన్ను నేఁబాడుచుకొన్న నొప్పుఁదే. గుణసౌందర్యముల నాకన్నినిన్ను నలరించిన యప్పీరుఁ డెన్నఁడో యెఱుఁగనైతి. స్త్రీలసాహసములు గ్రంథములలోఁ జదువుటయుఁ బెద్దలనోట వినుటయుఁ గాని యనుభవసిద్ధముగ నెఱఁగినవారుండరు. నీపు స్త్రీ స్వభావమును నాకనుభవసిద్ధముగ నేర్పిన యొజ్జనగుట నాకు నందినీయురాలవయితివి గనుక మానసిక నమస్కారము నింపారుబత్తితో నీకు నేనొనర్చెదను. ప్రత్యక్షవందన మొనర్చుటకు సీమఖముచూచి యేమి భరింపనోప. హా! మాలజైనమా! జయసేనుని బ్రతుకంత యాఱడిమోఁ జేయుదువే. ఇంకఁ బౌరుల మొగము లెట్లఁజగునఁగాంతు? మాయయ్యతో నేమొగముపెట్టుకొని మాటలాడుదును? ముద్దులాఁడు రాజసేనునకు నాకు నింతటితో ఋణము దీఱెనొకో! ఏమిసేయుదు? ఎట్టియుపాయము? అయ్యో! కేతకీదళమా! నీవు సన్నిధియుండియు లేకుండియు నా

కలమటఁ గలిగించుచున్నాఁపుగదా" అని వగచుచుఁ బ్రాణముపై ని
రాశనొందుచు, దైవమును దూఱుచుఁ, గులకాంతను నిందించుచు,
నడుమునమముఁ దన్నుఁ దామఱచుచు, నాఁకలి యగుటయుఁ, దప్పిగల్గు
టయుఁ, బ్రొద్దెక్కుటయు నెఱుఁగఁడయ్యెను.

అటఁ దారామతియు సృజ్జపయుఁ జీర్చిన మేను చేర్చుకొల్లయుం
డ, కనులనుండి రాలుచున్న బాష్పములు రాలుచునెయుండ, వీడిన
కచభారము వీడినట్లయుండ, నూనిక పతిమతము తెలియక వాపోవుచు
నుండెను. అను నూఱుమంది బలుమూఱు దాసీజగ్గఱియు నోరురాక,
దేవికంఠ మెక్కి న కిన్నెరు కాలుసిలుగిట్లఁ దన తలివిమూలిసతినమునకు
జయసేనుని కారణ మరయని యలుకకు వగిసుచుండెను. తారామతి
యు నొకమూఱు దాసిమొగమునుంకిం జూచ్చుకొనిలిచి తనయనస్థయె
యదియు ననుభవించుట యెఱిఁగి, యిట్లని విచారిం చెఁ. పాశిపేశ్వరుఁ
డు మొగలిరేకు నాచేతఁ బ్రాఁదిసిపదమొకటి లోనిక రాయెయ్యెను. నిద్రా
హారములు లేక యస్వస్థుఁడున్న వానిఁ దానయిం కొల్లియనుమానము నెన్ను
నమును సుఁ డుచుండఁ జాలు. ఇదియే మనో, చేఁగిపిచ్చి కాఁ బోలు
ఁగాఁబోలు. ఏమనుకొంటిని నేను ఎఱుఁగఁడు పు లాఁబోలి పంపిన్న పుల
విన్నవింపుమనుఁగొన్న, నాయకకల్లియనుమానము కలిగెనో, లేదో
తెలియరాదు. ఏమనుకొనుచున్నవాఁడో, యేమి యోచించుచున్నవా
రో తెలిసికొనుకై మగవారియొద్దఁ జనుప్రాఁగ్గాఁ గాని సంభాషించితిమేని
మానహాని వాటిల్లు. నిజము విన్నవింపకున్న హృదయేశ్వరుని మనం
బంతదవ్వుల కరగునో యని భయము పొడముచున్నది. అయిన న
ట్లేలయగు? ఇంతికాలమునుండి యామహాత్ముఁనితోడఁగూడి కాఁపుర
ముసేయుచున్న యిల్లాలి సుగుణ మగుఁగాముల నరియక మనోనిశ్చ
యముఁ జేసికొనుటకు విజయసేనుని కుమారుఁడు సామాన్యుఁడా! కట
కటా మొగలిరేకు వజ్రిపుబాకువలె నాహృదయమును హృదయేశ్వరుని

హృదయమును వ్రక్కలించుచున్నది. జీవితేశ్వరుఁ డిపుడగకున్నను నే నైనను నిందలి నిజ మరయవలయుఁగదా" అని దాసినిఁబిలిచి, దానివె ఱపుఁదీర్చి లాలనముతో "రాజలేఖా! ఇంతకాలమునుండి నీవు నా యంతిపురమున నఁ దలలో నాలుకనలె మెలఁగుచు నెఱిఁగియో యెఱుఁగ కయో పంపునంటి నా కాపురమునకుఁ జేతులారా ముప్పుఁదెచ్చితివి. గిరివ్రజపురమున నీ కెన్నరయిన మనోహరుఁడుండి యీయుల్లరము లిఖించెనా? లేక తారతమ్యమెఱుఁగక నానిమిత్తి మేదోసకారి యెవ్వఁ డైన నిది యుద్దేశించెనా? ఇందలి నిజముఁదాఁపక నీకు నేను డిల్లివం టిదానననుట నాతోఁ జెప్పుమని" మందలించెను. రాజలేఖ యమ్మా టలవిని గడగడ నడఁకుచు గద్గద స్వరముతోఁ గిస్మీరు దేవిపన్నవించిన పానుపుం దనుప నిట్లనియెను. "అమ్మా నేను నిక్కము దాఁపక చె లిపెదను. నేనిండేపాపమెఱుఁగను. ఇందలి సత్యమును గ్రిమముగ నెఱుఁగవలయునిదాని యిది యిట్లనిని యిప్పుము తెలుపఁజాలను. మీ పాదములాన.

అయిదవ పరిచ్ఛేదము.

అట్లు నాగనల్లి బయలుదేరి పెద్దయం దడి నగుటకుఁ దన చెలి కిష్ట చీవాట్లుపెట్టునో యని శంకించుచుఁ గడునడి నడుమ నుఁగించుచు రాజమార్గమునఁ దన కెదురై తెలుగుఁగ నచ్చు జనులు గుంపునకుఁ దొలఁగి నిలుచుచుఁ దనతోఁ బని కలిగియో, తన్నానవాలె ఱిగియో పలుకరించు స్నపరిచితులమాటల వినుటకు న్యవధి గానక, సగ్వాదముగ నిలుచేరు నభిలాషతో నరుగుచుండఁ, దాను పిక్కియించిన పూలవృ త్తాంతము దన మనమునకు మలఁగుచ్చుకొన్న హేఱుగున స్పృహణము నకు వచ్చెను. వచ్చుటయు నా సుందరముఖి కనుగీడఁజాలక యిం

చుక నిలచి "ఓహో యిదియేమి? ముసలివానిపయిఁ గలిగిన యక్కటి కము మిక్కుటమగుట నొకలెఱుఁగని సివమెత్తి పూలదండను చెంపను మొగమెఱుఁగనివాని కెవనికో వికృతించితిని. చెంపనందు దివ్య కుసుమదళ మమర్పఁబడియున్నదని పులనత్తకుఁడు నన్నుఁ బిలిచి నొక్కపలికి దానినిచ్చెను. సాధారణమైన చెంపగదా యని వికృతించితిని. కాని యీమాట తత్సమయమున జ్ఞప్తికిరాదయ్యె. ఈమాట మాచెలికత్తెకుఁ దెలియకుండ దాఁచియుంగునా? కాలకర్మమున నిది పొక్కకపోదు. అప్పుడు మాగురుపత్నియగు నామీఁదనలుక వొడము టయు, నీనఱుకు నాయందుఁగలవిశ్వాసము, గౌరవము నశించుటయు సంభవించును. కావున నిజముపల్కి తప్పు నొప్పుకొని యప్పడంతి పాదములపైఁ బడుట యుచితమని తోఁచెఁనిని. దీనసంరక్షణమన్న మా గురుపత్నియకుఁ జిత్తానందకరముగదా. ఈముసలియనద యుసురుల నిలుపుటకు నేనొనర్చిన యీసాహసమునకు నన్ను నామెసైరింపదే. నా యొద్ద నాచెంపఁ గొన్నవాఁ డెవ్వఁడో గుఱుతుపట్టఁజాల; నైన నెవ రెవఁగాక" యని ముందునుండి వెనుకకును వెనుకనుండి ముందుకును రెండుసారు లాలోచించిచిత్తి వానిం గనుఁగొన నేరక నిబిడమగు నెమ్మోమున నిట్టు లాశ్చర్యమునిచి "నైవమ్మపై భాగ్యమునైచి యీక నిలుసేరుట మంచిదని తోఁచుచున్నది. ఇదియుఁగాకుండ నాచేతి ముద్దుఁగుఱిగిరమును గూర్చి యేమి మూఢమనుచున్నదో యని జంకుచు యోచనఁ జేయుచు మనమునసంశయించుచు నెట్టటో తెప్పనింటికిఁ జేరవేయఁదొడఁగెను. ఆమె తెప్పన నడచుచుండిన నామె మనస్సునూతి మాపొంత నిలకపలుతావులఁ దిరుగుఁజూచుచుండుచతిని నీయంతి గమ్యస్థానము మఱచితిని యిలుదాఁటి కూఁతనేటు దివ్వెరిగి, యచ్చట నిటు నటు నలుదెసలు పరికించిచూచి కొత్తికొత్తిమేడలు, వింతవింత గోపురములు దన కటఁబడ నయారే దారితప్పి కూడని తావులకు వచ్చితిని. ఈ యుద

యమున నేరిమొగము గనుఁగొంటినో యన్నియు సంకటములె తటస్థించుచున్నయవి. ఇది జరాసంధుని యుంపుడుకత్తెకొమకును, రాక్షసాంశమునఁబుట్టిన దుండగీఁడును నగు రణార్ణవుని యిల్లని తోఁచుచున్నది. ములుకంపఁదవుళ్ళొక్కొన్న సన్నచీరనలె వీని కంటఁబడిన పనుచు సిలుగులఁ బడక యూరిక సీవలకు రాదు. అదియునుఁగాక నీతఁడు మాగుణోత్తమప్రేఁ గన్ను వేసినాఁడు. ఇటనుండి సత్వరమ దాఁటుట కర్జము" అని తలపోసి కదలుటకు యత్నించుచుండ, నింతలో వెనుకనుండి యెవ్వఁడో చప్పటలు చఱచుచు భాగవల్లీ భాగవల్లీ కాదు కాదు, రాగవల్లీ! యిటురా, యిటురా యని పిలువఁదొడఁగెను.

ఆ నుడుగు పిడుగువలెఁ జెవులఁ బడుటయు నామె వానికడకరుగుటకిష్టములేక ముందునకు సాగిపోవుటకు ధైర్యముగాక, కదలక నిలునంబడియుండెను. అంతలో నొక విక్రితాంగుఁడగుపురుషుఁడు వికవికనవ్వుచువచ్చి ఓసీ త్యాగవల్లీ! పిలుచుచుండఁగనే బొంతకాకివలె నిలిచెదవేమి? ఇంతమాత్రిము రాఁగూడదా మాసామి నిన్నుంబిలుచుకొనిరమ్మని యానతిచ్చె. ఒక్కమాట వినిపొమ్ము. రా యని, యదరుబెదరు గొనక, యీపలుకులు ములుకులవలెనాటి స్థంభముతీవనున్న యాయన్నుం గుఱిచేయు పట్టుకొని, నిన్ను నేను బెండ్లియాడనపుడు నీ కేలుదమ్మినిటులె గ్రిహియింతునుజుమీ' యని లాగ, నాగవల్లి కన్నులనీరు నించుచుఁ దనకు సాయముసేయుమని దారిఁబోవువారిఁ జీరుటకునైన సత్తువలేమి నూరకుండెను. అంతట నాసేవకుఁడు కోపముతో సహజమగఁగాఁగు నల్లదనముగల తనమెగము బిగఁబట్టి సీవిపుడ రావేని రావణుఁడు దమయంతి నెత్తుకొని చన్న వితమున నిన్నెత్తి మాయజమాను సమ్ముఖమునఁ బెట్టఁగలనుజుమీ. జాగ్రత్త హస్తినాపురమున ధర్మరాజు తమ్ముఁడగుకుంభకర్ణనితో చిన్ననాఁడు · దండపట్టులుపట్టి గెలిచిన శర్వ

వకుని సన్నెఱుగవు గాఁబోలును. నడు. నడు. పాణిశ్వరీ! యని యసంబద్ధము లగుపలుకులు పలుకుచు మందలించెను.

మద్యపానముచేతనో బుద్ధిమాంద్యముచేతనో రానిమాటలు, పురాణగాథలు, నాగినల్లి కర్థముగాక వచ్చియు రానిచిఱునగవుం దెచ్చి యామె మొగముపకు భయముల్ నొకవింతశృంగారము గలిగించెను. ఆ మొఱకునియూకారి మెంతవికారముగనుండునో మాట యంతమోటయై యుండును. ఇంతలో లోఁపలనుండి వేఱొక సేవకుఁ డరుదెంచి సర్వసకుని నివారించి కనుచీఁకటిగానున్న యస్తోకి నక్షత్రపున నేరు నసకుంట జూచి నిలుచున్న నాగవల్లిని సందిటంబట్టి యెత్తి గరుముఁడు నాగికన్య ను బోలె పట్టి "దిండు దిండు. నేనే యామెనెత్తికొనివచ్చెద" నని వెనుకకుదిగలాగుచున్న సర్వసకుని మాట సరకుగొనక లోనికిఁజనియె. ఐందవజాలికునిచేతి కీలుబొమ్మలాగున నాకొమ్మ సందిట నిమిడియుండి భయకంపితయై వానిచేతులలో మూర్ఛనొంది కనుదమ్ములు మూసుకొని కాలభుజంగమంబు చూచిన విడి వేగిలాడుచు నేలదాఁకు కచభారము తోఁ దన్నెఱుంగకయుండెను.

నాగవల్లి లోనికిం గొనిపోవఁబడుటయు రిణార్ణవుఁడు కను సన్న యొసఁగి నక్షత్రాదియర్థమెఱిఁగి సర్వసకుఁడు తటాలునఁ దలుపుమూసి, తమ యనాన్యకృత్య మెరులకుఁ దెలియకుండఁ జేయ యత్నించె. మూర్ఛిల్లిన నాగినల్లిని దెండనసేనకుఁడు మెల్ల మెల్లగి రిణార్ణవుని పడకటింటనుండిన యొక మెత్తని సెజ్జఁజేర్చి మూర్ఛదేఱునట్లు కాలోచితములగు శైత్యోపచారములు గొన్నిటి నెరపసాగెను. కొన్ని నిమిషముల కాబాలిక తేలివిఁ దెచ్చుకొని కనుదిమ్ములువిచ్చి చూచునప్పటికి రిణార్ణవుని ముఖచంద్రమండలము కట్టెదుటఁ గానఁబడి యామెనేత్రపద్మముల ముకుళింపఁజేసెను. అనంతరి మిగుపురు సేవకుల నావలకుఁ బొమ్మని యానతిచ్చి రిణార్ణవుఁడు నాగవల్లి పరిక్రఁజేరి తనమూలమునఁ గొమ్మలు

మూర్ఛనెందునేమోయని భయమునొందుచు నొకమాఱుమీఁద జే
యిచ్చి, 'భాలా, నీకింత వంతయేల' యని యేమోపలుకయత్నించుచు
డ, "అయ్యో ! చచ్చితి చచ్చితి" నని బిగ్గరగ నఱచి తన్నితఁము తుద
ముట్టించునని గడగిడ వడఁకి పునర్మూర్ఛానష్ఠ నొందెను. అంతట నా
తఁగాఁడు మరల నామెను మూర్ఛదేర్చి యల్లనల్లన నిట్లనియె. ఓ సుం
దరీ! నాగవల్లీ! నీకు నేను కీడుసేయఁదలఁచి యిట్టురావింపలేదు. నీతో
డఁ గొన్ని రహస్యముల ముచ్చటింపఁగోరి చిరకాలముఁనుండి సమయ
ము నిరీక్షింపుచుండ నేటికి శంకరుఁడు నాకు తగునదను గల్పించెను.
మక్కనగదుర నిన్ను నేనెట్లు పిలిచినను నానలన నద్దియో భయముద
లఁచి నీవు రాకుందువని యిట్లు బలిమిచే నినురావించితి. మరల సుఖ
ముగ నిన్నునీచెలియకడ కనుచుభారము నాయది. వగవక నాపలుకు
లాలకించి నన్ను గృతకృత్యుఁజెయ వేఁడుమన్నవాఁడ. ఇవిచేతులుకా
వు కాన్కసుమ్మా" యని హస్తపల్లవములు స్పృశించి ధైర్యముతో నుము
ఖము, నాగవల్లి తన కాతనిఁడస భయకారణములేదని కన్నులు తెఱ
చి యాతనిదిక్కు మొగమై యాతనిమొర యాలించునట్లు కనంబడియె.
అంతట రణాగ్రవుండు తన కథనిట్లు చెప్పనారంభించెను.

" పాల సంద్రమునకు లక్ష్మియు, మంచుఁ గొండకు గౌరియుఁ
బలే జందాలునకు మున్ను నోఁచిన నోములపంటయై వొడమి యీ
నాఁటి రాచపుట్టువులనెల్ల గళవళము పాలుసేయు మీ నెచ్చిలిం గూర్చి
యించుక ముచ్చటించెద దయార్ద్రహృదయవై యాలకించి నామోట
పలుకుల నాపలుకులుగన విన్నవింపక నీవే నీదు కులుకుముద్దుమాటల
తో నించుక మేళవించి యామెతో మనవి యొనర్చి నాయెడఁ గరుణ
గల్పింపవలయు. చక్కఁదనముంబట్టిమాఁడ మీఁగుఱోత్తమ కీడువచ్చెదు
రాచవాఁ డిజగమునఁ గానరాఁడు. ఈకారిణమున నెవ్వనిఁ జేకొన్న
నెక్కటియేగదా ! కావున నన్నుం జేసికొనినను దప్పలేదనుమా

నేను విశాలమునుండబట్టి యిట్లు సామాన్యునిగ నన్ను బరిగణింతురు; కాని నావంటి ధైర్యసాహసములు, సోయగమును గల ప్రతియుడు లేడని నీవుమాత్రి మెఱుగవే! నాచక్కదనమును వేఱు వర్ణించుటకంటె ఫలపుష్పరాచకన్నియలు నాచెట్టబట్టి దపసులు ధారవోయుచు నాకీర్తిజోడుగామి నిరాకరింపబడి రనుమాట చెప్పిన నే నెట్టివాడనో నీవేఱుగగలవు. సాహసమును గూర్చి యొక్కమక్క నీచెవినివేయవలయు. ఈమధ్యకాలమున మాగధ శ్రీకృష్ణులకు జరిగిన కయ్యమున నేను గారణాంతరమున నూరివై పొంటరిగ జనుచుండ నన్ను జూచి పిటికిలైై పోరువిడిచి పరుగెత్తుచున్నాడనియు, రణార్ణవుడు నేతిబీరకాయవలె లోని సారములేనివాడనియుఁ గిట్టని వాండ్రి పరిహసింపఁ దలఁచి నాపై వేసిన చెడువాడుక నీవు నమ్మినఁ జెప్పఁజాలనుగాని యుద్ధము వచ్చినప్పుడు పగవారిఁ బొమిచుటయో, ప్రాణములు విడుచుటయో నాపనిగాని పాఱిపోవుట మాయింటి కుక్కయు నెఱుఁగదు. జయసేనుఁడు తెంపరి కళానందుఁడు పోటుమానిసి యని పక్షపాతమునఁ బొపపు లోకులు కాకులట్లు చెప్పుకొని యఱచుచుందురు. నాకు వారెండును సరిరారు. ఇంతయేల? నేను నీ వెఱుఁగనివాడను గాను. మీగుఱ్ఱోత్తమ నాహృదయము దొంగిలించినయది. నాగవల్లీ! నీకడ నేను దాపకనిక్కము వక్కాణించెద. ఈసుందరిపై వలపు నిలుపుట మొదలు నోటికన్నముఁ గంటికిఁ గునుకు మదికి నిండువేఁకయు సున్న. మాసదాశివుని యనుగులాన. చూచిన సౌందర్యతిలకనే. తలఁచిన సౌందర్యతిలకనే. పలవరించిన సౌందర్యతిలకనే. వేయేల? ఆగుఱ్ఱోత్తమ యిల్లాలు కాదేని రణార్ణవుని ప్రాణములు నిష్ప్రతికముగఁ దీసిన దోమంబు మీచెలిఁ జుట్టుగొనును. ఆమెయందు నానిలిపినంత మక్కువ యెవ్వరు నిలుపరు. ఇట్టి నన్ను విడిచి కళానందుసిఁ గిలానందుని గేలువట్టుట కులమునకు వన్నియఁదగ్గించుటకాదా! ఈవామెపై కారణముల వరసి యామె

మదికి వచ్చునట్లు, నితరులమీఁద యనురాగము లొచ్చుగ నామీఁది ప్రేమ హెచ్చుగఁబలికి మాసమాగమము సీవుఁ గూర్పనలయును" అని పలుక సోత్కర్షము, పరనింద ప్రధానములుగఁ జేయఁబడిన యుపన్యాసము సంతయు నాయింతి జాగరూకతతోఁ గొనముట్ట గమనించి చివచివ లేచి పానుపుపైఁ గూరుచుండి, తనప్రస్తుతావస్థకును రణార్ణవుని యాదరణకు ననువగునట్లు మృదూక్తుల నిట్లనియె.

"అన్నా! నీమనంబిట్లు మాగుశోస్మిమకారణముగ నుత్తలముం దుట మున్నెన్నఁ డెఱుఁగ నైతి. నన్ను బలాత్కారముగ మీయింటికిఁ గీసికొనిరానేల. కాకిచే వత్తమానమంప నేను నీయపుగుదమ్ముల సన్నిధికిచ్చి వ్రాలకుందునే. మానెచ్చెలి గుట్టుమట్టు నీతోఁడి మనవి యొనర్పవలయునని పెక్కునాళ్ళుగ నామనమునఁ దలంపుగలదు. ప్రథమమూర్చనుండి తెలివిగలిగిన వెనుక నాతలంపు లెఱుఁగఁజేయుట కవసరము నేఁటికివిధమున వచ్చెఁగదా" యని సంతసించుచుంటికాని బలీయిని నన్ను రావించితివని వగచుటలేదు. సీమాటలయందలి చమత్కృతియు, నీయధఃగాంభీర్యమును, నీనోటనుండి వినినకొలంది, నాకుఁ జెవులవిందగుచున్నది. ఆహాహా! నిజముగా నిట్టి మనోజ్ఞములగు ద్రాక్షపండ్లనంటి తీయనిమాటలు మాచెలి యొకమారు చెవులార వినిన నిన్ను విసువఁగల్గునే. చక్కఁదనమున్నయెడ సాహసౌదార్యము లుంపుట యరిది. ఇవి యున్న చోట సిరియు, విద్దియయు నుంట గగనకుసుమము. అన్నియున్న గుణముకుదిరి నలువురలో మెలగి భళీ యనిపించుకొనుట యరిది. అన్నిటందక్కువ లేకయున్న నిరుబ్బోలు పుణ్యజనవత్సము కొఱకు నోములునోఁచిన మాచెలిక వేయిపుట్టువులకయిన లభించునే. అయినను మాచెలియ లేలినవాఁడయెడ నసూయఁ జూపుదికాము. మనసున మిము పాణిగ్రహణము నొనర్చుట కిచ్ఛగించియుఁ బ్రాశ్యయగులనది మానోట వినఁదలంచి యసూయానప్పుడప్పుడభినయించుచుంట

జూచి వివేక నిధియగు నామెయయ్య చంద్రపాలుఁడు బిడ్డయను మోమోట నొకమూలఁ ద్రోసి యామెంగసరి నీకేలునట్లుమని చెవి నిల్లుగట్టుకొని పోరుచుండును. దాసినగుటచే నాకంత స్వాతంత్ర్యంబులేమి నవసరమగునప్పుడెల్ల నూరకుండక నాశక్తివంచన లేకుండ నాయంత నేను గలుగఁ జేసికొనుట యుచితముకాదని మాట సాయము చేయుచుందు. కళానందునకు నేను సాయమెట్టిదియుఁ జేయఁజాలఁజుమీ. నీవింకఁబెంగగొనక మనోధైర్యముఁ జిక్కఁబట్టి యుండును. ఆలతకూన నినువిడిచి యన్యుని గైకొనదు."

ఈపలుకులు రణాన్నవుని మోహోన్నవమున ముంచి తాండవన్యత్యము చేయించెనని వేఱచెప్ప నావశ్యకత లేదు. కాని క్రొత్తగా నంకురించిన యావేశముచే నాతఁడు లేచి నింకువేకుకచే వ్యక్తముకాని మాటలతో నాగవల్లిక మొక్కి, "నహవా! నహవా! నాగవల్లీ నాకు నీవు తల్లివనిననుఁ దప్పలేదు. సిబ్బుణము నెన్నిపుట్టువులెత్తియుఁ దీర్పనాతరమే. మహవఁ దలంచిన మహవరానిమేలు నీవుగాకొనర్చితివి. ఇంక నెనశ్వదలఁచుకొంటివి. కళానందునిపై నాయిందువదన కసూయఁ గలిగించుటకు నీవు జతన నేయువలయు. అపాపిచెడిబతికినవాఁడు; నే నాగగ్ధశ్రీమంతుఁడ. వాఁడు మననగరమునకు మహాశత్రుఁడు. వాసుదేవానుచరుఁడు. నేను జరాసంధపక్షపాతిని. నాకామె నెసంగక కళానందుని పంటి మందున కర్పించుట కాకముక్కునకు దొండపండుఁ గట్టుటకాదే. ఇది యటుండనిమ్ము నీవు నాపక్షముదానవగుటచే నీకెఱిఁగించినను దోసములేదు. పుష్పకేతుని కుచూరుఁడు వజ్రదంతుఁడు మొదలగు నేస్తకాండ్రి సాయమునఁ గొన్ని దినములలోఁ గళానందుని దుదముట్టించెద. చూడు నాడెబ్బ. అంతియకాదు. అతని మిత్రుఁడగు నుజ్జయినీపతి విక్రమదేవుని పై మగధరాజు దండువెడలి మాళవదేశమునకు నన్ను రాజుగాఁ జేయఁ బ్రయత్నించుచున్నాఁడు. ఈపలుకులు నీహృద

యమున నిలుపవలయుఁగాని యేరితో ననఁగూడదు. నీవీరాత్రి మా యింటనుండి నాయొసంగు నాతిథ్యము నంగీకరింపవలయు " నన నాగ వల్లి మొగము వెలవెలఁబోవఁ దనప్రియసఖి తననిమిత్త మెమరుచూ చుచుండు ననియుఁ దానరుగక తప్పదనియు నెన్నెన్నో నెఱములఁగల్పిం చి యాతని మనసు గరఁగింపఁ బ్రయత్నించియు సట్లుచేయలేక యాఁకే యి తనకు ఋణార్ణవునివలన రాఁదలచిన మహోపద్రవసముద్రము నీఁదఁ బలఁచి యచ్చటఁ గూరుచుండెను.

ఆఱువ పరిచ్ఛేదము.

మగధమహారాజగు జరాసంధుఁడు నివసించు మందిరము దక్ష ణదిగ్విజయమున నుండు మందిరముల నన్నిటఁ జందరిపాలని గృహమ్ము నకు సాటివచ్చెడునిల్లు గానఁబడదు. ప్రాఁతవసు నిడీవియుఁ గలచుట్టు గోడలును, నాలుగుగోడలనడుమ వసంతుని విడిదియిల్లట్లు రాజిల్లుసుం దరోద్యానవనమును, వసమధ్యమునఁ బొలమున్నటిలోఁ దెలిదీవిచా యఁ బురజనుల కనులకుఁ బెరుపొందుసేయు మేడయు మేడపైఁ జిత్రిత ములై నానావర్ణముల నింపుగొల్పు సాలభంజికలును నిరుపమాన మైనసౌందర్యమును గిరివ్రజపురమునకుఁ దెచ్చుచుండెను. ఆమేడ మూఁడవ యంతస్తుగోడకుం గల గవాక్షములు రాజమార్గంబున కభి ముఖములైయుంట గృహలక్ష్మి కన్నులఁ బెట్టి నగరముం జూచుచు న్నదో యని తోఁచు. గృహలక్ష్మి విలాసార్థము తనవల్లిం గప్పికొని న తెల్లని దువ్వలువ చందమయి వెల్ల బినంబడుచుండు. చందికొల

యనఁబరు మూఁడవ యంతస్తునందు వ్రాయఁబడిన చిత్తరువుల సాగ
సుఁజూడ నగరవాసులనుదినము వచ్చుచుందురు. అచటి యడుగు
భాగము స్ఫటిక శిలానిర్మితమయి, గృహాలక్ష్మి నునుఁజెక్కుటద్దమట్లు
వెలయుచుండును. ఆమేడ కలంకారముందెచ్చు చిత్తరువుల కలంకార
మొసంగునదియు, గృహాలక్ష్మికి నగలుమెట్టి వన్నెలు దిద్దునదియు,
సౌందర్యతిలకయను నామాంతరముగల గుణోత్తమ యుత్తమోత్తమయై
యందు వసియించు. ఏలావణ్యసిద్ధి యుదయమగుట మొదలు తండ్రి
యగు చుదర్శనునకు నిందర్సనమాత్రనై భవులగు మహారాజులు చేతు
లుమోడ్చి చేయుమనవి వినవులు నిరాకరించునంతటి గౌరవము లభి
యించె. నే బంగరుబొమ్మ లావణ్యము నృపకుమారకుల హృదయస
ముద్రిముఁ గలఁచుఁ గన్నపుఁ గొండమై మోహంబు నమృతం బుద
యమొందు కారణమయ్యె, నేయింతి సన్నిధాన వర్తనులగుట నాగవల్లి
మొదలగు దాసీజనంబునకు రాజాంతఃపురముల నింతింత యనరాని మ
న్ననఁ గలుగుచుండ, నే మంజువాణి వీణవాయించువేళ దాసీజనంబును వే
డి తెలిసికొని రాచగుడుపులు ప్రచ్ఛన్నవేషులై సుధాసమములుగుఁ పా
టల నాలకించి ధన్యులగుచుండ, నేచక్కని కూఁతు మొగము కనులనిం
డఁ జూచిన దృష్టిదోషంబు ప్రాపించునను భయమునఁ దలిదండ్రులు,
నెచ్చెలులు, చుట్టములు మనసారఁ జూడ వెఱతురా పూవుబోడి, యాయె
లనాఁగ, యాకనకాంగి యామేడనుండవలసించు. నాగవల్లి పూవుల దేర నలు
వెడలుటమొద లామెనిమిత్తము గుణోత్తమయుఁ బ్రియసఖియగు రాగల
తికయు క్షణక్షణ మెమరుచూచుచుండిరి. ''రోహణకుఁడు పూవులీయక
యింత తడవు మనసఖుని నిలిపెనో, యీమెయే మార్గవశమున నేరయి
నఁ గనఁబడిన మాటలాడుచుండెనో, దురాత్ములేరైన నెఱిగొనిరో''
యని రాగలతిక విషాదమొందుము, గుణోత్తమ తత్తరపాటు నివారిం
చుచుఁ జిఱుతపమునంతదమక నెట్టులోపియసఖు నియోగమునయిరించెను.

కాని సూర్యుఁడు పడమట సముద్రమునం గ్రుంకుటయు, వీరి మనో ధైర్యములు జంకసాగెను. చంద్రపాలుఁడు కూఁతు మనోవేదనఁ జూచి నాగవల్లిని వీధులంబడి వెదకి తోడ్కొనిరమ్మని మువ్వురు పరిచారకుల ననిచెను. తెలవాకోసికి రాగలతికి మాటిమాటికిఁజని సఖవచ్చుకున్న చోయని మార్గమునఁ బోవునంగనలఁ బిలుకరించుచు మఱల నాహార్తచెలియకు విన్నవించుచు మరళ్ళాంతి నొందక కాలుగాలిన పిల్లివలె నట్లు తిరుగఁ దొడఁగెను. హృదయమునకు హృదయమగు ప్రియసఖియొంతకురామి, గుఱ్ఱాల్తమ రాగలతికతో "ఓసీ! యింకేమనము దాని పస నానావిషపవచ్చును మనలఁబాసి యది యిన్నినాళ్ళుగ నెన్నఁడైన నంతతడ వొండొకి చోట నుండెనే! కటకటా! అది యొక్కగ్రుత్తలేకున్న నెందిపోలేనట్లు లేమందిరమెంత చిన్నబోయి కాననయ్యెనో చూడు. అది యెక్కడఁ జూచిన నక్కడనేయుండి చిలుకలఁ గూయించుచుండు గోదమ కోయిలల బెదరించుచుండు మనల నవ్వించుచుండు నన్నిపనులం జక్కఁ దిద్దుచుండు. అది పదుగురుపెట్టుగదమ్మా అయ్యో! దాని సింక నెటఁజూతు రాగలతికా! యని వాపోవుచు నుత్పల్లపుండరీకముల చామ్పననున్న కన్నుఁగొనకుండి కన్నీరు దొరఁగ నెజ్జపై మేనువాల్చెను. రాగలతికి చూరాగము నందుకొని కొంతయూరడింపుసేసి తనచేత నైనంత కన్నీరు సుళియింపుము విడిచి కొండొకసేపటికి నచ్చేలి నూఱడించి కన్నీరు చీరచెఱఁగునఁ దుడిచి మరలఁ దలవాకిట నిలిచె. అంతటఁ గొన్ని నిమిషములకు రాగలతికచూచు దిక్కునుండిగాక యొండొకవైపు నుండి గమనవేగము సూచించు చెమ్మటతోడ నొక లేమవచ్చి యామె యెదుట నిలిచెను. రాగలతిక యాపడఁతి నెమ్మొగము గనుంగొని "నాగవల్లీ! నాగవల్లీ" యని యఱచి "ఓసీ, నీవు జీవముతోనున్నావో లేవో నిన్నెన్నఁడో చూచినట్లున్నదిసుమీ. నీనిమిత్తము మనగుణోత్తమురాలి త్తము బొందుతత్తరము వర్ణింపఁ దరముకాదు. అయ్యో! నన్ను నీ

వొక్కసారి బిగ్గఁగౌఁగిలించుకొని నామనస్సంతాపము మాన్పవే" యని యాలింగనముచేసికొని, దానిరాక యెఱిఁగి సత్వరమె మేడమీఁదికి రమ్మని పిలుచు గురోత్తమను జూడ, సౌధముమీఁదికిఁ దీసికొనిపోయెను. నాగవల్లియు గురోత్తముఁ గనుంగొని కంటనీరు నెట్టుకొని "అమ్మా మిమ్ము నందఱఁ జూచుభాగ్యము మరల సంభవించునని నేననుకొనలేదు. ఈ వేళ నెట్టిదుశ్శకునము నాకయ్యెనో చచ్చి కృష్ణుఁడు దక్షకపురం బుట్టి తీఱుఁడి" యనియంగలార్చుచుఁజెప్ప నాయిరువురు దద్వృత్తాంతము నెఱిఁగింపుమని యడుగుటయు నాగవల్లియుఁ దా నిల్లువెడలి రోహణుని పూలయంగడి కరుగుట మొదలుగ నిలుసేరునఱకుఁగల కథఁ దనవాక్చమత్కృతితో రసపుష్టిచేసి కవి కావ్యమునకుపన్నె నెట్లునట్లు దానికంద ముడెచ్చి వినువారికి వినుపరుంకుండఁ జెప్పెను. సౌందర్యతిలకయు నాగలతికయు నానృత్తాంతము విని కరుణాద్భుత రసముల మునిఁగి మనఁచెలి సాహసముసకు మెచ్చుకొని రణార్ణవుని బొంకెనుండి తెప్పించుకొన్నందులకు సదృష్టనంతురాలవని దాని సంభావించిరి. అనంతరము నాగవల్లి చేతులు జోడించి యా జవ్వని యెదుటనిలిచి "ననున్ను జూచియించి మీరు రక్షింపవలసినవని వేఱ చెప్పుకొన నక్కఱలేదు. చిన్ననాటఁ జేపునాకు మక్కువనమీఱఁ జిగికెనవేళ్ల నిడిన యుంగరము గుదువఁబెట్టి మునలివాని యుసురులు గాపాడితిని. అదిగాక రణార్ణవుని బెండ్లియాడునట్లు నిన్నొడంబఱతునని వాగ్దానము చేసినచ్చితి.

పాణిగ్రహీతనాఁడన కిల్లగావున జూచింపబడదగినది. అమ్మా! ఆ రణార్ణవునికి జడిసియుంటకన్న వానికడనున్న సాహికినాముఁడగు సర్వవిక్రముఁడను వానికి నా పడిన భయ మింతిం తనరానిది. నాయసురు తమిలి రణార్ణవుని వంశ మెన్నఁడు నిర్మూలమగునో! ఒక్కనిడియ నాపడిన మనశ్శోభంబె వానికులాంతమునకుంజాలు. వానిసేవకుఁడేమమ్మా! అమవసచీకటికన్నఁ గారునలుపువాఁడు. ముందున కెదిగివచ్చిన మిట్టపల్లు

వాఁడు. నీఁదుటిమ్మీఁది మతిలేనివాఁడు. కొంకిబికివేసంబునవాఁడు. మిడిగు డ్డవాఁడు. పగలుచూచిన రాతిని కలలోనికిఁదెచ్చు. నీవొక్కసారి వాని మోముగన్న నాఁటుమొదలు నన్ను రోతచేఁ బుట్టవు సుమీ! ఇది యతిశయోక్తికాదు. వానిగుణగణాపాదులు వర్ణింప నా నేర్చుపటుకులు చాలకునికి నేనెట్టెటో యిట్లు రవిదీపన్యాయముగ వర్ణించితిని. రణార్ణవుని చర్యల నాలకించియే యుంటివి. కళానందాదులు మూర్ఖులఁట. తానొక్కఁడ నీహృదయేశ్వరుఁడగుట కర్హుఁడఁట. చెప్పనేటికిఁ? వానిచిన్నెలన్నియు విని తీరవలయును. పిదప నన్నిఁ జేయి తగుంటి నుండుమని చాలనెక్కిచెప్పి రావణునిలంకనున్న జాడకి విభుననే ముండ్లమీఁద నిలిచి ట్లలుండి వానిని గనుగవిమ్మించి యాతఁ డారగింప లోనికిం జనునప్పుడు నాకడ కావలియున్న మందుఁడగుసర్వకుఁ గెద్దియో పనిఁ గల్పించి యాసలకుం బనిచి చప్పుడు గాకుండ పెరటితలుపుం దెఱచి యీసలంబడి మెల్ల మెల్ల నిలు నేరుకొంటి. అని తనచరిత్రము ముగింపఁబోయి మళనెద్దియో స్ఫురణకురా జంకుచు నల్లనల్లన నిట్లనియె—"అమ్మా! ముద్దుటుంగరము కుదువఁబెట్టుటకన్న, నాడరాని కల్ల లాడుటకన్న నెక్కుపు నేరంబు నేఁడు నేసితి. కొంతవెఱచియుఁ గొంతమఱచియు నింతదనుకిదాఁపఁ జెప్పక యూరకొంటి. రోహణకుఁగొడ్డఁ దీసికొని ముసలివాని నిమిత్తము వికీయించిన పూలచెండులో నాక దివ్యకుసుమంబుగలదనియు నద్దాని ధరియించినవాఁడు మనోరథసిద్ధి కరతలామలక మగునని యు నీకుదానినిమ్మనియుఁ బలుమాఱు చెప్పి నా కతఁడొసఁగె. ముసలివానిపైఁ బ్రేమంజేసి నీమాటమఱచి యద్దానిని మొగమెఱుఁగనివాని కొకనికి వికీయించి నీకుఁ గడునపకార మొనర్చితి."

అని నాగవల్లి తన యొనర్చిన తప్పు నెప్పుకొని, పూలమాలికకు నగచుచు నరుణచరణ నల్లవములకడ దిగులు దెలుపు ముఖమై ఖరితోఁ గూరుచుండె. అములయపి గునానుభవులు చెవులఁ బొచ్చుటయు,

రాగలతిక యదరిపడిలేచి, అయ్యో! నాగవల్లీ! యెంతపనిచేసితివే. నీసలిపిన రూపయవివేకపుబంధికతమున, శాశ్వతమైన యపకారము మనకు మనవారికిఁ బ్రాపించెదుననినాకు నడలు వొడముచున్నది. నీఁతయొడలెఱుఁగని శివ మేల యెత్తెనే? తనకుమాలిన ధర్మము మొగలు చెడిన బేర్గము నెరపువెంగలి నిన్నొకదానినిఁ గాంచితి. ఆపాపపుఁజనుల దయ్యమె మెక్కఁడ దాఁపురమయ్యె? అయ్యయ్యో యెన్నినోములునోచియు నెన్నిజన్మములనెత్తియు నెందఱు నుపాసించియు దివ్యకుసుమంబు నందుకొన నేరికిం దరమగునే? అట్టిది మన పూర్వసుకృతవిశేషమున స్వయంప్రాప్తముగా సిరిరా మోకాలొడ్డినతీరున చేతులారా దానిని గంగపాలుచేసినట్లు పోగొట్టితివి. నీవు తలకిందుగఁ దపముచేసి యట్టి కుసుమ మొకటి గ్రిమ్మఱి సంగ్రహింపఁ గలవే? నీయదికేయోచన మే లతట్టక పోవలయు? నీకడఁ బైకమున్న దానధర్మముల నిర్వర్తింపఁ దగుఁగాని పరులసొమ్మువిక్రయించి యనదల రక్షించుట యుచితేతరమా. దాసివై యొడలు దాఁచుకొనక పనిచేసి పొట్టపోసికొను నీవంటి దానికిఁ దలకుఁ దగనిబరువులు బూనుకొనుట కేవలము నింద్యముకాదా? యజమానురాలికార్యము చక్కఁజేయుటకు మాఱు చక్కఁబడి నదానిని భంగముచేసిన నీసాహస మెట్టిదియో నే నూహింపఁజాల. మనము చాసీజనమనుమాట మఱచి యజమానుల మనుకొంటివో! మన మెంత, మన మనికియెంత, మనయనికియెంత! యింతనుండి జాగ్రత్తగ నడుచుకొనుము. ఇది నీమేలునిమిత్తమే నుడివితిఁగాని నానిమిత్తముగా దలుగకుమీ, చెలీ, యని నెఱిఁగలు నడలఁజేయు తూలముల వంటి వాగ్జాలములతోఁ దలబాచునట్లు నాగవల్లిని జీవాట్లుపెట్టును. స్వయంకృతాపరాధమున నోరెత్తఁజాలక సిగ్గునఁ దలయెత్తనోపక రాగలతికనోటనుండి వెలువడు వాగ్బాణములు భరింపములు దీయుచుండ నాగవల్లి తన చెయిదాఁటినపనికిఁ బశ్చాత్తాపమొందుచు మనోగత

దుఃఖమును గన్నీటఁ దెలియఁజేయసాగెను. అట్లు పెనుఁగినుక నెట్టని మొగముగల యూరాగలతికను బెరువగపున దీనవదనయైన నాగవల్లిని జెంగలువరాయఁ; నల్లగలువయుఁబోలె నలుపుఁ దనయొక్కొక కంటఁజూచి గుఁగోత్తమ యలుకమానుమని రాగలతికకుఁ గనుసన్నయొనర్చి యా ప్రశమయముల నైనఁ గలకల వెన్నెలలుగాయు నాగనల్లిమొగము మిటిలని జాలిగొల్పుటచే మనసుకరఁగి యిట్లనియె.

"ఓసీ! రాగలతికా! నాకడ దానికింగల చనువుబట్టియో, పాగమార్థికచింతనో, చేసిన యీనాగనల్లి యవివేకముసకుఁ గసనీలి ధర్మకాన్యము నెఱపువారు తమ్ము దామెఱుఁగక సంచరింతురు. నాగ నల్లి జాలిగుండెగలయది గావున దానిమనస్సు నృత్యసంరక్షణమునండే నిలిచి పూలచెండుపై, నందలి దివ్యసుమంబుపై నసుగదయ్యె. మఱి పెంత మనీషావంతులకయినను సహజ మట్టిదో బేలయగు మన నాగ నల్లికిఁ గల్గుట యేమియక్కజము! మనఃపూర్వకముగాఁ జేయనలయు నని చేసినపనికామి సీతప్ప సైరింపఁబడఁగనేరయది. ధర్మకార్యార్థ ము పుణ్యపురుషులు, స్త్రీలు, సర్వమహీరాజ్యమును, దారపుత్రాదు లను, బతిసుతాదులను, వేయేల యనసరంబగుమఁ దమ ప్రాణములఁ గూడ నిశ్చింతతో నర్పించుచుండ, నొకచిన్న దివ్యసుమమును, బరోప కారార్థము వినియోగించి తనకును దనయజమానురాలనగు నాకుఁగూ డ మంచిపేరు దెచ్చిన దీని నేమనుటకు నాకు నోరు రాకున్నది. డైవి కము లొక్కొక్కయప్పుఁ గొండలవంటి విపత్తుల సంఘటించునట్లగపడి నుదకు నెతయు మేలొడఁగూర్చుచుండు. ఇయ్యదియు డైవికముకా న నేమిమేలుకానున్నదో తెలియఁ జాలము"

ఈమాట లనియెను తేటసీటిసోనలు వెలువడ నాగనల్లి, ముసు రాగలతిక పలుకులులకులఁ జెందిన మనోనైకల్య ముజ్జనసేసి తెలివి నొంది తనకిఁక భయము నొందవలసినకారణము లేదని కినుకఁ జూపిన

సహచారిణికిని, గపుణఁజూపిన యజమానురాలికి నిట్లని విన్నవించె. "నా సలిపినది యవివేకపుఁ బనియని నే నెఱుఁగుదును. యజమానురాలికపకారంబు దీసఁబట్టుననియు గుదు. నెఱుఁగదిక్కుమాలినవానిపై నాకాపాపుజాలి యునయింపఁ విహ్వాలచిత్తముతో నేనంతపనిచేసిన యనంతరము నాకాదివ్యకుసుమంబుమాట జ్ఞప్తికివచ్చె. నాయవివేకము, నాకలుగఁజేసికొన్న లేనిపోని స్వాతంత్ర్యము, మీఁపెట్టిన చీవాట్లకన్న మిన్నగ నామనసుఁ గాల్చుచున్నయది. అయినను నాచేతులూర నేఁగొట్టితిఁ గావునఁ దద్విషయమై నాయొనర్చుపరాధి నాలకింపుఁడు. ఆ దివ్యకుసుమంబు మనగిరివ్రజంబున నెట్టియెట్టి సామంతునిచేతఁ జిక్కినఁ జిక్కనిమ్ము. ఎన్నరియింట నేయంతిపురమున నేమాఱుమూలనుండిన నుండనిమ్ము. నే సీగిడియ మొన లాహూరా త్రిములు కన్నునిండ నిదురింపక, కడుపునిండ గుడువక, పూనెల్లమూలలు గాలించి వెదకి యాకుసుమము మఱల నీకుసమర్పించుదానను. ఇట్లు నెఱవేర్చనైతినేని నీమొగము మరలఁ జూచుదానంగాను. నాకాఱుమూసము లీయుత్కృష్టకార్యమునకు గడువు దయసేయుము. ఈకాలంబున నాయందు సీన గరమునందు సీవెట్టిచరిత్రములఁ గనివినిరెందమో నేనిపుడుచెప్పనోప."

అని రోసమునఁబలుక దంచెలికత్తియలిరుగురు, గనుమూయక యామెనెంకఁ జూచుచు నిదియెంతకయిన సాహసురాలేయని తమలోనునుకొనిరి. అంతగు కొత్తమ యూపలుకులకు సంతసించి సిద్ధదత్తమైన దివ్యకుసుమంబు తప్పక దొరకునని యించుక యూసరొడమనాగవల్లితో సఖీ! నాకిప్పుడు మనసార యూపిరిపుచ్చుకొన్నట్లున్నది. సీమనసు చిన్నగోపునే మోయని నేనింతదనుకఁ గొంతగాఁభీర్యముం దెచ్చిపెట్టుకొని యిటులుంటిగాని నిజముజెప్పనలసినదేని నాహృదయమెంతయు మఱుమనంపట మొప్పుకొనకతప్పను. ఏమహత్కృత్యము దయారసై కచిత్తమున దానినొనఁగెనో యెట్టికార్యములు దానిసాయమున

నవలీలసిద్ధింపఁగలవో యయ్యది యుండిన సాటి రాచకూఁతులలో నే నెంతటిధన్యనగుదునోగదా! అట్టివన్నియు నీశ్వరేచ్ఛ భగ్నమొందినవని నిర్విణ్ణహృదయనై యుండి నీమనసు నొవ్వనాడఁజాలక యూరికుంటి. నీకింత రోసమును బూనికయుఁ గల్గినచికావున నేఁగెరవన్నట్టనంతురాలనని యెన్నుకొనుమంటి. నీకాఱునెలల గడువుకాదు. రెండాఱు నెలల గడువైననెసంగుము. కార్యసాఫల్యముఁ జేయవలయు. ఇది క్రమ్మఱలభించునేని నీవు నాకుఁగాదుకాని నేను నికాజన్మాంతము పరిచారికనై యుండెదనని చిఱుతగవుసఁగుచుఁ బల్కి మీదఁజేయివైచి సిమిరి "యింకనిదురింపఁ బొమ్మ. పాపము నీవిదినముసఁ గడుడస్సి చెన్ను చెదరియుంటివి. నేయి చాలఁ బెచుట నాకునిదాఁకొనుమున నావులింతలు మెండుగనచ్చుచున్నవి. రాగలతికా నీవుంబన్నుండవే" యని మెల్లమెల్ల మల్లెపూవు సెజ్జపై మేనివాల్చె. రాగలతికయు జరిగినవృత్తాంతమంతియుఁ దలఁచుకొనుచుఁ గొంతసేపు తిరేకిధ్యానమున నిమురాక పాన్పుపైఁబొరలుచుఁ దుదకు నిమురించె. నాఁగిన్నెల్లి తనని య్యిరాండ్రిరువురు నిదురించువఱకుఁ దానుఁగూడ మంచముపైఁబడ్డనుండి నిద్రనభినయించి వారుగుఱ్ఱుపెట్టిన నెంటనే నిదిచాలించి మంచముమీఁదఁ గూరుచుండి చెక్కిటఁ జేయిచేర్చి తనలో నిట్లని విచారింపఁజొచ్చె. "ఈదివ్యకుసుమంబు నే మరలసంపాదింపఁజాలనేని కార్యభంగఁబుజేసిన యపనింద నామీఁద నాచందార్కము నిలుచును. అందెట్టిరహస్యముఁ లున్నయవియో! ఆయంశము లన్యజనము లెఱుఁగఁదగినవో కావో! అవి యెఱుఁగఁదగువేని నాకతమున నింతలాపదలైన వాటిల్లు. సిద్ధుఁడొసఁగినది సాధారణమైనదయి యుండదుకదా? హా! మాలదైవమా! నాకెంతమనఃక్షోభముల దెచ్చిపెట్టితివి? అయిన వివారించినగార్యమేమి? నానెఱజాణతనమిందుఁ బరులకుఁజూపి యీదివ్యకుసుమమును దొంగకు దొంగనై సంగ్రహించెద. ఎవఁడు

దానిని మాచెలినిమిత్త మొసఁగె వాని వేఁడసి కనుఁగొని, యెవ్వఁడు పూలచెండులో నిమిడ్చె వానివృత్తాంతముఁ దెలిసి, యెవఁడు నావద్దఁ బువ్వులుగొనియె వానిగుట్టుమట్టు విచారించి యెవనికడ నిప్పుడు దియుండు వానియిల్లుతివ్వి యందఱహృదయములఁ బుచ్చుచెట్టికాల్చి యూజరాసంధుని రాజధాని నొకికడకుఁ దెచ్చి విడుతు. నాయంత మదియో, దానియంతమునేనో కనుఁగొనఁబలయు. పూలచెండులో దివ్యకుసుమమర్చినవాఁడు రోహణకుఁదగుటచే దీనియర్థమాతనినమునఁ దేటపడును. తరువాతి నాతనితో ముచ్చటింపనగు" నని కొండొక సేపు విరించి మనఃక్షోభమును గనబడకుండఁ జేయుసంతోషమిము తో వచ్చుచున్న నిద్రికులోనై కనులుమూసికొని పండుకొనియె.

పఞ్చమ పరిచ్ఛేదము.

వైనుకటిపరిచ్ఛేదమునందు వర్ణింపఁబడిన యంశములు జరిగిన కొన్ననాళ్ళకుఁ దరువాత నొకనాఁడు, సాయంకాలమున, నమూల్యాభరణములు విలువలేని వలువలు మేనఁదాల్చి, శుభలక్షణముల మున్నులమూటగట్టు సారశీరహృదయమునెక్కి- యొకపురుషుఁడు రోజాంతఃపురమునై పరుగుచుండెను. అతనిఁజూచి పీధియరుగులపయిఁ గూరుచుండు వారందఱు లేచి జోహారొనర్చి వినయముగిదుర సెలవ్రుగైకొనిపోవుచు నాతఁడు దాఁటి చన్నపిదప "ఏరిణ్ణాప్రుఁడు కోటకుఁ జనుచున్నవాఁడు. నేఁడెవ్వని మాయమ్ము మూఁడినదో గదా" యని తమలోఁ రహస్యముగఁ జెప్పుకొనసాగిరి.

ఆబాటసరుగుపోవు లాయాశ్వికుని గనియెత్తిగిల్లి భయముతో దారియెసంగుమండ నాతనికెమ్మనైన మంత్రిసామంతాదులగు నుద్యోగులు సామాన్యులట్ల తమతమ యసదములు, గుట్టములు దూరమున

నిల్పి యాతఁడు చన్నపిదప సాగిపోదొడఁగిరి. ఇట్లు కొంతదవ్వరిగి రాజాంతఃపుర సమీపమునకుఁ జని కొత్తగా నలఁదఁబడిన సుధావిభూతితోఁ, నందము మీఱి చూచాన్నత్యమున, ధావళ్యమున, హిమాలయమును మఱపించు మేడ మేడలుండుటఁ దనగుట్టము నాపి మెల్లనదిగి, మహారాజదర్శనార్థమనుగ సమయమగునా కాదా యని కావలివాండ్రి వివాదింపకయ మేడమీఁదికిఁగని మెల్లక్కఁదొడఁగెను. రాజభటులెక్కఁడవారిక్కఁడే దొలఁగి యూరకుండిరి. ఈపురుషునకు రాజునొద్ద నాఁడాంతఃపురమునఁగుగల స్వాతంత్ర్యమును, చనవు నెల్లవారికెఱిగిన మగుట నెవ్వరు వానినిఁ బ్రేమురాఁడరు. అట్లు మెలమెల్ల మెట్లులన్నియు నెక్కి యంతస్తునెనుక నంతస్తుదాఁటి కడమేడమీఁద స్ఫటిక శిలావినిర్మితమై తళుకొత్తు తెఱఁగిఁబింబము గనఁజేయు నొకవోట నించుక నిలిచి యరమీయఁబడిన తెలుపుసరమునుండి లోనికిఁ దొంగిచూచి మహారాజు ఏగినానిలలో నొకదెఱఁగో రహస్యము మాటలాడుట యెఱిఁగి యది యవసరమగుపర్యంకికిఁజక తెలుపులఁ దోసికొని శుభ్రాలుఁ లోనికింజనియె.

చని సవినయముఁ బ్రభ్రమచిత్తంబుతోఁ కరములుమోడ్చి కట్టదుట, నున్నతపీఠమునఁ సుఖాసీనుఁడై యున్న జరాసంధుని చరణారాధనములకు మ్రొక్కి యావి కన్నులనెత్తుకొనియెను. పాదములఁబైనున్న రణార్ణవుని జేవనెత్తి జరాసంధుఁడు తనపక్కఁ నెఱిపీఠమునైఁ గూరుచుండ నియమించి యెట్టిదో కార్యవిశేషమున నాతఁడువచ్చుట యెఱిఁగి మంత్రికి సత్వరము సెలవొసఁగెను. అనంతరము రణార్ణవుఁడు గుశలమడిగి రాజు పురవార్తల వినఁ గుతూహలము నొందుచున్నట్లు ముఖవైఖరి తెఱఁపుటయు వారిరువురు నిట్లు ముచ్చటించిరి.

జరా—కుమారా! గిరివ్రజమున జరుగుచరిత్రములన్నిటిఁ జూపుట్టి నిలువుటద్దమువై నీవు నాకడనుండఁబట్టియే యింతనిర్విచారముగా నేనీమహాభారమును వహించుచున్నాఁడను. నగరిమునఁ బ్రో

త్తగఁ గొందఱు వాసుదేవానుచరులు బయలుదేరుచున్నారు. వారి నిర్మూలించుట మనకు మొదటిపనిగదా.

రణా—దేవరవారియనుగ్రహము నాపయిఁ గలుగ నేను స్వామికార్యమున నపరిమత్తుఁడనైయుండి వాసుదేవానుచరులపయిఁ జిచ్చు ఱపిమగులాగునఁబడి, కూకటివేళ్ళతో వారినందమొందించెద.

జరా—ఇప్పుడేనయిన వింతల విన్నవింప వచ్చితివా? యూరిక మాఁడ నరుదెంచితివా?

రణా—నిమిత్తములేక యిట్లువేళల రణాగ్నివ్రఁ జొన్నఁడేని మిముదర్శింపనచ్చునే? మునుపటివానికన్న నెక్కు డు చిత్రమైనదియు, ముఖ్యమైనదియు, ముందుగా విచారింపఁ దగినదియు, నగునొక యంశమున్నది. నాకు మూఁడునాళ్ళకిందట మొగలిరేకుపై లిఖింపఁబడిన యుత్తర మొకటి చేఁజిక్కినది.

జరా—కుమారా! ముందుగా లేఖ ననుఁజూడనిమ్ము. నామనసు తత్పరపడుచున్నది.

రణా—అయ్యా, నేనే యీలేఖను జదువువాఁడ నాము వాక్యసందర్భములను, దానియందలి యంశములను జక్కఁగా బరిశీలింపుము. చదువుచున్నానిదిగో వినుండి.

"త్రిలోకసుందరీ! నాఁడు గోరువంక నిమిత్తము నిన్నుఁగలసికొని నీముఖారవిందము గనుగొనుటమొదలు నాహృదయము నిన్ను విడువదు. నీకును నాపైఁగరుణ యించుక కలదని కర్ణాకర్ణిం బలుమారు వినియున్నందున విదేశమునఁదుండియు మునుముందు నేను నీకు లేఖ నంప సాహసించితి.. మనసమాగమము సర్వవిఘ్నముల నసంభావ్యమని తోఁచెడు. ఈకార్యసంఘటనమునకుఁ జుమీ యేనిట్లు వెడలి నామిత్రుఁడును, నీకు సర్వదా మేలుగోరువాఁడు నగు నొకపుణ్యపురుషుని సందర్శింపవచ్చితి"

జరా—ఇని కేవలము కాముకవ్యాపారముగ నున్నది. ఇంకు ద్దేశింపఁబడిన యంగన యొకని యిల్లాలో, కన్యయో తెలియరాదు.

రణా—దేవా! ముచ్చటయంతయు ముందున్నది. ఉత్తరము సందలి మిగిలినభాగముకూడఁ దమరు చిత్తగింపనలయును.

"భర్త, మరణమునొందను నుపాయమును నన్వేషించుటలో నీ దాసుఁడు మెలఁగువగ వతిఁచుచున్నాఁడు. మనరాజ్యలక్ష్మికి నైధవ్యము, మనకు గళ్యాణమును నేకముహూర్తమునందె యయ్యెడునని నాయుఁబొడకట్టుచున్నది. ఊరక బేల్నై చింతింపవలదుసుమీ?" అని యుత్తరమందున్నది.

జాబులోనున్న కొదువ మాటల వినునప్పటికన్న నీకడపటి వాక్యములు వినినప్పుడు జరాసంధుని ముఖము జేవుర్పించి యెల్లప్పుడు చూచు రణార్ణవునికే మది నతిభీతిగొలుపఁ జొచ్చెను.

వజ్రపంజరముచాటున నతిదృఢమై యాయుధసంఘట్టనమును తన నెమ్మేను బిట్టబుకఁ గలిపింపఁ బటుపట పంక్లుప్తిచేయు "రే. రే. దురాత్ములారా రాజద్రోహులరు మీరులకాంతలు, నైధవ్యము వహింపకమున్న, మీరందఱు యదుగృహమునకు నతిథులుగఁ జనకమున్ను సర్వోధారణీ చక్రమునగలఁ రాజచక్ర మట్టుడికిన ట్టుడుకకమున్న రాచపురు గనుపేరుగూడ నశియింపకమున్న మగధరాజ్యలక్ష్మికి నైధవ్యము ప్రాపించునే! రణార్ణవా యీ కేతికే దళ మేమరాత్ముని యింట నెవనిచేత నెన్నండు సీకులభించెనో ముందుగా ఱుగఁజేయుము. ఈ నాయులుకచే రాజద్రోహులు మనగిరివ్రజమున నింక నుండరుసుమీ" యని తనమందిరములు, మేడలు, ప్రతినాదముసేయు గంభీరస్వరముతో నాతఁడు పలికెను. రాజునకుఁ గోపాగ్ని జ్వాలలుగా మండుచున్నతతి నందు సమయోచితముగ సమిధలు తగిలించుట రణార్ణవునకు వెన్నతోఁ బెట్టిన విద్యయగుట నదను దాఁటనీయక, నిజానిజములు నిదానముగా

బరిశీలింపక పాపపుణ్యములకు వెఱవక, తన మందబుద్ధికిఁ దోచిన తెఱఁగున నిట్లని యూతఁడు విన్నవించె. "మహారాజా! ఈ లేఖ వ్రాసినవాఁడెవ్వఁడో నిర్ణయించుటకుఁ నాకుఁ బ్రస్తుతము తగిన యూహారములు గానరాకున్న వయినను నామెఱింగిన యంతవట్టు తమగల యనురాగము, నాచేఁ జెప్పింపకపోదు.

మూఁడునాళ్ళక్రిందట నుషఃకాలమున తమకర్త్యంత ప్రేమాస్పదుఁడగు విజయసేనుని యింటికి జయసేనుని సందర్శించునిమిత్తము మెల్లమెల్లనరుగుదెంచుటకు నాకంటికి జయసేనుఁ డగపడఁడయ్యెఁగాని యొక పీఠమునిండ నీమొగలిరేకు చిత్రితములైన వర్ణములతోడఁ గానన య్యె. అట్టివి కంటికిఁ గాననగుటయు నాచేఁజిక్కుటయు నొక్కమాఱె యగునని తమతో వేఱుగ నేను విన్నవింపనక్కఱలేదు. "రాజకార్యమున దొంగతనమొనర్చినను దాన దోషము వాటిల్లదను దృఢవిశ్వాసముతో దీనిని సంగ్రహించి యేలినవారి కర్పించుటకు నామనను మనసులోలేదు. ఈయుత్తరము మనపురమున నవివాహిత యగునొకకన్యఁ గూర్చి యొక తేజోలావణ్యరాశియైన రాచపట్టిచే వ్రాయబడినదనియు నాతఁడు ప్రస్తుతము దేశాంతరమున నున్నవాఁడనియుఁ దన హృదయపీఠమునఁ బాములోనియున్న యాయింతి కోఁబిమ్మని జయసేనుని బంపియుండవచ్చుననియు నాకుఁ దోచెడు. మీఁద దేనిఁ చిత్తము.

అనవుఁడు మగధేశ్వరుఁ డాశ్చర్యము నాగ్రహము నేకకాలమునఁ దన్నుబురిగొన నాకు బాల్యస్నేహితుఁడగు విజయసేనుని సందర్శించి జయసేనుఁడుగూడఁ గుట్రలోనివాఁడని యనుటకు నాకు నోరాడకున్నది హా! జయసేనా, మగధరాజ్యలక్ష్మికి సైదోడవైయుండి వాసుదేవ బలరామప్రముఖుల సంగరమున నిర్జింతువని యెంచితిఁగాని యిట్లు నిష్ప్రయోజకముగ సంబంధములేని కుట్రలంజొరఁబడి నాకోపాగ్నికి మిడుతవైనే కాలమృణము నొందుదువని తలంపనైతి. అల్పాయుష్మంతుఁడవగు

వగునిన్ను దలపనాకుఁ గోపాగ్నిలో జాలిపొడముచున్నది. విజయసే
నునకుఁ బుత్రశోకమహాదుఃఖమును శాశ్వత మగునపవిందఁదెచ్చు శ
త్రుండవెకాని పుత్రుండవుకావసుమా!" అనిపల్కి యాక్షణము జయ
సేన విజయసేనుల నిరువుర నెంటఁబెట్టుకొనిరమ్మని యిరువురు సేవకుల
నంపఁదలఁచి మఱల నట్టిపని కానవ్యకతి లేదని, మరునాఁడుదయమునఁ
బ్రభానవర్గముతోఁ దగుమోచనమునల్పి, విచారింపనచ్చునని గణార్ణవు
నితోఁ గొంతసేపు ముచ్చటించి వానినింటికిఁ బంపెను.

ఎనిమిదవ ప్రకరణము.

నాఁడు కేతకీదళమట్లు లఘ్వశ్వమగుటను జయసేనుఁడు రాజలే
ఖుఁడని రాజలేఖకున్నఁ దారామతిమీఁదఁ గట్టియనుమాన మూనిరేకు
నిమ్మని దాసినిఁ గొంతతడనడిగి భయకంపితయైను యామె నిశ్చలురు
గాలుగా నామెనువిడిచి కడుదిగులు గొనియుండెను. సాయంకాల
మగుటప్పటికి జయసేనుని మొగమంతయుఁ దొంటివికాసముజ్జగించి,
నిట్టూర్పులు యావిరిచే వన్నెసడలి మలినమైయుంటయుఁ, దండ్రి, యాతని
మెడ నెదియో భయము కలుగఁజని వానివిషయమై యత్యంతము
జాగ్రత్తఁ వహించి యారాత్రి మేలుకొని తనసంగతి కుమారుఁ డెరుగ
కుండ నప్రమత్తుఁడై మెలఁగెను.

అప్పుడు రమారమి రెండుయామముల రాత్రియై యుండునోపు.
అంతటి మనసునందలి కలఁతయను మున్నీరు పెల్లుబ్బి పొరలు కతమున
దివ్వున జయసేనుఁడు లేచి దేవినింబిలుఁనక తలుపులందెఱచి యుత్తరీ
యముఁగూడ గదిలోన వదలి యిలువిడిచి యెంటరిగఁ జనుమండెను.
అనిమిషమున నతని మొలలో నాతఁడు సర్వకాలసర్వావస్థల ధరియిం
చు కత్తియుఁ దండ్రి కొన్నినాళ్లక్రిందట ముద్దుగా వ్రేలనిడిన పచ్చల

యుంగరము దక్క నితరవస్తువు లెవ్వియులేవు. విజయసేనుఁడు కుమారునిచేష్టలఁ గనిపెట్టియుండియుఁ జెవులకింపుక వినఁబడి వినఁబడకయున్న తలుపుచప్పుడువ్యముగా భావించి, బద్ధకముచేఁ గదలఁజాలకయించుక సందేహించి మరల నదియేమో చూడవలయునని లేచి కొడుకు నిజస్థానమునం దగపడకుని కెంతయుఁ దొట్రుపాటునం దలవాకిటికింజని చూచునప్పటికి వడివడి జయసేనుఁ డెందులకో యరుగుచుండెను. సేవకులను దనసహాయార్థము రమ్మనిపిలువ వ్యవధిలేమి విజయసేనుఁడు దానొంటరిగ నలఘిత్తుఁడై కొడుకువెంటఁ జనుమునాతనిగమ్యస్థానము నెఱుఁగఁదలఁచెను. నిష్కాముఁడై యందఱువిడిచి చను శుకమోగి వెంటనంటి తిరుగు బాదరాయణవినుతమున జయసేను వెంట విజయసేనుఁ డరుగ నరుగఁ గొండొకసేపటికి నెట్టయెదుట వికసించిన కల్వలుగల్గి, ముకుళించిన తెలినమ్ములుగల్గి, యలసి సొలసి వచ్చు బాటసారులందేర్చు తేటనీరుగల్గి నలుగట్లబారుతీర్చిన జోదుల పగిదినున్న చెట్లుగల్గి వారివురకు మనోవ్యథల మఱపించు నొకసరస్సు గాననయ్యెను. గప్యూతి దూరమున నది పొడగట్టుటయు, శీతలజలకణములతో వియ్యమొంది పుష్పాదులతో ననఁగిపెనఁగి, దక్షిణ దిశనుండి వెడలెడు మలయమారుతము దండ్రిగొడుకుల నానందవార్ధి నోలలాడించెను. ఆనందముఁ బయికిఁదోచనీయక జయసేనుఁడు మూఁగచాపున నోరెత్తక ముందు సాగిపోవుచు నాకొలఁకునఁ జూరిఁబడి మీఁగాళ్ళు, చీఁమండలు, పిక్కలు, మోకాళ్ళు క్రమమునఁ దడియునట్లు లంతకంతకు లోతుగఁ జనుచుండెను.

ఆజలాశయమునఁ జొచ్చి బలవంతముగ ముద్దులపట్టి యాత్మహత్య గావించుకొనునో యనుభయమును, భయముతోఁ దొట్రుపాటునుఁ దన్నుబుజ్జగింపుచు, విజయసేనుఁడు పట్టరాని కసుపుదీపించే గనుఁగొలకుల వెచ్చనినీరు గాఁగ గొలఁకులోనున్న కొడుకు నుద్దేశించి

"వత్స! నఖలు సాహసమే నఖలు సాహసమ్. అహమస్మి అహమస్మి" యని గీర్వాణభాష యతని కభిమానభాష యగుట నందు నుండలించెను. అమాటలు విని యవధిపడి జయసేనుడు వెనుకకుఁజూచి తన వైపు వచ్చుచున్న యాపురుషునిఁ బొడిగని తెలిసినకన్న మాయక వాని వైపొక్కరీతిగఁ జూడనారంభించెను. అంతలో విజయసేనుఁడు పరుగెత్తుకొనివచ్చి కుమారుని చేయిపట్టుకొని "వత్సా! ఇదియేమి సాహసము. నీకేతికిదిన్నృత్తాంతమంతయు రాజలేఖ నాకు విన్నవించినది. తారామతియు దాసియు నిందు నిర్దోషులు. ఆత్మహానిని యొనర్చుకొంట పౌరుషమే? నినునమ్ముకొని దినములకై యెదురు చూచుచున్న నన్ను సుఖజలధినిముంచి యూజలముల నీవు పడిదలఁచితే? రా నాయనా" యని తటాకముచుండి బెట్టికిఁ దీసికొనివచ్చి యనేక ప్రశ్నములాతని నడిగెను. కాని యందొక్కదానికేనియు నాతఁడు ప్రత్యుత్తరమొసంగక బొమ్మవలె కనులప్పగించి చూచుచుండెను. కుమారుఁడు మన్నప్పుడు కూరుచుండుటయు, నిలువుమన్నప్పుడు నిలుచుటయు, నాగినమవుమన్నప్పుడు నడుచుటయు మొదలగు చర్యలేకాని వానికి నోటిమాటలు లేవయ్యె. ఈ నైపరీత్యముఁజూచి కుమారునకు మనోనైకల్యము కిత మున మతిచెడినదని తండ్రి నిశ్చయించి తగిన చికిత్సలఁజేయింపఁ దలఁచి యంతనఱకు నిది రహస్యముగ నుంపఁడిగునని ప్రియపుత్రుని నొకచాటు గిదిలోనుంచి తలుపుమూసి తద్ద్వారమునఁ దానుఁ గావలియుండి యేదేని లోపలికిఁ జనసీయకుండెను.

అట్లు రణాగ్నివ్రయము జరాసంధునకు మొగలియాకు బాబునొసగి చెప్పులలోఁ గొండెమను విషముఁబోసి యుంచాతి యరిగినపిదప రాజుమరునాఁడు వఱువాతలేచి యంతిపురమునడాగిఁ యుదయభాస్కర బింబమొయనునట్లు లారణ్యమునఁ బెరయు మఖవైభవితో నొకచోటఁ గూరుచుండి జయసేనవిజయసేనులఁ దోడుకొని రమ్మని యిరువురు యమ

దూతలవంటి కింకరులనంపెను. అప్పటికి జయసేనునకుఁ జిత్తచాంచల్య ముదయించి మూఁడుదినములయ్యెఁ. స్వామికార్యతిరేగాని, పిలువనంపిన కారణములం దెలుపక రమ్మని త్వర పట్టుదు నిరువురు సేనకులుపచ్చి నిలుచునప్పటికి విజయసేనునకు నేమికర్తవ్యమునునో గుండెలు చెదరిపోయినవి. సేనకులు పెట్టుకొందరరఁ జూడ సీతెనిక్కమహాగ్రము నెమ్మనమున నెంతయుంబొడమికొనవా మొదటఁజేయ నాతఁ డిట్లని తనలోఁ చింతిం-పసాగెను. ‘అక్కటా! మహిధవుఁగానున్న కుమారుని మహారాజునిన్నిధి క్లేశితునిగా నిపోపువాఁడను. ఈసేవకులు నన్ను ఖండఖండాడ నెన్నఁడో మామీఁద పగతోఁ గొండెములు చెప్పి యులుకఁ బడవించిరట్లు కానఁబడుచున్నది. అయినను విజయసేనునకు నాయాస్థులలోఁ ధైర్యము మిక్కుటమని మనిజనులు చెప్పకొనువాక్యము నేఁడు నిజముగావింపయున్నంటిని. నాతెనయుఁడు వాసుదేవుని పాదారాధీవముల మొదలినుండియు నమ్మినవాఁడుకదా” యని కొమరుఁడు బిలుచుకొనిపోక తానొక్కఁడె యరదమెక్కఁకఁ సేనకులతోఁ గాలిడకఁ గోటకుఁ బయనమ్మయ్యెను. సేవకులు మెల్లమెల్లన వానిం దోడుకొని రాజునెదుటికిఁ గొంపోయి విడిచిరి. విజయసేనుఁడును దాను బలుమాఱు చనిన యీయంతిపురమునకుఁ దొంటివలె నాహ్లాదముతోఁ జనక మెయికిఁ లాగుచున్న యంతఃకాన్తితోఁ జనముంటటఁ గడాఁగ ద్వేమీనఁ భుజపాశీకారవ్యయము నమను మగధ రాజ్యలక్ష్మీయను సిద్ధాంత కన్యకఁ చిందులుకొక్కఁ నునునగు నిజశీమువంటి విశాలనక్ష్మలముతోడను, మొగమను నచ్చపుటద్దమునుండి వెలికిఁ బ్రతిబింబించు కోపాగ్ని జ్వాలాకాంతియో యను సుదియమొదవించు ముఖ్యైఖ్యతోడను, రాజసు కార్యోన్ముఖమును నీతిశిక్షణమును జంటగా మూర్తీభవించినో యనిపించు తేజముతోడను మూఁపుచున్న జోరిగాఁచి యెదుట నిల్చి జోహారొనర్చెను. రాజసభలో విజయసేనునకు మున్నెంతయు గౌరవముండెను. నాఁడు జరాసంధుఁడు విజయసేనునిపైఁ బొడమిన కినుకఁ చే

నాతనికిఁ గూరుచుండఁ బీఠమొసఁగక ముసుపటోయట్లు చిఱునగవు మో
గమున సంకుచింపఁ బలుకరింపక, తొంటిచవవాతని కొసంగక రూఢిమీఁడ
ణములతో నాతని కిట్లనియె. "విజయసేనా! వాసుదేవ పక్షపాతియైన
నీకుఁ బ్రీతి కొదుకెక్కఁడ."

విజ—దేవా! క్షమియింపుము. నాకుమారుఁడు గృహామునఁ గ
లంత కలతమునఁ జిత్తచాంచల్యము నొందియున్నవాఁడు. అందుచే
రాలేదు.

జరా—మగధరాజ్యలక్ష్మికి నైధన్యము సంఘటించుటలో నీకుమా
రుఁడు కడునవ్రీమత్తుఁడై యున్నాఁడుగదా. అతని కీచిత్తచాంచల్యమేలా?

విజ—రాజభక్తికి నిధి యగు మాకుటుంబమునఁ మహారాజు
గారి కట్టియసుమాన ముదయించుట మాదురదృష్టఫలము.

జరా—రాజభక్తికిఁ గాదు. ఇప్పుడు రాజద్రోహమునకు నిధి.
భక్తిమాట యటుండనిమ్ము. ఇప్పుడు ముఖ్యముగా నీకుమారుని నిమి
త్తము మేము వాతఁ నంపితిమి. అతఁడు చిత్తచాంచల్య మొందినను
సరియె, ఏమయినను సరియె, వచ్చితీరవలయుఁ జచ్చితీరవలయు—ఓరీ!
నలుప్రురు సేవకులు విజయసేనుని యింటికిఁజని జయసేను నొకబండిపైఁ
గూర్చుండఁబెట్టి సత్వర మిటకుఁ దోకుఁగొనిరండు.

అని భటుల నంపుచుండ విజయసేనుఁడు చూచుచు నూరకుం
డి రాజుమాట యథఁమగాక చింతిల్లుచుఁ గుమారునిదెస నాసవిడిచె
ను. అట్లుకొన్ని నిమిసములు జరాసంధ విజయసేను లొండొరులతోఁ
బలుకక మనోగత కోపదుఃఖములకు లోనై యుండునప్పటికి వాకిట నె
ద్దియో యరదము నిల్చినచప్పుడు వినఁబడి విజయసేనునకుఁ దనకుమా
రుని దురవస్థ సమాపించెనుసని విధి చాటువమ్మ చెప్పనవలెఁ దోఁచెఁ.
అంతఁ గొన్ని నిమిసములకు జగము నెఱుఁగక యున్నవాని, వివర్ణవ
దనుఁడగువాని జయసేనుని సేవకులిరువురు తోడుకొనివచ్చి రాజముం

దర్శనీలువఁబెట్టిరి. మహారాజునొద్ద గౌరవము భయము భక్తియు రనె పునట్టి విజయసేనకుమారుఁడు నేఁడు రా జఁడుస్టట్లు దలంపనివాఁడు ఓలె, నిశ్శంకముగా ముఖమెత్తి చూచుచు బెదరిన యాలబోతువిత మున తెప్పవేయక యూమాగధుని జూడసాగెను. మగధరా జాతనిము ఖమ్మై ఖరి నవలోకించి విస్మితుఁడై యించుక చూచి "శరీరమున నెట్లు న్నది? అలాగున నున్నావేమి" యని యడిగెను. జయసేనుఁడు యథా పరికారముగఁ దన్ను గానియట్లు లూరికుండెను. అంతట శాంతినొందక జరాసంధుఁడు మొగిలిగేకు జాబునుఁగూర్చియు, మగధరాజ్యవ్యవహార ములఁగూర్చియు, ననేకప్రశ్నలడిగి నిరుత్తరుఁడగు జయసేనునిపై నెం తయు నలుకఁబూని నిందించి యొక్కొకమా అతని విలక్షణపుఁ జూపు లకు నగుచుఁ దుదకు విసిగి యిట్లనియె. "ఓయీ! విజయసేనుఁడా! మ గధరాజ్యమున కపాయము సూచించు మాటలుగల యొకమొగిలియా కుజాబు. నీకొమకునెద్ద మాసేవకులలో నొకనికి లభించినది. నీతనయుఁ డిదిఱుకే వాసుదేవానుచరుఁడన్న నానుడి జగత్ప్రసిద్ధముగదా! అందుచే నాపైఁబన్న బడిన దుస్తంత్రింబులలో నీపట్టిచేఁ పనిచేయుననుమాట వి శ్వాసార్హము. ఇప్పుడిజయసేనుని యం దారోపింపఁబడిన చిన్తాచాంచ ల్యము, కుమారుని పాణిపీడనాపేక్ష నీవు బోధించిన మంత్రిమో స్వయముగా నాలఁడే యభ్యసించిన విద్దియయో మాకుఁదెలియకున్నది. అంతవఱకు నీతనయుని శత్రురాజమండలముతో గారాగృహ బద్ధుఁ గావించెద. నీవుసీగృహమున కరుగనచ్చు. ఓరీ యెవఁడురా యక్కడ! ఈజయసేనుని. జెజసాలనుంపుడీ" యని యానతిచ్చి పీఠమునుండి లేచెను. విజయసేనుఁడు గొడ్డలిదెబ్బల నేలరాలు స్నృక్షువలె మూర్ఛి ల్లెను. జయసేనుఁడు తొంటియట్లు కంటఁజూపైకాని నోటమాటలేక ర మ్మని సేవకులు చెజసాలకుఁబిలువ నింగిగోవువలె వాఁడెటఁజనియెను.

తొమ్మిదవ ప్రకరణము.

నాగవల్లి యూరేయికలంత నిద్దురనొంది కోడికూత వినఁబడున ప్పుడు మేలుగాంచి తానొనర్చిన దుస్తరప్రతిజ్ఞలను దలఁచుకొని యట్టికార్యము తాను సాధింపనలవియగునాయని తన యశక్తతకును జేయవలసిన కర్జమునందలి కష్టమునకును వగచుచుఁ బ్రభాతమయిన వెనుకఁ జిత్తము కార్యాయత్తము గావించి దేహము గృహకృత్యములకు నప్పగించెను. అట్లు తనకార్యసాధనతకు నుపాయముపయి నుపాయముమెదకి వానియందు దనకు వాటిలు నపాయములను దూరదృష్టిగలిగి యెఱుఁగుచు నాలుగుదినములు రాగలతికతోడను, గుణోత్తమతోడను బుద్ధి యైదవనాఁడు నిశి భోజనానంతరము నెచ్చెలులకిమ్మనకు నిట్లనియె. "పూలచెండుమాట రోహణునడిగితిని. అతనిం గాలుకదువులు బట్టుకొని నే నెంతయుల బతిమాలి యీరహస్య మన్నులకు నెఱుఁగఁజేయునని యెన్నోబాసలు చేసి యముగఁగా నాతఁడు మిగుల కష్టముమీఁద నాతో నిట్లనిచెప్పెఁ:—

"ఓనాగవల్లీ! దీనివృత్తాంతము కడురమణీయము. నీకుఁజిందు నేనెఱిగిననాఁటికిఁ బూర్వదినమునఁ గడసంజయగుతఱి బేరగాండ్రతోఁ బూలవికియించుసందడిలో నేనుండ నాచెవులకు "నారాయణ నారాయణ" యుశబ్దము వినవయ్యెను. వెంటనే బేరగాండ్రని నించుక తొలంగుడని చూచునప్పటి కొక్కసన్యాసి నాదృష్టిపథమున నిలిచెను. కోటికలనెల్ల జయించిన పరివ్రాజకులు, గాముకజనోపభోగ్యము లగునెత్తావి పువ్వులు గొనవత్తురా యని నేను సందేహమొందు లేచి వందనమొనర్చి స్వామీ యిందు వేంచేయుఁడని పూలబుట్ట నిడుకొను ముక్కాలిపీట నాయనకొసంగి కార్యమున్నఁగాని మహాత్ములు నన్ను భోలు నల్పుల ననుగ్రహింపరారని నిశ్చయించి బేరగాండ్రనందలి నడి

వడినంపి యాస్వామి యమగ్రహమునకు వెదురుచూచుచుఁ గాలుదుట నిల్చితిని. అకారముడాల్చిన వినయముచాటున నిలువఁబడియున్న నన్నుఁ జూర్చుండుమని యానతిచ్చి యాయతి "నీవా రోహణకుఁ డవ్" వని యడిగెను. దేవరవారు సెలవిచ్చినట్లే యీ తమసేనకుఁడే రోహణకుఁడు స్వామీ యని వేనంటిని. అనంతరము మహాత్ముఁడతఁ డు నన్ను నఖశిఖపర్యంత మొకమాఱు చూచి యంగడిమీఁద నెవ్వరు శేషుగదాయని యడిగి "రోహణకా! నీతోఁ బరమరహస్యమొండు చెప్పుదవచ్చితి. నాయుపదేశింపఁబోవునదియు, నీవొనర్పనలసినదియు పగుకార్యము దైవహితము. దీనిందప్పక నెరవేర్తుననియుఁ గుట్టుదాఁ ఫగలననియుఁ బ్రమాణమొనర్తువేని నావచ్చుపని నీకెఱింగించెద" ఆవనుడు బ్రహ్మతేజముట్టిపడ నెదుటివారి వాగ్బంధనముసేయు నాత ని మొగమ్ముసారు నాడెందమునఁ గొత్తబత్తి గల్గించుటచేఁ దప్పక యట్లు సలుపువాఁడనని యతీశ్వరుని పాదములఁ గొట్టి భాసచేసి సిద్ధ ముగనుంటి. అంతటనాతఁడు కమండలములో రెండువేళ్ళఁ జొనిపి యొక తెల్లనిమొగలిరేకు నీవలకులాగి తన కాషాయవస్త్రములతోఁ జాని తడియాఱుదుడిచి నాతో "రోహణకా! కలదుగదా యీనగర మున సౌందర్యతిలకాభిధానయగు గుణోత్తమ. ఈయుత్తర మాపుత్త డిబొమ్మ కెట్టులేనియు నందఁజేయవలయు మన పరిసంగ మన్యులచెవు లఁ బడఁగూడనట్లు మొగలిరేకు నెవరికంటఁ బడఁగూడదుసుమీ" యం చి యిచ్చి నాచేతికిచ్చి "ఇక్కడ నే దడయరాదు. గారీమశమునందలి సన్యాసులు నానిమిత్త మెదురుచూచుచుందురు. ఈ యమరహిత కార్యము నిర్వర్తించు భాగ్య మిందఱు వర్తకులలో నీకొక్కని కబ్బి నది. జాగ్రత్త" యని చివ్వున నంగడిమీఁదనుండి లేచి నాలుగడుగు ల్లు సాగనంపఁబోయిన నన్ను రావలదని నిల్పితిరస్కరిణీవిద్యచే నన్ను శ్యుఁడయినయాదిరి నెటులో చనియె. అగ్నిహోత్రుని యట్టినువంటిళు

ముఖవర్చస్సుగల్గి నిలుకెల్లఁ బూయఁబడిన బూదియకాని వేఱొక
యైశ్వర్యమునెఱుఁగక, కాషాయవస్త్రముల ధరియింపుగాక యొండొకరాగ
మెఱుఁగక, వేల్పుకేరుడించి వేడికన్నడాఁచి, మేనితెల్పు, మొడనల్పు
గుట్టుపఱిచి, పులితోలు ముమ్మొనవాలు నింటమఱచి, లేతనెలను లే
డిపిల్లనువిడిచి, నింకు మగవేషముతో నేలగుమ్మఱు శంకరుఁడేమో
యని నాకాతనియందు భయముభక్తియుఁ గుదిరినందున నాతఁడానతి
చ్చినభాతి మరునిచేతి చికిలిబాకుఁబోలు నాకేకు చెండునండమర్చి నీకి
చ్చితిని. "నాగవల్లీ! ఈవృత్తాంతము పరమగోప్యమునుమీఁ. నీవు
నోరుజాఱి నెచ్చటనైన దీని నూఁదితివేని నిర్హేతుకముగ నేను యతి
శాపహతుఁడనగుదునుమీ! నన్ను మిగుల జాగ్రత్తతో వర్తింపఁజే
యవలెనని యాతఁడది యమరకార్యమనియెనేకాని యది నిక్కమరసి
చూడఁ గాముకవ్యాపారము. ఆకేకుపై నక్షరములు లిఖియింపఁబడినవి.
నేను జదువను వాయను నేరని వర్తకుండనగుట నేమివాయఁబడెనో
యెఱుఁగనైతి. మీగురోత్తమ యాలేఖ "జదువుకొనియెనా" యని రో
హణకుఁడు దశముచరితార్థము పూసగుచ్చినట్లు నాకరమరలేక తెలుపుట
యు, నేనును, గొంతగాంభీర్యమువహించి రేకుపోయినదని వానిచెవులవే
యక కేవల మబద్ధమాడక పాముచావకుండఁ గఱ్ఱవిఱుగకుండఁ బ్రత్యు
త్తరము చెప్పివచ్చితిని.

నాగవల్లిచేసిన యుపన్యాసము గురోత్తమను దత్తఱమొందఁ
జేసి రాగలతికను విషాదమున ముంచెను. అందు గురోత్తమ "హాచె
లులారా! మనమనుకొన్నదానికన్న మిన్నయగునంశములు నేఁడు
నాచేత వినఁబడినవి. ఈయుత్తరము దేశాంతరమునందుఁ బ్రస్తుతము
గొన్ని కారణములవల్ల వసింపుచున్న మనమిత్రుఁడు వాసియుండు.
అది యీజరాసంధ పక్షపాతులగుచెనంటులచేతఁ జిక్కునేని చంద్రపా
లుఁడు హతుఁ కతమునను, మనమిత్రులు మనకతనను నెంతయుఁ దుఃఖ

పడుదురుగదా? హా! యెంతకష్టము. అది కిమ్మఱి నా కెట్లుల భించు, నేమి యుపాయము?"

అనవుడు రాగలతిక మూతి యీవలకుఁ ద్రిప్పి కోపమున "మాతాత నాకగపడుటయు, నాగవల్లికేకు మరలఁ దెచ్చుటయు నొక్కఁ డాఁడె. నీకన్నీరు దుడుచుటకు నాగవల్లి యల్లిన యల్లిబిల్లికల్లలకు నీపూరిక యివ్వికభ్యారెదవు. గుణోత్తమా! నిన్నుబోలు బేల నాకేలో కంబునఁ గానఁబడదు. ఏవానిచేత నిది చిక్కియుండు నాతఁ డందుండు పలుకుల కర్థముగాక చింపిననుజింపు. అది లోహదారు నిర్మితముకాదు. కావునఁ జిరఁగి యీపాటికి నామావశిష్టమైనను గానొప్పు. నాగవల్లి తన్నుఁ గనుంగొనుదాక లేకు కనిపెట్టుకొనియుండునా!" యని నిష్ఠు రోక్తులు, నిరుత్సాహజనకముగఁ బలుకఁ జొచ్చెను. అంతట నాగవల్లి మెల్లమెల్ల రాగలతిక కుత్తరముఁ జెప్పనట్లు! గుణోత్తమ చిత్తైకాగ్ర్యము దీర్చినట్లుకూడ నుండవలయునని, యిట్లనియె "అమ్మా! నాకల్లలు పొల్లుపలుకులు, చిన్నతనమునుండియుఁ జెప్పులు తడకలుకట్టునట్లు విని విసివియున్నారు. ఇంకఁ గొన్ని నాళ్ళుకూడ నాలకించినఁ దొంటిక న్న నెక్కుడుకీకు మీకురాదు. పుట్టినవెనుక యజమానురాలియెడల నాయొనర్చిన నేరమిది యొక్కటియేయని నాయభిప్రాయము. దీనికి నేనొక్క యుపాయముఁ బన్నితి. గిరివ్రజపురమునకుఁ గ్రొత్తగా జ్ఞాన నిధి యనుపేరుగల యొకి పరివ్రాజిక వచ్చి యెచ్చటనో విడిసి యున్న దఁట. ఆమె భూతభవిష్యద్వర్తమానవేదిని యనియు నడిగిన సందేహ ము లున్నవున్నట్లు తూచాతప్పకుండఁ జెప్పుననియు వాడుకగలదు. ఆ మె నిండుజవ్వనమున నున్న యంగనయగుట దుశ్శీలురగు పురుషుల కంటఁ బడనొల్లకయో యింక నెందునకో తెరమఱుఁగున నుండియె ప్రత్యు త్తరము లొసఁగునుగాని స్త్రీలకయినఁ గానఁబడదఁట. జగదీశ్వరి యగు భవాని ప్రసాదమున నాపరివ్రాజికి యిట్టిమహిమలకుఁ బుట్టినిల్ల

య్యెనని చెప్పదుకు. నేను రెండు మూడు మాసములలో నామె దర్శన ముచేసి నాసందియమడిగి తెలిసికొని సీమనోరథమును నెరవేర్తును."

ఎట్లయినఁ గార్యముసాధించుటయె పూనికగా నేర్పఱుచుకొన్న చెలికత్తెను బుల్లవిఱుపు మాటలాడి యుల్లము రాయిచేయుటకన్న నా మె పూనికకుఁ దోడుపడి యుత్సాహముఁ గొల్పినఁ గార్యము శీఘ్రసాధ్యమగునని నిశ్చయించి కార్యవాదమునందె బుద్ధినిల్పి, గుణోత్తమ, రూపల్కులకు సంతసించి యటుపేయ ననుజ్ఞ నొసఁగెను. అనంతరము కొన్నిదినములకు, నొక్కనాఁడుదయమున గుణోత్తమ విరిసెజ్జనుండి లేచి యప్పాన్పుపైఁ గూర్చుండి యప్పుడప్పుడే నిద్రమేల్కొను బద్ధకముచే, నావులింతలు మెండుగ నచ్చుచుండఁ గన్నులఁ దుడుచుకొనుచు, పీడివేలాఘ కచభారము జారుచుండినైచి, నిద్రాసమయమున నలఁగుచున్న యొకచోనిడిన చంద్రహారము మరలఁ గంఠమున నుంచుకొని "నాగ వల్లీ! అద్దమొకసారితేవే, అని కేకవేసెను. పిలువఁబడిన నాగవల్లి రెండుమూఁడు పిలుపులకైనఁ బ్రత్యుత్తర మొసంగుటయు, వచ్చుటయు జఱగదయ్యె. ఈలోపల రాగలతిక చేతనున్న పనిమాని యామెకద్దము దెచ్చియిచ్చి "యీదినమునఁ దెల్లవారుటాదిగ నాగవల్లి నాకగప డలేదు. నేనామెను గూర్చి మనజంబుకుని తఱచి యడుగ నాతఁడేదో వివరీతమైనకథ చెప్పుచున్నాఁడు. అది నానోటనుండి వినుటకన్న జంబు కుని ముఖమునవినుట సీకత్యానందము గల్గించునుగాన నాతనిఁబిలిచెద" నని యట్లుచేసెను. జంబుకుఁడు చంద్రపాలుని తండ్రియగు శశిపాదుని కాలమునుండియు నింటనుండుటచే నాతఁడు చేయునది సేవకవృత్తియైనను గౌరవాస్పదముగనుండెను. అతనినొకచోటఁ గ్రిందఁ గూర్చుండు మని నియోగించి గుణోత్తమ నాగవల్లి పోయిన తెరువునుగూర్చి కొన్ని ప్రశ్నములడుగ నాతఁడిట్లనియె. అమ్మా! తెల్లవారుజామున నాగవల్లి నేనిక మంచముమీఁదనుండి లేవకమున్నె నాకడకువచ్చి నన్ను "జ-

బుకా! నాయొనర్చిన తెలివిమాలిన తనమును బట్టి రాగలతిక నన్ను గరము నిందించుచున్నది. దివ్యకుసుమంబు గనుఁగొనఁగలనని పట్టిబీర ములు పల్కితిఁగాని యదికనుఁగొనుట నాతరముకాదు. అందుచే రాగలతిక పోరుపడలేకయు, గుణోత్తమ మొగమునఁ జూడలేకయు, నేనీయూరువిడిచి, యొకవల్లియకుఁజని యందు నసియింతు. నాతెక్కలు చల్లగనున్న నాపట్టెడన్నము దెచ్చుకొని నే బ్రతుకఁజాలనే? నేనిలు. దాఁటుదాఁక నీరహస్యమేరికిం జెప్పక తెల్లవారినపెనుఁక జెప్పము దయయుంచవలయుఁజుమీ" యనియెటకో చనియె. ఇంతగుమించ నేనేదియు నెఱుఁగనని జంబుకుఁడూరకుండెను. పరులవశ మగుకేతకీదళము మరల నాగవల్లి తెమ్మనని గంపెడాసతోనున్న గుణోత్తమ యీమున లివాని మాటలకు నిశ్చేష్టయయ్యె. రాగలతిక తనమాటయే వయిను న్నదికదాయని పరిహాస మొనర్ప నారంభించెను.

పదియవ పరికరణము.

అవనీతలమున వెలసిన వైకుంఠమని భక్తనరులును, దమకోడి మున్నీటనందనందనునిచే నిర్మింపఁబడిన దాఁగుమచోటని వైరులును దేని నభినందించి నిందించి హృదయ సంతుష్టియొనర్చుకొనుచుండి రట్టిద్వారకానగరము ద్వాపరయుగమున రాచవారు కట్టిన పోలులలో విభవమున మొట్టమొదటిదియుఁ గాలమునఁ గడపటిదియు నై తనరెను. ఉపేంద్రునకు రాజధానియగుటనో, దాసజనుల మనోరథఫలముల నవలీలనొసఁగు వాసుదేవ పారిజాతమందుఁ దుటనో విలాససంపద నిది దానికి దీటుకొనుటనో, సత్యభామ నిమిత్తము మున్ను వేల్పురేని నందన వనమునుండి యమ్యతుంగతరువు తెచ్చి పెరటిచెట్టుగా నాటిన నిజమయిన పారిజాతవృక్షముండుటనో యకూపారపరిమళులందఱు నాద్వారకను రెండవ

యమరావతి యని పిలుచుచుందురు. పొగడ్తకుఁ గాక నిజముగ సిరికి నెలవని ఘంటాపథముగఁ జాటఁదగిన యాద్వారకాపురమున కొకరాచబిడ్డ సంజతతి వచ్చుచుఁ దోడనున్న సేవకునితోఁ దనమెల్ల శ్రమపడి పయనముఁజేసిన జాడ మొగముమీఁది చెమ్మట తెలుపఁ గొంత దవ్వు నడచినడచి పురము వెలి యొక చెట్టుక్రింద నాయాస మపనయింపఁ దలఁచి యించుక విడిసి, తనకన్న మున్న దుస్సహమార్గఖేదమున నేలఁ జతికిలఁ బడియున్న శ్రీవిభుని జూచి యిట్లనియె. శ్రీవిభూ! ఎన్నఁడిల్లు విడిచి యెఱుఁగని నీవు నానిమిత్త మింతింతయసరాని బాధల నొందుచున్నావుగదా? పాపము పలుమాఱు నానెంట రావలదని నేనెంత నొక్కిచెప్పినను వినక నాపైఁగల ప్రేమపెంపున వెంటనచ్చి యనుభవించుచున్న సుఖ మిదియే కదా! ఐనను గైవల్యామృత చంద్రమండల మగు భూలోక వైకుంఠ మల్లదె కనుదోయి కఱవ్రేఁగఁ గనఁబడుచున్నది. కన్నులారఁజూడ, మనయిరువుర యాయాస మొక్కమాఱు పటాపంచలయి నశింపఁగలదు" అనిన శ్రీవిభుండును యజమానునికిం దన పై నుదయించు నపార కృపకు సంతసించి వినయము గదుర నిట్లని ప్రత్యుత్తర మొసఁగెను.

దేవా! నేవనమే జీవనమగాఁ గల నేను మీయొద్దనో మఱి యింక నెకరియొద్దనో దేహాయాసము మనోవ్యధయు నొందుచునేయుందును. నాకయి మీరు వగవఁబనిలేదు. ఆగర్భశ్రీమంతులరగు దేవరవారు మీకొఱకే విచారింపనోపు. చెట్టునుండి కోయఁబడిన పూవు చందమున నింటనుండి వెడలినవెనుక మీరు దినకరకరస్పర్శమువలనఁ జెన్నుచెదరి పట్టరాని నెంజిలి నాకుఁ గల్గించుచున్నారు. అని తన నిమిత్తము పొక్కు సేవకుని సమయోచిత శాంతవచనముల నూఱడించి తనవలె నది దూపార్యాణమున డస్సి జేవుఱించిన నెమ్మొగంపుఁ గాంతులచేఁ గకుబంతరాళముల శోణము గావించుచుఁ బడమటి కొండపై నెక్కి

యున్న సూర్యునిగని కనుదమ్ములు విండగు నాతని బింబమునకు జో
హారొనర్చి భగవానుఁడా! లోకబాంధవా! జగత్ప్రియనేతవు. సకలచ
రాచర స్థంతానము పెరుగుటకు మధ్యాహ్నమునగు నిన్ను నే గొని
యాడఁ జాలుదునే! ధరణీనాటకరంగస్థలమునుఁదు, పగలను పెల్లుపెల్లయ
తోయి యను నల్లతెరయు దింపి జంతుసంతానమును గాఢనిద్రాపాశ
ల నందించి యాడింపుచుండు రాత్రిభాగుఁడవు. ఆహాహా! నీ
యాజ్ఞాధీనము నకు శంకగుని లలాటనయనాగ్నిచేఁబడి సంహారమొందిన
నగు నవియే నీదోషములగుచుండి లోకమున నిన్నాస్పదుఁ బెట్టి దానికి
సవతువచ్చును. వేయిబోధ్ధ పాడుఁగాక, వేయికనులచేప్పుఁగాక మే
నెలుఁగులు గల నీ దేహకాంతిఁ గొనఁడ నేనను నావంటి యల్పుఁడను
రెండుకన్నులఁ గని నుతిసేయ నా మనంబుగుట నాపయి నాకుఁ గల యభి
మానమునుబట్టి యని నిశ్చయించి నీకిరణముల నవ్వినీప నీకిరణాల్పత్వ
మ్మని నీతోటిపోటుకొని నాకసమును విహరించుచుఁ జెలిమిమ్ములు నెలుఁగుచు
నటతిర్భిభ్రమఁజేయుచు నిండ్రుఁ బ్రభాసమునఁ గోలను గని కాలుసేతు
లందుఁ గడిగి నా యాయతిని కృత్యములు దీర్చి దోసిఁట సిరుదార్చి తా
నును సేవకుఁడను సమిధమును బ్రతీక్షించి. పూఁటపిదార్వారమున నడుగు
పెట్టినదిమొదలు పల్లణపు టంగుళిగమునఁ గనువిచ్చు రామఁడుకు
మును మేడల మిద్దెల సోమసు మసనా నీళ్ళింఁబరలచియు నెక్కొక్క
మేడలోఁ గనుంగొనువప్పుడు కీశ్వరుఁడు దక్షునిమంట నెన్నిదినములు దిన
ములనఁబడె నన్నిసంవత్సరము లీవటుపండి యూ యందిముఁ గనుఁగొ
న్నఁ దృప్తి యుండునుమి నెల్లిదాను మీఁదాయ నాఁగాఁబరిలాల్చి జెప్ప
కొనుచు వాడలంబడి పడుదనాఁడే. అంతలోఁ భూమ్యాదిపుఁడు పిడిమట్టిగొం
డమీఁదనుండి గుభాలున నవనివాస్థిఁగోసి మీఁదకు చుఱుమున నంత
ధాఁ నము నొందును. కాఁక్షిణము సగ్గుబియ్యము వాలాయి కొంతసేపు
గగనవీథిఁగిమున మీఁగారించి యాకఫిపుంచు ననంతరము శాంతిపస మభి

నయింప వేసము మార్చుకొని క్రమ్మఱవచ్చి రహస్యముగా విధమున నవ
యౌవనము వీడిన చందమామ జనులకు కన్పట్టి గోచరుడయ్యెను. అయ్యా
ది వసంతసమయమగుట నా నాయంకాలమున సచ్చి యనేకజనములు
మేరులనిండఁ బూలసిండ్లు పతివంపుఁ దోఁటలు ముగ్ధియఁపు స
రులు పెట్టుకొని వాడలదిరుగుచు మేడల విహరించుచుఁ జలనము
దాల్చు కొమ్మలచాయ నలయిచు సీగాజనందనుని కమిత్రానంద
ముఁ గొల్పసాఁగి. నాఁటిపోయిగాయు పంచవెన్నెలతోడ యదు
కులాంగనల ముచ్చటపఱిచెండలములనెల్లు వియ్యమందుచు సోపాం
గు నాశ్చర్యసముద్రమును మేనిమాఱఁజేసెను. ఇట్లు కతిపయదినా
ము నడచి తన మనంబున బెల్లుబ్బిన మోహముచేఁ మైమఱచి
కొంతవడికిఁ డెలిసిపోంది తనవచ్చినపని జ్ఞప్తికిరా మాళవాంతఃపురమున
కుఁ బోవనిమక్కటి ,, వేయికిన్నుల దొరమొగలకు జేజేలును బడిగాపులు
పడియున్న దన్నగము నేపుగని దక్కటక్కటా! ఓహోపేపులేనా కా
నవరందరపాదాబిందనిన్నగ బు లభించునుబొల్లు? పుణ్యవశేషమునలభి
యించు నరుము చాంపుఁడిదనసంతోషమును సుయోధనాది దుష్ట
శిక్షణమును జేయు నానేకరాజకార్యములఁ జక్కఁపరుపఁ గంకణము
గట్టుకొనిన యీమహోమహుఁడు నాయొద్దకు మరవి సనవుల సాశల్య
ముగ నాలకించుచున్నాఁడు. ఒకవేళ నాలకించుననుము. ఆపుండరీకలోచను
నాకు సమకూర్చి పీపుండరీకలోచనుఁ డంగశ్రేష్ఠనహింది యట్టి మహా
త్కార్యమునకుఁ గడఁగునే. అయినను నాకార్యము లోకసామాన్యమై
నదికాదు. నాయెఱిఁగింపఁబోవు సంగతిమునుముందిచ్చి భగవంతుఁడగు దేవ
కీతనయుఁడు పెద్దికాలముముంది యెఱిఁగించుచున్నవాఁడని మధురాపుర
మున మిముమన్నాఁడను. అని యీ యాయాదవనరేంద్రు దర్శించు నభిలాష
తోఁ దన్మందిర ద్వారేముగకుఁ జని శ్రీహరిని గొంతొకచోట్ల నిలిపి
ద్వారపాలకులంగని మాగధుఁడాశ్రమ వచ్చి తనుతోఁ గొన్ని యంశ

ముల ముచ్చటింపఁ దలఁచుచున్నాఁడని భగవంతునితో మనవి యొనర్పు మని యాపేత్రహస్తునితో నుడువుటయు వాఁడును గ్రొ త్తమొగమును జక్కఁగాఁ బరీక్షించి వాసుదేవ భూవరులు తమచుట్టములు కొందఱ తోఁ గొన్ని రాజకార్యముల ముచ్చటలాడుచున్నారు. నిన్నిప్పుడు లో నికిఁ జననీయరాదని వాక్రుచ్చుచు నించుక మనోరథ భంగముఁ గలుగఁ జేసెను. అంతట నాతఁడు సేయునది యేమని యోచించుచుండ నంత లో నొక సేవకుఁడు పరుగు పరుగున వగర్చుచు వచ్చి స్వామివారు నిన్ను రమ్మని యానతిచ్చినారు రా రమ్మని పిలిచెను. ఆనాఁటి జేయి యా పంచవెన్నెలలోఁ జేమ్మట లార్చెను మలయంపుఁ బిల్లగాడుపులు చెల్లాచెదరుగఁ బరుగులెత్తు నాసమయమున యదుకులచంద్రుఁడు చందమామరాలమేడమీఁదఁ గడపటియంతస్తుపైఁ గూర్చుండి స త్యభామయు, మిత్రవిందయుఁ గరారవిందములఁ జామరములఁ బూని మంజుకంకణక్వణము లెసఁగ వీవఁ బాండవమధ్యముం డగుపార్థునితోఁ గొంత మంతనముండి చిఱునగ వంకురింప సత్రాజిత్కుమారిం బలుక రింపుచు మిత్రవింద వదనారవిందమున నెలకొన్న మందహాసముఁగని యుప్పొంగుచు నర్జునుని మాటల కెడనెడ నుత్తరములంజెప్పుచు రుక్మి ణీదేవి చుట్టియిచ్చు తమలపాకుల చుట్టల నందుకొని సమలుచుఁ బార మువలేని వినోదసముద్రమునఁ దేలుచుండెను. చిత్తపారవశ్యముఁ గలిగిం చు నావినోదరత్నాకరమునఁ దేలుచుండియు మాగధుఁడు వచ్చెనను మాట యెవ్వరో నివేదింప సత్వర మాతనిఁ దోడ్కొనిరమ్మని ముదల యొసంగి సత్యారుక్మిణీ మిత్రవిందల మొగములవంకఁ జూడ నా తలో దరులు తమతమ పనులఁ జాలించి యంతిపురమునకుం జనిరి. అంత నామాగధుఁడు దావారికునిచే మాధవుని సమ్ముఖమునకుఁ దోడ్కొని పోవంబడి రాతిమెట్లు లెక్కలెక్క బహుద్వారములు గడచికడచి యం తస్థల దాటిదాటి తనరూపు ప్రతిబింబించుచున్న పటికంపు గోడల

సారున కచ్చెరువందుచు మెల్లమెల్ల నడుగులిడుచు వానుదేవుఁడు పార్థవ సహితముగనున్న నెలవునకువచ్చి యాయదుకులజలధికౌస్తుభమగు కౌస్తు భలాంఛనుని కట్టెదుట నిల్చి కనికరము నలుగెలంకులవెదఁజిమ్ము విశాల పుండరీకలోచనములును లోచనాంతరముల నంటు శ్రీకారములఁబోలు వీ నులును వీనులమీఁదినుండి నునుజెక్కుటద్దములఁ జిందులాడుచుఁ బ్రతి బింబించు మణికుండలద్వయధావళ్యమును నింద్రనీలముల కమ్మలయొప్ప ను హత్తినమీసంపు నిగనిగయు తొలుకారు మబ్బుతీరున వెలయు కో మలశ్యామలశరీరమును బాలకడలికూఁతురు సుఖోపవిష్టయగు నింద్రనీ లంపుబీకమునఁదగు విశాలవక్షమును గనుగొని తనయంత నుదయించి హృ దయపీటిక నాఁగక బయటఁబడు మహాభక్తి నెడలెఱుఁగక వ్యాసశుక ప్రముఖమహాయోగివాగమృతధారాశిలోఁచ్చయుఁడు, ప్రహ్లాదనారదాం రీషాదిభక్తజనహృదయనివాసపీఠుఁడును, జరాసంధశిశుపాలాదివై రివర్గ ప్రశమాంతకుఁడు వగు యాదవపారిజాతమితఁడెకదా యని యొక మాఱు కనుపమ్ములు విచ్చి కఱువుదీఱ నవలోకించి, తనివిమోమి మ ఱలఁజూచి కేలుమొగిచి తనకుఁ దోచినలాగున నభినందింపయత్నించి యప్రయత్నముగ నీక్రిందిపలుకుల నుచ్చరించెను.

పదునెకండవ ప్రకరణము.

" శ్లో॥ దామోదరాయ దళితాఖిలదానవాయ
ధారాధరోపమతనుద్యుతిశోభితాయ
దాసావనోత్సవనిరంతరలీనచిత్త
పంకేరుహాయ మహితాయ నమోనమస్తే॥

శ్లో॥ యదుకులాంబుధిపూర్ణసుధాకరం
భువనమోహనవిగ్రహధారిణం

సృజనసంహారణమూరణకారణం
మనసినందకిశోర ముపాస్మహే."

అని నందించి "కాళీయమోహింపడగలను రంగస్థలమునఁ జిందులుద్రొక్కి, మున్ను బాచకీవర్షి మాఁ కెక్యభచితకీటముపైఁ గొంతసేపు విజిసి, జగత్సానన హేతువగు నాకాశగంగకుఁ బుట్టినిల్లయిన నీ చరణద్వంద్వమున కిదె ప్రణామమిల్లెద" నని యుంగంబులెనిమిదియు నేలఁ దాఁక నమస్కరించి నిలిచెను. అట్లు పరమభాగవతుని లీలఁ దనయెట్టయెదుటఁ జేతులుమోడ్చి నిలిచిన రాచగొమకును గన్నులువిచ్చిచూచి, పుండరీకాక్షుండు విస్మయమును, నెనరును, వెలికిఁ దోఁపసేయు తనమొగ మాతనిపైఁ బురిపించి యాతఁడేదో మహాత్కార్యముపై వచ్చియుండఁబోలునని నిశ్చయించి యొక యుచితాసనమునఁ గూర్చుండ నియమించి యిట్లనియె.

"చిలుకవారునము నిప్పడే దిగి, చెఱుకువిల్లును బూపుటమ్ములు నెచ్చటనో మఱచివచ్చిన మన్మథునిలాగునన్నన్ను నీ వెవ్వఁడవో యెఱుఁగునంత దాఁక నామనము తెత్తరమొందుచున్నది. రాచవాఁడవే యగుదువేని నీవంటివాని పుట్టుకచే రాచతనులు నిక్కముగఁ గృతార్థత నందెనని నే నమ్ముమన్నాను. సత్యమ నీచరితమును, నాతోడ నీకుం గల కొజ్జము నెఱిఁగించి యీ మన పరిచయము నిక్కపునెయ్యమగునట్లు హృదయము మఱుఁగువఱుపుఁ బలికి నాయింట నతిథివి గావలయు" నని సన్మానపురస్సరముగఁబ్రియోత్తర మొసఁగుటయు ధైర్యముఁ దెచ్చుకొని తన వృత్తాంతమిట్లు వినుపింపఁ దొడఁగెను. "మధుసూదనా! నానపించు నూరుపేరు చెప్పినంతనే నన్ను శత్రుపక్షమునఁ జేరినవానినిగా నెంచకుందురనుకృష్ణవిశ్వాసముతో నేను మగధరాజ్యములోనివాఁడననియు, గిరివ్రజపురనివాసుఁడననియు, జరాసంధమహారాజు పాలనకు లోఁబడినవాఁడననియుఁ జెప్పఁ సాహసించు

చున్నాను. నంచనందనా! నీకుఁ బగతుఁడగు నాజరాసంధుని యేలు బలిమించే నన్ను నీవెఱుఁగవుకాని నేను నిరంతరమును నీ చరణారవిందములను సమ్మోహనమగు భక్త్యగణములోనివాఁడను. అది యిఁక నిమ్మాదవ నే నెఱుఁగింపఁబోవ నాచరితమును బట్టి నీ వెఱుఁగఁగలవు. నీ కన్యుఁడనుగాను. దేవా! నా జన్మకారణమున భూనభోనానలవాంచి లోకులంబు మించు నాచందమామకోలమె నాకును జన్మకారణము. నన్ను గోపాలుండవని జనులు పిలుతురు. వసుదేవుఁడని వికర్తనవర్మ జరా సంధునిమహాసేన కధిపతియై చాలకాలము రాజభక్తి నిండారి నాతనిఁ గొల్చి, మీకును మగధరాజానకును గొన్ని సంవత్సరములక్రింపట జరిగి న మహాయుద్ధమున నాదుయుద్ధనైపుణమునకో, తన యదృష్టవశమునకో, సంహరింపఁబడియెను. అతఁడదృష్టహీనుఁడయే కాకున్న దుర్నిభ రుఁడు సీచేతిమరణ మెట్లువానికి సిద్ధించును? తండ్రి బ్రతికియున్న కాల మున నాకుఁ జెల్లని గారాబమును, నాకుఁదగిన ముద్దుముచ్చటలును, నన్ను నేలుకొనుటకాదుగాని మాధవా! మీప్రద్యుమ్నసత్కృత లాశీయుండవని నానమ్మికము. అశ్వారోహణము, గజారోహణము మొదవి న, యస్త్రశస్త్రసంధానమోక్షణంబులు, చతుర్వేదములు, నాయుర్వేదశాస్త్రములు, కావ్యనాటకాలంకారములు, నాకునిరాఘాటముగఁ గనుగ్రుడియేఁ బ్లవాయముతోపుటనే నేరిపి యేపిద్యయందును నాకు సమానుఁ డనుకొనుండఁ జేయనలయునని మాయయ్య యెంతయుఁ బాటుపడియె. మందభాగ్యుఁడనగు నాకు నాతండ్రి యెట్లుపక్కను! అట్లు నాతండ్రి నన్నువిడిచి పరలోకమునకుఁ జనుటయు, నాతల్లియు, నేమును నిరాధారగతిఁ గాలముఁ బుచ్చుచుండ నింతలో సినవమ మీతోఁ జనిగిన కయ్యము సంప్రాప్తమయ్యెను.

నాకు పిల్లరండటలోఁ గష్టోద్రిప్తులలోఁ గల నేర్పునుబట్టి నేను పిల్లెక్కు మెట్టి పోరున నిల్తునేని, మహాత్మా సీవును నీయన్నయగు

బలభద్రుఁడును నిలువఁజాలరని మహారాజునకును బ్రజలకును గట్టి నమ్మ
కము గలదు. ఇది సోత్కర్షమని నాపై నలుగవలదు. ఇది యన్యుల
యభిప్రాయముగాన నేనుదువలసివచ్చె. అందుచేత మాతండ్రి తీరిన
కొన్నినాళ్లకు జరాసంధుఁడు మాయింటికివచ్చి నన్ను గౌఁగిలించి పితృ
వియోగదుఃఖము గొంత తనశాంతవచనముల నుపశమింపఁజేసి నాకన్నఁ
బెద్దలు, ధర్మవిద్యం గృతచిరపరిచయులు, పెక్కండ్రుండిన, వారి నిరా
కరించి సైన్యాధిపత్యమునకు నన్నభిషేకింప సమకట్టెను. ఐనను నాకది
యిష్టము కాకయుండుటచేఁ గొన్నినాళ్ళు కడచినవెనుక నట్లభిషేకము
గావింపవచ్చునని దినములు జరుపుచు వచ్చితిని. ఇంత మహాపదవి యిం
త చిన్నతనమున నాకువచ్చి స్వయముగాఁ బ్రాబల్యముండ నిరాకరింపవ
లసినంత యవసరమేమని మీరడిగిన నడుగవచ్చును. దాని కుత్తరముఁ
జెప్ప సిద్ధముగా నున్నాఁడను. మాయయ్య జీవించియుండఁగ నించుకిం
చుకయు నాతఁడు గతించినవెనుక నెంతయు నెక్కుడుగను నాకు మాయే
లికపై యాతని దుర్గణములఁబట్టి యసూయ యెంతవారించిన నిలువక
పొడమి తుద కుద్యోగము మానిపించునంతటి యూర్ధ్వత్వంబు వహించి,
మాతండ్రియుండఁగా నాతనికి జంకి కొంత నాయభిప్రాయమును దాఁచి
తినిగాని, తదనంతరమున నాయిచ్ఛవచ్చినట్లు వర్తింప స్వాతంత్రియము
లభింపఁజేయుటంజేసి నేనే కొఱవితోఁ దలఁ గోకికొంటిని. ఆకడపటి కా
ర్యమున సైన్యాధిపత్యమున కంగీకరింపకున్నను మీపైఁగత్తికట్టి తక్కిన
జోదులతోఁ గలసి పోరుమని నన్ను బలవంతపెట్టి జరాసంధుఁడు స్వయ
ముగా బతిమాలెను. కఠినమైన నామనస్సు వితీర్ణిసందున నేనీయకొన
సైతిని. నాటనుండియును నాయేలిక నన్ను మ్రింగివేయనలయునని
యున్నాఁడను. ఇది నాచరిత్రమునఁ బూర్వభాగము."

ఈకథ లిట్లు కళానందుఁడు వాగమృతధారలు గురియ నుపన్య
సించుచుండ శ్రీకృష్ణుఁడు వాని మొగమునంత తెప్పవాల్పక చూచుచుఁ

బొల్లయినఁ బోకుండ నాలకించుచుండ నర్జునుండును బాహుబలమున, విలువిద్దియ నీతఁడు తనకుఁ దుల్యుఁడగుటకు సందియము లేదని యను కొని తనకార్యమున కాతఁడు తోడుపడుటయే సంభవించునేని యది నెఱవేఱుట సిద్ధమని నిశ్చయించెను. అనంతర మాగాజ కుమారత్రయ మిట్లు ముచ్చటింపఁజొచ్చిరి.

కృష్ణుఁడు—కిళా! నీచరిత్రమునఁ బూర్వభాగము కడు వినసొంపయి యున్నది. నీయుత్తరభాగమునుగూడ వినుపింపవే.

అర్జునుఁడు—ఇపుడు వచ్చినపనికూడ నందుఁ దేటపడునని తోఁచెడుఁ.

కిళా—అయ్యా! ఇంకఁ జెప్పఁబోవు పలుకుల స్వప్రయోజన మును బరోపకారచింతయుఁ గూడఁ గలసియున్నవి. అందు నాలాభ మెట్టులున్న లోకోపకారార్థము తమరు నాయడిగిన సాయమైనఁ జేయుదురని మీయిరుపుర వేఁడుకొనుచున్నాను.

కృష్ణు—ఆరెండనుగూడ నిర్విఘ్నముగఁ గొనసాగు. నీవు మాచెప్పులఁబోయు వాగమృతమే యింతవఱకు మోచించుచున్న కార్యమునకు జీవమును గల్గించుఁగాక యని దీవించుచున్నాను.

కిళా—చిన్నతనమున విద్దెకఱవనాఁడు మొదలు నాడెందము మగధరాజు సలుపు చెడుగుల నేనగిరచుచున్నది. ఇప్పుడది వేయిమ డుంగు లెక్కుడగుటకుఁ గారణము కల్గినది. చంద్రపాలుఁడను క్షత్రియ కులభూషణుఁడు గిరివ్రజపురమునఁ గలఁడు. తనుఁజూచినవారి హృద యములనెల్ల నాకర్షింపుచు మోహనయంత్రమువలె నలరు సౌందర్యతిలక యను కూఁతు రాసన్యునకుఁ గలదు. ఆచంద్రముఖిని గనులారఁ జూచి యోగియే నొకమాఱుచూచిన నియమభంగము నిశ్చయమఁ గనుఁడు నని యీనాఁటివారంబులు వేయినోళ్ళఁ బొగడుచుండ నావంటి స్త్రీ తుఁ డా యలసుఁబోడిని వలచుట యొకవింతకాదు. ఒకనాఁ డాజవ్వని

గీయుచున్న బొమ్మ గొఱవంక యొకటి దూసి చేసిన హారపాటు కలము
న సూటిపొండి యెరిగి చూచేశమీఁద వాల్చి నామె చెలియగు నాగ
వల్లినచ్చి చూసిందబట్టి యిమ్మని నన్ను నేఁటయు నేర్పున నేను దా
నించబట్టి స్వయముగ నామెనాఁగకడకుం గొంపోయితిని. సౌందర్యతిలక
యు, పెంపుమీఱిట్టపయిగల కనికరము పెంపున యౌవనవనతులను గప్పు
కిగ్గు దోచిన్నైచి నాహృదయమును లాగుకొన్నట్లు గొఱవంకను నాచే
తనుండి లాగుకొని యనంతర మెంతయు సిగ్గునడి తన సాహసముకు
నొచ్చుకొనెను. నాఁడు మాయిరువురకుఁ బ్రథమదర్శనము. ఆమె నాఁట
నుండి నాయందు వలపు నిలిపినట్లు నాగనల్లి ముఖముసవిని యెంతయు
నిశాళీఁ జెందుచుంటిని.

ఆ యుందువది నను నలచెననుమాట వినక మున్ను రణాగ్నిపుఁడ
నుహాఁడు జరాసంధుని యుంపుమకఁ బోకుమకు, దానిపయి నెయ్యఁబుని
లిపి, కొన్నినాళ్ళి కామెచిత్తంబు నాపయి హత్తెనని విని, తండ్రి
పయిఁ బడి బలిమిచేఁ దనకా ముసుగుమ్మ నిప్పింపుమని వేఁడుకొనుటయు
నా నేలఁబోము నాపయిం గోపముఁజేసి యూలేమతండ్రియగుచం
ద్రసాలుని బిలువనంపి రణాగ్నిపుర కాజన్వని నిమ్మని యడుగ,
నతఁడు పెండ్లితఁ సంపాప్తించుమనపుమ చూడివచ్చునని విభునకు బదు
లుచెప్పి పుత్రికా వివాహోత్సవమై దుంతచింతఁ గూరియున్న వాఁడు.
నింగు జన్వినంబు పెంపున యుతీజనంబు లొండొరులపయిఁ
దెంపరాని నలపు నిలుపునెడ వారి కిలాయుకలకు నాటంకములు పొద
లుము వారిహృదయము లెట్లు నిర్విణ్ణతఁ జెందునో, యెంతటియాపద
వారికి వాటిల్లునో రుక్మిణీకళ్యాణకాలమునకు మున్ను నీ వనుభవించి
తివి. కాన నే వేఱుగఁ జెప్ప నక్కఱలేదు. ఈ కార్యమున నీభక్తునకు
నీవు తోడుపడనలయును. దీనిఁ బట్టి యాత్మలాభపరాయణుండయిన
యింటువచ్చిపిలిసిని నన్ను దలంపుము. నేను బ్రత్యేక మీకార్యార్థినయి

రాలేదు. నేనొకవేళ నబద్ధమాడినను సకలలోకాంతర్యామి వగు నీకెఱుగకపోవుగదా.

కృష్ణుఁ—నే నొనర్పవలసిన లోకోపకారముఁగూడ వాకొన్నిచ్చి నీ సందేశము ముగింపుము.

కళా—నేను రాజద్రోహినని నాయందు మీరు దోషమారోపించిన నారోపింతురుగాక. నావిషయమయి మీరి లింక నేమును గొన్న ననుకొందురుగాక. మాయేలిక యగు జరాసంధుని చెడుగుల విన్నవించు తలంపున ధరణీభారంబు మాన్ప నవతరించిన మిమ్మలఁ ద్రుంప వచ్చితిని. ఆదోసకారి కతమున రాజమండలము సొఱయుపాట్లు మూఁడఁజాలక నాకుఁ గల భూతదయ రాజభక్తిని డొందమనుండి పాఱఁ దోలి నన్నిందుఁ దెచ్చినది. మిమ్మతలదండుఁబోలు సేనతోఁ బలుమాఱులపయి దాడివిడిసి పురముల నాక్రమించి జయించి పుష్పశరమును మారు లగు రాచకొమరులందెచ్చి చెఱసాలను బంధించి యనుదినము ను భైరవపూజఁజేసి తన్ని వేదనకు శిరాజులలో నొకరినో యిరువుర నో బలియిచ్చుచుండును. ఇందఱిసమానపదవిఁబొసి యంతఃపైన్యము నొందు స్వార్థాభిమిక్కుఱఁ జూడఁజాలకయుఁ దండ్రులకుఁ బాసిన బిడ్డల గోల వినఁజాలకయు, మగలకుఁ బాసిన పతివ్రతల యార్తనాదముల నాలకింపఁజాలకయుఁ గన్నులు కాయలుగాచి చెవ్వులు చీములు కట్టుచున్నవి.

" ఈనల సామ్రాజ్యార్థ స్వరూపుండవగు నీవు వేంచేసియుండ, నావల నీకు మేనమఱందియై, మగఁటిమి నీవాఁటి రాచకొలమునకుఁ దలపూవగు నీయజ్ఞసుండు, భీష్మద్రోణాదిమహాయోధులుండ మీకన్నులయెదుట నొక దురాత్ముఁ డింత ఘోరలోకమునకుఁ జేయుచు బ్రతికియుండునా? ఇట్లుదాసీనులై మీరెల్లరు వాని కట్టుసేఁతలు సెలవిమ్మటు మీకపరిత్యక్తయేగాని యశస్సుపాదకముకాదు. మాధవా!

నీభక్తజనపాల బిరుద మెందరిగినది? కవ్వడీ నీరాచపాడియేది? నంద నందనా! నీవు మనసారఁ దలఁచుకొన్న నీచకీధార కాజరాసంధుని యుసుఱు లెంతపాటివి? ఈవఱకు నీవు కడతేర్చిన రక్కసుల మూఁక కన్న నీతఁ డెక్కువవాఁడా? ఈతని జంపుటయే చంపుట. వేయేల? జగత్కంటకుండగు నీ మనుజాధమునిఁ బిల్కుమార్చి రాజచకీమున కభయ మొసంగవేని, యారాజభార్యల యుసుఱు తగులకపోదు. దేవా! భూతదయపెంపున నిట్లనరానిమాట లంటిని. క్షమింపనలయు" నని యాకళానందుఁడు ముగించుటయు, వాసుదేవుఁడు వానితోఁ దా నాకార్యము దలపెట్టుటకుఁ గాలము సమీపించుచున్నది. భయపడవలదని పార్థుని మొగమునంకఁజూచి "మన మనుకొను పని కిది శుభసూచక ముగా నున్నదిసుమా" యని చిఱునగవునగి యప్పటికిం బొద్దాయెనని కళానందునితోఁగూడ వించారగింప లోని కరిగెను.

పండ్రెండవ పరికరణము.

ఆనాఁటి బంధుమిత్రులతో నందకుమారుఁడు వింతల నాగగించి, పండువెన్నెలలోఁ బూలసెజ్జవేయించి యద్దానిపైఁ గళానందునిఁ బండుకొన నియమించి, పార్థునకుఁదగు పాన్పు సమర్పించి యంతపురమునకుఁజని తాను యథేచ్ఛముగఁబవ్వళించెను. కళానందుఁడామృదుశయ్యపై మేను వాల్చుటయుఁ దనమనసు హరియించిన పూవుఁబోడి జ్ఞప్తికివచ్చి, కంటికిఁ గొంతతడవు కునుకులేకుండఁ జేసెను నమమనదురు వీచు చందనాచలపుఁగమ్మనెమ్మెరలు మనస్తాపమును హరింపఁజేసి యించుక నిదాసౌఖ్యమును గలుగఁజేసెను. గోవిందుఁడందఱి కన్న ముందుగఁ బ్రాతఃకాల మంగళతూర్యారావముల మేలుకని, మేలుకాంచియు నిద్దుర బద్ధకమున లేవలేక కనులు మూసికొనియున్న పా

గని లేపి యాతని వెంటఁ బెట్టుకొని తన యుద్యానవనమునకుం జని పరిభ్రాతవాయువులు గమ్మపుపెట్టి మీఁదఁ జల్ల నొకిమాధవీలతా గృహమునఁ గూరుచుండి, పాంచిత్తో నిట్లనియె. "అర్జునా! నీవు నచ్చినకార్య మెఱుంగఁ జేయనైతివి. చుట్టకము పెంపున మముం గనుంగొని వచ్చితివో, రాజకార్యముమీఁద నాయాలోచనముఁ గైకొన లేదు దెంచితివో విస్పష్టముగ నెఱుఁగఁ జెప్పుము. దుర్మాత్ముఁడగు దుర్యోధనహతికుఁడు మనల నెగ్గేరయిన మీఁగఁ దలపెట్టలేదుగదా!' అనవుడు "మన్నుమాసినా! దుర్యోధన హతికుఁడు లక్ష్మీయింట మమ్ముంచి దానికిం బ్రమ్మనుల్లంఘించుట మొదలు, మాయధ్యూతయమం జూచియో, తన నింద్యచరిత్రికుఁ దలఁచియో, కినుపపెట్టినది నిగము చచ్చియున్నట్లు గాన నమ్మిచున్నాఁడు. అతనిదెసఁ మాకు నంతియు భయకారణము లేదు. తక్కిన రాజచక్రమునకుం గ్లేశుఁడు పాండవనకులపాలియను వాడుకయే పిఱికి మందగదా? సకలాభ్యుదయనాయకుఁడు నీవు నావచ్చిన పని యెఱుఁగనే? నిన్నఁ గళానందుఁడు జరాసంధ సింహాలమును మార్చి యుపహస్యంపుచుండఁ "మన నుయుక్తుని పరికిది సిద్ధసూచకము గా నున్నదిసుమా" యని నీ వనలేదా? అతియు నీవ యెఱుఁగుదువు. నానోటినుండియే నిజనలాటుఁడని నే నిష్కపటమునఁ జెప్పిన నాలంపు" మని పాండవనిష్ఠ్యముండు నవియాయుఁగఁ బుటికొనఁగ, నందనుండు మందహాసంబు ముఖాలినింపఁగ నిట్లనియె. "బావా! నేను గార్యమెఱిగి యడుగలనలేదు. ఈవలు కొనేకపర్యాయములు నీవును నేనును గలిసికొనినప్పుడు జరాసంధ సంహారమునుగూర్చి ముచ్చటించుచుంటిమి కనుక నట్లంటిని. కార్యమందనుం జేసి చెప్పమని నాకడకు నిన్నుఁబుత్తెంచె. అతని యాజ్ఞ నాయూహకుఁ దెరియించి నిర్వర్తింతు ననువు మన యాదవునకుఁ బాండవుఁ డీట్లనియె. "అచ్యుతా! దయామయుఁడగు మయుఁడు మాకొసంగిన యపూర్వ సభామరటపము

న నానా మహారాజకీటసుధీరాజములు చరణరాజీవములకు సీరాజన మిముచుండఁ గార్యపరతంత్రులగు మంత్రులుఁ జుట్టముఁలు, నెయ్యురుఁ బరిచారకులు సైనికులు మొదలగువారు తన్నుఁగొలుచ నిరుకెలఁకుల గదాగాండీవములు కేలమెఱయ, మాభీమసేనుఁడును నేనును నిలువ గద్దెకు ముందునిలిచి వందనముఁలుసేయు రాచవారల పేరులు దనకు నకుల సహదేవులు విన్నవింప, మాయన్న యుధిష్ఠిరుఁ డొకనాఁడు, నిజముగా నఖండల విభవముతోఁ గొలువుఁ దీర్చియుండ నారదుఁడు మహతియను వీణ మెల్లమెల్ల మీటి, దాని మృదునాదముతోఁ దన కంఠస్వరము మేళవించి, సీలీలలంగొన్నిటిఁ బాడుచు నాసభామధ్యకు నకుఁ గన్నులు మిఱుమిట్లుగొలుపుచట్లు వచ్చి నిల్చెను. స్ఫటికమునుబోలు దేహకాంతితోఁ సభకుఁ గ్రొమ్మెఱుఁగులు వెట్టుచు నామునిచంద్రుఁ డట్లు నిలువ యుధిష్ఠిరుఁడు మొదలు ప్రతిహారివఱకు, రచ్చనున్నవా రెల్లరును మోఁకువ్రేఁగున నిల్చి మెదలకయుండిరి. అనంతరమున గద్దియడిగ్గి మా యన్న జడదారికిఁ బాదార్ఘ్యవందన మొసర్చి, యర్ఘ్యపాద్యములఁ బూజించి, యుచితాసనమునం గూర్చుండఁజేయఁ బ్రసన్నుఁడై రాజనీతి యొక్కింత మాకుపదేశించి, యామునివల్లభుఁడు మాసభను నలుదెసలఁ గనుఁగొని, వర్ణించి యేలికనైపు మొగమై యిట్లీతిం బల్కెను. "యుధిష్ఠిరా! అఖిలధర్మములలోఁ దలిదండ్రులసేవ యుత్తమమని ధర్మ పథులు పలుకుదురు. అది యు సర్వోత్కృష్టమగుటఁ గాదె? ఏల సమస్త పరిపంచసౌఖ్యమును విడిచి మున్ను రాఘవుఁడు, తండ్రిపంపున నన్న వవ్రజనులకు దూరుఁడై కాఁపడవుల నంతవంతనొందుట! సర్వలోకసం దర్శన కితూహలిఁగు నేనేనడుమ నొకనాఁ డిందిరలోకమునుండి మరలు చు మాశ్రమమున యమలోకముం గనుగొనఁబోయితిని. రాజా! ఈచెడు వార్త మీకుఁ దెలుపకుండనున్న వలనుపడదు. తనకంటె నల్పైశ్వర్య వంతులు వల్పబలాఢ్యులునగు మహీపాలు రింద్రసుందిరమున నష్టయు

సౌఖ్య మనుభవింపుచుండఁగ, భూపము, మీతండ్రి పాండురాజు దీనావస్థుఁడై, చూచువారలకు గుండెలు పేరగునట్లు జాలిగొలుపుచు, నాయమలోకమున నొకమూల దిక్కులేనివానివలెఁ గూరుచుండెను. భూలోకమునుండు కాలమున మీమాయప్పకును నాకును బడిచయముఁ గొంతకలిగెను. కావున యమలోకమాతయును నాదినపిదప, నేను, పాండువిభుని సమీపించితిని. ననుఁజూచినతోడనే పంచప్రాణములు లేచివచ్చినట్లు కమలాక్షి నన్ను సమీపించి, "ముకుందా! చూచినారుగదా నాగుర వ్వ. ఈపె పాత్మ్యులనడుమ నింక నేనెంతకాలముండుదు? మీరు శ్రమయని యోచింపక నాసమిష్మొకసారి మర్త్యలోకమునకుఁజని, నాకుమారులగు యుధిష్ఠిరాదులకు, నాదురవస్థఁదెలిపి, వారిచే నెట్లయిన, రాజసూయమఁ జేయింపవలయు. అమహాధ్వరము నిరాతంకరాయముగ ముగియునేని, నే ఱేయలోకమునం బురందరతుల్యుఁడనై మహాసుఖముల ననుభవి ప్తుమందును. మాయుధిష్ఠిరుఁడు లోకము లేలినవాఁడుకాఁడు, మాధీశూర్జును లతిసాహసులు, కుఱ్ఱలగు నకుల సహదేవులు గిడుయోగ్యులు, మావాసుదేవునకు నేనన్నఁ బ్రాణముగదా! ఇఁక రాజసూయము నెఱవేఱుకుండుఁబెట్లని యముఁడు వినకుండ నాచెవిలో మెల్లమెల్లనఁ బలికెను. అజాతశత్రూ! యెంతభోగమనుభవించిన నేమి? ఎంత పరితాపవంతుఁడయిన నేమి? ఎంతంతవారలుకుమారులున్న నేమి? ఎవనికైనఁ గర్మమనుభవింపక తీరదుగదా యని యప్పుడు నామనస్సునకుం దోచినది. మీరు, కీర్తికిని, దేహాకర్షణమునకును గాదుకాని పితృసంరక్షణార్థము రాజసూయము జేయవలయు" నని చెప్పెను. వాసుదేవా! ఈపలుకులు నారదుని నోటినుండి నెలువమటయు నన్నగారు, గద్దియ మీఁదనే, కొయ్యయైపోయిరి. ఫల్గునుఁడు చేతినుండి గద తనంతనె జార నొకవీక్షణమున్నైఁ జతికిలబడియెను. నేను యుధిష్ఠిరుని పాదపద్మముల సన్నిధి నున్నారనుచుఁ గూరుచుంటిని. తక్కినవారందఱును నివ్వె

రపడి చూడసాగిరి. సర్వమహీధురంధరులగు మాతండ్రి కొడుకులేవురుండి దిక్కుమాలిన వానిచందమున మాయయ్య యమలోకమునకనుండి వనటఁ జెందునే, తనకొడుకు లపరిమోజుకులని పాపము మాయప్ప యెంత మఱుఁగుచున్నవాఁడోగదా! దుర్యోధనునకుఁబోలె, మాకుఁ గూడఁ దండ్రి జీవించుటయు, నాతని గన్నుల సన్నుకొని పూలఁ బూజించి సుఖించుటయుఁ బారిష్యములేమి సరేకదా, పరలోకమున నైన జనకునకు సద్గతిగల్గు కర్మములు నేమనైన మేము నోఁచుకొన్నమెత్తిమే" యని యంగలార్చుచుఁ గన్నీరునెట్లుకొని దీనాననుండైయున్న పార్థుని వైఖరియు, బేలతనమును, బిగ్గబట్టియుఁ గని నగి, మాధవుఁడు, తన మేనమఱందియోఁడఁ జేయునైది నిమిరి "పార్థా! ఈవిషయమున కింత కలుపుపగిలి వాపోయుటనేల? రాజసూయమును నేయుటమాట యాలో చింతము. రాజసూయముఁజేయుట చులకనఁగాదు. అభిమాన ధనులగు సూర్యవంద్రవంశపు రాజులు తమకుఁదారైన మనకు లోఁబడుకారు. జగత్కంటకుఁడగు జరాసంధ గర్వమడంచుటయుఁ మనశత్రువులకు మొనగాఁడై యున్నవాఁడు. అతఁడు జీవించియున్నయెడల యీగము జరుగుట సున్న, మఱియు శిశుపాల సాల్వాదినుఖులు మహాబలశాలురు, జరాసంధవహ్నికి శిశుపాలవాయువు తోడగునేని యాపై మనతరముగాదు. శకయవన పుళింద తురుష్క బర్బర పాసీకాదులు ప్లేచ్ఛనాయకులున్నవారు. ఇందఱితోఁ గిట్టకట్టి పోరి గెల్చికవ యజనము ముగించుట. ఐనను మనవారందఱకుఁ బెద్దయుఁ బూజనీయుఁడునగు యుధిష్ఠిరుఁడిందుల కియ్యకొనియెనో యెఱిఁగించి నీయభిప్రాయమును గూడఁ దెలియఁబఱుపుము. అనవుఁడు ఫల్గునుఁ డన్నగారి మత మెఱిఁగిచువాఁడై మాధవుని జూచి యిట్లనియె. "బావా! మాయన్నగారి సంగతి నెఱుఁగనివానివలెఁ గొత్తగా నడిగెదవేమి? వాసుదేవుని యభిప్రాయమే నాయభిప్రాయమని భాంమంతయు నీపై మోపినాఁడను. కరుణా

మృతము వెడఁజల్ల నీచల్లని కోఁగంటిచూపులును, నావింటితూపులు నక్షయములై యుండెనేని యిట్టిరాజసూయములు వేయిటైనను నవలీలగ నిర్వర్తింపఁబడు. తృణీకృతకృష్ణాదనుండగు మాభీమసేనుని ప్రతాపాగ్నిలోఁ బడి యీసాళ్వాది శలభములు మిగ్గవే? నీవు తలఁపు మాత్రము నిలిపిన రాజసూయము నిర్విఘ్నముగ నగుఁగాన మాకు ననుజ్ఞ నీయవలయు" నని చేతులు జోడించి ప్రార్థింప నాతనిమనవి నాలకించి మాధవుఁడు తలయూఁచి "నీవే యుగ్గిడుదు మనమున నుత్తలపాటు నొందుచుండును, నీవిక నింద్రప్రస్థపురమున కరుగుము. రాజసూయము నెఱవేఱు నుపాయము వెడకఁ గొన్ని నాళ్ళలోన నీకు వర్తమానంబంపెద. కళానందుఁడు మనపని కుపయోగింపఁగాఁ" యని హెచ్చరించి, యుత్సాహంబుఁ గల్పించి, యాపూఁట ధర్మని సబహుమానంబుగ సాదరంబుగ ధర్మసంచనుని కడకుఁ బుత్తెంచెను. కళానందుఁడు పార్థుని యొద్ద సెలవు గైకొని కృష్ణునియింటఁ గొన్నిదినములుండి ద్వారకా నగరమునందలి విచిత్రములను, వాసుదేవుని లీలలును, గోపకులబలగము గావించు వినోదములును, గన్నులారఁగనుగొనుచు, హృదయేశ్వరి నిమిత్తం మెడినెడ విచారించుచుఁ బొద్దులు పుచ్చుచుండెను.

పదుమూఁడవ పరికరణము.

చ. అరిమరి లేకనే మొగలియాకుపయి న్లిఖియించియంపు ను
త్తరము లతాంగి కందిరదో ♦ దానిహరించిరో త్రోవ దుర్జనుల్
సరసిజనేత్రి యెంతటి విషాదము నొందెనో నానిమిత్తమె
క్కరణిఁ బుచ్చుచున్నదొకో ♦ కాలము దుష్టుల మధ్యనుండఁగా.

కూఁతును రణార్ణవున కిమ్మని యా జనాసంధుఁడు బోధించుటఁజేసి, ముదుకఁడగు చంద్రపాలుఁడు రాజున కెదురాడనోపక మెత్తవడి యియ్యకొ

కొనునో, నామృదయేశ్వరియె నాపై నిరాశజెంది, రణాన్నపునో, మరి యొకనినో చెట్టబట్ట సమ్మతించినదో, హైనమా! ఏమికానున్నదో తెలియదు. తీయవిల్తుడు ప్రాణములఁ దీయుచున్నవాఁడు. హా! హృదయేశ్వరీ! పౌరుషవంతమగు రాచకొలమునఁ బుట్టినవీవు తుచ్ఛభోగముల కాశపడి, మున్ను నామీఁద నిలిపిన చిత్తమును మరలనింకొకని పై నిలుపవను స్థైర్యమున నొడలఁ బ్రాణములతో నుంటిఁగాని, మఱి యొకలాగునఁ దోఁచునెడ, నేనిపాటికి మాయయ్యకడ నుందునుజు మీ! కళానందునిఁ దక్క నితరరాజనందనుని కేలు బట్టనని మున్ను చేలులతో నీవుచేసిన ప్రతిజ్ఞ నాగవల్లినాకు నీమలవింపుగా విన్నవించి ననాఁటి యానందము మరల నెన్నఁడును గలుగదయ్యె.

తే. గీ. పంజరమునుండి విడివడి ♦ పరుగులెత్తు
చిన్నిగొఱవంకఁ బట్టి నీ♦చేతికిచ్చు
వేగ నామీఁద బలికిన ♦ వాలుఁజూపు
లించువిలుకాని తూపులై ♦ హృతినిఁ దూల్చె.

అని పెక్కు విధముల మదనవికారముగొంది కళానందుఁ డొక నాఁటిరేయి విలపించుచు, నించుకయు నిద్దురలేక మఱునాఁడు కెంపుఁ బాఱిన కనుదమ్ములతో మూఢపుఁ దెమటఁ గూర్చుండ నీతని యవస్థ నాతఁడు గ్రహించి కార్యము సత్వరముగ ముగింపకున్న నిర్హేతుకముగ నీరాచపట్టి కృశించితీఱునని మనమునం దలఁచి యాతనితో నిట్లని ముచ్చటించె.

కృష్ణ—కళానందా! నీయిచ్ఛప్రకారముగ జరాసంధునిఁ బరిమార్చునుపాయ మరిసెదఁగాని మాకుఁజేయు సహాయమేమో చెప్పుము. ఇఁదు సిలాభముగూడఁ గొంతయున్నది గదా?

కృష్ణా—దేవా! సర్వేశ్వరుఁడవగు నీకు నేను సహాయమేమి చేయఁగలను? అయినను మీరెద్దియేయుదురనియెడ రద్దియు కాదింపఁ దుడ్యుక్తుఁడనై యున్నాను.

కృష్ణ—నీవిది నీమనసులోనుంచి ప్రయత్నము సేయువలయును. దగ్గఱగారమ్ము నీకీరహస్యము నెఱిఁగించెదను.

అని చెవిలో నెద్దియో యొకరహస్యము నూది యథాస్థానమునఁ గ్రమ్మఱఁ గూర్చుండ నియమించి యిట్లనియె.

కృష్ణ—నీవును మీశ్రీవణుఁడును గలసి నాసందేశముగైకొని యింద్రప్రస్థమునన్న యుధిష్ఠిరునకు నొసఁగవలయును. ధర్మజుఁడు రాజసూయమును దలపెట్టినపుడె జరాసంధుని మరణముఁ దలపెట్టితి. కావున నీవిందప్రస్థపురమునకుఁజని కుంతీనందనునితోఁ బార్థుఁడు తెలిసిన యంశములు విని దాని పూర్వోత్తర సందర్భములఁ జక్కఁగ విచారించి రాజసూయమును సేయింపఁగృతనిశ్చయుఁడనైతినను. దానినారంభించుటకు మున్నె నసుంధర జరాసంధ సూర్యము గావలయుననును. ఆపనిదీర్ప్పఁగలమేటిమగఁడు మన భీమసేనుఁడొక్కరుఁడ యనుము. ఈనడుమ గిరివ్రజముఁ బ్రవేశించుటకు జరాసంధు నాయువు పట్టఱుగులకు నెన్నియుఁ బన్నుగడల నేను బన్నుచుందుననును. ఇది శిశుపాల దుర్యోధన ప్రముఖులకుఁ దెలియు నేని కనుమోసము వాటిల్లుననును. నాచెప్పినట్లు మెలఁగుదురేని రాజసూయము నెక్కఁ బ్రేల్మిఁ జేయించి యుధిష్ఠిరుని భూలోకదేవేంద్రునిగా నొనర్చుభారము నాయదియనును. మఱియు నేనక్కడకుఁ గతిపయదివసములలో వత్తుఁగాన నీవుఁదె పాంచజన్యము కతిపయ వైయుండుము. అదియును గాక శిశుపాల దుర్యోధన జరాసంధుల వేగులవాండ్రు వేషములువేసికొని దేశములు సంచరించుచు మీవంటి బాటసారులకు నమ్మకముఁ బుట్టఁబల్కి గుట్టుమట్టెఱింగి హానిసేయుచుందురుగాన, గమనప్రమత్తుండవై మెలఁగవలయును. ఈయాలోచన

లు పరమగోప్యంబులనుగూట నీవ యెఱుంగుదువుగదా" యని సందేశ
ము హితోపదేశముతోఁగూడ జెప్పి మఱునాఁడు వానిం బంపఁదలఁచు
చుండ నంతలో సాత్యకి యరుగుదెంచి యన్నకుం బ్రణమిల్లి నిలిచె.
వాసుదేవుఁ డాతనినెమ్మొగమ్మునఁజూచి "తమ్ముఁడా తొంటిపాటున
వచ్చితివేమి? ఎప్పట్టునైనఁ వింతలు పుట్టెనే" యని పలుకరించెను.
సాత్యకియు నలుగడలు బరికించి పరులేరును లేరని తెలిసికొని
"అన్నయ్య! మనవేగువాండ్రలోఁ గడుఁజుఱుకుగలవాఁడగు సారంగుఁడి
దే నచ్చియున్నవాఁడు. జరాసంధుఁడదె ద్వారకపై దండువిడియఁదలఁ
చి యీమహాయాత్రకుఁ బెక్కు సైనికులఁ, బసులఁ, బసులకు మేతల,
గొట్టములఁ, దగినరౌతులఁ బోగుసేయుచున్నాఁడఁట. ఇంతకన్న వింత
లేవియుండు" నని విన్నవించె. ఆమాటలు విని దేవకీతనయుఁడు
సారంగుని బిల్చి కొన్ని ప్రశ్నముల నడిగి వానిమూలమున వాఁడు
విన్న మాటలోని నిజమెంతవఱకున్నదో యరసి సాత్యకితో "తమ్ము
డా! మాగధుఁడు మనపైకింతలో రాఁజాలఁడు. హంసడిభకుల నిరువు
రఁ బెడగటార్చి పెక్కులులేని పటీవిధమునఁ జేసితిమి. సన్నాహమొనర్చి
మనపై నచ్చునప్పటి కాఱునెలలకన్న నెక్కుడుకాలము పట్టునని తోఁ
చెదను. నేనొనర్పఁదలఁచుకార్య మీలోపున జరిగవలయు. అయినను
భయము జాగరూకులమై మెలఁగుట కర్తవ్యము. కళానందా! నీవు
రేపు వేవకడ బయలుదేఱి కార్యనిర్వాహ మొనర్పుము. మగధరాజునకు
శిశుపాలుఁడు లెవ్వరియిన సాయముసేయ నుద్యమించుచున్నారేమో
యరసి నాకు వర్తమానమంపుమని మాపార్థునితోఁ జెప్పుము. అట్టు
లైనసున్న మున్నవారి పీచమడఁచి మెనుక మాగధుని నుక్కడంచెద.
అని మఱియుఁ గొన్ని రాజనీతులు వానికుపదేశించి మఱునాఁడాతనిం
బొమ్మని సెలవొసఁగె. ఉదయమునఁ గళానందుఁడు లేచి పయనమయి
వాసుదేవుని చరణారవిందములకుఁ బ్రణమిల్లి తన సౌకుమార్యము,

దేహకాంతియుఁ బారులు చూచి యుచ్చెరువడ నాశ్రీవణునితోఁ గూడ నాతఁడు పోవుచుండెను.

ఈయిరువురు నిట్లు బయలుదేఱి మార్గమున ననేక పుణ్యనదులఁ గాంచి యందుఁ గుశంకులిడి, బహు చిత్ర క్షేత్రములమెట్టి, యున్నత పర్వత శిఖరముల నెన్నియేని నెక్కి, పలుదేశముల గ్రామములఁ బట్టణ ముల వీక్షించి, వారివారి భాషాభేదచిత్ర్యములకు, నాచారభేదములకు రూపభేదములకు నెంతయు వినోదము నొందుచు మానవస్వభావము నేర్చుకొనుటకుఁ బ్రపంచజ్ఞాన ముపార్జించుటకు దేశాటన మెంతయు మూలంబని తెలిసికొని, యాయూరిపోటులం గల వింతలను శ్రీనివాసుని కుఁ దెలియఁ జెప్పుచు సంజవ డిందాఁకా విశ్రమించుటకు జేయుచుఁ గడు నుల్లా సముగా నడచుచుండిరి. ఇట్లు పౌర్ణిమలుజరుగుచుండ నొక్కనాఁడు కళా నందుఁడు శ్రీనివాసునితోఁ గూడ నెద్దియో ముచ్చటించుచు, మాటల సందడి దారితప్పి, కొంతదవ్వుచని యొక కుగ్రామముఁ జేరి యందు వి డియందలఁప నది మాదిగపల్లియయని యందలి నివాసులు తెల్పిరి. వేదాధ్యయనముఁ జేసిన కర్మిష్ఠుఁడగు నుత్తమ ద్విజునకుఁ జండాలవాటి యందు నోటికన్నము నీరు నెట్లుపోవునని పసులఁగాసి యెండవేసిన తోళ్ళకంపున ముక్కు మూసికొని యందు నిలువలేక యక్కడకు దగ్గఱ గ్రామ మెద్దియని యొక మాదిగవానినడిగి మూఁడుక్రోసులదూరమున నున్న వేఱొక యూరికిఁబోయి వంటఁజేసికొన నిశ్చయించి సాగిపోవు చుండెను. ఆనాఁటి మట్టమధ్యాహ్నము చండభానుఁడు తన సహస్రకిరణ ములతో వసుమతీమండల మంతయుం గాల్పఁజొచ్చెను. గాల్పులు నిప్పలం జెరుగుచు, మొగమెత్తినచుటకు వీలులేకుండఁజేయ జంతు సంతానములు హాహాకారములఁజెలంగి మహాతాపోపహతములై పానీ యములకు నలుదెసలఁ బరువులెత్త నారంభించెను. కారుచిచ్చు వృక్షము లరాపిడివలన జనించి రాజుల కలహములవలెనే బహువంశంబుల

దహియించుచుండ విస్ఫులింగములు చెదరి యెంతయు దూరమునఁబడి యచటి పల్లెలంగూడఁ బరశురామప్రీతి సేయుదొడఁగె. దూరమున రవ్వులుచున్న కాఱడవుల పొగయెగసి బ్రహ్మాండమంతయుఁ గప్పి కాలపురుషుఁడేయు నల్లని తెరచాడ్పున నొప్పియుండె. ధూమముసంజేసి కన్నులఁగానక కొన్నియు, నాసెగఁదాఁకి కమలి కొన్నియును, ప్రాణసంరక్షణార్థమెపరచుచు నిప్పనంబడి కొన్నియు బహుమృగములు మ్రిగ్గెను. నాల్కలిగిరి పిడుచకట్టుకొనిపోవుచుండుట దాహబాధాఘోర్వక మృగములు చూపుమేరవవ్వున జలాశయములట్లుగాన్పింప నత్యాశ నందుఁగోరుద్రానఁ గోర సమీపించునప్పటికది మృగతృష్ణయగుట నిర్విణ్ణములగు మనస్సులతో నవిదప్పివోడిమి యుంగలార్చుచుఁ గమశ్రమముకొందఁబొచ్చెను. క్షుత్పిపాసాదు లఖిలజంతువులకును సమానములుగద! మాదిగవాఁడు చెప్పిన గ్రామమెంతనడచినను సమీపింపకునికియు మట్టమధ్యాహ్న మాఁకలితోడయి మేరిమీఱిన వేసవిని గలుగఁజేయుటయు శ్రోవణుని తోఁ బలుకనైనఁజాలకఁ గళానందుఁడుగూడ జంతు ధర్మమగు క్షుత్పిపాసాబాధకు లోనై యడుగుదీసి యడుగు నిడలేక నెట్టులో యోపిక పట్టి కొన్నియడుగులు నడచి తుదకు నరములబలిమి సడలుటయు వచ్చియు రానిమాటలతో "శ్రోవణా! యుదకముదక" మని యొక చెట్టుక్రింద మూర్ఛిల్లెను. తలనంచికొని వెనుక నడచివచ్చు శ్రోవణుఁడాపతితధన్యుని నాలకించి యజమానుని నైపు కన్నెత్తిచూచి పరుగుపరుగున నటుపోయి "అయ్యో! అయ్యో" యని కుయ్యిడసాగెను. కళానందుఁడు మాటలాడ నోరురాక తనకు దాహము నిమిత్తము నీరుదెమ్మని సన్నఁజేసెను. అసన్న నెఱిగి శ్రోవణుఁడు చల్లనియుదక మెందు లభియించునని నలుగెలంకులఁ బరికించి, కన్నీరు పెట్టుకొని "హా! దైవమా! గంపెడు బలగముఁ గలవాఁడయ్యు, సకల సంపదలఁ గొఱంత లేనివాఁడయ్యు, దిక్కుమాలినవానితీరున నీభూలోక మన్మధుండు పట్టు

డన్నము గ్రుక్కెఁడు నీరును లేక మృతినొందును గాఁబోలు నని వగచి, తన కన్నీటి ధారలంబోల నేలనంటు నూడలుగల పెనుమట్టిచెట్టు నొక్కదానినెక్కి పాఱఁజూచునప్పటికి నరక్రోసుమేర నొక సరోవరము గాన్పించెను.

కాంచి యచ్చోటికి సత్వరము యరుగఁదలఁచి మంగలములోని పలగిఁ జలనమువున జంతువులను వేఁచుచున్న యూపట్టపగటి యెండలోఁ దలయుఁ జరణములు మాఁడుచున్న సుకుఁగొనక నడుమచుఁ ద్రోవలోఁ దమవలె పిపాసార్థ మొక పాత్రములో నీరుదీసికొనుపోవు బాటసారుల నిరువురు పురుషులఁ గని యించుక జలమిమ్మని వేఁడెను; కాని వారు వానిమాటలనుఁ లెక్కసేయక యరిగిరి. శ్రీవిజయుఁడు వారి కఠినత నాక్షేపించుచు యతిత్వరితముగ సరోవరమునుజేరి, యచ్చటి శీతల జలా ప్లవమగు మలయానిలునకుఁ బ్రాణసౌఖ్యము నొంది, కడుపు పట్టినంతనీరు గ్రోలి వట్టియాకుల దొప్పలుకట్టి యందుఁ గళానందుని నిమిత్తము కొంత జలమును బోసి క్రిమ్మటి బయలుదేఱెను. అంత శ్రీమజ్జెంది స్వామి ప్రాణరక్షణార్థము నీరు దెచ్చి యూచెట్టుక్రిందికివచ్చి చూచు నప్పటి కాస్థలమునఁ గళానందుఁ డుండఁడయ్యెను. కాని వెఱపుగొలుపు క్రొన్నెత్తుటఁ దడసినకత్తియుఁ, గళానందుని యుత్తరీయము మాత్రము గానవయ్యెను.

పదునాలుగవ పరిచ్ఛేదము.

నెత్తుటఁ జొత్తిల్లిన యుత్తరీయము, గత్తియుఁ గంటఁబడినతోడనే, పాపాత్మకచేతనో, ధనము మిక్కిలినెత్తిన యాసచేతనో యెవ్వరో నరహంతకులు తనయజమానునిఁ దెగటార్చి రని శ్రీవిజయుఁడు తలఁచి గుండెపైఁ జేతితో మోదుకొని, హా! కళానందా! నీ పాదసేవకు

నెంటరిగ నట్టడవిం దిగవిడిచి పరలోకమునకుఁ జనఁ గడఁగినాఁడవే. వివాహమునకు విఘ్నములు వాటిల్లినవని వాని నివారింపఁ దలఁచి దాఁ రకకు వచ్చి యిట్లగుదువని యెన్నఁ డనుకొనననయితిని. నూరేండ్లు నిండి కాటికి కాలుచాపుకొని నీరాక ప్రతీక్షణము నిరీక్షించు మాయమ్మతో నేనేమని విన్నవింపుదుఁ అయ్యో! నీమీఁదనె పంచప్రాణములు నిల్పికొనియున్న యాముసలి యన్న యీమాట విని గుండెపగిలి చావదే. అమెమాట యటుండనిమ్ము పూర్వపు రతియు, విద్యను భారతియునై, యీవిషమున జనించు మోహసముద్రముఁ గళానందుండను తెప్పసాయమున నీఁదఁ దలఁచిన సౌందర్యతిలకమాటయేమి? నీ యకాలమరణమున మగధరాజ్యమున నెన్నియేని వింతలు వొడమకపోవు. చిదిమినఁ బాలుగారు నీసోయగపుమే నెంతలో నేలపాలయ్యె! హా! భూలోకమన్మథా! బ్రతికియున్న నాలుగుదినములు నెంతలెంత లద్భుతకార్యములు నేనితివి! శ్రీకృష్ణసంతతివాని నిరువదియొక్కసారులు పోరిలో గెల్చిన మేటిమగఁడగు జరాసంధు సంతటివానిఁ జీరికిఁ గొనక ప్రతీక్షఁబూనఁగల సాహసికుఁ డింక ద్వాపరమున జన్మింపఁడు. అయ్యో! నిన్నుగ్రుమ్మిన కఱుపువాలుతోఁ నాఘాతకుఁడు నన్నేల కుమ్మఁడయ్యె. ఇట్టి ఘోరవార్తను నీచుట్టముల కెఱిఁగించు వ్రాత నామొగమున వాసియుండ నాకేల మరణము సంభవించును. నీతోడఁ బయనముఁ జేసిననన్నినాళ్ళు నీమాటల నేర్పువలన నీ దయాసమువల్ల నాకు మార్గాయాస్తమైనఁ గానఁబడదయ్యె. పెద్దకాలపువాఁడనగు నాము ముప్పు నీవ గడపుదువని యాసఁజేసి కొలిచి కాడవ్రులలో నీము ప్పు నేనే గడపితినిగాని నాకు నీవు కావైతివి. ఎందఱిని పడుచువారిని దిగమ్రింగకుండ నీళాగ్రణుఁడు మేను దొఱఁగునా. నాతండ్రి పృథ పంచమునకు నిమ్పియోజనుఁడైన నావంటివాఁ డుండి సర్వవిధములను గనకవృష్ఠివగు నీవు కడతేఱుట నాపాపముగాదా! నిన్నెత్తుకొని

మోవినకాయలు నాబుజమున మాయనైనలేదు. నాకన్నులముందఱ
నీకొకగజీయలో రూపుమాసె. ఏమి సేయుదు నయ్యో యని తన
ధైర్యముంగూర్చి పెక్కువిధములఁ బొక్కుచు వేడి కన్నీళ్ళు ముడుతలు
వడిన ముసలిచెక్కులమీఁదనుండి జాఱి నేలరాల నేమువసాగెను. అట్లు
కొండొకతడవు వాపోయి యాపూఁట కూడు దొరకకునికి నాయాసము
తన్నలమినం జేవయఱి యొక చెట్టునకుఁ జేరఁబడి యుస్సుర్రుస్సురనుచుఁ
గొంతసేపు వగర్చి కన్నులుమూసి పరవశుఁడై యుండెను.

ఇంతలో నాతనికిఁ గునుకుపట్టి యించుక నిద్రించుచుండ
భానుఁడు గ్రుంకి యపరజలధిఁ బడి జగముం బెఁజీకటుల ముంచెను
పట్టపగటనే సూర్యరశ్మి కానరాని యాకారడవిలోఁ బొద్దు గ్రుంకిన
నెనుక నెట్లు లుంఠనదియును వర్ణింప నెవ్వరితరము. పొద్దుగ్రుంకు
నప్పటికి శ్రావణుఁడు కుకుకుఁ జొచ్చినందున భయంకరమగు చీఁకటినుం
డిలోలఁగి యెటకేనియుఁ బాఱఁడయ్యె. చీఁకటిపడినవెనుక మేలు కాంచి
చూచునప్పటికిఁ గళానందుని నిమిత్తము పశుపక్ష్యాదులు నెవ్వగయంతయు
నడంగి యపూర్వమగు భీతివొడమి యెడలు వడఁకఁజేసెను. ఎంత
వడఁకిన నెంత భీతిలినం దన్ను దానె యూఱార్చుకొనవలయును
గాని యీయరణ్యమునఁ దనకు శరణ్యులగువారు లేనఁదున నెట్టకేలకు
మనము నిబ్బరము చేసికొని యెదుట నెద్దియున్నదియో వెనుక నేది
యున్నదియో యెఱుఁగ లేశమైన నవకాశము నొసంగకఁ దన్ను
జుట్టుముట్టిన గాఢాంధకారముచేత మది నేవెరపుఁ దోఁచకునికి మెల్లన
నాతఁడు జేరఁబడిన చెట్టునకు వీఁపు నానుకొనెను. తోడనే యాతని
కర్మవశమునఁ జిటుక్కున నెద్దియో విషజంతువు కుట్టెను. నిప్పంటెట్టి
కాల్చినయటుల నెమ్మేను బగ్గున మండుటయు నావృద్ధఘటము తాళఁ
జాలక యబ్బా యని కుట్టినచోటనఁ జేయివై చి రాచికొనుచు నది
నొవ్వఁగుట్టినందున మిక్కిలి బాధపడుచుండెను. ఆయవస్థలో నాదీనుని

మనోవ్యాకులత యెట్టులుండెనో వాగ్యుటకన్న నూహించుట సుకిర ము. తాను సర్పదష్టుఁడ నైతినని యొకమారు భయపడుచు మండైన వేయువారు లేమికి నగచుచు, నెట్టులయిన నాకట్టడి మేనువాసి పరలో కమునకున్న తనయజమానునిఁ గలయుట సంభవించునని సంతసించుచు నేదియుఁ జేయఁజాలక తన పల్కు లరణ్యరోదనముగా విచారపడఁ జొచ్చెను.

ఇట్లు రెండుగడియలు మేరకుమీఱిన బాధ పడుచుఁ జీకటిసము ద్రిములో మునిఁగియున్న యాముదుసలికిఁ బాపాత్ముని కీశ్వర సందేశ నము లభియించినట్లు రవంత వెలుఁగు కానఁబడియెను. మొట్టమొద ట శ్వాసణుఁడు దానిఁ గనుగొని యది తన మనస్సునఁ జెందు భ్రాంతియో, లేక యరణ్యమున్ననుండు వింత పురువుల మేనికాంతియో యదియును గాదేని కొండలలో విద్యుల్లతలుండునని పెద్దలు చెప్పుదురు గాన వాని వెలుఁగో యని శంకించి కృమముగ సూర్యకిరణములవలె దాని కాంతులు నృపములు సందునుండి తన చాయ కరుదెంచి వచ్చు టయుఁ జూచి నిజముగా వెలుతురై యుండనోపునని యూహించె. అది సమీపించినకొలఁది శ్వాసణునకు నించుకధైర్య ముదయించుటకు మాఱు, యక్ష కిన్నర గంధర్వ పిశాచ రాక్షసుల మూకలు కాఁబడవు లఁ గాఱుఁజీకటులఁ గుమ్మరుట నిందుము. ఈవచ్చువాఁ డంటెవ్వఁ డేని యైయుండి నాబడలిన మేను దనకు సంజకబళముగా వినియోగిం పపోవునని శంకింపుచుండ సంతలో నలుఁగఁగొట్టిన కొఱవిపాలకట్టఁ గాగడాగా వెలిఁగించుకొని దీపపు గ్రీనీడతో వియ్యమొంది యచ్చటి కాఱుఁజీకటికి వన్నెలు సవరింపఁగలయంత నలుపు దేహి మేనిచాయతో బలముగల పొడవువాఁ డొకఁడు శ్వాసణుని కట్టెదుట నిలిచెను. ఆతని కన్నుగొలుకు లెఱుపుమీఱి చింతనిప్పలచొప్పనఁ జూచువారి గుండెల కు భయోత్పాతముఁ గల్పింపఁజొచ్చెను. ఎడమచేత బాలకజ్జయు

గుఱిభుజముపై గండగొడ్డలియు నప్పుడప్పుడే పట్టివధించి జరా
సంధుని ఖండశముగాఁజేసిగొన్న కాలెనుపోతు కొన్నెత్తుటఁ దడిసిన కఱుకు
మీసములను జూచి యాతఁడు రాక్షసుఁడని యెఱిఁగి శ్రీనివాసుఁడు, త
న యంత్యకాలము వచ్చినదని జంకుచు భీకరముదండెను. అంతట
నాదేదిమ్మఠీఁడు ముసలివాని యవస్థఁజూచి రాక్షసభీతికి విరుద్ధమగు
జాలి తన్ను బొదువ వానిఁ గడతేర్పక "ఓరీ ఏమిరా నోటనుండి వొం
గలుగక్కుచు నటు బాధపడియెదవు. నీకేమోగమురా?" యని
యడిగెను. పరిహాస్యోత్తర మొసఁగుట కిష్టములేకున్నను, బదులు చెప్పకు
న్నను నాతఁడు తెన్నొకచఱపుఁ జఱచి చంపఁగలఁడని శ్రీనివాసుఁడు
మెల్లమెల్లగ "నన్నిచట నెద్దియో కుట్టినది. చెట్లుగుకుఁ జేరిగిలఁబడిన
పుడు నావీఁపు బగ్గున మండినది. నాయనా" యని పలికెను. ఈపలు
కులు విని వెంటనే వాఁడందు నిలువక నడినడిఁ గొన్ని యడుగులదూ
రమటిగి యందు నిట్టనటు నెమకి యెద్దియో గ్రహించి కిమ్మనువచ్చి
ముసలివానిఁ బలుకరింపకుండనె రెండుచెక్కలుబట్టి వానిని లేవనెత్తి
యక్కటా! యిదియేమి దైవమా యని యాతఁడు మొఱనెట్టుచున్నను
సరకుఁగొనక గొన్ని యాకులు నలిపి యాపస రాతనిపీఁపున గట్టిగా
రాచెను. ఆమోటుచక్కసుఁడు చేసిన మోటు నైద్యములో ముసలి
వాని వీఁపుమంట రెండుగడియలలో నుపశమించుటయు నాతఁడు నేదఁ
దేఱి సంతసించి వానితో నిట్లనియె.

శ్రీనివ—అయ్యా నన్ను రక్షింపనచ్చిన దైనమువలెఁ దోఁచు
నీవెవ్వఁడవు. పాము పూలదండయైనట్లు నీవు నాకు మొదట భయము
గొల్పి రక్షకుఁడవైతివి.

రెండవవాఁడు—ఓరీ! వినలేదా జ్వాలాజఘ్వుఁడను రాక్షసరా
జుపేరు? నేనామహాత్ముని సేవకుఁడను. నాపేరు కపాలమాలి. ఈయ
రణ్యము మాపభువుగారికి జరాసంధుఁడు శిశుపాలుఁడు బట్టముగట్టి

యొసఁగినారు. నేను రాక్షసదండనాథుఁడను. పాండవపక్షులను వాసు దేవానుచరులను బట్టి శిక్షింపుమని మారాజు నాకానతిచ్చెఁ. నీవు వాని లో నెక్కండవై తివేని యిదిగో నానోటఁబడుము.

అని తన వెడఁదనోరుఁ దెఱచి మేకువంటి పండ్లను జిన్న పలక తాయిఁబోలు తిన నాలుకను జూపి శ్రీవత్సుఁడలఁబెట్టెను. శ్రీవత్సుఁడు మాటలు విని ద్వారకనుండి వచ్చుట వానికిఁ దెల్పినఁ దన్నతఁడు నంజుకొనునని తనరాక మాటుఁజేసి చెప్పఁదలఁచుచుండ నింతలో నా పాలసుఁదిండి "యోరి నీవెవ్వఁడవో చెప్పవేమిరా! యని బిగ్గరిగా నఱచెను." అంతట శ్రీవత్సుఁడు మెల్లమెల్లన నిట్లు విన్నవించుకొనియె ను. "కపాలమాలీ నీకు నేను బరమాప్తుఁడను సుమా! ఏపురము నీ వెచ్చెలియగు జరాసంధునకు గాఁపుర మాపురమే మాకుఁ గాఁపురము. నే నుజ్జయినీపురమునకుఁ బోయి యచ్చటనున్న మాచుట్టములను జూచి మరల నింటికిఁ బోవుచు దారితప్పి యిటువచ్చితిని. నాకు దారిఁజూపి కాపాడఁగల భారము నీయదియసుమీ" యని నోటికి వచ్చినన్ని య బద్ధములు సెప్పి రాక్షసునకు నమ్మకముఁ గల్గించెను. అంతట ద్వై త్యుఁడు తలయూఁచి "సరే యెట్లయిన నీవుమాతల్లిము మాపభువగు జ్వాలాజహ్వుని దర్శనముఁ జేసి యాతనియొద్ద సెలవుఁ గైకొనిపోవ లయు రమ్మ" ని తొక్కలు పట్టుకొని యాతని లాగఁదొడఁగెను. ఈ నడుమఁ గాగడాగా నుపయోగించు పాలకట్ట జీయమైపోవుట నాతఁడు చంకనున్న రెండవకట్ట నంటించుచు గాలికెదురుగాఁ దిరిగి నోటితో నుప్పని యూఁదుచుండ నాసందెఱేఁగి యజమానుని కిత్తియు మన్ను గృష్ణుఁ డాతని కిచ్చిన లేఖయు నేలఁబడియున్నందున వానిని సంగ్ర హించి యుత్తరముదాఁచి వాలుఁ గేలఁబూని శ్రీవత్సుఁడు రక్కసునివెం టఁ బయలుదేఱెను.

అట్లు కపాలమాలి తన యేలికయగు జ్వాలాజిహ్వినియొద్దకు నిద్ధుఁడగు శ్రీనివాసుని వెంటఁబెట్టుకొని యరుగుచుండ, బహువిధముల గు పులుగులు యెలుఁగులు, భూతుకజంతుసంతతుల యఱపులు, నందు ముఖ్యముగా బెబ్బులుల గాండ్రింపులు మనుకేకలు, దారిచుపాముల బుసలు శ్రీనివాసుని కమిత భయము నాపాదించెను. ఎంతయు దిగులు నరచేతఁ బ్రాణంబుల నిడికొని యేగుచున్న వాని మర్దశఁ గైకొ న్నమూర్తియో యన్నట్లు వారి కట్టెదుట వఱువాతి మొదలు నాహా రింప నెట్టిజంతువు లభియింపమిఁజేసి వేరాకలిచే నకనకంబడుచుండి ను న్మద్యదశఁనంబగుచు సంతసంబునఁ జివాలునలేచివచ్చు నొక వ్యాఘ్రి ము వారి కంటఁబడియె. వెంటనే శ్రీనివాసునకు నొడలు కంపమెత్తినం దున "నయ్యో యేమిసేయుదు నేమిసేయుదు" నని కపాలమాలిని బ్లిఁ గా గిలించుకొనియెను. ముందు శ్రీనివాసుఁడును, వెనుకఁ గపాల మ లియును వచ్చుటఁజేసి యాశార్దూలము మందభాగ్యుఁడగు నాసేవ కుఁ దుదముట్టింప మీఁదికి వచ్చుచుండ దాని నెదుర్కొని కయ్యము సేయుటకుఁ గపాలమాలి సంరంభించుచుండెను. కాని మొఱకువాఁడ గు ముదుసలి వానిని వీడఁడయ్యె. రక్కసుండును బెబ్బులికన్న భ యంకరాకారముఁదాల్చి తన్ను గాఁగిలించి విడువకున్న యాయనద ను జేతులత్రోసి నెత్తి వెనుకపిక్కకు విసరివైచి యప్పటి కొక్కయ మ గు దూరములోనికి వచ్చిన కోలిపులిపైఁ గవిసెను. అదియును హు మ్మని యొక్కసారి రక్కసుమీఁదఁ బడుటయు నాబండ తనబాహుబల మున చండగతిఁ బులిని నేలం గూలఁదొబ్బి తన రెండుచేతుల దా నిత్రోక్కఁబట్టుకొని మున్మాటు భీమసేనుఁడు గదాదండమును ద్రిప్ప చందమున బిరబిరఁద్రిప్పి యొక్కపాషాణముపైఁ బైచిపొట్ట కొట్టుటయుఁ

దలవరియయ్యలై నెత్తురుఁ గ్రిక్కుచు నది యొక్కఁఅపఱచి మృతి నొందెను.

కౌర్యమునందెకాక బాహుబలమునఁగూడి బెబ్బులినిమించిన ట్టి రక్కసునిపరిజ్ఞకు నరుఁడు తాత్కాలికతాపందము నందియు వానిచేతి నుండి తాను మృత్యుదేవత బారఁ బడకుండ మగలఁ దనవారి నెన్నఁడే ని చూడఁగల్గునా యని నగచుచుండ నాదుండగుఁ డరుదెంచి తలపై నొక్కఁడెబ్బనైచి "యోకీ, పిడికిగొడ్డా! ఈదినము నీవు చచ్చుటయె గాక మీఁదుమిక్కిలి ననుగూడఁ జంపుదువుసుమీ. అపాయము వచ్చి నప్పుడు నాకుఁ దోడగుటకు మాకు ననుబట్టి విషవనైతివేమిరా! నీని మిత్తము నేసేవాహనము దెప్పించితి నెక్కుదువు ర" మ్మని బలిమిచేఁ జే యిఁబట్టుకొని యాసేనకుఁ డావ్యాఘ్రికళేబరము మీఁదఁ గూరుచుండఁ బెట్టి "శ్రీనివాసమహారాజుగారూ! మహారణ్య రాజ్యమునకుఁ బట్ట ముఁ గట్టుకొనుండి" యని పరిహసింపఁబోచ్చెను. ముసలివాఁడును బుద్ధిలేని యాపాము రక్కసునిచేతిఁ దా నింక నెన్ని యిడుమలఁ గుమువ వలసియున్నదో గదా యనియు, యెట్టివాఁడైననేమి? ప్రాణదానముఁ జేసిన పుణ్యాజనుఁడనియు నెంచి యప్పాపనయ్యమునకు ముచ్చటతీఱునం తదనుక వాని చెప్పినచొప్పున పులిపీఁగుపై నాసీనుఁడైయుండ, వాఁ డును దనచేతి పాలకఱ్ఱ కొఱవితో ముమ్మారు వానిమొగముకడఁ దిప్పి "మహారాజుగారి కారులియిచ్చినాను లెండి" యని తొక్కఁగూడా డివిచ్చినట్లు లాగెను. "ఎట్లయిన నాతనివెంట నరుగక తప్పదుగదా" యని శ్రీనివాసుఁడులేచి మెల్లమెల్లన నడుగులిడుచు నిస్సత్తువచే నడువ లేక తోవలో నిలుచుచుఁ బోవుచుండ వేదిమ్మరి రెండుమూఁడు సారులు వానినిమిత్తము దానుగూడ మెల్లగ నడచుచు నతని కిట్లని యెను. "ముసలివయ్యనూ? నీవు నడవలేనుఁగు చాల్పుననున్నావు. శ్రమపడు చాల పొద్దాయెను. మాస్వామినాయొనర్చిన యాలస్యమునకు

నాపైఁ గినుకఁబూను. నీ వమగిడఁజాలకున్నావు. నిన్నువిడిచి నేఁ జనరాదు. కావున నీవు నాభుజముపై నెక్కుము. నిన్ను ముహూర్తక్షణములోన మాయింటియొద్ద దింపినైచెద" నని తన మాట లింక ముగియకమున్నె వాని నువ్వెత్తుగఁ బట్టి యెత్తి భుజముపై నిడుకొని నడువ సాగెను. ఇప్పక్షల్లు చిత్తమెఱుఁగకుండఁ దాఁకిన వానిమూఁపునఁ గూరుచున్నందుకు శ్రీవణుఁడు మనశ్శాంత యొకింతయుఁ గానరాక "యిఁక నీ చంచలచిత్తుఁ డెందుఁ దన్నుకస్మికముగఁ బారవేయునో" యని భయమందుచు, వాని కంఠమునకుఁ జేతులు పెనివేసి కనులు మూసి, భగవంతునిపై భారమువేసియుండెను. అట్లు కతిపయదూర మరుగుపడ్డపట్టికి వాఁడొక్క మిట్టు నేలనెక్కి నడచుచుండె. మీఁదఁగూరుచున్న శ్రీవణుఁడుఁ గన్నులమూసిదట, పెనుమంటల నెగసెడు నాలుగునెగళ్ళును, వానిచుట్టును గూరుచున్న కాలకింకరులఁబోలు పదుగురి భీకరాకారములును, జెన్నలు వక్కలు నీయు వారలయూర్పులును గనఁబడి వినఁబడి కూరుచున్న ముసలివానిని భుజముమీఁదనే పరవశుని గావించెను. ఆ పారవశ్యతనుండి, వాఁడు మేల్కనునప్పటికిఁ గపాలమాలి యాపరిదేశముఁకు వాని దోఁక్కొనివచ్చి, యొకకోట మూటదింపినచందమున వానిని గుభాలున నేలఁ భారవైచెను. ముసలి వాని కెముకలన్నియుఁ జూర్ణమగునట్లు దెబ్బలు తగిలెను. కాని విధిలేక తత్క్షణము నిలువఁబడెను. నిలువఁబడి చూచునప్పటికి నక్కడను న్న మూకలలో "మానిసి మానిసి" యని యొకకోలాహలము బయలువెడలెను. అంతలో నచ్చటనున్న స్త్రీపురుషులందఱును వచ్చి వానిచుట్టును మూగి, కపాలమాలి నానేక ప్రశ్నపూర్వకముగ వానియిక్కఁ యొద్దియనియు నామ మెద్దియనియు నరయఁజొచ్చిరి. కొఱకి పాఁవైచిన యెమ్ములు, నండవైచిన జంతుప్రుల చర్మములు, గుళ్ళిన మాంసపుముద్దలు, నేలఁ బ్రవహించి యొండి యట్టకట్టిన నెత్తురులు

ముక్కు బద్దలగునట్లు దుర్వాసనఁ గల్గించి శౌరిణుఁడు నిలుచుటకు వీలులేనట్లుచేసెను. దానికిఁ దోడై తన్ను జుట్టుకొన్న రక్కసి మూక లదేహములనుండి వెడలు గబ్బు నశింపఁ దరముగానంతయై యదియె నరలోకమై యుండవచ్చునను సందియమును శౌరిణునకుఁ గలుగఁజేసెను. కీకిక్కరిసిన రక్కసుల నెక్కపిక్కకొత్తి గించి కపాలమాలి, శౌరిణుఁ దన యేలికకుఁజూపు తలంపున వానిని వెంటఁబెట్టుకొని, వేఱొక చోట నేలపై నెత్తుగాఁగట్టిన యొక మంచెపైఁ గూరుచుండి, సేవకుఁ డు నెగడిలోఁబేల్చియిచ్చు నేదుఁబంది నంజుకుఁ గడుఁదమకముతో మె సవ్రుచు నెడనెడ హరిణశౌబకముల మాంసముఁ జవిచూచుచుఁ బులివ లె నందఱకు భయంకరుండై మంటలవెలుఁగున సంపూర్ణముగఁ గనఁ బడు చిన్నకొండవంటి మహాకాయము సేనకులకు భీతిఁగొల్ప నానంద పారవశ్యముచేత నడుమనడుమ గుండియలు పగుల నఱచుచున్న జ్వా లాజిహ్వినిఁ గని జోహారొనర్చి, యొకమూల నొదిగి నిలిచెను.

తనుపున నుసుఱులెగిరిపోయెనో నిల్చెనో యను సందియము గ లిగించునట్లు శౌరిణుఁడు వడఁకుచు వానివెనుకఁ దన యెడలి కీర్తిసిడ యై రాక్షసేశ్వరునకుఁ గనఁబడునట్లు నిలిచెను. మూఁడేకుబందులు నాఱులేడిపిల్లలు గొన్నిపక్షుల నాహరించి యొకరీతిగా శ్రుదానలముఁ జల్లార్చుకొని యెదుటనున్నవా రదరిపడునట్లు దేర్చి కనులువిచ్చి తల యెత్తి యెదుటనున్న కపాలమాలింగాంచి "యోరీ? నీవింత యా లస్యముగ వచ్చుటకుఁ గారణమేమి? నీవెరుక నక్కపోతులాగు నక్కి క్కుమిక్కు మనకుండ సగము చచ్చినవాఁ డెవఁడురా" యని మెల్ల గాఁ బలికెను. కపాలమాలియుఁ జేతులుజోడించి "యీపాపాత్ముఁడు మనుష్యుఁడు, మాగఁ వశమ్మున వీఁడొక చెట్టుకింద నీకాఱడవులలోఁ బడి యెటు నరుగఁజాలక నటనుటఁబడుచుండ నీతనిం గలసికొని మాగ ధుండనియు, జరాసంధుండు మనకాప్తుఁడు, కావ్రున వీఁడును మన కాప్తుఁ

డని యెంచితిని. మీఁదఁ దమచిత్తము దేవా" యని విన్నవించెను. అనవుడు నాదనుజనాయకుఁడు నగి "యీతఁడు మనుజుఁడా? ఓరీ యిటురారా" యని పలికెను. తోడనే నలువురు రక్కసి జెట్టు లరుగుదెంచి, భయమున వడఁకుచున్న శ్రీనివాసుని తెక్కలం బట్టుకొని తెచ్చి ముదుఱ బెట్టిరి. వేదిమ్మరిజేము వానిం గనుంగొని 'యీమనుసలి వయ్య మిట్లున్న వాఁడేమిరా?' యని వాని కాలుకీలుపట్టినొక్కఁ డీడు స్పృశించినమాత్రమునఁ జచ్చునట్లు తోఁచెడును. ఓరీ నీకాపురము మహారాజ్యమేనా? అని యడుగ వానిమనసు సభయముగఁ జిత్తము నేను మాగధుఁడనే' యని పరిత్యుత్తరమిచ్చెను. అంతలఁ రక్కసులసామి యొక చిన్న రక్కసుఁబిలిచి "మన యిందుమతి యీతని నెఱుఁగునేమో యడుగుఁడ మాఁమెనిట్లు కొనిరమ్మ్మ" అని ముదల యెసఁగ నాసే వకుఁడు లోనికరిగి యొకముహూర్తమున నాయిందుమతిని వెంటఁబెట్టుకొని వచ్చెను. ఇందుమతి యసిన పేరు వినఁబడినతోడనే యది నాఁడసాంగనయై యుండనోపుననియుఁ దనమీఁద లేనినేరము లెవ్వి సెప్పనోయనియు శ్రీనివాసుఁడు జంకఁదొడఁగెను. కాని యామె వచ్చిన పిమ్మట కాతఁడనుకొన్న దన్యథాయయ్యెను. అవచ్చిన యిందుమతి వికృతివేషిణియఁగు నొకరక్కసి కన్నియగాక దివ్యసుందర విగ్రహయగు నొక మానవకన్యయైయుండెను. మణిభూషణములు బీనాంబరములు లేకయున్న ననాగరికులనడుమ కాలముఁ బుచ్చుచున్నయామె మేనఁగలం కరించిన ముదుగుచీరయు వేనలిని ముడువఁబడిన యడవిపూవులును, బదునెనిమిదియేండ్ల నింపుజవ్వనముచేఁ బరిపూర్ణదశఁ బ్రాపించిన యందమునకు వన్నెయిచ్చుచుండెను. కారడవులఁ జిరకాలము సహవాసముఁజేసి గజరాజునొద్దనుండి నేర్చికొనిన గమనవైఖరినాఁడు ప్రదర్శింపఁజేయుచున్నదో యనునటుల మందగజగమనంబుతో ముద్దులు మూటగట్టుచు సింగారముట్టిపడు వదనచంద్రబింబముతోఁ జేరలం గొలువఁ

జాలిన కనుదామర తేకులతో విచారమును సూచించు వైఖరితో సార్థకనామధేయమగు నిందుమతి వచ్చి నెగళ్ళల వెల్గునఁ దన యంగసౌష్ఠవముఁ గని ముక్కడి రక్కసిబాలకులతోపల మదనతాపమొందివచ్చి జ్వాలాముఖస్వామి కట్టెదుట నిలిచెను. రాక్షసుఁ డాపెనుజూచి "బిడ్డా యీ మనుజనిది గిరిజపురమంట, సీవెట్లుఁగనుమే" యన నాపె భ్రాతృముని ముఖారవిందమును దప్పక తెప్పచేయక స్మరించి "నేనెఱుఁగ" నని పలికెను. "ఔను సీవేమి యెఱుఁగుదు వప్పటికి నాతోఁబుట్టిదానివేగదా" యని రక్కసితోఁ దుష్టగతి మొసఁగి యీమెకు లోనికిరుగ నాతి చ్చెను. ఇందుమతియు నెట్టిదో యించుక యోచించుచు రెండుమూఁడుసారులు శ్రీవణుని నెమ్మొగముఁగాంచి మెల్లమెల్లగ లోనికిఁగొనెను. అనంతరము రాక్షసేశ్వరి సకు నిదానిచ్చుటచే నాతిఁ డందఱకును సెల వొసంగి యీమంచెపైఁ గూడనలేఁ బండుకొనెను. కపాలమాలియు భ్రాతృమునకుఁ బట్టెడన్నము బెట్టించి, యీతని నొకవోటఁ బండుకొనఁ నియమించి, తానును దక్కిన రక్కసులును గడుపుపట్టినంతి యిప్పకల్లుద్రావి దూలుముగి నరిగి యజుచుచు నేల దొర్లుచు బహువినోదములం దేలుచుండిరి. భ్రాతృముఁడు పంచాగ్ని మధ్యమున నున్నటులున్న తనయవస్థ దలఁచి యించుక వగచి యిట్లని తనలోఁ దాను వితర్కించుకొనఁబోయెను. "అహాహా! తుమ్మచెట్లనడుమఁ గమ్మసంపెంగమొక్క మొలచుట విచిత్రమునగనున్నది. ఈలావణ్యవతీయోగిధియగు నిందుమతి యీరాక్షసుని పుత్త్రికయైయుండునా? ఇది యసంభవము. ఈమె తప్పకమనుష్యాంగన. కారణాంతరమున నిందుండఁబోలు. నే నిందున్నదినములలో నెట్లయిన సీమెస్థితి నరసి యీమె కేదయిన నుపకారమొనర్చి చెఱుబాపయత్నింతు" ననఁ గొనుచుఁ గన్నులుమూసి నిద్రించెను.

మఱునాఁడు శ్రీనివాసుఁడు రక్కసులకన్న మున్ను మేలుకాంచి యెల్లయిన నిందుమతి చరిత్ర మరియుతలంపున నామె పంపుకొన్న వ్రాఁత కరిగి చేర్చెదనియున్న తలపుఁ దెచ్చెను. మువ్వురు రాక్షస స్త్రీల నడుమ నిద్రించుచున్న చూ యిందుమతిని గనుంగొని యాతఁడు మేలుకొలుపులకు సంశయించి యెద్దియుఁ దోఁచక నిలిచి యుండ నంత నొక్క రాకాసి యొత్తిగిలినందున నాతఁ డడలి వాఁడు తన్నుఁ గనుఁగొనిలేనిఁ దుష్టనియలు గావించి సంహరింపఁ గలరని గిఱుక్కున వెనుకకు మరలి తనశ్రీవ్రనకుఁ జేరెను. రక్కసు లందఱు మెల్లమెల్లఁ బ్రొద్దెక్కి లేచినవెనుక జ్వలాముఖుఁడు జాముప్రొద్దెక్కు నప్పటికి మేలుకాంచి సేవకులు పరిచర్యలు సేయఁ గాల్యములఁ దీర్చి యంతకమున్నె యాయత్తముసేయఁబడిన కొన్ని మెకముల నంజుఱిచ్చి వెంకి రక్కసులతో మిచ్చటబాము మండెను. తక్కిన ప్రముక్కడి రక్కసులెల్లఁ బ్రమత్తమ పనులం దగిలిరి. శ్రీనివాసునకు వారిచర్య లెంతయేనఁ గల్గించుచున్న నెంత త్వరితముగ నందుండి యతఁడు వాఁటఁదలంచిన నించుకయు వీలు గలుగదయ్యె. అది యటులనుండఁ దనప్రాణముఁ గోలుపోయియైన నిందుమతిని గాపాడవలయునని యాతఁడు కృతనిశ్చయుఁడయి యుండెను. కాని నోరెత్తి యామెను బలుకరింపఁటకైన నవకాశ మతనికిఁ జిక్కకుండుటచేఁ దన మనఁబున "దైవమా! మేలిమి బంగారుబొమ్మలోలు నీమెను రాక్షసుల కప్పగించి నేనెట్లు నా యసువు లుఱి రక్షించుకొందును? నేను సకల సుఖదుఃఖముల ననుభవించిన వృద్ధుఁడను. నేనెట్లయిన భయములేదు. ఇందుమతినిమాత్రము చెఱనుండి విడిపించి తీసివలయు" నని నిశ్చయించుకొని సమయమున కెదురు చూచుచుండెను.

ఇట్లు పదునాఱు దినములు సనియెను. అంత నొక్కనాఁడు రక్కసి మూఁకలన్నియు మహాసంరంభముతోఁ బరవశములై తిరుగు చుండెను. "అంతటి మహాసంతోషమునకుఁ గారణమేది" యని తన మిత్రుఁడగు కపాలమాలి నడుగ నాతఁడిట్లనియె. "ఈదినమున మా రాక్షసకులచక్రవర్తి యగుహిరణ్యాక్షుఁడు భూమి నంతయుఁ జాపగఁ జుట్టినదినము. అందుచేత మాకందఱకుఁ బండుగ. నీవు నీ వేడుక ననుభవింతువుగాని" యన శ్రీనిధుని మొగ మొదుచేతనో సంతస మున వికసించెను. అంతటఁ గొంతసేపటికిఁ గొందఱు రాక్షసులు వేడుక లకొలఁది నిప్పకల్లు దాటికల్లు నీతకల్లుఁ దెచ్చి వరుసగ దింపిరి. వేఱొక కొందఱు బహుమృగజాలములఁ జంపి గుట్టలుగా వేసిరి. అంతయు నాయత్తమయినమెనుక నొక ముసలిరక్కసి వచ్చి యందఱఁ గూర్చుండఁబనిచి గంభీరస్వరముతోఁ బల్కనియె. "ఓ రక్కసులారా! యీదినము సుదినము. మనకులమునఁ బెద్దయు, మనకుఁ బూజనీయుఁడును, భగవత్సంభూతుఁడనైన హిరణ్యాక్షులవారు భూమిని జాపగాఁ జుట్టినదినము. ఆపాపపువిష్ణువు వానిఁ గడతేర్చెనుగాని లేకున్న చో మన యధికారమే యధికముగా నుండి యుండును. దినములు బాగుండి పాపాత్ములైన దేవతాభటులు గెల్చుటయు మన మోహపుటయు సంభవించినది. ఆనుహూత్ము పేరు చెప్పఁగొని యీసురను మీరు దప్పిదీఱఁ గ్రోలి నంజుకొఱ్ఱు మెక్కి మొక్కి సుఖించి కులగురువుకు గౌరవింపుఁడు" అని ముసలి రక్కసి ముదల యొసఁగుటయుఁ దక్కినవాండ్రందఱుఁ గడనల యొద్దఁజేరి తమపని నారంభించిరి. ముంతలతో ముంచి త్రాపువారును గడనలనెత్తి కల్లుంతయు నొక్కమాఱె వంచుకొనువారును, జెఱియొకచేతఁ జెఱియొకబాననెత్తి యవలీలఁ గోరివాఱ్చువారునై యా సురద్వేషులు శ్రవణున కద్భుతముఁ గొల్పిరి. త్రాపులకు విసుగుఁ దోఁచిన మాంసమును దినుటయు, పలల భోజనమునకు విసుగుదోఁ

చినఁ గలు ద్రావుటయు నను రెండుపనులయందుఁ దగిలి వారు వర్తిం పఁదొడఁగిరి. ఒకఁడు సురఁ గ్రోలి విడిచిన కడనఁ గీటముగ ధరించి వికవిక నవ్వును. ఒకఁడు, దానినెగరనైచి తన వీఁపొగ్గి వేయు వర్యు లుగ గుభాలున వీఁపు పైఁబడ నానందమొందు. ఒకఁడు చెట్టెక్కి యొడ లెఱుఁగక యొక కొమ్మపైఁ గూరుచుండి నేలఁబడు. ఒకఁడు మృగచ ర్మములఁ గప్పుకొని కిచకిచలాడును. వేఱొకఁడు మేనుమఱచి దొర్లును. ఇట్లు దనుజులు స్త్రీ పురుషులు శిశువులుగూడ మద్యమాంసలోలురై మహా కోలాహలము సేయుచుండ సాయంకాలమయ్యె. ఈయొడలెఱుఁ గని యావేశముఁ దన్ను దనుజులెక్కడ బలియొనగ్తురో యను సాధ్వ సమున శ్రావణుఁడు తరులచాటున నక్కి కానఁబడకుండ జాగ్రత్తపడి యెను. ఇందుమతియు వీరి విలక్షణములు కనుఁగొని తన నిరంతర దుఃఖ మించుక మఱచి మరందహాసము సేయుచుండెను. అంతఁ గొంత తడవున కంధకారి మెల్లఁదెసలఁ గ్రమ్మె. అందఱును మద్యపాన విహ్వలురగుట నాఁడా యడవి నెగళ్ళు వేయువారు లేరైరి. స్త్రీపురు షులు దానవులెల్ల మత్తున నొడలెఱుంగక వజ్రాయుధముచే నణఁకఁబడి న కొండలెక్కల చాఁపున నేలఁబడియుండిరి. అంతట శ్రావణుఁడు తన డాగినచోటునుండి యిందుమతియున్న తావునకు మెల్ల మెల్ల నరుగుదలఁచి ముందుగా జచ్చినట్లు పడియున్న సోకుమూఁకలనెల్లఁ బరీక్షించి వారిదెస భయములేదని యూహించియున్న గదియొద్దకరిగి నిలిచెను. ఆగదిలో నామెయు నొకచిన్న నెగడివేసికొని యెద్దియో తలపోయుచుఁ జెక్కిటఁ జేయిఁజేర్చి మంచమ్మునఁ గూరుచుండెను. శ్రావణుఁడు తలుపు దెఱచి లోనికిఁ దొంగిచూచుటయు నామె లేచి "శ్రావణుఁడా రావచ్చును; ఆపాడుదయ్యము లేవియు లేవులే" యని ముద్దు ముద్దుగా బలికెను. శ్రావణుఁడును హైర్యముతో లోని కరిగి యొక వ్యాఘ్రచర్మమునీఁద నాసీనుఁడై యూరాఁటోత్సవమును

గూర్చి తనకుఁ గలిగిన యబ్బురమంతయు నామెకుఁ జెప్పి ప్రసంగనశ మున నిట్లనియె.

"బిడ్డా! నిను గన్నదిమొదలు కన్నవానివిధమున నాహృదయము మితిమీఱి మఱుఁగుమన్నది. నీ చక్కఁదనము, నీజన్మనముఁ గాఱు డవులపాలు కావలసినపాప మెట్లు సంభవించెనో నీ వెవ్వరెవ్వరో, నీ తలిదం డ్రులెవ్వారున్నవారలో, నీ యుపకీపట్టెనయ్యదియో, యిందుంటయే నీ కి ష్టమో నా కెఱుఁగఁజేయవలయు. ఈ పదాఱు దినముల నుండియు నే నెన్నిమాఱులు నీతో ముచ్చటింపఁదలఁచిన నదను సంభవింపదయ్యె. నీగుట్టు దాఁపక నా కెఱిఁగింతువేని నా యోపిన సాయము నీ కొనర్చి నా జన్మము కృతార్థత నొందించుకొందును. బిడ్డా! నన్నన్యునిగాఁ ద లంపకుమీ" యని హెచ్చరించుటయు నించుక యూరకుండి యాబాల కన్నుదమ్ములనుండి నీరు దెమ్మరొని వెక్కి-వెక్కి యేఁడువసాగెను. శా ర్వణుఁడును డగ్గుఱి కన్నీరు దుడిచి భయములేదని చెప్పి మఱులమఱుల వృ త్తాంత మెఱుంగఁజేయుమన నామె యూఁకడిల్లి యిట్లని విసిపింపఁ దొ డఁగెను. "అయ్యా నీవు నాయం దతినిష్టోతుకకృపఁ గల్గి యడుగుచుం డుటపుఁ జేసి నీతో మర్మము విడిచి చెప్పకతప్పదు. కాఁబట్టి నాచరిత్రమును నుఱుఁవుచున్నాను వినుము. మాకాఁపురము జరాసంధపరిపాలిత మగు మగధరాజ్యములోని పాటలీపురము; నాతండ్రి నసుమిత్రుఁ డనుఖ్యాతి యుఁడు. రాజునొద్ద నుద్యోగము లెవ్వియుఁ జేయక మాతండ్రి పితా ర్జిత మగుభూమి కొంత యుండుటచే దానిపైనచ్చు సొమ్మునఁ దెచ్చుకొ ని గౌరవముగాఁ గాలక్షేపము సేయుచుండెడువాఁడు. చిన్నతనమందు మాయయ్య క్షాత్రమున కనుకూలము లగు సాముచిలువిద్దెల నేర్చుక విరాగు లగుసన్యాసుల వెంటనంటి తిరిగి, దేశాంతరముల సంచరించి, కాశి మొదలగు సకలదివ్యక్షేత్రములు సేవించి నలువదియేండ్ల వయసు వచ్చునప్పటికి, మరల నిలుసేరెను. సంసారముపై విరక్తితోనున్న యా

తని మాచుట్టము లందిఱును బలవంతముఁజేసి యతఁడు వలదువలదను చుండ వివాహముఁజేసికొనున ట్లొడంబఱిచిరఁట. గుణములపోలికయు, లావణ్యసామ్యయు, నగు మాతల్లి నతఁడు వివాహమాడి యామెయందు సంతానముఁగనక చిరకాలము వగచుచుండెను. మాయమ్మయుఁ బెక్కండ్రు ముయిలను సేవించి యెన్నియో నోములునోచి పెండ్లియైన యిరువదియేండ్లకు నన్నుఁగనియెను. కటకటా! అవ్వల నేమి చెప్పుదు? ముద్దుముచ్చట లొక కొన్నియైనఁ దీఱకమున్న సంతానము గిన నెనిక పట్టుమని పదినాళ్ళు సుఖంపకమున్న, ననుగన్న యేడవనాఁడ మాయమ్మ పరలోకమునకుఁ జనియెను. అదిమొదలు మాయప్ప మాయమ్మయోయిన నెలితి నాకుఁ బొట్టలకుండఁ బెంచుచుండి మాకు డైన నశ్రమున దరిద్రస్థితివాటిల్లెను. కూటికిఁ బేదయైనను గులమునఁ గడుఘనుఁ డగుటచేతి మాయయ్య నెమ్మొలయాదించియు, నుద్యోగములఁ జేయుఁ బట్టుబోసికొనుట కిచ్చపోక భూముల నమ్మి కాలముఁ గడపుచుండ మా మేనమామ గిరివ్రజపురనివాసి (వాయశ: సీవెళ్ళిగియే యుండెడ్ల) కీర్తివర్మ మమ్మిరువుర దోడ్కొనిపోయి తనయింట నుంచుకొనియె. అబీదతనముసందే యాదవ్యహేతనతిచేఁ గాసిఁ జెందుచునే, లేకలేక కలిగితి ననియుఁ దల్లిలేని పిల్లననియు నన్ను మాయయ్య చేసిన గారాబ మెంతెయో వాకొనలేను. గిరివ్రజమున నున్నకాలమున నాచక్కఁదనమును బట్టియు నాసుగుణసంపదం బట్టియుఁ జాలులలో నేనులు నందు ముఖ్యముగాఁ బుష్పకేతుఁడు మొదలగు మంత్రులు, విజయసేనాదు లగు దండనాథులుఁ ద్రిలోకమల్లుఁడు లోనగురాజబంధువులుఁ దమతమకొమరులకు నన్నిమ్మని పలుమాఱు మాతండ్రినడుగుచుఁ రా నతఁడు మాతము తొందరయేమని కడపుచువచ్చెను. ఇట్లుండ నే నాఱవత్సరముల వయసుఁ గలదానినై యుండ మామేనమామ కు మారున కుజ్జయినిలోఁ బరిణయమహోత్సవము తటస్థమయ్యెను. మా

మేనమామ రమ్మని మాయయ్య నెంతబలవంతముఁ జేసిన నతఁడు బ యలుదేఱక నన్నమాత్రికిను పెండ్లివారితో నంపెను. మేనమామ కొ డుకులు కూఁతులు నాయీడుజోడువారు నుండుటచే నా పయనము నా కపరిమితానందముఁగలుగఁజేసెను. మే మందఱమును వడివడి నడచుచు నరచములపై నెక్కి వనాంతముల విడియుచు సరోవరముల జలక్రీడలు సేయుచు గమవినోదముగాఁ బయనముసేయుచు దిన మొక్క నిమిషము లాగునఁ బుచ్చుచుంటిమి. ఇట్లుండ నొక్కనాఁటిరాత్రి మహారణ్యమ ధ్యమునఁ బయనము సేయుచుండ గాలియు వానయుఁ బ్రచండగతిని మమ్ము వేదింపఁజొచ్చెను. గుభగ్గుభగ్గు మని మహోన్నతములు మహా వాయువుచే నేలఁబడుచుండుట నేనకు లిరువురు చెట్లక్రిందఁబడిచచ్చిరి. అందఱమును వానకుఁదడిసి గజగజ వడఁకుచుంటిమి. మనుష్యులుకూడ కొట్టుకొని పోవునంతటి జంఝామారుతము వీచెను. అంతలో నాట వికులగు దొంగలు వచ్చి మాపయిఁ బడిరి. అపుడు స్త్రీజనముఁ బిల్లలు సల్పిన యాక్రందనధ్వనియు "దోఁచుకొనుఁడు దోఁచుకొనుఁ" డని చోరులు వేయు కేకలును బ్రహ్మాండకర్పరమును భేదించి యుండునని నే నెంచితిని. చోరులతోఁ గొంతతడవు పోరాడి మామేనమామ హతుఁ డయ్యెను. భయంకరాకారుఁడగునొక కిరాతుఁడు నను బండిలోనుండి లాఁగి తన మూఁపురముపై నెక్కించుకొని పోవఁజూచుచుండ నసహాయ నై కెవ్వున నఱచి మూర్ఛనఁబడితి. అనంతరము నూఁగంపెడు బలగ ముమాటయేమైనదో యిప్పటికిని నేనెఱుఁగను. మఱునాఁడు నేసిరాక్ష సులమధ్యనుండుటఁ దిక్కు నెట్లిందువచ్చితినో నీకుఁ జెప్పఁజాలను. నన్నా చోరుఁ డెత్తుకొని చనుచుండ జ్వాలాజహ్వుఁడు మార్గమున వాని కెదు రై వానిఁదెగటార్చి నన్నిందుఁ దెచ్చెనని కొన్ని నాళ్ళకు రాక్షసాంగన యొకర్తు నాతోఁజాటుగఁ జెప్పినది. నాఁటఁగోలె జ్వాలాజహ్వుఁడు నాక ద రాక్షసకృత్యముల నెవ్వియుఁ జేయక గమగోముగఁ గోరిన దెల్ల నిచ్చి

పెంచుచున్నాఁడు. ఈరక్కసులనడుమ నీపదియోఁక్లు నే నెంతజాగరూక తతో మెలంగితినో శీనుచున్నారాయణుఁ డెఱుంగును. ఇంతటి గారాబ ము నాకీదానవులు సేయుచున్నను నాకీయునికికన్న మరణమే మేలని తోఁ చెనును. ఈజ్వాలాజిహ్వునకు శిశుపాల జరాసంధు లాప్తమిత్రులు. ఒకతూరి చేదిరాజు మృగయాక్రీడ కిందునచ్చి నన్ను గాంచి తనకుఁ బెం ట్లిచేయుమని రాఁగా నతఁడు వల్లెయనియె. నాకు శిశుపాలుఁ డు భర్తయగునేని నాచేతి వజ్రిపుట్టుంగరము నాకు సుఖమిత్రాయఁజాలు ను. ఈచెఱసుండి తప్పింప నీ వేమయిన నాకు సాయమొనగ్తువేని నిన్ను నేనుజన్మాంతరములుదాఁక మఱవఁను. నీకెంతయుఁ బున్నె ముండు నిఁ" యని తన నీనచరితక్రియను విన్నవింప శారీనఱుఁడు విని యక్కజ మొంది "నీకు నేను సహాయ మొనగ్తును; ఇపుడు రక్కసు లొడ లెఱుఁ గక పడియున్నారు. ఇదె రగుఁదము. నీవు సిద్ధమైయుండుము. ఈరా తి పోవుద" మని పలుకి నామెయు వల్లెయని తత్ప్రియత్నముఁ జేయ సాగెను.

శారీనఱుఁ డీనడుమఁ దనవిడిసిన వోఁకిఁబోయి, మున్ను గళానం దుఁ డొనఁగిన యుత్సాహముఁ బదిలపఱచి యాతనికిత్తిఁ దన ప్రాణసంర క్షణార్థము కేల గ్రహించి, తన గుండ్లనూట భుజముపై నిడుకొని ర క్కసిమూఁకలలోఁ నేర్పైన మెలఁకువ నచ్చినదో యని యొకసారి చూ డనచ్చెను. ఒక్కొకరక్కసియొద్దకుఁ బోయి యొక్కొక నిమిషముండి నిదానించి చూచి గాఢనిదాసక్తుఁడై యున్నాఁడని నమ్మకముఁ గోచిన పిదప నొండొకరియొద్దకుఁ జనుచుఁ గొంతకాలముఁ బుచ్చెను. అంత లో దానవుఁడొకఁడు మేలుకాంచి తల విదియఁబోసికొని యా పెను చీకటి నఱచుచుండ నాతఁడు కార్యవిఘ్నంబుఁ జేయనోపునాయని వ గచి వృద్ధుఁ డుపాయము వెదకి యొకముంతెడు కల్లుదెచ్చి యాతనిచేతి కందిచ్చె. ఎన్నరిచ్చికో యారియకయే యాదైత్యుఁడు సుర గుటగుట

గోలి నాలుగు నిమిషములలోఁ గిమ్మఱుమత్తుచే నేలకొఱగెను. ఓ అగుటయు శాంతుఁడు డమితానందమునొంది యిందుమతియున్న నెలవు న కరుగుదెంచి, "యక్ష్మా నీవు సిద్ధముగ నుంటివా?" యని పలుక రించెను. "ఎన్నఁడో యగ్నిహోత్రిమధ్యమునుండిదాఁటుట యని నే నున్నదానను, సిద్ధముగనుండక నాకేమి యాలస్యమున్న" దని యా బ్బాల తనకు రాక్షసుఁ డొసఁగిన సకలాభరణంబుల నటవదలి కట్టుబట్ట తో నీవలకుఁ జనుదెంచెను. వృద్ధుఁడా యరణ్యమునన్న కాలమునఁ బట్టుగట నటనుండి దాఁటిపోవుటకు ననుపగు మార్గములఁ గనుపెట్టు చు వచ్చుటచేత నాదినమున నాయాసము లేకయే యొకదారితొక్కి యిందుమతిని వెంటఁబెట్టుకొని సమసాగెను. కొంతద వ్వింధకారము న నడచి రాక్షస సామీప్యమును భాయుటతోడన తనచేతనున్న పాల కట్టి కాగడా వెలిఁగించి శాంతుండు బాలికకుఁ జీఁకటివలన వెఱపు జనింపకుండఁజేయుచు నెడనెడ మార్గమధ్యంబున నడ్డముగనుండు ములుగంపలఁ దొలఁగించుచు బెబ్బులియెలుంగుల కాలతాంగి. యులుక కుండ మీఁదఁ జెయివైచి తట్టుచుఁ గడు జాగరూకతతోఁ గొనిపోవు చుండెను. కూరిరాక్షస మధ్యమున వసించుటకన్న నెట్టి యాపదపా లైనను సరియేయని కాఁబోలు నాబాల, తన్ను వెంటఁబెట్టుకొనిపోవు నాతఁడు విదేశీయుఁడని శంకింపక వృద్ధుఁడని వెఱవక తన యసహాయ త్వమునకుఁ గుందక యెట్లయిన నావలఁబడినఁ జాలునని పోవుచుండెను. అంతటిసుకుమారి యంతటి చక్కఁదనఁపుబొక్క తనవెంట నెంటికిఁదన్ననమ్మి యాచీఁకటినరుదెంచుటఁ జూచి శాంతుఁడు తనలో "అ య్యో నేఁజూడఁ గడు పెద్దవాఁడను. రాక్షసులు మాఁజాడయెఱిఁగి తటిమివచ్చి పట్టుకొన్న నేను వారి నెదిర్చి యీయిందుమదనను రక్షింపఁ జాలను. అసాధ్యమగు కార్యమునకుఁ దలపెట్టితి. వారిబారినుండి బ యటఁబడిన యామెను నాయొద్దనుండి యేకఱుకుఱుక్క యైనఁ దీసి

కొనిపోవఁబుగదా. నాకతమున నీమె కెట్టియాపదలు మూఁడనున్నవో. ఏమయిన నాప్రాణములు కంఠమున నుండ నీమె కాపదరానీయను. పరోపకార వ్యాపారమునఁ బ్రాణముపోయినను మంచిదే" అని చింతించుచు నామెకు నెడనెడఁ జిత్రములగు కథలుచెప్పి మనోవ్యథఁ దొలఁగించుచుఁ బయనము సేయుచుండెను.

పదునేడవ పరిచ్ఛేదము.

శ్రీకృష్ణునకు మేనత్తకొడుకు, బద్ధవైరుఁడు నై యజాతశత్రుఁడగు యుధిష్ఠిరునకుఁ బిన్నతల్లిపట్టియై చేదిరాజ్యమున కధిష్ఠాత్రియై పారాశర్యుఁడు మొదలగు జడదారులచే రాజసూయసంభూతుఁడని యెన్నఁబడుచు శిశుపాలుఁడు చేదిపురమున నత్యంతవిభూతితోఁ బ్రపాలనముఁ జేయుచుండెను. దినదినుని యంశమునఁ బుట్టుటచే శిశుపాలునకుఁ గోపాలునిపైఁ బొలపాపఁడగుట మొదలు ననిష్టముండుట యొకవింతకాదు. కాని యీ చిఱుతయలుక రవ్వలుటకు భేదకారణము లైదవనాళమున సంభవించెను. త్రిలోకలావణ్యరాశియైన రుక్మిణిని, రుక్మి తనకియ్య సమకట్ట వారివరుసలయినఁ దలపోయక యిరుగునకుఁ గలచుట్టకమైనఁ బొఁచింపక యాదేవిని వాసుదేవుఁ డపహరించి రాక్షసవివాహ మొనర్చుకొన్న నాఁటఁగోలె చేదినాథునకు యాదవునిపై యలుక ముమ్మడియై నానాటికిఁ బెరుఁగుటయేకాని తఱుఁగదయ్యెను. నంద నందనునకు జరాసంధునకు జరిగు పోరాటములలోఁ జేదిరాజు మగధరాజపక్షమై యాతనికి బాసటనిచ్చి వాసుదేవునిపైఁ గత్తిఁగట్టి జయాపజయంబులవలనఁ గలుగు సుఖదుఃఖములఁ దానుగూడ మాగధునితోఁ బాటనుభవింపఁ జొచ్చెను. వెనుకటి దటుండ మనకథజరిగెడుకాలమందు నందనందన జరాసంధులకు మహాయుద్ధమగునని శిశుపాలుఁ డె

తీగి యాజరాసంధునకుఁ దోడుపడ నిశ్చయించి యాతనికిఁ దన మనో నిశ్చయవార్త నంపి ద్వారకానగరమునుండి వచ్చు బాటసారులఁబట్టి పరీక్షించి చెఱనిడుమఁ గృష్ణుఁ కేరాజుతోడను వేగుఁగమనసీకుండఁ జేయవలయునని నిశ్చయించెను. సింగంబునకుఁ బులియుఁ బచ్చునకు గాలియు సాయమై వచ్చినట్లు మగధరాజునకుఁ జేదిరాజు తోడుపడఁట చే బలరామకృష్ణులు దక్కఁ దక్కిన యాదవులు జయమునందు సందియ మునొందుదు సాధ్యమగు నంత త్వరితముగ జరాసంధ శిశుపాలుల కింత ము నాపాదింపఁ దలపెట్టిరి.

ఒక్కనాఁడుదయమునఁ జైద్యుఁడు వ్యసనహరివేదులగు కొందఱు మంత్రులు తన్ను గొలువ విహారార్థము తన యంతిపురము నంటి యున్న యొక పూపుదోటకేగుదెంచి బండిగుఱివెంటితీవ లల్లిబిల్లిగ నల్లుకొని చల్లఁదనము వెదజల్లు నొకమంటపము క్రింద స్ఫటికపు శిలల తో నిర్మింపఁబడిన యొకవేదికపైఁ గూరుచుండి నానావిధ కుసుమ సౌరభములఁ గ్రోలి యాపుప్పొడుల నొడలంటఁ బూసికొని మెల్ల మెల్ల మధ్యాహ్న మొనర్చి మేనగందములందుకొని చను కామునిని వడువునఁ దమపైఁ బ్రసరించు మందమారుతమువలన జనించు నానందపార వశ్యమున నించుక కనుదామరల మోడ్చి బహు దేశములనుండి తెప్పిం చి నాటించిన పూలతీవల సౌరభంబుల గుణవిశేషణంబులఁ జేతులు జోడించి నిలుచు మంత్రులకుఁ దెలుపుచు జరాసంధకృష్ణుల ప్రసంగ ము నడుమరాఁ దద్దండయాత్రిం గూర్చి కొంత ముచ్చటింపసాగెను.

అట్లు వినోదించుచున్న సమయంబున శిరమునఁ బెజఁడలు నేర్పులాడ మొగమున భస్మోర్ధ్వపుండ్రంబు మెఱయఁ బాదుకలఁ దొడిగి నల్లనిమేని చాయగల యొక రాయబారినిచ్చి వారి కిట్టిదుర నిల్చెను. వెంటనే శిశుపాలుఁడు లేచి చేతులుమోడ్చి నమస్కరించి "దేవా దేవ యెవ్వరో యెందుండి రాకయో యెఱుఁగఁజేయ దాసుఁడు వేడుచు

న్నాఁడు. ఆసతీయవలయు" నన నాతఁడు పక్కున నగి "వీరినందఱి నానల కనుపు మరంతరముఁ నాయుదంశమంతయు నెక్కిగించెద" నని మంత్రులు వేని యిచ్చనెఱిగి తమకుఁ దామ యుద్యోగవాసి యగిరి అనంతరముఁ నాజడదారి తోనిపాదములకు మ్రొక్కి- "దేవా నన్ను మన్నించితే, మందప్రజ్ఞుఁడను నాకు మీరంజలిఁజేయ నాయమే" యని పలికెను. రాజును నెనుకటి వృత్తాంతమును జ్ఞప్తిఁకిఁ దెచ్చుకొని "యీరా నీవఁటరా. అహహా నీవు నన్నే యింతభ్రమపెట్టితివి. ప్రపంచమునందలి ప్రకృతి జనుల కిన్నుల నెన్నో దుర్మార్గాలోక్తులవో నేఁటిగఁ జెప్పనేల? నీవంటి జగద్వంచకుఁడుండ నాకు లోపమెద్ది వాటి లఁ బేర్చఁ? నీనేమి కొంగ్రొత్తవింతల మూటఁ గట్టుకొని వచ్చితివో సత్వర మెఱిఁగింపుము" మని యుత్సాహమిచ్చి పాదములపైఁ నున్నవాని నెత్తి నిలువఁ బెట్టను. ఆజడదారియుఁ గిరుములుమోఁచి "యేలినవారికి నా యొద్దర్చిన పని మాటలతోఁ విన్నవించుటకన్నఁ బ్రత్యక్షనిదర్శనముఁ గాఁపుట తగుచితము. "ఓరీకుట్టలారా! అందఱు నిటుండుఁడు" యని తన దిష్మల నుద్దేశించి పలుకుటయు నంతదనుక నెందేని చాటునఁ బొంచియున్న యిరుగురు సేవకు లొకదివ్యసుందర విగ్రహుఁ డగు పడుచు వానితోఁగూడఁ బ్రవేశించి వల్లభుఁకు జోహారొనర్చిరి. శతుపాలుఁ డును వారినిపుడు నొకసారి కనువిచ్చిచూచి వెంటనే తనచూపు మారని తూపుచాపువిననున్న యాలేబొమ్మయఁపు మానినపైఁ బజపి యెంతచూ నినఁ దనిపోని యాతని మేని సౌరున కచ్చెరువమునఁ గొండొకనేపటికి జడదారి కిట్లనియె. "మందప్రజ్ఞ! వీని నెఱుండి తెచ్చితి వితనిఁబట్టితే రి సీమనెట్లొప్పినధి? వీనివృత్తాంతమించుక నాకుఁ దెలుపవలయు" నన జడదారి నగుచు "స్వామీ మేము భవదాజ్ఞచే సకలారణ్యములు సంచరింపుచుండ నొకచెట్టుక్రింద నీ భూలోకమన్మథుండు పడఁగొట్టి మూర్ఛవడియుండి మాశంటఁబడియె. అతని కించుకసీరుఁ బ్రోక్షించి

యొడలు తిన్నగ నెఱుగకయమున్న యొకబండిపై వీనినెక్కించుకొని మేము దేవరవారి యొద్దకుఁ గొని తెచ్చుచుండ నంతలో నాతనికిఁ దెలివివచ్చుటయుఁ మీరెవ్వరని మమ్మడిగి పరులమగు మాపై నలిగి తనయిచ్ఛనచ్చిన తెఱఁగునఁ బోనఁ దలంప నిరాయుధుఁడగుట సీతనిఁ బట్టుకొని పాఱసీక యిటులఁ దెచ్చితిమి. ఎన్నివిధముల నాతనిచరితఁ మడిగినను మిన్నకుండెనేకాని యుత్తరమీయఁడయ్యె. మీఁద దేవర చిత్తము" అని యూరకుండెను. శిశుపాలుఁడును దచ్చరితఁమును నాకర్ణించి యాతనినుద్దేశించి కొన్ని ప్రశ్నముల నడుగ వారిరువురు నిటు మాటలాడిరి.

శిశు—అయ్యా! చక్కనివాండ్రిలో మిగుల చక్కనివాఁడవగు నీవెందుండి వచ్చుచు మాసేవకులచేతఁ జిక్కితివో యెఱుఁగఁజేయువలయును. కులగోత్రములు జన్మపరిదేశము నెఱుఁగఁజేయకున్న మేము నిన్నిచ్చటికిని బోనిచ్చుటకిని బోరిమిగొనము. కావున నిజమును వాక్రుచ్చుము.

పురు—అయ్యా! నేను గిరివ్రజవాసుఁడను.

శిశు—ప్రియమిత్రుఁడగుజరాసంధుని పాలనమున నుంటచే మాకాప్తుడవేమోయని తోఁచెడును. కాని నీవెందుండివచ్చెవు?

పురు—ద్వారకానగరమునుండి యొకచోటికిఁ బోవుచు దైవవశమున మీభటులకుఁ జిక్కితిని.

శిశు—వాసుదేవహతికుని పోలికనుండి వచ్చుటచే శత్రుఁడవో యని తోఁచుచున్నది. అయినను నీకొదువచరిత్రమునుగూడఁ జెప్పుము.

పురు—రాజా నేనేమిపనిమీఁద నెందుకరుగుచున్నవాఁడనో యది గోప్యమగుట మీకుఁ జెప్పకొల్లను. నాపేరు కళానందుఁడందురు. ఉత్తమకులోత్పన్నుఁడను.

శిశు—అవురా! నీవు కులమునఁజూడ సాటిరాచబిడ్డవు; ఆకార మ్మువఁజూడ దాస్తిపరుయుగమునఁబుట్టిన మదనుఁడవు. జరాసంధునిపాలన

మున నుండుటచే మాకు నన్ని విధములఁ బోరానిచుట్టమవు. కాని దు రాత్ముఁడైన శ్రీకృష్ణునియొద్దనుండి యేగుచున్నట్లు నుమ్రుచున్నా ప్రుగా న మాకు విముఖరాని పగతుండవేనొయని తోఁచెడును. అట్లని విముఖ రాదు. ఇట్లని విడువకుండరాదు. సోయగముఁగన్న హృదయము గరఁ గుచున్నది. పూర్వోత్తరములనారసిన జంకుజనించుచున్నది. కావున నీ నిజచరిత్రము తెలియునంతకు విడిచియు విముఖనట్లొకవిధమున నిన్ను జె అలోనుంచువాఁడను. నిన్ను నిజవృత్తాంతమెఱుఁగఁజేయుమని యెంత నొక్కి యడిగిన నెఱిఁగింపవై తివి. కావున నందలి లోపంబు నాయందుఁ గానరాదు. మాదపరిజ్ఞుఁడా! నీవును నీయనుచరులును జని వీనిఁ గారా గృహమున నుండుఁడు. తక్కిన నీచులవిధమునఁగాక వీనిని సగౌరవము గఁ నాదరింపవలయునని చెప్పును.

అని శిశుపాలుఁ డనుమానముగఁ గళానంచుని బండెలోనుంప నానతిచ్చి మందిరంబునకుం జనియె.

పదునెనిమిదవ ప్రకరణము.

ప్రశాంతము లగు జడదారులయాశ్రమములు నిరంతరము నానం దనిలయములయి యుండుటగదా. జ్వాలాజిహ్వుని యరణ్యమునకుఁ గొ న్ని యామడల దూరమున నానందాశ్రమ మనుపేర నొక ఋషివాటిక తనరుచుండు. అందు సాటిలేని తపము పెంపున బ్రహ్మర్షులనెల్లఁ గేలిసే యఁజాలినవాఁడు కరభుఁ డనుతపసిరాయఁడొకరుఁడు వసియించుచుండు. పాలువిడువని పసితనమునాఁడె నారాయణనామస్మరణము జనకునివలన నాతఁడు నేర్చి యైదేఁడుల ప్రాయము వచ్చుతోడనె ప్రాఁజదువుల్ మొ దలుపెట్టి మునికులమెల్ల నచ్చెరువడునట్లు పండ్రెండువత్సరముల యీడు రాకమున్న నాలుగువేదములు భుక్తాకపరిజ్ఞాధురంధరుఁడై యవ్వల

వేదాంతశాస్త్రము నభ్యసించి యసమాన్యుఁడై యాత్మతత్వంబును బ్రకృతి తత్వంబు నెఱింగి చిత్తము పరమపురుషాయత్తమొనర్చియుండఁ దల్లి దండ్రులు జ్ఞానమార్గమున యోగబలంబునందఁజేసి మేనువాసిరి. నాటఁగోలె దారాపుత్రకాదిము మోహవికార కారణ మనియు సంతానపాప్తి పున్నామనరకమునుండి తొలఁగించునదియెనను బహుజనరకంబు లనుభవింపఁ జేయుననియుఁ బరమేశ్వరుని సాక్షాత్కరింపఁ జేసికొనుటకన్న పురుషార్థము వేఱొండులేదనియుఁ దెలిసిన్నాని యామరణమును బ్రహ్మచర్యము నెరపనిశ్చయించి తమకుఁదారు వలచివచ్చి ఋషికన్యకల నసేకుల నిరాకరించి, ఋష్యశృంగుఁడయిన నెట్టకేలకు మదినిబ్బరము విడనాడి మరున కేలున్నట్టగాని యీతఁడుమాత్రము మనోవికారమొందఁడని యూనాటిమును లంద ఱనుమండ నింద్రియ నిరోధమునఁ గావించెను. కోపమున చ్చుటయు శాపమిచ్చుటయు ననునవి తచ్ఛిష్యు లేకాలమునఁగాని యెఱుఁగరని లోకు లెక్కుచుండ గురుఁడగు నతనియాశ్రద్ధవి లేనని యుగ్గడింపనేల? వేయేల? ఆతఁడు వ్రతభంగముగాని విశ్వామిత్రుఁడు; నీచకులుఁ రాజాశ్రయమున బ్రీతుఁడని వశిష్ఠుఁడు; కలహప్రియుఁడఁగాని నారదుఁడు. పూర్వమ్మున నిందు చిగురాకుబాకు లెన్నినిమ్మద పనిచేయ నన్నఁ గరభుని బోర్కొనలయును; తొల్కయోగికి ద్వాపరమున నెన్నఁడు స్త్రీనుచ్చునన్నఁ గరభుని బోర్కొనలయును; పిపీలికాదిబ్రహ్మపర్యంతమును సమానదయాయుఁ డైనవ్రతిఁడన్నఁ గరభుని బోర్కొనలయును. అతని బ్రహ్మతేజము గనుంగొనియు నతనిమహిమలువినియు వేటతెమకముఁగల రాచవాసు రిక్కసులు వానియాశ్రమమునకాంత కరుగఁజొత్తురు.

ఈకరభమునికి మఱికొన్ని జరిగిన కాలమునాఁటికి వయసు మరలి వృద్ధుఁడగుట లోకికవ్యాపారములఁ బొత్తుగవదలి పారలౌకికనియముల యందు డెందంబునిల్పి యూశ్రమము వెడలి యెటకుం బోవక యుండెను.

ఈతనియాశ్రమమున కొకనాఁడు వేవెలుఁగు వేయి వెలుఁగుల తోడ బ్రహ్మాండకటాహము నంతయుఁ గాల్చుచున్న సమయమున ము సలివాఁడొకఁడు జన్వినిఁజూర్చి వెంటఁబెట్టుకొని కరముడస్సి ,,పుడిసెఁడునీరు ను, బట్టెడన్నము దొరకకపోవునే" యని యెంతయు దూరమునుండిపచ్చి ను. నచ్చి వారిరువురు ముసీందుఁడనికృపాసముల నెంతయుఁ జల్లఁదన ముఁ జెదజల్లు నీడలుగలచెట్లను గని తమపున్నెము పండినవఁపునఁ బో య చటఁబరిపక్వమ్ములై చెట్లవ్రేళ్లాడు పండ్లఁగెలలఁ గనుంగొని ,,రండు ద యసేయుఁ" డని తమకు స్వామ్యతముఁ బలుకు శుకబ్రహ్మచారులఁగని చి ప్రుతుగుత్తులమెక్కి కొవ్వినభాగ్యవంతులచందమున నెరులలవ్యము లేక ప్రేలు పికదంపతులఁగని సత్పురుషులకుఁజొక్కు పాపములతీరునఁ దమ్ముఁ గాంచి వెనుకవెనుకకుంబోవు భూతుకమృగములఁ జూచి పరస్పరవిరోధ ములమిసిచియందు విహరించు జంతుసంతానములఁ జూచి యాసయు, ధై ర్యము సక్కఁజము సంతసము నొక్కఁసారి తమ్ములమ, వటువులుసేయు సా మగానంబు వీనులవిందు సేయఁ, గిట్టదుఁగనఁబడు పుణ్యశాలయెన్న కరు గుచుండిరి. అల్లంతదవ్వుల నీలలం గనుంగొని మునిశిష్యులుకొందఱు ప సుగుపరుగునవచ్చి బహువిధోపచారముల నెరిపిరి. ఒకఁడు రెండుదర్భా సనములుపఱచి యందువారినిఁ గూర్చుండఁబలిచె. ఇరుగురు రెండు విం జామరలఁగైకొని వారికిఁ జెమటలార్చిరి. ఒక్కఁడు తెట్టకముసకరిగి చల్ల నినీరు దెచ్చి వారికిఁ ద్రావనిచ్చె. ఇటనొకఁడు చెట్లంబండిన తీయనిపం డు లందెచ్చి వారికి సమర్పింప వానినారగించి వేదవేత్త శ్రీకృష్ణుఁడును మన యిందుమతియు ,,అమ్మా యింకబ్రదికితిమి సాహసించినందులకు, దు రాత్ములకంటఁబడకుండఁ జేరవలసినచోటఁ జేరితిమి. ధైర్యమె యింకతో డిగుఁగాక" యని తమ్ముఁ దామూఱడించుకొనిరి. అనంతరము చపలత్వ మున వటుగులడుగు ప్రశ్నములకు నుత్తరములిచ్చి శ్రీకృష్ణుఁడు తనవృ త్తాంతమునంతయుఁ జెప్పక యిందుమతిచరిత్రమును వారలకుఁ దెలిపెను.

సాయంకాలమునందు తనతపోనియమమును చాలించి పర్ణశాలవిడిచి రెండవబ్రహ్మఁబోలు కరిభమహాముని బైటికివచ్చి నిరుపమాన శైల్యముతోడ మాంద్యముతోడ సౌరభముతోడ నీమ మలయమారుతమును గోలవచ్చి యొకవోట వ్యాఘ్రచర్మము వేయఁబడియుండ నందు గూరుచుండ నరుగుచుండెను. తెల్లనిజడలు సంతకన్నఁదెల్లనిగడ్డము, నరిసిన కనుబొమలమీఁది వెండుఁగులు కరిభమహాముననియస్సు చెప్పక చెప్పుచున్నవి. మాంసహీనములై ముడితలుపునకి వ్రేలాడు చర్మముతోఁ జేత దండముఁబట్టి పాముకలుదొడిగి కాషాయాంబరములఁగట్టి యెంతో మూఢుఁడయిన మ్రొక్కమనను గలవానిగాఁ జేయునట్లుపవసించున్న యీ తనిబ్రహ్మతేజమున కచ్చెరువడి మెడమున్న యొంటిజన్నిదపుఁబోఁగు బ్రహ్మచర్యముం దెలుపుచుండ నామహాముని దార్ఢ్యమునకు మిగుల నాశ్చర్యపడుచు శాంతిఁడు నింపుమతియు నమస్కరించిరి. మూతిఁగైకొన్న ముసలితనమో యన్నట్లున్న యాముని మూతిఁగైకొన్న జవ్వనము ఏలె నున్న యామెమొగిని "దీర్ఘసుమంగలీభవ" యని దీవించి "యీ పిన్నతాన్నపిద్ధిర" స్థని శాంతిఁడు దీవించి "మీచరితములివిన మాకుఁ జెప్పఁటకు మీకెచ్చేయేని వినఁగోరెద" నని పలికెను. ఇందుమతి తనకితి మునిపలికి విన్నవింపుమని సన్నచేయ శాంతిఁడు డాతనితోఁ బూసగుచ్చి ట్లంతయు నెఱుఁగఁజెప్పెను. కరిభుండు కృతనాలకించి యాయబలపైఁ జాలి వొడమునటయుఁ గరుణారసము చిప్పిలుపలుకుల నిట్లనియె. బిడ్డ! నీ యిచ్చనెచ్చినన్ని దినములు నాయాశ్రమమునను౦డుము. నీకేభయంబును వాటిలకుండఁగాఁ జేసెదను. నీవు మీగిరి వ్రిజపురమునకుం బోవలయు నేని మాశిష్యులఁదోడిచ్చి యనిపెదను. ఇది నీపుట్టినయిల్లుగా మెలఁగుమని యానతిచ్చి హస్తమలంకరించుచుండిన రుద్రాక్షమాలికనుదిర్పుచు వ్యాఘ్రచర్మముమీఁదఁ గూరుచుండి ధ్యానముజేసికొనఁదొడఁగెను. శాంతిఁడు పిద మొదలుగొని యింపుమతివిషయమై వగవఁబనిలేదనియుఁ బెద్ద

కాంప్రస్థానాదికము తానెట్లయిన బాధచేయదనియుఁ దనయొద్దనున్న కళానందుని కన్నియయు నందనందనుండిచ్చినజాబు నామెకిచ్చి దాఁచమనిచెప్పి యగస్త్యాశ్రమప్రాంతముల సంచరింపుచు మునికుమారులవలన వనమునంచలి చిత్రిములవరయుచు నెంతయువేడుకతోడ శాకినగరము ప్రాప్తులుపుచ్చుచుండెను. అడుపాడుమొగిలేని యాయాశ్రమమున నిందునుతి మతివెడిసల్లుంకి కొన్ని నాళ్ళపిదప వటుప్రులు తోఁబుట్టువులుగవతిఁంప స్వస్థాన్యాయముఁజెప్పు శకుంతలాదికాది శకుంతసందోహముతోఁ గాలము గడపుచు మునికన్యనలె నుండెను.

ఇట్లు సుస్థానమగుచెన రక్కసులంగనుఁ నెడ్లక్కొఁగక యాశే యిపారలిపారలి మఱునాఁడు పగలు నట్లునతిఁంచి సంజతతి కించుకనుగ్గు విసిని వేనవేక పీఁచంగులచాడ్పునఁ జెట్లకు మేనులుచేర్చి కూచుచుండ నింతలో రాకాపిచెంగొన్నచ్చి "యిందునుతిలే దిందుమతిలే" దని యఱచెను. వెంటనే మఱిచెంగొకర్కునచ్చి "శాకినఁగుఁమనే "డని యఱచెను. రక్కసులందఱును బఱిలిఁమేనులతోడ నిట్టునట్టుఁబరగుచెన్ని కలవరపాటు నొందసాగిరి. అంతలు జ్వాలాకరాళ్వీ శాపాతఁవిని యదరిపడి "హా యిన్ని నాళ్ళపెంచి తొడకాబాలను గోలుపోయితిని. ఆమెయుబెంచి శిశుపాలునకుఁ బెండ్లిచేసి నాకు నతనికిఁగలనెయ్యమును బెద్దచేసికొనఁదలంచితిని. దానికట్టిదుర్బుద్ధి యాగర్భదుహితకుఁ గఱపిచెడలఁదీసియుంచును. మీరిందఱును సస్యశ్యామలములు నెమకి వారినిగన్గొని బాలికనేమనక యిరుసుఁదోడితెండు" ని యానతిచ్చెను. మఱునాఁడు వారినందఱి నానాదిక్కులకంపెను. ఆ పాలసు రెండ్లు వెదుకనియడవులు చూడనిగుహలు నెక్కనిగొండలుఁ బరికింపనిపల్లెలు నాచుట్టుపక్కలనెందునులేవు. అందుండదనియో కరభుని మహిమను వెఱచియో వారాతనియాశ్రమమునుజేరరైరి. ఇట్లు వెదకివెదకి వాడిగానక విసిగి రక్కసులూరకుండిరి.

అంతఁ గొన్ని నాళ్ళకు దైవయోగమున నొక్కనాఁడు శ్రీవణుఁడు కరభశ్రమపరిశ్రాంతములఁ గుమ్మరుచు నొంటరిగ నాశ్రమమునకు మఱల నరుగుచుండ నెవ్వఁడో యెనుకనేవచ్చి హా! వృద్ధహంతకా! యెందుఁబోయెదవురా యని వెన్నుపై నొక్కచుఱుపు చుఱచెను. శ్రీవణుఁడు నెంటనే యబ్బా యని నెత్తురులుగ్రక్కి నేలఁగూలఁబడెను. అతని మూఁపుపై నెక్కించుకొని యారాక్షసుఁడు జ్వాలాజిహ్వుని సమ్ముఖమునకరిగి యప్పటికి మూర్ఛనుండి తెలివినొందిన శ్రీవణుని వానియెదుట నిలిపెను. జ్వాలాజిహ్వుఁడును "నిందుమతినెందుంచితి" వని పలుమాఱులు వానిని భయమున భయమున నెన్నివిధముల నడిగెను గాని యాతఁ డించుకయేనియుం జెప్పక మొద్దువలె నిలిచెను. రాక్షసరాజు బిట్టలుక నొంది వీనింజంపి తినుఁడని తనసేవకుల కాతని నెప్పగించెను. శ్రీవణుఁడును తనజన్మము పరోపకారమున సార్థకతం జెందెనని సంతసించి, యిందుమతి నిరపాయమగు నెలవున నుంటకు మది ముదమంది యేవిచారములేక మనమున వాసుదేవపాదరాజీవము లను నిలిపి యింటికొద్దనున్న దారపుత్రాదులనుగూర్చి యించుక వగ చి వగచినను గార్యములేదని యెఱింగి, గిరివ్రజమునుండి వేరొకపనివిూ ద వెడలి రాక్షసులచే మరణమొందవలసినట్లు నియమించినవిధిచెయిదము ల కచ్చెరువందుచు మరణమునకు సిద్ధమైయుండెను. అంతట రాక్షసులు వచ్చి వానింబట్టి కత్తిచేఁగోసి క్రొన్నెత్తురుదార్చి మాంసమంతగా లేని వాని వృద్ధకళేబరము నంతతమకముతోఁ గాక కసిదీరున ట్లాకవిధ ముగ భక్షించిరి.

ఇందుమతీపాణిగ్రహణము సేయ శిశుపాలుఁడు చాలకాలము నుండి తీవ్రమగు నుత్కంఠతో నెదురుచూచుచు వలనుపడినంత శీఘ్రముగ నది చేకుఱఁజేయుమని జ్వాలాజిహ్వాని వేఁడుకొనుచు వచ్చెను. అనంతర మీవిత్తికథ జరగినదనివిని చేదిరాజు చేతఁజిక్కినపంచు బాధపడుచుండెను.

అట శౌనిపుఁడు డాసందాశీమమున కెప్పటియట్లు రాకునికి సంజ తోడిమొద లిందుమతి యెంతయుఁ గలవరపడి మునికుమారకులఁజేతి న్యగ్రోధనిమిత్తము వెదకుమని వేఁడుకొనుటయు వారు నలుదెసలకుం బోయి తామెఱిగిన చోట్లునెమకి యంతటిని గానక యొక్కరొక్కరుగ నందఱు తాశీమమునఁజేరి యిందుమతికావాతఁను జెలియఁజేసిరి. నముచు లలో నొక్కఁడు మాతల్లి మతిగొంతసేపు నోసి నచ్చి బడలికను విసుగు దోఁచు నెమ్మొగముతో నుస్సురనుచుఁ దనతోడివారు నిందు మతియును విసన ట్లిట్లనియెను. "అమ్మా మున్నాశౌనిపుఁడు గుర్మ్మునెలపులెల్ల వెదకి యెందుఁగాఁ గానైతిని. ఎన్నఁడో యొకచిక్కసిఁడు వృక్షకొకని తనయభికటం బెట్టుకొని పరువెత్తుచుండఁ దారు గాంచితిమని యొకయెఱుక నాకుం జెప్పెను. ఇఁక శౌనిపుఁడు మనకు నక్కటికి. అతఁడు పోలసుదిర్ల్లఁజేఁ దీఱినాఁడని నానమ్మకము" అని పలుక నిందుమతి మూర్ఛిల్లి నట్టువులు పలుకుల, నైశ్యోపచారముల నించుక నేరదేఱి "హా మాలక్ష్మివమా! చుట్టముల, నెచ్చెలులఁ, గన్న వారి నెడబాపుటచాలక యించుకసాయము నేయనిచ్చిన యీనిఱుపేద మునలివానినిగూడ మర్దించితివే! పాపుమానిని నగు నాకెన్నఁడుపకార మొనర్చిన వారికిఁ గీడుమూడకున్నె? నానిమిత్త మాతఁ డేలచావవలయును. ఆదేవుఁడు నన్ను గొనిపోరాదా" యని విలపింపఁ దొడఁగెను.

కరభమహాముని తపోనిమగ్నుడయి సమాధిమండిలేచి యాము రవస్థ తెలిసికొని తత్ప్రదేశమున నామెనగపుకు గొంతదగ్గిరనుంచెను. అట్లామె మనమున శాశ్వతమిత్తము నగచుచు నానందాశ్రమమున వసించుచుండ నొక్కనాడు డనేకులు ఋషులు ఋషికుమారులు నధ్వాటికరుడెంది కరభమునిచేరి బాంధవులై యొకదినమందుండి మఱునాడు రాత్రి యిట్లనిరి. "కరభమునీంద్రా! జాబాలి యిచ్చటికి కనతిదూరమున నొక యాశ్రమమును గల్పించుకొనియుంట మీరెఱుగుదురుగద! అతడిప్పు డొక్కజన్మమును మున్నెనరను జేయునిదానిని జేయఁదల పెట్టినాడు. వేదవేదాంగవిదులగు తాము ద్రోటికి విజయముచేసి మనుల సదస్సునలంకరించి జన్మము సఫలముఁ గావించి తన్ను ధన్యుఁజేతురని జాబాలి మిమ్ము వేఁడుకొమ్మని మమ్ముంబంపెఁ. తాము శిష్యసమేతులగ న్నెల్ల పయనమైరానలయును" అని కరభుఁడు ముదమించే నాశ్రమము వాసి యొండొక్కదోసికి నరుగఁ ననువుగాని సమయమయినను దన యాదలి గొనమున జాబాలియంతటి జడధారి యున్నవిధములఁ భావింప నరగకుంట యనుచితనుని పోవనిశ్చయించి యింద్రుమతికి సాయముగఁ గొందఱు శిష్యులనుచి కడుభద్రమనిచెప్పి నాలుగుదినములలో వత్తుమని యిందునుతికొండంబంపి చనియెను.

అమహాత్ముఁడరిగిన రెండవనాఁడు సాయంకాల మానందాశ్రమ సన్నిధమునందు మహాకోలాహల మొకటి వినవచ్చెను. పలుచెఱు పులును, పఱువంజాలక నేలఁగూలు నెలుఁగులు, పాఱుచెడఁదమగొమ్మలు గుల్మములకుం దగులుకొని పాణిశీర్షవఱచులేర్పు, హతములగుచు జాలివోకమున ట్లొకరిందిం నితరమృగములును నాశ్రమవాసులకుఁ గానవచ్చెను. అదియేమని మునికుమారులు బోయలనుగ ఱీతియకుల భూపణుండగు నొకనృపునివేటయనిచెప్పిరి. అంతఁ గొంతతడవునకు రాజసేవకులందఱు నాశ్రమమునఁ బ్రవేశింపఁదొడఁగిరి. మృగయా

వినోదమున నరుదెంచి భూపాలుకు కరిభాశ్రిమమున విడియుట యు మునివలన నాతిథ్యమునుబడయుటయుఁ బ్రాయికముగఁ గలమగాన నచ్చిన పరిజనమును మంత్రులను సేనాధిపులను వటుపులు గొనవించి హాకి బసలొసఁగిరి. అనంతరు మామహారాజు మందగమనముతోఁ నరు చెంచు మదపులెనుఁగునెక్కి యాశ్రిమముఁజొచ్చి యొకయోదిగి ముని నటుపులుపఱచిన వ్యాఘ్రచర్మముపైఁ బడవారముగొలువఁ గూరుచుండి మునుల పల్లెల వైచిత్ర్యములను జూడఁగోరి యించుకసేపిటునటు విలా సగతి తిరుగఁజొచ్చెను. అట్లు తిరుగుచుండి నాతోడికి చిలుకపిల్లలకుఁ బుట్ట లీనుపించుచు వానికి మాటలు నేర్పుచున్న యొకచెన్నలి తిలోక సౌందర్యలక్ష్మియట్లు కనంబడి నేత్రములకు విందునొనర్చెను. అచిన్నారి కన్నులఁ బడ నామె యెవ్వతెయని ప్రేమ నసుగుల నడుగ వారామె కత నంతయు నెఱుఁగమియు బ్రాలాజిపుత్రుని యాశ్రిమమునుండి యొకవృ ద్ధుఁడు దెచ్చెననియు నామెపే రింపుమతి యనియుఁ జెప్పిరి. ఆపలుకులు చెవులఁబడి నంతనె నృపుని నెమ్మొగము వికసించె. పట్టరాని యానందము హృదయము నాక్రమించె. వెంటనే పరిజనమును బొమ్మని సలుపొసంగి తాఁ జెట్టివి సన్నిధికరిగి మాటలాడ నిశ్చయించి, మునిలేని సమయమని శంకింపక తనసాహసమునఁగలుగు నష్టమునరయక యామె సంకఁ జనియెను. చని యామెనెమ్మిక్కను నిలిచి చిలుకపలుకులకు నసఁబ్రష్టసేయు నామెపలుకుల నాలకించి పూర్ణచందిరమండలమట్ల ధాళ ధళ్యముఁజూపు మొగము తనకు వేనుకనున్నకతనఁ గానఁబడకున్నను చానికాంతి కచ్చెరువడి మెఱపొందు మిద్దియైన చీకటిచాపున నున్న ఫమ్మల్లమును జూచి, యంగిసౌష్ఠవమును జూచి యీమహీవల్లభుఁడు ఫవ్వీలుతునట్లాకల కాఁగలేక కట్టదుటపడఁజేసెను. నిలుమటయు నామెల నాఁగ భయసంభ్రిమములతో నసుగులు తెడఁబడఁ బ్రిక్కనున్న పర్ణశా లలోనఁ జని తెలుపుచాటుచేసిఁగొనెను. రాజునకప్పుడు తానున్న దా

శ్రీమమనియుఁ బుణ్యదాయకమగుబోట నట్టి కాముకవ్యాపారముఁ దలఁపనైనఁ దగదనియుఁ దెలియక కామగ్రహపీడచేఁ బరవశుఁడై యీ మెత్తో లోనికిఁజని యిట్లనియె. బాలా! దైవము మనఘటనమునఁ దనుకూలభావము వహించినాఁడనుటకుఁ దప్పిపోయిన నిన్ను మరల సమకుంర్చుటయే నిదర్శనము. రాఁబరక్షణమునుబోసి యరిగిననాఁడె నీ యెడ నాస విసుచుకొన్నవాఁడను. అట్టియెడ నిన్ను నాకొనఁగూర్చుట పరిమోపకారిముగాదే. ఇంతదనుక నిన్నుగూర్చి వినివిని యూటలూరి తిఁగాని యెన్నఁడు నింతకనులపండువుగఁ గాంచనైతిని. ఎన్నిదినములు నీనిమిత్తము కామాయత్తుఁడనై వేఁడినిట్టూర్పులు విడిచితిని! ఎన్నివసంత రాత్రులు కుంర్కుతేక నీధ్యానము సేయుచు జాగరముగావించితిని. ఎందఱు జ్యోతిశ్శాస్త్రవిదుల నాకునుసీకును సమాగమము కాఁగలదోయని యడిగితిని. అంతయు నేటికి సఫలమయ్యెను. ఏరాజు నీపైఁగల మోహాసముద్రిముసఁ బడి యూనయను నుడుపముచే నిన్నినాళ్ళు మేర నుసు ఱుఱుపెట్టెనో, యేరాజు ఔషలాజహ్వుని యెద్దనుండి తనకు నిన్నొసఁగు నట్లు వాగ్దానమును గ్రహించెనో యేరాజు నీదాసుఁడై రాజ్యలక్ష్మిని నీకొప్పంపఁదలచియున్నవాఁడో యాశశిపాలుఁడినుజుమీ నేను. పుట్టుకచే రాచకన్నెయై కారణాంతరమునఁ దాపసకన్యకయైన శకుంతలను దుష్యంతుఁడు వోలె నిన్ను నేఁగొలునట్లుట ధర్మేతరముగాదు. నాఁడు కణ్వుఁడింటనోఁచు, నేఁడు కిసభుఁడింటలేఁడు. ఇది సర్వవిధముల శోభాకరము. నాతోడఁ జేదిపుటమునకు రారమ్మని సుసోక్తులచేఁ దనయటమటందెలుపుటయు నాపడంతుక సిగ్గునఁగొంతెడ వెడ్డయుఁ బలుకనేరకమందమందముగ్ధోక్తుల నిట్లనియె. రాజేంద్రా! నామనమున నిక్కముదాఁపక తెలిపెదను. నీపై ననురాగ మించుకంతయును నాకులేదు, నీవురాజువు, ధర్మాధిష్ఠములన్నియు నెఱింగియు మునినిలయమునఁనున్న నన్నిట్లాసఁట యుచితేతరము. పాడిదొఱఁగి వర్తించినవాఁడు భూలోకదేవేఁడ్రైనను

నీచుఁడుగా నెన్నఁబడునుగదా. అన రోసమును నీసును డెందమున్ల నిండిపింప శిశుపాలుఁడు స్త్రీలోలుండై "అన్నన్నా నీదవ్వినము కాఁ పిపుల పాలుగావలసినదే! చెట్టునంబట్టి యెన్నఁడికిని ననుభవయోగ్యము గాక తనంతనపడి యడవినిరాలి నశించుపండుఁబోలె నీసోయగము నీతో నశించునదియే! నీనారచీరలకు మాచీనిచీనాంబరములు తగవో! నీద స్భశయ్యలకు మాహంసతూలికాతల్పములు దీటురావో! నీయాకలముల కు మాకలమాన్నములు బిండివంటలు సరిగావో! యేల నీకింతమోటు రము. ఎంతబేలవో. నీమేలు నీవెఱుంగవు. సౌందర్యమునందలి పా్రశ స్యము నెన్నఁడెఱుఁగని యీకటికి జడదారి వేదాధ్యయన మొనర్చి పసిపాయుఁడగు నొక మోటబ్రహ్మచారికిచ్చి నిను బెండ్లిసేయును. అపు మ నీనెంతయేని వగతువు కాఁబట్టి నావెంట రా రమ్ము" అనిన నామె యలుకచే మొగముజేవుఁడింప, దురాత్మా! నాశాంతము నీకు మఱింత పాగరుఁ బురికొల్పెనో! నీ నాయెదుట నిలువకుము. అని యింకనెద్ది ము యనుముండ రా జారాజబింబాస్యహస్తము బట్టుకొనియెను. ఇం మతియుఁ గిరభముసేందాఁ! యని యటుచి గుభాలున మూర్ఛిల్లెను. రా ంచుకయు జంకక యదియ యదనని యిరుగురు సేవకులంబిలిచి పసిండిచిఱుగంటలు మెఱయు జయధ్వజముగలఁ తనయరడిము నాయ స్థముచేసి యందానెలంతుక సురుపుమని వారికానతిచ్చెను. మునికుమా రు లాయిందుమతి యాక్రందనధ్వనివిని పరుగుపరుగునవచ్చి రాజున కెదు రాడి నెఱిచియుఁ బరమవైదికులు వాందసులునగుట సమయోచితముగఁ బల్కనేరక రాజును గొంతతడవు వేఁడి బ్రతిమాలి యతఁడియ్యకొనమి ని నోరు నెత్తి మోఁదుకొని జన్నిదములఁ దెచ్చించుకొని యంగలార్పసాగి ఁ. ఆయరడిమునఁ దాను గూరుచుండి శిశుపాలుఁడు స్కంధావార మెల్ల బయలుదేఱువలయునని యానతిచ్చి తేరు సాగఁదోలుకొనిపోయెను. నే నలన్నియు నారాతిరేమె యానందాశ్రిమముఁ బాసి యరిగెను.

అంతట నాలుగవనాఁటి సాయంకాలమునకు జాబాలికృతమగు జన్నమునుండి కరిభుఁడు వచ్చునప్పటికి, గురుపుత్రు లన్నమనానో యనుభయమున నొకఁడు దేశాంతరిమై పోకపోయెను. రెండవవాఁడు పాణము లజుచేత నిమ్మొనికరిభుని గాంచినతోఁడనే బాములని యేడ్చి యచ్చట జరిగిన వృత్తాంత మంతయు సవిస్తరముగ నిటేపించెను. ముని పుంగవుఁడు శిష్యుల బేలతనమునకు నగచి రాజు మోటుఁదనమున కలిగి బాలిక యబలభావమున కీండుక తుల్లించి తనలో నిట్లని వితర్కించె. కటకటా ప్రశాంతిములుఁ బవిత్రిములు నగు తాపసాశ్రమములె యబలలగుస్త్రీలకు క్షేమమునొసఁగకున్న నిఁక సకలోత్తలకు నేమముండును. రాజధర్ముఁడు ప్రజలఁ బ్రోచు పుణ్యులు వారందు సమర్థులు. హా నాశ్రితజనముఁ బ్రోచి నాపాలఁబడిన బాలను రక్షింపలేని నాజన్మమేల? ఇది కిలిద్వారసంధ్య యగుట రాత్రుల కిట్టిప్రమాదము గాయం బర్వుటచే న్యాయపరిపాలకులగు రాజులకుఁగూడ దుష్టస్ఫూర్తులు పుట్టుచున్నయవి. ఇపుడు నే నలిగితినా చెడుపుటము భస్మ మగునట్లు శిక్షాపాలుఁడు నిర్మూలమగునట్లు జగతిని రాజపురుషుఁడు లేఁడనునట్లు శపియింపనోపుదును. అయినను నిర్వీర్యయము నేయనేల? అదిగాకి శిక్షాపాలుఁడు వసుదేవునిచేతి సమస్తుఁడైనట్లు మున్ముగా నెవ్వఁడో పలుకె. అచిరకాలమున నదియుం బలుకును. "ఓహో! శిక్షాపాల! నీయాయువు క్షీయమగుటచేతనే మునులకుఁగూడ నిట్లులు దిలప్లుతమొన్నొనర్చుమో" అని యీ శిష్యునిఁ బిలిచి వత్సా! నీవు చేపుటకుఁ బోయి శిక్షాపాలుఁ గాంచి నాపలుకులుగా నిటు చెప్పుము. "రాజా నీసాహసము నీకు మేలు నాపాదింపదు. ఇందుమూలమని నీవు బొమిచే నింటకుఁ గొనిపోవుట మృత్యుప్రదేశమును సిగ్గృహమునకుఁ బిలుచుటజుమీ. ఆమె నను నిమ్మ మాత్రగాశ్రితము శ్లోకమును. శ్రేయఃకామఁడవేని నలిగిన దుష్కృతిను వకుఁ బశ్చాత్తప్తుఁడ వైతివేని కొంతకాలము బ్రీదుకుదురుచుతివేని నా

సమ్మతియు నామెసమ్మతియును లేక నీవాభాలఁ బెండ్లియాడఁ దలపెట్ట
కుము. మునులతోడి పగలు తాపీచులతోడి సరసములు సుమీ! కర
భూనిమాట లక్ష్యముగాఁ దలఁపకుము." అని మఱునాఁ డుదయమున
నానసుగుంబు త్తెంది పత్యూష్టరమున కెదురుచూచుచుండెను.

ఇరువదియవ పరికరణము.

అట గిరివ్రజమున నాగవల్లి యిల్లువెడలి యేరికింగనరాక యెం
తేనీ జనుటయు సిద్ధనత్తమగుదివ్యకునుమంబు జూడ లెన్నినాళ్ళకుఁ దెలి
యకుండుటయు జరాసంధుఁడు దన్ను రణాగ్నివున కిమ్మని జనకుని బలు
మూఱు పీడించుటయుఁ దలంచి యాగుణోత్తమ యహోరాత్రములు
చింతయు నిద్రయు మాజ్జగించి చిక్కి శల్యమై చూచువారు తనకార్య్యము
నకు భయ మొందుచున్నండెను. రాగలతిక యెన్నివిధముల నూరార్చిన
నామె యింగుపయు ఫాల్య మూనదయ్యె. గుణోత్తమ కళానందునిపై
నలుపు నిలిపిన యని చెలులనలన వినీ చంద్రిపాలుఁడు కళానందునినిమి
త్తమ మనియుచు నాజ్ఞవలనఁ దనకుఁ గీడు మూఁడునని యూతఁడు దే
శాంతరినములు కోసుకతి నాలకించి రాడనియుఁ గూతురు దక్కదనియు
నిశ్చయించి భారము ద్రైవమునై మోపి దినములు గడపుచుండెను.

ఒక్కనాఁడు రాతి యింట నందఱు గాఢముగ నిద్రించుచుండ
సౌందర్యతిలక నిస్సరగోనుండి యులికిపడి లేచి "యక్కటా! రాగలతి
కా! ఏమి సేయుదునే? ఇంకను మేలుకొనవైతివే" యని యెలుఁ గెత్తి
పిలిచి నెక్కివెక్కి యేడ్పున నారంభించెను. రాగలతిక యు నదరిపడిలేచి
రోదనమునకుఁ గారణము తెలియమి నీపునై జేయివైచి చటుచి భ
యపడనలదని సందిటఁ జేర్చి యనేకభంగుల దుఃఖకారణముం దెలుపు
మని వేఁడుకొనియెను. ఆసౌంతవచనములఁ గొంత యూఱడిల్లి యబా

లిక మెల్లమెల్ల నిట్లనియె. 'ఓసీ! రాగలతికా! యేమని చెప్పదును. నేడు పాడుకలఁ గంటిని. హృదయేశ్వరుఁడు కళానందుఁడు భువనమనో హర మగు తన తొంటియాకృతిఁ గోలుపోయి కడుమాసిన పాత్రచీర లు గట్టి నా యెదుట నిల్చి యుచితాసనమునఁ గూరుచుండుమని నే నెంత వేడుకొనిన నామనవి నిరాకరించి దూరమునందుండి నన్ను ద్వేషించి యిట్లనియె. 'ఓసౌందర్యతిలకా! నీవు నాహృదయేశ్వరివి కావు. నీకు నాకు ఋణముదీరినది. నేను పరరాజులచేతఁ జిక్కినాఁడను. ఎల్లియొ నేఁడో వారు నన్ను యమపురమున కతిథిగా నంపఁ జూచుచున్నారు. కడసారి నిన్నుఁ జూడఁగోరి యిటువచ్చితిని. నావేరు మఱవకుము' అని చెప్పి వడివడి నడచి మరల వెనుకకువచ్చి నాపైఁ నీకుఁ గల యభిమానము పుత్తడిహీన యగుటుదుసలితల్లిపై నిల్ప యామెం గనిపెట్టుచుండు మని నాపార్థన యనుచుఁ జెచ్చెర నచ్చోటువాసెను. అయ్యో! నన్ను బి గ్గఁగౌఁగిలించు కొనవే? పిఱుగులఁబోలు నానుడువు లిప్పటికిని నాచెవిం బడుచున్నట్లె యున్నవి. ఆభయంకరాకార మిప్పుడు నాకన్నులఁ గట్టి నట్టియున్నది. ఓసీ! నామాట నమ్మవుగాని మునుపటి కళానందుఁడే గాఁడే? ఆమధ్యమలోకమన్మథుని కంతమాయరూప మొల్లువచ్చినదే! హా! నాపుణ్య మెంతలో మటియొకలాగైనదే. వెండియు నంగ లార్పు టయు రాగలతిక కన్నీరు తన కొంగునఁదుడిచి వీడినకొప్ప సనరించి క ట్టి బాలా నీవొకబేలవు కల నిజమగునా? స్వప్నవృత్తాంతము లొకప్ప డు మున్ను మనమెన్నఁడు గని వినియెఱుంగనివిగా నుండును. ఒకప్పు పూర్వదృష్టములుగ నుండును. ఎట్లయిన నవి నిజము లని వగచుట యెం డమావులలో నీట నెట్లుతానమాడుదు నని వగచుటగాదె! యన నాగు ణోత్తమ యిట్లనియె. ఓసీ! కలలు సాధారణముగ నబద్ధము లని నే నె ఱుంగుదును. కాని యిం దేదియో నిక్కమున్నదని నాకు భయముక లుగుచున్నది. కొన్ని పాడుకలలు వచ్చినట్లెవచ్చి యన్నంతపనిఁ జేసిపో

ను. ఇక నా కానారాయణుఁడేదిక్కు. నాకాయదు టింకను బోలే ను. నేను నిదురించువఱకు నాపైఁ జేయివైచికొని యుండుమని యా మె యించుక కన్నుమూసి తిరుగ భయంపడిలేచి మరలం బండుకొని యిట్లకేలకు నిద్రించెను. రాగలతికయు నామెకుఁ గుడుకుపట్టిన వెనుక మేనువాల్చెను.

మఱునాఁడు సేయిఁగలతనిద్దురచేతఁ గల్గిన బడలికచే సౌందర్య తిలక మేలుగాంచునప్పటి కించుక ప్రొద్దుగ్రోయె. ఆమె లేచి నిఱుపు టద్దముగ్రోఁ దన నెమ్మోముఁ జూచుకొని వేణి సవరించుకొనుచుండ రాగలతిక పరుగుపరుగునచ్చి "అమ్మా! ధారుణీదేవిగారు మిమ్ముఁ జూడఁగోరుచున్నారు. అప్పగారితోఁగూడ నామె యిట్లె వచ్చుచున్న ది." అని పలికెను. గుణోత్తమ తిరిగి చూచునప్పటికిఁ దండ్రియు ధారుణిని వెంటఁబెట్టుకొని మెల్లగ మేడమెట్లెక్కుచుండెను. వాఁడు నె మ్మదిగ లోని కరుగుదెంచుటయు, సౌందర్యతిలక యెదురుగాఁ జని యాదేవి పాదారవిందములకు వందనమొనర్చెను. ఆమెయు గద్గదకంఠ ధ్వని యనుగ్రహపరమణునిఁ జేపట్టు మని దీవించె. అనంతరము రాగలతి కవేసిన పీఠములపైఁ జందనాలుఁడును ధారుణియుఁ గూర్చుండిరి. తదనంతర వారిట్లు మాటలాడిరి.

ధారు—బిడ్డా! సౌందర్యతిలకా! నిన్ను నేను జూచి చాలదిన ము లగునది. ఈనడుమ నెన్నఁడు నాకన్నులు నిన్నుఁ గాంచి యానం దించుటకు సమయ మబ్బదయ్యె. ఎల్లపుడును నిన్ను జూచుకొను భా గ్య మింక నబ్బలేదు.

చంద్ర—అమ్మా మీరు వచ్చినపని యేమి? ఆయుష్మంతుఁ డగు మనకళానందుని జూడ యేమయినఁ దెలిసినదా?

ధారు—నాయనా? అంతటిభాగ్య మీమందభాగ్యురాలి కెట్లు కలుగును. మీకేమయినఁ జెలియవచ్చినదా యని యడుగుటకే యిటవచ్చితి. తెలిసెనేని నాకించుక యెఱుఁగం జెప్పుము తండ్రీ?

చందర్—అమ్మాసీకుమారునిసంగతి నేనుగూడ యెఱుఁగను.

ధారు—హాకుమార! ఎన్నఁడిల్లువిడచియెఱుంగవు. ఎండ కన్నెఱుఁగని సుకుమారుఁడవు. ఆఁకలి దప్పికల కెట్లు లోర్చుచుంటివో? వేళకుఁ బట్టెఁడోగిరము నించుక దార్వ నీరు నిచ్చి నిన్నాదరించువారెవ్వరు? ఏయడవులలో నేచెట్ల పుట్టలక్రిందఁ బడి మూర్ఛిల్లితివో! ఏవ య్యాసు నీకుఁ గీడుసలుపుకోకదా! ఎన్నఁడుఁ జూఱువెట్టోఁచు నీమొగ మింకఁ గాంచు పున్నె మీఘటమునకుఁ గల్గునే. ఏదుఃఖ మెఱుఁగకపో యిన మీ యయ్యయె పుణ్యాత్ముఁడు.

చందర్—అమ్మ, అట్లు వాపోనకుము. అతఁడు కుశలియై రాఁగ లఁడు. అయినం బోవుసపు డెందుకొఱుఁగుఁ బయనమై యతఁడు సనియె నో నాకెఱిగింపుము. అక్కడకు నేనకుని బంపి వెదకించెదను.

ధారు—అయ్యా! ఈదేశయాత్రికుమున్న గొన్నిదినములు మానత్సపరాయత్తచిత్తములతో నే నన్నమాటలు వినిపించుకొనక తా నన్నమాటఁ గ్రమ్మరిననుచు నొకవిధముగా నుండెను. దానింబట్టి యది నవయౌవనారంభ మగుటచే నైసర్గికమో మోహాంధ విత్తనముల హృదయక్షేత్రమునఁ జల్లినదని యెంచుకొని యడుగుట యుచితము కాదని యూరకయుంటిని. అంతఁ గొన్నిదినములు గడవ నొక్కనాఁడు మాయయ్యనిదుర్దించుటయు నేను మేల్కొనియుండుటయు సంభవించినది. అప్పుడు మావాఁ నిద్దుగులో "సౌందర్యతిలకా గొఱవంక యిదిగో" యని పలుకరించెను. అదివిన్నచాఁ మగనాతనిచిత్త మీముద్దుగుమ్మయందుఁ దగిలె నని సంతసింగుచు ఘనుఁడాలు ననుకొని నీతోడ వియ్యమొందు కాల మెన్నఁడనచ్చునని యు, నుభయకుల పవిత్రితయు రూపున గొన

మున నసమానయు నగు నీమె నాకుఁ గోడలయి యిలుమెట్టు లెప్పుడని యుఁ జిలుకయుఁ గొఱవంకయు లాగునఁ గొమకుం గోడలును ముద్దు ముచ్చలలతోఁ గాపురముసేయుఁ గన్నులారఁ జూచుకొని వారిలుదిద్ది నాకుపచారముఁ జేయ సుఖింపుకాల మెన్నఁడుగల్గుననియు నెమరుచూ నుచుండ నంతలో నొకనై పరీక్ష్యము సంభవించెను.

చంద్ర—అంతట వచ్చిన నై పరీక్ష్యమేమి?

ధూమ—అయ్యా! యంతలో సౌందర్యతిలకను జరాసంధుఁడు నాగ్నిపుర కప్పింపఁదలఁచినాఁడని యొకవార్తఁ నగరిలోఁ బొక్కెను. అదివిని మావాఁడు నిర్విణ్ణహృదయుఁడయి చానికిఁ బ్రతిక్రియసేయఁ గాఁగోలు, నుజ్జయినికింబోయినస్థి సమ్మా! యొకనెలకునత్తొనని నన్ను పంపించి చని యిప్పటి కాఱునెలలయ్యె. ఏపాపపు గడియలో నిల్లు వడిచిపోకొని మరల నిలుసనులేదు. నాకుఁ గాలము సమీపించినది. ఱాయొక్కకొనూపుని చేతిమీఁదుగాఁ గడతేఁపు యోగము నాకులేదు. అయ్యా! మీరెప్పుడైన వానివార్త విన్న నాకు సత్వరముగ నెఱిఁగింపుఁ డాత్మ.

చంద్ర—అమ్మ! అందులకు సందియమేమి? అతనిరాక నాకుఁ గూడ నపేక్షణీయమేకద! కిళాసందుఁడు చంద్రపాలున కన్యోడు గాఁడు.

ధూమ—ఆ వాత్సల్యము వానిపైఁ జనుఁచును. వాఁడు తండ్రి లేని పిల్లవాఁడు. ఇఁక నే నింటి కరుగవ. నాకు సెలవిమ్ము.

అని లేచుటయు సౌందర్యతిలక యామెకు వెండియు నమస్కరించి యాశీర్వచనములఁబడసి యామెను పీడ్కొనియెను. చంద్రపాలుఁ డామెను సాగనంపి యామెకుం దనకుఁ జరిగిన సంభాషణముంగూర్చి తనతోఁ దాను వితర్కించుకొనుచుండెను. అన్వీల గుణోత్తమ రాగలతికతిం జూచి యోసీ! పాపము! ఆకథవిన మనకే యింతజాలిగనున్నది.

తల్లిప్రాణమెట్లున్నదోగదా! అహహా! నెచ్చెలీ! నానిమిత్త మాసుకు మారుఁ డెంత కష్టము నొందుచున్నాఁడే! ఈమహాదేవికిం గోడలనై యాతని చెట్టఁబట్టునట్టి యదృష్టము నావంటిదానికిఁ గల్గుటరిది. కొఱ నోములు నోఁచి యెక్కువఫలములు గోరఁ దగునా? యని వేఁడి కన్నీరు దొరఁగ వగవసాగెను. అనంతరము రాగలతిక సమయోచితము లగువచనరచనల నూరార్చి భోజనమునకుఁ దోడ్కొనిపోయెను.

ఇరువదియొకటవ పరికరణము.

రణార్ణవుఁడు మొగలియామనుజాబుఁ దనకుఁ జూపిన నాఁటఁగోలె బరాసంధుఁ డాగ్రంథకర్తవే రెఱుఁగఁగోరి యెన్నియేనిబతనములు సేయఁదొడఁగెను. మొట్టమొదట ననుమానము జయసేనుఁ డాకుట్రలో నివాఁడని యాతనినెమ్మది నుపయించెను గాని యీరాకొమరుని మతి భ్రమణము నొందుట విన్నపిసప మగధరాజు నిరపరాధినిఁ జెరసాలనుం చితిఁ గాఁబోలు దైవమా యని యప్పుడప్పుడు చింతిలుచుండెడివాఁడు. అదియునుంగాక జయసేనుని యిల్లాలు భర్తదురవస్థకు బెంగఁగొని ప్రాణావశిష్టయై యున్నదని సేవకులవలన విని యాపరమపతివ్రత నంతము నఁగోరంబు పాలుచేసినందు కాయనుఱు తనకుం దనవారికిఁ గలుగకున్నే యని యొకప్పుడు వగచుచుండును. ఇది యిటుండ రణార్ణవునకు సౌందర్యతిలకనిప్పించి పెండ్లిసేయింపఁ దలంచుటచే నది యెట్లునెఱవేఱు నని రాజు నిరంతరము నుపాయము సన్వేషింపుచుఁ జంద్రపాలుని మనసు నొవ్వకుండ రణార్ణవునికోర్కె భంగముకాకుండ మెలఁకువతో వర్తింప వలయునని నిశ్చయించెను. కాని సౌందర్యతిలక చిత్తము కళానందాయత్తమైనట్లు కర్ణాకర్ణి నాలకించి యాకన్నియ నన్యుని కిప్పించుటచే నాతని మనసు చివుకుమనునని కొంత తలఁచుచుండెను. ఈతలఁపులన్నియు

ముప్పిరిగొని నెమ్మనము నుమ్మలికమ్మున ముంప నొక్కనాఁడు మగధరాజు తామరాకులోని నీరు చందమున డెందము కుచురుపా లెఱుఁగక సంచలింపఁ దనయంతిపురమునఁ గూర్చుండి మగధరాజ్యలక్ష్మీ భావిదశం గూర్చి యోచింపుచుండ సర్వస్వతంత్రుఁడగుటచే రణార్ణవుఁడు తలుపులం దెఱచి లోనఁబ్రవేశించి తానియెదుటఁ జేదోయిమోడ్చి నిలువంబడియె ను. జరాసంధుఁ డెప్పటినాత్సల్యముతో వానిఁగనుఁగొని ,, కుమారా యిటురమ్ము కేతకీదళమున లిఖించిన నుహాపాతకుని జూడయ్యేమైన దొరకినదా" యని పలుకరించెను. రణార్ణవుఁడు వానిప్రక్కనున్న యొకపీఠ ముపైఁగూర్చుండి దేవా యెన్నిభంగుల నాతపమంతయు ధారవోసి నే గనుంగొనుచున్నను నాకావంతయు జూడ కానఁబడదయ్యె. ఐనను నేఁడు దాని కొక్క నిరపాయమైన యుపాయము నూహించినాఁడ. వినుండు. ఈగిరివ్రజపురమునఁ గొన్నిదినములనుండి యొకవింత జరుగుచున్నది. పార్వతీదేవి యవతారమని పౌరులచేత మితిమీఱునట్లు కొనియాడఁబడుచున్న యొకయోగిని మనపురముఁ జొచ్చినది. అదిమొదలు మన నగర మట్టుడిక్కిట్లుమకుచున్నది. ఎట్టిప్రశ్నలు నెవ్వరడిగిన వారికెల్లఁదగినయుత్తరములు నొసఁగునఁట. ఒక్కప్రశ్నముకేని తప్పఁ జెప్పియెఱుఁగదఁట. గిరివ్రజపురవాసిఁగాక మగధదేశమున వసించువా రనేకులు కడుమూర్ఖాయాసమున కోర్చి నచ్చి తమమనోరథముల నామె నడిగి సంతుష్టహృదయులై చనుచుందురు. రాత్రులయందెకాని పగటివేళ నాపె యేప్రశ్నమున కుత్తరము నొసంగదు. రేలయిన నేరికంటఁ బడక యొకగదిలోఁ దలుపు మూసికొనియుండి యావలనుండి యడుగువారి కుత్తరము లొసంగునఁట. అది యేమిమహిమమో నేనెఱుఁగను గాని యామె గుమ్మముఁ దిసుక వేసిన రాలకుండునట్లు జనులు గుంపులు గూడి యుందురు. ఇమ్మొగలికేకు నామెకుం జూపి దీనికర్తయెవ్వఁడని యడిగిమాచెద. దాన నంతయుం దేలునని రణార్ణవుఁడు పలుకుటయు

రాజు చిఱునగవు నగి నీయిచ్చవచ్చిన తెఱంగునఁ బ్రవర్తింపుము. ఎట్టులైన దానిఁ గనుకొనుటయె మాకావశ్యకము. అందు సఫలీకృత మనోరథుఁడ వయ్యెదవేని నీకోరిన మేలు నీకొనర్చెద" నని వాగ్దానముఁ జేసెను. నిరాశయను గ్రీష్మమున నెండిన రణార్ణవుని హృదయలతిక యూవాక్యామృత వర్షమున వెండియుఁ జివురెత్తి నాతఁ డత్యానందముతో నిట్లనియె. తండ్రి నాకు నీవొనర్పఁ దగినదియు నేను నీవలన నపేక్షింపఁ దగినదియు నగు మేలు సౌందర్యతిలక కేలువట్టించుట గాక వేఱొకటి లేదు. అక్కన్యకఁ బ్రాణానందుని పాలగునని తోఁచెదను. చంద్రపాలుఁ బిలువనంపి నీతోనెట్లయిన వియ్యమందున ట్లొడంబఱపుము. ఈకార్యమున నాకాశాభంగము వాటిల్లెనేని నీపాదారవిందములపైఁ బడి ప్రాణములు విడుచువాఁడను. ఇంక వేఱొగతి లేదు. కావున నీవు యూపచ్ఛక్తిని వినియోగించి నామనోరథసిద్ధిఁ జేయవలయు. ఇంక నేనరిగి నాప్రయత్నమున నుండువాఁడ" నని ముదలఁగొని యూతఁ డరుగుటయు జరాసంధుఁడు రెండు నిముసములు వాని పోయినవలను జూచి తన నెమ్మనమున నిట్లు వితర్కింపఁ జొచ్చెను. "పసితనమునుండియు వీనిం బెంచినకతమున నీతనిముద్దు లన్నియుఁ జెల్లింపకతీరదు. ఈతనినిమిత్తము చంద్రపాలునితో మొగముఁ జెంచుకొని ముచ్చటింపవలయును. అతని కుఁతురుసౌందర్యతిలక కళానందుని వలచినదనుట ప్రసిద్ధము. ఆమె రణార్ణవునిమెచ్చదు. చంద్రపాలుఁ డాయలకుఁబోడిని రణార్ణవునకు ముహూర్వికముగ నొసంగఁడు. తలపెట్టుకవెనుక బలిమి నైనఁ గపటోపాయముననైన నామించుఁబోడిని హరించి పెండ్లిసేయక నేమహానను. సాపరాధియో నిరపరాధియో యెఱుఁగక జయసేనునిఁ జెరసాలనుంచినందులకు విజయసేనునిముంబఱుచు, సంపూర్ణముగ నెండొరుల దండములు నాటుకొనినమోహాలతఁ ద్రోచి సిద్ధమైనపెండ్లి విఘ్నము గావించినందునఁ గళానందుని కుటుంబమున్ను గళింగులచే

నెప్పించి తనకూఁతు సహసారించిరణార్ణవునికి వివాహము జేయుటకుఁ జంద్రపాలుని కుటుంబమును, నాకుఁ బగతుర కొలమునకుఁ జేర్పట్ట నిశ్చయము. మఁతీయు వారింబట్టి వారిచుట్టములు బక్కమ్ములు నెయ్యి రాప్పులు బరిచయములును మాపైఁ గత్తికట్టుట తప్పనిషన్ని రాజధానిలో స్వ్వాస్థ్యకలహము గలుగుటకుఁ గాశ్మీరసంగుట పగ తుకుఁ దనలోతుఁ దెలియుఁజేయుట యని రాజనీతిశిక్షాదండ్లు వాక్రుచ్చుట యెఱిగియు విధివశమునఁ బుత్రవాత్సల్యమునఁ బో యిందుఁబ్రవేశించితిని. కాని నందనందనుని కీర్తుట్లు వెల్లియుకుండ జాగ్రత్త పెట్టవలయును. జరాసంధుఁడు రాజసామాన్యమున్నటైన యింత లాతులకు జంకునే యని మీసమునపైఁ జేయివైచి తలయూఁచి లేచి యిట్టటుఁ జూచి సేవకు నొక్కసింబిలిచి చందీపాలుండోడుకొని రమ్మని యానతిచ్చె. రాజు మనస్సుకన్న నెక్కుడు వేగముగఁ జందీపాలుని గృహమున కాసేవకుఁడు పఱచి తనస్వామి యానతిం దెలుపుటయు నతఁడు మనమున నెక్కించుక శంకించి కొండొకసేపటికి ధైర్యముఁ దెచ్చుకొని దైవికములు మనమునందు హానికరముగాఁ దోఁచి పిదప కుశలపరిణామము లగునని నిశ్చయించి యాసేవకునితో బయలుదేఱినచ్చెను. నిష్కళంకమగు వంశముఁబట్టియు సుపరిసిద్ధమగు సచ్చరితఁబట్టియుఁ జందీపాలుఁడు రాజుచే నెల్లపుడు గౌరవింపఁబడుచుండెను వాఁడు. కావునఁ దనకు మున్ను నడచినమర్యాద నడచునోలేదో యని యాతఁడు భయపడెను. కాని మగధరాజాజ్ఞనిం దోంఱికన్న మిన్నగ గౌరవించి కూరుచుండఁబెట్టి యభ్యోచితములగు కుశలపరిశ్నములఁ జేసి మగధరాజ్యవిషయము నెంతయుముచ్చటించి పరిసంగవశమున నిట్లనియె. నెచ్చెలీ! చిన్ననాటఁగోలె నీవు రాజ్యతంత్రములయందు సైదోడుగానఁ దోడుపడుచుండ సీతోడఁగల నెయ్యమునకుం దగ్గినోక చుట్టఱికము సేయువలయు ననిం గోరుచున్నాఁడ. కలదుగదా భువనైక

సుందరి - యగుసౌందర్యతిలక నీకుఁ దుకు. ఆముద్దుగుమ్మసోయగ
ము బుద్ధినేర్పు వినుటచే నాకుఁ గోడలుగ నభ్యాలిక నెనర్చుకొనుట
కెంతయు నభిలాష యొడమెను. ఆయింతిచిత్తము కళానందునిపైఁ దవు
లకొనిన దని వినినాఁడ. చక్కఁదనమున, బాహుబలమున నాతని కీడువ
చ్చువాని వేఱొకనిఁ గానవా! తనగురువంపుఁజేష్టలచే రెండుమూఁడు
సారులు నాకలుక యొడమించుట నీవెఱుఁగుదువు. వీఁడుఁ గుఱుంగూఁచు
వాఁడు సర్వవిధములఁ బూజనీయుఁడు నాకాత్మజుఁడు నగు రణార్ణవుఁడు
నీ కల్లుఁడు గానోపు. వారిదాంపత్య మనుకూలమై సెలంగు. నీతోడి
వియ్యము నాకుం బరమానందము. మిత్రీచూ! నావచనంబు లన్యం
బులుగాఁ దలంపక నీ కూఁతును రణార్ణవున కొసంగుము." అని నొక్కి
చెప్పుటయుఁ జందిపాలుఁడు భయమును మోమోటయును దన్ను మా
రువలుకనీకుంటచేఁ గార్యనిశ్చయము సేయనోపక నాలుగుదినములలో
మీకుత్తరముఁ జెప్పెద. నాకుఁ బ్రస్తుతము సెల వొసంగుఁ డని ప్రతి
మాలి యాతని యనుజ్ఞవడసి యంతిపురిఁబాసి బయలుదేఱి యిలు
నేరెను.

ఇరువదిరెండవ పరికరణము.

అట్లు రణార్ణవుఁడు మాగధునియొద్ద సెలవ్రుగైకొని మున్ను జ
యసేనుని యింటనుండి తాను సంగ్రహించుకొనివచ్చిన మొగలియాకు
జాబుఁ జేకొని గిడివ్రిజపౌరులచే నత్యంతమును గొనియాడఁబడుచుఁ
దిక్కాలవేదియనివేరుఁగన్న యోగిని యున్నమఠమునకుం జనియెను. చ
నుపప్పటికి సాయంకాలమగుటయు యోగిని మఠముముందు జనులు వే
నవేలు గుంపులుగూడి చొచ్చుట కెడముసొసంగమి రణార్ణవుఁ డది యస
మయమనియు నట్టిరాజకార్యములు రహస్యముగఁ బ్రవర్తిలుట యుచి

తమనియుఁ దనమనమునఁ దలపోసి వెనుకకు మఱలిపోయెను. యోగినియు నిజతపోమహిమచేఁ దన్నుఁ బ్రశ్నములుగవచ్చిన వాటికందఁటి కుచితములగు నుత్తరముల నెసంగి సంతృప్తమనస్కులఁజేసి యటపి మరల స్నానమాడి భవానీచరణరాజీవములఁ గుంకుమతోఁ బూజ సేయుచుండెను. అప్పటికి రెండుజాములరాత్రి యగుటచే రాజవీథులు నిర్మానుష్యములయ్యెను. చండశాసనుండగు జరాసంధునియాన మూర్తులు గైకొన్నదో యన్నట్లు రాజభటులును వేగులవాండ్రును నగరమంతయుఁ దిరుగుచు నారాత్రి జరగుసంగతులను స్వామికి నివేదింపఁ జూచుచుండిరి. అంతలో రణార్ణవుఁడు జరాసంధుఁడు దనకు గారాముపెంపున నొసంగిన మణిభూషణములనన్నింటిందాల్చి విలువయెన్నరాని వలువలుగట్టి కుడిచేతఁబదునుబాకు నెడమచేత మొగలితెకుంబూని తెల్లనిగుఱ్ఱముపై నెక్కి యోగినీమఠమున కరుగుచుండెను. రాజభటులచే నివారింపఁబడక వేగులవాండ్రిచే బరీక్షింపఁబడక మఠమున కతఁడరుగునప్పటికి యోగినియొద్దనుండు పరిచారిక యరుగుపై నిలువంబడి యీపురుషుని జూచి వినయముతో నొకపీఠమువైచి వానిపే రరసి యోగినితో మనవి యొనర్ప లోనికిఁజనియెను. పరిచారికతో నామెయిచ్చుక ముచ్చటించి మరలనామె నీవల కంప నదివచ్చి "దేవా! మీరువచ్చినపనియేమో యడుగు" మని యోగిని నా కానతిచ్చినది. చాల పొద్దాయె సర్వరమె సెల వొసంగుదురేని మాదేవి నిద్రికుంజనియెను" నన రణార్ణవుఁడిట్లనియె. మగధమహారాజు జరాసంధుఁ డీమెయొద్దకు నన్ను తిరహస్యమగురాజకార్యముమీఁద నంప నేనిందువచ్చితిని. మీదేవి నాతోడఁ బరిత్యక్తముగసంభాషింప ననువగునేని యటుసేయుట యుత్తమోత్తమము. అని యింకనెద్దియో యనఁబోవుచుండఁ బరిచారిక వానిమాట కడ్డమువచ్చి "చాలుచాలు; ఆదేవి కొమ్మలుదిరిగిన వాఁతోడనే మాటాడదు. రాగాదుల జయించిన మునీంద్రులకైన వసుంధరయంతయుఁ బాలించ

చక్రవర్తులకైన దగ్గనంబొసఁగదు. నీభోటిసామాన్యునకా" యని మందలించెను. చోటుగానిచోటఁ గానిపట్టు బట్టుట కార్యభంగమునకు హేతువని జంకి యెప్పటివలె నీముఖముననే యుత్తరప్రత్యుత్తరముల జరగనిమ్మని యాతఁడు తనపని నిట్లని విన్నవించుకొనెను.

"మగధరాజున కపాయముఁజేయఁదలఁచి కొందఱు కుటిలాత్ములు దుస్తంత్రములు పన్నుచున్నారు. వారికుట్రలపెట్టెయుంబోలె మాకు వారిజా బొకటి లభించినది. కాని యెవ్వరాలేఖను లిఖియించియుందురో యెఱుఁగఁజాలకున్నారము. ఈయదియే యామొగలియాకుజాబు. దీని నామూలాగ్రముగ మీరు చిత్తగించి వ్రాసినదురాత్మునిపేరు మాకుందెల్పి మగధరాజ్యమును మహారాజును రక్షింపవలయును. అని పరిచారికచే నామొగలియాకును లోని కంపెను. యోగిని దీపమును బాగుచేసి దాసియెదుట నాజాబుంజదువుకొని యందలి పరిత్యక్షరమునకు మితిమీఱిన యానందమునొందుచుఁ జదువుటముగియఁగనే మరల రెండుమూఁడుసారులు చదివికొంటొకవడికిట్లని మెల్లమెల్ల లోననుండి ప్రత్యుత్తరమిచ్చెను. "ఈజాబున కింత కలవరమొందవలసినపనియేమి? మీకుం గిట్టనివాఁడు, విదేశమున నున్నవాఁడు యువతీమోహమునఁ దప్పులొక్కన్నవాఁడు దీనిని వ్రాసియుండనోపునని విస్పష్టముగాఁ దెలియుచుండ మీరింతమూర్ఖులై యోజింపనేకుంట నాకక్కజముగను న్నది. అయిననుమీయూహ నిజమగునో కల్లయగునో యనుసందియము మీకున్నదిగావున మూఁడునాళ్ళలో వానిపేరును వానియున్న తావును మీకెఱిఁగించెదను. ఒకవేళ వీనినెఱుఁగ నాకు సాధ్యముకాదేని నాకుఁగల యద్భుతదివ్యశక్తిచేఁ గైలాసమున కరిగి శాంకరీముఖమున నది యెఱిఁగినచ్చి మీకుఁదెలిపెద. జరాసంధుఁడు భైరవపూజాధురంధరుఁడగుటచే మహాకాళికిని మహేశ్వరునకును వానియందుఁ బుత్రీవ్రేమ. నేను గైలాసమునకరిగినపుడెల్ల భవాని యీతనిమాటయె చెప్పుచుం

మును. భవానింబట్టి నాకును మగధరాజ్యమన్న నింతితయనరానిపట్టు
ము. అయినను మాకిందొక్క సంశయమున్నది. జరాసంధుని
రహస్యముల నీ వెఱుఁగఁదగిన చుట్టమువో, టక్కరితనమున
నాతనిరహస్యముల నెఱుఁగ సీవఁకఁ బెట్టుకొనివచ్చినవఁగతుఁడువో నాకు
నిజముఁదెలియకున్నది. కావున నీకారహస్యములఁ దెలుపవచ్చునని నా
మనంబునకు దృఢవిశ్వాసముగలుగునట్లు జరాసంధుని వ్రేలియుంగరము
నానవాలుగఁ దెమ్ము. అవల సంతయు శుభమగును.

అపలుకులు చెవినిబడ రణార్ణవుఁ జూమెమహిమ కచ్చెరువడి
యీవలనుండియె నందన మాచరించి యెట్టులైన నాయుంగరమును మ
ఱునాఁటిదినమునఁ దెచ్చి యిచ్చుటకొప్పుకొని సంతుష్టహృదయుఁడై
యింటికిఁజనియెను. అనంతరి మాయోగిని యాలేఖను ములమరిలఁ
జదివి తలయూఁచి ''హాహురాత్మా! నేటికిఁ జిక్కితివిరా! పాపాత్ముఁ
డెన్నఁటికైనఁ జిక్కకపోఁడు గదా! యని దానిం బుఱ్ఱులసెజ్జలో
నుంచి పరిచారికయుఁ దానును నాటిసంగతులు ముచ్చటించుకొనుచు
నిద్రించిరి.

పొద్దుపోయి నిద్రించుటచేఁ జాలినంతనిద్రయయుండమి రణార్ణ
వుఁడు కన్నులు నులిమికొనుచు బద్ధకముచే నొడలు విఱుచుకొనుచు
నావులించుచు లేచి చీఁకటి వీడకమున్న రాజగృహమున కరిగెను. రణా
ర్ణవుని సందేశ మేగతిఫలించినదో యెఱుఁగఁగోరి పెందలకడ మేలుకాం
చి జరాసంధుఁడు వీనికొఱకెదురుచూచుచుండ నింతలో రణార్ణవుఁడున
చ్చి నమస్కరించి యెదుటనిల్చె. జరాసంధుఁడు యధోచితముగ వాని
నాదరించి యోగినీవృత్తాంతమంతయు వినఁగోర నాతఁడు పూసగ్రుచ్చి
నట్లు జరిగినకథయెల్ల తూచాతప్పకుండ విన్నవించి యామెమహిమలు
వేయినోళ్ళఁబొగడి యుమామహేశ్వరులకు మగధరాజ్యముపైఁగల య
భిమానమును వక్కాణించి తమకార్యము నిరభ్యంతరముగ నెఱవేఱునని

ధైర్యముతో నుండెను. జరాసంధుఁ డాసంభాషణమంతయు నాల కించి యించుక సేపు వానితోఁబలుకక యోజించి యెట్టకేలకు "కుమా రా మరకుఁగిట్టనివాఁడు దేశాంతరమున నున్నవాఁడు. యువతీమోహ మునం జిక్కినవాఁడు, నెవ్వఁడై యుండనెచ్చును? ఈయర్థము మరకుం దోఁచకున్నది. కళానందుఁ డూర నున్నాఁడా? ఈనడుమ జాడలేఁడేమి యని యడిగెను. రణార్ణవుఁడును వెంటనే "కొంతకాలమునుండి యూ రలేఁడుసుఁడీ" యని యుత్తరమునెప్పి తనలో నిట్లని వితర్కింపసాగెను. "కళానందునిపై రాజునకే యనుమానముతగిలినది. సౌందర్యతిలక కా కళానందహితకుఁడు మనోహరుఁడగుటచే నెట్టులైన నాతనిఁ గడతేర్చిన పిమ్మట నాయిందువదన డెందము నాపై నిలుపును. కొందఱు మం త్రికుమారులు నేనునుఁ గలసి యాదురాత్ముని నిదివఱకే రహస్యముగఁ దుదముట్టింపఁ గుట్రలు పన్నినారముగాని యాతఁడపు డూరలేమి నది సాగదయ్యె. ఈలేఖ నీతఁడే వ్రాసియుండు. వ్రాయకున్న నేమి? రా జునకాతనిమీఁద నలుకవొడమించితిని. వాఁడు మరల నగరముఁబ్రవే శించినతోడనే వధియింపఁబడును. కాని తేనితోఁ గాలానుగుణముగ ముచ్చటించి మనోభీష్టముం దీర్చికొందును. ఏయుపాయముచేతనైన శత్రునాశన ముచితముగదా!" అని యెద్దియోమాటలాడఁబోవునప్పటి కి రాజంతలో రణార్ణవా! పలుక వేమియని హెచ్చరించెను. అది సందుగా రణార్ణవుఁడు తన కోపమహానలముచేఁ గళానందవంశోద్యా నమును మసిఁజేయనిశ్చయించి యిట్టులనియె. "దేవా! ఈసరికిఁ గొ న్ని మాసములనుండి కళానందుఁ డూరలేఁడు. అతనిజాడ లెవ్వరు నె ఱుఁగరు. ఇది యాతనిపనియై యుండునని యోగినీవచనముంబట్టి తోఁ చుచున్నది. ఎట్టులైన నాతనిఁబట్టి తెప్పించినఁగాని మనకుసేమముండ దు. ఇదె నామనవి" యనుటయు మగధరా జామాటలువిని యెద్ది యో స్ఫురణకు వచ్చినవాఁడువోలె హా! తెలిసినది! ఆపాపాత్ముఁడు

వాసుదేవునితోఁ గుట్టిలుపన్నుట కరిగియుండు రానిమ్ము. హా దురాత్మ! కళానంద! వాసుదేవబలరామసమేతముగ నిన్ను భూతబలి యిచ్చెదనుగాక! కుచూరా! అయిననుఁ మనలెఱుఁగని నిక్కువమో కల్లయో మాఁడునాళ్ళలోఁ దెలిసిన మనుచు విన్ననింపకపోను. ఒకవేళ నతఁడాలోపును వారింపుఁకపోయినను మనకును సమ్మతించినవాఁడుగాము. కాపున వాఁడు పుణ్యము విడిచియుంటఁ బ్రేరకుఁడు కాదు. సత్వరమున పట్టి తెప్పింపుఁడు దొంగపిరికిముల సుష్టమగును. కిటకిటా! మగధరాద్యులమ్మీఁదికిఁ బోలు మూఁకయుఁ బెక్కోపదు. హహ! హాంసడిచికులారా! దురాత్ముఁడగు వాసుదేవుని దిక్కులేకుండఁ జేయుటకుఁ బూనిన మీరలు మీ ప్రాణములతోడ నిలియకుండఁ గినుకతో నన్నే పంపుఁడని పలికితిరి కదా! కట్టి సమయంబున రెండుదెక్కలాడుమాటలాడుట నీచులమాటలు జంకువాఁడనే? ఇప్పటికిఁ గైసేయఁ బోకుఁడు. అయ్యయ్యా! అయ్యయ్యమేలు! పుష్పకేతు నిమ్మొద్దకుఁబోఁడు మని మోగులవాఁడిపోరు మాటలాడి వేసి ద్వారిక కంపి యచట వాసుదేవుఁడాలోలోఁ దనయుని నిళాసందడుల జూడలురు దెలిసికొనిరమ్మని పంపుమనుము. అటుమీఁదఁగాక సేనాధిపతులతోఁ నిట్లనినావచనములుగఁ దెలియఁజేయుము. వాసుదేవుఁడు తనవేగులవాండ్రిచ్చినయూహ బుద్ధిసమేతులతోఁ మనఁ బోరికిఁ దలపుఁడు. వారిఁదగనుగొనుటలోఁ మెలఁతనగ మొలిచియుఁ జూపెలయును. బిచ్చగాండ్రిని జాలినొందక మునులని బెదరక స్త్రీలని గానిలుపక పోగులని సంశయమొందక మన పురమునఁ గొత్తఁ మొగము కనఁబడఁగనే మూఁకొమ్మటికిఁ దోడ్కొనిరండు. అట్లు చేయనివారు చాణమునకుం బాసినవారని మెఱుఁగవలయునని చెప్పి యోగినికిమ్మని యామోఘదండపరికారము తనవ్రేలియుంగరము దీసి రణాంగణమునకిచ్చి యచటఁ నిలిచిడిగి యోగిని కాయంగుళీయకము నర్పించెను.

ఇరువదిమూఁడవ పరిచ్ఛేదము.

కూఁతును రణాగ్రవునకిమ్మని తనయేలిక మాఁమోటవిడిచి తన్ను డుగుటచేఁ బందిపాలుఁడు మిగులఁ బంతాకాఁగుఁడై యూమాట యే టికిందెలుపక దీనాననుండై "రాజుతో నేమని మనవి యొనర్చువాఁడ డైవమా! గడువు సమీపించుచున్నది. రణాగ్రవునిపేరు మాగుఁగో త్తమ యేనగించు. ఈమహితావివాహముకతమున నాకు మరణము సంభవించునని తోఁచెడును. అయినం గాదలఁచినది కాకపోదు. మా యమ్మాయితో నొక్కనాఁడు యీనాడువఱకు నెప్పు డాఁమె కష్టమగునేని రణాగ్రవుని కేలునట్లనుమని ప్రార్థించెద. ఇష్టములేకున్న నాకులాంతు మైనను సరియ కాని బిడ్డసుఖమున కిడ్డనెట్ట" నని కొండొకసేపు తల పోసి కూఁతునొద్దకుం బోవసమకట్టి రెండడుగులు నడచి "నీ! నాజ న్మమేల? ఎంతకఠినహృదయుఁడినోకద, కళానందునియందు డెందము వత్సకు నాటియున్నదని యెఱిఁగియు సర్వవిధముల నయోగ్యుఁడగు పు రుషాధముని వరియింపు మని యడుగ నాకు నోరెట్లాడు? మున్ను కళానందుని వేనోళ్ళనుబొగడి నే డేమొగము బెట్టుకొని రణాగ్రవుని విషయమై పరిసంగింతు. అక్కటా! బిడ్డరెయొద్దకుం బోవమానుదునా? కాదు కాదు, పోయిచెప్పెదను. అని నిశ్చయించి మెలమెల్లన మేడ మె క్లెక్కుచుండెను.

కడచిన రెండుదినములనుండియుఁ దండిగొమ్ము డైన్యమును సూచించుటచే సౌందర్యతిలకయు నది తనవిషయమైన విచారమ గ నుం డనోపునని నిశ్చయించి తనమూలమున జననీజనకులకుఁ గలిగెడు మ నోవ్యథకిఁ బొక్కుచు నందులకుఁ బ్రతీక్రియ నరయుచు నెంతయు వ్యాకులము దానుమూఁడు బొందసాగెను. నాఁటియుదయమున రాగల తికయు సౌందర్యతిలకయు మేడపై నొకచోటఁ గూరుచుండి కర్తవ్యము

నాలోచించుకొనుచుండఁగా నింతలో సోపానములమీఁద నడుగులచప్పు
డు వినంబడియెను. వచ్చువారు లెవ్వరో చూతమని రాగలతిక యించు
క తొంగిచూచుచుండఁగనే మెల్లుదాటి చందిపాలుఁడు కొంతదూరము
వచ్చెను. తోడనే యిరువురును లేచి నమస్కారముఁజేసి దీవనలఁబడసి
నిలువఁబడియుండ నాతఁడు తానొకపీఠమునఁ గూరుచుండి బిడ్డలా
రా! కూరుచుండుఁడి యని యానతియిచ్చి చేయిపట్టుకొని కూఁతు నొక
పీఠమునఁ సమీపమునఁగూరుచుండఁ బెట్టెను. సౌందర్యతిలక సిగ్గుపఁ
డలనంచి పెడమొగమై యుండెను. రాగలతికయుఁ గొంతతడ వూరకుం
డి చనువు పెంపున నిట్లనియె. రెండుదినములనుండి మీరు తొంటియ
ట్లులుంటలేదు! మీర్తీఱంజూచి మాచెలియుఁ దదనుగుణముగనున్నది,
మీమనోవేదన బిడ్డలకెఱుఁగఁజేయఁ దగినఁదైన మేము వినఁగోరుచున్నా
రము. అనవుడుఁ జందిపాలుఁడు చిఱునగవుఁ దెచ్చుకొని యమ్మా!
నేనుండ నాయలమట తీరునదికాదు. మీ రడిగిరికావున నామనోవేద
నము నంతయుఁ జెప్పెద నాలకింపుఁడు. మగధరాజ్యమునవసించుట పా
ములపుట్టలోఁ గాపురమునేయుట. మొన్న జరాసంధుఁడు నన్ను బి
లువఁబంపి బిడ్డను రణాంగణమునకుఁ బెండ్లిసేయింపుమని నాతోడి నో
క్కఁ చెప్పెను. ఇంతకన్న నాకు దుఃఖకారణమేది? అతని కీయవలసిన
యుత్తరు మీవఱకే యెసఁగునుగాని వత్సతో ముచ్చటించి యవ్వలఁ
గార్యనిశ్చయముఁ జేయఁదలంచితిని. అమ్మా! నీమతమెఱిఁగింపుము.
రాజుమతమునకు వ్యతిరిక్తముగ నరిగినంతనె నాకుఁగల్గు పాట్లు నీవెఱుఁ
గుదువు. కళానందుని విడిచిన నీవేమగుదువో నేనెఱుంగుదును. కావు
న నీవన్నియు సరసి నీయభిప్రాయము నాకెఱిఁగింపుము. కూఁతుకై
నను గొడుకైనను నాకు నీవకాన ప్రాణాంతమయినను సరియ. క్షు
ల్లాంతమైనను సరియ. నేను నీమనోభీష్టము నెఱవేర్ప దలఁచియున్న
వాఁడ. నాయెదుట జంకిక మోమోటువిడిచి హృదయమున నున్నదున్న

ట్లు పలుకుము. నాకు నీకన్నఁ గూర్చుపదార్థమన్య మొక్కటి లేదుగదా! యని తనయున్మిలికమును నచ్చినపనియు నెల్లఁడించిన భయసంభ్రమము లంజేసి సౌందర్యతిలకమేను చెమ్మటువగదలఁగా నిండసాగెను. రాగలతిక చందిపాలునిమాట లన్నిటినిఁ జక్కఁగఁ బూర్వోత్తర సందర్భము లతో నాలకించినదగుటఁ దనచెలి భయభ్రాంతయైన కతనఁ దండ్రికిఁ దగినయుత్తర మీయఁజాలఁగని తానే యూహించి కలిగిన భ్రమయై యిట్లనియె. "అప్పా! మీరునచ్చునప్పటికి నేనును మాచెలికు నీయంశమును గూర్చియే ముచ్చటించుకొనుచుంటిమి. అమెమన సంతయు నాకెఱుఁగఁజెప్పటచే నాబాలిశయభిప్రాయము మీరు మిన్నవింపఁగలను. ఇవి నాపలుకులుగ నిర్హేతుకపు సన్నాలులుగ నిర్హేతుకభ్రాంతిఁ జెందను. కళానందనివిధి రణాంగణప్రతిష్ఠలు, యుద్ధశీలము భ్రాంతులై మసి బొగ్గుఁగైకొనుట. కళానందమగ్నులై సనుదారాగలత నాటికొని వేగిస్థపాతి చాలకాలమైనది కావున దానిఁబెరిగింపుటకు మఱల నాప్రేమము రణాంగణపుని పైనిషటకు వేయోద్యత్న తొలఁకిచుగాఁ దమము రజేసినను నాతరముగాదు. ఉన్మత్తమకలఱాఁడు మన్మథుఁడోక మన్మథుఁడు సగు కళానందునిదలఁచి సిదములబాఁడుఁ గుంగాపియుగు రణాంగణపునిఁ దలఁపనైనరాదు. డెందమాతనినైపు కిలుకొన్నైన ముచ్చటనైన నొకమాఱు కూడ నరుగదు. గాఢానురాగనిష్ఠములగు కామురజన హృదయములు రాజాజ్ఞలకు లోఁబడి చెప్పినట్లు మిన్నసవికాని జరాసంధునితో నా మాటలుగా విన్నవింపుము. వివాహములు దేహసంబంధములుకావు. హృదయసంబంధములు. కళానందునకు డెందమింతకుమున్న యర్పింపఁబడుటచే నేనాతనిక్షేత్రమైతిని. అడెందన మన్యులకొసంగుట పతివ్రతలక్షణముగాదు. తండ్రీ! ఈకతిపయనీకుఁగూడ నాదుకాత్మునివలన నపాయమువాటిల్లునుగాన, మనసుగలియనివగుసికేలు పట్టుటకన్నఁ గన్యత్వమునఁ గాలముబుచ్చుదాన నని మావతృవివాహమునే యుజ్జగించి

బ్రహ్మచర్యవ్రతమామరణము నిర్వహింపఁ దలఁచెనని రాజుతో మనవి యొనర్పుమని గొంకులేక యుపన్యసించుటయు రాగలతిక మొగ ముఁజూచి చందిపాలుఁడు మిగుల నక్కజమునొంది బిడ్డపైఁగము జాలవడి యమ్మాటకు సంతసించి కూఁతుద్దేశించి యెట్టకేల కిట్టులనియెఁ. అమ్మా! నాపరితినవినుము. పదునెనిమిదేండ్లు నిన్ను గారాబమునఁ బెంచి తుదకు రాజున కలుకవొడమునను భయముచే నేను బ్రదికియుండి నాకన్నులయెదుట నీచేత బ్రహ్మచర్యవ్రతముఁ జేయించుచుఁ జూచి యూరకుండుటకు నాహృదయమొప్పనే? రాజునకుఁ బగతుఁడనైన నాదునుగాక. ఏమివాటిలిన వాటిలుగాక! నేను నీయిచ్ఛనచ్చిన తె ఱంగున వివాహమునెఱపెదను. బిడ్డా నాదెస భయపడకుము. నీకుఁ గానియెడ నాతనువు కాల్పనేయని యూఱడించి యవ్వోటువాసి కిందికిం జనియెను.

తండ్రియరిగినవెనుక సౌందర్యతిలక తనమొగమెత్తి రాగలతిక యిచ్చినయుత్తరముచేఁ దనకత్యానందముంగల్పించిన నామెను గౌఁగిలించుకొని యోసీ! నాహృదయ మున్నదున్నయట్లు, నామనసునచ్చినట్లు, మాయయ్యమనసు నీరగునట్లు, నాగౌరవమునకుఁ దగున ట్లుత్తరముఁ జెప్పితివే! నీపరిజ్ఞ నేమనిపొగడుదాఁను! మనమెంత దృఢనిశ్చయుల మైనను నేమి లావణ్యరాశిజాడ తెలియకుండునా! ఓసీ! అన్నట్లు, నాకు జ్ఞాపకము వచ్చినది. ఈనగరికినిచ్చిన యోగిని యడిగినపరిశ్నములన న్నిటిని జక్కఁగాఁ జెప్పనటఁట. కళానందుని యున్నతావుఁగూర్చి యు నాకాతనిపొందు లభించుటం గూర్చియు, నామెనడిగివత్తువా? దానంజేసి హృదయము కొంత యూరటఁ జెందునేమో! అనిపలికెను. ఆ మాట కేదియో మాఱువలుకఁదలంచి చెలకత్తె యుద్యమించుచుండ నింతలోఁ దలవాకిటనుండి రాగలతికా రాగలతికా యని పిలుపు వినం బడెను. రాగలతిక మేడదిగివచ్చి గుమ్మముదగ్గఱనొక ముసలిదానిం

జూచి నీవెవ్వ రేమికతమున వచ్చితివని యడిగెను. ఆమెయు నాయూ రుపేరు నీకేల? నీతోడ వియ్యమందదలఁచినపుడు చెప్పెదనుగాని ముందిది యూలకింపుము. నాఁడొకసన్యాసి సౌందర్యతిలక కిట్టులైన వందఁజేయుమని పూలవర్తకునిచేతి కిచ్చిన దివ్యకుసుమం బిదిగో. యోగిని మీకందఁజేయుమని నన్నంపినది. ఇంకనన్ను నీపరీక్షలతో బాధింపకుము. నేనరిగెదను. అని యొక గుడ్డమూటనిచ్చి రాగలతిక యేదో యముగఁదలఁచి యెన్ని పిలిచినం బలుకక వడివడి నడచిపోయెను. ఆయద్భుతపరిసంగముచే రాగలతిక మాఱ్ఱిపడి కొంతసేపు వెఱ్ఱిచూపుఁ జూచి తుదకు మేడమీఁదికిం జని యావృత్తాంతము దనచెలికిం దెలుప నామెయు నమ్మలేకనమ్మి రాగలతిక చేతినుండి మూటలాగికొని పట్టరాని సంభ్రమముతో దానిని విప్పి యంగలత గడగడవడఁకఁ జెమ్మట లుగుడియ నలిగియున్న మొగలియాకు ట్రుత్తరమును దనలోఁదాను చదువుకొనసాగెను. రాగలతికయు నింతకన్న నెక్కుడగు నాతృముతో దానిం జూడఁగోరెను. కాని చెలి యేమనునో యని సందియమొంది యూరకుండెను. గుణోత్తమ తత్తరమున నుత్తరమెల్లఁ జదువుకొని కను దమ్ములనుండి యానందబాష్పములు ముత్యాలచేరులట్లు చెక్కుటద్ద ములనుండి దిగజాఱ "రాగలతికా! ధన్యురాలను. ధన్యురాలను. నన్నుఁబట్టుకొనవే! అయ్యో! రావే యనిపిలిచి యదిరాకమున్న సెజ్జపై వ్రాలి "హా! ఇది యామహాపురుషుని యొద్దనుండియే నచ్చినది. ఇది మనమనుకొనినట్లు సిద్ధకుసుమముకాదు. మొగలియాకు. ఇదిగో చూడుమని రాగలతికపైఁ బాఱవైచెను. రాగలతిక దానిజదువుకొనుచుండ గుణోత్తమ నడుమ దానింబిలిచి యోసీ! ఆయుష్కరములొంకమేమే! ఆసుదర్శనుద్ధియేమె? వచనరచనఁ జూడుము! హా! పాణిగ్రహీతా! ఈ మందభాగ్యురాలికితమున నిలువిడిచి దేశాంతరములపాలై పోతివిగదా! యనుచు నిట్టూర్పు నిగుడ్పసాగెను. రాగలతికయు మొగము మ్లందహా

సచందిఁకలచే వికసింప "చెలీ ! నీవుకావుగాని మేము ధన్యులమైతిమి. పాపము ! సంతసించుటకు నాగవల్లి లేదయ్యె. పాపమిచి దొరకదనునిరా శచే నది యెందేనియరిగినది. పాఁణసఖి ! దీనింబట్టి కళానందుఁడు సు ఖుయై యున్నవాఁడని తోఁచెదను. నీవింక వగఁగూలవలసినవనిలేదు సుమీ ! అని హెచ్చరించి యాలేఖ గ్రిమ్మటి నామెకిచ్చెను. కమ్మ మరిలఁగొని యింకొకసారి చదివిచూచి రాగలతిక తన చేష్టలఁజూచి సవ్వడిచున్నను సరకఁగొనక మొగలియాకును ముద్దుబెట్టుకొని కన్నులనం టుకొని చేతులుమోడ్చిమొక్కి చెలింగనుంగొని యిట్లనియె. పిఁయ సఖి ! ఇందలి సువర్ణములు సువర్ణములు కుప్పలోసిన ట్లున్నవి చూ చితే ! ఈలేఖ పలుపురిచేతులం దిరిగివచ్చుటచే గమలినదయ్యెఁ జిఱు తెమబ్బులచాటుననుండు చందురులాగున శోభ లీనుచున్నది సుమీ! అంతదూరమున నున్నను హృనయము నామీఁదనే నిలిపియున్న యా రాజకుమారున కేమి ప్రత్యుపకారముఁ గావింపనోపుదునే! ఈ లేఖలో వాసుదేవునిమాటఁ దలపెట్టుటచే సీతఁడు ద్వారకానగరమం దున్నవాఁ డని తోఁచెదను. అతనిం దోడితెచ్చుట కేరి నయిన నంపుమని మా యప్పతోఁ జెప్పవే; అని కేతకీదళము నుద్దేశించి "యోదళమా ! ఎ న్నినాళ్ళు నీనిమిత్తము నిదాఁహారములు లేక పలవరించితిని ! ఎన్నిప్ర యత్నములు చేయించితిని ! నీ వచేతనపదార్థమవయ్యు నెంతకాలము నాకగపడకుండఁ దడవుచేసి న న్నలమటనొందించితివే ! ఎంతజా గొన ర్చినఁ బాఁణేశ్వరుని కుశలవార్తఁ దెలిపితివి. కావున నీవు వందనీ యురాలవే యగుదువు. ఇదె నాయంజలిం గైకొనుము. ఆసుకుమా రుని హస్తపద్మమునందుండుటకు నీవెంతపున్నెముఁజేసితివోకదా ! యు ని పరిసరివితములఁ గాముకజనసామాన్య మగు చిత్రసంభాషణము సలుపుచుండెను. ఇంతలో భోజనమునకు రమ్మని పరిచారిక లరుదెం చుటయుఁ దత్ప్రసంగమునాని యాలేఖను భద్రముగా దాఁచు

మఱి రాగలతికకు నొక్కిచెప్పి యిచ్చి లోనికి వికసించిన ముఖారవింద ముతో చులుకనైన హృదయముతో, నానందముందెలుపు చూపుల తో, గొంతకాలమునుండి యెన్నఁడులేని యెయ్యూరముతో బొనసం బున కరుగుచుండ సేవకులెల్ల నామె తొంటివగపు విడుచుటకు నెద్దియే ని కారణముండవలయునని యూహించిరి. భోజనముసేయుచు యోగి ని తనకుఁజేసిన మహోపకారమును దనపై నామెకుఁ గలనిహేతుక జాయమానకృపయుం దలంచి మనమున నామె కనేకనందనములఁజేయ సాగెను. భోజనానంతరమున రాగలతికయొద్దికివచ్చి మఱునాఁడుదయ మున యోగినికిఁ దనవందనము సమర్పింపుమని యానతిచ్చి యాదినము న సీతాగానముతోడను చిత్రపువ్రాయుటతోడను నాట్యముతోడను గడపివేసెను.

మఱునాఁ డుదయమున రాగలతిక యోగినిఁదర్శించుటకుఁ బోవ సమకట్టి తిలవాకటకి వచ్చినప్పటికిఁ బురజనులుకొందఱు బొటంబోవు చు యోగిని నిన్నటిదేవి శ్రీపార్వతీదేవి నారాధింపఁ గైలాసమున కరిగినదఁట; అహాహా! ఆమె మహిమము నెన్న నెవ్వరితరమగు" నని తమలోఁ జెప్పుకొనుచుండవిని చెలి కావార్తఁ దెలిపి పయనము మాను కొనెను. రణాగ్నివ్రఁడుఁగూడ నాస్థాంతమునువిని తనతో నామె మున్ను వాకుచ్చినట్లు చేసియుండునని యోగినిరాక నిరీక్షించుచు దిన ములు గడపసాగెను.

మొదటిభాగము సమాప్తము.

సౌందర్యతిలక.

ద్వితీయభాగము.

మొదటి పరిచ్ఛేదము.

పాండవులపాలికిఁ దనసందేశముఁ గైకొని చనిన కళానందుఁ డెన్నినాళ్ళకును ద్వారకానగరమునకు మరలిరామి వాసుదేవుఁడు తద్దయుఁజింతించి యాతని నమ్మకమును గూర్చి యించుక సంశయమంది మరల నతఁడట్టివాఁడుగాడని నిశ్చయించి యుధిష్ఠిరుఁడు వానినంపక జాగొనరించెనో మార్గమధ్యమున నాతఁడు దైవవశమున శిశుపాలాదులగు జరాసంధ పక్షపాతులచేతం జిక్కెనో యని తనవేగులవాండ్రి నలుగెలంకులకంపి యరయుచుండెను. ఎంతయూరసిన నాతనిజాడ రవంతయేనిఁ జిక్కకునికి విసిగి విసిగి యసువాంతకుఁ డొక్కనాఁడు తనకను కూలవర్తనుఁడగు నక్రూరునిఁ జేరఁబిల్చి కూరుచుండ నియమించియిట్లనియె. "అక్రూరా! ఎఱుఁగుదువుగదా నాఁడిక్కడకు వచ్చిన కళానందుని! కార్యాంతరముమీఁద నాతనిఁ బాండునందనులపాలికనిపినాఁడను. ఎన్నినాళ్ళకు నారాజకుమారుఁడు రాఁడయ్యె, నీవొక్కసారి యింద్రప్రస్థమున్నకుండని జాగునకుఁ గారణము దెలిసికొని పాకముదప్పినఁ గార్యమునెడునని యుధిష్ఠిరునితోఁ దృఢముగాఁబలికి కళానందుని వెంటఁబెట్టుకొనిరమ్ము. జరాసంధసంహారముగాక రాజసూయము నెరవేఱుట యసాధ్యమని యారాజుతోఁ నాపలుకులుగా విన్నవించి కార్యసాధనము గావించుకొని సత్వరము రావలయుఁజుమీ. అ వ్రదు

నక్రూరుఁడు నల్లెయని యెద్దియో పలుకఁజూచునప్పటికిఁ బ్రతీహారివచ్చి జోహారొనర్చి దేవా! నలుగురు శిష్యులతో నెన్నఁడును మనము కనివినియెఱుఁగని యొకముదుసలి జడదారి కరభుండనువాఁడు దేవరతోఁ గొన్నియంశములు ముచ్చటింపఁ గోరుచున్నాడు. ముదలయయ్యెనేని తోడుకొనివత్తునని మనవిసలుపుటయు సందనందనుఁడు త్వరితముగ వారిందోడితెమ్మని యానతిచ్చి యుచితాసనములు వేయఁబనిచి మునిరాక కెదురుచూచుచు నిలువంబడియెను. మూర్తిగైకొన్న నాలుగు వేదములవలెనఁ గంఠములెత్తి స్వస్తిపనసలు చదువుచు నలువురు శిష్యులు వెంటరా వేదపురుషునట్లు కరభుఁడు బహుద్వారములుదాఁటి మాధవుకడ కరుదెంచుచుండ నల్లంతదూరమునఁ గాంచి యాదవుఁడు మునిబ్రహ్మతేజమునకును శాంతమునకు నచ్చెరువడి భక్తి యినుమడింపఁ గేలుమొగిచి యెదురువచ్చి చరణారవిందముల కెఱిగి పీఠమునఁ గూర్చుండఁబెట్టి యర్ఘ్యపాద్యములసమర్పించి సుఖోపవిష్టుండైన యాతనితో నిట్లనియె. దేవా! మీరుద్వారకానగరమును మాగృహమును భావనము సేయఁదలఁచి యరుదెంచిన మహేశ్వరులనిఁ దోఁచుచున్నది. సాటిలేని మహిమగలవారినియుఁ గోపమెఱుఁగని సుశీలురనియు బాల్యమునుండి వీనులవిందుగా విందుఁగాని కన్నాఱఁగన్నభాగ్యములేదు. నేటికిఁగదా మాకన్నులకఱువు దీరినది. ఇప్పుడుగదా మానోఁచిననోములు పండినవి, మాచేత నేకార్యముచేయించి తక్కిన రాజలోకములో నన్నిక్కువగా గౌరవింపఁదలఁచివచ్చిరో యాఫని యానతిచ్చినన్ను ధన్యునిఁ జేయవేడెద.

అనవుడు కరభుండు వాసుదేవుని నెమ్మొగముఁజూచి మెల్లమెల్ల నిట్లనియె. దేవా! జగమునఁ గల వంగసములలోనెల్ల రాచకొలము పాపభూయిష్టమైనది. ప్రజాపరిపాలన మొనర్తుమను వంకబెట్టుకొని పడతులఁ జెఱఁబట్టుటయు జనులంబీడింపుటయు మునుల ధిక్కరించుటయుఁ

గాని వేఱొకటికాదు. ఈతిర్యగ్యూపములపై నాకింతకినుక వొడము టకుగల కారణమేమనినఁ జెప్పెద నాలకింపుము. జ్వాలాజిహ్వుఁడను ముక్కడిరక్కసుని చేతఁ జిక్కి సుక్కచు నిండుమతియను శోకాచ పట్టి యుదృష్టవశమున నందుండి తప్పించుకొనివచ్చి నాయాశ్రమముంబ్ర వేశించి నాశరణముఁజేరి సుఖంబుననుండె. అంతఁ గొన్నివాళ్ళకు వేట తమకంబున శిశుపాలుఁడు మదీయాశ్రమము నేనింటలేనితఱిఁ బ్రవేశిం చి యిచ్చవచ్చినట్లు పరివారపమేతుఁడై మెలఁగి కట్టడితనమున నెట్టకేల కు నిండుమతిం బట్టి బలిమిచేఁ దనపురంబునకుం గొనిపోయెను. కట కటా! తవకభయప్రదానమున నుండునని నానెలప్రచేరిన యాయిందు మతిని నేను సంరక్షింపలేనయితిని. ఆయింతి యెంతపొగులుచున్నదో! నారాయణా! నాటఁగోలె నామెనిమిత్తము నాచిత్తమొందు నుత్తలపా టు చెప్పతరముకాదు. నాకలుక సంపూర్ణముగఁ బొడమిన బ్రహ్మాండ ములను గడగడవడంకఁజేసి శిశుపాలుని నిర్మూలింపలేనె! ఆదురాత్ముని సాహసముఁ జిత్తగింపుము. నాయాశ్రమమున నున్నదనియైన నాపఁడతి ని విడువక యెత్తుకొనిపోయెను. తెలియనివానిపై నలుకఁజూపరాదని నేను ధర్మమార్గోచితముగ నాతనికి నాశిష్యులవలన సందేశమంపి కన్యను నాయొద్దకుఁ బుత్తెంచుమని వేఁడుకొంటిని. దానికి ప్రత్యుత్తరముగ నాపా పాత్ముఁడంపిన సందేశమునాలకింపుము. ''యువయువతీజనముల పరస్పరా నురాగములును, జిగురుబోండ్ల వాలుచూపులవాడిమియు, మోదుచెట్లవ లె నామరణబ్రహ్మచారులగు నిరాబారు లెఱ్ఱిఱుగుదురు. మీకుఁదెలి యని యంశములలో సంబంధము గలుగఁజేసికొని యున్నగౌరవ మేల చెడఁగొట్టుకొందురు? అదియటుండ నాపడఁతుక యనివాహితకాన్యన మెకరిసొత్తుకాదు. దీని నపహరించిన దోషంబులేదు. ప్రజల యర్థము ప్రాణము, శరీరము సర్వమును రాజుదేయని ధర్మశాస్త్రము ముద్ఘోషించు చున్నది. ఈనుదిత నాదేశమున నుండుటచే నాయిచ్చవచ్చినట్లు చేయు

ట ధర్మేతరముకాదు. పరిపక్వమైన ఫలంబు చెట్టుపైనఁగానఁబడిన రాచిలుక దానిపైనుశీకి పంటనొక్కి రసమాని యనుభవింపక విడుచునే! కన్యాత్వము బాయనిదియగుబాల కనఁబడుట రాజట్లుచేసిన నేమి యనుచితము! ఈధర్మములు మీకుఁదెలియవుగాన కొన్నినాళ్ళు శుశ్రూషజేసి నేరిచికొనుండు" అని. "మాధవా! సందేశమిది." అని కోపావేశమున నించుక యూరకుండెను.

వాసుదేవుఁడును జరగినచిత్రికథకును శిశుపాలుని సాహసమునకు నచ్చెరువడి యదియు నించుకమంచిదేయని మనమునహర్షించి మైద్యునకంత్యకాల మాసన్నమగుట నిశ్చయించెను. ఇంతలో సంధ్యాకాలము సమీపించుటఁజేసి మౌనియు శిష్యులును నారాయణుఁడును నియమితార్ఘ్యప్రదానము నొసఁగఁజనిరి. అనుష్ఠానములు ముగిసిన వెనుక యతి నతిస్నిగ్ధమై లోనికిం గొంపోయి వాసుదేవుఁడు కందమూలములు ఫలములు నాప్రపాలు పిండివంటలతో విందారగింపఁజేసి సంతుష్టహృదయునిఁజేసి కృతాస్థుఁడనై తినని పలుమ ఱుగ్గడించెను. తరువాత వెనుకటి కథాసందర్భమందుకొనుటకు మౌని యత్నించుచుండ - నింతలోఁ బ్రతీహారియరుదెంచి చేతులుజోడించి, దేవా! దివ్యపురుషుని యటుల నున్నాఁడు. ఊరుపేరుజెప్పమన్నఁ జెప్పఁడట. ఒకనిమేషమయిన జాగుసేయక మీతోమాటలాడవలయునఁట. సెలవేమి యని యెదుటనిలువంబడియెను. అంతటిత్వరితమున వచ్చినవాఁడు రాజకార్యముమీఁదఁ గాని రాడని లోనికి వేగముగరమ్మని యానతిచ్చెను. ప్రతీహారియు నావలకుఁజని యాపురుషుని మాధవునిపాలికంపెను. మునియును, శిష్యులు ముకుందుఁడును దివ్యసుందరవిగ్రహమువాని, నతిచాకచక్యముగలవాని మీసకట్టుబొత్తుగా రానివాని నిరువదియేండ్ల వయసుగలవాని నారాచకొడుకుంగాంచి యీశఁ డెందుండివచ్చెనో యని ధ్యానించుచుండిరి, అతఁడు సమీపించుటయు వాసుదేవుఁడు చేసన్నచే

నొకపీఠమునఁ గూరుచుండుమని చెప్పెను. అవచ్ఛిన్నపురుషుఁడు వానిదే వుని సన్నిధింగని యాతనికింజోహారొనర్చి యెదుటనిలచి యిట్లనియెను. నాకుఁగల కార్యపువేగిరము నన్ను గూరుచుండనీయదు. నందనందనా నీమాటకడ్డుపలికితినని కోపింపక యొక్కసారి యొకగదిలోనికి వచ్చితివేని నాకులగోత్రములు నాపేరు నాయున్న యునికియు నావచ్ఛిన్నపని నీకువి న్నవించెదను. అనవుడు నందకుమారుఁడు మునిపురందరు ననుజ్ఞ వడసి యాపురుషుని లోనికిఁదీసికొనిపోయి రెండుగడియలసేపు ముచ్చటించిరి. వారిసంభాషణ మెట్టిదో యెవ్వరు నెఱిఁగినవారులేరు. మునికిఁగాని శి ష్యులకుఁగాని వచ్చినపురుషుని పేరైనఁ దెలియరాకుండ పురుషోత్తముఁ డాతనితో వలయునంశములన్నియుఁ బ్రశంసించి యెట్టకేలకు వానితో గదిసుండి బైటకువచ్చి వాని నాముని సన్నిధానమునఁ గొండొక సేపుం డుమని కూరుచుండఁబెట్టి యేకారణముననో ముని యుచ్చటికి వచ్చిన పని యంతయు నాతనికిం దెలియఁజేసెను. తనపని కొరిత్తవానికి నంద నందనుండు తెలియఁబలుకుటచే నాతఁడెవ్వఁడో యెఱుఁగఁగోరి కరభుం డు శాంతవచనములతో నిట్లనియెను. మాధవా! ఈపురుషుండెవ్వఁడు? ఈతఁడు మనకార్యమునకుఁ దోడగునే? అనిన వానుదేవుఁడు పురుషుని వంకఁజూచెను. చూచుటయు నాపురుషుండు చిరునగవు మొగమున నం కురింప మునీంద్రా! నేను గిరివ్రజపురమునుండి వచ్చితి. నాపేరు జా తవేదుఁడు. నేనొకరికి మిత్రుండగా నొకరికి శత్రుండనుగాను. మీసం కల్పము జనార్దనుఁడు నాకెఱుఁగఁజేసినాఁడు. నాయెఱర్వఁగలసాయము న్న నేనొనర్చెద. కాని నాకొక్కమాటఁ దెలుపవలయు. నాపోవుకార్య మున నాకు జయముసిద్ధించునట్లు మీరాశీర్వచనమొనరించితిమనుటయే నని పలికెను. కరభుఁడు వానిమాటలకలరి "యాప్తిస్తార్థసిద్ధిరస్తు" నీ దీ వించి యటనుండి పోనసపుకట్టి వాసుదేవునితో నిట్లనియె. "నేనింక నా యాశ్రమముంగూర్చిపోవలయును. నీవు నిష్పక్షపాతమతిని చుట్టములఁ

డనేరకున్న నూరకుండవు. సామోపాయయుక్తినో దండోపాయశక్తినో మాయచేతనో శిశుపాలుని శిక్షించి యిందుమతిని నాకర్పింపవలయును. అనంతరము నీయిచ్చవచ్చిన వానికా మచ్చెకంటినిచ్చి పెండ్లిచేయుము. సంసారసంబంధములు తెంపుకొన్న మాకును దైవవశమున ననురాగగుణములు సంభవించినవి. చేదినగరవృత్తాంతములు నీవేమయిన నెఱుగగ గోరితివేని యిదె నాశిష్యుఁడు చారాయణుఁ డక్కడనుండి వచ్చినవాఁడు. వానినడుగవచ్చునని పలుకుటయు వాసుదేవుఁడు చారాయణునుజూచి యిప్పుడు శిశుపాలుండెందులకైనఁ బయనమైయున్న వాఁడా? ఆతనినగరము న నూతనపురుషుఁడెవ్వఁడైన బంధీకృతుఁడై యున్న వాఁడా? ఇప్పటికిం దుమతి నింకను పెండ్లిచేసికొనలేదుగదా! యని యడిగెను. ఆచారాయణుఁడును నారాయణువంక వడంకుచుఁ జూచి "దేవా నేను చేదిపురినుండి బయలుదేఱునప్పటికి శిశుపాలుఁడు మగధరాజసందర్శనార్థమై యరుగఁదలఁచి పయనమునకు జతనము సేయించుచున్నాఁడు. ఇఁక నాలుగైదుదివసములలోఁ బోవచ్చును. మఱియుఁ గోత్రపురుషుఁడొక్కఁడు వానిపేరెవ్వరో నేనెఱుఁగనుగాని యతిసుందరుఁడు మార్గవశమున నొంటరిగఁబడి యుండఁ జూచులచేఁబట్టువడి చెఱలోనున్నవాఁడు. ఏకారణముచేతనో యింతవఱకు నిందుమతిని రాజు పాణిగ్రహణము చేసికొనలేదు. నేనింతకన్న నేమియు నెఱుఁగనుజుఁడీ" యని విన్నవించెను.

అనంతరము కరభమునిచే తన్నడిగినమాటలకుఁ దానొనర్పవలసిన సాయమునకుఁ దగునట్లు గోవిందుఁడు వానికి వీనులవిందుగా నిట్లనియె. మునివర్యా! శిశుపాలుండు జన్మసంభృతిఁ గలుదుర్వర్తుండైయున్న వాఁడు. కాలాగ్ని తుల్యుఁడగుజరాసంధున కీతఁడు దండనాథుఁడైయాతని యండనుండి నన్ను సరకుగొనక నాతోడిచుట్టఱికము మానుకొనియున్న వాఁడు. ఆనురాత్మ్మలియువరు జగత్కంటకులై యున్నవారు. అందుఁ శిశుపాలుని ముందుగా శిక్షింపవలనుపడదు. జరాసంధుని గడతేర్చిన

యనంతరమునఁ గోఁపులూడినపామును మోదినట్లు చులుకనగా శిశుపాలు నేలపాలుజేసెను. వాఁడు నాచేతఁగాని చావడని మున్ను వాఁడుపుట్టినయప్పు డశరీరవాణి పలికినది. నాబుద్ధిబలమునకుఁ బాండవేయుల బాహుబలము నకు మీయాశీర్వచన బలంబుతోఁదపమునేని యీజగత్కంటకుల పీడ తొలంగి యనతికాలమున వసుమతిసుఖింపఁగలదు. తమరాశ్రీమమునకుఁ బోవఁ ద్వరపడుచున్నారు. కావునఁ నేను తమసెలవునకాటంకము చెప్పవాఁడనుగాను. అన్నిటికన్న మున్న మీయిందుమతి మీయాశ్రీమమున కనతికాలమున వచ్చును. దీనికి సంశయములేదు. మీరలింక నరుగవచ్చును. అని దండప్రణామముచేసి దీవెనలువడసి పయనమైన మునిని గొంతదవ్వు సాగనంపి మరలవచ్చి జాతవేదునితోఁ గొన్నిరహస్యములను మచ్చటింపఁగొడఁగెను.

జాతవేదుఁడును శ్రీకృష్ణుఁడును గొండొకనేపు మాగధుని చర్యఁ జెప్పుకొని సంతసించి శిశుపాలుని జరాసంధునితోఁగలియకుండఁజేయవలయునని తలపోసి యుపాయము వెదకుచుండిరి. అంతలో వాసుదేవుని మనమున కెద్దియో తోఁచుటంజేసి యాతఁడు జాతవేదుని చెవిలో నొకరహస్య ముపదేశించి తనవేగులవాఁడయిన కుశీలవుని వానికి సాయముగనుండుమనిచెప్పి ప్రాగ్ద్వారగుటచే నిదిగింప నరుగఁదలఁచుచుండ నంతలోఁ బ్రతీహారి మరల కైవారమునలిపి "దేవా! పాండవులపాలినుండి సూతకుమారుఁడు ప్రీతిగామి వచ్చి దేవరచరణారవిందముల సందర్శింప నున్నాఁడ"ని విన్నవించె. వాసుదేవుఁ డామాటలువిని చిరునగవునగి "యేమి! యీదినమున రాజకార్యము లనేకములు వితర్కింపవలసివచ్చెఁ. ఇది కడుసుదినముగద!" యని వాని సత్వరము రానిమ్మని ప్రతీహారి కానతిచ్చె. అంతటఁగొన్ని నిమిషములలో సూతులకులతిలకము వేషము తోఁదన పొడుగువిగ్రహమునీడయే దనరాకఁదెలియఁజేయ ప్రీతిగామి మందిరముఁజొచ్చి దేవకీతనయుని చరణసరోరుహములకుం బ్రణమిల్లి చే

తులు మొగిడ్చి నిలిచెను. చిరునగవుతో నాతనిదీవించి వానుదేవుఁడు పాండవుల యందఱికుశలము వేఱువేఱుగనడిగి యాతనిఁ గూరుచుండఁబనిచి సందేశమెఱిఁగింపుమన వాఁడిట్లనివిన్నవింపఁదొడఁగెను "స్వామీ! నాఁడర్జునుఁడు దేవరసాన్నిధ్యమునుండి యిందప్రస్థమున కరుదెంచి తమరు పంపుదుమని సెలవిచ్చిన వర్తమానమున కెదురుచూచుచుండెను. ఏనాఁటికిని మీయొద్దనుండి యేమాటయుం దెలియకునికి యుధిష్ఠిరార్జునులు మనమున నెంతయుఁ జింతిలుచున్నవారు. నారాయణా! యర్జునునకును నీకును మేనులు రెండుగాని యాత్మయొక్కటి యగుటచే నీయొద్దనుండిరాఁదగినవర్తమానము రానందుల కాతఁడొంచుపరితాప మింతయనిచెప్పరాదు. రాజసూయమహాధ్వరముం గూర్చి యుధిష్ఠిరుఁడు మీనిశ్చితాభిప్రాయ మెఱిఁగిరమ్మని నన్ను బుత్తెంచె" అనవుడు యాదవకుంజరుఁడు ముక్కునవేలుపెట్టుకొని యక్కజపడి "కళానందుఁ డక్కడికిఁ జేరనేలేదా! హా! యేమివిధికృతము! అట్లయినఁజారాయణుఁడు చేదిపురమునఁ జూచినవాఁడాతండై యుండునా?" యని వగచి ప్రాతిగామిఁగనుంగొని యధ్వరముంగూర్చియుఁ దక్కిన రాజకార్యములఁగూర్చియు నేనే కొన్ని నాళ్ళలో వచ్చి ముచ్చటింతుననని యుధిష్ఠిరార్జునులతో నుడువవలయు. నీవుదయమున నిందప్రస్థపురమునకు మరల నరుగవచ్చునని సెలవిచ్చి జాతవేదునకుఁ గొన్నిసంగతు లుపదేశించి యారాత్రి యిరువురును నిదిరించిరి. మఱునాఁడు జాతవేదుఁడు లేచి తనదారినిఁబయనమై యెందులకో యరిగెను.

రెండవపరిచ్ఛేదము.

కరిభాశ్రీమమునుండి యిందుమతి శిశుపాలునివలన బలిమిచేసిన పురమునకుం గొనిపోవంబడినది మొదలు బెగడుగొని యాయంగన యున్మాదినియుంబోలె వ్యసనహారిణిం జొచ్చెను. నాలుగైదుదినము లాగతి మతిచెడియుండి యనంతర మలవాటునడి తనపై నాపడతి వలపు తప్పక నిలుపునను సమ్మకముతోఁ జేదినాథుడు దానియాకర్ణింపనధ్వనులను రోదనమును సరకుఁ గొనఁడయ్యెను. కాని యెన్నినాళ్ళకు నాయింతి యొక్కమచ్చునకే చచ్చినదియుంబోలె నెవరుపలుకరించినం బలుకక, యేమియిచ్చిన మెచ్చక వీడియంబోసికొనిన కచభారముతో, డస్సినమేని తో శిశుపాలుని కులనిర్మూలముఁ గావించు మహారాక్షసియో యన భయంకరాకారయైయుండె. పురజనులందఱుఁ జేదిరాజు వంశమునకుఁ గీడుమూఁకాలము సమీపించుటచేతనే శిశుపాలున కట్టివిపరీతబుద్ధులుత్పన్నములైనవని చెప్పకొని భయపడసాగిరి. పౌరులమాటలలోకలె క్కలోనికింగొనక తనకు హితము నాలోచించిచెప్ప నాప్తమంత్రుల యుపదేశము చెవిసిడక శిశుపాలుఁ డాయిందుమతిపై డెందముఁ లిపి యామెకిష్టమున్నను లేకున్నను నెట్టులయినఁ బెండ్లియాడ నిశ్చయించుకొని తనభోగకామినులఁ గొందఱు నామెకడ నియోగించి తనపై ననురాగ ముదయించునట్లు చేయుమనెను. తనశక్తికొలందిని వారును మాటిమాటికి నింపుమతికి ధైర్యముఁ దెలిపి శిశుపాలు గుణములు స్తవముఁజేయుచుఁ బ్రియత్నము సేయుచుండిరి.

కళానందుఁడు చేదినగరమున శిశుపాలునిచేత నొకవిధముగాఁ జెఱనుంచఁబడియుఁ దనమాటల చమత్కృతిచేతను, బాండిత్యప్రకర్షచేతను రాజుమనమున కానందము గలిగించుచు, బాధింపఁబడిన వానియట్లకాక స్వేచ్ఛగా నున్నవానిచందమున మెలఁగుచుఁ దనకులగోత్రములు

నామధేయమునుమాత్రిము జెప్పక యప్పటికప్పు డొద్దియో వంకజెప్పుచు సౌందర్యతిలకపై హృదయమును నిలిపి వాసుదేవ పాదరాజీవములపై మనస్సుంచి యాతనికృపచే నీవిచారసముద్రము దాటవచ్చునను నా సత్తో మేనునిలిపి కాలము బుచ్చుచుండెను. కళానందుని చక్కదన ముఖకును, దెలివికిని, శిల్పములయందుగల విన్నాణమునకును శిశుపా లుండు మెచ్చి యచ్చెరువడి యతనిం దనదేశమున నుంచుకొని యెద్ది యో యున్నత మగునుద్యోగము నొసగవలయునని పలుమాఱు తలఁచుచుండెను. ఇందుమతిని మహారాజు చేదిపురమునకుఁ దోడుకొని వచ్చుటయు, నామె నిరంతరసంతాపమున క్రుక్కుటయు, నామె ననున యింప భోగకామినుల దాసీజనుల నాతఁడు నియోగించుటయుఁ, గరభ శిష్యుఁడగు చారాయణుఁడు సందేశముఁ దెచ్చుటయు, మునివాక్యము ల రాజు నిరాకరించుటయు విని కళానందుఁడు దిక్కులేని యానెలంతక పూర్వవృత్తాంత మెఱుంగఁగోరి సమయమున కెదురుచూచుచుండెను. అట్లుండ నొకనాఁడు శిశుపాలుండు వేటతమకమున నెందేనియరుగుట యుఁ గళానందుఁ డిందుమతీసమీపమున నెల్లప్పుడుం బొక్కదాసిం బిలిచి చమత్కారవచనముల దాని నవ్వించి దానిచిత్తవృత్తి యెఱిఁగి మెలఁకువతో బుజ్జగించి తనమాట లెవ్వరితోఁ జెప్పకుండునట్లు దానిచే నొట్టుపెట్టుంచుకొని యిట్లనియెను. "ఓసీ! ఇందుమతి జన్మాదికవృత్తాం త మడిగి తెలిసి నాకెఱిఁగింపవలయును. నాకీపనిఁ జేసితివేని నీఋణముఁ దీర్చుకొందును. ఇక్కడివారందఱిలో నీవు గమనియోగ్యురాలవుగఁ గనఁ బడుచున్నావు. ఎవ్వరులేనిసమయమునఁ నామెకడిగి యట్టిసమయమున నే నాకుఁ దెలుపఁగలుఁజుమీ!" యని పలికెను. అదియు నాపలుకు ల కలరి యిట్లనియె. దేవా! యీమాత్రిపుఁబని నేనొనర్పలేనే, యిం తియగా దీయిందుమతిచెఱ విడిపించు ప్రయత్నమేదైన మీరొనరింతు రేని నాచేతనైన సాయమును నేను జరపుదును. ఇది మాయంతిపురి

వచ్చినవాఁడగోలె నామనస్సు విచారాక్రాంతమగుచున్నది. నా కీశిశుపాలుని కొలువుకనుండ నిచ్చలేదు. నిరంతరము మద్యపానాసక్తుఁడై సుందరియగు పరాంగన తన కంటఁబడువేగమే దానిం దనకుఁ గూర్పుమని మమ్ము శాసించుచుండును. వీనిపెట్టు నిక్కట్టులు పడఁజాలక యేదేశాంతరమైనఁ బోవఁజూచుచున్నాను. తమ రీచెలనుఁడి విముక్తులగుతోడనే నన్ను మీయొద్దనుంచుకొనవలయునని వేఁడుకొనుచున్నాను. అదిగో నావల నెవ్వరో వచ్చుచున్నారు. మీఁ చెప్పినపని. యం దపరిమితచిత్తముతో వర్తిల్లెద." అని సాగిపోయెను. తాను శత్రుమండల మధ్యమునసుండుటచేఁ దనహృదయ మొకింత వెలికిఁబొక్కినఁ దనకుం దానురక్షింపఁదలఁచినవారికిం గూడ చేటువాటిల్లునని మెలఁకువతోఁ వర్తింపఁ బ్రియత్నించి కళానందుఁడు కృషిచేయసాగెను. తరువాత మూఁడునాళ్ళుగడచుటయు నానాఁటిసాయంకాలమున దాసి మెల్లమెల్లనవచ్చి కనుచీఁకటి నెకమల్లెపందిరియొద్ద నెద్దియో చింతించుచుఁ గూరుచున్న కళానందునిఁగాంచి చెవిలో నిట్లనియె. "అయ్యా! యీదినమున నంతఃపురకాంతలు మద్యపానముజేసి విలాసముతోఁ నాట్యమాడుచురు. నాకాయుశ్శపమున కరుగనిచ్చలేదు. నీవు రెండుజాముల రాత్రి యగునప్పటి కిందుమతియున్న గదిలోనికినత్తువేని యామెచారిత్రము నీవువినునట్లు పలికించెద. నీగుణములు నీచక్కఁదనము నీకామెపైఁ గలిగిన నిశ్శ్రేతుకకృపయు నేనామెకు విన్నవింప నెంతయునామె సంతసించి నిన్నుఁజూడఁగోరెను. వత్తువే" యనవుడు నాతఁడు వల్లెయని చెప్పినకాలమునకు సిద్ధముగనుండెను. దాసివచ్చి యాసమయమున కాతని నాగదిలోనికిఁ దీసికొనిపోయి యామెయెదుట నొకపీఠమున్నఁ గూరుచుండఁ బెట్టెను. వెంటనే యిందుమతి సిగ్గునలేచి తలుపుచాటునకుం జని మున్ను తన్నలమియున్న నెవ్వగయంతయు నెందోయరుగ దాసింబీలిచి యేమియో గుసగుసలాడెను. కళానందుఁడు దాసికిం గనుసన్న యొసఁ

గుటయు నది యిందుమతికి సంజ్ఞ చేయ నామె తనచాతుర్యమునంతయు మున్ను శ్రీవణునకుఁ జెప్పినచందమున విన్నవించి శ్రీవణుఁడు దన్ను రాక్షసమధ్యమునుండి బ్రదికించి తననిమిత్తము మేనుదొఱఁగెనని చెప్పెను. తోడనే కళానందుఁడు వేడికన్నీరు కొలకులవెడలి చెక్కులదిగఁజా అ ‘‘హా! శ్రీవణా! కడతేఱితివే యని మూర్ఛిల్లెను. ఇందుమతియు దాసియు నిదియేమని యక్కజపడి శైత్యోపచారముల నాతనికిఁ దెలివిఁ గలుగఁజేసిరి. ‘‘హాశ్రీవణా! నేవకుఁడవను పేరేకాని తండ్రిలాగున ననుబ్రోచితివి. పెద్దకాలములో నుఖముగా నింటఁ గాలముబుచ్చనలసిన నిన్ను నిర్దయాత్ముఁడనై కాఱడవులనడుమను మహాశైలములమీఁదను దిగ్విప్పి నీకు మరణము గలిగించితిని. హాకళానందుఁడా! మోహాసముద్రమునఁదగిలి నమ్మినసేవకుని ప్రాణములు పుచ్చుకొంటివే! అయ్యో! శ్రీవణా! మరణసమయమున నేమనుకొంటివో! ఎంతసేప్రాణము నొచ్చునో! కఠినాత్ముఁడైన కళానందుఁడు ననువిడిచినాఁడని తలంచితలంచి పొక్కితివి కాఁబోలును. నామీఁదఁబ్రేమచేత ననువెంబడించితివి. మార్గమున నొక్కనాఁడైన విడకుండఁ గాపాడిన నిన్నెట్లు మఱతునని వావోవఁజొచ్చెను. విలాపముంబట్టి శ్రీవణుఁడు కళానందుని సేవకుఁడని యిందుమతియు దాసియు నెఱిఁగి వాని నూరార్చిరి. తనకథయంతయు ముగిసిన మెనుక నిందుమతి కంట నీరుబెట్టుకొనుచు రాజనందనునితో నిట్లనియె. ‘‘రాజకుమారా! మాతృగర్భమునుండి ధాత్రిపైఁబడిన దాదిగా నింతింతయనరాని యాపదలపాలైతిని. పుణ్యశీలుఁడగు శ్రీవణుఁడు రాక్షసుల బారినుండి రక్షించినాఁడని సంతసించుచు నేనుండ నింతలో నంతకన్న నొక్కపుడుచేఁ నాకు సంప్రాప్తమైనది. ఏనాటికిని నాదుఃఖముల కంతములేదు. పాపపుడైవము నాకాయువుపోసి చిరకాలజీవినిగా జేసెను. నాకంత్యకాలము రాదుదా! అయ్యో! సాయంతుదయయుంచి నాదురవస్థ మాన్పుట కెద్దియేని సాయముజేయ

వేడినదని రోదనముజేయసాగెను. కళానందుఁడు దీనసంరక్షణమునం దాసక్తిగలవాఁడగుట నాపి కథయహస్తమిచ్చి గిరివ్రజవాసిని గావుగ సభిమానము హెచ్చి యెట్టులైన నామెకు సాయమొనర్ప నిశ్చయించుకొని యాగదివిడిచి తనతావున కరిగి నిదిరించెను. ఇందుమతియు ధైర్యముఁదెచ్చుకొని దాసిమాటయుఁ దనమాటయు నొక్కటిగ నడవంద లంచి యారాతిరిదించెను. ఇట్లు లొకకొన్ని నాళ్లుచనెను. మఱునాఁడు శిశుపాలుఁడు వేటనుండి వచ్చెను.

అట్లుండఁ గొందొకనాఁడు గిరివ్రజమునుండి జరాసంధుని వేగుల వాండ్రిగో నొకఁడగు తురంగకుఁడు తనసామియాజ్ఞ నెద్దియో పనిగలిగి బహుదేశములు సంచరింపుచుఁ జేదినగరమును బ్రవేశించి మహారాజు శిశుపాలునిదర్శనముజేసి యతని యిచ్చచొప్పునఁ గొన్నినా ళ్ళుండి యొక్కనాఁడు కళానందుని చూచి యక్కజమొంది "హృదయమా! ఇంక కుమరుపడుము. స్వామి మనోరథమును నాపుణ్యమును బండినవి" యని తనలో సంతసించి జాగుసేయరాదని తొనియొద్దకుం జనియె. చని యాతని నొక్కచాటువోటునకుంబిలిచి చెవిలో రహస్యముగ "మహాప్రభూ! యీకళానందుఁడు పరమదుర్మార్గుఁడు. మగధరాజ్యలక్ష్మికపాయము నాపాదింపఁ బ్రయత్నించి దేశమునుండి పాఱిపచ్చినాఁడు. జరాసంధుఁ డీతనిఁబట్టి తెచ్చినవారికిఁ బారితోషికము నిత్తునని వేగులవాండ్రనెల్ల నానాదేశములకుం బంపియున్నాఁడు. వీనిని స్వేచ్ఛగా విడుతువేని మనలను భంగపఱచి పారిపోవును. చిక్కకచిక్కక చేజిక్కిన యిక్కవటిని విడిచిన మనపై జరాసంధునకుఁ దీనియలుక వొడమును. కావున విచ్చుకత్తులుగలభటులఁ బుట్టునిల్పి వీనిని కారాగృహమున బంధింపవలయును. ఈతఁడు దొంకినాఁడనువార్త మగధరాజునకుఁ దక్షణమ్ము నేనరిగి విన్నవించి బహుమానములనందుకొందును. నాకు సెలవొసంగుఁ" డని కొండెములు చెప్పి ధనముదొరకునని రాజునకు దయగలుగునని

యు మహాసంతోషమున మగధకుం జనియెను. శిశుపాలుఁ డాపలుకు లువిని కళానందమునై యగలయభిమానమెల్ల నశింప నతికఠినముగఁ గా రాగృహమున నుంచి శేయింపవచ్చి వానిపై నొక్కకన్నుఁబరపి జాగ రూకతతో వర్తింపఁజొచ్చెను.

మూఁడవ పరిచ్ఛేదము.

వాసుదేవుని వలనఁ దనకుసాయమంపఁబడిన కుశీలవ్రుఁడను వేగు లవాఁడును దనవెంటరా జాతవేదుఁడు కొన్ని దినములు పయనమొనర్చి యెట్టకేలకుఁ జేదినగరమును బ్రాపించెను. పర్యాణముచేసినన్నినాళ్ళు కుశీలవ్రుఁడు కడుమాటనేర్పుతో రుక్మిణిసామభావమును సత్యభామ ప్రౌఢతనమును లక్షణ శృంగారలక్షణములును మిత్రవింద యందమును వారిసవతులకయ్యములను, వాసుదేవుని తగవులుదీర్చునేర్పరితనమును మొదలగు ద్వారకానగరవిశేషములు చెప్పి జాతవేదునకు మార్గాయాస ము నివారణచేయుచుండెను. చేదిపురమునుబ్రవేశించుటకుము న్నూరు బైట జాతవేదుఁడు మార్గమధ్యమునఁదాల్చుకొనినప్రాతవలువలు విడచి యుంచిదువ్వలువలు దొడిగికొని చూపరు తనవేసమునుజూచి భళీ యను నట్లొప్పి కుశీలవుంజూచి యిట్లనియెను. "ఓయీ! నేను నీకొక్కపరమ రహస్యము నెఱిఁగించెద నాలకింపుము. నీకావురము ద్వారకాపురమని యెవ్వరికినిదెలియనీయకుము. శిశుపాలుఁడుఁ దన్నగరవాసులు నిన్నుఁ గుదురేని గిరివ్రజమునుండి వచ్చువాఁడనని నీవు వాకొన్నవ్వలయును. నేనెడనెడఁ బ్రయోగించు టక్రతితనములకెల్ల నీవు తలయూఁచి యూరకుండవలయునేకాని యిదియేమని నన్నడుగరాదు. సరిగదా నానుడివిన తెఱఁగున నీవువర్తింతువేని జరిగెడు చిత్రములను జూడు మనుటయుఁ గుశీలవుఁ బక్కునవవ్వి "దేవా! యెంతమాట! కార్యసాధకనిమిత్త

ము మీరుచేయు నింద్రజాలములకు నేను భంగము వాటిలఁజేయుదునే? నేనుమాత్రిము వేగులవాఁడనుగానా? తాతకు దగ్గులు నేర్పవలెనే" యని యతనితోఁబయలుదేఱి చేదిపురముం బ్రవేశించెను. నగరమునం దలి గుట్టుమట్టంతయుఁ దెలియకమున్న రాజమందిరముఁజొచ్చుట యపాయకరమని చింతించి యొకపేదబాపనముసలిదానియింట బసయుండి జాతవేదుఁడు మెల్లమెల్ల నాయమ్మకుఁ గొంతవిత్త మొసఁగి కోటలోఁజరగు వృత్తాంతములఁదెలిసికొనియెను. జాతవేదుఁ డావృద్ధయువతిని బలుమారు గళానందుఁడను రాచకొమకు కారాగృహవాసియై యున్న వాఁడాయని యడుగుచురా నామె యెఱుఁగనని చెప్పి యంతరము గ్రామమునఁ గనుంగొని కళానందుఁడాతనివేరుగుఁ గాదో కాని యొక దివ్యమంగళవిగ్రహముఁగల సుందరపురుషుఁడు బంధీకృతుఁడై యున్నవాఁడని తెలియఁజెప్పెను. ఆపలుకు లాలకించి యాపురుషుండు తప్పక కళానందుండ కాదలంచి యాతఁడు తలపంకించి యానాఁటిరేయి శిశుపాలుని యంతిపురముసకరిగి ద్వారపాలకు నొక్కనిఁజేరి జరాసంధమహారాజు నొద్దనుండి సందేశముగైకొని యొక మిత్రుఁడు వచ్చినాఁడని శిశుపాలునకు వర్తమానమంపెను. శిశుపాలుఁడు తత్సమయమున నొకప్రూలసెజ్జపై మేనుజేర్చి యింపుమతిపై డెందముగూర్చి మరునికాఁకలపాలై బేలయై యంగలార్చుచు రెండుమూఁడుసారులు సేవకుఁడు క్రొత్తవారి రాక విన్నవించినఁ జెవినిడక యెట్టకేలకు వానిమాటవిని చివాలునఁ బాన్పునుండిలేచి "యేరురా వచ్చినవారు? లోనికిందోడ్కొనిరమ్ము" మ్మని యానతిచ్చి తానొకపీఠముపైఁ గూరుచుండెను. ప్రతీహారియు ననంతరమున నామనుజద్వయంబును రాజసమ్ముఖమ్మునకుం దోడ్కొనిపోయి తానవలకుంబోవుటయు వారి వారి నర్హాసనములపైఁ గూరుచుండఁబనిచి మీవృత్తాంతమంతయు నాకుఁ దెలియఁబఱుపవలయునని యడిగెను. మార్గాయాసముచేఁ జెన్నుచెడరినవాఁడువోలె జాతవేదుఁ డున్నరున్నర

నుచు నాలుగునిమిషము లలసటనభినయించి తోకిట్టులనియెను. మహా రాజా! ముస్నిన్నఁ డేలినవారి దర్శనము నొనర్చినవాఁడను గాఁబున్నను మీకాప్తుఁడగు మగధేశ్వరుని పాదములు గని పెట్టుకొనియున్న వాఁడన గుట నేనించుక చనవుఁగొని మాటలాడి జరాసంధుని సందేశమెఱిం గించెద. సావధానులై యాలకింపవలయు ననఁ జేదిరాజు బద్ధకము నెల్ల దూరమునకుఁ బాఱఁదోలి, యిందుమతిపైనున్న మతిని జేఱఁబిలచి సౌ ర్యము బిక్కఁబట్టి సావధానుఁడై యుండె.

అంతట జాతవేదుఁడు "దేవా! కొన్ని కారణములనుబట్టి మగ ధమహీపాలకుఁడు పగ్గుతము వాసుదేవునిపై దండువిడియఁడు! మీరు గిరివ్రజపురమునకు దయచేయఁదలపోయుచున్న వారని యెట్లో మగధేశ్వ రుఁడాకర్ణించి మిమ్మాపాంతములకింతలో రావలదని నాక్క చెప్పమని యెను. మీరిచ్చటనేయుండి వాసుదేవుని ప్యూహములు కుటిలు వేగు లనంపి యరసి తనకెప్పటి కప్పుడు వర్తమాన మంపవలయునని యుఱి మఱి నాచెవి నిల్లుకట్టుకొని పోరినాఁడు. ఇట్టిసమయమున మీరిల్లువిడిచి వత్తురేని మాగధునికి మన్నపై గమనలుక యొడమగలదు. అదియునుగా క మగధరాజ్యమున కెంతయు దోహముగావింపఁ దలంచుచున్న కళా నందుఁడను పరమపాతకుఁడొక్కఁడు మీచేఁ జిక్కినట్లు తెలిసి మనమ హారాజుపొందెడు నానంద మింతింతయని నేను వర్ణింపఁజాలను. ఆదురా త్ముని సత్వరమ తనకాప్తునకుం దోడుకొనిరమ్మని నన్నుబుత్తెంచె. ఆయు ధపాణులై న కొందఱు రక్షకభటులనిచ్చి యామనుష్యాధముని మనస్వా మికడ కంపకున్న మనకు మాటదక్కదు. కావున తద్విషయపరిత్యా గము నొనర్పవలయుఁజుమీ" యని యుపన్యసించుటయు జాతవేదుని నె మ్మొగమువంక గొన్నినిమిషములు తెప్పవాల్పకచూచి రాజట్లనియెను. నేను గిరివ్రజమునకుఁదలంచుటయుఁ గళానందుఁడు నాచేఁజిక్కుట యు నిక్కువము. అందు మొట్టమొదటికార్యము నేను మాన్యులవాఁడ. కాని

నినుఁబొమ్మ కళానందుని విడిచిపుచ్చుటకు నాకు మనసు రాళకున్నయది. నీ వెవ్వరివాఁడవో సమగ్రముగ నేనెఱుఁగకమున్ను జరాసంధుని యానతి చొప్పున వర్తింపనొప్పదుగదా! అన జాతవేదుఁడు మందహాసముతో మోముదమ్మివికసింప రాజేంద్రా! అగువారెవ్వరో కానివారెవ్వరో తెలియనైతివి; జరాసంధునకు నాయందుఁగల దృఢవిశ్వాస మింక నేరియుం మనులేదు. నీకింతయనుమానము దోఁచినపఱుమున నాకు జరాసంధ మహీవల్లభుం డిట్టియవసరముల నుపయుక్తంబగునంచు నొసఁగిన జాళువా పసిడియుంగరమిదిగో. ఈయానవాలైనఁ గాంచిన మీకుఁ దగునంతన మ్మికము నాయందుఁ బొడమకపోదు." అని యుత్తరీయపుకొంగునఁ గట్టిన యంగుళీయకము విప్పి యప్పడమిటేనిచేతం బెట్టును.

రాజాయుంగరమెంతోగారవమునఁ జేకొని మగధరాజు మురిసి యందున్నదో లేదోయని దీపికఁదేరఁబనిచి పరీక్షించి తనలో "నిది నిజముగా మనమహారాజు పంపిన సందేశమే కానియెడల నీయుంగర మెట్లి తనికివచ్చు? ఈతనివాక్యములు విశ్వాసార్హములు. నేనీతనిచెప్పినచొప్పున వర్తింపఁదగు" నని యాయుంగరముం దనయొద్దనుంచుకొని "యోయీ! నీమాటలు మాకు విశ్వాసనీయముగ నిప్పుడు తోఁచెడిని. మగధరాజ్యమునకుం బోవసమకట్టి యున్నారముగాని యిఁక మానుకోంచుము. కళానందుఁ డింతటి కుత్సితుండని యెన్నఁడెఱుఁగక వానికెంత యుఁ జనవొసంగి మన్ననఁ గావించినాఁడ. ఐనను వానినింక జరాసంధునియొద్ద కనిపివైతును. నీవిఁకనేమైన నాతోఁ ముచ్చటింపవలసినయంశములున్నవే?" యని యాశిశుపాలుఁడు పలుకుటయు జాతవేదుఁడు మోదముతో నిట్టులనియెను. మహాత్మా! మీరిందుమతియను మదవతిపైఁ జిత్తము హత్తంబుజేసినారనియుఁ దద్విషయమై యెంతయుఁ బరితాపమొందుచున్నవారనియు నాయింతి యెంతయు గయ్యాళితనమున మీపార్థనల కీయకొనలేదనియుఁ గూడ నేను వినియుంటిని. ఆశ్చార్యము

నందు వలయుషనినొనర్చి యూయెలనాగపోత్తు మీకొనప్పగలతను ధైర్యము నాకుగలదు. కిమకిమముగా నున్నకొలఁదినిగాని నాసంగతి మీరిలెఱుగఁజాలరు. అని మఱియు నెద్దియో యనఁబోవుచుండ శిశుపాలుఁడు మహానందముతోఁ దుళ్ళినడి లేచి శరీరము పరవశముగా మితుళ్ళిఁడా! నీవేరెవ్వరో యెఱుఁగనుగాని నీమాటలువినినంతనె నాకుఁ బంచప్రాణములు లేచివచ్చినవి. ఎత్తెఱఁగునఁ గార్యము సమాయత్తముజేసి నాచిత్తమునఁగల యుత్తలపాటు హరియించెదవో చెప్పఁగదే యని మీఁదఁజేయినై చి తట్టుచు నడిగెను. జాతవేదుఁడును జిఱునగవుతో దేవా! నీవంటిపుణ్యజనునకు మేలుసేయుట మాజన్మము పవిత్రము జేసికొనుట. ఇక్కడికి మూఁడుకోసులు దూరమున మీయేలుబడికిలోనైన గ్రామము మహిళావతి యనునది కలదు. అందు మాచెలికులున్నది. ఆమె పేరు హేమావతి. నాపేరు మీరడిగినారు ముందుగాఁ జెప్పమఱచితిని, నను జాతవేదుఁడందురు. చిన్ననాఁటనుండియు మాహేమావతి వదోచమత్కృతికిని, శతృపులనైనఁ దనమాటలపొందికచే వశముజేసికొను నేర్పునకును గాను పేరుమోసినది. దానిం దోడుకొనివచ్చి యిచ్చాయిందుమతితో నొక్కమాఱు మాటలాడించితిమేని యీమె దారికివచ్చి మీయిచ్చవచ్చిన తెఱఁగున మసల నంగీకరించు. నాకనుజ్ఞ నొసంగుదురేని నేను సత్వరము రేపు రేపకడ దానింబంపెద. దానిమగఁడును నాకు మఱఁదియు నగు మావిశారదుఁ డొకవేళ నన్ను బంధుభావముచే నచ్చట నిలిపినను నిలుపుంగాక. ఒకవల్లకీలో మాహేమావతిం గూరుచుండఁబెట్టి కుశీలవుని సాయదిచ్చి యిచ్చోటునకు నిపెద. ఇందుమతిని దానిస్వాధీనముఁజేయుఁడు. అంతయుఁ జక్కఁబడఁగలదు. నాకు సనుజ్ఞ యియుఁజేయుమురేని యిప్పుడు మహిళావతికిం బోవువాఁడ నని పేర్మి యుట్టిపడునట్లు పలికెను. అమృతవర్షము గురిసినట్లు తదాహ్వాక్యములు చెవులలంబడుటయు శిశుపాలుఁడు తనశోఁది

నోముటపంట ఫలితీభవించినదని వానిం గొనియాడి జాతవేదా! నేను నీవాఁడ. నాపాణములు నీయవి. నీమేలుమఱువఁజాల, ననుఁ రక్షింపవలయును. సత్వరము రావలయుఁజుమీ యని కోఁగిలించుకొని వాని నంపి నిదింప నరిగెను. జాతవేదుఁడుఁ గుశీలవసమేతుండై యంతఃపురము బాసి యెందేని చనియె. ఆరాత్రి యంతయుఁ జేదినాథుఁడు హేమావతి వచ్చినట్లు తన సెజ్జ మీఁది కిమిముతిం జేర్చినట్లు కలలు పెక్కులుగాంచుచు మెలఁకువవచ్చినపుడెల్ల నిందుముఖి యేదని పొరపాటుచే వెదకికొని యంతలో నది స్వప్నమని నిగ్గుపడి నిరాశచే నిట్టూర్పు నిగుడ్చి మఱల నిదింపుచుండెను.

నాలుగవ పరికరణము.

"కలుగునే నాకు మహానందదాయకమగు నింపుమతి బిగియారు కౌగిలింత! దొరకునే యెన్నఁడైన మృదుహంసతూలికాశయ్య నా మెనెమ్మనితో నామేనువాఁకఁ బవళించి సౌఖ్యవారాశి నోలలాడుట! లభియించునే ననుఁబోటి యదృష్టహీనునకు మథ్యములోక రంభ యగు నాయిందుముఖదనను బట్టపురాణిగా నెనర్చి రాజచక్రవర్తిఁ నెక్కుడుగా రవముగాంచుట! అట్టిసుఖము నాకేలకలుగును." అని తగఁదుచు శిశుపాలుఁడు మహిళావతీపురమునుండి యా హేమావతి వచ్చుచున్నదేమో కనుఁగొని రమ్మని సేవకుల నంపి వేకువనె మేలుకాంచి చలచిత్తుండై యుండెను. అతఁడెంతచింతాక్రాంతుఁడయ్యెనో జాతవేదుఁడిచ్చెల్లెలిరాక యాతనికంతదూరమయ్యెను. ఉదయముగుటతోడనే చైద్యుఁడు మహాగ్రహావేశముతో జాతవేదుఁడు మోసగాఁడనియు మాటలయదనమేకాని చేతలు భూతలని నాని నిందించుచుఁ బ్రభాకరుని యెండతేఁ డుణ్యము హెచ్చుకొలఁదిని తనతాపాగ్నియుఁ గోపాగ్నియుఁ బ్రజ్వరిల నొడలు

దెలియక పిచ్చివాఁడువోలె భయంకరాకారుఁడై యుండెను. రెండుగడియల ప్రొద్దువేళ నెట్టెటో యాతఁడొకమా ఱుద్యానవనముపకుంబోయి చందికాంతవేదికపైఁ బూలసెజ్జ మేనుజేర్చి యుస్సురుస్సురనుచు నిందుమతీవిరహాగ్నిం బొరలుచుండ నంత సతిత్వరితముగఁ గుశీలవుఁ డరుదెంచి జోహారొనర్చి "పరాకు మహారాజా! పరాకు, హేమావతి యింక నొకగడియలో దేవరమందిరమునకునచ్చును. ఆమెభర్త జాతవేదుని రాసీయక నిలిపినాఁడు. కావునఁ దన్ను జూచియింపుమని జాతవేదుఁడు మఱి మఱి యేలినవాఁడం బ్రార్థించితినని మనవిజేయుమనియె" నని విన్నవించెను. వెంటనే ముక్కుచు మూల్గుచు లేవ సత్తువలేక యుండు నారాజు చప్పన పానుపునుండిలేచి చకచకనడచి మందిరము చేరియుండునప్పటికి చండభానుండు చేదిరాజు శాసనముననే త్రైలోక్యము ముడింది యెల్లరకు దగ్గనీయుఁడై యపరవారినిధిఁజొచ్చె. శిశుపాలుని మనసునం గ్రిమ్ముకొన్న కామాంధకారముభాతి నలుదెసలం గాఱుచీఁకటులు గ్రిమ్మియుండెను. అంత నోంకార నాదములతో బోయలచే మోయంబడు పల్లకి యొక్కటి కోటగుమ్ముకడఁ గానఁబడుటయు శిశుపాలుఁడు మేడదిగి వచ్చి యాపల్లకిని మెల్ల మెల్ల నిందుమతియున్న గదికిందీసికొనిపొమ్మని యానతిచ్చి కుశీలవునిం జేరంబిలిచి నేనాహేమావతి నొక్కమాఱు చూడవచ్చునే యని యడిగెను. కుశీలవుండు నవ్వుచు "దేవా! యీమె పరపురుషులకెన్నఁడును గానంబడదు. పరమసాధ్వి మహారాజులు సోదరసమానులగుటచే మీకంటఁబడుటకు మీ ప్రశ్నములకు జాబొసంగుటకు నీయఁగొనియె. అదియైన నొక్కమారేకాని దినదినమును మీవంటివారికగుపడుటకు సిగ్గుపడును. కావలసిన నిప్పుడే యొక్కసారి మీరు ముచ్చటింపవచ్చును." అని యుత్తరమిచ్చెను. హేమావతి పల్లకిడిగ్గి యిందుమతియొద్దనున్న దాసియొక్కర్తు తనకాగది లోనికిం దారిజూప నందుఁ బ్రవేశించి యొకపీఠమ్మునఁ గూర్చుండె

ను. అతిథియైవచ్చిన యీసుందరాంగిని గడుమన్నన సేయుమని రాజా
నతిచ్చుటచే దాసియు దానితో నిందుమతియు నామెను గారవించిరే
కాని యీమె యెవ్వరో యేలవచ్చినదో వారెఱుఁగరు. హేమావతి
కూరుచున్న కొన్నినిమిషములకుఁ గుశీలవుఁ డరుదెంచి "యమ్మా మ
హారాజుగారు తమసందర్శనముఁ జేయఁగోరుచున్నవారు. వారుమీకు
సోదరపరియులగుటచేఁ దమకు సంశయింపఁ బనిలేదుసుఁడీ" యని
పలికెను. హేమావతి సిగ్గునఁ దలవంచుకొని యూరకుండుటచేఁ గుశీ
లవుఁ డది యంగీకారసూచకమే యని నిశ్చయించి మహారాజును దోడు
కొనివచ్చెను.

మహీకాంతునిఁగాంచి కాంతలెల్ల చిగ్గునలేచి నిలిచిరి. కుశీల
వుఁడు రాజున కొకపీఠమువై వ నాతం డందుఁ గూరుచుండెను. అంతిఁ
గొంతసేపు వారెవ్వరు నోరెత్తక నిశ్శబ్దముగ నిలిచియుండ, రాజు హే
మావతిఁజూచి యిట్లులనియె. అమ్మా! నీవు పుట్టినింటికి వచ్చినట్లు భా
వింపవలయునుగాని యన్యథా యెంచవలదు. జాతవేదుఁడు నేనును నీకు
సోదరులమే. నీయిచ్చవచ్చినన్ని దినంబులు నీయిచ్చవచ్చినట్లు లిచ్చట
నుండి యనంతరము నీగృహమున కరుగవచ్చు. మీయన్నగారు నీతో
నంతయు నామూలాగ్రముగఁ జెప్పియుండవచ్చునని నేఁదలంచెదను." అ
నవుడు హేమావతి సిగ్గునఁ గొంచెముసే పూరకుండి మొగమింకొకవై పు
నకుఁ ద్రిప్పి రాజునుద్దేశించి యిట్లనియెను. దేవా! మాయన్నగారు న
న్ను బలవంతమున నిటకనిపె. సోదరునిమాటఁ దోసివేయఁజాలకయు
సోదరతుల్యులగు రాజుగారిమాట యుపేక్షణీయముగాదనియును నాప్రా
ణేశ్వరునెట్లో యొడంబఱిచి యిటవచ్చితిని. పుట్టి బుద్ధియెఱిఁగిన తరువా
తఁ బరపురుషులతో నేను సంభాషించి యెఱుఁగను సరియేకదా వారి
మొగములు పరపాటునైనఁ జూచియుండలేదు. అందుచే నాకీపుదుద
క్కఁ యేలినవారు మరలదర్శనమీయవలదని నేను మనవి చేసికొందును.

అంతియకాదు. నాగదిలోనికి నేనుండునంతకాలము నన్యపురుషులు స్త్రీలు రావలనుపడదు. ఇందునకు మీరంగీకరించి యుండుటకుఁ గతినమైన యుత్తరవొసంగుము లేని యిందుండుదానఁ గానిచో ననని యింక నే మేమో చెప్పఁబోవుచుండఁగా శిశుపాలుఁడు మాట కడ్డముపచ్చి ఁఁనీయిచ్ఛవచ్చినట్లుండుము. స్త్రీలయిన నీవు వసియింపు నాగారముదరికి రాకుండఁజేసెద. శిశుపాలుఁడు చండశాసనుండనుట నీవెఱుఁగవే! ఇఁక నే భోజనమునకరిగెద. ఈదాసి నీవడిగినపదార్థమునెల్ల నీకిచ్చు. ఇదిశాక మీకుశీలవ్రుఁడు మీకున్న వాఁడుగదా! యని చెప్పి లోనికింజనియెను. శిశుపాలుఁడున్నంతసేపు నిందుమతి గుండెలు దడదడఁగొట్టుకొనసాగెను. ఆతఁడు గదివిడిచినినపిదప గుమటఁబటయు నామె యీక్రొత్తజన్వని యేలవచ్చెనని తలపోతలకుంబొచ్చెను. దాసి యంతట బంగరు పళ్లెరములతో నారగింపఁ బంచభక్ష్యపరమాన్నములు దెచ్చి నివేదింప నిందుమతి యేదోదైన్యముతో నారగించెను. హేమావతి చింతయేమియు లేక భుజించెను.

భోజనానంతరమునఁ గొంతవఱకు, శిశుపాలునిచర్యలు, లోకవ్యవహారములు మొదలగునవి చెప్పుకొని కాలముంబుచ్చిరి. మాటలపండడిలో నొకమా టిందుమతి హేమావతింజూచి ఁఁయమ్మా! మీరెవ్వరో యేల యిచ్చటకరుదెంచిరో నాకెఱిఁగింపఁగలరా"యనెను. అవవ్రుఁ నామే ముహూర్తమాత్రమునేపు యోజించి యెట్టకేల కీచందమునఁబల్కఁదొడఁగెను. అమ్మా! నాజన్మ వృత్తాంతమంతయు నీకేల? నాపేరు హేమావతి. జాతవేదుఁడను నాయన్న గారు జరాసంధుని యొద్దనుండి శిశుపాలుని యొద్దకువచ్చినాఁడు. కళానందుఁడు మగధరాజ్యమునకు ద్రోహముఁ జేయఁదలఁచుచు దైవవశమునవిటఁజిక్కి. ఈతనిని మగధరాజు నెద్దమం ధోడుకొని మాయన్న యరుగుసన నిందుమతి మొగము వెల్లవెలఁబాఱి శరీరము గాలితాటనంగడలు వీవచాల్చున పడఁగఁ గన్నుఁ నీరు

గ్రహ్మ నోటమాట లేక యుండెను. హేమావతియు దాసియు నామెను బట్టి యూరార్చిరి. ఆదుఃఖకారణ మెద్దియని హేమావతి పలుమాఱు నొక్కియుగ గద్గదకంఠయై యిందుమతి యిట్లనియె. హా! దైవమా! ఏనాటికానాఁడె నాకోర్కులు భగ్నముజేసి నన్నడఁచివేయుచుంటివి! నన్ను జెఱనుండి విముక్తురాలను జేయుదుననన్నందులకుఁ గాఁబోలు కళానందునకుఁ గూడ నిందు మహాపద కూడఁదలఁచియున్నది! ఈమంద భాగ్యురాలిని రక్షింపఁదలఁపకున్న నాకళానందుఁడైన బ్రదుకుగదా! కటకటా! జరాసంధునిచేతఁ గళానందుఁడు చిక్కుట పులినోట మేకపిల్లవడుటఁగాదె! ఇంక నాతనికి బ్రదుకెక్కడిది! అమ్మా! నీసోదరుఁడెంత ఘాతకయొనర్చెనమ్మా! అయ్యయో! ఇపు డీరాజకార్యముకదా! ఆయన లోపమేకున్నది. హా! కళానందా! నన్నీపరమదుర్మార్గుల మధ్యమునఁ బాఱనైచి నీవరిగెదవే! అయ్యో! అమ్మకడుపునఁ బుట్టినదిమొదలు పట్టుమని యొక్కనాఁడైన హాయిగా నిదురింపనైతి. దినదినగండము వేయియేండ్లాయు వన్నట్లు మొండినై జీవించుచున్నాను. హేమావతి తల్లీ! నాకేమయిన గతిచెప్పుమమ్మా!" యని యామె పాదములపైఁబడి వెక్కివెక్కి యేడువనారంభించెను. హేమావతియు నామెనూఱడించి ధైర్యముఁజెప్పి దాసినావలకుంజనుమని "యిందుమతీ! నిన్ను దనకుఁగూర్చుమని శిశుపాలుఁడు ననురావించినాఁడు. నీకొక్కయాలోచనము నెఱిఁగించెదవినుము" అని యెద్దియో యొకజాముసే పామె కుపదేశించెను. అతిశ్రద్ధతో నాయుపన్యాసమంతయు నాలకించి యిందుమతి యూరహాస్యపుమాటలు తన కమితధైర్యముంబురికొల్ప "హేమావతీ! నీవు నాతల్లివి. మాయమ్మ మునుజచ్చి నీరూపమున నవతరించెనని తోఁచెను." అని దాసింబిలిచి "యోసీ! మహారాజుగారి కుత్తరము వ్రాయవలయు నొకకలమును దీసికొనిర"మ్మని చెప్పెను. అదివఱకు శిశుపాలునుపేరువిన్న సేవగించుకొను నిందుమతి యూరనికుత్తరము వ్రా

యఁదలఁచుట యెంతయేని యాశ్చర్యముగా నెంచుకొని కలముడెచ్చి యిచ్చెను. ఇందుమతి యొకజాబువ్రాసి దివ్వెవెలుఁగున హేమావతికిం జూపి యామెయు నది చక్కఁగా నున్నదనిన వెనుక మడఁచి యొకవో ద్దాఁచి యెంతయుసంతసించెను. హేమావతియుఁ గొంతసేపటికి గుఱ్ఱపట్టి నిద్రించెను. దాసిమాత్రిము కలవరపడి యీమాయకు నచ్చెరువడి నిద్రపట్టక పక్కమీఁదఁ బొరల నారంభించెను.

ఐదవపరికరణము.

"హృదయేశ్వరా! తమరసికతయు నాయందలి గాఢానురాగ మును దెలియఁజాలక యింతకాలము బేలనై మీపార్థనలకుఁ బెడచె వియొగ్గితి. చేదిపురమునకువచ్చిన నాఁటఁగోలె దేవరవారి గుణములు చెవులారవినుటఁబట్టియుఁ, దమచర్యలు కన్నులారఁ గాంచుటంబట్టియు, మీపై నాచిత్తము హత్తియుండి యెద్దియుందోఁచకున్నది. చూడఁ జూడ నీవ పుణ్యజనాగ్రిగణ్యుఁడవనియు, నీవ యోగ్యుఁడవనియు, నీవ రసికుఁడవనియు నామదికి దృఢముగా నచ్చినయది. మీకు శాశ్వతసౌఖ్యము గలుగఁజేయఁ మనమున సంకల్పించియున్న దాన. మీకేలువట్టుటకన్న నాకు నెక్కుడు భాగ్యమున్నదే. ఐన మాచుట్టపక్కముల నందఱం బిలువనంపి వారువచ్చిన వెనుక వివాహము జరగించుకొనుఁడని వేఁడుకొనుచున్నాను. నాకింక నిమిస మొక్కయుహాయగముగఁ దోఁచుచున్నది. తొళఁజాల. కొవునఁ దక్షణము నాకీఁజనుండి విముక్తి గలుగఁజేయఁ గోరుచున్నదాన. శిశుపాలమహారాజు నాధనము. ఇందుమతి శిశుపాలునిధనము. ఇంతకాలము నాయొనర్చిన యవివేకవర్తన మును మన్నింపవలయు" నని యున్న యొకజాబుఁ జదువుకొనుచు శిశుపాలుం డుదయముసఁ దన యంతిపురమున నొకచోఁ గూరుచుండెను.

ఆకమ్మఁదెచ్చి యిచ్చినదాసి తోడనే యక్కడనుండి తన సెలవుగాకుఁబో యె. మహారాజు జాబు మొదటనుండి తుదవఱకు సత్యంతానందము తోఁ జమవ్రకొని యామాటల తియ్యఁదనముచే నాజాబు విమువఁజాలక పదిసారులు చదివి యందలి పరిత్యక్షరిసాహ్లవమునకును, బ్రతిపదమార్ద నమునకును దనలోఁ దానమఁటియుచు నానందపారావారమున నోలలా డఁదొడఁగెను. ఇఁక జాబు కన్నులనద్దుకొని హాయిహాయియసి యొక్క మాఱును, హృదయమా! నీవింకశాంతినొందుమని యొక్కమాఱును కామదేవా! నీవు నాపై వికృమించి యధికారముచేయు కాలము గడ చినదిసుమీ యని యొక్కమాఱును, హా! యిందుమతీ! నామనసు ప ట్టఁజాలక నన్నింతకాలము చిక్కులపాలు చేసితివికదా. నిజము నిలుక డమీఁదఁ దెలియకపోదుసుమీ యని యొక్కమాఱును, కరిభమహాము ని నాపైఁ గినుక్షొడమిననేమి, వ్రితముసెడిన ఫలముదక్కినట్లు నాహృ దయేశ్వరి, యిందుమతి, నాపాలఁబడినదని యొక్కనూఱును దలపో యుచు క్షణక్షణము చిత్తభ్రమికులోనై అబ్బా! చుట్టములు ఎవ్వ రాక నన్నాగునున్నది. ఈవిరహాముస్సెఁప శిశుపాలుని వశమా? యి ప్పుడే యేలపోయి యామెలనాఁగ బిగియారుకౌఁగిలిఁ జేరరాదు! కా దుకాదు, కాముకులు వేగిరమునఁ బ్రణయిజనమునకు సలుకవొడమిం చినవోఁ గార్యము చెడునని పరిపరివిధములఁ జింతించుచుండెను. ఇట్లిం దుమతియందుఁ దగిలినడెందముతో నాతఁడు భోజనంబు మఱచి పో ద్దగుదాక మహాశనమునకుం జనకునికి సేవకులువచ్చి మధ్యాహ్నమైన దని విన్నవించి యెట్టెటో లోనికిం దీసికొనిపోయి యూరఁగింపఁజేసిరి.

భోజనానంతరమునందు మహారాజు కొంతశాంతమునొంది తనకి ట్టి మహోపకారముఁ గావించిన హేమావతిం జూడఁదలఁచుకొనుచుండ నింతలో దాసిడాసి "దేవా! హేమావతి యింటికింజనుటకు సెలవు వేఁడుచున్నయది. అత్తవారింటఁ గాఁపురము సేయుచున్నదగుట సిట్టఁ

డడవ్రచేసిన నెగ్గగునని ఘనవిచేయుచున్నది. దేవరవారిసెల వెప్పుడైన నప్పుడ కృష్ణుఁబత్తునని చెప్పుచున్నది. ఆనెలఁతను నిలుపుట మనకు ను శ్రేయముకా" దని విన్నవింప నించుకమోజించి యది యట్టిదికాఁ దలఁచి ప్రయాణమునకు సమ్మతించి పల్లకిబోయల నాయత్తముచేయుడు మని సేవకులకానతిచ్చెను. దాసియు హేమావతితో రాజుగారియుత్త రువుఁజెప్పి పయనమై యుండుమనియె. అంతలోఁ బల్లకి బోయలు మో సికొనివచ్చి యాగదిముందరదింపిరి. కతిపయదినముల మైత్రియైనను హేమావతికిం దనకు మనసుకలి యుటచే నిందుమతి యామె నెడఁబాయఁ జాలక బెంగగొని కంటఁదడిపెట్టుకొనుచు నిలిచెను. హేమావతి పల్లకి లోఁ గూరుచుండఁ జనుచు నిందుమతిని బుజ్జగించి తనచెప్పిన దారిదొరి క్కిన సకలసౌఖ్యములు నేకుఱునని నొక్కిచెప్పెను. అంతలో మహా రా జవోచితకరుఁడెంచి హేమావతి నుద్దేశించి ,, అమ్మా! నీవు నానిమి త్తము పడిన శ్రమకు నీకునేను బ్రత్యుపకారి మెట్లుసేయుదు. అయివ నామనంబు సంతసించుట్లు నీ వీపసదనముల గ్రహింపవలయు" నని కొన్ననగలు, సన్ననివలువలు కుశీలవుని చేతికిచ్చి యామె కిమ్మనెను. హేమావతి యాభూషణంబులందుకొని పల్లకిలోఁ గూరుచుండ రాజు కుశీలవుని జూచి ,, నీవీమెతో నరిగి యామె నింటికడ నప్పగించి జాతవే దుని జూడ కునికి నాకెడ్డియుం దోఁచుట లేదనియు సత్వరము రమ్మని యుండెప్పి వాఁనంపెను. బోయలు పల్లకి మోసికొనిపోవుచు క్షణకాల మున నచ్చటివారి దృష్టిపథమునుండి దాఁటి చనిరి. ఆమె చనిన కొంత సేపుదనుక నిందుమతి వగచి దాసితో హేమావతి కలిసికట్టుతనమును, వదోచమత్కృతియుఁ గార్యసాధకతయందలి నేర్పరితనమును వెయినోళ్ళఁ బొగడుచు నామె సహవాసము లేనందులకుఁ గుందసాగెను. శిశుపాలుని మతి యిందుమతీవివాహానంతరమున లీనమైయుండి లోకవ్యవహారిము ఖ్యుఁడు జాతవేదునికై నిరీక్షించుచున్నది.

తన పన్నినపన్నుగడ కొంతవఱకు సాగినందులకు ముదమందుచు జాతవేదుఁడు కుశీలవునితోఁ గూడ మఱునాఁడు సంజవేళఁ జేదినగరము నకుఁ జని మహారాజును సందర్శించెను. జాతవేదుని దర్శనము మహారా జునకుఁ గుతూహల జనకముగ నుండుటచే నాతనిం గాంచుటయు దిగ్గు నలేచి "మిత్రరత్నమా! యరుదెంచితే. ఈ రెండుదినములు దుర్దినముల ట్లు నాకుఁదోఁచినవి. మిత్రదర్శనము లేకున్న మామూఖాంభోజములు వికాసముదప్పియుండుట యొక్కయచ్చెరువే. ర మ్మిటఁగూర్చుండు" మని పీఠముంజూపెను. జాతవేదుఁడు నందుఁ గూరుచుండి మెల్లమెల్ల రాజుతో "దేవా! మాచెల్లెలు తమయానతి వొప్పున వర్తించినదికదా" యని యడిగెను. ఆపలుకులకుఁజేఁదు చిఱునగవునగి "సరిస రి వర్తించినదికదా యని మెల్లఁగ నడుగుచున్నావా? మీచెలియలినే ర్పరితనమును దానివాగ్విచనయు నెట్టివియో నే నెఱుఁగను గాని నాపే రువినినప్పుడు గడగడ వడఁకునట్టి యిందుమతి నాపై వలపు నిలిపి నా కుత్తరము వ్రాసినది. ఆహా! ఏమి హేమావతి! నీసోదరియైన యామె నేర్పరితనమునఁ గొదువగ నుండ నేర్చునే? ఆమె మాటలకే కాక రూ పమునకుఁగూడ నచ్చుముగ నిన్నుఁబోలి నీకుఁ జెలియ లనఁదగియున్నది. ఇందుమతి వివాహ మగుదాఁక నాడగ్గఱ నుండవలయు జుమీ నెచ్చె లీ!" యని శ్లాఘించి వేఁడుకొనెను. ఆమాటలలోఁ గడపటిది తన కిష్ట ముగాకున్నను రాజునకలుకవొడము ననుసందియముతో వల్లెయని మా టలచే నాసంగతి మఱపించి జాతవేదుఁ డిట్లనియె. "దేవా! నేమవచ్చి నకార్యము దేవరవారు మఱచినారు. గిరివ్రజమునకు మీరింతలో రా నక్క-ఱలేదనియుఁ గళానందుని నాతోడ నంపుమనియు మగధరాజు మీకు సందేశ మంపినందున నే నిందులకు వచ్చితిని. నాయిచ్చనచ్చిన ట్లు నే నిందుఁ దడవుమసలినఁ జండశాసనుఁ డగు మగధనాయకుఁడు మన మీరుగురపై నలుగు. అతని కలుకవొడమించుట గాఱుచిచ్చున నూఁదు

కుట. మీకు నందియము నాయెడఁ దోచనేరాదు. తోఁచిన నీయుంగ రముంగనుంగొని నాసందేశము మాగధునిదిగా నిశ్చయింపఁజనుఁగదా! కళానందుని గిరివ్రజమున విడిచిపుచ్చి యిందుమతి చుట్టములఁబక్కము ల నెచ్చెలులఁ దోడఁదీసికొని యొకమాసమునకు నేనిట కరుదెంచి యిం దుమతీవివాహము కనులారఁ గాంచి యానందింతు. కావున నాకు తే పు మొదల దయసేయవలయు. రాజునానతి నతిక్రమించి వతింపనెఱి చి యిట్లు దేవరవాగి కెదురాడవలసినందుల కెంతయు సిగ్గుపడుచున్న వాఁడ ననుఁ జేమియించి సెలవొసంగుఁడు." అని జాతవేదుఁడు వేఁడు కొనుటయు శిశుపాలుఁడొకించుక యోజించి తాను బలిమిచే జాతవేదుని నాపుట మగధేశ్వరున కకారణమ యలుక వుట్టించుట యగునని యు నాతఁడు నిశ్చయముగ మగధరాజుచే నంపఁబడిన యాప్తుఁడనియు న మ్మి యాతనితో నిట్లనియె "మిత్రుఁడా! నిన్ను జరాసంధుఁడే నాయొ ద్దకుఁబుత్తెంచెనుమాట నిశ్చయము. కళానందుని సత్వరము గిరివ్రజము నకినుపకున్న నా మహారాజు మనలపై నలుగుట సత్యమేకాని నినుజూ చినది మొదలు నినువిడువ మనసురాకున్నది. అసుటన ఘటనాసమర్థుఁ డవగు సీవపరపరిమేష్టినని తోఁచుచున్నది. ఇందుమతి బందుగులనెల్ల వెంటఁబెట్టుకొని వత్తుననని నీవు నామీఁద నెట్టుబెట్టుకొందువేని నినుబంపె ద. అన జాతవేదుఁడు నగి "దేవా! ఎంతమాట! మీతోనాగ్దానముఁ జేసి మరల రాకుండుటకు నామనసు నిలుచునే! మీతోడు. నేను త ప్పక వచ్చువాఁడ" నని యొట్టుబెట్టుకొనెను. తరువాత శిశుపాలుఁడు వారిపయనము మఱునాఁ డుదయమునసే యని నిశ్చయించి భోజనమున కుంజని జాతవేదునితోఁ గూడ సంతోషముతో విందారగించెను. భోజ నానంతరమున నాతఁడు కళానందుని బిలువనంపి యాతనితో నిట్లనియె. "ఓయీ! కళానందా నీవిరాచవాఁడవనియుఁ గళావిదుఁడవనియు ని న్నెంతయు గొనియాడితిని. నాకుఁ బ్రత్యుపకార మనపకారముసేయకున్న

మాకుం బూజనీయుఁడగుజరాసంధున కెగ్గు దలపెట్టిన కారణమున నీవు మాకుఁ బగతుఁడవు మగధరాజ్యమునకు వినాశముఁదలపెట్టుట స్వవినాశముగోరితెచ్చుకొనుట. గిరివ్రజమునఁబుట్టి పెరిగి యీమహీపాలునిచే నేకములగు నుపకారములఁ బడసి తుదకాతనికి హానిచేయ యత్నించుట నీకుఁ దగినదికాని మఱియొకనికిందగదు. అయినం దీతు వాకసము నిలుపఁ గాలు పైకిఁ జాపినట్లు నీవంటి యప్రయోజకుఁడు మగధరాజ్యమున కేమికీడు గావింపఁ గలఁడు? నీచక్కఁదనము నీపసుపుపాయము నవిద్యాప్రభనముఁ జూడ నేమనఁబడు నేమినేయుటకు నాకు మనసురాదు. నీవు నాతాప్రనకుండ జరాసంధుఁడెఱిఁగి నిన్నుందోడితెమ్మని యీజాతవేదునంపె. వీనితో నీకు తేపుదయమునసే పయనము. నీయాయుష్కాలము ముగియుటచేతనే నీకింతచెడుబుద్ధి పుట్టినది." అని శిశుపాలుఁడు మందలించులయుఁ గృష్ణుఁడు తద్వచనశ్రవణమున మొగము రక్తవిహీనమై చిన్నబోవఁ దనయంత్యకాలము సమీపించినదని నిశ్చయించుకొని సౌందర్యతిలక తనపైనిలిపిన యనురాగము తుదకీ చుదమునఁ బరిణమించినదనియుఁ దనమునలిత్తల్లి యీమాటవినినపఱి మునఁ దక్షణమ గుండెయలుపగిలి చచ్చునని యు వగచి దైవికమునకుఁ బ్రతికీయ మనుష్యయత్నమున లేదనిమెఱిఁగి శిశుపాలుని మాటలకుఁ బ్రత్యుత్తరముసెప్పక నిలిచియుండెను. అనంతర మిపుగురుసేనకులఁ బిలిచి రాజు కృష్ణుఁడని యధానస్తామునకుం గొంపోవుఁడని యానతిచ్చెను.

అతఁ డవ్వలకరిగినవెనుకఁ జేదిరాజు జాతవేదుని నెమ్మొగముఁ గనుంగొని యిట్లనియె. "మిత్రుఁడా! నామనసు సహజకఠినమైనదయ్యు సీతని యవస్థకు మిగులం జాలిగొందుచున్నది. ఈతనిఁగాంచినఁ టఁగోలె వీనియందు నాకతిస్నేహమైనది. ఇందులకుఁ గారణమరయఁజాల చక్కఁదనమునకా భూలోకజయంతుఁడు, చదువులకా పుంభావసరస్వతి, చేసినవా రాజదోహము; అట్లని హానిసేయ మనసురాదు; ఇట్లని

యూరకుండరాదు. వీనినెట్లయిన రక్షించి నాకడ నిలుపవలయునని కోరుచున్నాడ దీనికి సీవేమందువు? అనవుడు వెడవవ్వు మొగమునవెల యజాతవేదుడు రాజుతో "మహారాజ! రాజద్రోహము సకలపాతకములలో నెక్కుడు. అనృతము మొదలగు పాతకముల నొనరించిన మనుజుడు తానె చెడు. కాని రాజద్రోహము సేయువాడు దేశమునకంతకును హానిదెచ్చును. మీరు వీనివిషయమై పాపముదలపరాదు. ఈకళానందుడు శిక్షార్హుడు. ఈతడు చక్కదనమున మదనునట్టులొప్పియుండి కార్యముల నతిద్రోహబుద్ధి పూనియున్నవాడు. కాబట్టి యీతనిఁ దగ్గణము జరాసంధుకొడ్డ కనుపుట యుక్తకరము. ఇది గాక యిందొకరహస్యమున్నది. ఇందుమతి యీతనిసోయగ మొక్కమాఱు పొరపాటునఁగాంచిన నీయందు హత్తినడొంద మాతనిపై నిలుపుట నిశ్చయము. మీకెఱుఁగనిదేమున్నది. ఆఁడువాండ్రి చిత్తములు చంచలములగుట జగత్ప్రసిద్ధముకదా. అమె హృదయమటుతిరిగెనాయిటుతిప్పట కేరితరమును గాదుసుమీ!" యని యాతనికి సమ్మతము దోఁచునట్లు పలికెను. పూర్వోదాహృతములగు కారణములలోఁ గడపటిది శిశుపాలుని మనసునకు గాటముగ నాటుటఁజేసి మఱునాఁడుదయమునఁ గళానందుని పరియాణము నిశ్చయించి జాతవేదుఁడొక్కఁడు వానింగొనిపోవ నోపండని రత్నఘోటుఁడును నొక దండనాథుని మఱికినలుగురు వీరభటుల సాయమిచ్చి తెపకడ జనుమని యానతిచ్చెను.

కళానందుని పయనమునుగూర్చి యాయిందుమతి దాసివలన విని మునుపటియట్లు లంతగాఁ బైకివాపోవగమ్యె. హేమావతి వచ్చిన దాది యిందుమతియవస్థలో నెంతయు మార్పుగలుగుటకు దాసి యక్కజమంది కారణము నిజస్థితియు నెఱుంగక కలవరపడసాగెను. కళానందుఁడు మృత్యుముఖమున కరుగుచున్నాఁడని మున్ను దుఃఖించినదయ్యో నేఁడూరకుండెనేకాని యేకారణము చేతనో రాత్రి యామెకంటికి నిదు

రశాఖ మహాక్షోభమొందసాగెను. మఱునాఁ డుదయమున జాతివేదుఁ డు పెందలకడలేచి రత్నఖేట పరిముఖులఁ బిలిచి కళానందుని వెంటఁబెట్టుకొని శిశుపాలునియొద్ద నెలవుదీసికొని బయలుదేఱెను.

ఆఱువ పరికరణము.

" అట్లాయోగిని ముగ్గుటుంగరమునుగైకొని కైలాసంబున కరిగివత్తునని చెప్పి చాలకాలమైనది. లోకమాతయగు గిరికన్య మావిషయమై యేమనినదో యెఱుఁగనైతి. నిశ్చయముగ నామె యోగిని యో మమువంచింపఁదలఁచి యొసలచేనంపఁబడిన రాక్షసాంగనయో నాకుఁ దెలియకున్నది. మామహారాజు పెక్కుచిక్కులలోఁ దగులుకొని యున్నవాఁడు. మున్నాప్తులైన రాకొమరులనేకులు నేఁడు కారణాంతరమునఁ బగఱయై కత్తిగట్టనుంకించుచున్నవారు. నాకతమునఁ జందిపాలుఁడుకూడ మహారాజునకు శత్రిపక్షములోనివాఁడగుచుఁ గాఁబోలు. నాపామహృదయము సౌందర్యతిలక్పై నేలహత్తుకొనవలయు. చందిపాలుఁ డాపూర్వుఁబోడిని నాకొసఁగునే? అంతటిభాగ్యమానాకు? ఈదినమునఁ జందిపాలుఁడు తనయభిప్రాయమును జరాసంధునకు విన్నవించునఁట నేనిప్పు డక్కడకరిగెదఁగాక. అని తనలోఁదాను శంకించుకొనుచు రణాగ్రవుఁడు గృహముమెడలి రాజమందిరమున కరిగెను. ఇంతలో మహారాజునొద్దకు జందిపాలుఁడు రాఁదలఁచుకొని సింగమువసియించు గుహకుం జనుమేకపోతువలె బెదరసాగెను. తనకూఁతురను రణాగ్రవున కిచ్చుట వలనుపడదని కూరకర్మనిరతుఁడగు మహారాజుతో నెట్లువిన్నవింతునని చందిపాలుఁడును, తనకతమునఁ దండిరికింతవందురుట చేకురెనని గుణోత్తమయు నాదినమున, రాజు వృద్ధుఁడగు చందిపాలునిపై నలిగి యేమిచేయునో యని యందఱును డెందములు

రాయివడినట్లు చింతాక్రాంతుఁడై. చంద్రపాలుఁడాదినమున నుదయమునఁనే మేలుకాంచి యిలువేల్పులకు మ్రొక్కి యప్పుడప్పుడే యుదయశైలము నలంకరించిన భగవంతుండగు ప్రభాకరునకు నంజలి యొనర్చి యొక్క యరదముపై నెక్కి రాజగృహమునకరిగెను. జరాసంధునెద్దకరుగుచున్న జనకునిగాంచి కూఁతురు కంటనీరుదెచ్చుకొని రాగలతికతో "నోసీ! మాయయ్య మరల నాకన్నులకుఁ గానఁబడునే. అకటా! నానిమిత్తమున మాయప్పకిపు జెట్టికిఁబుట్టెడునున్నదో" యని యంగలార్చుచుండ రాగలతికయుఁ దనకుఁగల భయమునదియే యగుట నించుక శంకించి తానుపగచిన గుఱ్ఱోత్తమబొత్తుగ నాఁగజాలదని ధైర్యముచెప్పి దుఃఖోపశమనముఁగావించెను. బాలికయు నాపూఁట చలిది యారగింపక తండ్రి వచ్చినవెనుక నాతనితోఁగూడ భుజింతునని యూరకుండెను.

అటఁ జంద్రపాలుఁడిరుగకమున్న రణార్ణవుఁడు పరుగుపరుగున నప్పుడప్పుడేలేచి కాల్యకృత్యములు దీర్చుకొని కూరుచుండిన నృపాలు నిపాలికిఁజని వందనములు గావించి వినయమెసఁగ నొకచోఁ గూరుచుండెను.

అత్తఱి మహారాజు మొగము విచారసూచకమై యత్యంతమనఃక్షోభమును దెలుపుచుండెను. కొండొకతడవొండొరులతోఁ బలుకక వాహారకయుండ నెట్టకేలకు జరాసంధుఁడిట్లనియె. ఉంగరముం గేతకీదళమునుంగూడఁ గైకొని యోగిని యెంతకాలమయ్యె నిచ్చటనుండిచని? ఇంక నామెవచ్చునను నమ్మకము నీకుఁగలదే? అనవుడు రణార్ణవుండు భయమున వెలవెలఁబోవు మొగముతో నిట్లనియె. "దేవా! ఆమె కైలాసమునకుఁబోయి శార్వాణితోఁ బ్రసంగించి తప్పకవచ్చునను నమ్మకముకలదు. వేగరపడినం గార్యము చెడునుగదా!" అని మఱియు నేమో యనఁబోవునప్పటికిఁ బ్రతీహారి కక్కెదుట నిలిచి "దేవా! చంద్రపాలుఁడ

వచ్చి దేవరదర్శనముం గోరుచున్నవాఁడు. ముదలయయ్యెనేని గోడుకొనివచ్చెద" నని విన్నపముగావింప వానిం దోడుకొనిరమ్మని యానతిచ్చి రాజు రణార్ణవునితో "వత్సా! ఈదినమునఁనే చంద్రపాలుఁడు తన కూఁతును నీకొసంగునదియు లేనిదియుఁ దెలియుఁజెప్పవచ్చె. నీవిచ్చటనుండరాము. ఆప్రక్కగదిలోనికింజను" మని యనిపెను. ఇంతలోఁ జందపాలుఁడును మెల్లమెల్ల సోపానాంతరముంబొచ్చి తేనిసన్నిధికింజని యభినందన మాచరించి యాతని యెట్టయెదుట నొకయుచితాసనమునఁ గూరుచుండెను. మగధదేశవ్యవహారము లొకకొన్ని యాతనితో ముచ్చటించి భూమిపాలుఁడు చంద్రపాలునితో నిట్లనియె. "ఆయుష్మంతియైన సౌందర్యతిలక ధీవాహమునూట యేనుఁజేసితివి. మారణార్ణవునకిచ్చి నాతోడ వియ్యమొంది నాముద్దుచెల్లించి రాజబంధుప్రుఁడవై గౌరవమొందుదువుగాక యని నాతలంపు నీయభిప్రాయము నేమియుందాఁపక నాకడ వెల్లడిచేయుమది." యని యానతిమ్మటయుఁ జంద్రపాలుఁడు తనయవస్థ మిగుల నపాయకరమైనదని యెఱిఁగియుఁ గుమారిక యభిమతముం దెలుపనిర్ణయించి తేనికభిముఖుఁడై చేతులు జోడించి యిట్లని విన్నవించె. "రాజేందా! రాజులకు న్యాయపరిపాలనము నిసర్గమగుట నాకు న్యాయమె జరుగునను ధైర్యము కలదు. మీయడిగిన యర్థమున నాపను మనోవ్యాకుల మిట్టిదనియు నింతయనియుఁ జెప్పఁజాల. వెనకకువచ్చిన నూయియు ముందుకువచ్చిన గోయియుగా నున్నది. నాయాపద నార్చువారుఁ దీర్చువారు మీరుదక్క యన్యులులేరు. నన్నుగూర్చి మీరు జాలివడుదురను దృఢవిశ్వాసముతో మనసులోనున్నదంతయు వెడలఁగ్రక్కనిటపచ్చితి. నాకుమారిక వివాహము చేయువాఁడను నేనుగాని వివాహమాడునది నాకూఁతులేకదా. ఆమెకు రణార్ణవుని పేరువిన్న నెంతయు భయము నేవయుం గలవు. దానిచిత్తము కళానందునిపై హత్తియున్నది. లేకలేక కలిగిన యాకూఁతిమిబిడ్డను దానికిష్టములేనివానికిం గట్టిపెట్టి

గొంతుగోయుఁజాల. దేవరవారెట్లు తలఁచినసరే. ఎట్లునన్ను శిక్షించినను సరే. నేను నాకన్నకూఁతు చిత్తమునకు వ్యతిరేకముగఁ జేయఁజాల. అది యెట్లు సౌఖ్యమునొందుచుండఁ జూడ నాతరమగునె. ఇదియ నాయభిప్రాయము. మీఁద దేవరచిత్తము." అని నిలువఁబడియుండెను. అతనిమాటలు జరాసంధున కెంత యప్రియములుగనుఁడెనో యిందువాఁడియ నాశక్యముకాదు. చందిపాలు సంభాషణ ముగియునప్పటికి మగధరాజునకు వానిపై గల యనురాగము ముగిసెను. చందిపాలునిపలుకులు వినివిని రాజు తలయూఁచి యూఁచి తనయెదుట నంతకుమున్నితఁడెన్నఁడు నెదురాడ నోడువాఁడు నేఁడంతధైర్యసాహసములతోఁ బలుకఁ గలిగినందుల కచ్చెరువందుచుఁ దుదకిట్లనియె.

"చందిపాలా! మగధరాజుతోఁ బ్రతికక్షబూనఁదలఁచిన నిన్ను జూడ మిగుల జాలివడుచున్నవాఁడ. ఏమేమి! నీకూఁతు మనసున కెదురుచేయఁ జాలవా? ఏమైన సరేకాని నీబిడ్డను గళానందున కిచ్చెదవే? అహాహా ద్వాపరహరిశ్చంద్రుఁడవు! అయిన నీపంతమెట్టిదియో కనుఁగొనువాఁడ. ఓరోరి పాపాత్మ! ఇంతకాలము కళానందు నెందోదాఁచి యీతనిచే రాజద్రోహములఁ జేయించుచు, నట్లుచేసినందులకుఁ బారితోషికముగా సాలంకృత కన్యాదానము చేయఁదలచితివిగా చూతము నీకూఁతు రణార్ణవున కెట్లు పెండ్లిచేయువో. ఇదే నాప్రతిజ్ఞ వినుఁ నాకంఠమునఁ బ్రాణముండ హరిహరబ్రహ్మదులువచ్చిన ముజ్జగములుతలక్రిందైన సౌందర్యతిలక కళానందునిపెండ్లియాడము. రణార్ణవుని కేలువట్టుట నిక్కువము. అదియటుండ రాజద్రోహము నేయఁదలఁచిన మహాపాతకునితోఁ జుట్టరికము గలుపఁదలపోయుమున్నవాఁడవు. కావున నీపై మగధరాజునకుఁ గల నమ్మకముచెడినది నీవాతనితోఁడిబాంధవ్యము మానుకొనునంతకుఁ గారాగృహంబున నుందుము. బాల్యస్నేహితుఁడవనియు వృద్ధుఁడవనియు నేనూఁకుంటిని కాని వేఱొకఁడై నింతకు నుసుఱులు

దీయకుండునే. చీ ! యింక నాయెదుట నిలువఁదగవు. ఓరీ భటులార ! ఈపరమపాతకుని జెఱసాలలోకిం దీసికొనిపొండు. అని తన పీఠమునుండి లేచి యోగనిద్రావేశమున జేపురించిన నెమ్మొగముతోడ శుద్ధాంత సైరంధ్రికలు దన్ను జూచినంతఁ జెఱవుగొని పరుగువాఱ నంతిపురము కతిక్రోపమునఁజనియెను. జరాసంధుఁ డోటనుండి కారాగృహావాసమునకుఁ దన్ను గొనిపోవుమని యానతి వెడలుటతోడనె చంద్రపాలుఁడు నిశ్చేష్టుండై తనయవస్థందలంచియుఁ దనకింతభూతచేసినరాజు తనకూఁతు నేమిసేయునోయని యామెయవస్థందలంచియు నొకమారు వగచి సేవకులతో నాతఁడు చెఱసాలకుంజనియెను. ఈమాటలింటికడఁ దెలిసినపురుగుఁబోత్తమ ప్రధానులెల్లను, రాగలతిక నిశ్చేష్టయయ్యెను. ఇంట నందఱు మహాదుఃఖసముద్రమున మునిఁగియుండిరి.

ఏడవ పరికరణము.

కళానందుని వెంటఁబెట్టుకొని పదిలముగా రత్నఖేటుఁడు వానివెనుకను జాతవేదుఁడు ముందు నడచుచు నిరుగెలకుల నాయుధపాణులైన జోదుల నిలిపి వారు పయనమొనర్చుచుండిరి. గాఢసంతాపమున బయలువెడలు వెచ్చని నిట్టూర్పులచే సుందరవదనారవిందము కలుషమైయుండ నడువనోపిక లేక కళానందుఁ డెట్టెటో సాగివచ్చుచు నూర్ధ్వదృములఁ దనపై మాగధున కత్యాగ్రహోదయ మగుననియుఁ దదస్తమయములఁ దదీయస్తనయము సమీపించుచున్నదనియుఁ దలఁచుచు నది తదనకెంత వేగమువచ్చిన నంత సంతసముగ నుండుననియు వారలతోఁ జెప్పుచుఁ బయనమగుచుండెను. కళానందుని విషయమున రత్నఖేటాదులొకవిధముగఁ గరుణార్ద్రచిత్తులై యుండిరికాని జాతవేదుఁడుమాత్రము మేకారణమునఁనో కడుకఠినముగ నతనిఁబరిభవించుచుఁ దారి

నుండి యొక్కడుగైనఁ గొలఁగసీక, యిటునటుఁజూడసీక, యెంటరిగ నెందుఁజననీక, యితరులతో మాటలాడసీయక యూరాచకొమరుని జాతవేదుఁడు పెక్కువిధములఁ బెదరించుచు హరిశ్చంద్ర నక్షత్రికుల న్యాయము జ్ఞప్తికిఁదెచ్చుచు జాతవేదుఁడు ''రాజద్రోహికిఁగూడ నంతచనవు నొసఁగుచున్న వా'' రని రత్నఖేటపరిముఖుల నిందింప నారంభించెను. రత్నఖేటుఁడును, జాతవేదుఁ డున్నంతవఱకు రాచకొమరుఁడు తప్పించుకొని పాఱిపోవఁజాలఁడనియుఁ దానెంతయుఁజాగరిత్తగానున్నను భయములేదని యు రేల హాయిగ నిమురింపసాగెను. జాతవేదుఁడు దనశరీరముంగప్పు నిలువ్రటంగియు శిరోవేష్టనము సన్నఁజఱభోజనసమయమున నైన విడువకుండుటయు మాసినమడుగుల విడుచునెడఁ గడుసాహస్యముగ నెందేనిజని కొత్తవలువలు దొడుగుటయుఁ గొలమును గోత్రమును నెన్నిసారు లడిగినఁ దెలుపకుండుటయుఁ గాంచి రత్నఖేటుఁ డీతఁడెవ్వఁడై యుండునాయని నిరంతరము యోచించుచు మీసకట్టు లేశమును రామి పేడివానిమొక మెట్లు జరాసంధుఁడు బూడనోపెనని సందియమొందుచు నంతయుఁ గతిపయ దినములలో వినవచ్చునని మనశ్శాంతి కలిగి యూరకుండెను.

ఇట్లు కొన్నిదినము లు చేదిపురమునుండి పయనముచేసి యొకనాఁడు సంధ్యాకాలమునకు నొకయరణ్యమునేరి దాపున నూరుపల్లెలు గానఁబడమి దారి తెప్పితిమో యని వారలందఱు నిమిషము యోజించి మఱికొంత దవ్వరిగి చూతమని యిటికిని నడచి నడచి పసుల యడుగుల జాడలు మనుజుల యలుకుము, గోడికూఁత యెందును లేకునికి తుదకది మహారణ్యముగా నిశ్చయించి యందే యూరాతిని నిదింపఁదలఁచి యొక్కతానేలపై సన్నద్ధీయములంబఱచిరి. నడుమఁ గళానందుని బండుకొనఁజేసి నాలుగుప్రక్కల నలువురు సేవకులఁ బండుకొనఁజేసి, రెండుజాములు రత్నఖేటుఁడును రెండుజాములుజాతవేదుఁడును రిక్కుకుఁదుగానుండనిర్ణయించుకొనిరి. జాతవేదునినిదురింపమనిరత్నఖేటుఁడు మొదటిరెండుజాములుద్దా

నుగాఁబుండితనవంతుదీసుటయువానిలేపితానునిదురబోయెను. నిద్దురబద్ధక
ముచేఁ గన్నులుమూలిమికొనుచు జాతవేదుఁడు వాలుగేలఁబూని నాలుగు
గడియలిట్లుగడుదిగునప్పటికిబద్ధకమెల్లఁబోయెను. పిమ్మటనాతఁడు కళా
నందునిదురవస్థయుఁ జందిపాలనందన యాసయుఁ దలఁచి డైవమై పరీత్య
మునకచ్చెరువుపడుచుండ నేదియోధ్వని వానిచెవులకువినఁబడినట్లయ్యెను.
వినతోడన నాతఁడు కళానందునిమీఁదఁ జేయివైచి లేపి మరల నా
ధ్వని యగుడు నతనిని వినుమని వానికివినిపించి యిరువుగను బెబ్బులిధ్వని
యని నిశ్చయించిరి. అంతట జాతవేదుఁడు కంఠమెత్తి "అయ్యా వ్యా
ఘ్రము ! వ్యాఘ్రము !! లెండు లెం"డని యఱచెను. ఆమహానాద
ము నిదురించుచున్న యాయేపుర నొకమూఱు మేలుకొలిపె. అపుడు
వారందఱును లేచి భయారులై కళానందుఁడు జాతవేదుఁడు నున్నవైపు
న కరుగక, దారితెలియక, యొకరిమాట యొకరువినక యాక్రందనధ్వను
లతోఁ జెల్లాచెదరైనలుదెసలకుం బరువెత్తిరి. జాతవేదుఁడు భయకంపి
తుఁడై గడగడ వడఁకుచుఁ గళానందునిచేయి గట్టిగఁబట్టుకొని "భయ
ము లేదు నిలు నిలు" మని యాతఁ డెంతధైర్యముఁ జెప్పుచున్న నదిచెవిఁ
బెట్టక రాజకుమారు నీడ్చుకొని పాతిపోవసాగెను. జాతవేద కళానందు
లొకవైపునకుం దక్కినవారంద ఱింకొకవైపునకుం జనిరి. కొంతదూర
ము పరువెత్తి, రత్నఖేటుని సేనకుల నెలుఁగెత్తి పిలిచి పిలిచి వారు మా
రువలుకకుని కెంతయు విసిగి కళానందునితోఁగూడ నడువసాగెను. అట్లు
నడువ నడువఁ గొంతదవ్వరుగునప్పటికి బల్లుర తెల్లవారెను. అప్పుడు
మహోన్నతములగు వృక్షముల చాటునుండి యుదయ మొందుచున్న
యంశుమంతుని బింబ మించుకించుక వాకిఁ గానఁబడఁజొచ్చెను. కొన్నిని
మిషములలో నాతెరువరు లిరువురును నాగహనముదాటి బయలు సేరిరి.
అంతట భానుమంతుని యరుణకిరణ సహస్రములెకాక వారికనుదమ్ము
లకు నమితానందజనకముగ ననేకగోపురములు బహువిజయప్రాకము

లు బెక్కుమేడలుఁ గాననయ్యెను. అంతకంతకు సమీపమునకుంజనుచు సిరులకుఁ గాఁపురమగు నాపుర మెయ్యదియై యుండునని కళానందుఁడు యోజించుచుండ నింతలో నంతరిక్షమును దాఁకునట్లు గరుడధ్వజము గానఁబడెను. దానంజేసి యయ్యది ద్వారకానగరముగ భావించి కళానందుఁడు మహానందభరితుఁడై నెమ్మనమున ‘‘నహహా! దైవమునాయందు మిగులఁ గరుణకలవాఁడు జాతవేదుఁడు నన్ను గిరివ్రజమునకుం గొంపోఁదలఁచియుండ భగవంతుఁడు ద్వారకకుందెచ్చె. మూఁడునాళ్ళక్రిందటవీరు దారితప్పిరి. దైవసాహాయమున్నచో నిఁక నెవరెట్లుకావించిన భయము లేదుగదా! యని సంతసింపుచుండెను. జాతవేదుఁడును దానది ద్వారక యని తెలిసికొని చింతాక్రాంతుఁడు గాక సంతసించినవాఁడువోలె కానఁబడెను. ఇద్దఱును నగరముం బ్రవేశించి యాపూఁట మాధవు నంతిపుర మునకుం జనక యొక శూద్రగృహమునందు బసచేసియుండిరి.

భోజనాంతరమునందు రాత్రి పీఁకలిద్దఱును వాసుదేవుని మందిర మునకుంజని తమరాక యతనికిం దెలియఁజేసిరి. యదుపుంగవుఁడు ప్రీతిహారి నంపి వారిందోడ్కొని రమ్మన నాతఁడట్లుచేయుటయు వారు నందకుమారు మ్రోలనిలిచి సాష్టాంగదండప్రణామంబుం జేసిరి. వారలదీవించి కృష్ణుఁడుచితపీఠము నాసీనులుగాఁజేసి కళానందుని రాకకు సంతసించి ‘‘కళానందా! ఎంతకాలమయ్యె నిన్నుంగనుంగొని! నీవిందప్రస్థపురమునకుం జనలేదా? నాసందేశము ధర్మనందనున కెఱిఁగించితినను కొంటిని. పాపము నీకు నాగంతుకముగఁ బెద్దయిడుమలు రానోపు” నని పలుకరించెను. వాసుదేవుని చల్లని కీగంటిచూపులును, జెవులపండువుసేయు పలుకులును గళానందుని నెమ్మనమున నాటిన యుమ్మలిక ముఁ గొంతశాంతింపఁజేయ నాతఁడిట్లనియె. ‘‘నారాయణా! నీకడ సెలవు గైకొన్న దాదిగ నాపడినయిడుమల నేమని చెప్పుకొందు. మార్గమధ్యమున విధివశమునఁ జేదిరాజు భటులచేఁ జిక్కి యక్కడ నిన్నాళ్ళుఁ

జెర్కలోమంటి. అంతకన్న నిప్పుడు నెక్కుడుకీము మూడనున్నది. కీడనకే
ల? మరణమె నాముఖముల నంత మొందింపనున్నది. ఈజాతవేదుఁడు
నన్ను జరాసంధునియొద్దకుం గొనిపోవనున్నాఁడు. కతిపయదివసములలోఁ
బరలోకమునకుం జననున్న నాకు నీచరణారవిందముల సందర్శనమయ్యె
నింక ముక్తిలభియించు" నని బిట్టునగపుచే నంతకన్న మాటలాడఁజా
లక దీనాననుఁడై యున్న యారాచపట్టిదెస జూచి నందకుమారుఁడు జాలి
నొంది మీఁదఁ జేయివైచి తట్టి వత్సా! వెఱవకు. వాసుదేవుఁడు నిన్నూ
రక జరాసంధుని చేతులఁబెట్టుటే! నీకు సకలకళ్యాణములు నేకూఱు"
నని ధైర్యముంజెప్పి వానివంత కొంగబాపెను. అనంతరము వాసుదేవుఁ
డు జాతవేదుని మొగమువంకఁజూచి కొన్నిరహస్యములు ముచ్చటింపఁ
దలఁపుఁగలుగుట వాని ముఖనైఖరిఁబట్టి తెలిసికొని లోనికి రమ్మని వా
నింబిలిచి యొక్కతోఁగూర్చుండి వానితో ననేక విషయములు పరిశం
సించెను. శ్రీకృష్ణుని పేరువిన్న మండిపడునట్టి శిశుపాలున కాప్తుఁడై
వాసుదేవునకు బద్ధశత్రుఁడగుజరాసంధున కంతికన్నఁ గూడిమిచుట్టమైన
యీజాతవేదుఁడు కృష్ణునికిఁగూడ నాప్తుఁడై రహస్యములు మాటలాడు
చుండుటఁ జూచి కళానందుఁడత్యాశ్చర్యము నొంది "యీతఁడెవ్వఁ
డో యేఁకిందెలియదు. వీనిచరిత్రము విచిత్రము. వీనినెచ్చెలులెవ్వరో పి
తృదేవతలకూడఁ దెలియదు. వీఁడు నాకుపకారము సేయునో యపకా
రము సేయునో క్రియనుబట్టి చెప్పవలయును గాని వీనిమన మిట్టిది
యని నిర్ణయింప నెవ్వరితరముగాదు. అయినను వాసుదేవునికడ నున్న
వాఁడను గదా యనుకొనుచుండెను. ఇంతలోఁ దమ విసర్జింభ సంభాషణ
ము ముగియుటయు జాతవేదుని వెంటఁబెట్టుకొని వాసుదేవుఁ డీవలకువ
చ్చి కూరుచుండెను.

కళానందుఁ డంతట వాసుదేవునితో "దేవా! నామనవి యొ
క్కటియున్నది శిశుపాలుని మందిరమున నిందుమతి యను సొగసుంద

రియున్నది. ఆరాజవదన నారాజు బలిమిచేఁ గేలువట్టఁదలఁచుచున్నాఁడు. నేఁ జేదిపురమునకుండ నాయిందుమతి తనకించుక సాయముజేయు మని వేఁడుకొనుటచే నేనట్లులఁ జేయుమనని వాగ్దానముచేసితిని. నాయవస్థ యిట్లులుండ నేనామెకుఁ గావించు సాయ మేమున్నది? మాధవా! నేనింక పరలోకప్రయాణోన్ముఖుఁడ నగుటచే నెకమనవి యొనర్చుకొనియెద. ఆయిందుమతి నెట్లయిన వాని బారినుండి రక్షింపవలయు" నని వేఁడి కోలు సలుపుటయు యాదవుఁడు చిఱునగవు నగి "యామెకు నీకుఁగూడ భయములేదు. ఇందుమతినిగూర్చి జాతవేదుఁడు తగుయత్నములఁ జేసి యున్నవాఁడని జాతవేదుని నావలకుఁ జను" మని కనుసన్నజేసి కళానం దునితో నిట్లనియె. "రాజకుమారా! నీకుఁ బ్రహ్మోపకారముజేయుఁదలఁ చితిని. జాతవేదున కిష్టములేకున్నను నిన్నునే విడిచిపుచ్చెద. నీవు గిరివ్రజపురమునకరిగి నీహృదయేశ్వరియగు సౌందర్యతిలకయొద్దనుండి రహస్య ముగ నాచెప్పిన చొప్పున వర్తింపుచుండుము. ధర్మనందనుఁడు నన్ను రమ్మ ని పలుమాఱు వేఁడుచున్నాఁడు నేనిందప్రస్థపురమునకుం బోయి యుధి ష్ఠిరునకు రాజసూయయాగము సేయుమని నొక్కిచెప్పి యల్పకాలము న జరాసంధసంహారము గావించెద. ఏద్వారమున గిరివ్రజపురముఁ బ్ర వేశింపఁదగు, నెట్టికాలమున వానింజంపనగు నేవిధమున మందిరము బ్ర వేశింప నుచితమగు నవియెల్ల నరసి పూలవర్తకుల పేరులు గొందఱు నే వకుల పేరులు మాకుఁదెలియఁజేయుము మాకుఁగోపనియంశములావశ్య కము లగునని నీకుఁ దోఁచినవియెల్లఁ గాలానుసారముగ నెఱిఁగింపుచుండు ము. నీవుమాకు వ్రాయునుత్తరములలో నీపేరువ్రాయక "దేవభూతి" యని వ్రాలుచేయుము. నేను నీకు వ్రాయవలసినంత యావశ్యకత యుం డదుగాని యున్నపక్షమున గుణభూతి యనివ్రాయుచుందు. అది నాపే రుగా నీవుగ్రహింపు. నాయొద్దనున్న వేగులవాండ్రిలో మిగుల నేర్పు రులున్నవారు. మూఁగవానివేషమువేసికొని యద్భుతములు సేయఁగల

వాఁడు కోరికుఁజ్ఞ గుర్తించివానివేషము వేసికొని యెంతెంతో పనులు చేయువాఁడు కాణభూతి. టక్కరితనములు మాయలు వీరు జయించినవారెవ్వరును లేరు కావున వీరలఁదోడుకొని నీవు గిరివ్రజమున కేగుము. నేను త్రోపిందిపృష్ఠమున కరిగెద." అని తనహృదయస్థిత మగు రహస్యములన్నెల్ల వాసుదేవుఁడు గళానందునితోఁ జెప్పి నాతఁడు తన బంధవిముక్తికి, జరాసంధుని మరణము సమీపించినందులకు సంతోషానందము నొంది యాయుపకారము జేసినందులకు వాసుదేవునకుఁ బునఃపునఃప్రణామంబు జేసి మఱునాఁడు ప్రయాణమని నిశ్చయించుకొని పండుకొనియెను. పిదప జాతవేదునితోఁ గొంతదనుక ముచ్చటించి వాసుదేవుఁడు నిద్రించెను. కళానందుఁడు పండుకొని నిద్రరామి చిరకాలముక్రిందటఁ గనులపండువ్రగఁ గాంచిన సౌందర్యతిలక ముఖచంద్రమండలము మరలఁ గాంచు భాగ్యము కలిగినదిగదా యని యొడలెఱుఁగనియానందమున నోలలాడుచుఁ బ్రియురాలి ముఖారవిందము దలఁచుకొని భావిసౌఖ్యమునుగూర్చి యు విభ్రాంతుఁడయ్యెను. జాతవేదుఁడు కొంతసేపు మేలుకొని నిద్రించెను.

మఱునాఁడు కోరికకాణభూతులతోఁ గళానందుఁడు ద్వారకానగరము విడిచి చుట్టములం బక్కములఁ జూచువేడుకఁ బయనమయ్యెను. వాసుదేవుఁడు తనయుద్యమ మెవ్వరికిందెలుపక కార్యాంతరమున నిందిపృష్ఠమునకుం బోవుదునని బలరామప్రముఖులగు యదువీరులతో విన్నవించి రుక్మిణీసత్యభామాదులగు నష్టమహిషీమండలమునొద్ద సెలవుగైకొని సాత్యకిని దనవెంటఁ గొంపోవనిశ్చయించి ప్రయాణోచితమగు శేషముందాల్చి సిద్ధముగనుండెను. అంతలో సారథి గరుడధ్వజలాంఛితమై నానావిధరత్నశోభితమై విజయప్రదమై యలరు నరదమునకు శోభించుచు కీర్తిమూర్తులుగై కొనినవోయనినట్లు శ్రీలు ధవళతురంగములను బూన్చి యాయత్తమునేయఁ బురుషోత్తముఁడు దండు సాత్యకిసమేతుఁడై ప్రతిషేధిం

చెను. ఆజానేయతురంగములు నందనందనుఁ డధిష్ఠించిన తోడనే యర దములాగి చంగుచంగునఁ బరుగెత్తుచుఁ బయనము సేయుచుండెను.

ఎనిమిదవ పరిచ్ఛేదము.

పార్థుఁడు మున్ను దనయెడఁ గృపాంతరంగిత మనస్కుఁడై యొ నర్చిన మహోపకారమునకుఁ బ్రత్యుపకారము సేయుతలంపున దానవవి శ్వకర్మ యగు మయుఁడు పాండవేయులకు ముజ్జగముల దానికీడులేని స భామండపము నొక్కదాని నిర్మించియొసఁగె. అందుఁ జెక్కఁబడినరతన ములఁ గాంచిన వారలందఱు నిఁక రత్నాకరములయందుఁగాని భూగర్భ మునఁగాని రత్నములుండునేయని శంకింపఁజొచ్చిరి. మహేంద్రునికొలువు కూటము దీనికి నన్నివిధములఁదీసిపోవునని నారదాదిమునులు నిష్పక్షపాత బుద్ధితో ననుచుండ మహీమండలమునఁగల రాచవారి కొలువుకూట ములు దీనితోఁ బోల్చుట దాని నగౌరవించుటయని తోఁచెను. పాం డవకౌరవమహావైరమున కంకురమై పాండునందనఖ్యాతికి మూలకారణ మై, యానాఁటిమేటి రాజులకు భయోత్పాదకమై, సొగసులదీవియై, వింతలకాన్పునై, ముద్దులమూటయై, రత్నాలపేటియై, చూపఱుకుఁగన్నుల పంటయై రాజిలు నమ్మహాసభ పాండునందనుల యదృష్టవశమున వారి కి లభియించెఁగాని యన్యులకెట్లది లభియించు. నిర్మలసరోవరములట్లు క న్నులకు భ్రమగలిగించు నింద్రనీలమణికృష్ణగత పరిదేశములును మను జుఁడొకఁడు నడుచునపు డిరుగుఁగనడుచున్నట్లు తోఁపఁజేసి నడుచువా రికి నడలుగలిగించు నెనుపద్దంపు పలకలును నెట్టి చిన్నగొంతుతోఁ బలి కినఁ దద్దయుం బెద్దగాఁ బ్రతిధ్వనియొసఁగు మేడలును గూరుచున్న జన మునకు నుష్ణతాపములేకుండ మందమారుతము లోనికరుదెంచుటకనువ గు నానేకవాతాయనములును సభామంటపమున కపూర్వాలంకారమును దెచ్చుటచే నది ద్వాపరయుగ చిత్రములలో నొకటియని యెంచఁబడియె.

ఈవిధమున సొగసులకుప్పయై యొప్పు నమ్మహాసభామంటపమునం దొక్కనాఁడు భరతకులప్రదీపకుఁడు గుణాతీగర్భశుక్తిముక్తాఫలమును ధర్మావతారుఁడును నగు యుధిష్ఠిరుఁడు తమ్ములు నలువురు పార్శ్వముల, రాజమండలముచుట్టును గూరుచుండి కొలువ మంత్రులు సామంతులు దండనాయకులు వీరభటులు రాయబారులుఁ జుట్టములు నెచ్చెలులుఁ బురోహితులుఁ దమతమ యుచితపదేశముల నాసీనులై యుండఁ గొలువుదీఱియుండెను. అత్తఱి ధౌమ్యుఁడు మున్ను రాజసూయాశ్వమేధములుగావించి యశముఁగన్న రాజన్యులచరిత్రములను విన్నవించుచు సందర్భనశమున నిట్లనియె. "యశోదాకిశోరమనియు దేవకీతనూజుఁడనియు నందనందనుఁడనియు వాసుదేవుఁడనియుఁ బేరులుగాంచి మనుజలోకముఁ బావనముగావించుచున్న యీమూఁపుపుడే మున్ను త్రేతాయుగమున దశరథరాజనందనుఁడై శ్రీరామాఖ్య నవతారము దాల్చి యశ్వమేధమొనరించి జగద్విఖ్యాతుఁడయ్యె. అట్టిమహారాజులింక ననేకులున్నవారు" అని మఱియు నెద్దియో యనఁబోవుచుండ నింతలోఁ బ్రతీహారివచ్చి "దేవా సాత్యకిసమేతుఁడై వాసుదేవుఁడు వచ్చియున్నవాఁ"డని విన్నవించెను. విన్నవించుటయు సభయెల్ల విస్మయానందభరితమయ్యెను. అర్ఘ్యపాద్యములఁ దెమ్మని సేవకులకానతిచ్చి యుధిష్ఠిరుఁడు లేచె. ఆతనితోఁ నలువురుతమ్ములును లేచిరి. తమ్ములతోఁ రాజమండలమెల్ల లేచె. రాజమండలముతోఁ బరివారమెల్ల లేచె. అందఱితోఁ ధర్మరాజు సభాద్వారమునకుం జని యప్పుడే యరదము డిగిన యాయదుకుంజరద్వయమును విలోకించి పులకితశరీరుఁడై వికసితముఖారవిందుఁడై యనుగమ్యమానసోదరుఁడై యెదురేగెను. వాసుదేవుఁడు జనసమేతుఁడై యుధిష్ఠిరుమ్రొక్కఁ నతఁడు తనపాదములపైనున్న వారిని లేవనెత్తి దీవించెను. పిమ్మట యాదవసింహము తనకుఁ బాదాభివందనమొనర్చిన భీమార్జునమాద్రేయులఁ దీవించి వారిసేమ మడిగి బంధుసామంత పరివా

రము సేయు జోహారు లందుకొని యందఱితో సభామంటపమున కుఁజనియె. తనగద్దెకును దాపున నవరత్నఖచిత మగుపీఠమెయిందు వే యఁబనిచి యుండఁదని నాసీనుఁజేసి యనంతరము దానును దక్కుఁగల వ రివారమును గూర్చుండిరి. యదువృద్ధులసేమము భరతపీఠులును గురు వృద్ధులసేమము యదువీరులును కనుఁగొనిరి. మాధవుఁడు సభనున్న వారినందఱను బేరులెత్తి వేఱువేఱఁ బలుకరించి సేమమరసి యుల్లాసము దలంపుచేసెను. సాత్యకియు భీమార్జునులకు నమమఁగూర్చుండి బావ మఱఁదుల కుచితము లగు సరససల్లాపముల మునిఁగి తేలుచుండెను. అం తట యుధిష్ఠిరుఁడు భక్తివినయములు గదుర దేవకీనందనుని మోమువంకఁ జూచి యిట్టులనియె. ''దేవా! విపీలికాది బ్రహ్మపర్యంతమును భూత కోటియందు సమదృష్టినిలుపు నీకు మాయందింత యాదరము గౌరవము ప్రేమయు జనియించుట మాభాగ్యముగాని వేఱుకాదు. ద్వాపరంబున దేవకీవసుదేవుల కుద్భవించి దుష్టదానవమానవకోటులఁ బరిమార్చి వసు మతీభారము నడఁపవచ్చితి వని తెలిసినవారలందఱు నందుకుగాని నాకు మేనమఱఁదివై కొంగుబంగారమవై నాయశము మహీమండలము నం దు వెలయింప మాయేపురను గాపాడవచ్చితినని నేనూహించెద. గాం ధారేయులు విషభోజనంబిడినను లక్కయింట మమ్ముంచి చిచ్చువెట్టిన ను మాకపాయము వాటిలకుంట నీకటాక్షమునఁగాదె? మాధవా! నా రాయణా! జనార్దనా! నిన్నుఁగొనియాడ నాకుఁ దరమే?? అని విన్నవిం చ గోవిందుఁడు మందహాసముతో నిందుకులేశుఁడు గనుంగొని ''ధర్మరాజా! సజ్జనులకు దుర్మార్గులు కీడుసేయఁగడఁగుదురేని భగవం తుఁడు వారలకుఁదోడుపడి మూఢదలంచిన కీడుఁ దొలఁగింపఁడే! సత్వ రోసంచారినై న నిన్నుఁజూడ రా జెందుఁగలఁడు? చల్లని నీపరిపాలనము నందుండి యాదవులగు మేమందఱము నేబాధయు నెఱుఁగక హాయిగా సుఖందుచున్నారము. భీమపార్థమాద్రేయులచేత నురకీ తమగునీరాజ్య

లక్ష్మీనీకీర్తికాంతతోడంగలిసి యనేక నూతనదేశములవిహరింపనున్నది. అన్నట్లుగమఱచినాను. కళానందుఁడు మీకడకు రానేలేదా? ”యని ప్రశ్నజేసెను. అంతట యుధిష్ఠిరుఁడు “కళానందుఁడను పేరు వినుటయేకాని వానింజూచి యెఱుంగము. అతనిచేత నీవు నాకనిపిన సందేశార్థము లెవ్వియో వినవలతు “ననుటయు జనార్దనుండిట్లులనియె.” రాజా! ఎఱుంగనివాఁడుపోలె నీవిట్లనియెదవేమి? అర్జునా! అదియెట్టిదియో నీవు మీమాయన్నకు విన్నవింపవైతివా? మీమాయన్నదమ్ములగడసుందనము లిట్టివియేకదా! ఎఱిగియున్నయంశములనెఱుఁగనట్లులభినయించియెదుటివానినోటఁ బలికింతురు. కడుపులోనున్నవెల్లఁ బలుకుటకు మీతమ్ముఁడు వెఱ్ఱివాసుదేవుఁడుగాడుగదా!” అని పరిహాసోక్తులం బలికివెండియు నిట్లనియె. రాజా! నీయనుజులకందఱకు నందుముఖ్యముగాఁ గిరీటికి నీచేత రాజసూయమహాధ్వరము చేయింపవలయునని మనమున గట్టిసంకల్పమున్నయది. అది నాతోడ నాలోచించుటకు నీతఁడానతిమ్మని ద్వారక కరుదెంచె. అప్పుడే జరాసంధునకు జంకి నాశరణము వేఁడివచ్చిన కళానందుఁ డందుండినవాఁడు. అపుడు రాజసూయముఁగూర్చి నాయభిప్రాయముం దెలుపుమని పార్థుఁడు నన్నునొక్కియడిగెను. కాని నేను గొన్నినాళ్లు చనినవెనుక నామతమును దెలుపుదుమని వాకుర్చి మీతమ్మునంపితి. నాటఁగాలె నేటివఱకు నీయాశయమునందుఁ బూర్వోత్తరసందర్భములఁ జక్కఁగాఁ బరిశీలించి లాభనష్టములు వితర్కించి స్వపక్షపరపక్షంబుల బలాబలంబులఁ బూర్వపక్షసిద్ధాంతముగఁ దరచి మంచిచెడ్డలనరసి తుదకు నయ్యధ్వరము నీవొనర్చుటయె కర్తవ్యమని నిశ్చయించి నామతము నితరులనోటనుండి నీకుఁ దెలుపుటకన్న నాముఖముననె తెలుపుట యుచితమని యెఱిఁగింపవచ్చితి” అనునప్పటికి సభాసములందఱుఁ బల్లవితముఖులైరి. “ వహావా! బావా! ఔత్రము నిలిపితివి సుమీ” యని భీమసేనుఁడనియె. భగవంతునిచే భరతకులమం

నుగ్రహింపఁబడినదని యర్జునుఁడును "వాసుదేవుఁడన్యథాసేయఁడని నేనెఱుఁగుదు" ననిరి నకులుఁడును, "బాంధవరాజునకుఁ గొఱంతదీఱిన" దని సహదేవుఁడు ననిరి. సభనున్న తక్కుఁగల జనము యథోచితముగ నామాటలను మెచ్చుకొనిరి. శ్రీకృష్ణుఁడు తన వాగమృతధారావర్షముచేత యుధిష్ఠిరు మనము మెత్తనడఁజేయవలయునని తలఁచి మరలఁ దనయుపన్యాసమందుఁగొని యిట్లనియెను. "రాజా! యీయాగమునలన నిహాముంబరమఁగూడ నున్నది. ఇహమున రాజరాజవై భూమండలాఖండలుండవై నేలయంతయు నేలుట. పరమున యమలోకమున వసియించి భేదపడుచున్న మీతాతయ్య యింద్రలోక వాసియగుట. అవియటుండ మనకుఁ బెద్దకాలమునుండి పగతురై జగత్కంటకులైన ధృతరాష్ట్రయోధములు నిధనమొందుట. ఇది రాజనీతికనుకూలమగు యోచన. ఇన్నివిధముల నుపయుక్తమగు నీకార్యమును సీవుదక్క నితరులు నిర్వహింపనోపరు. కాఱుచిచ్చులతెఱఁగునఁ దేజోరాసులగు భీమార్జునులు గదాగాండీవశోభితపాణులై కవలు కృపాణాలంకృతులై దిగ్విజయార్థము దిగంతములవఱకు నరుగునపుడు వారినెదిరింపఁ జాలికల్లెదుట నిలుచువాఁడెవఁడు. మొనలుదీర్చి నీయనుజన్మ్యులాలమున నిలువ విక్రమించి యున్నతతేజవారిఁగన్నెత్తి చూడఁగలాఁడను విల్లెత్తి వారినేయఁగలాఁడను ధ్వజమెత్తివారిపై నడువఁగలవాఁడను రాజకోటింగలఁడొ? అన్నియునెఱిఁగి యిట్లనెదరేల. మీభీమసేనుఁడు కుపితుఁడగునేని ప్రళయకాలరుద్రుఁడు. ధనుఃపాణులలో నగ్రగణ్యులు శంకరపరశురామభృగురాములు, వారింబోల్కొనినవానికి నీయనుజు శ్వేతవాహనుం బేరుకొనవలయునుగాని వ్రేలుమడచి యింకొకనిఁ జెప్పఁదగదుగదా! కత్తిపట్టిన నకులసహదేవుల కీడెవ్వరుందురు? నివ్వుఱగప్పిన నిప్పులచొప్పున నీయెదుట వినయనయభయములతో సంచరించు నీతమ్ముల భావవిక్రమములు నీవెఱుఁగవుగాని లోకులనుఁగొనుమాటలు వింటివేని యీవా

జసూయమునకు సీకు సందియమొదవదు. అంతటిసై దోమల మగటిమి యేమి? యింతటి బందుగులబలంగమేమి? ఈవలఁ దోమనీడలాగు నీక నువర్తనుండనగు నేనేమి? సామాన్యరాజలోకంబు చాడ్పున రాజసూయముకొనర్ప నీవు బెదరుటేమి? చతుస్సముద్రముద్రిత మహీమండలంబునంగల నృపనందనులందఱు నీసేనలదాసికోడి కప్పములు కానుకలు నీకర్పించి చేతులుజోడించి నీమెదుటనిలువ వారిపైఁ జల్లనికటాక్షనిరీక్షణములఁ బ్రసరింపఁజేసి కన్నుసన్నలవారి నానసమూలంగూఁచుండ నానతిచ్చుచు బ్రాహ్మణాశీర్వచనఘోషము రత్నాకరధ్వానమునిూర ద్రుపతరాజనందనతో రాజసూయమహాధ్వర మొనర్చి వేగోలగమున సకలభూనాయకప రివృతుఁడవై యుండ నినుజూచి కన్నులకఱవుదీర నానందింపవలయునని నీతమ్ములు నేను నువ్విళ్ళూరుచున్నారము. నీవీ యాగమునారంభింపవేని రాజకులమున కెల్ల నగౌరవమువాటిల్లు. మాకెల్లఁ దలవంపులగును. నీకీర్తి యాచంద్రతారార్కము వెలయఁజేయుటకు భరతకులమునకు వన్నెఁదెచ్చుటకు లోకముద్ధరించుటకు నిదే సమయము. పితృవాక్యపరిపాలకుఁడవేని, భరతకులాభివృద్ధినిఁ గోరెదవేని, రాచపాడి తప్పసివాఁడవేని పౌరుషంబుగలదేని, యభినూనధనుఁడవేని నీయనుజుల దోర్దర్పమెఱుఁగుదేని నామాటయందు రనంతగౌరవము నమ్మకమును నిలుపుదేని యథోగతిపాలైనతండ్రి నుద్ధరింపఁ దలఁపు గలదేని రాజసూయముఁ దప్పక నీవు చేయసమకట్టనలయును. నీవనుమతింతువేని తక్కినయది నేనును భీమార్జునులును జక్కఁజేసెదము. అని యుగ్గడించి యుక్కెక్కించి పలుకుటయు యధిష్ఠిరుఁడు మహాయశస్సంపాదమునకుఁ గారణమైన యీయజ్ఞము నొనర్చుట యుచితమని యెఱిఁగియు రాజచక్రమున కనిష్టముగ నుండునని సందియమొంది వారినడఁపఁదగిన లావు తనతమ్ములయొద్దనుంట తెలియక వాసుదేవుని మాటలకెదురాడనోపక యుయ్యెలలూగు మనముతో నందకుమారునకిట్లనియె ''జనా

ర్దనా! నీవెప్పినట్లు రాజసూయయాగము భరతవంశమునకుఁ గమ్మనిదియఁదెచ్చుననుట నిశ్చయము. యుధిష్ఠిరుఁడు సార్వభౌముఁడై మూర్ధాభిషిక్తుల నరిగావులఁజేయుననుట నిస్సంశయము. కాని కురుదేశమునకుఁ జుట్టుమున్న కడీదిమగలగు పగతురఁదలంప నాగుఁడియ జల్లుమనుచున్నది. అవల చండశాసనుఁడగు జరాసంధుఁడుండ నీవల మనుకు బద్ధశత్రులగు శిశుపాలదంతవక్త్రులుండ నింకఁ బోతరించి కన్నుగానని పౌండ్రకవాసుదేవ ప్రముఖులును బుగిందబర్బరయవనవల్లభు లుండ నే నా రాజసూయము దలపెట్టినెరవేర్చుట! కుట్టలగు నాతమ్ము లెంత బలవంతులైన వారిమీఁది కనుపఁజాల. ఒకవేళ నేనది సేయసమకట్టినను నిన్నుఁజూచుకొని నేనట్లు చేయనలయుటగాని సహోదరులంగాంచికాదు. నాదొరతనమంబట్టికాదు. ఈకార్యమెత్తఁజగుఁనైన దీర్చి పితృఋణము దీర్పఁదలఁచుచుంటి" అనవుడు చిఱుతగవు నగుమ వాసుదేవుండిట్లనియె "రాజా! పగతురబలిమినిదలంచి వగవఁబనిలేదు. నీయనుజుల విపులదోర్బలమునకు నాబుద్ధిబలము తోడుపడునేని యీయధ్వరము నిర్విఘ్నముగ నెఱవేఱును. శిశుపాలపౌండ్రకవాసుదేవాదులొక లెక్కలోనివాకారు. శత్రుపక్షమునకెల్ల శిరోభూషణమై జరాసంధుఁడున్నవాఁడు. భీమార్జునులను నాకుఁ దోడుపంపెదవేని జరాసంధుని నిమిషమున యమలోకమునకనిపెదను. వాఁడు పిల్కమాలినఁ దక్కినవారుక్కుదక్కి కోఁలుపీకిన పాములచందమునఁ గూలఁబడుదురు. జరాసంధుఁడైన నిపుడు హంసడిభికులులేమి తొక్కలు తెగిన పక్షివలెఁ బడియున్నాఁడు. ఈవిషయమున సందియమొందక మాకనుజ్ఞయిమ్ము. అమగధేశ్వరుని గుట్టుమట్టు నాయెఱింగినంతవఱకు నీకుఁ దెలిపెదనువిను," మని యాతనే జన్మవృత్తాంతము గిరివ్రజపురమున జొచ్చినుపాయము గళానందుఁడొనర్చు సాయమును జెప్పె. ధర్మరాజు నవిధమెల్ల విని యెట్టులో యజనమునకు సమ్మతించెను. సుముహూర్తము నిశ్చ

యించి భీమార్జునసమేతుఁడై శ్రీకృష్ణుఁడు గిరివ్రజపురమునకు జరాసంధసంహారముకొరకుఁ బోవ నిశ్చయించెను. అంతట సాయంకాల మగుట కొలువు చాలించి యుధిష్ఠిరుఁడు మందిరముం జేరెను.

తొమ్మిదవపరికరణము.

" నెచ్చెలీ ! అనుదినమును రేయును బవలు ననుభేదము లేక యిట్లునీవు కన్నీరువిడుచుచు వాపోయెదవేని యీదుఃఖవృత్తము పూచు పూవులవలెనె కంటఁ బుప్పులుపొడమి దృష్టికి భంగము కలిగించును. మహారాజు మీతండ్రిని జెఱఁబెట్టినాఁ డన్నంతమాత్రమున నీవు నిరాశనొందవలసినపనిలేదు. భక్తవత్సలుఁడగు పరమేశ్వరుఁడు తన్ను బ్రార్థించు నమ్ముకొనిన మనకు నించుకయుపకార మొనర్చుంగాని యుపేక్షించఁడు. నీనన్నచాపలయము లను నిదురను రోసి కడుఁదూలి చెన్నుఁ జెవరి చిక్కి సగమైతివి. నిన్నుంగని మీయమ్మ యొడల నూపిరిలేకయున్నది. నీకుఁ దండ్రిపైఁగల కూరిమి యలోకసామాన్యమని నేనెఱుంగుదును. అయినను నీవిట్లు దుఃఖించిన మాత్రమున జరాసంధుఁ డాయనను విడుచునా! కావున భగవంతునిపై భారముచేసి యుండుము. నామాటవిని శాంతింపవమ్మా!" అని రాగలతిక యెంతయు వదరుచున్న సౌందర్యతిలక నూఱడించి కన్నీరుదుడిచి, యామె యున్న మక్కఁ లేదని యనుచున్నను బతిమాలి యెట్టెట్టో భోజనమునకుం గొంపోయెను. అగురోత్తమయు రెండుమెతుకులు కతికి తన కాదినమునఁ బట్టరాని బిట్టలమట కలుగుటచే దాని నాపఁజాలక రాగలతికను సంతోషపెట్టుటకై భోజన మయినదనిపించి మగుడ మేడమీఁదకిఁజని సెజ్జపైఁ గూరుచుండి పెద్దపెట్టునఁ దోడ్చి రాగలతికఁ గౌఁగిలించుకొని " యోసీ! ఇంక నాభొందిని బ్రాణములుండఁజాలవు. మాయయ్య మొగముఁ జూపుము.

హా! తండ్రీ!! నేను నిన్నువిడిచి యెట్లుజీవింపఁగలుగుదును? ఇంచుకయేని యలమట నేనొందఁ జూడఁజాలవు, నేఁడింత పెనువగ పాలుసేయుట ధర్మమే? హా దురాత్మా! జరాసంధుఁడా! ఎందఱికైన ననుమరణము సంప్రాప్తమైనదిగాని సకలరాజకులమునకు, మహీమండలమునకు నెగ్గుసేయుచున్న నీకుమాత్రము చావురాకున్నది. తండ్రీ! నిన్ను నాకూఁరుఁడు భైరవదేవునకు బలిగా నొసంగక విడిచిపుచ్చునే? మరల మాయప్ప యెప్పటియట్ల నాకంటఁబడునే? ఇంతటి మందభాగ్యురాలికా యంతటి యదృష్టము? మగధరాజుచేతఁ జిక్కినచుట్టములు దక్కుట యెంతటి యదృష్టవంతులకు? ఛీ! నాపాడుపెండ్లి మాయప్పమృతికిఁ గాఁబోలు సంభవించినది." అని నానావిధముల విలవింపఁజొచ్చెను. ఆబాలిక యాసనముఁగాంచి రాగలతిక యడలి యాత్మగతమున "దైవమా! దీనికిని నాకును ఋణముదీఱినట్లున్నది. ఇంతదుఃఖముతో నీపె జీవించుననుసమ్మతము నాకులేదు. ఈయతివమనసుఁ దండ్రిమీఁదనుండి తప్పించుట కుపాయమొండు తోఁచిన బాగుండును. అప్పుడుకాని యీమె మాకు దక్కదుగదా!" యని వితర్కించుచుండెను. ఇట్లుకొన్ని దినములు గతించె. కాలముగతించుకొలఁది నెవ్వరికైన దుఃఖము వెసుకపట్టునుగాని యీబాలికకే దుఃఖము చెట్టువలె వేళ్లుపాతి నాటుకొనియెను.

ఎడతెగని పిత్రవియోగముచేత నాయిందువదన యిట్టు లగ్గలముగు నుష్మలికమునొందుచు నానాఁటికి నెక్కుడుకార్శతనొంది తల్లికి, నెచ్చెలులకుఁ, బుట్టములకు నత్యంతభయావహమగు నవస్థనుండ నొక్కనాఁడుదయమున వారందఱుఁ గూడుకొని యీమె ననునయించుచుండిరి. అపుడు నడివయస్సునన్న యొకమనుష్యుఁడు వీధివెంబడిఁబోవుచు నాలుగైదు గుమ్ములెక్కి యియ్యది చందిపాలుని యిల్లగునే యని యడుగఁజొచ్చెను. మేడమీఁదనుండి రాగలతిక యప్పురుషుని గనుం

గాని కిందికి దిగివచ్చి తమయిల్లుగానక యిట్టట్టుదిరుగుచున్న యా పురుషుండీరి "యిదియే చంద్రిపాలుని గృహ" మనిచెప్పి లోనికి రమ్మని పిలిచి మేడమీదికిం గొనిపోయెను. అతనిం గాంచి యచ్చటి వారెల్లఁ గూరుచుండుమని యాసీనుఁజేసి వానివృత్తాంత మడిగిరి. అమ్మగుటయు నాతఁ డిట్టులనియె. "నావృత్తాంతముఁ గేమికాని మీకొక్క మేలువార్త నెఱిఁగింపవచ్చితిని, చంద్రిపాలుఁడుగా రెందున్నవారో నాకుఁ జూపవలయు" నన హారంబుఁ గన్నుల నీరొలుక నూరకుండిరి. ఈమనుష్యుఁ డాయాలాపములఁబట్టి "పూజ్యుఁడయిన చంద్రిపాలుఁడు మఱియొకలాగయ్యెనా! పాపము వాని గాదిలిపుత్రియైన సౌందర్యతిలక యేది" యని యడిగెను. రాగలతిక వానికుత్తరముగా నిట్లనియె. అయ్యా! ఆయన మఱియొకలాగు గాలేదు. జరాసంధమహారాజు వారిం గారణాంతరమునఁ జెఱనుంచె. ఈమెయె యాతని ముద్దుకూఁతురగు సౌందర్యతిలక" యను పలుకుల కాతఁడించుకచింతించి "యిక్కడున్న వారందఱు మనకాప్తులేకదా! పరులెవ్వరును లేరుగదా!" "యని యడిగి యందఱు మనకాప్తులేయని రాగలతిక పర్యత్యుత్తర మొసంగినయనంతర మిట్లనియె. "ఈసౌందర్యతిలక ప్రాణములకుఁ బ్రాణమయిన కళానందుఁడు నారాయణుని కృపవలన నెట్టెటో చేదిరాజు చెఱనుండి దాఁటి బైటఁబడి యిచ్చటికి వచ్చియున్నవాఁడు. మీకు సమ్మతియయ్యెనేని నాతని నిందుఁ దోడ్కొనిరచ్చెదను. అతని రాకయు నునికియు మీరు గడురహస్యముగా నుంచవలయును." అని యూరకుండెను. ఆపలుకులువిని రాగలతిక "యమ్మయ్య యిఁక బ్రిదికినాముగదా" యని కేకవై చెను. అచ్చటివారెల్లరును సంతసించిరి. శ్రవణానందముగావించిన యావచనామృతధారలకు సౌందర్యతిలక యబ్బి యంతదనుక పానుపుపై మేనుజేర్చి పలుకఁజాలకుండియున పుడు చివాలునలేచి "యేమి! హృదయేశ్వరుఁడు నిశ్చయముగ నీ

గాశ్రమమునం దున్నవాఁడో రాగలతికా! యీతని కేదయినఁ బొరి తోషికముగా నీయవే" యని కన్నులనుండి యానందబాష్పములు రాలఁ బరవశయై యుండెను.

చిరకాలమునుండి పిఱియవియోగముచేతను బితృవియోగము చేతను వివర్ణయై దైన్యతఁ దెలుపు నామెముఖారవిందము కళానందుని రాకచే విచ్చి తెలివొంది యొక వికాసమొందెను. తల్లియు నింటఁ గలకొందఱు పెద్దలు నాతనిం దోడుకొనివచ్చిన జరాసంధువలన నెద్దియేని కీడుమూడునోయని యెంచి తలఁకియు నాతనిరాకచే బాలిక యైనం బ్రీతుకఁగాంచునని యీతనిం దీసికొనిరమ్మనిరి. రాగలతికయు నదియుక్తమని శ్లాఘించెను. అమహాశూరశిఖామణి మానాయనగారి ని గారాగృహమునుండి విముక్తుని జేయఁగల బిరుదుమగఁడు గదా!" యని యబ్బాలిక పలికెను. వచ్చిన యాకొత్తవాఁడు వారితో "పగ టివేళ నాతఁడువచ్చినఁ గనుఁగీటువాటిల్లు. ఈరేయి రెండుజాములగు నప్పటికి మేము వచ్చువారము. మీరు జాగరూకతతో మేలుకొని యుండనలయును." అని యిచ్చవచ్చినతెఱఁగునఁ బోయెను. బాలిక యు రాగలతికయు మాతల్లిము సౌధముమీఁద నుండిరి. తక్కినవారు కిందికి దిగి యభ్యుచితకృత్యముల నిర్వర్తించుచుండిరి. ఆయెలనాఁగ రాగలతిక మోమునంక చూపునిలిపి రాగభరితమైన తనయంతఃకరణ మును జెలిమికత్తెకు నెఱిఁగింపఁదలఁచి యిట్లనియె. "ఓసీ! నిశ్చయము గ నామానవలోకమన్మథుఁ డీదినమున నిచ్చటికి వచ్చెనేని నాయుమ్మలికయుఁ దీసినదని యనవచ్చును. అతని వదననుధాకరమండలమును దర్శించుభాగ్య మబ్బెనేని యాతని వచనామృతధారావర్షమునం దడియునంతటి పుణ్యమఁ జేసికొంటమేని కొఱంతలెల్ల నణఁగంట భూలో కస్వర్గీయసుఖవింపనా! అయనవేరు వినినంతనే మంత్రాక్షరములచేత శించునట్లునాయుల్లమటయంతయు నెందోయడఁగినది. ఆమోమునందము,

నామేనిసొబగు, నావాలుచూపులు, నాయెలనవ్వు, నానడలహొయలు, నామాటలతీయందనము నొక్కసారి మనకుందేటపడ నామహాత్ముఁడు వచ్చి మనమధ్యమున నిలిచినపక్షమున నిందచ్చాలుని చేతికీలు బొమ్మవలె నేను విశ్వమునంతయు మఱచి యానందవార్ధి నోలలాడనే? అబ్బా భగవంతుఁడగు సూర్యుఁ డెంతొకుం గుంకఁడేమి? అయ్యో చెలీ! యీదినమున సూర్యుండస్తమించుట యుండునే?" అని కాముకజనముల కుచితమగు నాలాపములఁ జేయుచుండ రాగలతిక నవ్వుచు నిట్లనియె: "నిజమగు నాపరిరాకచే నీవట్లుండి మమ్ముం దలపఁజేతువు. పొద్దుపొవ్వటియట్లు తెలియుచున్నది. నీవేగిరిపాటున నీవిట్లు పరితపించెదవుసుమీ!" యని యుత్తరమిచ్చెను. ఎట్టెట్టో యాదినము ముగిసియుఁ గళానందుఁడిట్లె యీరీతి చందచ్ఛాలునిసౌభంబుఁ బరివేశించునని యెఱింగించుటకోయనఁ బ్రభాకరుఁ డపరవారినిధియందుఁ గ్రుంకెను. కళానంద సౌందర్యలోలకల హృదయములఁ గ్రిందుగొనియున్న మోహాంధకారము తెఱఁగున మహాంధకారము దిక్కులఁ గ్రిమ్ముకొనియె. ప్రియులనిమిత్తము తెలుపుచాటుననుండి మొగము లించుక యగపడఁ దొంగితొంగిచూచు సంగనామణుల చాన్పున నక్షత్రములు మినుకుమినుకుమని కానఁబడఁ జొచ్చెను. క్రమక్రమమున నగరమునన్న జనులు వ్యాపారములుమాని నిదురింపనేగిరి.

ఆకాలమున జరాసంధ శ్రీకృష్ణులకు మిక్కుటమగు పగయుండుటచే ద్వారకానగరమునుండి వేగులవాండ్రు వేలు మారువేసములతో వచ్చి గిరివ్రజమునఁగల్లు గుట్టు నెఱింగి పోదురను ననుమానముతో మగధరాజు బొటసారులఁ జక్కఁగ బరీక్షింపనలయుననియు వారిచర్యలు మాటలు ననుమానాస్పదములుగ నుండునేని వారింబోనీయక యూరాత్రి నిలుపనలయు ననియు నారక్షకభటులకుఁ గఠినమైన యుత్తరువుల నిచ్చియుండె. అందుచే ముఖ్యముగా రాత్రులందుఁ బయనమునేయు

బాటసారులను రాజభటులుపట్టి బాధింపక విడుచుటలేదు. టక్కరితన
ములయందు మహానముదుర్లగు కోరకకాణభూతు లనునిరువుర వెం
టఁబెట్టుకొని కళానందుఁడు ద్వారకానగరమును బాసి నిరంతరప్రయా
ణముల గిరివ్రజమునుజేరి యేరికిం గానఁబడుట కిష్టములేక యూర
నందఱుఁ దన్నెఱిఁగినవారగుట రాత్రి పురముఁ బ్రవేశించి క్రొత్తగా
నక్కడకు వచ్చియుండి తన్నెఱుఁగని యొక బ్రాహ్మణుని యింట దిగి
మరునాఁడు పగలు కోరకునిచే సౌందర్యతిలకకు తనరాకఁ జెప్పఁబుత్తెం
చెను. ఆసందేశము నిదివఱకు మీరలు వినియున్నారు. నాఁటిరాత్రి
కళానందుఁడు తత్సేవకద్వయముతోడఁ జంద్రపాలుని గృహముజేరఁ బ
యనమై యొక్కయెద్దుబండినెక్కి రాజభటులచేతఁ బరీక్షింపఁబడకుండ
పోవలయునని యోజించుచు నందుఁ బండుకొనియెను. బండివానికి కోరక
కాణభూతులు వచ్చుచుండిరి. బండివానికి గమ్యస్థానముఁ దెలియఁజెప్ప
కయే వారు శకటముం దోలించుకొని పోవనాగిరి. అట్లరుగుచుండఁ
గొంతకాలమెడ రాజభటు లాబండిని దూరమునఁ గాంచి తమవైపు వ
చ్చుచుండుటఁ జూచి కాణభూతి కళానందునితో ''నయ్యా! మీరు
మాటలాడవలదు. రాజభటు లిటువచ్చుచున్నారు. దీని కుపాయము
నేను గోరకుఁడును బన్నువార" మని మెల్లగా ననులోపల రాజభటులు
సత్వరమున వచ్చిరి. ఆంతికమున్న కాణభూతి '' హాతండ్రీ! మాగతి
యేమిచెప్పితి" వని కన్నీరు దుడిచికొనుచు నేడ్వసాగెను. కోరకుఁడు
హా దైవమా! యెంతపనిచేసితి"వని తొమ్ముమోఁదుకొనసాగెను. రాజ
భటులువచ్చి పొదివి బండినిలిపి '' యెవ్వరు మీ రెందేగుచున్నా"
రని యదుగ బండివాఁడు నివ్వెఱపడి చూచుచుండెను. సేవకులిరువురు
పెద్దపెట్టున నేడువఁజొచ్చిరి. భటు లత్యాశ్చర్యముతో దానికిఁగారణము
నడుగ వెక్కి వెక్కి యేడ్చుచుఁ గాణభూతి యిట్లనియె. '' అయ్యా!
యీశకటము మాతండ్రి, కడుమృదుస్వభావుఁడు, వీని నొకగడియ త్రిందటఁ బురుగు

ముట్టుకొన్నది. నోటమాట లేదు. చికిత్సనిమిత్తము విషవైద్యుని యింటికిం గొనిపోయెదము." అని నేలఁబడి యిరుగురును దొర్లి రోదనము చేసిరి. రాజభటు లది నిశ్చయమకా వగచి పొమ్మని పెలవిచ్చిరి.

పదియవ ప్రకరణము.

పొద్దుగ్రుంకినది మొదలు రాగలతిక తనచెలి వసియించు మందిరము నెంతయు నలంకరింపఁదలఁచి పెక్కుదీపములు వెట్టించి పటములు బొమ్మలుఁ మొదలగువానినుంచి యింక ననేకములగు చిత్రములఁ దేరఁబంచి తనచెలి హృదయమునుండి నెవ్వగను బాపినచందమున మందిరముననుండి మాలిన్యముందుడిచి పాఱువైచి యామె మొగము చందమున మందిరముగూడఁ గమనీయవిలాసవంతముగ నగపడఁ జేసెను. అంతతోనిలువక సౌందర్యతిలకకుఁ గమ్మసంపఁగినూనెతోఁ దలదువ్వి జాళువాపసిడినగలు వెలువకెక్కు రతనాల సొమ్ములు వెట్టి కైసేసి యెంతటి నియమముఁగై కొన్న విరాగిమనస్సునైనఁగలంపఁ జాలి కామునిచేతి బాకుచాయనున్న తనచెలిసోయగముఁజూచి తానెయక్కజమందిదృష్టిదోషము దగులునను భయమునఁ బలుమాఱు లాచాయంజూడమానెను. భోజనానంతరమునఁ గొంతసేపు కూరుచుండి తల్లియు నితరబంధువులును మేలుకొనఁ జాలక లోనికరిగి నిదురించిరి. సౌందర్యతిలకయు రాగలతికయు నిదుర యనుదాని నెఱుఁగక తెప్పవాల్పకయుండిరి. చీమచిటుక్కుమన్నఁ బ్రియుఁడరుఁదెంచినాఁడుగదాయని కలవరమొందుచు నట్టిధ్వనికిఁ గారణమరసి రమ్మని రాగలతిక నంపుచు, నిమిస మొకసంవత్సరముగఁ గడపుచుఁ దీవ్రమైన యుత్కంఠతో నాయిందుముఖి యెద్దియుందోఁపక కామకజనమున కనుభవైక వేద్యమయిన మనశ్చాంచల్యమునకు లోనై యుండెను. జామురాత్రియైనది

మొదలుగ రాగలతిక చంద్రశాలనుండిదిగి కవాటమునొద్దఁ గూరుచుండి, మార్గమున నెవ్వరుపోవుచున్నఁ దలుపుఁదెఱచి కనుంగొనుచు నెంతయేని మెలఁకువతోఁ గావలియుండెను. ఇంతలో నాకశకటము దడదడఁ బరుగెత్తుకొనివచ్చి తమయింటి ముందర నిలుచుటయు, నందుండి యొకపురుషరత్నము వెడలి వచ్చుటయు, వానివెంట నిరువురుసేవకులుండుటయు, వారు బండివానికిఁ గొంతసొమ్మిచ్చి వానినంపి, పిమ్మటలోనికి రాఁబోవుటయుం గాంచి రాగలతిక తలుపుఁదెఱచెను. వారుమువ్వురును మాటలాడకయే లోనంబొచ్చిరి. అరాగలతికయుఁ బలుకకుండ కవాటము బంధించెను.

రాగలతిక కళానందుని గుఱుతుపట్టి "అయ్యా! జ్ఞాపకమున్నదా!" యని యడిగిన నాతఁడు లేనగవు మొగమునఁ దోప "నాకేల జ్ఞాపకముండకపోవు" నని యుత్తరమిచ్చెను. పిమ్మట కోరకశాణభూతుల కిరువురకుఁ బండుకొను నిమిత్తము చెఱియొక పక్కఁ జూపించి యందు విశ్రమింపుఁడని వారితోఁ జెప్పి కళానందునిజూచి "దేవరవారు మేడమీఁదికి వేంచేయనలయునని చిఱుతగవ్వతో మెల్లన ననియెను. తాను ముందునడువ నారంభింపఁ గళానందుఁడు నెంటఁ బోవుచుండ శకటము తమ వాకిట నిలుచుటయు భోగసుందరి యెఱింగి సౌందర్యతిలక యెన్నఁడరముగాని యానందముతో మేడమీఁదనుండి యామహత్కృ డెపుడుతనకనులకఁబడవు దీర్ఘనని యువ్విళ్ళు లూరుచుండె. రాజనందనుఁడు సోపానములు మెల్లమెల్లగ నెక్కి మీఁదికి వచ్చుచున్న ధ్వని నాలకించుటతోడనే తీన్రమైన యుత్కంఠచే నీసుందరాంగికి గుండియలు కొట్టుకొనసాగెను. అంత నారాజకుమారుఁడు మహానంద భరితహృదయుఁడై తానంతిదనుక నెక్కటొక్కటిగ దాఁటివచ్చిన పెక్కుచిక్కుల చాపున మెట్లదాఁటి వచ్చి కట్టెదుటఁ దనపై జరానంధున కసూయవొడముటకుఁ గారణంబై చిరకాలమునుండి హృదయస్థితమై

నేఁడు తనమనోరథము ఫలించిన చాడ్పునఁ బ్రత్యక్షమై దీపికా మధ్యమున నిరుపమానదీధితుల వెడలఁజిమ్ముచు జగన్మోహనావతారమోయని భ్రమఁ గలుగఁజేయు నామందయానం గనుంగొనియె. కనుఁగొని లావణ్యామృతము స్రవించు వదనసుధాకరమండలమును, సిగ్గునృత్యముచేయుచున్న విశాలపుండరీకలోచనములును, విరహవ్యధాగ్నిజ్వలఁ గృశించి వన్నియదేని నెమ్మనిబంగారుచాయయు, నిచ్చనచ్చిన తెఱఁగున ననుభవింపుమని రెండుకన్నులఁ జెప్పించి తాను నివ్వెరపడి నిలువఁబడియె. అబ్బాలికయు రాకొమరుఁడు లోనికి వచ్చుచుండ మొగమునందము కొంతసేపు సోగకన్నులమురిపెముఁ గొంతసేపు వెడఁదయొమ్మపేర్మిఁ గొంతసేపు దీర్ఘబాహులపొలుపుఁ గొంతసేపు తనివితీరియుఁ దీరినట్లు గనుంగొని యాతండు డగ్గఱినతోడనె సిగ్గుపెంపునఁ దలవాంచి మేలుతూపులఁ బోలు వాలుచూపుల కందనంతవఱకు నాస్యపంకజమారుని లావణ్య మనుభవించుచుండెను. రాజకుమారుఁడు నివ్వెరపాటు తన్ను విడిచిపోవుటయు రాగలతికతో నెద్దియో మాటలాడ నుంకించుచుండ నింతలో యొకపీఠమునై చి నామె వానినం దాసీనుంగమ్మని ప్రార్థించెను. ఆవేడికోలు నంగీకరించి కళానందుఁడు పీఠముపైఁగూర్చుండియేతెంచిన పుడమిటకుఁ దోఁపకునికి నూరకుండెను. పరస్పరా లోకనముల నెఱతయుఁ దనివిదీర్చుకొనుచున్న యాపసుచువాండ్రి నిరువురను జూచి యామెకన్న నాతఁడె చక్కనివాఁడొ వానికన్న నాయమ చక్కనిదియో నిశ్చయింపఁజాలక యట్టియసమానసూపసమేతములగు వారిశరీరములు పార్వతీపరమేశ్వరులలాగున నెన్నఁడేని దాంపత్యవిధిచేఁ గలసికొను భాగ్యమబ్బునే యనుకొనుచు నింతటి చక్కఁదనము విధాతసంఘటింపం జాలెనో యని యక్కజ మొందుచుండెను. అంతఁ గొంతసే పందఱు నూరకున్నఁ గళానందుఁడు రాగలతిక నుద్దేశించి "మీచెలి సుఖముగానున్నదా? పాపము భూజ్యులైన వందిపాలునకు సేవనుండినట్లి

కష్టము సంభవించినది. అయినను మీరు వగవఁబనిలేదు. స్వల్పకాల మున మీయప్ప మఱల మీకగపడఁగలఁడు" అని పల్కెను. ప్రియుఁ డూరడించుచుండ నాయెలనాఁగకుఁ దండ్రివృత్తాంతము జ్ఞప్తికివచ్చెను. కనుగొలఁకులనుండి వెచ్చనిబాష్పము లురల నామించుఁబోఁడి యించుక దుఃఖంప నప్పటికి హృదయముకరఁగి కళానందుఁడు నిజపీఠమునుండి లేచి యాచివురుఁబోఁడి దగ్గఱకుంజని కస్నీ రుత్తరీయాంచలమునం దుడిచి వగవవలదని బుజ్జగించి చల్లఁదనమునకు తావగు నామె పాణిపద్మ ముం గేలఁ బట్టి తన సమీపమునం దొకపీఠముపైఁ గూరుచుండఁ బెట్టుకొనియెను. ఆకరస్పర్శసుఖముచేత వారిరువురును హాయిహాయి యని యానందమునువెల్లువను మునింగిరి. అంతకు మున్నెవ్వ రెట్టిభంగుల నూఱడించినను బితృవియోగ దుఃఖమునుండి తేరని యాయబల దా ఱుపండులఁబోలు ప్రియవచోరచనలచే నాశ్వాసింపఁబడి నెవ్వగమాని తత్కరస్పర్శనమున నలమట యొటకేనియుంబోవ సంతోషాయత్తచిత్త మున నుండెను. రాజనందనుఁడు సలిపిన యాయాదరణముచేఁ గొం డొకపరిచయము జనవు గాంచి యాకలికిమిన్న మును దన్నలమినసిగ్గుపెం పునువిడిచి తలయెత్తి యాతఁ డడిగినమాటల కొకవిధముగా నుత్తర మొసఁగుచు మఱల నెక్కొయెడ లజ్జించుచు ననేకావస్థలకు లోనై యుండి నడుమ నొకసారి యిట్లనియె. "రాగలతికా! ఈచుపాత్ముఁడు మనపురము బాసినది మొదలు నింతదనుక నెందెందువసియించె నేమేమి యెనర్చె నదియెల్ల నీవు వినుట కుత్సహింతువని తలంచెద." అనవు డు రాగలతిక తచ్చరితము నెఱుఁగఁజెప్పమని వేఁడుకొనియెను.

ప్రియురాలి నోటనుండి యంతమాత్రిపుమాట వెలువడునా యని కనిపెట్టుకొనియున్న ప్రియుఁ డామెయూనతి శిరసావహించి యిట్ల నియెను. "కరుణాద్భుతరసముఁ గునికిపట్టగు నాచరితము నంతయు మీకుఁదెలిపెదఁగాని ముదుసలియైనను నామీఁదనే తన యాసలెల్లనిలిపి

నాళయి కంటికి నేలకు నేకధారగా నేడ్చు మాయమ్మ జీవముతో నున్న దా! పుత్రశోకపీడితయై మందభాగ్యురాలగు నామె నిరాశచే బెంగ పెట్టుకొని మాతండ్రింగలసికొన్నదా! ఆవార్త ముందుగా నెఱిగించి నాసందియము నాపవలయును." అని దీనాననుండై యదుగుటయు రా గలతికాగుణోత్తమ లైకకంకణముగ ధారుణీదేవిగారు గుశలముగాను న్నారు. రేపటియుదయమున మీకామెదర్శనము రహస్యముగ నగు నట్లుచేసెద" మని యుత్తరమిచ్చిరి. ఆపలుకులువిని సంతోషితాంత రంగుడై యాకుమారపుంగవుడు తనయుదంత మెఱిగింపఁగలఁతి యిట్లనియె.

"కళ్యాణీ! నాపాలి పెన్నిధియు నానోఁచిన నోములపంటయు నాయదృష్టదేవతయు నగు నిన్ను జరాసంధుఁడు రణాంగణమున కిప్పింపఁద లఁచినవార్త నాచెవింబడియె. అయ్యదివిని నేను శ్రీకృష్ణసహాయ మున నామనోరథసిద్ధి నొందఁగలనని ద్వారకానగరమునకుఁ బోవసమక ట్టి యాదవప్రభయనము మాయమ్మవిని నప్పుడ మృతినొందునని పా టలీపురమునకుంబోయి వచ్చువాఁడనని" యామె సెలవుగైకొని ద్వార క కరిగి నందనందన చరణారవిందముల సందర్శించితిని. అతఁడు నాకభ యహస్తమొసంగెను. అందుచేతనే కాదె యచ్చటనుండి నీకు మొగ లియాకుటుత్తరము వ్రాసి యొకసన్యాసి కిచ్చి పూలవర్తకున కిమ్మని" యనిపితిని. అది మీకందెనేమో నేనెఱుఁగ. నాఁడు గొరువంకను నేను దెచ్చి నీకిచ్చినపుడ నాచిత్తము నీయందుఁ దవులొత్తుచుండి యెంతమరల్చిన మరలదయ్యె. అపరిచితదర్శనముకాని రెండవమాఱు మనముకలసి ముచ్చటింప నవకాశమొనవదయ్యె. కాని నాగవల్లి రెండుమూఁడు సారు లు నాకడకరుదెంచి నీడెందము కళానందునిపై హత్తియున్నదని శ్రీవణా నందముగఁ జెప్పి నన్ను గృతకృత్యుని జేసినది. అట్లు నాగవల్లిముఖ ముననీమనసు జూడకట్టియే కాదే నే నుత్తరమువ్రాయ సాహసించితి'

అని నుడివి యనంతరము తాను ద్వారకనుండి బయలువెడలుటయుఁ గృష్ణసందేశము నిందప్రస్థపురమునఁ బాండవాగ్రజునకు విన్నవించుటకుఁ దానరుగుచుండ మార్గమధ్యమున శాల్వుఁడు మృతినొందుటయుఁ దన్ను జేదిరాజు సేవకులు చెఱబట్టుటయుఁ దానక్కడఁ బెక్కుసిలుగులఁ బడుటయుఁ గొన్ని నాళ్ళకు జరాసంధునిపాలనుండి జాతవేదుఁడువచ్చి తన్ను వెంటఁబెట్టుకొని వచ్చుటయు మార్గమధ్యమునఁ దాము ద్వారితప్పి ద్వారకకుఁ బోవుటయు నచ్చట నందకుమారుఁడు దన్ను విడిచిపుచ్చుటయుఁ దాను గోరక కాణభూతులతోఁ వచ్చుటయు లోనగు చరిత్రమెల్ల యిందుమతీచరిత్రాఖ్యానములతోఁ రసపుష్టిచేసి మైపై గుణోత్తమకు రాగలతికకు నాశ్చర్యము శోకమును గలిగించి కట్టకడపట నంతకుమున్న మాయాసముద్రములగు కోరకకాణభూతులు తన్ను బండిలోఁ బరుండఁబెట్టి రాజభటులకుఁ దెలియకుండఁజేయ వారు పన్నినయుక్తి నుగ్గడించి కపులు పగులునట్లు వారిని నవ్వించెను. ఆ నవ్వులయినవెనుక మరలఁ గళానందుఁడు సౌందర్యతిలక మొగమువంకఁ దన నెమ్మొగముఁ దిప్పి యిట్లనియె. "ఓమంజువాణీ మండువేసవియం దాములేనుఁగు చల్లనినీఁగుఁదెచ్చి జతరమునందు నిలువయుంచుకొని తాప మెక్కుడయినతఱి నానీరు నాసానాళములను బీల్చి పయినఁ జల్లుకొని సుఖించునట్లు మన తొలికలయిక నాఁడు నీవు నాపైఁ బ్రసరింపఁజేసిన వాలుఁజూపులు, లేతనగవులు, సిగ్గుపెంపులు, గారాబుమక్కువలును జ్ఞప్తికిఁ దెచ్చుకొనియేసుమీ సంతాపము నెందునపుడెల్ల నేనూఁటనెంది యిన్ని నాళ్ళు ప్రాణములు మేనిలోనుంచుట. శిశుపాలునివీట నాపడినయలమటయు మార్గమధ్యమున నన్నలయించిన మనఃక్షోభము, జరాసంధుని కతనంగల్గిన యలజడియు నేఁడుగదా నీము ఖారవింద సందర్శనమునను నయనారవిందకటాక్షవీక్షణమునను గరార విందసంస్పర్శనమునను దీఱి తాపత్రయశూన్యుఁడగు మకుటనిచందమున

హాయిగా నున్నవాఁడను." అనిచెప్పి యూరకున్న కళానందునితో మెల్లమెల్ల రాగలతిక తానంపిన మొగలియాకుజాబు సన్యాసి పూలవర్తకుని కొసఁగుటయు నాతఁడు నాగవల్లి కిచ్చుటయు నది వేదమునలి వాని నిమిత్త మొరులకు దానినెఱుఁగక విక్రయించుటయు దానికై తాను నెవ్వగఁబొందుటయు నాగవల్లి యిల్లువిడిచి భయంబున నెందేని జనుటయు నెట్టకేలకు యోగిని దానిం దమకుఁ బంపుటయు నాదిగాఁగల వృత్తాంతముంజెప్పి యిట్లనియె. "నేఁడు మాచెలి మిమ్ముఁ గాంచినక తన బ్రదికినది. ఇది మీయది. మీనిమిత్తముకాదె యట్టితండ్రి చెఱలోనుండుటకయిన నంగీకరించినది. ఇంక మీరెందు నరుగవలదు. పూజ్యులయిన చంద్రపాలుఁడు కన్యాప్రదచ్చి మీవివాహము సేయు నంతదనుక రహస్యముగ మీరిందుండవచ్చు. మిమ్ముంవిడిచి మాచెలి క్షణమేనియు మేన నుసురులు నిలుపనోఁపదు" అని చెప్పిన సౌందర్యతిలక తలవంచి నాచెలి నాహృదయమునం దున్నదానికన్న వ్యతిరేకమేదియుం జెప్పలేదు. చెఱనుండి మాతండ్రిని మనోవ్యధనుండి నన్నును విముక్తులను జేయుటయె యార్యపుత్రుని పనులని నాకుందోఁచుచున్నది" అనిపలికెను.

ప్రాణేశ్వరిహృదయము తనకుఁ జెల్లమైనందులకు మహానందభరితుఁడై కళానందుఁడును, బాణినాయకుమతము తెలిసినదను సంతసము చేతఁ గుతూహలాయత్త చిత్తుఁడై సౌందర్యతిలకయు సంతృప్తమానస్కులై చాలపొద్దాయెనని యారాతిని నిదురింపఁదలఁచిరి. అంతట హంసతూలికాతల్పముమీఁదఁ గళానందుఁడు పవ్వళించి గుండియపైఁ జేయి వేసికొని నిద్రించెను. సౌందర్యతిలకయు రాగలతికయు వేఱొకపాన్పుపై నిద్రిపోయిరి. మఱునాఁడు తెపకడ రాగలతిక పడకవిడిచి ధారుణీదేవియొద్దకుఁ బోయి కపురహస్యముగఁ గొడుకురాకఁజెప్పి యామెందోమొగినవచ్చి చిరకాలవియోగవ్యధచే బీడితులగు తల్లిని గొడుకును గలపెను.

వారొండొరులఁగాఁగిలించుకొని కన్నీరు వెట్టుకొని యింకను దుఃఖించి కొంతవడి కూరడిల్లి యొండొరుల కష్టసుఖములను జెప్పుకొనుచుఁ గూరుచుండిరి. చందర్విపాలుని భార్యలోనగువారు కళానందునిగాంచి సంతసించి వానితల్లినిగూడ నండె యుండుమనిపార్థించిరి. ధారుణీదేవియు నందుల కియ్యకొనియె.

ఇట్లు చాలాకాలమున్నకైన వారికలయిక సార్థముగునట్లు పలుపిండి వంటలుగల విందులచేతను, వాసనాపానములచేతను, లీలోద్యానవిహారములచేతను, శాస్త్రవ్యవీణాగానముచేతను, వివిధ కథాప్రసంగములచేతను, చమత్కార వచోరచనలచేతను, పరస్పరవిలోకన కుతూహలముచేతను సాగటాలుమొదలగు నాటలచేతను, జిత్తరువులుమొదలగు విన్నాణములచేతను దినమొక్కనిమిషముగఁ బ్రొద్దులుపుచ్చుచు సకలమనోవ్యధలు మఱచి తమ్ముఁదామె మఱచి పరిపంచమేమఱచి యాజవరాలును రాకొమరుఁడును వేడుకల వెల్లిని మునిఁగి తేలుచుండిరి.

పదుకొండవ పరికరణము.

గిరినర్విజనగరమున జనులందఱు నొకనాఁడు మిగుల నద్భుతరసమున మునిఁగియుండిరి. ఇది కరమాశ్చర్యమనువారు నిట్లు లెన్నఁడేయుగమునఁ గనివిఁదమనువారు, నిది మాయయనువారును, మాయయైన నిన్ని నాళ్లు డాగునేయనువారు, నీసారితో నిజమంతయుఁ దెలియుననువారుఁ దేలుట కేమున్న దిట్టివానియందుఁ దమకు విశ్వాసము లేదనువారునై పరిజలు గుంపులుగుంపులుగాఁ గూడి ముచ్చటలాడఁజొచ్చిరి. శర్వాణీ పరిసాదమున నాగతానాగతములెల్ల నెఱిఁగి తన్నడుగవచ్చిన జనులకుఁ దెల్పి దివ్యమైన తనపజ్ఞ లోకమునఁజాటి కొండొకకాలముకిందట

నంతర్ధానమునొందినయోగిని కర్మిమ్మరఁ దత్పురమునఁ బ్రవేశించుటయే యాకలవరమునకుఁ గారణమని చదువరులూహించవలయును. చాలకాలముకిందటఁ దనయొద్దనుండి మహారాజుగారి ముద్దుబిడ్డంగరమును, దనకు పుత్రసంతానముగ లభించిన మొగలియాకుజాబును గైకొని కైలాసమునకుఁ బోయివచ్చెదనని చెప్పి యరిగినయోగిని వెండియుఁ దమనిమిత్తము వచ్చినదని విని రణార్ణవుఁడు తనవిశ్వాసము ముమ్మడిగా నాశుభవర్తమానము నుజరాసంధునకు విన్నవించి యాజ్ఞేని యనుమతిఁబొంది మఱునాఁటి రాత్రి తద్దర్శనార్థమేగెను. యోగిసింయు మున్ను దాను వసియించినచోటనె బసచేసియుండి తనశుశ్రూషనిమిత్తము వెనుకఁ దన్ను సేవించిన దానినరావించి తన్ను బ్రశ్నములడుగు వారలకుఁ గానఁబడకుండ నెప్పటియట్ల యవనికచాటున నుండియె యుత్తరములు చెప్పుచుండెను. ఆమహానుభావురాలు తన్నగరమునకు వేంచేసిన నాఁటిరాత్రియుఁ మరునాటిరాత్రియుఁ దమభావిశుభాశుభములఁ దెలియఁగోరి బహుజనులువచ్చి యామె నడిగి తృప్తినొందిన యంతరంగములతోఁ నరిగిరి. అందఱు జనినపెనుక రణార్ణవుఁడు కడుసాగసు మిగులు వేషముతోఁ నరుదెంచి పరిచారికచేత సన్మానింపఁబడి యొకపీఠమునైఁ గూర్చుండి యొకగడియసే పూరకుండి యనంతరము వినయసమన్వితుఁడై చేతులు జోడించి యిట్లనియెను, "ఓమహాదేవి! నీవు సాక్షాత్పార్వతీమహాదేవివి. నీచరణారవిందములను గన్నులపండువుగఁ గనుఁగొన్న వారికి మరల జన్మదుఃఖములుండవు. కొందఱు మొఱకులగు జనులు నీవు రాక్షసాంగనవనియు మమ్మువంచించిపోతివనియును వచింపరానిదుష్ప్రలాపము లాడి దోసము మూటగట్టుకొనిరి. ఇంతటి ప్రజ్ఞానిధి మహిమాధ్యవైన నిన్నట్లు లనుటకు వారినో రట్లులాడెనో తెలియదు. నీవు కైలాసముననుండగా నచ్చట నేమిజరిగిన దో మావిషయమై యేమివచ్చినదో తెల్లముగ నెఱిఁగింపవలయునని దీనముగఁ బ్రార్థించెను.

భయమును భక్తియు విశ్వాసమునుగల యాప్రార్థన చెవిఁబడు టయు మోగిని తెరచాటుననుండి రణార్ణవున కగపడకయే కెవ్వుననఱచి పండ్లు పటపటఁగొఱికి మహాగ్రహాయత్తచిత్తయై యిట్టులనియె. "హా దురాత్ములారా! పౌరజనపదహంతకులారా! మందభాగ్యులరగు మీ రందఱు నామహాగ్రహముఁజేసి హంతాస్తులై తిరిరా! ఏమేమి! మేము వంచనార్థమై వేంచేసితిమనియు రాక్షసాంశమున జనియించితిమనియుఁ గొందఱు దురాత్ములు కాఱులఱచిరా! ఆపాపాత్ములెవ్వరో యెఱిఁగింపుము. ఆదుష్టకష్టజనంబుల నీక్షణమే మదీయదారుణ శాపోపహతులఁ జేసెద. చెప్పవేని నిదెచూడు పురాంతక మురాంతక బలాంతకు లడ్డమ్మచ్చి ననుసరే యీమగధరాజ్యమును మహారణ్యము గావించెదను. ఈగిరివ్ర జపురము భస్మీభూతము గావించెదను. ఈజనమెల్ల మహానరకకూపము లఁ బడునట్లు మదీయయోగసంపాదితమగు మహామహిమావిశేషమున శపియించెద. అట్లాప్రజలు ప్రేలుచుండ నీవు నీరాజు నేమైరిరా? మీ రాజు పశువా? నీవుపశువువా! వారినివారించి శిక్షాభాజనులను జేయలే దా! ఇదెచూడు సకలజననిర్మూలనమున్నకై సంకల్పించెదను. "అని మహానాదముగల యొకగంట గణగణవాయించి "ఓం భైరవాయనమః, చండికేశ్వరాయనమః, రుద్రాయనమః, మహాకాళేశ్వరాయనమః, త్రిపు రాంతకాయనమః" యను రుద్రనామస్మరణ జేయునప్పటికి రణార్ణవుఁడు మహాభయావేశమున ఁబెదవులెండిపోయి మాటరాక యుండ మేనెల్లఁజె మ్మటగ్రమ్మ గడగడవడఁకుచుఁ జేష్టలుడక్కి యుండెను. పరిచారిక యింత లో లోనికరిగి "అమ్మా! పాపమీతఁడు మీకుఁ గడుభక్తుఁడు. వీనిని ల్లయిన సైరింపవలయును. కడుదీనుఁడై చేష్టలు దక్కియున్నవాఁడు సుఁడీ!" యని మనవిచేసి యీవలకునచ్చి రణార్ణవునితో "నోయీ యామెపాదములపైఁ బడి శాపోపహతులరు గాకుండ నిన్నును నీరాజు ను రక్షించుకొనుము" మనియెను. అతఁడును లేచి యుత్తరీయము వీపుకుఁ

జుట్టుకొని యీమెయడుగులు తెర కీవలనుంపుమని ప్రార్థించి యీమె యట్టుసేయ నాచరణంబులంబట్టుకొని భయమున వడఁకి యేడ్చి క్షమించితినని యోగిని యనునంతకును విడువకుండెను. యోగినియు వానిని క్షమించి ప్రసన్నయై యనంతరము వానితో నిట్లనియె. "ఓయీ! నాకలుకవొడమించినవా రిక్కడకురారు. నాదయకుఁ బాత్రులగువారు మహాదైశ్వర్యములఁ ననుభవింతురు. నేను మీరాజ్యమున కత్యంతహితము నాపాదింపఁ దలఁచుచుంటిని. నేను శైలాసమునకుఁ బోయినపు డచ్చట జరగినచిత్రములు వినుము. భక్తవత్సలుఁడగు శంకరుఁడు భవానీసమేతుఁడై యొకనాఁడు కైలాసముమీఁదఁ బ్రమథగణములు, వేలుపులు నింద్రాదిదిక్పాలకులు నారద వశిష్ఠ జామదగ్ని మార్కండేయప్రముఖులగు జడదారులు పరివేష్టింపఁ గొలువుదీర్చియుండె. అప్పుడు వినయనయభయసంభ్రమములతో నేను నాసభామధ్యమునకుఁ జని ముందు మహామహేశ్వరులకు నవలఁదక్కినవారలకు జోహారొనర్చి నిలిచియుండ శంకరుఁడు నన్ను గూరుచుండుమనియె. పార్వతియు నామహిమ మెఱుఁగుటచేతఁగాఁబోలు నన్ను బ్రత్యేకముగాఁ దనయొద్దకురమ్మని యొక పీఠమువేయించి కూరుచుండఁజేసి నన్ను వేయివిధముల నుగ్గడించె. ఆపలుకులువిని దిక్పాలురు దమకెన్నఁడును జరగనిగౌరవము లభియించుటఁజేసి యందఱు నక్కజమునొందిరి. అగొడవ లేటికి మనవిషయమై చెప్పెద నాలకింపుము. మేమందఱ మచ్చటనుండ భవాని మహేశ్వరు నుద్దేశించి దేవా! కృష్ణజరాసంధుల బలతారతమ్యముల నీవఱకుఁ గొంతసెలవిచ్చితిరి. వారిలో గెలుపోటము లెట్లు సేకుఱునో యానతీయరే యని యడుగఁ గరుణాంతరంగిత హృదయుఁడై దేవదేవుఁడు పెదవివిచి యిట్టులనియె. దేవీ! జరాసంధుఁడు మహాబలసంపన్నుఁడు, కృష్ణునకు బాహుబల మంతగాలేదు. కాని బుద్ధిబలమెక్కుడు. అందుచేత నిదివఱకు మగధరాజుచే నిరువదిరెండక్షౌహిణులు లోడైనను. ఈవర్ష్యాయము మాగధవాసుదేవులకు ఘోరయుద్ధము వాటిల్లు.

పాప మందుఁ గృష్ణుఁడోయమ. యాదవకులము నాశనమొందును. ఇది భూలోకమునందుఁ దెలియరాదు. మునులారా! మీరెవ్వరెందు నిది నోఱుజాఱి యనవలదుసుఁడీ!" అనిపలికెను. అందఱు నాశ్చర్యరసమగ్నులైరి. కొందఱు దుఃఖితాత్ములైరి. తరువాతఁ గొన్నిప్రసంగములు నెఱపి మహేశ్వరుఁడు నాటికిఁ గొలుపుచాలించెను. నేనక్కడనేయుండి సుగధరాజు వన్నినిపినాఁడని యుంగర మానవాలుచూపి యూమొగలియాకు టుత్తరమువాసినవానిపే రడిగి యింకను గొన్నిరహస్యములనడిగి తెలిసి వచ్చితి. అవియెల్ల వెంటనేచెప్పరాదు. ఇక్కడనయుండి కొన్నిదినములు జగగుటయు నంతయు మీరాజుతోడనే స్వయముగఁ జెప్పెదను. ఇంక మగధేశ్వరుఁడు హాయిగానుండవచ్చును. తనయల్లుఁడైన కంసుని సంహరించిన మహాపాతకుని వధించి యత్యంతానందము నొందఁగలఁడు. కృష్ణుఁ డింక హతాసుఁడైనవాఁడని నమ్ముము.

అని కర్ణరంజనముగ నామెపలుక రణార్ణవుఁ డబ్బి తెలివొందిన మొగముతో "నమ్మా! కళానందుఁ డెన్నిదినములలోఁ బట్టువడును? సౌందర్యశీలకపొందు నాకు లభింపఁగలదా? ఆమె యింటికి హటము నఁబోయి యూబాలికను బలిమిమై రాజాంతఃపురమునకుఁ దెప్పించుకొన వలయునని మహారాజు యత్నించుచున్న వాఁడు. అది నిర్విఘ్నముగ నెఱవేఱునా? శ్రీకృష్ణుని వేగులవాండ్రలో గుగ్డివానివేసము వేసికొని జగమును వంచించువాఁడొక్కఁ డున్నాఁడఁట. వాఁడు మననగరమునకే వచ్చియున్నవాఁడేమో సెలవీయవలయును. ఉంగరమును మొగలియాకుజాబును నాకు మరల నిచ్చుటకిష్టమున్న ననుగ్రహింపవలయునని వేఁడుచున్నాఁడను" అని మనవి యొనర్చుకొని యామె యులిగి యేమిచేయునో యన్ని వడఁకుచుండెను. ఆనుమువు లాలించి యించుక చింతించి యోగిని యిట్లనియె. కళానందుఁడు బహుశః మీకుఁ బుత్రుఁడు. నీకాశన్నియ తప్పక భార్యయగును. మీరామెను బట్టుకొ

ని రాజాంతఃపురమునకు నిర్విఘ్నముగఁ గొనిపోవఁగలరు. కృష్ణుని చారులలో గుర్తిడివేసము వేసికొనినవాఁడు ముసలివానివలెఁ గానఁబడుచు సీపురవీధుల బిచ్చమెత్తుకొనుచు మిమ్ము వంచించుచున్నవాఁడు. వానిని సత్వరము బంధింపుఁడు. ఉంగరమును మొగలియాకును నీకుఁగొన్ని నాళ్ళలో నిచ్చెదను. నీవింక పొమ్ము." అని యోగిని ముదలయిచ్చుటయు రణార్ణవుఁడు మహానందముతో నారేయి దనకుఁ జందిసాలనందన చేకూఱినట్లు మురియుచుఁ బరవశుఁడై యిల్లుచేరెను. ఆరాత్రి నిమరించి మఱునాఁడు మహారాజును దర్శించి యోగినికడ నడచిన సకల ప్రసంగముఁ బూసగుచ్చినట్లు చెప్పి యామెమహత్త్వము గ్గడించి కృష్ణుని పరాజయము నిక్కువమని చెప్పెను. మహారాజాలకులకెంతయు సంతసిల్లి యోగిని భవానీదేవి యంశమునఁ బుట్టినదని నిశ్చయించి కృష్ణుని వేగులవానిం బట్టింపఁదలఁచి యోగినీదర్శనము దానుం జేయందలఁచి కృష్ణసంహారము దాను సేయఁగలుగుట కనేక విధములఁ బరమేశ్వరుఁ బ్రశంసించి యాదినము మొదలు భైరవపూజఁ దొలుతటికన్న నెక్కుడుగఁ జేయఁదలఁచెను.

ఇవి కడచిన రెండుదినములకుఁ గళానందుఁడు రాగలతికయు సౌందర్యతిలకయును మేడమీఁదఁ గూరుచుండి సరససల్లాపవినోదములఁ దేలుచుండ న్నాళ్ళాలిక చెలితోడ" యోగిని మరల నిక్కడకు వచ్చిన దఁట. ఈమె కరుణచేతనేకాదె యీమహాత్ముఁడు వ్రాసినలేఖ మనకందినది. ఈమె సర్వవేదియగుట నీమెను రెండు ప్రశ్నము లడుగవలయును. మాయప్ప చెఱునుండి యెప్పుడు విముక్తుఁడగుననియును" నని రెండవది చెప్పక సిగ్గునఁదలవంచి యూరకుండెను. కళానందుఁ డాభావము నెఱిఁగి చిఱునగవు నగియె. రాగలతికయు నెలనవ్వుతో "చెలీ రెండవప్రశ్నము నాకుఁ దెలిసినదిలే. నీవివాహమెప్పుడగునని వేగిరపడుచున్నదానవు. అమాట కనుంగొనుమనికదా! అట్లు యీరాత్రి నే

నందుఁబోయి నీమనోరథమును నెఱవేర్చెదను." అని ప్రియసఖికి సంతోషముగాఁ బలికెను.

ఆరాత్రి రాగలతిక జామయినవెనుక మెల్లమెల్ల యోగినీదశి నమునకుఁ బోయి యామె స్త్రీలకుఁగూడ దర్శనమీయక తెరచాటున నుండ సీనలఁగూరుచుండి యోగినికిఁ దనరాకఁ జెప్పిపుచ్చెను. పరివారజికతోఁ బరిచారిక రాగలతికరాకఁ జెప్పటయు నామె మాటలాడక ప్రశ్నములు పరిచారికామఖముననే విని దానితోడనే యుత్తరములు చెప్ప నిశ్చయించెను. రాగలతిక తనప్రశ్నములు రెండును బరిచారికకుఁ జెప్పె. ఆమె యోగినికి విన్నవించి యుత్తరముఁదెచ్చి యిట్లుసెప్పె. సౌందర్యతిలక కళానందునిఁ బెండ్లియాడుటనుగూర్చి నేఁజెప్పను. తండ్రి చెఱనుండి స్వల్పకాలమున విముక్తుఁడగు. కాని కళానందునకు గొప్పయాపద రానున్నది. అతఁడు మీయింట నున్నటుల నాదివ్యదృష్టివలన నేనెఱిఁగితి. ఈరాత్రి యాతనిని మీయింటనుండి యెందేనిఁ జనుమని యాతనితోఁ జెప్పవలయు. కాకున్న హానివాటిల్లు. తుదకంతయు శుభముగాఁ బరిణమించును. ఈపలుకు లాచెలికిఁ దెలియనీయవలదు. నీవింక జాగుసేయక పొమ్ము" అను నీమాటలు విని రాగలతిక విషణ్ణహృదయయై విచారముతో నొక్కయక్షుగైన నమువఁజాలక యేదియుందోఁపక యోగిని తమకు హితమునాచరించుచుననియు నామె పలుకులంబట్టి నడచుట కర్తవ్యమనియు నిశ్చయించి యింటికి వచ్చిచెలి యప్పటికి నిదురపోవుటచే నామెతో మాటలాడక కళానందునిబిలిచి, యావృత్తాంతి మంతయు విన్నవించి తక్షణమె వెడలుమని కన్నీరుమున్నీరుగా కొనుచుఁ జెప్పెను. కళానందుఁడు పిడుగడిచినట్టులు నిశ్చేష్టుఁడై కొంతసేపటికిఁ దెలివితెచ్చుకొని యోగినీకాణభూతులనులేపి వారికాసంగతి యెఱుఁగఁజెప్పి బయలుదేఱుమని నిదించుచున్న ప్రియురాలిచేయి త

వగుండియపై నొకమూట చేర్చుకొని చెప్పఁజాలక యిల్లువెడలి సేవకు లతోఁ బోవఁదలఁచి ప్రయనమయ్యెను.

పండ్రెండవ ప్రకరణము.

పూర్వమొకనాఁడు గిరివ్రజపురమునందు బిచ్చమెత్తుకొనుచుఁ గనులు గానక చెవులు వినరాక యూఁకలికి నకనకంబడుచు మంత్రికు మారుని బండికిందఁబడి కాలు విఱుగుటచేఁ గడుబాధపడుచుండ నా గవల్లి కనికరముపెంపునఁ దనచేతి పూలదండను, జెంపు నమ్మి వానికి సాయముఁజేసి పుండుమాన్పుటకు మంగలియింట విడుచుట మీరెల్లఁ జదివియేయున్నారు. ఆమెచేత సంరక్షితుఁడయిన యూనిరుపేదముదుకఁడు సుఖముగా నుండెను. కాని వానిరక్షించిన యూసాధుశీల, పూలచెండు విక్రయించినకతమునఁ దనచెలికి నింటికిఁ గడుదూరమై యే దేశాంతరములకోచని మరలఁ గనఁబడదయ్యె. ఆదీనుఁడు మంగలివానిసాయమునఁ గాలిమోఁదిపుండు మాన్పుకొని యెప్పటియట్ల కష్టయు మూఁకుడును జేతఁబట్టుకొని వాడలంబడి యన్నమడుగుకొని తినుచుఁ దనకే భారమైన యాజీవితము నెట్లో గడుపుచుండెను. అట్లుండి యొకనాఁడు వాఁ డుదయమున రాజవీధిలో నొక యింటిముందఱ నిలుచుండి వార్ధక్యముచేవంగిన తననడుము నిలుపఁ దనకష్ట యూఁతగొని యింటివారు లేదుపొమ్మనినను వినరామినో దైన్యము పెంపుననో యచ్చోటువాసి పోవక యింటివారిచేఁ దిట్లుదినుచు "నయ్యో నిలువఁజాల. కాళ్ళులాగుచున్నవి. ఇంచుక వార్పు నాకిచ్చి ప్రాణమునిలుపుఁడి" యని వేఁడుకొనసాగెను. వారెన్నిసారులు లేదనినను వాఁడు తొలఁగకునికి నాగృహాయజమానుఁ డొకపెద్దకఱ్ఱదీసికొనివచ్చి "యోరిముండకొడుకా! నీనిమిత్తమై తెల్లవారకముందే యెవరువార్చి సిద్ధముచేసినారురా!!" యని ధా

నితో వానిని మోఁదెను. తోడనె వాఁడు హా చచ్చితి! చచ్చితి!! నని నేలఁబడి యేడ్వసాగెను. చుట్టుపక్కలనున్న వారందఱును జేరి యా దురాత్ముని నిందించుచు నీదీనుని లేవనెత్తుచుండ నింతలో రాజభటులు పలువురు వడివడి నడిచివచ్చి "తొలఁగుఁడు. దారియొసఁగుఁడు." అ ని త్వరలో నాజనమధ్యమునఁ బ్రవేశించిరి. ఆనిఱుపేదవానిని రక్షిం చి వానింగొట్టినందుల కాగృహయజమానుని శిక్షించుటకు రాజభట లు వచ్చియుండురని తలఁచుచుండ వారిలో నొకభటుఁడు ముందఱకువ చ్చి యిట్లనియెను. "అయ్యా! ఈముసలివాఁడు మీరందఱునుకొనున ట్లు ముదుకఁడుగాఁడు. వీఁడు శ్రీకృష్ణుని వేగులవాండ్రిలో నొకఁడు. గిరివ్రజముసందలి రహస్యములు ద్వారకకుఁ గొనిపోవఁ దాను పడుచు వాఁడయ్యును గృష్ణమహిమచే వృద్ధునిలాగునఁ గానఁబడి యందఱకును జాలిగలుగునటులఁ బ్రవర్తించి లోకమును వంచించుచున్నాఁడు. వీని వంటి పాపాత్ముఁడు లేఁడు వీనింబట్టి చెఱలోనుంపుఁడని మహారాజు గారు మాకానతి యిచ్చినారు. తొలఁగి యావలకుఁజనుఁడు" అని కఠినస్వరముతోఁ బలుకు రాజభటుని జూచి పౌరులు వెఱచి యొక్కరొ క్కరుగఁ దొలఁగిరి. రాజసేనకులు వెంటనే యాముసలివానిం బట్టుకొని రారమ్మని లాగిన వాఁడు వారెవ్వరో కనుఁగొనఁజాలక యొక్కఁడికొక్కఁడి కని యడిగెను. ఆమాటకుఁ బ్రత్యుత్తరమియ్యకయె వానిని గెంటుకొని పోవుచుండ వాఁడు రోదనముఁజేయుచు "నయ్యో, యయ్యో! యెవ్వరో నన్నెత్తుకొని పోవుచున్నారు. రక్షింపుఁడు. రక్షింపుఁడు దైవమా! వీండ్రెవ్వరో రెక్కలు నొప్పియెత్తునట్లు నిర్దయాత్ములై ననుఁ గెంటి లాగుచున్నారు. తండ్రిలారా!" యని యార్చుచున్న రాజు నానతిఁ వెఱచి నోరెత్తఁజాలక యెవ్వరును దొంగిచూడక పోయిరి. ఆ దీనునట్లుచేయుటకుఁ గారణమేమని యెవ్వరేని యడిగిన మున్ను చెప్పిన మిత్రమె చెప్పుచు వారు వానిం దోడుకొని కారాగృహమునకుం

బోయి చంటిపిల్లవానిచందమున నొక్క పెట్టున నేడ్చువానిని జెఱలోఁ బెట్టి రి. పౌరులందఱు గుంపులుగూడి "కటకటా! వీఁడు కృష్ణుని వేగులవాఁడుకాఁడు. మొదటనుండియు సీపురమునందుండి తిరిపమెత్తుకొని బ్రిదుకుచున్నవాఁడు. ఇంతికన్న నన్యాయమేమున్నది. చీ చీ! జరాసంధమహారాజ పరిపాలన కరము ఘోరముగనున్నది. ఆముదుకనిజూడఁ గడుపు చెఱువగుచున్నదే! ఈదిక్కుమాలినవానివలన రాజ్యమునకు హాని కలుగునా" యని పలువిధముల వగచువారలైరికాని రాజభటులకును రాజునకును దమయెఱిఁగినదంతయు విన్నించు సాహసికులు లేరైరి.

అట్లు కళానందుఁడు రాత్రి కోరికకాణభూతులతో నిలువెడలి పోవుటయు మఱునాఁడు సౌందర్యతిలక తెపకడ మేలుకాంచి మనోనాయకునందుఁ గానక రాగలతికను లేపి యాతనివార్త లడుగ నదియు నించుక సంశయించి "అమ్మా! రాజకార్యములఁ గొన్నిఁటిని నీసేవ మునిమిత్తము ముచ్చటింపఁదలంచి ప్రియస్నేహితునియింటికిఁ బోయియున్నవాఁడు. ఈదినమునఁ దప్పకవచ్చునులే" యని యుత్తరమిచ్చెను. ఆపలుకులు వినిన గుండె జల్లుమనుటయు నాయెలనాఁగ "యది యెద్దియో మిషయనియు నిజముగ రాజకార్యమున్నయెడలఁ దనకుఁ జెప్పక పాటమున నింటినుండి రాత్రి లేచిపోవుట సంభవింపదనియు నెద్దియో యాతనికిం దనకుఁ గీడు రానున్నదని విచారించి యాకారణ మెఱిఁగింపు" మని రాగలతికను బహువిధముల వేఁడుకొనియెను. ఎంతబ్రతిమాలినను రాగలతిక తనకుఁ దెలియదనియు నాతఁడు కిమ్మఱవచ్చునని యు నాశ్వాసించుటయేకాని యోగిసేవచనములఁ జెప్పదయ్యెఁ. యోగిని యేమున్నదని యామె నొక్కయుగ శ్రీఘ్రకాలమున మీయిరుగురికు వివాహమగునని యామె యానతిచ్చెనని పలికెను. ఈపలుకు లెల్ల సౌందర్యతిలక చిత్తమున కాశ్చర్యము గొలుపఁజొచ్చెను. ఉత్సాహమంతయుఁ గళానందునిలోడనె పోయెనో యనుఁబట్లు బాలిక యెప్పటి

యట్లు దీనాననయై మునుపటికన్న నెక్కుడగు బెంగగొని యాపూటఁ సరిగ నన్నముదినక జాలిగొలుపుచూపులతో రాగలతికహృదయమున కత్యంతదుఃఖమును గలిగింపఁజొచ్చెను. ఆనాఁడు బాలిక తలదువ్వించుకొనక పుపుదోటయందుఁ దిరుగక వీణవాయింపక చిలుకలకుఁబంక్లుపెట్టక సన్యసించిన శృంగారదేవతవలెనుండి సాయంకాలమునఁ బ్రియుఁడరుదెంచుననునూహతో నెప్పుడు పొద్దుకుంకునోయని కనిపెట్టుకొని యుండెను. అట్లుండ నాలుగుగడియల పొద్దువేళఁ బుష్పకేతుఁడనుమంత్రి పదుగురు రాజభటులతోడను నలుగురు దాసీజనులతోడను జందనపాలుని గృహమునకువచ్చి నిలిచెను. రాగలతిక క్రిందనే యుండుటచే నాతని నుచితాసనము వేసి కూరుచుండవేఁడుకొని చంద్రపాలునిభార్య కతనిరాక యెఱిఁగించెను. ఆమెయుఁ దనభర్తకుఁ బ్రాణమిత్రుఁడైన యాతనిని సందర్శించి గుర్తిల్ల నిరుగుర్కుకొనఁజొచ్చెను. పుష్పకేతుఁడామెనుజూచి కంటనీరువెట్టుకొని యమ్మాయి యెక్కడనున్నదని యడిగెను. అప్పడందఱును మేడమీఁదికిఁజనిరి. వృద్ధుఁడైనపుష్పకేతుని గని లేచి సౌందర్యతిలక యొకచోనిలువఁ బుష్పకేతుఁడు బిడ్డా! కూరుచుండుమని యామె నొకపీఠముపై నాసీనురాలినిగాఁజేసి కన్నీరుతో నిట్లనియె. ''అమ్మా మీతండ్రిగారి దురవస్థకు మీరెట్లువగచుచున్నారో నేనునట్లె వగచుచుండెదను గాని దురాత్ముఁడనైన నేను మీకంతకన్న నెక్కుడుకీడుసేయ నిందువచ్చితిని. రణార్ణవునకు సౌందర్యతిలకనిచ్చి పెండ్లిచేయుటకు నిశ్చయించి రాజుగారు నిన్నంతిపురమునకుఁ దోడుకొనిరమ్మని నన్ను—" అని చెప్పవాక్యము ముగియకమున్నె సౌందర్యతిలక కన్నీరు కాల్వలైపాఱ హాతండ్రి యని నేలఁబడిమూర్ఛిల్లెను. బిడ్డయవస్థనుజూచి తల్లియు మూర్ఛిల్లెను. రాగలతిక నేలఁజదికిలంబడి వెక్కి వెక్కి యేడువసాగెను. పుష్పకేతుఁడును దానంతటి ఘోరకృత్యమును జేయవలసివచ్చినందులకుఁ జింతాక్రాంతుఁడై వారియవస్థలఁజూచి ముగమున నుత్తరీయము వైచికొని

యేడ్చెను. ఇంతలో నొకమాఱు సౌందర్యతిలక తెప్పిఱిలి 'హా తండ్రీ! హా తల్లీ! నాగతి యిటుచేసితిరా' యని యేడ్చి మరల మూర్ఛిల్లెను. పుష్పకేతుఁడు సేనకులఁ బిలిచి పల్లకిఁ దెమ్మని యానతిచ్చిన వారు నదివఱకే తెచ్చి దూరమునఁ దుంచివచ్చిన యాపల్యంకికను గొనితెచ్చి వాకిట నునిచిరి. కూడవచ్చిన యాఁడువాండ్రసలువురు మేడమీఁదికిఁ గాఁగా నాదాసీజన ముతోఁ బుష్పకేతుఁడు మెల్లగా 'నీబాలికను బురుషులఁటరాదు. మీ రెత్తుకొని యాపల్లకిలో మేను నొవ్వకుండఁ బెట్టుఁడీ" యని గద్గదస్వర ముతో నానతిచ్చెను. అప్పుడే రెండనమూర్ఛనుండి తెలివియించుక గాంచినయాబాలిక యాపలుకులువిని పునర్మూర్ఛావస్థనొంది నిశ్చేష్టయై యుండె. నలుగురుదాసీజను లామెయొద్దకుంజని నిలుచునపుడు తల్లి చూచి నోరునెత్తి మోఁదుకొని గుండెలబాఁదుకొని పుత్రికయొద్దకుఁబోయి యామెపైఁబడి 'హాకుమారీ! నాతల్లీ!! యిన్నిదినములుబెంచి నిన్ను మృత్యుదేవతకప్పగించినాను. అయ్యో! నీవులేని యీయింటిలో నేనెట్లుండఁగలనే? అమ్మా మితండిగా రట్లయినను నిన్నుజూచుకొని కాలము గడపుచున్నదాన. నాకెవ్వరుదిక్కు తల్లీ! మాభాగ్యరాశీ! మాయింటిమహాలక్ష్మీ! రణార్ణవుని పెండ్లిమాట విన్నతక్షణమే నీ ప్రాణముపోవును. ఇట్టిబంగారుబొమ్మ నాకెట్లుదక్కునే? నీసాహసమూర్యము, నీ యందము, నేలపాలుగావలసినయోగ్యత యున్నది కాఁబోలును. హా జరాసంధమహారాజా! నీపాపమునకు మేలేకయున్నదిగదా! హా పాడుదైవమా! నాకెంతహాని గలిగించితివి" అని యందఱి హృదయములు కరఁగునట్లు కరుణరసము పొంగివచ్చినట్లు పెక్కువిధము ల విలపించెను. ఆమెను వారించి దాసీజనము బాలికను స్పృశించి పుష్పకేతునితో 'నయ్యా! ఈమె నిశ్చేష్టయైనది. ఎత్తి పల్యంకికలోనుం పనచ్చునా?" యని యడిగి యాతఁడు ప్రత్యుత్తరమియ్యఁజాలక తల యూఁపనది సన్నగా వారును బొప్పాకులలోచనలై యామెనెత్తిరి. తల్లి

యాఘోరకృత్యముజూచి మూర్ఛిల్లెను. రాగలతికయుఁ గొయ్యబారిపో యెను. తల్లికిఁ దెలివిరాకుండఁ దీసికొనిపోయిన భాగుంమనని మెల్లమెల్ల గా సర్వచేష్టలుందక్కియున్న దానిం గొనిపోయి పాలకియందుంచి పుష్ప కేతునితోఁగూడ రాజమందిరమునకుం జనిరి. తల్లియు రాగలతికయు స్పృహగలిగినపెనుక నెండొరులఁ గౌఁగిలించుకొని పెద్దపెట్టున రోదన ముచేసి బాలికవాయించువీణ, చదువు పుస్తకములు, నాడుకొను బొ మ్మలుఁ బవ్వలించుపాన్పుఁ బెంచుచిలుక మొదలగువానిం జూచిచూచి తలఁచి తలఁచి చుట్టుపక్కలవా రెందఱువచ్చియూరడించినను నూరడక వాపోవఁజొచ్చిరి.

పదుమూఁడవ పరికరణము.

కళానందుఁడు నాఁటిరేయి రాగలతిక పలుకులువిని చంద్రపా లుని గృహము వెడలి కోరకకాణభూతులు తన్ను వెంబడింపఁ దన్నొరు లుకాంచి గుర్తింపకుండ, మొగమునిండ ముసుఁగువైచుకొని తనస్వగృ హమునకుఁ బోయెను. తనతల్లి చంద్రపాలునియింటనే యుండుటయు నింటఁ జిన్ననాఁటనుండియుఁ దన్ను బెంచిన ముదుసలిదాసి యోర్తుదక్క వన్యులు లేమిని మెల్లన దానిఁబిలిచి తనరాక చాటుగనుంచుమని వే మరు నెక్కిచెప్పి లోపలఁబ్రవేశించి కొండొకవడి పిరియావియోగవ్యధ చేఁ గుంది యొకగడిలో నిదురవోయెను. ధారుణీదేవియు సౌందర్యతిలక రాజగృహమునకుఁ గొంపోవఁబడుటయుఁ దనకుమారుఁ డెందేని మరల నేగుటయుఁ దలఁచి శోకించి చంద్రపాలునియింటియొద్ద సెలవుఁగైకొని స్వగృహముంప్రాపించి యందుదాగియున్న నిజకుమారునిగాంచి సం తసించి గుట్టు పరులకుఁ దెలియకుండఁ గాపాడ నిశ్చయించుకొనెను. తన పాణినాయిక చంద్రపాలనందన బలిమిచే రణాగ్రవునకుఁ బెండ్లిచే

యఁబడునని వగచి యాతఁ డాకార్యము జరగకమున్న జనార్దనునియొద్ద కుఁ గోరకునంపఁదలఁచి యతఁ డానతిచ్చినట్లు పూలవర్తకులు కొంద తితోఁ బరిచయముచేసికొన నిశ్చయించి వారిలోఁ బాపభీతిగలవాఁడు ను ద్వైవభక్తియుతుఁడు నగు రోహణకుని మంచివానిగానెంచి వానితో నెయ్యముచేయుఁడని కోరకకాణభూతులనంపెను. కోరకుఁ డంధునియ ట్లు నటించుచుఁ దన్నూఁతకోలతోఁ దీసికొనిపోవుటకుఁ గాణభూతిని నియోగింప వాఁడును మూఁగవాఁడయి యెవ్వరు పిలిచిన వినఁబడని వానియట్లు పలుకక, యెవ్వరుమాటలాడవచ్చిన నవ్యక్తములగు ధ్వను లెకాని మాటలాడక సంజ్ఞలచేఁ దనభావముఁ దెలియఁజేయుచుఁ గోరకుని వీధులవెంబడిం ద్రిప్పసాగెను. అట్లు వారిరువురు బిచ్చగాం డ్లై యింటనింటఁదిరుగుచు రోహణకుని యిల్లు సేరునపుడెల్ల నెంత యుఁ దడ వందు నిలుచుచుండుచు. కోరకుఁడు తన నేర్చినపాటలచే రో హణకుని మెప్పించుచు నాతనిచే సంతృప్తుఁడగుచుఁ గాణభూతిసమేత ముగ నగరమునఁగల వార్తలన్నియు గ్రహించుచు రాత్రియో పవ లో వచ్చి వానినెల్లఁ గళానందునకు విన్నవించుచుండెను. ఇట్లుండఁ గొం డొకనాఁడు రోహణకుఁడు కోరకుని పాటలకుమెచ్చి వానిపయిం గనికర ముప్పతిల్ల ,, నోయీ! నీకన్ను లెందుచేతఁ బోయిన"వని యడిగెను. కో రకుఁ డాపటుకుల నాలకించి యిట్లనియెను. ,,అయ్యా! నాచరిత్రమించుక చెప్పెద వినుఁడు. పూర్వము నాకు స్వప్నములయందు నమ్మకములేదు. అట్టులుండ నొకనాఁడు నాకలలో నొకయోగివచ్చి ,,యెల్లి మాధవుఁడు బ్రాహ్మణవేషమున నీయింటికివచ్చు, వాని నఖిలసత్కారములఁ దను పవలె"నని వాక్రుచ్చి యంతర్ధానమాయెను. నాకును మెలఁకువ వచ్చి నది. కలయన నాకు విశ్వాసములేదుగావున నిర్విచారముసుంటిని. మఱునాఁడు మధ్యాహ్నమున నొక ముసలిబ్రాహ్మణుఁ డరుగుదెంచి తనకు భిక్షాసనము నిమిత్తము నేయి యిమ్మని నన్నెంతయుఁ బీడిం

చెను. ధనలోభముచే నేనాబ్రాహ్మణుని కోరికదీర్పకపోవుటయేగాక వాని నొకకష్టముతో మొత్తి వానికి బుద్ధిచెప్పితి. విప్రుఁడు చిన్నమొగముతో వచ్చినత్రోవనె పోయి మరలఁ గానఁబడఁడయ్యె. అసాయుంకాలము మొదలు నాకన్నులుగానఁబడవు. అమహాదోషముగొట్టి నాకింతగతి పట్టినది. అంతకుమున్ను నేనుఁ గొంతిపాటి భాగ్యవంతుఁడను, పిల్లలుగలవాఁడను. నాఁడుమొదలు నాసంసారము చితికిపోవ నాకులేమివచ్చె. బిడ్డలు చచ్చిరి. ఆలు పరలోకమునకుం జనియె. తుదకు బిచ్చగాఁడనై మీవంటివారిని బీడింపనుంటి"నని చెప్ప నాచరిత్రము విని రోహణకుఁడు జాలినొందెను. అనంతరము కోరకుఁ డిట్లులనియెను. నాఁడుమొదలు నాకు వచ్చిన కలలెల్ల నిక్కములయ్యె. ఇపు డొకచిత్రము నీకుఁ దెలుపవచ్చితి. నిన్నటిరాత్రి నాకొకస్వప్నము, మూఢపుం డిందులకు వచ్చినట్లు మీయింట బసచేసినట్లు, వచ్చినది. నాయట్లుపచారలోపము సేయకు మా నాతండ్రీ!" యనిన రోహణకుఁ డక్కజమొంది యయ్యో దేవదేవున కపచారమొనర్తునా! అతఁడు వచ్చుభాగ్యము నాకుఁ గలుగవలయు"నని వారిననిపెను. వారిను బోయి రాత్రి కళానందునితో రోహణకుని దమవానిగాఁ జేసికొన్నవార్త నెఱిఁగించిరి. ఇట్లు కృష్ణచాపులగు కోరక కాణభూతులు శత్రుపురమున నిరాఘాటముగు విహారము మాయవేషము వేసికొని చేయుచుండిరి. రణార్ణవుని ప్రాణమిత్రుఁడు తారకుండను వాఁడు శూద్రుఁడు గలఁడు. వాఁడు త్రాగుబోతు, జూదరియునగుట, వానియన్నదమ్ములు వాని నిల్లువెడలనడిపిరి. నాటఁగోలె రణార్ణవు నాశ్రయించియుండ రాజుతోఁ జెప్పి యొకయుద్యోగము జెప్పించి జీవనంబున కాధారముఁగల్పించె. పగతురవేగులవాఁ డ్రైవ్వరైన వచ్చి గిడ్డిరజముసఁ జరించుచుండికోయని యనిసి కనుంగొని యట్టివాఁడబట్టి బంధింపుమని జరాసంధుఁ డాతని నియోగించె. అదివనిగా వాఁడు కేలుసక పవలనక యెండయనక వానయనక పగరమంతయుఁ

గ్రుమ్మరుచుండు. ఒకనాఁడు తారకుఁడు నిజసేనకసమేతుఁడై వీధులం గుమ్మరువాఁడు తనముందటఁ దిరిపమెత్తుకొనుచున్న కోరకకాణభూతు లంగాంచి సేవకులతోఁ నిట్లనియె. "వీండ్రు దొంగలవలెఁ గానఁబడుచున్నారు వీరిఁదెఱఁగరిసి బంధింపఁదగదే" యనిన నామాటలు నిరంతరము జాగరూకుఁడగు కోరకుని చెవులంబడియెను. పటుటయు వాఁడవివిన నివాడుఁబోలె తారకుఁడున్న యెడకుం జనుదెంచి చేతులు తడవుకొనుచు నొకమూల నిలుచుండి "అయ్యా! తారకులెందున్నవారో నాకగపడరు. వారితోఁ నేనొకరహస్యము మాచ్చటింపవలయు ననియె. అనుటయు నాతఁడు దిగ్గునలేచి కోరకుని సైపురకువచ్చి నాతోఁ నే మిరహస్యమున్నయదిరా" యని యడిగెను. కోరకుఁ "డిందెవ్వరు నన్యులులేరుగదా" యని యిట్లనియెను. ఈనగరమునకుఁ గళానందుఁడు వచ్చియున్నవాఁడు. వాఁడున్నచోటు మీకు నేనెఱిఁగించెద. ఈరాతిరి మీరొంటిగ నూరువెలుపల నుత్తరదిక్కునున్న పెనుమఱ్ఱిచెట్టుకడకు రావలయును. "అనినఁ దారకుఁడు తారాపథము నంటునట్లు మహా నందభరితుఁడై యీకార్యముచేత జరాసంధునిదయకుఁ బాత్రుఁడనగు వాఁడనగుదుననియుఁ గోరక కాణభూతులు నిజముగ గుడ్డియు మూగయు ననియు వారు మోసగాండ్రు గానియు నిశ్చయించి సాయంకాల మెప్పుడగునని వేగిరపడుచుండెను. కోరకకాణభూతులు బిచ్చమెత్తుకొని సంజతఱి నాపెనుమఱ్ఱికడకుం బోయిరి.

మాగధుల యజ్ఞానతిరమునఁబోలె గాఢాంధకారము నగరమంతయుం గ్రమ్మెను. తారకుఁడు గళానందుని బట్టఁదలంచి యుత్తరపుదిశను న్న మఱ్ఱియొద్దకుఁ బోవుచుండెను. అతఁడాపదేశముఁజేయనప్పటికి జాముఁరాతిరికన్న నెక్కుడగుటఁ గోరక కాణభూతులు భ్రాయిమంటఁబెట్టి యన్నము వండుకొనుచుండిరి. తారకుఁడు వారింబాఁపించి గుడ్డివానిం బలుకరించెను. వాఁడును వినయవిధేయుఁడై తారకునితో "స్వామీ!

ఆవల పదియడుగులదూరమునఁ దమనిమిత్త మొకచాఁపవేయించితి నందు దేవర విశ్రమించునప్పటికి మావంటకము ముగియును." అని చాఁపఁజూపుమని మూఁగవానికి సన్నజేయ నాతఁడును దారకునిస మీపించి కేకలువేయుచు రమ్మని చేసన్నయొనరించి వెంటఁబెట్టుకొని పోయి యాచాఁపఁజూపి తానీవలనిలచెను. ఆచిమ్మచీఁకటిలోఁ దారకుఁ డాచాఁప యెందున్నదో తెలియఁజాలక కాలితోఁదడవి కనుంగొని దానిమీఁదికి నడచి రెండడుగు లిడునప్పటికిఁ బాపఁ మాతఁడును జాఁపయు గుభాలున నొకపాతునూతంబడియె. దుర్వాయువులతో నిండి పలుదు ర్గంధములు గలిగి కండచీమలపుట్టలు, తేళ్ళగుట్టలు బుసకొట్టు తాఁచు పాములును గలిగి భయంకరమైన యాలోతునూతిలోఁబడి యాపాటు చేతను దలపగిలి నెత్తురు లురుల భీతిచేత శరీరము పరవశమునొంది గఱచెడు పాములుఁ గుట్టెడు తేళ్ళుఁ బీఁకెడుచీమలుఁ బ్రాఁకెడుపురుగులు ను గంపమొందింప వాఁడు బ్రహ్మాండముపగుల నార్చుచు రక్షింపరే యని యేడువఁజొచ్చెను. చుట్టుపక్కల గుడిసెలలోఁ గాఁపురముండు వారందఱును నీమహార్తనాదమేమని పరువులెత్తుచు వచ్చుచుంటఁజూచి కార్యముతప్పినదని కోరక కాణభూతులు పెద్దపెట్టిన రోదనముఁజేయు చు నఱచుచు గుండెలుమోఁదుకొనుచు వచ్చువారికెదురుగఁబరుగెత్తిరి. వాండ్రి కోరకునిజూచి "యేమిది? మీరిట్లు పరువులెత్తి యఱవనేల? ఆమహార్తనాదమెవ్వరిది?" యని యుగ్రవగర్చుకొనుచు నోటమాట రాక తుదకు కోరకుఁ డిట్లనియె. "అయ్యా! ఈపాడునూత నొకమహా రాక్షసి పరివేసించినది. అది మనుష్యమాంసమును మెక్కవలయునను కోరికతో భావిబ్రవేశించి తానొకమనుష్యుఁడ ననియుఁ దన్నుఁదెవ్వరో పడదోసిరనియు బైటకుండీయవలయుననియు వేఁడుకొనుచుండును. అ జ్ఞానులెవరైన నూతలోనికొసఁగియో తాఁకృవేసియో తన్ను వెలువ రింపఁ జూతురో వారిని గ్రింది దిగలాగి భక్షించుచుండును. మాబి

చ్చగాండఁి ముప్పురనీవఱకు దిగలాగి విఱిచికొని తినియె. కన్నులులేమి నేనుబఁిదికిపోతిని. అయ్యలారా ? మీరై న నీరాకుసిచేతఁ బడి చావక బఁిదికిపొందు. దీని మీరందఱు మీఁద తాళ్ళువై చి చంపుదురేని సత్వ ఱమె మీకు క్షేమముగలదు. లేకున్న మిమ్ముల మీబిడ్డపాపలఁ గడతే ర్చి మెక్కఁజాలును" అనవుడు వారందఱు నదినిజమనియు నాపని లె స్సయనియు నూతియొద్దకుఁజని యందున్న వానిని నిందించి మీఁద తాళ్ళు ఱువ్వ నారంభించిరి. వాఁడు నేను తారకుండను రాజసేవకుఁడ నని యెం తయఱచిన నీజనుల కోలాహలము నకుమ నది యేరికిని వినఁబడదయ్యె. పెద్దశిలలు దొర్లించి యానూతన వారు వేయ నదివఱకే తలపగిలియున్న యానిర్భాగ్యుఁ డేశిలాపాతముచేతనో యేషణివిషముచేతనో లోకాంత రమునకు విజయముచేసెను.

వేగులవాండఁి పాలిటికి యముఁడగు తారకుని మడియించి కోర క కాణభూతులు సంతోషహృదయులై యాజనులందఱు తమతమ యిండ్లకుఁ బోయినవెనుక మెల్లమెల్లగఁ గళానందుని గృహమునకుఁబోయి యాతనికావార్త నెఱిఁగించిరి. కళానందుఁ డత్యాశ్చర్యముతో వారి మాయలు మెచ్చుకొని కోరకునుద్దేశించి "యోయీ నీవింక మాధవు నిపాలికిఁ బొమ్ము వానికి నేనొకకమ్మ వాఁసియిచ్చెద. ఇప్పటికి మనకీ నగరమునందుఁ దెలియఁదగు నంశములు తెలిసినవి. జనార్దనుఁ డేయదియ రయుండని మీకును నాకు నాదేశించెనో యదియెల్ల నెఱపితిమిగదా ?" యని యొకకమ్మవాఁసి యందు జనార్దనున కావశ్యకములగు నంశము లనువాఁసి యాతఁ డెట్లువాఁలుచేయుమని మున్ను సెప్పె నట్లు చేవాఁలు చేసి వానికిచ్చి పొమ్మని యానతిచ్చెను. కోరకుఁ డాజాబునుగ్రహించి మాధవుఁడు దెంచువఱకు మిక్కిలి జాగరూకతతో నుండుమని కాణభూ తితోఁ బలుమాఱు నొక్కిచెప్పి యానాఁడు తెల్లవారుజామున బయలుదే ఱి ద్వారకానగరమునకుఁ బోయెను. కాణభూతియు వానిని సాగనంపి

తానెప్పటియట్ల మూఁగవానివేషము వేసికొని నగరమంతయుఁ దిగఁగుచు బిచ్చమెత్తుకొనుచుండెను. ఆసాతి తారకుఁడు బలవన్మరణము నొందుట వానిమిత్రులెవ్వరు నెఱుఁగక మఱునాఁడు వాఁడు కానఁబడమి నగరమంతయు వెదకికిగాని వానిజాడ యెక్కింతయుఁ గానరాదయ్యె. అట్లాకస్మికముగఁ దనపియమిత్రుఁడు మాయమగుటకు వగచుచు రణార్ణవుఁడు వానితెఱఁగునెఱుఁగ సకలపియత్నములను జేసియు నేమియుం గార్యము లేమి విచారనునస్కుఁడై యూరకుండెను.

అంతఁ గతిపయదినములుగతియింపఁ గళానందుఁ డొక్కనాఁడు, పియురాలికిఁ దనకుఁ గల్గిన వియోగముఁ దలఁచితలఁచి మాధవుని యాలస్యమునకు వగచివగచి చాలప్రొద్దయిన వెనుక నిద్రించెను. ఆయూరఁ దారకునియనుచరులలో నొకఁడగు మండూకుండు జీవింపనెద్దియు వృత్తిగానక దొంగతనము జేయమొదలుపెట్టి యాపనులయం దాఁతేఁకి యించుక ధనమార్జించి జీవనము చేయుచుండెను. ఆనాఁటిరేయి కళానందుని యింటికిఁ గన్నముతగిలి లోనున్న విత్తమపహరింప వలయునని నిశ్చయించెను. కళానందుఁడు నగరమున లేఁడఁదా యనియు నాఁడుదియు వృద్ధయు నగుధారుణీదేవికి మెలఁకువరాదనియు వచ్చెనేని నోరునొక్కి యున్నంతయర్థముగ్రహింపఁగలుగుమనియు నాసచేసి వాఁడానాఁటియర్ధరాత్రిమునఁ గళానందుఁడు పవ్వళించిన గదికిఁ గన్నమువేసెను. కన్నము లోనుండి లోనికిఁ దలపెట్టి యందఱు నిద్రించుచున్న వారో లేదో యని చూచి ప్రవేశించి గంటనలెనున్నదీనము నార్పఁబోయి దానియెఱుక దివ్యప్రభాభాసితుఁడై నిద్రించు కళానందుని గాంచి" యహహా! యీతఁడు రహస్యముగ నిండేయున్నవాఁడు గాఁబోలు! ఏమి! ఈతని లావణ్యము! ఇందు చేతనే చంద్రికాలనందన వీనిని వరియింపఁగోరె. ఈతనికిఁ మెలుఁకువవచ్చిన నాకొక చిల్లపెంకయిన దొరకదు. కావున సత్వరమ యిటనుండి పాఱిపోవలయునని దీపిక నార్పివైచి యూపస్థలమునున్న యాము

దము తనబోడితలకు శరీరమునకుఁ బులిమిగొని పట్టుకొన యత్నించువా రిచేయి జాఱునట్లుండి కళానందుని మెడలోనున్న ముత్యాలహారము నూడఁదీసికొన నిశ్చయించి పరుగెత్తుటకు ముందు తలుపు లన్నియుఁ దె ఱచి నిర్భయుఁడై కళానందునిమెడలోఁ జేయివెట్టి హారముపట్టియె త్తి యది తలఁదూఁకిరామిఁ బుటుకునఁదెంపి జలజలరాలిన ముత్తియముల నేఱు చుండ నింతలోఁ గళానందునకు మెలఁకువవచ్చెను. వచ్చుటయు నాతఁడు కన్నులు దెఱచి యెవఁడురా యని వానిచేయి గట్టిగాఁబట్టుకొని వాఁ డెంత పెనఁగులాడినను విడువఁడయ్యె. మండూకుఁడు పట్టువిడిపించుకొనుటకుఁ గళానందుని గఱచె. కళానందుఁడు వానినోటిపట్టు వదిలించుకొనుటకుఁ జెక్కున వానిచెంప పగులఁగొట్టెను. నోటిపట్టు వదిలి మండూకుఁ డేయు పాయమును దోఁపమి నెఱమచేతిలోనున్న కన్నపుఁగత్తితోఁ గళానందుని చేయి నఱికెను. అయేటుతోన రాచకొమరుఁడు కడుకొచ్చి యెడమచే తితో సిగ నొడిచిపట్టుకొందమని యీచేయివిడిచి యాచేయి చాపునం తలో దొంగ పలాయితుఁ డయ్యెను. తనరహస్యనతఁ డన మొగులకుఁ దె లియునని వాని వెన్నంటి పఱవఁడయ్యె. తరువాత, తల్లిని దాసి లేపి క ళానందుఁడు గాయమునకుఁ గట్టుగట్టుకొని, వగచు తల్లి నూరార్చి శేషిం చినరాతిరి నిమపింపఁడయ్యె. మండూకుఁడు తనకు రెండుమూఁడు ముత్తి యములుదక్క తక్కినవి చిక్కకునికికే వగచి మృత్యుముఖమునుండి బై టఁ బడితినని సంతసించి కళానందుఁ డింటనున్నవాతఁ డణార్ణవున కెఱిఁ గించెను. అతఁడును వానికిఁ బారితోషికమిచ్చి మహాసంతోషముతో జేనికడకుఁ బోయి యావాతఁ డెఱుఁగఁజెప్పి సైనికులను సేనానాయకు లను గొందఱిని దోడుచేసికొని జాముపొద్దెక్కినప్పటికిఁ గళానందుని గృ హమువద్ద నిలిచి తపులు దీయుమని కేకలువై చె. ఎఱుఁగక వృద్ధయగు దాసి వెంటనే తలుపుఁ దీయుటయు బిలబిలలాడుచు నందఱు లోనఁ బ్ర వేశించి, కళానందుఁ డప్పుడే స్నానముచేసి భోజనమునకు సిద్ధముగనుండ

వీ రెల్లరు వానికొలుమట నిలిచిరి. విస్మితుఁడై యూరాజకుమారుఁడు చూచుచుండఁ గొందఱు సేవకులు హస్తములు పట్టుకొనిరి. ఒకఁడు చేతులకు సంకెలలు వేసెను. ఒకఁడు పదపద మని త్వరిపెట్టెను. రణార్ణవుఁడు పకపకనవ్వి "ఓరీ! నీవాసుదేవుఁ డడ్డురాఁడేమి" యని యడిగెను. భారతీదేవి యూమరవస్థజూచి కనుదుఃఖించి యన్నము దినినపైనుకనై నఁ దీసికొనిపొమ్మని వేఁడికొనె. ఆముదుసలిమాటలు వినువారెవ్వరు నందులేరైరి. నమువుమని వారు త్వరిపెట్టుచుండఁ గళానందుఁ డదిమె తన కంత్యకాలమని నిశ్చయించి తల్లితో నేమనుటకు నోరాడక యిలు వెడలి రణార్ణవునివెంటఁ బోయెను. తల్లి మూర్ఛిల్లె. కళానందుని దుస్థితికిఁ బౌరు లందఱు గముజాలి నొందిరి. అట్లు చిరకాల మునుండి రణార్ణవ జరాసంధులకు హృదయకంటకుఁడగు కళానందుఁడు చిక్కుటయు వారు వానిని రాజునొద్దకుం గొనిపోయి యెదుట నిలిపిరి. ఆమహారాజును బంధ్లగీటుచు వానిదర్శనమునఁ గోపాగ్ని పరిజ్వరిల్ల నొడ లెఱుఁగక ఖడ్గము నెత్తి యేయఁబోవుచుండ రణార్ణవుఁ డడ్డముసాచ్చి దేవా! భైరవదేవున కర్పింపక యిటుసేయుదురే" యనియె. ఆమాటలు విని జరాసంధుఁడు వెనుకకుఁ దగ్గి "హాదురాత్మా! మగధరాజ్యల క్ష్మికి వైధవ్యము నాపాదించెదవుగా! నీకుఁ గళ్యాణము భరగునా? నీ వింకను జేదిరాజుకడ నుంటివని చారులవలన నేను విని సంతసించితి. అతని భంగపెట్టి యిటులఁజేసి మాయలఁ బన్నఁదలఁచితే? శత్రుపక్షము లోవారెల్లఁ జిక్కిరి. ఇఁక నిర్భయులమయి యుండవచ్చును. వీని నిఁక గారాగృహమున నుంపుఁడి" యని వారినంపి రణార్ణవునకు వివాహము సేయ యత్నముల జరప నిశ్చయించెను. కాణభూతి యదివిని వగవఁ దొడఁగెను.



సహదేవుడు జరాసంధకుమారవల్లభునకు ముద్దులకుమారుడై శివజనివాసులకు గనులచందమానుడయై సకలవిద్యావిశారదుడై బంధులోకసంరక్షకుడై పరాక్రమనిధియై శాంతస్వభావుడై యలరుచుండు. గుణములలోఁ దండ్రికిఁ గొడుకునకును గల వ్యత్యాసమును గనుంగొని బుధజనములు కొడుకు దేవతాంశసంభూతుడై మహాపురుషుడై యుద్భవించెనని భావించుచుందురు. రాజలోకమును దండ్రి బంధించి భైరవపూజకు దినమొక్కరుని వధియించుటఁగాంచి కుమారుడు మిక్కిలి యక్కటికమునంబడి చేయునది యేమియును లేక తన కట్టపని కిట్టదనియు నట్టియొప్పనిపని ప్రకృతిజనుల కసూయగావించుననియుఁ గ్రూరకర్మనిరతుఁడగు రాజు నైశ్వర్యము చిరకాలము నిలువదనియు మంత్రులచేఁ బలుమాఱు చెప్పియుంపఁ. తండ్రి యుమ్మాటలు సరకుఁగొనక తేజోవిహీనులైన కొందఱు పొరులమాటలువిని కొడుకట్లు పలుకఁజొచ్చెనని నవ్వుకొనుచు యూరకొనుచు వచ్చెఁ. జయసేనుని జెఱఁబెట్టిన నాఁటఁగోలె సీసహదేవుఁడు నెమ్మనమునకుఁ దీఱని యుమ్మలికము బైలుపొడమ నెచ్చెలు లెందఱు నివారింప నెంతయత్నము చేసినను వారింపఁబడఁడయ్యెఁ. సహదేవుడు యువరాజయ్యు రాజకీయికి లాఘవమగునని యెన్నక యపుడపుడు ప్రకృతిజనుల యభిప్రాయము లెఱుఁగుటకు వారితోఁ గలసిమెలసి వర్తించుచుండును. కావున వా రతనితండ్రికార్యము మొదలగు గుణములు చెప్పుకొని భయముకొంది కొంద అన్యరాష్ట్రములకుఁ బాఱి యందుల సివసింపఁగలఁచుట విని తన యుమ్మలిక మినుమడియై నెయ్యురితోనైన మాటలాడక నిరంతర విచారాధీనమానసుఁడై యుండఁజొచ్చెను. పుష్పకోటులలో విహరించుటమాని, యువరాజోచితవలసిన రాజ్యతంత్రములజోలికిఁ జనక ప్రియమిత్రులతో సల్లా

పములు సలుపక విదూషకాదుల హాస్యములకు మందహాసమైనఁ జేయక, గజాశ్వరథముల నధిరోహింపక యంతిపురమునకుఁ బోయి ప్రియురాలితో ముచ్చటింపక దీనాననుండై యున్న కుమారుని వైఖరినంతయు సేవకులవలన విని జరాసంధుఁడు తత్కారణముల నరయవలయునని యాతఁడున్నతావునకుం బోయె. మహారాజుగారి రాక విని యువరాజు దిగ్గునలేచి పాదాభివందన మాచరించి వినయమును సూచించు నెమ్మొగముతోఁ బ్రక్కను నిలిచెనేకాని యామొగమునఁ దండ్రికి నేతానందకరమైన తొల్లిటి వికాసము గానంబడదయ్యె. జరాసంధుఁడు ప్రియపుత్రుని బిగియాఁగవుంగిలించుకొని శిరము మూర్కొని తానొక యాసనముపైఁ గూర్చుండి చెంత నొక్కపీఠముపైఁ గుమారుఁ గూరుచుండఁ బనిచి మీఁదఁ జేయివైచి తట్టి యిట్లనియెను." వత్సా! నీకింతవ్యగకుఁ గారణంబేమి? భారతవర్షమునంగల రాజుల నందఱ నిర్జించి వారిని బాదాక్రాంతులుగఁ జేసి తదీయైశ్వరము లపహరించి యగారములఁ నింపితి. అమాత్యసుహృత్కోశాదిసప్తాంగపరిపుష్టిత మయిన రాజ్యలక్ష్మి నేమమున నున్నయది. ఎంతలెంతలు శత్రువులు నారాజ్యలక్ష్మిని నన్నును దేఱిచూడఁ జాలరు. నీవ నాప్రాణము, నామనోరథము, నాజీవము, సేవకులు నీపనుపుచేయరా! మంత్రులు దండనాయకులు నీనియోగము నడుపరా; పరరాజులు నీకు వశవర్తులుగారో, యంతిపురంగల యేస్రుగఁదరిగాని నీమనోరథము ననుసరించి మెలఁగదో, మ్మెవ్వ రెట్టియవినయమును నీదెసఁజూపిరో యెఱిఁగింపుము. భయంకర శాసనుఁడగు నీతండ్రి వారిని గఠినశిక్షకుఁ బాలుచేసి నీయలుక పోవనడచు. కుమారా! నీమహామందిరములు, నీకొలువుకూటములు, నీపూవుదోటలు, నీయపారధనసంచయంబు నీయనర్ఘమణిపుంజము, నీయాజానేయపారసీకతురంగములు నీభద్రజాతిగజములు, నీమహాయుధములు, నీసేనలు, నీలేఖ్రాయఁపునుందరులు నీకింపుబెంపఁజాలకున్న, నాకివి

యన్నియు నేలా? నీవు వగచుచుండ నాకీరాజ్యలక్ష్మి సుఖముఁగొల్పునే? ఈధనము నాకానందమును గల్గించునే? ఇవి యన్నియు నీనిమిత్తముగాక నాకొఱకాఁ నిన్ను యీవరాజ్యమున కభిషిక్తుఁజేసితి. కొలఁది కాల మున నీకీరాజ్య మశేషము నభిషేకించి యేను దపోవనమున కరుగఁ జూచుచున్నాఁడ. ఇంత మహాద్వైశ్వర్యమధ్యమున నుండ నీకింత నగపునకుఁ గారణ మేమిఁ? నారదాదిమునులు ముల్లోకములఁ గ్రుమ్మరి వచ్చి నా యైశ్వర్యము గాంచి దీనికిఁ దులయగునది యేయుగమున నేజగమున లేదని నుతియించుచుందురు, నాతండ్రి! నీమనోగత మగువ్యథ యేది యో తెలిపి నన్నుం గృతార్థుంజేయవే యని గడ్డము పట్టుకొనియెను. ఈవేఁడికోలును విని సహదేవుఁడు తండ్రికిఁ దనపైఁ గల కూరిమికిఁ దగిన తెఱఁగున దానును మృదుమధుర వచనముల నిట్లనియె ''తండ్రీ! అకుంఠిత మైన దేవరపరాక్రమ మెఱుఁగుదు. దిక్పాలకుల సంపదలను మించిన యీమహాద్వైశ్వర్యము ననుభవించుచున్నవాఁడ. చండశాసనుఁడ వగు నీయాన నతిక్రమింప నెవరితరముఁ? నాపనుపు లందఱుఁ గడువినయ భయములు గదుర సేయుచుందురు. నాకెందునను లోపములేదు. కాని యీభోగములవలన జనించు సౌఖ్యములన్నెల్లఁ గప్పిపుచ్చు నొక మహాసంతాపము నాహృదయముఁ గాల్చుచున్నది. నాపై నలుగకుండ నదియెల్ల వినుము. నీయెనర్చు కూరిరకర్మములంబట్టి ప్రకృతిజనులకు మనపై నసూయ వొడముచున్నది. నిరపరాధుఁడైన జయసేనుని గారాగృహమునఁ బెట్టించితివి. వృద్ధుఁడును బౌరులకు హితుఁడు నగు నాతని తండ్రి విజయసేనుఁడు పుత్రవియోగముచేఁ గృశించి మరణావశిష్టుఁడై యున్నవాఁడని వినుచుంటి. విజయసేనుని యిల్లాలు మహాపతివ్రత, కారావతి చిక్కి శల్యమైపడఁట. ఒకమనుజుఁ డసురుపడెనేని, యొక్కపతివ్రత క్షోభపడిన రాజ్యము నాశనము నొందుట యేటివింత! ఆలుబిడ్డలను మగని నెడఁబాయఁజేయుట దోసము గాదే! నే

రములున్న శిక్షించుట రాజధర్మము. లేకున్న విడుచుట యుచితము. ఎంతకాలము విచారణలేక యాతఁడు చెఱలోనుండుట? అపనింద తన మీఁద వేసినకతమున నాతనిమతి చెడియె. ఈపాపములు మనలఁగొట్టుట యటుండనిమ్ము. చందిపాలుఁడు రాజభక్తికిఁ బెట్టినది పేరు. అతఁడు మనకుఁజేసిన యపరాధ మేనెఱిఁగినంతవఱకు నెన్నఁడును లేదు. నీకతఁడు బాల్యస్నేహితుఁడు. అతనికిఁ బుత్రసంతానములేదు. లేక లేకకలిగిన యీసౌందర్యతిలకను దన కిచ్చువచ్చినవానికిఁ దనకూఁతురు వలచినవానికి నిచ్చి పెండ్లిసేయఁదలంచుట వాని తప్పగునే? జనులు చేసికొను సంబంధబాంధవ్యములలో రాజులు జోక్యముఁ గలుగఁజేసికొందురేని యది యనర్థము గలిగింపక మానదు. రణార్ణవుని గుణములు సౌందర్యతిలక మెచ్చదు. అబలయనక సుకుమారియనక నాపుర్వఁబోడినిగూడ బంధించితివి. ఇందులకు జనులు నిన్నెట్లు నిందించుచుండిరో నీవెఱుఁగవు, నీకు జడిసి నీయనుచరులు నీముందట కీసలుపు పనులు నుతియించి యావల నిన్ను బుర్వ్యఁదిట్టుచుందురు. ఇంక దల్లిదండ్రులకఁ గూఁతుల వివాహముల విషయమై స్వాతంత్ర్యము నశించినదని జనులు చెప్పుకొనుట విని నాకుఁ గడుకష్టముగనున్నది. ఆసౌందర్యతిలక యన్నము ముట్టుట లేదు. నీరుతాగుట లేదు నీవు రణార్ణవున కీబాలిక నీయనిశ్చయించితివేని వజ్రిపుంబొడి మిగింగి మృతినొంద నామె నిశ్చయించుచున్నయది. పురజనుల కాబాలికపైఁ బ్రేమమెండు. అది గాక కళానందుని బట్టి తెప్పించి చెఱఁ బెట్టించితివి. అతఁడు సౌందర్యతిలకపైఁ బ్రాణము నిలిపియున్నవాఁడు. ఆమెను రణార్ణవునకీయ నీవు యత్నించుటమొదలు రాజదోహమునకు యత్నము సలిపెనేగాని యంతకు మున్ను మనతోఁగలసి వాసుదేవునిపైఁ గత్తిగట్టఁడో అతఁడు బలవంతుఁడు. మతిమంతుఁడు. గుణవంతుఁడు. వానిని మనమెట్లో స్వజనములోఁ గలపికొనుట రాజ్యలక్ష్మికి శ్రేయము. కళానందునకు సౌంద

ర్యతిలకనిచ్చి పెండ్లిసేయుటయుఁ, జందీపాలుని విడిచిపుచ్చుటయు, జయసేనుని విముక్తుఁ జేయుటయు నర్హకృత్యములు. వెండియు నిరవ రాధు లగురాజులఁ బెక్కండ్రిబంధించి దినమొక్కని మహాభైరవున కర్పించుట యతికూరముగాదొ? తోడిమానవుల నందును మహారా జులఁ బసులుమేఁకలట్లు తెగనఱికి యీశ్వరతృప్తిసేయుట హేయభాజన ము. సమస్తజనములకు నీయం దసూయకలుగుట కిదే కారణము. ఆ రాజులను విడుచుట యుచితము. మఱియు వాసుదేవుఁడు విష్ణ్వంశము న దుష్టులశిక్షింప యదుకులమునఁ బుట్టెనని మును లనుచుందురు, స్వ జనమునకు మనపై నిపుడు పెద్దయసూయ గిలిగి యున్నది. ఇది యద నుగ వాసుదేవుఁడు మనల నెట్టియేని జేయునని భయమగుచున్నది. నాకును మాయంబకును మాచెలియండ్రిగు కంసభార్యలకును దుస్వ ప్నములు దుర్నిమిత్తములు పెక్కులు గలుగుచున్నవి. అమ్మయుఁ దోఁ బుట్టువులును గంటికి నేలకు నేకధారగ నేడ్చుచున్నవారు. మగవాఁడ నగుట నేనించుక ధైర్యము చిక్కఁబట్టియుంటిని నాయుమ్మలికమునకు నామనోవేదనకు నిదియే కారణము. మొగలియాకులోని మాటలు "మగధరాజ్యలక్ష్మికి వైధవ్య" మనునది హృదయశల్యములవలె న న్నుఁ బీడించుచున్న యవి. తండ్రి! నాచెప్పినచొప్పున వర్తించి నీకపా యము వాటిలకుండఁ జెసికొని వంశము రక్షింపవే" యని పాదముల పైఁబడి కన్నీరొలుక దుఃఖించి యచటనుండి లేవఁడయ్యెను.

అనుగులపైఁబడియున్న కొడుకును లేవనెత్తి మగధరా జొక చోట వానిని గూర్చుండఁబెట్టి యాతనికిఁ దనపైఁగల నింకువేర్మికు మెచ్చి యాతని బేలతనమునకు జాలినొంది యాడినపలుకులకుఁ గినిసి యిట్లనియె. "కుమారా! ఆడువారిగుట మీయమ్మయుఁ దోఁబు ట్టువులును వగచిన వగతుపుగాక! మగవాఁడవై యన్నియుఁ గన్నులఁ జూచుచున్న నీవిట్లు కుందఁ జెప్పిదేమి? జయసేనునియందు దోషము

గలదని నేనన లేదు. అనుమానముచే నాతని బంధించితి. మతిచెడిన నాతనికర్మము నేనేమి సేయుదునుగా తండ్రి బెంగఁగొనినాఁడనియు నిల్లాలు వగచుచున్నదనియు నపరాధుల విడిచితిమేని యిఁక రాజ్యతంత్రము జరిగుఁబొట్లుగా అట్లనుకుని తగులుటకు జంకితిమేని ధరాపరిపాలనము మాని యడవుల మునివృత్తినుంటమేలు. జయసేనుని గొలఁది దినముల లో విడిచిపుచ్చెద. కళానందుఁడు పాపాత్ముఁడు. వాఁడుచేసినచేతఁ లెఱిఁగియు వానిసవాఁతలు చూచియు వానిని విడిచిపుచ్చుమని పలుకుటకు నీకు నోరెట్లువచ్చె. రాజదోహి యదృష్టనశమునఁ జేఁజిక్కి వానిని విడుప్రమును నుపులు కొడుకవగు నీనోటినుండి వచ్చెనుగాని వేఱొకఁ డుచ్చరించిన నీనఱ కాతనిని యమలోకమునకుఁ బంపియుందును. సింహపరాక్రమముగల నాకపుర మేకపిల్లచాడ్పునఁ దెజోవిహీనుఁడ వైనని వ్రచయించితివని తద్వధుఁ గుందుచున్నవాఁడ. అదురాత్ముని రక్తధారలు గురియుచున్న నాఁగోపాగ్ని చల్లారుటయెట్లు? చందసాలుఁడు నాపలుకులు నిరాకరించి నందుల కట్టుబఱచితిని. మానిపోగరట్లు చేసినది. కళానందునకుఁగాని కూతునీయఁడట. చందసాలుఁడు సౌందర్యతిలకయుఁ జూచుచుండఁ గళానందుని శిరమునఱికి భైరవదేవున కు రక్తాభిషేకము గావించి యర్చించి యాదినముననే యూబాలికను రణార్ణవునకిచ్చి పెండ్లిచేసెదను. ఈరెండింటికి ముహూర్తమొక్కనాఁడ యేర్పఱుపవలయును. అవియన్నియు నటుండనిమ్ము. ఆనాసుదేవుని కింత యడలెనవేమిగా వాఁడు కులహీనుఁడు, మానహీనుఁడు, జారుఁడు, చోరుఁడు, నీచుఁడు, బసులఁగాచికొని జీవించువాఁడు. వాఁడా నన్ను నిర్జించుటలు. ఈవఱకు నాచే వాఁడొకటి రెండుసారులు కాదుగదా యిరువదియొక్కసారి పరాజితుఁడై నాధాటి కాగఁజాలక పితృపితామహుల నాఁటఁగోలె నివాసమైన మధురాపురమును విడిచి సముద్రమధ్యమున ద్వారకానగరము గట్టుకొనియెను. అదొంగ, యాపాపి, యాకుధమునకు

శ్రీమన్నారాయణుని యవతారమని యడవులఁ జరియించు మృగపాల యులగు మానులు, నీచులగు పాండవులు వానికాళ్ళు పట్టుకొందురు. కాని నేనాపలుకులు విశ్వసింపను. ఈయభాగ్యుఁడేమి! విష్ణుమవతారమేమి! నాకొడుకువై నీవెట్లున్నమ్మితివి! కాజులందెచ్చి నేను భగవంతుఁడైన భైరవదేవుని మెప్పించుచుంటి నది కూరికర్మమైనను సరే మఱియేమైనను పరియే యెవ్వరుచెప్పినను మానువాఁడనుగాను. స్వప్నశకునములు కాకతాళీయముగ వగుచుండును. వానిని విశ్వసించి వగదినం గాదు. నాకేమియు భయములేదు. మీరు వగవకుండు డంతియచాలు. నీవింక లోనికిఁబొమ్మ్మ. ‘‘అనిపలికి తాను గొలుపుకూటములకుం జని కళానందుని బట్టించిన యుండూకునకు బహుమానము లిచ్చి సాందర్యతిలకారణార్ణవుల వివాహమునకును గళానందుని పురణమునకును శోభ్యముహూర్తము నిశ్చయింపుఁడని సిద్ధాంతుల రావించి విదాయగించి కొలువుచాలించెను.

పదునేనవ ప్రకరణము.

అట శిశుపాలుఁడు తనమనోనాయిక యగు నిందుమతి బంధుగు లెన్నఁడనత్తుకో, యెన్నఁడు మనోవ్యథయశేషము హరియింపఁబడ నిందుమతీపాణిగ్రహణము చేయఁగల్గునో యని గిరిజాజనుముండి యెప్పుడేనివచ్చిన వారిందిలుపపంపి జాతవేదుని వృత్తాంత మేదియేని తెలియవచ్చునే యని యురయుచు దివ మొక్కమహోత్సుగనుగాఁ గడపఁ బుచ్చెను. ఇందుమతికి నామెకడనున్న ధాసికి మైత్రి నానాఁటి శతృత్వముగ నాటుకొనుటచే దనతో ముసు హేమాంగనతెల్పిన రహస్యములనెల్ల దానికెఱిగించి యదియుఁ దాను మొకతాటినికాఁక వసుమతిట్లు కలసిమెలసి యుండిరి. దాసితను శిశుపాలుని యనూకూలముకాని నెప్పు

శ రాజాంతఃపురమున వసియింపఁదలఁచి కాలమున కెదురుచూచుచుం
డెను. కృష్ణనిచారుఁడు కుశీలవుఁడు తనజాణతనమునఁ జేదినగరమున
నిలిచి శిశుపాలుని మనసు మెప్పించి యాతనికిఁ దనయంద విశ్వాసముఁ
గలిగించుచు జాతవేదుఁడు త న్నిందుమతిసేమమునిమిత్త మచ్చటవిడు
చుటచే నామె కేయపాయము రాకుండ మెలఁతువతో వర్తింపసాగెను.
శిశుపాలుఁ డప్పుడపు డిందుమతియుండు మందిరమునకువచ్చి యామె
తో సరససల్లాపములకుంజొచ్చి కడుబీతుఁడై యుండు. ఇట్లు లొండొ
రువు లనుపమమెఱసియుండ నొక్కనా డిందుమతి మహారాజున్దేశించి
వినయముఁగదుర మొగమునఁ జిఱునగవు వెన్నెలలుగాయ నిట్లనియె.
"దేవా! నాకొక్కకోరికయున్నది. హేమావతిని గాంచి చాలదిన
ములయ్యె. దాని నింకొకమాఱు చూచి కొన్నిపొద్దులచ్చటఁ బుచ్చ
వలయునని మనమున నభిలాషము వొడముచున్నది. నాయీమనోర
థము సఫలముఁజేయ దేవరవారి చరణారవిందముల వేఁడుకొనుచున్న
దాన. మఱల నతిశీఘ్రమున మీకడ నుందుదాన" నని యమృతరస
మొలుకునట్లు పలుకుచుండు ప్రియులాలి వచనము విని తన్నతిథ్యుని
గా భావించి చేదిరాజు మెల్లనెఱ్ఱ నాపల్లవపాణితో నిట్లనియె. "హృ
దయేశ్వరీ! నీమనోరథముఁ దీర్చుట నామనోరథముఁ దీర్చుకొంటగాదె!
నీకుంగల యీకోరికఁ దీర్పనేని నేనేలనీ నారాజ్యమేలనీ ఎల్లి నీవు చం
దనపురమునకుంజని నీకును నాకును సంగమకారణమాతిక యగు హే
మావతింజూచి మూఁడుదినములలోఁ గొమ్మతిరమ్ము. నీవు లేనిదినము
ల నేమందిరము చందురిడులేని రాత్రివలెఁ గళాహీనమైయుండు. ని
న్నెడఁబాసి యీదినములు ప్రాణము లెట్లునిలుపఁగలనో నాకుఁ గనుసం
దియమగుచున్నది. నీముఖలావణ్యము కన్నులకవుదీఱఁ గోలఁగ
లుగుట లభింపదేని యీదినము దుర్దినమకాని సుదినముకాదు. పో
తోడ మనకుశీలవుని నీకుఁ గనుగూర్చు నాదాపిని తోడ్కొని పల్లకి

యెక్కి- రేపటియుదయమునఁ బైశ్యమైథామ్మ. హేమావతిని నేను చా
లనడిగితిననియుఁ దనమేలు మఱవఁజాలననియు నాకృతజ్ఞతను దెలుపు
ము. వివాహమునకుఁ దప్పక రావలయుననుము. వైశ్యము రాకపోయె
దవుసుమీ. నను జంపుకొన్నట్లె" యని యొట్టువెట్టుకొని తద్విధో
గమును భరింపనోపక పెక్కువిధముల నంగలార్చి మఱునాఁడు చం
దనపురమునకుఁబోవ నిందుమతి కొక్కపల్లకియు దాసి కొక్కబండియు
సిద్ధముచేయించి వెంటఁ గుశీలవుని బొమ్మని యూఁతిచ్చి రాజు నిజాం
తఃపురమున కరిగె.

తనసంకల్పము సిద్ధించినదని యిందుమతి యత్యానందభరితయై
మఱునాఁడుదయమునఁ బల్లకియెక్కి- కుశీలవుఁడు పాదచారియై వెంటరా
శకటాలోహణమొనర్చి దాసి వెంబడింప బయలుదేఱి చందనపురమునకుఁ
బోయెను. ఆమె చనినపోటునఁ జెంతకు నెఱఁబాయరాని నెచ్చెలు లుం
టఁజేసి కాఁబోలు నాయిందువదన రాజుతో వాగ్దానముచేసినట్లు
మూఁడుదినములనాటికి రాఁజాలదయ్యె. ఆయెలనాఁగ యున్ననాఁటికి
రాకునికి శిశుపాలుఁడు వర్ణింపనలవికాని యలమట నొందఁజొచ్చెను.
ఆమూఁడుదినములు పాణినులు బిగబట్టియుండి దినత్రయమగుట
యు నెంతయుఁ గలవరమొందసాగె. అదియటులుండ నాలుగవనాఁటి
రేయి యిందుమతీవియోగవ్యథచేఁ బొన్నుపైఁ బొర్లుచు నుమ్మలికము
నొందుచు రాజుండ మున్ను గళానందుని వెంటనంపఁబడిన సేవకులలో
నొక్కరుఁడువచ్చి వాకిటనిల్చి తనరాక మహీవల్లభునకు విన్నవించెను.
తోడు వానిని లోనికి రమ్మని వానిముఖవైఖరిఁజూచి సందియమొంది
యోరీ కళానందుఁడు సురక్షితముగ గిరివ్రజముచేరెనా లేదా యని
యడిగెను. సేవకుఁడు భయమున వడఁకుచు గద్గదకంఠుఁడై యిట్లని
ఱి. "దేవా! మే మొకనిర్జనప్రదేశమున నిదురింపుచుండఁ బె
ల్లి యొకఁడు మాపైఁ గవియువచ్చె. అందుఁబడి భయభ్రాంతుల

మై తలయొకటొగ్గగ బరువెత్తితిని. మరల నేటికి నెండొరుపులం గాం
చుఁజూతమైతిమి. స్వామిభక్తిచేత నేనాఁటనైనఁ గళానందాదులు దృష్టి
గోచరులగుదురేమోయని కనుఁ బ్రియాసపడి పలుదేహములు చేయించి
తిని. ఎందును జూడయేని గావక విసిగి దేవరపాదములసన్నిధికిఁ జేరు
కొంటిని" అని శిశుపాలుఁ డనరిపడి దిగ్గునలేచి కోపారుణితలోచనుం
డై "ఓ దురాత్ములారా! ఎంతపనిఁజేసితిరిరా! ఇఁక మగధరాజు
మొగము నెట్లుచూతును? అతని రాజ్యలక్ష్మి కపాయముఁజేయుఁజూచి
న దురాత్ముఁడు చేరఁజిక్కియు నిట్లు పలాయితుఁడయ్యెనే! జరాసంధు
నకు దండసాధుఁడనైయుండి యింతపాటిమే లామహాత్మునకుఁ జేయఁ
జాలనైతి. నాపాల నేవజేయుచున్న మీరిందఱు నా కింత ద్రోహముఁ
జేసి తలవంపులుదెత్తురే! ఓరీ! సేనకులారా! ఈయధమజాతి మను
ష్యుని వధియింపుఁడు. స్వామి భక్తిలేక రాజద్రోహిని విడిచినపాత
కుని మొగముఁ జూడరాదు. వీని నతిత్వరితముగ మర్దింపఁజేయుఁడీ" యని
యానతిచ్చిన గింకరులు వానిం గొనిపోయి నశించిరి. ఉరిసిన పుంసు
మీఁద నుప్పుచెట్టినట్లు ప్రియురాలి వియోగముచేతనే పనటఁబొందు
చున్న యాసురారిఁడు కళానందుని పలాయనమువిని గట్టుమీఱిన కో
పపరివాహమున నా నిరపరాధుని జంపించి రాత్రియంతయు నీరెండ
కారణములచేతఁ గంటికిఁ గూర్కురాక బిట్టలమటనొందుచుఁ బైద్యుఁడు
భూలోకమునఁ గరకబాధ ననుభవించుచుండెను. ప్రియురాలు రేపువ
చ్చును మాపువచ్చునని యూఱుదినములు చూచి తుద కామెకెద్దియో
బాధ గలుగుటచే రాఁజాలదయ్యెనని నిశ్చయించి, కుశీలవుఁడైనఁ దనకా
మెవాఁడే నేలవిన్నవించఁ డయ్యెనని వానిపైఁ బలిగి, హేమావతి కింతతె
లిసిమాలినతన మేలయుండవలయునని, యూరియూఱుది, యేమిచేసి
గలదని తుదకామెసేమ మరయఁదలఁచి యిరుగురు సేవకులఁబిలిచి
దనభవనమునకుఁ బోయి హేమావతి యింటనున్న యింటనుండి

చెండరికిము. పరిభుప్రసూనతి శిరసావహించి యిరువురు సేవకులును జని యుగాగ్రిమమం దంతట హేమావతియింటి నరిసి యెవ్వరు నిది యది యని తెలుపమి మరలవచ్చి యావార్త స్వామికి నివేదించిరి. ఆపలు కులు విని చేదినాథుడు మహాకోపమున మండిపడి యూగులోనికరిగి యందుఁ గాఁపురమున్న జనులబస తెలిసికొనఁజాలని మందపజ్ఞులు నాకడ నున్నవారుగదా! ఈహీనుల నుద్యోగములనుండి తొలఁగింప రాదేయని వారినట్లుచేసి తానే స్వయముగఁ జందనపురికిం బోయి పిల్లి యురాలినెంటఁబెట్టుకొని రా నిలఁ చెను. మఱునాఁడు సూర్యోదయ మునకు మున్న మేల్కాంచి యనుష్ఠానములఁ దీర్చుకొని సకలభూషణ భూషితుండయి పవనజవనుగల పారసీకహయములఁబన్నిన యరదము నెక్కి పదుగురాశ్వికులు నూర్వురు పదాతులు దన్ను బలిసి కొలువ నై భవముతో నాతఁడు చందనపురమునకుఁ జనియెను. ఇతనిరాకవిని పౌరులందఱు నతిభక్తియుక్తులై యెదురుపై టవచ్చి నిలిచి రాజుంగాంచి సత్కారములందనిపి తగుమందిరమున విడియించిరి. భోజనానంతరమున శశుపాలుఁడు గాగ్రిమమునందలి పెద్దలఁగొందఱఁ గాంచి హేమావతి యిల్లెక్కడనని యడిగెను. వార లొండొరులమొగంబులు చూచుకొనుచు వెలవెలఁబాఱుచు నామె యిల్లెఱుఁగమనిరి. అట్టి భువనైకసుందరి ను పలిసిద్ధురాలుగదా యామెయిల్లెఱుఁగనివారి లుందురే! ఇది చిత్రము గామున్నది యని యూరిలోని జనులందఱఁ బిలిచి యడుగ వారును న ట్లే నమయజ్ఞానమును వెల్లడిసేసిరి. రా జాశ్చర్యమహాగ్రిహములం తన్నుం బీడింప హేమావతియిల్లెఱిగినవారున్న వెచ్చి చూపుఁడని చా టించెను. చాటుటయే గాని వానిఫలము తొలుతశశున్న నెక్కుడేమియుఁ గానఁబడదు రాజు విచారము నొంది చేదిపురినుండి మున్న హేమా జాతవేదుని నిటీవల నిందుమతిని మోచితెచ్చిన బోయలఁబిలువ ను. బోయలుంవచ్చి కట్టెదుటనిలిచి మున్నుం జూచి వారలతో

నోరీ జాతవేదుని హేమావతిని మొన్న నిందుమతిని మీ రేగృహమున దింపిరో చూపుఁడని వారిని వెంటనిడుకొని పరిజనముతోఁ బోవ వా రూరికట్టకడకుంజని యట పాడుపడి నిర్జనమయిన యొక పాత్రయిల్లు జూపి వారందఱు నిందువిడిసి మమ్ముఁబొమ్మని యానతిచ్చుచు వచ్చిరి. అంతకన్నఁ దారెద్దియు నెఱుఁగమని యూరకుండిరి. ఆపలుకులు విని రాజు విస్మితుఁడై యిదియంతయు మాయగాఁ దనమదికిందోఁప హేమావతిని దనపిల్లరాలిని మొఱకులెవ్వరయినఁ దమయింట దాఁచి యుందురని గ్రామమునఁ బ్రవేశించి యందున్న యంగనల నందఱఁ జూచి శోధించి యందు హేమావతియు నిందుమతియు లేకపోవుట యెఱింగి దుఃఖింపసాగెను. పురజనులు రాజునెదుటకు వచ్చుటకు సిగ్గుపడి కడుమనోవ్యథ నొందిరి. పురమెల్ల చందోదయపూర్ణమానసాగరముచందమున నుండె. ఆబాలగోపాలము నిట్టిరాజునకు మరణమెన్నఁడు సంభవించును దైవమా యని బ్రువ్వడిట్టిరి. అనంతర మామహారాజు మహాదుఃఖము నాగ్రహము మల్లడిగొని యొడలెఱుంగక స్యందనారూఢుఁడై నిజపురమునకుఁజని తల్పమునఁ బవ్వళించి రాజ్యవ్యాపారము విడిచి మిత్రులతో మాటలాడక పట్టపుదేవి రా మొగమేయిఁగనుఁగొనక యనుజుల మాటల కుత్తరములీయక యాహారనిద్రలుసూని దుఃఖార్ణవమగ్నుఁడై యుండి యాత్మగతమున "హా యిందుమతీ! పద్మినీశ్వరీ! భువనైకసుందరీ! యెంతఁబోయితే. న న్నెడఁబాయుటకు నీవున సిట్టులొప్పె? నేను నీదాసుఁడ నీకు విధేయుఁడనంటి! ఇట్టిదీనుని భంగపెట్టి దూరదేశమున కరుగుట యుచితమే? నీనిమిత్తము కరభమహాముని శాపముల పాలైతి. కటకటా జాతవేదుఁడు కడునేర్పరితనముతో వంచించె. నే నాఁడుదానిచేత వంచింపఁబడితి. జాతవేదుఁడు కృష్ణునిపనువున నన్నువంచింప వచ్చినటక్కరి గాకుండునే? పేరాసవతి యాశనిచేతఁ గల్పింపఁబడిన మాయాంగన. అదిమొ యిందు[illegible]

నింతకాలము నాకడనమ్మించినట్లు నిలిపి తుద కిట్లువంచింపుటని యిందు మతి కుపదేశింపనోపు. ఆమెపన్నుగడ నిర్వహించుటకుఁ గుశీలవుఁడింత చేసె. హా! జాతవేదా! ఎంతఁగమసుదనముగాఁ బ్రవర్తించితివిరా! జరాసంధుని వ్రేలియుంగరమెట్లో కపటమున నపహరించి నాకుంజూపి కళానందుని నాచెఱనుండి ముక్తునిఁజేసిన పాతకుఁ డాజాతవేదుఁడే యై యుండనోపునని నాకుఁ దోఁచుచున్నది. ఆజాతవేదుని మొగమును హేమావతి మొగమును నచ్చుగుద్దినట్లు పోలియుండు. వాఁడే హేమావతి వేసముఁవేసి నను భంగపెట్టలేదుగదా! అదియే నిజమని తోఁచెను. ఇందుమతికిఁ జుట్టములు గిరివ్రజమున నుండరు. అదియునువాని మాయయే అయ్యో! ఆలతకూన నాకెట్లుచేకూఱు. నేనింకజీవింపను. అయిన ను దానింగూర్చి యరసి కనుఁగొందము. ప్రయత్నలోపమేటికిఁ జేయవలయు" నని విచారించి నలుపురు సేవకులం బిలిచి మీరలు గిరివ్రజమున కరిగి కళానందుఁ డందు రాజుచేతఁ జిక్కెనో లేదో యిందుమతి చుట్టము లందున్న వారా లేరా కనుఁగొనిరండని పంచెను. మరియు గూఢసంచారులగు చారులంబంచి చేదివిషయమునకుఁ జుట్టుపక్కలనున్న సకలదేశముల కంపి యిందుమతి జాడల నరయవలయునని యానతిచ్చి తద్విరహతాపమునఁ దాను గృశించి కను వందుచుండె.

పదునాఱవ ప్రకరణము.

కళావందుఁడు నిర్హేతుకముగ మగధరాజుచేఁ బట్టువడియెనని కాణభూతి పెద్దయువగచుచుఁ గోరకుఁబు లేమి నింతపుట్టెనని చేయునది లేక మూఁగవానివేసముతోఁ నగరమునం దిరుగుచుండెను. యోగిని జరిగిన చర్యలన్నియు విని జరాసంధుని నిశ్చయమెఱింగి యచ్చటనెయుండి యున్నిపనులు సంపూర్ణముగ జరిగిన పిదపనె యచ్చట నుం

డీ చనవచ్చునని నిరంతరసంతాపహృదయయైయుండె. రణార్ణవుడును దనకోర్కిలన్నియుఁ దలఁచినవి తలఁచినట్లు కొనసాగెనని యమితానందభరితుఁడై చెలిమికాండ్రిం గూడి మననుదీఱ భక్ష్యములమెక్కి మద్యపానములఁ జొక్కి వెలయాండ్రి యాటపాటలం దనిసి భూలోకపుణ్య సౌఖ్య మనుభవించుచుండెను. జయసేనుఁడు కారాగృహనివాసమున కేఁవడి చెడినతనమతి కిమ్మకిమ్మనుఁగఁ దనయంతఁజాన చక్కఁబడి యథాస్థితికిఁ రా నించుకపాపించికజ్ఞానము మరలఁదెచ్చికొని తన నిరపరాధతకును జరాసంధుని యరయమిటిని వగచి తారావతియు, రాజసేనుఁడు విజయసేనుఁడు సురక్షితులై యున్నవారే యని కోటలోపలి సేనకుల నరసి తెలిసికొనుచు నొకవిధమునఁగఁ గాలము కడపుచుండెను. తనకుమారున కెన్నటికిఁ జెరనుండి విముక్తి కలుగదయ్యెనని యీ అనిదుఃఖముపాలై విజయసేనుఁడు చిక్కి మంచమెక్కి తనకన్న దూరటిల్లు తారావతి యేమగునోయని బెంగగొని పండువలెనుండునట్టి సంసార మింతవఱకుఁ దెచ్చితె దైవమా యని మనస్థిమితము గానకుండెను. పురమున వాడలంబడి బిచ్చమెత్తుకొను గుడ్డిముసలివానిని కృష్ణునిచాదునిగావగచి కారాగృహమున రాజు బంధింపఁ జేసినాఁటఁగోలె వాఁడు రుగ్మతకు లోనై తగుచికిత్సలేమిం దుదకు దారుణసన్నిపాతజ్వరపీడితుఁడై మున్నె చెడినమతి మఱింత చెడ మరణావసిష్టుఁడై తనభారము పురజనుల భారమున నడగునట్లు పరలోక ప్రయాణమునకు సిద్ధముగ నుండెను. పురజనులు వానిచేత విని యింతఘోరమెందును గనిని యెఱుంగమనిరి. చందిపాలుఁడు తానట్లగుటకు వగచిన దానికన్న గూఁతురు మగధరాజు నంతిపురమున నుంటయు, నామె మనోహరుఁడాదురవస్థలో నుంటయు, మగధవిభుఁ డాయెలనాఁగను రణార్ణవునకుఁ బెండ్లిసేయఁ గృతనిశ్చయుండగుటయు, గూఁతు రాఘోరకార్యము జరగకమున్నె వెనుకనో తప్పక యుసుఱుఁబాయునని తలఁచితలఁచి యీ

ప్పుడు శోకించి యాసుర్వార్త తనచెవిని బడకమున్న తానె ముందుగా మరణమొందుట లెస్సగా నుండుననియు నది యెట్లు చేకుఱుననియు యోజింపఁ దొడఁగెను. సౌందర్యతిలక కొన్ని నాళ్ళు ప్రియజనకుని దుర్గతిఁదలఁచి చింతించి యనంతరము తనకుఁ బాటిలిన తలఁపరాని కష్టమునుగూర్చి కొండొకవగచి నేఁడు హృదయేశ్వరుఁడగు కళానందుని వంతు వచ్చినందుల కెంతయుఁ బొగలఁజొచ్చెను. జరాసంధుని కూఁతురు నంతఃపురాంగనలు దాసీజనములు నెంతధైర్యము సెప్పిన రణార్ణవుని ప్రజ్ఞాదికము నెంతపొగడిన నాయింతి పెడచెవులం బెట్టి యూహింపక నిదురింపక నిరంతరబాష్పపూరితలోచనయై తలవిరియఁబోసికొని జరాసంధనిష్క్రమనముఁ జేయఁ దలఁచి కోటలోఁబ్రవేశించిన రాఁటసియట్లు చూపఱకు వెఱపుదయింపఁ జేయఁజొచ్చెను.

కళానందుని భైరవదేవుని కర్పింపను దన్ను రణార్ణవునకిచ్చి పెండ్లిసేయను మూఁకతము నిశ్చయింపఁబడెనని విని యాసుందరి మూర్ఛిల్లి దాసీజనములుసల్పు శైత్యోపచారములఁ దెలివొంది వేఁడినిట్టూర్పులు విడిచి వారియెదుట జరాసంధునిందూఱి తనచేతివజ్రిపుటుంగొమ్ము బెట్టికి యావజ్రము నూరుకొని తావి మనోన్యధ కంతముఁగలుగఁజేసికొనయత్నించె. అదియెఱిఁగి పరిచారికలు బాలికకరము బట్టుకొని యాయంగుళీయకము నూడలాగుకొనిరి. రోసము దుఃఖము దన్ను మైమఱచునట్లుచేయ యావిరిబోఁడి కొండొకవగచి దాసీజనముండిట్టి సీయునదిలేమి సెజ్జపైఁ బవ్వళించి రోదనముచేసి కొంతసేపటికి నిదురించెను. అపు డంపఱు దలుపులుమూసి యావలకుఁజనిరి. అంతలో నామె యయు మెలఁకువగాంచి యామందిరమ్మున నేరును లేమికి సంతసించి సెజ్జవిడిచి లేచి గది నలుదెసలం బరికించి చూచె. అట్లు వెదకవెదక నొకగూటిలో చిన్న మొలక త్రియొం డామెకనులంబడి పెనుపందమువుసేసె. అయ్యది మహానందమున గ్రహించి ధాసిమొన భోజిగలిగియుంటకై

మరియు సంతసించి యప్పుడే తనప్రాణములు దానిచే నంతమొందింప వలయునని యాకత్తిం గుత్తుకపైఁ బెట్టుకొని యంతలోఁ గళానందునిమాట జ్ఞప్తికిరా నాత్మగతమున ''నయ్యో! ఆమహాత్ముఁ డింక జీవములతోనుండ నాకీసాహసమేలా? ఏవేల్పుకృపచేనైన నెద్దియేని మేలు మాకిరువురకుఁ గలుగఁ గూడదే! ఆహా! శరీర మున్నంతవఱకును నీయాశాపిశాచము ననుంబట్టి విడువకున్నయది. అయిన నీయాయుధ మావశ్యక మగునప్పటికి దాఁచుదాననని తగుచాటుదోఁటు గనఁబడమి బొన్నుజేరి యాదూదిలో నాయాయుధమును గప్పి పుచ్చి యెప్పటియట్లు పాన్పు పైఁ బవ్వళించె. కళానందుఁడు తాను బట్టునడకమున్న తనప్రియురాలెన్నటికైన విముక్తయగుననియుఁ దా నారసికురాలి పొం దనుభవించు సమయము సమకూడుఁగాక యనియు నుప్పొంగు లూరుచుండెను. తనకు బంధము సంభవించిన గడియ మొదలు తనమరణము నిశ్చయించి తన కును దనబహిఃప్రాణమైన సౌందర్యతిలకకు నింక శాశ్వతమైనయెడబాటు సంభవించెనని వగచినఁ గార్యములేదని రాఁబోవు నిజఘోరమరణము జ్ఞప్తికి వచ్చినపుడెల్ల మేనునడఁక నులికిపడుచు నరఘడియలకు రక్షకుఁడు రాజీవాక్షుఁడు యని నిరంతర నారాయణస్మరణము చేయఁదొడఁగెను. వేలఁ గనులమూతయే పడుటలేదు. ఒకవేళఁబడిన నొకమాఱు తన్ను భైరవదేవునకర్పింపఁగొంపోయినట్లు మెడమీఁదఁ గత్తినిలిపి నఱుకవచ్చినట్లు నొకమాఱు హృదయేశ్వరి తన్నుఁ గవుఁగిలించుకొని ''ప్రాణనాథుఁడా నన్ను విడిచిపోయెదో?'' యని వాపోయినట్లును వేఱొకసారి తల్లి తనమరవష్ఠఁగాంచి మృతికొందినట్లు పాడుకలలుఁ గనుచు నతిభారమైన యీజీవనముకన్న మరణమే యుక్తమని దానికెరుకచూచుచుండెను. ఇట్లు దురంతరించితాకాంతుఁడయిన యారాజకోమారునెద్ద కొకభటుఁడువచ్చి దీనవదనుఁడై యిట్లనియె. ''అయ్యా! ఈజరగుచున్న మహాసంభ్రమమునుంబట్టి సౌందర్యతిలకకు రణాగ్రహునకు వివాహమగునని

నీవే యెఱుఁగుదువు. లేకున్నాతిరి యీవివాహము జాముపొద్దుపోయిన మెనుక నగు. కళ్యాణానంతరమున మగధరాజు నిన్ను శ్రీభైరవదేవున కర్పించు. ఈవార్త నీకెఱుఁగఁజెప్పుమని రాజు నన్ను నియోగింప నే వచ్చితిని. దుర్వార్త చెప్పితినని నాపై నలుగకుమయ్యా" యని నిలిచియుండె. తా నటుజరగునని యెఱిఁగియున్నను దుర్వార్త యెన్నఁడో వచ్చునని తన్నిమిత్త మెదురుచూచుచున్నను సేవకుని దారుణవచనములు శ్రవణగోచరములగుటయుఁ గళానందుని మనస్సున నాకసమునపై మెఱుపుపాటిచందమున నొక్కమాఱు వికారముప్పతిల్లి శరీరము గడగడ వడఁకఁజేసి నోటమాటరానీయదయ్యె. ఎట్టకేలకు ధైర్యముఁదెచ్చుకొని సేవకునితోఁ నిట్లనియె. "నీవు చేయునదేమి? స్వామియాజ్ఞ నెఱవేర్చికున్న నాయనస్థ నీకును సంఘటిల్లు. చచ్చెడువానికి జగము తృణప్రాయముగదా! మీరాజు నన్నింతకన్న నెక్కుడుశిక్షలు సేయఁజాలునే? కావున నాపదమునుగ నిట్లు జరాసంధునితో వచియింపుము. ఓరీ జరాసంధహంతికా! నీవు సలిపిన మహాపాతకములలో నిదియొక్కటి. నీయదృష్టము పెంపునను నాకొదవిన భాగ్యలోపమునను నేను నీచేతఁ జిక్కవలసివచ్చెఁ గావున నీవు నన్నంతమొందింపఁగలవు కాని కొలఁది దినములలో వాసుదేవుఁడు నీప్రాణములను హరింపకపోఁడు. నేఁడా రేపా యను విషయమొక్కటియేగాని నీకును గాలమాసన్నమైనది. బంధింపఁబడిన యీరాజుల భాగ్యపుఁబంట పండినది. నీవును నేనును బరలోకమున నతిశీఘ్రకాలములోనే కలియఁగలము మీ మగధరాజ్యలక్ష్మికి వైధవ్యము గలుగుఁ నవసర మిదయే. సిరప రాఁగులు నబలలు ననదలు ననేకులు శోభపడినఁగాని నీపాపము పండదు. ఇపు డంతయు సమాప్తమైనది. ఓయీ సేవకా! జంకక గొంకక యీ వచనములు నే ననిన వినఁట్లు తెలియఁజెప్పుము పొమ్ము". అన వాఁడును వల్లెయని యచ్చోటు వాసిపోయె. ఆదినమునఁ నౌందర్యతిలకను

బెండ్లికూఁతును జేయుమని రణార్ణవుని బెండ్లికొమరునిఁ గావింపుమని యు జరాసంధుఁ డానతిచ్చెఁ. నాఁ డంతఃపురాంగనలు సంపంగినూనెఁ దెచ్చి యాబాలికకుఁ దలయంటవచ్చినపు డాపడంతుక యన్నెలఁతుకలఁ జెంతరాసీయుక మహాగ్రహముతోఁ గొంతతడవు వారలందూఁటి వారందఱును వచ్చి తన్నలమి బలిమిం బట్టుకొని తలయంటఁజూచినపుడు చేయుగది లేక మనసున నెద్దియో నిశ్చయించుకొని కొయ్యబొమ్మ వడువున నుండె. అంగన లిచ్చనచ్చినట్లు తలయంటి నలుఁగిడి పన్నీటఁ జలకమూడించి కురులార్చి విలువలేని చీనిచీనాంబరములఁ గట్టించి జిలుగుపైఁ బాణంపు అయికఁదొడిగించి మగధరాజు నంతిపురమున నున్న యింతుల యాభరణము లన్నియుఁ బెట్టి తెలిసోగకనులఁ గాటుక దిద్ది యధరమునకు లాక్షయెత్తి పచ్చికస్తూరితో వదన చంద్రమండలమునకుఁ గలంకపు తీవిం దెచ్చునట్లు తిలకము దిద్ది సాంకవము గండసీమ నలఁది యగరు పన్నీరు మెదిపిన మంచిగంధము మేనబూసి మల్లెపూదండలు మెఱసినున్న రత్నహారములతో వియ్యమొందఁజేసి సర్వవిధముల రతీదేవిని మించునట్లుచేసి యామె సోయగమునకు వారె యచ్చెరువందిరి. జరాసంధుని యంగనలు దాని సొరుంగనుంగొని యాఁడువారికే మనసు కరఁగుచున్నదనిరి. మగధరాజు దూరముననుండి యాయెలనాఁగఁ జూచి "యిది త్రైలోక్యరాజ్యలక్ష్మి. ఇదియెందున్న నది సకల సంపదలతోఁ దులఁదూఁగదో ఇంతటి యపూర్వలావణ్యమును బ్రహ్మ యెట్లుసృజింపఁగల్గెఁ" నని యచ్చెరుపొందుచుండ ముదుసలి పేరిటాండ్రిం బుోహితులు సౌందర్యతిలకం బందర్పాలునకు మొక్కింపుమనిరి. సుందరాంగులాయంగనను మెల్లనఁదోడ్కొని చందర్పాలుఁడున్న నెలవునకుఁ బోయిరి. వచ్చుచున్న బిడ్డఁజూచి తండ్రి సంతోషబాష్పములకు మాఱు దుఃఖబాష్పములు విడిచె. కూఁతు కన్నీరుతోవచ్చి తండ్రిం గాఁగిలించుకొనెను. తదనంతరము దండ్రిగు నొండొంరుల నాలింగనము జేసి

క్రొని పెద్దపెట్టున నేడ్చిరి. కొంతవగచి చండకౌశాలుఁడు బిడ్డఁజూచి ‘‘నీకావివాహము కాకపోవుంగాక! కళానందుఁడె నిన్ను వరియించుంగాక!’’ యనిదీవించెను. మగువ లాపల్కులు విని యెట్టెటకో చిఱునగవుఁ దోఁప బలిమిచే జనకుని మోములనుండి యీవలకుం దెచ్చిరి. అనంతర మింతిని జరాసంధునకు మొక్కింప వలసినదని బ్రాహ్మణులు సెలవొసంగ నంగన లామెను మహారాజు మందిరమునకుం గొంపోయి కనకపీఠమున్పైఁ గూర్చున్న తెఱఁగిఁ బ్రాణనాథున కెఱఁగ మొనర్పుమనిరి. తనపిత్రియజనకునిఁ గారాగృహమున నునుపనవాఁడు దన మనోహరుఁ గ్రాసందుఁ గడతేర్పసిద్ధముగా నున్నవాఁడు దనమనోరథము భగ్నముచేయఁదలఁచినవాని నారాజుం గాంచునప్పటికి బాలికకు వశముగాని యూగ్రిహము వొడమె. అంతట నయ్యబల కనుగొలఁకులు ముడివడి నేత్రాంబులు కెంపుమీఱ మొగ మలుకఁ జేజేవుర్రంప నిలువెల్లఁ బొడసూపిన పులకాంకురములు కోపానలధూమశిఖలు ధగధగ మెఱయు రతినాలదీధితులుఁ గోపాగ్ని ప్రజ్వరిఁ వెడలుమంటలుగాఁగ గంధసింధుర ముపైఁ గవియు నాఁడుసింగముపోలె మహిపాసురునిపై నుంకించు శర్వాణియుఁబోల నరకుని నఱుక నరుగు సత్యభామయుంబోలె పంక్తి గీటుచు జరాసంధునంతటివానికే భయజనకమైతోఁపఁ గెలఁకులనున్న చేడియలకు వెఱవుదోఁచెననేల? అటునిల్చి పేరిలుకచే మృదూక్తులు తడబడ నిట్లనియె. ‘‘కుఁగిరిచిత్తా జరాసంధసూతకా! నేను నీకుఁ బాదాభివందనమాచరింపను. పవిత్రమైన నామేను బహుళపాపభూయిష్టమైన నీమేను సోఁకనిచ్చుదానవే? నన్ను నీవు నీయుంపుటకత్తె కొనుకునకుఁ గులగోత్రములు లేనివానికి నీవంటి నీచున కిచ్చి పెండ్లిచేసెదవే గాని నామనసు వాసుమనసుతో నామేను వానిమేనుతోఁ గలుప నీతరముగాదు. నేను రాచదానను. నాపలుకులు వినుము. ఇటు సూర్యఁ డుపాసించినను నీమనోరథము సిద్ధింపదు. వివాహము ముగిసిన పిమ్మట

నాఁడు సకలాస్మృతములు నీకన్నులతో నీవుచూచెదవు. ఈపాపఫల మ చిరకాలమున ననుభవింతువుగాక! నే నుత్తమయగు నిల్లాలిబిడ్డనై తినే ని బ్రాప్తీచరణములు నమ్మితినేని నాశాపము నీకుం దగులకపోదు" అని మొగముఁదిప్పి యచ్చటనుండి మఱలి నడువ నంగనలు భయము న వడఁకుచుఁగదలఁజాలరైరి. రాజు దానిపలుకులువిని మీసముపైఁ జేయివైచి తలయూఁచి యిపుడు దీని నేమనుటకును సమయముకాదు. వివాహమైన వెనుక దీని పొగ రడఁగును. మీరును వెంటఁబొండు. రే పు కళ్యాణము జరుగునని యూహతియిచ్చి వారలనంపి పందిళ్లు వేయించి తోరణములు గట్టించి కలయంపులు చల్లించి బంధుమిత్రుల రావించి సిద్ధమై యుండెను.

పదునేడవ పరిచ్ఛేదము.

అంతట లోకబాంధవుఁడగు పద్మబాంధవుఁ డస్తమించి జరాసం ధు నంతిపురమునన్న సేవకులు లోనగు పెండ్లివారికి మహానందము ను గలానందుఁడు లోనగువారికి విచారమును గలుగఁజేసెను. రణార్ణ వుఁడు విరహతాపమునఁజేసి తెల్లవాఱుజాముపు వివాహమగు కొప్పడ ని పొగలుచుఁ దామరతూఁడులపాన్పుపైఁ బన్నళించి చందన మొడలు నిండ నలంది సుందరాంగులు తాళవృంతముల విసర నిట్టూర్పులు వి డుచుచు విశ్రాంతిలేక యుండెను. కళానందుఁడు చీకటిపడుట మొద లు తనకష్టమింక నొక్కనాటితోఁ గడచిపోవునని నిశ్చయించుకొని ధై ర్యమొక్కటియే తనకుసాయముగ నుండదగినదని దానిని విడువఁడ య్యె. ఆరేయి యెంతయైనను గళానందునకు నిద్రాదయ్యెను. రెండు జాములరాత్రియగుట నొక్కమాఱు వాసికిఁ దనముదుసలి తల్లియు సౌందర్యతిలకయుఁ దనదుపవ్వళ్ళు జ్ఞప్తిరా నతివిషణ్ణహృదయుఁడై

ర్యము విడచి యిట్లు విచారింపఁజొచ్చెను. " హా సుందరీ ! నాకతమునఁగ
ద నీవింతకష్టములుపడుట ! ఎంతకాలమునుండి వర్ధిల్లిన యనురాగలత
యెంతలో నెట్టులయ్యె ? నీనిమిత్తమకాదె యిటువెడలి ద్వారకానగర
ము జేరి నందనందనపాదరాజీవముల నాశ్రయించి యిటురాఁబడితిని
ల్పితి. చేదిరాజు సేవకులచేఁ బట్టువడి యెన్నినొన్నో సిలుగులఁబడి యెట్టకే
లకు జాతవేదుని కృపచే మరల ద్వారకఁజేరితిని. ద్వారకనుండి కొండం
తయాసతో బయలుదేఱి నినుగాంచి మునువడిన చిక్కు లన్నియు మ
ఱచితి. పట్టువని యొక నెలయైనను మనసుదీఱ నిద్రలేసియుండలేదు.
ఇంతలోనె పాపపుఁజైవమునకు మనమైత్రి కన్నులుకుట్టె. హా ! నావం
టి మందభాగ్యునకు నీవంటి మహారసికురాలిపొందు లభించునే ? ఈదు
రాత్ముఁడగు జరాసంధునకు నేఁగావించిన యెగ్గేమియులేదు. అయ్యో !
సుందరీ ! అనుఋణము సీకుదానుఁడనై యుండి నీకనుగొలకులసన్న మెలఁగు
నన్నువిడిచి నీవెట్లు ప్రాణములనిలిపితివో ! దైవమా ! ఎంతలో నం
తటకోర్కులు భగ్నముజేసి నాయవస్థ నింతవఱకుఁ దెచ్చితి ! భూనైక
సుందరియగు నామందయాన ను గూడి భూలోకస్వర్గము ననుభవింతు
ననుకొంటిఁగాని యింత చిన్నతనమందె దారుణముగ భైరవదేవునకు జ
రాసంధునిచేత నర్పింపఁబడి యకాలమరణ మొందుదునని యెన్నఁడు
ననుకొనలేదు. వాసుదేవా ! నీచరణారవిందముల నమ్ముకొనియుంటి.
నాఁడె వత్తునని రావైతివి. నన్నిపాపి తుదముట్టించినవెనుక నీవువచ్చిన
నేమి రాకున్న నేమి మిత్రులెవరైన నాకు సాయముజేతురేమోయని
వెదకిచూచిన నట్టివాఁడొకఁడును గానఁబడఁడు. నాకాపుఁడగు నుజ్జయి
నీరాజుగూడ జరాసంధునిచేఁ జిక్కి నాయవస్థనె యనుభవించుచున్నాఁ
డు. హాతల్లీ! వీరమాతవని నిన్ను జనులు సన్నుతిజేసినప్పుడెల్ల నీగరు
వంపుఁ గొడుకుఁ దలఁచి యెంతయు సంతసించెదుదానవు. ఇంక నేమగు
ధున్నో అయ్యో! కొమరునను జగన్మోహనయగు కోడలు గాఁపురముచేయఁ

జాలయానంచింపవలయు నని గంపెడుకోరికతో నున్నదానవు. కడకు నీమువ్వైన నాచేతఁ గడవదయ్యె." అనివగచి యంతలో మరల ధైర్యముఁ దెచ్చుకొని ఛీ! నాకేటికీవగపు చాలుఁజాలు నని సర్వేశ్వరి పంచవ్యవహారసన్యాసముఁ జేసి యిహపరసాధనమని నారాయణనామ స్మరణముఁ జేయుచుఁ దెల్లవారుటకు నిరీక్షించుచుండెను.

సౌందర్యతిలకయు దాను వివాహోచితమైన తుంగళాలంకారము లఁ దాల్చియు నానందవార్ధి మునుఁగుటకుమాఱు దుఃఖవారిధి మునిఁగి నాలుగుజాములు తెప్పవాల్పక రాదలఁచిన యాదారుణయవస్థ నిట్లుత ప్పించుకొన నగురని యోజింపఁ దొడఁగెను. అందఱును గుట్టుపట్టి నిద్దురబోయి దేహములు మఱచియుండ నీబాలిక పాన్పుపై లేచి కూ రుచుండి యీసును రోషము, వగపు, గోపము నొక్కసారి పొదివి తన్నునేక భంగుల నాడింపఁ బ్రియునిఁ దనయవస్థను దలఁచి యిట్లని విచారింపఁగొడఁగెను." ఓ హృదయేశ్వరా! అయ్యయ్యో! హృదయేశ్వరుఁడు గానివాని నేనట్లు పిలుచుకొంట వ్యర్థముగాదే నిన్నుగాంచిన గడియమొదలు భక్తగా బడయుతలంపున నెండఱు దేవతలఁ బూజించితి, నెన్నినోములు పరిమభక్తితో నోఁచితిని. ఎందఱు బ్రాహ్మణులకు దానము లొనర్చితి. నానోఁచిన నోము లిట్లుపండె. ఆవిప్రులు దీవననిట్లు ఫలించె. నాబ్రిదు కింతయాఅడివోవునని యెన్నఁడు ననుకొనినైతి. ఓ కళానందా! నీవు నాకు తప్పక దక్కుదువని జ్ఞానం ధునంతవానితోఁ బగసాధించితి. తండ్రి చెఱలోనున్నను రాజున కలు కవొడమినను నిన్ననమ్ముకొనికాదె మనోధైర్యములం జిక్కఁబట్టియుం టి. నీమనస్సు మెప్పింపనలయుననికాదె యెన్నెన్నో దేశములలోనుండి దినుసుచీరలు దెప్పించుకొంటిని. నీమనస్సు హాయియని యూనందించు టకేగదా వీణపై నపుర్వరాగముల నలవరించుట. అట్ట నీవు నాకు ద్రోహివైపోవ నింక జగమేల? నేనేల? కళానందునకర్పించిన యీమేను

రణార్ణవుని పరిక్కఁదార్తునే? వివాహము ముగిసినవెనుక వధూవరుల నేకాంతగృహమున కంపుటయు నీయాయుధముతో నాదురాత్ముని యుసుఱుఁగొని నన్ను నేఁబొడిచికొని శయనాగారము రక్తాలంకృతమై పీనుఁగులపెంటయై యుండఁజేసి జరాసంధాదిపీరు లచ్చెరువడి నా సాహసమునెచ్చు, నగర మట్టుడికినట్లుడుక చందిపాటుఁడు బళి యని వినుతించియేడ్వ నత్యుత్సాహముతోఁ బ్రవర్తించెద. రాచపుట్టువున కుఁ జావన్న భయమగునా? ప్రాణసంరక్షణముకన్న మానసంరక్షణ మెక్కుడుగదా! ఈహేయజీవనమునకన్న మరణము శ్లాఘనీయము. అయ్యో! అంతదారుణమేల నేఁ జేయవలయు? ఈసమయమున నందకు మారుఁడు రారాదే. వచ్చి దీనికి విఘ్నముఁ జేసి నాదుమనోరథసిద్ధి చేయరాదే. అట్లునూతన మవృష్టవంశులయినవారు లేరే? రుక్మిణికి మున్ను గట్టగడగదా మనోరథము నెఱవేఱినది. అంతటిభాగ్య మింతటి యదృష్టహీనులకా? హా పార్వతీ! హా మాధవా! హా మిమ్ము నిశ్చయముగ నమ్మియుంటి. పాలముంచిన నీళ్ళముంచిన మీరకాకే మీరుగాకున్న నీశరీరము విడిచిపోవుట నిశ్చయము. లోకములో నాపాటు లెంతబీదకన్నియకును గలుగవు. మీకు జాలి యింకనైనఁ గలుగదే? అని పరిపరివిధములఁ బలవించుచునుండ నంతలోఁ దెల్లవాఱెను.

ఆదినమందే వివాహమహోత్సవ మగుటఁ బెండ్లికుమారు మహావైభవముతో నూరేగింపు మనియు, రాజదోహముసల్పి వధాహూఁడైన కళానందుని హీనదశ దెలియునట్లు రణార్ణవు నూరేగింపువో వెనుకఁ దోకుకొని పోవలయుననియు మహారా జానతిచ్చె. కావున పరిఘాకరుఁ డుదయమొందిన పిదప మంత్రిసామంతులు దండనాయకులు పరిచారకులు మొనసి యామహోత్సవము వెంటరా సిద్ధముగనుండిరి. మునుముందు పురజనులును బురజనులవెనుక నేనూఱాశ్వికులును నాశ్వికులపిఱుందన నూఱు భద్రగజములపై నధిరోహించిన

ఘహాహీరశతమును, దద్దజబృందమధ్యమున సకలకాంచన రత్నభూష
ణములతో గన్నులు మిఱుమిట్లుకొలుపు నొకమహాదంతావళముపై
నెక్కి రణార్ణవుడును వెడలిరి. ఆగజావళివెనుక నొకముసలియేనుఁగుపై
నలంకార శూన్యుఁడై దీనాననుఁడై విచారవినమ్రవదనుఁడై కళానం
దుఁడు బలిమిచేఁ గూరుచుండఁజేయఁబడెను. ఆయేనిక కనులుఁగానక
యిట్టట్టు మూర్ఖమునకుఁదోలఁగుచు నెన్నఁడు దానినెన్వారు నిరుపయోగ
మగుట స్నానముఁజేయింపమి సహింపరాని దుర్గంధభూయిష్ఠమై వార్ధి
కమున నడుగులు తడబడ మెల్లగ నడచుచుండె. తనశత్రువైన రణా
ర్ణవునికి జరగు మహోత్సవమునందె తననిట్లు చేయుట కేవలము జరా
సంధుఁడు తన్ననూనము నొందఁజేయవలయుననియె యని కళానం
దుఁడెఱిఁగి పరమనీచున కట్టిమహాగౌరవము నెఱయుచుండఁ దనకంతదా
రుణపరాభవము సేకుఱినందులకు బిట్టువగచి తన్ను మున్నెఱింగిన మిత్ర
బాంధవుల మొగము లావేసమున్తోఁ జూడనోఁపక వంచినతల యెత్తఁడ
య్యెఁ. యోగిని యీమహోత్సవముఁ జూడ నోఁపక బహుదీనవదనయై
కన్నుల నశ్రుజలములు గాఁ వదలఁజాలక నొకచోఁ జతికిలఁబడి ప
శ్నములమగనిచ్చినవారి నూరక యంపసాగెను. ధాగుణిదేవి కుమారు
నిమస్థితియు నిశ్చయమయిన దుర్మరణమును విని కంఠమున కొకతాళ్
టితో నురిబెట్టుకొనియె. అంతలో నది దాసిగాంచి యురిదీసివేసి మర
ణమును దప్పించెనుగాని యాముదుసలి మతిచెడి యసంబంధప్రలాప
ము లాడఁజొచ్చెను. చంద్రిపాలునిభార్య నాఁటిదినమున వీధిమొగ
ము జూడక లోనఁ బంకుకొని నిరాహారయై మొగమువాయ చిట్లేమువ
సాగెను. కాణభూతియు నానుత్సవమధ్యమునందుండి మూఁగ
కేకలు వేయుము నింతయు భంగముసేయుట కుపాయము గానఁబడదయ్యె
నీశ్వరా యని విలపించుచుండె. రణార్ణవుఁడు మహానందవికసితముఖుఁ
డై యాముదగజేంద్రముపై సమర్పఁబడిన హౌదాలోఁ బచ్చపట్టుపరు

పుపయిం గూచుండి తెల్లపట్టు మెత్తలకత్తమిల్లి, మస్తమందు రతనాల కుళ్ళాయి వివిధదీధితులుచిమ్మ మేని విలువలేని తొడవుల మేలిరవలు చూచినవాండ్రి కత్యద్భుతమునొందింప విరహతాపము నభినయించుచు సాయంకాల మగుటకు సుముహూర్తసమయమునకు నెదురుచూచుచుండెను. తన వివాహమునకు మదిం బొంగుటకన్నఁ గళానందమని పరాభవమున కెక్కుడు ముడియుచుండెను.

సర్వేవకుర్వీడు తనయజమానుని విషయమునకు సంతోషించి యాదినమునఁ జిరకాలమునుండి తనమేను నాశ్రయించియున్న ముచ్చికి యొకకొంత పోవుపట్లు తానమాడి యజమానుఁడు విడిచిన వలువలు కొన్నికట్టుకొని కారుమేనికిఁ జందనము మెత్తి తాంబూలమునమలుచు వారకామినుల యాటపాటలకు మిట్టపంట్లు తెలిచి నగుచు నానంద మతిశయించుచుపుడు కేకలువేసి పరువులెత్తుచుఁ గిస్కింధాపురివాసుల గు రామసైనికుల జ్ఞప్తికిఁ దెచ్చుచుండి యందఱ నవ్వించుచుండెను. నిరుపమానవైభవముతో మధ్యాహ్న మూరేగింపు మహోత్సవము జరగుటయు నందఱును రాజనగరునఁజొచ్చి మాధ్యాహ్నికములందీర్చి జరాసంధసమేతులై పంచభక్ష్యపరమాన్నముల నారగించిరి. భోజనానంతరమున సంగీతగోష్ఠి కొంతతడవు నిర్వర్తించిరి. రణార్ణవుఁడు జాముపొద్దువేళ నశ్వారూఢుఁడై యోగిని బసకుంబోయి తెరచాటున నుండి తనపరిణయమున కామెను రమ్మని ప్రార్థించెను. అతని వేడికోలునకు సమ్మతించి దీపములు పెట్టిసవెనుక వత్తురనియుఁ దనకొక రహస్యమగుగది సిద్ధము చేయుమనియు నానతిచ్చి వానినంపె. అప్పుడప్పుడు యోగినికడకు కాణభూతివచ్చి యాలోచించు వాడుకయున్నందున నానాఁడు వాఁడు లోనికింబోయి యోగినితోఁ గొంతసేపుపరిసంగించి యవ్వోవాసి యెందేనిఁగని సాయంకాల మగునప్పటికి వివాహమునకు జూడ నగరునకుఁ బోయెఁ. యోగినియు నొకపల్లకిలోఁ గూచు

చుండి మహారాజాంతఃపురమున కేగి యొకగదిలో విడిసె. అంతటి మహాత్మురాలు కోటకుఁ జనుదెంచినపుడు నగరనాగలవారందఱు మహావినయసంభ్రమచిత్తులై యామె పనుపు సేయుచుండిరి. జరాసంధుఁడామెసౌకర్యము మఱునాఁడుదయమునఁ జేసి కృతార్థత నొందఁదలఁచెను. అంతట నంశుమంతుఁడస్తగిరిఁ గ్రుంకఁగ గళానంద సౌందర్యతిలక లముఖాంభోజములు వికాసహీనములయ్యె. తక్కినపెండ్లివారి మొగములు వికసించె. కోటలో మహాకోలాహలము జరుగుచుండెను. అపుడు సంజచీఁకటి బయలువెడలిన సేవకులు దీపములు వెలిఁగించుచుండిరి. జరాసంధుఁడాకళ్యాణమునిమిత్తము కనువిశాలమయిన యొకపెద్దపందిరి నిర్మింపఁజేసి యందు విచిత్రములగు చిత్తరువులు వ్రాయించి యలంకరింపఁజేసి శృంగారలక్ష్మీ తాండవమాడునట్లు చూపరులాశ్చర్యమొందునట్లు సిద్ధము చేయించె. ఆసందెచీఁకటివేళ నామహాకళ్యాణ మంటపమునం దొకమూలఁ బిచ్చంటుకొనియె. అది ముందెవ్వరుఁ గన్గొనమి నంతకంతకుఁ బెరిగి పెనుమంటలు బ్రహ్మాండము ముట్టి పొగలు ద్వారములఁ గ్రమ్మి జనులరానీయకుండుట నందఱుఁజూచి పరుగులెత్తిరి. జరాసంధుఁడు మేడపై నిల్చి మహాకంఠధ్వనితోఁ బౌరుల సేవకులఁ బిలిచి నీరుపోసి యార్పుమనుచుండె. అందఱును బాపులు చెఱువులు నిర్జలమగునట్లు కడవలతో నీరుఁదెచ్చి చిచ్చార్పుచుండిరి. ఎంద తెన్నికడవలనీరుఁ దిమ్మరించిన నాయగ్ని చల్లారక పచ్చనిపందిళ్ళనెల్ల భస్మీభూతములు సేయఁదొడఁగె. మేడలు మిద్దెలు నంతఃపురములు నంటుకొను ననుభయమున శుద్ధాంతకాంతాజనులాక్రందన ధ్వనిసేయ నింగి ప్రతిధ్వనియొసంగె. లక్షలకొలఁదిజనులు గుంపులుగూడి బ్రహ్మాండకర్పరము పగుల నార్చుచుండిరి. ఆసమయమున నయ్యో సౌందర్యతిలక యీనిష్పనం బడియె నని మహాశబ్ద మొందు పుట్టెను. ఆపలుకులు విని రణాగ్రపుఁడు చిచ్చులోనుఁడికి నలుదెసల

నామెయున్నచో టరయుచుండ నెట్టగఁ గాలిన దూల మొక్కటి యూ
తనిభుజముపై విరిగిపడినది. అందఱును రణార్ణవుఁడు చచ్చెచచ్చెనని
యఱచిరి. సేవకులు కొందఱుతీకి వానినీవలకీడ్చి తెచ్చిచూడ వా
నివీఁపు మూఁపు గాలె. అగాయము లంతయపాయకరములుగావని
యందఱవిరి. సౌందర్యతిలక యింటనే యున్నదని పరిచారకులునచ్చి
చెప్పి యదియెవ్వరో గొంటితనమున కనిరని నిశ్చయించిరి. కళ్యాణ
మంటపమును భస్మీభూతముఁజేసి మంటలు చల్లాఱె. జరాసంధుఁడు వి
వాహము మఱునాఁడు జరుగునని యెల్లవారికిఁ జెప్పిపుచ్చె. ఇంత య
మంగళముతో నారంభమైన యీవివాహ మెట్లు జరిగునో చూడఁ బో
రులు ముచ్చటపడుచుండిరి.



పదునెనిమిదవ పరికరణము.

జగన్నాటకమునందు నాకాశ మనురంగస్థలముఁగ బగలనుకా
కయంకమును రాత్రి యనునొకయంకమును బ్రదర్శింపఁబడుచుండుతఱిఁ
బ్రథమాంకమున రౌద్రరసమభినయించి, పద్మినీరాజు ప్రవేశించి తన
కథ నెంతయుఁ జక్కగా వినిపించి నిష్క్రమించె. అంతట సంధ్య యను
శుద్ధవిష్కంభమునందు జీకటి యనురాఁటసి ప్రవేశించి యతిభయంక
వృత్తిఁ దనవ్యాప్తిఁజూపి సకలజంతువులకు భీతిగొలిపిఁ గొంతతడవున
కు నిష్క్రమింప ద్వితీయాంకమునందు శృంగారరస మభినయింపఁదలఁచి
నరాజు ప్రవేశించె. ఆరాజు బహుకళావంతుఁడై చూపఱ కానంద
ముఁగలిగించి తన కరాదివిన్యాసముల నేర్పుచే నెల్లవారలమెప్ప వడ
యఁజొచ్చెను. ఆసమయంబున గిరివ్రజపురమునందు బహుళోత్సా
లము జరుగుచుండెను. వివాహమునకు సమస్తప్రయత్నములును సిద్ధ
మయ్యె. కిందటిదినమునఁ దగులఁబడినపందిస్లు మరలవేయుఁది మహా

రాజు సకల బాధలులఁ బిలుచునంపి మహాభైరవపూజకుఁ దానును సిద్ధపుగనుండెను. సౌందర్యతిలకయుఁ గాదలఁచిన యావివాహమును గూర్చి భగవంతునిపై భారముంచి శరీరముమాత్రము జరాసంధుని పనికత్తెలకొప్పగించి యూరకుండె. కళానందుఁడు గుండె తాయిచేసికొని తనదారుణమరణమునకుఁ బ్రియురాలి వివాహమునకు సిద్ధపడుట మిట్టలుండఁబోలునని వాసుదేవుని పాదరాజీవములపైఁ జిత్తముహత్తజేసి వర్ణింపరాని మనోవేదనపాలైయుండె. జరాసంధుని సేవకులు వానికాదినమునఁ దలయంటి, రక్తాంబరము గట్టించి కఁఠమున బహుమూల్యములవైచి భైరవదేవుని కర్పింపఁ దగినస్థితిలో నునిచిరి. రణాగ్రణియుఁడును బెండ్లికుమారుఁడై యానందమున మిన్నంటి తన పూర్వశత్రువైన కళానందుని జూడనచ్చి దురవస్థకు సంతసించి వానింబరిహసింపఁ దలఁచి "యోహో! పెండ్లికుమారుఁడు కాఁబోలును. సౌందర్యతిలకపొందొక్కఁజాలులోఁ గిలుగఁగలదు. వాసుదేవుని నమ్మితివిగా! అతఁడు నిన్ను రక్షించునులే" యని యుల్లసమూడి మరలిపోయెను.

మహీమండలమంతయు సంధ్యారాగము గప్పినతోడనే గిరివ్రజమున కభిముఖులై మువ్వురు బ్రాహ్మణోత్తములు వచ్చుచుండిరి. సంధ్యాసమయమున వారు తమకాలకృత్యముల నొకసరోవరమునందు దీర్చి పయనముసాగించి గిరివ్రజపురము చుట్టునున్న కొండలలో నొక దానికడకు వచ్చి నిల్చిరి. అందొకఁడు, కాగ్నిగులఁబోలు నల్లని మేని చాయయుఁ బుండరీకములవంటి యాకర్ణాంతవిశాలనేత్రములును, లక్ష్మీనివాసయోగ్యమగు వక్షమును నాజానుబాహులును జగన్మోహన విగ్రహుఁడై చూచువారలకుఁ బురుషోత్తముఁ డితఁడని తోఁచునట్లుండె. రెండవవాఁడు, మహాకాయుఁడు, మహాభుజాదండ మండితుఁడు ఎఱసపాగాధారుఁడు, చూడ మహాబలావతారమునుబోలుఁ దగి

నవాఁడు. ఆతని యాకృతియు బొమముడియు మున్నతనిటలము గమ
నైఖరిం గన్నవారి కాతని బలదర్పములంగూర్చి యక్కఁజము పొడ
మకపోదు. మూఁడవవాఁడు లలితసుకుమారశరీరుఁడు, నెగుభుజంబుల
వాఁడు, శాంతరసమును సౌజన్యము నుట్టిపడునట్టి మోమువాఁడు. ని
రంతరధనుర్వ్యాపారమునలనఁ గాయలుగాసిన వానిభుజములం గనుఁగొ
నువారి కీతఁడు శౌర్యరాశియనియు మహారణముల లబ్ధవిజయుఁడనియు
స్ఫురింపకపోదు. మూఁడు కాలములలీల, మూఁడు విచ్చలయుచ్చున,
మూఁడు మూర్ధలభాతిని నాబాహ్మణతేజము నిశాపరివేశమునఁ
బొలిమెరఁ బ్రవేశించి యామహాగిరులయున్నతి కిచ్చెరువందుచుండ
నం దానీలవర్ణుఁడైనజన్నిగట్టు తక్కిన యిరుగురను మెల్లమెల్ల నొక్క
కొండ నెక్కించెను. అందఱు నాశైలమెక్కి నిక్కిచూచునప్పటికిఁ గపు
డపుడే చీఁకటులువిసి చందమామ యించుకించుకఁగోఁచి కానఁబడుచుం
డుటచే, మహాసౌధగోపురాది సమేతమై పురముదారి దృష్టిగోచరమ
య్యెఁ. ద్వారికకన్న నెక్కుడు ద్వారములు హస్తిపురముకన్న నెక్కుడు
గోపురములు నిందిప్రస్థముకన్న నెక్కుడుమేడలు గల యాపురము సిరి
కిఁగాఁపురమని తలఁచి కొన్ని నిమిసములు దానివైశాల్యము జూచిచూ
చి జనసంకులమునఁ బొడముకొంద నాలకించి యక్కఁజుఁడ నాసీలనర్ణ
బాహ్మణుఁ డిట్లనియె. ''మీరీనగరమెన్నఁడును గాంచియెఱుంగరు.
ఈనగరమునకు నైదుకొండలు వెట్టనిపాకారమై కాచుచుండును. మను
ష్యమాత్రుఁడ కీపురముఁ బ్రవేశక్యముగాదు. చొచ్చెనేని చచ్చెనని న
మ్ముఁడు. మనమెక్కిన యీకొండ గోధమనంబరఁగు. చైత్రికాదియ
ను నింక నొక్కశైలము గలదు. అక్కడినుండి యీపోలికి రెండవ
ద్వారము కలదు. అందు మూఁడుదివ్యభేరు లున్నవి. జరాసంధశత్రు
లు నగరము ప్రవేశింతురేని యవి తమంతమోగు. మనము రాజ
ద్వారమునఁ బోవలదు నావెంటరండు. ఇంక నాలస్యమొనర్పనేల? క

భానందుని సౌందర్యతిలకను రక్షించి యీదురాత్ముని శాసించి భూభారము నడంపవలయు" నని వారిందోచుకొని వైత్రికాదికిరిగె. ఇంతలో దూరమునుండి వారి సేవకుఁడొక్కఁడు మేను ముచ్చెమటలు గ్రిమ్మఁ బరుగుపరుగునవచ్చి "అయ్యలారా! ఆలస్యము సేయవలదు. ఆకోలాహలము పెండ్లియేసుఁడీ! కళానందుఁడు భైరవున కర్పింపఁ బడునఁట. త్వరపడుఁడీ!" యని వగర్చుచు వారితోఁ జెప్పెను. నల్లనిబాహ్మణుఁడామాటలువిని భయము లేదని వైత్రికపర్వతమెక్కి యచ్చటనున్న భేరులం బగులఁగొట్టుడమని తనసంగడికాండ్రికుం జెప్ప వారు సమ్మతించిరి. అంతట నాముప్పురు నామూఁడుభేరులను ముక్కముక్కలుగ చేసించి యందు గాఁపుండి యెదిరింపవచ్చిన సేవకుల నిరుగుర నడఁచి పురముంబ్రివేశించిరి. అంత సేవకుఁడు ముందఱకు వచ్చి వారికి మార్గప్రదర్శకుఁడై యెటకుఁ బోవుదుమని యడుగ వారు మాలకరుల గృహములకుం గొనిపోవుమనిరి. అతఁడును వారిముప్పుర రోహణకుని యింటికిం దోడుకొనిపోయి రణాగ్రవునకుఁ గల్యాణసమయమున మెడలో వేయుటకొక సంపఁగిపూలదండయు భైరవదేవునకుఁ బూజాసమయమున సమర్పించుటకు నొక జాజిపూలదండయు నాతఁడప్పుడే సిద్ధముచేసి, భోజనమునకుఁ బోవసమకట్టుచుండ నీవిపత్రిక్రియము తద్గృహముఁ బ్రివేశించె. సేవకుఁడు రోహణకుని చెవిలో నెద్దియో గుసగుసలాడెను. రోహణకుఁడాతనిపలుకుల నాలకించి భయము భక్తియుఁ దన్నుఁ బురికొల్ప వారలకు నమస్కరించి "అయ్యా! నాయర్థము నాశరీరము నాప్రాణములు మీయవియ. మిమ్ముఁ దనియఁజేయుట ముల్లోకములఁ దనియఁజేయుటకద! ఈసుసుమసూలికలు ధరియించి నాయింట విందారగించి నన్ను కృతకృత్యుం జేయవేఁడెద. ఇంక నాజన్మము సఫలమగు కాలము వచ్చె" నని కేలుమోయి మ్రొక్కి ప్రార్థించె. వేఁడికోలు నంగీకరించి రాజునాసతిచే నిర్మింపఁబడిన యారెండుసండలు మఱికొన్ని మాలికలు

ధరియించి యాతిథ్యమూర్తులు వానియింట విందారగించిరి. నీలవర్ణుఁడు కొంతొకతడవు రోహణునితోఁ జాటునమాటలాడి తనసంగడీఁడులతో వానియిల్లు వెడలి రాజమార్గము బ్రవేశించె. ఆసుముహూర్త సమయమునకు నెదురుచూచుచు పురజనము మహానందకల్లోలినియం దోలలాడుచుండి నర్తింపరానిదశలో నుండిరి. వీధి కిరుగెలఁకుల నున్న మేడలన్నియు బహుదీపకళికలతో విరాజిల్లి పట్టపగలను సందేహమును గలిగింపఁజొచ్చె. యువయువతీ జనములు మద్యపానమును జేయువారు, జేసి ప్రియజనముపై సోలువారు, సోలినవారింబిగ్గఁ గౌఁగిలించుకొనువారును; నవ్యక్తాలాపములం దేలువారు, మృదంగధ్వానములఁ జేయువారు, దదనుగుణముగ ధింధిమితకయని తాళమువేయువారు, దాళపులయతప్పకుండ నాట్యముసేయువారు, వీన్నాణమోప వీణలవాయించువారు, దన్నాదములతో సనతునచ్చుపాట్లు కోకిలకంఠమెత్తి పాడువారు, బహువిధపుష్పమాల్యములు వింతతొడవులు విలువమణులు దాల్చువారు నయి నగరమునకు మహాశోభఘటించిరి.

గిరివ్రజమునందలి నాటివై భవముఁగాంచి నాగరికులయ్యు వారుమువ్వురు సత్యాశ్చర్యమునొంది యిందర్వై భవము జరాసంధుని వైభవమున్న మిన్నయగుటకుఁ దగుకారణములు లేవనుకొనిరి. అట్లు జనసంకులము లగుబహువీధులు దాటిదాటి కొండొకయెడకుంజని యచ్చట గందమునఁ బూలదండలు విక్రయించు బాలికలఁగాంచి తమకు వానినెసఁగునని వారడుగ వారలు మహారాజు నంతిపురమునకుం గొనిపోవుచుంటిమి. ఈదినమున నగరునఁ గళ్యాణముగూడ జరగును. ఇవి యన్యులకొసఁగరానివి. అని పరిత్యుత్తరమిచ్చి చనుచుండ ముచ్చటపడి వారలచేతులలోనున్న గంధమాల్యంబులు బలత్కారముగ లాగికొని గందము తమమేనుల కలందుకొని పూలదండలు కంఠముల ధరియించిరి. పుష్పలావికలు వారిమోటుతనమునకు సాహసమునకుఁ గోపించి

వీరథ్వసముఁగన్న కొడుకులట్లు భయంకరాకారులగు వారి నేమియు నన్ఁ జూలక తెలతెలఁబోవు మొగములతో వచ్చియురాని కోపపుమాటలతో సాగియుసాగని నడకలతోఁ దొలంగిచనిరి. అంతలో సేవకులరుదెంచి జరాసంధునితో గడగడవడఁకుచు నిట్లనిరి. దేవా ముగ్గురుబ్రాహ్మణులు మనభేరులు వ్రయ్యలుచేసినారు. పుష్పలావికలయొద్దనుండి బలాత్కారముగ గంధమాల్యముల గ్రహించిరి. వారు సామాన్యబ్రాహ్మణులట్లు గాన్పింప రని విన్నవించిరి. జరాసంధుఁడత్యాశ్చర్యమునొంది చతురంగబలసమంచితు లగుమూర్ధాభిషిక్తులకయిన నాపురముజొర నశక్యము. బీదపాఱులకింత సాహసముండునే? వారిం దోడ్కొనిరండని యానతిచ్చెను.

పందొమ్మిదవ పరికరణము.

అప్పటికి రాత్రి జామయ్యెను. వివాహమునకు సర్వమును సిద్ధమైనందున సుముహూర్తము సమీపించుచున్నదని వధూవరులకు మంగళస్నానములు చేయింపనగునని పురోహితులు మహారాజునకు వార్తమానము లంపఁదొడఁగిరి. పెండ్లికొమకు వాని చుట్టములు నెచ్చెలులు, మగధరాజుమంత్రులు మొదలగు నియోగివర్గము గళ్యాణమంటపమున నధివసించి జరాసంధునిమిత్త మెదురుచూచుచుండిరి. ఆర్తజనరక్షకుఁడగునందనందనుఁడింకనురాఁడయ్యె. ఈవివాహము జరిగుటకు విధినియోగము కలదుకాఁబోలు. అని సౌందర్యతిలక తనకర్మమును దూరుచు వివాహానంతరమున నాత్మనాశనమునఁ గృతనిశ్చయయయ్యె. కళానందుఁడును దనమరణకాలము సమీపించినదని యాసలన్నియు స్మరణముసేయుచుండె. కృష్ణుఁడువచ్చి వారలయార్తి దీర్చునయనుకొన్న యోగినియుఁ గాణభూతియు వాసుదేవునిరాక గగనకుసుమ

మమని నిశ్చయించి దీపములు పెట్టినది మొదలు గుడ్లనీరుఁ గుక్కు-
కొనుచు నేమవసాగిరి.

మహారాజు తమ్ముఁడోడితెమ్మని యంపినసేవకులు తమకడకు
రాకమున్ను బ్రాహ్మణులుమగ్గురు జరాసంధునగరుసొచ్చి తమరాక
త్రేనికిం దెలియఁబంపిరి. మహారాజు నర్ఘ్యపాద్యములఁగూడ దేరఁబని
చి విప్రులకెదురువచ్చి వారికి వినయవినమితదేహుఁడయి విధ్యుక్తము
గ నమస్కరించి యున్నతపీఠముల నాసీనులఁజేసి వారలకిట్లనియె.
"వేదత్రయముఁబోలు మిమ్ముఁజూడ నాజన్మ పావనంబయ్యె. నాయెన
ర్చు సపర్యల నంగీకరించి యీమధుపర్కములు గ్రహింపఁ బ్రార్థించు
చున్నవాఁడ" నన వారుమువ్వురు మధుపర్కాదిసపర్యలు గైకొనమని
నిరాకరించిరి. అందులకు రాజు ఖిన్నుఁడై శ్రమమనమున నెద్దియో య
నుమానము గాలముగఁ దవులొక్కాన వారలకిట్లనియె. మీరలు సద్బ్రా
హ్మణులరేని నే జరపిన మధుపర్కాదిసత్కారము నేలఁ గైకొనరైరి!
బలిమిని జందనమాల్యములగ్రహించుట పాడియే? సింహద్వారమునఁ
బురముసొరక ముచ్చల యన్నున వెనుకటి దారిని రానగునే? మీరు
బ్రాహ్మణోత్తములో వేషధారులో యని నాకు సందియ మగుచున్నది"
యని వారిమొగములు జూచుచున్న మాగధునికి నీలవర్ణుఁ డిట్లనియె.
"రాజా మేముత్తమజాతి ద్విజులము. గంధమాల్యములయందు లక్ష్మి
వసించుటఁజేసి బలాత్కారముగా లక్ష్మిం గైకొంటిమి. శత్రుగృహము,
సింహద్వారమునఁ జొరరాదు. కావున నితరద్వారమునఁ జొచ్చితిమి. మే
ము, ధనయాచకులముగాము గాన నీమధుపర్కము గ్రహింపమైతిమి.
మన మొండొరుల కెన్నఁ డెగ్గులొనర్చుకొన లే దెట్లుశత్రులమైతి మందు
వో యదివినుము:—నీవును నేను బిరకాలశత్రువులము. "ఆత్మవ
ల్సర్వభూతాని" యనుమాటం బట్టి లోకముల, కెగ్గు జరప్పువాఁడు
మాకెగ్గు జరపువాఁడు. లోకములకు మేలుకావించువాఁడు మాకు

మేలు కావించువాఁడు. నీవు పాపకర్ముఁడవు. నిర్దయాత్ముఁడవు. కూర రస్వాంతుఁడవు. పరమపుణ్యచరితులగు మూర్ధాభిషిక్తుల, నిష్కారణముగ బంధించి పశుపతికి బలిపెట్టుచుందువు. భక్తనత్సలుఁడును, బరమపురుషుఁడు నగు శంకరుఁడు నిరపరాధులగు రాజన్యుల వధపలనం గాని, ప్రీతుఁడుగాడే మేము జగదుపకారార్థము సకలరాజమోక్షణ ముసు, దుష్టభూదశిక్షణముఁగావింప నిందువచ్చితిమి. ఇప్పటికేనియు వి వేకముం దెచ్చుకొని తోటినరపాలురనందఱ విడిచి పుచ్చుము. అట్లు విడువనొల్లవేని నీయుసుఱు లపహరించి రాజుల విడిపింపక మరలువార ము కాము. మేము నీవలన యుద్ధము యాచింపవచ్చిన ద్విజులము. లోకోపకారార్థము సమకట్టిన మాకు సర్వదేవతలు తోడుపడుదురు. ఇంక చాఁపనేల? మాసాహస్యముఁ జెప్పెద నాలకింపుము. నేను సీప్రాణపగతుఁడనగు కృష్ణుఁడ. ఈతఁడు మహాబలుఁడనుఁడును, గొనవంశసింహమునగు భీమసేనుఁడు. ఈతఁడు ఖాండవదాహమును గావించిన మహోగ్ని యగ్గనుఁడు. రాజలోకమును విడిచి పుచ్చవేని బాణము లన్నిన విడిచెదవు గాక యని కతిపయముగఁ బల్కి భీమార్జునుల మొగములఁ జూచుచుండె. ఆపలుకులకు జరాసంధుఁడు కినిసి భయంకరాకారుఁడయి వాసుదేవుని మొగముపైఁ జూడ్కినిల్పి యిట్లనియె. "ఓ యీ! వాసుదేవా! నీవిభీషికలకుఁ బెదరి నిన్ను వేఁడుకొంటక బుద్ధిలేని భీష్ముఁడను గాను. నిన్నె దేవుఁడని నమ్ముటకు మతిమాలిన నారదుఁడనుగాను. పరాక్రమములేని యుధిష్ఠిరుఁడనుగాను. ఎఱుక లేనివారి వోలె నీవు డంబములు కొట్టినఁదగుదు గాని నాచేతి చఱుకు చక్కగాచుచియెఱిగిన నీవు నాయెదుట నింత సాహసముతోఁ బలికిన నేను వెఱతునే? ఒక్కనారిగాదు రెండు సారులుగా దిరువదియొక్కనారి నాతోఁ గయ్యమొనర్చి పరాజయమొంది సిగ్గువిడిచి బ్రతుకుటయేచాలు. నీఁతమనుష్యులు మరల నాయెదుట మెట్లు చూడవచ్చితివి. నీకు మానా

భిమానములు శూర్యము. నీతిలేనివాఁడవు. జారుఁడవు. చోరుఁడవు. నీకుకాదు నీజాతికిఁగూడ సిగ్గుబిడియములు లేవు. అంతంతపరాభవము లు నాటినమీఁదట నీవు శరీరముతోఁ జావక నిలిచియుంటివి. కాని మానుషవంతుఁ డింతకాలము జీవింపఁడు నీవు తేజోహీనుఁడవు. కష్ట జనునికన్న గష్టజనుఁడవు. భగవంతుని యనతాని మని వేరుచెట్టుకొని సకలపాపములం జేయుచుందువు. నీవు సలుపని పాతక మేదైనఁ గల దే? గోవుంజంపితివి. ఆఁడుదాని మర్దించితివి. మేనమామఁ బాలి యించితివి. మేనత్తంబట్టితివి. ఇది యు నశ్వేరి లక్షణములే? నేనీమొగ ముఁ జూడరాదు. ద్వారకానగరమున గోపికాలోలుఁడనై మద్యపాన ముఁజేసి భోగములం దేలుటకు నీయంతివాఁడు లేఁడు. రాచవారిలో నొండొరులకుఁ బగ లుదయింపఁజేయు మన్న నీబుద్ధికుశలత యసమా నముగా బాదినసమ్ములు పాఱును. మా మోవాయముఁ బల్లిదులగు పగరఁ దెగఁబార్చుటకుఁ బెట్టిది నేఁడు. ఎంతతెఱచి చూచిన నవలక్షణ ములె కాని శుభలక్షణ మొక్కటి యేని నీయందు నాకుఁ బొడకట్టదు. నీవు నాయందలి పగిచే నన్ను దెగఁబార్చినచ్చితివి. కాని రాజలోకము పైఁ గల కృపచేఁగాదు. భూతదయ నీయందు గోసినను లేదు. రా జలోకమును బశుపతి కర్పింపకుండ నుగ్రతఁ బ్రసన్నఁ జేయుదువా? మీరువ్వీర ను భైరనదేవున కర్పించెదను జూఁడు. ఈశ్వరారాధనము నిమిత్తము పట్టి తెచ్చిన రాజచర్మమును సీమాటలకుఁ బంకి పిడుతునే? ముజ్జగము లెత్తివచ్చిన నాకంఠమునఁ బ్రాణములుండ రాజుల విడిచిపుచ్చ. మీ రు పోరితెమునకుఁ గృతనిశ్చయు లైతిరేని నేనును సిద్ధముగానె యు న్నాఁడను గాని నీకు సిగ్గులేకున్న నాకైన నింకఁ గ లజ్జకలదు. నాచేఁ బలుమాఱులు పరాజితుఁడనై యాఁడుదానికన్న నధముఁడనై పలా యనము నొందిన నీతోఁ గయ్యమొనర్పఁజాల. ఈయర్జునుండు కొండిక వాఁడు. వీనితోఁ రణమొనర్చుటకు సాంగ్రామికశాస్త్రధర్మము లొ

ప్పవు. కావున నేయుద్ధమయిన మహాసత్వుఁడును, భువనవినుతపరాక్ర ముఁడు మల్లయుద్ధవిశారదుఁడు నాకునచ్చిన మగఁటిమి కలవాఁడు నా చేతి బోటున కాఁగఁ గలాఁడు నగు వృకోదరునితోడన యొనర్చెదను. నీ! నీబ్రతుకుఁగాల్పనే? భీమూర్జునులచేత నన్నుజంపింపఁ దలఁచితివి కాని నన్ను జెనక నీకు బలములేదుకదా! కపటోపాయమున నాసంగ డీఁపుల హంసడిచికులఁ జంపుటయనుకొంటివో. కాని భీమసేనా! యుద్ధ మున కాయితము కమ్ము." అని సేవకుం జూచి "యోరీ! మాకుమా రుని సహదేవుని దోఁలమ్ము. రణాణఁపుని వివాహ మీయుద్ధము ముగియువఱకు నిలుపుసేయు మని మంత్రులతో నావచనములుగఁ బ లుకు" మని పంచి తాను మల్లయుద్ధమునకు సన్నద్ధుఁడాయెను.

ఇంతలో సేనకులవలన సందేశ మెఱిఁగి, తండ్రికడకు, సహదే వుఁడు దీఘ్రవిచారము సూచించు మొగముతో వచ్చి విపరీవేషులైన భీమార్జునవాసుదేవులను, వారికట్టెదుట నున్న జరాసంధుని గాంచి తండ్రికి మ్రొక్కి నిలిచెను. అంత, మాగధుఁడు కొడుకును జేరఁబిరి శి రమ్మునఁ జుంబించి నత్సా! కావునితో మల్లయుద్ధమును గావించె దను. నిన్ను మగధరాజ్యమున కభిషిక్తుం జేసెదను. నాయవస్థకు వగవ క వంశక్రమాగత మైన యీరాజభోగమును వహించి ప్రకృతిజనరంజక ముగ నేల యేలుము. మల్లయుద్ధమునఁ గెలుతునేని తపోవనమున క రుగువాఁడ. భీమసేనునిచేత వాసుదేవునియోగమున మడియుట కల్లె నేని నీసహోదర్గముఁజూడ్తగుందును. అనాథలు నీతోడంబుట్టుపులు నగు కంసభార్యల నెంతయుఁ గారవమున నాదరింపుము. ముదుసలియగు నీతల్లిమాట కెదురాడకుము. ఈవాసుదేవుఁడు కపటోపాయకుశలుఁడు. నాకుఁ గల యంతమగఁటిమి సాహసము నీకడ లేవు గావున నీవు వా సుదేవునితో బద్ధసఖ్యుఁడనై యుఁట లగ్గు. వాని వైరము నీపోటుల కుఁ దగదు. అని సమీపమున నున్న వారలచే నించుక పుణ్యజలముఁ

దెప్పించి కుమారునకు మగధ రాజ్యాభిషేకము గావించె. సహదేవుఁడు గనుదమ్ములనుండి వేడినీ రొలుక నభిషేకమ నకియ్యకొనియె. బ్రాహ్మణు లాశీర్వచనము లొనర్చిరి. మఱునాఁటి యుదయమున మల్లయుద్ధము నిర్ణయింపఁబడియె. యాదవ పాండవుల రాకయు వారి సంకల్పమును గళ్యాణ మండపముఁ దెలియుటతోడనె యచ్చటి వారిందఱు విషాదసంచలిత మనస్కులై రి. పౌరు లనేకవిధములఁ దమలోఁ దాము ముచ్చటించుకొనుచు, నిజగృహములం గూర్చి పోయిరి. మంత్రులు వాసుదేవుని రాజనీతి తంత్రిమునందలి మర్మములు దెలియుటకు యోచనములు సేయుచు రాజ సమ్ముఖమునకుం బోయిరి. దండనాథులు సేనలఁ గూర్చు నావశ్యకము లేని మల్లయుద్ధ మేల నిర్ణయింపఁ బడియె. ఇది యిపదీవ హేతువే యని బగవఁ జొచ్చిరి. సహదేవుఁడు వాసుదేవునితో సంధి యొనర్పుమనియు రాజుల బంధముక్తులఁ జేయుమనియు జనకుని వేఁడికొని సఫల మనోరథుఁడు కాఁడయ్యెను. అంతఃపురాంగనలు రాజునకు వినాశకాలము ప్రాప్తించెనని యుల్లములు తల్లడిల్ల నేడువసాగిరి. హంసడిభకులు లేనిలోపమునఁ దఁబీరము మొక్కవోవునని జరాసంధుఁడు జయమునందు నిశ్చయములేక తల్లడిల్లుచు శేషించిన రాత్రి నిదురపోఁడయ్యె. బంధింపఁబడిన రాజుల కందఱకు, ముఖ్యముగాఁ గళానంద చంద్రిపాలజయసేనాదులకు హృదయములు చల్లనయ్యె. ముఖారవిందములు వికసించె. సౌందర్యతిలక తనభాగ్యము పండెనని పాండవుని జయమును యాదవుని మనోరథ సిద్ధియు నగునట్లు తన యిలువేలుపుల వేఁడుకొనఁ జొచ్చె. కోరకుఁడు కాణభూతిం గలసికొని మద్యపాన మొనర్చి గంతులు వేయసాగెను. యోగినియుఁ దనపన్నుగడ కడముట్ట నెఱవేఱు నవసరము వచ్చెనని సంతసించి యెప్పటియట్లు జరాసంధ పక్షమ మాటలాడుచు నంతిపురమున నున్న స్త్రీలకు జరాసంధ విభుఁడె విజయమొందు నని ధైర్యముం జెప్పుచుండెను.

రణాగ్రవుడు గుండెలు పగిలి కటకటా! పీటలమీఁది పెండ్లి చెడిపో యె. ఇంక వాసుదేవుఁ డాకన్నెను నాకుఁ దక్కనిచ్చునే? నాపాపము పండినది. హా నాతండ్రి! జరాసంధ యని పెద్దపెట్టున నేడువఁ దొ డఁగెను. నగరమంతయు ఘూర్ణనూనమహాసముద్రము భంగి మహా క్షోభము నొందె. అంతటఁ బ్రాభాతం బగుటయుఁ గాల్యకృత్యములు నిర్వర్తించి భీమసేన జరాసంధులు మల్లయుద్ధమునకు సిద్ధపడి సభారం గమున కేమరగనున్న చనుదెంచు తలమునకు వచ్చిరి. మాగధుని మం తుల్రి సామంతులు దండనాయకులు నాప్తులు నుచితాసనములఁ గూ రుచుండి కృష్ణార్జునులకుం దగుకీరములు వేయించిరి. అప్పుడప్పుడే ప్ర భాకరుఁ డీమల్లయుద్ధము మొదటినుండియుఁ జూడఁ దలంచువాఁడంబో లె మెల్లమెల్ల నుదయగిరిశృంగ మెక్కి తొంగిచూడ నారంభించె. భీమ జరాసంధులు రంగస్థలమున నొండొరుల కభిముఖులై నిలిచిరి. ఇరుగు రును గట్టిన పుట్టములు విప్పిచికిట్టిరి. ఇరుగురును కేశపాశములఁ గట్టిరి. ఇరువురును భుజాస్ఫోటనంబున బ్రహ్మాండము ప్రతినాదము సేయఁ జేసిరి. ఇరువురు సింహ నాదమున సభ్యులఁ గంపింపఁజేసిరి. అప్పుడు మహావీరులగు మాగధ పాండవులు పరస్పర జయాశీలాస్ఫులై యొకరినొక రొడిసిపట్టి పంకించి యట్టహాసము గావించి యూపుకిచి లొడచుచు చేతులకొనలు కలపి కొని నలయాకారములుగ భ్రమించి యొండొరులు చిక్కకునికి వీ లర యుచు నెట్టకేలకు శాస్త్రాలవద్వయంబు చందంబున గజేంద్రియుగళము భ్రాంతి మృగేంద్రద్విరదయమట్లు పర్యాయసమయఘూర్ణమాన సాగరయ మళము నోజ రెండు కొండల వడువునఁ దాకి భీకరమల్లయుద్ధము నెఱ పిరి. అట్లు కాత్తికశుద్ధమునఁ బ్రాఢ్యమినాఁడు కయ్యమారంభ మై ప దునాలుగు దినములు పర్యంతిల్లె. జరాసంధుఁడు నా నాఁటికిఁ బరి భ్రాంతుఁడయ్యె. ఒకనాఁ డెమ్మలు చూర్ణమయ్యె. మఱునాఁడు

కాయమునఁ గాయములు పోఁచె. మూఁడవనాఁడు నెత్తురు తొరఁగె. ఇట్లు జరాసంధుఁడు కృష్ణమహిమముగ క్షీణబలుఁ డగుటయు భీమసేనుఁ డు చెక్కుచెదరక నిలుచుటయుఁ జూచి సహదేవుఁడుఁ దద్భిన్నభుగ్నులును దుఃఖించిరి. కృష్ణాజ్ఞానులు వికసితముఖు లై భీమసేనున కుత్సాహము గలిగించుచుండిరి. చతుర్దశినాఁటిరాత్రి మహోత్సాహుఁ డయిన జరాసంధుని భీమసేనుఁడు వాసుదేవునియోగమునఁ బట్టి వెన్నెముక పెటుక్కున విఱిచి నోట ముక్కున రక్తము కాలునలుగట్ట జగద్భయంకరముగ వధించుఁ చె.

ఇరువదియవ పరిచ్ఛేదము.

అట్లోఁగుఁ భువన పరిధిపరితిమిరకగజేంద్రి సింహస్వప్నాయమానుఁడు సకలభక్తత్రియ సచివయశోజోరాశి, వాసుదేవునకుఁ బెద్దకాలపుఁ బగతుఁడును నగు జరాసంధుని భీమసేనుఁ డవలీల మర్దించి నిజవిజయంబుఁ బౌరులకుఁ బరికటించు తలఁపునఁ గాఁబోలు వానిమహోత్కృష్టభేరము నెత్తుకొనివచ్చి పురద్వారమునఁ బొడ్డూఁది సింహనాదముచేసి విజయశంఖంబు పూరించి తన్ను బహుళాకరించు కృష్ణాగ్రజులం గౌఁగిలించుకొని మహాసంరంభమున మేరు మహిచి మృగేంద్రి చందమున రాణించి నిలచె. అంతఁ బుణ్యకాంతాధ్వానములుఁ జుట్టముల హాహాకారములును సేవకుల యాకర్ణిందనరానములును బౌరుల దీర్ఘనిశ్వాసనినదంబులును బందెల నున్న రాజుల యాశాంతసూచక జయజయధ్వనులును మేదురమ్ములై యొకరిపలుకు లొకరికి వినరానియట్లు చేసె. పౌరులాబాలగోపాలము నచ్చటికి వచ్చి పడియున్న రాజుం గాంచి యేమ్చువారుఁ, బిక్క నిలిచిన భీమసేను మగఁటిమి మెచ్చువారు, ఈ! యెంతవాని కెంత కలిగె ననువారు, గద్గదకంఠులై నిట్టూర్పు విమువు

వారుఁ, గన్నీరు చేలాంచలములఁ దుడిచికొనువారు, రాజగుణములఁ దలఁచువారు, వానికూరిత వానింగొట్టిన దనువారుఁ గృష్ణుఁ డన్యాయము చేసె ననువారు, వాసుదేవుఁడు జగదభీష్టార్థమై న్యాయమే చేసె ననువారు, రాజుల బంధించిన నీతని కేమి యనువారు నై పలువితములఁ బ్రసంగించుచుఁ, బోవువారలకుఁ దొలఁగుచు, నచ్చువారికి దారి యిచ్చుచు నిసుమువల్లిసరాలనట్లు గుంపులు కూడిరి.

అంతట సహదేవుఁడు భీష్మాకులితలోచనుఁడై, వజ్రిరాతుఁడు రత్నఖేటుఁడు ననుమంత్రులు తన్నుఁబట్టి నడిపింప దుఃఖనశమున నసుగు కదలుపం జాలక యెట్టెటో యధోష్టికి వచ్చి చిరకాలరాజ్య భారము వాయుట కోయన నేలఁబడి పెద్దనిద్దురపోవుచున్న తండ్రికళే బరముం గని దుఃఖము బట్టఁజాలక యూపీనుంగుపైఁబడి కన్నీటిసోనల చే నాతని రక్షసిక్తమగుమేను దడుపుచు నిట్లనివిలపించె "హాతండ్రీ! మహారాజాధిరాజ! త్రిలోకైకభయంకర! ఎంత లేసి మూర్ధాభిషిక్తులను నీయాన దాఁట వెఱుతురుకదా! సకలపర్వతంబు నీపేరు విన్న గడగడ వడఁకు చుండు. అంతటిదుర్నిరీక్ష ప్రభావంతుఁడ వగు నీవు నేఁ డతిదీన ముగ ధూళిధూసరమైనకటికినేలఁ బవ్వళించితివి. అయ్యో! నావంటి యదృష్టహీనునకు నిన్ను బోలు బంగారుకొండవంటి తండ్రి దక్కునె! తండ్రీ! రాజ్యాంగసంరక్షణ జూడ వేమి! వీఁడె వజ్రిరాతుఁడను మంత్రి వచ్చియున్నాఁడు. కనువిచ్చి చూడనేమిరా మాచెలియండ్రి కేమి దిక్కు చెప్పితివి? అనాథయైన రాజ్యలక్ష్మి నాకేలా? నీవులేమి జగమంతయు లేనియట్ల తోఁచుచున్నది. కటకటా! నేనింక శత్రుండనై తినే! ఆతేజము నామహాసత్వము నారాజనీతి యెందుఁ బోయె? కృష్ణు నసేకపర్యాయములు పరాజయము నొందించిన యీదక్షిణహస్త మిటు ధూళిం బడనిచ్చుట న్యాయమే? హా! కేతకీదళమా? మగధరాజ్యలక్ష్మికి వైధవ్యము కలుగునని నీవుతెచ్చినవార్త నిక్కునమయ్యె హా! యెం

పాతపుపేళ నాలేఖవచ్చెనో? తండ్రి నీయసమయమున నాకంఠకాల
ము కన్నులఁ గప్పినది. నేను నీతొంట్రివై భవమును నేటి దురవస్థయుఁ
జూచి భరియింపఁ జాల" నని బిట్టుననగచి నేలమూర్ఛిల్లె. వానియాలా
పములు విని వజ్రిరాతాదులు దుఃఖించిరి. కృష్ణాగ్రజును లిరువుర నేత్ర
ములనుండి బాష్పబిందువులు గిరగిర దిరుగఁ దొడఁగె. ఇంతలో నేవకు
లు వెంచి మూర్ఛిల్లిన సహదేవునకు శైత్యోపచారములు నడిపి వానిం
దేర్చిరి. కరుణాసముద్రుఁడైన వాసుదేవుఁడు కనికరమునఁ జేసి తన మన
సు కరఁగి నిర్ధారపోన వడివడి సహదేవుని కడకుఁ బోయి వానిఁ దనవిశాల
బాహువుల నెత్తి కవుఁగిలించుకొని సమాశ్వాసన వచనములతో నిట్లని
యె. కుమారా! నాకతమున నీవు తండ్రిలేని బిడ్డవయితివి. అతనిం
గూర్చి నీవంటి పాండ్యుఁడు వగవం బనిలేదు. నీ తండ్రి మహావిభవము
నఁ జిరకాలము మహీతలమును బాలించి యనుంగిత వికృమమున
ధాత్రీశ్వరుల గెల్చి జయలక్ష్మిం జేపట్టి యనేకాధ్వరములు సేసి వేలు
పులం దనిపి మగఁటిమిఁజూపి తుదకు వీరపురుషోచిత మైన పదవి నెం
దినాఁడు. దుష్పరివర్తనమును గ్రూరాంతియు నుండుటం బట్టి నేనాతని శా
సింపవలసె. నామేనమామను నేను దండుకొనలేదో? నీ జనకుని నిధన
మొందించితి నని నన్ను నీశత్రునిగా భావింపకుము. కౌసుఁజంపి యు
గ్రసేనుం జేఁబట్టితి. నీవు సనాథ్యుఁడ వగుటచే నాకాప్తుండవు తనజన
కుం జంపె నను క్రోధంబుం బోఁద్రోసి తొల్లి యంగదుఁడు రాముని
చెలిమి జేసినట్లు నీవును నాసఖ్యమును నెఱపుము. నీకు భయము లే
దు. నేను నీవాఁడను. నీతండ్రికిఁ గర్మసంస్కారము చేసి పారలౌకికక్రియ
లు నిర్వర్తించి పుత్రశబ్దము సార్థకము జేయుము. అని యాదరింప స
హదేవుఁడు శాంతించి తండ్రి కగ్ని సంస్కారము గావించె. శవము
తోఁ గృష్ణభీమార్జునులు, బంధులును మంత్రిలును జని జరాసంధుని
గథావశేషుని గావించి వచ్చిరి. ఉత్తరక్రియలు నెఱపి శుచియై పిత్ర

ఋణముఁ దీర్చిన పిదప వాసుదేవుఁడు సహదేవునితోఁ దండ్రిచే బంధిం
తు లైనరాజుల విడువుమని యానతిచ్చెఁ. ఇచ్చిన, నాతఁడు తన్నణము
కళాసంద చందిపాల జయసేన పరిముఖులను నుజ్జయిసీశ్వర పరిముఖుల
గు సన్యరాజన్యులను బంధమోక్షితులను జేసి జగదానందము జేసి
వాసుదేవుని దయకుఁ బాత్రుఁడయ్యెను.

పాములవాండ్రి పెట్టలలోఁబడిన మహాసర్పములట్లు కత్తెర
బోనులం బడిన బెబ్బులులయట్లు, బంజరిమలఁ జిక్కిన పశువులట్ల నిం
తికాలము చెరలో నుండి, కృశించి, విన్నన్నవదనులై, యసహాయులై,
పసనడలి తేజమడలి కన్నులలోఁ బ్రాణములు నిల్పుకొనియున్న రాజ
కుమారులు బంధనముల నుండి మోక్షితులై వచ్చి యొక్కరొక్కరుగ
వాసుదేవుని చరణారవిందములకు వినయ మెసంగ సమస్కరించి భక్తి
మనముల సందడింపఁ జేతులు జోడించి జయజయధ్వానము లెలఁగ
నార్చుచు దమప్రాణప్రదాత యగు నాపుణ్యమూర్తిని స్తుతించిరి.
" నారాయణా! అచ్యుతా! ముకుందా! మహీభారము డిలుపడఁ జే
యు తలఁపున యాదవాన్వయమనెడొకచందురిఁడవై యుదయించిన
నైకుంఠనాయకుఁడవు. సనకసన సందన సనత్కుమారాది నిత్యముక్తుల
కు నెన్నఁ దరముకాని నీమహిమము మేము కొనియాడనేర్తుమే? కరు
ణారసము కెల్లిఁగొలుపు కోగింటిచూపులు, చల్లదన మొట్టిపడు నీవదన
చందిమండలము మాతాపత్రయములఁ బాపె. బంధమోక్షణము భ
వబంధమోక్షణము నీక్షణమ మాకయ్యె. తపములు దానములు యజన
ములు పుణ్యకర్మములు గావించియు వేయుజన్మముల కయిన నెవ్వని
నెంతధన్యులు గాంచఁజాల రట్టిభగవంతుఁడు నారాయణుఁడు మా క
యీచిరితముగ దిగ్గనంబచ్చె. తల్లులకై మఱుగుబిడ్డలు, బిడ్డలకై వగ
చుతల్లులు, సతులకై కందుపతులు, పతులకై సొక్కుసతులు, నేఁడుగ
ా కలసిరానిపుణ్యభాగ్యము గతజాతమున నబ్బె. హరిణాక్షి హి

రణ్యకశిపు రావణకుంభకర్ణప్రముఖులఁ దెగటార్చిన నీకోపవహ్ని జరా సంధమహారణ్యమును భీమాపదేశమునం జేసి కాల్చె. మాకు జరాసం ధునిచేత ఘోరమరణము దప్పించి ప్రాణము లొసఁగినదేవా నమస్కా ర "మని నుతియించి నిల్చిరి. నుతించిన రాజులందఱం గనుంగొని కృ ష్ణుఁడు హారివారివేరు లరసి దేశములనెఱిఁగి తెలిసికొని యాదరించి కూ రుచుండఁ బనిచి గారవించి కళానందుఁ జేరబిల్చి దగ్గఱఁ గూరుచుండఁ బెట్టుకొని నెమ్మేను నిమిరి "నత్తా! నుగిసిద్ధ్యలక్ష్మికి నైధవ్యము, నీకుఁ గళ్యాణము నేకకాలమునఁ గదా పొగ నిలయును. అందొక్కటి తీఱె రెండవది చేయించి యిటనుండి యఁడగది" యని చందిపాలుం జూచి, పూజ్యుఁడనయిన నిపు నీపూఁతురు పెండ్లి యిచ్చనచ్చినట్లు చేసి కొనవచ్చు రమదా! యని జయసేనుఁ గుశల మడిగి మాతృతులగురాజులఁ గళానందుని వివాహ మగునం కిచ్చటనుండఁ బనిచె. చందిపాలుఁడు తనకూఁతుఁ జూడఁబోయి కొంగిలించుకొని యించుక నీపు నగచి యూమెం దోమువోని యింటికిఁ బోయెను. కళానందుఁడు తల్లికడకుఁ బోయె. జయసేనుఁ డింటికిఁ జని మంచము పట్టిన తండ్రికిఁ జీవితాశ గల్గించె. తారావతి యూ నందిమేనుని వర్ణింతును. అనంతరము వాసుదేవుఁడు కళానందుని వివా హ మాపందిళ్ళలోన జరిపనలయునని సహదేవుప్రతోఁ బెప్పి నతఁడు వ ల్లెయని పరియత్నములు చేయింపఁదొడఁగెను.

ఇరువదియొకటవ పరికరణము.

వాసుదేవుఁడు గిరివ్రజపురము బ్రివేసించిఁగిఱియ మొదలు ర ణార్ణవునకు శరీరముసం దొకవిధం బైనకంప ముదయించె. అందుచేత కృష్ణుఁడు తన్నుఁ జూచినమాత్రమునఁ దనప్రాణములఁ బుచ్చుకొనునని భయపడి యాతని కంటఁబడక యెదిగియెదిగి తిరుగుచు నాతఁడు మూ

రమున నగపడినతోడనే బ్రాహ్మణుని గన్నఁగొండాలునిభంగి నెంతయు దవ్వురుగుచుఁ దనతండ్రి మరణమునకు, నంతకన్నఁ దనవివాహవిఘ్నము నకుఁ జాటుచాటునఁ గుళ్ళి యేఁడ్చుచుండెను. జరాసంధున కగ్ని సంస్కారములు జరుగునాఁడు వెంటఁ జన్నవారందఱు కూర్చుండిన వోటఁ గూరుచుండక వాసుదేవుని వలని భయమునఁ దనమిత్రబృందముతో వెలివానివలె దూరమున నొకచెట్లునీడం గూరుచుండి కాలగతి యంత యద్భుతముగ మాత్రీసందులకు నెంతయుఁ బొక్కఁ బొంచెను. సౌందర్యతిలకపేరు తలఁపునఁ బొడసినపుడు మహామోహమును, జరాసంధునినామము మదికిఁ దవిలిన తఱి మహోద్రుఁభమును, యాదవుని దలఁపున నిలిపినయెడ మహోభయమును బొడమి మూఁడును మూఁడవయ్యములై వానిని బీడింపఁజొచ్చెను. కృష్ణుని వలని భయముమాట యటుండ వానికిం గొన్నిచో యాపద యింకొక్కటి సంభవించె. మున్ను జరాసంధుఁడు జీవించియున్ననాఁడు, తనమాటయే సాసనముగఁ జెల్లినదినములలో నిరపరాధులపై నేరములు గొండెములు చెప్పి పెక్కుగొంపలుదీసి యనేకుల ప్రాణములు తీయించినవాఁడగుట నట్టివాండ్రిందఱు మున్ను రాజునకుఁ గోడి నోరెత్తలేక నేఁడు తమప్రాభవగలు రప్పులఁ జేసి, కసి దీర్చుకొనఁ దలఁచి రణార్ణవ్రుఁ డొంటరిగఁ జిక్కెనేని తుదముట్టింతమని ప్రతినలు గైకొనిరి. ఆశపథములు విని రణార్ణవ్రుఁడు భయమ్ము మమ్మథింగులుగాఁగ నిలు వెడలక, లోనసెవ్వరైన బలాత్కారమునఁ బ్రవేశించి చంపుదురో యని రాత్రులు నిదురింపక యన్నము హీతవుగఁ దినక నెనుక నొనర్చిన పాపముల ఫలముగ మనసు చింత యను నిప్పలు బొగ్గులుండ నొకవిధమైన భూలోకనరక మనుభవించు చుండెను. ముసుపటిరాజు జీవించియున్నపుడు వానికి జడిసి రణార్ణవునికి సర్వసమానములు నెఱపి గావించిన మంత్రిసామంత దండనాయకాదుల్ము పొమ్మని నేఁడు వాఁడు వచ్చి యెంత నేపు వేచియున్న దర్శనం

బీయక, యిచ్చిరేని మాటలాడక, యూడిరేని తత్క్షణమ వాని ననలకం పి తమకు గలతిరస్కారభావముం బరికటింప సాగిరి.

తండ్రి కుత్తరక్రియలు దీర్చి సహదేవుఁడు శుచియైన వెనుక రత్నార్ణవుఁ డాతనిజూడఁ బోయి, రాజుమృతికి వగచి పరిసంగవశేషున వానితో నిట్లనియె. " అయ్యా! మనమిరుగురము నన్నదమ్ములము. నీ తండ్రిగారు నాకర్ధరాజ్య మొసఁగుచుమని వాకుర్చినారు. నాసాయము నీకుండుట నీరాజ్యమునకు శ్రేయస్కరము. నాకు మంత్రిపదము దయచేయుము. అది యటుండఁ దండ్రి తలపెట్టినపని కొనుకు నిర్వర్తించుట పితృభక్తికలవానికి ధర్మముగదా! నానివాహము మీయప్ప తలపెట్టి యదిముగియకమున్న నాభాగ్యలోపమున వాసుదేవుని మాయఁ బడిపోయె. కావున నీవు సౌందర్యతిలకను నాకిప్పించి పెండ్లి సేయింపవలయునని ప్రార్థించెద " నని యింక నేమోమో చెప్పఁబోవుచుండ నాపలుకు సహింపక సహదేవుఁడు కోపోద్దీపితవదనుఁడై " యోమూర్ఖుఁడా కులహీనుఁడవు నీవు నాతమ్ముఁడవా నీకర్ధరాజ్యము మాతండ్రి యిచ్చునుగా! నీకోరిక లింతదూర మున్నవని యెన్నఁడైనఁ గనిపెట్టితిఁగ. నీకు మంత్రిపదము కావలయునా! నిన్ను మంత్రిం జేసికొనుట మాగొంతుఁ గోసికొనుట. నీసాయ మపేక్షించుట కొరివితోఁ దలఁగోకుకొనుట. నరములేని నీనాలుక కతమునఁ గాదె సత్పురుషులు బండెలఁ బడిరి. నీకతమునఁగాదె మాకు మావారికిఁ బలుసిలుగులు సంభవించె. నిన్ను దేశమునుండి వెడల నడుపక నిలుపుటదే మహోపకారము. నీపాపము తీయకుండుటయే నీకుఁ గళ్యాణము. ఊకక పేలిక పొమ్ము చాలుచాలు. " అనవుడు రత్నార్ణవుఁడు భయంపడి చిన్నబోయిన మొగముతోఁ గనుదోయినుండి బాష్పములు రాల నేడ్చుచు మాఱుమాటాడక యింటికిం జనియె. కళానందుఁడు తల్లిఁ గలసికొని, సౌందర్యతిలక తల్లిదండ్రులం గలసికొని తమవివాహమహోత్సవ మెప్పుడెప్పు

డని తమముచ్చటలు మనసులోఁ దలఁచుకొనుచు నువ్విళ్ళూరుచు గడి
య యేఁగుగా దినము యుగము గాఁ గడపుచుండిరి.

జరాసంధుఁడు మృతినొందిన నాఁటిరాత్రియె యోగిని యంతిపు
ముఁ బాసి యదృశ్యమయ్యె. కోరికకాణభూతులు తమతమ గుడ్డియు
మూగయుఁ దమ్మువిడిచిపోన యథేచ్ఛను గా నగర మంతయుఁ దిరుగ సా
గిరి. పౌరులు కొందఱు వారిం బిలిచి మీయంగనైకల్య మెట్లుపోయె
నని యడుగ వారు భగవంతుఁ డగువాసుదేవుఁడు మాదైన్యముఁ జూ
చి మానైకల్యము దొలఁగునట్లు వరమిచ్చెనని యుత్తరము చెప్పిరి.
జయసేనుఁడు బంధనిర్ముక్తుఁడై మనోనైకల్యముక్తుఁడై యింటికరిగినే
కాని తారావతిం బాసిన యనుమానము వాని మనసునుండి పాయద
య్యె. జయసేనుఁడు కళానందుఁడు మిత్రులగుటంజేసి బంధముక్తు లై
నమఱునాఁడు కలసికొని తమతమ కష్టసుఖములకుఁ గారణములు చెప్ప
కొనుచుండఁ బ్రసంగవశమున జయసేనుఁ డిట్లనియె. "మిత్రుఁడా!
ఏవిధమునఁ నో నే నెఱుఁగను గాని మాయింటికి మొగలియూరుజా బొకటి
రాజలేఖ తెచ్చె. దానిని నాకడ నుండి దొంగిలించి యెవ్వరో రాజున
కిచ్చిరి. నే నాకుటిలో నున్నవాఁడ నని రాజు నన్ను బంధించె. అం
దు జరాసంధమరణము సూచింపఁబడుటచే నాతని కలుకవోడమి య
ట్లుచేసి." అన నవ్వుచుఁ గళానందుఁడు శిట్లనియె. "మిత్రమా! ఆజా
బు సౌందర్యతిలక నిమిత్తము నేనె వ్రాసితిని. పూలవతకుఁ దైనరో
హాణకున కిమ్మని యొకిసన్యాసి కిచ్చితిని. అతఁడు రోహాణకున కిచ్చె.
వాఁడు దానిని బుగాలచెంపలోనిమిడ్చి సౌందర్యతిలకదాసి యగునాగవ
ల్లి కిచ్చె. అది దాని నెవ్వనికో వికీయించినదఁట. కొనినవాఁడు దాని
ని మీదాసి కీయఁబోలు. అది రణాగ్రవుఁడు మీయింటనుండి దొంగి
లించుకొనిపోయి రాజున కీయనోపు. ఇదియెల్ల నిక్కమని నాకుఁ దోచె
డు"నని చెప్ప జయసేనుఁడు సంతసించి తెలివొందిన మొగముతో మిత్రుని

వీడ్కొని గృహమునకుఁ జని తారావతిం బిలిచి ''సుందరీ చిరకాల మునుండి నామనసునం బీడించుచున్న యనుమానము తీఱె. అకలంక చరితవైన ని న్ననినమాటలకు నన్ను సైరింపుము. మొగలియాకు చరితవి మంతయుఁ దెలిసినది సుమీ'' యని కుమారు రాజనేను నెత్తి ముద్దాడి రాజలేఖ నూరార్చి కడుసుఖముగ నుండెను. కృష్ణుఁడు సహా దేవుఁడుఁ గూరుచుండి యానాఁడు రాత్రి మాటలాడుచుండఁగ నెవ్వఁ డో యొక సేనకుఁడు కడువేగమున వచ్చి నారియెదుటనిల్చె. దీపముల వెలుఁగున వానుదేవుఁ డాతని నానవాలుపట్టి ''ఓరీ! కుశీలవా! యెప్పుడు వచ్చితివి? పాప మాయిందుమతి వార్త లేమి? దురాత్ముఁ డైన శిశుపాలుఁ డామెను బలాత్కారమునఁ బెండ్లియాడెనా?'' అని యడిగెఁ. అడుగుటయు వాఁడు విసయమునఁ జేతులు జోడించి యిట్లనియె. ''దేవా! దేవరవారి వేగులవాఁడు కుశీలవుఁడు బ్రదికియుండ నంతి మాట పుట్టునే? హేమావతిం జూడవలయు నని వంకబెట్టి చందనపుర మున కామెయు నేనును బోతిమి. అది నిజముకా వగచి శిశుపాలుఁ డు మమ్మనిపె. మేము చందనపురమునకుఁ బోక ద్వారకానగరమున కరిగితిమి. అట దేవర వారు లేరని యింద్రప్రస్థమున కరుగ నచ్చ టను మీరు లేకునికి నేఁడు వచ్చితిని. ఇందుమతిని యుధిష్ఠిర మహా రాజుగారు సగౌరవముగ నందు నిలిపి కడు జాగరూకతతోఁ జూడవల యు నని దౌమ్యదేవిగారి కప్పగించిరి. ఆమె యటఁ గుశలియై యున్న ది.'' అని విన్నవించుకొన్న కుశీలవునిం జూచి నందకుమారుఁడు చిఱు నగవు వొలయ ''సవ్వరా! నీవెంతకయిష్టం దగుదువురా! మంచిపని చే సితివి. నీవీశుభవార్తమానము కరభమహాముని౦ద్రునకుఁ దదాశ్రమ మునకుఁ బోయి విన్నవించి యటనుండి యింద్రప్రస్థపురమునకుఁ బో మ్ము.'' అని యానతిచ్చెను. కుశీలవుఁడు రెండడుగులు సాగిపోయి మరల వచ్చి ''దేవా! చెప్ప మఱచితిని. [illegible]

డు మీకు దగ్గఱచుట్టము బ్రద్యుమ్నసకుంబాల్య స్నేహితుఁడు గాన మన యశోధరునిపైఁ జిత్తము నిల్పినది. అతఁడు నీమెంజూచిన దాదిగ మదనబాణపీడితుఁడై యున్నవాఁడు. మీఁద దేవరచిత్త" మని మనవి యొనర్చుకొని తనదారింబోయె. అంతలోఁ గారాగృహాధికారివచ్చి సమాదేవున కంజలియొనర్చి నిల్చి యిట్లనియె. "మహారాజా! తండ్రిగారు కొన్ని నాళ్ళక్రిందట నిస్త్రింశకముగ బిచ్చమెత్తుకొను ముసలివాని నొక్కని వాసుదేవు చారులలో నొక్కఁడని తలంచి బాధించిరి. చెఱసాలలోనికి వచ్చినదాదిగ వాఁడు రోగపీడితుఁడై యొక్కముహూర్తము క్రిందట మరణము నొందినాఁడు. సెలసయ్యెనేని యగ్నిసంస్కారముఁ గావించెద" మని చెప్పఁ సమాదేవుఁ డించుకవిచారించి దిక్కుమాలినవానిఁ గూడ మా తండ్రి బంధించి చంపెఁగా! వాఁడు మతిలేనివాఁడు. నిరపరాధుఁడు. పాప మని జాలినొంది వానిదహనమునకు సెలవిచ్చె. పౌరు లామరణవార్త విని యాబాలగోపాలము వగచిరి.

అమఱునాఁడు చంద్రపాలుఁడు మహామాత్యకులఁ బిలిపించి కుమార్తెకు వివాహముహూర్తము పెట్టించి పరియత్నము సేయుందొడఁగె. రణార్ణవునకు సౌందర్యతిలకకు మున్ను జరాసంధుఁడెచ్చటఁ బెండ్లి సేయ నిశ్చయించె నాచోటనె కళ్యాణందని వివాహముగూడ నెఱపు మని వాసుదేవుఁడు చంద్రపాలున కానతిచ్చె. అతఁడందుకు సమ్మతించె. సౌందర్యతిలక సర్వవిధముల సంతోషితస్వాంతయై యుండి తన చెలిమి కత్తె యగు నాగవల్లి తలఁపునకు వచ్చుటంజేసి రాగలతికతో నాలతకు నయిట్లనియె. ఓనీ! ఈసమయమున నాగవల్లి యున్న నెంతబాగుండునె! మొదటినుండియు మాయిరువుర సమీపము నదియెంతో మనసుపడి కొనో యంతదవ్వయిపోయె మొగలియాకు దొరకెంగాని దానికై పోయిన నాగవల్లి రాదయ్యె" నని యించుక గంటదడివెట్టి తమ చెలిమి [illegible] దానిచమత్కృతిఁ దలఁచి నాగవ సా

గెను. ఆమెంజూచి రాగలతికయు వగచి యూరకుండుమని యూరార్చి కన్నీరు గొంగునఁ దుడిచె.

ముహూర్తము సమీపించుచుండఁ గళానందుఁడు డానందసాగర ముపం దేలె. రణాణవ్రుఁడు దుఃఖార్ణవమున మునింగె. పౌరు లందఱు మహానందభరితు లైరి. వివాహమునకుఁ బూర్వమునఁ జందిసాలుఁ గుఁ కూతుఁ బెండ్లికూతుంజేసి చుట్టముల నెచ్చెలుల నాస్థలఁ బిలిచి విందొనర్చె. నాటిరాత్రి సౌందర్యతిలకయు రాగలతికయు మేడపైఁ గూర్చుండి పెండ్లిముచ్చట లాముగొనుచుండ వడివడి మేడమెట్లులెక్కివచ్చి యొకపడఁతుక వారి కట్టికుటి నిచ్చె. ఆనెలంత లాపడఁతుకంజూచి నాగవల్లి నాగవల్లి యనిపిలిచి యిరువురును లేచి యొకమూఁ దానిం గౌఁగిలించుకొనిరి. అద్భుతానంద రసములవలన నుదయించిన పారవశ్యత యొక యింత తమ్ము విడిచినపిదప శరీరములు తెలియుటయు బ్రీతికి వారణములతో వచ్చితివే యని రాగలతికయు, నింతకాల మెందుంటి వేపుపాట్లు పడితివి. నాకతమున నీకెన్నిచిక్కులు సంభవించెనోకదా యని సౌందర్యతిలకయుఁ బలుకరించిరి. నాగవల్లి వారిద్దఱఁ గూర్చుండఁ బనిచి నేను సుఖముగ నున్నదాన, కష్టము లంతగాఁబడలేదు. పడినవన్నియు సార్థకములయ్యె. ఇంతకును మొగలియాకు దొరకెనో లేదో యని యడిగెను. ఆమాటకు రాగలతిక యిట్లనియె. "పాప మాయోగిని కటాక్షమున మొగలియాకు లభించె. ఎవ్వఁడో జాతవేదుఁ డనునాతఁడు సహాయమున మన కళానందుఁడు బ్రీదికెనఁట! వారిద్దఱు బెండ్లికివచ్చిన సంతోషముగ నుండును" అనుటయు నాగవల్లి యిట్లనియె. "ఆ యోగిని మీకుఁ బరమోపకారి మొనర్చె. జరాసంధునియొద్దనుండి మాయోపాయమున మొగలియాకును ముద్దుఁగుమ్ముఁ దెప్పించి రణాణవుని భంగపుచ్చి యాకు మీకుఁ బంపి యుంగరము జాతవేదున కిచ్చి పంపె. వాఁ డిదిగైకొని శిశుపాలునికిఁజూపి జరాసంధుఁడు కళానందుం

దోడితెమ్మనె నని బొంకి యాయంగుళీయక మానవాలుచెప్పి నీ ప్రాణ వల్లభు నీవలకుం దెచ్చి కూడ శిశుపాలుఁడుపంపినసేవకులనందఱు నర్ధరాత్రిమునఁ బులిపులియని భయపెట్టి పలాయితులంజేసి కళానందుని ద్వారకకుం గొనిపోయి మఱల నిటకుం బంపె. అచ్చట నిందుమతి యను కన్యకకుఁగూడ హానిలేకుండ జాతవేదుఁడు హేమావతీ వ్యాజమున శిశుపాలునికంట దుమ్ములొల్చె. ఆయిందుమతి యిప్పు డిందిరిస్తమున నున్నదఁట. అని యామెచరిత్రముకూడ వారలకుం జెప్పెను. ఆచరిత్రములకు వా రాశ్చర్యమొందుచుండ నాగవల్లి మరల నిట్లనియె. ఈ విషయమున యోగినికి జాతవేదునకు నందనందనుఁడు సాయమై వేగుల వాండ్రిగు ఘోరకాకాణభూతులను యోగినికిని, గుశీలవుని జాతవేదునకు సహాయముగా నంపె. యోగిని నీకుఁ గేతకీదళమిచ్చటయేకాక మతియొక మహోపకారము గావించె. మొదటి దినమున నిన్ను రణాగ్రంబు నకిచ్చి పెండ్లిసేయ సర్వప్రయత్నములు జగగెఁగదా! ఆనాఁడు కళ్యాణమంటపముఁ దగులఁబెట్టించి వివాహ మాపినది యోగినిగాక యెవ్వరనుకొంటివి? అదియొక టనవేల? ఇంక వేయుపనులు నామె చేసెను. ఇవియెల్ల నింతికుమున్ను కళానందున కెఱిఁగించి యాతని నానంద సముద్రిక్తుఁగఁ దేలించితిని. జాతవేదుని దలంచి యాతఁడు నమస్కరించి తన ప్రాణమయిన నాతని కీయసిద్ధముగ నున్నవాఁడు సుఁడీ" యని చెప్ప సౌందర్యశీలకు యద్భుతమునొందె మనసున భక్తియు విశ్వాసమును బెల్లుబ్బి ప్రేకిరాఁ జేతులు జోడించి యిట్లనియె. "అమ్మా! భగవతీ! యోగినీ! నీవు మాతల్లివి. నీఋణము నాశరీరము కోసియొసఁగినఁ దీఱునే? ఎంతలెంతకష్టములు నానిమిత్తమై పడితివి. అహహా! జాతవేదా! నాకు నిజముగ సోదరుఁడివు నీవె. నివను తెప్పమూలమునగదా ప్రాణేశ్వరుఁడు శిశుపాలుఁ డనుసముద్రమును దాఁటుట. నాపాలిదైవములు గదా వారిరువురు! నాగవల్లి! ఇంతకాలము నీవెందుంటివే" యని

పలికి యూరకుండెఁ. రాగలతికయు నదియేమిచెప్పునో యని చెవియొగ్గి శ్రద్ధతో వినుచుండ నాగవల్లి యిట్లనియె. "ఇంక నిజము దాఁపనేటికి? మీకుఁ దెలియఁజెయకుండమన్న సంతోషము పొంగి తనంత హృదయ ముపట్టక వెలికివచ్చుచున్నది. అంతంత యద్భుతములుజేసిన యోగినిని నేనె. కళానందుని విడిపించిన జాతవేదుఁడను నేనె. ఇందుమతిని గట్టి క్కించిన హేమావతినినేనె. ఇప్పుడు మరలవచ్చిన నాగవల్లినినేనె. నేను నేనే" యనిచెప్పి తలవంచుకొని కూర్చుండెను. రాగలతికయు సౌంద ర్యతిలకయు నామె పలుకులు నమ్మలేయునో లేదో యెఱుఁగక నిశ్చే ష్టులయి యుండిరి. నాగవల్లి వారి నిఖరించూచి "అమ్మా! నాఁడు నేను నీ యెదుటఁ బ్రతిజ్ఞచేయలేదా? ప్రతిజ్ఞలో నున్నదానికన్న నె క్కుడు కార్యములు నివర్తించి కృష్ణునితో నాలోచనము సల్పి, శిశు పాలుని భంగపెట్టి, రణాంగణమున మోహపుచ్చి, నీపాణిగ్రహణము చక్కించి నీహృదయేశ్వరు నుషఃఖులు రక్షించి, కేతికీదళము నీకిచ్చి కృతార్థురాల నైతి. ఇదిగో జరాసంధుని ముష్టుంగరము చూపుఁడీ" యని మీఁద నైన వారిదియెత్తిచూచి కథయంతయు నిజమని నమ్మిరి. సౌందర్యతిల కతన నెచ్చెలిపై యింతింత యనరాని మక్కువయు విశ్వాసమును జూప దానిం బిగ్గఁ గౌగిలించుకొని "చెలీ నానిమిత్తము నీకెన్ని కష్ట ములు గలిగినవి. నిజముగ నీకు వేయుసంవత్సరములుదనుక దాసిన య్యుఁ దీర్పఁజాల. మగవారలయిన నిర్వహింపరాని దుర్ఘటకార్యము ల నవనీల నిర్వహించితివి. నాపాణముసీయది. యుర్వరముసీయది నీ వనాథవమ" వని నుతించి యాదరించె. అనంతర మందఱు బహుస ల్లాపములు జరిపి నిద్రించిరి.

ఇరువదిరెండవ ప్రకరణము.

అంతట సకలజనానందకరముగఁ బ్రభాతమయ్యె. సహదేవ మహారాజు తానొకపట్టపుటేనికకు సకలాలంకారములు చేయించి బంగరు టంబారి వేయించి యందు పట్టుపరుపులు పఱపించి కళానందునం దెక్కు మనియె. మున్ను దుర్గంధ భూయిష్టమయిన ముసలియేనికపై నెక్కి దీనాననుఁడయి తిరిగినవీధులలోనె విలాసవంతుఁడయి సుందరానను ఁడయి పెండ్లికొమకయి ఊరితోఁ బాఱులు వెంటరా నూరేగి కల్యాణమంటపమునకు వచ్చె. అందు సహదేవమహారాజును, యాదవ పాండవ సింహులును సకలమంత్రులు, సామంతులు దండనాయకులు, పరిచారికులు, దాసదాసీజనములు, బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రాదిపౌరులు, విద్వాంసులు, వైణికులు, గాయకులు నటులు, చుట్టములు, నెచ్చెలులు, నాప్తులు నందఱుఁ దత్తదుచితాసనములఁ గూరుచుండి వివాహమహోత్సవము జూచుచుండిరి. రాగలతిక నాగవల్లి మొదలగు చెలిమికత్తెలు, పేరంటాండ్రు, ముత్తయిదువులు, వెంటరా సౌందర్యతిలక సిగ్గునఁ దలవంచుకొని సకలభూషణశోభితుఁడై సాక్షాన్మన్మథుని వడువున భాసిల్లు మగనిసోయగము కేగంటిచూపులఁజూచి తనియుచు వివాహమంటపముం బ్రవేశించెను. కళానందుని చూడ్కులు, మనసు, పిరియురాలివశముగా మేను మన్మథవశముగా హస్తములు పురోహితుని చేతికిచ్చి కీలుబొమ్మలాగున నాతఁడు చేయించు దైవారాధనలు చేసె. అందఱితెమటఁ జందిస్పాలుఁడు పసిడి పళ్లెరమందుఁ గళానందుని పాదారవిందములుంచి తనభార్య కనకకలశముతో నిర్మలోదకము వోయుఁ గడిగి సాలంకృతికన్యాదానముజేసి ధన్యుఁడయ్యెను. కళానందుఁడు సౌందర్యతిలక పాణిగ్రహణముచేసి యన్యోన్యకరస్పర్శనము వలన నానంద పారవశ్యము నొందిరి. అనంతరము ధారుణీదేవియుఁ జందిస్పాలుఁడు నో

నంద భామ్మలులు విడువ వారిపుపు ముత్యాలతలబొరి లొంబొరుల మీఁద నొకరిని మించి యొకరు వోసికొని రూపలావణ్యముల, వయో విభవనముల, విద్యాగుణముల, బరిస్పరానురాగముల నొకరికొకరు తగి యున్నకతనఁ గొమరుం గోడలింజూచి ధారుణీదేవియుఁ గూఁతుల్లనిజూ చి చండపాలుఁడు నట్టివియ్యములంజూచి సకలపౌరజనములు, వారిం జూచి కృష్ణభీమార్జునులును నందఱుం జూచి సహాదేవమహారాజును సంత సించిరి. ఆయిదుదినములు, వచ్చినవాగెల్లరు నాటలు, పాటలు, నృత్య ములు, వాద్యములు చూచి విని సంతసించి విందు లారగించి వధూ వరుల దీవించిరి. అనంతర మాదంపతులకు సంధానమహోత్సవము జరిగెఁ. మదనారాతికైనఁ గోరికలుదయింపఁజేయునట్లు సింగారించినయం తిపురముమేడపైఁ గదిగోనం బ్రవేశించి యాదంపతులు పూవుసెజ్జల మే నులుచేర్చి చిరమన్మథాగ్ని చల్లబడునట్లు పన్నీరు మంచిగంధము మేనులం జల్లి పూసికొని మనసువచ్చినట్లు కన్నులకవుదీఱ నొండొరులరూపము లం జూచుకొని చిరకాలవియోగజనితకంపముఁ బోవ బిగియాలింగనాగిళ్ల ననఁగిపెనఁగి యెడలేనిముద్దులం దనిసితనిసి మహాభోగసౌఖ్యములం దే లి మదనసామ్రాజ్య మనుభవింపఁ దొడంగిరి. అగాటంపు మక్కువలా తనినివోనికోర్కు లాకారణములేనియలుక లానిలుకడలేనిపట్టుదల లాసిం గారపుంబండెము లాచితిప్రసంగము లాహాయలులు వర్ణింపసమ కట్టుటకన్న ననుభవింపుఁడని వారి నొంటరిగ విడిచి యూహించుకొ మ్మని చదువరుల విడిచి యనంతరకథాకథనమునకుఁబోవు టుచితము.

మఱునాఁడు వాసుదేవుడు భీమార్జునులతోఁగూడఁ బయనమై తన్నమున వచ్చిన సర్వజనమును వీడ్కొని కళానందునిచేయి సహాదేవు ని చేతికిచ్చి యప్పగించి చండపాలుని సన్మానించి సహాదేవుం గవుంగి లించుకొని వానికి రాజనీతి నేర్పి పురజనుల కథయమిచ్చి రాదశక్తి బోధించి భీమార్జునసహాదేవులకు సఖ్య ముండునట్లు నొక్కిచెప్పి జరా

సంధు రత్నకాంచనమయమైన తేరుపై నెక్కి వెడలె. బంధ మోక్షి తులైన రాజులు వానివెంటఁజనిరి. అప్పు బయలుదేఱి గోపాలుఁడు భూపాలకపరివారముతో నిందప్రస్థము జేరి తమరాక మున్నే యుధిష్ఠిరునకుఁ దెలుపుమని కోరకకాణభూతుల నంపె. యుధిష్ఠిరుఁడును మహానందమున మఱుదినిదమ్ముని నెమకొక్కని వారల దీవించి కాఁగిలించుకొని జరాసంధసింధురముం దెగటార్చిన యాదవసింహబుద్ధిబలమును భీమసింహబాహుబలమును, నగ్గించి గిరివ్రజపుర విశేషములం జెప్పుకొనుచు నాదినముం గడపిరి. మఱునాఁడు యమునుండరము కురుకుండరముండూచి యిట్లనియె. "రాజేంద్రా! చేయదగినపనిఁ జేసితిని. ఈజగత్కంటకుఁడు తీఱుటచే నీకు శిశుపాలాది శత్రువులు నాచేతిలోనివారు. నీవింక రాజసూయమును నారంభింపుము. నీనలుపురుతమ్ముల నలుదిక్కులకు దిగ్విజయార్థ మంపుము. జరాసంధబంధితులైన రాజులు మానవన ముక్తులయిరి. వీరల వీరిదేశముల కనిపి రాజసూయమునకు రమ్మని యానతిమ్ము. యజనమునకుం దగువోటు లరసి శాలలు నిర్మించి సంభారముల సమకూర్చి బ్రాహ్మణులను జుట్టములఁ బిలువనంపి సిద్ధముగ నుండుము. ఇందుమతిని నాతోడం దీసికొని పోయెదను. మీ మందఱము మరల నచిరకాలమున నచ్చెదము. మాకు సెలవొసంగుమని వీడుకొని ద్వారకానగరమునకుం జని పురజనులెదుర్కొని గొనివింప నగరుజొచ్చి రుక్మిణిం బిలిచి యిందుమతిఁజూపి "దేవీ! ఈబాలిక కొన్నినాళ్ల క్రిందట నిటకువచ్చియున్నపు డామెచరిత్రము నీవు వినియె యుందువు. ఈమెకాంపురము గిరివ్రజము. కాని యిచ్చట నేనరసినంతవఱకు నీమెచుట్టములేలేరు. కావున నీమెను మనబలగములో గలిపికొనవలయును. మనయశోధరుచిత్తము దీనియందు హత్తినదఁట. వీరలకు వివాహమిచ్చుటఁ జేయవలయు." అని యిందుమతిం జూచి "బిడ్డా! నీవు వగవకుము. నాచుట్టమ వైతివి. నీకు రుక్మిణితల్లి, నేను

జనకుఁడను." అని యాదర మొలుకుపలుకుల నామె కభయ మొసఁగి మఱునాఁడు కార్తాంతికులరావించి సుముహూర్తము నిర్ణయించె. అనంతర మొక్క పుణ్యదినమున సింధుమతీయశోధరుల వివాహము మహావైభవముతో వాసుదేవపురి నగరునందే నతిక్రాల్లె. యదుభోజ వంశజులు రాజబాంధవమేళులై మహాసంతోషముతో నానేకానులు గడపిరి. కరిభమహామునియుఁ దద్వివాహమునకువచ్చి యిం పెసఁగుతిక్కఁ గలిగినకష్టములకు వగచి యామె నాత్మనిగమునకోకొని నీవంటి యా పెన్గ్లిదిగము లాచరించి మఱల నాశ్రమమునకుఁజనియె.

అటుల యుగ్మిస్థిరుఁడు బాంధవోత్సవము లైనపిమ్మట నుత్తమ దేశములు కనిపి భీమాజ్ఞానవశులసహాదేవుల దిగ్విజయమునకుఁ బంపి యాపై గెల్చి భరతాసులవలె దెమ్మని పంపె. ఆనీచవిష్టయము చతుస్సాగరము లవధిమనుష్య సకలదేశములకు సేనాధిపతులై యరిగి మూర్ఖాధిక్యు లలోడించి కప్పములుగైకొంచి భవసంచయమును మాన్యకొని వచ్చి ధర్మజుపాదాంబుజములకిచ్చిరి. క్రిక్కర్మ్యులై అవధారణమహా మునిమిత్రుఁడవన్న సకలసామంతనరేంద్రులకు నివాసయోగ్యములగు ననేకగృహములును, బసులకు గుఱ్ఱములకు నవరములకుఁ దగు పూటి భోజనమును, సేవకులకు దాసదాసీజనములకుఁ గావలసినవిలసములును, జుట్టములకు నెద్దెలులకు సౌఖ్యదాయకమైన మందిరములును, నాట పాటలకు వేసుకలకుఁ దగుశాలలును, బ్రాహ్మణోత్తములు స్నానపానజ పహోమాదుల కనుకూలములగు పవిత్రపదేశములును, యాగము నిర్వర్తింపఁబడుటకు శాస్త్రోక్తపరికరము బహునిధానాగారములును, సై న్యములు వసియించుటకు విశాలపటకుటీరములును, బ్రాహ్మణభోజ నములకు వంటలకు విడివిడైన పర్ణశాలలును నిర్మింపఁబనిచి యుగ్మిస్థిరుఁడు, చుట్టముల, స్నేహితుల, బ్రాహ్మణుల, దక్కిన రాజలోకంబులఁ బిలువ నంపె. వేదములవతరించినట్లు, షడంగములు మూర్తులు గైకొన్న

ట్లు, శాస్త్రము లాకారములు దాల్చినటుల, వసుమతీచక్రమునఁ గల బ్రాహ్మణులు యాగము నిర్వర్తించుటకు ఋత్విజులు సభ్యులు సుద్ధాతలు సుపద్రష్టలు హోతలు మొదలగువారు నరుదెంచి రాజుచే సన్మానింపఁ బడిరి. శిఖండిదుష్టద్యుమ్న ప్రముఖ కుమారులతో ద్రుపదుఁడు రాఁ బొంచాలదేశమువారెల్లరు తరలివచ్చిరి. ఉగ్రసేన వసుదేవ బలదేవ సాత్యకి సంకర్షణాకూర ప్రముఖులగు వృద్ధులును సాంబప్రద్యుమ్నాది కుమారులను యశోధరాది బంధువులును, రుక్మిణి, సత్యభామ, జాంబవతి, మిత్రవింద మున్నగువారును వారితో నిందుమతియు వెంటరా వాసుదేవుఁడు బయలుదేఱెను, వానితో, ద్వారకానగరిమంతియు వచ్చె. భీష్మబాహ్లీక సౌమదత్త భూరిశ్రవసాదులగు కురునృపజనులతోడను, గృపకృతవర్మాశ్వత్థామలతోడను, దుర్యోధన దుశ్శాసనాదికురుసంతతితోడను, గాంధారియాప్తనగరముతోడను సింధుగాంధారరాజప్రముఖులగు చుట్టములతోడను ధృతరాష్ట్రుఁడు వెడల హస్తిపురిమంతయు వెడలివచ్చె. కళానందామలతో సహదేవ మహారాజును, జరాసంధమరణమునకు నిందుమతీవివాహమునకుఁ జింతించుచు శిశుపాలుఁడును సకలమహీమండలమును వచ్చి యిందప్రస్థపురముఁ జేరి యుధిష్ఠిరునిచే సన్మానము నొందిరి.

వచ్చినచుట్టములను స్నేహితులను నాయకార్యములందు నియోగించి ధర్మరాజు రాజసూయము జేయుటకు ద్రుపదరాజకన్యతో దీక్షవహించె. బహువిధాధ్వరహోమముల స్వేఱుపులం దనియించి, షడ్రసోపేతాన్నముల భూసురులం దృప్తినొందించి, సన్మానముల రాజుల స్వదితాంతరంగులం గావించి, దానముల నేలవేల్పులదరిద్రదశలఁ బాపి బహుమూనముల భుత్తిల్లఁ జుట్టముల సంతోషింపఁ జేసి, యాగమహారాజ దీక్షము సేయుచుండె. పవిత్రమంత్రవాదములు, బ్రాహ్మణాశీర్వాద నినాదములు, బహుజనుల మాటలకొదలు, వందిమాగధవైతాళి

కుల యభివాదములు బ్రహ్మాండములునిండె. అసమయమున, లోబడిన సామంతులు, నటకు రానికారణము, నరివెట్టని ధారుణీశ్వరులు, మ్రొక్కని భూపాలురుఁ, దనియనిబీదలు, దానములొందని భూసురులు, సంతసింపని వారుఁ గానరారైరి. ఆ మహాతశతోర్ధ్వ దాసమయమున దీపకళికలంబోలె ధగధగవెలయు బహురత్నఖచితాలంకారకిరీటము మస్తకమునలంకరింప హారకేయూరాది భూషితుఁడయి నిజకీర్తియుఁబోలె భాసిల్లు దువ్వలువ వలఁదాల్చి యిరుగడల భీమార్జునులు ఛత్రచామరములిడ నకులసహదేవులు ఛత్రికులనిడ సాత్యకిప్రద్యుమ్నులు సమస్తమూర్ధాభిషిక్తుల నామధేయకీర్తనములాలో మొక్కింప వారికిరీటమాణిక్యకాంతులు తనయడుగుఁగెందామరలయరుణకాంతులనినుమడించి నీరాజనమొసంగ వివిధదేశాగతులు విజయసంభరితులై యర్పించుకానుకలు, కట్నములు, రత్నములు, ధనసంచయము శిరఃకంపములఁ గేగిగంటివాపుల మన్నింపుచు సర్వబంధుజనము మహాసంతోషమొంద స్నేహితులప్పా గఁ బొంచాలుఁడు కూతుననల్లుఁజూచి సంతసింపఁ గొడుకులఁ జూచి ధర్మనకుఁ గుంతి యానందభాష్పములు విడువఁ గురునకులము మహోన్నతదశఁబొందించెనని భీష్మబాహ్లీకులు మదితలుగా, శిష్యులపితామహులకుఁ గృపద్రోణులహృదయములు జల్లఁబడ నిర్విశేషిత శతమండలుఁడై నిరుపమానసపితాపుత్రుఁడై వ్యాసనారద పరాశర మార్కండేయ పరిమళులగు మునిగణము, కౌరవులు యాదవులు పాంచాలురు మాగధులు చైద్యులు తక్కినరాజులు గొలువ, పెక్కుగట్టలనడుమఁ బొల్చు మేరువట్లు తారకామధ్యమునవెలయు చందురునివలెఁ బ్రమథగణసమేతుఁడయిన శంకరు చండమున దిక్పాలకులనడుమఁబొల్చు మహేందునట్లు భూలోకదేవేందుఁడై వీరనారాయణుఁడై నల పాదిక్ష్వాకుల మజవించుచు రాజతేజము బ్రహ్మతేజము గుమికూడినట్లు మహావిభవమునఁ గొలువుదీర్చియుండె. యజ్ఞాంతరమున సభ్యు మెవ్వరికీయఁడ

గునని యుధిష్ఠిరుడు భీష్మునకుఁ నాలోచిం వాసుదేవుఁడగ్ర్యమం దుకొన సహర్హుఁడని పలికె. అపుడు సకలరాజలోకముఁవీక్షించ స హాదేవుఁడు కృష్ణుఁడ కగ్ర్యమొసఁగె. సహాజనైరమున శిశుపాలుఁడ ధియోర్వక మహాకోపమున యుధిష్ఠిరు నాక్షేపించి గంగానందను నిరి గించి గోపాలదేవుండిట్టి యుద్ధన్నద్ధుఁడయ్యె. చక్రధరుఁడు మహా కోపముఁన రాజచక్రము చూచుచుండ శిశుపాలశిచ్ఛేదము చేసె. రా జులు గడగడవడఁకి జయజయధ్వనుల నందకుమారుం బొగడిరి. రాజ సూయము, ప్రశాంతవిఘ్నమై, కురుకుల శ్లాఘ్యమై, సర్వజనానందకర మై, భూతవీతిదాయకమై, పరివర్తిల్ల యుధిష్ఠిరుఁడు ద్రౌపదీమహా దేవియు నవభృతస్నాన మాచరించి వచ్చిన నట్టముల రాజుల వారివారి దేశములకుఁ బంపి. మాగధసహదేవుఁడు కళానంతునితో గిరివ్రజమునకుఁబో యి సుఖముగనుండిరి. యశోధరునితో వాసుదేవుఁడు ద్వారకానగరముం జేర. కళానందుఁడు రాజధిక్తికి విద్యానైభవమునకు బాహుబలమునకు మెచ్చి సహదేవుఁడు వానిం దనమంత్రిగాఁజేసికొనియె. కళానందసౌంద ర్యతిలక లక్ష్యింతసౌఖ్యమున నొండొరులపైఁ గూర్మిలు నానాటికి హెచ్చి హాయిగనుండిరి. వాసుదేవుఁడు యుధిష్ఠిరుని నిమ్మతియు యశోధరుఁడును నేకాంతయు లేకుండ సుఖించిరి. రణాంగణవ్యాపారా డొంటరిగ నెందో పోవుచుండ వానిపాతకపగతుఁడెవ్వఁడో వానిఁజం పగదీర్చుఁగానియె. యుధిష్ఠిరమహారాజు వాసుదేవుని బుద్ధిబలము తనకు మంత్రియై యుండ నలువురితమ్ములబాహువిక్రమములు దనకుఁ బెట్టని నా లుగుగోటలుగాఁగ బ్రకృతిజనానురంజనముగఁ గురువృద్ధజన సమ్మతము గఁ గులయశానందకరముగఁ బ్రజాపాలనముసేయుచు సుఖముగనుండెను.

సమాప్తము.